4-كِتَابُ الصَّلَاةِ

4. నమా'జు ('సలాహ్) పుస్తకం

ఇస్లామ్ ప్రధాన అంశాల్లో నమా'జు ప్రధాన అంశం. దీన్ని విధించటం జరిగిందని ఖుర్ఆన్, హదీసుల్లో పేర్కొనడం జరిగింది. అల్లాహ్‌ను ఆరాధించే ప్రత్యేక పద్ధతిని నమా'జ్ అంటారు. దీన్ని ప్రవక్త (స) ఆచరించి చూపారు. దీనికి అనేక షరతులు ఉన్నాయి. వీటి గురించి ముందు పేజీల్లో పేర్కొనటం జరిగింది. దీనికి చాలా గొప్ప ప్రత్యేకత ప్రాధాన్యత ఉంది.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

564 [1] (صحيح) (179/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "الصَّلَوَاتُ الْخَمْسُ وَالْجُمُعَةُ إِلَى الْجُمُعَةِ وَرَمَضَانُ إِلَى رَمَضَانِ مُكَفِّرَاتٌ لِمَا بَيْنَهُنَّ إِذَا اِجْتَنَبَتِ الْكَبَائِرَ". رَوَاهُ مُسْلِمٌ.

564. (1) [1/179-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "5 పూటల నమా'జులు, జుము'అహ్ నుండి జుము 'అహ్ వరకు మరియు రమ'దాన్ నుండి రమ'దాన్, మధ్య జరిగే పాపాలు క్షమించబడతాయి. అయితే మహా పాపాలకు పాల్పడనంత వరకు." [1] (ముస్లిమ్)

565 [2] (متفق عليه) (179/1)

وَعَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَرَأَيْتُمْ لَوْ أَنَّ نَهْرًا بِبَابِ أَحَدِكُمْ يَغْتَسِلُ فِيْهِ كُلَّ يَوْمٍ خَمْسًا هَلْ يَبْقَى مِنْ دَرَنِهِ شَيْءٌ؟ قَالُوْا: لَا يَبْقَى مِنْ دَرَنِهِ شَيْءٌ. قَالَ: فَذَلِكَ مِثْلُ الصَّلَوَاتِ الْخَمْسِ يَمْحُو اللهُ بِهِنَّ الْخَطَايَا".

565. (2) [1/179-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) తన అనుచరులతో, 'మీలో ఒకరి ఇంటిముందు కాలువ పారుతుంటే, ప్రతి రోజు 5 సార్లు అందులో స్నానంచేస్తే, అతని శరీరంపై మాలిన్యాలు ఏమైనా ఉంటాయా,' అని అడిగారు. దానికి అనుచరులు, 'అటువంటప్పుడు అతని శరీరంపై ఎటువంటి మాలిన్యం ఉండదు,' అని అన్నారు. దానికి ప్రవక్త (స), '5 పూటల నమాజులు కూడా ఇటువంటివే, అల్లాహ్ వీటి ద్వారా చిన్నచిన్న పాపాలను క్షమించివేస్తాడు,' అని అన్నారు. (బు'ఖారీ, ముస్లిమ్)

566 [3] (متفق عليه) (179/1)

وَعَنِ ابْنِ مَسْعُوْدٍ قَالَ: إِنَّ رَجُلًا أَصَابَ مِنِ امْرَأَةٍ قُبْلَةً فَأَتَى النَّبِيَّ صلى الله عليه وسلم فَأَخْبَرَهُ فَأَنْزَلَ اللهُ تعالى: (وَأَقِمِ الصَّلَاةَ طَرَفَيِ النَّهَارِ وَزُلَفًا مِّنَ اللَّيْلِ إِنَّ الْحَسَنَاتِ يُذْهِبْنَ السَّيِّئَاتِ؛ 11: 114) فَقَالَ الرَّجُلُ: يَا رَسُوْلَ اللهِ أَلِي هَذَا؟ قَالَ: "لِجَمِيْعِ أُمَّتِيْ كُلِّهِمْ". وَفِيْ رِوَايَةٍ: "لِمَنْ عَمِلَ بِهَا مِنْ أُمَّتِيْ".

566. (3) [1/179-ఏకీభవితం]

ఇబ్నె-మస్'ఊద్ (ర) కథనం: ఒక వ్యక్తి పరాయి స్త్రీని ముద్దుపెట్టుకున్నాడు. అనంతరం ప్రవక్త (స) వద్దకువచ్చి విన్నవించుకోగా ప్రవక్త (స) మౌనంగా

1) వివరణ-564: నమా'జు చదవటం వల్ల చిన్నచిన్న పాపాలన్నీ క్షమించబడతాయి. "జుహ్ర్ నమా'జు చదవటం వల్ల ఫజ్ర్ మరియు "జుహ్ర్‌ల మధ్య జరిగిన పాపాలన్నీ క్షమించబడతాయి. అదేవిధంగా 'అ'స్ర్ నమాజు చదవటం వల్ల "జుహ్ర్ మరియు 'అస్ర్‌ల మధ్య జరిగినపాపాలన్నీ క్షమించబడతాయి. అదేవిధంగా ఒక జుము'అహ్ చదవటం వల్ల రెండు జుము'అహ్ ల మధ్య జరిగిన పాపాలన్నీ క్షమించబడతాయి. అదే విధంగా రమ'దాన్ ఉపవాసాలు పాటించడం వల్ల రెండు రమ'దాన్‌ల మధ్య పాపాలు క్షమించబడతాయి. అంటే, మహా పాపాలకు దూరంగా ఉన్నంతవరకు, చిన్నచిన్న పాపాలు క్షమించబడతాయి. పెద్దపెద్ద పాపాలు క్షమించబడవు. ఇవి పశ్చాత్తాపం, క్షమాపణల వల్ల ఇంకా ఇతర గొప్ప సత్కార్యాల వల్ల క్షమించబడతాయి.

ఉండిపోయారు. అంటే దైవవాణి కోసం వేచి ఉన్నారు. అప్పుడు అల్లాహ్ ఈ వాక్యాన్ని అవతరింపజేశాడు: "నమాజు స్థాపించండి, పగటి రెండు అంచుల్లో ఉదయం సాయంత్రంలో కూడా. నిస్సందేహంగా సత్కార్యాలు, పాపాలను చెరిపివేస్తాయి."(సూ. హూద్, **11:114**)

అప్పుడు ఆ వ్యక్తి, 'ఓ ప్రవక్తా! ఈ ఆదేశం నా కోసమా?' అని విన్నవించుకున్నాడు. దానికి ప్రవక్త (స), 'ఇది నా అనుచర సమాజం కోసం.' మరో ఉల్లేఖనంలో, 'ఇటువంటి పాపాలకు పాల్పడిన వారందరికీ,' అని అన్నారు. [2] (బు'ఖారీ, ముస్లిమ్)

567 [4] (متفق عليه) (179/1)

وَعَنْ أَنَسٍ قَالَ: جَاءَ رَجُلٌ. فَقَالَ يَا رَسُوْلُ اللهِ إِنِّيْ أَصَبْتُ حَدًّا فَأَقِمْهُ عَلَيَّ. قَالَ وَلَمْ يَسْأَلْهُ عَنْهُ. قَالَ وَحَضَرَتِ الصَّلَاةُ فَصَلَّى مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. فَلَمَّا قَضَى النَّبِيُّ صلى الله عليه وسلم الصَّلَاةَ قَامَ إِلَيْهِ الرَّجُلُ. فَقَالَ يَا رَسُوْلُ اللهِ إِنِّيْ أَصَبْتُ حَدًّا فَأَقِمْ فِيْ كِتَابِ اللهِ. قَالَ أَلَيْسَ قَدْ صَلَّيْتَ مَعَنَا. قَالَ نَعَمْ. قَالَ فَإِنَّ اللهَ قَدْ غَفَرَ لَكَ ذَنْبَكَ أَوْ قَالَ حَدَّكَ".

567. (4) [1/179-ఏకీభవితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) వద్దకు ఒక వ్యక్తి వచ్చి, ప్రవక్తా! 'నేను పాపానికి పాల్పడ్డాను. నన్ను శిక్షించండి,' అని విన్నవించుకున్నాడు. ప్రవక్త (స) ఏమీ మాట్లాడలేదు. ఇంతలో నమా'జు సమయం అయిపోయింది. ఆ వ్యక్తి ప్రవక్త (స) వెంట నమా'జు చదివాడు. నమా'జు తరువాత మళ్ళీ, 'ప్రవక్తా! నా వల్ల పొరపాటు జరిగిపోయింది. నన్ను శిక్షించండి,' అని విన్నవించుకున్నాడు. దానికి ప్రవక్త (స), 'నీవు మాతో కలసి నమా'జు చదవలేదా,' అని అన్నారు. 'అవును, చదివాను,' అని అన్నాడు. అప్పుడు ప్రవక్త (స), అల్లాహ్ (త) నీ పాపాలను క్షమించాడు అని అన్నారు.' [3] (బు'ఖారీ, ముస్లిమ్)

568 [5] (متفق عليه) (180/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُوْدٍ قَالَ: سَأَلْتُ النَّبِيَّ صلى الله عليه وسلم أَيُّ الْأَعْمَالِ أَحَبُّ إِلَى اللهِ قَالَ: "اَلصَّلَاةُ لِوَقْتِهَا". قُلْتُ ثُمَّ أَيٌّ قَالَ: "بِرُّ الْوَالِدَيْنِ". قُلْتُ ثُمَّ أَيٌّ. قَالَ: "اَلْجِهَادُ فِيْ سَبِيْلِ اللهِ". قَالَ حَدَّثَنِيْ بِهِنَّ وَلَوِ اسْتَزَدْتُهُ لَزَادَنِيْ.

568. (5) [1/180-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: నేను ప్రవక్త (స)ను, 'కర్మలన్నిటిలోకెల్లా అల్లాహ్(త)కు అత్యంత ప్రీతికరమైన కర్మ ఏది,' అని అడిగాను. దానికి ప్రవక్త (స), 'సమయం కాగానే నమా'జ్ చదవటం అన్నిటి కంటే ఉత్తమమైనది,' అని అన్నారు. 'ఆ తరువాత,' అని అడిగాను. ప్రవక్త (స), 'తల్లి-దండ్రులకు మేలు చేయటం,' అని అన్నారు. 'ఆ తరువాత ఏ కర్మ,' అని అడిగాను. ప్రవక్త (స), 'దైవ మార్గంలో పోరాడటం,' అని అన్నారు. ఈ విషయాలను

2) వివరణ-566: తిర్మి'జిలో వచ్చిన ఆ వ్యక్తి పేరు అబుల్ యుస్ర్ అని పేర్కొన్నారు. ఈ వ్యక్తి దుకాణం నడిపే వాడు. ఖర్జూరాలు అమ్మేవాడు. ఒక స్త్రీ ఖర్జూరాలు కొనడానికి వచ్చింది. ఆమెతో నేను, 'ఇంట్లో అంతకంటే మంచి ఖర్జూ రాలు ఉన్నాయి,' అని అన్నాను. ఆమె నా వెంట ఇంటిలోకి వచ్చింది. ఒంటరిగా ఉండటం వల్ల నేను ఆమెను ముద్దు పెట్టుకున్నాను. అప్పుడు ఆ స్త్రీ, 'దైవానికి భయపడు,' అని చివాట్లు పెట్టింది. నేను సిగ్గుపడి ప్రవక్త (స) వద్దకు వచ్చి, జరిగినదంతా చెప్పాను. ప్రవక్త (స) దైవవాణి గురించి వేచి ఉన్నారు. ఇంతలో నమా'జు సమయం అయ్యింది. ప్రవక్త (స) నమా'జు చదవడానికి వెళ్ళారు. నేను కూడా ఆయన వెంట వెళ్ళిపోయాను. నమా'జు తర్వాత మళ్ళీ నేను గుర్తుచేశాను. అప్పటికి ఈ వాక్యం అవతరించబడి ఉంది. ప్రవక్త (స), 'నమా'జు చదవటం వల్ల ఇటువంటి పాపాలు క్షమించబడతాయి' అని అన్నారు.

3) వివరణ-567: ఆ వ్యక్తిగాని లేదా మరో వ్యక్తిగాని వచ్చి ఉండవచ్చు, దొంగతనం, వ్యభిచారం మొదలైన వాటికి శిక్షలు ఉన్నాయి. అదేవిధంగా ముద్దు పెట్టుకోవటం కూడా పెద్ద పాపమే అని భావించి, దానికి కూడా శిక్షఉందని భావించాడు. ఆ వ్యక్తి, ప్రవక్త (స)తో కలసి నమా'జు చదివాడు. క్షమాపణ కోరాడు, పశ్చాత్తాపం చెందాడు. అతని పాపాలు క్షమించబడ్డాయి. నమా'జు తర్వాత మళ్ళీ శిక్షించమని కోరాడు. అప్పుడు ప్రవక్త (స), 'నమాజు చదవటం వల్ల నీ పాపాలు క్షమించ బడ్డాయి,' అని అన్నారు.

గురించి నేను అడిగాను. వీటి గురించి ప్రవక్త (స) తెలిపారు. ఒకవేళ నేను ఇంకా అడిగితే ప్రవక్త (స) ఇంకా బోధించేవారు.' [4] (బు'ఖారీ, ముస్లిమ్)

569 [6] (صحيح) (180/1)

وَعَنْ جَابِرٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "بَيْنَ الْعَبْدِ وَبَيْنَ الْكُفْرِ تَرْكُ الصَّلَاةِ". رَوَاهُ مُسْلِمٌ.

569. (6) [1/180-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "విధేయునికి, అవిధేయునికి మధ్య తేడా నమా'జును వదలి వేయటమే." [5] (ముస్లిమ్)

---

4) వివరణ-568: కర్మల ప్రత్యేకతలను గురించి అనేక ఉల్లేఖనాలు ఉన్నాయి. ఒక హదీసులో: '1. అన్నం తినిపించటం ఉత్తమ కర్మ అని, 2. ఇస్లామ్‌ను వ్యాపింప జేయటం అని, 3. అందరూ పడుకొని ఉన్నప్పుడు, రాత్రి నమాజు చదవటం,' అని. మరో 'హదీసు'లో ఇతరులను నోటిద్వారాగాని, చేయిద్వారాగాని, కాలిద్వారాగాని హాని చేకూర్చరాదని ఉంది. మరో 'హదీసు'లో దైవస్మరణం అన్నింటి కంటే గొప్పకర్మ అని ఉంది. అంటే సందర్భాన్ని బట్టి ఒక్కోవిషయాన్ని చెప్పటం జరిగింది. పండితులు వీటన్నిటినీ ఒకచోట చేర్చి ప్రతి కర్మకు గల ప్రత్యేక పుణ్యాన్ని తెలియపరిచారు. జిహాద్ సందర్భంగా జిహాద్‌ను ఉత్తమమైన కార్యంగా పేర్కొనడం జరిగింది. తల్లి-దండ్రుల సేవలో లోపం ఉన్న వారికి తల్లి-దండ్రుల సేవ ఉత్తమమైనదని పేర్కొన్నారు. అదేవిధంగా నమా'జు విషయంలో అలసత్వం వహించేవారికి నమా'జు ఉత్తమమైన కర్మ అని బోధించారు. భోజనం తినిపించని వారికి అన్నం తినిపించటం ఉత్తమమైన కర్మ అని బోధించారు. ఈ విధంగా అనేక విషయాలను గురించి పేర్కొనటం జరిగింది.

5) వివరణ-569: అంటే విశ్వాసికి అవిశ్వాసికి మధ్య నమా'జు గోడలా ఉంటుంది. విశ్వాసి నమా'జు అతన్ని అవిశ్వాసం నుండి వారిస్తుంది. నమా'జు చదువు తున్నంత వరకు మనిషి ముస్లిమ్‌గా ఉంటాడు. నమా'జు వదలివేస్తే మనిషి అవిశ్వాసానికి గురవుతాడు. అంటే నమా'జు చదవనివారు అవిశ్వాసులు. ఈ 'హదీసు' ద్వారా పండితులు, నమా'జు చదవనివాడు అవిశ్వాసి అని నిర్ధారించారు. నిజం అల్లాహ్ కు తెలుసు.

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

570 [7] (صحيح) (180/1)

عَنْ عُبَادَةَ بْنِ الصَّامِتِ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "خَمْسُ صَلَوَاتٍ افْتَرَضَهُنَّ اللهُ تَعَالَى مَنْ أَحْسَنَ وُضُوْءَهُنَّ وَصَلَّاهُنَّ لِوَقْتِهِنَّ وَأَتَمَّ رُكُوْعَهُنَّ خُشُوْعَهُنَّ كَانَ لَهُ عَلَى اللهِ عَهْدٌ أَنْ يَّغْفِرَ لَهُ وَمَنْ لَّمْ يَفْعَلْ فَلَيْسَ لَهُ عَلَى اللهِ عَهْدٌ إِنْ شَاءَ غَفَرَ لَهُ وَإِنْ شَاءَ عَذَّبَهُ". رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ وَرَوَى مَالِكٌ وَالنَّسَائِيُّ نَحْوَهُ.

570. (7) [1/180-దృఢం]

'ఉబాదహ్ బిన్ 'సామిత్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్ (త) ఐదు నమాజులను విధించాడు. పరిపూర్ణంగా వు'జూచేసి, వాటి సమయాల్లో ఆచరిస్తూ రుకూ'లను పూర్తిగా ఆచరిస్తూ, శ్రద్ధాసక్తులతో ఆచరించిన వారిని క్షమిస్తా నని అల్లాహ్ (త) వాగ్దానం చేశాడు. ఇలా చేయని వారిని గురించి అల్లాహ్ (త) వాగ్దానం చేయలేదు. అంటే క్షమించనూ వచ్చు, శిక్షించనూ వచ్చు." (అ'హ్మద్, అబూ దావూద్, మాలిక్, నసాయి')

571 [8] (صحيح) (180/1)

وَعَنْ أَبِيْ أُمَامَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "صَلُّوْا خَمْسَكُمْ وَصُوْمُوْا شَهْرَكُمْ وَأَدُّوْا زَكَاةَ أَمْوَالِكُمْ وَأَطِيْعُوْا ذَا أَمْرِكُمْ تَدْخُلُوْا جَنَّةَ رَبِّكُمْ". رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ.

571. (8) [1/180-దృఢం]

అబూ ఉమామహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీరు మీ ఐదు పూటల నమా'జులు చదవుతూ, మీ రమ'దాన్ ఉపవాసాలు పాటిస్తూ, ఇంకా మీరు మీ ధనంలో నుండి విధిగా దానాన్ని చెల్లిస్తూ, ఇంకా మీ పాలకులకు విధేయత చూపిస్తూ ఉంటే, మీ ప్రభువు స్వర్గంలోకి ప్రవేశిస్తారు." [6] (అ'హ్మద్, తిర్మిజ')

572 [9] (حسن) (181/1)

---

6) వివరణ-571: అంటే పైన పేర్కొన్న విషయాలను ఆచరిస్తే స్వర్గం లోకి వెళ్ళే అర్హత గలవారౌతారు.

وَعَنْ عَمْرِو بْنِ شُعَيْبٍ عَنْ أَبِيْهِ عَنْ جَدِّهِ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مُرُوْا أَوْلَادَكُمْ بِالصَّلَاةِ وَهُمْ أَبْنَاءُ سَبْعِ سِنِيْنَ وَاضْرِبُوْهُمْ عَلَيْهَا وَهُمْ أَبْنَاءُ عَشْرِ سِنِيْنَ وَفَرِّقُوْا بَيْنَهُمْ فِيْ الْمَضَاجِعِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَكَذَا رَوَاهُ فِيْ شَرْحِ السُّنَّةِ عَنْهُ.

572. (9) [1/181-ప్రామాణికం]

'అమ్రూ బిన్ షు'ఐబ్ తన తండ్రిగారి ద్వారా, అతను తన తాత గారి ద్వారా కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీ పిల్లలు 7 సంవత్సరాల వయస్సుకు చేరుకుంటే, నమా'జు చదవమని ఆదేశించండి. 10 సంవత్సరాల వయస్సుకు చేరుకొని నమా'జు చదవక పోతే దండించండి, ఇంకా వారి పడకలను వేరు చేయండి. అంటే ఒంటరిగా పడుకోబెట్టండి." (అబూ దావూద్, షర్'హుస్సున్నహ్)

573 [10] (حسن) (181/1)

وَفِيْ الْمَصَابِيْحِ عَنْ سَبْرَةَ بْنِ مَعْبَدٍ.

573. (10) [1/181-ప్రామాణికం]

మసాబీహ్ లో సబ్రహ్ బిన్ మ'అబది ఉల్లేఖనం. [7]

574 [11] (صحيح) (181/1)

وَعَنْ بُرَيْدَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "الْعَهْدُ الَّذِيْ بَيْنَنَا وَبَيْنَهُمُ الصَّلَاةُ فَمَنْ تَرَكَهَا فَقَدْ كَفَرَ". رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهْ.

574. (11) [1/181-దృఢం]

బురైదహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మనకూ ఇతరులకు అంటే కపటాచారులకు మధ్య ఒప్పందం నమా'జు, నమా'జును వదలిన వాడు అవిశ్వాసానికి పాల్పడినట్టే." (అ'హ్మద్, తిర్మిజి', నసాయి', ఇబ్నె మాజహ్)

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

575 [12] (صحيح) (182/1)

عَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُوْدٍ قَالَ: جَاءَ رَجُلٌ إِلَى النَّبِيِّ صلى الله عليه وسلم. فَقَالَ يَا رَسُوْلَ اللهِ إِنِّيْ عَالَجْتُ امْرَأَةً فِيْ أَقْصَى الْمَدِيْنَةِ وَإِنِّيْ أَصَبْتُ مِنْهَا مَا دُوْنَ أَنْ أَمَسَّهَا فَأَنَا هَذَا فَاقْضِ فِيْ مَا شِئْتَ. فَقَالَ عُمَرُ لَقَدْ سَتَرَكَ اللهُ لَوْ سَتَرْتَ نَفْسَكَ. قَالَ وَلَمْ يَرُدَّ النَّبِيُّ صلى الله عليه وسلم عَلَيْهِ شَيْئًا. فَقَامَ الرَّجُلُ فَانْطَلَقَ فَأَتْبَعَهُ النَّبِيُّ صلى الله عليه وسلم رَجُلًا فَدَعَاهُ وَتَلَا عَلَيْهِ هَذِهِ الْآيَةَ (أَقِمِ الصَّلَاةَ طَرَفَيِ النَّهَارِ وَزُلَفًا مِّنَ اللَّيْلِ إِنَّ الْحَسَنَاتِ يُذْهِبْنَ السَّيِّئَاتِ ذَلِكَ ذِكْرَى لِلذَّاكِرِيْنَ؛ 11: 114). فَقَالَ رَجُلٌ مِنَ الْقَوْمِ يَا نَبِيَّ اللهِ هَذَا لَهُ خَاصَّةً قَالَ: "بَلْ لِلنَّاسِ كَافَّةً". رَوَاهُ مُسْلِمٌ.

575. (12) [1/182-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స) వద్దకు ఒక వ్యక్తి వచ్చి, 'ఓ ప్రవక్తా! నేను మదీనహ్ పొలిమేరల్లో, పరాయి స్త్రీతో ముద్దుముచ్చట తీర్చు కున్నాను. అయితే సంభోగం చేయలేదు. కనుక నేను మీముందు హాజరయ్యాను. నాకు తగిన శిక్ష విధిం చండి,' అని విన్నవించుకున్నాడు. అది విన్న ప్రవక్త (స) అల్లాహ్ (త) నీ తప్పులను కప్పిపుచ్చాడు, నీవు కూడా నీ తప్పులను కప్పి ఉంచితే బాగుండేది,' అని అన్నారు. ప్రవక్త (స) ఎటువంటి సమాధానం ఇవ్వ లేదు. ఆ వ్యక్తి లేచి వెళ్ళిపోయాడు. అనంతరం ప్రవక్త (స) ఒక వ్యక్తిని పంపి పిలిపించారు. ఆ వ్యక్తి వచ్చిన తర్వాత ప్రవక్త (స) అతని ముందు: "వ అఖిమి స్సలాత తరఫయిన్నహారి వజుల్ఫన్ మినల్లైలి, ఇన్నల్ హసనాతి యుజ్‌హిబ్‌న స్సయ్యిఆతి, జాలిక జిక్‌రా లిజ్జాకిరీన్," (సూ. హూద్, **11:114**) అనే ఆయతు పఠించారు. - 'మరియు దినపు చివరి రెండు భాగాల్లోనూ మరియు రాత్రిపూట కొంత భాగంలో కూడా నమా'జ్ సలపండి. నిశ్చయంగా సత్కార్యాలు

---

7) వివరణ-573: 7సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అలవాటు చేయటానికి వారికి నమా'జు గురించి ఆదేశించాలి. ఇంకా 10 సంవత్సరాల వయస్సు గల పిల్లలు చదవకపోతే, వారిని దండించాలి. దెబ్బల భయంతో వారు చదువుతారని అదేవిధంగా 10 సంవత్సరాలు చేరుకున్న పిల్లలందరినీ వేర్వేరుగా పడకలు వేసి పడుకోబెట్టాలి.

దుష్కార్యాలను దూరం చేస్తాయి. జ్ఞాపకం ఉంచుకునే వారికి ఇది ఒక ఉపదేశం (జ్ఞాపిక).' అక్కడున్న వారిలో ఒక వ్యక్తి, ఓ ప్రవక్తా! ఈ అవకాశం ఆవ్యక్తికేనా, లేక అందరికీ వర్తిస్తుందా!' అని అడిగాడు. ప్రవక్త (స), 'అందరికోసం,' అని అన్నారు. (ముస్లిమ్)

576 [13] (حسن) (182/1)

وَعَنْ أَبِيْ ذَرٍ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم: خَرَجَ زَمَنِ الشِّتَاءِ وَالْوَرَقُ يَتَهَافَتُ فَأَخَذَ بِغُصْنَيْنِ مِنْ شَجَرَةٍ. قَالَ فَجَعَلَ ذَلِكَ الْوَرَقُ يَتَهَافَتُ. قَالَ فَقَالَ: "يَا أَبَا ذَرٍّ "قُلْتُ لَبَّيْكَ يَا رَسُوْلَ اللهِ قَالَ: "إِنَّ الْعَبْدَ الْمُسْلِمَ لَيُصَلِّ الصَّلَاةَ يُرِيْدُ بِهَا وَجْهَ اللهِ فَتَهَافَتْ عَنْهُ ذُنُوْبُهُ كَمَا يَتَهَافَتُ هَذَا الْوَرَقُ عَنْ هَذِهِ الشَّجَرَةِ". رَوَاهُ أَحْمَدُ.

576. (13) [1/182-ప్రామాణికం]

అబూ-జ'ర్ (ర) కథనం: ఒకసారి ప్రవక్త (స) సీతా కాలంలో అంటే ఆకులురాలే కాలంలో బయటకు వెళ్ళారు. ప్రవక్త (స) ఒక చెట్టు కొమ్మలను పట్టుకొని లాగారు. వెంటనే ఆకులు రాలసాగాయి. అప్పుడు ప్రవక్త (స), 'అబూ-'జర్! ఇటు రా,' అన్నారు. 'నేనిక్కడే ఉన్నాను,' అని అన్నాను. అప్పుడు ప్రవక్త (స), 'ఒక ముస్లిమ్ కేవలం అల్లాహ్ ప్రీతి కోసమే నమా'జు చదివితే, అతని పాపాలు కూడా ఈ చెట్టు ఆకుల్లా రాలి పోతాయి,' అని అన్నారు. (అ'హ్మద్)

577 [14] (حسن) (182/1)

وَعَنْ زَيْدِ بْنِ خَالِدٍ الْجُهَنِيِّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ صَلَّى سَجْدَتَيْنِ لَا يَسْهُوْ فِيْهِمَا غَفَرَ اللهُ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ". رَوَاهُ أَحْمَدُ.

577. (14) [1/182-ప్రామాణికం]

'జైద్ బిన్ 'ఖాలిద్ జుహ్నీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఎవరైనా నిర్మలమైన మనస్సుతో, భక్తి-శ్రద్ధలతో నమా'జు చదివితే, అల్లాహ్ అతని వెనుకా, ముందు పాపాలన్నీ క్షమించివేస్తాడు." (అ'హ్మద్)

578 [15] (صحيح) (183/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرِو بْنِ الْعَاصِ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم: أَنَّهُ ذَكَرَ الصَّلَاةَ يَوْمًا فَقَالَ: "مَنْ حَافَظَ عَلَيْهَا كَانَتْ لَهُ نُوْرًا وَبُرْهَانًا وَنَجَاةً يَوْمَ الْقِيَامَةِ وَمَنْ لَّمْ يُحَافِظْ عَلَيْهَا لَمْ يَكُنْ لَهُ نُوْرًا وَلَا بُرْهَانًا لَا نَجَاةً وَكَانَ يَوْمَ الْقِيَامَةِ مَعَ قَارُوْنَ وَفِرْعَوْنَ وَهَامَانَ وَأُبَيِّ بْنِ خَلْفٍ". رَوَاهُ أَحْمَدُ وَالدَّارِمِيُّ وَالْبَيْهَقِيُّ فِيْ شُعَبِ الْإِيْمَانِ.

578. (15) [1/182-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్-'అమ్ర్ బిన్-'ఆస్ (ర) కథనం: ప్రవక్త (స) ఒకరోజు నమా'జు గురించి ప్రస్తావించారు. అంటే నమా'జు ప్రత్యేకత గురించి వివరిస్తూ, క్రమం తప్పకుండా నమా'జు చదివే వ్యక్తికి, ఈ నమా'జు తీర్పుదినం నాడు వెలుగుగా, పరిపూర్ణ విశ్వాస చిహ్నంగా, క్షమాపణకు కారకంగా తోడ్పడుతుంది. అదేవిధంగా క్రమం తప్పకుండా పాటించని వారికి వెలుగుగా, విశ్వాస చిహ్నంగా, సాఫల్యానికి కారకంగా సహకరించదు. ఇంకా ఆ వ్యక్తి తీర్పుదినం నాడు ఖారూన్, ఫిర్'ఔన్, హామాన్ మరియు ఉబయ్ బిన్-'ఖల్ఫ్‌లతో కలసి ఉంటాడు." అని ప్రవచించారు. (అ'హ్మద్, దార్మీ, బైహఖీ /షు'అబిల్ఈమాన్)

579 [16] (صحيح) (183/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ شَقِيْقٍ قَالَ: كَانَ أَصْحَابُ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم لَا يَرَوْنَ شَيْئًا مِّنَ الْأَعْمَالِ تَرْكُهُ كُفْرٌ غَيْرَ الصَّلَاةِ. رَوَاهُ التِّرْمِذِيُّ.

579. (16) [1/183-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్-షఖీఖ్(ర) కథనం: ప్రవక్త (స) అనుచరులు నమా'జు తప్ప, ఇతర ఏ సత్కార్యాన్ని వదలి వేసినా అవిశ్వాసంగా భావించే వారు కాదు. నమా'జు వదలితే మాత్రం అవిశ్వాసిగా భావించే వారు. (తిర్మిజి')

580 [17] (حسن) (183/1)

وَعَنْ أَبِيْ الدَّرْدَاءِ قَالَ: أَوْصَانِيْ خَلِيْلِيْ أَنْ لَّا تُشْرِكَ بِاللهِ شَيْئًا وَّإِنْ قُطِعْتَ وَحُرِّقْتَ وَلَا تَتْرُكْ صَلَاةً مَكْتُوْبَةً مُتَعَمِّدًا فَمَنْ تَرَكَهَا

مُتَعَمِّدًا فَقَدْ بَرِئَتْ مِنْهُ الذِّمَّةُ وَلَا تَشْرَبِ الْخَمْرَ فَإِنَّهَا مِفْتَاحُ كُلِّ شَرٍّ. رَوَاهُ ابْنُ مَاجَهُ.

580. (17) [1/183-ప్రామాణికం]

అబూ-దర్‌దా (ర) కథనం: 'నా మిత్రులు అంటే ప్రవక్త (స) నాకు ఇలా ఉపదేశించారు, "నిన్ను ముక్కలు ముక్కలు చేసి వేసినా, మంటల్లో కాల్చి వేసినా, నీవు అల్లాహ్‌కు సాటి కల్పించకు. ఇంకా విధి నమా'జులను ఉద్దేశ్యపూర్వకంగా ఎన్నడూ వదలకు. ఎందుకంటే ఉద్దేశ్యపూర్వకంగా విధి నమా'జులను వదలివేసిన వాడిపై నుండి ఇస్లామ్ బాధ్యత తొలగి పోతుంది. ఇంకా నీవు ఎన్నడూ, మద్యం సేవించ కూడదు. ఎందుకంటే మద్యపానం చెడులన్నిటికీ తాళంచెవి వంటిది." [8] (ఇబ్నె మాజహ్)

=====

1-بَابُ مَوَاقِيْتِ الصَّلَاةِ

1. నమా'జు వేళలు

నమా'జుకు కొన్ని సమయాలు నిర్దేశించబడి ఉన్నాయి. సమయానికి ముందు చదివితే, స్వీకరించబడదు. సమయం తరువాత చదివితే అది పూర్తిచేయడం అవుతుంది. పాటించడం అవదు. అందు వల్ల ప్రతి నమా'జును దాని నిర్దిష్ట సమయంలో ఆచరించాలి. నమా'జు సమయాలను గురించి ఖుర్‌ఆన్‌లో సంక్షిప్తంగా, హదీసుల్లో వివరంగా పేర్కొనడం జరిగింది. దీన్ని గురించి ఖుర్‌ఆన్‌లోని రెండు ఆయాతులను పేర్కొనడం జరిగింది. అంటే అవి మూలం, క్రింద పేర్కొనబడిన 'హదీసు'లు వాటి వివరణ. అల్లాహ్ ఆదేశం: **1**. "నిశ్చయంగా, నమా'జు విశ్వాసులకు నియమిత సమయాల్లో పాటించటానికి విధిగా నియమించబడింది." (సూ. అన్నిసా, **4 – 103**). **2**. "మరియు దినపు చివరి రెండు భాగాల్లోనూ మరియు రాత్రి పూట కొంత భాగంలో కూడా నమా'జు సలపండి." - (సూ. హూద్, **11:114**). దినపు మొదటి అంచు అంటే ఫజ్ర్ నమా'జు, రెండవ అంచు అంటే 'అస్‌ర్ మరియు మ'గ్రిబ్, నమా'జులు. రాత్రి వేళ అంటే 'ఇషా' నమా'జులు. 3. "మధ్యాహ్నం సూర్యుడు వాలినప్పటి నుండి, రాత్రి అయి చీకటి పడేవరకూ నమా'జ్‌లను సలుపు. ("జహ్‌ర్, 'అ'స్‌ర్, మ'గ్రిబ్ మరియు 'ఇషా' నమా'జులు) మరియు ప్రాతః కాలంలో (నమా'జ్‌లో) ఖుర్‌ఆన్ పఠించు. నిశ్చయంగా ప్రాతఃకాల ఖుర్‌ఆన్ పఠనం (దేవదూతల ద్వారా) వీక్షింపబడుతుంది." (సూ. ఇస్రా, **17:78**) దులూక్ అంటే "జహ్‌ర్ మరియు 'గసఖుల్లైల్ అంటే 'అస్'ర్, మ'గ్రిబ్, 'ఇషా' మరియు ఖుర్‌ఆన్ ఫజ్ర్ అంటే ఫజ్ర్ నమా'జ్.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

581 [1] (صحيح) (184/1)

عَنْ عَبْدِ اللهِ ابْنِ عَمْرٍو قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "وَقْتُ الظُّهْرِ إِذَا زَالَتِ الشَّمْسُ وَكَانَ ظِلُّ الرَّجُلِ كَطُوْلِهِ مَا لَمْ يَحْضُرِ الْعَصْرِ وَوَقْتُ الْعَصْرِ مَا لَمْ تَصْفَرَّ الشَّمْسُ وَوَقْتُ صَلَاةِ الْمَغْرِبِ مَا لَمْ يَغِبِ الشَّفَقُ وَوَقْتُ صَلَاةِ الْعِشَاءِ إِلَى نِصْفِ اللَّيْلِ الْأَوْسَطِ وَوَقْتُ صَلَاةِ الصُّبْحِ مِنْ طُلُوْعِ الْفَجْرِ مَا لَمْ تَطْلُعِ الشَّمْسُ فَإِذَا طَلَعَتِ الشَّمْسُ فَأَمْسِكْ عَنِ الصَّلَاةِ فَإِنَّهَا تَطْلُعُ بَيْنَ قَرْنَيْ شَيْطَانٍ". رَوَاهُ مُسْلِمٌ.

581. (1) [1/184-దృఢం]

---

8) వివరణ-580: ప్రవక్త (స) అబూ దర్దాకు ఉపదేశించారు. కాని ఈ హితబోధ ముస్లిములందరికీ వర్తిస్తుంది. అల్లాహ్ (త) కు సాటి కల్పించకుండా, అల్లాహ్‌ను సృష్టి కర్తగా, పోషకుడుగా భావించడమే అసలు ఇస్లామ్. ఇస్లామ్‌లో నమా'జుకు చాలా ప్రాధాన్యత ఉంది. ఇస్లామ్ ఐదు విధుల్లో నమా'జు ఒక ముఖ్య మైన విధి. అందు వల్లే ఉద్దేశ్య పూర్వకంగా నమా'జును వదలిన వాడు అవిశ్వాసానికి గురవుతాడు. అల్లాహ్(త) ముస్లిములను, క్రమం తప్పకుండా నమాజును ఆచరించే వారిని క్షమిస్తానని వాగ్దానం చేసిఉన్నాడు. ఉద్దేశ్యపూర్వ కంగా నమాజు వదలి వేసిన వారికి ఈ వాగ్దానం వర్తించదు. అదేవిధంగా మద్య పానాన్ని చెడులన్నిటికీ తాళం చెవి అని ఎందుకు పేర్కొనడం జరిగిందంటే, దానివల్ల మత్తు ఎక్కుతుంది. స్పృహ ఉండదు. అటువంటి స్థితిలో దేనికి పాల్పడు తున్నాడు అనేది అతనికి తెలియదు. షై'తాన్‌కు మంచి అవకాశం లభించి సులభంగా మానవుని ద్వారా పాప కార్యాలు చేయిస్తాడు. స్పృహలో చేయని ఎటువంటి పని అయినా మత్తులో చేసివేస్తాడు.

'అబ్దుల్లాహ్ బిన్ 'అమ్ర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జుహ్ర్ నమా'జు సమయం సూర్యుడు వాలినపుడు ప్రారంభం అవుతుంది. ఒక్కనీడ వరకు ఉంటుంది. 'అస్ర్ నమాజు సమయం ఒకనీడ నుండి ప్రారంభం అవుతుంది. ఎండలో పసుపు వర్ణం వచ్చే వరకు 'అస్ర్ సమయం ఉంటుంది. సూర్యుడు అస్తమించిన తర్వాత మ'గ్రిబ్ సమయం ప్రారంభం అవుతుంది. ఎర్రదనం ఉన్నంత వరకు ఉంటుంది. ఎర్రదనం ముగిసి నప్పటి నుండి మధ్యరాత్రి వరకు 'ఇషా' సమయం. ఉషోదయం ప్రారంభం కాగానే ఫజ్ర్ సమయం ప్రారంభం అవుతుంది. సూర్యోదయానికి ముందు వరకు ఉంటుంది. సూర్యోదయం సమయంలో నమా'జు చదవకండి. ఎందుకంటే సూర్యుడు షై'తాన్ రెండు కొమ్ముల మధ్య నుండి ఉదయిస్తాడు." [9] (ముస్లిమ్)

582 [2] (صحيح) (184/1)

وَعَنْ بُرَيْدَةَ قَالَ: إِنَّ رَجُلًا سَأَلَ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم عَنْ وَقْتِ الصَّلَاةِ فَقَالَ لَهُ: "صَلِّ مَعَنَا هَذَيْنِ "يَعْنِيْ الْيَوْمَيْنِ فَلَمَّا زَالَتِ الشَّمْسُ أَمَرَ بِلَالًا فَأَذَّنَ ثُمَّ أَمَرَهُ فَأَقَامَ الظُّهْرَ ثُمَّ أَمَرَهُ فَأَقَامَ الْعَصْرَ وَالشَّمْسُ مُرْتَفِعَةٌ بَيْضَاءُ نَقِيَّةٌ ثُمَّ أَمَرَهُ فَأَقَامَ الْمَغْرِبَ حِيْنَ غَابَتِ الشَّمْسُ ثُمَّ أَمَرَهُ فَأَقَامَ الْعِشَاءَ حِيْنَ غَابَ الشَّفَقُ ثُمَّ أَمَرَهُ فَأَقَامَ الْفَجْرَ حِيْنَ طَلَعَ الْفَجْرُ فَلَمَّا أَنْ كَانَ الْيَوْمُ الثَّانِيْ أَمَرَهُ فَأَبْرَدَ بِالظُّهْرِ فَأَبْرَدَ بِهَا فَأَنْعَمَ أَنْ يُّبْرِدَ بِهَا وَصَلَّى الْعَصْرَ وَالشَّمْسُ مُرْتَفِعَةٌ أَخَّرَهَا فَوْقَ الَّذِيْ كَانَ وَصَلَّى الْمَغْرِبَ قَبْلَ أَنْ يَّغِيْبَ الشَّفَقُ وَصَلَّى الْعِشَاءَ بَعْدَمَا ذَهَبَ ثُلُثُ اللَّيْلِ وَصَلَّى الْفَجْرَ فَأَسْفَرَ بِهَا. ثُمَّ قَالَ أَيْنَ السَّائِلُ عَنْ وَقْتِ الصَّلَاةِ. فَقَالَ الرَّجُلُ أَنَا يَا رَسُوْلَ اللهِ. قَالَ: "وَقْتُ صَلَاتِكُمْ بَيْنَ مَا رَأَيْتُمْ". رَوَاهُ مُسْلِمٌ.

582. (2) [1/184-దృఢం]

బురైదహ్ (ర)కథనం: ప్రవక్త (స)ను ఒక వ్యక్తి నమా'జు సమయాలను గురించి అడిగాడు. దానికి ప్రవక్త (స), 'నువ్వు రెండు రోజులు మాతో కలసి నమా'జు చదువు,' అని అన్నారు. అనంతరం మొదటి రోజు సూర్యుడు వాలిన తర్వాత బిలాల్‌ను అజా'న్ ఇవ్వమని ఆదేశించారు. బిలాల్ అజా'న్ ఇచ్చారు. ఆ తరువాత ప్రవక్త (స) ఇఖామతు ఇవ్వమని ఆదేశించారు. బిలాల్ ఇఖామత్ ఇచ్చారు. ప్రవక్త (స) ప్రారంభ సమయంలో "జుహ్ర్ నమా'జు చదివించారు. ఆ తరువాత సూర్యుడు ఒకనీడ వరకు వాలినప్పుడు బిలాల్‌ను ఆదేశించారు. బిలాల్ అజా'న్, ఆ తరువాత ఇఖామత్ ఇచ్చారు. ప్రవక్త (స) 'అ'స్ర్ ప్రారంభ కాలంలో నమా'జు చదివించారు. ఆ తరువాత మళ్ళీ సూర్యాస్తమయం అయిన తరువాత బిలాల్‌ను అజా'న్, ఇఖామత్ ఇవ్వమని ఆదేశించారు. బిలాల్ అజా'న్, ఇఖామత్ ఇచ్చారు. ప్రవక్త (స) నమా'జు చదివించారు. ఆ తరువాత ఎర్ర దనం పోయిన తర్వాత బిలాల్‌ను అజా'న్, ఇఖామత్ ఇవ్వమని ఆదేశించారు. తర్వాత ప్రవక్త (స) 'ఇషా' నమా'జు చదివించారు. మళ్ళీ ఉషోదయం అయిన తర్వాత బిలాల్‌ను అజా'న్, ఇఖామత్ ఇవ్వమని ఆదేశించారు. అయిన తర్వాత ప్రవక్త (స) ఫజ్ర్ నమాజు చదివించారు. మొదటి రోజు 5 నమా'జులను

9) వివరణ-581: 'హదీసు' అర్థం చాలా స్పష్టంగా ఉంది. దీని ద్వారా ఒక నమా'జు యొక్క ప్రారంభ సమయం, చివరి సమయం తెలుస్తుంది. అంటే సూర్యుడు వాలిన వెంటనే "జుహ్ర్ సమయం ప్రారంభం అవుతుంది. ఒక్క నీడంత సమయం వరకు ఉంటుంది. అంటే అప్పుడు "జుహ్ర్ సమయం సమాప్తం అవుతుంది. ఇదే సరైన ప్రమాణం. ఈ హదీసులో "జుహ్ర్ నమా'జును ముందు పేర్కొనడం జరిగింది. ఎందుకంటే జిబ్రీల్ (అ) నమా 'జుల సమయాలను తెలియపరచటానికి అన్నిటికంటేముందు "జుహ్ర్ నమా'జు చదివి చూపెట్టారు. అదేవిధంగా 'అస్ర్ సమయం ఒకనీడ నుండి ప్రారంభమవుతుంది. సూర్యాస్తమయం వరకు ఉంటుంది. మ'గ్రిబ్ సమయం సూర్యాస్తమయం తరువాత ప్రారంభం అవుతుంది. ఎరుపురంగు పోయేవరకు ఉంటుంది. 'ఇషా'నమా'జు సమయం ఎరుపురంగు పోయిన తర్వాత ప్రారంభం అవుతుంది. అర్ధరాత్రి వరకు ఉంటుంది. ఫజ్ర్ నమా'జు సమయం ఉషోదయకాలం ప్రారంభం కాగానే మొదలవు తుంది. సూర్యో దయం వరకు ఉంటుంది.

ప్రారంభ సమయాల్లో చదివించారు. రెండవ రోజు బిలాల్‌ను ఆలస్యం చేసి అజా'న్, ఇఖామత్‌లు ఇవ్వమని ఆదేశించారు. బిలాల్ (ర) ఆలస్యం చేసి అజా'న్, ఇఖామత్‌లు ఇచ్చారు. ప్రవక్త (స) నమా'జు చదివించారు. అదేవిధంగా 'అ 'స్ర్ నమాజును చివరి సమయంలో చదివించారు. అదేవిధంగా మ'గ్రిబ్ నమాజును ఎర్రదనం అదృశ్యం కావటానికి ముందు చదివించారు. అదే విధంగా 'ఇషా నమా'జు 1/3 వంతు రాత్రి గడచిన తర్వాత చదివించారు. అదేవిధంగా ఫజ్ర్ నమా'జు వెలుగు వ్యాపించిన తర్వాత చదివించారు. ఆ తరువాత, 'ఆ వ్యక్తి ఏడి,' అని అడిగారు. 'నేను ఇక్కడే ఉన్నానని' ఆ వ్యక్తి సమాధానం ఇచ్చాడు. అప్పుడు ప్రవక్త (స) మీ నమా'జుల సమయం ఈ రెండు సమయాల మధ్య ఉంది అని అన్నారు. (ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

583 [3] (صحيح) (185/1)

عَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَمَّنِيْ جِبْرِيْلُ عِنْدَ الْبَيْتِ مَرَّتَيْنِ فَصَلَّى بِيَ الظُّهْرَ حِيْنَ زَالَتِ الشَّمْسُ وَكَانَتْ قَدْرِ الشِّرَاكِ وَصَلَّى بِيْ الْعَصْرَ حِيْنَ كَانَ ظِلُّ كُلِّ شَيْءٍ مِّثْلَهُ وَصَلَّى بِيَ يَعْنِيْ الْمَغْرِبَ حِيْنَ أَفْطَرَ الصَّائِمُ وَصَلَّى بِيْ الْعِشَاءَ حِيْنَ غَابَ الشَّفَقُ وَصَلَّى بِيْ الْفَجْرَ حِيْنَ حَرُمَ الطَّعَامَ وَالشَّرَابُ عَلَى الصَّائِمِ فَلَمَّا كَانَ الْغَدُ صَلَّى بِيَ الظُّهْرَ حِيْنَ كَانَ ظِلُّهُ مِثْلَهُ وَصَلَّى بِيَ الْعَصْرَ حِيْنَ كَانَ ظِلُّهُ مِثْلَيْهِ. وَصَلَّى بِيَ الْمَغْرِبَ حِيْنَ أَفْطَرَ الصَّائِمُ. وَصَلَّى بِيْ الْعِشَاءَ إِلَى ثُلُثِ اللَّيْلِ. وَصَلَّى بِيْ الْفَجْرَ فَأَسْفَرَ. ثُمَّ الْتَفَتَ إِلَيَّ فَقَالَ يَا مُحَمَّدُ هَذَا وَقْتُ الْأَنْبِيَاءِ مِنْ قَبْلِكَ وَالْوَقْتُ مَا بَيْنَ هَذَيْنِ الْوَقْتَيْنِ". رَوَاهُ أَبُو دَاوُدَ وَالتِّرْمِذِيُّ.

583. (3) [1/185-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జిబ్రీల్ (అ) బైతుల్లాహ్ వద్ద నాకు రెండుసార్లు ఇమామత్ చేశారు. అంటే రెండురోజులు నాకు నమా'జుచదివి చూపెట్టారు. ఒక రోజు ప్రారంభ సమయంలో రెండవరోజు చివరి సమయంలో. మొదటి రోజు సూర్యుడు వాలిన వెంటనే "జుహ్ర్ నమా'జు చదివించారు. ఇంకా నీడ వస్తువుకు సమానంగా ఉన్నప్పుడు 'అస్ర్ నమా'జు చదివించారు. అదేవిధంగా ఉపవాసం విరమించే సమయాన మ'గ్రిబ్ నమా'జు చదివించారు. అదేవిధంగా ఎర్రదనం అదృశ్యమైన వెంటనే 'ఇషా నమా'జును చదివించారు. అదేవిధంగా ఫజ్ర్ నమా'జును ఉపవాసిపై అన్న పానీయాలు నిషిద్ధం అయిన సమయాన చదివించారు. రెండవరోజు "జుహ్ర్ నమా'జు ను వస్తువునీడ దానికి సమానంగా ఉన్నప్పుడు చదివించారు. 'అస్ర్ నమాజును వస్తువు నీడ దానికి రెండింతలు అయినప్పుడు చదివించారు. అదే విధంగా మ'గ్రిబ్ నమా'జును ఆలస్యం చేసి చదివించారు. ఇషా నమా'జును 1/3 వంతు రాత్రి గడిచిన తర్వాత చదివించారు. ఫజ్ర్ నమా'జు వెలుగు వ్యాపించిన తర్వాత చదివించారు. అనంతరం జిబ్రీల్ (అ) నావైపు తిరిగి ఓ ము'హమ్మద్! ఇది మీకంటే ముందు ప్రవక్తల సమయం, మీ సమయం ఈ రెండు సమయాలకు మధ్య ఉంది అని అన్నారు. (అబూ-దావూద్, తిర్మిజి', ఇబ్నె-మాజహ్)

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

584 [4] (متفق عليه) (186/1)

وَعَنِ ابْنِ شِهَابٍ أَنَّ عَمَرَ بْنَ عَبْدِ الْعَزِيْزِ أَخَّرَ الْعَصْرَ شَيْئًا. فَقَالَ لَهُ عُرْوَةُ: أَمَّا إِنَّ جِبْرِيْلَ قَدْ نَزَلَ فَصَلَّى أَمَامَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. فَقَالَ لَهُ عُمَرُ: اِعْلَمْ مَا تَقُوْلُ يَا عُرْوَةُ. فَقَالَ: سَمِعْتُ بَشِيْرَ بْنَ أَبِيْ مَسْعُوْدٍ يَقُوْلُ سَمِعْتُ أَبَا مَسْعُوْد يَقُوْلُ: سَمِعْتُ رَسُوْلَ الله صلى الله عليه وسلم يَقُوْلُ: "نَزَلَ جِبْرِيْلُ فَأَمَّنِيْ فَصَلَّيْتُ مَعَهُ ثُمَّ صَلَّيْتُ مَعَهُ ثُمَّ صَلَّيْتُ مَعَهُ ثُمَّ صَلَّيْتُ مَعَهُ ثُمَّ صَلَّيْتُ مَعَهُ" يَحْسِبُ بِأَصَابِعِهِ خَمْسَ صَلَوَاتٍ.

584. (4) [1/186-ఏకీభవితం]

'ఇబ్నె షిహాబ్ 'జుహ్రీ కథనం: ఒకరోజు 'ఉమర్ బిన్ 'అబ్దుల్-'అజీజ్ 'అస్ర్ నమా'జును ఆలస్యం చేసి చదివారు. అప్పుడు 'ఉర్వ అతనితో, 'జిబ్రీల్ (అ)

వచ్చి ప్రవక్త(స)కు నమా'జు చదివించారు,' అని అన్నారు. దానికి 'ఉమర్ బిన్ 'అబ్దుల్-'అజీజ్, "నీవు ఏమంటున్నావో కొద్దిగా ఆలోచించి చెప్పు," అని అన్నారు. దానికి ఉర్వ, "నేను బషీర్ బిన్ అబీ మస్'ఊద్ ద్వారా ఇలా విన్నాను.' బషీర్ కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను: "జిబ్రీల్ (అ) వచ్చారు. నాకు ఇమామత్ చేశారు. నేను అతనితో కలసి నమా'జు చదివాను. ఆ తరువాత మళ్ళీ నేను అతనితో కలసి నమా'జు చదివాను. మళ్ళీ నేను అతనితో కలసి నమా'జు చదివాను. మళ్ళీ నేను అతనితో కలసి నమా'జు చదివాను. మళ్ళీ నేను అతని తో కలసి నమా'జు చదివాను. ప్రవక్త (స) ఈ విధంగా తన చేతి వ్రేళ్ళ ద్వారా లెక్కించారు. అంటే ఐదు నమా'జులు చదివారు.[10] (బు'ఖారీ, ముస్లిమ్)

585 [5] (ضعيف) (186/1)

10) వివరణ-584: 'ఉమర్ బిన్ 'అబ్దుల్-'అ'జీ'జ్ ఒక రోజు 'అస్ర్ నమా'జు ఆలస్యం చేసి చదివారు. అప్పుడు 'ఉర్వహ్, 'తమరు 'అస్ర్ నమా'జును ఆలస్యం చేసి చదివారు, కాని ప్రారంభ సమయంలో చదవడానికి చాలా ప్రాధాన్యత ఉంది, ఎందుకంటే జిబ్రీల్ (అ) ప్రవక్త (స)కు ప్రారంభ సమయంలో నమా'జు చదివించారు, మరి తమరు దానికి ప్రాధాన్యత ఇవ్వలేదు,' అని అన్నారు. దానికి 'ఉమర్ బిన్ 'అబ్దుల్-'అజీజ్, 'నువ్వు ఆలోచించి మరీ మాట్లాడు, 'హదీసు' ఉల్లేఖించడంలో కూడా చాలా అప్రమత్తంగా ఉండాలి. 'హదీసు'ను ప్రామాణికత లేకుండా ఉల్లేఖించకూడదు,' అని అన్నారు. దానికి 'ఉర్వహ్, 'ఈ 'హదీసు'ను నేను బషీర్ బిన్ అబీ మస్'ఊద్ ద్వారా విన్నాను. బషీర్ బిన్ అబీ మస్'ఊద్ కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను. 'జిబ్రీల్ (అ) నాకు నమా'జు చదివించారు. ఒక రోజు ప్రారంభసమయంలో, మరోరోజు చివరి సమయంలో. కనుక ఈ 'హదీసు' ప్రామాణికమైనది,' అని అన్నారు. ముందు పేజీల్లో ప్రారంభసమయంలో నమా'జు చదవడానికి గల ప్రాధాన్యత గల 'హదీసు'లను పేర్కొనడం జరిగింది.

وَعَنْ عُمَرَ بْنِ الْخَطَّابِ رَضِيَ اللهُ عَنْهُ: أَنَّهُ كَتَبَ إِلَى عُمَّالِهِ إِنَّ أَهَمَّ أُمُوْرَكُمْ عِنْدِيْ الصَّلَاةُ فَمَنْ حَفِظَهَا وَحَافَظَ عَلَيْهَا حَفِظَ دِيْنَهُ وَمَنْ ضَيَّعَهَا فَهُوَ لِمَا سِوَاهَا أَضْيَعُ. ثُمَّ كَتَبَ أَنْ صَلُّوا الظُّهْرَ إِذَا كَانَ الْفَيْءِ ذِرَاعًا إِلَى أَنْ يَكُوْنَ ظِلُّ أَحَدِكُمْ مِثْلَهُ وَالْعَصْرُ وَالشَّمْسُ مُرْتَفِعَةٌ بَيْضَاءُ نَقِيَّةٌ قَدْرَ مَا يَسِيْرُ الرَّاكِبُ فَرْسَخَيْنِ أَوْ ثَلَاثَةً قَبْلَ مَغِيْبِ الشَّمْسِ وَالْمَغْرِبَ إِذَا غَربت الشَّمْسُ وَالْعِشَاءَ إِذَا غَابَ الشَّفَقُ إِلَى ثُلُثِ اللَّيْلِ. فَمَنْ نَامَ فَلَا نَامَتْ عَيْنُهُ. فَمَنْ نَامَ فَلَا نَامَتْ عَيْنُهُ. فَمَنْ نَامَ فَلَ انَامَتْ عَيْنُهُ. وَالصُّبْحَ وَالنُّجُوْمُ بَادِيَةٌ مُشْتَبِكَةٌ. رَوَاهُ مَالِكٌ.

585. (5) [1/186-బలహీనం]

'ఉమర్ (ర) తన పరిపాలనా కాలంలో తన రాష్ట్రాల పాలకులకు, తహ్‌సీల్‌దార్లకు ఇలా ఉత్తరం వ్రాశారు, "నా దృష్టిలో బాధ్యతలన్నిటి కంటే ముఖ్య బాధ్యత నమా'జ్. నమా'జ్‌ను పరిరక్షించే వాడు, ఎల్లప్పుడూ క్రమం తప్పకుండా పాటించేవాడు తన ధర్మాన్ని పరిరక్షించినట్లే. ఇంకా నమా'జును పరిరక్షించలేని వాడు, ఇతర వ్యవహారాలను కూడా పరిరక్షించలేడు." ఆ తరువాత మళ్ళీ ఇలా వ్రాశారు." "జుహ్‌ర్ నమా'జును నీడ ఒకగజం నుండి మీకు సమానంగా ఉండే వరకు చదవండి. అంటే సూర్యుడు వాలిన తర్వాత నుండి తనకు సమానంగా నీడ ఉండే వరకు "జుహ్‌ర్ సమయం ఉంటుంది. మీరు సూర్యుడు వాలిన తర్వాత "జుహ్‌ర్ నమా'జు చదువుకోండి. అదేవిధంగా మీరు 'అస్ర్ నమా'జును సూర్యుడు తెల్లగా, స్పష్టంగా ఉన్నప్పుడు చదవండి. అంటే 'అస్ర్ నమా'జు చదివిన తర్వాత ఒక వ్యక్తి సూర్యాస్తమయానికి ముందు 6 లేక 9 మైళ్ళు ప్రయాణం చేయగలిగాలి. ఇంకా మ'గ్‌రిబ్ నమా'జు సూర్యుడు అస్తమించిన తర్వాత చదవండి. అదేవిధంగా 'ఇషా' నమా'జు ఎర్రదనం అదృశ్యం అయిన తర్వాత నుండి 1/3 వంతు రాత్రి వేళ వరకు చదవగలరు. 'ఇషా' నమా'జు చదవకుండా పడుకున్న వారికి నిద్ర రాకూడదు గాక, 'ఇషా నమాజు చదవకుండా పడుకున్న వారికి నిద్ర రాకూడదుగాక, ఇషానమా'జు చదవకుండా పడుకున్న వారికి నిద్ర

రాకూడదు గాక, ఇంకా ఉదయం నమా'జు చుక్కలు స్పష్టంగా కనబడుతున్నప్పుడు అంటే చికటిలో చదవండి. (ముఅ'త్తా ఇమామ్ మాలిక్)

586 [6] (صحيح) (187/1)

وَعَنِ ابْنِ مَسْعُوْدٍ قَالَ: كَانَ قَدْرُ صَلَاةِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم اَلظُّهْرِ فِيْ الصَّيْفِ ثَلَاثَةَ أَقْدَامٍ إِلَى خَمْسَةِ أَقْدَامٍ وَفِيْ الشِّتَاءِ خَمْسَةَ أَقْدَامٍ إِلَى سَبْعَةِ أَقْدَامٍ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ.

586. (6) []1/187-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స) ''జుహ్ర్ నమా'జు వేసవిలో 3 అడుగుల నుండి 5 అడుగుల వరకు, శీతాకాలంలో 5 అడుగుల నుండి 7 అడుగుల వరకు ఉండేది. [11] (అబూ-దావూద్, నసాయి')

=====

2- بَابُ تَعْجِيْلِ الصَّلَوَاتِ

2. ప్రారంభవేళలో నమా'జ్ ఆచరించటం

మంచి విషయాల్లో ఆలస్యం చేయకూడదు. సాధ్యమైనంత తొందరగా చేసుకోవాలి. అల్లాహ్ ఆదేశం: "...ఫస్తబిఖుల్ ఖైరాత్..." (సూ. అల్ మాఇదహ్, **5:48**) - '...మంచి పనులు చేయటంలో ఒకరితో నొకరు పోటీపడండి...' సత్కార్యాలన్నిటిలో నమా'జు అత్యుత్తమ సత్కార్యం. దీన్ని కూడా ప్రారంభ కాలంలోనే నెరవేర్చుకోవాలి. ప్రవక్త (స)ను 'కార్యాలన్నిటిలో అత్యుత్తమమైన కార్యం ఏది అని ప్రశ్నించడం జరిగింది. ప్రవక్త (స), 'ప్రారంభ కాలంలో నమా'జ్ ఆచరించటం,' అని అన్నారు. (తిర్మిజి') మరోచోట, ప్రవక్త (స) ఇలా అన్నారు, "ప్రారంభ కాలంలో నమా'జ్ చదవడం వల్ల దైవప్రీతి లభిస్తుంది. చివరి సమయంలో చదివితే అల్లాహ్ (త) తప్పులను మన్నిస్తాడు.'

---

11) వివరణ-586: కాలాలను బట్టి "జుహ్ర్ నమా'జు వేళల్లో తేడా వస్తుంది. వేసవికాలంలో 3 అడుగుల నుండి 5 అడుగుల నీడ వరకు చదివేవారు. శీతాకాలంలో 5 అడుగుల నుండి 7 అడుగుల వరకు.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

587 [1] (متفق عليه) (188/1)

عَنْ سَيَّارِ بْنِ سَلَامَةَ قَالَ: دَخَلْتُ أَنَا وَأَبِيْ عَلَى أَبِيْ بَرْزَةَ الْأَسْلَمِيِّ. فَقَالَ لَهُ أَبِيْ كَيْفَ كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُصَلِّيْ الْمَكْتُوْبَةَ. فَقَالَ كَانَ يُصَلِّيْ الْهَجِيْرَ الَّتِيْ تَدْعُوْنَهَا الْأُوْلَى حِيْنَ تَدْحَضُ الشَّمْسَ وَيُصَلِّيْ الْعَصْرَ ثُمَّ يَرْجِعُ أَحَدُنَا إِلَى رَحْلِهِ فِيْ أَقْصَى الْمَدِيْنَةَ وَالشَّمْسُ حَيَّةٌ وَنَسِيْتُ مَا قَالَ فِيْ الْمَغْرِبِ وَكَانَ يَسْتَحِبُّ أَنْ يُّؤَخِّرَ الْعِشَاءَ الَّتِيْ تَدْعُوْنَهَا الْعَتَمَةَ وَكَانَ يَكْرَهُ النَّوْمَ قَبْلَهَا وَالْحَدِيْثَ بَعْدَهَا. وَكَانَ يَنْفَتِلُ مِنْ صَلَاةِ الْغَدَاةِ حِيْنَ يَعْرِفُ الرَّجُلُ جَلِيْسَهُ وَيَقْرَأُ بِالسِّتِّيْنَ إِلَى الْمَائَةِ.

وَفِيْ رِوَايَةٍ: وَلَا يُبَالِيْ بِتَأْخِيْرِ الْعِشَاءِ إِلَى ثُلُثِ اللَّيْلِ وَلَا يُحِبُّ النَّوْمَ قَبْلَهَا وَالْحَدِيْثَ بَعْدَهَا.

587. (1) [1/188-ఏకీభవితం]

సయ్యార్ బిన్ సలామహ్ (ర) కథనం: నేనూ మా నాన్నగారు అబూ-బర్'జహ్ గారి వద్దకు వెళ్ళాము. మానాన్నగారు అబూ-బర్'జహ్ అస్లమిని ప్రవక్త (స) విధి నమా'జులను ఎలా పాటించేవారు,' అని అడిగారు. దానికి అబూ-బర్'జహ్ అస్లమీ మీరు అల్'ఊలా అని పిలిచే ''జుహ్ర్ నమాజును సూర్యుడు వాలిన తర్వాత చదివేవారు. ఇంకా 'అస్ర్ నమా'జ్‌ను సూర్యాస్తమయానికి ఇంకా చాలా సమయం ఉండగానే చదివేవారు. ఒక వ్యక్తి 'అస్ర్ నమా'జ్ చదివి ఊరి పొలిమేరల వరకు వెళ్ళినా ఇంకా సూర్యుడు అస్తమించేవాడు కాదు. అయితే మ'గ్రిబ్ గురించి వివరించింది నేను మరచిపోయాను. ఇంకా అబూ-బర్‌జహ్, 'ప్రవక్త (స) 'ఇషా' నమా'జ్‌లో ఆలస్యం చేసేవారు, దాన్ని మీరు అతమహ్ అంటారు,' అని అన్నారు. ఇషాకు ముందు నిద్ర పోవటాన్ని అసహ్యించుకునేవారు. 'ఇషా' తరువాత అనవసరమైన విషయాలు మాట్లాడ టాన్ని అసహ్యించుకునేవారు. ఇంకా ఫజ్ర్ నమా'జ్ చదివి ప్రక్కన కూర్చున్న వారిని గుర్తుపట్టి నప్పుడు ఖుర్ఆన్ పఠనం ముగించేవారు. ఫజ్ర్ నమా'జ్‌లో 60 నుండి 100 ఆయతుల వరకు పఠించేవారు. మరో ఉల్లేఖ నంలో ఇలా ఉంది, "ప్రవక్త (స) ఇషా నమా'జ్‌ను

రాత్రి వరకు ఆలస్యం చేసి చదవటాన్ని ఫరవాలేదని భావించేవారు. 'ఇషా'కు ముందు నిద్రపోవటాన్ని అసహ్యించుకునే వారు. అదే విధంగా 'ఇషా' తర్వాత అనవసరంగా మాట్లాడటాన్ని కూడా అసహ్యించుకునే వారు. (బు'ఖారీ, ముస్లిమ్)

588 [2] (متفق عليه) (188/1)

وَعَنْ مُحَمَّدِ بْنِ عَمْرٍو هُوَ ابن الحسن بن علي قَالَ: سَأَلْنَا جَابِرِ بْنِ عَبْدِاللهِ عَنْ صَلَاةِ النَّبِيِّ صلى الله عليه وسلم. فَقَالَ: كَانَ يُصَلِّي الظُّهْرَ بِالْهَاجِرَةِ وَالْعَصْرَ وَالشَّمْسُ حَيَّةٌ وَالْمَغْرِبَ إِذَا وَجَبَتْ وَالْعِشَاءَ إِذَا كَثُرَ النَّاسُ عَجَّلَ وَإِذَا قَلُّوْا أَخَّرَ وَالصُّبْحَ بِغَلَسٍ.

588. (2) [1/188-ఏకీభవితం]

ము'హమ్మద్ బిన్ 'అమ్ర్ బిన్ 'హసన్ బిన్ 'అలీ (ర) కథనం: 'మేము జాబిర్ బిన్ 'అబ్దుల్లాహ్‌ను ప్రవక్త (స) నమా'జ్‌ను గురించి అడిగాము. అంటే ఏ సమయాల్లో చదివేవారని. దానికి అతను, "ప్రవక్త (స) సూర్యుడు వాలగానే ''జుహ్‌ర్ నమా'జు చదువుకునే వారు. సూర్యుడు తెల్లగా, వెలుగుగా ఉన్నప్పుడే 'అస్‌ర్ నమా'జు చదివేవారు. సూర్యుడు అస్తమించిన తరువాత మ'గ్రిబ్ నమాజు చదివే వారు. 'ఇషా' నమాజును అందరూ చేరుకుంటే తొందరగా చదువుకునే వారు. కొందరు మాత్రమే ఉంటే ఆలస్యం చేసి చదివే వారు. ఇంకా ఫజ్ర్ నమా'జు చీకట్లో చదివే వారు. (బు'ఖారీ, ముస్లిమ్)

589 [3] (متفق عليه) (189/1)

وَعَنْ أَنَسٍ قَالَ: كُنَّا إِذَا صَلَّيْنَا خَلْفَ النَّبِيِّ صلى الله عليه وسلم بِالظَّهَائِرِ سَجَدْنَا عَلَى ثِيَابِنَا اتِّقَاءَ الْحَرِّ.

589. (3) [1/189-ఏకీభవితం]

అనస్ (ర) కథనం: మేము ప్రవక్త (స) వెనుక వేసవి కాలంలో ''జుహ్‌ర్ నమా'జు చదివితే, వేడినుండి తప్పించుకోవటానికి తమ తమ వస్త్రాలపైనే సజ్దా చేసేవాళ్ళం. [12] (బు'ఖారీ, ముస్లిమ్)

590 [4] (متفق عليه) (189/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا اشْتَدَّ الْحَرُّ فَأَبْرِدُوْا بِالصَّلَاةِ".

590. (4) [1/189-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఎండ తీవ్రంగా ఉంటే ఆలస్యం చేసి నమా'జ్ చదవండి." (బు'ఖారీ, ముస్లిమ్)

591 [5] (صحيح) (189/1)

وَفِيْ رِوَايَةٍ لِّلْبُخَارِيِّ عَنْ أَبِيْ سَعِيْدٍ: "بِالظُّهْرِ فَإِنَّ شِدَّةَ الْحَرِّ مِنْ فَيْحِ جَهَنَّمَ وَاشْتَكَتِ النَّارُ إِلَى رَبِّهَا. فَقَالَتْ: رَبِّ أَكَلَ بَعْضِيْ بَعْضًا فَأَذِنَ لَهَا بِنَفَسَيْنِ نَفَسٍ فِيْ الشِّتَاءِ وَنَفَسٍ فِيْ الصَّيْفِ أَشَدَّ مَا تَجِدُوْنَ مِنَ الْحَرِّ وَأَشَدَّ مَا تَجِدُوْنَ مِنَ الزَّمْهَرِيْرِ".

وَفِيْ رِوَايَةٍ لِلْبُخَارِيِّ: "فَأَشَدَّ مَا تَجِدُوْنَ مِنَ الْحَرِّ فَمِنْ سَمُوْمِهَا وَأَشَدَّ مَا تَجِدُوْنَ مِنَ الْبَرَدِ فَمِنْ زَمْهَرِيْرِهَا".

591. (5) [1/189-దృఢం]

అబూ స'యీద్ (ర) కథనం: వేడి తగ్గిన తర్వాత ''జుహ్‌ర్ నమాజు చదవండి. ఎందుకంటే తీవ్రమైన వేడి నరక ఆవిరివల్ల వస్తుంది. నరకం తన ప్రభువుకు నాలో చాలావేడి ఉందని, నాలో కొంత భాగం, కొంత భాగాన్ని తినేస్తుందని ఫిర్యాదు చేసింది. అల్లాహ్ (త) దాన్ని రెండుసార్లు ఊపిరి పీల్చడానికి అనుమతి ఇచ్చాడు. ఒకసారి శీతాకాలంలో, ఒకసారి వేసవి కాలంలో. అందువల్లే వేసవిలో అధికవేడి, శీత కాలంలో అధిక చల్లదనం ఉంటుంది. అంటే నరకం ఊపిరి వదలితే అధికవేడి కలుగుతుంది. ఊపిరి పీల్చినపుడు అధిక చల్లదనం ఉంటుంది.

592 [6] (متفق عليه) (189/1)

وَعَنْ أَنَسٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُصَلِّيْ الْعَصْرَ وَالشَّمْسُ مُرْتَفِعَةٌ حَيَّةٌ فَيَذْهَبُ الذَّاهِبُ إِلَى الْعَوَالِيْ

---

12) వివరణ-589: ఈ 'హదీసు' ద్వారా వివిధ కాలాల్లో గాలి, ధూళి మొదలైన వాటినుండి రక్షించుకోవడానికి వస్త్రంగాని, మరేదైనా పరచిగాని నమా'జ్ చదవ వచ్చును. మరియు ప్రవక్త (స) అనుచరులు ప్రారంభ కాలంలోనే నమా'జ్ చదివే వారని తెలుస్తుంది.

فَيَأْتِيهِمْ وَالشَّمْسُ مُرْتَفِعَةٌ وَبَعْضُ الْعَوَالِيْ مِنَ الْمَدِيْنَةِ عَلَى أَرْبَعَةِ أَمْيَالٍ أَوْ نَحْوِهِ.

592. (6) [1/189-ఏకీభవితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) 'అస్ర్ నమా'జును సూర్యుడు వెలుగులో నిగనిగ లాడుతు ప్పుడు చదివేవారు. వెళ్ళేవాడు అవాలి వెళ్ళినా సూర్యా స్తమయం అయ్యేది కాదు. ఈ ప్రాంతం మదీనాకు సుమారు 4 మైళ్ళ దూరంలో ఉండేది. [13] (బు'ఖారీ, ముస్లిమ్)

593 [7] (صحيح) (189/1)

وَعَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "تِلْكَ صَلَاةُ الْمُنَافِقِ: يَجْلِسُ يَرْقَبُ الشَّمْسَ حَتَّى إِذَا اصْفَرَّتْ وَكَانَتْ بَيْنَ قَرْنَيِ الشَّيْطَانِ قَامَ فَنَقَرَ أَرْبَعًا لَا يَذْكُرُ اللهُ فِيْهَا إِلَّا قَلِيْلًا". رَوَاهُ مُسْلِمٌ.

593. (7) [1/189-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "కపటాచారి నమా'జ్ ఎలా ఉంటుందంటే, కూర్చొని సూర్యుని కోసం వేచి ఉంటాడు. చివరికి సూర్యుడు పసుపుపచ్చగా మారి, అస్త మించేటపుడు షై'తాన్ రెండు కొమ్ముల మధ్యకు చేరు కుంటాడు. అప్పుడు ఈ కపటాచారి నమా'జ్ కోసం నిలబడతాడు. నాలుగు సార్లు తల నేలకు కొట్టుకుంటాడు. చాలా తక్కువగా అల్లాహ్(త)ను ప్రార్థిస్తాడు." [14] (ముస్లిమ్)

594 [8] (متفق عليه) (189/1)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "الَّذِيْ تَفُوْتَهُ صَلَاةُ الْعَصْرِ فَكَأَنَّمَا وُتِرَ أَهْلُهُ وَمَالُهُ".

594. (8) [1/189-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవ చనం, " 'అస్ర్ నమా'జ్ తప్పిన వాడు అంటే దాని సమ యంలో పాటించని వాడు, అతడి భార్యాబిడ్డలు, ధన సంప దలు నాశనం అయినట్టే. అంటే దొంగలు అతని ఇంటిని దోచుకుని అతని భార్యాబిడ్డలను చంపివేసినట్లే." [15] (బు'ఖారీ, ముస్లిమ్)

---

13) వివరణ-592: 'అవాలి 'ఆలియహ్‌కు బహువచనం. కొన్ని జనవాసప్రాంతాలు మదీనహ్ కు వెలుపల ఎత్తైన ప్రదేశాలపై ఉండేవి. వాటిని 'అవాలి మదీనహ్ అని పిలిచేవారు. ఇవి మదీనాహ్ కు సుమారు 4 మైళ్ళ దూరంలో ఉండేవి. అంటే 'అ'స్ర్ నమా'జ్ చదివి మదీనహ్ నుండి 'అవాలి వెళ్ళినా ఇంకా సూర్యుడు అస్తమించకుండా ఉండేవాడు. దీని ద్వారా వస్తువు నీడ దానికి సమానంగా ఉన్నప్పటినుండి ప్రారంభ సమయంలో ఆచరించేవారని తెలుస్తుంది.

14) వివరణ-593: అంటే ఆలస్యంగా సూర్యుడు అస్త మించేటప్పుడు, తొందరగా నాలుగుసార్లు తల నేలకు గుద్ది, నమా'జ్ పూర్తి చేయడం జరుగుతుంది. అది కపటాచారి నమా'జ్ ఇటువంటి నమా'జ్ అల్లాహ్ (త) వద్ద స్వీకరించబడదు. ఇటువంటి నమా'జీలకు హెచ్చరిక ఉంది, "తమ నమా'జ్‌ల పట్ల అశ్రద్ధ, అలసత్వం, సోమరితనంగా ప్రవర్తించే నమా'జీలకు వైల్ అనే నరక ప్రాంతంలో నివాసం అవుతుంది. అంటే 'అ'స్ర్ నమా'జ్. దీన్ని సలాతి వుస్తా అంటారు. 'హదీసు' వాక్యాల ద్వారా అర్థమయ్యేదేమిటంటే, ఒక వ్యక్తి ఆలస్యంగా నిలబడి, కాకిలా నేలకు తల గుద్దుతాడు. నమా'జ్ విధులను సరిగా నిర్వర్తించడు. అందులో భక్తి-శ్రద్ధలు కూడా ఉండవు. దైవస్మరణ కూడా చాలా తక్కువగా జరుగుతుంది. ఇటువంటి ప్రదర్శనా బుద్ధితో కూడిన నమా'జు చదివినా చదవక పోయినా ఒక్కటే. ఇటువంటి కపటాచారుల గురించి అల్లాహ్ ఇలా ఆదేశించాడు, "కావున, నమా'జ్ చేసే, (ఇటు వంటి) వారికి వినాశం తప్పదు! ఎవరైతే తమ నమా'జ్‌ల పట్ల అశ్రద్ధ వహిస్తారో! ఎవరైతే ప్రదర్శనాబుద్ధితో వ్యవహ రిస్తారో (నమా'జ్ సలుపుతారో)!" (సూ. అల్ మా'ఊన్, **107:4-6)**

15) వివరణ-594: ధనసంపదలు దోచుకోబడి, భార్యా బిడ్డలు నాశనం చేయబడి నటువంటి వ్యక్తి చాలా దుర దృష్టవంతుడు. అతడు నిస్సహాయుడై చేతులు నులుపు కోవడమే మిగులుతుంది. అంటే 'అ'స్ర్ నమా'జ్ తప్పినవాడు ఇలాగే భావించాలి, భయపడాలి. ఏవిధంగా ప్రాణమున్నంత వరకు తన ధనసంపదలను, భార్యాబిడ్డలను రక్షించుకుంటాడో అదే విధంగా ప్రాణమున్నంత వరకు 'అ'స్ర్ నమా'జును కాపాడు కోవాలి. ఎల్లప్పుడూ దాన్ని పరిరక్షించుకోవాలి. ఎటు

595 [9] (صحيح) (190/1)

وعَنْ بُرَيْدَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ تَرَكَ صَلَاةَ الْعَصْرِ فَقَدْ حَبِطَ عَمَلَهُ. رَوَاهُ الْبُخَارِيُّ.

595. (9) [1/190-దృఢం]

బురైదహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం," 'అ'స్ర్ నమా'జును వదలిన వారి సత్కార్యాలు వృథా అవుతాయి." (బు'ఖారీ)

596 [10] (متفق عليه) (190/1)

وَعَنْ رَافِعِ بْنِ خُدَيْجٍ قَالَ: كُنَّا نُصَلِّيْ الْمَغْرِبَ مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فَيَنْصَرِفُ أَحَدُنَا وَإِنَّهُ لَيُبْصِرُ مَوَاقِعَ نَبْلَهُ".

596. (10) [1/190-ఏకీభవితం]

రా'ఫె బిన్-'ఖుదైజ్ (ర) కథనం: మేము ప్రవక్త (స)తో కలసి మ'గ్రిబ్ నమా'జ్ చదివిన తర్వాత మాలో ఎవరైనా బయటకు వెళ్ళి బాణం వదలి, మళ్ళి బాణం ఎక్కడ పడిందో చూసుకునేవాడు. [16] (బు'ఖారీ, ముస్లిమ్)

597 [11] (متفق عليه) (190/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانُوْا يُصَلُّوْنَ الْعَتَمَةَ فِيْمَا بَيْنَ أَنْ يَّغِيْبَ لَاشَفَقُ إِلَى ثُلُثِ اللَّيْلِ الْأَوَّلِ.

597. (11) [1/190-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) మరియు ఆయన అనుచరులు 'ఇషా' నమా'జ్ ఎర్రదనం అదృశ్యం అయినప్పటి నుండి 1/3 రాత్రివరకు చదివే వారు. [17] (బు'ఖారీ, ముస్లిమ్)

598 [12] (متفق عليه) (190/1)

వంటి పరిస్థితుల్లోనూ అస్ర్ నమా'జు వదలకూడదు. ఖుర్ఆన్‌లో, "మీరు మీ నమా'జ్‌లను కాపాడుకోండి మరియు (ముఖ్యంగా) మధ్య నమా'జ్‌ను..." (సూ. అల్ బఖరహ్, **2:238**) అని ఆదేశించబడింది. ప్రత్యేకించి 'అ'స్ర్ నమాజ్ గురించి పేర్కొనడం జరిగింది. దీన్ని వదలటం వల్ల సత్కార్యాలన్నీ వృథా అవుతాయి. క్రింది 'హదీసు' ద్వారా ఈ విషయాలు అర్థం అవుతాయి.

16) వివరణ-596: అంటే మ'గ్రిబ్ నమా'జ్ సూర్యాస్త మయం అయిన వెంటనే చదువుకునేవారు. నమా'జు చదివిన తర్వాత బయటకు వెళ్ళి బాణం వదలి బాణం పడే ప్రదేశాన్ని చూడగలిగే వారు.

17) వివరణ-597: *అతమహ్* అంటే రాత్రివేళ చీకటి. వెలుగు నానుడిలో రాత్రిచీకటి అయ్యేవరకు అతడు ఆలస్యంచేసాడు అని అంటారు. ఒక 'హదీసు'లో ప్రవక్త (స) కు త్వరగా వెళ్ళాలని అనుకుంటే రాత్రి చీకటిలో ప్రయాణం చేసేవారు. లేదా 'ఇషా' నమా'జును రాత్రి చీకటి వరకు ఆలస్యం చేసేవారు. పాలిచ్చే ఒంటెలను పాలుతీసే ప్రదేశానికి తీసుకొనివచ్చి, వాటి పాలు పితకటం జరిగింది. పాలు పితకటాన్ని *అతమహ్* అంటారు, ఎందుకంటే ఒంటె పాలు రాత్రి చీకటిలో పితుకుతారు. హదీసులో *అతమహ్* అంటే 'ఇషా' నమా'జ్. కొన్ని 'హదీసు'ల్లో *అతమహ్* అనరాదని కూడా వారించడం జరిగింది. ప్రవక్త (స) "చూడండి, మీరుకూడా నిరక్ష రాసుల్లా 'ఇషా' నమా'జును *అతమహ్* అని అనకండి. అల్లాహ్ (త) గ్రంథంలో రాత్రి నమా'జు పేరు 'ఇషా' అని ఉంది. వీరు 'ఇషా' నమా'జును *అతమహ్* అని ఎందు కంటారంటే, వీరు రాత్రి చీకటిని *అతమహ్* అంటారు. వీరు రాత్రి చీకటిలో తమ ఒంటెల పాలు పితుకుతారు. 'ఇషా' నమా'జు ఈ సమయంలో చదువుతారు కనుక దాన్ని *అతమహ్* అని పిలవసాగారు. "మరి కొందరు దీన్ని, "నిరక్షరాసులు తమ ఒంటెలను పాలు పితకడంలో నిమగ్నమయి 'ఇషా' నమా'జును ఆలస్యం చేసి చదివినట్టు మీరు కూడా 'ఇషా' నమా'జును ఆలస్యం చేసి చదవకండి, అని పేర్కొన్నారు. కాని ఇది సరైన అర్థం కాదు. ఎందుకంటే ఇతర 'హదీసు'ల్లో 'ఇషా' నమా'జును ఆలస్యం చేసి చదవటాన్ని అభిలషనీయంగా పేర్కొనడం జరిగింది. ప్రవక్త (స) 'ఇషా' నమా'జును ఆలస్యం చేసి చదవటాన్ని ఇష్టపడేవారు. మరికొందరు 'ఇషా' నమా'జు తర్వాత బాతాకానిలు చేసే వారు 'ఇషా' నమా'జు ఆలస్యం చేయవచ్చని, 'ఇషా' నమా'జు చదివి వెంటనే పడుకుంటారని, ఆ రోజు దైవస్మరణతో పూర్తవుతుందని, ఎందుకంటే పడుకోవడం కూడా ఒక విధమైన మరణమే. అయితే కొందరు తహజ్జుద్ నమా'జు కోసం చివరి జాములో లేచేవారు 'ఇషా' నమాజు త్వరగా చదివి పడుకోవడం మంచిది. దీనివల్ల చివరి జాములో నిద్రనుండి మేల్కొన డానికి వీలవుతుంది.

وعَنْهَا قَالَتْ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم لَيُصَلِّي الْصُّبْحَ فَتَنْصَرِفُ النِّسَاءُ مُتَلَفِّعَاتٍ بِمُرُوْطِهِنَّ مَا يُعْرَفْنَ مِنَ الْغَلَسِ.

598. (12) [1/190-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఫజ్ర్ నమా'జు ముగించి న తర్వాత నమా'జ్‌లో పాల్గొన్న స్త్రీలు నమా'జ్ చదివి దుప్పట్లు కప్పుకొని తిరిగి వెళ్ళే వారు. చీకటి వల్ల గుర్తించబడేవారు కాదు. [18] (బు'ఖారీ)

599 [13] (صحيح) (190/1)

وَعَنْ قَتَادَةَ وَعَنْ أَنَسٍ: أَنَّ نَبِيَّ اللهِ صلى الله عليه وسلم وَزَيْدَ بْنَ ثَابِتٍ تَسَحَّرَا. فَلَمَّا فَرَغَا مِنْ سُحُوْرِهِمَا قَامَ نَبِيُّ اللهِ صلى الله عليه وسلم إِلَى الصَّلَاةِ فَصَلَّى. قُلْنَا لِأَنَسٍ: كَمْ كَانَ بَيْنَ فَرَاغِهِمَا مِنْ سُحُوْرِهِمَا وَدُخُوْلِهِمَا فِيْ الصَّلَاةِ؟ قَالَ: قَدْرَ مَا يَقْرَأُ الرَّجُلُ خَمْسِيْنَ آيَةً. رَوَاهُ الْبُخَارِيُّ.

599. (13) []1/190-దృఢం]

ఖతాదహ్ (ర), అనస్ (ర) ద్వారా కథనం: ప్రవక్త (స) మరియు 'జైద్ బిన్-సా'బిత్ ఉపవాసం కోసం స'హ్రీ తిన్నారు. స'హ్రీ తిన్న తరువాత ప్రవక్త (స) ఫజ్ర్ నమా'జుకు నిలబడ్డారు. నమా'జు చదివించారు. మేము అనస్‌ను, 'స'హ్రీకి నమా'జ్‌కు మధ్య ఎంత సమయం ఉండేది,' అని అడిగాము. దానికి అతను, '50 ఆయతుల సమయం,' అని అన్నారు. (బు'ఖారీ)

600 [14] (صحيح) (190/1)

وَعَنْ أَبِيْ ذَرٍّ قَالَ: قَالَ لِيْ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "كَيْفَ أَنْتَ إِذَا كَانَتْ عَلَيْكَ أُمَرَاءُ يُمِيْتُوْنَ الصَّلَاةَ. أَوْ قَالَ: يُؤَخِّرُوْنَ الصَّلَاةَ عَنْ وَقْتِهَا؟ قُلْتُ: فَمَا تَأْمُرُنِيْ؟ قَالَ: "صَلِّ الصَّلَاةَ لِوَقْتِهَا فَإِنْ أَدْرَكْتَهَا مَعَهُمْ فَصَلِّ فَإِنَّهَا لَكَ نَافِلَةٌ. رَوَاهُ مُسْلِمٌ.

600. (14) [1/190-దృఢం]

అబూ-జ'ర్ (ర) కథనం: ప్రవక్త (స) నాతో, 'ఓ అబూ-జ'ర్! నీపై ఎలాంటి పాలకులు వస్తారంటే, వాళ్ళు నమా'జ్‌ను చంపినట్టు చదువుతారు. లేదా ఆలస్యం చేసి చదువుతారు,' అని అన్నారు. అప్పుడు నేను, 'అటువంటప్పుడు తమ ఆదేశం ఏమిటి,' అని అడిగాను. దానికి ప్రవక్త (స), 'నీవు ప్రారంభ సమయంలో నమా'జ్ చదువుకో, ఒకవేళ ఈ నమా'జ్ వారితో కలిసి చదివే అవకాశం ఉంటే మళ్ళీ చదువుకో. మళ్ళీ చదివిన నమా'జ్ నఫిల్ అయి పోతుంది. మొదట చదివిన నమా'జ్ ఫర్జ్ (విధి) నమా'జ్ అయిపోతుంది. (ముస్లిమ్)

601 [15] (متفق عليه) (191/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ أَدْرَكَ رَكْعَةً مِنَ الصُّبْحِ قَبْلَ أَنْ تَطْلُعَ الشَّمْسُ فَقَدْ أَدْرَكَ الصُّبْحُ. وَمَنْ أَدْرَكَ رَكْعَةً مِّنَ الْعَصْرِ قَبْلَ أَنْ تَغْرِبَ الشَّمْسُ فَقَدْ أَدْرَكَ الْعَصْرَ".

601. (15) [1/191-ఏకీభవితం]

---

18) వివరణ-598: రాత్రి చివరి భాగంలోని చీకటిని *'గలస్* అంటారు. అంటే ఉషోదయంలోని చీకటి. అప్పుడు నమా'జు చదవటం సాంప్రదాయం. ప్రవక్త (స) ఫజ్ర్ నమా'జ్ చీకటిలో చదివేవారు. ఇదే ఉత్తమం. ప్రవక్త(స) ఫజర్ నమా'జును రాత్రి చీకటిలో చదివేవారు .మేము మజ్దలిఫా నుండి మినాకు (10 జి"ల్హిజ్జహ్) రాత్రి చీకటిలో బయలుదేరే వాళ్ళం. ప్రవక్త(స) మరియు అనుచరులు ఫజర్ నమా'జు రాత్రి చీకటిలో చదివేవారు. స్వయంగా 'ఉమర్ (ర) తన అధికారులకు ఫజర్ నమాజును నక్షత్రాలు స్పష్టంగా కనిపించే సమయంలో చదవమని ఆదేశం పంపారు. ఇన్ని 'హదీసు'ల సాక్ష్యాధారాలు ఉండగా ఫజర్ నమా'జు వెలుగులో చదవడం ఉత్తమం అని అనడం ధర్మం కాదు. ఒకవేళ ఇది నిజమైతే ప్రవక్త (స) దీన్ని ఆచరించి చూపేవారు. ఒక 'హదీసు'లో ఫజర్ నమా'జులో వెలుగు వచ్చేవరకు ఖిరా'అత్ దీర్ఘంగా చేయండి అని ఉంది, కాని నమా'జును వెలుగులో ప్రారంభించమని లేదు. ప్రవక్త (స) ఫజర్ నమా'జును రాత్రి చీకటిలో చదివేవారు.

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "సూర్యుడు ఉదయించక ముందు ఒక్క రక'అతు దొరికినా, అతడికి ఫజ్ర్ నమా'జు దొరికినట్టే. అదేవిధంగా సూర్యాస్తమయానికి ముందు ఒక్క రక'అతు దొరికినా అతనికి 'అ'స్ర్ నమా'జ్ దొరికినట్టే." [19] (బు'ఖారీ, ముస్లిమ్)

604 [18] (صحيح) (191/1)

وَعَنْ أَبِيْ قَتَادَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَيْسَ فِي النَّوْمِ تَفْرِيْطٌ إِنَّمَا التَّفْرِيْطُ فِي الْيَقْظَةِ. فَإِذَا نَسِيَ أَحَدُكُمْ صَلَاةً أَوْ نَامَ عَنْهَا فَلْيُصَلِّهَا إِذَا ذَكَرَهَا. فَإِنَّ اللهَ تعالى قَالَ: (وَأَقِمِ الصَّلَاةَ لِذِكْرِيْ؛ 20: 14). رواه مسلم.

604. (18) [1/191-దృఢం]

అబూ-ఖతాదహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నిద్రపోవటం వల్ల నమా'జ్‌ను ఆలస్యం చేయటం పొరపాటు కాదు, అయితే మేల్కొని ఉండి కూడా నమా'జ్‌ను ఆలస్యం చేసి చదవటం అపరాధం. కనుక మరచిపోయినా, నిద్ర పోయినా గుర్తుకు రాగానే నమా'జ్ చదువుకోవాలి. ఎందుకంటే అల్లాహ్: 'నా స్మరణ కోసం నమా'జ్‌ను స్థాపించండి' అని ఆదేశించాడు." సూ. (తా-హా, **20:14**). (ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

605 [19] (حسن) (192/1)

عَنْ عَلِيٍّ رَضِيَ اللهُ عَنْهُ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم قَالَ: "يَا عَلِيُّ ثَلَاثٌ لَا تُؤَخِّرْهَا الصَّلَاةُ إِذَا أَتَتْ وَالْجَنَازَةُ إِذَا حَضَرَتْ وَالْأَيِّمُ إِذَا وَجَدْتَّ لَهَا كُفُؤًا". رَوَاهُ التِّرْمِذِيُّ.

605. (19) [1/192-ప్రామాణికం]

'అలీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మూడు విషయాల్లో ఆలస్యం చేయవద్దు. 1. నమా'జు సమయం, 2. జనా'జహ్, 3. వితంతువుల వివాహం వెంటనే చేసివేయాలి. [20] (తిర్మిజి')

---

19) వివరణ-601: ఈ 'హదీసు' ద్వారా తెలిసినవిషయం ఏమిటంటే, ఏదో కారణంవల్ల నమా'జును ఆలస్యంగా ప్రారంభించి, ఒక రకాతు తర్వాత సూర్యోదయం అయినా లేదా సూర్యాస్తమయం అయినా అతనికి ఆ నమా'జు లభించినట్టే. సూర్యోదయం లేదా సూర్యాస్తమయం వల్ల అతని నమా'జ్ రద్దుకాదు. ఫజ్ర్ నమా'జ్ అయినా, 'అ'స్ర్ నమా'జ్ అయినా సరే.

20) వివరణ-605: అంటే ఈ మూడు విషయాల్లో ఆలస్యం చేయరాదు. నమా'జ్‌ను ప్రారంభ సమయంలో ఆచరించాలి. అంటే తొందరగా ఆచరించటం కర్మ లన్నిటి కంటే ఉత్తమం. జనా'జహ్ సిద్ధంకాగానే, దాని ఖనన క్రియలు వెంటనే పూర్తిచేయాలి. వెంటనే అల్లాహ్ (త)కు అప్పగించాలి. అదేవిధంగా భర్తలు మరణించిన వితంతువుల వివాహం వెంటనే చేయించాలి. వితంతువుల వివాహం చేయించని వారు ధార్మిక

606 [20] (موضوع) (192/1)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلْوَقْتُ الْأَوَّلُ مِنَ الصَّلَاةِ رِضْوَانُ اللهِ وَالْوَقْتُ الْآخَرُ عَفْوُ اللهِ". رَوَاهُ التِّرْمِذِيُّ.

606. (20) [1/192-కల్పితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ప్రారంభకాలంలో నమా'జ్ ఆచరిస్తే దైవ ప్రీతి లభిస్తుంది. చివరి సమయంలో నమా'జ్ ఆచరిస్తే క్షమాపణ లభిస్తుంది." [21] (తిర్మిజి')

607 [21] (صحيح) (192/1)

وَعَنْ أُمِّ فَرْوَةَ قَالَتْ: سُئِلَ النَّبِيُّ صلى الله عليه وسلم: أَيُّ الْأَعْمَالِ أَفْضَلُ؟ قَالَ: "اَلصَّلَاةُ لِأَوَّلِ وَقْتِهَا". رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ. وَقَالَ التِّرْمِذِيُّ: لَا يُرْوَى الْحَدِيْثُ إِلَّا مِنْ حَدِيْثِ عَبْدِ اللهِ بْنِ عُمَرَ الْعُمَرِيِّ وَهُوَ لَيْسَ بِالْقَوِيِّ عِنْدَ أَهْلِ الْحَدِيْثِ.

607. (21) [1/192-దృఢం]

ఉమ్మె ఫర్వ (ర) కథనం: ప్రవక్త (స)ను సత్కార్యాల్లో అత్యుత్తమ కార్యం ఏది అని ప్రశ్నించటం జరిగింది. దానికి ప్రవక్త (స) ప్రారంభ సమయంలో నమా'జ్ ఆచరించటం అన్నిటికంటే ఉత్తమమైనది అని ప్రవచించారు. (అ'హ్మద్, తిర్మిజి', అబూ దావూద్). కొందరు ధర్మవేత్తలు దీన్ని ప్రామాణికమైన 'హదీసు'గా పేర్కొన్నారు.

608 [22] (صحيح) (193/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: مَا صَلَّى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم صَلَاةً لِوَقْتِهَا الْآخَرِ مَرَّتَيْنِ حَتَّى قَبَضَهُ اللهُ تَعَالَى. رَوَاهُ التِّرْمِذِيُّ.

608. (22) [1/193-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) తనజీవితంలో ఏనాడూ చివరి సమయంలో రెండు నమా'జులైనా చదవలేదు. [22] (తిర్మిజి')

609 [23] (حسن) (193/1)

وَعَنْ أَبِيْ أَيُّوْبَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا تَزَالُ أُمَّتِيْ بِخَيْرٍ أَوْ قَالَ: عَلَى الْفِطْرَةِ مَا لَمْ يُؤَخِّرُوا الْمَغْرِبَ إِلَى أَنْ تَشْتَبِكَ النُّجُوْمُ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

609. (23) [1/193-ప్రామాణికం]

అబూ అయ్యూబ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నా అనుచర సమాజం మ'గ్రిబ్ నమా'జ్ విషయంలో చుక్కలు కనబడేవరకు ఆలస్యం చేయకుండా ఉంటే, ఎల్లప్పుడూ మేలుతో లేదా సహజ గుణంతో కూడుకొని ఉంటుంది." (అబూ-దావూద్)

610 [24] (ضعيف) (193/1)

وَرَوَاهُ الدَّارِمِيُّ عَنِ الْعَبَّاسِ.

610. (24) [1/193-బలహీనం]

దీన్ని దార్మి 'అబ్బాస్ (ర) ద్వారా ఉల్లేఖించారు.

611 [25] (صحيح) (193/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عنهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَوْلَا أَنْ أَشُقَّ عَلَى أُمَّتِيْ لَأَمَرْتُهُمْ أَنْ يُؤَخِّرُوْا الْعِشَاءَ إِلَى ثُلُثِ اللَّيْلِ أَوْ نِصْفِهِ". رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَابْنُ مَاجَهُ.

611. (25) [1/193-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఒకవేళ నేను నా అనుచర సమాజంపై భారం కాదను కుంటే నేను 'ఇషా' నమాజును 1/3 వంతు రాత్రి గడిచిన తర్వాత లేదా అర్ధ రాత్రి వేళలో ఆచరించమని

నేరస్తులు. అల్లాహ్ ఆదేశం, "మీలోని పెండ్లికాని వారికి... వివాహాలు చేయించండి...." (సూ. అన్-నూర్, **24:32**)

21) వివరణ-606: ఈ 'హదీసు' ద్వారా ప్రారంభకాలంలో ఆచరించడం ఉత్తమం అని, చివరి సమయంలో చదవ వచ్చని, కాని పొరపాటు అవుతుందని, నమా'జ్ చదవటం వల్ల క్షమించడం జరుగుతుందని తెలిసింది.

22) వివరణ-608: ఈ'హదీసు' ద్వారా ప్రవక్త(స) ఎల్లప్పుడూ ప్రారంభ సమయంలోనే నమా'జ్ ఆచరించే వారని తెలిసింది. కొన్ని సందర్భాల్లో మాత్రమే ఆలస్యం చేసి చదివారు.

ఆదేశించేవాడిని." (అ'హ్మద్, తిర్మిజి', ఇబ్నె మాజహ్)

612 [26] (صحيح) (193/1)

وَعَنْ مَعَاذِ بْنِ جَبَلٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَعْتِمُوْا بِهَذِهِ الصَّلَاةِ فَإِنَّكُمْ قَدْ فُضِّلْتُمْ بِهَا عَلَى سَائِرِ الْأُمَمِ وَلَمْ تُصَلِّهَا أُمَّةٌ قَبْلَكُمْ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

612. (26) [1/193-దృఢం]

ము'ఆజ్ బిన్ జబల్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీరు 'ఇషా' నమా'జ్‌ను ఆలస్యం చేసి చదవండి. ఎందుకంటే వెనుకటి జాతులన్నిటి కంటే 'ఇషా' నమా'జ్ ద్వారా మీకు ప్రాధాన్యత ఇవ్వటం జరిగింది. మీ కంటే ముందు జాతులేవీ 'ఇషా' నమా'జ్ చదవలేదు." (అబూ దావూద్)

613 [27] (صحيح) (194/1)

وَعَنِ النُّعْمَانِ بْنِ بَشِيْرٍ قَالَ: أَنَا أَعْلَمُ بِوَقْتِ هَذِهِ الصَّلَاةِ صَلَاةِ الْعِشَاءِ الْآخِرَةِ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُصَلِّيْهَا لِسَقُوْطِ الْقَمَرِ لِثَالِثَةٍ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالدَّارِمِيُّ.

613. (27) [1/194-దృఢం]

నోమాన్ బిన్ బషీర్ (ర) కథనం: 'ఇషా' 'నమాజ్ సమయం నాకు బాగా తెలుసు. ప్రవక్త (స) మూడవ తేదీ చంద్రుడు అస్తమించినప్పుడు ఈ నమా'జ్‌ను చదివేవారు. (అబూ దావూద్, దార్మీ)

614 [28] (حسن) (194/1)

وَعَنْ رَافِعِ بْنِ خَدِيْجٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَسْفِرُوْا بِالْفَجْرِ فَإِنَّهُ أَعْظَمُ لِلْأَجْرِ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالدَّارِمِيُّ وَلَيْسَ عِنْدَ النَّسَائِيِّ: "فَإِنَّهُ أَعْظَمُ لِلْأَجْرِ".

614. (28) [1/194-ప్రామాణికం]

రా'ఫె బిన్ 'ఖదీజ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఫజ్ర్ నమా'జ్‌ను అస్ఫార్‌లో చదవండి. ఎందుకంటే అస్ఫార్‌లో చదవటంవల్ల అధికపుణ్యం లభిస్తుంది." [23] (తిర్మిజి', అబూ దావూద్, దార్మీ)

---

23) వివరణ-614: అస్ఫార్ అంటే సూర్యుడు ఇంకా కనబడటం లేదు, కాని కొద్ది కొద్ది వెలుగు ఉండటం. అంటే ఫజ్ర్ నమా'జ్‌ను అట్టి వెలుగులో చదవండి. అంటే సుబ'హ్ సాదిఖ్ లో చదవండి. ఉదయంలో ఎటువంటి సందేహం ఉండరాదు. కొందరు ఈ 'హదీసు' ద్వారా ఫజ్ర్ నమా'జ్ చివరి సమయంలో అంటే వెలుగు వ్యాపించిన తర్వాత చదవాలని భావిస్తున్నారు. కాని ఇది ప్రవక్త సాధారణ ఆచరణ పట్ల తప్పుడు అర్థంగా అవుతుంది. ఎందుకంటే ప్రవక్త (స) ఎల్లప్పుడూ చీకటిలోనే చదివేవారు. ప్రవక్త (స) అనుచరులు, ఖలీఫాలు అందరూ ఇలాగే చదివేవారు. పుణ్యం అధికంగా ఉండేదాన్ని ఎల్లప్పుడూ ప్రవక్త (స) వదలి వేయడం అసంభవం. నిహాయహ్ లో ఇలా ఉంది. ప్రవక్త (స) తన అనుచరు లకు ఫజర్ నమా'జు చీకటిలో చదవమంటే, కొందరు అనుచరులు పొరపాటున నిర్ణీత సమయానికి ముందు సుబహ్ కాజిబ్ లో చదవసాగారు. అందువల్ల ప్రవక్త(స) ఉదయం వెలుగు చేయనివ్వండి అంటే ఉషోదయకాలం అయితే ఫజర్ నమా'జు చదవండి అని ఆదేశించారు. దీనికి సాక్షాధారం మరో హదీసు ఉంది. ప్రవక్త(స) వెలుగు రానివ్వండని, చివరకు ప్రజలు బాణం పడిన ప్రదేశాన్ని చూసుకోగలగాలని ప్రవచించారు. కొందరు దీన్ని ప్రత్యేక ఆదేశంగా పేర్కొన్నారు. వెన్నెల రాత్రుల్లో ఉషోదయకాలాన్ని గుర్తుపట్టటం కష్టం అవుతుంది. అందువల్ల వెలుగు వచ్చిన తర్వాత నమా'జు చదవమని ఆదేశించారు. మజ్మఉల్ బిహార్ లో ఇలా ఉంది. ముగ్గురు ఇమాములు ఈ 'హదీసు' గురించి వివరిస్తూ ఉషోదయకాలం ప్రారంభం కాగానే ఫజర్ నమా'జు చదవండి అని, అస్ఫార్ అంటే ఉషోదయకాలం ప్రారంభం కావటం అని పేర్కొన్నారు. అటువంటప్పుడు 'హదీసు'ల్లో వ్యతిరేకత ఉండదు. లేకపోతే ఆదేశంలో, ఆచరణలో తేడా వస్తుంది. తయ్యిబీ ఈ 'హదీసు' అర్థం ఏమిటంటే, "ఫజర్ నమా'జును దీర్ఘంగా చదవండి, పెద్దపెద్ద సూరాలు చదవండి. దానివల్ల వెలుగు వచ్చిన తర్వాత నమా'జు పూర్తవుతుంది. ఇంకా ఇందులో అధిక పుణ్యం ఉంది," అని అన్నారు. ఇమామ్ తహావీ గలస్ లో నమా'జు ప్రారంభించాలి, ఖిరాఅత్ దీర్ఘంగా చేయాలి, నమా'జును వెలుగులో ముగించాలి అని పేర్కొన్నారు. అయితే వాస్తవం అల్లాహ్ (త) కే తెలుసు.

నసాయిలో అ'అ''జము లిల్‌అజ్ర్ అనే పదం లేదు.

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِث

615 [29] (متفق عليه) (194/1)

عَنْ رَافِعِ بْنِ خَدِيْجٍ قَالَ: "كُنَّا نُصَلِّي الْعَصْرَ مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم ثُمَّ تُنْحَرُ الْجُزُوْرُ فَتُقْسَمُ عَشَرَ قِسْمٍ ثُمَّ تُطْبَخُ فَنَأْكُلُ لَحْمًا نَضِيْجًا قَبْلَ مَغِيْبِ الشَّمْسِ".

615. (29) [1/194-ఏకీభవితం]

రా'ఫె బిన్ 'ఖదీజ్(ర) కథనం: ప్రవక్త(స)తో కలసి మేము 'అ'స్ర్ నమా'జ్ చదివి, ఒంటెను జ'బహ్ చేసి, దాన్ని పది వంతులు చేసి, మాంసాన్ని వండి తినేవారం. ఇదంతా సూర్యాస్తమయానికి ముందే. [24] (బు'ఖారీ, ముస్లిమ్)

616 [30] (صحيح) (194/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ عُمَرَ قَالَ: مَكَثْنَا ذَاتَ لَيْلَةٍ نَنْتَظِرُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم لِصَلَاةِ الْعِشَاءِ الْآخِرَةِ فَخَرَجَ إِلَيْنَا حِيْنَ ذَهَبَ ثُلُثُ اللَّيْلِ أَوْ بَعْدَهُ فَلَا نَدْرِيْ أَشَيْءٌ شَغَلَهُ فِيْ أَهْلِهِ أَوْ غَيْرُ ذَلِكَ فَقَالَ حِيْنَ خَرَجَ: "إِنَّكُمْ لَتَنْتَظِرُوْنَ صَلَاةً مَا يَنْتَظِرُهَا أَهْلُ دِيْنٍ غَيْرُكُمْ وَلَوْلَا أَنْ يَّثْقُلَ عَلَى أُمَّتِيْ لَصَلَّيْتُ بِهِمْ هَذِهِ السَّاعَةَ". ثُمَّ أَمَرَ الْمُؤَذِّنَ فَأَقَامَ الصَّلَاةَ وَصَلَّى. رَوَاهُ مُسْلِمٌ.

616. (30) [1/194-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ఒక రోజు మేము 'ఇషా' నమా'జ్ కోసం ప్రవక్త (స) కోసం ఎదురుచూస్తూ ఉన్నాం. 1/3 వ వంతు రాత్రి గడిచి వెంటనే లేదా ఆ తరువాత ప్రవక్త (స) వచ్చారు. దేనివల్ల ఆలస్యంగా వచ్చారో మాకు తెలియదు. ప్రవక్త (స) మా వద్దకు వచ్చి, మీరు ఎలాంటి నమా'జు గురించి వేచి ఉన్నారంటే, మీ తప్ప మరెవ్వరూ దీన్ని గురించి వేచి ఉండలేదు. ఒకవేళ నేను నా అనుచర సమాజంపై భారంకాదని భావిస్తే, 'ఇషా' నమా'జ్‌ను ఈ సమయంలోనే చదివేవాడిని. అంటే ఈ సమయంలోనే చదవమని ఆదేశించేవాడిని అని పలికి, ముఅజ్జి'న్‌ను అజా'న్ ఇవ్వమని ఆదేశించారు. అనంతరం అజా'న్, ఇఖామత్ అయ్యింది. ప్రవక్త (స) నమా'జ్ చదివించారు. [25] (ముస్లిమ్)

617 [31] (صحيح) (195/1)

وَعَنْ جَابِرِ بْنِ سُمْرَةَ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُصَلِّي الصَّلَوَاتِ نَحْوًا مِّنْ صَلَاتِكُمْ وَكَانَ يُؤَخِّرُ الْعَتْمَةَ بَعْدَ صَلَاتِكُمْ شَيْئًا وَكَانَ يُخَفِّفُ الصَّلَاةَ. رَوَاهُ مُسْلِمٌ.

617. (31) [1/195-దృఢం]

జాబిర్ బిన్ సమురహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇంచుమించు మీ నమా'జ్‌ల లాగే చదివేవారు. అయితే 'ఇషా' నమా'జ్‌లో మాత్రం కొంత ఆలస్యం చేసేవారు. ఇంకా ప్రవక్త (స) తేలికైన నమా'జ్ చదివించేవారు. [26] (ముస్లిమ్)

618 [32] (صحيح) (195/1)

وَعَنْ أَبِيْ سَعِيْدٍ رضى الله عنهُ قَالَ: صَلَّى بِنَا رَسُوْل الله صلى الله عليه وسلم صَلَاةَ الْعَتَمَةِ فَلَمْ يَخْرُجْ إِلَيْنَا حَتَّى مَضَى نَحْوٌ مِّنْ شَطْرِ اللَّيْلِ فَقَالَ: "خُذُوْا مَقَاعِدَكُمْ". فَأَخَذْنَا مَقَاعِدَنَا فَقَالَ: "إِنَّ النَّاسَ قَدْ صَلُّوْا وَأَخَذُوْا مَضَاجِعَهُمْ وَإِنَّكُمْ لَمْ تَزَالُوْا فِيْ صَلَاةٍ مَّا انْتَظَرْتُمُ الصَّلَاةَ وَلَوْلَا ضُعْفُ الضَّعِيْفِ وَسَقَمُ السَّقِيْمِ لَأَخَّرْتُ هَذِهِ الصَّلَاةَ إِلَى شَطْرِ اللَّيْلِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ.

618. (32) [1/195-దృఢం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: ప్రవక్త (స)తో కలసి మేము 'ఇషా' నమా'జ్ చదివేవాళ్ళం. ఒకరోజు ప్రవక్త (స) 'ఇషా' నమా'జ్ చదివించడానికి రాలేదు.

---

24) వివరణ-615: 'అస్ర్' నమా'జ్‌ను వస్తువు నీడ దానికి సమానంగా ఉన్నప్పుడే 'అస్ర్' నమా'జ్ చదవడం ఉత్తమం అని ఈ 'హదీసు' ద్వారా తెలిసింది.

25) వివరణ-616: ఒకవేళ అందరూ వచ్చి ఉంటే, 'ఇషా' నమా'జ్ తొందరగా చదువుకోవాలి. ఒకవేళ ఆలస్యంగా వస్తే ఆలస్యంగా చదువుకోవాలి.

26) వివరణ-617: అంటే నమా'జుల్లో సమయపాలన చేసే వారు. అయితే 'ఇషా' నమా'జ్‌ను మాత్రం ఆలస్యం చేసి చదివేవారు. నమా'జుల్లో పఠనం కూడా తేలిగ్గానే చేసేవారు. అంటే చిన్న చిన్న సూరాలు చదివేవారు.

ఇంచుమించు సగం రాత్రి గడిచిపోయింది. ప్రవక్త (స) వచ్చి , 'మీ స్థానాల్లో మీరు కూర్చోండి,' అని అన్నారు. మా స్థానాల్లో మేము కూర్చొనే ఉన్నాం. ఇతర ప్రజలు నమా'జు చదివి నిద్రపోయారు. కాని మీరు నమా'జు గురించి వేచిఉన్నారు. కనుక మీకో విషయం తెలియాలి. అదేమిటంటే, మీరు నమా'జ్ కోసం వేచిఉంటే, మీరు నమా'జ్‌లో ఉన్నట్టే. ఒకవేళ నాకు బలహీనుల, రోగుల ఆలోచన లేకుంటే 'ఇషా' నమా'జ్ సమయాన్ని అర్ధరాత్రి వరకు పొడిగించే వాడిని." (అబూ దావూద్, నసాయి')

619 [33] (ضعيف) (195/1)

وَعَنْ أُمِّ سَلَمَةَ قَالَتْ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم أَشَدَّ تَعْجِيْلًا لِّلظُّهْرِ مِنْكُمْ وَأَنْتُمْ أَشَدُّ تَعْجِيْلًا لِلْعَصْرِ مِنْهُ. رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ.

619. (33) [1/195-బలహీనం]

ఉమ్మె సలమహ్ (ర) కథనం: ప్రవక్త (స) "జుహ్‌ర్ నమా'జును మీకంటే చాలా త్వరగా చదివేవారు. మరి మీరు 'అ'స్‌ర్ నమా'జును ఆయన కంటే త్వరగా చదువుతున్నారు. [27] (అ'హ్మద్, తిర్మిజి')

620 [34] (صحيح) (195/1)

وَعَنْ أَنَسٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا كَانَ الْحَرُّ أَبْرَدَ بِالصَّلَاةِ وَإِذَا كَانَ الْبَرْدُ عَجَّلَ. رَوَاهُ النَّسَائِيُّ.

620. (34) [1/195-దృఢం]

అనస్ (ర)కథనం: తీవ్ర వేసవికాలంలో ప్రవక్త (స) "జుహ్‌ర్ నమా'జును చల్లార్చి చదివేవారు. అంటే ఆలస్యం చేసి చదివే వారు. శీతాకాలంలో త్వరగా చదివేవారు. (నసాయి')

621 [35] (صحيح) (195/1)

وَعَنْ عُبَادَةَ بْنِ الصَّامِتِ قَالَ: قَالَ لِيْ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّهَا سَتَكُوْنَ عَلَيْكُمْ بَعْدِيْ أُمَرَاءُ يَشْغَلُهُمْ أَشْيَاءُ عَنِ الصَّلَاةِ لِوَقْتِهَا حَتَّى يَذْهَبَ وَقْتُهَا فَصَلُّوا الصَّلَاةَ لِوَقْتِهَا". فَقَالَ رَجُلٌ: يَا رَسُوْلَ اللهِ أُصَلِّيْ مَعَهُمْ؟ قَالَ: "نَعَمْ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

621. (35) [1/195-దృఢం]

'ఉబాదహ్ బిన్ 'సామిత్ (ర) కథనం: ప్రవక్త (స) నాతో, "నా తరువాత ఎటువంటి ఇమాములు, నాయకులు వస్తా రంటే, వారి ప్రాపంచిక వ్యవహారాలు వారిని ప్రారంభ సమయంలో నమా'జ్ చదవకుండా చేస్తాయి. అంటే ప్రారంభ సమయంలో నమా'జ్ చదవలేరు. సమయం పోతూ ఉంటుంది. ఒకవేళ మీరు ఇటువంటి కాలంలో ఉంటే మీరు మీ నమా'జ్‌ను అసలు సమయంలోనే చదువుకోండి,' అని అన్నారు. దానికి ఒకవ్యక్తి, 'ప్రవక్తా! నేను మళ్ళీ వారితో కలసి చదువుకోవచ్చా?' అని అడిగాడు. దానికి ప్రవక్త (స), "అవును, నఫిల్ సంకల్పంతో వారితో కలసి చదువుకో," అని అన్నారు. (అబూ దావూద్)

622 [36] (ضعيف) (196/1)

وَعَنْ قَبِيْصَةَ بْنِ وَقَّاصٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "يَكُوْنُ عَلَيْكُمْ أُمَرَاءُ مِنْ بَعْدِيْ يُؤَخِّرُوْنَ الصَّلَاةَ فَهِيَ لَكُمْ وَهِيَ عَلَيْهِمْ فَصَلُّوْا مَعَهُمْ مَا صَلَّوا الْقِبْلَةَ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

622. (36) [1/196-బలహీనం]

ఖబీ'స బిన్-వఖ్ఖా'స్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నాఅనంతరం మీపై ఎలాంటి ఇమాములు, నాయకులు వస్తారంటే, వారు నమా'జును ఆలస్యం చేసి చదువుతారు. ఆ నమా'జ్ మీకు లాభదాయకం అవుతుంది, వారికి ప్రాణాంతకంగా తయారవుతుంది. అయితే వారు ఖిబ్లావైపు తిరిగి నమా'జ్ చదువు తున్నంత వరకు, మీరు వారితో కలసి నమా'జ్ చదువుతూ ఉండండి," అని ఉపదేశించారు. [28] (అబూ దావూద్)

---

27) వివరణ-619: అంటే మీరు ప్రవక్త (స) సాంప్ర దాయానికి వ్యతిరేకంగా ఆచరిస్తున్నారు. అయితే మీరు ప్రవక్త (స) సాంప్రదాయాన్నే అనుసరించాలి.

28) వివరణ-622: అంటే వారు ప్రాపంచిక వ్యవహారాల్లో నిమగ్నమయి ఉన్నందువల్ల నమా'జ్‌లో అశ్రద్ధ, అలసత్వం వహించటం వల్ల ఆలస్యంగా చదువుతారు. ఇటువంటి పరిస్థితుల్లో మీరు ఒంటరిగా విధినమా'జులు చదువుకోవాలి. ఆ తరువాత వారితో కలసి నఫిల్

623 [37] (صحيح) (196/1)

وَعَنْ عُبَيْدِ اللهِ بْنِ عَدِي بْنِ الْخِيَارِ: أَنَّهُ دَخَلَ عَلَى عُثْمَانَ وَهُوَ مَحْصُوْرٌ فَقَالَ: إِنَّكَ إِمَامُ عَامَةٍ وَنَزَلَ بِكَ مَا تَرَى وَيُصَلِّي لَنَا إِمَامُ فِتْنَةٍ وَنَتَحَرَّجُ. فَقَالَ: الصَّلَاةُ أَحْسَنُ مَا يَعْمَلُ النَّاسُ فَإِذَا أَحْسَنَ النَّاسُ فَأَحْسِنْ مَعَهُمْ وَإِذَا أَسَاؤُوْا فَاجْتَنِبْ إِسَاءَتَهُمْ. رَوَاهُ الْبُخَارِيُّ.

623. (37) [1/196-దృఢం]

'ఉబైదుల్లాహ్ బిన్ 'అదీ బిన్ అల్-'ఖియార్ (ర) కథనం: నేను 'ఉస్మా'న్ (ర) వద్దకు వెళ్ళాను. అప్పటికి అతను ముట్టడించబడి ఉన్నారు. అంటే తన ఇంటిలో బందీగా ఉన్నారు. అతన్ని చంపాలని నిశ్చయించుకొని ఉన్నారు. అప్పుడు ద్రోహి ఇమాముగా నమా'జు చదివిస్తున్నాడు. అప్పుడు నేను 'ఉస్మా'న్ (ర) తో, 'మీరు ప్రజలందరి నాయకులు, మీపైనే ఈ ప్రమాదం వచ్చింది. ద్రోహి, కల్లోలాలు రేకెత్తించేవాడు మాకు నమా'జ్ చదివిస్తున్నాడు. ఇటువంటివాడి వెనుక నమా'జ్ చదవటం మాకు నచ్చటం లేదు. పుణ్యం కాదు, పాపం అనిపిస్తుంది,' అని అన్నాను. దానికి 'ఉస్మా'న్ (ర), 'మానవుని కార్యాలన్నిటిలో ఉత్తమమైనది నమాజ్. ప్రజలు మంచి పనులు చేస్తూ ఉంటే, నీవు కూడా వారితో కలసి మంచి చేయి. అంటే వారు నమా'జు చదివితే నీవూ నమా'జు చదువు. ఒకవేళ వారు పాపాలు చేస్తే, నీవు దూరంగా ఉండు,' అని అన్నారు. (బు'ఖారీ)

=====

సంకల్పంతో మళ్ళీ నమా'జ్ చదువుకోండి. ఫలితంగా మీకు ఫ'ర్ద్, నఫిల్ రెండు పుణ్యాలు లభిస్తాయి. ఇది మీకు లాభం. అయితే వారు అనవసరంగా ఆలస్యం చేసి చదివినందువల్ల వారికి వారి నమా'జు హానికర మైనదిగా ఉంటుంది. ఇంకా ఇటువంటి వారు ఖిబ్లావైపు తిరిగి నమా'జ్ చదువుతున్నంత వరకు, మీరు వారితో కలసి నమా'జ్‌లు చదువుతూ ఉండండి.

3-بَابُ فَضَائِلُ الصَّلَاةِ

3. నమా'జు ఘనతావిశిష్టతలు

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

624 [1] (صحيح) (197/1)

عَنْ عُمَارَةَ بْنِ رُوَيْبَةَ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "لَنْ يَّلِجَ النَّارَ أَحَدٌ صَلَّى قَبْلَ طُلُوْعِ الشَّمْسِ وَقَبْلَ غُرُوْبِهَا". يَعْنِيْ الْفَجْرَ وَالْعَصْرَ. (رَوَاهُ مُسْلِمٌ)

624. (1) [1/197-దృఢం]

'ఉమారహ్ బిన్ రువైబహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "ఫజ్ర్ మరియు 'అ'స్ర్ నమా'జులను చదివేవాడు ఎన్నడూ నరకంలో ప్రవేశించడు." [29] (ముస్లిమ్)

625 [2] (متفق عليه) (197/1)

وعَنْ أَبِيْ مُوْسَى قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ صَلَّى الْبَرْدَيْنِ دَخَلَ الْجَنَّةَ".

625. (2) [1/197-ఏకీభవితం]

అబూ మూసా (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "చల్లని నమా'జ్‌లను క్రమం తప్పకుండా చదివేవారు స్వర్గంలో ప్రవేశిస్తారు." [30] (బు'ఖారీ, ముస్లిమ్)

626 [3] (متفق عليه) (197/1)

29) వివరణ-624: ఉదయం చాలా సుఖంగా ఉంటుంది. 'అ'స్ర్ మరియు వ్యాపారం, లావాదేవీల సమయం. ఈ రెండు నమా'జ్‌లను క్రమం తప్పకుండా ఆచరించేవారు నరకంలో ప్రవేశించరు.

30) వివరణ-625: చల్లని నమా'జులు అంటే 'అ'స్ర్ లేదా ఫజ్ర్ మరియు 'ఇషా' నమా'జులు. ఎందుకంటే ఈ నమా'జులు చల్లని సమయంలో చదవటం జరుగుతుంది. ఉదయం కూడా చల్లగా ఉంటుంది. 'ఇషా' లో కూడా చల్లగా ఉంటుంది. వీటిలో సుఖాన్ని వదలి నమా'జు చదివినవాడు ఇతర నమా'జ్‌లను కూడా ఆచరిస్తాడు. ఈ ఆచరణ వల్లే అతడు స్వర్గంలో సులువుగా ప్రవేశిస్తాడు.

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ: "يَتَعَاقَبُوْنَ فِيْكُمْ مَلَائِكَةٌ بِاللَّيْلِ وَمَلَائِكَةٌ بِالنَّهَارِ وَيَجْتَمِعُوْنَ فِيْ صَلَاةِ الْفَجْرِ وَصَلَاةِ الْعَصْرِ ثُمَّ يَعْرُجُ الَّذِيْنَ بَاتُوْا فِيْكُمْ فَيَسْأَلُهُمْ رَبُّهُمْ وَهُوَ أَعْلَمُ بِهِمْ كَيْفَ تَرَكْتُمْ عِبَادِيْ فَيَقُوْلُوْنَ تَرَكْنَاهُمْ وَهُمْ يصَلُّوْنَ وَأَتَيْنَاهُمْ وَهُمْ يُصَلُّوْنَ".

626. (3) [1/197-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "రాత్రి పగటి దైవదూతలు సత్కార్యాలు తీసుకోవటానికి మీ వద్దకు వస్తుంటారు. ఫజ్ర్ మరియు 'అస్ర్' నమా 'జల్లో కలుసు కుంటారు. మీ వద్ద నుండి సత్కార్యాలను తీసుకొని అల్లాహ్ (త) ముందు హాజరౌతారు. అన్నీ తెలిసినా అల్లాహ్ (త) వారిని, 'నా దాసులు ఏ స్థితిలో ఉన్నారు,' అని అడగ్గా, దైవదూతలు, 'వారు నమా'జ్ చదువు తుండగా మేము వచ్చాము, ఇంకా మేము వెళ్ళి నప్పుడు కూడా వారు నమా'జ్ చదువుతూ ఉండే వారు,' అని చెబుతారు. (బు'ఖారీ, ముస్లిమ్)

627 [4] (صحيح) (197/1)

وَعَنْ جُنْدُبِ الْقَسْرِيِّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ صَلَّى صَلَاةَ الصُّبْحِ فَهُوَ فِيْ ذِمَّةِ اللهِ فَلَا يَطْلُبَنَّكُمُ اللهُ مِنْ ذِمَّتِهِ بِشَيْءٍ فَإِنَّهُ مَنْ يَّطْلُبُهُ مِنْ ذِمَّتِهِ بِشَيْءٍ يُدْرِكُهُ ثُمَّ يُكِبُّهُ عَلَى وَجْهِهِ فِيْ نَارِ جَهَنَّمَ". رَوَاهُ مُسْلِمٌ.

وَفِيْ بَعْضِ نُسَخِ الْمَصَابِيْحِ الْقُشَيْرِيِّ بَدَلَ الْقَسْرِيِّ.

627. (4) [1/197-దృఢం]

జున్‌దుబ్ ఖస్రీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఫజ్ర్ నమా'జ్ చదివినవాడు అల్లాహ్ రక్షణలో చేరినట్టే. కనుక అటువంటి వ్యక్తిని హింసించకండి. అతని ధనాన్ని దోచుకోకండి. అతని గురించి పరోక్షంగా నిందించకండి, చాడీలు చెప్పకండి, ఇంకా అతన్ని అవమానపరచకండి. ఎందుకంటే అతడు అల్లాహ్ (త) రక్షణలో ఉన్నాడు. ఇలా చేస్తే అల్లాహ్ (త) మిమ్మల్ని విచారించడు, తన హక్కును గురించి అడగడు. ఒకవేళ మీరు అతనికి హాని చేకూరిస్తే, అల్లాహ్ (త) తన హక్కును అడిగి, దాన్ని వసూలు చేస్తాడు. తన హక్కు లభించక పోతే, బోర్లా పడవేసి నరకంలో పడవేస్తాడు." [31] (ముస్లిమ్)

628 [5] (متفق عليه) (198/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَوْ يَعْلَمُ النَّاسُ مَا فِي النِّدَاءِ وَالصَّفِّ الْأَوَّلِ ثُمَّ لَمْ يَجِدُوْا إِلَّا أَنْ يَّسْتَهِمُوْا عَلَيْهِ. لَاسْتَهَمُوْا وَلَوْ يَعْلَمُوْنَ مَا فِيْ التَّهْجِيْرِ لَاسْتَبَقُوْا إِلَيْهِ وَلَوْ يَعْلَمُوْنَ مَا فِيْ الْعَتَمَةِ وَالصُّبْحِ لَأَتَوْهُمَا وَلَوْ حَبْوًا".

628. (5) [1/198-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఒకవేళ ప్రజలకు అజా'న్ ఇవ్వటం, మొదటి పంక్తిలో నిలబడటం యొక్క పుణ్యం గురించి తెలిస్తే, చీటిలు వేసుకునేవారు. అదేవిధంగా "జుహ్ర్ నమా'జ్ ప్రారంభ కాలంలో చదవడానికి గల పుణ్యం తెలిస్తే పరిగెత్తు కుంటూ వచ్చేవారు. అదేవిధంగా 'ఇషా' మరియు ఫజ్ర్ నమా'జ్‌ల పుణ్యం తెలుసుకుంటే, నడవటానికి శక్తి లేక పోయినా కూర్చొని ప్రాకుతూ వచ్చేవారు." [32] (బు'ఖారీ, ముస్లిమ్)

629 [6] (متفق عليه) (198/1)

وَعَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَيْسَ صَلَاةٌ أَثْقَلَ عَلَى الْمُنَافِقِ مِنَ الْفَجْرِ وَالْعِشَاءِ وَلَوْ يَعْلَمُوْنَ مَا فِيْهِمَا لَأَتَوْهُمَا وَلَوْ حَبْوًا".

629. (6) [1/198-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "కపటాచారులపై ఫజ్ర్ మరియు 'ఇషా' నమా'జుల కంటే భారమైన నమా'జ్ మరేదీ లేదు. ఒకవేళ వాటి ప్రాముఖ్యత వారికి తెలిస్తే, మోకాళ్ళ ద్వారా,

---

31) వివరణ-627: ఫజ్ర్ నమా'జ్‌కు చాలా ప్రాధాన్యత ఉంది. దీన్ని తప్పనిసరిగా ఆచరిస్తూ ఉండాలి. దీన్ని ఆచరించటం వల్ల అల్లాహ్ రక్షణ ప్రాప్తిస్తుంది. చదవకపోతే అల్లాహ్ వాగ్దానం భంగం జరుగు తుంది. వాగ్దాన భంగం చేసేవారిని అల్లాహ్ విచారిస్తాడు.

32) వివరణ-628: ఈ 'హదీసు' ద్వారా అజా'న్ ఇవ్వ టానికి, మొదటి పంక్తిలో నిలబడటానికి, ప్రారంభ సమ యంలో "జుహ్ర్ నమా'జ్ చదవటానికి, 'ఇషా' మరియు ఫజ్ర్ నమా'జ్‌లకు చాలా పుణ్యం ఉందని తెలిసింది.

పిరుదుల ద్వారా ప్రాకుకుంటూ రావలసివచ్చినా వస్తారు." (బుఖారీ, ముస్లిమ్)

630 [7] (صحيح) (198/1)

وَعَنْ عُثْمَانَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ صَلَّى الْعِشَاءَ فِيْ جَمَاعَةٍ فَكَأَنَّمَا قَامَ نِصْفَ اللَّيْلِ وَمَنْ صَلَّى الصُّبْحَ فِيْ جَمَاعَةٍ فَكَأَنَّمَا صَلَّى اللَّيْلَ كُلَّهُ". رَوَاهُ مُسْلِمٌ.

630. (7) [1/198-దృఢం]

'ఉస్మా'న్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "సామూహికంగా 'ఇషా' నమా'జు చదివినవారు, అర్ధ-రాత్రి వరకు నమా'జ్ చదివినట్లు, ఇంకా సామూహికంగా ఫజ్ర్ నమా'జ్ చదివినవారు రాత్రంతా నమా'జ్ చదివినట్లే." (ముస్లిమ్)

631 [8] (صحيح) (198/1)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا يَغْلِبَنَّكُمُ الْأَعْرَابُ عَلَى اسْمِ صَلَاتِكُمُ الْمَغْرِبِ". قَالَ: "وَتَقُوْلُ الْأَعْرَابُ هِيَ الْعِشَاءُ".

631. (8) [1/198-దృఢం]

ఇబ్నె 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, బద్దూలు మీ మ'గ్రిబ్ నమా'జు పేరుపై మిమ్మల్ని అధిగమించకూడదు సుమా! వారు మ'గ్రిబ్‌ను 'ఇషా' నమా'జు అని అంటారు."

632 [9] (صحيح) (198/1)

وَقَالَ: "لَا يَغْلِبَنَّكُمُ الْأَعْرَابُ عَلَى اسْمِ صَلَاتُكُمُ الْعِشَاءَ فَإِنَّهَا فِيْ كِتَابِ اللهِ الْعِشَاءُ فَإِنَّهَا تُعْتِمُ بِحِلَابِ الْإِبِلِ. رَوَاهُ مُسْلِمٌ.

632. (9) [1/198-దృఢం]

అనుచరుని కథనం: "బద్దూలు మ'గ్రిబ్ నమాజును 'ఇషా' నమా'జ్ అంటారు." ప్రవక్త (స) ప్రవచనం: "బద్దూలు మీ 'ఇషా' నమా'జు పట్ల మిమ్మల్ని మోసగించరాదు, అల్లాహ్ (త) దీని పేరు 'ఇషా' అని పెట్టాడు." ఖుర్ఆన్ లో ఇలా ఉంది: "...బ'అద 'సలాతుల్ 'ఇషా'..." (సూ. అన్-నూర్, **24:58**)

బద్దూలు ఒంటెల పాలు పితకడానికి మ'గ్రిబ్ నమా'జును ఆలస్యం చేసేవారు." [33] (ముస్లిమ్)

633 [10] (صحيح) (199/1)

وَعَنْ عَلِيٍّ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ يَوْمُ الْخَنْدَقِ: "حَبَسُوْنَا عَنْ صَلَاةِ الْوُسْطَى: صَلَاةِ الْعَصْرِ مَلَأَ اللهُ بُيُوْتَهُمْ وَقُبُوْرَهُمْ نَارًا (متفق عليه).

633. (10) [1/199-దృఢం]

'అలీ (ర) కథనం: ప్రవక్త (స) కందకం యుద్ధంనాడు "ఈ అవిశ్వాసులు మమ్మల్ని 'అ'స్ర్ నమా'జ్ చదవకుండా చేశారు. అల్లాహ్ (త) వీరి గృహాలను, సమాధులను అగ్నికి ఆహుతి చేయుగాక!" అని అన్నారు. [34] (బు'ఖారీ, ముస్లిమ్)

---

33) వివరణ-632: అతనిని గురించి వివరంగా 'హదీసు' నెంబరు 551లో వివరించడం జరిగింది.

34) వివరణ-633: కందక యుద్ధం **4** లేక **5** హిజ్రీ శకంలో జరిగింది. యూదుల కుట్రల వల్ల మక్కహ్ అవిశ్వాసులు **10** వేల మంది సైన్యం తీసుకొని మదీనహ్పై దండెత్తారు. ప్రవక్త (స)కు ఈ విషయం తెలిసిన తరువాత ప్రవక్త (స) తన అనుచరులను సంప్రదించారు. సల్మాన్ ఫారసీ, 'విశాల మైదానంలో యుద్ధం చేయకూడదని, ఒక సురక్షిత ప్రాంతంలో సైన్యాన్ని సమీకరించి దానిచుట్టూ కందకం త్రవ్వాలని,' సలహా ఇచ్చారు. ఈ సలహా అందరికీ నచ్చింది. కందకం త్రవ్వే సన్నాహాలు ప్రారంభ మయ్యాయి. మదీనహ్ కు మూడు ప్రక్కల ఇళ్ళు, తోటలు ఉండి పట్టణానికి రక్షణ కల్పించేవి. సిరియా వైపు ఖాళీగా ఉండేది. ప్రవక్త (స) **మూడు వేల** మంది సహచరులతో కలసి మదీనహ్ వెలుపలకు వచ్చి కందకం త్రవ్వడం ప్రారంభించారు. 10 మందికి 10 గజాలు భూమి తవ్వటానికి పంచారు. కందకం లోతు **5** గజాలు ఉండేది. **20** రోజుల్లో 3000 మంది త్రవ్వకం పూర్తిచేశారు. చలికాలం, చాలా చలిగా ఉండేది. ఇటు దారిద్ర్యం, పస్తులు ఉండేవి. కడుపులపై రాళ్ళు కట్టుకొని కందకం త్రవ్వేవారు. ప్రవక్త (స) మరియు అనుచరులు ఆకలి కడుపులతో ఉండేవారు. ఒకసారి అనుచరులు సహించలేక ప్రవక్త (స) ముందు తమ వస్త్రాలను ఎత్తి చూపించారు. కాని ప్రవక్త (స) తన వస్త్రాన్ని ఎత్తిచూపితే రెండు రాళ్ళు ఉన్నాయి. శత్రువులు చాలా

635 [12] (صحيح) (199/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم فِيْ قَوْلِهِ تَعَالَى: (إِنَّ قُرْآنَ الْفَجْرِ كَانَ مَشْهُوْدًا؛ 17: 78) قَالَ: "تَشْهَدُهُ مَلَائِكَةُ اللَّيْلِ وَمَلَائِكَةُ النَّهَارِ". رَوَاهُ التِّرْمِذِيُّ.

635. (12) [1/199-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఖుర్ఆన్ లోని "...ఇన్న ఖుర్ఆనల్ ఫజ్రి కాన మష్‌హూదా" (సూ. అల్-ఇస్రా, **17:78**) అనే ఆయతును గురించి వ్యాఖ్యానిస్తూ ఫజ్ర్ నమా'జ్‌లో రాత్రి-పగల దైవ దూతలు హాజరౌతారని, అన్నారు. (తిర్మిజి')

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

636 [13] (حسن) (200/1)

عَنْ زَيْدِ بْنِ ثَابِتٍ وَعَائِشَةَ قَالَا: الصَّلَاةُ الْوُسْطَى صَلَاةُ الظُّهْرِ رَوَاهُ مَالِكٌ عَنْ زَيْدٍ وَالتِّرْمِذِيُّ عَنْهُمَا تَعْلِيْقًا.

636. (13) [1/200-ప్రామాణికం]

'జైద్ బిన్ సా'బిత్ (ర) మరియు 'ఆయి'షహ్ (ర) కథనం: "మధ్యస్థ నమా'జ్ అంటే ''జుహ్ర్ నమా'జ్." (మాలిక్, తిర్మిజి')

637 [14] (صحيح) (200/1)

وَعَنْ زَيْدِ بْنِ ثَابِتٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُصَلِّي الظُّهْرَ بِالْهَاجِرَةِ وَلَمْ يَكُنْ يُّصَلِّيْ صَلَاةً أَشَدَّ عَلَى أَصْحَابِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم مِنْهَا فَنَزَلَتْ (حَافِظُوْا عَلَى الصَّلَوَاتِ وَالصَّلَاةِ الْوُسْطَى؛ 2: 238) وَقَالَ إِنَّ قَبْلَهَا صَلَاتَيْنِ وَبَعْدَهَا صَلَاتَيْنِ. رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ.

637. (14) [1/200-దృఢం]

'జైద్ బిన్ సా'బిత్ (ర) కథనం: ప్రవక్త (స) "జుహ్ర్ నమా'జును సమయం కాగానే చదివేవారు. అయితే అనుచరులకు "జుహ్ర్ నమా'జ్ ఇతర నమా'జుల కంటే చాలా భారంగా ఉండేది. అప్పుడు " 'హాఫి"జూ అలస్సలవాతి, వస్సలాతిల్ వుస్తా" అనే ఆయతు అవతరింపజేయబడింది. అంటే నమా'జులన్నింటినీ పరిరక్షించండి. ఇంకా మధ్యస్థ నమా'జును అన్నిటి

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

634 [11] (صحيح) (199/1)

عَنِ ابْنِ مَسْعُوْدٍ وَسَمُرَةَ بْنِ جُنْدُبٍ قَالَا: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "صَلَاةُ الْوُسْطَى صَلَاةُ الْعَصْرِ". رَوَاهُ التِّرْمِذِيُّ.

634. (11) [1/199-దృఢం]

ఇబ్నె మస్'ఊద్ (ర) మరియు సమురహ్ బిన్ జున్‌దుబ్ (ర) కథనం: ప్రవక్త (స), 'సలాతె వుస్తా అంటే 'అ'స్ర్ నమా'జ్,' అని ప్రవచించారు. (తిర్మిజి')

భయంకరంగా చుట్టుముట్టి ఉన్నారు. ముష్రికులు వారిని నెలరోజుల వరకు చుట్టుముట్టి ఉన్నారు. ఒక రోజు ప్రవక్త (స) ప్రజల నుద్దేశించి, 'బయటకు వెళ్ళి శత్రు రహస్యాలను తెచ్చేవారెవరైనా ఉన్నారా?' అని అడిగారు. మూడుసార్లు ఇలా అన్నారు, 'జుబైర్ తప్ప మరెవరూ సమాధానం ఇవ్వలేదు. ప్రవక్త (స) అప్పటి కప్పుడే అతనికి హవారి అనేబిరుదు ప్రదానంచేశారు. (బు'ఖారీ)

శత్రువులు కందకం దాటలేక దూరం నుండి బాణాలు, రాళ్ళు విసిరేవారు. దీనివల్ల ఏమీ లాభం లేక పోవటం చూసి కందకం దాటాలని నిశ్చయించుకొని అరబ్బులకు చెందిన ప్రఖ్యాత వీరులు, గుర్రాలపై ఎక్కి దాటారు. అటువైపు అలీ (ర) వెంటనే దాడిచేసి వారిని చంపివేశారు. ఈ విధంగా యుద్ధం జరుగుతూ ఉంది. పగలంతా యుద్ధం కొనసాగింది. అవిశ్వాసుల వైపునుండి రాళ్ళు, బాణాల వర్షం అవుతూ ఉంది. ఒక్క నిమిషం కూడా ఆగలేదు. ఈ రోజునే ప్రవక్త (స) కొన్ని నమాజులు సమయం తప్పాయి. దీనివల్ల ప్రవక్త (స)కు చాలా బాధ కలిగింది. అప్పుడు ప్రవక్త (స), 'అల్లాహ్ (త) వీరి ఇండ్లను, సమాధులను అగ్నిలో నింపివేయు గాక!' అని శపించారు. ఈ శాపం స్వీకరించబడింది. వారు ఉభయ లోకాల్లోనూ శిక్షకు గురయ్యారు. కందకం దాటలేక ఓడిపోయి పారిపోయారు. ముస్లిములకు విజయం లభించింది. దీన్ని గురించి సూరహ్ అహ్‌జాబ్(**33**)లో వివరంగా పేర్కొనడం జరిగింది. ఈ 'హదీసు' ద్వారా సలాతె వుస్తా అంటే 'అ'స్ర్ నమా'జని తెలిసింది. అంటే అన్ని నమా'జులను పరిరక్షించండి, ప్రత్యే కంగా 'అ'స్ర్ నమా'జ్‌ను పరిరక్షించండి.

కంటే అధికంగా పరిరక్షించండి. 'జైద్ కథనం: సలాతుల్ వుస్తాకు ముందు రెండు నమా'జులు, దాని తరువాత రెండు నమా'జులు. ('అహ్మద్, అబూ దావూద్)

638 [15] (ضعيف) (200/1)

وَعَنْ مَالِكٍ بَلَغَهُ أَنَّ عَلِيَّ بْنَ أَبِي طَالِبٍ وَعَبْدَ اللهِ بْنِ عَبَّاسٍ كَانَا يَقُوْلَانِ: اَلصَّلَاةُ الْوُسْطَى صَلَاةُ الصُّبْحِ. رَوَاهُ فِي الْمُوَطَّأ.

638. (15) [1/200-బలహీనం]

మాలిక్ కథనం: 'అలీ (ర), 'అబ్దుల్లాహ్ బిన్ 'అబ్బాస్ (ర)ల వద్ద మధ్యస్థ నమా'జ్ ఫజ్ర్ నమా'జ్.

639 [16] (لم تتم دراسته) (200/1)

وَرَوَاهُ التِّرْمِذِيُّ عَنِ ابْنِ عَبَّاسٍ وَابْنِ عُمَرَ تَعْلِيْقًا.

639. (16) [1/200-అపరిశోధితం]

దీన్నే తిర్మిజి' ఇబ్నె 'అబ్బాస్ మరియు ఇబ్నె 'ఉమర్ ద్వారా ఉల్లేఖించారు. [35]

640 [17] (ضعيف) (201/1)

وَعَنْ سَلْمَانَ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "مَنْ غَدَا إِلَى صَلَاةِ الصُّبْحِ غَدَا بِرَايَةِ الْإِيْمَانِ وَمَنْ غَدَا إِلَى السُّوْقِ غَدَا بِرَايَةِ إِبْلِيْسَ". رَوَاهُ ابْنُ مَاجَهُ.

640. (17) [1/201-బలహీనం]

సల్మాన్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "వేకువజామున ఫజ్ర్ నమా'జ్‌కు వెళ్ళే వ్యక్తి తనవెంట విశ్వాసం జండాను తీసుకొని వెళతాడు. కాని ఉదయం బజారుకు వెళ్ళే వ్యక్తి తనవెంట షై'తాన్ జెండా తీసుకొనివెళతాడు." [36] (ఇబ్నె - మాజహ్)

=====

4-بَابُ الْأَذَانِ

4. అజా'న్ (నమాజ్ కై పిలుపు)

అజా'న్ అంటే ప్రకటన, తెలియపరచటం, వార్త అందించటం అని అర్థం. ధార్మిక పరిభాషలో నమా'జ్ కోసం ప్రత్యేక పదాల ద్వారా పిలవటం అని అర్థం. అదేవిధంగా బిడ్డ పుట్టగానే కుడిచెవిలో అజా'న్, ఎడమ చెవిలో ఇఖామత్ పలకాలి. నమా'జ్ కోసం అజా'న్ ఇవ్వటం ప్రవక్త సాంప్రదాయం. ఇది ఇస్లామ్ చిహ్నాల్లో ఒక చిహ్నం. ఐదుపూటల నమా'జుకు, శుక్రవారంనాడు అజా'న్ ఇవ్వటం ప్రవక్త సాంప్రదాయం.

అజా'న్ ప్రారంభం: ప్రవక్త (స) మక్కహ్ జీవితం అంతా ఆపదలతో, కష్టాలతో, బాధలతో గడిచింది. ఆ సమయంలో ఒక్క నమా'జు మాత్రమే విధి అయి ఉండేది. మదీనహ్ వచ్చిన తరువాత కొంత వరకు శాంతి భద్రతలు చోటు చేసుకున్న తరువాత విధులు, నిబంధనలు, బాధ్యతలు అవతరించటం ప్రారంభం అయ్యాయి. అనంతరం 'జకాత్, ఉపవాసాలు విధించబడ్డాయి. హద్దులు నిర్దేశించ బడ్డాయి. ధర్మాధర్మాలను వివరించటం జరిగింది. ఆ కాలంలో ప్రతి నమా'జుకు ప్రజలు ఒకచోట చేరుకునే వారు. ప్రజలందరూ వచ్చిన తర్వాత నమా'జును ప్రవక్త (స) చదివించేవారు. అయితే ప్రజలకు నమా'జు సమయం గురించి తెలియపరిచే సాధనాలేవీ ఉండేవి కావు. అందువల్ల ప్రవక్త (స) నమా'జు సమయం కాగానే యూదుల్లా డప్పులు కొట్టటం, లేదా బాకా ఊదడం చేద్దామని నిశ్చయించుకున్నారు. ఇంతలో అన్సారుల్లోని 'అబ్దుల్లాహ్ బిన్-'జైద్ బిన్-

---

35) వివరణ-639: మధ్యస్థ నమా'జ్ విషయంలో అనేక అభిప్రాయాలు ఉన్నాయి. అయితే, "ప్రవక్త (స) అస్ర్ నమా'జ్‌ను మధ్యస్థ నమా'జు అని ప్రవచించారు అనేదే ప్రామాణికమైనది, ఉత్తమమైనది.

36) వివరణ-640: అంటే ఉదయం నమా'జుకు వెళ్ళేవారు అల్లాహ్ సైనికులు. వారు షై'తాన్ సైన్యంపై దాడిచేస్తారు. వాడిని, వాడి గొప్పతనాన్ని, వాడి సైన్యాన్ని ఓడిస్తారు. అదే విధంగా ఉదయం బ'జారుకు వెళ్ళేవారు షై'తాన్ సైనికులు. అంటే నమా'జ్‌చదవకుండా బ'జారుకు వెళ్ళే వారు. నమా'జుచదివి, దు'ఆలుచేసి, ధర్మ సంపాదన కోసం బ'జారుకు వెళ్ళేవారు అల్లాహ్ సైనికులు.

'అబ్దురబ్బిహ్ స్వప్నంలో అజా'న్ పదాలు చూశారు. మేల్కొని ప్రవక్త (స) వద్దకు వచ్చి, వివరించారు. దానికి ప్రవక్త (స) నీకల సత్యమైనది, బిలాల్ కు అజా'న్ నేర్పించవలసిందిగా ఆదేశించారు. బిలాల్ అజా'న్ ఇస్తున్నారు. ఇంతలో 'ఉమర్ (ర) వచ్చి తన స్వప్నాన్ని గురించి వివరిస్తూ, 'నేను కూడా స్వప్నంలో ఈ పదాలనే విన్నాను,' అని అన్నారు. ప్రవక్త (స) అది విని చాలా సంతోషించారు. ఇద్దరు ముస్లిముల ఏకాభిప్రాయంపై అల్లాహ్ (త) కృతజ్ఞతలు తెలుపుకున్నారు. (ఇబ్నె హిషామ్ / 283, జామె తిర్మిజ' / 37)

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

641 [1] (متفق عليه) (202/1)

عَنْ أَنَسٍ قَالَ: ذَكَرُوا النَّارَ وَالنَّاقُوسَ فَذَكَرُوا الْيَهُودَ وَالنَّصَارَى فَأُمِرَ بِلَالٌ أَنْ يَّشْفَعَ الْأَذَانَ وَأَنْ يُّوْتِرَ الْإِقَامَةَ. قَالَ إِسْمَاعِيْلُ: فَذَكَرْتُهُ لِأَيُّوْبَ. فَقَالَ: إِلَّا الْإِقَامَةَ.

641. (1) [1/202-ఏకీభవితం]

అనస్ (ర) కథనం: నమా'జ్ వేళలను గుర్తించటం గురించి ప్రజలు మంటలు, మరియు బాకాలను గురించి పేర్కొంటూ, 'యూదులు, క్రైస్తవులు కూడా ఇలాగే చేస్తారు,' అని అన్నారు. ఏమీ నిర్ధారించనిదే సభ ముగిసింది. రాత్రి 'అబ్దుల్లాహ్ కలలో అజా'న్ పదాలు విని, ప్రవక్త (స)కు వినిపించారు. ప్రవక్త (స) బిలాల్‌కు నేర్పించమని, ఆదేశించారు. అనంతరం బిలాల్‌కు అజా'న్‌లో రెండుసార్లు ఇఖామత్ లో ఒకసారి పలకమని ఆదేశించారు. [37] (బు'ఖారీ, ముస్లిమ్)

642 [2] (صحيح) (202/1)

وَعَنْ أَبِيْ مَحْذُوْرَةَ قَالَ: أَلْقَى عَلَيَّ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم اَلتَّأْذِيْنَ هُوَ بِنَفْسِهِ فَقَالَ: قُلِ: "اللهُ أَكْبَرُ، اللهُ أَكْبَرُ. اللهُ أَكْبَرُ، اللهُ أَكْبَرُ. أَشْهَدُ أَنْ لَّا إِلَهَ إِلَّا اللهُ، أَشْهَدُ أَنْ لَّا إِلَهَ إِلَّا اللهُ. أَشْهَدُ أَنَّ مُحَمَّدًا رَّسُوْلُ اللهِ، أَشْهَدُ أَنَّ مُحَمَّدًا رَّسُوْلُ اللهِ. ثُمَّ تَعُوْدُ فَتَقُوْلُ: أَشْهَدُ أَنْ لَّا إِلَهَ إِلَّا اللهُ، أَشْهَدُ أَنْ لَّا إِلَهَ إِلَّا اللهُ. أَشْهَدُ أَنَّ مُحَمَّدًا رَّسُوْلُ اللهِ، أَشْهَدُ أَنَّ مُحَمَّدًا رَّسُوْلُ اللهِ. حَيَّ عَلَى الصَّلَاةِ، حَيَّ عَلَى الصَّلَاةِ. حَيَّ عَلَى الْفَلَاحِ، حَيَّ عَلَى الْفَلَاحِ. اللهُ أَكْبَرُ، اللهُ أَكْبَرُ، لَا إِلَهَ إِلَّا اللهُ". رَوَاهُ مُسْلِمٌ.

642. (2) [1/202-దృఢం]

అబూ మ'హ్జూ'రహ్ (ర) కథనం: "ప్రవక్త (స) స్వయంగా నాకు అజా'న్ నేర్పారు. నాతో ఇలా పలుకు,' అని అన్నారు. "అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్. అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్.- అల్లాహ్ గొప్పవాడు. అష్‌హదు అల్లాయిలాహ ఇల్లల్లాహ్, అష్‌హదు అల్లాయిలాహ ఇల్లల్లాహ్. - అల్లాహ్ తప్ప ఆరాధ్యులెవరూ లేరని నేను సాక్ష్యం ఇస్తున్నాను. అష్‌హదు అన్న ము'హమ్మదర్రసూ లుల్లాహ్, అష్‌హదు అన్న ము'హమ్మద ర్రసూ లుల్లాహ్." - ముహమ్మద్(స) అల్లాహ్ ప్రవక్త అని నేను సాక్ష్యం ఇస్తున్నాను. మళ్ళీ 'పలికిన పదాల్ని ఉచ్చరించు' అని అన్నారు. అష్‌హదు అల్లా యిలాహ ఇల్లల్లాహ్, అష్‌హదుఅల్లా యిలాహ ఇల్లల్లాహ్. అష్‌హదు అన్న ము'హమ్మదర్ర సూలుల్లాహ్, అష్‌హదు అన్న ముహ మ్మద ర్రసూలుల్లాహ్. 'హయ్యా 'అల'స్సలాహ్, 'హయ్యా 'అల'స్సలాహ్. నమా'జుకు రండి, 'హయ్యా 'అలల్ 'ఫలాహ్, 'హయ్యా' అలల్ 'ఫలాహ్ - మోక్షానికి (ముక్తికి) రండి. - అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, లా ఇలాహ ఇల్లల్లాహ్. [38]

---

37) వివరణ-641: యష్ ఫ'అ అంటే రెండుసార్లు, వి'త్ర్ అంటే ఒకసారి. అంటే అజా'న్‌లో అల్లాహుఅక్బర్ పదాలను నాలుగుసార్లు, మిగిలిన పదాలు రెండుసార్లు , ఇఖామత్‌లో ఒకసారి పలకాలి. కాని ఖద్ ఖామతిస్సలాహ్ రెండుసార్లు పలకాలి. నాఖూస్ అంటే ఒకపెద్ద కర్రను చిన్నకర్రతో కొట్టటం. దానివల్ల శబ్దం వస్తుంది. క్రైస్తవులు ప్రార్థనా సమయంలో కర్రపై కర్రతో కొట్టి తెలియజేసేవారు. ఈ 'హదీసు' ద్వారా ఇఖామత్ లో పదాలు ఒకసారి పలకాలని, అజా'న్ లో రెండుసార్లు పలకాలని తెలిసింది. వివరణ ముందుపేజీల్లో వస్తుంది.

38) వివరణ-642: అబూ మ'హ్జూ'రహ్ ప్రవక్త (స) ప్రఖ్యాత అనుచరులు. ప్రవక్త(స) కాలంలోనూ తరువాతి

أَشْهَدُ أَنْ لَّا إِلَهَ إِلَّا اللهُ. أَشْهَدُ أَنَّ مُحَمَّدًا رَسُوْلُ اللهِ. أَشْهَدُ أَنَّ مُحَمَّدًا رَسُوْلُ اللهِ". تَخْفِضُ بِهَا صَوْتَكَ ثُمَّ تَرْفَعُ صَوْتَكَ بِالشَّهَادَةِ: "أَشْهَدُ أَنَّ لَا إِلَهَ إِلَّا اللهُ. أَشْهَدُ أَنَّ لَّا إِلَهَ إِلَّا اللهُ. أَشْهَدُ أَنَّ مُحَمَّدًا رَّسُوْلُ اللهِ. أَشْهَدُ أَنَّ مُحَمَّدًا رَّسُوْلُ اللهِ. حَيَّ عَلَى الصَّلَاةِ. حَيَّ عَلَى الصَّلَاةِ. حَيَّ عَلَى الْفَلَاحِ. حَيَّ عَلَى الْفَلَاحِ". فَإِنْ كَانَ صَلَاةُ الصُّبْحِ قُلْتَ: "الصَّلَاةُ خَيْرٌ مِّنَ النَّوْمِ. الصَّلَاةُ خَيْرٌ مِّنَ النَّوْمِ. اللهُ أَكْبَرُ. اللهُ أَكْبَرُ. لَا إِلَهَ إِلَّا اللهُ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

645. (5) [1/203-దృఢం]

అబూ మ'హ్‌జూ'రహ్ (ర) కథనం: నేను ప్రవక్త(స) ను, 'ఓ ప్రవక్తా! నాకు అజా'న్ నేర్పించండి,' అని అన్నాను. ప్రవక్త (స) అతని నుదురుపై చేతితో నిమిరి, "అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్; అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్." అని బిగ్గరగా పలుకు. మళ్ళీ ప్రవక్త ఇలా పలుకు అన్నారు, "అష్‌హదు అల్లాయిలాహ ఇల్లల్లాహ్, అష్‌హదు అల్లాయి లాహ ఇల్లల్లాహ్; అష్‌హదు అన్న ముహమ్మదర్రసూలుల్లాహ్, అష్‌హదు అన్న ముహమ్మ దర్రసూలుల్లాహ్; హయ్య అలస్సలాహ్, 'హయ్య 'అల 'స్సలాహ్. 'హయ్య 'అలల్ 'ఫలాహ్; 'హయ్య 'అలల్ 'ఫలాహ్." ఫజ్ర్ నమా'జు అయితే, "అ'స్సలాతు ఖైరుమ్మి నన్నౌమ్," రెండుసార్లు. అంటే -నమా'జు నిద్రకంటే మేలైనది." ఆ తరువాత, "అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్; లా ఇలాహ ఇల్లల్లాహ్." (అబూ-దావూద్)

646 [6] (ضعيف) (204/1)

وَعَنْ بِلَالٍ قَالَ: قَالَ لِيْ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا تُثَوِّبَنَّ فِيْ شَيْءٍ مِّنَ الصَّلَوَاتِ إِلَّا فِيْ صَلَاةِ الْفَجْرِ". رَوَاهُ التِّرْمِذِيُّ وَابْنُ مَاجَهُ. وَقَالَ التِّرْمِذِيُّ: أَبُوْ إِسْرَائِيْلَ الرَّاوِيْ لَيْسَ هُوَ بِذَاكَ الْقَوِيِّ عِنْدَ أَهْلِ الْحَدِيْثِ.

646. (6) [1/204-బలహీనం]

బిలాల్ (ర) కథనం: ప్రవక్త (స) నన్ను, 'ఫజ్ర్ నమా'జుల్లో తప్ప మరే నమా'జ్‌లో తస్‌వీబ్

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

643 [3] (حسن) (203/1)

عَنْ ابْنِ عُمَرَ قَالَ: كَانَ الْأَذَانُ عَلَى عَهْدِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم مَرَّتَيْنِ مَرَّتَيْنِ وَالْإِقَامَةُ مَرَّةً مَرَّةً غَيْرَ أَنَّهُ كَانَ يَقُوْلُ: قَدْ قَامَتِ الصَّلَاةُ قَدْ قَامَتِ الصَّلَاةُ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَالدَّارِمِيُّ.

643. (3) [1/203-ప్రామాణికం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) కాలంలో అ'జాన్ పదాలు రెండుసార్లు, ఇఖామత్ పదాలు ఒకసారి మరియు ఖద్‌ఖామతి'స్సలాహ్ రెండు సార్లు పలుకబడేవి. (అబూ దావూద్, నసాయి', దార్మీ)

644 [4] (حسن) (203/1)

وَعَنْ أَبِيْ مَحْذُوْرَةَ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم عَلَّمَهُ الْأَذَانَ تِسْعَ عَشْرَةَ كَلِمَةً وَالْإِقَامَةَ سَبْعَ عَشْرَةَ كَلِمَةً. رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَالدَّارِمِيُّ وَابْنُ مَاجَهُ.

644 [1/203-ప్రామాణికం]

అబూ మ'హ్‌జూ'రహ్ (ర) కథనం: ప్రవక్త (స) అతనికి అ'జాన్ పదాలు19, ఇఖామత్ పదాలు17, నేర్పారు. [39] (అ'హ్మద్, తిర్మిజి', అబూ దావూద్, నసాయి', దార్మీ, ఇబ్నె మాజహ్)

645 - [5] (صحيح) (203/1)

قُلْتُ يَا رَسُوْلَ اللهِ عَلِّمْنِيْ سُنَّةَ الْأَذَانِ قَالَ: فَمَسَحَ وَعَنْهُ قَالَ: وَتَقُوْلُ: "اللهُ أَكْبَرُ. اللهُ أَكْبَرُ. اللهُ أَكْبَرُ. اللهُ مُقَدَّمَ رَأْسِهِ. وَقَالَ: أَكْبَرُ". تَرْفَعُ بِهَا صَوْتَكَ ثُمَّ تَقُوْلُ: "أَشْهَدُ أَنْ لَّا إِلَهَ إِلَّا اللهُ.

కాలం లోనూ అజా'న్ ఇచ్చేవారు. మక్కాలో ముఅజ్జి'న్‌గా సేవలందించే వారు. ప్రవక్త (స) అనుచరుల ముందు అజా'న్ ఇచ్చేవారు.

39) వివరణ-644: అసలుఅజా'న్‌లో 15 పదాలు ఉన్నాయి. షహాదతైన్‌లతో కలిపి 19 అవుతాయి. ఈ 'హదీసు' ద్వారా కూడా రెండుసార్లు పలికేవారని తెలుస్తుంది.

చేయకు,' అని అన్నారు. [40] (తిర్మిజి' / బలహీనం, ఇబ్నె-మాజహ్)

647 [7] (ضعيف) (204/1)

وَعَنْ جَابِرٍ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ لِبِلَالٍ: "إِذَا أَذَّنْتَ فَتَرَسَّلْ وَإِذَا أَقَمْتَ فَاحْدُرْ وَاجْعَلْ بَيْنَ أَذَانِكَ وَإِقَامَتِكَ قَدْرَ مَا يَفْرُغُ الْآكِلُ مِنْ أَكْلِهِ وَالشَّارِبِ مِنْ شُرْبِهِ وَالْمُعْتَصِرُ إِذَا دَخَلَ لِقَضَاءِ حَاجَتِهِ وَلَا تَقُوْمُوْا حَتَّى تَرَوْنِيْ". رَوَاهُ التِّرْمِذِيُّ وَقَالَ: لَا نَعْرِفُهُ إِلَّا مِنْ حَدِيْثِ عَبْدِ الْمُنْعِمِ وَهُوَ إِسْنَادٌ مَجْهُوْلٌ.

647. (7) [1/204-బలహీనం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) బిలాల్‌ను "నీవు అజా'న్ ఇచ్చునపుడు నిదానంగా బిగ్గరగా పలుకు, ఇఖామత్ ఇచ్చునపుడు త్వరత్వరగా పలుకు. అజా'న్ మరియు ఇఖామత్‌ల మధ్య భోజనం చేసేవాడు భోజనం చేసినంత, త్రాగేవాడు త్రాగినంత, కాలకృత్యాలను తీర్చుకునేవాడు తీర్చుకున్నంత సమయం ఉంచు. ఇంకా నేను రావటం చూడనంత వరకు నమా'జు కోసం నిలబడకు," అని అన్నారు. (తిర్మిజి' / ఈ 'హదీసు' ఉల్లేఖన కర్త 'అబ్దుల్ మున్యిమ్ అస్పష్టంగా ఉన్నాడు).

648 [8] (ضعيف) (204/1)

وَعَنْ زِيَادِ بْنِ الْحَارِثِ الصُّدَائِيِّ قَالَ: أَمَرَنِيْ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَنْ أُذِّنَ فِيْ صَلَاةِ الْفَجْرِ". فَأَذَّنْتُ فَأَرَادَ بِلَالٌ أَنْ يُّقِيْمَ. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ أَخَا صُدَاءٍ قَدْ أَذَّنَ وَمَنْ أَذَّنَ فَهُوَ يُقِيْمُ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهْ

648. (8) [1/204-బలహీనం]

'జియాద్ బిన్ 'హారిస్' సుదాయీ' (ర) కథనం: ప్రవక్త (స) నన్ను ఫజ్ర్ అజా'న్ ఇవ్వమని ఆదేశించారు. అనంతరం నేను ఫజ్ర్ అజా'న్ ఇచ్చాను. బిలాల్ (ర) ఇఖామత్ ఇవ్వడానికి ప్రయత్నించారు. అప్పుడు, ప్రవక్త (స) అజా'న్ మీ సుదాయీ' సోదరుడు ఇచ్చాడు. అజా'న్ ఇచ్చిన వారే ఇఖామత్ పలకాలి, అని అన్నారు. (తిర్మిజి', అబూ-దావూద్, ఇబ్నె-మాజహ్)

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

649 [9] (متفق عليه) (205/1)

عَنِ ابْنِ عُمَرَ قَالَ: كَانَ الْمُسْلِمُوْنَ حِيْنَ قَدِمُوا الْمَدِيْنَةَ يَجْتَمِعُوْنَ فَيَتَحَيَّنُوْنَ الصَّلَاةَ لَيْسَ يُنَادِيْ بِهَا أَحَدٌ فَتَكَلَّمُوْا يَوْمًا فِيْ ذَلِكَ. فَقَالَ بَعْضُهُمْ: اِتَّخِذُوْا مِثْلَ نَاقُوْسِ النَّصَارَى. وَقَالَ بَعْضُهُمْ: قَرْنًا مِّثْلَ قَرْنِ الْيَهُوْدِ. فَقَالَ عُمَرُ أَوَلَا تَبْعَثُوْنَ رَجُلًا يُّنَادِيْ بِالصَّلَاةِ؟ فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "يَا بِلَالُ قُمْ فَنَادِ بِالصَّلَاةِ".

649. (9) [1/205-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్-'ఉమర్ (ర) కథనం: ముస్లింలు వలసపోయి మదీనహ్ వచ్చినపుడు, అందరూ ఒకచోట చేరి, నమా'జ్ సమయాన్ని గుర్తించి, ఒక సమయం నిర్ణయించే వారు. ప్రకటించే వారెవరూ ఉండేవారు కాదు. ఒకరోజు ప్రజలందరూ దీన్ని గురించి సంప్రదించారు. ఒక వ్యక్తి, 'క్రైస్తవుల్లా శబ్దం చేద్దాము,' అని అన్నాడు. మరోవ్యక్తి, 'యూదుల్లా శంఖం ఊదాలి,' అని అన్నాడు. 'ఉమర్ (ర) ఒక వ్యక్తిని పంపి ప్రజలకు నమా'జ్ గురించి తెలియ జేద్దామని, అన్నారు. ఏ విషయమూ నిర్ధారించ కుండా అందరూ వెళ్ళిపోయారు. రాత్రి కొందరు ప్రవక్త (స) అనుచరులు కలలో అజా'న్ చూశారు. ఉదయం వచ్చి ప్రవక్త (స)కు తెలియపరిచారు. ప్రవక్త (స) ఆ కల నిజమని అన్నారు. ప్రవక్త (స) బిలాల్‌ను నిలబడి అజా'న్ ఇవ్వమని అన్నారు. అనంతరం బిలాల్ (ర) నిలబడి అజా'న్ ఇచ్చారు. (బు'ఖారీ, ముస్లిమ్)

650 [10] (صحيح) (205/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ زَيْدِ بْنِ عَبْدِ رَبِّهِ قَالَ: لَمَّا أَمَرَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم بِالنَّاقُوْسِ يُعْمَلُ لِيُضْرَبَ بِهِ لِلنَّاسِ لِجَمْعِ

---

40) వివరణ-646: అంటే, " 'అ'స్సలాతు 'ఖైరుమ్మిన న్నౌమ్,' అని ఫజ్ర్ నమా'జ్‌లో తప్ప మరే నమా'జ్‌లో పలకకు," అని అన్నారు.

الصَّلَاةِ طَافَ بِيْ وَأَنَا نَائِمٌ رَجُلٌ يَحْمِلُ نَاقُوْسًا فِيْ يَدِهِ. فَقُلْتُ يَا عَبْدَ اللهِ أَتَبِيْعُ النَّاقُوْسَ. قَالَ وَمَا تَصْنَعُ بِهِ. فَقُلْتُ نَدْعُوْ بِهِ إِلَى الصَّلَاةِ. قَالَ: أَفَلَا أَدُلُّكَ عَلَى مَا هُوَ خَيْرٌ مِّنْ ذَلِكَ فَقُلْتُ لَهُ بَلَى قَالَ فَقَالَ: تَقُوْلُ اللهُ أَكْبَرُ إِلَى آخِرِهِ وَكَذَا الْإِقَامَةُ فَلَمَّا أَصْبَحْتُ أَتَيْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم فَأَخْبَرْتُهُ بِمَا رَأَيْتُ فَقَالَ: "إِنَّهَا لَرُؤْيَا حَقٌّ إِنْ شَاءَ اللهُ فَقُمْ مَعَ بِلَالٍ فَأَلْقِ عَلَيْهِ مَا رَأَيْتَ فَلْيُؤَذِّنْ بِهِ فَإِنَّهُ أَنْدَى صَوْتًا مِّنْكَ " فَقُمْتُ مَعَ بِلَالٍ فَجَعَلْتُ أُلْقِيْهِ عَلَيْهِ وَيُؤَذِّنُ بِهِ. قَالَ: فَسَمِعَ بِذَلِكَ عُمَرُ بْنُ الْخَطَّابِ وَهُوَ فِيْ بَيْتِهِ فَخَرَجَ يَجُرُّ رِدَاءَهُ وَيَقُوْلُ وَالَّذِيْ بَعَثَكَ بِالْحَقِّ لَقَدْ رَأَيْتُ مِثْلَ مَا أُرِيَ. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "فَلِلهِ الْحَمْدُ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالدَّارِمِيُّ وَابْنُ مَاجَهُ إِلَّا أَنَّهُ لَمْ يَذْكُرِ الْإِقَامَةَ. وَقَالَ التِّرْمِذِيُّ: هَذَا حَدِيْثٌ صَحِيْحٌ لَكِنَّهُ لَمْ يُصَرِّحْ قِصَّةَ النَّاقُوْسِ.

650. (10) [1/205-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'జైద్ బిన్ 'అబ్దురబ్బిహ్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జు సమయంలో ప్రజలను సమీకరించటానికి చేతిగంట (నాఖూస్) వాయించమని ఆదేశించినపుడు, నేను కలలో ఒకవ్యక్తి చేతిలో చేతిగంట ఉండటం చూచి, అతనితో, 'ఓ అబ్దుల్లాహ్! ఈ చేతిగంటను అమ్ముతావా?' అని అడిగాను. దానికి ఆ వ్యక్తి దీన్ని, 'నీవు ఏం చేస్తావు?' అని అన్నాడు. దానికి నేను, 'దాన్ని వాయించి ప్రజలను నమా'జుకు పిలుస్తాను,' అని అన్నాను. దానికి ఆ వ్యక్తి, 'నేను నీకు ఇంతకంటే మంచి విషయాన్ని చూపెడతాను,' అని అన్నాడు. నేను, 'చూపెట్టండి,' అని అన్నాను. అప్పుడు ఆవ్యక్తి అజా'న్ మరియు ఇఖామత్‌ల యొక్క పదాలన్నీ నేర్పించాడు. ఉదయం నేను ప్రవక్త (స) వద్దకు వెళ్ళి జరిగినదంతా చెప్పాను. అది విని, ప్రవక్త (స) ఇది నిజమైన కల, నిలబడి బిలాల్‌కు నేర్పించు, ఎందుకంటే అతని గొంతు నీకంటే బిగ్గరగా ఉంది,' అని అన్నారు. అనంతరం బిలాల్‌కు చూపెడుతూ ఉంటే, అతను అజా'న్ ఇస్తూ పోయారు. తన ఇంట్లో ఉన్న 'ఉమర్ (ర) బిలాల్ అజా'న్ విని దుప్పటి ఈడ్చుకుంటూ తొందరగా ప్రవక్త (స) వద్దకు వచ్చి, 'అల్లాహ్ సాక్షి! నేను కలలో ఇలాగే చూశాను,' అని అన్నారు. అప్పుడు ప్రవక్త (స) "ఫలిల్లాహిల్ హమ్దు" అని అన్నారు. (అబూ-దావూద్, దార్మీ, ఇబ్నె-మాజహ్, తిర్మిజి')

651 [11] (ضعيف) (206/1)

وَعَنْ أَبِيْ بَكْرَةَ قَالَ: خَرَجْتُ مَعَ النَّبِيِّ صَلَى اللهُ عَلَيْهِ وَسلم لِصَلَاةِ الصُّبْحِ فَكَانَ لَا يَمُرُّ بِرَجُلٍ إِلَّا نَادَاهُ بِالصَّلَاةِ أَوْ حَرَّكَهُ بِرِجْلِهِ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

651. (11) [1/206-బలహీనం]

అబూ-బక్రహ్ (ర) కథనం: నేను ప్రవక్త (స) వెంట ఫజ్ర్ నమా'జు కోసం బయలుదేరాను. ప్రవక్త (స) దారిలో కలసిన వారిని, నమా'జుకోసం పిలిచేవారు. ఎవరైనా పడుకొని ఉంటే, తనకాలితో అతనికాలిని కదిపేవారు. (అబూ దావూద్)

652 [12] (ضعيف) (206/1)

وَعَنْ مَالِكٍ بَلَغَهُ أَنَّ الْمُؤَذِّنَ جَاءَ عُمَرَ يُؤَذِّنُهُ لِصَلَاةِ الصُّبْحِ فَوَجَدَهُ نَائِمًا فَقَالَ: الصَّلَاةُ خَيْرٌ مِّنَ النَّوْمِ فَأَمَرَهُ عُمَرُ أَنْ يَّجْعَلَهَا فِيْ نِدَاءِ الصُّبْحِ. رَوَاهُ فِيْ الْمُوَطَّأ.

652. (12) [1/206-బలహీనం]

మాలిక్‌కు ఈ వార్త అందింది: ము'అజ్జి'న్ ఉదయం నమా'జు గురించి తెలియపరచటానికి 'ఉమర్ (ర) వద్దకు వచ్చే వారు. ఒకరోజు ము'అజ్జి'న్ 'ఉమర్ (ర) పడుకొని ఉండటం చూచి లేపటానికి "అస్సలాతు ఖైరు మ్మినన్నౌమ్" అని అన్నాడు. అప్పుడు 'ఉమర్ (ర) దీన్ని ఫజ్ర్ అజా'న్‌లో చేర్చుకో అని అన్నారు.[41] (మువత్తా' మాలిక్)

653 [13] (ضعيف) (206/1)

41) వివరణ-652: ప్రవక్త (స) కాలంలో ఫజ్ర్ నమా'జులో అస్సలాతు 'ఖైరుమ్మినన్నౌమ్ అని పలికే సాంప్రదాయం ఉండేది. తరువాత మాని వేశారని తెలుస్తుంది. ముఅజ్జి'న్ 'ఉమర్ (ర)ను మేల్కొలపటానికి వచ్చి, "అస్సలాతు 'ఖైరుమ్మినన్నౌమ్" అనిపలికితే, ''ఉమర్ (ర) దీన్ని అజా'న్‌తో పాటు పలుకు, లేపటానికి పలకకు,' అని అన్నారు.

وَعَنْ عَبْدِ الرَّحْمَنِ بْنِ سَعْدِ بْنِ عَمَّارِ بْنِ سَعْدٍ مُؤَذِّنِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم قَالَ: حَدَّثَنِيْ أَبِيْ عَنْ أَبِيْهِ عَنْ جَدِّهِ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم أَمَرَ بِلَالًا أَنْ يَّجْعَلَ أُصْبَعَيْهِ فِيْ أُذُنَيْهِ وَقَالَ: "إِنَّهُ أَرْفَعُ لِصَوْتِكَ". رَوَاهُ ابْنُ مَاجَهُ.

653. (13) [1/206-బలహీనం]

'అబ్దుర్ర'హ్మాన్ బిన్ స'అద్ బిన్ 'అమ్మార్ బిన్ స'అద్ (ర) ప్రవక్త (స) ము'అజ్జి'న్ కథనం: మా తండ్రిగారు స'అద్, నాతో ఇలా అన్నారు, అతను తన తండ్రి 'అమ్మార్ ద్వారా, అతను తన తండ్రి స'అద్ ద్వారా కథనం: ప్రవక్త (స) బిలాల్‌ను అజా'న్ ఇచ్చినపుడు, తన చూపుడు వ్రేళ్ళను చెవులలో పెట్టుకోమని, దానివల్ల మీ శబ్దం మరింత బిగ్గర అవుతుందని అన్నారు. (ఇబ్నె మాజహ్)

=====

5-بَابُ فَضْلِ الْأَذَانِ وَإِجَابَةِ الْمُؤَذِّنِ

5. అజా'న్ ఘనత, అజా'న్ పిలుపుకు జవాబు

అజా'న్ మరియు అజా'న్ ఇచ్చేవాని గురించి ఖుర్ఆన్, 'హదీసు'ల్లో చాలాప్రాధాన్యతఉంది. అల్లాహ్ **ఆదేశం:** "మరియు (ప్రజలను) అల్లాహ్ వైపునకు పిలుస్తూ, సత్కార్యాలు చేస్తూ: "నిశ్చయంగా నేను అల్లాహ్‌కే విధేయుడను (ముస్లింను)!" అని పలికేవాని మాటకంటే మంచి మాట మరెవరిది?" (సూ. హా-మీమ్ అస్సజ్‌దహ్ (సూ. ఫుస్సిలత్), **41:33**)

హాఫిజ్ ఇబ్నె కసీర్ వ్యాఖ్యానం: 'దైవదాసులను అల్లాహ్(త) వైపు పిలుస్తూ, సత్కార్యాలు చేస్తూ, నేను ముస్లిమ్‌నని చెప్పేవాని కంటే మంచి మాట మరెవరిది కాగలదు.' ఈ ఆయతు అందరికి వర్తిస్తుంది. అందరికంటే ప్రవక్త (స) దీనికి తగినవారు. కొందరు అజా'న్ ఇచ్చేవారని భావించారు. 'సహీ ముస్లిమ్ లో ఇలా ఉంది, "తీర్పుదినం నాడు ముఅజ్జి'న్ అందరి కంటే పొడవైన మెడలు కలిగి ఉంటారు. ఇంకా సునన్‌లో ముఅజ్జి'న్ నిజాయితీ పరుడని ఉంది. అల్లాహ్ ఇమాములను సన్మార్గం చూపాలి, ముఅజ్జి'న్‌లను క్షమించాలి అని ఉంది. ఇబ్నె 'అబీ 'హాతిమ్‌లో ఇలా ఉంది, స'అద్ బిన్ వఖ్ఖాస్ (ర) అభిప్రాయం: "అజా'న్ ఇచ్చేవారికి తీర్పు దినం నాడు అల్లాహ్ వద్ద జిహాద్ చేసిన వారికి లభించినంత పుణ్యం లభిస్తుంది. అజా'న్ ఇఖామత్‌ల మధ్యకాలం పోరాటం చేయటం, రక్తసిక్తమై ఉండటంతో సమానం." ఇబ్నె మస్'ఊద్ (ర) కథనం: "ఒకవేళ నేను ముఅజ్జి'న్ అయితే, మరి నాకు 'హజ్జ్, 'ఉమ్‌రహ్, జిహాద్‌లు అన్నా ఫరవాలేదు." 'ఉమర్ (ర) ఒకవేళ నేను ముఅజ్జి'న్ అయితే, నా కోరిక తీరి పోయేది, ఇంకా నేను రాత్రి అదనపు ఆరాధనలు, పగలు అదనపు ఉపవాసాలు గురించి ప్రయత్నించే వాడిని కాను. ఇంకా నేను, "ప్రవక్త (స) ముఅజ్జి'న్ క్షమాపణ గురించి మూడుసార్లు ప్రార్థించారని విన్నాను. అప్పుడు నేను, ప్రవక్తా! తమరు తమ ప్రార్థనల్లో మమ్మల్ని గురించి పేర్కొనటం లేదు, "మేము అజా'న్ ఇవ్వటానికి ఒకరిపై ఒకరు కత్తులు దూసుకుంటున్నాము," అని అన్నాము. దానికి ప్రవక్త (స) అవును, కాని ఓ 'ఉమర్! ఒక కాలం రాబోతుంది. అజా'న్ ఇవ్వటం కేవలం పేదల వరకే పరిమితమై పోతుంది. 'ఉమర్! విను నరకాగ్ని నిషేధించబడిన వారిలో ముఅజ్జి'న్‌లు కూడా ఉన్నారు అని అన్నారు. 'ఆయి'షహ్ (ర) కథనం: ఈ ఆయతులో కూడా ముఅజ్జి'న్‌ల గొప్పతనం ఉంది. 'హయ్య 'అల'స్సలాహ్ అని పిలవటం దేవుని గొప్పతనం వైపు పిలవటం అవుతుంది. ఇబ్నె 'ఉమర్ (ర) మరియు ఇక్రమ (ర)ల కథనం: ఇది ముఅజ్జి'న్‌లకు కూడా వర్తిస్తుంది. అతడు సత్కార్యాలు చేస్తాడు. అంటే అ'జాన్ మరియు తక్‌బీర్‌ల మధ్య రెండు రకాతులు నమా'జు చదవటం. ప్రవక్త (స) ప్రవచనం, "రెండు అజా'నుల మధ్య నమా'జు ఉంది. రెండు అజా'నుల మధ్య నమా'జు ఉంది, రెండు అజా'నుల మధ్య నమా'జు ఉంది. కోరిన వారు అని ఉంది." మరో 'హదీసు'లో, 'అజా'న్ మరియు ఇఖామత్‌ల మధ్య దు'ఆ (ప్రార్థన) తిరస్కరించబడదు,' అని ఉంది. అందువల్ల ఈ ఆయతు అల్లాహ్ వైపు పిలిచే వారందరికీ వర్తిస్తుంది. 'హసన్ బ'స్రీ ఈ ఆయతు

పఠించి, 'వీరు దైవప్రియ భక్తులు, వీరే అల్లాహ్ (త) సన్నిహితులు అల్లాహ్ (త) ప్రేమించేవారు, వీరు విశ్వసించి, ఇతరులకు కూడా వాటిని అందజేస్తారు. సత్కార్యాలు చేస్తారు. వీరే దైవప్రతినిధులు,' అని వ్యాఖ్యానించారు.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

654 [1] (صحيح) (207/1)

عَنْ مُعَاوِيَةَ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "اَلْمُؤَذِّنُوْنَ أَطْوَلُ النَّاسِ أَعْنَاقًا يَوْمَ الْقِيَامَةِ". رَوَاهُ مُسْلِمٌ.

654. (1) [1/207-దృఢం]

ము'ఆవియహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "అజా'న్ ఇచ్చే వారు తీర్పుదినం నాడు పొడవైన మెడలు కలిగి ఉంటారు." [42] (ముస్లిమ్)

655 [2] (متفق عليه) (207/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا نُوْدِيَ لِلصَّلَاةِ أَدْبَرَ الشَّيْطَانُ وَلَهُ ضُرَاطٌ حَتَّى لَا يَسْمَعُ التَّأْذِيْنَ فَإِذَا قُضِيَ النِّدَاءُ أَقْبَلَ حَتَّى إِذَا ثُوِّبَ بِالصَّلَاةِ أَدْبَرَ حَتَّى إِذَا قُضِيَ التَّثْوِيْبُ أَقْبَلَ حَتَّى يَخْطِرَ بَيْنَ الْمَرْءِ وَنَفْسِهِ يَقُوْلُ اُذْكُرْ كَذَا اُذْكُرْ كَذَا لِمَا لَمْ يَكُنْ يَذْكُرُ حَتَّى يَظَلَّ الرَّجُلُ لَا يَدْرِيْ كَمْ صَلَّى".

655. (2) [1/207-ఏకీభవితం]

అబూ-హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నమా'జుకోసం అజా'న్ ఇస్తే, షై'తాన్ అజా'న్ వినబడనంత దూరం పారిపోతాడు. అజా'న్ పూర్తవ గానే మళ్ళీ తిరిగి వస్తాడు, ఇఖామత్ అయిన వెంటనే పారిపోతాడు, పూర్తవగానే మళ్ళీ తిరిగి వస్తాడు. నమా'జీల హృదయాల్లో కలతలు సృష్టిస్తాడు. ఇంకా ఆ వ్యక్తికి మరచి పోయిన పనులను గుర్తుచేస్తాడు. ఈ విధంగా ఆ వ్యక్తి ఎన్ని రకాతులు చదివాడో తెలియకుండా చేస్తాడు. [43] (బు'ఖారీ, ముస్లిమ్)

656 [3] (صحيح) (207/1)

وَعَنْ أَبِيْ سَعِيْدٍ الْخُدْرِيِّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا يَسْمَعُ مَدَى صَوْتِ الْمُؤَذِّنِ جِنٌّ وَلَا إِنْسٌ وَلَا شَيْءٌ إِلَّا شَهِدَ لَهُ يَوْمَ الْقِيَامَةِ". رَوَاهُ الْبُخَارِيُّ.

656. (3) [1/207-దృఢం]

అబూ-స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ముఅజ్జి'న్ శబ్దం విన్న జిన్నులు, మానవులు, ఇతరులు, తీర్పుదినం నాడు అజా'న్‌కు సాక్ష్యం ఇస్తారు. అంటే అజా'న్ శబ్దం చెవిలో పడిన వారు తీర్పుదినం నాడు ముఅజ్జి'న్ కోసం సాక్ష్యం ఇస్తారు." [44] (బు'ఖారీ)

657 [4] (صحيح) (207/1)

وعَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرِو بْنِ الْعَاصِ أَنَّهُ سَمِعَ النَّبِيَّ صلى الله عليه وسلم يَقُوْلُ: "إِذَا سَمِعْتُمُ الْمُؤَذِّنَ فَقُوْلُوْا مِثْلَ مَا يَقُوْلُ ثُمَّ صَلُّوْا عَلَيَّ فَإِنَّهُ مَنْ صَلَّى عَلَيَّ صَلَاةً صَلَّى اللهُ عَلَيْهِ بِهَا عَشْرًا ثُمَّ سَلُوا اللهَ لِيَ الْوَسِيْلَةَ فَإِنَّهَا مَنْزِلَةٌ فِي الْجَنَّةِ لَا تَنْبَغِيْ إِلَّا لِعَبْدٍ مِّنْ عِبَادِ اللهِ وَأَرْجُوْ أَنْ أَكُوْنَ أَنَا هُوَ فَمَنْ سَأَلَ لِيَ الْوَسِيْلَةَ حَلَّتْ عَلَيْهِ الشَّفَاعَةُ. رَوَاهُ مُسْلِم.

---

42) వివరణ-654: పొడవైన మెడలు అంటే అజా'న్ ఇచ్చే వారు తీర్పుదినం నాడు నాయకులై ఉంటారు. లేదా దైవసాన్నిహిత్యం కలిగి ఉంటారు లేదా అధిక పుణ్యం పొందుతారు లేదా ఉన్నత స్థానాలు పొందుతారు.

43) వివరణ-655: రాబోయే 'హదీసు'లో అజా'న్ సాక్ష్యం తీర్పుదినం నాడు సర్వం సమకూరుస్తుందని పేర్కొనడం జరిగింది. షై'తాన్ తీర్పుదినం నాడు నమా'జు యొక్క అజా'న్‌కు సాక్ష్యం ఎక్కడ ఇవ్వవలసి వస్తుందో అని అజా'న్ విని, పారిపోతాడు. ఎందుకంటే షై'తాన్ కూడా తింటాడు, త్రాగుతాడు, అజా'న్ పదాలు వాడికి చాలా భారంగా ఉంటాయి. పారిపోయినపుడు వాడి అపాన వాయువు వెలువడుతుంది.

44) వివరణ-656: ఈ 'హదీసు' ద్వారా ముఅజ్జి'న్‌ల ప్రాధాన్యత నిరూపించబడింది. తీర్పుదినం నాడు వారి గురించి అనేక మంది సాక్షులు ఉంటారు.

657. (4) 'అబ్దుల్లాహ్ బిన్-'అమ్ర్ బిన్-'ఆస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ముఅజ్జి'న్ అజా'న్ విని అలాగే వల్లించండి, అజా'న్ తరువాత నాకొరకు దరూద్ చదవండి, నాపై ఒకసారి దరూద్ పంపినవారిపై అల్లాహ్ **10** సార్లు కారుణ్యం అవతరింపజేస్తాడు. ఇంకా నాకోసం వసీలహ్‌ను పొందటానికి దు'ఆ చేయండి. ఎందుకంటే **వసీలహ్ అనేది స్వర్గంలోని ఒకస్థానం పేరు.** అది కేవలం ఒక్క దాసుని కొరకే ఉంది. అయితే నేను దాని అభ్యర్థిని. నా గురించి వసీలహ్ విషయంలో అల్లాహ్‌ను ప్రార్థిస్తే, అతని గురించి నా సిఫారసు ధర్మసమ్మతం అయిపోతుంది. అంటే అతని గురించి నా వసీలహ్ తప్పనిసరి అయిపోతుంది. ఇన్‌షా'అల్లాహ్ అతని గురించి నేను తప్పనిసరిగా సిఫారసు చేస్తాను. (ముస్లిమ్)

658 [5] (صحيح) (208/1)

وَعَنْ عُمَرَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا قَالَ الْمُؤَذِّنَ اللهُ أَكْبَرُ، اللهُ أَكْبَرُ. فَقَالَ أَحَدُكُمُ اللهُ أَكْبَرُ، اللهُ أَكْبَرُ. ثُمَّ قَالَ: أَشْهَدُ أَنْ لَّا إِلَهَ إِلَّا اللهُ. قَالَ: أَشْهَدُ أَنْ لَّا إِلَهَ إِلَّا اللهُ. ثُمَّ قَالَ: أَشْهَدُ أَنَّ مُحَمَّدًا رَّسُوْلَ اللهِ. قَالَ: أَشْهَدُ أَنَّ مُحَمَّدًا رَّسُوْلَ اللهِ. ثُمَّ قَالَ: حَيَّ عَلَى الصَّلَاةِ. قَالَ: لَا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِاللهِ. ثُمَّ قَالَ: حَيَّ عَلَى الْفَلَاحِ. قَالَ: لَا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِاللهِ. ثُمَّ قَالَ: اللهُ أَكْبَرُ، اللهُ أَكْبَرُ. قَالَ: اللهُ أَكْبَرُ، اللهُ أَكْبَرُ. ثُمَّ قَالَ: لَا إِلَهَ إِلَّا اللهُ. قَالَ: لَا إِلَهَ إِلَّا اللهُ. مِنْ قَلْبِهِ دَخَلَ الْجَنَّةَ". رَوَاهُ مُسْلِمٌ.

658. (5) [1/208-దృఢం]

'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ముఅ'జ్జి'న్, 'అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్,' అని అంటే, మీలోని వినేవారు కూడా, 'అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్,' అని పలకాలి. ముఅ'జ్జి'న్ 'అష్‌హదు అల్లాయిలాహ ఇల్లల్లాహ్, అష్‌హదు అల్లాయి లాహ ఇల్లల్లాహ్' అని అంటే, వినేవారు కూడా, 'అష్‌హదు అల్లాయిలాహ ఇల్లల్లాహ్, అష్‌హదు అల్లాఇలాహ ఇల్లల్లాహ్,' అని అనాలి. ముఅజ్జిన్, 'అష్‌హదు అన్న ము'హమ్మదర్రసూ లుల్లాహ్, అష్‌హదు అన్న ము'హ మ్మదర్రసూ లుల్లాహ్' అని అంటే, వినేవారు కూడా, 'అష్‌హదు అన్న ముహమ్మదర్రసూ లుల్లాహ్, 'అష్‌హదు అన్న ముహమ్మ దర్రసూలుల్లాహ్,' అని అనాలి. ముఅజ్జిన్ 'హయ్య అలస్సలాహ్, 'హయ్య అలస్సలాహ్,' అని అంటే వినేవారు, 'లా'హౌల వలా ఖువ్వత ఇల్లాబిల్లాహ్, లా'హౌల వలా ఖువ్వత ఇల్లాబిల్లాహ్,' అని అనాలి. ముఅజ్జిన్ 'హయ్యా అలల్ ఫలా'హ్, 'హయ్యా అలల్ ఫలా'హ్,' అని అంటే, వినేవారు, 'లా'హౌల వలా ఖువ్వత ఇల్లాబిల్లాహ్, 'లా'హౌల వలా ఖువ్వత ఇల్లాబిల్లాహ్,' అని పలకాలి. ఆ తరువాత, అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, లా ఇలాహ ఇల్లల్లాహ్,' అని అంటే, వినే వారు, 'అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, లా ఇలాహ ఇల్లల్లాహ్,' అని పలకాలి. ఈ విధంగా నిర్మలమైన మనస్సుతో పలికిన వారు స్వర్గంలో ప్రవేశిస్తారు. (ముస్లిమ్)

659 [6] (صحيح) (208/1)

وعَنْ جَابِرٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ قَالَ حِيْنَ يَسْمَعُ النِّدَاءَ: "اللَّهُمَّ رَبَّ هَذِهِ الدَّعْوَةِ التَّامَّةِ وَالصَّلَاةِ الْقَائِمَةِ آتِ مُحَمَّدَا الْوَسِيْلَةَ وَالْفَضِيْلَةَ وَابْعَثْهُ مَقَامًا مُحْمُوْدَانِ الَّذِيْ وَعَدْتَّهُ حَلَّتْ لَهُ شَفَا عَتِيْ يَوْمَ الْقِيَامَةِ". رَوَاهُ الْبُخَارِيُّ.

659. (6) [1/208-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అజా'న్ విని ఈ దు'ఆను పఠించేవ్యక్తికి నా సిఫారసు తప్పనిసరి అయిపోతుంది: "అల్లాహుమ్మ రబ్బ హాజిహి ద్ద'అవతి త్తామ్మతి, వ'స్సలాతిల్ ఖాయి'మతి, ఆతి ము'హమ్మదనిల్ వసీలత వల్ ఫ'దీలత, వబ్'అస్‌హు మఖామమ్ మ'హ్‌మూద నిల్లజి వ 'అద్ తహూ. 'హుల్లత్ లహూ షిఫా'అతి యౌమల్ ఖియామహ్." - 'ఓ అల్లాహ్! ఈ పరిపూర్ణ పిలుపును మరియు నమా'జు యొక్క ప్రభువువు. ము'హమ్మద్‌కు నీవు వాగ్దానం చేసిన వ'సీలహ్, ప్రత్యేకతలను ప్రసాదించి, ఉన్నత స్థానానికి చేర్చు.[45] (బు'ఖారీ)

---

45) వివరణ-659: మఖామె మ'హ్‌మూద్ గురించి

660 [7] (صحيح) (208/1)

وَعَنْ أَنَسٍ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يُغِيْرُ إِذَا طَلَعَ الْفَجْرُ وَكَانَ يَسْتَمِعُ الْأَذَانَ فَإِنْ سَمِعَ أَذَانًا أَمْسَكَ وَإِلَّا أَغَارَ فَسَمِعَ رَجُلًا يَقُوْلُ: اللهُ أَكْبَرُ، اللهُ أَكْبَرُ. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "عَلَى الْفِطْرَةِ". ثُمَّ قَالَ: أَشْهَدُ أَنْ لَا إِلَهَ إِلَّا اللهُ. قَالَ رَسُوْلُ الله صلى الله عليه وسلم: "خَرَجْتَ مِنَ النَّارِ". فَنَظَرُوْا فَإِذَا هُوَ رَاعِيْ مِعْزًى. رواه مسلم.

660. (7) [1/208-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) జిహాద్‌కు వెళ్ళినపుడు, ప్రతిపక్షంతో తలపడినపుడు ఉదయం వరకు వేచి ఉంటారు. అజా'న్‌ను శ్రద్ధగా చెవులప్పగించి వింటారు. అజా'న్ వినబడితే యుద్ధం చేయరు. లేకుంటే వారిపై దాడిచేస్తారు. ఒకసారి ప్రవక్త (స) ముఅ'జ్జి'న్, 'అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్,' అని అంటూ ఉండగా విని, 'ఈ వ్యక్తి ఇస్లామ్ ధర్మంపై ఉన్నాడు,' అని అన్నారు. ఆ వ్యక్తి మళ్ళీ, 'అష్‌హదు అల్లా యిలాహ ఇల్లల్లాహ్,' అని పలకడం విని, 'ఇతడు నరకం నుండి తప్పించుకున్నాడు,' అని అన్నారు. ప్రవక్త (స) అనుచరులు చూసే సరికి అతను మేకల కాపరివాడు. [46] (ముస్లిమ్)

661 [8] (صحيح) (209/1)

وَعَنْ سَعْدِ بْنِ أَبِيْ وَقَّاصٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم أَنَّهُ قَالَ: "مَنْ قَالَ حِيْنَ يَسْمَعُ الْمُؤَذِّنَ: أَشْهَدُ أَنْ لَّا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ رَضِيْتُ بِاللهِ رَبًّا وَبِمُحَمَّدٍ رَّسُوْلًا وَّبِالْإِسْلَامِ دِيْنًا غُفِرَ لَهُ ذَنْبُهُ". رَوَاهُ مُسْلِمٌ.

661. (8) [1/209-దృఢం]

స'అద్ బిన్ అబీ-వఖ్ఖా'స్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ముఅ'జ్జి'న్ పలుకు 'అష్‌హదు అల్లా యిలాహ ఇల్లల్లాహ్' విని ఈ దు'ఆను పఠించిన వ్యక్తి పాపాలన్నీ క్షమించబడతాయి, 'అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వ'హ్‌దహు లా షరీకలహు, వ అష్‌హదు అన్న ము'హమ్మ దన్ 'అబ్దుహూ వ రసూలహూ, ర'దీతు బిల్లాహి రబ్బన్ వ బి ము'హమ్మదిన్ రసూలన్ వబిల్ ఇస్లామి దీనన్," - 'అల్లాహ్ తప్ప ఆరాధ్యులెవరూ లేరని, ఆయన ఒక్కడే అని, ఆయనకు సాటి ఎవ్వరూ లేరని, నేను సాక్ష్యం ఇస్తున్నాను. ఇంకా ము'హమ్మద్ (స) ఆయన దాసుడు మరియు ఆయన ప్రవక్త, అని నేను సాక్ష్యం ఇస్తున్నాను. అల్లాహ్‌ను నా ప్రభువుగా, ము'హమ్మద్‌ను నా ప్రవక్తగా, ఇస్లామ్‌ను నా ధర్మంగా స్వీకరిస్తున్నాను.' (ముస్లిమ్)

ఖుర్ఆన్ లో పేర్కొనడం జరిగింది. "మధ్యాహ్నం సూర్యుడు వాలినప్పటి నుండి, రాత్రిఅయి చీకటి పడేవరకూ నమా'జ్‌లను సలుపు. మరియు ప్రాతః కాలంలో (నమా'జ్‌లో) ఖుర్ఆన్ పఠించు. నిశ్చయంగా ప్రాతఃకాల ఖుర్ఆన్ పఠనం (దేవదూతల ద్వారా) వీక్షింపబడుతుంది. మరియు రాత్రివేళలో జాగరణ (*తహజ్జుద్*) నమా'జ్ చెయ్యి; ఇది నీకొరకు అదనపు (నఫిల్) నమా'జ్. దీనిలో నీ ప్రభువు నిన్ను (పునరుత్థాన దినమున) ప్రశంసనీయమైన స్థానము (*మఖామమ్ మహ్‌మూద్*) నొసంగవచ్చు!" [సూ. బనీ-ఇస్రాయీల్ (ఇ'స్రా), **17:78-79**] ఇది స్వర్గంలో ఉన్నతమైన స్థానం. ఇది కేవలం మన ప్రవక్త (స)కే లభిస్తుంది. మఖామె మహ్‌మూద్ అంటే సిఫారసు చేసేస్థానం. ముస్నద్ అ'హ్మద్‌లో ఇలా ఉంది, "ప్రవక్త (స) మఖామె మహ్‌మూద్ అంటే నేను నా అనుచర సమాజం గురించి సిఫారసు చేసే స్థానం" అని అన్నారు.

46) వివరణ-660: ప్రవక్త (స) యుద్ధం చేయటానికి ఏదైనా పట్టణానికి వెళితే, ముందు అక్కడ ముస్లిములు ఉన్నారా లేదా అన్న విషయాన్ని పరీక్షిస్తారు, ఒకవేళ ముస్లిములు ఉన్నారని తెలిస్తే యుద్ధం చేయరు. ఎందుకంటే ముస్లిములు, ముస్లిమేతరులు కలసి ఉన్నప్పుడు అక్కడ యుద్ధం చేస్తే ముస్లిములు చంపబడే ప్రమాదం ఉంది. అందువల్ల ప్రవక్త (స) అక్కడ యుద్ధం చేసేవారు కారు. అక్కడ ముస్లిములు ఉన్నారా లేదా అని అ'జా'న్ ద్వారా తెలుసుకునేవారు. యుద్ధం చేసేవారు కారు. ఒకవేళ ముస్లిములు లేరని తెలిస్తే, దైవమార్గంలో దాడి చేసేవారు. అందువల్లే పండితులు అ'జా'న్‌ను ఇస్లామ్ చిహ్నంగా పేర్కొన్నారు.

662 [9] (متفق عليه) (209/1)

وَعَنْ عَبْدِاللهِ بْنِ مُغَفَّلٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "بَيْنَ كُلِّ أَذَانَيْنِ صَلَاةٌ بَيْنَ كُلِّ أَذَانَيْنِ صَلَاةٌ". ثُمَّ قَالَ فِي الثَّالِثَةِ: "لِمَنْ شَاءَ".

662. (9) [1/209-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్-ము'గఫ్ఫల్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రతి రెండు అజా'నుల మధ్య నమా'జు ఉందని మూడుసార్లు అన్నారు. మూడవసారి కోరినవారు చదవచ్చు,' అని అన్నారు. [47] (బు'ఖారీ, ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

663 [10] (صحيح) (209/1)

عَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلْإِمَامُ ضَامِنٌ وَالْمُؤَذِّنُ مُؤْتَمَنٌ اللهُ أَرْشِدِ الْأَئِمَّةَ وَاغْفِرْ لِلْمُؤَذِّنِيْنَ". رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَالشَّافِعِيُّ. وَفِيْ أُخْرَى لَهُ بِلَفْظِ الْمَصَابِيْحِ.

663. (10) [1/209-దృఢం]

అబూ-హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఇమాము బాధ్యుడు, ముఅజ్జి'న్ నిజాయితీపరుడు. ఓ అల్లాహ్! నీవు ఇమాములకు రుజుమార్గం చూపించు. ముఅజ్జి'న్‌లను క్షమించు. [48] (అ'హ్మద్, అబూ-దావూద్, తిర్మిజి', షాఫ'యీ)

664 [11] (ضعيف) (210/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم قَالَ: "مَنْ أَذَّنَ سَبْعَ سِنِيْنَ مُحْتَسِبًا كُتِبَ لَهُ بَرَاءَةٌ مِّنَ النَّارِ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَه.

664. (11) [1/210-బలహీనం]

ఇబ్నె-'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ప్రతిఫలాపేక్షతో 7 సంవత్సరాలు అజా'న్ ఇస్తే అతనికి నరకాగ్ని నిషేధించబడింది. అంటే అతనికి నరక విముక్తి ప్రసాదించబడుతుంది." (తిర్మిజి', అబూ-దావూద్, ఇబ్నె-మాజహ్,)

665 [12] (صحيح) (210/1)

وَعَنْ عُقْبَةَ بْنِ عَامِرٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "يَعْجَبُ رَبُّكَ مِنْ رَّاعِيْ غَنَمٍ فِيْ رَأْسِ شَظِيَّةٍ لِلْجَبَلِ يُؤَذِّنُ بِالصَّلَاةِ وَيُصَلِّيْ فَيَقُوْلُ اللهُ عز وجل أُنْظُرُوْا إِلَى عَبْدِيْ هَذَا يُؤَذِّنُ وَيُقِيْمُ الصَّلَاةَ يَخَافُ مِنِّيْ قَدْ غَفَرْتُ لِعَبْدِيْ وَأَدْخَلْتُهُ الْجَنَّةَ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ.

---

47) వివరణ-662: రెండు అ'జా'నులు అంటే అ'జా'న్ మరియు ఇఖామత్ అన్నమాట. అంటే అ'జా'న్ అయిన తర్వాత తక్‌బీర్‌కు ముందు నఫిల్ (అదనపు) నమా'జు, సున్నతు నమా'జు చదవటానికి సమయం ఉంటుంది. అంటే ప్రతి అ'జా'న్ మరియు ఇఖామతుల మధ్య సున్నతులు చదువుకోండి. ఫజ్ర్‌లో 2 రకాతులు సున్నత్, "జుహ్‌ర్‌లో 4 లేదా 2 రకాతులు, అస్ర్‌లో 2 లేదా 4 రకాతులు, మగ్రిబ్‌లో 2 రకాతులు, ఇషాలో 4 లేదా 2 రకాతులు ఉన్నాయి. బుఖారీలో 'అబ్దుల్లాహ్ బిన్ ము'గఫ్ఫల్ కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మగ్‌రిబ్ విధి నమా'జులకు ముందు 2 రకాతులు సున్నత్ చదువుకోండి. మూడవసారి, "కోరిన వారు," అని అన్నారు. అందువల్లే ప్రవక్త (స) అనుచరులు అధికంగా చదివేవారు. వచ్చేవారు విధి నమా'జులు పూర్తయ్యాయి అని భావించేవారు. అందువల్ల అనస్ (ర) కథనం: ప్రవక్త (స) కాలంలో ముఅజ్జి'న్ అ'జా'న్ పూర్తవగానే, అనుచరులు స్తంభాలను వెతుక్కునే వారు, మగ్‌రిబ్ విధి నమా'జుకు ముందు రెండు రకాతులు చదువుకునే వారు. ఇంతలో ప్రవక్త (స) వచ్చినపుడు వారు సున్నతులు చదువుతూ ఉంటారు. ఈ ఆధునిక యుగంలో ప్రజలు దీన్ని వదలివేసి ఉన్నారు. దీన్ని ఆచరించి 100 అమరవీరుల పుణ్యం పొందే అవసరం ఎంతయినా ఉంది.

48) వివరణ-663: బాధ్యుడు అంటే, ఇమాము ముఖ్తదీల ఖియామ్, రుకూ', సజ్దా, రకా'తుల సంఖ్య, ఇతర నమా'జు విషయాలకు బాధ్యుడు. తన బాధ్యతను గుర్తించి నమా'జును భయ-భీతులతో, భక్తి-శ్రద్ధలతో నిదానంగా చదివించాలి. అందువల్లే ప్రవక్త (స) వారి జ్ఞానం, ఆచరణ, సంస్కరణ కోసం ప్రార్థించారు. ఇంకా ముఅజ్జి'న్ నిజాయితీపరుడు. ఎందుకంటే ప్రజల నమా'జు, ఉపవాసాలు, ఉపవాస విరమణ అతని అజా'న్‌పై ఆధారపడి ఉంటాయి. అందువల్ల బాధ్యతలో నిజాయితీగా వ్యవహరించాలి.

665. (12) [1/210-దృఢం]

'ఉఖ్‌బ బిన్-'ఆమిర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్ కొండ శిఖరాలపై మేకలు మేపుతూ, అజా'న్ ఇచ్చి, నమా'జ్ చదివే మేకల కాపరి పట్ల సంతోషిస్తాడు. ఇంకా అల్లాహ్ దైవ దూతలతో, 'ఈ నా దాసుణ్ణి చూడండి, అజా'న్ ఇచ్చి నమా'జు చదువుతున్నాడు. ఇంకా నాకు భయ పడుతూ ఉన్నాడు, నేను నా దాసుణ్ణి క్షమించి వేసాను. ఇంకా నేను ఇతన్ని స్వర్గంలో ప్రవేశింప జేస్తాను,' అని అంటాడు. [49] (అబూ-దావూద్, నసాయి')

666 [13] (ضعيف) (210/1)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "ثَلَاثَةٌ عَلَى كُثْبَانِ الْمِسْكِ يَوْمَ الْقِيَامَةِ عَبْدٌ أَدَّى حَقَّ اللهُ وَحَقَّ مَوْلَاهُ وَرَجُلٌ أَمَّ قَوْمًا وَهُمْ بِهِ رَاضُوْنَ وَرَجُلٌ ينادي بالصلوات الخمس في كل يوم وليلة". رواه الترمذي. وقَالَ: هذا حديث غريب.

666. (13) [1/210-బలహీనం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ముగ్గురు వ్యక్తులు కస్తూరి కొండలపై ఉంటారు: **1.** అల్లాహ్ హక్కును మరియు తన యజమాని హక్కును నెరవేర్చిన సేవకుడు, **2.** తన జాతికి ఇమామత్ చేసి, ముఖ్తదీలందరూ ఆయన పట్ల సంతోషంగా ఉన్న వ్యక్తి, **3.** ప్రతిరోజు ఐదు పూటలు అజా'న్ ఇచ్చేవాడు. (తిర్మిజి' / ఏకోల్లేఖనం)

667 [14] (صحيح) (211/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلْمُؤَذِّنُ يُغْفَرُ لَهُ مَد صَوْتِهِ وَيَشْهَدُ لَهُ كُلُّ رَطْبٍ وَّيَابِسٍ وَشَاهِدُ الصَّلَاةَ يُكْتَبُ لَهُ خَمْسٌ وَّعِشْرُوْنَ حَسَنَةً وَيُكَفَّرُعَنْهُ مَا بَيْنَهُمَا". رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهُ. وَرَوَى النَّسَائِيُّ إِلَى قَوْلِهِ: "كُلُّ رَطْبٍ وَّيَابِسٍ". وَقَالَ: "وَلَهُ مِثْلُ أَجْرِ مَنْ صَلَّى".

667. (14) [1/211-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ముఅజ్జి'న్ శబ్దం చేరే దూరం వరకు అతన్ని క్షమించటం జరుగుతుంది. అతని అజా'న్ శబ్దం పరిధిలో ఉన్న ప్రతి వస్తువూ, నమా'జులో వచ్చేవారూ అతనికోసం సాక్ష్యం ఇస్తారు. ఇంకా అతని కర్మల పత్రంలో 25 నమాజుల పుణ్యం వ్రాయబడుతుంది. ఇంకా రెండు నమా'జుల మధ్య చేసిన పాపాలను క్షమించడం జరుగుతుంది." [50] (అ'హ్మద్, అబూ దావూద్, ఇబ్నె మాజహ్, నసాయి')

668 [15] (صحيح) (211/1)

وَعَنْ عُثْمَانَ بْنِ أَبِيْ الْعَاصِ قَالَ قُلْتُ: يَا رَسُوْلَ اللهِ اِجْعَلْنِيْ إِمَامَ قَوْمِيْ فَقَالَ: "أَنْتَ إِمَامُهُمْ وَاقْتَدِ بِأَضْعَفِهِمْ وَاتَّخِذْ مُؤَذِّنًا لَا يَأْخُذُ عَلَى أَذَانِهِ أَجْرًا". رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ.

668. (15) [1/211-దృఢం]

'ఉస్మాన్ బిన్ అబుల్ 'ఆ'స్ (ర) కథనం: నేను ప్రవక్త (స) ను, 'ఓ ప్రవక్తా! నన్ను నా జాతికి ఇమాముగా నియమించండని,' విన్నవించుకున్నాను. ప్రవక్త (స) నీవు, 'నీ జాతికి ఇమామువు, అంటే నిన్ను నీ జాతికి ఇమాముగా నియమించాను,' అని చెప్పి, 'నీవు బలహీనులను దృష్టిలో పెట్టుకో ఇంకా ప్రతిఫలం కోరని

49) వివరణ-665: ఈ 'హదీసు' ద్వారా ఒకవేళ ఒంటరిగా నమా'జ్ చదివినా అజా'న్, ఇఖామత్ ఇచ్చి నమా'జ్ చదవాలని తెలిసింది.

50) వివరణ-667: అంటే ముఅజ్జి'న్ శబ్దం ఎంత దూరం చేరితే అంతదూరం వరకు క్షమాపణ, పుణ్యాలతో నింపడం జరుగుతుంది. అంత దూరం వరకు అతని పాపాలు ఉంటే, అన్నిటినీ క్షమించడం జరుగుతుంది. అతని శబ్దం పరిధిలో ఉన్న ప్రతిచెట్టు, రాయి, వస్తువులు మానవులు, జిన్నాతులు, నమా'జ్ చదివేవారు తీర్పు దినం నాడు అతని గురించి సాక్ష్యం ఇస్తారు. ఇంకా అతనికి 25 నమా'జుల పుణ్యం వ్రాయబడుతుంది. ఈ 'హదీసు'లో ముఅజ్జి'న్ ప్రత్యేకతలను ప్రాధాన్యతలను పేర్కొనడం జరిగింది. నిరూపించటం జరిగింది.

ముఅజ్జి'న్‌ను పెట్టుకో,' అని అన్నారు. [51] (అ'హ్మద్, అబూ దావూద్, నసాయి')

669 [16] (ضعيف) (211/1)

وَعَنْ أُمِّ سَلَمَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: عَلَّمَنِيْ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم أَنْ أَقُوْلَ عِنْدَ أَذَانِ الْمَغْرِبِ: "اللَّهُمَّ إِنْ هَذَا إِقْبَالُ لَيْلِكَ وَإِدْبَارُ نَهَارِكَ وَأَصْوَاتُ دُعَاتِكَ فَاغْفِرْ لِيْ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالْبَيْهَقِيُّ فِيْ الدَّعْوَاتِ الْكَبِيْرِ.

669. (16) [1/211-బలహీనం]

ఉమ్మె సలమహ(ర) కథనం:ప్రవక్త(స) నాకు మ'గ్రిబ్ అజా'న్ సమయంలో చదవమని ఈ దు'ఆ నేర్పారు. (అబూ దావూద్, బైహఖీ-ద'అవాత్ అల్-కబీర్)

ఆ దు'ఆ ఇది: *అల్లాహుమ్మ హాజా ఇఖ్‌బాలు లైలిక వ ఇద్‌బారు నహారిక వ అ'న్‌వాతు దు'ఆతిక ఫ'గ్‌ఫిర్‌లీ.*"- 'ఓ అల్లాహ్! ఇది నీ రాత్రి వచ్చే సమయం, పగలు పోయే సమయం, ఇంకా ఇది నీ పిలుపు ఇచ్చే వాళ్ళ సమయం, నన్ను క్షమించు.'

670 [17] (ضعيف) (212/1)

وَعَنْ أَبِيْ أُمَامَةَ أَوْ بَعْضِ أَصْحَابِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ بِلَالًا أَخَذَ فِيْ الْإِقَامَةِ فَلَمَّا أَنْ قَالَ: قَدْ قَامَتِ الصَّلَاةُ. قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَقَامَهَا اللهُ وَأَدَامَهَا". وَ قَالَ فِيْ سَائِرِ الْإِقَامَةِ: كَنَحْوِ حَدِيْثِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُ فِيْ الْأَذَانِ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

670. (17) [1/212-బలహీనం]

అబూ ఉమామ లేదా కొందరు అనుచరుల కథనం: బిలాల్ (ర) ఇఖామత్ పలకటం ప్రారంభించారు. ఖద్ ఖామ తిస్సలాహ్ పలికే సరికి ప్రవక్త (స), "అఖామ హల్లాహు వ అదామహా," అని పలికారు. అంటే - 'ఓ అల్లాహ్! నీవు ఈ నమా'జును ఎల్లప్పుడూ వర్ధిల్లి నట్లు ఉంచు.' మిగిలిన ఇఖామత్‌లో 'ఉమర్ (ర) 'హదీసు'లో ఉన్నట్లుగానే ఉంది. (అబూ దావూద్)

51) వివరణ-668: ప్రతిఫలం కోరకుండా ఇమాముగా, ముఅజ్జి'న్‌గా సేవలు చేయవచ్చును. కాని పరిస్థితులను బట్టి తీసుకుంటే అభ్యంతరం లేదు.

671 [18] (صحيح) (212/1)

وَعَنْ أَنَسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا يُرَدُّ الدُّعَاءُ بَيْنَ الْأَذَانِ وَالْإِقَامَةِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ.

671. (18) [1/212 - దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, **"అజా'న్ మరియు ఇఖామత్‌ల మధ్య దు'ఆను తిరస్కరించడం జరుగదు.** అంటే తప్పకుండా స్వీకరించ బడుతుంది." (అబూ దావూద్, తిర్మిజి')

672 [19] (صحيح) (212/1)

وَعَنْ سَهْلِ بْنِ سَعْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "ثِنْتَانِ لَا تُرَدَّانِ أَوْ قَلَّمَا تُرَدَّانِ الدُّعَاءُ عِنْدَ النِّدَاءِ وَعِنْدَ الْبَأْسِ حِيْنَ يُلْحِمُ بَعْضُهُمْ بَعْضًا".

وَفِيْ رِوَايَةٍ: "وَتَحْتَ الْمَطَرِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالدَّارِمِيُّ إِلَّا أَنَّهُ لَمْ يَذْكُرْ "وَتَحْتَ الْمَطَرِ".

672. (19) [1/212-దృఢం]

సహల్ బిన్ స'అద్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "రెండు సమయాల్లో దు'ఆ రద్దు చేయబడదు. **1.** అజాన్ సమయం లో చేసే దు'ఆ, **2.** జి'హాద్ చేసేటప్పుడు చేసే దు'ఆ. అంటే హోరాహోరీ పోరాటం జరుగుతున్నప్పుడు. మరో ఉల్లేఖనంలో వర్షంలో అని ఉంది. (అబూ దావూద్, దార్మీ)

దార్మీలో "తహ్‌తల్ మ'తర్" అనే పదం లేదు."

673 [20] (حسن) (213/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرٍو قَالَ: قَالَ رَجُلٌ: يَا رَسُوْلَ اللهِ إِنَّ الْمُؤَذِّنِيْنَ يَفْضُلُوْنَنَا. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "قُلْ كَمَا يَقُوْلُوْنَ فَإِذَا انْتَهَيْتَ فَسَلْ تُعْطَ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

673. (20) [1/213-ప్రామాణికం]

'అబ్దుల్లాహ్ బిన్ 'అమ్ర్ (ర) కథనం: ప్రవక్త (స) ను ఒక వ్యక్తి, ఓ ప్రవక్తా! అజా'న్ ఇచ్చేవారు మమ్మల్ని అధిగమించారు అని విన్నవించుకున్నాడు. దానికి ప్రవక్త (స) వాళ్ళు పలికిన విధంగానే నీవూ పలుకు. అజా'న్ పదాలను వల్లించు, ఇంకా అజా'న్

పూర్తయిన తర్వాత అల్లాహ్‌ను నీవు కోరింది అడుగు, ఇవ్వబడుతుంది,' అని అన్నారు. (అబూ దావూద్)

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

674 [21] (صحيح) (213/1)

عَنْ جَابِرٍ قَالَ: سَمِعْتُ النَّبِيَّ صلى الله عليه وسلم يَقُوْلُ: "إِنَّ الشَّيْطَانَ إِذَا سَمِعَ النِّدَاءَ بِالصَّلَاةِ ذَهَبَ حَتَّى يَكُوْنَ مَكَانَ الرَّوْحَاءِ". رَوَاهُ مُسْلِمٌ.

674. (21) [1/213-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను. 'నమా'జు అజా'న్‌ను విని షై'తాన్ రౌహా ప్రాంతం వరకు పారిపోతాడు. ఉల్లేఖన కర్త రౌహా మదీనహ్‌కు 36 మైళ్ళదూరంలో ఉంది,' అని అన్నారు. (ముస్లిమ్)

675 [22] (ضعيف) (213/1)

وَعَنْ عَلْقَمَةَ بْنِ وَقَّاصٍ قَالَ: إِنِّيْ لَعِنْدَ مُعَاوِيَةَ إِذْ أَذَّنَ مُؤَذِّنُهُ. فَقَالَ مُعَاوِيَةُ كَمَا قَالَ مُؤَذِّنُهُ حَتَّى إِذَا قَالَ: حَيَّ عَلَى الصَّلَاةِ: قَالَ: لَا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِاللهِ. فَلَمَّا قَالَ: حَيَّ عَلَى الْفَلَاحِ قَالَ: لَا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِاللهِ الْعَلِيِّ الْعَظِيْمِ. وَقَالَ بَعْدَ ذَلِكَ مَا قَالَ الْمُؤَذِّنُ ثُمَّ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ ذَلِكَ. رَوَاهُ أَحْمَدُ.

675. (22) [1/213-బలహీనం]

అల్‌ఖమహ్ బిన్ వఖ్ఖా'స్ (ర) కథనం: నేను ము'ఆవియహ్ (ర) వద్ద కూర్చొని ఉన్నాను. అతని ముఅజ్జి'న్ అజా'న్ పలికాడు. ము'ఆవియహ్ కూడా అజా'న్ పదాలను వల్లించారు. ముఅజ్జి'న్ 'హయ్య 'అల'స్సలాహ్' అని పలికితే ము'ఆవియహ్ (ర), 'లా 'హౌల వలా ఖువ్వత ఇల్లాహ్ బిల్లాహ్' అని, 'హయ్య 'అలల్‌ఫలాహ్' అని పలికితే 'లా హౌల వలాఖువ్వత ఇల్లాబిల్లాహిల్ 'అ"జీమ్,' అని పలికారు. ఆ తరువాత ముఅజ్జి'న్ పలికిన పదాలనే ము'ఆవియహ్ పలికారు. అనంతరం ప్రవక్త (స) ఇలాగే వల్లించడం నేను చూసానని,' అన్నారు. (అ'హ్మద్)

676 [23] (حسن) (214/1)

وعَنْ أَبِي هريرة قَالَ: كنا مع رسول الله صلى الله عليه وسلم قَالَ رسول الله صلى الله عليه .فقام بلال ينادي فلما سكت وسلم: "من قَالَ مثل هذا يقينا دخل الجنة". رواه النسائي.

676. (23) [1/214-ప్రామాణికం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) వద్ద కొంత మంది ఉన్నారు. ఇంతలో బిలాల్ (ర) నిలబడి అజా'న్ ఇవ్వసాగారు. అజా'న్ పూర్తయిన తర్వాత ప్రవక్త (స), "నిర్మలమైన మనస్సుతో, దృఢమైన నమ్మకంతో అజా'న్‌కు సమాధానంగా అజా'న్ పదాలను వల్లించిన వ్యక్తి, స్వర్గంలో ప్రవేశిస్తాడు" అని అన్నారు. (నసాయి')

677 [24] (صحيح) (214/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم إِذَا سَمِعَ الْمُؤَذِّنُ يَتَشَهَّدُ قَالَ: "وَأَنَا وَأَنَا". رواه أبو داود.

677. (24) [1/214-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) ముఅజ్జి'న్ షహాదత్తైన్ పలకటం విని సమాధానంగా "వఅనా, వఅనా," అని పలికేవారు. [52] (అబూ దావూద్)

678 [25] (صحيح) (214/1)

وَعَنِ ابْنِ عُمَرَ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ: "مَنْ أَذَّنَ ثِنْتَيْ عَشْرَةَ سَنَةً وَجَبَتْ لَهُ الْجَنَّةُ وَكَتَبَ لَهُ بِتَأْذِيْنِهِ فِيْ كُلِّ يَوْمٍ سِتُّوْنَ حَسَنَةً وَلِكُلِّ إِقَامَةٍ ثَلَاثُوْن حَسَنَةً". رَوَاهُ ابْنُ مَاجَهُ.

678. (25)[1/214-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "12 సంవత్సరాల వరకు అజా'న్ ఇచ్చిన వ్యక్తి కోసం స్వర్గం తప్పనిసరి అయిపోయింది. అతని

---

52) వివరణ-677: అంటే ముఅజ్జి'న్, 'అష్‌హదు అల్లా యిలాహ ఇల్లల్లాహు వ అష్‌హదుఅన్న ము'హమ్మ దర్రసూ లుల్లాహ్,' అని పలికితే, ప్రవక్త (స) కూడా "వఅనా అష్హదు, వ అనా అష్‌హదు" అని పలికేవారు. వ అనా, వ అనా సంక్షిప్తంగా పలికేవారు.

అజా'న్‌కు బదులు ప్రతిరోజు 60 పుణ్యాలు లిఖించ బడతాయి. ప్రతి తక్‌బీర్‌కు బదులుగా 30 పుణ్యాలు లిఖించబడతాయి." (ఇబ్నె మాజహ్)

679 [26] (لم تتم دراسته) (214/1)

وَعَنْهُ قَالَ: كُنَّا نُؤْمَرُ بِالدُّعَاءِ عِنْدَ أَذَانِ الْمَغْرِبِ. رَوَاهُ الْبَيْهَقِيُّ.

679. (26) [1/214-అపరిశోధితం]

ఇబ్నె 'ఉమర్ (ర) కథనం: మాకు మ'గ్రిబ్ అజా'న్ సమయాన దు'ఆ చేయమని ఆదేశించడం జరిగింది. (బైహఖీ / ద'అవాతుల్ కబీర్)

మగ్రిబ్ అజాన్ సమయంలో "అల్లాహుమ్మ హాజా ఇఖ్బాలు లైలిక ..." ఇది ఇంతకు ముందు 'హదీసు'లో వచ్చింది.

=====

6-بَابُ تَأْخِيرِ الْأَذَانِ

6. అజా'న్ ఆలస్యంగా ఇవ్వటం

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

680 [1] (متفق عليه) (215/1)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ بِلَالًا يُؤَذِّنُ بِلَيْلٍ فَكُلُوْا وَاشْرَبُوْا حَتَّى يُنَادِيَ ابْنُ أُمِّ مَكْتُوْمٍ". ثُمَّ قَالَ: وَكَانَ رَجُلًا أَعْمَى لَا يُنَادِيْ حَتَّى يُقَالَ لَهُ: أَصْبَحْتَ أَصْبَحْتَ

680. (1) [1/215-ఏకీభవితం]

ఇబ్నె 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "బిలాల్ రమ'దాన్‌లో రాత్రి అజా'న్ ఇచ్చినపుడు స'హ్రీ తినండి, త్రాగండి ఇబ్నె ఉమ్మె మక్‌తూమ్ అజా'న్ ఇచ్చి నపుడు ఆపి వేయండి. ఉమ్మె మక్‌తూమ్ గ్రుడ్డివారు. అతనితో మీరు సుబ'హ్ 'సాదిఖ్‌లో ప్రవేశించారు,' అని అన్నప్పుడు అతను అజా'న్ ఇచ్చేవారు. [53] (బు'ఖారీ, ముస్లిమ్)

681 [2] (صحيح) (215/1)

وَعَنْ سَمُرَةَ بْنِ جُنْدُبٍ قَالَ: قَالَ رسولُ الله صلى الله عليه وسلم: "لَا يَمْنَعَنَّكُمْ مِنْ سُحُوْرِكُمْ أَذَانُ بِلَالٍ وَلَا الْفَجْرُ الْمُسْتَطِيْلُ وَلَكِنَّ الْفَجْرَ الْمُسْتَطِيْرَ فِيْ الْأُفُقِ". رَوَاهُ مُسْلِمٌ وَلَفْظُهُ لِلتِّرْمِذِيِّ

681. (2) [1/215-దృఢం]

సమురహ్ బిన్ జున్‌దుబ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "బిలాల్ అజా'న్ ఇచ్చినా, ఉషోదయకాలం రాకున్నా మీరు స'హ్రీ తినండి, త్రాగండి, ఉషోదయ కాలం ప్రారంభమవగానే తినడం, త్రాగడం మానివేయండి." (ముస్లిమ్, తిర్మిజ')

682 [3] (صحيح) (215/1)

وَعَنْ مَالِكِ بْنِ الْحُوَيْرِثِ قَالَ: أَتَيْتُ النَّبِيَّ صلى الله عليه وسلم أَنَا وَابْنُ عَمٍّ لِيْ فَقَالَ: "إِذَا سَافَرْتُمَا فَأَذِّنَا وَأَقِيْمَا وَلْيَؤُمَّكُمَا أَكْبَرُكُمَا". رَوَاهُ الْبُخَارِيُّ.

682. (3) [1/215-దృఢం]

మాలిక్ బిన్ హువైరిస్' (ర) కథనం: నేనూ మా చిన్నాన్న కొడుకు ఇద్దరం ప్రవక్త (స) వద్దకు వెళ్ళాము. కొన్ని రోజుల తర్వాత బయలుదేరాము. అప్పుడు ప్రవక్త (స), 'మీరిద్దరూ ప్రయాణానికి వెళితే మీలో ఒకరు అజా'న్ మరియు ఇఖామత్ పలకాలి. మీలో పెద్దవాడు ఇమామత్ చేయాలి,' అని ఉపదేశించారు. (బు'ఖారీ)

683 [4] (متفق عليه) (215/1)

وَعَنْهُ قَالَ: قَالَ لَنَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "صَلُّوا كَمَا رَأَيْتُمُوْنِيْ أُصَلِّيْ فَإِذَا حَضَرَتِ الصَّلَاةُ فَلْيُؤَذِّنْ لَكُمْ أَحَدُكُمْ وَلْيَؤُمَّكُمْ أَكْبَرُكُمْ".

683. (4) [1/215-ఏకీభవితం]

మాలిక్ బిన్ హువైరిస్' (ర) కథనం: ప్రవక్త (స) మాతో ఇలా అన్నారు, "నన్ను నమా'జ్ చేస్తూ

---

53) వివరణ-680: ప్రవక్త (స) కాలంలో ఇద్దరు ముఅజ్జి'న్లు ఉండేవారు. బిలాల్ (ర) స'హ్రీ తినటానికి అజా'న్ ఇచ్చే వారు. ఉషోదయకాలం ప్రారంభమవగానే ఉమ్మె మక్‌తూమ్ అజా'న్ ఇచ్చేవారు. దాని తరువాత నమా'జు అయ్యేది.

ఉండగా చూచినట్టే, మీరూ నమా'జ్ చదవండి. నమా'జు సమయం అయితే మీలో ఒకరు అజా'న్ ఇవ్వాలి. మీలో అందరికంటే పెద్దవారు ఇమామత్ చేయాలి." (బు'ఖారీ, ముస్లిమ్)

684 [5] (صحيح) (216/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: إِنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم حِيْنَ قَفَلَ مِنْ غَزْوَةِ خَيْبَرَ سَارَ لَيْلَةً حَتَّى إِذَا أَدْرَكَهُ الْكَرَى عَرَّسَ. وَقَالَ لِبَلَالٍ: "اكْلَأْ لَنَا اللَّيْلَ. فَصَلَّى بِلَالٌ مَا قُدِّرَ لَهُ. وَنَامَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم. وَأَصْحَابِهِ فَلَمَّا تَقَارَبَ الْفَجْرُ اِسْتَنَدَ بِلَالٌ إِلَى رَاحِلَتِهِ مُوَجِّهَ الْفَجْرَ فَغَلَبَتْ بِلَالًا عَيْنَاهُ وَهُوَ مُسْتَنِدٌ إِلَى رَاحِلَتِهِ فَلَمْ يَسْتَيْقِظْ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَلَا بِلَالٌ وَلَا أَحَدٌ مِّنْ أَصْحَابِهِ حَتَّى ضَرَبَتْهُمُ الشَّمْسُ فَكَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم أَوَّلَهُمْ اِسْتِيْقَاظًا. فَفَزِعَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم. فَقَالَ: "أَيْ بِلَالُ". فَقَالَ بَلَالٌ أَخَذَ بِنَفْسِيْ الَّذِيْ أَخَذَ بِنَفْسِكَ. قَالَ: "اِقْتَادُوْا" فَاقْتَادُوْا رَوَاحِلَهُمْ شَيْئًا ثُمَّ تَوَضَّأَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم. وَأَمَرَ بِلَالًا فَأَقَامَ الصَّلَاةَ. فَصَلَّى بِهِمُ الصُّبْحَ فَلَمَّا قَضَى الصَّلَاةَ قَالَ: "مَنْ نَسِيَ الصَّلَاةَ فَلْيُصَلِّهَا إِذَا ذَكَرَهَا. فَإِنَّ اللهَ قَالَ: (أَقِمِ الصَّلَاةَ لِذِكْرِيْ؛ 20:14). رواه مسلم.

684. (5) [1/216-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) తబూక్ యుద్ధం నుండి తిరిగి వస్తున్నప్పుడు, రాత్రివేళ నడుస్తూ నడుస్తూ రాత్రి చివరి భాగంలో నిద్ర రాసాగితే, విశ్రాంతి తీసుకోవటానికి ఒక ప్రాంతంలో దిగారు. ప్రవక్త (స) బిలాల్‌తో నీవు మాకు కాపలా కాస్తూ ఉండు. ఉదయం మాకు నమా'జు కోసం మేల్కొలపాలి,' అని అన్నారు. అందరూ నిద్ర పోయారు. బిలాల్ రాత్రి నమా'జు లో నిమగ్నమయి పోయారు. నమా'జు చదువుతూ ఉన్నారు. ఉషోదయ కాలం దగ్గర రాగానే బిలాల్ (ర) తన వాహనానికి ఆనుకొని తూర్పువైపు ముఖంత్రిప్పి చూడసాగారు. 'ఉషోదయ కాలం కాగానే ప్రవక్త (స) మరియు అందరినీ లేపుతాను,' అనుకున్నారు. కాని బిలాల్‌కు నిద్ర ముంచుకొచ్చింది. వాహనానికి చేరబడి నిద్రపోయారు. ఎవ్వరూ మేల్కొనలేదు. అలసట వల్ల అందరూ నిద్రలోనే ఉన్నారు. ఉషోదయకాలం పోయి సూర్యుడు కూడా ఉదయించాడు. అందరిపై ఎండ పడసాగింది. అందరికంటే ముందు ప్రవక్త (స) మేల్కొన్నారు. నమా'జు తప్పినందు వల్ల ప్రవక్త (స) చాలా ఆందోళనకు గురయ్యారు. బిలాల్‌తో, 'బిలాల్ నీ కేమయింది, మమ్మల్ని ఎందుకు లేపలేదు,' అని అన్నారు. అప్పుడు బిలాల్ (ర), 'ఓ ప్రవక్తా(స)! తమరికి నిద్ర ముంచుకొచ్చినట్లే, నాకు కూడా నిద్ర ముంచుకొచ్చింది. అందువల్ల లేపలేక పోయాను,' అని అన్నారు. అప్పుడు ప్రవక్త (స), 'వాహనాలను ఇక్కడి నుండి లాక్కువెళ్లండి,' అని అన్నారు. అందరూ తమ వాహనాలను కొంతదూరం లాక్కొని వెళ్ళారు. ప్రవక్త (స) వు'దూ చేశారు. బిలాల్‌ను అజా'న్ మరియు ఇఖామత్ గురించి ఆదేశించారు. అనంతరం ప్రవక్త (స) ఫజ్ర్ నమా'జు చదివించారు. నమా'జు అనంతరం ప్రజలనుద్దేశించి, మరచిపోయినా, నిద్రపోయినా గుర్తుకురాగానే, మేల్కొన్న వెంటనే ఆ నమా'జును చదువుకోవాలి. ఎందుకంటే అల్లాహ్: 'నన్ను స్మరించటానికి నమా'జు స్థాపించండి,' (సూ. తా-హా, **20:14**) అని అంటున్నాడు." అని అన్నారు. (ముస్లిమ్)

685 [6] (متفق عليه) (216/1)

وَعَنْ أَبِيْ قَتَادَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: إِذَا أُقِيْمَتِ الصَّلَاةُ فَلَا تَقُوْمُوْا حَتَّى تَرَوْنِيْ قَدْ خَرَجْتُ".

685. (6) [1/216-ఏకీభవితం]

అబూ ఖతాదహ్ (ర) కథనం: ప్రవక్త (స), "నమా'జు కోసం ఇఖామత్ పలికితే, నేను ఇంటి నుండి బయలుదేరటం చూడనంత వరకు నిలబడకండి," అని హితబోధ చేశారు. [54] (బు'ఖారీ, ముస్లిమ్)

---

54) వివరణ-685: ప్రవక్త (స) ఇల్లు మస్జిద్ ప్రాంగణంలోనే ఉండేది. ఒక్కోసారి ఇఖామత్ అయినా ప్రవక్త (స) రావటంలో ఆలస్యం అయ్యేది. ఇఖామత్ అవగానే ప్రజలు నిలబడేవారు. నిలబడి ప్రవక్త (స) కోసం ఎదురు చూచేవారు. దానివల్ల ఇతర నమా'జీలకు ఇబ్బంది

686 [7] (متفق عليه) (216/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ الله صلى الله عليه وسلم: "إِذَا أُقِيْمَتِ الصَّلَاةُ فَلَا تَأْتُوْهَا تَسْعَوْنَ وَأْتُوْهَا تَمْشُوْنَ وَعَلَيْكُمُ السَّكِيْنَةُ فَمَا أَدْرَكْتُمْ فَصَلُّوْا وَمَا فَاتَكُمْ فَأَتِمُّوْا". وَفِيْ رِوَايَةٍ لِّمُسْلِمٍ: "فَإِنَّ أَحَدَكُمْ إِذَا كَانَ يَعْمِدُ إِلَى الصَّلَاةِ فَهُوَ فِيْ صَلَاةٍ".

686. (7) [1/216-ఏకీభవితం]

అబూహురైరహ్ (ర) కథనం: ప్రవక్త(స) ప్రవచనం, "తక్‌బీర్ పలికినపుడు నమా'జు కోసం పరిగెత్తుతూ రాకండి. నిదానంగా, ప్రశాంతంగా నడచిరండి, దొరికిన నమా'జు చదువుకోండి. మిగిలింది ఇమాము సలామ్ చేసిన తర్వాత పూర్తిచేసుకోండి." (బు'ఖారీ, ముస్లిమ్)

ముస్లిమ్ ఉల్లేఖనంలో ఇలా ఉంది, "మీలో ఎవరైనా నమా'జు చదివే ఉద్దేశ్యంతో నడిస్తే అతడు నమా'జులో ఉన్నట్టే.

وَهَذَا الْبَابُ خَالٍ عَنِ الْفَصْلِ الثَّانِيْ

ఇందులో రెండవ విభాగం లేదు.

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

687 [8] (صحيح) (217/1)

عَنْ زَيْدِ بْنِ أَسْلَمَ أَنَّهُ قَالَ: عَرَّسَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم لَيْلَةً بِطَرِيْقِ مَكَّةَ وَوَكَلَ بِلَالًا أَنْ يُّوْقِظَهُمْ لِلصَّلَاةِ فَرَقَدَ بِلَالٌ وَرَقَدُوْا حَتَّى اِسْتَيْقَظُوْا وَقَدْ طَلَعَتْ عَلَيْهِمُ الشَّمْسُ فَاسْتَيْقَظَ الْقَوْمُ وَقَدْ فَزِعُوْا. فَأَمَرَهُمْ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم أَنْ يَّرْكَبُوْا حَتَّى يَخْرُجُوْا مِنْ ذَلِكَ الْوَادِيْ. وَقَالَ: "إِنَّ هَذَا وَادٍ بِهِ شَيْطَانٌ". فَرَكِبُوْا حَتَّى خَرَجُوْا مِنْ ذَلِكَ الْوَادِيْ ثُمَّ أَمَرَهُمْ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم أَنْ يَّنْزِلُوْا وَأَنْ يَّتَوَضَّئُوْا وَأَمَرَ بِلَالًا أَنْ يُّنَادِيَ لِلصَّلَاةِ أَوْ يُقِيْمَ. فَصَلَّى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم بِالنَّاسِ. ثُمَّ انْصَرَفَ إِلَيْهِم وَقَدْ رَأَى مِنْ فَزَعِهِمْ. فَقَالَ: "يَا أَيُّهَا النَاسُ إِنَّ اللهَ قَبَضَ أَرْوَاحَنَا وَلَوْ شَاءَ لَرَدَّهَا إِلَيْنَا فِيْ حِيْنَ غَيْرِ هَذَا فَإِذَا رَقَدَ أَحَدُكُمْ عَنِ الصَّلَاةِ أَوْ نَسِيَهَا ثُمَّ فَزَعَ إِلَيْهَا فَلْيُصَلِّهَا كَمَا كَانَ يُصَلِّيْهَا فِيْ وَقْتِهَا". ثُمَّ الْتَفَتَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِلَى أَبِيْ بَكْرِ الصدِيْقِ فَقَالَ: "إِنَّ الشَّيْطَانَ أَتَى بِلَالًا وَهُوَ قَائِمٌ يُّصَلِّيْ فَأَضْجَعَهُ فَلَمْ يَزَلْ يُهْدِئُهُ كَمَا يُهْدَأُ الصَّبِيُّ حَتَّى نَامَ". ثُمَّ دَعَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم بِلَالًا فَأَخْبَرَ بِلَالٌ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم مِثْلَ الَّذِيْ أَخْبَرَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم أَبَا بَكْرٍ. فَقَالَ أَبُوْ بَكْرٍ: أَشْهَدُ أَنَّكَ رَسُوْلُ اللهِ. رَوَاهُ مَالِكٌ مُرْسَلًا.

687. (8) [1/217-దృఢం]

'జైద్ బిన్ అస్లమ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రయాణంలో మక్కహ్ మార్గంలో రాత్రి చివరి భాగంలో విశ్రాంతి కోసం దిగారు. బిలాల్‌ను ఉదయం మమ్మల్ని నమా'జుకు అందరినీ లేపమని ఆదేశించారు. బిలాల్ మేల్కొని ఉన్నారు. కాని అలసట వల్ల కొంతసేపు తర్వాత బిలాల్ కూడా నిద్రపోయారు. అందరూ నిద్రలో ఉన్నారు. సూర్యుడు ఉదయించిన తర్వాత మేల్కొన్నారు. అందువల్ల అందరూ ఆందోళన చెందారు. ప్రవక్త (స) అందరినీ, 'ఇక్కడి నుండి బయలుదేరండి, ఇక్కడ షై'తానుల ఆధిక్యత ఉంది,' అని అన్నారు. అందరూ అక్కడి నుండి బయలుదేరి మరికొంత దూరంలో ఆగారు. ప్రవక్త (స) అందరినీ దిగి వు'దూ చేయమని ఆదేశించారు. అందరూ దిగి వు'దూ చేయడం ప్రారంభించారు. బిలాల్‌ను అజా'న్ మరియు ఇఖామత్ చెప్పమని ఆదేశించడం జరిగింది. అనంతరం ప్రవక్త(స) నమా'జు చదివించారు. నమా'జు అయిన తర్వాత ప్రజల ఆందోళన చూసి ప్రవక్త (స), "ప్రజలారా! అల్లాహ్ మన ఆత్మలను ఆపివేశాడు అంటే నిద్రపోనిచ్చాడు. ఒకవేళ ఆయన కోరితే మన ఆత్మలను మరో సమయంలో లేపేవాడు. మీలో ఎవరైనా నిద్రపోయినా లేక మరచిపోయినా నిద్రనుండి

కరంగా ఉండేది. అందువల్ల ప్రవక్త (స), 'నిలబడవద్దు, నేను ఇంటినుండి వచ్చి, ముసల్లాను చేరుకుంటే అప్పుడు నిలబడండి,' అని అన్నారు.

మేల్కొన్నా, గుర్తుకు వచ్చినా వెంటనే నమా'జ్ చదువుకోవాలి.

ఆ తరువాత ప్రవక్త (స), 'అబూ బకర్ వైపు తిరిగి, బిలాల్ (ర) నిలబడి నమా'జు చదువుతుండగా షై'తాన్ అతని వద్దకు వచ్చి, పడుకుందామనే కోరికను రేకెత్తించాడు. అనంతరం అతను చేర బడ్డారు. షై'తాన్ చాలాసేపు వరకు అతన్ని బుజ్జ గించాడు. పిల్లల్ని పడుకోబెట్టినట్టు. బిలాల్ కూడా నిద్రముంచుకొచ్చి పడుకున్నాడు. అనంతరం ఈ సంఘటన ధృవీకరణకు ప్రవక్త (స) బిలాల్‌ను పిలిపించి అడిగారు. బిలాల్ సరిగ్గా అలాగే సమాధానం ఇచ్చారు. అబూ బకర్ (ర) బిలాల్ మాటలు విని, 'ఓ ప్రవక్తా! నిస్సందే హంగా మీరు అల్లాహ్ ప్రవక్త అని నేను సాక్ష్యం ఇస్తున్నాను," అని అన్నారు. (ఇమామ్ మాలిక్ / తాబయీ ప్రోక్తం)

688 [9] ? (218/1)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "خَصْلَتَانِ مُعَلَّقَتَانِ فِيْ أَعْنَاقِ الْمُؤَذِّنِيْنَ لِلْمُسْلِمِيْنَ: صِيَامُهُمْ وَصَلَاتُهُمْ". رَوَاهُ ابْنُ مَاجَهُ.

688. (9) [1/218-?]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం,"ముఅజ్జి'న్ల మెడల్లో ముస్లిముల రెండు విషయాలు వ్రేలాడుతున్నాయి. అంటే ఈ రెండు విషయాలకు ముఅజ్జి'న్లు బాధ్యులు. ఈ రెంటికి ముఅజ్జి'న్లు బాధ్యులు: **1**. ముస్లిముల ఉపవాసాలు, **2**. వారినమా'జులు.(ఇబ్నెమాజహ్)

ఒకవేళ వారు సరైన సమయంలో అజా'న్ ఇస్తే, అందరూ నమా'జ్ కూడా సరైన సమయంలో చదువుతారు. ఇంకా సరైన సమయంలో ఉపవాస విరమణచేస్తారు. ఒకవేళ తప్పుడు సమయంలో అజా'న్ ఇస్తే వారి నమా'జ్, ఉపవాసాల్లో లోపం ఉంటుంది. దీని బాధ్యత ముఅజ్జి'న్లపై ఉంది. వారే దానికి బాధ్యులు, నేరస్తులు, పాపాత్ములు అవుతారు. అందువల్ల ముఅజ్జి'న్లు తమ బాధ్యతలు గుర్తించి సరైన సమయాల్లో అజా'న్ ఇవ్వాలి. (ఇబ్నె మాజహ్)

=====

7- بَابُ الْمَسَاجِدِ وَمَوَاضِعِ الصَّلَاةِ

7. మస్జిదులు, నమా'జు చేసే స్థలాలు

మస్జిద్ అంటే సజ్దా చేసే స్థలం. అదేవిధంగా నమా'జ్ చదివే, అంటే అల్లాహ్(త)ను ఆరాధించే స్థలాన్ని కూడా మస్జిద్ అంటారు. భూమిపై ఎక్కడైనా నమా'జు చదవ వచ్చును. అయితే **7** రకాల స్థలాల్లో నమా'జు చదవటం నిషిద్ధం. మస్జిదులు అన్నిటికంటే ఉత్తమమైనవి. బు'ఖారీలో ఇలా ఉంది, ప్రవక్త (స), "అల్లాహ్ వద్ద అన్నిటికంటే ఉత్తమ మైనవి మస్జిదులు ఇంకా అన్నిటికంటే నీచమైనవి బజారులు. అల్లాహ్ (త) ప్రీతి కోసం మస్జిద్ తయారు చేసేవారి కోసం అల్లాహ్ (త) స్వర్గంలో ఒక భవనం తయారుచేస్తాడు" అని ప్రవచించారు. (బు'ఖారీ)

అన్నిటి కంటే ముందు నిర్మించబడిన మస్జిద్ క'అబహ్ (బైతుల్లాహ్). ఇది మక్కహ్ లో ఉంది. దీని 40 సంవత్సరాల తర్వాత బైతుల్ ముఖద్దస్ నిర్మించబడింది. ఇంటిలో చదివే నమా'జు కంటే మస్జిద్‌లో సామూహికంగా చదివే నమా'జుకు 25 రెట్లు పుణ్యం లభిస్తుంది. బైతుల్లాహ్‌లో **ఒక** రక'అతు చదివితే **లక్ష** రకాతులు చదివినంత పుణ్యం లభిస్తుంది. బైతుల్ ముఖద్దస్‌లో **50** వేల రకాతులు చదివినంత పుణ్యం లభిస్తుంది. ఎవరైనా ఇంటినుండి వు'దూ చేసి మస్జిద్ వెళ్ళి నమా'జు చదివితే, ఒక్కో అడుగుకు ఒక పుణ్యం, వ్రాయబడుతుంది, ఒక పాపం క్షమించటం జరుగుతుంది. ఎల్లప్పుడూ దైవ ధ్యానంలో ఉన్న వ్యక్తి తీర్పుదినంనాడు దైవ సింహాసనం నీడలో ఉంటాడు. ఎంతదూరం నుండి వస్తే అంత అధికంగా పుణ్యం లభిస్తుంది. మస్జిద్‌లో ప్రవేశించేటప్పుడు: "**అల్లాహుమ్మఫ్‌త'హ్‌లీ అబ్‌వాబ ర'హ్మతిక**" పలకాలి. మస్జిద్ నుండి బయటకు వెళ్ళి నపుడు, "**అల్లాహుమ్మ ఇన్నీ అస్‌అలుక మిన్ ఫ'ద్లిక్**" పలకాలి. మస్జిద్‌ను

పరిశుభ్రంగా ఉంచితే అధిక పుణ్యం లభిస్తుంది. మస్జిద్‌లోకి ప్రవేశించిన తరువాత కూర్చోవడానికి ముందు రెండు రకాతులు "తహియ్యతుల్ మస్జిద్" చదివితే పుణ్యం లభిస్తుంది. తెల్లఉల్లి, ఉల్లి, బీడీ, సిగరెట్, హుక్క మొదలైన మత్తు పదార్థాలు సేవించి మస్జిద్‌లోకి వెళ్ళరాదు. ఎందుకంటే దైవగృహంలోకి వచ్చి, దైవాన్ని కలవటం, సంభాషించటం జరుగుతుంది. నోటి నుండి దుర్వాసన వస్తే, అల్లాహ్ ముఖం త్రిప్పుకుంటాడు. మస్జిద్ నియమాలు అనేకం ఉన్నాయి. వాటిని గురించి ఇస్లామీ తాలిమ్ 1, 2, 3 భాగాల్లో పేర్కొనడం జరిగింది.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

689 [1] (صحيح) (219/1)

عَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: لَمَّا دَخَلَ النَّبِيُّ صلى الله عليه وسلم الْبَيْتَ دَعَا فِيْ نَوَاحِيْهِ كُلِّهَا وَلَمْ يَصِلْ حَتَّى خَرَجَ مِنْهُ فَلَمَّا خَرَجَ رَكَعَ رَكْعَتَيْنِ فِيْ قُبُلِ الْكَعْبَةِ وَقَالَ: "هَذِهِ الْقِبْلَةُ". رَوَاهُ الْبُخَارِيُّ.

689. (1) [1/219-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: మక్కహ్ విజయం నాడు ప్రవక్త (స) బైతుల్లాహ్‌లో ప్రవేశించినపుడు, బైతుల్లాహ్ మూలలన్నిటిలో ప్రవక్త (స) దు'ఆ చేశారు. నమా'జు చదవకుండా బయటకు వచ్చారు. బయటకు వచ్చి రెండు రకా'తులు నమా'జ్ చేసారు. అనంతరం బైతుల్లాహ్ వైపు సైగ చేస్తూ "ఈ కా'బా ఖిబ్లా" అని అన్నారు. (బు'ఖారీ)

690 [2] (صحيح) (219/1)

وَرَوَاهُ مُسْلِمٌ عَنْهُ عَنْ أُسَامَةَ بْنِ زَيْدٍ.

690. (2) [1/219-దృఢం]

ముస్లిమ్, దీనినే 'ఉసామహ్ బిన్ 'జైద్ ద్వారా కూడా ఉల్లేఖించారు.

691 [3] (متفق عليه) (219/1)

وَعَنْ عَبْدِاللهِ بْنِ عُمَرَ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم دَخَلَ الْكَعْبَةَ هُوَ وَأُسَامَةُ بْنُ زَيْدٍ وَعُثْمَانُ بْنُ طَلْحَةَ الْحَجَبِيُّ وَبِلَالُ بْنُ رَبَاحٍ فَأَغْلَقَهَا عَلَيْهِ وَمَكَثَ فِيْهَا فَسَأَلْتُ بِلَالًا حِيْنَ خَرَجَ مَاذَا صَنَعَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم. فَقَالَ: جَعَلَ عَمُوْدًا عَنْ يَسَارِهِ وَعَمُوْدَيْنِ عَنْ يَّمِيْنِهِ وَثَلَاثَةَ أَعْمِدَةٍ وَرَاءَهُ وَكَانَ الْبَيْتُ يَوْمَئِذٍ عَلَى سِتَّةِ أَعْمِدَةٍ ثُمَّ صَلَّى.

691. (3) [1/219-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) మరియు 'ఉసామా బిన్ 'జైద్, 'ఉస్మాన్ బిన్ 'తల్'హా అల్-'హజబియ్యు మరియు బిలాల్ బిన్ రిబాహ్, బైతుల్లాహ్ గృహంలో ప్రవేశించారు. బిలాల్ లేదా 'ఉస్మాన్ లోపలి నుండి తలుపులు మూసుకున్నారు. కొంతసేపు తర్వాత బిలాల్ బయటకు వచ్చారు. అప్పుడు బిలాల్‌ను నేను, 'లోపల ప్రవక్త (స) ఏమి చేశారు,' అని అడిగాను. దానికి బిలాల్ సమాధానం ఇస్తూ, ప్రవక్త (స) లోపల ఒక స్తంభాన్ని తన కుడి వైపున ఉంచి, రెండు స్తంభాలను ఎడమ వైపు ఉంచి, 3 స్తంభాలను వెనుక ఉంచి, అంటే అప్పుడు బైతుల్లాహ్‌లో **6** స్తంభాలు ఉండేవి. ప్రవక్త (స) నమా'జు చదివారు అని సమాధానం ఇచ్చారు.[55] (బు'ఖారీ, ముస్లిమ్)

---

55) వివరణ-691: ఇబ్నె 'అబ్బాస్ యొక్క మొదటి 'హదీసు' ద్వారా ప్రవక్త (స) లోపల నమా'జు చదవ లేదని తెలిసింది. 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ 'హదీసు' ద్వారా ప్రవక్త (స) నమా'జు చదివారని తెలిసింది. రెండు హదీసుల మధ్య పరిష్కార మార్గం అనేక కోణాల్లో ఉంది: **1**.'హదీసు' వేత్తల ప్రకారం అవును, కాదులలో వ్యతిరేకత ఏర్పడినపుడు అవును, అన్న దాన్ని ఎంచుకోవడం జరుగుతుంది, **2.** ప్రవక్త (స) లోపల ప్రవేశించిన తర్వాత తలుపులు మూసివేసి దు'ఆ మరియు అల్లాహ్ ధ్యానంలో నిమగ్నమయి పోయారు. అది చూసిన ఇబ్నె 'అబ్బాస్ మరియు ఉసామా కూడా ఇతర మూలల్లో దైవ ధ్యానంలో నిమగ్న మయిపోయారు. ప్రవక్త (స) ఒక మూలలో నమా'జ్ చదివారు. దాన్ని ఇబ్నె 'అబ్బాస్', 'ఉసామ చూడలేక పోయారు. వారిని అడిగితే తమకు తెలిసిన ప్రకారం సమాధానం ఇచ్చారు. బిలాల్ దగ్గర ఉండటం వల్ల ప్రవక్త (స) నమా'జు చదువుతూ ఉండగా చూచి నమా'జు చదివారని చెప్పారు, 3. అవసరం ఉండి 'ఉసామాను, ఇబ్నె 'అబ్బాస్ ను బయటకు పంపి

692 [4] (متفق عليه) (219/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "صَلَاةٌ فِيْ مَسْجِدِيْ هَذَا خَيْرٌ مِّنْ أَلْفِ صَلَاةٍ فِيْمَا سِوَاهُ إِلَّا الْمَسْجِدَ الْحَرَامَ".

692. (4) [1/219-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మస్జిదుల్ 'హరామ్ తప్ప, ఇతర మస్జిదుల కంటే ఈ నామస్జిదులో **వేయి**నమాజుల పుణ్యం లభిస్తుంది." [56] (బు'ఖారీ, ముస్లిమ్)

693 [5] (متفق عليه) (219/1)

وَعَنْ أَبِيْ سَعِيْدِنِ الْخُدْرِيِّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا تُشَدُّ الرِّحَالُ إِلَّا إِلَى ثَلَاثَةِ مَسَاجِدٍ: مَسْجِدِ الْحَرَامِ وَالْمَسْجِدِ الْأَقْصَى وَمَسْجِدِيْ هَذَا".

693. (5) [1/219-ఏకీభవితం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఈ మూడు మస్జిదులకు తప్ప మరెక్కడికీ తీర్థ యాత్రకు వెళ్ళకండి: **1.** మక్కాలో ఉన్న మస్జిద్ అల్-'హరామ్, **2.** మస్జిద్ అల్-అఖ్సా (బైతుల్ ముఖద్దస్), 3. నా ఈ మస్జిద్ (మస్జిద్ అన్నబవీ). [57] (బు'ఖారీ, ముస్లిమ్)

694 [6] (متفق عليه) (219/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا بَيْنَ بَيْتِيْ وَمِنْبَرِيْ رَوْضَةٌ مِّنْ رِيَاضِ الْجَنَّةِ وَمِنْبَرِيْ عَلَى حَوْضِيْ.

694. (6) [1/219-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నా ఇంటికి మరియు మెంబరుకు మధ్య స్వర్గం తోటల్లోని ఒక తోట ఉంది. ఇంకా నా మెంబరు నా సరస్సుపై ఉంది. [58] (బు'ఖారీ, ముస్లిమ్)

695 [7] (متفق عليه) (220/1)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يَأْتِيْ مَسْجِدَ قُبَاءٍ كُلَّ سَبْتٍ مَاشِيًا وَّرَاكِبًا فَيُصَلِّيْ فِيْهِ رَكْعَتَيْنِ.

695. (7) [1/220-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రతి శనివారం మస్జిదె ఖుబాకు కాలినడకన, ఒక్కోసారి వాహనంపై ఎక్కి వెళ్ళేవారు. అందులో రెండు రకాతులు చదివే వారు. [59] (బు'ఖారీ, ముస్లిమ్)

696 [8] (صحيح) (220/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رضي الله عَنْه قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَحَبُّ الْبِلَادِ إِلَى اللهِ مَسَاجِدُهَا وَأَبْغَضُ الْبِلَادِ إِلَى اللهِ أَسْوَاقُهَا". رَوَاهُ مُسْلِمٌ.

ఉండవచ్చు. వారు లేనప్పుడు నమా'జు చదివి ఉండవచ్చు. వారు దాన్ని చూడలేదు.అందువల్ల తమకు తెలిసిన విధంగా సమాధానం ఇచ్చారు. అయితే వాస్తవం అల్లాహ్ కే తెలుసు.

56) వివరణ-692: మస్జిదె 'హరామ్‌లో **లక్ష** నమా'జుల పుణ్యం లభిస్తుంది.

57) వివరణ-693: అంటే పుణ్యం కోసం, దర్శనం చేయటానికి పై మూడు మస్జిదులకు మాత్రమే ప్రయాణం చేయాలి. సమాధులు, గోపురాల వైపు పుణ్యం కోసం, ప్రయాణం చేయకూడదు. ఇక విద్యాభ్యాసం కోసం, వ్యాపారం కోసం, పర్యటించటం కోసం ప్రయాణించటం తప్పు కాదు.

58) వివరణ-694: అంటే నా ఇల్లు మరియు మెంబర్ మధ్య ఆరాధిస్తే స్వర్గ ఉద్యానవనాలు లభిస్తాయి. 1. అంటే ఈ ప్రదేశంలో ఆరాధన చేసినవాడు స్వర్గ ఉద్యనవనంలో ప్రవేశిస్తాడు. 2. లేదా ఈ ప్రదేశం స్వర్గంలో చేర్చబడి శాశ్వతంగా ఉండవచ్చు. ఏది ఏమైనా ఈ భాగానికి చాలా ప్రాముఖ్యత ఉంది.

59) వివరణ-695: ఖుబా ఒక ప్రదేశం పేరు. ఇది మదీనహ్‌కు **3** మైళ్ళ దూరంలో ఉంది. ప్రవక్త (స) వలస వచ్చిన తర్వాత అన్నిటి కంటే ముందు అక్కడే 15 రోజులు ఉన్నారు. అక్కడ ఒక మస్జిద్ నిర్మించారు. దాన్ని గురించి ఖుర్ఆన్‌లో పేర్కొనడం జరిగింది: *'లమస్జిదున్ ఉస్సిస 'అల త్తఖ్ వా'* (సూ. అత్-తౌబహ్, **9:108**). ప్రవక్త (స) దీని నిర్వాహకులుగా వ్యవహరించారు. వారానికి ఒకసారి అక్కడకు వెళ్ళేవారు. రెండురకాతులు నమా'జు చేసేవారు. ఇంకా, 'ఖుబాలో నమా'జు చదివితే ఒక 'ఉమ్రహ్ పుణ్యం లభిస్తుందని,' అనేవారు.

696. (8) [1/220-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్ వద్ద అన్నిటికంటే ఉత్తమమైనవి మస్జిదులు. ఇంకా అన్నిటికంటే నీచమైనవి బజారులు." [60] (ముస్లిమ్)

697 [9] (متفق عليه) (220/1)

وَعَنْ عُثْمَانَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ بَنَى لِلّٰهِ مَسْجِدًا بَنَى اللهُ لَهُ بَيْتًا فِي الْجَنَّةِ".

697. (9) [1/220-ఏకీభవితం]

'ఉస్మాన్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్ ప్రీతికోసం మస్జిద్ నిర్మించిన వారికోసం అల్లాహ్ స్వర్గంలో ఒకభవనం నిర్మిస్తాడు."(బు'ఖారీ, ముస్లిమ్)

698 [10] (متفق عليه) (220/1)

وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ غَدَا إِلَى الْمَسْجِدِ أَوْ رَاحَ أَعَدَّ اللهُ لَهُ نُزُلَهُ مِنَ الْجَنَّةِ كُلَّمَا غَدَا أَوْ رَاحَ".

698. (10) [1/220-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "దినం ప్రారంభంలో అంటే ఉదయం, దినం చివరి సమయం అంటే సాయంత్రం సమయంలో, మస్జిద్‌కు వచ్చే వారికోసం అల్లాహ్ స్వర్గంలో ప్రత్యేక విందు ఏర్పాటు చేస్తాడు. అంటే అతడు ఉదయం వెళ్ళినా, సాయంత్రం వెళ్ళినా." [61] (బు'ఖారీ, ముస్లిమ్)

699 [11] (متفق عليه) (220/1)

وَعَنْ أَبِي مُوْسَى الْأَشْعَرِيِّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَعْظَمُ النَّاسِ أَجْرًا فِي الصَّلَاةِ أَبْعَدُهُمْ فَأَبْعَدُهُمْ مَمْشًى وَالَّذِي يَنْتَظِرُ الصَّلَاةَ حَتَّى يُصَلِّيَهَا مَعَ الْإِمَامِ أَعْظَمُ أَجْرًا مِّنَ الَّذِي يُصَلِّي ثُمَّ يَنَامُ".

699. (11) [1/220-ఏకీభవితం]

అబూ మూసా (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మస్జిద్‌కు చాలా దూరం నుండి నడిచి వచ్చి నమా'జు చదివేవారికి అందరికంటే అధికంగా పుణ్యం లభిస్తుంది. అదేవిధంగా నమా'జు కోసం వేచిఉండి, ఇమాముతో కలసి నమా'జు చదివేవారికి ఒంటరిగా నమా'జు చదివి నిద్రపోయే వారికంటే అధికంగా పుణ్యం లభిస్తుంది." (బు'ఖారీ, ముస్లిమ్)

700 [12] (صحيح) (220/1)

وَعَنْ جَابِرٍ قَالَ: خَلَتِ الْبِقَاعُ حَوْلَ الْمَسْجِدِ فَأَرَادَ بَنُوْ سَلَمَةَ أَنْ يَّنْتَقِلُوْا قُرْبَ الْمَسْجِدِ فَبَلَغَ ذَلِكَ النَّبِيَّ صلى الله عليه وسلم. فَقَالَ لَهُمْ: "بَلَغَنِيْ أَنَّكُمْ تُرِيْدُوْنَ أَنْ تَنْتَقِلُوْا قُرْبَ الْمَسْجِدِ". قَالُوْا: نَعَمْ يَا رَسُوْلَ اللهِ قَدْ أَرَدْنَا ذَلِكَ. فَقَالَ: "يَا بَنِيْ سَلَمَةَ دِيَارَكُمْ تُكْتَبْ آثَارُكُمْ دِيَارَكُمْ تُكْتَبْ آثَارُكُمْ". رَوَاهُ مُسْلِمٌ.

700. (12) [1/220-దృఢం]

జాబిర్ (ర) కథనం: మస్జిదె నబవీ దగ్గర కొన్ని ఇళ్ళు ఖాళీ అయిపోయాయి. మస్జిద్‌కు దూరంగా ఉన్న బనూ సలమహ్ వారు, 'మస్జిద్‌కు దగ్గర అవుదాం,' అని నిశ్చయించుకున్నారు. ప్రవక్త (స)కు ఈ వార్త అందింది. ప్రవక్త (స) వారి నుద్దేశించి, 'మీరు మస్జిద్‌కు దగ్గర అవుదామని అనుకుంటున్నారట,' అని అడిగారు. దానికి వారు, 'అవునని,' అన్నారు. అప్పుడు ప్రవక్త (స), 'మీరు ఇప్పుడు ఏ విధిలో ఉన్నారో అక్కడే ఉండండి, మస్జిద్‌కు దగ్గరవ్వాలనే ఆలోచన మానివేయండి. ఎందుకంటే, మస్జిద్‌కు రావటంలో మీరు వేసే అడుగులకు పుణ్యం వ్రాయ బడుతుంది. అంటే ఎంతదూరం నడచివస్తే, అంతే అధికంగా మీకు పుణ్యం లభిస్తుంది.'' (ముస్లిమ్)

701 [13] (متفق عليه) (220/1)

---

60) వివరణ-696: మస్జిద్ దైవారాధన కోసం, దైవస్మరణ కోసం నిర్మించబడుతుంది. అందువల్ల మస్జిద్‌లను, అక్కడికి వచ్చేవారిని అల్లాహ్ ప్రేమిస్తాడు. బజారుల్లో అసత్యం, మోసం, అవినీతి, ద్రోహం, ధర్మవ్యతిరేక కార్య కలాపాలు జరుగుతాయి. అక్కడ షై'తాన్ ఆధిక్యత ఉంటుంది. అందువల్ల అటువంటి స్థలం అంటే అల్లాహ్‌కు గిట్టదు.

61) వివరణ-698: మస్జిద్ అల్లాహ్ గృహం. మస్జిద్ లోకి వెళ్ళేవారు అల్లాహ్ ఇంటిలోకి వెళ్ళినట్టే. అల్లాహ్ అతనికి ఆతిథ్యం ఇస్తాడు.

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِي صلى الله عليه وسلم قَالَ: "سَبْعَةٌ يُظِلُّهُمُ اللهُ تعالى فِيْ ظِلِّهِ يَوْمَ لَا ظِلَّ إِلَّا ظِلُّهُ إِمَامٌ عَادِلٌ، وَشَابٌّ نَشَأَ فِيْ عِبَادَةِ اللهِ، وَرَجُلٌ قَلْبُهُ مُعَلَّقٌ بِالْمَسْجِدِ، وَرَجُلَانِ تَحَابَا فِيْ اللهِ اجْتَمَعَا عَلَيْهِ، وَتَفَرَّقَا عَلَيْهِ، وَرَجُلٌ ذَكَرَ اللهَ خَالِيًا فَفَاضَتْ عَيْنَاهُ، وَرَجُلٌ دَعَتْهُ امْرَأَةٌ ذَاتَ حَسَبٍ وَّجَمَالٍ فَقَالَ إِنِّيْ أَخَافُ اللهَ، وَرَجُلٌ تَصَدَّقَ بِصَدَقَةٍ فَأَخْفَاهَا حَتَّى لَا تَعْلَمَ شِمَالُهُ مَا تُنْفِقُ يَمِيْنُهُ".

701. (13) [1/220-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "7 రకాల వ్యక్తులకు అల్లాహ్ తన కారుణ్యనీడలో చోటు కల్పిస్తాడు. ఆరోజు ఆయన నీడ తప్ప మరే నీడ ఉండదు. అంటే తీర్పుదినంనాడు వారికి తన నీడలో చోటు కల్పిస్తాడు. వారిలో ఒకరు: **1**. న్యాయ పరిపాలకుడు, **2**. తన యవ్వనాన్ని అల్లాహ్ ఆరాధనలో గడిపిన యువకుడు, **3**. ఎల్లప్పుడూ మస్జిద్ గురించి ఆలోచన ఉండి, నమా'జు చదివి మస్జిద్ నుండి వచ్చినా, మళ్ళీ వెళ్ళే వరకు ఆందోళన కరంగా ఉండే వ్యక్తి, **4.** అల్లాహ్ కోసమే కలిసే, విడిపోయే ఇద్దరు వ్యక్తులు, **5**. ఏకాంతంలో అల్లాహ్‌ను స్మరించి ఏడ్చి, దైవభీతి వల్ల అశ్రువులు కార్చే వ్యక్తి, **6**. యవ్వనం, అందం ఉన్న ఒక స్త్రీ వ్యభిచారానికి పిలిచినా నేను దైవానికి భయపడు తున్నాను అని చెప్పే వ్యక్తి, **7**. ఎడమ చేతికి తెలియ కుండా కుడి చేతితో దానధర్మాలు చేసే వ్యక్తి. (బు'ఖారీ, ముస్లిమ్)

702 [14] (متفق عليه) (221/1)

وَعَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "صَلَاةُ الرَّجُلِ فِيْ الْجَمَاعَةِ تُضَعَّفُ عَلَى صَلَاتِهِ فِيْ بَيْتِهِ. وَفِيْ سُوْقِهِ خَمْسًا وَّعِشْرِيْنَ ضِعْفًا وَذَلِكَ أَنَّهُ إِذَا تَوَضَّأَ فَأَحْسَنَ الْوُضُوْءَ ثُمَّ خَرَجَ إِلَى الْمَسْجِدِ لَا يَخْرُجُهُ إِلَّا الصَّلَاةُ لَمْ يَخْطُ خُطْوَةً إِلَّا رُفِعَتْ لَهُ بِهَا دَرَجَةٌ. وَحُطَّ عَنْهُ بِهَا خَطِيْئَةٌ فَإِذَا صَلَّى لَمْ تَزَلِ الْمَلَائِكَةُ تُصَلِّيْ عَلَيْهِ مَا دَامَ فِيْ مُصَلَّاهُ. اللَّهُمَّ صَلِّ عَلَيْهِ اللهُ اَرْحَمْهُ. وَلَا يَزَالُ أَحَدُكُمْ فِيْ صَلَاةٍ مَا انْتَظَرَ الصَّلَاةَ".

وَفِيْ رِوَايَةٍ: قَالَ: "إِذَا دَخَلَ الْمَسْجِدَ كَانَتِ الصَّلَاةُ تَحْبِسُهُ".

وَزَادَ فِيْ دُعَاءِ الْمَلَائِكَةِ: "اللهم اغْفِرْ لَهُ اللَّهُمَّ تُبْ عَلَيْهِ. مَا لَمْ يُؤْذِ فِيْهِ مَا لَمْ يُحْدِثْ فِيْهِ.

702. (14) [1/221-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మనిషి ఒంటరిగా ఇంట్లో లేదా బజారులో చదివే నమా'జు కంటే, సామూహికంగా చదివే నమా'జుకు **25** రెట్లు అధిక పుణ్యం లభిస్తుంది. ఎందుకంటే అతడు పరిపూర్ణంగా వు'దూ చేసి, మస్జిద్ వైపు బయలుదేరితే, నమా'జు కోసమే అతడు ఇంటినుండి బయలు దేరుతాడు. అంటే అతడు నమా'జు సంకల్పంతోనే ఇంటి నుండి బయలుదేరుతాడు. మస్జిద్ వైపు అతను వేసే ఒక్కొక్క అడుగుకు అతడి పాపాలు తొలగిపోతాయి, ఇంకా అతని ఉన్నత స్థానాలు పెరుగుతాయి. ఇంకా అతడు నమా'జులో ఉన్నంతసేపు దైవదూతలు అతని కోసం: "అల్లాహుమ్మ 'సల్లి 'అలైహి, అల్లాహుమ్మ అర్'హమ్ హు" - 'ఓ అల్లాహ్! ఈ నమా'జీని కనిక రించు, ఇంకా అతని పాపాలను క్షమించు,' అని ప్రార్థిస్తూ ఉంటారు. మీలో నమా'జు కోసం వేచి ఉన్నవారు నమా'జులో ఉన్నట్టే.

మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది, "ఎవరైనా మస్జిద్‌లోకి వస్తే, నమా'జ్ అతన్ని ఆపి ఉంచితే, అంటే సామూహిక నమా'జ్ కోసం ఎదురుచూస్తూ ఉంటే, అతడు నమా'జులో ఉన్నట్టే. దైవదూతల ప్రార్థన యొక్క పదాలు ఇలా ఉన్నాయి: "అల్లాహుమ్మ'గ్ఫిర్‌లహు, అల్లాహుమ్మతుబ్ 'అలైహి" -- 'ఓ అల్లాహ్! ఇతన్ని క్షమించు, ఇంకా ఇతని పశ్చాత్తాపాన్ని స్వీకరించు.' అయితే అతడు మస్జిద్‌లో ఎవరినీ ఏవిధంగానూ హింసించి ఉండ రాదు. ఇంకా వు'దూ భంగం కాకుండా ఉండాలి. (బు'ఖారీ, ముస్లిమ్)

703 [15] (صحيح) (221/1)

وَعَنْ أَبِيْ أُسَيْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا دَخَلَ أَحَدُكُمُ الْمَسْجِدَ فَلْيَقُلْ: "اللَّهُمَّ افْتَحْ لِيْ أَبْوَابَ رَحْمَتِكَ". وَإِذَا خَرَجَ فَلْيَقُلْ: "اللهمَّ إِنِّيْ أَسْأَلُكَ مِنْ فَضْلِكَ". رَوَاهُ مُسْلِمٌ.

703. (15) [1/221-దృఢం]

అబూ ఉసైద్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం: మీలో ఎవరైనా మస్జిద్‌లో ప్రవేశిస్తే, ఈ దు'ఆ పఠించాలి, **''అల్లా హుమ్మఫ్‌త'హ్‌లీ అబ్‌వాబర 'హ్మతిక''** - 'ఓ అల్లాహ్! నా కోసం నీ కారుణ్య ద్వారాలు తెరువు.' అదే విధంగా మస్జిద్ నుండి బయటకు వచ్చినపుడు ఈ దు'ఆ పఠించాలి. **''అల్లా హుమ్మ ఇన్నీ అస్‌అలుక మిన్ ఫ'ద్లిక''** -'ఓ అల్లాహ్! నేను నీనుండి నీ అను గ్రహాన్ని కోరుతున్నాను.' (ముస్లిమ్)

704 [16] (متفق عليه) (221/1)

وَعَنْ أَبِي قَتَادَةَ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ: "إِذَا دَخَلَ أَحَدُكُمُ الْمَسْجِدَ فَلْيَرْكَعْ رَكْعَتَيْنِ قَبْلَ أَنْ يَّجْلِسَ".

704. (16) [1/221-ఏకీభవితం]

అబూ ఖతాదహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీలో ఎవరైనా మస్జిద్‌లో ప్రవేశిస్తే, కూర్చోవడానికి ముందు (త'హియ్యతుల్ మస్జిద్)గా రెండు రకాతులు చదువుకోవాలి." (బు'ఖారీ, ముస్లిమ్)

705 [17] (متفق عليه) (221/1)

وَعَنْ كَعْبِ بْنِ مَالِكٍ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم لَا يَقْدَمُ مِنْ سَفَرٍ إِلَّا نَهَارًا فِي الضُّحَى فَإِذَا قَدِمَ بَدَأَ بِالْمَسْجِدِ فَصَلَّى فِيْهِ رَكْعَتَيْنِ ثُمَّ جَلَسَ فِيْهِ".

705. (17) [1/221-ఏకీభవితం]

క'అబ్ బిన్ మాలిక్ (ర) కథనం: ప్రవక్త (స) సాధారణంగా ప్రయాణం నుండి వస్తే, చాష్త్ సమయంలో వచ్చే వారు. అన్నిటి కంటే ముందు మస్జిద్‌లోకి వెళ్ళి రెండు రకా'తులు నమా'జ్ చదివి, కొంత సేపు మస్జిద్‌లో ఉండేవారు.[62] (బు'ఖారీ, ముస్లిమ్)

706 [18] (صحيح) (221/1)

وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ سَمِعَ رَجُلًا يَنْشُدُ ضَالَّةً فِي الْمَسْجِدِ فَلْيَقُلْ: لَا رَدَّهَا اللهُ عَلَيْكَ فَإِنَّ الْمَسَاجِدَ لَمْ تُبْنَ لِهَذَا". رَوَاهُ مُسْلِمٌ.

706. (18) [1/221-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మస్జిద్‌లో ఎవరైనా పోయిన వస్తువును వెతుకు తున్నారని మీకు తెలిస్తే, 'నీ వస్తువు దొరక్కూడదు గాక! మస్జిదులు ఇందుకోసం నిర్మించబడలేదు,' " అని అనాలి.[63] (ముస్లిమ్)

707 [19] (متفق عليه) (222/1)

وَعَنْ جَابِرٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ أَكَلَ مِنْ هَذِهِ الشَّجَرَةِ الْمُنْتِنَةِ فَلَا يَقْرَبَنَّ مَسْجِدَنَا فَإِنَّ الْمَلَائِكَةَ تَتَأَذَّى مِمَّا يَتَأَذَّى مِنْهُ الْإِنْسُ".

707. (19) [1/222-ఏకీభవితం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఎవరైనా దుర్వాసన గల వస్తువు తిని ఉంటే, మా మస్జిదు దరికి కూడా రాకూడదు. ఈ దుర్వాసన వల్ల మానవులకు కలిగే ఇబ్బంది వల్ల దైవదూతలకు ఇబ్బంది కలుగు తుంది."[64] (బు'ఖారీ, ముస్లిమ్)

708 [20] (متفق عليه) (222/1)

---

62) వివరణ-705: అంటే అందరితో కలసి క్షేమ సమా చారాలు తెలుసుకునేవారు.

63) వివరణ-706: అంటే బజారులో, అడవిలో ఏదైనా వస్తువు పోతే, మస్జిద్‌లో వెతకరాదు. మస్జిద్ బయట వెతకాలి. ఎవరైనా బయట పోయిన వస్తువును మస్జిద్‌లో వెతికితే, ఆ వస్తువు నీకు దొరక్కూడదని శపించాలి. ఎందుకంటే మస్జిదులు ఇందుకోసం నిర్మించబడలేదు. అందువల్లే మస్జిద్‌లో అమ్మటం, కొనటం నిషిద్ధం.

64) వివరణ-707: అంటే దుర్వాసన గల వస్తువు వల్ల మానవులకు బాధ కలిగినట్లే, దైవదూతలకు కూడా వాటి వల్ల ఇబ్బంది కలుగుతుంది. ఉల్లి, వెల్లుల్లి తింటే నోటిలో దుర్వాసన వేస్తుంది. అందువల్ల ఇటువంటి వస్తువులు తిని మస్జిద్‌లో ప్రవేశించరాదు. అదేవిధంగా సిగరెట్లు, బీడీలు త్రాగి ఇతర దుర్వాసన గల వస్తువులు తిని మస్జిద్‌లోకి వెళ్ళరాదు. దీనివల్ల దైవదూతలకు ఇబ్బంది కలుగుతుంది. అందువల్ల కొందరు పండితులు మస్జిదులో కిరోసిన్ ఉపయోగించరాదని అభిప్రాయ పడ్డారు. దీనివల్ల దుర్వాసన వ్యాపిస్తుంది.

وَعَنْ أَنَسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلْبُزَّاقُ فِيْ الْمَسْجِدِ خَطِيْئَةٌ وَكَفَّارَتُهَا دَفْنَهَا".

708. (20) [1/222 - ఏకీభవితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మస్జిద్‌లో ఉమ్మివేయడం పాపం, దీన్ని కప్పివేయడమే దాని పరిహారం." [65] (బు'ఖారీ, ముస్లిమ్)

709 [21] (صحيح) (222/1)

وَعَنْ أَبِيْ ذَرٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "عُرِضَتْ عَلَيَّ أَعْمَالُ أُمَّتِيْ حَسَنُهَا وَسَيِّئُهَا فَوَجَدْتُّ فِيْ مَحَاسِنِ أَعْمَالِهَا الْأَذَى يُمَاطُ عَنِ الطَّرِيْقِ وَوَجَدْتُّ فِيْ مَسَاوِئِ أَعْمَالِهَا النُّخَاعَةَ تَكُوْن فِيْ الْمَسْجِدِ لَا تُدْفَنُ". رَوَاهُ مُسْلِمٌ.

709. (21) [1/222-దృఢం]

అబూజ'ర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నా అనుచర సమాజం యొక్క మంచి పనులు, చెడు పనులు నా ముందు పెట్టబడ్డాయి. (రెంటినీ చూశాను) మంచి పనుల్లో దారిలో నుండి హానికరమైన వస్తువు లను తొలగించటం, చెడుపనుల్లో మస్జిద్‌లో ఉమ్మివేసి, కప్పక పోవటం కూడా ఉన్నాయి." (ముస్లిమ్)

710 [22] (متفق عليه) (222/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا قَامَ أَحَدُكُمْ إِلَى الصَّلَاةِ فَلَا يَبْصُقْ أَمَامَهُ فَإِنَّمَا يُنَاجِيْ اللهَ مَا دَامَ فِيْ مُصَلَّاهُ وَلَا عَنْ يَمِيْنِهِ فَإِنَّ عَنْ يَمِيْنِهِ مَلَكًا وَّلْيَبْصُقْ عَنْ يَسَارِهِ أَوْ تَحْتَ قَدَمِهِ فَيَدْفِنُهَا".

710. (22) [1/222-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త(స) ప్రవచనం, "మీలో ఎవరైనా నమా'జు చదవడానికి నిలబడి, ఉమ్మివేసే అవసరం ఏర్పడితే, తన ముందు ఉమ్మి వేయరాదు, ఎందుకంటే, నమా'జులో ఉన్నంత వరకు అల్లాహ్‌తో సంభాషించినట్లవుతుంది. అదేవిధంగా కుడివైపు కూడా ఉమ్మివేయ రాదు. ఎందుకంటే కుడి వైపు దైవదూత ఉంటాడు. అందువల్ల ఎడమ వైపు లేదా ఎడమ పాదం క్రింద ఉమ్మి వేయాలి. నమాజు తర్వాత దాన్ని కప్పివేయాలి." (బు'ఖారీ, ముస్లిమ్)

711 [23] (متفق عليه) (222/1)

وَفِيْ رِوَايَةِ أَبِيْ سَعِيْدٍ: "تَحْتَ قَدَمِهِ الْيُسْرَى".

711.(23) [1/222-ఏకీభవితం]

అబూస'యీద్ ఉల్లేఖనలో ఎడమ పాదం క్రింద అని ఉంది. (బు'ఖారీ, ముస్లిమ్)

712 [24] (متفق عليه) (222/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ فِيْ مَرَضِهِ الَّذِيْ لَمْ يَقُمْ مِّنْهُ: "لَعَنَ اللهُ الْيَهُوْدَ وَالنَّصَارَى اِتَّخَذُوْا قُبُوْرَ أَنْبِيَائِهِمْ مَسَاجِدَ".

712. (24) [1/222-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) తన అంతిమ దశలో "యూదులు మరియు క్రైస్తవులపై అల్లాహ్ శాపం అవతరించు గాక! ఎందుకంటే వారు తమ ప్రవక్తల సమాధులను ఆరాధనాలయాలుగా చేసుకున్నారు." [66] (బు'ఖారీ, ముస్లిమ్)

713 [25] (صحيح) (223/1)

وَعَنْ جُنْدُبٍ قَالَ: سَمِعْتُ النَّبِيَّ صلى الله عليه وسلم يَقُوْلُ: "أَلَا وَإِنَّ مَنْ كَانَ قَبْلَكُمْ كَانُوْا يَتَّخِذُوْنَ قُبُوْرَ أَنْبِيَائِهِمْ

---

65) వివరణ-708: అంటే మస్జిద్ లో ఉమ్మివేయరాదు. ఒకవేళ అత్యావసర పరిస్థితుల్లో ఉమ్మి వేస్తే, ఒకవేళ మట్టి ఉంటే, ఎవరికీ అసహ్యంగా ఉండకుండా దాన్ని కప్పి వేయాలి. ఒకవేళ గచ్చు ఉంటే దాన్ని శుభ్రపరచి వేయాలి. అయితే అత్యావసర పరిస్థితుల్లో తనవద్ద ఉన్న రుమాలులో ఉమ్మి, తరువాత కడిగి శుభ్రపరచుకోవడమే ఉత్తమం.

66) వివరణ-712: యూదులు, క్రైస్తవులు తమ ప్రవక్తల సమాధులను ఆరాధనాలయాలుగా చేసుకున్నారు. అక్కడ నమా'జు చేసేవారు, సజ్దా చేసేవారు. సమాధుల ముందు సజ్దా చేసేవారు. ఇవన్నీ నిషిద్ధం. ఇవి విగ్రహారాధన వంటివి. ప్రవక్త (స), నా అనుచర సమాజం కూడా ఎక్కడ దీనికి పాల్పడు తుందోనని హెచ్చరించారు.

وَصَالِحِيْهِمْ مَسَاجِدَ أَلَا فَلَا تَتَّخِذُوْا الْقُبُوْرَ مَسَاجِدَ إِنِّيْ أَنْهَاكُمْ عَنْ ذَلِكَ". رواه مسلم.

713. (25) [1/223-దృఢం]

జున్‌దుబ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "మీకంటే ముందు తరాల వారు తమ ప్రవక్తల, మహాపురుషుల సమాధులను ఆరాధనాలయాలుగా చేసుకున్నారు. గుర్తుంచు కోండి! మీరు మాత్రం మీ ప్రవక్తల సమాధులను ఆరాధనాలయాలుగా, సజ్దాచేసే స్థానాలుగా చేసుకోకండి. నేను మిమ్మల్ని దీన్నుండి వారిస్తున్నాను." (ముస్లిమ్)

714 [26] (متفق عليه) (223/1)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اِجْعَلُوْا فِيْ بُيُوْتِكُمْ مِنْ صَلَاتِكُمْ وَلَا تَتَّخِذُوْهَا قُبُوْرًا".

714. (26) [1/223-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీరు మీ ఇండ్లలో నమా'జులు చదువుతూ ఉండాలి. వాటిని సమాధులుగా చేసుకో కండి." [67] (బు'ఖారీ, ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

715 [27] (صحيح) (223/1)

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا بَيْنَ الْمَشْرِقِ وَالْمَغْرِبِ قِبْلَةٌ". رَوَاهُ التِّرْمِذِيُّ.

715. (27) [1/223-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "తూర్పూ, పడమరల మధ్య ఖిబ్లా ఉంది." [68] (తిర్మిజి')

716 [28] (حسن) (223/1)

وعَنْ طَلْقِ بْنِ عَلِيٍّ قَالَ: خَرَجْنَا وَفْدًا إِلَى رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. فَبَايَعْنَاهُ وَصَلَّيْنَا مَعَهُ. وَأَخْبَرْنَاهُ أَنَّ بِأَرْضِنَا بَيْعَةً لَّنَا فَاسْتَوْهَبْنَاهُ مِنْ فَضْلِ طُهُوْرِهِ. فَدَعَا بِمَاءٍ فَتَوَضَّأَ وَتَمَضْمَضَ ثُمَّ صَبَّهُ فِيْ إِدَاوَةٍ وَأَمَرَنَا. فَقَالَ: "اُخْرُجُوْا فَإِذَا أَتَيْتُمْ أَرْضَكُمْ فَاكْسِرُوْا بَيْعَتَكُمْ وَانْضَحُوْا مَكَانَهَا بِهَذَا الْمَاءِ وَاتَّخِذُوْهَا مَسْجِدًا". قُلْنَا: إِنَّ الْبَلَدَ بَعِيْدٌ وَّالْحَرُّ شَدِيْدٌ وَالْمَاءُ يُنْشَفُ. فَقَالَ: "مُدُّوْهُ مِنَ الْمَاءِ فَإِنَّهُ لَا يَزِيْدُهُ إِلَّا طَيِّبًا". رَوَاهُ النَّسَائِيُّ.

716. [1/223-ప్రామాణికం]

'తల్ఖ్ బిన్'అలీ (ర) కథనం:"ప్రవక్త (స) వద్దకు మేము ఒక బృందం రూపంలో వెళ్ళాము. ప్రవక్త(స) చేతిపై బై'అత్ చేశాము. అనంతరం ప్రవక్త (స)తో కలసి నమా'జు చదివాము. ఇంకా, 'మా ప్రాంతంలో చర్చ్ ఉంది, మేము క్రైస్తవులముగా ఉన్నప్పుడు మేము అక్కడే ఆరాధించే వారము' అని తెలియ పరిచాము. ఇప్పుడు మేము ఇస్లామ్ స్వీకరించాం గనుక దాన్ని ఉంచాలా లేక కూల్చి మస్జిద్ నిర్మించు కోవాలా, నీళ్ళు చల్లి పరిశుభ్రంగా చేసుకోవాలా?' అని అడిగాం. మేము తిరిగి బయలు దేరునపుడు ప్రవక్త (స)ను మిగిలిన వు'దూ నీళ్ళను అడిగాం. ప్రవక్త (స) నీళ్ళు తెప్పించి వు'దూచేసి, నీళ్ళు పుక్కిలించి ఆ నీటిని మా దగ్గరున్న చేదలోనే వేశారు. 'ఈ నీటిని తీసుకువెళ్ళి, ఆ చర్చిని కూల్చి, అక్కడ ఈనీటిని

---

67) వివరణ-714: ధార్మిక పండితులు దీనికి అనేక విధాలుగా వివరణ ఇచ్చారు. ఒకటేమిటంటే ఇండ్లలో సమాధులు చేయకూడదు, ఇండ్లకు దూరంగా సమాధులు ఉంచాలి, సమాధులను ఇండ్లలా నిర్మించ రాదు, అదేవిధంగా అవసరాలకు సమాధుల వద్దకు వెళ్ళరాదు, సమాధులలో ఉన్నవారిని అర్థించరాదు, ఎందుకంటే వారు వినలేరు, మాట్లాడలేరు, మన కోరికలను తీర్చలేరు. ఇంకా వారే అన్నివిధాలా అక్కర గలవారు. స్మశానంలో నమా'జు చదవరాదని వారిస్తూ ఇండ్లను నమా'జు చదవకుండా స్మశానంలా మార్చ కూడ దని, ఇండ్లలో నఫిల్ నమా'జులు చదువుతూ ఉండాలని ప్రోత్సహించటం జరిగింది. వాస్తవం అల్లాహ్ కే తెలుసు.

68) వివరణ-715: ఈ ఆదేశం అందరికీ కాదు, కేవలం మదీ నహ్ వారికి. ఇంకా ఆ వైపు ఉన్నవారికీ వర్తిస్తుంది. ఎందు కంటే వీరి ఖిబ్లా దక్షిణ దిక్కున ఉంది. కనుక వారి ఖిబ్లా తూర్పూ పడమరల మధ్య ఉంది. వాస్తవం అల్లాహ్ కే తెలుసు.

చిలకరించండి. అక్కడ మస్జిద్ నిర్మించుకోండి,' అని అన్నారు. అప్పుడు మేము, 'మా ఊరు ఇక్కడికి చాలా దూరంగా ఉంది. మేము అక్కడికి వెళ్ళేసరికి ఈ నీళ్ళు ఎండిపోవచ్చు,' అని విన్నవించుకున్నాం. అప్పుడు ప్రవక్త (స), 'ఇందులో మరికొన్ని నీళ్ళు వేసుకోండి. ఎందుకంటే నీళ్ళు వేయటం వల్ల నీళ్ళు పెరుగుతాయి, శుభం కూడా కలుగుతుంది,' అని అన్నారు." [69] (నసాయి')

717 [29] (صحيح) (223/1)

وعَنْ عَائِشَةَ قَالَتْ: أَمَرَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ بِبِنَاءِ الْمَسْجِدِ فِي الدُّوْرِ وَأَنْ يُنَظَّفَ وَيُطَيَّبَ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَابْنُ مَاجَةَ.

717. (29) [1/223-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) మాకు వీధుల్లో మస్జిదులు నిర్మించాలని, వాటిని పరిశుభ్రంగా, సువాసనలతో ఉంచాలని ఆదేశించారు. (అబూ దావూ'ద్, ఇబ్నె మాజహ్, తిర్మిజి')

718 [30] (صحيح) (224/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا أُمِرْتُ بِتَشْيِيْدِ الْمَسَاجِدِ". قَالَ ابْنُ عَبَّاسٍ: لتزَخْرِفَنَهَا كَمَا زَخْرَفَتِ الْيَهُوْدُ وَالنَّصَارَى. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

718. (30) [1/224-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నన్ను మస్జిదులను ఎత్తుగా, అందంగా నిర్మించమని ఆదేశించలేదు. యూదులు, క్రైస్తవులు తమ చర్చీలను అందంగా అలంకరించినట్లు. భవిష్యత్తులో మీరు మస్జిదులను అందంగా అలంకరించడం చూస్తారు." [70] (అబూ దావూద్)

719 [31] (صحيح) (224/1)

وَعَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مِنْ أَشْرَاطِ السَّاعَةِ أَنْ يَّتَبَاهِيَ النَّاسُ فِيْ الْمَسَاجِدِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَالدَّارِمِيُّ وَابْنُ مَاجَهُ.

719. (31) [1/224-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "చివరి ఘడియ సూచనల్లో ఒక సూచన ఏమిటంటే, ప్రజలు మస్జిదుల విషయంలో గర్వాహంకారాలకు గురవుతారు." [71] (అబూ దావూ'ద్, నసాయి'. దార్మీ, ఇబ్నె మాజహ్)

720 [32] (ضعيف) (224/1)

وَعَنْ أَنَسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "عُرِضَتْ عَلَيَّ أُجُوْرُ أُمَّتِيْ حَتَّى الْقَذَاةِ يَخْرُجُهَا الرَّجُلُ مِنَ الْمَسْجِدِ وَعُرِضَتْ عَلَيَّ ذُنُوْبُ أُمَّتِيْ فَلَمْ أَرَ ذَنْبًا أَعْظَمُ مِنْ سُوْرَةٍ مِّنَ الْقُرْآنِ أَوْ آيَةٍ أُوْتِيَهَا رَجُلٌ ثُمَّ نَسِيَهَا". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ.

720. (32) [1/224-బలహీనం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నా అనుచర సమాజం యొక్క సత్కార్యాల పుణ్యం నా ముందు ఉంచబడింది. మరియు మస్జిద్‌ను, ఊడ్చి, పరిశుభ్రంగా ఉంచటం వల్ల దొరికే పుణ్యం కూడా చూప బడింది. మరియు నా అనుచర సమాజం యొక్క చెడుకార్యాల పాపం కూడా నా ముందు ఉంచబడింది. వాటిలో అన్నిటి కంటే పెద్ద పాపం ఖుర్ఆన్ చదివి

---

69) వివరణ-716: ఒకవేళ ఒకేప్రాంతానికి చెందిన వారందరూ ఇస్లామ్ స్వీకరిస్తే, వారు చర్చ్ అవసరం ఇక లేదనుకుంటే, దాన్ని కూల్చి వేయడంవల్ల కల్లోలం తలెత్తదనుకుంటే దాన్ని కూల్చి మస్జిద్ నిర్మించు కోవచ్చు. శుభంగా భావించి జమ్ జమ్ నీళ్ళను తీసుకొని వెళ్ళవచ్చు. ఒకవేళ అవి ఎండి పోతాయన్న భయం ఉంటే వాటిలో వేరే నీళ్ళు కలప వచ్చు.

70) వివరణ-718: ఈ 'హదీసు' ద్వారా మస్జిదులను అందంగా అలంకరించరాదని, అనవసరంగా ధనాన్ని వృథా చేయరాదని, సామాన్యంగా, పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొనడం జరిగింది.

71) వివరణ-719: గర్వం మరియు పేరు, ప్రతిష్టల కోసం ఎత్తైన, అందమైన మస్జిదులను నిర్మిస్తారు, ప్రజలు, నిర్మించిన వారిని ప్రశంసిస్తారు. నిర్మించినవారు గర్వ పడతారు. ఇది కూడా "చివరి ఘడియ సూచనే.

కంఠస్తం చేసి, నిర్లక్ష్యం, కృతఘ్నత వల్ల దాన్ని మరచిపోవటమని కూడా తెలుపడం జరిగింది. (తిర్మిజి', అబూ దావూ'ద్)

721 [33] (صحيح) (224/1)

وَعَنْ بُرَيْدَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "بَشِّرِ الْمَشَائِيْنَ فِيْ الظُّلَمِ إِلَى الْمَسَاجِدِ بِالنُّوْرِالتَّامِ يَوْمَ الْقِيَامَةِ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْدَاوُدَ .

721. (33) [1/224-దృఢం]

బురైదహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "చీకటిలో మస్జిదులకు వెళ్ళే వారికి శుభవార్త తెలియ జేయండి. దీనివల్ల తీర్పుదినం నాడు వారికి పరిపూర్ణ వెలుగు లభిస్తుంది." (తిర్మిజి', అబూ దావూ'ద్)

722 [34] (صحيح) (224/1)

وَرَوَاهُ ابْنُ مَاجَةَ عَنْ سَهْلِ بْنِ سَعْدٍ وَأَنَسٍ.

722. [1/224-దృఢం]

దీన్నే ఇబ్నె మాజహ్, సహల్ బిన్ స'అద్ మరియు అనస్ ద్వారా ఉల్లేఖించారు. [72]

723 [35] (ضعيف) (225/1)

عَنْ أَبِيْ سَعِيْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا رَأَيْتُمُ الرَّجُلَ يَتَعَاهَدُ الْمَسْجِدَ فَاشْهَدُوْا لَهُ بِالْإِيْمَانِ. فَإِنَّ اللهَ تعالى يَقُوْلُ: إِنَّمَا يَعْمُرُمَسَاجِدَ اللهِ من آمَنَ بِاللهِ وَالْيَوْمِ الْآخِرِ؛9:18) رَوَاهُ التِّرْمِذِيُّ وَابْنُ مَاجَهُ وَالدّارمي.

723. (35) [1/225-బలహీనం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీరు ఎవరికైనా మస్జిద్ నిర్వాహకులుగా ఉండటం చూస్తే, అతని విశ్వాసాన్ని గురించి సాక్ష్యం ఇవ్వండి. ఎందుకంటే అల్లాహ్: "మస్జిదులను -- అల్లాహ్‌ను, తీర్పు దినాన్ని విశ్వసించిన వారే -- నిర్వ హిస్తారు" (సూ. అత్-తౌబహ్, **9:18**) అని పేర్కొన్నాడు. [73] (తిర్మిజి', ఇబ్ను మాజహ్, దార్మీ)

724 [36] (ضعيف) (225/1)

وَعَنْ عُثْمَانَ بْنِ مَظْعُوْنٍ قَالَ: يَا رَسُوْلَ اللهِ ائْذَنْ لَّنَا فِيْ الْاِخْتِصَاءِ. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَيْسَ مِنَّا مَنْ خَصَى وَلَا اخْتَصَى. إِنَّ خَصَاءُ أُمَّتِيْ الصِّيَامِ". فَقَالَ ائْذَنْ لَنَا فِيْ السَّيَاحَةِ. فَقَالَ: "إِنَّ سَيَاحَةَ أُمَّتِيْ الْجِهَادُ فِيْ سَبِيْلِ اللهِ". فَقَالَ: ائْذَنْ لَنَا فِيْ التَّرَهُّبِ. فَقَالَ: "إِنَّ تَرَهُّبَ أُمَّتِيْ الْجُلُوْسُ فِيْ الْمَسَاجِدِ انْتِظَارُ الصَّلَاةِ". رَوَاهُ فِيْ شَرْحِ السُّنَّةِ.

724. (36) [1/225-బలహీనం]

'ఉస్మా'న్ బిన్ మ''జ్'ఊన్ (ర) ప్రవక్త (స)ను, 'ఓ ప్రవక్తా! మమ్మల్ని మగతనం తొలగించుకునే అనుమతి ఇవ్వండి,' అని విన్నవించుకోవటం జరిగింది. ప్రవక్త (స) సమాధానం ఇస్తూ, 'వాడు మా వాడు కాడు అంటే తన్ను తాను మగతనానికి దూరం చేసుకున్నవాడు ముస్లిమ్ కాడు. నా అనుచర సమాజం కోసం ఉపవాసం పాటించ టమే పరిష్కారం.' ఆ తరువాత 'ఉస్మా'న్ (ర) పర్యటించే అనుమతి ఇవ్వమని కోరారు. దానికి ప్రవక్త (స) నా అనుచర సమాజానికి పర్యటించటం అంటే దైవమార్గంలో జిహాద్ చేయటం,' అని అన్నారు. ఆ తరువాత 'ఉస్మా'న్ (ర) సన్యాసత్వానికి అనుమతి ఇవ్వమని విన్నవించుకున్నారు.' దానికి ప్రవక్త (స) మస్జిదుల్లో కూర్చొని నమా'జు కొరకు వేచి ఉండటం నా అనుచర

---

72) వివరణ-722: విశ్వాసం, సత్కార్యాల వల్ల తీర్పు దినం నాడు పరిపూర్ణ వెలుగు లభిస్తుంది. ఖుర్ఆన్‌లో ఇలా ఉంది: "...వారి కాంతి, వారి ముందు మరియు వారి కుడివైపు నుండి ప్రసరిస్తూ ఉంటుంది. వారు ఇలా ప్రార్థిస్తారు: "ఓ మా ప్రభూ! మా కాంతిని మా కొరకు పరిపూర్ణంచేయి మరియు మమ్మల్ని క్షమించు. నిశ్చయంగా, నీవే ప్రతిదీ చేయగల సమర్థుడవు!" (సూ. అత్తహ్రీమ్, **66:8**)

73) వివరణ-723: నిర్వహించటం, సంరక్షించటం, మర మ్మతు చేయించటం, పరిశుభ్రంగా ఉంచటం, పరిశుభ్ర పరచటం, నమా'జు చదవటం, ఇతర బాధ్యతలు నిర్వర్తించటం మొదలైన వన్నీ విశ్వాస చిహ్నాలు. ఇటు వంటి గుణాలు గలవాడే విశ్వాసి కాగలడు. ఖుర్ఆన్‌లో కూడా దీన్ని సమర్థించడం జరిగింది.

సమాజ సన్యాసత్వం,' అని అన్నారు. [74] (షర్'హ్ అస్సున్నహ్)

725 [37] (صحيح) (225/1)

وَعَنْ عَبْدِ الرَّحْمَنِ بْنِ عَائِشٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "رَأَيْتُ رَبِّيْ عَزَّ وَجَلَّ فِيْ أَحْسَنِ صُوْرَةٍ قَالَ: فَبِمَ يَخْتَصِمُ الْمَلَأُ الْأَعْلَى؟ قُلْتُ: أَنْتَ أَعْلَمُ قَالَ: فَوَضَعَ كَفَّهُ بَيْنَ كَتِفَيَّ فَوَجَدْتُ بَرْدَهَا بَيْنَ ثَدْيَيَّ. فَعَلِمْتُ مَا فِيْ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَتَلَا: (وَكَذَلِكَ نُرِيْ إِبْرَاهِيْمَ مَلَكُوْتَ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَلِيَكُوْنَ مِنَ الْمُوْقِنِيْنَ؛ 6: 75) رَوَاهُ الدَّارِمِيُّ مُرْسَلًا وَلِلتِّرْمِذِيِّ نَحْوَهُ عَنْهُ.

725. (37) [1/225-దృఢం]

'అబ్దుర్రహ్మాన్ బిన్ 'ఆయి'ష్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "కలలో నేను అల్లాహ్ (త)ను మంచి రూపంలో చూశాను. అల్లాహ్, 'నా సన్నిహిత దైవదూతలు దేన్ని గురించి చర్చించు కుంటున్నారు,' అని అడిగాడు. దానికి నేను, 'ఓ అల్లాహ్! అది నీకే బాగా తెలుసు,' అని అన్నాను. అల్లాహ్ (త) తన చేతిని నా భుజంపై పెట్టాడు. దాని వల్ల గుండెలో చల్లదనం కలిగింది. ఇంకా భూమ్యా కాశాల వస్తువులను నేను గ్రహించాను. ఆ తరువాత ప్రవక్త (స) ఈ ఆయతును పఠించారు: " మరియు ఈ విధంగా దృఢనమ్మకం ఉన్నవారిలో చేరాలని, మేము ఇబ్రాహీమ్ కు భూమ్యాకాశాలపై ఉన్న మా సామ్రాజ్య వ్యవస్థను చూపించాము." (సూ. అల్ అన్'ఆమ్, **6:75**). (దార్మీ / తాబయీ ప్రోక్తం, తిర్మిజి')

(226/1) ? (38) -726

---

74) వివరణ-724: ఇతరుల మగతనం తొలగించినా, తన్ను తాను మగతనానికి దూరం చేసినా రెండూ అధర్మం, నిషిద్ధం కూడా. ఒక 'హదీసు'లో మగతనాన్ని దూరం చేసేవాడూ, చేయించుకునే వాడూ ముస్లిములు కారు. అదేవిధంగా జంతువులను మగతనానికి దూరం చేయటం కూడా నిషిద్ధమే. జంతువులకు గాని, మానవులకు గాని ఇలా చేయటం సరాసరి నిషిద్ధం. ఈ 'హదీసు'లో ఉపవాసం పాటించటం - ఖస్సీ చేయటం - అంటే ఉపవాసం ఉంటే మనోకాంక్షలు కోరికలు తొలగి పోతాయి. అదేవిధంగా గుణపాఠం నేర్చుకోవటానికి పర్యటన టూర్లు చేయవచ్చును. 'హదీసు'లో ప్రవక్త (స), "ఇస్లామ్‌లో సన్యాసత్వం లేదు" అంటే క్రైస్తవులు సృష్టించిన సన్యాసత్వం లేదు. ప్రాపంచిక వ్యవహా రాలన్నిటికి దూరమై తన్నుతాను కష్టాలకు గురి చేసుకోవడం అంటే తన్ను తాను మగతనానికి దూరం చేయడం, మెడలో గొలుసులు వేసుకోవటం, ఒంటికి బూడిదలు పులుము కోవడం, ఒకే స్థితిలో కూర్చోవటం, తలక్రిందులుగా వ్రేలాడటం మొదలైనవి. ఇటువంటి శ్రమలు క్రైస్తవ సన్యాసులు భారత దేశపురుషుల, సాధుల నుండి నేర్చుకున్నారు. ప్రవక్త (స) ఇస్లామ్‌లో సన్యాసత్వం లేదని ప్రవచించారు. ఒకవేళ వీరు కొంచమైనా ఆలోచిస్తే, ఇటు వంటి వాటివల్ల ఏమీ లాభం లేదని తెలుసుకుంటారు. అల్లాహ్ ప్రాపంచిక అనుగ్రహాలన్నీ మన కోసం సృష్టించాడు. ఒకవేళ మనం వాటివల్ల లాభం పొందక పోతే, అవివేకులం అనబడతాము. అయితే మనం బుద్ధి జ్ఞానాలు ఉపయోగించి కట్టుబడి ఉండాలి. మన ప్రభువు ఏ స్థితిలో ఉంచితే ఆ స్థితిలో ఉండటమే అసలైన సన్యాసత్వం. సంతోషంగా కృతజ్ఞులై ఉండాలి. ఒకవేళ మంచి వంటకాలు, మంచి దుస్తులు, పళ్ళు తినిపిస్తే తినాలి, త్రాగాలి. అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలుపుకోవాలి. దానికి వ్యతిరేకంగా తినిపించినా, ధరింపజేసినా సంతోషంగా అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలుపుకోవాలి. ఆ పరమ రహస్యం అల్లాహ్‌కే తెలియాలి, అందులోనే మన క్షేమం ఉందని భావించాలి. ఖుర్ఆన్‌లో ఇలా ఉంది: "...కాని సన్యాసత్వాన్ని వారే స్వయంగా కల్పించుకున్నారు. మేము దానిని వారిపై విధించలేదు..." (సూ. అల్-హదీద్, **57:27**) అని. ఒక 'హదీసు'లో ఇలా ఉంది: "మీరు మీపై జిహాద్ ను తప్పనిసరి చేసుకోండి. ఇదే నా అనుచర సమాజ సన్యాసత్వం. పోరాటం సన్యాసత్వం కంటే ఎంతో ఉన్నతమైనది. ఎందుకంటే దైవం ప్రసాదించిన అనుగ్రహాలకు తన్ను తాను దూరం చేసుకుంటాడు. జిహాద్ చేసేవాడు తన ప్రాణాన్ని దైవాదేశంపై త్యాగం చేస్తాడు. క్రైస్తవుల వద్ద సన్యాసత్వం కంటే గొప్ప ఆచరణ లేదు. అదేవిధంగా ముస్లిముల వద్ద జిహాద్ కంటే గొప్ప పుణ్యకార్యం లేదు. మరో 'హదీసు'లో ఇలా ఉంది, "ఇస్లామ్ శిఖరం జిహాద్, ఇంకా నా అనుచర సమాజం సన్యాసత్వం మస్జిదుల్లో నమా'జు కోసం వేచి ఉండటం."

وعن ابن عَبَّاس, ومعاذبن جبل رضي الله عنهم, وزاد فيه: "قال يا محمد! هل تدري فيم يختصم الملأ الأعلي؟ قلت: "نعم, في الكفارات". والكفارات: المكث في المساجد بعد الصَّلواتِ, والمشْيُ علي الأقدامِ الي الجماعات, وابلاغُ الوُضوءِ في المَسكاره, فَمن فَعلَ ذلكَ عاشَ بخيرٍ, وماتَ بخيرٍ, وكانَ منْ خطيئتِه كيَومَ ولَدتْه أُمُّه, وقال: "يا محمَّدُ! اِذا صلَّيت فَقُلْ: (اللَّهُمَّ اِنِّي أَسْأَلُكَ فِعْلَ الخَيرَاتِ, و ترْكَ المُنْكَرَاتِ, وحُبَّ المَسَاكِينِ, وإذا اردتَّ بِعِبَادِكَ فِتنةً فَاقْبِضني إليكَ غيرَ مَفتونٍ)". قال: والدَّرجَاتُ: إفشاءُ السَّلامِ, وإطْعَامُ الطَّعامِ, والصَّلاةُ بالليلِ والنَّاسُ نِيَامُ, ولفظُ هذا الحديثِ كما في "المصابيح" لم اَجدْه عن عبد الرَّحمنِ اِلَّا في "شرح السنَّة".

726. (38) [1/226-?]

ఇబ్నె 'అబ్బాస్ మరియు ము'ఆజ్' బిన్ జబల్‌ల ద్వారా ఈ 'హదీసు' ఉల్లేఖించబడింది. అందులో ఈ పదాలు అధికంగా ఉన్నాయి, అల్లాహ్(త) : "ఓ ముహమ్మద్! సన్నిహిత దైవదూతలు దేన్ని గురించి చర్చించుకుంటారో నీకు తెలుసా?" అని ప్రశ్నించాడు. దానికి నేను, 'అవును, వాళ్ళు పాపాల పరిహారం గురించి చర్చించుకుంటారు, వాటివల్ల వారికి క్షమాపణ లభిస్తుంది. అవి నమాజుల తర్వాత మస్జిదుల్లో కూర్చొని, మరో నమాజు కోసం వేచి ఉండటం, సామూహిక నమాజుకోసం నడచి, బాధలను, ఆటంకాలను భరిస్తూ వెళ్ళడం, పరిపూర్ణ వు'దూ చేయటం. ఇలా చేసేవారు మేలులోనే జీవిస్తారు. మేలులోనే మరణిస్తారు. పాపాల నుండి పరిశుద్ధులౌతారు. అంటే అతని తల్లి అతన్ని జన్మ మెచ్చినట్లు." ఆ తరువాత అల్లాహ్ ఇలా ఆదేశించాడు: "ఓ ము'హమ్మద్! నమా'జు ముగించిన తర్వాత ఈ దు'ఆ పఠించు, *"అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక ఫి'అలల్ 'ఖైరాతి, వతరకల్ మున్‌కరాతి వ 'హుబ్బల్ మసాకీని, ఫఇజా' అరద్ త బి'ఇబాదిక ఫిత్‌నతన్ ఫఖ్‌బి'ద్నీ ఇలైక 'గైరమఫ్‌తూన్"* - 'ఓ అల్లాహ్! నేను నిన్ను సత్కార్యాలు చేసే భాగ్యం, చెడు పనులకు దూరంగా ఉండే, పేదలను ప్రేమించే భాగ్యం ప్రసాదించమని కోరుతున్నాను. ఒకవేళ నీవు నీ దాసులను కల్లోలాలకు గురిచేయాలని నిశ్చయించు కున్నప్పుడు, అంతకు ముందే నన్ను లేపుకో.' ఆ తరువాత ఈ విషయాలు ఉన్నత స్థానాలు ప్రసాదిస్తాయని అన్నారు: ఇస్లామీయ సంస్కృతులను వ్యాపింపజేయటం, అన్నం తినిపించటం, అందరూ పడుకొని ఉండగా రాత్రిపూట నమా'జు చేయటం. ఈ 'హదీసు'లో ఉన్న పదాలు మసాబిహ్‌లో ఉన్నట్లు 'అబ్దుర్ర'హ్మాన్ ద్వారా నాకు లభించలేదు, ఇవి షర్‌హ్ సున్నహ్‌లో ఉన్నాయి. [75]

---

75) వివరణ-726: ఈ 'హదీసు' ద్వారా ప్రవక్త (స) అల్లాహ్‌ను చూశారని, అయితే కలలో చూశారని తెలుస్తుంది. మరికొన్ని 'హదీసు'ల్లో మేల్కొని ఉండగా చూశారని తెలుస్తుంది. ఏది ఏమైనా రెండు స్థితుల్లోనూ చూడటం సాధ్యం. దీన్ని గురించి ప్రత్యేకంగా చెప్పలేం. తీర్పుదినం నాడు విశ్వాసులందరూ చూస్తారు. రూపానికి గుణం అనికూడా ఒక అర్థం ఉంది. అల్లాహ్ రూపం గురించి అల్లాహ్ కు తప్ప మరెవరికీ తెలియదు. అదేవిధంగా అల్లాహ్ ఉత్తమ నామాలు, చేయి, ముఖం, వినడం, చూడటం గురించి ఏది ఏమైనా వాస్తవం అల్లాహ్‌కే తెలుసు. ఇదంతా అల్లాహ్ అనుగ్రహం వల్లే జరుగుతుంది. దీన్ని సమర్థిస్తూ ఖుర్ఆన్ లోని: *"వ కజాలిక నురీ ఇబ్రాహీమ....* " చివరి వరకు పేర్కొన్నారు. తఫ్‌సీర్ **ఇబ్నె కసీర్‌లో** ఈ పై ఆయతు వివరణలో ఇలా ఉంది, అల్లాహ్ ఆదేశం: "మరియు ఈ విధంగా దృఢ నమ్మకం ఉన్నవారిలో చేరాలని, మేము ఇబ్రాహీమ్‌కు భూమ్యాకాశాలపై ఉన్న మా సామ్రాజ్య వ్యవస్థను చూపించాము." (సూ. అల్-అన్‌ఆమ్, **6:75**), అంటే అల్లాహ్ తప్ప ఆరాధ్యులు, సృష్టికర్తలు, ప్రభువులు, పాలకులు, పోషకులు ఎవరూ లేరని వివరించాము." మరోచోట అల్లాహ్ **ఆదేశం:** "ఏమీ వారు భూమ్యాకాశాలపై గల (అల్లాహ్) ఆధిపత్యాన్ని మరియు అల్లాహ్ సృటించిన ప్రతి వస్తువును గమనించి చూసి, బహుశా తమ గడువు కూడా సమీపించిందేమోనని అనుకోలేరా?... " (సూ. అల్ అ'అరాఫ్, **7:185**) అంటే ప్రజలు భూమ్యాకాశాల్లోని అల్లాహ్ సృష్టితాలపై దృష్టిసారించాలి. మేము కోరితే వారిని భూమిలోనికి చొచ్చుకుపోయేలా చేయగలం, లేదా ఆకాశం నుండి రాతి ముక్కలు వారిపై వేయగలం. ఆలోచించేవారి కోసం ఈ

727 [39] (صحيح) (226/1)

وَعَنْ أَبِيْ أُمَامَةَ رضى الله عنه عَنْ رَسُوْلِ الله صلى الله عليه وسلم قَالَ: "ثَلَاثَةٌ كُلُّهُمْ ضَامِنٌ عَلَى اللهِ عز وجل رَجُلٌ خَرَجَ غَازِيًا فِيْ سَبِيْلِ اللهِ فَهُوَ ضَامِنٌ عَلَى اللهِ حَتَّى يَتَوَفَّاهُ فَيُدْخِلُهُ الْجَنَّةَ أَوْ يَرُدَّهُ بِمَا نَالَ مِنْ أَجْرٍ أَوْ غَنِيْمَةٍ وَرَجُلٌ رَاحَ إِلَى الْمَسْجِدِ فَهُوَ ضَامِنٌ عَلَى اللهِ حَتَّى يَتَوَفَّاهُ فَيُدْخِلُهُ الْجَنَّةَ. أَوْ يَرُدَّهُ بِمَا نَالَ مِنْ أَجْرٍ وَغَنِيْمَةٍ. وَرَجُلٌ دَخَلَ بَيْتَهُ بِسَلَامٍ فَهُوَ ضَامِنٌ عَلَى اللهِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

727. (39) [1/226-దృఢం]

అబూ ఉమామ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ముగ్గురు వ్యక్తుల బాధ్యత అల్లాహ్(త) తనపై వేసుకున్నాడు. 1. అల్లాహ్ మార్గంలో పోరాటం చేసేందుకు తన ఇంటి నుండి బయలు దేరిన వ్యక్తి, ఒకవేళ అతడు వీరమరణం పొందితే స్వర్గంలో ప్రవేశిస్తాడు. ఒకవేళ సజీవంగా ఉంటే ప్రతిఫలం మరియు యుద్ధధనంతో తిరిగివస్తాడు, 2. నమా'జు కోసం మస్జిద్‌కు వెళ్ళే వ్యక్తి, 3. తనఇంటి లోకి సలామ్ చేసి ప్రవేశించే వాడు. (అబూ దావూ'ద్)

728 [40] (حسن) (227/1)

وَعَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ خَرَجَ مِنْ بَيْتِهِ متَطَهِّرًا إِلَى صَلَاةٍ مَكْتُوْبَةٍ فَأَجْرُهُ كَأَجْرِ الْحَاجِّ الْمُحْرِمِ وَمَنْ خَرَجَ إِلَى تَسْبِيْحِ الضُّحَى لَا يُنْصِبُهُ إِلَّا إِيَّاهُ فَأَجْرُهُ كَأَجْرِ الْمُعْتَمِرِ وَصَلَاة عَلَى أَثْرِ صَلَاةٍ لَا لَغْوَ بَيْنَهُمَا كِتَابٌ فِيْ عِلِّيِّيْنَ". رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ.

728. (39) [1/227-ప్రామాణికం]

అబూ ఉమామహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "తన ఇంటి నుండి వు'దూ చేసి బయలుదేరి విధి నమా'జు కొరకు మస్జిద్‌లోకి వచ్చిన వ్యక్తికి ఇ'హ్‌రామ్ ధరించిన 'హాజీకి లభించినంత పుణ్యం లభిస్తుంది. అదేవిధంగా చాష్త్ నమా'జు కోసం ఇంటి నుండి బయలుదేరిన వ్యక్తికి 'ఉమ్‌రహ్ చేసినంత పుణ్యం లభిస్తుంది. అదేవిధంగా ఒక నమా'జు తర్వాత మరో నమా'జు కోసం వేచి ఉండటం, రెండు నమా'జుల మధ్య అశ్లీల విషయాలు మాట్లాడకుండా ఉండటం అనే సత్కార్యం ఇల్లియ్యీన్‌లో వ్రాయబడుతుంది. [76] ('అ 'హ్మద్, అబూ దావూద్)

సూచనలు ఉన్నాయి. ఇబ్నె జరీర్ ప్రకారం ఇబ్రాహీమ్ కళ్ళ ముందు ఆకాశ తెరలన్నీ తొలగిపోయాయి. ఇబ్రాహీమ్ ఆకాశంలో ఉన్న విషయాలన్నిటినీ చూడ సాగారు. చివరికి అతని దృష్టి దైవ సింహాసనం వరకు చేరింది. భూమ్యాకాశాల్లోని వస్తువులన్నిటినీ చూడసాగారు. కొందరు అధికంగా వివరిస్తూ ఇబ్రాహీమ్ మానవుల పాపాలను కూడా చూసారు, పాపాత్ములను శపించారు, అప్పుడు అల్లాహుత'ఆలా, "వద్దు ఓ ఇబ్రాహీమ్ నేను నీకంటే నా దాసులపై అధికంగా కారుణ్యంతో వ్యవహరిస్తాను, ఇందులో ఆశ్చర్యం ఏముంది, తరువాత వారు పశ్చాత్తాపం చెందవచ్చు, క్షమాపణ కోరుకోవచ్చు' అని ఆదేశించాడు. ఇబ్నె 'అబ్బాస్ ఈ ఆయతును గురించి వివరిస్తూ, అల్లాహుత'ఆలా తన శక్తి ద్వారా ఇబ్రాహీమ్ కు భూమ్యా కాశాల్లోని రహస్య, బహిరంగ విషయాలన్నిటినీ చూపించాడు. దేన్నీ దాచి ఉంచలేదు. ఇంకా ఇబ్రాహీమ్ పాపాత్ములను శపించినపుడు, అల్లాహ్ (త) అలాకాదు అని, తని శాపాన్ని రద్దుచేసాడు. ఆ తరువాత ఇబ్రాహీమ్ తన సామాన్య స్థితికి మరలారు. అతని ముందు నుండి ఆ తెర తొలగిపోయింది. లేదా ఆతను తన హృదయ దృష్టితో చూసి ఉండవచ్చు. ఏదిఏమైనా దైవాను గ్రహంతో చూడగలిగాడు, (అహ్మద్). తిర్మిజి' ఉల్లేఖించిన ఒక 'హదీసు'లో ఇలా ఉంది, "కలలో అల్లాహ్ (త) చాలా అందమైన వ్యక్తి రూపంలో నా వద్దకు వచ్చాడు. 'ఓ ము'హమ్మద్! దైవదూతలు ఏం చర్చించుకుంటున్నారో నీకు తెలుసా?' అని అడిగాడు. దానికి నేను, 'ఓ ప్రభూ! నాకు తెలియదు,' అని అన్నాను. తన చేతిని నా రెండు భుజాల మధ్య పెట్టాడు. చేతి చల్లదనాన్ని నా హృదయంలో గ్రహించాను. అప్పుడు ప్రతి వస్తువు నాకు కనిపించ సాగింది. నేనన్నిటినీ చూడసాగాను.

76) వివరణ-728: ఇల్లియ్యీన్ 7వ ఆకాశం లేదా దైవదూతల కార్యాలయం. పుణ్యాత్ముల సత్కార్యాలు ఎక్కి వెళతాయి. ఖుర్ఆన్‌లో ఇలా ఉంది: "అలాకాదు. నిశ్చయంగా ధర్మ నిష్ఠాపరుల (పుణ్యాత్ముల) కర్మపత్రం

729 [41] (ضعيف) (227/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا مَرَرْتُمْ بِرِيَاضِ الْجَنَّةِ فَارْتَعُوْا". قِيْلَ: يَا رَسُوْلَ اللهِ وَمَا رِيَاضُ الْجَنَّةِ؟ قَالَ: "اَلْمَسَاجِدُ". قُلْتُ: وَمَا الرَّتْعُ يَا رَسُوْلَ اللهِ؟ قَالَ: "سُبْحَانَ اللهِ وَالْحَمْدُ للهِ ولَا إِلَهَ إِلَّا اللهُ وَاللهُ أَكْبَرُ". رَوَاهُ التِّرْمِذِيُّ.

729. (41) [1/227-బలహీనం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స), "మీరు స్వర్గవనాల్లో ప్రవేశిస్తే, అక్కడి ఫలాలను తినండి,' అని ప్రవచించారు. 'ఓ ప్రవక్తా! స్వర్గవనాలు అంటే ఏమిటి?' అని విన్నవించుకోవటం జరిగింది. దానికి ప్రవక్త (స) మస్జిదులు,' అని అన్నారు. 'అక్కడి ఫలాలు అంటే ఏమిటి?' అని ప్రశ్నించటం జరిగింది. దానికి ప్రవక్త (స), "సుబ్'హానల్లాహి, వల్'హమ్దు లిల్లాహి, వలా ఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్,' అని పలకటం అని అన్నారు." [77] (తిర్మిజి')

730 [42] (حسن) (227/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ أَتَى الْمَسْجِدَ لِشَيْءٍ فَهُوَ حَظُّهُ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

730. (42) [1/227-ప్రామాణికం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మనిషి ఏ ఉద్దేశ్యంతో మస్జిద్‌కు వస్తే, అదే అతనికి లభిస్తుంది." [78] (అబూ దావూ'ద్)

731 [43] (ضعيف) (228/1)

وَعَنْ فَاطِمَةَ بِنْتِ الْحُسَيْنِ عَنْ جَدَّتِهَا فَاطِمَةَ الْكُبْرَى رَضِيَ اللهُ عَنْهُمْ قَالَتْ: كَانَ النَّبِيُّ صَلَى الله عليه وسلم إِذَا دَخَلَ الْمَسْجِدَ صلى على محمد وسلم وَقَالَ: "رَبِّ اغْفِرْ لِيْ ذُنُوْبِيْ وَافْتَحْ لِيْ أَبْوَابَ رَحْمَتِكَ". وَإِذَا خَرَجَ صلى على محمد وسلم وَقَالَ: رَبِّ اغْفِرْ لِيْ ذُنُوْبِيْ وَافْتَحْ لِيْ أَبْوَابَ فَضْلِكَ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَحْمَدُ وَابْنُ مَاجَهُ. وَفِيْ رِوَايَتِهِمَا قَالَتْ: إِذَا دَخَلَ الْمَسْجِدَ وَكَذَا إِذَا خَرَجَ قَالَ: "بِسْمِ اللهِ وَالسَّلَامُ عَلَى رَسُوْلِ اللهِ". بَدَلَ: صَلَّى عَلَى مُحَمَّدٍ وَسَلَّمَ. وَقَالَ التِّرْمِذِيُّ لَيْسَ إِسْنَادُهُ بِمُتَّصِلٍ وَفَاطِمَةُ بِنْتُ الْحُسَيْنِ لَمْ تُدْرِكْ فَاطِمَةَ الْكُبْرَى.

731. (43) [1/228-బలహీనం]

ఫా'తిమహ్ బిన్‌తె 'హుసైన్ (ర) తన నాన్నమ్మ ఫా'తిమహ్ (ర) ద్వారా కథనం: ప్రవక్త(స) మస్జిద్‌లోకి ప్రవేశించినపుడు ము'హమ్మద్‌పై దరూద్, సలామ్ పంపుతారు. అంటే ఇలా అంటారు, "అల్లా హుమ్మ 'సల్లి అలా ము'హమ్మదిన్ వ సల్లిమ్" ఆ తరువాత ఈ దు'ఆ చదువుతారు. "రబ్బి'గ్ఫిర్‌లీ జు'నూబీ వఫ్‌త'హ్‌లీ అబ్‌వాబ రహ్‌మతిక" - 'ఓ నా ప్రభూ! నా పాపాలను క్షమించు, ఇంకా నీ కారుణ్య ద్వారాలను నా కొరకు తెరువు.' (తిర్మిజి', అ'హ్మద్, ఇబ్నె మాజహ్)

ఇంకా అ'హ్మద్, ఇబ్నె మాజహ్ లో ఈ పదాలు ఉన్నాయి, "ప్రవక్త (స) మస్జిద్‌లోకి వెళ్ళినా, బయటకు వచ్చినా, "బిస్మి ల్లాహి వస్సలాము అలా రసూలిల్లాహి," అని పలుకుతారు. అంటే, "సల్లి అలా ము'హమ్మదిన్"కి బదులు "బిస్మిల్లాహి వస్సలాము అలా రసూలుల్లాహ్," అని పలుకుతారు.

తిర్మిజి' దీని పరంపర సరిగా లేదని ఫా'తిమ నాన్నమ్మ ఫా'తిమతో కలవలేదని, వీరిద్దరి మధ్య పరంపరలో ఒక ఉల్లేఖన కర్త తప్పిపోయాడని పేర్కొన్నారు.

మహోన్నత గ్రంథం (ఇల్లియ్యీన్)లో ఉంది. మరి ఇల్లియ్యీన్ అంటే నీవు ఏమను కుంటున్నావు? అది వ్రాసి పెట్టబడిన ఒక గ్రంథం. దానికి (అల్లాహ్ కు) సన్నిహితులైన వారు (దైవదూతలు) సాక్ష్యంగా ఉంటారు." (సూ. అల్ ముతఫ్ఫిఫీన్, **83:18-21**)

77) వివరణ-729: మస్జిదులను స్వర్గవనాలని ఎందుకు అనటం జరిగిందంటే, అందులో ఆరాధించటం వల్ల స్వర్గ వనాలు ప్రాప్తమవుతాయి. అదేవిధంగా ఫలాలు అంటే దైవధ్యానం, దైవస్మరణ. తోటలో పండ్లు తినటం వల్ల సంతోషం కలిగినట్లు, మస్జిదుల్లో దైవస్మరణ చేయటం వల్ల అమిత సంతోషం కలుగుతుంది.

78) వివరణ-730: ఒకవేళ దైవారాధన నిమిత్తం వస్తే అతనికి పుణ్యం లభిస్తుంది. మరే ఉద్దేశ్యంతో వస్తే అతనికి అదే లభిస్తుంది. ఎందుకంటే కర్మలు సంకల్పంపై ఆధారపడి ఉంటాయి.

732 [44] (حسن) (228/1)

وَعَنْ عَمْرِو بْنِ شُعَيْبٍ عَنْ أَبِيهِ عَنْ جَدِّهِ قَالَ: نَهَى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم عَنْ تَنَاشُدِ الْأَشْعَارِ فِيْ الْمَسْجِدِ وعَنِ الْبَيْعِ وَالْاِشْتِرَاءِ فِيْهِ وَأَنْ يَّتَحَلَّقَ النَّاسُ يَوْمَ الْجُمُعَةِ قَبْلَ الصَّلَاةِ فِيْ الْمَسْجِدِ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ.

732. (44) [1/228-ప్రామాణికం]

అమ్ర్ బిన్ షు'ఐబ్ తన తండ్రి, తాతల ద్వారా కథనం: ప్రవక్త (స) మస్జిదులో అసత్యపు కవిత్వం పలకటాన్ని, అమ్మటాన్ని, కొనటాన్ని, శుక్రవారం నాడు నమా'జుకు ముందు వృత్తాకారంగా కూర్చోవ టాన్ని నిషేధించారు. (అబూ దావూ'ద్, తిర్మిజి')

733 [45] (صحيح) (228/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا رَأَيْتُمْ مَنْ يَّبِيْعُ أَوْ يَبْتَاعُ فِيْ الْمَسْجِدِ فَقُوْلُوْا: لَا أَرْبَحَ اللهُ تِجَارَتَكَ. وَإِذَا رَأَيْتُمْ مَنْ يَنْشُدُ فِيْهِ ضَالَّةً فَقُوْلُوْا: لَارَدَّ اللهُ عَلَيْكَ". رَوَاهُ التِّرْمِذِيُّ وَالدَّارِمِيُّ.

733. (45) [1/228-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మస్జిద్‌లో ఎవరైనా వ్యాపారం చేస్తూ ఉండగా మీరు చూస్తే, 'నీ వ్యాపారంలో అల్లాహ్ లాభం ప్రసాదించ కూడదు గాక!' అని చెప్పండి. అదేవిధంగా ఎవరైనా మస్జిద్‌లో పోయిన వస్తువును వెతుకుతుంటే, 'అల్లాహ్ నీ వస్తువును నీకు తిరిగి అప్పగించకూడదు గాక!' అని చెప్పండి." [79] (తిర్మిజి', దార్మీ)

734 [46] (حسن) (228/1)

وَعَنْ حَكِيْمِ بْنِ حِزَامٍ قَالَ: نَهَى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم أَنْ يُّسْتَقَادَ فِيْ الْمَسْجِدِ وَأَنْ يُّنْشَدَ فِيْهِ الْأَشْعَارُ وَأَنْ تُقَامَ فِيْهِ الْحُدُوْدُ. رَوَاهُ أَبُوْ دَاوُدَ فِيْ سُنَنِهِ.

وَصَاحِبُ جَامِعِ الْأُصُوْلِ فِيْهِ عَنْ حَكِيْمٍ.

734. (46) [1/228-ప్రామాణికం]

'హకీమ్ బిన్ 'హి'జామ్ (ర) కథనం: ప్రవక్త (స) మస్జిద్‌లో ప్రతీకారం తీర్చుకోవటం, అధర్మ కవిత్వాన్ని చదవటం, శిక్షలు జారీ చేయటం మొదలైన వాటిని నిషేధించారు. (అబూ దావూ'ద్)

మరియు జామి'ఉల్ ఉ'సూల్‌లో 'హకీమ్ బిన్ 'హి'జామ్ ద్వారాకూడా ఈ'హదీసు' పేర్కొన బడింది.

735 [47] (لم تتم دراسته) (229/1)

وَفِيْ الْمَصَابِيْحِ عَنْ جَابِرٍ.

735. (47) [1/229-అపరిశోధితం]

మరియు మ'సాబీ'హ్‌లో జాబిర్ (ర) ద్వారా కూడా ఈ 'హదీసు' పేర్కొనబడినది.

736 [48] (صحيح) (229/1)

وَعَنْ مُعَاوِيَةَ بْنِ قُرَّةٍ عَنْ أَبِيْهِ: أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم نَهَى عَنْ هَاتَيْنِ الشَّجَرَتَيْنِ يَعْنِيْ الْبَصَلَ وَالثُّوْمَ وَقَالَ: "مَنْ أَكَلَهُمَا فَلَا يَقْرَبَنَّ مَسْجِدَنَا". وَقَالَ: "إِنْ كُنْتُمْ لَابُدَّ آكِلِيْهِمَا فَأَمِيْتُوْهُمَا طَبْخًا". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

736. (48) [1/229-దృఢం]

ము'ఆవియహ్ బిన్ ఖుర్రహ్ తన తండ్రి ద్వారా కథనం: ప్రవక్త (స) పచ్చి వెల్లుల్లి, ఉల్లి తినటాన్ని నిషేధించారు. ఇంకా పచ్చి ఉల్లి, వెల్లుల్లి తిన్నవారు మా మస్జిద్ దరికి రాకూడదు, ఒకవేళ తినాలను కుంటే వండి తినవచ్చు,' అని అన్నారు. (అబూ దావూ'ద్)

737 [49] (صحيح) (229/1)

وَعَنْ أَبِيْ سَعِيْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلْأَرْضُ كُلُّهَا مَسْجِدٌ إِلَّا الْمَقْبَرَةَ وَالْحَمَّامَ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَالدَّارِمِيُّ.

737. (49) [1/229-దృఢం]

అబూ స'యీద్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "భూమంతా మస్జిద్ వంటిదే. అంటే భూమంతా నమా'జుకు యోగ్యమైనదే. స్మశానం, స్నానాల గది (బాత్రూమ్) తప్ప." (అబూ దావూ'ద్, తిర్మిజి')

---

79) వివరణ-733: మస్జిద్‌లో వ్యాపారం చేయటం అధర్మం. బయట ఎక్కడో పోయిన దాన్ని మస్జిద్‌లో వెతక్కూ డదు. ఎందుకంటే మస్జిద్ అందుకోసం నిర్మించ బడలేదు.

738 [50] (ضعيف) (229/1)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: نَهَى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم أَنْ يُّصَلَّى فِيْ سَبْعَةِ مَوَاطِنَ: فِيْ الْمَزْبَلَةِ وَالْمَجْزَرَةِ وَالْمَقْبَرَةِ وَقَارِعَةِ الطَّرِيْقِ وَفِيْ الْحَمَامِ وَفِيْ مَعَاطِنِ الْإِبْلِ وَفَوْقَ ظَهْرِ بَيْتِ اللهِ". رواه الترمذي وابن ماجه.

738. (50) [1/229-బలహీనం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) 7 ప్రదేశాల్లో నమా'జు చదవటాన్ని నిషేధించారు: **1.** చెత్త, మలమూత్రాలు వేసే చోట, **2.** జంతువులను జిబహ్ చేసే స్థలం, **3.** సమాధులు ఉన్న ప్రదేశం అంటే స్మశానం, **4.** మార్గం మధ్య, **5.** మరుగు దొడ్డి మరియు స్నానాల గది, **6.** ఒంటెలను కట్టి ఉంచే ప్రదేశం, **7.** కాబా గృహం కప్పుపైన. [80] (తిర్మిజి', ఇబ్నె మాజహ్)

739 [51] ? (229/1)

وعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "صَلُّوْا فِيْ مَرَابِضِ الْغَنَمِ وَلَا تُصَلُّوْا فِيْ أَعْطَانِ الْإِبْلِ". رواه الترمذي.

739. (51) [1/229-?]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మేకలను కట్టే ప్రదేశంలో నమా'జు చదవవచ్చు. ఒంటెలను కట్టే ప్రదేశంలో నమా'జు చదవకండి." [81] (తిర్మిజి')

740 - [52] (حسن) (230/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: لَعَنَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم زَائِرَاتِ الْقُبُوْرِ وَالْمُتَّخِذِيْنَ عَلَيْهَا الْمَسَاجِدَ وَالسُّرُجَ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ.

740. (52) [1/230-ప్రామాణికం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) సమాధులను దర్శించే స్త్రీలను, సమాధులపై మస్జిదులు నిర్మించే వారిని, సమాధులపై దీపాలు వెలిగించే వారిని శపించారు. (అబూ దావూ'ద్, తిర్మిజి', నసాయి')

741 [53] (حسن) (230/1)

وَعَنْ أَبِيْ أُمَامَةَ قَالَ: إِنَّ حِبْرًا مِّنَ الْيَهُوْدِ سَأَلَ النَّبِيَّ صلى الله عليه وسلم: أَيُّ الْبِقَاعِ خَيْرٌ؟ فَسَكَتَ عَنْهُ وَقَالَ: "أَسْكُتُ حَتَّى يَجِيْءَ جِبْرِيْلُ". فَسَكَتَ وَجَاءَ جِبْرِيْلُ عَلَيْهِ السَّلَامُ. فَسَأَلَ. فَقَالَ: مَا الْمَسْؤُوْلُ عَنْهَا بِأَعْلَمَ مِنَ السَّائِلِ وَلَكِنَّ أَسْأَلُ رَبِّيْ تَبَارَكَ وَتَعَالَى. ثُمَّ قَالَ جِبْرِيْلُ: يَا مُحَمَّدُ إِنِّيْ دَنَوْتُ مِنَ اللهِ دُنُوا مَا دَنَوْتُ مِنْهُ قَطُّ. قَالَ: وَكَيْفَ كَانَ يَاجِبْرِيْلُ؟ قَالَ: كَانَ بَيْنِيْ وَبَيْنَهُ سَبْعُوْنَ أَلْفَ حِجَابٍ مِّنْ نُّوْرٍ. فَقَالَ: شَرُّ الْبِقَاعِ أَسْوَاقُهَا وَخَيْرُ الْبِقَاعِ مَسَاجِدُهَا. و رَوَاهُ ابْنُ حَبَّانَ فِيْ صَحِيْحِ عَنِ ابْنِ عُمَرَ.

741. (53) [1/230-ప్రామాణికం]

అబూ ఉమామహ్ (ర) కథనం: ప్రవక్త (స) వద్దకు యూదుల బృందం ఒకటి వచ్చి, అన్ని ప్రదేశాల కంటే మంచిది, ఉన్నతమైన ప్రదేశం ఏది,' అని విన్నవించు కున్నారు. అప్పుడు ప్రవక్త (స) మౌనంగా ఉన్నారు. జిబ్రీల్ (అ) వచ్చే వరకు మౌనంగా ఉందామని సంకల్పించుకున్నారు. జిబ్రీల్ (అ) రానే వచ్చారు. ప్రవక్త (స) అతన్ని అడిగారు. దానికి జిబ్రీల్ (అ), 'నాకూ తెలియదు, అయితే నేను అల్లాహ్(త) తో కనుక్కొని చెప్పగలను,' అని అన్నారు. జిబ్రీల్ (అ) అల్లాహ్ (త) వద్దకు వెళ్ళి కనుక్కొని తిరిగి వచ్చి,

---

80) వివరణ-738: 1, 2 స్థానాలు మలమూత్రాల వల్ల అక్కడ నమా'జు చదవరాదు. మూడవది విగ్రహ రాధకులు, సమాధి ఆరాధకులను అనుకరణ అవుతుంది. కనుక ధర్మం కాదు. నాల్గవది దారిలో ఇతరులకు ఇబ్బంది కలుగుతుంది గనుక. ఐదవది మలమూత్రాలు ఉంటాయి గనక. ఆరవది భయం మరియు ఆందోళనకరంగా ఉంటుంది గనుక. ఏడవది బైతుల్లాహ్ పట్ల అసభ్యంగా ఉంటుంది గనుక.

81) వివరణ-739: మేక చాలా బలహీనమైన జంతువు. మేకల శాలలో నమా'జు చదవవచ్చును. ఎందుకంటే దానివల్ల ఎటువంటి ప్రమాదం లేదు. ఒంటెలవల్ల కరిచే కాళ్ళతో తన్నే భయం ఉంటుంది. అక్కడ ప్రశాంతంగా ఉండదు. అందువల్ల ఒంటెల శాలలో నమా'జు చదవరాదు.

ప్రవక్త (స) తో, "ఈ నాడు అల్లాహ్ ఎంత దగ్గరయ్యాడంటే, ఇంతకు ముందు ఎన్నడూ అంత దగ్గర కాలేదు" అని అన్నారు. దానికి ప్రవక్త (స), 'ఎంత దగ్గర అయ్యాడు,' అని అడిగారు. దానికి జిబ్రీల్ (అ), 'ఎంత దగ్గర అయ్యాడంటే నాకూ అల్లాహ్ (త) కు మధ్య కేవలం వెలుగు యొక్క 70 వేల తెరలు మాత్రమే మిగిలి ఉన్నాయి.' 'అప్పుడు అల్లాహ్ (త) ప్రదేశాలన్నిటిలో నీచమైనది బజారు, ప్రదేశాలన్నిటిలో ఉత్తమమైనది మస్జిద్,' అని ఆదేశించాడని తెలిపారు. [82] (ఇబ్నె 'హిబ్బాన్ / దృఢం)

మూడవ విభాగం الْفَصْلُ الثَّالِثُ

742 [54] (صحيح) (231/1)

عَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "مَنْ جَاءَ مَسْجِدِيْ هَذَا لَمْ يَأْتِ إِلَّا لِخَيْرٍ يَّتَعَلَّمُهُ أَوْ يُعَلِّمُهُ فَهُوَ بِمَنْزِلَةِ الْمُجَاهِدِ فِيْ سَبِيْلِ اللهِ وَمَنْ جَاءَ لِغَيْرِ ذَلِكَ فَهُوَ بِمَنْزِلَةِ الرَّجُلِ يَنْظُرُ إِلَى مَتَاعِ غَيْرِهِ". رَوَاهُ ابْنُ مَاجَهُ وَالْبَيْهَقِيُّ فِيْ شُعَبِ الْإِيْمَانِ.

742. (54) [1/231-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "నా మస్జిదైన, మస్జిదె నబవీకి ఏదైనా మంచి నేర్చుకోవటానికి, లేదా నేర్పించటానికి లేదా మంచి చేయటానికి లేదా చేయించటానికి వచ్చిన వ్యక్తి దైవమార్గంలో పోరాటం చేస్తున్న వీరుడి వంటివాడు. ఇవి తప్ప మరే ఉద్దేశ్యంతో వచ్చినా వాడు ఇతరుల సామాన్ల వైపు చూసే అసూయపరుడి వంటివాడు." [83] (ఇబ్నె మాజహ్, బైహఖీ-షు'అబిల్ ఈమాన్)

743 [55] (ضعيف) (231/1)

وَعَنْ الْحَسَنِ مُرْسَلًا قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "يَأْتِيْ عَلَى النَّاسِ زَمَانٌ يَكُوْنُ حَدِيْثُهُمْ فِيْ مَسَاجِدِهِمْ فِيْ أَمْرِ دُنْيَاهُمْ. فَلَا تُجَالِسُوْهُمْ فَلَيْسَ لِلّٰهِ فِيْهِمْ حَاجَةٌ". رَوَاهُ الْبَيْهَقِيُّ فِيْ شُعَبِ الْإِيْمَانِ.

743. (55) [1/231-బలహీనం]

హసన్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "భవిష్యత్తులో ఒకకాలం రాబోతుంది. ప్రజలు మస్జిదుల్లో ప్రాపంచిక విషయాల గురించి మాట్లాడుతారు. ఇటువంటి కాలం మీకు దక్కితే, ఇటువంటి వారి వద్ద మీరు కూర్చోకండి. ఎందుకంటే అల్లాహ్‌కు ఇటువంటి వారి అవసరం లేదు." (బైహఖీ- షు'అబిల్ ఈమాన్)

744 [56] (صحيح) (231/1)

وَعَنِ السَّائِبِ بْنِ يَزِيْدٍ قَالَ: كُنْتُ نَائِمًا فِيْ الْمَسْجِدِ فَحَصَبَنِيْ رَجُلٌ فَنَظَرْتُ فَإِذَا عُمَرُ بْنُ الْخَطَّابِ فَقَالَ اذْهَبْ فَأْتِنِيْ بِهَذَيْنِ فَجِئْتُهُ بِهِمَا. فَقَالَ: مِمَّنْ أَنْتُمَا أَوْ مِنْ أَيْنَ أَنْتُمَا. قَالَا: مِنْ أَهْلِ الطَّائِفِ. قَالَ: لَوْ كُنْتُمَا مِنْ أَهْلِ الْمَدِيْنَةِ لَأَوْجَعْتُكُمَا تَرْفَعَانِ أَصْوَاتَكُمَا فِيْ مَسْجِدِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. رواه البخاري.

744. (56) [1/231-దృఢం]

సాయిబ్ బిన్ య'జీద్ (ర) కథనం: నేను మస్జిద్‌లో పడుకుని ఉన్నాను. ఒక వ్యక్తినన్ను పిలుస్తూ కంకర రాయి విసిరాడు. నేను చూసేసరికి ఆ కంకర రాయి విసిరిన వారు 'ఉమర్ (ర). నేను అతని (ర) వద్దకు వెళ్ళాను. అతను నన్ను మస్జిద్‌లో కూర్చొని మాట్లాడుకుంటున్న ఆ ఇద్దరు వ్యక్తుల్ని పిలుచుకు రమ్మని, చెప్పారు. నేను వెళ్ళి ఆ ఇద్దరు వ్యక్తుల్ని

---

82) వివరణ-741: ఈ 'హదీసు' ద్వారా ప్రవక్త (స) దైవాజ్ఞ రానిదే సమాధానం ఇచ్చేవారు కాదని తెలిసింది. అందువల్లే ఆయన విధేయత అల్లాహ్ (త) విధేయత అవుతుంది. అందువల్లే అల్లాహ్ (త) ఖుర్ఆన్‌లో, "మరియు అతను తన మనోకాంక్షలను అనుసరించి మాట్లాడడు. అది (అతను పలుకుతున్నది) అతనిపై అవతరింపజేయబడిన దివ్యజ్ఞానం (వహీ)మాత్రమే." అని పేర్కొనబడింది. (సూ. అన్నజ్మ్, **53:3-4**).

83) వివరణ-742: దీన్నిబట్టి తెలిసిన విషయం ఏమిటంటే, మస్జిదె నబవీ లేదా ఇతర ఏ మస్జిదులకు వెళ్ళినా మంచి ఉద్దేశ్యంతో వెళ్ళాలి. చెడు సంకల్పంతో వెళితే విచారమే విచారం కలుగుతుంది.

పిలుచుకొనివచ్చాను. 'ఉమర్ (ర) వారితో, 'మీరెవరు? మీరు ఎక్కడి నుండి వచ్చారు,' అని అడిగారు. దానికి వారు, 'మేము 'తాయిఫ్ నుండి వచ్చాము,' అని అన్నారు. అప్పుడు 'ఉమర్ (ర), 'ఒక వేళ మీరు మదీనహ్ వాసులయి ఉంటే, మిమ్మల్ని శిక్షించేవాడిని, ప్రవక్త (స) యొక్క ఈ మస్జిద్‌లో కూర్చొని మీరు బిగ్గరగా మాట్లాడుతారా?' అని అన్నారు. [84] (బు'ఖారీ)

745 [57] (لم تتم دراسته) (232/1)

وَعَنْ مَالِكٍ قَالَ: بَنَى عُمَرَ رَحْبَةً فِيْ نَاحِيَةِ الْمَسْجِدِ تُسَمَّى الْبُطَيْحَاءُ. وَقَالَ مَنْ كَانَ يُرِيْدُ أَنْ يَّلْغَطَ أَوْ يُنْشَدَ شِعْرًا أَوْ يَرْفَعَ صَوْتَهُ فَلْيَخْرُجْ إِلَى هَذِهِ الرَّحْبَةِ. رَوَاهُ فِيْ الْمُوَطَّأ.

745. (57) [1/232-అపరిశోధితం]

మాలిక్ (ర) కథనం: 'ఉమర్ (ర) మస్జిద్‌లో ఒక మూల ఒక గట్టులా చేయించారు. దాన్ని బు'త్తై'హా' అని అనేవారు. 'ఉమర్ (ర) ప్రజల నుద్దేశించి, శబ్దం చేయదలుచుకున్నవారు, మాట్లాడదలచు కున్న వారు, కవిత్వం చదవాలనుకున్న వారు, బిగ్గరగా మాట్లాడాలనుకున్న వారు, ఈ గట్టుపైకి వచ్చి తమ ఉద్దేశ్యం పూర్తిచేసుకోవాలి,' అని అన్నారు. (మువ'త్తా)

ఇది 'ఉమర్ (ర) ముందు చూపు. మస్జిద్‌లో ఒక మూల గట్టులా నిర్మించారు. ప్రజలు అక్కడ కూర్చొని ప్రాపంచిక విషయాలు మాట్లాడుకునే వారు. ఈ ఆధునిక కాలంలో కూడా ఇలాంటి ఏర్పాటు ఉంటే మస్జిద్‌ను అవమాన పరచటం జరుగదు.

746 [58] (صحيح) (232/1)

وَعَنْ أَنَسٍ: رَأَى النَّبِيُّ صلى الله عليه وسلم نُخَامَةً فِيْ الْقِبْلَةِ فَشَقَّ ذَلِكَ عَلَيْهِ حَتَّى رُئِيَ فِيْ وَجْهِهِ فَقَامَ فَحَكَّهُ بِيَدِهِ فَقَالَ: "إِنَّ أَحَدَكُمْ إِذَا قَامَ فِيْ صَلَاتِهِ فَإِنَّمَا يُنَاجِيْ رَبَّهُ أَوْ إِنَّ رَبَّهُ بَيْنَهُ وَبَيْنَ الْقِبْلَةِ فَلَا يَبْزُقَنَّ أَحَدُكُمْ قِبَلَ قِبْلَتِهِ وَلَكِنْ عَنْ يَّسَارِهِ أَوْ تَحْتَ قَدَمِهِ" ثُمَّ أَخَذَ طَرَفَ رِدَائِهِ فَبَصَقَ فِيْهِ ثُمَّ رَدَّ بَعْضَهُ عَلَى بَعْضٍ فَقَالَ: "أَوْ يَفْعَلُ هَكَذَا". رَوَاهُ الْبُخَارِيُّ.

746. (58) [1/232-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ఖిబ్లావైపు ముక్కు చిమిడి, మలం పడి ఉండటాన్ని చూసి చాలా ఆందోళనకు గురయ్యారు. ముఖవర్చస్సు మారి పోయింది. ప్రవక్త (స) నిలబడి దాన్ని తన చేత్తో గోకి శుభ్రపరిచారు. ఆ తరువాత, 'ఒకవ్యక్తి నమా'జుకు నిలబడితే, అతడు తన ప్రభువుతో సంభాషిస్తాడు. అప్పుడు అతని ప్రభువు అతనికి ఖిబ్లాకు మధ్య ఉంటాడు. అందువల్ల ఎవరూ ఖిబ్లావైపు ఉమ్మివేయ రాదు. తన ఎడమవైపుగాని లేదా తన పాదం క్రిందగానీ ఉమ్మివేయాలి. అనంతరం తన దుప్పటి ఒక చివర చేత్తో పట్టుకొని అందులో ఉమ్మి, దాన్ని నలిపి వేసి, ఈ విధంగా చేయండి,' అని అన్నారు. [85] (బు'ఖారీ)

747 [59] (صحيح) (232/1)

وَعَنِ السَّائِبِ بْنِ خَلَّادٍ وَهُوَ رَجُلٌ مِنْ أَصْحَابِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. أَنَّ رَجُلًا أَمَّ قَوْمًا فَبَصَقَ فِيْ الْقِبْلَةِ وَرَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَنْظُرُ. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم حِيْنَ فَرَغَ: "لَا يُصَلِّيْ لَكُمْ". فَأَرَادَ بَعْدَ ذَلِكَ أَنْ يُّصَلِّيَ لَهُمْ فَمَنَعُوْهُ وَأَخْبَرُوْهُ بِقَوْلِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فَذَكَرَ ذَلِكَ لِرَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. فَقَالَ: نَعَمْ وَحَسِبْتُ أَنَّهُ قَالَ: "إِنَّكَ آذَيْتَ اللهَ وَرَسُوْلَهُ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

747. (59) [1/232-దృఢం]

---

84) వివరణ-744: మొదటి 'హదీసు' ద్వారా మస్జిద్‌లో ప్రాపంచిక విషయాలు మాట్లాడరాదని, ఈ 'హదీసు' ద్వారా మస్జిద్‌లో బిగ్గరగా మాట్లాడరాదని తెలిసింది. ఈ రెండూ మస్జిద్ నియమాలకు వ్యతిరేకం.

85) వివరణ-746: అంటే ఖిబ్లా వైపు మలమూత్ర విసర్జన చేయరాదు. ఉమ్మివేయరాదు. ముక్కు చిదరాదు. ఒకవేళ నమా'జు స్థితిలో తప్పనిసరి అయితే ఖిబ్లా వైపుగాని, కుడి ప్రక్కకుగాని ఉమ్మరాదు. ఎడమవైపు ఎవరూ లేకపోతే ఎడమవైపు ఉమ్మివేయవచ్చు. లేదా పాదంక్రింద ఉమ్మి, నమా'జు తర్వాత దాన్ని శుభ్రపరచి వేయాలి. అయితే తన వస్త్రంలో ఉమ్మి తరువాత శుభ్రపరచుకోవటం అన్నిటికంటే ఉత్తమం.

సాయి'బ్ బిన్ 'ఖల్లాద్ (ర) కథనం: ఒక వ్యక్తి తన జాతివారికి నమా'జు చదివిస్తున్నాడు. నమా'జులో ఖిబ్లావైపు ఉమ్మివేసాడు. ప్రవక్త(స) అతడు ఉమ్మి వేస్తుండగా చూశారు. నమా'జు ముగించిన తర్వాత ప్రవక్త (స) నమా'జు చదివిన వారితో, 'ఇక ముందు ఈ ఇమాము నమా'జు చదివించరాదు,' అని అన్నారు. తరువాత ఆ వ్యక్తి నమా'జు చదివించ డానికి సిద్ధమయ్యాడు. ముఖ్తదీలు అతన్ని అడ్డుకొని ప్రవక్త (స) చెప్పిన విషయాన్ని అతనికి తెలిపారు. అనంతరం ఆ వ్యక్తి ప్రవక్త (స) వద్దకు వెళ్ళి జరిగింది విన్నవించుకున్నాడు. దానికి ప్రవక్త (స), 'అవును, నేనే నిన్ను నమా'జు చదివించరాదని చెప్పాను. ఎందుకంటే నీవు చాలా పెద్ద అపరాధివి. నమా'జులో ఖిబ్లావైపు ఉమ్మి, అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకు అవిధేయత చూపావు,' అని అన్నారు. (అబూ దావూ'ద్)

748 [60] (صحيح) (232/1)

وَعَنْ مَعَاذِ بْنِ جَبَلٍ قَالَ: احْتَبَسَ عَنَّا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم ذَاتَ غَدَاةٍ عَنْ صَلَاةِ الصُّبْحِ حَتَّى كِدْنَا نَتَرَاءَى عَيْنَ الشَّمْسِ فَخَرَجَ سَرِيْعًا فَثُوِّبَ بِالصَّلَاةِ فَصَلّى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَتَجَوَّزَ فِيْ صَلَاتِهِ فَلَمَّا سَلَّمَ دَعَا بِصَوْتِهِ. فَقَالَ لَنَا عَلَى مَصَافِكُمْ كَمَا أَنْتُمْ. ثُمَّ انْفَتَلَ إِلَيْنَا ثُمَّ قَالَ: أَمَّا إِنِّيْ سَأُحَدِّثُكُمْ مَا حَبَسَنِيْ عَنْكُمُ الْغَدَاةَ أَنِّيْ قُمْتُ مِنَ اللَّيْلِ فَتَوَضَّأْتُ وَصَلَّيْتُ مَا قُدِّرَ لِيْ فَنَعَسْتُ فِيْ صَلَاتِيْ حَتَّى اسْتَثْقَلْتُ فَإِذَا أَنَا بِرَبِّيْ تَبَارَكَ وَتَعَالَى فِيْ أَحْسَنِ صُوْرَةٍ. فَقَالَ يَا مُحَمَّدُ قُلْتُ لَبَّيْكَ رَبِّ. قَالَ: فِيْمَ يَخْتَصِمُ الْمَلَأُ الْأَعْلَى. قُلْتُ لَا أَدْرِيْ رَب. قَالَهَا: ثَلَاثًا. قَالَ: فَرَأَيْتُهُ وَضَعَ كَفَّهُ بَيْنَ كَتِفَيَّ حَتَّى وَجَدْتُ بَرْدَ أَنَامِلِهِ بَيْنَ ثَدْيَيَّ. فَتَجَلَّى لِيْ كُلُّ شَيْءٍ وَّعَرَفْتُ. فَقَالَ يَا مُحَمَّدُ. قُلْتُ لَبَّيْكَ رَبِّ. قَالَ: فِيْمَ يَخْتَصِمُ الْمَلَأُ الْأَعْلَى. قُلْتُ فِيْ الْكَفَّارَاتِ. قَالَ: مَا هُنَّ قُلْتُ مَشْيُ الْأَقْدَامِ إِلَى الْجَمَاعَاتِ وَالْجُلُوْسُ فِيْ الْمَسَاجِدِ بَعْدَ الصَّلَوَاتِ وَإِسْبَاغُ الْوُضُوْءِ حِيْنَ الْكَرِيْهَاتِ. قَالَ ثُمَّ فِيْمَ؟ قُلْتُ: فِيْ الدَّرَجَاتِ. قَالَ: وَمَا هُنَّ؟ إِطْعَامُ الطَّعَامِ وَلِيْنُ الْكَلَامِ وَالصَّلَاةُ وَالنَّاسُ نِيَامٌ. ثُمَّ قَالَ: سَلْ. قُلِ اللّهُمَّ إِنِّيْ أَسْأَلُكَ فِعْلَ الْخَيْرَاتِ وَتَرْكَ الْمُنْكَرَاتِ وَحُبَّ الْمَسَاكِيْنِ وَأَنْ تَغْفِرَ لِيْ وَّتَرْحَمَنِيْ وَإِذَا أَرَدْتَّ فِتْنَةً قَوْمٍ فَتَوَفَّنِيْ غَيْرَ مَفْتُوْنٍ أَسْأَلُكَ حُبَّكَ وَحُبَّ مَنْ يُّحِبُّكَ وَحُبَّ عَمَلٍ يُّقَرِّبُنِيْ إِلَى حُبِّكَ". فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّهَا حَقٌّ فَادْرُسُوْهَا. ثُمَّ تُعَلِّمُوْهَا". رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ. وَقَالَ: هَذَا حَدِيْثٌ حَسَنٌ صَحِيْحٌ وَّسَأَلْتُ مُحَمَّدَ ابْنِ إِسْمَاعِيْلَ عَنْ هَذَا الْحَدِيْثِ فَقَالَ: هَذَا حَدِيْثٌ صَحِيْحٌ.

748. (60) [1/232-దృఢం]

మ'ఆజ్' బిన్ జబల్ (ర) కథనం: ఒకరోజు 'ఫజ్ర్ నమా'జుకు ప్రవక్త (స) ఆలస్యంగా వచ్చారు. కాసేపట్లో సూర్యోదయం అవుతున్నట్టుగా ఉంది. ప్రవక్త (స) చాలా తొందరగా వచ్చారు. నమా'జు కోసం తక్బీర్ పలకబడింది. ప్రవక్త (స) నమా'జు చదివించారు. చాలా తొందరగా పూర్తిచేశారు. నమా'జు ముగించిన తర్వాత బిగ్గరగా, 'పంక్తుల్లో కూర్చొని ఉన్నవారు అలాగే కూర్చోండి,' అని అన్నారు. ఆ తరువాత మా వైపు తిరిగి, 'ఫజ్ర్ నమా'జులో నేనెందుకు ఆలస్యంగా వచ్చానో నేను మీకు చెప్తాను, దానికి కారణం ఏమిటంటే, ఈ రోజురాత్రి నేను తహజ్జుద్ నమా'జుకు లేచి వు'దూ చేశాను. చదవగలిగినంత నమా'జు చదివాను. నమా'జులోనే నాకు కునుకు వచ్చేసింది. చివరికి గాఢ నిద్ర ముంచుకొచ్చింది. ఈ గాఢ నిద్రలో నేను కలలో అల్లాహ్(త)ను మంచి రూపంలో చూశాను. కలలో అల్లాహ్ (త) నన్ను ఇలా ఆదేశించాడు, 'ఓ ముహమ్మద్!' అని అన్నాడు, దానికి నేను, 'ఓ ప్రభూ! నేనిక్కడే ఉన్నాను,' అని అన్నాను. దానికి అల్లాహ్, 'సన్నిహిత దైవదూతలు దేన్ని గురించి చర్చించుకుంటున్నారు,' అని అడిగాడు. దానికి నేను, 'నాకు తెలియదు,' అని అన్నాను. అల్లాహ్ మూడుసార్లు ప్రశ్నించాడు. నేను మూడుసార్లు, 'తెలియదని,' సమాధానం ఇచ్చాను. ఆ తరువాత అల్లాహ్ తన చేతిని నా మెడ వెనుక భాగంపై పెట్టాడు. దాని చల్లదనం నా గుండెలో కలిగింది. ప్రతి వస్తువు నాకు కనబడసాగింది. ప్రతి వస్తువును నేను గుర్తించాను. అప్పుడు అల్లాహ్ ఇలా ఆదేశించాడు. 'ఓ ము'హమ్మద్! అని అన్నాడు.

దానికి నేను, 'నేనిక్కడే ఉన్నానని,' అన్నాను. అప్పుడు అల్లాహ్, "సన్నిహిత దైవదూతలు దేన్ని గురించి చర్చించుకుంటున్నారు," అని అడిగాడు. దానికి నేను, పరిహారాల గురించి,' అని అన్నాను. అల్లాహ్, 'ఈ పరిహారాలు అంటే ఏమిటి,' అని అడిగాడు. దానికి నేను, 'సామూహిక నమా'జు కోసం నడచి వెళ్ళడం, ఒక నమా'జు తర్వాత మరో నమా'జు కోసం వేచి ఉండటం, కష్టంగా ఉన్నాసరే పరిపూర్ణ వు'దూ చేయటం,' అని అన్నాను. ఆ తరువాత మళ్ళీ, అల్లాహ్, 'సన్నిహిత దైవదూతలు దేన్ని గురించి చర్చించుకుంటున్నారో చెప్పు,' అని అన్నాడు. దానికి నేను, 'ఉన్నత స్థానాలు గురించి,' అని అన్నాను. అల్లాహ్ నన్ను, 'ఆ స్థానాలు ఏమిటని,' అడిగాడు. దానికి నేను, 'అన్నం పెట్టటం, వినయంగా, నిదానంగా మాట్లాడటం, అందరూ నిద్ర పోతున్నప్పుడు నమా'జు చదవటం,' అని అన్నాను. అప్పుడు అల్లాహ్ "నీవేం కోరుకుంటావో కోరుకో" అని అన్నాడు. అప్పుడు నేను, "అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక ఫి'అలల్ 'ఖైరాతి వ తర్కల్ మున్కరాతి, వ 'హుబ్బల్ మసాకీన్, వ అన్ త'గఫర్లీ వ తర్హమ్ని, వ ఇజా' అరద్ త ఫిత్నతన్ ఫీ ఖౌమిన్ ఫతవఫ్ఫనీ గైరమఫ్తూన్. వ అస్అలుక 'హుబ్బక, వ 'హుబ్బ మన్యు'హిబ్బుక వ'హుబ్బ అమలిన్ యుఖర్రిబుని ఇలా హుబ్బిక." - 'ఓ అల్లాహ్! నేను నిన్ను మంచి పనులు చేసే, చెడుపనులకు దూరంగా ఉండే, పేదలను ప్రేమించే, నీవు నన్ను క్షమించే, నన్ను కనికరించే భాగ్యాన్ని కోరుతున్నాను. ఒకవేళ నీవు నా జాతిని ఉపద్రవానికి గురిచేయదలచుకుంటే, అంతకు ముందే నన్ను అంతంచేయి. ఇంకా నేను నీ ప్రేమను, నీవు ప్రేమించేవారి ప్రేమను, ఇంకా నీప్రేమను చేకూర్చే మంచి పనుల ప్రేమను కోరుతున్నాను." ఆ తర్వాత ప్రవక్త (స) మమ్మల్ని ఉద్దేశించి, 'ఇది సత్య స్వప్నం, దీన్ని మీరు జ్ఞాపకం చేసుకొని ఇతరులకు నేర్పండి,' అని అన్నారు. (అ'హ్మద్, తిర్మిజి' / ప్రామాణికం, దృఢం, బు'ఖారీ (ము'హమ్మద్ బిన్ ఇస్మా'ఈల్) కూడా దీన్ని 'స'హీహ్ 'హదీసు'గా పేర్కొన్నారు.

749 [61] (صحيح) (234/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرِو بْنِ الْعَاصِ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ إِذَا دَخَلَ الْمَسْجِدُ قَالَ: "أَعُوْذُ بِاللهِ الْعَظِيْمِ وَبِوَجْهِهِ الْكَرِيْمِ وَسُلْطَانِهِ الْقَدِيْمِ مِنَ الشَّيْطَانِ الرَّجِيْمِ". قَالَ: "فَإِذَا قَالَ ذَلِكَ. قَالَ: الشَّيْطَانُ حُفِظَ مِنِّيْ سَائِرَ الْيَوْمِ." رَوَاهُ أَبُوْدَاوُدَ.

749. (61) [1/234-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'అమ్రూ బిన్ 'ఆ'స్ (ర) కథనం: ప్రవక్త (స) మస్జిద్‌లో ప్రవేశించినప్పుడు, "అ'ఊజు బిల్లాహిల్ 'అజీమ్ వబివజ్‌హిహిల్ కరీమ్ వ సుల్'తానిహిల్ ఖదీమ్ మినష్షై'తానిర్రజీమ్," -- 'సర్వోత్తముడైన అల్లాహ్ తో, ఆయన అనుగ్రహ ముఖాకృతితో, ఆయన యొక్క ఎడతెగని సామ్రాజ్యాధికారం ద్వారా, ధిక్కరించబడిన షై'తాన్ నుండి శరణు కోరుతున్నాను.' ప్రవక్త (స) ప్రవచనం, "మస్జిద్‌లో ప్రవేశించినపుడు ఎవరైనా ఈ దు'ఆ పఠిస్తే, 'ఈవ్యక్తి నా నుండి పగలంతా రక్షించుకోబడ్డాడు,' అని షై'తాన్ విచారిస్తాడు." (అబూ దావూ'ద్)

750 [62] (صحيح) (234/1)

وَعَنْ عَطَاءِ بْنِ يَسَارٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اللَّهُمَّ لَا تَجْعَلْ قَبْرِيْ وَثَنًا يَعْبُدُ اشْتَدَّ غَضَبُ اللهِ عَلَى قَوْمٍ اتَّخَذُوْا قُبُوْرَ أَنْبِيَائِهِمْ مَسَاجِدَ". رَوَاهُ مَالِكٌ مُرْسَلًا.

750. (62) [1/234-దృఢం]

'అ'తా బిన్ యసార్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహుమ్మ లా తజ్'అల్‌నీ ఖబ్‌రీ వస'నన్ యు'అబదు" -- 'ఓ అల్లాహ్! నా సమాధిని ఆరాధించబడే విగ్రహంగా చేయకు. ప్రవక్తల సమాధులను ఆరాధనాలయాలుగా చేసుకున్న వారిపై దైవాగ్రహం విరుచుకుపడుతుంది.' (మాలిక్)

751 [63] (لم تتم دراسته) (234/1)

وَعَنْ مُّعَاذِ بْنِ جَبَلٍ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يَسْتَحِبُّ الصَّلَاةَ فِيْ الْحِيْطَانِ. قَالَ بَعْضُ رُوَاتِهِ يَعْنِيْ الْبَسَاتِيْنَ رَوَاهُ التِّرْمِذِيُّ. وَقَالَ: هَذَا حَدِيْثٌ غَرِيْبٌ لَا نَعْرِفُهُ إِلَّا مِنْ حَدِيْثِ الْحَسَنِ بْنِ أَبِيْ جَعْفَرٍ وَقَدْ ضَعَّفَهُ يَحْيَى ابْنُ سَعِيْدٍ وَغَيْرُهُ.

751. (63) [1/234-అపరిశోధితం]

ము'ఆజ్ బిన్ జబల్ (ర) కథనం: ప్రవక్త (స) తోటల్లో నమా'జ్ చదవటాన్ని అభిలషించేవారు. (తిర్మిజి' / ఏకోల్లేఖనం. 'హసన్ బిన్ అబీ జ'అఫర్‌ను య'హ్‌యా బిన్ స'యీద్ మొదలైన వారు బలహీన రావిగా పేర్కొన్నారు).

752 [64] (ضعيف) (234/1)

وَعَنْ أَنَسِ بْنِ مَالِكٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "صَلَاةُ الرَّجُلِ فِيْ بَيْتِهِ بِصَلَاةٍ وَصَلَاتُهُ فِيْ مَسْجِدِ الْقَبَائِلِ بِخَمْسٍ وَّعِشْرِيْنَ صَلَاةً وَصَلَاتُهُ فِيْ الْمَسْجِدِ الذي يُجَمَّعُ فِيْهِ بِخَمْسِمِائَةِ صَلَاةٍ وَصَلَاتُهُ فِيْ الْمَسْجِدِ الْأَقْصَى بِخَمْسِيْنَ أَلْفَ صَلَاةٍ وَصَلَاتُهُ فِيْ مَسْجِدِيْ بِخَمْسِيْنَ أَلْفَ صَلَاةٍ وَصَلَاتُهُ فِيْ الْمَسْجِدِ الْحَرَامِ بِمِائَةِ أَلْفِ صَلَاةٍ". رَوَاهُ ابْنُ مَاجَهُ.

752. (64) [1/234-బలహీనం]

అనస్ బిన్ మాలిక్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మనిషి ఇంటిలో నమా'జ్ చదివితే, ఒక్క నమా'జ్ పుణ్యమే లభిస్తుంది. వీధిలో ఉన్న మస్జిద్‌కు వెళ్ళి చదివితే 25 నమా'జ్‌ల పుణ్యం లభిస్తుంది. జామి'అ మస్జిద్‌లో నమా'జ్ చదివితే 500 నమా'జ్‌ల పుణ్యం లభిస్తుంది. మస్జిద్ అల్‌అ'ఖ్సా లో నమాజ్ చదివితే 50 వేల నమా'జ్‌ల పుణ్యం లభిస్తుంది. నా మస్జిద్‌లో నమాజ్ చదివితే 50 వేలనమా'జ్‌ల పుణ్యం లభిస్తుంది. ఇంకా మస్జిద్ అల్ 'హరామ్‌లో నమా'జ్ చదివితే లక్ష నమా'జుల పుణ్యం లభిస్తుంది." (ఇబ్నె మాజహ్)

753 [65] (متفق عليه) (235/1)

وَعَنْ أَبِيْ ذَرٍّ قَالَ: قُلْتُ: يَا رَسُوْلَ اللهِ أَيُّ مَسْجِدٍ وُضِعَ فِيْ الْأَرْضِ أَوَّلَ؟ قَالَ: "اَلْمَسْجِدُ الْحَرَامُ". قَالَ: قُلْتُ: ثُمَّ أَيٌّ؟ قَالَ: "ثُمَّ الْمَسْجِدُ الْأَقْصَى". قُلْتُ: كَمْ بَيْنَهُمَا؟ قَالَ: "أَرْبَعُوْنَ عَامًا ثُمَّ الْأَرْضُ لَكَ مَسْجِدٌ فَحَيْثُمَا أَدْرَكَتْكَ الصَّلَاةُ فَصَلِّ".

753. (65) [1/235-ఏకీభవితం]

అబూ జ'ర్ (ర) కథనం: నేను ప్రవక్త (స) ను, 'ఓ ప్రవక్తా! అన్నిటి కంటే ముందు భూమిపై ఏ మస్జిద్ నిర్మించబడింది,' అని ప్రశ్నించాను. దానికి ప్రవక్త (స), మస్జిద్ అల్ హరామ్,' అని అన్నారు. 'ఆ తరువాత ఏ మస్జిద్!' అని నేనడిగాను. ప్రవక్త (స), 'మస్జిద్ అల్ అఖ్సా,' అని అన్నారు. మళ్ళీ నేను, 'ఈ రెంటి నిర్మాణంలో ఎంత తేడా ఉంది,' అని అడిగాను. ప్రవక్త (స), '40 సంవత్సరాలు,' అని అన్నారు. ఆ తరువాత ప్రవక్త (స) ఇప్పుడు భూమంతా మీ కోసం సజ్దా చేసే ప్రాంతమే, ఎక్కడ కోరితే అక్కడ నమా'జ్ చదువుకోవచ్చు,' అని అన్నారు. [86] (బు'ఖారీ, ముస్లిమ్)

=====

8 - بَابُ السَّتْرِ

8. ఆచ్ఛాదన

అంటే **మర్మాంగాన్ని కప్పి ఉంచటం** అత్యంత అవసరం. మానవులకు జంతువులకు ఉన్న తేడాల్లో ఇది ఒకటి. జంతువులు వస్త్రాలు ధరించి మర్మాంగాన్ని కప్పి ఉంచవు. కాని మానవుడు తన మర్మాంగాల్ని తప్పనిసరిగా కప్పి ఉంచుతాడు. అల్లాహ్ (త) వస్త్రాలను మానవులు ధరించటానికి సృష్టించాడు.

---

86) వివరణ-753: ఈ 'హదీసు' ద్వారా ఈ రెండు మస్జిదుల మధ్య 40 సంవత్సరాల తేడా ఉంది. ఇతర 'హదీసు'ల ద్వారా బైతుల్లాహ్‌ను నిర్మించినవారు ఇబ్రాహీమ్ మస్జిదె అఖ్సా నిర్మించినవారు సులైమాన్ (అ) అని ఉంది. 'ఈ రెంటి మధ్య వేల సంవత్సరాలు తేడా ఉంది. మరి 40 సంవత్స రాలు ఎలా అవుతుంది?' దీనికి సమాధానం ఏమిటంటే, 'అందరికంటే ముందు దీన్ని ఆదమ్ (అ) నిర్మించారు. ఆయన తరువాత ఆయన సంతానం బైతుల్లాహ్ నిర్మించిన 40 సంవత్సరాల తర్వాత మస్జిదె అఖ్సా నిర్మించారు. ఈవిధంగా 40 సంవ త్సరాలు తేడా సరైనదే.'

ఖుర్ఆన్‌లో ఇలా ఉంది, "ఓ ఆదమ్ సంతానమా! వాస్తవానికి మేము మీకొరకు వస్త్రాలను కల్పించాము, అవి మీ మర్మాంగాలను కప్పుతాయి మరియు మీకు అలంకార మిస్తాయి...." (సూ. అల్-అ'అరాఫ్, **7:26**)

ఆరాధనా సమయంలో వస్త్రాలు తప్పకుండా ధరించాలి. ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఆదేశం, "ఓ ఆదమ్ సంతానమా ప్రతి మస్జిద్‌లో (నమా'జ్‌లో) మీ వస్త్రాలంకరణ పట్ల శ్రద్ధ వహించండి...." (సూ. అల్-అ'అరాఫ్, **7:31**)

అకారణంగా నగ్నంగా నమా'జు చదివితే నమా'జు స్వీకరించబడదు.

ప్రవక్త (స) ప్రవచనం, "యుక్త వయస్సుకు చేరిన స్త్రీ యొక్క నమా'జు తలపై వస్త్రం లేకుండా స్వీకరించబడదు."

ప్రవక్త (స) ప్రవచనం, "ఎవ్వరూ నగ్నంగా బైతుల్లాహ్ తవాఫ్ చేయరాదు." అదేవిధంగా నమా'జ్ సమయంలో కూడా ఎవ్వరూ నగ్నంగా ఉండరాదు. ప్రవక్త (స) ప్రవచనం, "మీ రెప్పుడూ నగ్నంగా ఉండకండి. ఎందుకంటే మీకు వేరుకాని వారు మీవెంట ఉన్నారు. అయితే మలమూత్ర విసర్జన మరియు సంభోగ సమయాల్లో తప్ప." (తిర్మిజి')

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

754 [1] (متفق عليه) (236/1)

عَنْ عُمَرَ بْنِ أَبِيْ سَلَمَةَ قَالَ: رَأَيْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يُصَلِّيْ فِيْ ثَوْبٍ وَّاحِدٍ مُّشْتَمِلًا بِهِ فِيْ بَيْتِ أُمِّ سَلَمَةَ وَاضِعًا طَرَفَيْهِ عَلَى عَاتِقَيْهِ.

754. (1) [1/236-ఏకీభవితం]

'ఉమర్ బిన్ అబీ సలమహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఉమ్మె సలమహ్ ఇంటిలో ఒకే వస్త్రంలో నమా'జు చదువుతుండగా నేను చూశాను. ప్రవక్త (స) ఆ వస్త్రాన్ని ఎలా ధరించి ఉన్నారంటే, దాని రెండు మూలలు ప్రవక్త (స) రెండు భుజాలపై ఉన్నాయి. [87] (బు'ఖారీ, ముస్లిమ్)

755 [2] (متفق عليه) (236/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا يُصَلِّيَنَّ أَحَدُكُمْ فِيْ الثَّوْبِ الْوَاحِدِ لَيْسَ عَلَى عَاتِقَيْهِ مِنْهُ شَيْءٌ".

755. (2) [1/236-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఎవ్వరూ ఒక్క వస్త్రం ధరించి, రెండు భుజాలు కప్పకుండా నమా'జు చదవరాదు. అంటే భుజాలపై వస్త్రం ఉండాలి. [88] (బు'ఖారీ, ముస్లిమ్)

756 [3] (صحيح) (236/1)

وَعَنْهُ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "مَنْ صَلَّى فِيْ ثَوْبٍ وَاحِدٍ فَلْيُخَالِفْ بَيْنَ طَرَفَيْهِ". رَوَاهُ الْبُخَارِيُّ.

---

87) వివరణ-754: ముష్తమిల్, ఇష్తిమాల్, షమల్ అంటే కప్పటం, చుట్టుకోవటం అని అర్థం. అంటే వస్త్రాన్ని శరీరానికి చుట్టుకోవటం. ఇది రెండు విధాలుగా ఉంటుంది. **1.** శరీరాన్నంతా చేతులు కదపలేని విధంగా, చేతులు కదిపితే వస్త్రం తొలగిపోయేవిధంగా చుట్టుకోవడం, ఈ విధంగా వస్త్రం ధరించటాన్ని ప్రవక్త(స) వారించారు. అయితే కప్పుకొని, వస్త్రం తొలగిపోయే భయం లేకపోతే మరేం ఫరవాలేదు. ఈ 'హదీసు'లో ప్రవక్త(స) ఇష్తిమాల్ చేసి నమా'జు చదివారని ఉంది. దీని ద్వారా ఇష్తిమాల్ ధర్మసమ్మతమని తెలుస్తుంది. మరో 'హదీసు'లో ప్రవక్త(స) ఇష్తిమాల్ సమా నుండి వారించారు. ఇంకా ఒకవేళ తన ఇంటిలో ఒకే వస్త్రం కప్పుకొని నమా'జు చదివితే మరేం ఫరవాలేదు అని ప్రవచించారు. అయితే ఇష్తిమాల్ సమా చేయరాదు, వస్త్రం ఒకవేళ పొడవుగా ఉంటే, ఒక్క వస్త్రాన్నే ధరించి నమా'జుచేయటంలో తప్పులేదు. దాని రెండు మూలలు రెండు భుజాలపై ఉండేటట్లు చూసుకోవాలి. అయితే చేతులను బయటకు వదలి ధరించాలి. ఒకవేళ చిన్నదిగా ఉంటే నడుముకు కట్టుకోవాలి. ఇంకా యూదులను అనుసరించరాదు. ఎందుకంటే యూదులు చేతులు లోపలపెట్టి నమా'జు చదువుతారు.

88) వివరణ-755: అంటే ఒక వస్త్రాన్ని లుంగీగా కట్టుకుంటే, టవల్ ద్వారా భుజాలు కప్పుకొని నమా'జు చదవాలి. భుజాలపై ఏమీ కప్పకుండా నమా'జు చేయరాదు. కేవలం లుంగీ మాత్రమే ఉండి, పైన కప్పుకోవటానికి ఏమీ లేకపోతే అటువంటప్పుడు కేవలం లుంగీ ఉన్నా నమా'జు అయిపోతుంది.

756. (3) [1/236-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "ఒకే వస్త్రంలో నమా'జు చదివేవారు, వస్త్రం రెండు ప్రక్కలను మార్చివేయాలి అంటే కుడివైపు ఉన్నది ఎడమ భుజంపై, ఎడమవైపు ఉన్నది కుడి భుజంపై వేయాలి." (బు'ఖారీ)

757 [4] (متفق عليه) (236/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: صَلَّى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فِيْ خَمِيْصَةٍ لَهَا أَعْلَامٌ فَنَظَرَ إِلَى أَعْلَامِهَا نَظْرَةً فَلَمَّا انْصَرَفَ قَالَ: "اذْهَبُوْا بِخَمِيْصَتِيْ هَذِهِ إِلَى أَبِيْ جَهْمٍ وَأْتُوْنِيْ بِأَنْبِجَانِيَّةِ أَبِيْ جَهْمٍ فَإِنَّهَا أَلْهَتْنِيْ آنِفًا عَنْ صَلَاتِيْ".

وَفِيْ رِوَايَةٍ لِلْبُخَارِيِّ قَالَ: "كُنْتُ أَنْظُرُ إِلَى عَلَمِهَا وَأَنَا فِي الصَّلَاةِ فَأَخَافُ أَنْ يَّفْتِنَنِيْ".

757. (4) [1/236-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) పువ్వుల చిత్రం ఉన్న దుప్పటి ధరించి నమా'జు చదివారు. నమా'జులో ఆ పువ్వుల చిత్రాలపై దృష్టి పడింది. భక్తిశ్రద్ధలకు అంతరాయం కలిగింది. నమా'జు ముగించిన తర్వాత, 'ఈ చిత్రాలుగల దుప్పటిని అబూ జహమ్ వ్యాపారి వద్దకు తీసుకువెళ్ళి, దానికి బదులుగా సాధారణ దుప్పటి తీసుకురండి. ఈరంగు చిత్రాల దుప్పటి నన్ను నమా'జు పట్ల అశ్రద్ధకు గురిచేసింది,' అని అన్నారు. [89] (బు'ఖారీ, ముస్లిమ్)

బు'ఖారీలోని మరో ఉల్లేఖనంలో, "నమాజులో నేను ఆ పువ్వులవైపు చూశాను. దానివల్ల నమా'జులో అంతరాయం కలిగింది," అని ఉంది.

758 [5] (صحيح) (237/1)

وَعَنْ أَنَسٍ قَالَ: كَانَ قِرَامٌ لِعَائِشَةَ سَتَرَتْ بِهِ جَانِبَ بَيْتِهَا. فَقَالَ لَهَا النَّبِيُّ صلى الله عليه وسلم: "أَمِيْطِيْ عَنَّا قِرَامَكِ هَذَا فَإِنَّهُ لَا يَزَالُ تَصَاوِيْرُهُ تَعْرِضُ لِيْ فِيْ صَلَاتِيْ". رَوَاهُ الْبُخَارِيُّ.

89) వివరణ-757: ఈ 'హదీసు' ద్వారా నమా'జులో రంగులు, పువ్వులు, డిజైన్ల వస్త్రాలు ధరించరాదని తెలిసింది.

758. (5) [1/237-దృఢం]

అనస్ (ర) కథనం: 'ఆయి'షహ్ (ర) ఇంటిలోని ఒక మూల ఒక తెర అమర్చారు. ప్రవక్త (స) 'ఆయి'షహ్ (ర)తో నీవు నీ తెరను నా ముందు నుండి తొలగించు, ఎందుకంటే దానిపై ఉన్న బొమ్మలు నమా'జులో నాకు కనబడుతున్నాయి. దానివల్ల నమా'జులోని భక్తిశ్రద్ధల్లో అంతరాయం కలుగుతుంది అని అన్నారు. (బు'ఖారీ)

759 [6] (متفق عليه) (237/1)

وَعَنْ عُقْبَةَ بْنِ عَامِرٍ قَالَ: أُهْدِيَ لِرَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فَرُّوْجُ حَرِيْرٍ فَلَبِسَهُ ثُمَّ صَلَّى فِيْهِ ثُمَّ انْصَرَفَ فَنَزَعَهُ نَزْعًا شَدِيْدًا كَالْكَارِهِ لَهُ ثُمَّ قَالَ: "لَا يَنْبَغِيْ هَذَا لِلْمُتَّقِيْنَ.

759. (6) [1/237-ఏకీభవితం]

'ఉఖ్బహ్ బిన్ 'ఆమిర్ (ర) కథనం: ప్రవక్త (స)కు ఒక పట్టు జుబ్బ కానుకగా ఇవ్వబడింది. ప్రవక్త(స) దాన్ని ధరించి నమా'జు చదివారు. నమా'జు తర్వాత అసహ్యించుకుంటూ దాన్ని తొలగించారు. ఇంకా, "ఈ పట్టు వస్త్రాలు దైవభీతి పరులకు తగవు," అని అన్నారు. [90] (బు'ఖారీ, ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

760 [7] (حسن) (237/1)

عَنْ سَلَمَةَ بْنِ الْأَكْوَعِ قَالَ: قُلْتُ: يَا رَسُوْلَ اللهِ إِنِّيْ رَجُلٌ أَصِيْدُ أَفَأُصَلِّيْ فِي الْقَمِيْصِ الْوَاحِدِ؟ قَالَ: نَعَمْ وَأَزْرُرْهُ وَلَوْ بِشَوْكَةٍ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَرَوَى النَّسَائِيُّ نَحْوَهُ.

760. (7) [1/237-ప్రామాణికం]

90) వివరణ-759: అకీదర్ రాజు ప్రవక్త (స)కు కానుకగా పంపాడు. ప్రవక్త (స) కానుకలు స్వీకరించేవారు. దాన్ని ధరించి నమా'జు చదివారు. కాని అది పట్టు కావటం వల్ల ప్రవక్త (స) అసహ్యించుకున్నారు. నమా'జు తర్వాత దాన్ని తీసివేశారు. ఇంకా పట్టు వస్త్రాలు దైవ భీతిపరులకు తగవు,' అని అన్నారు. అప్పటికి ఇంకా పట్టు పురుషులకు నిషిద్ధం కాలేదు. ఆ తరువాత పట్టు వస్త్రాలు పురుషులకు నిషేధించబడ్డాయి.

సలమహ్ బిన్ అక్వ' (ర) కథనం: నేను ప్రవక్త (స) ను, 'ఓ ప్రవక్తా! నేను వేటగాడిని, నేను ఒక ఖమీస్'లో నమా'జు చదవ వచ్చా,' అని విన్నవించుకున్నాను. దానికి ప్రవక్త (స), 'అవును, ముళ్ళతో నైనా గుండీ పెట్టుకో,' అని అన్నారు. (అబూ దావూ'ద్, నసాయి')

761 [8] (ضعيف) (237/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: بَيْنَمَا رَجُلٌ يُّصَلِّيْ مُسْبِلٌ إِزَارَهُ. قَالَ لَهُ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اِذْهَبْ فَتَوَضَّأْ". فَذَهَبَ وَتَوَضَّأَ ثُمَّ جَاءَ. فَقَالَ رَجُلٌ: يَا رَسُوْلَ اللهِ مَا لَكَ أَمَرْتَهُ أَنْ يَّتَوَضَّأَ؟ قَالَ: "إِنَّهُ كَانَ يُصَلِّيْ وَهُوَ مُسْبِلٌ إِزَارَهُ وَإِنَّ اللهَ تعالى لَا يَقْبَلُ صَلَاةَ رَجُلٍ مُسْبِلٍ إِزَارَهُ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

761. (8) [1/237-బలహీనం]

అబూ హురైరహ్ (ర) కథనం: ఒక వ్యక్తి చీల మండల కంటే క్రింద లుంగీ వ్రేలాడ గట్టి నమా'జు చదవసాగాడు. ప్రవక్త (స) అతన్ని, 'వెళ్ళి వు'దూ చేసిరా, వు'దూ చేసిరా,' అని అన్నారు. ఒక వ్యక్తి, ఓ ప్రవక్తా! అతన్ని వు'జూ చేయమని ఎందుకు ఆదేశించారు,' అని విన్నవించుకున్నాడు. దానికి ప్రవక్త (స), 'ఇతడు చీలమండల క్రింద లుంగీ వ్రేలాడ గట్టి నమా'జు చేస్తుండే వాడు. అల్లాహ్ చీల మండల క్రింద వస్త్రాన్ని వ్రేలాడగట్టి చదవబడే నమా'జు స్వీకరించడు' అని అన్నారు. [91] (అబూ దావూ'ద్)

762 [9] (صحيح) (238/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا تُقْبَلُ صَلَاةُ حَائِضٍ إِلَّا بِخِمَارٍ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ.

762. (9) [1/238-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "యుక్త వయస్సుకు చేరిన స్త్రీ నమా'జు తలపై దుపట్టా కప్పకుండా స్వీకరించబడదు." [92] (అబూ దావూ'ద్, తిర్మిజి')

763 [10] (ضعيف) (238/1)

وَعَنْ أُمِّ سَلَمَةَ أَنَّهَا سَأَلَتْ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم: أَتُصَلِّيْ الْمَرْأَةُ فِيْ دِرْعٍ وَّخِمَارٍ لَيْسَ عَلَيْهَا إِزَارٌ؟ قَالَ: "إِذَا كَانَ الدِّرْعُ سَابِغًا يُّغَطِّيْ ظُهُوْرَ قَدَمَيْهَا". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَذَكَرَ جَمَاعَةً وَّقَفُوْهُ عَلَى أُمِّ سَلَمَةَ.

763. (10) [1/238-బలహీనం]

ఉమ్మె సలమహ్ (ర) కథనం: ప్రవక్త (స)ను, 'స్త్రీ ఒక ఖమీసు', ఒక దుపట్టాతో నమా'జు చదవవచ్చా?' అని అడిగాను. దానికి ప్రవక్త (స), 'ఒకవేళ ఖమీసు' రెండు పాదాల వెనుక భాగాన్ని కప్పివేసేటంత పొడవుగా ఉంటే, ఒక్క ఖమీసు'లో నమా'జు చదవ వచ్చు. శరీరం కప్పటం అసలు ఉద్దేశం. వస్త్రాల సంఖ్య కాదు అని ప్రవచించారు.' (అబూ దావూ'ద్)

764 [11] (حسن) (238/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: نَهَى عَنِ السَّدْلِ فِيْ الصَّلَاةِ وَأَنْ يُّغَطِّيَ الرَّجُلُ فَاهُ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ.

764. (11) [1/238-ప్రామాణికం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) సద్ల్ చేయటాన్ని నిషేధించారు. అంటే నమా'జు చదివి నప్పుడు ముఖం కప్పుకోవటం. [93] (అబూ దావూ'ద్, తిర్మిజి')

---

91) వివరణ-761: ఈ 'హదీసు' ద్వారా చీలమండల క్రింద షరాయి, ప్యాంటు, లుంగీ కట్టి చదివేవాడి నమా'జు స్వీకరించబడదని తెలిసింది. అటువంటి వ్యక్తిని మళ్ళి వు'జూ చేయమని ఆదేశించాలి.

92) వివరణ-762: అంటే యుక్త వయస్సుకు చేరిన స్త్రీ తల దుపట్టాతో కప్పుకొని నమా'జు చేయాలి. ఒకవేళ తలపై ఏమీ లేకుండా నమా'జు చదివితే నమా'జు స్వీకరించబడదు. చలామణిలో ఉన్న పలుచని వస్త్రం ఓణ్ణి చెల్లదు.

93) వివరణ-764: *సద్ల్* అంటే వస్త్రం వ్రేలాడగట్టటం. నమా'జులో *సద్ల్* అంటే తలపై దుప్పటి, కమీజు వేసు కొని కుడి, ఎడమవైపు లేదా ఒక భుజంపై వేసుకొని వ్రేలాడుతూ ఉండగా, భుజాలు, కడుపు, వీపు మరియు రెండుచేతులు తెరచిఉండి నమా'జు చదవటం నుండి

765 [12] (صحيح) (238/1)

وَعَنْ شَدَّادِ بْنِ أَوْسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "خَالِفُوْا الْيَهُوْدَ فَإِنَّهُمْ لَا يُصَلُّوْنَ فِيْ نِعَالِهِمْ وَلَا خِفَافِهِمْ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

765. (12) [1/238-దృఢం]

షద్దాద్ బిన్ ఔస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "యూదులను వ్యతిరేకించండి. ఎందుకంటే యూదులు చెప్పులు, మేజోళ్ళతో నమా'జు చదవరు. అంటే పరిశుభ్రమైన బూట్లు, మేజోళ్ళతో నమా'జు చదవండి." (అబూ దావూ'ద్)

766 [13] (صحيح) (238/1)

وعَنْ أَبِيْ سَعِيْدُ الْخُدْرِيِّ قَالَ: بَيْنَمَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُصَلِّيْ بِأَصْحَابِهِ إِذْ خَلَعَ نَعْلَيْهِ فَوَضَعَهُمَا عَنْ يَسَارِهِ فَلَمَّا رَأَى ذَلِكَ الْقَوْمُ أَلْقُوْا نِعَالَهُمْ فَلَمَّا قَضَى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم صَلَاتَهُ قَالَ: "مَا حَمَلَكُمْ عَلَى إِلْقَائِكُمْ نِعَالَكُمْ؟" قَالُوْا: رَأَيْنَاكَ أَلْقَيْتَ نَعْلَيْكَ فَأَلْقَيْنَا نِعَالَنَا. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ جِبْرِيْلَ أَتَانِيْ فَأَخْبَرَنِيْ أَنَّ فِيْهِمَا قَذَرًا إِذَا جَاءَ أَحَدُكُمْ إِلَى الْمَسْجِدِ فَلْيَنْظُرْ فَإِنْ رَأَى فِيْ نَعْلَيْهِ قَذَرًا أَوْ أَذًى فَلْيَمْسَحْهُ وَلْيُصَلِّ فِيْهِمَا". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالدَّارِمِيُّ.

766. (13) [1/238-దృఢం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: ప్రవక్త (స) చెప్పులు ధరించి నమా'జు చదివించసాగారు. నమా'జులోనే ప్రవక్త (స) తన చెప్పులను తీసి ఎడమవైపు పెట్టారు. అది చూసిన అనుచరులు కూడా తమ చెప్పులను తీసివేశారు. నమా'జు ముగిసిన తర్వాత, 'మీరెందుకు చెప్పులు తీసివేశారు,' అని అడిగారు. దానికి వారు, 'తమరు తీయటం చూసి మేము కూడా తీసివేశామని అన్నారు.' అప్పుడు ప్రవక్త (స) నమా'జులో నా వద్దకు జిబ్రీల్ వచ్చి, 'చెప్పులకు అశుద్ధం అంటుకొని ఉంది, వాటిని తీసివేయమని,' చెప్పారు. అందువల్ల నేను నా చెప్పులను తీసివేశాను. మీలో ఎవరైనా నమా'జు చదవటానికి మస్జిదుకు వస్తే, తన చెప్పులను చూసుకోవాలి. ఏదైనా అశుద్ధం అంటుకొని ఉంటే, దాన్ని తుడిచి శుభ్రం చేసుకొని నమా'జు చదవాలి,' అని అన్నారు. (అబూ దావూద్, తిర్మిజి')

767 [14] (صحيح) (239/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا صَلَّى أَحَدُكُمْ فَلَا يَضَعْ نَعْلَيْهِ عَنْ يَمِيْنِهِ وَلَا عَنْ يَسَارِهِ فَتَكُوْنُ عَنْ يَّمِيْنِ غَيْرِهِ إِلَّا أَنْ لَا يَكُوْنَ عَنْ يَسَارِهِ أَحَدٌ وَّلْيَضَعْهُمَا بَيْنَ رِجْلَيْهِ". وَفِيْ رِوَايَةٍ: "أَوْ لِيُصَلِّ فِيْهِمَا". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَرَوَى ابْنُ مَاجَهُ مَعْنَاهُ.

767. (14) [1/239-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీలో ఎవరైనా మస్జిద్‌లో నమా'జు చదవడానికి వస్తే, తన చెప్పులను కుడిప్రక్కన ఉంచకూడదు. ఎడమ ప్రక్కన ఉంచకూడదు. చెప్పులను రెండు కాళ్ళమధ్య లేదా చెప్పులు ధరించి నమా'జు చదవాలి." (అబూ దావూ'ద్, ఇబ్నె మాజహ్)

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

768 [15] (صحيح) (239/1)

عَنْ أَبِيْ سَعِيْدِ الْخُدْرِيِّ قَالَ: دَخَلْتُ عَلَى النَّبِيِّ صلى الله عليه وسلم فَرَأَيْتُهُ يُصَلِّيْ عَلَى حَصِيْرٍ يَّسْجُدُ عَلَيْهِ. قَالَ: وَرَأَيْتُهُ يُصَلِّيْ فِيْ ثَوْبٍ وَّاحِدٍ مُتَوَشِّحًا بِهِ. رَوَاهُ مُسْلِمٌ.

768. (15) [1/239-దృఢం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: నేను ప్రవక్త (స) వద్దకు వెళ్ళాను. అప్పుడు ప్రవక్త (స) ఒక చాపపై

ప్రవక్త(స) వారించారు. ఎందుకంటే ఇది యూదుల సాంప్రదాయం. యూదుల సాంప్రదాయానికి దూరంగా ఉండటం తప్పనిసరి. అదేవిధంగా దుప్పటి, కంబళి కప్పుకొని నమా'జు చదవటాన్ని వారించారు. ఎందుకంటే దాని వల్ల ముఖం కప్పబడుతుంది. మనిషి సరిగా పఠించలేడు. సాధారణంగా ఇలా ద్వేషాన్ని వ్యక్తం చేయడం జరుగుతుంది. మనిషి నమా'జు చదివినపుడు అల్లాహ్ (త) ముందు ఉంటాడు. అల్లాహ్ (త) ముందు ఈ విధంగా నిలబడరాదు. అందువల్ల దీన్ని మనం వ్యతిరేకించాలి.

నమా'జు చేస్తూ దానిపై సజ్దా చేస్తున్నారు. ఇంకా ఒక వస్త్రం ధరించి అంటే చుట్టుకొని ఉన్నారు. [94] (ముస్లిమ్)

769 [16] (صحيح) (239/1)

وَعَنْ عَمْرِو بْنِ شُعَيْبٍ عَنْ أَبِيْهِ عَنْ جَدِّهِ قَالَ: رَأَيْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يُصَلِّيْ حَافِيًا وَّمُنْتَعِلًا. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

769. (16) [1/239-దృఢం]

'అమ్ర్ బిన్ షు'ఐబ్ తన తండ్రి తాతల ద్వారా కథనం: "నేను ప్రవక్త (స) ను ఒక్కోసారి చెప్పులతో, ఒక్కోసారి చెప్పులు లేకుండా నమా'జు చదవడం చూశాను." (అబూ దావూ'ద్)

770 [17] (صحيح) (240/1)

وَعَنْ مُّحَمَّدِ بْنِ الْمُنْكَدِرِ قَالَ: صَلَّى جَابِرٌ فِيْ إِزَارٍ قَدْ عَقَدَهُ مِنْ قِبَلِ قَفَاهُ وَثِيَابُهُ مَوْضُوْعَةٌ عَلَى الْمِشْجَبِ. قَالَ لَهُ قَائِلٌ تُصَلِّيْ فِيْ إِزَارٍ وَاحِدٍ. فَقَالَ إِنَّمَا صَنَعْتُ ذَلِكَ لِيُرَانِيْ أَحْمَقُ مِثْلُكَ وَأَيُّنَا كَانَ لَهُ ثَوْبَانِ عَلَى عَهْدِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. رَوَاهُ الْبُخَارِيُّ.

770. (17) [1/240-దృఢం]

ము'హమ్మద్ బిన్ మున్‌కదిర్ (ర) కథనం: జాబిర్ (ర) ఒక్క లుంగీలో నమా'జు చదివారు. దాన్ని మెడకు కట్టి ఉంచారు. ఇంకా అతని వద్ద వేరే బట్టలు కూడా ఉన్నాయి. ఒక వ్యక్తి, 'మీరు ఒక్క వస్త్రంలో నమా'జు చదువుతున్నారు,' అని అన్నాడు. దానికి జాబిర్ (ర), 'నేను మీలాంటి అజ్ఞానులకు చూపించ టానికే ఇలా చదివాను, ప్రవక్త (స) కాలంలో ఎవరివద్ద రెండుజతలు ఉండేవి?" అని అన్నారు. [95] (బు'ఖారీ)

771 [18] (ضعيف) (240/1)

وَعَنْ أُبَيِّ بْنِ كَعْبٍ قَالَ: الصَّلَاةُ فِيْ الثَّوْبِ الْوَاحِدِ سُنَّةٌ كُنَّا نَفْعَلُهُ مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. وَلَا يُعَابُ عَلَيْنَا. فَقَالَ ابْنُ مَسْعُوْدٍ: إِنَّمَا كَانَ ذَاكَ إِذْ كَانَ فِيْ الثِّيَابِ قِلَّةٌ فَأَمَّا إِذْ وَسَّعَ اللهُ فَالصَّلَاةُ فِيْ الثَّوْبَيْنِ أَزْكَى. رَوَاهُ أَحْمَدُ.

771. (18) [1/240-బలహీనం]

ఉబయ్ బిన్ క'అబ్ (ర) కథనం: ఒక్క వస్త్రంలో నమా'జు చదవటం ప్రవక్త (స) సాంప్రదాయం. మేము ఒక్క వస్త్రంలోనే ప్రవక్త (స)తో కలసి నమా'జు చదివే వాళ్ళం. మమ్మల్ని ఎవ్వరూ అభ్యంతరం చేసేవారు కాదు. అయితే 'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) అన్నారు, 'బట్టలు తక్కువగా ఉండటం వల్ల అలా జరిగేది. కాని అల్లాహ్ (త) అధికంగా అనుగ్రహించ టంతో రెండు దుస్తుల్లో నమా'జు చదవటం మంచి దనిపించింది.' (అ'హ్మద్)

=====

9- بَابُ السُّتْرَةِ

9. అడ్డుతెర (సుత్రహ్) అధ్యాయము

సుత్రహ్ అంటే అడ్డుతెర అని అర్థం. ఇక్కడ సుత్రహ్ అంటే మైదానంలో నమా'జు చదివినప్పుడు, ముందు నుండి ఎవరైనా వెళ్ళవచ్చునే భయం ఉన్నప్పుడు మీరు మీ ముందు బెత్తంగాని, చేతికర్రగాని, ఏదైనా వస్తువును గాని ఉంచుకోండి. దీనివల్ల మీ ముందు నుండి వెళ్ళే వ్యక్తి పాపానికి గురికాడు, మీ నమా'జుల్లోనూ అంతరాయం కలుగదు. ఒకవేళ మీరు సుత్రాగా ఏ వస్తువునైనా ఉంచకుంటే, ఎవరైనా మీ ముందు నుండి వెళితే మీ నమా'జుకు అంతరాయం కలుగుతుంది. దానివల్ల అతనికి పాపం చుట్టు కుంటుంది. ఒకవేళ అతనికి దాని పాపం తెలిస్తే 100 సంవత్సరాల వరకు వేచి ఉంటాడు గాని, నమా'జీ ముందు నుండి వెళ్ళడు. నమా'జులో ఎవరైనా మీ ముందు నుండి వెళ్ళే ప్రయత్నం చేస్తే, అతన్ని సైగచేసి ఆపండి. ఒకవేళ వినకపోతే చేత్తో అడ్డుకోండి. ఒకవేళ మీ ముందు చెట్టుగాని, స్తంభంగాని ఉంటే అదే

---

94) వివరణ-768: ఈ 'హదీసు' ద్వారా చాప, వస్త్రం, గోనెసంచి మొదలైన వాటిపై నమా'జు చదవవచ్చని తెలిసింది.

95) వివరణ-770: అంటే ఒక్క వస్త్రంతో కూడా నమా'జు చదవ వచ్చును.

సుత్రహ్ అవుతుంది. వేరే సుత్రహ్ ఉంచవలసిన అవసరం లేదు.

ఒకవేళ ఇమామ్ ముందు సుత్రహ్ ఉంటే, అది అందరి సుత్రహ్ గా సరిపోతుంది. ప్రతిఒక్కరికి ఒక సుత్రహ్ అవసరం లేదు. ఇమామ్ ముందు సుత్రహ్ ఉండగా ముఖ్తదీ ముందు నుండి ఎవరైనా వెళితే ఎటువంటి అభ్యంతరం లేదు. ఎందుకంటే ఇమామ్ యొక్క సుత్రహ్ అందరికీ వర్తిస్తుంది. దీన్ని గురించి క్రింది 'హదీసు'లు పేర్కొనబడ్డాయి.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

772 [1] (صحيح) (241/1)

عَنِ ابْنِ عُمَرَ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يَغْدُوْ إِلَى الْمُصَلى وَالْعَنَزَةُ بَيْنَ يَدَيْهِ تُحْمَلُ وَتُنْصَبُ بِالْمُصَلّى بَيْنَ يَدَيْهِ فَيُصَلِّيْ إِلَيْهَا. رَوَاهُ الْبُخَارِيُّ.

772. (1) [1/24-దృఢం]

ఇబ్నె 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ఉదయం ప్రారంభ సమయంలో 'ఈద్గాహ్‌లో నమా'జు చదవ టానికి వెళ్ళినపుడు, ఒక బల్లెం తీసుకుని వెళ్ళే వారు. 'ఈద్గాహ్‌లో దానిని ఖిబ్లవైపు నిలబెట్టి, దాని వైపు నమా'జు చదివేవారు. [96] (బు'ఖారీ)

773 [2] (متفق عليه) (241/1)

وَعَنْ أَبِيْ جُحَيْفَةَ قَالَ: رَأَيْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم بِمَكَّةَ وَهُوَ بِالْأَبْطَحِ فِيْ قُبَّةٍ حَمْرَاءٍ مِنْ أَدَمٍ وَرَأَيْتُ بِلَالًا أَخَذَ وُضُوْءَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. وَرَأَيْتُ النَّاسَ يَبْتَدِرُوْنَ ذَاكَ الْوُضُوْءَ فَمَنْ أَصَابَ مِنْهُ شَيْئًا تَمَسَّحَ بِهِ وَمَنْ لَمْ يُصِبْ مِنْهُ شَيْئًا أَخَذَ مِنْ بَلَلِ يَدِ صَاحِبِهِ. ثُمَّ رَأَيْتُ بِلَالًا أَخَذَ عَنَزَةً فَرَكَزَهَا. وَخَرَجَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فِيْ حُلَّةٍ حَمْرَاءَ مُشَمِّرًا صَلَّى إِلَى الْعَنَزَةِ بِالنَّاسِ رَكْعَتَيْنِ. وَرَأَيْتُ النَّاسَ وَالدَّوَابَّ يَمُرُّوْنَ بَيْنَ يَدَيِ الْعَنَزَةِ.

773. (2) [1/241-ఏకీభవితం]

అబూ జు'హైఫ (ర) కథనం: నేను మక్కహ్ లో ప్రవక్త (స)ను అబ్'తహ్‌లో చర్మపు ఎర్రని ఖైమలో ఉండటం చూశాను. ఇంకా బిలాల్(ర) ప్రవక్త(స) వు'దూ చేయగా మిగిలిన నీటిని పట్టుకొని ఉండటం, ప్రజలు ఆ నీటిని పొందటానికి పరిగెత్తి వస్తూ, ఒకరిపై ఒకరు పోటీపడుతూ ఆ నీళ్ళు దొరికిన వారు ఆ నీటిని తమ ముఖాలకు, చేతులకు పులుముకుంటున్నారు. దొరకని వారు తన మిత్రుని తడి చేతులను తన చేతులతో తుడుచుకుంటూ ఉండగా చూశాను. ఆ తరువాత బిలాల్ (ర) ఒక బల్లాన్ని తీసుకొని వచ్చి పాతిపెట్టారు. అనంతరం ప్రవక్త (స) ఎర్రని దుస్తులు ధరించి వచ్చారు, బల్లెం వైపు నిలబడి రెండు రకాతులు నమా'జు చదివించారు. ఆ సమయంలో ప్రజలు, జంతువులు బల్లెం ముందు నుండి వస్తూపోతూ ఉండటం నేను చూశాను." [97] (బు'ఖారీ, ముస్లిమ్)

774 [3] (متفق عليه) (241/1)

وَعَنْ نَّافِعٍ عَنِ ابْنِ عُمَرَ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم كَانَ يَعْرُضُ رَاحِلَتَهُ فَيُصَلِّيْ إِلَيْهَا. وَزَادَ الْبُخَارِيُّ قُلْتُ: أَفَرَأَيْتَ إِذَا

96) వివరణ-772: అంటే పండుగ నమా'జులు విశాలమైన మైదానంలో జరిగేవి. గోడ మొదలైనవేవీ ఉండేవి కావు. ప్రవక్త (స) సేవకులు ప్రవక్త (స) ఆదేశంపై బల్లెం తీసుకొని వచ్చి, 'ఈద్గాహ్‌లో ప్రవక్త (స) ముసల్లా ముందు ఖిబ్లవైపు దానిని సుత్రాగా నిలబెట్టేవారు. ప్రవక్త (స) దానివైపు నమా'జు చదివించే వారు. బల్లెం వల్ల మరో లాభం ఏమిటంటే, పాములను తేళ్ళను చంపవచ్చును. రాళ్ళు, పెడ్డలు త్రవ్వవచ్చును.

97) వివరణ-773: మక్కహ్ కు సమీపంలో అబ్'తహ్ అనే ఒక కాలువ ఉంది. ఇది మినా మార్గంలో ఉంది. దీన్ని ము'హ్‌సిబ్ లేక బ'త్హా అని కూడా అంటారు. ఈ కాలువలో ఇసుక కంకరరాళ్ళు ఉండటం వల్ల దీనికి బ'త్హా అనే పేరు వచ్చింది. హిల్ల అంటే ఒకే రంగు గల రెండు దుస్తులు, లుంగీ, పైజామా. అవి తెల్లవీ గానీ లేదా ఎర్రవీ గానీ కావచ్చు. ఈ 'హదీస్' ద్వారా, పురుషులు ఎర్రని దుస్తులు ధరించవచ్చుని తెలు స్తుంది. కొన్ని రివాయత్లలో పురుషులు ఎర్రని దుస్తులు ధరించ రాదని ఉంది. బహుశా ఆ'హదీస్' దీనివల్ల రద్దయిఉండ వచ్చు. సుత్రా ఉంటే ముందు నుండి మనుషులు, జంతువులు అటూ ఇటూ తిరగటంలో అభ్యంతరం లేదు.

هَبَّتِ الرِّكَابُ. قَالَ: كَانَ يَأْخُذُ الرَّحْلَ فَيُعَدِّلُهُ فَيُصَلِّيْ إِلَى آخِرَتِهِ.

774. (3) [1/241-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ ద్వారా నా'ఫె కథనం: ప్రవక్త (స) ఒక్కోసారి తన ఒంటెను సుత్రాగా ముందు కూర్చో బెట్టి దానివైపు నమా'జు చదివేవారు. (బు'ఖారీ, ముస్లిమ్)

బు'ఖారీలోని మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది, "నా'ఫె కథనం: 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్‌ను నేను, 'ఒకవేళ ఈ ఒంటె మేతకు లేదా నీళ్ళకు వెళ్ళిపోతే, తమరు (స) దేన్ని సుత్రాగా చేసుకునే వారు,' అని అడిగాను. దానికి అతను, 'అటువంటప్పుడు కళ్లెం సరిచేసి ఉంచుకుని, దాన్ని సుత్రాగా చేసుకొని నమాజు చదివే వాడిని,' అని అన్నారు.

775 [4] (صحيح) (242/1)

وَعَنْ طَلْحَةَ بْنِ عُبَيْدِ اللهِ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا وَضَعَ أَحَدُكُمْ بَيْنَ يَدَيْهِ مِثْلَ مُؤَخِّرَةِ الرَّحْلِ فَلْيُصَلِّ وَلَا يُبَالِ مَنْ مَرَّ وَرَاءَ ذَلِكَ". رَوَاهُ مُسْلِمٌ.

775. (4) [1/242-దృఢం]

'తల్'హా బిన్ 'ఉబైదుల్లాహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీలో ఎవరైనా తన ముందు మావటి వెనుక భాగం కర్రలాంటి ఎత్తైన వస్తువును సుత్రాగా ఉంచుకొని నమా'జు చదివితే ముందు నుండి ఎవరు వెళ్ళినా ఫర్వాలేదు. అంటే, నమా'జు చదువు తున్నవారికి లేదా ముందు నుండి వెళ్ళేవారికి ఎటు వంటి అభ్యంతరం లేదు. (ముస్లిమ్)

776 [5] (متفق عليه) (242/1)

وَعَنْ أَبِيْ جُهَيْمٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَوْ يَعْلَمُ الْمَارُّ بَيْنَ يَدَيِ الْمُصَلِّيْ مَاذَا عَلَيْهِ لَكَانَ أَنْ يَّقِفَ أَرْبَعِيْنَ خَيْرًا لَّهُ مِنْ أَنْ يَّمُرَّ بَيْنَ يَدَيْهِ". قَالَ أَبُوْ النَّضْرِ: لَا أَدْرِيْ قَالَ: "أَرْبَعِيْنَ يَوْمًا أَوْ شَهْرًا أَوْ سَنَةً".

776. (5) [1/242-ఏకీభవితం]

అబూ జుహైమ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నమా'జు చదివేవాడి ముందు నుండి వెళ్ళేవారు అలా వెళ్ళడం వల్ల కలిగే పాపం గురించి తెలిస్తే, వారు, 40 వరకు వేచి ఉండడమే మేలనుకుంటారు.

అబూ నద్ర్ (ర) కథనం: నలభై అంటే ఏమిటో నాకు తెలియదు 40 రోజులు, లేదా 40 నెలలు లేదా 40 సంవ త్సరాలు కావచ్చు." (బు'ఖారీ, ముస్లిమ్)

777 [6] (صحيح) (242/1)

وَعَنْ أَبِيْ سَعِيْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا صَلَّى أَحَدُكُمْ إِلَى شَيْءٍ يَسْتُرُهُ مِنَ النَّاسِ فَأَرَادَ أَحَدٌ أَنْ يَّجْتَازَ بَيْنَ يَدَيْهِ فَلْيَدْفَعْهُ فَإِنْ أَبَى فَلْيُقَاتِلْهُ فَإِنَّمَا هُوَ شَيْطَانٌ". هَذَا لَفْظُ الْبُخَارِيِّ وَلِمُسْلِمٍ مَعْنَاهُ.

777. (6) [1/242-దృఢం]

అబూ స'యీద్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీలో ఎవరైనా తన ముందు ఏదైనా వస్తువు ఉంచి నమా'జు చదువుతున్నప్పటికీ, అతని ముందు నుండి ఎవరైనా వెళ్ళదలచుకుంటే, నమా'జు చదివే వ్యక్తి అతన్ని ఆపాలి, అయినా ఆ వ్యక్తి వినకపోతే కఠినంగా వ్యవహ రించి ఎలాగైనా ఆపాలి. ఎందుకంటే ఆ వెళ్ళేవాడు తల బిరుసుతనం గల షై'తాన్ వంటి వాడు. [98] (బు'ఖారీ, ముస్లిమ్)

778 [7] (صحيح) (242/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "تَقْطَعُ الصَّلَاةُ الْمَرْأَةُ وَالْحِمَارُ وَالْكَلْبُ. وَبَقِيَّ ذَلِكَ مِثْلُ مُؤَخِّرَةِ الرَّحْلِ". رَوَاهُ مُسْلِمٌ.

778. (7) [1/242-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నమా'జు చదువుతున్న వ్యక్తి ముందు నుండి స్త్రీలు, గాడిదలు, కుక్కలు వెళితే నమా'జుకు అంతరాయం కలుగుతుంది. మావటి వెనుక భాగం కర్రలాంటి

98) వివరణ-777: అంటే కఠినంగా వ్యవహరిస్తూ అతన్ని ఆపాలి. అటువంటి వ్యక్తి చాలా నీచుడు, షై'తాన్ వంటివాడు.

వస్తువు ముందు ఉంచుకుంటే, నమా'జుకు అంత రాయం కలుగదు." [99] (ముస్లిమ్)

779 [8] (متفق عليه) (242/1)

وَعَنْ عَائِشَةَ قَالَتْ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يُصَلِّي مِنَ اللَّيْلِ وَأَنَا مُعْتَرِضَةٌ بَيْنَهُ وَبَيْنَ الْقِبْلَةِ كَاعْتِرَاضِ الْجَنَازَةِ.

779. (8) [1/242-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (ర) రాత్రి పూట నమా'జు చదివేవారు. అప్పుడు నేను ఆయనకు ఖిబ్లాకు మధ్య జనా'జహ్ వలే పడుకొని ఉండే దాన్ని. [100] (బు'ఖారీ, ముస్లిమ్)

780 [9] (متفق عليه) (243/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: أَقْبَلْتُ رَاكِبًا عَلَى أَتَانٍ وَأَنَا يَوْمَئِذٍ قَدْ نَاهَزْتُ الْاِحْتِلَامَ وَرَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُصَلِّي بِالنَّاسِ بِمِنًى إِلَى غَيْرِ جِدَارٍ فَمَرَرْتُ بَيْنَ يَدَيْ الصَّفِّ فَنَزَلْتُ فَأَرْسَلْتُ الْأَتَانَ تَرْتَعُ وَدَخَلْتُ فِي الصَّفِّ فَلَمْ يُنْكِرْ ذَلِكَ عَلَى أَحَدٍ

780. (9) [1/243-ఏకీభవితం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: నేనొకసారి గాడిదపై ఎక్కి వచ్చాను. అప్పుడు నేను యుక్త వయస్సుకు చేరుకో బోతున్నాను. ప్రవక్త (స) మినాలో ప్రజలకు నమా'జు చదివిస్తున్నారు. అప్పుడు అక్కడ సుత్రా ఏమీ లేదు. నేను ముఖ్తదీల పంక్తి ముందు కొంత దూరం వెళ్ళి, గాడిదపై నుండి దిగి, గాడిదను మేయ డానికి వదలివేసి, పంక్తిలో కలసి పోయాను. దీనిపై నాకు ఎవ్వరూ ఏమీ అనలేదు. [101] (బు'ఖారీ, ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

781 [10] (ضعيف) (243/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا صَلَّى أَحَدُكُمْ فَلْيَجْعَلْ تِلْقَاءَ وَجْهِهِ شَيْئًا فَإِنْ لَمْ يَجِدْ فَلْيَنْصِبْ عَصَاهُ فَإِنْ لَمْ يَكُنْ مَعَهُ عَصًى فَلْيَخُطَّ خَطًّا ثُمَّ لَا يَضُرُّهُ مَا مَرَّ أَمَامَهُ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهْ.

781. (10) [1/243-బలహీనం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీలో ఎవరైనా నమా'జు చదివినపుడు, తన ముందు ఏదైనా వస్తువు ఉంచుకోవాలి. ఏదీ దొరక్క పోతే చేతికర్ర అయినా పెట్టుకోవాలి. ఒకవేళ చేతి కర్ర కూడా లేకపోతే నేలపై గీత అయినా గీసుకోవాలి. ముందు నుండి ఎవరు వెళ్ళినా అతని నమా'జుకు ఎటువంటి అంతరాయం కలుగదు. (అబూ దావూ'ద్, ఇబ్నె మాజహ్)

782 [11] (صحيح) (243/1)

وَعَنْ سَهْلِ بْنِ أَبِيْ حَثْمَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا صَلَّى أَحَدُكُمْ إِلَى سُتْرَةٍ فَلْيَدْنُ مِنْهَا لَا يَقْطَعُ الشَّيْطَانُ عَلَيْهِ صَلَاتَهُ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

782. (11) [1/243-దృఢం]

సహల్ బిన్ అబీ 'హస'మహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీలో ఎవరైనా సుత్రా వైపు నమా'జు చదివితే, సుత్రాకు దగ్గరగా నిలబడాలి. షై'తాన్, అల్లరి మూకలు అతని నమా'జును అంతరాయం కలిగించలేరు." (అబూ దావూ'ద్)

83 [12] (ضعيف) (243/1)

---

99) వివరణ-778: అంటే నమా'జు చదివే వ్యక్తి తన ముందు సుత్రా ఉంచుకోకపోతే ఈ ముగ్గురూ ముందు నుండి వెళ్ళడం వల్ల నమా'జులోని భక్తిశ్రద్ధలు లోపిస్తాయి. స్త్రీవల్ల సరాసరి, వినాశమే. గాడిదలో షై'తాన్ ఉంటాడు, కుక్క అపరిశుద్ధ జంతువు. అంటే నమా'జు పూర్తిగా భంగం కాదు, భక్తిశ్రద్ధలు లోపిస్తాయి.

100) వివరణ-779: నమా'జు చదివినపుడు ముందు తన భార్య కూర్చుని ఉన్నా, పడుకొని ఉనాన నమా'జులో ఎటువంటి అంతరాయం కలుగదు అని ఈ 'హదీసు' ద్వారా తెలిసింది.

101) వివరణ-780: అంటే పంక్తి ముందు కొంతదూరం నడిస్తే ఎటువంటి అభ్యంతరం లేదు. ఎందుకంటే ఇమాము అందరికి సుత్రాగా ఉన్నాడు.

وَعَنِ الْمِقْدَادِ بْنِ الْأَسْوَدِ قَالَ: مَا رَأَيْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يُصَلِّيْ إِلَى عَوْدٍ وَلَا عَمُوْدٍ وَلَا شَجَرَةٍ إِلَّا جَعَلَهُ عَلَى حَاجِبِهِ الْأَيْمَنِ أَوِ الْأَيْسَرِ وَلَا يَصْمُدُ لَهُ صَمْدًا. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

783. (12) [1/243-బలహీనం]

మిఖ్‌దాద్ బిన్ అస్వద్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జు చదివినపుడు కర్రనుగాని, సుత్రానుగాని, చెట్టును గాని సరిగ్గా తన ముందు ఉంచుకోవటం నేను చూడలేదు. కాని ప్రవక్త (స) కొంత కుడిప్రక్కకు, లేదా కొంచెం ఎడమ ప్రక్కకు తప్పించి ఉంచుకునే వారు. కాని సరిగ్గా తనముందు నిటారుగా ఉంచుకునేవారు కాదు. [102] (అబూ దావూ'ద్)

784 [13] (ضعيف) (244/1)

وَعَنِ الْفَضْلِ بْنِ عَبَّاسٍ قَالَ: أَتَانَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَنَحْنُ فِيْ بَادِيَةٍ لَنَا وَمَعَهُ عَبَّاسٌ فَصَلَّى فِيْ صَحْرَاءِ لَيْسَ بَيْنَ يَدَيْهِ سُتْرَةٌ وَحِمَارَةٌ لَنَا وَكَلْبَةٌ تَعْبَثَانِ بَيْنَ يَدَيْهِ فَمَا بَالَى ذَلِكَ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَلِلنَّسَائِيِّ نَحْوَهُ.

784. (13) [1/244-బలహీనం]

ఫ'దల్ బిన్ 'అబ్బాస్ (ర) కథనం: మేము అడవిలో ఉన్నాం. మా వెంట 'అబ్బాస్ (ర) కూడా ఉన్నారు. ప్రవక్త (స) మా వద్దకు వచ్చారు. ప్రవక్త (స) అక్కడే నమా'జు చదివించారు. ఆయన ముందు సుత్రా లేదు. మా గాడిద మరియు కుక్క ఆయన ముందు తిరుగాడుతూ ఉన్నాయి. ప్రవక్త (స) ఏమాత్రం పట్టించుకోలేదు. [103] (అబూ దావూ'ద్, నసాయి')

785 [14] (ضعيف) (244/1)

وَعَنْ أَبِيْ سَعِيْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا يَقْطَعُ الصَّلَاةَ شَيْءٌ وَادْرَؤُوْا مَا اسْتَطَعْتُمْ فَإِنَّمَا هُوَ شَيْطَانٌ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

785. (14) [1/244-బలహీనం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నమా'జీ ముందు నుండి వెళ్ళే ఏ వస్తువు నమా'జుకు భంగం కలిగించదు. అయితే సాధ్యం అయినంత వరకు నమా'జీ ముందు నుండి వెళ్ళే వారిని అడ్డుకోండి. ఎందు కంటే వెళ్ళేవాడు తలబిరుసుతనం గల షై'తాన్ అయి ఉంటాడు." [104] (అబూ దావూద్)

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

786 [15] (متفق عليه) (244/1)

عَنْ عَائِشَةَ قَالَتْ: كُنْتُ أَنَامُ بَيْنَ يَدَيْ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم وَرِجْلَايَ فِيْ قِبْلَتِهِ فَإِذَا سَجَدَ غَمَزَنِيْ فَقَبَضْتُ رِجْلَيَّ وَإِذَا قَامَ بَسَطْتُهُمَا قَالَتْ: وَالْبُيُوْتُ يَوْمَئِذٍ لَيْسَ فِيْهَا مَصَابِيْحُ.

786. (15) [1/244-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) రాత్రి తహజ్జుద్ నమా'జు చదివినపుడు, నేను పండుకొని ఉండేదాన్ని. ప్రవక్త (స) సజ్దా చేసినపుడు నా కాళ్ళను నొక్కేవారు. వెంటనే నేను నా కాళ్ళను ముడుచుకునేదాన్ని. ప్రవక్త (స) సజ్దాచేసి లేవగానే మళ్ళీ నా కాళ్ళను తిన్నగా

---

102) వివరణ-783: అంటే ప్రవక్త (స) కర్రనుగాని, బెల్లాన్ని గాని చెట్టును గాని సుత్రాగా చేసుకొని నమా'జు చేస్తే, సుత్రాను సరిగ్గా తన నుదురు ముందు ఉంచుకునేవారు కాదు. కొంత కుడి ప్రక్కకో లేదా కొంత ఎడమ ప్రక్కకో ఉంచుకునేవారు. విగ్రహారాధకులను పోలి ఉండకూడదని.

103) వివరణ-784: అరబ్బుల్లో వాతావరణం మంచిగా ఉన్నప్పుడు పిక్‌నిక్‌గా ఇంటికి దూరంగా విశాల మైదానంలో టెంట్లువేసి కొన్ని రోజులు గడిపుతారు. అక్కడకు బంధువులు, మిత్రులు కూడా వచ్చి కలుసు కుంటారు. ఈ సంస్కృతి ప్రకారం 'అబ్బాస్ (ర) కుటుంబ సమేతంగా ఒక విశాల మైదానంలో ఉన్నారు. ప్రవక్త (స) వారిని కలవడానికి అక్కడకు వచ్చారు. నమా'జు సమయం కాగానే నమా'జు చదివారు. కాని తన ముందు సుత్రా ఉంచలేదు. ఎందుకంటే ఆ స్థలం వచ్చే పోయే మార్గం కాదు. దీనివల్ల తెలిసిన విషయం ఏమిటంటే, విశాల మైదానంలోనూ, అది వచ్చేపోయే మార్గం కాకుంటే సుత్రా పెట్టటం తప్పనిసరి కాదు.

104) వివరణ-785: అంటే నమా'జీ ముందు నుండి ఎవరైనా వెళితే, నమా'జుకు ఏమాత్రం అంతరాయం కలగదు. అయితే భక్తి శ్రద్ధలో లోపం వస్తుంది. అందువల్ల ముందునుండి వెళ్ళే వారిని సాధ్యమైనంత వరకు ఆపండి.

చేసుకునే దాన్ని. అప్పుడు మా ఇంటిలో దీపం ఉండేది కాదు. [105] (బు'ఖారీ, ముస్లిమ్)

787 [16] (ضعيف) (244/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَوْ يَعْلَمُ أَحَدُكُمْ مَا لَهُ فِيْ أَنْ يَّمُرَّ بَيْنَ يَدَيْ أَخِيْهِ مُعْتَرِضًا فِيْ الصَّلَاةِ كَانَ لأَنْ يُّقِيْمَ مِائَةَ عَامٍ خَيْرٌ لَهُ مِنَ الْخُطْوَةِ الَّتِيْ خَطَا". رواه ابن ماجه.

787. (16) [1/244-బలహీనం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నమా'జీ ముందు నుండి వెళ్ళేవారికి అలా వెళ్ళడం ఎంత పాపమో తెలిస్తే 100 సంవత్సరాలైనా వేచి ఉండటం నమా'జీ ముందు నుండి వెళ్ళడం కంటే మంచిది అని భావిస్తారు." (ఇబ్నె మాజహ్)

788 [17] (موقوف) (245/1)

وَعَنْ كَعْبِ الْأَحْبَارِ قَالَ: لَوْ يَعْلَمُ الْمَارُّ بَيْنَ يَدَيِ الْمُصَلِّيْ مَاذَا عَلَيْهِ لَكَانَ أَنْ يُّخْسَفَ بِهِ خَيْرًا مِنْ أَنْ يَّمُرَّ بَيْنَ يَدَيْهِ.

وَفِيْ رِوَايَةٍ: أَهْوَنَ عَلَيْهِ. رَوَاهُ مَالِكٌ.

788. (17) [1/245-సహచరుని ప్రోక్తం]

క'అబ్ అల్ అ'హ్బార్ (ర) కథనం: నమా'జీ ముందు నుండి వెళ్ళేవారికి అలా వెళ్ళడం ఎంత పాపమో తెలిస్తే, తాను భూమిలో కూరుకుపోవడం నమా'జీ ముందునుండి వెళ్ళడంకంటే మంచిదని భావిస్తాడు. (మాలిక్)

789 [18] (ضعيف) (245/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا صَلَّى أَحَدُكُمْ إِلى غَيْرِ السُّتْرَةِ فَإِنَّهُ يَقْطَعُ صَلَاتَهُ الْحِمَارُ وَالْخِنْزِيْرُ وَالْيَهُوْدِيُّ وَالْمَجُوْسِيُّ وَالْمَرْأَةُ وَتُجْزِئُ عَنْهُ إِذَا مَرُّوْا بَيْنَ يَدَيْهِ عَلَى قَذْفَةٍ بِحَجَرٍ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

789. (18) [1/245-బలహీనం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: మీలో ఎవరైనా సుత్రా పెట్టకుండా నమా'జు చదివితే, ఒకవేళ అతని ముందు నుండి గాడిద, పంది, యూదుడు, మజూసీ లేక స్త్రీ అడ్డుగా వెళితే అతని భక్తిశ్రద్ధలకు భంగం కలుగుతుంది. అదే ఒకవేళ ఒకరాయి విసిరినంత దూరం నుండి అడ్డుగా వెళితే, నమా'జులో ఎటువంటి లోపంరాదు. [106] (అబూ దావూ'ద్)

=====

10- بَابُ صِفَةِ الصَّلَاةِ

10. నమా'జు విధానం

నమా'జు ఆచరించటానికి దాని షరతులు, విధానాలు, నియమనిబంధనలు తెలుసుకోవడం తప్పనిసరి. నమా'జుకు 7 షరతులు ఉన్నాయి. ఇవి లేకుండా నమా'జు నెరవేర జాలదు.

7 షరతులు (ఫ'ర్ద్): **1.** శరీరం పరిశుభ్రంగా ఉండాలి. **2.** దుస్తులు పరిశుభ్రంగా ఉండాలి. **3.** నమా'జు చదివే స్థలం పరిశుభ్రంగా ఉండాలి. **4.** మర్మాంగాలు కప్పబడి ఉండాలి. **5.** నమా'జు సమయం కావాలి. **6.** ఖిబ్లాకు అభిముఖంగా ఉండాలి. **7.** నమా'జు సంకల్పం చేయాలి.

నమా'జులో **10** ముఖ్య విధులు (అర్కాన్ / వాజిబ్) ఉన్నాయి: **1.** తక్బీరె త'హ్రీమ, **2.** ఖియామ్, **3.** సూ. ఫాతి'హా మరియు ఖుర్ఆన్ పఠనం, **4.** రుకూ', **5.** రెండు సజ్దాలు, **6.** విధులను సరిగ్గా ఆచరించటం, **7.** క్రమం, **8.** సంఖ్య, **9.** తషహ్హుద్, **10.** తస్లీమ్.

ఇంకా **31** సున్నతులు ఉన్నాయి. షరతులు (ఫ'ర్ద్), విధులు (వాజిబ్), సున్నతులు మొదలైన

---

105) వివరణ-786: ఇల్లు చిన్నది కావటం వల్ల ప్రవక్త (స) పడకపైనే నమా'జు చదువుకునేవారు. 'ఆయిష'హ్ (ర) ఆయన ముందే పడుకొని ఉండేవారు. ప్రవక్త (స) సజ్దా చేసి నపుడు 'ఆయిష'హ్(ర) కాళ్ళను ముడుచుకునే వారు. సజ్దా పూర్తయిన తర్వాత మళ్ళీ కాళ్ళు చాపుకొని పడుకునే వారు. అయితే దీపం లేనందు వల్ల ఇలా జరిగేదని అన్నారు.

106) వివరణ-789: నమా'జీ ముందు నిలబడి ఎవరైనా రాయి విసరితే, అది పడిన చోటుకు అవతలివైపు నుండి వెళితే నమా'జుకు ఎటువంటి భంగం కలుగదు.

వాటిని దృష్టిలో పెట్టుకొని నమా'జును ఆచరించాలి. నమా'జు విధానాన్ని సంక్షిప్తంగా ఇక్కడ పేర్కొనడం జరిగింది.

నమా'జు వేళ అయితే, నమా'జు సంకల్పం చేసుకోండి. ముందు శరీరాన్ని శుభ్రపరచుకోండి. అంటే స్నానం అవసరమయితే స్నానం చేసుకోండి, వు'దూ అవసరం అయితే వు'దూ చేసుకోండి. పరిశుభ్రమైన బట్టలు ధరించండి. మస్జిద్‌లో లేదా మరెక్కడైనా పరిశుభ్రమైన స్థలంలో ఖిబ్లావైపు తిరిగి నిటారుగా నిలబడండి. రెండు అడుగుల మధ్య ఇంచుమించు జానెడు దూరం ఉండాలి. రెండు కాళ్ళ వ్రేళ్ళు ఖిబ్లా వైపు ఉండాలి. హృదయం నుండి ప్రాపంచిక విషయాలను తీసి వేసి, ఏ నమా'జు చదవగోరుతున్నారో మనసులో దాని సంకల్పం చేయండి. ఒకవేళ విధి నమా'జు చదవాలనుకుంటే విధి నమా'జు చేయండి. నమా'జు చదివే ప్రతిసారి సంకల్పం చేయాలి. ఆ తరువాత రఫ'అ యదైన్ చేయండి. అంటే రెండు చేతులను భుజాల వరకు లేదా రెండు చెవుల క్రింది భాగం వరకు ఎత్తాలి. అరచేతులు ఖిబ్లావైపు ఉండాలి. అప్పుడు అల్లాహు అక్బర్ అని పలికి రెండు చేతులను గుండెపై కుడి చేతిని ఎడమ చేతిపై కట్టు కోవాలి. అంటే ఎడమ అరచేయి మరియు మణికట్టుపై కుడి అరచేయి మరియు మణికట్టు ఉండాలి. తన దృష్టిని సజ్దా స్థలంపై కేంద్రీకరించి ఉంచాలి. అటూఇటూ క్రిందమీద చూడరాదు. ఆ తరువాత మెల్లగా, "అల్లాహుమ్మ బాయిద్ బైనీ వ బైన ఖతాయాయా..." చివరి వరకు చదవాలి. ఆ తరువాత మెల్లగా, "అ'ఊజు బిల్లాహి మినష్షై'తానిర్రజీమ్" మరియు "బిస్మిల్లాహిర్ర'హ్మా నిర్ర'హీమ్" పఠించిన తర్వాత సూరహ్ ఫాతి'హా పఠించాలి. బిగ్గరగాచదివే నమా'జులో అయితే బిగ్గరగా, మెల్లగా చదివే నమా'జులో అయితే మెల్లగా.

సూరహ్ ఫాతి'హా పూర్తయిన తర్వాత అందరూ ఆమీన్ అని పలకాలి. బిగ్గరగా చదివే నమా'జులో ఆమీన్ అని బిగ్గరగా, మెల్లగా చదివే నమా'జులో అయితే మెల్లగా ఆమీన్ అని పలకాలి. ఆ తరువాత కొంతసేపు ఆగి, "బిస్మిల్లాహిర్ర'హ్మా నిర్ర'హీమ్" పలికి ఖుర్ఆన్‌లో నుండి ఎంతో కొంత మీకు గుర్తున్నది పఠించాలి. దాన్ని ముగించిన తర్వాత, "అల్లాహు అక్బర్" అని పలుకుతూ *రఫ'అ యదైన్* చేస్తూ రుకూ'లోకి వెళ్ళాలి. రుకూలో వీపు బల్లపరుపుగా ఉంచి, రెండు చేతులతో మోకాళ్ళ ను పట్టుకొని ఉండాలి. చంకలు పూర్తిగా విప్పి ఉంచాలి. చేతి వ్రేళ్ళను దూరంగా ఉంచాలి. మోచేతులు తిన్నగా ఉంచాలి. దృష్టి సజ్దా స్థలంపై ఉంచాలి. ఇంకా రుకూ' లోని దు'ఆ "సుబ్'హాన రబ్బియల్అ''జీమ్" 3 నుండి 10 సార్లు వరకు పలకాలి. అయితే మూడు కంటే తక్కువ ఉండరాదు. "సమి అల్లాహులిమన్ 'హమిదహ్" అని పలుకుతూ రఫ'అ యదైన్ చేస్తూ తిన్నగా నిలబడి చేతులు దించివేయాలి. ఇలా నిలబడటాన్ని ఖామ అంటారు. ఇందులో "రబ్బనా లకల్ 'హమ్‌దు 'హమ్‌దన్, కసీ'రన్ తయ్యిబన్ ముబారకన్ ఫీహ్," అని పలకాలి.

ఆ తరువాత "అల్లాహు అక్బర్," అని పలుకుతూ సజ్దాలోకి వెళ్ళాలి. నేలపై ముందు చేతులు ఉంచాలి. తరువాత మోకాళ్ళు ఉంచాలి. తరువాత ముక్కు మరియు నుదురు ఉంచాలి. రెండు చేతులను చెవులకు లేదా భుజాలకు సమానంగా, కొంత దూరంగా, అరచేతులు క్రింద ఉండి, చేతివ్రేళ్ళు కలసి ఉండాలి. ఇంకా అరచేయి, వ్రేళ్ళు, మోకాళ్ళు, కాళ్ళవ్రేళ్ళు నేలపై ఆనించి ఉంచాలి. కాళ్ళవ్రేళ్ళు ఖిబ్లావైపు ఉండాలి. మోచేతులను, ప్రక్కటెముకలకు, కడుపుకు తొడలకు దూరంగా ఉంచాలి. మోచేతులను నేలపై ఆనించి ఉంచరాదు. సజ్దాలో ఈదు'ఆను 3 నుండి 10సార్లు వరకు పలకాలి. "సుబ్‌హానకల్లాహుమ్మ రబ్బనా వబి 'హమ్‌దిక అల్లాహుమ్మ'గ్ ఫిర్‌లీ సుబ్బూ'హున్ ఖుద్దూసున్ రబ్బుల్ మలాయికతి వర్రూహ్."

ఈ దు'ఆ పఠించిన తర్వాత "అల్లాహు అక్బర్," అని పలుకుతూ ముందు తల ఆవెంటనే రెండు చేతులు నేలపై నుండి ఎత్తాలి. తిన్నగా కూర్చోవాలి. అయితే ఎడమకాలు పరచి దానిపై కూర్చొని,

కుడికాలు వ్రేళ్ళు ఖిబ్లావైపు ఉండేటట్టు నిలబెట్టాలి. కుడిచేతిని కుడిమోకాలిపై, ఎడమచే తిని ఎడమ మోకాలిపై పెట్టాలి. నిదానంగా ఈ దు'ఆను చదవాలి.

"అల్లాహుమ్మ'గ్ఫిర్లీ వర్'హమ్నీ వహ్దినీ వ'ఆఫినీ వర్'జుఖ్నీ." -- 'ఓ అల్లాహ్! నన్ను క్షమించు, నన్ను కనికరించు, నాకు రుజుమార్గం చూపించు, నాకు క్షేమాన్ని ప్రసాదించు, ఇంకా నాకు ఉపాధి ప్రసాదించు.'

ఆ తరువాత "అల్లాహు అక్బర్," అని పలుకుతూ రెండవ సజ్దాలోకి వెళ్ళాలి. మొదటి సజ్దాలా రెండవ సజ్దాను పూర్తిచేయాలి. ఆ తరువాత, "అల్లాహు అక్బర్," అని లేచి కూర్చొని, రెండవ రకాత్ కోసం లేచి నిలబడాలి. ముందు మోకాళ్ళు, తరువాత రెండు చేతులను లేపి తిన్నగా నిలబడాలి. ఇంతకు ముందులా చేతులు కట్టుకొని, "బిస్మిల్లాహ్..." పఠించి సూరహ్ ఫాతి'హా మరియు మరో సూరహ్ ఏదైనా చదవాలి. ఒకవేళ ఇమామ్ వెనుక ఉంటే కేవలం సూరహ్ ఫాతి'హా మాత్రమే చదవాలి. ఒంటరిగా ఉంటే సూరహ్ ఫాతి'హా మరియు మరో సూరహ్ చదవాలి. మొదటి రక'అత్‌లా రుకూ', ఖామహ్, సజ్దా, జల్సా చేయాలి. రెండవ రక'అత్ తర్వాత ఖ'అదహ్ చేయాలి. అంటే కుడికాలు నిలబెట్టి, ఎడమకాలు పరచి దానిపై కూర్చోండి. కుడికాలి వ్రేళ్ళు ఖిబ్లావైపు ఉండాలి. కుడి చేతిని కుడిమోకాలిపై, ఎడమచేతిని ఎడమ మోకాలిపై ఉంచాలి. కుడిచేతి మధ్యవేలు, బొటనవ్రేలు రెంటిని కలిపి గుండ్రంగా చేసి, చూపుడువేలుతో సైగచేస్తూ ఉండాలి. అప్పుడు చూపుడు వ్రేలుపై దృష్టి ఉంచాలి. రెండు మోచేతులను తొడలకు దూరంగా ఉంచాలి. తషహ్హుద్ అంటే "అత్తహియ్యాతు..." చదవాలి. తషహ్హుద్ పూర్తిచేసిన తర్వాత "దరూద్..." చదవాలి.

దరూద్ తర్వాత అనేక దు'ఆలు ఉన్నాయి. వాటిని చదవండి. వీటిని చదివిన తర్వాత ముందు కుడివైపు తలత్రిప్పి "అస్సలాము 'అలైకుమ్ వర'హ్మతుల్లాహి వ బరకా తుహూ," అని పలికిన తరువాత ఎడమప్రక్క తలత్రిప్పి అదేవిధంగా పలకాలి.

ఒకవేళ 4 రక'అతుల నమా'జు అయితే తషహ్హుద్ తర్వాత అల్లాహు అక్బర్ అని పలుకుతూ, మూడవ రక'అత్ కోసం నిలబడాలి. రఫ'అ యదైన్ చేసి గుండెపై చేతులు కట్టుకోవాలి. కేవలం సూరహ్ ఫాతి'హా చదవాలి. మరో సూరహ్ అంతకు ముందు రెండు రక'అతుల్లా చదవనవసరం లేదు. ఇమామ్, ముఖ్తదీలకు ఒకే ఆదేశం. తరువాతి రెండు రక'అతుల్లో రుకూలోనికి వెళ్ళినపుడు, రుకూ నుండి లేచినపుడు రఫ్ఉల్ యదైన్ చేయాలి. ఇంకా ఖామహ్, సజ్దా, జల్సాలో మొదటి దు'ఆలే చదవాలి. చివరి ఖా'అదహ్ లో తవర్రుక్ చేసి కూర్చోవాలి. ఇంకా తషహ్హుద్, దరూద్ మొదలైనవి చదివి ఇంతకు ముందులా సలామ్ పలకాలి. ఒక వేళ సున్నత్ లేదా నఫిల్ 4రక'అతులు చదివితే 4 రక'అతుల్లోనూ సూరహ్ ఫాతి'హా తోపాటు మరో సూరహ్ తప్పకుండా చదవాలి. ఒకవేళ మ'గ్రిబ్ నమా'జు 3 రక'అతులు చదివితే, రెండు రక'అతులు చదివి కూర్చొని తషహ్హుద్ చదివి అల్లాహు అక్బర్ అని పలుకుతూ నిలబడాలి. రఫ్'ఉల్ యదైన్ చేసి చేతులు గుండెపై కట్టుకోవాలి. సూరహ్ ఫాతి'హా చదివి, రుకూ, సజ్దాలు చేసి కూర్చొని తషహ్హుద్, దరూద్ చదివి సలామ్ పలికి నమా'జు ముగించాలి.

ఒకవేళ విత్ర్ మూడు రక'అతులు చదివితే, మూడు రక'అతులు వరుసగా చదవాలి, మధ్య కూర్చోరాదు మూడవ రక'అతు రుకూ' తర్వాత లేచి నిలబడి దు'ఆయె ఖునూత్ చదవాలి: "అల్లాహుమ్మహ్దినీ ఫీమన్ హదైత వ 'ఆఫినీ ఫీమన్ 'ఆఫైత వతవల్లనీ ఫీమన్ తవల్లైత, వ బారిక్‌లీ ఫీమా ఆతైత, వఖినీ షర్రమా ఖ'దైత, ఫ ఇన్నక తఖ్'దీ వలా యుఖ్'దా అలైక. ఇన్నహు, లాయజి'ల్లు మన్ వా లైత, వలా య'ఇ'జ్జు మన్ 'ఆదైత. తబారక్‌త రబ్బనా వత'ఆలైత. నస్‌త'గ్ఫిరుక వ నతూబు ఇలైక వ సల్లల్లాహు అలన్నబీ."

విత్ర నమా'జ్ తర్వాత మూడుసార్లు "సుబ్'హానల్ మలికిల్ ఖుద్దూస్" అని పలకాలి. మూడవసారి బిగ్గరగా పలకాలి. అదేవిధంగా విధి నమా'జుల తర్వాత ఒకసారి బిగ్గరగా "అల్లాహు అక్బర్," అని పలకాలి. ఆ తరువాత మూడుసార్లు అస్తగ్ఫిరుల్లాహ్ అని పలకాలి. ఆ తరువాత క్రింద పేర్కొనబడిన దు'ఆలు చదవాలి. వీటన్నిటి సాక్ష్యాధారాలు క్రింద పేర్కొనబడ్డాయి. ఇదే ప్రవక్త (స) నమా'జు విధానం.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

790 [1] (متفق عليه) (246/1)

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ: أَنَّ رَجُلًا دَخَلَ الْمَسْجِدَ وَرَسُوْلُ اللهِ صلى الله عليه وسلم جَالِسٌ فِيْ نَاحِيَةِ الْمَسْجِدِ فَصَلّٰى ثُمَّ جَاءَ فَسَلَّمَ عَلَيْهِ. فَقَالَ لَهُ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "وَعَلَيْكَ السَّلَامُ اِرْجِعْ فَصَلِّ فَإِنَّكَ لَمْ تُصَلِّ". فَرَجَعَ فَصَلّٰى ثُمَّ جَاءَ فَسَلَّمَ فَقَالَ: "وَعَلَيْكَ السَّلَامُ اِرْجِعْ فَصَلِّ فَإِنَّكَ لَمْ تُصَلِّ". فَقَالَ فِيْ الثَّالِثَةِ أَوْ فِيْ الَّتِيْ بَعْدَهَا عَلِّمْنِيْ يَا رَسُوْلَ اللهِ. فَقَالَ: "إِذَا قُمْتَ إِلَى الصَّلَاةِ فَأَسْبِغِ الْوُضُوْءَ ثُمَّ اسْتَقْبِلَ الْقِبْلَةَ فَكَبِّرْ ثُمَّ اقْرَأْ بِمَا تَيَسَّرَ مَعَكَ مِنَ الْقُرْآنِ ثُمَّ ارْكَعْ حَتّٰى تَطْمَئِنَّ رَاكِعًا ثُمَّ ارْفَعْ حَتّٰى تَسْتَوِيَ قَائِمًا ثُمَّ اسْجُدْ حَتّٰى تَطْمَئِنَّ سَاجِدًا ثُمَّ ارْفَعْ حَتّٰى تَطْمَئِنَّ جَالِسًا ثُمَّ اسْجُدْ حَتّٰى تَطْمَئِنَّ سَاجِدًا ثُمَّ ارْفَعْ حَتّٰى تَطْمَئِنَّ جَالِسًا".

وَفِيْ رِوَايَةٍ: "ثُمَّ ارْفَعْ حَتّٰى تَسْتَوِيَ قَائِمًا ثُمَّ افْعَلْ ذٰلِكَ فِيْ صَلَاتِكَ كُلِّهَا".

790. (1) [1/246-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) మస్జిద్‌లో ఒక మూల కూర్చొని ఉన్నారు. ఒక వ్యక్తి వచ్చి నమా'జు ముగించుకొని ప్రవక్త (స) వద్దకు వచ్చి సలామ్ చేశాడు. ప్రవక్త (స) అతనికి సలాముకు సమాధానం ఇచ్చి, 'నువ్వు నమా'జును మళ్ళీ తిరిగి చదువు, ఎందుకంటే నువ్వు నమా'జు చదవనే లేదు,' అని అన్నారు. ఆ వ్యక్తి తిరిగి మళ్ళీ నమా'జు చదివాడు. ఆ వ్యక్తి ప్రవక్త (స) వద్దకు వచ్చి సలామ్ చేశాడు. ప్రవక్త (స) అతని సలామ్‌కు సమాధానం ఇచ్చి, 'నమా'జును తిరిగి మళ్ళీ చదువు, ఎందుకంటే నీవు నమా'జు చదవనే లేదు,' అని అన్నారు. అదేవిధంగా ఆ వ్యక్తి మూడు లేక నాలుగు సార్లు చేశాడు. మూడవ లేక నాల్గవ సారి ఆ వ్యక్తి, 'ఓ ప్రవక్తా! నమా'జు ఎలా చదవాలో నాకు నేర్పండి,' అని విన్నవించుకున్నాడు. అప్పుడు ప్రవక్త (స), 'నీవు నమా'జుకు సిద్ధమైనపుడు అన్నిటికంటే ముందు పరిపూర్ణంగా వు'దూ చేసుకో. ఆ తరువాత ఖిబ్లా వైపు ముఖంచేసి నిలబడి, "అల్లాహు అక్బర్" అని పలుకు, ఆ తరువాత ఖుర్ఆన్ లోనీకు గుర్తు ఉన్నది పఠించు. ఆ తరువాత రుకూ' చేయి, అయితే రుకూ' నిదానంగా చేయి. ఆ తరువాత రుకూ నుండి తలఎత్తి నిటారుగా నిలబడు. ఆ తరువాత సజ్దా చేయి, అయితే నిదానంగా సజ్దాచేయి. సజ్దానుండి లేచి నిదానంగా కూర్చో. మళ్ళీ రెండవ సజ్దా చేయి. అయితే నిదానంగా సజ్దాచేయి. రెండవ సజ్దా చేసి నిదానంగా కూర్చో. మళ్ళీ రెండవరక'అతు కోసం లేచి నిలబడు. ఈ విధంగానే ప్రతి రక'అతులో ప్రతి నమా'జులో చేయి,' అని అన్నారు. [107] (బు'ఖారీ, ముస్లిమ్)

791 [2] (صحيح) (246/1)

وَعَنْ عَائِشَةَ قَالَتْ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَسْتَفْتِحُ الصَّلَاةَ بِالتَّكْبِيْرِ وَالْقِرَاءَةِ بِ (اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ؛1) وَكَانَ إِذَا رَكَعَ لَمْ يُشْخِصْ رَأْسَهُ وَلَمْ يُصَوِّبْهُ وَلٰكِنْ بَيْنَ ذٰلِكَ وَكَانَ إِذَا رَفَعَ رَأْسَهُ مِنَ الرُّكُوْعِ لَمْ يَسْجُدْ حَتّٰى يَسْتَوِيَ قَائِمًا وَكَانَ إِذَا رَفَعَ رَأْسَهُ مِنَ السَّجْدَةِ لَمْ يَسْجُدْ حَتّٰى يَسْتَوِيَ جَالِسًا. وَكَانَ يَقُوْلُ فِيْ كُلِّ رَكْعَتَيْنِ التَّحِيَّةَ. وَكَانَ يَفْرِشُ رِجْلَهُ الْيُسْرٰى وَيَنْصِبُ رِجْلَهُ الْيُمْنٰى. وَكَانَ يَنْهٰى عَنْ عُقْبَةِ الشَّيْطَانِ وَيَنْهٰى أَنْ يَّفْتَرِشَ الرَّجُلُ ذِرَاعَيْهِ افْتِرَاشَ السُّبُعِ وَكَانَ يَخْتِمُ الصَّلَاةَ بِالتَّسْلِيْمِ. رَوَاهُ مُسْلِمٌ.

107) వివరణ-790: ఈ 'హదీసు' ద్వారా విధులను నిదానంగా క్రమంగా ఆచరించాలని తెలుస్తుంది. అంటే నమా'జులోని ప్రతి ముఖ్య విధిని నిదానంగా, మరియు ఆగి ఆగి ఆచరించాలి. ఒక వేళ ఎవరైనా తొందరగా రుకూ' సజ్దాలు చేస్తే విధులను తొందర పాటులో చేస్తే అతని నమా'జు స్వీకరించబడదని తెలిసింది.

791. (2) [1/246-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జును తక్‌బీర్ ద్వారా ప్రారంభించే వారు. అంటే తక్‌బీరె త'హ్రీమ్ ద్వారా నమా'జు ప్రారంభించేవారు. ఖిరాఅత్ అల్'హమ్‌దు లిల్లాహ్ (సూ.1) ద్వారా ప్రారంభించేవారు. అంటే ఖుర్ఆన్ సూరాలు చదవ డానికి ముందు సూరహ్ ఫాతి'హా చదివే వారు. రుకూ' చేసి నపుడు తలను క్రిందా, మీదా కాకుండా సరిగ్గా ఉంచే వారు. రుకూ' నుండి లేచిన తర్వాత నిటారుగా నిలబడనంత వరకు సజ్దా చేసేవారు కారు. సజ్దా నుండి లేచి నపుడు నిదానంగా, ప్రశాంతంగా కూర్చోనంత వరకు రెండవ సజ్దా చేసేవారు కారు. ప్రతి రెండు రకాతుల తర్వాత తహియ్యాతు చదివే వారు. తషహ్హుద్‌లలో కూర్చున్నప్పుడు ఎడమ కాలును పరచుకొని, కుడి కాలును నిలబెట్టి ఉంచేవారు. ఇంకా ఉఖ్‌బతు ష్షై'తాన్ నుండి వారించే వారు. సజ్దాలో రెండు మోచేతులను నేలపై పరచటాన్ని వారించే వారు. అంటే జంతువులు పరచినట్లు. ఇంకా నమా'జును సలామ్ ద్వారా ముగించేవారు." [108] (ముస్లిమ్)

792 [3] (صحيح) (248/1)

وَعَنْ أَبِيْ حُمَيْدِ السَّاعِدِيِّ قَالَ: فِيْ نَفَرٍ مِّنْ أَصْحَابِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم: أَنَا أَحْفَظُكُمْ لِصَلَاةِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. رَأَيْتُهُ إِذَا كَبَّرَ جَعَلَ يَدَيْهِ حِذَاءَ مَنْكِبَيْهِ. وَإِذَا رَكَعَ أَمْكَنَ يَدَيْهِ مِنْ رُكْبَتَيْهِ. ثُمَّ هَصَرَ ظَهْرَهُ. فَإِذَا رَفَعَ رَأْسَهُ اسْتَوَى حَتَّى يَعُوْدَ كُلُّ فَقَارٍ مَّكَانَهُ. فَإِذَا سَجَدَ وَضَعَ يَدَيْهِ غَيْرَ مُفْتَرِشٍ وَلَا قَابِضِهِمَا وَاسْتَقْبَلَ بِأَطْرَافِ أَصَابِعِ رِجْلَيْهِ الْقِبْلَةَ. فَإِذَا جَلَسَ فِيْ الرَّكْعَتَيْنِ جَلَسَ عَلَى رِجْلِهِ الْيُسْرَى وَنَصَبَ الْيُمْنَى وَإِذَا جَلَسَ فِيْ الرَّكْعَةِ الْآخِرَةِ قَدَّمَ رِجْلَهُ الْيُسْرَى وَنَصَبَ الْأُخْرَى وَقَعَدَ عَلَى مَقْعَدَتِهِ. رَوَاهُ الْبُخَارِيُّ.

792. (3) [1/248-దృఢం]

అబూ 'హుమైది సా'అదీ (ర) కథనం: ప్రవక్త (స) అనుచరుల వద్ద నేను కూర్చొని ఉండగా ప్రవక్త (స) నమా'జు ప్రస్తావన వచ్చింది. అప్పుడు ప్రవక్త (స)ను గురించి, 'మీ అందరికంటే నాకే బాగా తెలుసు,' అని అన్నాను. 'ప్రవక్త (స) తక్‌బీరె తహ్రీమ పలికినపుడు రఫ'అ యదైన్ చేసేవారు. అంటే తన రెండు చేతులను తన రెండు భుజాల వరకు ఎత్తే వారు. ఇంకా రుకూ'లోకి వెళ్ళి నపుడు తన రెండు చేతులతో తన రెండు మోకాళ్ళను గట్టిగా పట్టుకునేవారు. ఇంకా తన వీపును పరచి వేసేవారు. ఇంకా రుకూ' నుండి లేచి నిటారుగా నిలబడే వారు. అంటే వీపు తిన్నగా అయిపోయేది. ఇంకా ప్రవక్త (స) సజ్దా చేసినపుడు రెండు చేతులను భూమిపై ఎలా పెట్టే వారంటే, మోచేతులను భూమిపై పరిచేవారు కాదు, ప్రక్కలకు తగిలించేవారు కాదు. ఇంకా కాళ్ళ వ్రేళ్ళు ఖిబ్లావైపు ఉంచేవారు. రెండు రకాతులు చదివి కూర్చు న్నప్పుడు ఎడమకాలు పరచి దానిపై కూర్చునే వారు. ఇంకా కుడికాలును నిలబెట్టి ఉంచేవారు. చివరి ఖ'అదహ్‌లో కూర్చున్నప్పుడు ఎడమ కాలును కుడి కాలు ముందుకు తీసుకొని, కుడి పాదాన్ని నిలబెట్టి ఎడమ పిరుదుపై కూర్చునేవారు. [109] (బు'ఖారీ)

793 [4] (متفق عليه) (248/1)

وَعَنِ ابْنِ عُمَرَ: أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم كَانَ يَرْفَعُ يَدَيْهِ حَذْوَ مَنْكِبَيْهِ إِذَا افْتَتَحَ الصَّلَاةَ وَإِذَا كَبَّرَ لِلرُّكُوْعِ وَإِذَا رَفَعَ رَأْسَهُ مِنَ الرُّكُوْعِ رَفَعَهُمَا كَذَلِكَ. وَقَالَ: سَمِعَ اللهُ لِمَنْ حَمِدَهُ رَبَّنَا لَكَ الْحَمْدُ وَكَانَ لَا يَفْعَلُ ذَلِكَ فِيْ السُّجُوْدِ.

---

108) వివరణ-791: 'ఉఖ్‌బతు ష్షై'తాన్ అంటే నమా'జులో రెండు పిరుదులను రెండు మడమలపై ఉంచటం. దాన్ని వారించేవారు. దీన్ని ఇఖ్'ఆఅ' అని కూడా అంటారు. సజ్దాలో రెండు పాదాలను నిలబెట్టి రెండు పిరుదులను వాటిపై పెట్టి - కుక్క కూర్చొనే విధంగా కూర్చోవటాన్ని - వారించారు.

109) వివరణ-792: ఈ 'హదీసు' ద్వారా చివరి ఖ'అదహ్‌లో తవర్రుక్ చేసి కోర్చోవడం ప్రవక్త (స) సాంప్రదాయం అనితెలిసింది. అంటే ఎడమకాలును కుడికాలు ముందు పెట్టి, కుడికాలును నిలబెట్టి, ఎడమ పిరుదుపై కూర్చోవాలి.

793. (4) [1/248-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జు ప్రారంభించినపుడు రఫ'అ యదైన్ చేసేవారు. అంటే రెండు చేతులను రెండు భుజాల వరకు ఎత్తేవారు. ఇంకా రుకూ'లో వెళ్ళినపుడు రఫ'అ యదైన్ చేసేవారు. ఇంకా రుకూ నుండి లేచేటప్పుడు రఫ'అయదైన్ చేసే వారు. ఇంకా సమిఅల్లా హులిమన్ 'హమిదహ్ అని పలికే వారు. అయితే సజ్దాలో అలా చేసేవారు కారు. (బు'ఖారీ, ముస్లిమ్)

794 [5] (صحيح) (248/1)

وَعَنْ نَافِعٍ: أَنَّ ابْنَ عُمَرَ كَانَ إِذَا دَخَلَ فِي الصَّلَاةِ كَبَّرَ وَرَفَعَ يَدَيْهِ وَإِذَا رَكَعَ رَفَعَ يَدَيْهِ. وَإِذَا قَالَ سَمِعَ اللهُ لِمَنْ حَمِدَهُ رَفَعَ يَدَيْهِ وَإِذَا قَامَ مِنَ الرَّكْعَتَيْنِ رَفَعَ يَدَيْهِ. وَرَفَعَ ذَلِكَ ابْنُ عُمَرَ إِلَى النَّبِيِّ الله صلى الله عليه وسلم. رَوَاهُ الْبُخَارِيُّ.

794. (5) [1/248-దృఢం]

నా'ఫె (ర) కథనం: 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) నమా'జు ప్రారంభించినపుడు తక్‌బిరె తహ్రీమ పలికి, రఫ'అ యదైన్ చేసేవారు. ఇంకా రుకూ'లోకి వెళ్ళి నపుడు రఫ'అ యదైన్ చేసేవారు, ఇంకా సమి అల్లాహు లిమన్‌హమిదహ్ అని పలికి నప్పుడు కూడా రఫ'అ యదైన్ చేసేవారు. ఇంకా రెండు రక'అతులు చదివి మూడో రకాతుకు నిలబడి నప్పుడు కూడా రఫ'అయదైన్ చేసే వారు. 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ కూడా ప్రవక్త (స) ద్వారానే దీన్ని ఉల్లేఖించారు. (బు'ఖారీ)

795 [6] (متفق عليه) (248/1)

وَعَنْ مَالِكِ بْنِ الْحُوَيْرِثِ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا كَبَّرَ رَفَعَ يَدَيْهِ حَتَّى يُحَاذِيَ بِهِمَا أُذُنَيْهِ وَإِذَا رَفَعَ رَأْسَهُ مِنَ الرُّكُوْعِ فَقَالَ: سَمِعَ اللهُ لِمَنْ حَمِدَهُ فَعَلَ مِثْلَ ذَلِكَ.

وَفِيْ رِوَايَةٍ: حَتَّى يُحَاذِيَ بِهِمَا فُرُوْعَ أُذُنَيْهِ.

795. (6) [1/248-ఏకీభవితం]

మాలిక్ బిన్ 'హువైరిస్' (ర) కథనం: ప్రవక్త (స) మొదటి తక్‌బీర్ పలికినపుడు రెండు చేతులను, రెండు చెవుల క్రింది భాగం వరకు ఎత్తేవారు. ఇంకా రుకూ' నుండి లేచినపుడు, "సమిఅల్లా హులిమన్ హమిదహ్" అని పలికేవారు. ఇంకా చెవుల క్రింది భాగం వరకు చేతులను ఎత్తేవారు. [110] (బు'ఖారీ, ముస్లిమ్)

---

110) వివరణ-795: హదీసులన్నిటి దృష్ట్యా, రఫ'అ యదైన్ ప్రవక్త సాంప్రదాయం అని స్పష్టంగా నిరూపించ బడింది. ధార్మిక పండితులు, షాఫయీ, మాలిక్, అ'హ్మద్‌ల అభిప్రాయం కూడా ఇదే. 'స'హీ'హ్ బు'ఖారీలో ఇలా ఉంది, "ప్రవక్త (స) రెండు రకాతుల తర్వాత మూడో రకాతుకు నిలబడినపుడు, నిలబడి రఫ'అ యదైన్ చేసేవారు." అంతే కాదు బైహఖీలో ఇలా ఉంది, "ప్రవక్త (స) చివరిశ్వాస వరకు నమా'జు ఇలాగే చేసేవారు. చివరికి దివంగతులయ్యారు." అబూ దావూ'ద్, దార్మీ, తిర్మిజి', ఇబ్నె మాజహ్ లో ఒక 'హదీసు' ఉంది. దాని అసలు 'హదీసు' బు'ఖారీ, ముస్లిమ్‌లలో ఉంది. దీన్ని తిర్మిజి' మొదలైన వారు 'హసన్ 'స'హీ'హ్ గా పేర్కొన్నారు. అందులో ఇలా ఉంది, "అనేకమంది ప్రవక్త (స) అనుచరుల ముందు అబూ హుమైజ్ (ర) ప్రవక్త (స) నమా'జు పద్ధతిని ఇలా వివరించారు, 'ప్రవక్త (స) ప్రారంభ తక్‌బీర్ పలికినపుడు, రుకూ' నుండి లేచినపుడు, రెండు రకాతుల తర్వాత మూడవ రకా'తుకు నిలబడినపుడు రఫ'అ యదైన్ చేసేవారు" అని అన్నారు. అప్పుడు ప్రవక్త (స) చుట్టూ ఉన్న అనుచరులు, 'నిజం చెప్పావు, ప్రవక్త (స) ఇలాగే నమా'జు చదివేవారు,' అని అన్నారు. మిష్కాత్ లో ఈ 'హదీసు' ముందు వస్తుంది. ఈ ప్రామాణిక 'హదీసు'ల ద్వారా ఈ నాలుగు స్థానాల్లో అంటే, మొదటి తక్‌బీర్ పలికినపుడు, రుకూ'లోకి వెళ్ళినపుడు, రుకూ' నుండి లేచినపుడు, రెండు రకా'తుల తర్వాత మూడవ రకా'తుకు నిలబడినపుడు రఫ'అ యదైన్ చేయాలి. హుజ్జతుల్ ఇస్లామ్ షాహ్ వలియుల్లాహ్ దెహెల్వీ తన పుస్తకమైన, "హుజ్జతుల్లాహిల్ బాలి'గహ్," మిస్రీ 8వ భాగంలో ఇలా పేర్కొన్నారు, "రుకూ' చేసినపుడు రఫ'అ యదైన్ చేయాలి, రుకూ' నుండి లేచినపుడు రఫ'అయదైన్ చేయాలి. చేసేవారిని చేయని వారికంటే ఉత్తములని నేను భావిస్తున్నాను. ఎందుకంటే రఫ'అ యదైన్‌ను

796 [7] (صحيح) (249/1)

وَعَنْه أَنَّهُ رَأَى النَّبِيَّ صَلى الله عليه وسلم يُصَلِّيْ فَإِذَا كَانَ فِيْ وِتْرٍ مِّنْ صَلَاتِهِ لَمْ يَنْهَضْ حَتَّى يَسْتَوِيْ قَاعِدًا. رَوَاهُ الْبُخَارِيُّ.

796. (7) [1/249-దృఢం]

మాలిక్ బిన్ 'హువైరిస్' (ర) కథనం: ప్రవక్త (స) నమా'జు చదువుతుండగా అతను చూశారు. మొదటి రకా'త్‌లో, మూడవ రకాత్‌లో సజ్దా నుండి లేచి కూర్చున్న తరువాత నిలబడ్డారు. [111] (బు'ఖారీ)

నిరూపించే 'హదీసు'లు ప్రామాణికమైనవి మరియు అధికంగా ఉన్నాయి. అదేవిధంగా తాలీఖుల్ మజ్జ్ హాషియ ముఅత్తా ము'హమ్మద్ పేజి 71 యూసుఫీ ప్రచురణలో అబ్దుల్ 'హయ్యి ఇలా పేర్కొన్నారు, "ప్రవక్త (స) రఫ'అ యదైన్ చేసేవారని అనడానికి అనేక ప్రామాణిక 'హదీసు'ల్లో అనేక సాక్ష్యాధారాలు ఉన్నాయి. రఫ'అ యదైన్ చేయరాదు అనే వారివద్ద ఎటువంటి ఆధారాలు లేవు." అదే విధంగా అబుల్ 'హసన్ సింధీ మదని హాషియ ఇబ్నె మాజహ్ మిస్రీ ఒకటవ భాగం 146వ పేజీలో ఇలా పేర్కొన్నారు. రఫ్'అ యదైన్ రద్దయిపోయిందని అన్నవారి మాట తప్పు. రఫ్'అ యదైన్ గురించిన 'హదీసు'లు చాలా అధికంగా ఉన్నాయి, అన్నీ ప్రామాణికమైన 'హదీసు'లే. దుర్రె ముఖ్తార్ మిస్రీ మొదటి భాగం 62వ పేజీలో ఇలా ఉంది, రఫ్'ఉల్ యదైన్ చేయడంవల్ల నమా'జులో లోపం వస్తుందని అన్నవారి మాట తిరస్కరించదగినది. ఇంకా రుకూ'కు ముందు తరువాత రఫ్'ఉల్ యదైన్ చేయటం వల్ల నష్టం ఏమీలేదు. అదేవిధంగా, 'రఫ్'ఉల్ యదైన్ చేయటం వల్ల నమా'జులో ఎటువంటి భంగం ఏర్పడదు,' అని జఖీరహ్ లో ఉంది. అదేవిధంగా తాలీఖాత్ ఫవాయిద్ లో ఇలా వ్రాస్తున్నారు, అంటే రఫ్'ఉల్ యదైన్ చేయటంవల్ల నమా'జుకు భంగం కలుగుతుందనే ఇత్తాన్ మాట ఎంత నీచమైనది, ఎంత బలహీనమైనది. ప్రవక్త (స), అతని (స) అనుచరులూ ఎల్లప్పుడూ చేసినది, మనం చేస్తే నమా'జు భంగం అవుతుందా. వాస్తవంగా మౌలానా అబ్దుల్ హయ్యి సత్యం పలికారు. రఫ్ఉల్ యదైన్ ప్రవక్త(స) ద్వారా నిరూపించబడి ఉంది. ఇమామ్ సుయూతి అజ్ఞారుల్ ముతనాసిరహ్ లో ఇలా పేర్కొన్నారు. ప్రామాణిక 'హదీసు'ల్లో రఫ్'ఉల్ యదైన్ 'హదీసు'లు కూడా ప్రామాణికమైనవే. (తాలీఖుల్ ముమజ్జిద్ 71) మాలిక్, షాఫయీ, అ'హ్మద్ ముగ్గురూ రఫ్'ఉల్ యదైన్ ధర్మసమ్మతం అని భావించేవారు. మరి 4మార్గాలూ సరైనవేనని నమ్మే వ్యక్తి రఫ్'ఉల్ యదైన్ ను ఎలా తిరస్కరించగలడు. ఇమామ్ బు'ఖారీ జుజ్ఉ రఫ్'ఉల్ యదైన్ లో ఇలా వ్రాస్తున్నారు, 'హసన్ మరియు 'హుమైదీ తన ఉల్లేఖన గురించి మాట్లాడుతూ ప్రవక్త (స) రఫ్'ఉల్ యదైన్ చేసేవారు, వీరిలో ఏ ఒక్క రినీ తొలగించలేము. అంటే ఈ విషయంపై ప్రవక్త (స) అనుచరులందరూ ఏకాభిప్రాయం కలిగి ఉన్నారు. ఇంకా మజ్దుద్దీన్ ఫేరోజాబాదీ సఫరుస్సఆదహ్లో ఇలా వ్రాసారు, అంటే ఈ 'హదీసు'లు ప్రామాణికమైనవి, దీన్ని గురించి 400 'హదీసు'లు ఉన్నాయి. దీన్ని "అషర ముబష్షరహ్" సహాబాలందరూ ఉల్లేఖించారు. ఉదా: అబూ బకర్ సిద్దీఖ్, 'ఉమర్ ఫారూఖ్, 'ఉస్మాన్, 'అలీ మొదలైన వారు. రఫ్'ఉల్ యదైన్ చేయవద్దు అనేదాన్ని గురించి ఇబ్ను మస్'ఊద్ 'హదీసు' ఉంది, అది 'హదీసు'వేత్తల దృష్టిలో ప్రామాణికమైనది కాదు. అబూ దావూద్ ఈ 'హదీసు'ను పేర్కొని, ఇది ప్రామాణికమైన 'హదీసు' కాదని, ఇంకా బరా' 'హదీసు' కూడా ప్రామాణికమైనది కాదని పేర్కొన్నారు. ముల్లా 'అలీ ఖారీ తన పుస్తకం మౌదూఆత్ 10వ పేజీలో రుకూ'కు ముందు రుకూ' తరువాత రఫ్'ఉల్ యదైన్ లేని 'హదీసు'లన్నీ కల్పిత 'హదీసు'లే అని పేర్కొన్నారు. 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ ద్వారా కూడా రఫ్'ఉల్ యదైన్ నిరూపించబడి ఉంది. పైగా బు'ఖారీ దీన్ని గురించి ఇబ్ను 'ఉమర్ ద్వారానే ఉల్లేఖించారు. అంటే ఎవరినైనా నమా'జులో రఫ్'ఉల్ యదైన్ చేయక పోవడం చూచి, అతనిపై కంకరరాయి విసిరేవారు. 'అబ్దుల్లాహ్ బిన్ 'అబ్బాస్ కూడా రఫ్'ఉల్ యదైన్ చేసేవారు. ఇమామ్ 'హాకిమ్ ఇలా పేర్కొన్నారు, దీనిపై అషర ముబష్షరహ్ (స్వర్గ శుభవార్త ఇవ్వబడిన వారు) ఏకాభిప్రాయం కలిగి ఉన్నారు. వీరేకాక ఇతర అనుచరులు కూడా దీన్ని గురించి ఉల్లేఖించి ఉన్నారు. ఇమామ్ బైహఖీ ఇలా పేర్కొన్నారు, ఇది తప్ప ఇతర ఉల్లేఖనాల విషయంలో ఇంతమంది అనుచరులు ఏకాభి ప్రాయం కలిగి లేరు. ఇంకా బు'ఖారీ, ప్రవక్త(స) అనుచరు లందరూ దీనిపై ఏకాభిప్రాయం కలిగి ఉన్నారని పేర్కొన్నారు.

111) వివరణ-796: అంటే మొదటి రకాత్‌లో, మూడవ రకాత్‌లో రెండవ సజ్దా చేసిన తరువాత వెంటనే నిలబడే వారు కారు. కొంతసేపు కూర్చొని ఆ తరువాత రెండవ

797 [8] (صحيح) (249/1)

وَعَنْ وَائِلِ بْنِ حُجْرٍ أَنَّهُ رَأَى النَّبِيَّ صلى الله عليه وسلم رَفَعَ يَدَيْهِ حِيْنَ دَخَلَ فِيْ الصَّلَاةِ كَبَّرَ ثُمَّ الْتَحَفَ بِثَوْبِهِ ثُمَّ وَضَعَ يَدَهُ الْيُمْنَى عَلَى الْيُسْرَى فَلَمَّا أَرَادَ أَنْ يَرْكَعَ أَخْرَجَ يَدَيْهِ مِنَ الثَّوْبِ ثُمَّ رَفَعَهُمَا ثُمَّ كَبَّرَ فَرَكَعَ. فَلَمَّا قَالَ سَمِعَ اللهُ لِمَنْ حَمِدَهُ رَفَعَ يَدَيْهِ. فَلَمَّا سَجَدَ سَجَدَ بَيْنَ كَفَّيْهِ. رَوَاهُ مُسْلِمٌ.

797. (8) [1/249-దృఢం]

వాయి'ల్ బిన్ 'హుజ్రి (ర) కథనం: ప్రవక్త (స)ను నమా'జు చదువుతుండగా చూశాను. అతను (స) తన ప్రత్యక్ష సంఘటనను ఇలా పేర్కొన్నారు, "ప్రవక్త (స) నమా'జు ప్రారంభించినపుడు రఫ'అ యదైన్ చేసి, 'అల్లాహు అక్బర్,' అని పలికేవారు. ఆ తరువాత ఖిరాత్ చేసేవారు. ఖిరాత్ తర్వాత రుకూ' చేసినపుడు రఫ'అ యదైన్ చేసి అల్లాహు అక్బర్ అని పలికేవారు, రుకూ' నుండి లేచినపుడు, "సమిఅల్లాహులిమన్ హమిదహ్" అని పలికి రఫ'అ యదైన్ చేసేవారు. సజ్దా చేస్తే రెండు అరచేతుల మధ్య సజ్దా చేసే వారు. [112] (ముస్లిమ్)

798 [9] (صحيح) (249/1)

وَعَنْ سَهْلِ بْنِ سَعْدٍ قَالَ: كَانَ النَّاسُ يُؤْمَرُوْنَ أَنْ يَّضَعَ الرَّجُلُ الْيَدَ الْيُمْنَى عَلَى ذِرَاعِهِ الْيُسْرَى فِيْ الصَّلَاةِ. رَوَاهُ الْبُخَارِيُّ.

798. (9) [1/249-దృఢం]

సహల్ బిన్ స'అద్ (ర) కథనం: కుడిచేతిని ఎడమ చేతిపై పెట్టి కట్టుకోమని ప్రజలను ఆదేశించటం జరిగేది. (బు'ఖారీ)

799 [10] (متفق عليه) (249/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا قَامَ إِلَى الصَّلَاةِ يُكَبِّرُ حِيْنَ يَقُوْمُ ثُمَّ يُكَبِّرُ. حِيْنَ يَرْكَعُ ثُمَّ يَقُوْلُ: "سَمِعَ اللهُ لِمَنْ حَمِدَهُ". حِيْنَ يَرْفَعُ صُلْبَهُ مِنَ الرَّكْعَةِ ثُمَّ يَقُوْلُ وَهُوَ قَائِمٌ: "رَبَّنَا لَكَ الْحَمْدُ". ثُمَّ يُكَبِّرُ. حِيْنَ يَهْوِيْ ثُمَّ يُكَبِّرُ. حِيْنَ يَسْجُدُ ثُمَّ يُكَبِّرُ. حِيْنَ يَرْفَعُ رَأْسَهُ. يَفْعَلُ ذَلِكَ فِيْ الصَّلَاةِ كُلِّهَا حَتَّى يَقْضِيَهَا وَيُكَبِّرُ حِيْنَ يَقُوْمُ مِنَ الثِّنْتَيْنِ بَعْدَ الْجُلُوْسِ.

799. (10) [1/249-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జు చేసినపుడు నిలబడి "అల్లాహు అక్బర్" అని, రుకూ' చేసినపుడు కూడా "అల్లాహు అక్బర్" అని రుకూ' నుండి లేచి నపుడు "సమిఅల్లాహులిమన్ 'హమిదహ్" అని, ఆ తరువాత "రబ్బనా వలకల్ హమ్దు" అని, మొదటి సజ్దా చేసినపుడు "అల్లాహు అక్బర్" అని, సజ్దానుండి లేచినపుడు "అల్లాహు అక్బర్" అని, రెండవ సజ్దా చేసినపుడు కూడా "అల్లాహు అక్బర్" అని, ప్రతి నమా'జులో పలికేవారు. రెండు రకాతుల అనంతరం మూడవ రకాతు కోసం నిలబడినపుడు కూడా "అల్లాహు అక్బర్" అని పలికేవారు. (బు'ఖారీ, ముస్లిమ్)

800 [11] (صحيح) (250/1)

రకా'త్ లేదా నాల్గవ రకా'త్ కోసం నిలబడే వారు. 'హదీసు'వేత్తలు దీన్ని "జల్స ఇస్తిరాహత్" అని అంటారు. ఇది ప్రవక్త (స) సాంప్రదాయం. కొందరు అధిక వయస్సు వల్ల ఇలా చేయలేమని సాకులు వెదుకుతారు.

112) వివరణ-797: ఈ'హదీసు' ద్వారా అనేక విషయాలు నిరూపించబడ్డాయి: **1.** నమా'జు ప్రారంభించినపుడు అంటే తక్బీరె త'హ్రీమ పలికినపుడు రఫ'అ యదైన్ చేయటం ప్రవక్త సాంప్రదాయం, **2.** కుడిచేతిని ఎడమచేతిపై పెట్టి కట్టుకోవటం కూడా ప్రవక్త (స) సాంప్రదాయమే. 'హదీసు'వేత్తల ప్రకారం గుండెపై చేతుల కట్టుకోవాలి. వాయిల్ బిన్ 'హుజర్(ర) కథనం: (1) నేను ప్రవక్త (స)తో కలసి నమా'జు చదివాను. ప్రవక్త (స) తన కుడిచేయిని ఎడమ చేతిపై పెట్టి గుండెపై కట్టుకున్నారు. (ఇబ్నె ఖుజైమహ్), (2) తావుస్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జులో తన కుడిచేతిని, ఎడమచేతిపై పెట్టి గుండెపై కట్టుకునేవారు. (అబూ దావూద్), (3) 'అలీ (ర) తన కుడిచేతిని ఎడమ చేతిపై పెట్టి మణికట్లు కలిసేలా రెండు చేతులను గుండెపై కట్టుకొని, "ఫసల్లి లి రబ్బిక వన్‌హర్" గురించి వ్యాఖ్యానిస్తూ, కుడిచేతిని ఎడమచేతిపై పెట్టి గుండెపై చేతులుకట్టుకొని నమా'జు చదవమని అన్నారు, (4) రుకూ' చేసినపుడు కూడా రఫ'అ యదైన్ చేయటం ప్రవక్త (స) సాంప్రదాయం, (5) రుకూ' నుండి లేచినపుడు కూడా రఫ'అ యదైన్ చేయటం ప్రవక్త (స) సాంప్రదాయం.

حَامِلٍ بَطْنَهُ عَلَى شَيْءٍ مِّنْ فَخِذَيْهِ حَتَّى فَرَغَ ثُمَّ جَلَسَ فَافْتَرَشَ رِجْلَهُ الْيُسْرَى وَأَقْبَلَ بِصَدْرِ الْيُمْنَى عَلَى قِبْلَتِهِ وَوَضَعَ كَفَّهُ الْيُمْنَى عَلَى رُكْبَتِهِ الْيُمْنَى وَكَفَّهُ الْيُسْرَى عَلَى رُكْبَتِهِ الْيُسْرَى وَأَشَارَ بِأُصْبَعِهِ يَعْنِيْ السَّبَابَةَ.

وَفِيْ أُخْرَى لَهُ: وَإِذَا قَعَدَ فِيْ الرَّكْعَتَيْنِ قَعَدَ عَلَى بَطْنِ قَدَمِهِ الْيُسْرَى وَنَصَبَ الْيُمْنَى وَإِذَا كَانَ فِيْ الرَّابِعَةِ أَفْضَى بِوَرِكِهِ الْيُسْرَى إِلَى الْأَرْضِ وَأَخْرَجَ قَدَمَيْهِ مِنْ نَاحِيَةٍ وَّاحِدَةٍ.

801. (12) [1/250-దృఢం]

అబూ 'హుమైది అస్సా'అదీ (ర) కథనం: నేను 10 మంది ప్రవక్త (స) అనుచరులతో, 'ప్రవక్త (స) యొక్క నమా'జు మీ అందరికంటే నాకు బాగాతెలుసు,' అని అన్నాను. ఆ పదిమంది, 'అయితే దాన్ని వివరించండి,' అని నాతో అన్నారు. అప్పుడు నేను, 'వినండి! ప్రవక్త (స) నమా'జు చదవడానికి నిలబడినపుడు అన్నిటికంటే ముందు, రెండు చేతులను రెండు భుజాల వరకు ఎత్తేవారు. అంటే రఫ'అ యదైన్ చేస్తూ, "అల్లాహు అక్బర్" అని పలికేవారు. ఆ తరువాత ఖుర్ఆన్ పఠించే వారు. ఖుర్ఆన్ పఠనం అయిన తరువాత, "అల్లాహు అక్బర్" అని పలుకుతూ రెండు చేతులను భుజాల వరకు ఎత్తేవారు. అంటే రుకూ' చేసినపుడు రఫ'అ యదైన్ చేసేవారు. రుకూ'లో తన రెండు అరచేతులను తన మోకాళ్ళపై ఉంచేవారు. నడుమును తిన్నగా ఉంచేవారు. తలను సమానంగా ఉంచేవారు. అనంతరం రుకూ' నుండి తల ఎత్తినపుడు, "సమిఅల్లాహులిమన్'హమిదహ్," అని పలుకుతూ రెండు చేతులను భుజాల వరకు ఎత్తేవారు. రుకూ నుండి లేచి నిటారుగా నిలబడి, "అల్లాహు అక్బర్," అని పలుకుతూ నేలవైపు వంగి సజ్దా చేసేవారు. అంటే తన రెండు చేతులను తన రెండు ప్రక్కలకు దూరంగా ఉంచి, కాళ్ళ వేళ్ళను ఖిబ్లా వైపు ఉంచేవారు. అనంతరం సజ్దా నుండి లేచి ఎడమ పాదాన్ని పరచి కూర్చుని ప్రశాంతంగా కూర్చొని అంటే జల్సా ఇస్తిరాహత్ చేస్తారు. ఆ తరువాత రెండవ రకాత్ కోసం నిలబడేవారు. రెండవ రకా'త్‌లో కూడా ఇలాగే చేసేవారు. రెండు రకా'త్‌ల తర్వాత, మూడవ రకా'త్ కోసం నిలబడినపుడు,

وَعَنْ جَابِرٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَفْضَلُ الصَّلَاةِ طُوْلُ الْقُنُوْتِ". رَوَاهُ مُسْلِمٌ.

800. (11) [1/250-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త(స) దీర్ఘంగా నిలుచునే నమా'జు నమా'జులన్నిటికంటే శ్రేష్ఠమైనది.(ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

801 [12] (صحيح) (250/1)

عَنْ أَبِيْ حُمَيْدٍ السَّاعِدِيِّ قَالَ فِيْ عَشْرَةٍ مِّنْ أَصْحَابِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم: أَنَا أَعْلَمُكُمْ بِصَلَاةِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم قَالُوْا: فَاعْرِضْ. قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم إِذَا قَامَ إِلَى الصَّلَاةِ يَرْفَعُ يَدَيْهِ حَتَّى يُحَاذِيَ بِهِمَا مَنْكِبَيْهِ ثُمَّ يُكَبِّرُ ثُمَّ يَقْرَأُ ثُمَّ يُكَبِّرُ وَيَرْفَعُ يَدَيْهِ حَتَّى يُحَاذِيَ بِهِمَا مَنْكِبَيْهِ ثُمَّ يَرْكَعُ وَيَضَعُ رَاحَتَيْهِ عَلَى رُكْبَتَيْهِ ثُمَّ يَعْتَدِلُ فَلَا يُصَبِّيْ رَأْسَهُ وَلَا يُقْنِعُ ثُمَّ يَرْفَعُ رَأْسَهُ فَيَقُوْلُ: "سَمِعَ اللهُ لِمَنْ حَمِدَهُ". ثُمَّ يَرْفَعُ يَدَيْهِ حَتَّى يُحَاذِيَ بِهِمَا مَنْكِبَيْهِ مُعْتَدِلًا ثُمَّ يَقُوْلُ: "اللهُ أَكْبَرُ". ثُمَّ يَهْوِيْ إِلَى الْأَرْضِ سَاجِدًا فَيُجَافِيْ يَدَيْهِ عَنْ جَنْبَيْهِ وَيَفْتَحُ أَصَابِعَ رِجْلَيْهِ ثُمَّ يَرْفَعُ رَأْسَهُ وَيَثْنِيْ رِجْلَهُ الْيُسْرَى فَيَقْعُدُ عَلَيْهَا ثُمَّ يَعْتَدِلُ حَتَّى يَرْجِعَ كُلُّ عَظْمٍ إِلَى مَوْضِعِهِ مُعْتَدِلًا ثُمَّ يَسْجُدُ ثُمَّ يَقُوْلُ: "اللهُ أَكْبَرُ". وَيَرْفَعُ وَيَثْنِيْ رِجْلَهُ الْيُسْرَى فَيَقْعُدُ عَلَيْهَا ثُمَّ يَعْتَدِلُ حَتَّى يَرْجِعَ كُلُّ عَظْمٍ إِلَى مَوْضِعِهِ. ثُمَّ يَنْهَضُ ثُمَّ يَصْنَعُ فِيْ الرَّكْعَةِ الثَّانِيَةِ مِثْلَ ذَلِكَ. ثُمَّ إِذَا قَامَ مِنَ الرَّكْعَتَيْنِ كَبَّرَ وَرَفَعَ يَدَيْهِ حَتَّى يُحَاذِيَ بِهِمَا مَنْكِبَيْهِ كَمَا كَبَّرَ عِنْدَ افْتِتَاحِ الصَّلَاةِ ثُمَّ يَصْنَعُ ذَلِكَ فِيْ بَقِيَّةِ صَلَاتِهِ حَتَّى إِذَا كَانَتْ السَّجْدَةُ الَّتِيْ فِيْهَا التَّسْلِيْمُ أَخْرَجَ رِجْلَهُ الْيُسْرَى وَقَعَدَ مُتَوَرِّكًا عَلَى شِقِّهِ الْأَيْسَرِ ثُمَّ سَلَّمَ. قَالُوْا: صَدَقْتَ هَكَذَا كَانَ يُصَلِّيْ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالدَّارِمِيُّ وَرَوَى التِّرْمِذِيُّ. وَابْنُ مَاجَهُ مَعْنَاهُ. وَقَالَ التِّرْمِذِيُّ: هَذَا حَدِيْثٌ حَسَنٌ صَحِيْحٌ.

وَفِيْ رِوَايَةٍ لِّأَبِيْ دَاوُدَ مِنْ حَدِيْثِ أَبِيْ حُمَيْدٍ: ثُمَّ رَكَعَ فَوَضَعَ يَدَيْهِ عَلَى رُكْبَتَيْهِ كَأَنَّهُ قَابِضٌ عَلَيْهِمَا وَوَتَرَ يَدَيْهِ فَنَحَّاهُمَا عَنْ جَنْبَيْهِ وَقَالَ: ثُمَّ سَجَدَ فَأَمْكَنَ أَنْفَهُ وَجَبْهَتَهُ الْأَرْضَ وَنَحَّى يَدَيْهِ عَنْ جَنْبَيْهِ وَوَضَعَ كَفَّيْهِ حَذْوَ مَنْكِبَيْهِ وَفَرَجَ بَيْنَ فَخِذَيْهِ غَيْرَ

"అల్లాహు అక్బర్," అని పలుకుతూ రెండు చేతులను భుజాల వరకు ఎత్తేవారు. నమా'జు ప్రారంభంలో చేసినట్లు. అదేవిధంగా మిగిలిన నమా'జులో చేసేవారు. చివరికి సజ్దా తర్వాత సలామ్ చేసేవారు. సజ్దా చేసిన తర్వాత ఎడమకాలును బయటకు తీసుకొని, ఎడమ పిరుదుపై కూర్చునే వారు. ఆ తరువాత సలామ్ పలికి నమా'జు ముగించేవారు,' అని అన్నారు. అది విని, ఆ పదిమంది ప్రవక్త (స) అనుచరులు మీరు నిజం పలికారు, ప్రవక్త (స) ఈ విధంగానే నమా'జు చదివేవారు.' అని అన్నారు. [113] (అబూ దావూ'ద్, దార్మీ, తిర్మిజి', ఇబ్నె మాజహ్)

(తిర్మిజి' దీన్ని ప్రామాణికం, దృఢంగా పేర్కొన్నారు).

అబూ'హుమైది 'హదీసు' అబూదావూ'ద్‌లో కూడా ఉంది. దాని పదాలు ఇలా ఉన్నాయి, "అనంతరం ప్రవక్త (స) రుకూ' చేశారు. రుకూ'లో తమ రెండు చేతులతో తమ రెండు మోకాళ్ళను దృఢంగా పట్టు కున్నారు. తమ చేతులను బాణం విల్లులా తిన్నగా ఉంచారు. తమ రెండు చేతులను ప్రక్కలకు దూరంగా ఉంచారు. ప్రవక్త (స) సజ్దా చేస్తూ తమ నుదురును, ముక్కును నేలపై పెట్టి, రెండు చేతులను ప్రక్కలకు దూరంగా ఉంచి, రెండు చేతులను రెండు భుజాలకు సమానంగా ఉంచి, రెండు తొడలను సమాంతరంగా దూరంగా కడుపుకు తగలకుండా ఉంచారు. చివరికి నమా'జు ముగించారు. అనంతరం ఖ'అదహ్‌లో కూర్చున్నారు. అంటే ఎడమ కాలును బయటకు తీసి పరచుకొని, కుడిపాదం ముందు భాగాన్ని ఖిబ్లా వైపు ఉంచి, కుడిచేతిని కుడి మోకాలుపై ఎడమ చేతిని ఎడమమోకాలుపై ఉంచి, కుడిచేతి చూపుడు వ్రేలుతో సైగచేశారు.

అబూ దావూ'ద్ ఉల్లేఖనంలో ఇలా కూడా ఉంది, "రెండు రక'అత్‌లు చదివి కూర్చున్నపుడు, ఎడమ పిరుదుపై కూర్చునేవారు. కుడికాలును నిలబెట్టి ఉంచేవారు. అయితే నాల్గవ రక'అత్‌లో కూర్చుంటే తవర్రుక్ చేసేవారు. అంటే ఎడమ పిరుదుపైకూర్చొని రెండుకాళ్ళను కుడివైపు పెట్టుకునేవారు."

802 [13] (ضعيف) (251/1)

وَعَنْ وَائِلِ بْنِ حُجْرٍ: أَنَّهُ أَبْصَرَ النَّبِيَّ صلى الله عليه وسلم حِيْنَ قَامَ إِلَى الصَّلَاةِ رَفَعَ يَدَيْهِ حَتَّى كَانَتَا بِحِيَالِ مَنْكِبَيْهِ وَحَاذَى بِإِبْهَامَيْهِ أُذُنَيْهِ ثُمَّ كَبَّرَ. رَوَاهُ أَبُوْ دَاوُدَ. وَفِيْ رِوَايَةٍ لَهُ: يَرْفَعُ إِبْهَامَيْهِ إِلَى شَحْمَةِ أُذُنَيْهِ.

802. (13) [1/251-బలహీనం]

వాయి'ల్ బిన్ 'హుజ్‌ర్ (ర) కథనం: ప్రవక్త(స) నమా'జు చదువుతుండగా నేను చూశాను, "ప్రవక్త (స) నమా'జుకు నిలబడినపుడు రెండు చేతులను రెండు భుజాలవరకు ఎత్తేవారు, అరచేతుల బొటన వ్రేళ్ళను చెవులకు సమానంగా ఉంచి "అల్లాహు అక్బర్" అని పలికేవారు. (అబూ దావూ'ద్)

అబూదావూ'ద్‌లోని ఒక ఉల్లేఖనంలో ఇలా ఉంది, "రెండు చేతుల బొటన వ్రేళ్ళను చెవుల క్రింది భాగం వరకు ఎత్తేవారు."

803 [14] (حسن) (252/1)

وَعَنْ قَبِيْصَةَ بْنِ هُلْبٍ عَنْ أَبِيْهِ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَؤُمُّنَا فَيَأْخُذُ شِمَالَهُ بِيَمِيْنِهِ. رَوَاهُ التِّرْمِذِيُّ وَابْنُ مَاجَهْ.

803. (14) [1/252-ప్రామాణికం]

ఖబీస'హ్ బిన్ హుల్బ్ (ర) తన తండ్రి ద్వారా కథనం, అతని తండ్రిగారి కథనం: ప్రవక్త (స) ప్రజలకు నమా'జు చదివించినపుడు ఎడమచేతిని కుడిచేతితో పట్టుకునే వారు. అంటే నమా'జులో నిలబడినపుడు కుడిచేతిని ఎడమచేతిపై పెట్టుకొని ఇమామత్ చేసే

113) వివరణ-801: అబూ 'హుమైది యొక్క ఈ 'హదీసు' ప్రామాణికమైనది. 10 మంది ప్రవక్త (స) అనుచరులు దీన్ని సమర్థించారు, ధృవీకరించారు. ఈ 'హదీసు' ద్వారా అనేక విషయాలు నిరూపించబడ్డాయి. **1.** తక్‌బీరె త'హ్రీమ పలికినపుడు రఫ'అయదైన్ చేయాలి, రుకూనుండి లేచినపుడు రఫ'అయదైన్ చేయాలి; మూడవ రకాత్ కోసం లేచిన తరువాత రఫ'అయదైన్ చేయాలి, **2.** నమా'జులోని ముఖ్య విధులను సరిగ్గా ఆచరించాలి, **3.** చివరి ఖఅదహ్‌లో తవర్రుక్ చేయాలి, **4.** జల్స ఇస్తిరాహత్.

వారు, నమా'జు చదివించేవారు. (తిర్మిజి', ఇబ్నె మాజహ్)

804 [15] (صحيح) (252/1)

وَعَنْ رِفَاعَةَ بْنِ رَافِعٍ قَالَ: جَاءَ رَجُلٌ فَصَلَّى فِيْ الْمَسْجِدِ ثُمَّ جَاءَ فَسَلَّمَ عَلَى النَّبِيِّ صلى الله عليه وسلم. فَقَالَ النَّبِيُّ صلى الله عليه وسلم: "أَعِدْ صَلَاتَكَ فَإِنَّكَ لَمْ تُصَلِّ". فَقَالَ: عَلِّمْنِيْ يَا رَسُوْلَ اللهِ كَيْفَ أُصَلِّيْ؟ قَالَ: "إِذَا تَوَجَّهْتَ إِلَى الْقِبْلَةِ فَكَبِّرْ ثُمَّ اقْرَأْ بِأُمِّ الْقُرْآنِ وَمَا شَاءَ اللهُ أَنْ تَقْرَأَ فَإِذَا رَكَعْتَ فَاجْعَلْ رَاحَتَيْكَ عَلَى رُكْبَتَيْكَ وَمَكِّنْ رُكُوْعَكَ وَامْدُدْ ظَهْرَكَ فَإِذَا رَفَعْتَ فَأَقِمْ صُلْبَكَ وَارْفَعْ رَأْسَكَ حَتَّى تَرْجِعَ الْعِظَامُ إِلَى مَفَاصِلِهَا فَإِذَا سَجَدْتَّ فَمَكِّنْ السُّجُوْد فَإِذَا رَفَعْتَ فَاجْلِسْ عَلَى فَخِذَكَ الْيُسْرَى ثُمَّ اصْنَعْ ذَلِكَ فِيْ كُلِّ رَكْعَةٍ وَسَجْدَةٍ حَتَّى تَطْمَئِنّ. هَذَا لَفْظُ "الْمَصَابِيْحِ".

وَرَوَاهُ أَبُوْ دَاوُدَ مَعَ تَغْيِيْرٍ يَّسِيْرٍ وَّرَوَى التِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ مَعْنَاهُ.

وَفِيْ رِوَايَةٍ لِّلتِّرْمِذِيِّ قَالَ: "إِذَا قُمْتَ إِلَى الصَّلَاةِ فَتَوَضَّأْ كَمَا أَمَرَكَ اللهُ بِهِ ثُمَّ تَشَهَّدْ. فَأَقِمْ فَإِنْ كَانَ مَعَكَ قُرْآنٌ فَاقْرَأْ وَإِلَّا فَاحْمَدِ اللهَ وَكَبِّرْهُ وَهَلِّلْهُ ثُمَّ ارْكَعْ".

804. (15) [1/252-దృఢం]

రిఫా'అహ్ బిన్ రా'ఫె (ర) కథనం: ఒక వ్యక్తి మస్జిద్‌లోకి వచ్చి, నమా'జ్ చదివి, ప్రవక్త (స) వద్దకు వచ్చి, సలామ్ చేశాడు. ప్రవక్త (స) అతని సలామ్‌కు ప్రతి సలామ్ చేసిన తర్వాత, 'నువ్వు నమా'జ్ మళ్ళీ చదువు, నువ్వు అసలు నమా'జు చదవనే లేదు,' అని అన్నారు. అప్పుడా వ్యక్తి, 'ఓ ప్రవక్తా! దయచేసి నమా'జు చదవటం నాకు నేర్పండి,' అని అన్నాడు. అప్పుడు ప్రవక్త (స), "నువ్వు ఖిబ్లావైపు తిరిగిన తర్వాత "అల్లాహు అక్బర్" అని పలుకు, సూరహ్ ఫాతి 'హా పఠించు, రుకూ'లోకి వెళ్ళినపుడు రెండు చేతులను రెండు మోకాళ్ళపై ఉంచు. రుకూ'లో ప్రశాంతంగా నిలబడు. వీపును బాగా విశాలపరచు, రుకూ' నుండి లేచినపుడు వీపును తిన్నగా చేసుకో, అంటే నిటారుగా నిలబడు, నడుము తిన్నగా అయిపోవాలి. సజ్దా చేసినపుడు నిదానంగా సజ్దా చేయి. సజ్దా నుండి తల ఎత్తిన తర్వాత, నీ ఎడమ తొడపై కూర్చో. ప్రతి రుకూ', ప్రతి సజ్దాలో అలాగే చేయి. ప్రతి ముఖ్య విధిని నిదానంగా చేయి." ఇవి మసాబీహ్ పదాలు.

అబూ దావూ'ద్ కొంత తేడాతో దీన్ని ఉల్లేఖించారు. తిర్మిజి' మరియు నసాయి' దీన్ని యథాతథంగా ఉల్లే ఖించారు. [114]

తిర్మిజి'లోని ఒక ఉల్లేఖనంలో ఇలా ఉంది, ప్రవక్త (స) ప్రవచనం: "నీవు నమా'జుకు నిలబడినపుడు, అన్నిటికంటే ముందు అల్లాహ్ ఆదేశించిన విధంగా వు'దూ చేయి. ఆ తర్వాత కలిమ షహాదహ్ పలుకు. అంటే వు'దూ తర్వాత దు'ఆ పలుకు. అందులో కలిమ షహాదహ్ ఉంది. లేక కలిమహ్ షహాదహ్ అంటే అజా'న్ అయి ఉండవచ్చు. అంటే వు'దూ చేసిన తర్వాత అజా'న్ ఇవ్వు, ఆ తర్వాత నిదానంగా నమా'జు చదువు. ఒకవేళ నీకు ఖుర్ఆన్ గుర్తుంటే చదువు. లేకుంటే **"అల్'హమ్‌దులిల్లాహ్, అల్లాహు అక్బర్, లా యిలాహ ఇల్లల్లాహ్"** అని పలుకు. అనంతరం రుకూ' చేయి."

805 [16] (ضعيف) (253/1)

وَعَنِ الْفَضْلِ بْنِ عَبَّاسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلصَّلَاةُ مَثْنَى مَثْنَى تَشَهُّدٌ فِيْ كُلِّ رَكْعَتَيْنِ وَتَخَشُّعٌ وَتَضَرُّعٌ وَتَمَسْكُنٌ. ثُمَّ تُقْنِعُ يَدَيْكَ يَقُوْلُ تَرْفَعُهُمَا إِلَى رَبِّكَ مُسْتَقْبِلًا بِبُطُوْنِهِمَا وَجْهَكَ. وَتَقُوْلُ يَا رَبِّ يَا رَبِّ. وَمَنْ لَّمْ يَفْعَلْ ذَلِكَ فَهُوَ كَذَا وَكَذَا". وَفِيْ رِوَايَةٍ: "فَهُوَ خِدَاجٌ". رَوَاهُ التِّرْمِذِيُّ.

---

114) వివరణ-804: ఈ 'హదీసు' ద్వారా తొందరగా ముఖ్య విధులు సరిగా నిర్వర్తించకపోతే, నమా'జు స్వీకరించబడదు, అని తెలిసింది. విధులను నిదానంగా నిర్వర్తించాలి. నమా'జులో ఖుర్ఆన్, సూరహ్ ఫాతి'హ చదవటం కూడా తప్పనిసరి. ఒకవేళ ఎవరికైనా ఖుర్ఆన్ కొంచెం కూడా గుర్తులేకపోతే, దానికి బదులుగా త'హ్మీద్, తక్‌బీర్, త'హ్లీల్ సరిపోతాయి. అయితే సాధ్యం అయినంత వరకు ఖుర్ఆన్ కంఠస్తం చేయటానికి ప్రయత్నించాలి.

805. (16) [1/253-బలహీనం]

ఫ'ద్ల్ బిన్ 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నమా'జు రెండు రెండు రకా'తులు, ప్రతి రెండు రకా'తుల తరువాత, తషహ్హుద్ అంటే అత్త'హియ్యాతు ఉంది. ఇంకా నమా'జులో వినయ విధేయతలు, దీనత్వం, అసహాయత బహిర్గతం కావాలి. నమా'జు పూర్తయిన తర్వాత రెండు చేతులను అరచేతులు తనవైపు ఉండేటట్లు అంటే ముఖం ముందు ఉండాలి. దైవాన్ని ఇలా ప్రార్థించండి, "ఓ నా ప్రభూ! నా పాపాలను మన్నించు, నన్ను క్షమించు," సరైన విధంగా ప్రార్థించండి, అలా చేయనివారి నమా'జు అసంపూర్ణంగా ఉంటుంది. [115] (తిర్మిజి')

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

806 - [17] (صحيح) (253/1)

عَنْ سَعِيْدِ بْنِ الْحَارِثِ بْنِ الْمُعَلَّى قَالَ: صَلَّى لَنَا أَبُوْ سَعِيْدِ الْخُدْرِيُّ. فَجَهَرَ بِالتَّكْبِيْرِ حِيْنَ رَفَعَ رَأْسَهُ مِنَ السُّجُوْدِ وَحِيْنَ سَجَدَ وَحِيْنَ رَفَعَ مِنَ الرَّكْعَتَيْنِ. وَقَالَ: هَكَذَا رَأَيْتُ النَّبِيَّ صلى الله عليه وسلم. رَوَاهُ الْبُخَارِيُّ.

806. (17) [1/253-దృఢం]

స'యీద్ బిన్ 'హారిస్'బిన్ ముఅల్లా'(ర) కథనం: అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) మాకు నమా'జు చదివించారు. సజ్దా నుండి తల ఎత్తినపుడు బిగ్గరగా "అల్లాహు అక్బర్" అని పలికారు. సజ్దాలో వెళ్ళినపుడు కూడా బిగ్గరగా "అల్లాహు అక్బర్" అని పలికారు. ఇంకా రెండు రకాతులు చదివి మూడవ రకాత్ కోసం నిలబడినపుడు బిగ్గరగా "అల్లాహు అక్బర్" అని పలికారు. నమా'జు పూర్తయిన తర్వాత, 'ప్రవక్త (స) ఇలాగే చేస్తూ ఉండటం నేను చూశాను' అనిఅన్నారు. [116] (బు'ఖారీ)

807 [18] (صحيح) (253/1)

وَعَنْ عِكْرَمَةَ قَالَ: صَلَّيْتُ خَلْفَ شَيْخٍ بِمَكَّةَ فَكَبَّرَ ثِنْتَيْنِ وَّعِشْرِيْنَ تَكْبِيْرَةً فَقُلْتُ لِابْنِ عَبَّاسٍ: إِنَّهُ أَحْمَقُ فَقَالَ: ثَكِلَتْكَ أُمُّكَ سُنَّةُ أَبِي الْقَاسِمِ صلى الله عليه وسلم. رَوَاهُ الْبُخَارِيُّ.

807. (18) [1/253-దృఢం]

'ఇక్రమ (ర) కథనం: మక్కాలో నేనొక పండితుని వెనక నమా'జ్ చదివాను. అతను (4 రకాతులలో) 22 తక్‌బీర్లు పలికారు. అనంతరం నేను మా గురువు గారు ఇబ్నె 'అబ్బాస్ (ర) తో ఇతనికి నమా'జు చదివించడం తెలియదు,' అని అన్నాను. అప్పుడు ఇబ్నె 'అబ్బాస్ (ర) నాతో, 'నీ పాడుగాను! ఇది ప్రవక్త (స) పద్ధతి,' అని అన్నారు. [117] (బు'ఖారీ)

808 [19] (صحيح) (254/1)

وَعَنْ عَلِيِّ بْنِ الْحُسَيْنِ مُرْسَلًا قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُكَبِّرُ فِي الصَّلَاةِ كُلَّمَا خَفَضَ وَرَفَعَ فَلَمْ تَزَلْ صَلَاتُهُ حَتَّى لَقِيَ اللهُ تَعَالَى. رَوَاهُ مَالِكٌ.

808. (19) [1/254-దృఢం]

---

115) వివరణ-805: ప్రారంభంలో రెండు రకాతులు విధించడం జరిగింది. ఆ తరువాత రెండు రకాతుల నమా'జు 4 రకాతుల నమా'జుగా, 1 రకా'త్ నమా'జు 3 రకాత్‌ల నమా'జుగా పెంచడం జరిగింది. ఫజ్ర్ నమా'జును రెండు రకా'తులనే కొనసాగించటం జరిగింది. లేదా రెండు, రెండు రకా'త్ లంటే నఫిల్ నమా'జులు అయి ఉండవచ్చు. అంటే నఫిల్ నమా'జు రెండేసి రకా'త్‌లు చదవడమే ఉత్తమం. ఎందుకంటే తషహ్హుద్ అధికంగా ఉంది. నాలుగు కూడా చదవవచ్చు. నమా'జులో వినయ వినమ్రతలు తప్పకుండా ఉండాలి. ఇవి లేకుండా నమా'జు పరిపూర్ణం కాదు.

116) వివరణ-806: అంటే ఇమామ్ బిగ్గరగా తక్‌బీర్లు పలకాలి. దానివల్ల ముఖ్తదీలు విని ఇమామ్‌ను అనుసరించటానికి. అన్ని నమా'జుల్లో బిగ్గరగా పలకాలి.

117) వివరణ-807: కొందరు తక్‌బీర్లను బిగ్గరగా పలకటం మానివేశారు. తక్‌బీర్లు బిగ్గరగా పలకాలని 'ఇక్రమకు కూడా తెలియదు. ఆ పండితులు అంటే అబూ హురైరహ్ బిగ్గరగా తక్‌బీర్లు పలకటంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అతనికి ఏమి తెలియదని అనుకున్నారు. దానికి ఇబ్నె 'అబ్బాస్ (ర) సమాధానమిస్తూ, 'ఇమామ్ తక్‌బీర్లను బిగ్గరగా పలకాలి. ఇదే ప్రవక్త (స) సాంప్రదాయం,' అని అన్నారు.

'అలీ బిన్ 'హుసైన్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రతి నమా'జ్‌లో తక్‌బీర్ పలికేవారు. అంటే ప్రవక్త(స) రుకూ' చేసినపుడు, సజ్దా చేసినపుడు "అల్లాహు అక్బర్" అని పలికేవారు. లేచి నపుడు కూడా "అల్లాహు అక్బర్" అని పలికేవారు. మరణం వరకు ప్రవక్త (స) నమా'జు ఇలాగే ఉండేది. (ముఅత్తా ఇమామ్ మాలిక్)

809 [20] (صحيح) (254/1)

وَعَنْ عَلْقَمَةَ قَالَ: قَالَ لَنَا ابْنُ مَسْعُوْدٍ: أَلَا أُصَلِّيْ بِكُمْ صَلَاةَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم؟ فَصَلَّى وَلَمْ يَرْفَعْ يَدَيْهِ إِلَّا مَرَّةً وَّاحِدَةً مَعَ تَكْبِيْرَةِ الْاِفْتِتَاحِ. رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ. وَقَالَ أَبُوْ دَاوُدَ: لَيْسَ هُوَ بِصَحِيْحٍ عَلَى هَذَا الْمَعْنَى.

809. (20) [1/254-దృఢం]

'అల్ ఖమహ్ (ర) కథనం: ఇబ్నె మస్'ఊద్ (ర) మాతో మీకు ప్రవక్త (స) నమా'జ్ చదివించనా! అని అతను నమా'జు చదివించారు. "తక్‌బీరె త'హ్రీమ చేసినపుడు రఫ'అయదైన్ చేశారు." (తిర్మిజి', అబూ దావూ'ద్, నసాయి')

810 [21] (صحيح) (254/1)

وَعَنْ أَبِيْ حُمَيْدٍ السَّاعِدِيِّ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا قَامَ إِلَى الصَّلَاةِ اسْتَقْبَلَ الْقِبْلَةَ وَرَفَعَ يَدَيْهِ وَقَالَ: اللهُ أَكْبَرُ. رَوَاهُ ابْنُ مَاجَهُ.

810. (21) [1/254-దృఢం]

అబూ 'హుమైది అస్సా'అదీ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జుకోసం నిలబడినపుడు ఖిబ్లావైపు తిరిగి, రెండు చేతులను ఎత్తి, "అల్లాహు అక్బర్," అని పలికే వారు. (ఇబ్నె మాజహ్)

811 [22] (صحيح) (254/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: صَلّى بِنَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم الظُّهْرَ وَفِيْ مُؤَخِّرِ الصُّفُوْفِ رَجُلٌ فَأَسَاءَ الصَّلَاةَ فَلَمَّا سَلَّمَ. نَادَاهُ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "يَا فُلَانُ أَلَا تَتَّقِي اللهَ؟ أَلَا تَرَى كَيْفَ تُصَلِّيْ؟ إِنَّكُمْ تَرَوْنَ أَنَّهُ يَخْفَى عَلَيَّ شَيْءٌ مِمَّا تَصْنَعُوْنَ. وَاللهِ إِنِّيْ لَأَرَى مِنْ خَلْفِيْ كَمَا أَرَى مِنْ بَيْنَ يَدَيَّ" رَوَاهُ أَحْمَدُ.

811. (22) [1/254-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) మాకు "జుహ్ర్ నమా'జు చదివించారు. వెనుక పంక్తిలో ఒక వ్యక్తికి నమా'జు చదవటం సరిగా తెలియదు. ప్రవక్త (స) నమా'జు ముగించి, అతన్ని పిలిచి, 'అల్లాహ్ కు భయపడు. నువ్వు నమా'జు ఎలా చదువు తున్నావు, నీవు చేస్తున్నది నాకు తెలియదను కుంటున్నావా? అల్లాహ్ సాక్షి! ఏవిధంగా ముందు చూస్తానో, అదే విధంగా వెనుకకూడా చూస్తాను,' అని అన్నారు.[118] (అ'హ్మద్)

=====

11- بَابُ مَا يَقْرَأُ بَعْدَ التَّكْبِيْرِ

11. తక్‌బీర్ తరువాత పఠించే దు'ఆలు

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

812 [1] (متفق عليه) (256/1)

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَسْكُتُ بَيْنَ التَّكْبِيْرِ وَبَيْنَ الْقِرَاءَةِ إِسْكَاتَةً فَقُلْتُ بِأَبِيْ وَأُمِّيْ يَا رَسُوْلَ اللهِ إِسْكَاتُكَ بَيْنَ التَّكْبِيْرِ وَالْقِرَاءَةِ مَا تَقُوْلُ قَالَ: "أَقُوْلُ اللَّهُمَّ بَاعِدْ بَيْنِيْ وَبَيْنَ خَطَايَايَ كَمَا بَاعَدْتَّ بَيْنَ الْمَشْرِقِ وَالْمَغْرِبِ اَللَّهُمَّ نَقِّنِيْ مِنَ الْخَطَايَا كَمَا يُنَقَّى الثَّوْبُ الْأَبْيَضُ مِنَ الدَّنَسِ. اللَّهُمَّ اغْسِلْ خَطَايَايَ بِالْمَاءِ وَالثَّلْجِ وَالْبَرَدِ".

812. (1) [1/256-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) తక్‌బీరె త'హ్రీమ మరియు ఖిరాఅత్‌ల మధ్య మౌనంగా ఉండే వారు. 'నా తల్లిదండ్రులు మీకోసం త్యాగంకాను. తక్‌బీరె తహ్రీమ్ మరియు ఖిరాఅత్‌ల మధ్య

118) వివరణ-811: అంటే అల్లాహ్ ప్రవక్తలకు మహిమలు ప్రసాదిస్తాడు. అందులోని బాగమే ఇది.

నిశ్శబ్దంగా తమరు ఏం చదువుతారు,' అని విన్నవించుకున్నాను. దానికి ప్రవక్త (స), 'తక్‌బీరె తహ్రీమ్ తరువాత నేను ఈ దు'ఆ పఠిస్తాను అని చెప్పారు. "అల్లాహుమ్మ బా'ఇద్ బైనీ వబైన 'ఖ'తాయాయ కమా బా'అద్ త బైనల్ మష్‌రిఖి వల్ మ'గ్‌రిబి. అల్లాహుమ్మ నఖ్నినీ మినల్ 'ఖ'తాయా, కమా యునఖ్ఖస్సా'బుల్ అబ్‌య'ద్ మినద్దనసి. అల్లాహుమ్మ'గ్‌సిల్ 'ఖ'తాయాయ బిల్ మాఇ' వస్స'ల్‌జి, వల్ బరది." -- 'ఓ నా ప్రభూ! నాకూ నా పాపాలకు మధ్య తూర్పు-పడమరల మధ్య ఉన్నంత దూరం చేయి. ఓ నాప్రభూ! నన్ను పాపాల నుండి వస్త్రాలు మాలిన్యాల నుండి పరిశుభ్ర పరచబడినట్టు పరిశుభ్రపరచు. ఓ అల్లాహ్! నా పాపాలను నీళ్ళతో, మంచుతో మరియు వడగండ్లతో పరిశుభ్ర పరచు." [119] (బు'ఖారీ, ముస్లిమ్)

813 [2] (صحيح) (256/1)

وَعَنْ عَلِيِّ بْنِ أَبِي طَالِبٍ رضي الله عَنْهُ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم إِذَا قَامَ إِلَى الصَّلَاةِ. وَفِي رِوَايَةٍ: كَانَ إِذَا افْتَتَحَ الصَّلَاةَ كَبَّرَ. ثُمَّ قَالَ: "وَجَّهْتُ وَجْهِيَ لِلَّذِي فَطَرَ السَّمَاوَاتِ وَالْأَرْضِ حَنِيفًا وَّمَا أَنَا مِنَ الْمُشْرِكِيْنَ. إِنَّ صَلَاتِيْ وَنُسُكِيْ وَمَحْيَايَ وَمَمَاتِيْ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ. لَا شَرِيْكَ لَهُ. وَبِذٰلِكَ أُمِرْتُ وَأَنَا مِنَ الْمُسْلِمِيْنَ. اللّٰهُمَّ أَنْتَ الْمَلِكُ. لَا إِلٰهَ إِلَّا أَنْتَ. أَنْتَ رَبِّيْ وَأَنَا عَبْدُكَ. ظَلَمْتُ نَفْسِيْ وَاعْتَرَفْتُ بِذَنْبِيْ. فَاغْفِرْ لِيْ ذُنُوْبِيْ جَمِيْعًا. إِنَّهُ لَا يَغْفِرُ الذُّنُوْبَ إِلَّا أَنْتَ. وَاهْدِنِيْ لِأَحْسَنِ الْأَخْلَاقِ. لَا يَهْدِيْ لِأَحْسَنِهَا إِلَّا أَنْتَ. وَاصْرِفْ عَنِّيْ سَيِّئَهَا. لَا يَصْرِفُ عَنِّيْ سَيِّئَهَا إِلَّا أَنْتَ. لَبَّيْكَ وَسَعْدَيْكَ وَالْخَيْرُ كُلُّهُ فِيْ يَدَيْكَ. وَالشَّرُّ لَيْسَ إِلَيْكَ. أَنَا بِكَ وَإِلَيْكَ تَبَارَكْتَ وَتَعَالَيْتَ أَسْتَغْفِرُكَ وَأَتُوْبُ إِلَيْكَ".

وَإِذَا رَكَعَ قَالَ: "اللّٰهُمَّ لَكَ رَكَعْتُ وَبِكَ آمَنْتُ وَلَكَ أَسْلَمْتُ خَشَعَ لَكَ سَمْعِيْ وَبَصَرِيْ وَمُخِّيْ وَعَظْمِيْ وَعَصَبِيْ".

فَإِذَا رَفَعَ قَالَ: "اللّٰهُمَّ رَبَّنَا لَكَ الْحَمْدُ مِلْءَ السَّمَاوَاتِ وَمِلْءَ الْأَرْضِ وَمِلْءَ مَا بَيْنَهُمَا وَمِلْءَ مَا شِئْتَ مِنْ شَيْءٍ بَعْدُ".

وَإِذَا سَجَدَ قَالَ: "اللّٰهُمَّ لَكَ سَجَدْتُّ وَبِكَ آمَنْتُ وَلَكَ أَسْلَمْتُ سَجَدَ وَجْهِيَ لِلَّذِيْ خَلَقَهُ وَصَوَّرَهُ وَشَقَّ سَمْعَهُ وَبَصَرَهُ تَبَارَكَ اللّٰهُ أَحْسَنُ الْخَالِقِيْنَ".

ثُمَّ يَكُوْنَ مِنْ آخِرِ مَّا يَقُوْلُ بَيْنَ التَّشَهُّدِ وَالتَّسْلِيْمِ: "اَللّٰهُمَّ اغْفِرْ لِيْ مَا قَدَّمْتُ وَمَا أَخَّرْتُ وَمَا أَسْرَرْتُ وَمَا أَعْلَنْتُ وَمَا أَسْرَفْتُ وَمَا أَنْتَ أَعْلَمُ بِهِ مِنِّيْ أَنْتَ الْمُقَدِّمُ وَأَنْتَ الْمُؤَخِّرُ لَا إِلٰهَ إِلَّا أَنْتَ". رَوَاهُ مُسْلِمٌ.

وَفِيْ رِوَايَةٍ لِلشَّافِعِيِّ: "وَالشَّرُّ لَيْسَ إِلَيْكَ وَالْمَهْدِيُّ مَنْ هَدَيْتَ أَنَا بِكَ وَإِلَيْكَ لَا مَنْجَى مِنْكَ وَلَا مَلْجَأَ إِلَّا إِلَيْكَ تَبَارَكْتَ".

813. (2) [1/256-దృఢం]

'అలీ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జుకు నిలబడి నపుడు, మరో ఉల్లేఖనంలో నమా'జు ప్రారంభించి నపుడు తక్‌బీరె త'హ్రీమ్ తరువాత ఈ దు'ఆ పఠించే వారు: "వజ్జహ్‌తు వజ్‌హియ లిల్లజీ ఫ'తరస్సమా వాతి వల్ అర్'ద 'హనీఫఫన్ వ మా అనా మినల్ ముష్‌రికీన్. ఇన్న'స్సలాతీ వ నుసుకీ వ మ'హ్‌యాయ వమమాతీ లిల్లాహి రబ్బిల్'ఆలమీన్. లాషరీక లహు, వ బిజా'లిక ఉమిర్‌తు వ అనా మినల్ ముస్‌లిమీన్. అల్లాహుమ్మ అన్‌తల్ మలికు, లా ఇలాహ ఇల్లా అంత. అంత రబ్బీ వఅనా అబ్‌దుక. "జలమ్‌తు నఫ్‌సీ. వ అ'అతరఫ్‌తు బి జ'న్‌బీ, ఫ'గ్‌ఫిర్‌లీ జు'నూబీ జమీఅన్. ఇన్నహు లాయ'గ్ ఫిరుజ్జు'నూబ ఇల్లా అంత. వహ్‌దినీ లి అ'హ్‌సనిల్ అ'ఖ్‌లాఖి. లా యహ్‌దీ లిఅ'హ్‌సనిహా ఇల్లా అంత. వ'స్‌రిఫ్ 'అన్నీ సయ్యిఅ'హా. లా య'స్‌రిఫ్ 'అన్నీ సయ్యిఅ'హా ఇల్లా అంత. "లబ్బయ్ క వ స'అదయ్ క, వల్ 'ఖైరు కుల్లుహూ ఫి యదయ్ క. వష్షర్రు లైస ఇలైక. అనా బిక వ ఇలైక్. తబారక్త వ త'ఆలైత. అస్త'గ్ఫిరుక వ అతూబు ఇలైక." -- 'నేను నా ముఖాన్ని భూమ్యాకాశాలను సృష్టించిన ఆయన వైపునకు త్రిప్పుకున్నాను. నేను ఒక్క దైవాన్నే ఆరాధించేవాడిని, నేను అవిశ్వాసిని కాను. నిస్సందేహంగా నా నమా'జు, నా ఖుర్‌బానీ, నా

119) వివరణ-812: తక్‌బీరె తహ్రీమ్ తర్వాత అనేక దు'ఆలు ఉన్నాయి. వాటిని గురించి ముందు పేజీల్లో పేర్కొనడం జరుగుతుంది. నమా'జు చేసేవారు వీటిలో ఏదైనా చదువుకోవచ్చు.

జీవితం, నా మరణం, అన్నీ, సమస్త లోకాలకు ప్రభువైన అల్లాహ్ కొరకే. అతనికి భాగస్వాము లెవ్వరూ లేరు. నన్ను దీన్ని గురించే ఆదేశించడం జరిగింది. నేను ముస్లిమును. ఓ ప్రభూ! నీవే వాస్తవ పాలకుడవు, నీవు తప్ప మరొక ఆరాధ్యుడు లేడు, నీవే నా ప్రభువువు, నేను నీ దాసుణ్ణి. నా ఆత్మకు నేను అన్యాయం చేసుకున్నాను. నేను నా పాపాలను ఒప్పుకుంటున్నాను. కనుక నీవూ నా పాపాలన్నిటినీ క్షమించు. నిశ్చయంగా, నీవు మాత్రమే పాపాలను క్షమించగలవాడవు. నాకు మంచి గుణాల వైపు మార్గం చూపించు. నీవే మంచి గుణాల వైపు మార్గం చూపించే వాడవు. ఇంకా నా నుండి నా పాపాలను దూరం చేయి. నీవు మాత్రమే పాపాలను దూరంచేసే వాడవు. నీ ఆజ్ఞాపాలన చేస్తున్నాను. నీ సహాయాన్ని అర్థిస్తున్నాను. మేలంతా నీ చేతుల్లోనే ఉంది. చెడు నీ నుండి రాదు. నేను నీ ఆధీనంలో ఉన్నాను. నీవు అత్యంత శుభకరుడవు. అత్యున్నతుడవు. నేను నిన్ను క్షమాపణ కోరుతున్నాను. నీ సన్నిధిలో పశ్చాత్తాప పడుతున్నాను.'

ప్రవక్త (స) రుకూలో ఈ దు'ఆ పఠించేవారు: "అల్లాహుమ్మ లక రక'అతు, వ బిక ఆమన్తు. వలక అస్లమ్తు. 'ఖష'అలక సమ్'యీ, వబ'సరీ, వము'ఖ్ఖీ, వఅ''జమీ, వ 'అ'సబీ." -- 'ఓ అల్లాహ్! నేను నీ ముందు వంగాను. నిన్ను విశ్వసించాను. నీకు విధేయుడనయ్యాను. నా చెవులు, నా కళ్ళు, నా మెదడు, నా ఎముకలు, నా నరాలు అన్నీ నీ ఆధీనంలో ఉన్నాయి.'

ప్రవక్త (స) రుకూ నుండి లేచినపుడు ఈ దు'ఆ పఠించే వారు: "అల్లాహుమ్మ రబ్బనా లకల్ హమ్దు మిల్ అస్సమా వాతి వల్అర్'ది వమా బైనహుమా, వమిల్అ మా షిఅ'త మిన్ షైయిన్ బ'అదు." -- 'ఓ అల్లాహ్ నా ప్రభూ! భూమ్యాకాశాల నిండా మరియు వాటి మధ్య అంతా, నీ స్తోత్రమే ఉంది. వాటి అంతటి లోనూ మరియు వాటి తర్వాతనూ, నీవు కోరిందే ఉంది.'

ప్రవక్త (స) సజ్దాలో ఈ దు'ఆ చదివేవారు: "అల్లాహుమ్మ లక సజద్ తు, వ బిక ఆమన్తు, వలక అస్లమ్తు. సజద వజ్హియ లిల్లజీ ఖలఖహు వ సవ్వరహు వ షఖ్ఖ సమ్అహు వబ'సరహు. తబార కల్లాహు అ'హ్సనల్ 'ఖాలిఖీన్." -- 'ఓ అల్లాహ్! నేను నీకు సజ్దాచేశాను, నిన్ను విశ్వసించాను, నీకు విధేయుడ నయ్యాను. నా ముఖం, దాన్ని సృష్టించి, దాని రూపాన్ని తీర్చిదిద్ది, దాని వినికిడినీ, దృష్టినీ విప్పిన ఆయనకు సజ్దా చేసింది. అల్లాహ్ శుభకరుడు, సర్వ శ్రేష్ఠ సృష్టికర్త.'

ప్రవక్త (స) అత్త'హియ్యాతు మరియు సలామ్ల మధ్య ఈ దు'ఆ పఠించేవారు: "అల్లాహుమ్మ'గ్ ఫిర్లీ మా ఖద్దమ్తు, వ మా అ'ఖ్ఖర్తు, వ మా అస్రర్తు, వ మా అ'అలన్తు, వ మా అస్రఫ్తు, వ మా అన్త అ'అలము బిహి మిన్ని. అన్తల్ ముఖద్దిము, వ అన్తల్ ముఅ'ఖ్ఖిరు, లాఇ'లాహ ఇల్లా అంత." -- 'ఓఅల్లాహ్! నేను చేసిన, ఇంకా చేయని, రహస్యంగా ఉన్న, బహిర్గతంగా ఉన్న పాపాలను, నా దుర్మా ర్గాలను, నీకు తెలిసి ఉన్న వాటిని, అన్నిటిని క్షమించు. నీవే వెనుక ముందూ చేసే వాడవు. నీవు తప్ప ఆరాధ్యులెవరూ లేరు.' (ముస్లిమ్)

షాఫయీ ఉల్లేఖనంలో తక్బీరె త'హ్రీములో చదివిన 'వల్ ఖైరుకుల్లహు ఫీ యదైక' తరువాత ఈ పదాలు ఉన్నాయి. "వష్షర్రు లైస ఇలైక, వల్ మహ్దియ్యు మన్ హదైత. అనా బిక, వ ఇలైక, లామన్జా మిన్క వలా మల్జాఅ ఇల్లా ఇలైక తబారక్త." -- 'చెడును నీపై మోపడం జరుగదు, నీవు సన్మార్గం చూపినవాడే సన్మార్గగాముడు. నేను, నీ సహాయంతోనే ఉన్నాను, మరియు నీ వైపుకే మరలుతున్నాను. సాఫల్యం మరియు శరణం నీ నుండే లభిస్తాయి. నీవే చాలా శుభాలమయుడవు.'

814 [3] (صحيح) (257/1)

وَعَنْ أَنَسٍ: أَنَّ رَجُلًا جَاءَ فَدَخَلَ الصَّفَّ وَقَدْ حَفَزَهُ النَّفَسُ فَقَالَ: "الله اكبر. الْحَمْدُ للهِ حَمْدًا كَثِيْرًا طَيِّبًا مُّبَارَكًا فِيْهِ". فَلَمَّا قَضَى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم صَلَاتَهُ قَالَ: "أَيُّكُمْ

الْمُتَكَلِّمُ بِالْكَلِمَاتِ؟" فَأَرَمَّ الْقَوْمُ. فَقَالَ: "أَيُّكُمُ الْمُتَكَلِّمُ بِالْكَلِمَاتِ؟" فَأَرَمَّ الْقَوْمُ. فَقَالَ: "أَيُّكُمُ الْمُتَكَلِّمُ بِهَا فَإِنَّهُ لَمْ يَقُلْ بَأْسًا". فَقَالَ رَجُلٌ: جِئْتُ وَقَدْ حَفَزَنِيَ النَّفَسُ فَقُلْتُهَا. فَقَالَ: "لَقَدْ رَأَيْتُ اثْنَيْ عَشَرَ مَلَكًا يَبْتَدِرُونَهَا أَيُّهُمْ يَرْفَعُهَا". رَوَاهُ مُسْلِمٌ.

814. (3) [1/257-దృఢం]

అనస్ (ర) కథనం: ఒక వ్యక్తి వచ్చాడు, పంక్తిలో కలిశాడు. ఆయాసంతో ఉన్నాడు. ఆ స్థితిలోనే అతని నోట ఈ పదాలు వెలువడ్డాయి. "అల్లాహుఅక్బర్, అల్'హమ్దు లిల్లాహి 'హమ్దన్ కసీ'రన్ 'తయ్యిబన్ ముబారకన్ ఫీహ్." -- 'అల్లాహ్ గొప్పవాడు, అత్యధిక, మంచి, శుభకర స్తోత్రాలన్నీ అల్లాహ్ కొరకే.' ప్రవక్త (స) నమా'జు అనంతరం ప్రజలవైపు తిరిగి, 'ఈ దు'ఆ ఎవరు చదివారు,' అని అడిగారు. అందరూ నిశ్శబ్దంగా ఉన్నారు. ఎవరూ సమాధానం ఇవ్వలేదు. మూడుసార్లు అడిగారు. అనంతరం, 'ఇందులో భయపడవలసిన పని లేదు. అతడు తప్పు ఏమీ చేయలేదు,' అని అన్నారు. ఒక వ్యక్తి లేచి, 'నేనన్నాను. నేను మస్జిదులో ప్రవేశించాను అప్పుడు ఆయాసంతో ఉన్నాను,' అని అన్నాడు. అప్పుడు ప్రవక్త (స) నేను 12 మంది దైవదూతలను ఆ వచనాలను అల్లాహ్ వద్దకు తీసుకొని వెళ్ళడానికి తొందరపడుతూ ఉండటం చూశాను.

అంటే ఈ వచనాలు దైవం వద్ద స్వీకృతి పొందాయి. వీటిని పఠించటం అభిలషణీయమే. (ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

815 [4] (صحيح) (258/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا افْتَتَحَ الصَّلَاةَ قَالَ: "سُبْحَانَكَ اللَّهُمَّ وَبِحَمْدِكَ وَتَبَارَكَ اسْمُكَ وَتَعَالَى جَدُّكَ وَلَا إِلَهَ غَيْرُكَ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ.

815. (4) [1/258-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జు ప్రారంభిస్తే ఈదు'ఆ చదివేవారు: "సుబ్'హానక అల్లాహుమ్మ వబి'హమ్దిక వతబారకస్ముక వత'ఆలా జద్దుక వలా యిలాహ 'గైరుక" -- 'ఓ అల్లాహ్! నీవు పరిశుద్ధుడవు, సర్వస్తోత్రాలూ నీ కొరకే, నీ నామం శుభనామం, నీవు మహోన్నతుడవు, నీవు తప్ప ఆరాధ్యులెవరూ లేరు.' (తిర్మిజి', అబూ దావూ'ద్)

816 [5] (صحيح) (258/1)

وَرَوَاهُ ابْنُ مَاجَه عَنْ أَبِيْ سَعِيْدٍ. وَقَالَ التِّرْمِذِيُّ: هَذَا حَدِيْثٌ لَا نَعْرِفُهُ إِلَّا مِنْ حَدِيْثِ حَارِثَةَ وَقَدْ تُكُلِّمَ فِيْهِ مِنْ قِبَلِ حِفْظِهِ.

816. (5) [1/258-దృఢం]

దీనినే ఇబ్నె మాజహ్, అబూ స'యీద్ ద్వారా కూడా ఉల్లేఖించారు.

817 [6] (ضعيف) (259/1)

وَعَنْ جُبَيْرِ بْنِ مُطْعِمٍ: أَنَّهُ رَأَى رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يُصَلِّيْ صَلَاةً قَالَ: "اللهُ أَكْبَرُ كَبِيْرًا. اللهُ أَكْبَرُ كَبِيْرًا. اللهُ أَكْبَرُ كَبِيْرًا. وَالْحَمْدُ للهِ كَثِيْرًا. وَالْحَمْدُ للهِ كَثِيْرًا. وَالْحَمْدُ للهِ كَثِيْرًا. وَّسُبْحَانَ اللهِ بُكْرَةً وَأَصِيْلًا: "ثَلَاثًا" أَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطَانِ مِنْ نَفْخِهِ وَنَفْثِهِ وَهَمْزِهِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهُ؛ إِلَّا أَنَّهُ لَمْ يَذْكُرْ: "وَالْحَمْدُ للهِ كَثِيْرًا". وَذَكَرَ فِيْ آخِرِهِ: "مِنَ الشَّيْطَانِ الرَّجِيْمِ". وَقَالَ عَمْرُ رَضِيَ اللهُ عَنْهُ: نَفْخُهُ الْكِبْرُ وَنَفْثُهُ الشِّعْرُ وَهَمْزُهُ الْمُوْتَةُ.

817. (6) [1/259-బలహీనం]

జుబైర్ బిన్ ము'త్'ఇమ్ (ర) కథనం: ప్రవక్త (స)ను నమా'జు చదువుతుండగా చూశాను. ప్రవక్త (స) తక్బీరె త'హ్రీమ్ తర్వాత ఈ దు'ఆను పఠించేవారు.

"అల్లాహు అక్బర్ కబీరా, అల్లాహు అక్బర్ కబీరా, అల్లాహు అక్బర్ కబీరా, వల్'హమ్దులిల్లాహి కసీ'రా, వల్'హమ్దు లిల్లాహి కసీ'రా, వల్'హమ్దు లిల్లాహి కసీ'రా, సుబ్'హానల్లాహి బుక్'రతన్ వ అ'సీలా, స'లాస'హ్. అ'ఊజుబిల్లాహి మినష్షై'తాన్, మిన్ నఫ్'ఖిహి, వ నఫ్సి'హి వ హమ్'జిహి." -- 'అల్లాహ్ చాలా గొప్పవాడు, అల్లాహ్ చాలా గొప్పవాడు, అల్లాహ్ చాలా గొప్పవాడు. సర్వ స్తోత్రాలూ అల్లాహ్ కొరకే, సర్వ స్తోత్రాలూ అల్లాహ్ కొరకే, సర్వస్తోత్రాలు అల్లాహ్‌కొరకే, నేను ఉదయం సాయంత్రం అల్లాహ్ పరిశుద్ధతను కొనియాడుతున్నాను, మూడుసార్లు. నేను షై'తాన్ నుండి, వాడి అహంకారం నుండి, వాడి

చెడు నుండి, వాడి కలతల నుండి అల్లాహ్ శరణుకోరు తున్నాను.' (అబూ దావూ'ద్, ఇబ్నె మాజహ్)

అతడు ఈ వాక్యాలు పేర్కొన లేదు: *"వల్'హమ్‌దు లిల్లాహి కసీ'రా,"* చివరలో అన్నారు: *"మిన్‌షైతా'ని నిర్రజీమ్,"* మరియు 'ఉమర్ (ర) అన్నారు: 'నేను షైతాను పుట్టించే దురహంకారము నుండి, వాడి దుష్ట కవిత్వం నుండి మరియు వాడి పిచ్చి చేష్టలనుండి (అల్లాహ్ శరణుకోరుతున్నాను.')

818 [7] (ضعيف) (259/1)

وَعَنْ سَمُرَةَ بْنِ جُنْدُبٍ: أَنَّهُ حَفِظَ عَنْ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم سكتتين: سَكْتَةً إِذَا كَبَّرَ وَسَكْتَةً إِذَا فَرَغَ مِنْ قِرَاءَةِ (غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّيْن) فَصَدَّقَهُ أُبَيُّ بْنِ كَعْبٍ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَرَوَى التِّرْمِذِيُّ وَابْنُ مَاجَهُ. وَالدَّارِمِيُّ نَحْوَهُ.

818. (7) [1/259-బలహీనం]

సమురహ్ బిన్ జున్‌దుబ్ (ర) కథనం: ప్రవక్త (స) యొక్క రెండు మౌనాలు గుర్తించారు. ఒకటి తక్‌బీరె త'హ్రీమ తర్వాత, రెండవది సూరహ్ ఫాతి'హా " 'గైరిల్ మ'గ్'దూబి అలైహిమ్ వల'ద్దాల్లీన్" తర్వాత. 'ఉబయ్ బిన్ క'అబ్ దీన్ని ధృవీకరించారు.[120] (అబూ దావూ'ద్, తిర్మిజి', ఇబ్నె మాజహ్, దార్మీ)

819 [8] (صحيح) (260/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا نَهَضَ مِنَ الرَّكْعَةِ الثَّانِيَةِ اسْتَفْتَحَ الْقِرَاءَةَ بِ: "الْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ" وَلَمْ يَسْكُتْ. هَكَذَا فِيْ صَحِيْحِ مُسْلِمٍ. وَذَكَرَهُ الْحُمَيْدِيُّ فِيْ أَفْرَادِهِ وَكَذَا صَاحِبُ الْجَامِعِ عَنْ مُسْلِمٍ وَحْدَهُ.

819. (8) [1/260-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) రెండవ రకా'తు పూర్తిచేసి మూడవరకా'తు కోసం నిలబడిన తరువాత మౌనంగా ఉండకుండా సూరహ్ ఫాతి'హా ప్రారంభించే వారు. ఇక్కడ మౌనంగా ఉండేవారు కారు. (ముస్లిమ్)

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

820 [9] (صحيح) (260/1)

عَنْ جَابِرٍ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم إِذَا اسْتَفْتَحَ الصَّلَاةَ كَبَّرَ ثُمَّ قَالَ: "إِنَّ صَلَاتِيْ وَنُسُكِيْ وَمَحْيَايَ وَمَمَاتِيْ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ. لَا شَرِيْكَ لَهُ وَبِذٰلِكَ أُمِرْتُ وَأَنَا مِنَ الْمُسْلِمِيْنَ. اَللّٰهُمَّ اهْدِنِيْ لِأَحْسَنِ الْأَعْمَالِ وَأَحْسَنِ الْأَخْلَاقِ. لَا يَهْدِيْ لِأَحْسَنِهَا إِلَّا أَنْتَ. وَقِنِيْ سَيِّئَ الْأَعْمَالِ. وَسَيِّئَ الْأَخْلَاقِ. لَا يَقِيْ سَيِّئَهَا إِلَّا أَنْتَ". رَوَاهُ النَّسَائِيُّ.

820. (9) [1/260-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జు ప్రారంభించి నపుడు 'అల్లాహు అక్బర్' అని పలికిన తరువాత ఈ దు'ఆ చదివేవారు:

"ఇన్న 'సలాతీ, వనుసుకీ, వమ'హ్యాయ, వ మమాతీ లిల్లాహి రబ్బిల్ 'ఆలమీన్. లా షరీక లహు, వబిజా'లిక ఉమిర్‌తు, వ అనా అవ్వలుల్ ముస్లిమీన్. అల్లాహుమ్మహ్‌దినీ, లిఅ'హ్‌సనిల్ అ'అమాలి వఅ'హ్‌సనిల్ అ'ఖ్‌లాఖి. లాయహ్‌దీ లి అ'హ్‌సనిహా ఇల్లా అన్‌త. వఖినీ సయ్యిఅల్ అ'అమాలి, వ సయ్యిఅల్ అ'ఖ్‌లాఖి, లా యఖి సయ్యిఅహా ఇల్లా అంత." -- 'నిస్సందేహంగా నా నమా'జు, నా ఆరాధన, నా జీవితం, నా మరణం కేవలం అల్లాహ్ కొరకే. ఆయన సర్వలోకాలకు ప్రభువు. ఆయనకు సాటి ఎవ్వరూలేరు. దీన్ని గురించే నాకు ఆదేశించడం జరిగింది. అందరికంటే నేనే మొట్ట మొదటి విధేయుడను. ఓ అల్లాహ్! నాకు సత్కార్యాలు, సద్గుణాల మార్గం చూపు. ఎందుకంటే నీవు తప్ప మరెవ్వరూ సద్గుణాలు చూపించలేరు. ఇంకా నా నుండి దుర్గుణాలను దూరం చేయి, నీవు తప్ప

---

120) వివరణ-818: మౌనం అంటే నిశ్శబ్దంగా ఉండటం, బిగ్గరగా చదవకపోవడం. తక్‌బీరె త'హ్రీమ తర్వాత ఏదైనా సూరహ్ చదవడానికి ముందు మౌనంగా ఉండే వారు. మొదటి మౌనంలో అ'ఊజుబిల్లాహ్, బిస్మిల్లాహ్, దు'ఆ చదివేవారు. రెండవ మౌనంలో కొంత ఊపిరి పీల్చేవారు. ముఖ్తదీ సూరహ్ ఫాతి'హా చదవటానికి సమయం ఇచ్చేవారు. కొందరి వద్ద మూడవ మౌనం కూడా ఉంది. అంటే ఇది రుకూ'కు ముందు. దీన్ని గురించి ఈ 'హదీసు'లో లేదు.

మరెవ్వరూ దుర్గుణాలను దూరం చేయలేరు." (నసాయి')

821 [10] (صحيح) (260/1)

وَعَنْ مُحَمَّدِ بْنِ مَسْلَمَةَ قَالَ: إِنّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم كَانَ إِذَا قَامَ يُصَلِّيْ تَطَوُّعًا قَالَ: "اللهُ أَكْبَرُ وَجَّهْتُ وَجْهِيَ لِلَّذِيْ فَطَرَ السَّمَاوَاتِ وَالْأَرْضَ حَنِيْفًا مُسْلِمًا وَمَا أَنَا مِنَ الْمُشْرِكِيْنَ". وَذَكَرَ الْحَدِيْثَ مِثْلُ حَدِيْثِ جَابِرٍ إِلَّا أَنَّهُ قَالَ: "وَأَنَا مِنَ الْمُسْلِمِيْنَ". ثُمَّ قَالَ: "اَللّٰهُمَّ أَنْتَ الْمَلِكُ لَا إِلَهَ إِلَّا أَنْتَ سُبْحَانَكَ وَبِحَمْدِكَ". ثُمَّ يَقْرَأُ. رَوَاهُ النَّسَائِيُّ.

821. (10) [1/260-దృఢం]

ము'హమ్మద్ బిన్ మస్‌లమహ్ (ర) కథనం: ప్రవక్త (స) నఫిల్ నమా'జు చదవడానికి నిలబడినప్పుడు: "అల్లాహు అక్బర్, వజ్జహ్‌తు వజ్‌హియ లిల్లజీ ఫతరస్సమా వాతి వల్‌అర్'ద 'హనీఫన్ వమా అనా మినల్ ముష్రికీన్." -- 'అల్లాహ్ గొప్పవాడు, నేను నా ముఖాన్ని చిత్తశుద్ధితో భూమ్యాకాశాలను సృష్టించిన ఆయనవైపు త్రిప్పుతున్నాను. నేను అవిధేయుడను కాను.' ఆ తరువాత జాబిర్ (ర) 'హదీసు'లా పేర్కొన్నారు. కాని ము'హమ్మద్ బిన్ మస్‌లమహ్: "అనా మినల్ ముస్లిమీన్" అని పేర్కొన్నారు. దాని తర్వాత "అల్లాహుమ్మ అంతల్ మలికు లాయి లాహ ఇల్లా అంత సుబ్'హానక వ బి'హమ్ దిక" -- 'ఓ అల్లాహ్ నీవే సార్వభౌముడవు, నీవు తప్ప ఆరాధ్యు లెవరూ లేరు. నీవు పరిశుద్ధుడవు, నీవే ప్రసంశలకు తగినవాడవు.' ఆ తరువాత ఖిరా'అత్ చేసేవారు. (నసాయి')

=====

12- بَابُ الْقِرَاءَةِ فِي الصَّلَاةِ

12. నమా'జులో ఖుర్ఆన్ పఠనం

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

822 [1] (متفق عليه) (262/1)

عَنْ عُبَادَةَ بْنِ الصَّامِتِ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا صَلَاةَ لِمَنْ لَمْ يَقْرَأْ بِفَاتِحَةِ الْكِتَابِ". وَفِيْ رِوَايَةٍ لِمُسْلِمٍ: "لِمَنْ لَمْ يَقْرَأْ بِأُمِّ الْقُرْآنِ فَصَاعِدًا.

822. (1) [1/260-ఏకీభవితం]

'ఉబాదహ్ బిన్ 'సామిత్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "సూరహ్ ఫాతి'హా చదవని వారి నమా'జు కాదు." (బు'ఖారీ, ముస్లిమ్)

ముస్లిమ్ ఉల్లేఖనంలో ఇలా ఉంది, "సూరహ్ ఫాతి'హా చదవకుండా ఎంత ఖుర్ఆన్ పఠించినా అతని నమా'జు అవదు."

823 [2] (صحيح) (262/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ صَلَّى صَلَاةً لَمْ يَقْرَأْ فِيْهَا بِأُمِّ الْقُرْآنِ فَهِيَ خِدَاجٌ ثَلَاثًا غَيْرُ تَمَامٍ". فَقِيْلَ لِأَبِيْ هُرَيْرَةَ: إِنَّا نَكُوْنُ وَرَاءَ الْإِمَامِ. فَقَالَ اِقْرَأْ بِهَا فِيْ نَفْسِكَ. فَإِنِّيْ سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "قَالَ اللهُ تعالى قَسَمْتُ الصَّلَاةَ بَيْنِيْ وَبَيْنَ عَبْدِيْ نِصْفَيْنِ وَلِعَبْدِيْ مَا سَأَلَ. فَإِذَا قَالَ الْعَبْدُ (الْحَمْدُ للهِ رَبِّ الْعَالَمِيْنَ) قَالَ اللهُ تَعَالَى حَمِدَنِيْ عَبْدِيْ وَإِذَا قَالَ: (الرَّحْمَنِ الرَّحِيْمِ). قَالَ اللهُ تَعَالى أَثْنَى عَلَيَّ عَبْدِيْ وَإِذَا قَالَ: (مَالِكِ يَوْمِ الدِّيْنِ). قَالَ: مَجَّدَنِيْ عَبْدِيْ. فَإِذَا قَالَ: (إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ). قَالَ: هَذَا بَيْنِيْ وَبَيْنَ عَبْدِيْ. وَلِعَبْدِيْ مَا سَأَلَ. فَإِذَا قَالَ: (اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّيْنَ). قَالَ: هَذَا لِعَبْدِيْ وَلِعَبْدِيْ مَا سَأَلَ". رَوَاهُ مُسْلِم.

823. (2) [1/262-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఎవరైనా నమా'జు చదివి, అందులో సూరహ్ ఫాతి'హా చదవకపోతే అతని నమా'జు అసంపూర్ణంగా ఉంటుంది. మూడు సార్లు ప్రవక్త (స): 'అతని నమా'జు అసంపూర్ణం,' అని అన్నారు. అనంతరం అబూ హురైరహ్ "మేము ఇమాము వెనుక ఉంటాం" అని అంటే, 'అప్పుడు మనసులో సూరహ్ ఫాతిహా చదువు కోండి,' అని అన్నారు. ఎందుకంటే ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను. అల్లాహ్(త) **ఆదేశం**: "నేను నమాజును నాకు దాసునికి మధ్య సగం, సగం పంచివేసాను." ఇంకా నా దాసుడు కోరింది అతని కోసం. దాసుడు: 'అల్'హమ్‌దు లిల్లాహి రబ్బిల్ 'ఆలమీన్,' అంటే అల్లాహ్(త): 'దాసుడు నా స్తోత్రం పలికాడు,' అని అంటాడు. దాసుడు: 'అర్ర'హ్మా

నిర్ర'హీమ్,' అని అంటే, అల్లాహ్(త) 'నా దాసుడు నన్ను ప్రశంసించాడు,' అని అంటాడు. దాసుడు: 'మాలికి యౌమిద్దీన్,' అని అంటే, అల్లాహ్(త): 'నా దాసుడు నా గొప్పతనాన్ని కొనియాడాడు,' అని అంటాడు. దాసుడు: 'ఇయ్యాకన'అబుదు వ ఇయ్యాక నస్తయీ'న్,' అని అంటే, అల్లాహ్(త): 'ఇది నాకు, నా దాసునికి మధ్య ఉంది, అతను నన్ను కోరినపుడు.' దాసుడు: 'ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ్,' అని అంటే, అల్లాహ్(త): 'ఇది నాకూ అర్థించే దాసులకు మధ్య ఉంది,' అని అంటాడు. [121] (ముస్లిమ్)

824 [3] (صحيح) (262/1)

وَعَنْ أَنَسٍ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم وَأَبَا بَكْرٍ وَعُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا كَانُوا يَفْتَتِحُوْنَ الصَّلَاةَ ب: "اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ". رَوَاهُ مُسْلِمٌ.

824. (3) [1/262-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) అబూ బకర్, 'ఉమర్, నమా'జును అల్'హమ్‌దులిల్లాహ్ ద్వారా ప్రారంభించే వారు. [122] (ముస్లిమ్)

---

121) వివరణ-823: సూరహ్ ఫాతి'హా చదవనిదే నమా'జు **'ఖిదాజ్'** అంటే, వ్యర్థం అని అర్థం. 'ఖిదాజ్ అంటే నష్టం. ఆ నష్టం చిన్నదైనా పెద్దదైనా సూరహ్ ఫాతి'హా చదవని వ్యక్తి నమా'జు అసంపూర్ణం, వ్యర్థం. అతడు ఇమామైనా, ముఖ్తదీ అయినా. సూరహ్ ఫాతిహా చదవని వాని నమా'జు అవదు. (బు'ఖారీ, ముస్లిమ్)

సారాంశం ఏమిటంటే, హాఫిజ్ ఇబ్ను 'అబ్దుల్ బర్ర్ ఇస్తిజ్కార్ లో ఇలా పేర్కొన్నారు, అబూ హురైరహ్ (ర) 'హదీసు' ద్వారా ప్రతినమా'జులో ఖిరా'అత్ ఫాతి'హా తప్పనిసరి అని, సూరహ్ ఫాతి'హా చదవని నమా'జు నష్టం, లోపం కలిగి ఉంటుంది. ప్రతి నమా'జులో సూరహ్ ఫాతి'హా తప్పనిసరిగా చదవాలి. నమా'జులో సూరహ్ ఫాతి'హా తప్పనిసరి కాదు అని భావిస్తున్నవారు ఖిదాజ్ పదం స్వీకరించబడే నమా'జుకు వర్తిస్తుందని భావిస్తున్నారు. ఎందుకంటే ఖిదాజ్ అంటే లోపం. లోపం ఉన్న నమా'జు సరైనదే. కాని వీరి ఈ భావన తిరస్కరించదగ్గది. ఇది తప్పనిసరి. లోపం ఉన్న నమా'జు పరిపూర్ణంకాదు. ఒకవేళ ఎవరైనా నమా'జు చదువుతూ మధ్యలో విరమిస్తే, మళ్ళీ పూర్తిగా చదవాలి. లోపం ఉన్న నమా'జు పరిపూర్ణంకాదు అని అనడానికి ఎటువంటి ఆధారం లేదు. అల్లామా అల్బమీ *షర్హు జామిఉస్సగీర్* లో ఇలా పేర్కొన్నారు, పండితులు ఈ 'హదీసు' మరియు ఇతర 'హదీసు'ల ద్వారా నమా'జులో సూరహ్ ఫాతి'హా చదవడం తప్పనిసరి అని నిరూపించారు. ఇంకా దాన్నే పఠించాలి ఒకవేళ దాని అనువాదం చదివితే కుదరదు. విధి నమా'జులైనా, నఫిల్ నమా'జులైనా; పురుషులైనా, స్త్రీలయినా ఎలా చదివినా సూరహ్ ఫాతి'హా చదవటం తప్పని సరి. ఇమామ్, ముఖ్తదీ అందరికీ వర్తిస్తుంది. ఇదే పండితులందరి అభిప్రాయం. అల్లామా జర్ఖానీ షర్హు మువత్తా మొదటి భాగం 159 పేజీలో ఇలా పేర్కొన్నారు. అబూ హురైరహ్ (ర) 'హదీసు' స్పష్టమైన సాక్ష్యాధారం. ఇది అందరికి వర్తిస్తుంది. సూరహ్ ఫాతి'హా చదవటం తప్పనిసరి. సూరహ్ ఫాతి'హా చదవకుండా ఎవరి నమా'జు స్వీకరించ బడదు. అల్లామా 'అ'జీ'జీ *షర్హు జామి ఉ'స్సగీర్* లో ఇలా పేర్కొన్నారు, ఖిదాజ్ అంటే లోపం, కల్లోలం, రద్దుకావటం అని అర్థం. అందువల్ల సూరహ్ ఫాతి'హా చదవనిదే ఏ నమా'జూ పరిపూర్ణం కాదు. ముఖ్తదీ అయినాసరే. సారాంశం ఏమిటంటే అబూ హురైరహ్ 'హదీసు' స్పష్టమైన సాక్ష్యాధారం. అబూ హురైరహ్ ను మేము ఇమాము వెనుక ఉన్నప్పుడు ఏం చేయాలి అని విన్నవించుకోగా అబూ హురైరహ్ ఇమాము వెనుక ఉన్నవారు నిశ్శబ్దంగా సూరహ్ ఫాతి'హా చదవాలి. అని సమాధానం ఇచ్చారు. అంటే దీని ద్వారా ముఖ్తదీ కూడా మెల్లగా సూరహ్ ఫాతి'హా చదవాలని నిరూపించబడింది. అబూ హురైరహ్ (ర) తన ఫత్వాకు సాక్ష్యాధారాలు ప్రవేశపెడుతూ ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "అల్లాహ్ నమా'జును తనకూ తన దాసుని మధ్య పంచిపెట్టానని ఆదేశించాడు. ఇక్కడ 'సలాత్ అంటే సూరహ్ ఫాతి'హా. ఎందుకంటే ఇది నమా'జులోని ప్రధాన విధి. ఇది లేకుండా నమా'జు నెరవేరదు. 'సలాత్ అని చెప్పి సూరహ్ ఫాతి'హాను పేర్కొనడం జరిగింది. ఈ సూరహ్‌లో సగం అల్లాహ్ స్తోత్రం, గొప్పతనం పేర్కొనడం జరిగింది. సగం ప్రార్థన దాసుల వేడుకోలు గురించి పేర్కొనడం జరిగింది. ఈ సూరహ్‌ను ఇమామ్ మరియు ముఖ్తదీలు ఇద్దరూ చదవాలి.

122) వివరణ-824: అల్‌హమ్‌దులిల్లాహ్ అంటే సూరహ్ ఫాతి'హా. అంటే నమా'జులో అన్నింటి కంటే ముందు సూరహ్ ఫాతి'హా చదివేవారు. దానితో పాటు అ'ఊజుబిల్లాహ్ బిస్మిల్లాహ్ కూడా.

825 [4] (متفق عليه) (263/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا أَمَّنَ الْإِمَامُ فَأَمِّنُوْا فَإِنَّهُ مَنْ وَافَقَ تَأْمِيْنُهُ تَأْمِيْنَ الْمَلَائِكَةِ غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ".

وَفِيْ رِوَايَةٍ قَالَ: "إِذَا قَالَ الْإِمَامُ: (غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّيْنَ) فَقُوْلُوْا: آمِيْنَ فَإِنَّهُ مَنْ وَافَقَ قَوْلُهُ قَوْلَ الْمَلَائِكَةِ غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ". هَذَا لَفْظُ الْبُخَارِيِّ وَلِمُسْلِمٍ نَحْوَهُ.

وَفِيْ أُخْرَى لِلْبُخَارِيِّ قَالَ: "إِذَا أَمَّنَ الْقَارِئُ فَأَمِّنُوْا فَإِنَّ الْمَلَائِكَةَ تُؤْمِنُ فَمَنْ وَافَقَ تَأْمِيْنُهُ تَأْمِيْنَ الْمَلَائِكَةِ غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ".

825. (4) [1/263-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఇమాము ఆమీన్ అని అంటే మీరు కూడా ఆమీన్ అనండి. ఎందుకంటే ఒకని ఆమీన్ దైవదూతల ఆమీన్‌తో కలిస్తే, అతని వెనుకటి పాపాలన్నీ క్షమించ బడతాయి." [123] (బు'ఖారీ, ముస్లిమ్)

మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది, ఇమాము, "గైరిల్ మగ్'దూబి అలైహిమ్ వల'ద్దాల్లీన్," పఠిస్తే మీరు 'ఆమీన్' పలకండి. ఒకని ఆమీన్ దైవదూతల ఆమీన్‌తో కలిస్తే, అతని వెనుకటి పాపాలన్నీ క్షమించ బడతాయి. (బు'ఖారీ, ముస్లిమ్)

బుఖారీలోని మరో ఉల్లేఖనలో ఇలా ఉంది, "ఇమాము ఆమీన్ అని పలికితే మీరూ ఆమీన్ పలకండి. దైవదూతలు కూడా ఆమీన్ అంటారు. ఎవరి ఆమీన్ దైవదూతల ఆమీన్ తో కలిస్తే, వారి వెనుకటి పాపాలన్నీ క్షమించబడతాయి.

826 [5] (صحيح) (263/1)

وَعَنْ أَبِيْ مُوْسَى الْأَشْعَرِيِّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا صَلَّيْتُمْ فَأَقِيْمُوْا صُفُوْفَكُمْ ثُمَّ لِيَؤُمَّكُمْ أَحَدُكُمْ فَإِذَا كَبَّرَ فَكَبِّرُوْا وَإِذَا قَالَ: (غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّيْنَ) فَقُوْلُوْا آمِيْنَ يُجِبْكُمُ اللهُ فَإِذَا كَبَّرَ وَرَكَعَ فَكَبِّرُوْا وَارْكَعُوْا. فَإِنَّ الْإِمَامَ يَرْكَعُ قَبْلَكُمْ وَيَرْفَعُ قَبْلَكُمْ. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "فَتِلْكَ بِتِلْكَ". قَالَ: "وَإِذَا قَالَ سَمِعَ اللهُ لِمَنْ

---

123) వివరణ-825: ఈ 'హదీసు'లో ఆమీన్ అని పలక టానికి గల విశిష్టతను పేర్కొనడంజరిగింది. ఆమీన్ పలక డంలో అందరూ ఏకాభిప్రాయం కలిగి ఉన్నారు. అయితే మెల్లగా లేదా బిగ్గరగా అనే విషయం లోనే అభిప్రాయ భేదాలు ఉన్నాయి. సాక్ష్యాధారాల పరంగా చూస్తే బిగ్గరగా పలకటమే సరైనదని నిరూపించబడింది.

వాయిల్ బిన్ 'హజర్ (ర) కథనం: ప్రవక్త (స) ద్వారా నేను ఇలా విన్నాను, "ప్రవక్త (స) గైరిల్ మగ్'దూబి అలైహిమ్ వల'ద్దాల్లీన్ చదివిన తర్వాత ఆమీన్ అని దీర్ఘంగా పలికారు. తిర్మిజి' దీన్ని 'హసన్‌గా, దారు-ఖు'తుని 'స'హీ'హ్‌గా పేర్కొన్నారు. 'హాఫిజ్ ఇబ్నె 'హజర్ దీని పరంపరను ప్రామాణికమైనదని పేర్కొన్నారు. దారు ఖుతుని ఈ ఉల్లేఖనలోని రఫ'అ బిగ్గరగా పలకడం ద్వారా బిగ్గరగా పలకడం ప్రవక్త సాంప్రదాయం అని తీర్మానించారు. ఇబ్నె మాజహ్ లో అబూ హురైరహ్ ఉల్లేఖనం: "ప్రజలు ఆమీన్ పలకటం మానివేసారు, ప్రవక్త(స) కాలంలో బిగ్గరగా ఆమీన్ పలకటం వల్ల మస్జిద్ కంపించేది." దారు-ఖుతుని, బైహఖీ, 'హాకిమ్, దీన్ని 'స'హీ'హ్‌గా పేర్కొన్నారు. ఇబ్ను సకన్, ఇబ్నె ఖితాన్ తన సునన్ లో ఇలా పేర్కొన్నారు, అబూ-హురైరహ్ కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నా అనుచర సమాజంలో ఎలాంటి వారు జన్మిస్తారంటే, ప్రజలు వారిని పండితులుగా, జ్ఞానులుగా భావించి, వారి ఉపదేశాలను ఆచరిస్తారు. ఇమాము వెనుక ప్రజలు ఆమీన్ పలకటం పట్ల అసూయ, ఈర్ష్యలకు గురవుతారు." మరో 'హదీసు'లో ప్రవక్త (స) ప్రవచనం: "యూదులు అసూయ, ఈర్ష్యలకు గురయ్యేజాతి. వారు ముస్లిముల పట్ల మూడు విషయాల్లో ఈర్ష్య చెందుతారు. 1. సలాముకు ప్రతి సలాము పట్ల, 2. పంక్తులు సరిచేయటంలో, 3. ఇమాము వెనుక విధి నమా'జుల్లో ఆమీన్ పలకటం పట్ల.

మిష్కాత్ వివరణ: మిర్ఖాత్‌లో ముల్లా 'అలీ ఖారీ ఇలా పేర్కొన్నారు: 'అ'తా అంటే అబూ 'హనీఫా గురువుగారి కథనం: నేను 200 మంది ప్రవక్త (స) అనుచరులను చూశాను. వారు ఇమామ్ 'వల'ద్దాల్లీన్' అని పలకగానే బిగ్గరగా ఆమీన్ అని పలికేవారు. అర్కానె అర్బఅ లో 'అబ్దుల్ 'హయ్యి హనఫీ, 'నిశ్శబ్దంగా ఆమీన్ పలికే 'హదీసు' బలహీనమైనది' అని పేర్కొన్నారు. షాహ్ 'అబ్దుల్ 'అ'జీ'జ్ మరియు షాహ్ వలియుల్లాహ్ కూడా బిగ్గరగా పలకడానికే ప్రాధాన్యత నిచ్చారు. అంతేకాదు, షేఖ్ 'అబ్దుల్ ఖాదర్ జీలాని కూడా గునియతుత్తాలిబీన్ లో ఆమీన్ బిగ్గరగా పలకడాన్నే ప్రాధాన్యత ఇచ్చారు.

حَمِدَهُ. فَقُوْلُوا اللَّهُمَّ رَبَّنَا لَكَ الْحَمْدُ يَسْمَعُ اللهُ لَكُمْ". رَوَاهُ مُسْلِمٌ.

826. (5) [1/263-దృఢం]

అబూ మూసా అష్'అరీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీరు సామూహికంగా నమా'జు చదివినప్పుడు పంక్తులను సరిచేసుకోండి. ఆ తరువాత మీలో ఒకరు ఇమాముగా ఉండాలి. అతడు తక్'బీరె త'హ్రీమ కోసం 'అల్లాహు అక్బర్' అని పలకాలి. మీరు కూడా 'అల్లాహు అక్బర్' అని పలకాలి. ఇమాము, 'గైరిల్ మ'గ్'దూబి అలైహిమ్ వల'ద్దాల్లీన్' చదివితే, మీరు 'ఆమీన్' అని అనండి. అల్లాహ్ మీ ప్రార్థన స్వీకరిస్తాడు. ఆ తరువాత ఇమాము 'అల్లాహు అక్బర్' అని పలికి రుకూ' చేస్తే, మీరు కూడా 'అల్లాహు అక్బర్' అని పలకండి. రుకూ' చేయండి. ఇమాము మీకంటే ముందు రుకూ' చేయాలి. తల ఎత్తాలి. ఎందుకంటే ఇమాము మీకంటే ముందు ఆచరించాలి. మీరు అతని తరువాత ఆచరించాలి. ఇమాము 'సమిఅల్లా హులిమన్ 'హమిదహ్' అని అంటే మీరు 'రబ్బనా వలకల్'హమ్దు' అని పలకండి. అల్లాహ్ మీరు స్తోత్రించటం వింటాడు. (ముస్లిమ్)

827 [6] (صحيح) (263/1)

وَفِيْ رِوَايَةٍ لَهُ عَنْ أَبِيْ هُرَيْرَةَ وَقَتَادَةَ: "وَإِذَا قَرَأَ فَأَنْصِتُوْا"

827. (6) [1/263-దృఢం]

అబూ హురైరహ్ మరియు ఖతాదహ్‌ల ద్వారా మరో ఉల్లేఖనంలో "ఇమాము పఠించినపుడు నిశ్శబ్దంగా ఉండండి" అని ఉంది. [124]

828 [7] (متفق عليه) (264/1)

وَعَنْ أَبِيْ قَتَادَةَ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يَقْرَأُ فِيْ الظُّهْرِ فِيْ الْأُوْلَيَيْنِ بِأُمِّ الْكِتَابِ وَسُوْرَتَيْنِ. وَفِيْ الرَّكْعَتَيْنِ الْأَخْرَيَيْنِ بِأُمِّ الْكِتَابِ وَيُسْمِعُنَا الْآيَةَ أَحْيَانًا وَيُطَوِّلُ فِيْ الرَّكْعَةِ الْأُوْلَى مَا لَا يُطِيْلُ فِيْ الرَّكْعَةِ الثَّانِيَةِ. وَهَكَذَا فِيْ الْعَصْرِ وَهَكَذَا فِيْ الصُّبْحِ.

828. (7) [1/264-ఏకీభవితం]

అబూ ఖతాదహ్ (ర) కథనం: ప్రవక్త (స) "జహ్ర్ మొదటి రెండు రకాతుల్లో సూరహ్ ఫాతి'హాతో పాటు సూరాలు చదివేవారు. తరువాతి రెండు రకాతుల్లో కేవలం సూరహ్ ఫాతి'హా మాత్రమే చదివేవారు. ఒక్కో సారి ఏదైనా వాక్యాన్ని బిగ్గరగా చదివేవారు. రెండవ రకా'తుకంటే మొదటి రకా'తు కొంతదీర్ఘంగా ఉండేది. 'అ'సర్ నమా'జులో ఇలాగే చేసేవారు. ఫజ్ర్ నమా'జులో కూడా ఇలాగే చేసేవారు. (బు'ఖారీ, ముస్లిమ్)

829 [8] (صحيح) (264/1)

وَعَنْ أَبِيْ سَعِيْدٍ الْخُدْرِيِّ قَالَ: كُنَّا نَحْزُرُ قِيَامَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فِيْ الظُّهْرِ وَالْعَصْرِ فَحَزَرْنَا قِيَامَهُ فِيْ الرَّكْعَتَيْنِ الْأُوْلَيَيْنِ مِنَ الظُّهْرِ قَدْرَ قِرَاءَةِ (الم تَنْزِيْلُ) السَّجْدَةِ، وَفِيْ رِوَايَةٍ فِيْ كُلِّ رَكْعَةٍ قَدْرَ ثَلَاثِيْنَ آيَةً وَحَزَرْنَا قِيَامَهُ فِيْ الْأُخْرَيَيْنِ قَدْرَ النِّصْفِ مِنْ ذَلِكَ وَحَزَرْنَا فِيْ الرَّكْعَتَيْنِ الْأُوْلَيَيْنِ مِنَ الْعَصْرِ عَلَى قَدْرِ قِيَامِهِ فِيْ الْأُخْرِيَيْنِ مِنَ الظُّهْرِ وَفِيْ الْأُخْرِيَيْنِ مِنَ الْعَصْرِ عَلَى النِّصْفِ مِنْ ذَلِكَ. رَوَاهُ مُسْلِمٌ.

829. (8) [1/264-దృఢం]

అబూ సయీద్ అల్ 'ఖుదురీ (ర) కథనం: ప్రవక్త (స) "జహ్ర్ మరియు 'అస్ర్' నమా'జుల్లోని ఖియామ్ మరియు ఖిరా'అత్‌లను గమనించే వాళ్ళం. "జహ్ర్ మొదటి రెండు రకా'తులు అలిఫ్ లామ్ మీమ్ తన్‌జీలు అస్-సజ్దా (32), అంత దీర్ఘంగా ఉండటం గమనించాము. మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది, "ప్రతి రకాతులో 30 ఆయతులు చదివేటంత ఉంటాయి. "జహ్ర్‌లో తరువాత రెండు రకా'తులు, మొదటి

---

124) వివరణ-827: పంక్తులను సరిచేయడం చాలా అవసరం. దీన్నిగురించి, ప్రత్యేకంగా గుచ్చి చెప్పడం జరిగింది. ఇమాము కంటే ముందు దేన్ని ఆచరించ రాదు. ప్రతిది ఇమాము తర్వాత చేయాలి. ఇమాము మరియు ముఖ్తదీలు, *'సమిఅల్లాహులిమన్ 'హమిదహ్* తరువాత *'రబ్బనా వలకల్'హమ్ద్'* పలకాలి. ఇమాము పఠించి నపుడు ముఖ్తదీ సూరహ్ ఫాతి'హా చదివి మౌనంగా ఉండాలి. సూరహ్ ఫాతి'హా తప్ప మరేమీ చదవరాదు. ఇమాము పఠించి నపుడు మౌనంగా ఉండడ మనేది 'హదీసు'వేత్తల వద్ద ప్రామాణికమైనది కాదు. దీన్ని గురించి పరిశీలనా వివరాలను రెండవ భాగంలో చూడండి.

రకా'తులకు సగం ఉండటం గమనించాము. అదేవిధంగా 'అ'స్ర్ మొదటి రెండు రకా'తులు "జహ్ర్ తరువాతి రెండు రకా'తులకు సగం ఉండటం గమనించాము. (ముస్లిమ్)

830 [9] (صحيح) (264/1)

وَعَنْ جَابِرِ بْنِ سَمُرَةَ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يَقْرَأُ فِيْ الظُّهْرِ ب (اَللَّيْلِ إِذَا يَغْشَى) ؛ وَفِيْ رِوَايَةٍ بِ(سَبِّحِ اسْمَ رَبِّكَ الْأَعْلَى) ؛ وَفِيْ الْعَصْرِ نَحْوَ ذَلِكَ؛ وَفِيْ الصُّبْحِ أَطْوَلُ مِنْ ذَلِكَ. رَوَاهُ مُسْلِم.

830. (9) [1/264-దృఢం]

జాబిర్ బిన్ సమురహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఒక్కొసారి "జహ్ర్ నమా'జులో వల్లైలి ఇ'జాయ'గ్షా (అల్లైల్, 92), ఒక్కొసారి సబ్బిహిస్మరబ్బికల్ అ'అలా (అల్-అ'అలా', 87) చదివేవారు. అస్ర్‌లో కూడా ఇలాగే చేసేవారు. ఫజ్ర్ నమా'జులో దీర్ఘంగా పఠించే వారు. (ముస్లిమ్)

831 [10] (متفق عليه) (264/1)

وَعَنْ جُبَيْرِ بْنِ مُطْعِمٍ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقْرَأُ فِيْ الْمَغْرِبِ بِ(الطُّوْرِ) ؛"

831. (10) [1/264-ఏకీభవితం]

జుబైర్ బిన్ ము'త్'ఇమ్ (ర) కథనం: ప్రవక్త (స) మ'గ్రిబ్ నమా'జులో సూరహ్ అ'త్-'తూర్, (52) పఠించటం విన్నాను. (బు'ఖారీ, ముస్లిమ్)

832 [11] (متفق عليه) (265/1)

وَعَنْ أُمِّ الْفَضْلِ بِنْتِ الْحَارِثِ قَالَتْ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقْرَأُ فِيْ الْمَغْرِبِ بِ(الْمُرْسَلَات عُرْفًا) ؛ متفق عليه؛

832. (11) [1/265-ఏకీభవితం]

ఉమ్ముల్ ఫ'జ్ల్ బిన్‌తె 'హారిస్' (ర) కథనం: ప్రవక్త (స) మ'గ్రిబ్ నమా'జులో సూరహ్ అల్-ముర్సలాత్, (77) పఠించటం విన్నాను. (బు'ఖారీ, ముస్లిమ్)

833 [12] (متفق عليه) (265/1)

وَعَنْ جَابِرٍ قَالَ: كَانَ مُعَاذُ يُصَلِّيْ مَعَ النَّبِيِّ صلى الله عليه وسلم. ثُمَّ يَأْتِيْ فَيَؤُمُّ قَوْمَهُ فَصَلَّى لَيْلَةً مَعَ النَّبِيِّ صلى الله عليه وسلم اَلْعِشَاءَ. ثُمَّ أَتَى قَوْمَهُ فَأَمَّهُمْ فَافْتَتَحَ بِسُوْرَةِ الْبَقَرَةِ فَانْحَرَفَ رَجُلٌ فَسَلَّمَ. ثُمَّ صَلَّى وَحْدَهُ وَانْصَرَفَ. فَقَالُوْا لَهُ أَنَافقت يَا فُلَانُ. قَالَ: لَا وَاللهِ وَلَآتِيَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم فَلَأُخْبِرَنَّهُ. فَأَتَى رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم. فَقَالَ: يَا رَسُوْلَ اللهِ إِنَّا أَصْحَابُ نَوَاضِحَ نَعْمَلُ بِالنَّهَارِ وَإِنَّ مُعَاذًا صَلَّى مَعَكَ الْعِشَاءَ. ثُمَّ أَتَى قَوْمَهُ فَافْتَتَحَ بِسُوْرَةِ الْبَقَرَةِ. فَأَقْبَلَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم عَلَى مُعَاذٍ فَقَالَ: "يَا مُعَاذُ أَفَتَّانٌ أَنْتَ اِقْرَأْ (وَالشَّمْسِ وَضُحَاهَا)' (وَضُحَى)' (وَاللَّيْلِ إِذَا يَغْشَى) ، وَ (سَبِّحِ اسْمِ رَبِّكَ الْأَعْلَى)؛ متفق عليه؛

833. (12) [1/265-ఏకీభవితం]

జాబిర్ (ర) కథనం: ముఆజ్ బిన్ జబల్ ప్రవక్త (స)తో కలసి నమా'జు చదివిన అనంతరం తన జాతి వారి మస్జిద్‌కు వెళ్ళి, వారికి ఇమామత్ చేసేవారు. ఒకరోజు రాత్రి ప్రవక్త (స)తో కలసి 'ఇషా' నమా'జు చదివిన తరువాత తన జాతివారి మస్జిద్‌కు వెళ్ళి 'ఇషా' నమా'జు చదివించటం ప్రారంభించారు. సూరహ్ బఖరహ్ చదవసాగారు. ఒక వ్యక్తి భరించ లేక మధ్యలో విరమించి ఒంటరిగా నమా'జు చదువుకొని వెళ్ళిపోయాడు. తరువాత ప్రజలు అతనితో, 'ఒరే! నువ్వు కపటాచారివి అయిపోయావు,' అని అన్నారు. దానికి ఆ వ్యక్తి, 'నేను కపటాచారిని కాలేదు, అల్లాహ్ సాక్షి! నే నిప్పుడు ప్రవక్త (స) వద్దకు వెళ్ళి జరిగింది విన్నవించుకుంటాను,' అని అన్నాడు. అనంతరం ఆ వ్యక్తి ప్రవక్త (స) వద్దకు వచ్చి, 'ఓ ప్రవక్తా! నేను 'ఇషా' నమా'జులో పాల్గొన్నాను. ము'ఆ'జ్ (ర) సూరహ్ బఖరహ్ లాంటి పెద్ద సూరహ్ చదవటం ప్రారంభించారు. నేను అలసి ఉన్నాను. ఎక్కువసేపు నిలబడలేక పోయాను. అందు వల్ల నమా'జు విరమించి, ఒంటరిగా నమా'జు చదువుకున్నాను. అది విన్న ప్రవక్త (స) ము'ఆ'జ్ వైపు తిరిగి ఓ ము'ఆ'జ్! నువ్వు ప్రజలను కల్లోలాలకు గురిచేస్తున్నావు, నువ్వు ఇషా నమా'జులో సూరహ్ షమ్స్ (91), సూరహ్ అద్-దుహా (91) సూరహ్ అల్ లైల్ (92), సూరహ్ అ'అలా (87) పఠిస్తూ ఉండు,' అని చెప్పారు. [125] (బు'ఖారీ, ముస్లిమ్)

---

125) వివరణ-833: అంటే ఇటువంటి చిన్నచిన్న సూరాలు చదువుతూ ఉండు, పెద్దపెద్ద సూరాలు చదవకు, దానివల్ల నమాజీలకు కష్టం కలుగుతుంది,

834 [13] (متفق عليه) (265/1)

وَعَنْ الْبَرَاءِ قَالَ: سَمِعْتُ النَّبِيَّ صلى الله عليه وسلم يَقْرَأُ فِيْ الْعِشَاءِ (وَالتِّيْنِ وَالزَّيْتُوْنِ)؛ وَمَا سَمِعْتُ أَحَدًا أَحْسَنَ صَوْتًا مِّنْهُ ؛ متفق عليه.

834. (13) [1/265-ఏకీభవితం]

బరా' (ర) కథనం: ప్రవక్త (స) 'ఇషా' నమా'జులో సూరహ్ తీన్ (95) పఠించడం విన్నాను. అతనిలా మధురమైన కంఠస్వరం నేనుఎవరిదీవినలేదు. [126] (బు'ఖారీ, ముస్లిమ్)

835 [14] (صحيح) (265/1)

وَعَنْ جَابِرِ بْنِ سَمُرَةَ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يَقْرَأُ فِيْ الْفَجْرِ بِ: (ق وَالْقُرْآنِ الْمَجِيْدِ)؛ وَنَحْوِهَا وَكَانَتْ صَلَاتُهُ بَعْدُ تَخْفِيْفًا. رَوَاهُ مُسْلِمٌ.

835. (14) [1/265-దృఢం]

జాబిర్ బిన్ సమురహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఫజ్ర్ నమాజులో సూరహ్ ఖాఫ్ (50), అదే విధమైన మరో సూరహ్ పఠించేవారు. ఆ తరువాత ప్రవక్త (స) నమా'జు చాలా తేలిగ్గా ఉండేది. (ముస్లిమ్)

అంటే ఫజ్ర్ నమాజులో దీర్ఘంగా ఖిరాఅత్ చేసేవారు, ఇంకా జుహ్ర్, అస్ర్ మొదలైన వాటిలో ఖిరాఅత్ సంక్షిప్తంగా చేసేవారు.

836 [15] (صحيح) (265/1)

وَعَنْ عَمْرِو بْنِ حُرَيْثٍ: أَنَّهُ سَمِعَ النَّبِيَّ صلى الله عليه وسلم يَقْرَأُ فِيْ الْفَجْرِ :(وَاللَّيْلِ إِذَا عَسْعَسَ)؛ رَوَاهُ مُسْلِمٌ.

836. (15) [1/265-దృఢం]

'అమ్రూ బిన్ 'హురైస్' (ర) కథనం: ప్రవక్త (స) ఫజ్ర్ నమా'జులో ఇజష్షమ్స్‌ను కువ్విరత్ (81) చదువు తుండగా నేను విన్నాను. (ముస్లిమ్)

837 [16] (صحيح) (265/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ السَّائِبِ قَالَ: صَلَّى لَنَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم الصُّبْحَ بِمَكَّةَ فَاسْتَفْتَحَ سُوْرَةَ (الْمُؤْمِنِيْنَ)، حَتَّى جَاءَ ذِكْرُ مُوْسَى وَهَارُوْنَ أَوْ ذِكْرُ عِيْسَى أَخَذَتِ النَّبِيَّ صلى الله عليه وسلم سَعْلَةٌ فَرَكَعَ. رَوَاهُ مُسْلِمٌ.

837. (16) [1/265-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ సాయి'బ్ (ర) కథనం: ప్రవక్త (స) మక్కహ్ లో మాకు ఫజ్ర్ నమా'జు చదివించారు. సూరహ్ ము'మినూన్ (23) చదవసాగారు. చదువుతూ మూసా మరియు హారూన్ లేదా ఈసా ప్రస్తావన వచ్చినపుడు ప్రవక్త (స)కు దగ్గు వచ్చింది. ప్రవక్త (స) పఠనం ఆపి రుకూ'లోకి వెళ్ళిపోయారు. [127] (ముస్లిమ్)

838 [17] (متفق عليه) (266/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يَقْرَأُ فِيْ الْفَجْرِ يَوْمَ الْجُمُعَةِ ب: (الم تَنْزِيْلُ) فِيْ الرَّكْعَةِ الْأُوْلَى وَفِيْ الثَّانِيَةِ: (هَلْ أَتَى عَلَى الْإِنْسَانِ) ؛ متفق عليه.

838. (17) [1/266-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) శుక్రవారం ఫజ్ర్ నమా'జ్‌లోకి మొదటి రకా'త్‌లో సూరహ్ అలిఫ్ లామ్ మీమ్ తన్‌జీల్-సజ్దా (32) మరియు రెండవ

వారిని దృష్టిలో పెట్టుకొని సంక్షిప్తమైన ఖిరా'అత్ తో తేలికైన నమా'జు చదివించు.

ఈ 'హదీసు' ద్వారా ఒకవేళ ముఖ్తదీ దీర్ఘ పఠనాన్ని భరించ లేక, నమా'జు విరమించి, ఒంటరిగా నమా'జు చదువుకోవటం ధర్మసమ్మతమే. ఇమాము నమా'జులో ముఖ్తదీలను దృష్టిలో పెట్టుకోవాలి. ముఖ్తదీలకు కష్టం కలిగేలా దీర్ఘ సూరాలను పఠించరాదు. నఫిల్ చదివేవారి వెనుక 'ఫర్ద్' చదవటం ధర్మసమ్మతమే. ఎందుకంటే ము'ఆ'జ్ బిన్ జబల్ ప్రవక్త (స)తో కలసి 'ఇషా' నమా'జు చదివి, తిరిగి వెళ్ళి తన జాతివారికి 'ఇషా' నమా'జు చదివించేవారు.

126) వివరణ-834: అంటే ప్రవక్త (స) స్వరంలా చాలా మధురంగా, తియ్యగా ఉండేది. 'ఇషా' నమా'జు మొదటి రకాతులో సూరహ్ తీన్ (95), మరో రకాతులో మరో సూరహ్ చదివే వారు.

127) వివరణ-837: అంటే ఏదైనా ఆటంకం ఉంటే ఇలా వదలి రుకూ'లో వెళ్ళవచ్చును.

841 [20] (صحيح) (266/1)

وَعَنْ عُبَيْدِ اللهِ: أَنَّ عُمَرَبْنَ الْخَطَّابِ سَأَلَ أَبَا وَاقِدٍ اللَّيْثِيَّ: مَا كَانَ يَقْرَأُ بِهِ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فِيْ الْأَضْحَى وَالْفِطْرِ؟ فَقَالَ: كَانَ يَقْرَأُ فِيْهِمَا؛ ب(ق وَالْقُرْآنِ الْمَجِيْدِ) وَ (اقْتَرَبَتِ السَّاعَةِ)؛ رَوَاهُ مُسْلِمٌ.

841. (20) [1/266-దృఢం]

'ఉబైదుల్లాహ్ (ర) కథనం: 'ఉమర్ (ర) వాఖిద్ లైసీను ప్రవక్త (స) 'ఈదుల్ ఫి'త్ర్ మరియు 'ఈదుల్ అ'ద్హాలలో ఏ సూరాలు చదివేవారు అని అడిగారు. దానికి అతను ప్రవక్త (స), ఈ రెండు పండుగల్లో సూరహ్ ఖాఫ్ (50), ఇఖ్తరబతిస్సాఅతు అంటే సూరహ్ ఖమర్ (54) చదివే వారని సమాధానం ఇచ్చారు. (ముస్లిమ్)

842 [21] (صحيح) (267/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: إِنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَرَأَ فِيْ رَكْعَتَيِ الْفَجْرِ: (قُلْ يَا أَيُّهَا الْكَافِرُوْنَ)؛ وَ (قُلْ هُوَ اللهُ أَحَدٌ)؛ رَوَاهُ مُسْلِمٌ.

842. (21) [1/267-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఒక్కో సారి ఫజర్ నమా'జు రెండు రకా'తుల్లో, సూరతుల్ కాఫిరూన్ (109), ఖుల్‌హువ ల్లాహు అహద్ (112) చదివేవారు. [128] (ముస్లిమ్)

843 [22] (صحيح) (267/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَقْرَأُ فِيْ رَكْعَتَيِ الْفَجْرِ: (قُوْلُوْا آمَنَّا بِاللهِ وَمَا أُنْزِلَ إِلَيْنَا...' 2:136) وَالَّتِيْ فِيْ: (آلِ عِمْرَانَ) وَ (قُلْ يَا أَهْلَ الْكِتَابِ تَعَالَوْا إِلَى كَلِمَةٍ سَوَاءٍ بَيْنَنَا وَبَيْنَكُمْ...' 3:64)؛ رواه مسلم.

843. (22) [1/267-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) అప్పుడప్పుడూ ఫజ్ర్‌లోని రెండు రకాతులలో, బఖరలోని

రకాతులో హల్‌అతా 'అలల్ ఇన్సాన్ (76) పఠించే వారు. (బు'ఖారీ, ముస్లిమ్)

839 [18] (صحيح) (266/1)

وَعَنْ عُبَيْدِ اللهِ بْنِ أَبِيْ رَافِعٍ قَالَ: اسْتَخْلَفَ مَرْوَانُ أَبَا هُرَيْرَةَ عَلَى الْمَدِيْنَةِ وَخَرَجَ إِلَى مَكَّةَ. فَصَلَّى لَنَا أَبُوْ هُرَيْرَةَ (الْجُمُعَةِ) فَقَرَأَ سُوْرَةَ (الْجُمُعَةِ) فِيْ السَّجْدَةِ الْأُوْلَى وَفِيْ الْآخِرَةِ: (إِذَا جَاءَكَ الْمُنَافِقُوْنَ)؛ فَقَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقْرَأُ بِهِمَا يَوْمَ الْجُمُعَةِ. رَوَاهُ مُسْلِمٌ.

839. (18) [1/266-దృఢం]

'ఉబైదుల్లాహ్ బిన్ 'అబి రా'ఫె (ర) కథనం: మర్వాన్ చక్రవర్తి ప్రవక్త (స) సహచరులైన అబూ హురైరహ్ (ర)ను మదీనహ్ గవర్నర్‌గా నియమించాడు. అనంతరం మర్వాన్ మక్కహ్ వెళ్ళి పోయారు. అబూ హురైరహ్ (ర) మాకు జుమ'అహ్ నమా'జు చదివించారు. మొదటి రకాతులో సూరహ్ ఫాతి'హా (1) తర్వాత సూరహ్ జుమ'అహ్ (62), రెండవ రకాతులో సూరహ్ మునాఫిఖూన్ (63) పఠించారు. అనంతరం ప్రవక్త (స) జుమ'అహ్ రోజు జుమ'అహ్ నమా 'జులో ఈ రెండు సూరాలను పఠిస్తూ ఉండగా నేను విన్నాను,' అని అన్నారు. (ముస్లిమ్)

840 [19] (صحيح) (266/1)

وَعَنِ النُّعْمَانِ بْنِ بَشِيْرٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَقْرَأُ فِيْ الْعِيْدَيْنِ وَفِيْ الْجُمُعَةِ بِ: (سَبِّحِ اسْمَ رَبِّكَ الْأَعْلَى) وَ (هَلْ أَتَاكَ حَدِيْثُ الْغَاشِيَةِ)؛ قَالَ: وَإِذَا اجْتَمَعَ الْعِيْدُ وَالْجُمُعَةُ فِيْ يَوْمٍ وَّاحِدٍ قَرَأَ بِهِمَا فِيْ الصَّلَاتَيْنِ. رَوَاهُ مُسْلِمٌ.

840. (19) [1/266-దృఢం]

నో'మాన్ బిన్ బషీర్ (ర) కథనం: ప్రవక్త (స) ఈదైన్‌ల మరియు జుము'అహ్ నమా'జులో సూరహ్ అల్ అ'అ లా (87) మరియు సూరహ్ అల్ 'గాషియహ్ (88) చదివే వారు. ఇంకా 'ఈదైన్‌లు మరియు జుమ'అహ్ ఒకేరోజు పడితే అప్పుడు కూడా ఆ రెండు సూరాలను ఆ రెండు నమా'జుల్లో చదివేవారు. (ముస్లిమ్)

---

128) వివరణ-842: ఫజర్ నమా'జులో దీర్ఘమైన సూరాలు చదవడం మంచిది. కాని అప్పుడప్పుడూ అవసరమైతే చిన్న సూరాలు కూడా చదవవచ్చును.

"ఖూలూ ఆమన్నా బిల్లాహి వమా ఉన్‌జిల అలైనా..." **(2:136)** మరియు ఆలి ఇమ్రాన్ లోని "ఖుల్ యా అహ్‌లల్ కితాబి తఆలౌ ఇలా కలిమతిన్ సవాయిన్ బైననా వ బైనకుమ్..." **(3:64)** పఠించేవారు. (ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

844 [23] (لم تتمد راسته) (267/1)

عَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَفْتَتِحُ صَلَاتَهُ ب: (بِسْمِ اللهِ الرَّحْمَنِ الرَّحِيْمِ) رَوَاهُ التِّرْمِذِيُّ وَقَالَ: هَذَا حَدِيْثٌ لَيْسَ إِسْنَادُهُ بِذَاكَ.

844. (23) [1/267అపరిశోధితం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) తన నమా'జును "బిస్మిల్లా'హిర్రహ్మా నిర్రహీమ్" ద్వారా ప్రారంభించేవారు. [129] (తిర్మిజ' / ఆధారాలు బలహీనం)

845 [24] (صحيح) (267/1)

وَعَنْ وَائِلِ بْنِ حَجْرٍ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقْرَأُ: (غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّيْنَ) فَقَالَ: آمِيْنَ مَدَّ بِهَا صَوْتَهُ. رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالدَّارِمِيُّ وَابْنُ مَاجَهْ.

845. (24) [1/267-దృఢం]

వాయి'ల్ బిన్ 'హజ్‌ర్ (ర) కథనం: ప్రవక్త (స) " 'గైరిల్ మ'గ్'దూబి 'అలైహిమ్ వల'ద్దాల్లీన్" తరువాత బిగ్గరగా ఆమీన్ పలుకుతుండగా నేను విన్నాను. [130] (తిర్మిజ', అబూ దావూ'ద్, దార్మీ, ఇబ్నె మాజహ్)

846 [25] (ضعيف) (267/1)

وَعَنْ أَبِيْ زُهَيْرٍ النُّمَيْرِيِّ قَالَ: خَرَجْنَا مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم ذَاتَ يَوْمٍ فَأَتَيْنَا عَلَى رَجُلٍ قَدْ أَلَحَّ فِي الْمَسْأَلَةِ. فَقَالَ النَّبِيُّ صلى الله عليه وسلم: أَوْجَبَ إِنْ خَتَمَ". فَقَالَ: رَجُلٌ مِّنَ الْقَوْمِ: بِأَيِّ شَيْءٍ يَّخْتُمُ؟ قَالَ: "بِآمِيْنَ". رَوَاهُ أَبُوْ دَاوُد.

846. (25) [1/267-బలహీనం]

అబూ 'జుహైర్ అన్నుమైరీ (ర) కథనం: ప్రవక్త (స) వెంట ఒక రోజు రాత్రి మేము బయలుదేరాము. అధికంగా ప్రార్థించే ఒక వ్యక్తి వద్దకువెళ్ళాము. అది చూసిన ప్రవక్త (స) ఒకవేళ ఇతడు ముద్రవేస్తే స్వర్గం తప్పని సరి చేసుకునేవాడు,' అని అన్నారు. ఒక వ్యక్తి, 'దేనిద్వారా ముద్రవేసుకోవాలి,' అని విన్నవించుకున్నాడు. దానికి ప్రవక్త (స) ఆమీన్ అనే పదం ద్వారా,' అని సమాధానం ఇచ్చారు. [131] (అబూ దావూ'ద్)

847 [26] (صحيح) (268/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: إِنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم صَلَّى الْمَغْرِبَ بِسُوْرَةِ (الْأَعْرَافِ)، فَرَّقَهَا فِيْ رَكْعَتَيْنِ. رَوَاهُ النَّسَائِيُّ.

847. (26) [1/268-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) మ'గ్రిబ్ నమా'జులో సూరహ్ అల్-అ'అరాఫ్ (7) చదివారు. అంటే రెండు రకాతుల్లోనూ దీన్ని విభజించి పఠించారు.[132] (నసాయి')

---

129) వివరణ-844: ఈ 'హదీసు' ద్వారా నమా'జులో సూరహ్ ప్రారంభానికి ముందు బిస్మిల్లా హిర్రహ్మా నిర్ర'హీమ్ చదువుకోవాలి. అంటే బిగ్గరగా చదివే నమా'జుల్లో బిస్మిల్లాహ్ మెల్లగా చదివి సూరహ్ బిగ్గరగా మరియు నిశ్శబ్దంగా చదివే నమా'జుల్లో రెండూ నిశ్శబ్దంగా చదివేవారు.

130) వివరణ-845: ఈ 'హదీసు' ద్వారా సూరహ్ ఫాతి'హా పఠించిన తరువాత బిగ్గరగా ఆమీన్ అని పలకటం ప్రవక్త (స) సాంప్రదాయం. మెల్లగా ఆమీన్ అని పలకాలనే 'హదీసు' బలహీనమైనది.

131) వివరణ-846: అంటే ఆ చివరిలో ఆమీన్ అని పలకాలి. ముద్రవేయటంఅంటే ఇదే. ఒక'హదీసు'లో రబ్బుల్ 'ఆలమీన్ యొక్క ముద్ర ఆమీన్. దీని ద్వారా కష్టాలు, ఆపదలు దూరమవుతాయి. దు'ఆ భద్రపరచబడుతుంది. ఏవిధంగా ఉత్తరంపై ముద్రవేస్తే పూర్తవుతుందో.

130) వివరణ-847: మ'గ్రిబ్ నమా'జులో పఠనం సంక్షిప్తంగా, తేలిగ్గా ఉండాలి. కాని అప్పుడప్పుడూ పెద్ద సూరహ్ చదవడంలో అభ్యంతరం లేదు. ఎందుకంటే మ'గ్రిబ్ సమయం కూడా సూర్యాస్తమయం నుండి షఫఖ్

848 [27] (صحيح) (268/1)

وَعَنْ عُقْبَةَ بْنِ عَامِرٍ قَالَ: كُنْتُ أَقُوْدُ لِرَسُوْلِ اللهِ صلى الله عليه وسلم نَاقَتَهُ فِيْ السَّفَرِ فَقَالَ لِيْ: "يَا عُقْبَةُ أَلَا أُعَلِّمُكَ خَيْرَ سُوْرَتَيْنِ قُرِئَتَا؟" فَعَلَّمَنِيْ: (قُلْ أَعُوْذُ بِرَبِّ الْفَلَقِ)؛ وَ(قُلْ أَعُوْذُ بِرَبِّ النَّاسِ)؛ قَالَ: فَلَمْ يَرَنِيْ سُرِرْتُ بِهِمَا جِدًّا فَلَمَّا نَزَلَ لِصَلَاةِ الصُّبْحِ صَلَّى بِهِمَا صَلَاةَ الصُّبْحِ لِلنَّاسِ فَلَمَّا فَرَغَ الْتَفَتَ إِلَيَّ فَقَالَ: "يَا عُقْبَةَ كَيْفَ رَأَيْتَ؟" رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ.

848. (27) [1/268-దృఢం]

'ఉఖ్బ బిన్ 'ఆమిర్ (ర) కథనం: ఒక ప్రయాణంలో నేను ప్రవక్త (స) కూర్చొని ఉన్న ఒంటె కళ్ళెం పట్టుకొని లాగుతూ నడవసాగాను. అప్పుడు ప్రవక్త (స) నాతో ఉఖ్బహ్! నేను నీకు రెండు మంచి సూరాలు నేర్పనా? అని పలికి, సూరహ్ ఫలఖ్ (113), సూరహ్ నాస్ (114) లను నేర్పారు. దీనివల్ల నా ముఖంపై సంతోష చిహ్నాలు కనబడక పోవటం గమనించారు. అనంతరం ఒకచోట దిగి, ఫజ్ర్ నమా'జు చదివించారు. ఆ రెండు సూరాలను రెండు రకాతుల్లో చదివారు. అనంతరం నా వైపు తిరిగి ఉఖ్బహ్ ఏమి గ్రహించావు?' అని అన్నారు. [133] ('అ'హ్మద్, అబూ దావూ'ద్, నసాయి')

849 [28] (صحيح) (268/1)

وَعَنْ جَابِرِ بْنِ سَمُرَةَ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يَقْرَأُ فِيْ صَلَاةِ الْمَغْرِبِ لَيْلَةَ الْجُمُعَةِ: (قُلْ يَا أَيُّهَا الْكَافِرُوْنَ)؛ وَ (قُلْ هُوَ اللهُ أَحَدٌ)؛ رَوَاهُ فِيْ شَرْحِ السُّنَّةِ.

849. (28) [1/268-దృఢం]

జాబిర్ బిన్ సమురహ్ (ర) కథనం: ప్రవక్త (స) జుమ'అహ్ రోజు మ'గ్రిబ్ నమా'జులో సూరహ్ అల్ కాఫిరూన్ (109), సూరహ్ ఇ'ఖ్లాస్ (112) చదివేవారు. (షర'హు స్సున్నహ్)

850 [29] (ضعيف) (269/1)

وَرَوَاهُ ابْنُ مَاجَهُ عَنِ ابْنِ عُمَرَ إِلَّا أَنَّهُ لَمْ يَذْكُرْ. "لَيْلَةَ الْجُمُعَةِ".

850. (29) [1/269-బలహీనం]

ఇబ్నె మాజహ్ ఈ 'హదీసు'ను ఇబ్నె 'ఉమర్ ద్వారా ఉల్లేఖించారు. కావున అందులో జుము'అహ్ రాత్రి ప్రస్తావన లేదు.

851 [30] (حسن) (269/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُوْدٍ قَالَ: مَا أَحْصِيْ مَا سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقْرَأُ فِيْ الرَّكْعَتَيْنِ بَعْدَ الْمَغْرِبِ. وَفِيْ الرَّكْعَتَيْنِ قَبْلَ صَلَاةِ الْفَجْرِ: ب: (قُلْ يَا أَيُّهَا الْكَافِرُوْنَ)؛ وَ (قُلْ هُوَ اللهُ أَحَدٌ)؛ رواه الترمذي.

851. (30) [1/269-ప్రామాణికం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త(స) మ'గ్రిబ్ తరువాత సున్నతుల్లో, ఫజ్ర్ సున్నతుల్లో సూరహ్ కాఫిరూన్ (109), సూరహ్ ఇ'ఖ్లాస్ (112) ఎన్నిసార్లు పఠించడం విన్నానో నేను లెక్కపెట్టలేను. (తిర్మిజి')

852 [31] (صحيح) (269/1)

وَرَوَاهُ ابْنُ مَاجَهُ عَنْ أَبِيْ هُرَيْرَةَ إِلَّا أَنَّهُ لَمْ يَذْكُرْ: "بَعْدَ الْمَغْرِبِ"

852. (31) [1/269-దృఢం]

అబూ హురైరహ్ (ర) ద్వారా కథనం: అంటే రెండు నమా'జుల సున్నతుల్లో అధికంగా ఈ రెండు సూరాలను అత్యధికంగా చదివేవారు. (ఇబ్నె మాజహ్)

853 [32] (حسن) (269/1)

وَعَنْ سُلَيْمَانَ بْنِ يَسَارٍ عَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: مَا صَلَّيْتُ وَرَاءَ أَحَدٍ أَشْبَهَ صَلَاةً بِرَسُوْلِ اللهِ صلى الله عليه وسلم مِنْ فُلَانٍ. قَالَ سُلَيْمَانُ: صَلَّيْتُ خَلْفَهُ فَكَانَ يُطِيْلُ الرَّكْعَتَيْنِ الْأُوْلَيَيْنِ مِنَ الظُّهْرِ وَيُخَفِّفُ الْأُخْرَيَيْنِ وَيُخَفِّفُ الْعَصْرَ وَيَقْرَأُ فِيْ الْمَغْرِبِ بِقِصَارِ الْمُفَصَّلِ وَيَقْرَأُ فِيْ الْعِشَاءِ بِوَسَطِ الْمُفَصَّلِ وَيَقْرَأُ فِيْ الصُّبْحِ بِطِوَالِ الْمُفَصَّلِ. رَوَاهُ النَّسَائِيُّ وَرَوَى ابْنُ مَاجَهُ إِلَى وَيُخَفِّفُ الْعَصْرَ.

853. (32) [1/269-ప్రామాణికం]

వరకు ఎక్కువగానే ఉంటుంది. చదివేవారు ఈ సమయంలో సులభంగా చదవగలరు.

133) వివరణ-848: అల్లాహ్‌ను శరణుకోరడంలో ఈ రెండు సూరాలు కీలకమైనవి. కాని ఉఖ్బహ్ వాటికి అంత ప్రాధాన్యత ఇవ్వలేదు. సంతోషం వ్యక్తం చేయలేదు. ప్రవక్త (స) వాటి ప్రాధాన్యతను చూపటానికి, ఫజ్ర్ నమా'జులో వాటిని పఠించారు. వాటి ప్రాధాన్యతను సూచించారు.

సులైమాన్ బిన్ యసార్ (ర), అబూ హురైరహ్ (ర) ద్వారా కథనం: ప్రవక్త (స) వెనుక చదివిన విధంగా నమా'జు మరెవరి వెనుక చదవలేదు. ఫలానా వ్యక్తి తప్ప. అంటే అతని నమా'జు ప్రవక్త(స) నమా'జులా ఉండేది. సులైమాన్ కథనం: "నేను కూడా ఆ వ్యక్తి వెనుక నమా'జు చదివాను. అతను ''జహ్ర్ మొదటి రెండు రక'అతుల్లో ఖిరా'అత్ దీర్ఘంగా చేసే వారు. వెనుకటి రెండు రకాతుల్లో తేలిగ్గా ఖిరా'అత్ చేసే వారు. అస్ర్ నమా'జులో కూడా ఖిరా'అత్ తేలికగ్గా చేసేవారు. ఇంకా మ'గ్రిబ్ నమా'జులో చిన్న చిన్న సూరాలు చదివేవారు. 'ఇషా' నమా'జులో మధ్యస్థంగా వ్యవహరించేవారు. ఫజ్ర్ నమా'జులో దీర్ఘమైన సూరాలు చదివేవారు. (నసాయి', ఇబ్నె మాజహ్)

854 [33] (حسن) (269/1)

وَعَنْ عُبَادَةَ بْنِ الصَّامِتِ قَالَ: كُنَّا خَلْفَ النَّبِيِّ صلى الله عليه وسلم فِيْ صَلَاةِ الْفَجْرِ فَقَرَأَ فَثَقُلَتْ عَلَيْهِ الْقِرَاءَةُ. فَلَمَّا فَرَغَ قَالَ: "لَعَلَّكُمْ تَقْرَؤُوْنَ خَلْفَ إِمَامِكُمْ؟" قُلْنَا: نَعَمْ يَا رَسُوْلَ اللهِ. قَالَ: "لَا تَفْعَلُوْا إِلَّا بِفَاتِحَةِ الْكِتَابِ. فَإِنَّهُ لَا صَلَاةَ لِمَنْ لَمْ يَقْرَأْ بِهَا". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَلِلنَّسَائِيِّ. مَعْنَاهُ وَفِيْ رِوَايَةٍ لِأَبِيْ دَاوُدَ قَالَ: "وَأَنَا أَقُوْلُ مَالِيْ يُنَازِعُنِيْ الْقُرْآنُ؟ فَلَا تَقْرَؤُوْا بِشَيْءٍ مِّنَ الْقُرْآنِ إِذَا جَهَرْتُ إِلَّا بِأُمِّ الْقُرْآنِ".

854. (33) [1/269-ప్రామాణికం]

'ఉబాదహ్ బిన్ 'సామిత్ (ర) కథనం: ఫజ్ర్ నమా'జులో మేము ప్రవక్త (స) వెనుక ఉన్నాం. ప్రవక్త (స) పఠనం ప్రారంభించారు. ప్రవక్త (స)కు పఠనంలో ఆటంకం ఏర్పడింది. నమా'జు ముగిసిన పిదప, 'మీరు ఇమాము వెనుక చదువుతున్నట్టు ఉంది,' అని అడిగారు. దానికి మేము, అవును మేము చదువుతున్నాం,' అని అన్నాం. అప్పుడు ప్రవక్త (స), 'కేవలం సూరహ్ ఫాతి'హా చదవండి. ఇది తప్ప మరేమీ చదవకండి. ఎందుకంటే, సూరహ్ ఫాతి'హా చదవని వ్యక్తి నమా'జు నెరవేరదు,' అని అన్నారు.[134] (అబూ దావూ'ద్, తిర్మిజి', నసాయి')

134) వివరణ-854: ఈ 'హదీసు' ద్వారా ఇమాము వెనుక సూరహ్ ఫాతి'హా తప్పనిసరిగా చదవాలని స్పష్టమవుతుంది. ఎందుకంటే స్వయంగా ప్రవక్త (స) ముఖ్తదీల నుద్దేశించి సూరహ్ ఫాతి'హా చదవమని ఆదేశించారు. ఇంకా దానికి సూరహ్ ఫాతి'హా చదవనిదే నమా'జు స్వీకరించబడదని కారణం కూడా తెలిపారు. ఇదే ప్రామాణికమైన సాక్ష్యాధారం. ఉబాదా యొక్క ఈ 'హదీసు' ప్రామాణికమైనది. ఇమమ్ ఖత్తాబీ మఆలిముస్సునన్ (అబూదావూద్ వివరణ)లో ఇలా పేర్కొన్నారు, అంటే ఉబాదా యొక్క ఈ 'హదీసు' ప్రామాణికమైనది, ఇమాము ఖిరా'అత్ బిగ్గరగా చేసినా మెల్లగా చేసినా ముఖ్తదీ తప్పనిసరిగా సూరహ్ ఫాతి'హా చదవాలి. సలా ముల్లాహ్ 'హనఫీ ముమ్ వ'త్తా వివరణలో ఇలా పేర్కొన్నారు, దీన్ని గురించి అనేక 'హదీసు'లు ఉన్నాయి. ఈ సమస్య ఇంకా స్పష్టం కావటానికి కొన్నింటిని క్రింద పేర్కొంటున్నాము: **1.** నాఫె బిన్ మ'హ్మూద్ కథనం: 'ఉబాదహ్ బిన్ సా'మిత్ (ర) సూరహ్ ఫాతి'హా పఠించడం నేను విన్నాను. ఇటు అబూ న'యీమ్ బిగ్గరగా ఖిరా'అత్ చేస్తున్నప్పటికీ. నేనతన్ని మీరు నమా'జులో ఒకపని చేస్తూ ఉండటం గమనించాను. 'అదేమిటని,' 'ఉబాదహ్ ను అడిగారు. దానికి అతను, 'మీరు సూరహ్ ఫాతి'హా చదవటం. అయితే అబూ న'యీమ్ బిగ్గరగానే ఖిరా'అత్ చేస్తున్నారు కదా, ' అని అన్నారు. అప్పుడు ఉబాదహ్ (ర) అవును ప్రవక్త (స) మాతో కలసి బిగ్గరగా చదివే కొన్ని నమా'జులు చదివారు. నమా'జు అయిన తర్వాత, 'నేను నమా'జులో బిగ్గరగా ఖిరా'అత్ చేస్తున్నపుడు మీలో ఎవరైనా చదువుతున్నారా,' అని అడిగారు. దానికి మేము అవునని అన్నాం. నాకు అంతరాయం కలుగుతుంది. 'నేను బిగ్గరగా పఠించినపుడు ఖుర్ఆన్ పఠించకండి. కాని సూరహ్ ఫాతి'హా చదవండి,' అని అన్నారు. (దారు ఖుతుని / ప్రామాణికం) ఈ 'హదీసు'లో ఉన్న ఉల్లేఖకులందరూ పట్టు భద్రులే. దీనిద్వారా కూడా ఇమాము వెనుక ముఖ్తదీ సూరహ్ ఫాతి'హా చదవాలని తెలుస్తుంది. **2.** ము'హమ్మద్ బిన్ అబీ 'ఆయి'షహ్ ప్రవక్త (స) అనుచరుని ద్వారా ఉల్లేఖనం: ప్రవక్త (స), 'ఇమాము చదువుతున్నప్పుడు, మీరూ వెనుక చదువుతున్నట్టు ఉంది,' అని అన్నారు. ప్రజలు, 'నిస్సందేహంగా మేము చదువుతున్నాం,' అని అన్నారు. 'సూరహ్ ఫాతి'హా మెల్లగా చదవాలి, మరేమీ చదవరాదు,' అని అన్నారు. ('అ 'హ్మద్, బు'ఖారీ, బైహఖీ / దృఢం) దీని ద్వారా కూడా ఇమాము వెనుక ముఖ్తదీలు సూరహ్ ఫాతి'హాను

అబూ దావూద్‌లోని ఒక ఉల్లేఖనంలో ఇలా ఉంది, "ఖుర్ఆన్ పఠనంలో ఎందుకు కష్టం కలుగుతుంది," అని అనుకుంటున్నాను. దీనికాకారణం ఇదే. కనుక నేను బిగ్గరగా చదివినపుడు సూరహ్ ఫాతి'హా తప్ప మరేమీ చదవకండి."

855 [34] (صحيح) (270/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم اِنْصَرَفَ مِنْ صَلَاةٍ جَهَرَ فِيْهَا بِالْقِرَاءَةِ فَقَالَ: "هَلْ قَرأَ مَعِيَ أَحَدٌ مِّنْكُمْ آنِفًا؟" فَقَالَ رَجُلٌ: نَعَمْ يَا رَسُوْلَ اللهِ. قَالَ: "إِنِّيْ أَقُوْلُ: مَا لِيْ أُنَازَعُ الْقُرْآنُ؟" قَالَ: فَانْتَهَى النَّاسُ عَنِ الْقِرَاءَةِ مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فِيْمَا جَهَرَ فِيْهِ بِالْقِرَاءَةِ مِنَ الصَّلَوَاتِ حِيْنَ سَمِعُوْا ذَلِكَ مِنْ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم". رَوَاهُ مَالِكٌ وَأَحْمَدُ وَأَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ وَرَوَى ابْنُ مَاجَهُ نَحْوَهُ.

855. (34) [1/270-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఒక నమా'జు ముగించారు. అందులో బిగ్గరగా ఖిరా'అత్ చేశారు. ప్రవక్త (స), 'మీలో ఎవరైనా నాతోపాటు చదువుతుండేవారా?' అని అడిగారు. ఒక వ్యక్తి 'అవును, నేను చదివాను,' అని అన్నాడు. అప్పుడు ప్రవక్త (స) అందుకే నాకు చదవడంలో ఆటంకం కలిగేది. ప్రజలు ఇది విన్న తరువాత మాని వేశారు.[135] (మాలిక్, అ'హ్మద్, అబూ దావూ'ద్, తిర్మిజి', నసాయి', ఇబ్నె మాజహ్)

చదవాలని స్పష్టమవుతుంది. **3**. అనస్ (ర) కథనం: ప్రవక్త (స) తన సహచరులతో కలసి నమా'జు చదివారు. నమా'జు ముగిసిన తరువాత అనుచరులవైపు తిరిగి, "ఇమాము చదువుతున్నప్పుడు మీరుకూడా చదువుతున్నారా,' అని అడిగారు. అనుచరులు మౌనంగా ఉన్నారు. ప్రవక్త (స) మూడుసార్లు అడిగారు. ఒక వ్యక్తి లేదా అనేకమంది, 'నిస్సందేహంగా మేము చదువుతున్నాము,' అని అన్నారు. అప్పుడు ప్రవక్త (స), 'అలా చేయకండి, సూరహ్ ఫాతి'హాను మెల్లగా చదవండి,' అని అన్నారు. (బు'ఖారీ-జు'జ్'ఉల్ ఖిరా'అహ్; ఇబ్నె 'హిబ్బాన్ / దృఢం, అబూ య'అలా, తబ్‌రానీ / అవ్‌సత్, 'హైసమీ-మజ్‌మ 'ఉజ్జవాయిద్). ఉల్లేఖకులందరూ పట్టుబడ్రులే. ఇదే ప్రామాణికమైన నిర్ణయం. **4**. ప్రవక్త (స) తమ సహచరులతో, 'మీరు నా వెనుక చదువుతున్నారా,' అని అడిగారు. ప్రజలు, 'అవును మేము తొందర తొందరగా చదువుతున్నాం,' అని అన్నారు. అప్పుడు ప్రవక్త (స) అలా చదవకండి. కాని సూరహ్ ఫాతి'హా చదవండి,' అని అన్నారు. (బు'ఖారీ) **5**. 'ఉబాదహ్ బిన్ సా'మిత్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఇమాము వెనుక సూరహ్ ఫాతి'హా చదవని వ్యక్తి నమా'జు నెరవేరదు. (బైహఖీ) **6.** 'ఉబాదహ్ బిన్ సామిత్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఇమాముతో కలసి నమా'జు చదివేవారు సూరహ్ ఫాతి'హా పఠించాలి. (తబ్‌రానీ). **7**. 'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "ఎవరైనా నమా'జు చదివి, అందులో సూరహ్ ఫాతి'హా చదవకుంటే, ఆ నమా'జు అసంపూర్ణంగా ఉంటుంది." ('అ'హ్మద్, ఇబ్నె మాజహ్, త'హావీ) అంటే ముఖ్తదీ అయినా, కాక పోయినా సూరహ్ ఫాతి'హా చదవాలని నిరూపించడం జరిగింది. పైన పేర్కొన్న 'హదీసు'ల్లో ఇమాము వెనుక సూరహ్ ఫాతిహా చదివే విషయం స్పష్టంగా తెలుస్తుంది. ఇవే కాక ఈ అధ్యాయంలో మరికొన్ని 'హదీసు'లు ఉన్నాయి. కాని వివేకవంతులకు ఇవే చాలు.

135) వివరణ-855: ఈ 'హదీసు' ద్వారా కొందరు ఇమాము వెనుక పఠించటానికి వ్యతిరేకంగా నిరూపించారు. కాని వారి నిరూపణ సరికాదు. ఎందుకంటే ఇందులో ఉనాజ ఉల్ ఖుర్ఆన్ వరకు ప్రవక్త (స) ప్రవచనాలు మరియు ఫస్తహన్నాసు నుండి చివరి వరకు తాబయీ', 'జ'హ్రీ మాటలు ఉన్నాయి. 'జ'ఫ్రీకి ప్రామాణిక 'హదీసు'లో తన మాటలను కలిపే అలవాటు ఉండేది. ఇమామ్ తహావీ ఇలా రాస్తున్నారు. 'జ'ఫ్రీ ప్రవక్త(స) ఉపదేశాల్లో తన మాటలను కలిపేవారు. అందువల్ల మూసా బిన్ 'ఉఖ్బ అతనితో, 'మీరు మీ మాటలను ప్రవక్త(స) ఉపదేశాల నుండి వేరుగా ఉంచండి,' అని అన్నారు. 'జ'ఫ్రీ తన అలవాటు ప్రకారం ఈ 'హదీసు'లో కూడా అలా చేసారు. సారాంశం ఏమిటంటే, 'హదీసు'వేత్తలు బు'ఖారీ, 'జ'హ్రీ, అబూ దావూ'ద్, తిర్మిజి', ఇబ్నె 'హిబ్బాన్, ఖ'తీబ్, య'అఖూబ్ బిన్ 'సుఫియాన్, బైహఖీ మొదలైన వారందరూ ఇందులో 'జ'హ్రీ మాటలు ఉన్నాయని, 'జ'ఫ్రీ ప్రవక్త(స) ఉపదేశాల్లో తన మాటలను కలిపేసారని తీర్మానించారు. వీరందరూ ఇది ముద్రజ్ అని అవ్ జాయీ ఉల్లేఖన

856 [35] (صحيح) (271/1)

وَعَنِ ابْنِ عُمَرَ وَالْبَيَاضِيِّ قَالَا: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ الْمُصَلِّيْ يُنَاجِيْ رَبَّهُ فَلْيَنْظُرْ مَا يُنَاجِيْهِ بِهِ وَلَا يَجْهَرْ بَعْضُكُمْ عَلَى بَعْضٍ بِالْقُرْآنِ". رَوَاهُ أَحْمَدُ.

856. (35) [1/271-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) మరియు బయా'దీ కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నమా'జీ నమా'జులో తన ప్రభువుతో మాట్లాడుతాడు. ఎవరితో మాట్లాడు తున్నాను అనేది గుర్తించాలి. అంటే నిర్మలమైన మనస్సుతో, భక్తి శ్రద్ధలతో పఠించాలి. నేను అల్లాహ్ (త)తో మాట్లాడుతున్నాను, అల్లాహ్ (త) నా మాటలు వింటాడు, అందువల్ల బిగ్గరగా చదవరాదు." (అ'హ్మద్)

857 [36] (صحيح) (271/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّمَا جُعِلَ الْإِمَامُ لِيُؤْتَمَّ بِهِ فَإِذَا كَبَّرَ فَكَبِّرُوْا وَإِذَا قَرَأَ فَأَنْصِتُوْا". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهُ

857. (36) [1/271-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అనుసరించటానికే ఇమాము నియమించబడ్డాడు. ఇమాము 'అల్లాహు అక్బర్' అని అంటే మీరు కూడా 'అల్లాహు అక్బర్' అని పలకండి. ఇంకా అతడు ఖిరా'అత్ చేసినపుడు మీరు నిశ్శబ్దంగా ఉండండి.[136] (అబూ దావూ'ద్, నసాయి', ఇబ్నె మాజహ్)

ద్వారా కనుగొన్నారు. ఎందుకంటే అవ్ జాయీ తన ఉల్లేఖనలో 'జ'ఫ్రీ మాటలను వేరుచేసి పేర్కొన్నారు. దీని ద్వారా ఇవి 'జ'ఫ్రీ మాటలని తెలిపోయింది. 'జ'ఫ్రీ శిష్యులు కొందరు 'హదీసు'లో ఉన్న వచనాల వరకే ఉల్లేఖించారు. అందులో ఈ పదాలు లేవు. అందువల్ల దీన్ని ప్రామాణికంగా తీసుకోవటం జరుగదు. దీన్ని గురించి మరికొన్ని వాస్తవాలు రెండవ భాగంలో ఉన్నాయి.

136) వివరణ-857: ఈ 'హదీసు' ద్వారా కొందరు వ్యతిరేక భావనకు గురయ్యారు. కాని ఇది సరైన భావన కాదు. ఎందుకంటే సూరహ్ ఫాతి'హ్ తరువాత ఖిరా'అత్ చదివి నపుడు నిశ్శబ్దంగా ఉండమని ఆదేశించడం జరిగింది. బిగ్గరగా పఠించరాదని వారించడం జరిగింది. ముస్లిమ్‌లో అబూ హురైరహ్ ఫత్వా ఇలా ఉంది. 'ఇమాము వెనుక ఏమి చేయాలి,' అని అతన్ని ప్రశ్నించడం జరిగింది. దానికి అతడు, 'మీరు ఇమాము వెనుక మెల్లగా సూరహ్ ఫాతి'హా చదువుకోండి.' అంటే బిగ్గరగా కాకుండా మెల్లగా చదువుకోవచ్చని తెలిసింది. దీన్ని సమర్థిస్తూ అబూ హురైరహ్‌కు సంబంధించిన 7 సంఘటనలు క్రింద పేర్కొ నడం జరిగింది. **1.** 'హాఫి"జ్ అబూ అవానహ్ తన 'స'హీ'హ్ లో అబూ హురైరహ్ 'హదీసు'ను వివరణలో అబూ హురైరహ్ ఫత్వాను పేర్కొన్నారు. "అబు-స్సాయిబ్ అబూ హురైరహ్‌తో నేను ఇమాము వెనుక ఉన్నప్పుడు ఏం చేయాలి అని అడగ్గా, అబూ హురైరహ్ తన చేతితో నొక్కి, 'ఓ ఫారిసీ, సూరహ్ ఫాతి'హాను మెల్లగా చదువుకో,' అని అన్నారు. **2.** 'హాఫి"జ్ 'హుమైదీ తన ఉల్లేఖనంలో ఈ ఫత్వాను కూడా పేర్కొన్నారు: "అబు-స్సాయిబ్ అబూ హురైరహ్‌తో నేను, 'ఇమాము ఖిరా'అత్ వింటున్నప్పుడు ఏం చేయాలి అని అడగ్గా, అబూ హురైరహ్, 'ఓ ఫారిసీ, ఫాతి'హాను మెల్లగా చదువుకో,' అని అన్నారు. **3.** బుఖారీ జ'జ్ఉల్ ఖిరాఅత్‌లో ఈ ఫత్వాను పేర్కొన్నారు: 'ఇమాముతో కలసి ఉంటే నేను ఏంచేయాలి, అతడు ఖిరా 'అత్ చేస్తూ ఉంటే నేను ఏం చేయాలి,' అని అడగ్గా, అబూ హురైరహ్, 'ఓ ఫారిసీ! సూరహ్ ఫాతిహాను మెల్లగా చదువుకో,' అని అన్నారు. **4.** బైహఖీ కితాబుల్ ఖిరాఅత్‌లోని ఒక ఉల్లేఖనంలో ఈ ఫత్వాను పేర్కొన్నారు: 'అబు-స్సాయిబ్, 'ఇమాము బిగ్గరగా పఠించటం వల్ల నేను చదవలేక పోతున్నాను,' అని చెప్పగా, అబూ హురైరహ్, 'సూరహ్ ఫాతి'హాను మెల్లగా చదువుకో,' అని అన్నారు. **5.** బైహఖీ ఈ గ్రంథంలోనే మరో ఉల్లేఖనంలో ఈ ఫత్వాను పేర్కొన్నారు. **6.** ఈ గ్రంథంలో మమ్‌దూహ్ ఒక ఉల్లేఖనంలో ఈ ఫత్వాను పేర్కొన్నారు. 'అంటే, 'నేను అబూ హురైరహ్‌ను ఇమాము బిగ్గరగా పఠిస్తే నేను ఏం చేయాలి,' అని అడగ్గా, దానికి అబూ హురైరహ్, 'సూరహ్ ఫాతిహాను మెల్లగా చదువుకో,' అని అన్నారు. **7.** జ'జ్-ఉల్ ఖిరాఅత్‌లో ఇలా ఉంది, 'అబూ హురైరహ్ ఇలా అన్నారు, 'ఇమాము సూరహ్ ఫాతి'హా చదివితే, నువ్వూ సూరహ్ ఫాతి'హా చదువు. ఎందుకంటే అతను 'వల'ద్దాల్లీన్' అంటే దైవదూతలు 'ఆమీన్' అని అంటారు. ఈ 7 ఉల్లేఖనాల్లో అబూ హురైరహ్ ఫత్వా ఉంది. ఇమాము బిగ్గరగా ఖిరా'అత్ చేసినప్పటికి సూరహ్

858 - [37] (حسن) (271/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ أَبِيْ أَوْفَى قَالَ: جَاءَ رَجُلٌ إِلَى النَّبِيِّ صلى الله عليه وسلم فَقَالَ: إِنِّيْ لَا أَسْتَطِيْعُ أَنْ آخُذَ مِنَ الْقُرْآنِ شَيْئًا فَعَلِّمْنِيْ مَا يُجْزِئُنِيْ قَالَ: "قُلْ: سُبْحَانَ اللهِ وَالْحَمْدُ للهِ وَلَا إِلَهَ إِلَّا اللهُ وَاللهُ أَكْبَرُ وَلَا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِاللهِ". قَالَ: يَا رَسُوْلَ اللهِ هَذَا لِلهِ فَمَا ذَا لِيْ؟ قَالَ: "قُلْ: اللَّهُمَّ ارْحَمْنِيْ وَعَافِنِيْ وَاهْدِنِيْ وَارْزُقْنِيْ". فَقَالَ هَكَذَا بِيَدَيْهِ وَقَبَضَهُمَا. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَمَّا هَذَا فَقَدْ مَلَأَ يَدَيْهِ مِنَ الْخَيْرِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَانْتَهَتْ رِوَايَةِ النَّسَائِيِّ عِنْدِ قَوْلِهِ: "إِلَّا بِاللهِ".

858. (37) [1/271-ప్రామాణికం]

'అబ్దుల్లాహ్ బిన్ అబీ అవ్ ఫా (ర) కథనం: ప్రవక్త (స) వద్దకు ఒక వ్యక్తి వచ్చి, 'ఓ ప్రవక్తా! నేను ఖుర్ఆన్ నుండి ఏమీ చదవలేక పోతున్నాను. ఎందుకంటే ఖుర్ఆన్ నుండి నాకేమీ జ్ఞాపకకం లేదు. అందువల్ల నమాజులో చదవడానికి నాకేమైనా నేర్పించండి' అని విన్నవించుకున్నాడు. అప్పుడు ప్రవక్త (స), " 'సుబ్‌హానల్లాహ్, వల్‌హమ్‌దు లిల్లాహ్, వలా యిలాహ ఇల్లల్లాహ్, వల్లాహు అక్బర్, వలా హౌల వలా ఖువ్వత ఇల్లాబిల్లాహ్,' మొదలైన వాటిని చదువుతూ ఉండు," అని అన్నారు. దానికి ఆ వ్యక్తి ఇవి అయితే అల్లాహ్ కోసం, మరి నా కోసం అని అన్నాడు. దానికి ప్రవక్త (స) మరి, "అల్లాహుమ్మర్‌హమ్‌ని, వఆఫినీ వహ్‌దినీ, వర్‌జుఖ్‌ని" -- 'ఓ అల్లాహ్! నన్ను క్షమించు, నాకు క్షేమం ప్రసాదించు, నాకు రుజుమార్గం ప్రసాదించు, ఇంకా నాకు ఉపాధిని ప్రసాదించు,' అని చదువమని అన్నారు. ఆవ్యక్తి రెండుచేతులతో సైగచేసి వాటిని మూసుకున్నాడు. అప్పుడు ప్రవక్త (స) అతడు తనరెండు చేతుల్లో పుణ్యాన్ని నింపుకున్నాడు అని అన్నారు. [137] (అబూ దావూద్, నసాయి')

859 [38] (صحيح) (271/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُ: أَنَّ النَّبِيَّ صَلى الله عليه وسلم: كَانَ إِذَا قَرَأَ (سَبِّحِ اسْمَ رَبِّكَ الْأَعْلَى) قَالَ: (سُبْحَانَ رَبِّيَ الْأَعْلَى). رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ.

859. (38) [1/271-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స), "సబ్బి 'హిస్మ రబ్బికల్ అ'అలా (87)" చదివితే, దాని సమాధానంలో, "సుబ్‌హాన రబ్బియల్ అ'అలా" అని పలికేవారు.[138] (అబూ దావూ'ద్)

860 [39] (ضعيف) (272/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ قَرَأَ مِنْكُمْ ب (التِّيْنِ وَالزَّيْتُوْنِ) فَانْتَهَى إِلَى (أَلَيْسَ اللهُ بِأَحْكَمِ الْحَاكِمِيْنِ) فَلْيَقُلْ: "بَلَى وَأَنَا عَلَى ذَلِكَ مِنَ الشَّاهِدِيْنَ". وَمَنْ قَرَأَ: (لَا أُقْسِمُ بِيَوْمِ الْقِيَامَةِ) فَانْتَهَى إِلَى (أَلَيْسَ ذَلِكَ بِقَادِرٍ عَلَى أَنْ يُّحْيِيَ الْمَوْتَى) فَلْيَقُلْ "بَلَى". وَمَنْ قَرَأَ (وَالْمُرْسَلَاتِ). فَبَلَغَ: (فَبِأَيِّ حَدِيْثٍ بَعْدَهُ يُؤْمِنُوْنَ) فَلْيَقُلْ: "آمَنَّا بِاللهِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ إِلَى قَوْلِهِ: ((وَأَنَا عَلَى ذَلِكَ مِنَ الشَّاهِدِيْنَ)).

860. (39) [1/272-బలహీనం]

ఫాతి'హాను మెల్లగా చదవమని ఆదేశించారు. అబూ మూసా అష్'అరీ (ర) అబూ హురైరహ్ (ర)ల 'హదీసు'లో బలహీనత ఉంది. 'హదీసు'వేత్తల్లో దీన్ని గురించి అభిప్రాయ భేదాలు ఉన్నాయి. అబూ మూసా అష్'అరీ 'హదీసు'ను ఖతాదహ్ శిష్యులు' హిషామ్ దస్తోయి, స'యీద్, షోబ, 'హమ్మామ్, అబూ అలానహ్, అబాన్, 'అదీ బిన్ 'అమ్మార్, ము'అమ్మర్, 'హజ్జాజ్ బిన్ 'హజ్జాజ్, 'ఉబైదహ్ మొదలైన వారందరూ ఉల్లేఖించారు. అబూ మూసా అష్'అరీ (ర) 'హదీసు'లో ఈ పదం బలహీనం కావటానికి **రెండు** కారణాలు ఉన్నాయి. **1.** ఈ పదాలు అసురక్షితంగా ఉన్నాయి. **2.** ఉల్లేఖనాల్లో వినటం ప్రస్తావించబడలేదు. ఏది ఏమైనా పైన పేర్కొన బడిన సాక్ష్యాధారాలు చాలు.

137) వివరణ-858: ఒకవేళ ఎవరికైనా ఖుర్ఆన్ సూరాలు జ్ఞాపకకం లేకపోతే, పై విధంగా చేయాలి. అయితే సాధ్య మైనంత త్వరగా ఖుర్ఆన్ నేర్చుకోవాలి. అంటే, 'నేను స్వీకరిస్తున్నాను,' అని ఆ వ్యక్తి చేతులు మూసు కున్నాడు.

138) వివరణ-859: అంటే అల్లాహ్, 'మీరు మీ గొప్ప వాడైన దైవాన్ని స్తుతించండి,' అని ఆదేశిస్తున్నాడు. దానికి సమాధానంగా 'సుబ్'హాన రబ్బియల్ అ'అలా' పఠించాలి -- అంటే 'నా ప్రభువు లోపాలన్నిటి నుండి పరిశుద్ధుడు.'

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "సూరహ్ తీన్ (95) చదివిన వారు చివర్లో "అలైసల్లాహు బిఅ'హ్కమిల్ 'హాకిమీన్," పఠించిన తరువాత, "బలా వఅనా 'అలా 'జాలిక మినష్షాహిదీన్" -- 'అవును నేను దీనిపై సాక్షిగా ఉన్నాను,' అని పలకాలి. అదేవిధంగా లా ఉఖ్సిము బియౌమిల్ ఖియామహ్ (75) సూరహ్ చదివిన వారు "అయ్యుహ్యిల్ మౌతా" కు చేరితే దానికి సమాధానంగా, "బలా" అంటే -- 'అల్లాహ్ దానికి తగిన శక్తి కలిగి ఉన్నాడు.' అని పలకాలి. అదేవిధంగా, సూరహ్ ముర్'సలాత్ (77) చదివేవారు చివర్లో, "ఆమన్నా బిల్లాహి," అంటే -- 'మేము దీన్ని విశ్వసించాము,' అని పలకాలి. (అబూ దావూ'ద్)

861 [40] (حسن) (272/1)

وَعَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: خَرَجَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم عَلَى أَصْحَابِهِ فَقَرَأَ عَلَيْهِمْ سُوْرَةَ (الرَّحْمَنِ) مِنْ أَوَّلِهَا إِلَى آخِرِهَا فَسَكَتُوْا. فَقَالَ: "لَقَدْ قَرَأْتُهَا عَلَى الْجِنِّ لَيْلَةَ الْجِنِّ فَكَانُوْا أَحْسَنَ مَرْدُوْدًا مِّنْكُمْ كُنْتُ كُلَّمَا أَتَيْتُ عَلَى قَوْلِهِ (فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ) قَالُوْا: "لَا بِشَيْءٍ مِنْ نِّعَمِكَ رَبَّنَا نُكَذِّبُ فَلَكَ الْحَمْدُ". رَوَاهُ التِّرْمِذِيُّ وَقَالَ: هَذَا حَدِيْثٌ غَرِيْبٌ.

861. (40) [1/272-ప్రామాణికం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) తన అనుచరుల వద్దకు వచ్చారు. వారి ముందు సూరహ్ అర్-ర'హ్మాన్ (55) మొదటి నుండి చివరి వరకు చదివారు. అనుచరులు నిశ్శబ్దంగా ఉండి వింటూ ఉన్నారు. ఎటు వంటి సమాధానం ఇవ్వలేదు. ప్రవక్త (స) పూర్తిగా చదివిన తర్వాత, ఈ సూరహ్‌ను నేను రాత్రి జిన్నుల ముందు చదివాను. మీకంటే మంచిగా వారు సమాధానం ఇచ్చారు. నేను, "ఫబిఅయ్యి ఆలాయి రబ్బికుమా తుకజ్జిబాన్," చదివినప్పుడల్లా, "లాబిషయ్ యిన్ మిన్ ని'అమతిక రబ్బనా నుకజ్జిబు ఫలకల్'హమ్దు," అని సమాధానం ఇచ్చే వారు అని అన్నారు. [139] (తిర్మిజ' / ఏకోల్లేఖనం)

139) వివరణ-861: ఈ 'హదీసు' ద్వారా తెలిసిన విషయం ఏమిటంటే, "ఫబి అయ్యి అ'అలాయి రబ్బికుమా తుకజ్జిబాన్" కు సమాధానంగా, "లా బిషయ్ఇన్ మిన్ ని'మతిక రబ్బనా నుకజ్జిబు ఫలకల్ 'హమ్దు," అని సమాధానం ఇవ్వాలి.

140) వివరణ-862: అంటే రెండు రక'అతుల్లోనూ ఒకే సూరహ్ చదవవచ్చును.

141) వివరణ-863: అంటే మొదటి రకఅ'తులో కొంత, రెండవ రక'అతులో మరికొంత చదువుకోవచ్చును.

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

862 [41] (صحيح) (273/1)

عَنْ مُعَاذِ بْنِ عَبْدِ اللهِ الْجُهَنِيِّ قَالَ: إِنَّ رَجُلًا مِّنْ جُهَيْنَةَ أَخْبَرَهُ أَنَّهُ سَمِعَ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم: قَرَأَ فِي الصُّبْحِ (إِذَا زُلْزِلَتِ) فِي الرَّكْعَتَيْنِ كِلْتَيْهِمَا فَلَا أَدْرِي أَنَسِيَ أَمْ قَرَأَ ذَلِكَ عَمْدًا. رَوَاهُ أَبُوْدَاوُدَ.

862. (41) [1/273-దృఢం]

ము'ఆజ్' బిన్ 'అబ్దుల్లాహ్ జుహ్నీ (ర) కథనం: జుహైన తెగకు చెందిన ఒక వ్యక్తి కథనం: ప్రవక్త (స) ఫజ్ర్ నమా'జులో సూరహ్ 'జిల్'జాల్ (99)ను రెండు రకాతుల్లోనూ చదవటం విన్నాడు. అయితే ఉద్దేశ్య పూర్వకంగా చదివారో లేక మరచిపోయి చదివారో నాకు తెలియదు. [140] (అబూ దావూ'ద్)

863 [42] (ضعيف) (273/1)

وَعَنْ عُرْوَةَ قَالَ: إِنَّ أَبَا بَكْرٍ الصِّدِّيْقِ رَضِيَ اللهُ عَنْهُ صَلَّى الصُّبْحَ. فَقَرَأَ فِيْهِمَا ب: (سُوْرَةُ الْبَقَرَةِ) فِي الرَّكْعَتَيْنِ كِلْتَيْهِمَا. رَوَاهُ مَالِكٌ.

863. (42) [1/273-బలహీనం]

'ఉర్వహ్ (ర) కథనం: అబూబకర్ (ర) ఫజ్ర్ నమా'జులోని రెండు రకాతుల్లోనూ సూరహ్ బఖరహ్ (2) చదివారు. [141] (మాలిక్)

864 [43] (صحيح) (273/1)

وَعَنِ الْفِرَافِصَةِ بْنِ عُمَيْرٍ الْحَنَفِيِّ قَالَ: مَا أَخَذْتُ سُوْرَةَ (يُوْسُفَ) إِلَّا مِنْ قِرَاءَةِ عُثْمَانَ بْنِ عَفَّانَ إِيَّاهَا فِي الصُّبْحِ وَمِنْ كَثْرَةِ مَا كَانَ يُرَدِّدُهَا. رَوَاهُ مَالِكٌ.

864. (43) [1/273-దృఢం]

ఫరాఫి'స' బిన్ 'ఉమైర్ అల్ 'హన్ఫి(ర) కథనం: 'ఉస్మా'న్ బిన్ 'అఫ్ఫాన్ (ర) ఫజ్ర్ నమా'జులో సూరహ్ యూసుఫ్ (12) అధికంగా చదవటం వల్ల విని జ్ఞాపకం చేసుకున్నాను. (మాలిక్)

865 [44] (صحيح) (274/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ عَامِرِ بْنِ رَبِيْعَةَ قَالَ: صَلَّيْنَا وَرَاءَ عُمَرَ ابْنِ الْخَطَّابِ الصُّبْحَ فَقَرَأَ فِيْهَا بِسُوْرَةِ (يُوْسُفَ) وَسُوْرَةُ (الْحَجِّ) قِرَاءَةً بَطِيْئَةً قِيْلَ لَهُ: إِذَا لَقَدْ كَانَ يَقُوْمُ حِيْنَ يَطْلُعُ الْفَجْرُ قَالَ: أَجَلْ. رَوَاهُ مَالِكٌ.

865. (44) [1/274-దృఢం]

'ఆమిర్ బిన్ రబి'అహ్ (ర) కథనం: మేము 'ఉమర్ (ర) వెనుక నమా'జ్ చదివాము. అతను రెండు రకాతుల్లో సూరహ్ యూసుఫ్ (12), సూరహ్ 'హజ్జ్ (22) లను ఆగి ఆగి చదివారు. 'ఆమిర్‌ను, " 'ఉమర్ (ర), ఫజ్ర్ ప్రారంభ సమయంలో చదువుతారా,' అని అడిగితే, 'అవునని,' సమాధానం ఇచ్చారు. (మాలిక్)

866 [45] (ضعيف) (274/1)

وَعَنْ عَمْرِو بْنِ شُعَيْبٍ عَنْ أَبِيْهِ عَنْ جَدِّهِ قَالَ: مَا مِنَ الْمُفَصَّلِ سُوْرَةٌ صَغِيْرَةٌ وَلَا كَبِيْرَةٌ إِلَّا قَدْ سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَؤُمُّ بِهَا النَّاسَ فِيْ الصَّلَاةِ الْمَكْتُوْبَةِ. رَوَاهُ مَالِكٌ.

866. (45) [1/274-బలహీనం]

'అమ్ర్ బిన్ షు'ఐబ్ తన తండ్రి ద్వారా, అతను తన తండ్రి ద్వారా కథనం: ప్రవక్త (స) ముఫ'స్సల్ చిన్నాపెద్దా సూరాల్లో దేన్ని చదవకుండా, నేను వినకుండా ఉండలేదు. [142] (మాలిక్)

867 [46] (مرسل حسن) (274/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ عُتْبَةَ بْنِ مَسْعُوْدٍ قَالَ: قَرَأَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فِيْ صَلَاةِ الْمَغْرِبِ ب: (حَمٓ الدُّخَان) رَوَاهُ النَّسَائِيُّ مُرْسَلًا.

867. (46) [1/274- తాబయీ ప్రోక్తం, ప్రామాణికం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉత్‌బహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స) మగ్రిబ్ నమా'జులో 'హా మీమ్ దు'ఖాన్ (44) చదివారు. (నసాయి')

=====

13- بَابُ الرُّكُوْعِ

13. వంగుట (రుకూ')

నమా'జు ముఖ్య విధుల్లో రుకూ' కూడా ఒక ముఖ్య విధి. దీన్ని గురించి క్రింది 'హదీసు'ల్లో వివరంగా పేర్కొనడం జరిగింది. రుకూ' అంటే వంగటం. ఇస్లామీయ పరిభాషలో వంగి, రెండు అరచేతులను రెండు మోకాళ్ళపై ఉంచటం, ఇంకా వీపు బల్లపరుపుగా ఉంచటం.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

868 - [1] (متفق عليه) (275/1)

عَنْ أَنَسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَقِيْمُوا الرُّكُوْعَ وَالسُّجُوْدَ. فَوَاللهِ إِنِّيْ لَأَرَاكُمْ مِنْ بَعْدِيْ".

868. (1) [1/275-ఏకీభవితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "రుకూ' సజ్దాలను సరిగ్గా చేయండి. అంటే ఆగి ఆగి నిదానంగా చేయండి. రుకూ' సజ్దా చేయడంలో తొందర పడకండి. అల్లాహ్ సాక్షి! మహిమతో నేను నావెనుక చూడగలను." (బు'ఖారీ, ముస్లిమ్)

869 [2] (متفق عليه) (275/1)

وَعَنِ الْبَرَاءِ قَالَ: كَانَ رُكُوْعُ النَّبِيِّ صلى الله عليه وسلم وَسُجُوْدُهُ وَبَيْنَ السَّجْدَتَيْنِ وَإِذَا رَفَعَ مِنَ الرُّكُوْعِ مَا خَلَا الْقِيَامَ وَالْقُعُوْدَ قَرِيْبًا مِّنَ السَّوَاءِ.

869. (2) [1/275-ఏకీభవితం]

బరా' (ర) కథనం: ప్రవక్త (స) యొక్క రుకూ', సజ్దా, రెండు సజ్దాల మధ్య కూర్చోవడం, రుకూ' తర్వాత నిలబడటం, సమానంగా ఉండేవి. ఖియామ్ మరియు ఖు'ఊద్ తప్ప. [143] (బు'ఖారీ, ముస్లిమ్)

---

142)వివరణ-866: సూరహ్ హుజురాత్ (49) నుండి చివరి వరకు గల సూరాలను ముఫ'స్సల్ సూరాలు అంటారు. ముఫ'స్సల్ సూరాలు మూడు రకాలు. **1.** 'తివాల్ ముఫ'స్సల్ (49-79) **2.** అవ్ సా'త్ ముఫ' స్సల్ (80-91) **3.** ఖి'సార్ ముఫ'స్సల్ (92-114).

143) వివరణ-869: ఖియామ్ దీర్ఘంగా ఉండేది. ఎందు కంటే అందులో ఖిరా'అత్ అయ్యేది. అదేవిధంగా

870 [3] (صحيح) (275/1)

وَعَنْ أَنَسٍ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم إِذَا قَالَ: "سَمِعَ اللهُ لِمَنْ حَمِدَهُ". قَامَ حَتَّى نَقُوْلُ: قَدْ أَوْهَمَ ثُمَّ يَسْجُدُ وَيَقْعُدُ بَيْنَ السَّجْدَتَيْنِ حَتَّى نَقُوْلُ: قَدْ أَوْهَمَ. رَوَاهُ مُسْلِمٌ.

870. (3) [1/275-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స), 'సమిఅల్లా హులి మన్ 'హమిదహ్,' అని పలికి నిలబడి చాలాసేపు వరకు నిలబడే ఉంటారు. అది గ్రహించి మేము ప్రవక్త (స) మరచిపోయారని అనుకుంటాము. ఆ తరువాత ప్రవక్త (స) సజ్దా చేస్తారు. ఇంకా రెండు సజ్దాల మధ్య చాలాసేపు కూర్చుంటారు. మేము మళ్ళీ ప్రవక్త (స) మరచిపోయారని అనుకుంటాము. [144] (ముస్లిమ్)

871 [4] (متفق عليه) (275/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يُكْثِرُ أَنْ يَّقُوْلَ فِيْ رُكُوْعِهِ وَسُجُوْدِهِ: "سُبْحَانَكَ اللَّهُمَّ رَبَّنَا وَبِحَمْدِكَ اللَّهُمَّ اغْفِرْ لِيْ". يَتَأَوَّلُ الْقُرْآنَ.

871. (4) [1/275-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) రుకూ', సజ్దాలలో చాలా ఎక్కువగా దు'ఆ చేసేవారు: "సుబ్'హాన కల్లాహుమ్మ రబ్బనా వ బి'హమ్దిక అల్లాహుమ్మ'గ్ ఫిర్లి," -- 'ఓ అల్లాహ్ నీవు పరిశుద్ధుడవు, ఓ మా ప్రభూ! మేము నీ స్తోత్రాన్ని కొనియాడుతున్నాము. నీవు మా పాపాలను క్షమించు'. ఇంకా ఈ పని ఖుర్ఆన్‌కు అనుగుణంగా చేసే వారు. [145] (బు'ఖారీ, ముస్లిమ్)

872 [5] (صحيح) (276/1)

وَعَنْهَا أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم كَانَ يَقُوْلُ فِيْ رُكُوْعِهِ وَسُجُوْدِهِ: "سُبُّوْحٌ قُدُّوْسٌ رَبُّ الْمَلَائِكَةِ وَالرُّوْحِ". رَوَاهُ مُسْلِمٌ.

872. (5) [1/276-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) రుకూ', సజ్దాలలో "సుబ్బూ'హున్, ఖుద్దూసున్, రబ్బుల్ మలా యి'కతి వర్రూ'హ్," అని పలికేవారు. -- అంటే, 'అల్లాహ్ పరిశుద్ధుడు, దైవదూతలకు, రూ'హ్‌కు ప్రభువు.' (ముస్లిమ్)

873 [6] (صحيح) (276/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَلَا إِنِّيْ نُهِيْتُ أَنْ أَقْرَأَ الْقُرْآنَ رَاكِعًا أَوْ سَاجِدًا فَأَمَّا الرُّكُوْعُ فَعَظِّمُوْا فِيْهِ الرَّبَّ وَأَمَّا السُّجُوْدُ فَاجْتَهِدُوْا فِي الدُّعَاءِ فَقَمِنٌ أَنْ يُّسْتَجَابَ لَكُمْ". رَوَاهُ مُسْلِمٌ.

873. (6) [1/276-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "గుర్తుంచుకోండి! నన్ను రుకూ', సజ్దాలలో ఖుర్ఆన్ పఠించరాదని వారించడం జరిగింది. కనుక రుకూ, సజ్దాలలో ఖుర్ఆన్ పఠించకండి. రుకూ'లో అల్లాహ్ గొప్పతనాన్ని కొనియాడండి, సజ్దాలో ప్రార్థించేందుకు ప్రయత్నించండి. ఎందుకంటే సజ్దాలో ప్రార్థన స్వీకరించబడుతుంది." (ముస్లిమ్)

874 [7] (صحيح) (276/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا قَالَ الْإِمَامُ: سَمِعَ اللهُ لِمَنْ حَمِدَهُ فَقُوْلُوْا: "اَللَّهُمَّ رَبَّنَا لَكَ الْحَمْدُ". فَإِنَّهُ مَنْ وَافَقَ قَوْلُهُ قَوْلَ الْمَلَائِكَةِ غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ".

874. (7) [1/276-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఇమాము, 'సమి'అల్లాహులిమన్ 'హమిదహ్ ' అని పలికినపుడు, మీరు, 'అల్లాహుమ్మ రబ్బనా లకల్

ఖు'ఊద్ కూడా దీర్ఘంగా ఉండేది. ఎందుకంటే అందులో అత్త'హియ్యాతు చదివేవారు. మిగిలిన విధులు రుకూ'. రుకూ' తర్వాత లేచి నిలబడటం అంటే ఖామ, సజ్దా, రెండు సజ్దాల మధ్య కూర్చోవటం అన్ని ఇంచుమించు సమానంగా ఉండేవి.

144) వివరణ-870: అంటే రుకూ'చేసి నిలబడిన తర్వాత చాలాసేపు వరకు నిలబడేవారు. అదేవిధంగా సజ్దా చేసిన తర్వాత రెండవసజ్దాకు ముందు చాలాసేపు కూర్చొనే వారు. అంటే ఒక్కోసారి దీర్ఘంగా చదివించే వారు.

145) వివరణ-871: ఖుర్ఆన్‌కు అనుగుణంగా అంటే, ఖుర్ఆన్‌లో ఇలా ఉంది: "ఫసబ్బి'హ్ బి'హమ్ది రబ్బిక వస్త'గ్ఫిర్హు" -- 'ఓ ప్రవక్తా! నీవు నీ ప్రభువు స్తోత్రాన్ని కొనియాడు. ఇంకా ఆయన్ను క్షమాపణకై అర్థించు.' ప్రవక్త (స) దాని కనుగుణంగా అనుసరించారు. ప్రవక్త (స) ఈ దు'ఆను పఠించేవారు.

'హమ్దు' అని పలకండి. ఎందుకంటే, ఎవరి పలుకు దైవదూతల పలుకులకు అనుగుణంగా ఉంటే, అతని అంతకు ముందు పాపాలన్నీ క్షమించబడతాయి. (బు'ఖారీ, ముస్లిమ్)

875 [8] (صحيح) (276/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ أَبِيْ أَوْفَى قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا رَفَعَ ظَهْرَهُ مِنَ الرُّكُوْعِ قَالَ: "سَمِعَ اللهُ لِمَنْ حَمِدَهُ" اللَّهُمَّ رَبَّنَا لَكَ الْحَمْدُ". مِلْءَ السَّمَاوَاتِ وَمِلْءَ الْأَرْضِ وَمِلْءَ مَا شِئْتَ مِنْ شَيْءٍ بَعْدُ". رَوَاهُ مُسْلِمٌ.

875. (8) [1/276-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ అబీ అవ్ఫా (ర) కథనం: ప్రవక్త (స) రుకూ నుండి లేచినపుడు, "సమి'అల్లాహులిమన్ 'హమిదహ్, అల్లాహుమ్మ రబ్బనా లకల్'హమ్దు, మిల్ అ'స్సమా వాతి వ మిల్అ'ల్ అ'ర్'ది, వ మిల్అ' మాషిత మిన్ షైఇ'న్ బ'అదు." అని పలికేవారు. – అంటే, రుకూ నుండి లేచినపుడు ఈ దు'ఆను చదివే వారు: 'అల్లాహ్ తనను ప్రశంసించిన వాని పలుకు విన్నాడు. ఓ మా ప్రభూ! భూమ్యా-కాశాల నిండా, ఇంకా నీవు కోరినంత నీ స్తోత్రం ఉంది. దీని ద్వారా ఇమాము 'సమిఅల్లాహు లిమన్ 'హమిదహ్' అని అంటే - 'రబ్బనా వలకల్ 'హమ్దు,' అని పలకాలి. (ముస్లిమ్)

876 [9] (صحيح) (276/1)

وَعَنْ أَبِيْ سَعِيْدٍ الْخُدْرِيِّ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا رَفَعَ رَأْسَهُ مِنَ الرُّكُوْعِ قَالَ: "اَللَّهُمَّ رَبَّنَا لَكَ الْحَمْدُ مِلْءَ السَّمَاوَاتِ وَمِلْءَ الْأَرْضِ وَمِلْءَ مَا شِئْتَ مِنْ شَيْءٍ بَعْدُ أَهْلَ الثَّنَاءِ وَالْمَجْدِ أَحَقُّ مَا قَالَ الْعَبْدُ وَكُلُّنَا لَكَ عَبْدٌ اللَّهُمَّ لَا مَانِعَ لِمَا أَعْطَيْتَ وَلَا مُعْطِيَ لِمَا مَنَعْتَ وَلَا يَنْفَعُ ذَا الْجَدِّ مِنْكَ الْجَدُّ". رَوَاهُ مُسْلِمٌ.

876. (9) [1/276-దృఢం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: ప్రవక్త (స) రుకూ' నుండి లేచిన తరువాత ఈ దు'ఆను పలికే వారు. "అల్లాహుమ్మ రబ్బనా లకల్'హమ్దు మిల్అ'స్సమావాతి వ మిల్ అల్ అర్'ది, వమిల్అ' మాషిఅ'త మిన్ షైఇ'న్ బ'అదు, అహ్లస్సనాఇ' వల్మజ్ది, అ'హ్ఖు మా ఖాలల్ 'అబ్దు, వ కుల్లునా లక 'అబ్దున్. అల్లాహుమ్మ లా మాని'అ లిమా అ'తైత, వలా ము'అతియ లిమా మన'అత, వలాయన్ఫ'ఉ జ'ల్జద్ది మిన్కల్ జద్దు." -- 'ఓ మా ప్రభూ! సర్వస్తోత్రాలు నీ కొరకే. భూమ్యాకాశాల నిండా, నీవు కోరినంత, ఆ తరువాత నీవే స్తోత్రానికి, గొప్పతనానికి తగినవాడవు. నీ దాసుడు పలికింది సత్యం. మే మంతా నీ దాసులమే. నీవు ఇచ్చిన వారికి ఎవరూ ఆపలేరు. నీవు ఆపినవారికి ఎవరూ ఇవ్వలేరు. నీ శిక్ష నుండి ధనవంతుని ధనం అతన్ని కాపాడలేదు." (ముస్లిమ్)

877 [10] (صحيح) (276/1)

وَعَنْ رِفَاعَةَ بْنِ رَافِعٍ قَالَ: كُنَّا نُصَلِّيْ وَرَاءَ النَّبِيِّ صلى الله عليه وسلم فَلَمَّا رَفَعَ رَأْسَهُ مِنَ الرَّكْعَةِ قَالَ: "سَمِعَ اللهُ لِمَنْ حَمِدَهُ". فَقَالَ رَجُلٌ وَرَاءَهُ: رَبَّنَا وَلَكَ الْحَمْدُ حَمْدًا كَثِيْرًا طَيِّبًا مُبَارَكًا فِيْهِ فَلَمَّا انْصَرَفَ قَالَ: "مَنِ الْمُتَكَلِّمُ آنِفًا؟" قَالَ: أَنَا. قَالَ: "رَأَيْتُ بِضْعَةً وَثَلَاثِيْنَ مَلَكًا يَبْتَدِرُوْنَهَا أَيُّهُمْ يَكْتُبُهَا أَوَّلُ". رَوَاهُ الْبُخَارِيُّ.

877. (10) [1/276-దృఢం]

రిఫా'అ బిన్ రా'ఫె (ర) కథనం: ప్రవక్త (స) వెనుక మేము నమా'జు చదివేవాళ్ళం. ప్రవక్త (స) రుకూ'నుండి తల ఎత్తిన తర్వాత, "సమిఅల్లాహు లిమన్ 'హమిదహ్," అని అనేవారు. ఒకసారి అనుకోకుండా ప్రవక్త(స), రుకూ నుండి లేచిన తర్వాత, 'సమిఅల్లాహు లిమన్ 'హమిదహ్,' అని అన్న వెంటనే ఒక ముఖ్తదీ, 'రబ్బనా లకల్ 'హమ్దు 'హమ్దన్ కసీ'రన్ తయ్యిబన్ ముబారకన్ ఫీహ్' -- 'ఓ మా ప్రభూ! పరిశుద్ధమైన స్తోత్రాలన్నీ నీ కొరకే' అని పలికాడు. నమా'జు తర్వాత ప్రవక్త (స), 'ఆ దు'ఆ ఎవరు పలికారు?' అని అడిగారు. ఆ వ్యక్తి నేను పలికాను అని అన్నాడు. అప్పుడు ప్రవక్త (స), '30 మంది దైవదూతలు దాని పుణ్యాన్ని తీసుకొని వెళ్ళడానికి, వ్రాయడానికి పోటీపడుతూ ఉండటం నేను చూశాను,' అని ప్రవచించారు.' (బు'ఖారీ)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

878 [11] (صحيح) (277/1)

عَنْ أَبِيْ مَسْعُوْدٍ الْأَنْصَارِيِّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا تُجْزِئُ صَلَاةُ الرَّجُلِ حَتَّى يُقِيْمَ ظَهْرَهُ فِيْ الرُّكُوْعِ وَالسُّجُوْدِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهُ وَالدَّارِمِيُّ. وَقَالَ التِّرْمِذِيُّ: هَذَا حَدِيْثٌ حَسَنٌ صَحِيْحٌ.

878. (11) [1/277-దృఢం]

అబూ మస్'ఊద్ అన్సా'రీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఒక వ్యక్తి యొక్క నమా'జు రుకూ', సజ్దాలలో తన నడుము, వీపులను సరిగ్గా ఉంచనంత వరకు నెరవేరదు." [146] (అబూ దావూ'ద్, తిర్మిజి'/ ప్రామాణికం, దృఢం, నసాయి', ఇబ్నె మాజహ్, దార్మీ)

879 [12] (حسن) (277/1)

وَعَنْ عُقْبَةَ بْنِ عَامِرٍ قَالَ: لَمَّا نَزَلَتْ (فَسَبِّحْ بِاسْمِ رَبِّكَ الْعَظِيْمِ). قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اِجْعَلُوْهَا فِيْ رُكُوْعِكُمْ". فَلَمَّا نَزَلَتْ (سَبِّحِ اسْمَ رَبِّكَ الْأَعْلَى). قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اِجْعَلُوْهَا فِيْ سُجُوْدِكُمْ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهُ وَالدَّارِمِيّ.

879. (12) [1/277-ప్రామాణికం]

'ఉఖ్'బహ్ బిన్ 'ఆమిర్ (ర) కథనం: 'ఫసబ్బి'హ్ బి ఇస్మి రబ్బి కల్ 'అ''జీమ్' (అల్-హాఖ్ఖహ్, **69:52**) అవతరించబడినపుడు ప్రవక్త (స) ఈ అంశాన్ని **రుకూ**'లో పలకండి. అంటే, "**సుబ్'హాన రబ్బియల్ 'అ''జీమ్.**" ఇంకా, 'సబ్బి'హిస్మ రబ్బికల్ ఆలా,' (అల్-అఅలా', **87:1**) అవతరించబడినపుడు, "**సుబ్'హాన రబ్బి యల్అ'అలా,**" అని సజ్దాలో పఠించండి,' అని అన్నారు. (అబూ దావూ'ద్, ఇబ్నె మాజహ్, దార్మీ)

146) వివరణ-878: వీపును సరిగా ఉంచడమంటే, నమా'జు లోని విధులను సరిగా నిర్వర్తించటం రుకూ', సజ్దాలను నిదానంగా, ప్రశాంతంగా నెరవేర్చాలి. రుకూ' తర్వాత, సజ్దా తర్వాత ప్రశాంతంగా నిలబడాలి, కూర్చోవాలి. అప్పుడే నమా'జు నెరవేరుతుంది.

880 [13] (لم تتم دراسته) (277/1)

وعَنْ عَوْنِ بْنِ عَبْدِ اللهِ عَنِ ابْنِ مَسْعُوْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا رَكَعَ أَحَدُكُمْ. فَقَالَ فِيْ رُكُوْعِهِ: سُبْحَانَ رَبِّيَ الْعَظِيْمِ ثَلَاثَ مَرَّاتٍ فَقَدْ تَمَّ رُكُوْعُهُ. وَذَلِكَ أَدْنَاهُ وَإِذَا سَجَدَ. فَقَالَ فِيْ سُجُوْدِهِ: سُبْحَانَ رَبِّيَ الْأَعْلَى ثَلَاثَ مَرَّاتٍ. فَقَدْ تَمَّ سُجُوْدُهُ وَذَلِكَ أَدْنَاهُ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ ابْنُ مَاجَهُ. وَقَالَ التِّرْمِذِيُّ: لَيْسَ إِسْنَادُهُ بِمُتَّصِلٍ لِأَنَّ عَوْنًا لَمْ يَلْقَ ابْنَ مَسْعُوْدٍ.

880. (13) [1/277-అపరిశోధితం]

'ఔన్ బిన్ 'అబ్దుల్లాహ్ (ర), 'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ ద్వారా కథనం: ప్రవక్త (స) ప్రవచనం, 'మీలో ఎవరైనా రుకూ' చేసి, రుకూలో మూడుసార్లు, "సుబ్'హాన రబ్బియల్ 'అ''జీమ్," అని అంటే, అతని రుకూ పూర్తయ్యింది. మూడుసార్లు కనిష్ట సంఖ్య. అదేవిధంగా సజ్దా చేసి, సజ్దాలో, "సుబ్'హాన రబ్బియల్ అ'అలా," అని మూడుసార్లు పలికితే, అతని సజ్దా పూర్తయ్యింది. మూడుసార్లు కనిష్ట సంఖ్య." (తిర్మిజి' / తాబయీ ప్రోక్తం, అబూ దావూ'ద్, ఇబ్నె మాజహ్)

881 [14] (صحيح) (278/1)

وَعَنْ حُذَيْفَةَ: أَنَّهُ صَلَّى مَعَ النَّبِيِّ صلى الله عليه وسلم. فَكَانَ يَقُوْلُ فِيْ رُكُوْعِهِ: "سُبْحَانَ رَبِّيَ الْعَظِيْمِ". وَفِيْ سُجُوْدِهِ: "سُبْحَانَ رَبِّيَ الْأَعْلَى". وَمَا أَتَى عَلَى آيَةِ رَحْمَةٍ إِلَّا وَقَفَ وَسَأَلَ وَمَا أَتَى عَلَى آيَةِ عَذَابٍ إِلَّا وَقَفَ وَتَعَوَّذَ. رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالدَّارِمِيُّ وَرَوَى النَّسَائِيُّ وَابْنُ مَاجَهُ إِلَى قَوْلِهِ: "الْأَعْلَى". وَقَالَ التِّرْمِذِيُّ: هَذَا حَدِيْثٌ حَسَنٌ صَحِيْحٌ.

881. (14) [1/278-దృఢం]

'హుజై'ఫా (ర) కథనం: ప్రవక్త (స) తో కలసి అతను నమా'జు చదివారు. ప్రవక్త (స) రుకూ'లో 'సుబ్'హాన రబ్బియల్ 'అ''జీమ్' అని పఠించేవారు. ఇంకా సజ్దాలో సుబ్'హాన రబ్బియల్ అ'అలా అని పఠించేవారు. ఇంకా కారుణ్య వాక్యాలు పఠిస్తే, ఆగి కారుణ్యాన్ని అర్థిస్తారు, అదేవిధంగా దైవశిక్ష గల వాక్యాలు పఠిస్తే, దైవశిక్ష నుండి శరణు వేడుకుంటారు. (తిర్మిజి' /

ప్రామాణికం, దృఢం; అబూ దావూ'ద్, దార్మీ, నసాయి', ఇబ్నె మాజహ్)

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

882 [15] (صحيح) (278/1)

عَنْ عَوْفِ بْنِ مَالِكٍ قَالَ: قُمْتُ مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فَلَمَّا رَكَعَ مَكَثَ قَدْرَ سُوْرَةُ (الْبَقَرَةِ). وَيَقُوْلُ فِيْ رُكُوْعِهِ "سُبْحَانَ ذِيْ الْجَبَرُوْتِ وَالْمَلَكُوْتِ وَالْكِبْرِيَاءِ وَالْعَظَمَةِ". رَوَاهُ النَّسَائِيُّ.

882. (15) [1/278-దృఢం]

'ఔఫ్ బిన్ మాలిక్ (ర) కథనం: నేను ప్రవక్త (స)తో కలసి నమా'జు చదివాను. ప్రవక్త (స) రుకూ' చేసి, రుకూ'లో సూరహ్ బఖరహ్(2) చదివినంతసేపు ఈ దు'ఆ చదివారు: "సుబ్'హాన జిల్జబరూత్ వల్ మలకూత్ వల్ కిబ్రియాయి', వల్ 'అ"జ్మహ్," – 'సార్వభౌముడు అయిన అల్లాహ్‌యే పరిశుద్ధుడు, గొప్పవాడు, అధికారం గలవాడు.' (నసాయి')

అంటే అప్పుడప్పుడూ ప్రవక్త(స) రుకూ' దీర్ఘంగా ఉండేది.

883 [16] (ضعيف) (278/1)

وَعَنِ ابْنِ جُبَيْرٍ قَالَ: سَمِعْتُ أَنَسِ بْنِ مَالِكٍ يَقُوْلُ: مَا صَلَّيْتُ وَرَاءَ أَحَدٍ بَعْدَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم أَشْبَهَ صَلَاةً بِصَلَاةِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم مِنْ هَذَا الْفَتَى يَعْنِيْ عُمَرُ بْنَ عَبْدِ الْعَزِيْزِ قَالَ: قَالَ: فَحَزَرْنَا رُكُوْعَهُ عَشْرَ تَسْبِيْحَاتٍ وَسُجُوْدَهُ عَشْرَ تَسْبِيْحَاتٍ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ.

883. (16) [1/278-బలహీనం]

ఇబ్నె జుబైర్ (ర) కథనం: అనస్ బిన్ మాలిక్ (ర) ఇలా అంటూ ఉండగా నేను విన్నాను, "ప్రవక్త (స) తర్వాత ఆయన లాంటి నమా'జు చదివించే ఎవరి వెనుకా నేను నమా'జు చదవలేదు,అయితే 'ఉమర్ బిన్ 'అబ్దుల్ 'అ'జీ'జ్ తప్ప. మేము అతని నమా'జులోని రుకూ'ను గమనించాము. 10 సార్లు సుబ్'హానల్లాహ్ చదివేలా ఉండేది సజ్దా కూడా అంతే దీర్ఘంగా ఉండేది." (అబూ దావూ'ద్, నసాయి')

884 [17] (صحيح) (278/1)

وَعَنْ شَقِيْقٍ قَالَ: إِنَّ حُذَيْفَةَ رَأَى رَجُلًا لَا يُتِمُّ رُكُوْعَهُ وَلَا سُجُوْدَهُ فَلَمَّا قَضَى صَلَاتَهُ دَعَاهُ. فَقَالَ لَهُ حُذَيْفَةُ: مَا صَلَّيْتَ. قَالَ: وَأَحْسَبُهُ قَالَ: وَلَوْ مُتَّ مُتَّ عَلَى غَيْرِ الْفِطْرَةِ الَّتِيْ فَطَرَ اللهُ مُحَمَّدًا صلى الله عليه وسلم. رَوَاهُ الْبُخَارِيُّ.

884. (17) [1/278-దృఢం]

షఖీఖ్ కథనం: హుజై'ఫా (ర) ఒక వ్యక్తి నమా'జు చదువుతుండగా చూశారు. అతడు రుకూ', సజ్దాలను నిదానంగా చేయడం లేదు. ఆవ్యక్తి నమా'జు ముగించిన తర్వాత అతన్ని పిలిచి, 'నువ్వు నమా'జు చదవలేదు, ఉల్లేఖనకర్త కథనం, నా అనుమానం హుజైఫహ్ ఒకవేళ నువ్వు ఇలాగే నమా'జు చదువుతూ మరణిస్తే, అల్లాహ్ ప్రవక్త(స)ను సృష్టించిన ధర్మానికి వ్యతిరేకంగా మరణిస్తావు, అంటే ఇస్లామ్ వ్యతిరేక స్థితిలో మరణిస్తావు,' అని కూడా అన్నారు. (బు'ఖారీ)

అంటే నమా'జులోని ముఖ్య విధులను సరిగా, నిదానంగా ఆచరించడం తప్పనిసరి విధి.

885 [18] (صحيح) (279/1)

وَعَنْ أَبِيْ قَتَادَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَسْوَأُ النَّاسِ سَرِقَةً الَّذِيْ يَسْرِقُ مِنْ صَلَاتِهِ". قَالُوْا: "يَا رَسُوْلَ اللهِ وَكَيْفَ يَسْرِقُ مِنْ صَلَاتِهِ؟" قَالَ: "لَا يُتِمُّ رُكُوْعَهَا وَلَا سُجُوْدَهَا". رَوَاهُ أَحْمَدُ.

885. (18) [1/279-దృఢం]

అబూ ఖతాదహ్ (ర) కథనం: ప్రవక్త (స), 'నమా'జును దొంగలించేవాడు అందరికంటే నీచమైన దొంగ,' అని ప్రవచించారు. దానికి అక్కడున్నవారు, 'ఓ ప్రవక్తా! నమా'జును ఎలా దొంగలిస్తాడు,' అని విన్నవించుకున్నారు. అప్పుడు ప్రవక్త (స), 'అంటే రుకూ', సజ్దాలను సరిగా ఆచరించడు. అలాంటి వాడు నమా'జు దొంగ,' అని అన్నారు. (అ'హ్మద్)

886 [19] (صحيح) (279/1)

وعَنِ النُّعْمَانِ بْنِ مُرَّةَ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ: مَا تَرَوْنَ فِيْ الشَّارِبِ وَالزَّانِيْ وَالسَّارِقِ؟" وَذَلِكَ قَبْلَ أَنْ تُنْزَلَ فِيْهِمُ الْحُدُوْدُ. قَالُوْا: "اللهُ وَرَسُوْلُهُ أَعْلَمُ". قَالَ: "هُنَّ

فَوَاحِشَ وَفِيْهِنَّ عُقُوْبَةٌ وَأَسْوَأُ السَّرِقَةِ الَّذِيْ يَسْرِقُ مِنْ صَلَاتِهِ". قَالُوْا: "وَكَيْفَ يَسْرِقُ مِنْ صَلَاتِهِ يَا رَسُوْلَ اللهِ؟" قَالَ: "لَا يُتِمُّ رُكُوْعَهَا وَلَا سُجُوْدَهَا". رَوَاهُ مَالِكٌ. وَرَوَى الدَّارِمِيُّ نَحْوَهُ.

886. (19) [1/279-దృఢం]

నో'మాన్ బిన్ ముర్రహ్ (ర) కథనం: ప్రవక్త (స), 'సారాయి త్రాగేవాడి గురించి, వ్యభిచారం చేసేవాడి గురించి, దొంగ తనం చేసేవాడి గురించి మీ అభిప్రాయం ఏమిటి?' అని తన అనుచరులను అడిగారు. దానికి అనుచరులు: 'అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకే బాగా తెలియాలి,' అని విన్నవించుకున్నారు. అప్పుడు ప్రవక్త(స): 'ఇవన్నీ పాపకార్యాలే, వీటికి శిక్షలూ ఉన్నాయి. కాని అందరికంటే నీచమైనవాడు నమా'జును దొంగలించేవాడు,' అని అన్నారు. దానికి అనుచరులు: 'నమా'జును ఎలా దొంగలిస్తాడు,' అని విన్నవించుకోగా, ప్రవక్త (స): 'రుకూ మరియు సజ్దాలను సరిగా ఆచరించనివాడే నమా'జు దొంగ,' అని అన్నారు. (మాలిక్, దార్మీ)

=====

14- بَابُ السُّجُوْدِ وَفَضْلِهِ

14. సజ్దా దాని ఘనత

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

887 [1] (متفق عليه) (280/1)

عَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أُمِرْتُ أَنْ أَسْجُدَ عَلَى سَبْعَةِ أَعْظُمٍ عَلَى الْجَبْهَةِ وَالْيَدَيْنِ وَالرُّكْبَتَيْنِ وَأَطْرَافِ الْقَدَمَيْنِ وَلَا نَكْفِتَ الثِّيَابَ وَلَا الشَّعْرَ".

887. (1) [1/2780-ఏకీభవితం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నన్ను 7 ఎముకలపై సజ్దాచేయమని ఆదేశమివ్వ బడింది. 1. నుదురు, 2. రెండు చేతులు, 3. రెండు మోకాళ్ళు, 4. రెండు పాదాలు ఇంకా నమా'జులో తమ దుస్తులను, వెంట్రుకలను సరిచేసుకోకూడదని కూడా ఆదేశమివ్వబడింది. (బు'ఖారీ, ముస్లిమ్)

888 [2] (متفق عليه) (280/1)

وَعَنْ أَنَسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اِعْتَدِلُوْا فِيْ السُّجُوْدِ وَلَا يَبْسُطْ أَحَدُكُمْ ذِرَاعَيْهِ اِنْبِسَاطَ الْكَلْبِ".

888. (2) [1/280-ఏకీభవితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీరు సజ్దాను మధ్యస్థంగా చేయండి. అంటే నిదానంగా చేయండి. మీలో ఎవరూ సజ్దాలో కుక్కలా చేతులను పరచకండి." (బు'ఖారీ, ముస్లిమ్)

889 [3] (صحيح) (280/1)

وَعَنْ الْبَرَاءِ بْنِ عَازِبٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم اِذَا سَجَدْتَّ فَضَعْ كَفَّيْكَ. وَارْفَعْ مِرْفَقَيْكَ". رَوَاهُ مُسْلِمٌ .

889. (3) [1/280-దృఢం]

బరా' బిన్ 'ఆ'జిబ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, 'మీరు సజ్దా చేసినపుడు రెండు అరచేతులను నేలపై ఉంచండి. రెండు మోచేతులను పైకి లేపి ఉంచండి.' (ముస్లిమ్)

ఈ ఆదేశం స్త్రీ పురుషులందరికీ వర్తిస్తుంది.

890 [4] (صحيح) (280/1)

وَعَنْ مَيْمُوْنَةَ قَالَتْ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم إِذَا سَجَدَ جَافَى بَيْنَ يَدَيْهِ حَتَّى لَوْ أَنَّ بَهْمَةً أَرَادَتْ أَنْ تَمُرَّ تَحْتَ يَدَيْهِ مَرَّتْ. هَذَا لَفْظُ أَبِيْ دَاوُدَ كَمَا صَرَّحَ فِيْ شَرْحِ السُّنَّةِ بِإِسْنَادِهِ وَلِمُسْلِمٍ بِمَعْنَاهُ: قَالَتْ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم إِذَا سَجَدَ لَوْ شَاءَتْ بَهْمَةٌ أَنْ تَمُرَّ بَيْنَ يَدَيْهِ لَمَرَّتْ.

890. (4) [1/280-దృఢం]

మైమూనహ్ (ర) కథనం: ప్రవక్త (స) సజ్దాలో తన చేతులను ఎంత ఎడంగా ఉంచే వారంటే, మేకపిల్ల వెళ్ళాలను కుంటే వెళ్ళగలిగేది. (అబూ దావూ'ద్, ష'ర్హుస్సున్నహ్)

ముస్లిమ్‌లో ఇలా ఉంది, "ప్రవక్త (స) సజ్దా చేసి నపుడు చేతులు, కడుపు ఎంతదూరంగా ఉండేవంటే,

మేకపిల్ల ఒక వైపు నుండి మరో వైపునకు వెళ్ళాలనుకుంటే వెళ్ళగలిగేది.

891 [5] (متفق عليه) (281/1)

وعَنْ عَبْدِ اللهِ بْنِ مَالِكِ بْنِ بُحَيْنَةَ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم إِذَا سَجَدَ فَرَّجَ بَيْنَ يَدَيْهِ حَتَّى يَبْدُوَ بَيَاضُ إِبْطَيْهِ.

891. (5) [1/281-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ మాలిక్ (ర) కథనం: ప్రవక్త (స) సజ్దా చేసినపుడు, రెండు చేతుల మధ్య చంకలలో ఉన్న తెల్ల దనం కనబడేంత దూరం ఉంచేవారు. (బు'ఖారీ, ముస్లిమ్)

892 [6] (صحيح) (281/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يَقُوْلُ فِيْ سُجُوْدِهِ: "اللّٰهُمَّ اغْفِرْ لِيْ ذَنْبِيْ كُلَّهُ دِقَّهُ وَجِلَّهُ وَأَوَّلَهُ وَآخِرَهُ وَعَلَانِيَتَهُ وَسِرَّهُ". رَوَاهُ مُسْلِمٌ.

892. (6) [1/281-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) సజ్దాలో ఈ దు'ఆ పఠించేవారు: "అల్లాహుమ్మ'గ్ఫిర్‌లీ జ'మ్‌బీ కుల్లహు దిఖ్ఖహు వజిల్లహు వ అవ్వలహు వ ఆ'ఖిరహు వ 'అలాని యతహు వ సిర్రహు," -- 'ఓ మా ప్రభూ! నా చిన్న, పెద్ద, ఇంతకు ముందువి, వెనుకటివి, రహస్యంగా ఉన్నవి, బహిర్గతంగా ఉన్న పాపాలన్నింటినీ క్షమించు.' (ముస్లిమ్)

893 [7] (صحيح) (281/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: فَقَدْتُّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم لَيْلَةً مِّنَ الْفِرَاشِ فَالْتَمَسْتُهُ فَوَقَعَتْ يَدِيْ عَلَى بَطْنِ قَدَمَيْهِ وَهُوَ فِيْ الْمَسْجِدِ وَهُمَا مَنْصُوْبَتَانِ وَهُوَ يَقُوْلُ: "اَللّٰهُمَّ إِنِّيْ أَعُوْذُ بِرِضَاكَ مِنْ سَخَطِكَ وَبِمُعَافَاتِكَ مِنْ عُقُوْبَتِكَ وَأَعُوْذُ بِكَ مِنْكَ لَا أُحْصِيْ ثَنَاءً عَلَيْكَ أَنْتَ كَمَا أَثْنَيْتَ عَلَى نَفْسِكَ". رَوَاهُ مُسْلِمٌ.

893. (7) [1/281-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ఒకరోజు రాత్రి ప్రవక్త (స) పడకపై లేరు. వెతకటం ప్రారంభించాను. నాచేయి ప్రవక్త (స) పాదాలపై పడ్డింది. అప్పుడు ప్రవక్త (స) సజ్దా స్థితిలో ఉన్నారు. రెండు పాదాలు నిలబడి ఉన్నాయి. ఇంకా సజ్దాలో ప్రవక్త (స) ఈ దు'ఆ చదువుతున్నారు: "అల్లాహుమ్మ ఇన్ని అ'ఊజు'బి ర'దాకమిన్ స'ఖతిక వబి ము'ఆ ఫాతిక, మిన్ 'ఉఖూబతిక వ అ'ఊజు'బిక మిన్‌క లా 'ఉహ్ సా స'నాఅ'న్ అలైక, అన్‌త కమా అస్'నైత అలా నఫ్‌సిక." -- 'ఓ మా ప్రభూ, నేను నీ ద్వారా, నీ ఆగ్రహం నుండి, నీ క్షేమం ద్వారా నీ శిక్ష నుండి, శరణు కోరుతున్నాను. ఇంకా నీ ఆగ్రహం నుండి, నీ కారుణ్యం ద్వారా శరణు కోరుతున్నాను. నీ గొప్పతనాన్ని లెక్కించలేను. నీవు పేర్కొన్న విధంగానే నువ్వు ఉన్నావు.' (ముస్లిమ్)

894 [8] (صحيح) (281/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَقْرَبُ مَا يَكُوْنَ الْعَبْدُ مِنْ رَبِّهِ وَهُوَ سَاجِدٌ فَأَكْثِرُوْا الدُّعَاءَ". رَوَاهُ مُسْلِمٌ.

894. (8) [1/281-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, 'దాసుడు సజ్దా స్థితిలో అల్లాహ్‌కు చాలా దగ్గరయి పోతాడు. అందువల్ల సజ్దాలో అత్యధికంగా ప్రార్థించండి.' (ముస్లిమ్)

895 [9] (صحيح) (281/1)

وَعَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا قَرَأَ ابْنُ آدَمَ السَّجْدَةَ فَسَجَدَ اِعْتَزَلَ الشَّيْطَانُ يَبْكِيْ يَقُوْلُ: يَا وَيْلَتِيْ أُمِرَ ابْنُ آدَمَ بِالسُّجُوْدِ فَسَجَدَ فَلَهُ الْجَنَّةُ وَأُمِرْتُ بِالسُّجُوْدِ فَأَبَيْتُ فَلِيَ النَّارُ". رَوَاهُ مُسْلِمٌ.

895. (9) [1/281-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మనిషి సజ్దా వాక్యం చదివి, సజ్దా తిలావత్ చేస్తే, షై'తాన్ ఏడుస్తూ ప్రక్కకు తప్పుకొని, నా పాడుగాను మానవునికి సజ్దా చేయమని ఆదేశిస్తే సజ్దా చేశాడు. అతడికి స్వర్గం లభించింది. నాకు సజ్దా గురించి ఆదేశమివ్వబడింది. కాని నేను తిరస్కరించాను. నా కోసం నరకం ఉంది," అని విచారిస్తాడు. (ముస్లిమ్)

896 [10] (صحيح) (281/1)

وَعَنْ رَبِيْعَةَ بْنِ كَعْبٍ قَالَ: كُنْتُ أَبِيْتُ مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فَأَتَيْتُهُ بِوُضُوْئِهِ وَحَاجَتِهِ فَقَالَ لِيْ: "سَلْ". فَقُلْتُ:

أَسْأَلُكَ مُرَافَقَتَكَ فِي الْجَنَّةِ. قَالَ: "أَوْ غَيْرَ ذَلِكَ؟" قُلْتُ: هُوَ ذَاكَ. قَالَ: "فَأَعِنِّي عَلَى نَفْسِكَ بِكَثْرَةِ السُّجُودِ". رَوَاهُ مُسْلِمٌ.

896. (10) [1/281-దృఢం]

రబీ'అ బిన్ క'అబ్ (ర) కథనం: ఒకరోజు రాత్రి నేను ప్రవక్త (స) వద్దకు వెళ్ళాను. నేను ప్రవక్త (స) వద్దకు వు'జూ నీళ్ళు, ఇంకా ఇతర వస్తువులు తీసుకొని వచ్చాను. అప్పుడు ప్రవక్త (స) నీవు కోరింది అడుగు,' అని అన్నారు. దానికి నేను, 'ఓ ప్రవక్తా! నేను స్వర్గంలో మీ వెంటే ఉండాలని కోరుకుంటున్నాను, 'అని విన్నవించుకున్నాను. ప్రవక్త (స), 'దీని తరువాత మరేదైనా,' అని అన్నారు. దాని కి నేను, 'ఇదే నా కోరిక,' అని అన్నాను. దానికి ప్రవక్త (స), 'ఈ విషయంలో అత్యధికంగా సజ్దాలు చేసి నాకు సహకరించు,' అని అన్నారు. (ముస్లిమ్)

'అంటే సజ్దాలు అధికంగా చేస్తూ ఉండు. దాని వల్ల నాకు సిఫారసు చేసే అవకాశం లభిస్తుంది,' అని అన్నారు.

897 [11] (صحيح) (281/1)

وَعَنْ مَعْدَانَ بْنِ طَلْحَةَ قَالَ: لَقِيتُ ثَوْبَانَ مَوْلَى رَسُولِ اللهِ صلى الله عليه وسلم فَقُلْتُ: أَخْبِرْنِي بِعَمَلٍ أَعْمَلُهُ يُدْخِلُنِي اللهُ بِهِ الْجَنَّةَ فَسَكَتَ. ثُمَّ سَأَلْتُهُ فَسَكَتَ. ثُمَّ سَأَلْتُهُ الثَّالِثَةَ. فَقَالَ: سَأَلْتُ عَنْ ذَلِكَ رَسُولَ اللهِ صلى الله عليه وسلم فَقَالَ: "عَلَيْكَ بِكَثْرَةِ السُّجُودِ لِلَّهِ. فَإِنَّكَ لَا تَسْجُدُ لِلَّهِ سَجْدَةً إِلَّا رَفَعَكَ اللهُ بِهَا دَرَجَةً وَحَطَّ عَنْكَ بِهَا خَطِيئَةً". قَالَ مَعْدَانُ: ثُمَّ لَقِيتُ أَبَا الدَّرْدَاءِ فَسَأَلْتُهُ. فَقَالَ لِي مِثْلَ مَا قَالَ لِي ثَوْبَانُ. رَوَاهُ مُسْلِمٌ

897. (11) [1/281-దృఢం]

మ'అదాన్ బిన్ 'తల్'హా (ర) కథనం: నేను ప్రవక్త (స) విడుదల చేసిన బానిస సౌ'బాన్ (ర)ను కలిశాను. నేను అతన్ని: 'ఏదైనా ఉత్తమ వాక్యం చూపెట్టండి, దాని ద్వారా నేను స్వర్గంలో ప్రవేశించగలగాలి,' అని అన్నాను. అతను మౌనంగా ఉండిపోయారు. మళ్ళీ నేను అలాగే ప్రశ్నించాను. మళ్ళీ అతను మౌనంగా ఉండిపోయారు. మళ్ళీ మూడవసారి నేను ప్రశ్నించాను. అప్పుడతను: "నేను ప్రవక్త (స)ను ఇదే ప్రశ్న అడిగాను. దానికి ప్రవక్త (స): 'నువ్వు అత్యధికంగా సజ్దాలు చేస్తూ ఉండు, నమా'జులు చదువుతూ ఉండు, ఎందుకంటే, నువ్వు ఒక సజ్దా చేస్తే, దానికి బదులు అల్లాహ్ నీ స్థానాన్ని ఉన్నతం చేస్తాడు, పాపాలను క్షమిస్తాడు,' అని అన్నారు." ఆ తరువాత అబూ దర్‌దా (ర)ను కలిసి ఇలాగే ప్రశ్నిస్తే, అతను కూడా సౌ'బాన్ ఇచ్చినట్లే సమాధానం ఇచ్చారు. (ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِي

898 [12] (ضعيف) (282/1)

عَنْ وَائِلِ بْنِ حُجْرٍ قَالَ: رَأَيْتُ رَسُولَ اللهِ صلى الله عليه وسلم إِذَا سَجَدَ وَضَعَ رُكْبَتَيْهِ قَبْلَ يَدَيْهِ وَإِذَا نَهَضَ رَفَعَ يَدَيْهِ قَبْلَ رُكْبَتَيْهِ. رَوَاهُ أَبُو دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهُ وَالدَّارِمِيُّ.

898. (12) [1/282-బలహీనం]

వాయి'ల్ బిన్ 'హుజ్‌ర్ (ర) కథనం: నేను ప్రవక్త (స)ను చూశాను. ప్రవక్త (స) సజ్దా చేసినపుడు చేతుల కంటే ముందు మోకాళ్ళు నేలపై పెట్టేవారు, సజ్దా నుండి లేచినపుడు మోకాళ్ళకంటే ముందు రెండు చేతులను ఎత్తేవారు. (అబూ దావూ'ద్, ఇబ్నె మాజహ్, తిర్మిజి', నసాయి', దార్మీ)

899 [13] (صحيح) (282/1)

وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا سَجَدَ أَحَدُكُمْ فَلَا يَبْرُكْ كَمَا يَبْرُكُ الْبَعِيرُ وَلْيَضَعْ يَدَيْهِ قَبْلَ رُكْبَتَيْهِ". رَوَاهُ أَبُو دَاوُدَ وَالنَّسَائِيُّ. وَالدَّارِمِيُّ. قَالَ أَبُو سُلَيْمَانَ الْخَطَّابِيُّ: حَدِيثُ وَائِلِ بْنِ حُجْرٍ أَثْبَتُ مِنْ هَذَا وَقِيلَ: هَذَا مَنْسُوخٌ.

899. (13) [1/282-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీలో ఎవరైనా సజ్దా చేస్తే ఒంటెలా కూర్చోకండి. అంటే, మోకాళ్ళ కంటే ముందు రెండుచేతులను పెట్టాలి." [147] (అబూ దావూ'ద్, నసాయి', దార్మీ)

---

147) వివరణ-899: ఇందులో ధార్మిక పండితుల మధ్య అభిప్రాయ భేదాలున్నాయి. అంటే సజ్దాలో వెళ్ళినపుడు

అబూ సులైమాన్ ఖత్తాబీ వాయి'ల్ బిన్ 'హుజ్‌రి 'హదీసు'ను ప్రామాణికమైనదిగా పేర్కొన్నారు. ఈ హదీసు రద్దుచేయబడిందని అంటారు.

900 [14] (صحيح) (283/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يَقُوْلُ بَيْنَ السَّجْدَتَيْنِ: "اَللّٰهُمَّ اغْفِرْ لِيْ وَارْحَمْنِيْ وَاهْدِنِيْ وَعَافِنِيْ وَارْزُقْنِيْ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ.

900. (14) [1/283-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) రెండు సజ్దాల మధ్య ఈ దు'ఆ పఠించేవారు: "అల్లాహుమ్మ'గ్ఫిర్‌లీ వర్'హమ్‌నీ, వహ్‌దినీ, వ 'ఆఫినీ, వర్'జుఖ్‌నీ," -- 'ఓ అల్లాహ్! నన్ను క్షమించు, నన్ను కరుణించు, నాకు రుజుమార్గం వైపుకు మార్గదర్శకత్వం ప్రసాదించు, నాకు క్షేమాన్ని ప్రసాదించు, ఇంకా నాకు ఉపాధి ప్రసాదించు.' (అబూ దావూద్, తిర్మిజి')

901 – [15] (صحيح) (283/1)

وَعَنْ حُذَيْفَةَ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم كَانَ يَقُوْلُ بَيْنَ السَّجْدَتَيْنِ: "رَبِّ اغْفِرْ لِيْ". رَوَاهُ النَّسَائِيُّ وَالدَّارِمِيُّ.

901. (15) [1/283-దృఢం]

'హుజ్జె 'ఫా (ర) కథనం: ప్రవక్త (స) రెండు సజ్దాల మధ్య ఈ దు'ఆను కూడా పఠించేవారు: "రబ్బి'గ్ఫిర్‌లీ" -- 'ఓ నా ప్రభూ నన్ను క్షమించు'. (నసాయి', దార్మీ)

ఇబ్నెమాజలో 'మూడుసార్లు పలికే వారని' ఉంది.

నేలపై ముందు చేతులు పెట్టాలా, మోకాళ్ళు పెట్టాలా అనేది సమస్య. మొదటి 'హదీసు' ద్వారా ముందు మోకాళ్ళు పెట్టాలని తెలుస్తుంది. రెండవ 'హదీసు' ద్వారా ముందు చేతులు పెట్టాలని తెలుస్తుంది. ఈ రెండు 'హదీసు'ల్లో వ్యతిరేకత ఉన్నట్టు కనిపిస్తుంది. 'హదీసు'వేత్తలు రెండు 'హదీసు'లను ఒకచోట చేర్చి, 'హదీసు'వేత్తలు, వాయిల్ బిన్ 'హజర్ మొదటి 'హదీసు' ప్రామాణికమైనదిగా ఉందని, ఇది రద్దు చేసేదిగా, రెండవది రద్దుచేయబడినదిగా ఉందని పేర్కొన్నారు. దీన్నే మిష్కాత్ రచయిత పేర్కొన్నారు.

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

902 – [16] (حسن) (283/1)

عَنْ عَبْدِ الرَّحْمٰنِ بْنِ شِبْلٍ قَالَ: نَهَى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم عَنْ نُقْرَةِ الْغُرَابِ وَافْتِرَاشِ السَّبُعِ وَأَنْ يُّوَطِّنَ الرَّجُلُ الْمَكَانَ فِيْ الْمَسْجِدِ كَمَا يُوَطِّنُ الْبَعِيْرُ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَالدَّارِمِيُّ.

902. (16) [1/283-ప్రామాణికం]

'అబ్దుర్ర'హ్మాన్ బిన్ షిబ్‌లి (ర) కథనం: ప్రవక్త (స) నమా'జులో కాకిలా సజ్దాలు చేయటాన్ని వారించారు. అంటే కాకి గింజల్ని కొట్టి తిన్నట్టు. ఇంకా సజ్దాలో జంతువుల్లా చేతులు పరచటాన్ని కూడా వారించారు. ఇంకా మస్జిద్‌లో నమా'జు కోసం ఒక ప్రత్యేక స్థలాన్ని ఎంచుకోవటాన్ని అంటే ఒంటె తాను కూర్చోవటానికి ప్రత్యేక స్థలాన్ని ఎంచుకున్నట్టు, వారించారు. (అబూ దావూ'ద్, నసాయి', దార్మీ)

903 – [17] (ضعيف) (283/1)

وَعَنْ عَلِيٍّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "يَا عَلِيُّ إِنِّيْ أُحِبُّ لَكَ مَا أُحِبُّ لِنَفْسِيْ وَأَكْرَهُ لَكَ مَا أَكْرَهُ لِنَفْسِيْ لَا تُقْعِ بَيْنَ السَّجْدَتَيْنِ". رَوَاهُ التِّرْمِذِيُّ.

903. (17) [1/283-బలహీనం]

'అలీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, 'ఓ 'అలీ! నాకోసం ఇష్టపడే వాటిని నీకోసం కూడా ఇష్టపడుతున్నాను. అదేవిధంగా నాకోసం చెడుగా భావించే వాటినే, నీకోసం కూడా చెడుగా భావిస్తున్నాను. నీవు రెండు సజ్దాల మధ్య 'ఇఖ్‌ఆ' చేసి కూర్చోకు." [148] (తిర్మిజి')

904 – [18] (صحيح) (284/1)

وعَنْ طلق بن علي الحنفي قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا يَنْظُرُ اللهُ عَزَّ وَجَلَّ إِلَى صَلَاةِ عَبْدٍ لَا يُقِيْمُ فِيْهَا صُلْبَهُ بَيْنَ رُكُوْعِهَا وَسُجُوْدِهَا". رَوَاهُ أَحْمَدُ.

148) వివరణ-903: 'ఇఖ్‌ఆ' అంటే కుక్కలా కూర్చోవటం. కుక్క రెండు పిరుదులపై కూర్చుంటుంది. కాలి మడమలను నిలబెట్టి ఉంచుతుంది. చేతులను నేలపై పరచి ఉంచుతుంది. నమా'జులో ఈ విధంగా కూర్చోరాదు. అయితే సరిగా కూర్చో లేని పరిస్థితుల్లో ఎలాగైనా కూర్చోవచ్చు.

904. (18) [1/284-దృఢం]

'తల్ఖ్ బిన్ 'అలీ 'హనఫి (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, 'తన నమా'జులో రుకూ', సజ్దాలు సరిగా చేయని వ్యక్తి నమా'జు వైపు అల్లాహ్ (త) చూడడు అంటే స్వీకరించడు.' ('అ'హ్మద్)

905-[19] (صحيح) (284/1)

وَعَنْ نَافِعٍ أَنَّ ابْنَ عُمَرَ كَانَ يَقُوْلُ: مَنْ وَضَعَ جَبْهَتَهُ بِالْأَرْضِ فَلْيَضَعْ كَفَّيْهِ عَلَى الَّذِيْ وَضَعَ عَلَيْهِ جَبْهَتَهُ ثُمَّ إِذَا رَفَعَ فَلْيَرْفَعْهُمَا فَإِنَّ الْيَدَيْنِ تَسْجُدَانِ كَمَا يَسْجُدُ الْوَجْهُ. رَوَاهُ مَالِكٌ.

905. (19) [1/284-దృఢం]

నా'ఫె (ర) కథనం: 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ ఇలా అనే వారు, 'సజ్దా చేసేవారు తమ చేతులను కూడా నుదురు పెట్టిన చోట పెట్టాలి. అంటే సజ్దా స్థితిలో రెండు అర చేతులను నేలపై పెట్టాలి. అవి భుజాలకు సమానంగా ఉండాలి. సజ్దా నుండి లేచినప్పుడు రెండు చేతులను కూడా లేపాలి. ఎందు కంటే ముఖం సజ్దా చేసినట్టే, చేతులు కూడా సజ్దా చేస్తాయి.' (మాలిక్)

=====

15- بَابُ التَّشَهُّدِ

15. తషహ్హుద్ (అత్త'హియ్యాత్)

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

906-[1] (صحيح) (285/1)

عَنِ ابْنِ عُمَرَ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا قَعَدَ فِيْ التَّشَهُّدِ وَضَعَ يَدَهُ الْيُسْرَى عَلَى رُكْبَتِهِ الْيُسْرَى وَوَضَعَ يَدَهُ الْيُمْنَى عَلَى رُكْبَتِهِ الْيُمْنَى وَعَقَدَ ثَلَاثَةً وَّخَمْسِيْنَ وَأَشَارَ بِالسَّبَّابَةِ

906. (1) [1/285-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) తష హ్హుద్‌లో కూర్చున్నప్పుడు, తన ఎడమ చేతిని ఎడమ మోకాలిపై, కుడిచేతిని కుడి మోకాలిపై పెట్టి, **53** సంఖ్యలా చేతిని ముడిచి, చూపుడు వ్రేలితో సైగ చేసేవారు.

907-[2] (صحيح) (285/1)

وَفِيْ رِوَايَةٍ: كَانَ إِذَا جَلَسَ فِيْ الصَّلَاةِ وَضَعَ يَدَيْهِ عَلَى رُكْبَتَيْهِ وَرَفَعَ أُصْبَعَهُ الْيُمْنَى الَّتِيْ تَلِي الْإِبْهَامَ يَدْعُوْ بِهَا وَيَدُهُ الْيُسْرَى عَلَى رُكْبَتَيْهِ بَاسِطَهَا عَلَيْهَا. رَوَاهُ مُسْلِمٌ.

907. (2) [1/285-దృఢం]

మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది, "ప్రవక్త (స) నమా'జులో కూర్చున్నప్పుడు తన రెండుచేతులను తన రెండు మోకాళ్ళపై పెట్టి, తన కుడిచేతి చూపుడు వ్రేలును ఎత్తి సైగచేస్తూ, ఎడమచేతిని ఎడమ మోకాలిపై పెట్టేవారు." [149] (ముస్లిమ్)

908-[3] (صحيح) (285/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ الزُّبَيْرِ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا قَعَدَ يَدْعُوْ وَضَعَ يَدَهُ الْيُمْنَى عَلَى فَخِذِهِ الْيُمْنَى وَيَدَهُ الْيُسْرَى عَلَى فَخِذِهِ الْيُسْرَى وَأَشَارَ بِأُصْبَعِهِ السَّبَّابَةِ وَوَضَعَ إِبْهَامَهُ عَلَى أُصْبَعِهِ الْوُسْطَى وَيُلْقِمُ كَفَّهُ الْيُسْرَى رُكْبَتَهُ. رَوَاهُ مُسْلِمٌ.

908. (3) [1/285-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'జుబైర్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జులో తషహ్హుద్‌లో కూర్చుంటే, కుడిచేతిని కుడి మోకాలిపై, ఎడమచేతిని ఎడమ మోకాలిపై పెట్టి, చూపుడు వ్రేలితో సైగచేస్తూ బొటన వ్రేలును మధ్య వ్రేలుతో కలిపి వృత్తాకారంగా చేసి ఉంచుతూ, ఎడమ చేతిని ఎడమ మోకాలిపై పెట్టేవారు. (ముస్లిమ్)

909-[4] (متفق عليه) (286/1)

---

149) వివరణ-907: తషహ్హుద్ లోకూర్చునే పద్ధతి ఇది. 53 సేఖ్య ముడి అంటే అరబ్ గణిత శాస్త్రజ్ఞులు తమ ప్రత్యేక పద్ధతిలో లెక్క పెట్టేవారు. ఒకట్లను ఒక విధంగా, పదులను ఒక విధంగా లెక్కపెట్టేవారు. 'హదీసు' ఉల్లేఖన కర్త ప్రవక్త (స) 53 సంఖ్యలా సైగ చేసారని, చివరి మూడు వ్రేళ్ళను ముడిచి, అంటే పిడికిలి బిగించి చూపుడు వ్రేలుతో సైగచేస్తూ మధ్య వ్రేలుపై బొటన వ్రేలును పెట్టే వారు. చూపుడు వ్రేలును ఎత్తి సైగచేస్తూ: 'అష్‌హదు అల్లాయిలాహ' అని పలుకుతారు. మరియు, 'ఇల్లల్లాహ్' అని పలికేటప్పుడు వేలును క్రిందకు దింపుతారు. ఇలా సైగచేస్తూ పఠించటాన్ని దు'ఆ అంటారు. అయితే మాటి మాటికి చూపుడు వ్రేలును క్రింద మీద చేయడం, కదుపుతూ ఉండడం మంచిది కాదు.

وَعَنْ عَبْدِاللهِ بْنِ مَسْعُوْدٍ قَالَ: كُنَّا إِذَا صَلَّيْنَا مَعَ النَّبِيِّ صلى الله عليه وسلم قُلْنَا السَّلَامُ عَلَى اللهِ قَبْلَ عِبَادِهِ السَّلَامُ عَلَى جِبْرَيْلَ السَّلَامُ عَلَى مِيْكَائِيْلَ السَّلَامُ عَلَى فُلَانٍ وَفُلَانٍ. فَلَمَّا انْصَرَفَ النَّبِيُّ صلى الله عليه وسلم أَقْبَلَ عَلَيْنَا بِوَجْهِهِ قَالَ: "لَا تَقُوْلُوْا السَّلَامُ عَلَى اللهِ فَإِنَّ اللهَ هُوَ السَّلَامُ. فَإِذَا جَلَسَ أَحَدُكُمْ فِيْ الصَّلَاةِ فَلْيَقُلْ: "التَّحِيَّاتُ لِلّٰهِ وَالصَّلَوَاتُ وَالطَّيِّبَاتُ السَّلَامُ عَلَيْكَ أَيُّهَا النَّبِيُّ وَرَحْمَةُ اللهِ وَبَرَكَاتُهُ. السَّلَامُ عَلَيْنَا وَعَلَى عِبَادِ اللهِ الصَّالِحِيْنَ". فَإِنَّهُ إِذَا قَالَ ذٰلِكَ أَصَابَ كُلَّ عَبْدٍ صَالِحٍ فِيْ السَّمَاءِ وَالْأَرْضِ. "أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ". ثُمَّ لِيَتَخَيَّرْ مِنَ الدُّعَاءِ أَعْجَبَهُ إِلَيْهِ فَيَدْعُوْهُ".

909. (4) [1/286-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స)తో కలసి మేము నమా'జు చదివినపుడు ఇలా పఠించేవాళ్ళం: "అస్సలాము 'అలల్లాహి ఖబ్ల 'ఇబాదిహీ, అస్సలాము 'అలా జిబ్‌రీల, అస్సలాము 'అలా మీకాయీ'ల, అస్సలాము ఫులానిన్" -- 'దాసుల కంటే ముందు అల్లాహ్‌పై శాంతి, ఇంకా జిబ్రీల్, మీకాయీ'ల్ మరియు ఫలానా వ్యక్తిపై సలామ్.' ప్రవక్త (స) నమా'జు ముగించి, మా వైపు తిరిగి ఇలా అన్నారు, "అస్సలాము 'అలల్లాహ్," అని అనకండి. ఎందుకంటే అల్లాహ్ స్వయంగా శాంతి. నమా'జులో తషహ్హుద్‌లో కూర్చుంటే ఇలా చదవండి: "అత్త'హియ్యాతు లిల్లాహి వస్సలవాతు వ'త్తయ్యి బాతు, అస్సలాము 'అలైక అయ్యు హన్నబియ్యు వ ర'హ్మతుల్లాహి వ బరకాతుహు, అస్సలాము అలైనా వ'అలా 'ఇబాదిల్లా హిస్సాలి'హీన్." -- 'అన్నిరకాల ఆరాధనలన్నీ అల్లాహ్ కొరకే. **ఓ ప్రవక్తా! నీపై అల్లాహ్ కారుణ్యం, శుభం కురియు గాక**, మాపై ఇంకా ఇతర దాసులపై కూడా.' అనంతరం ప్రవక్త (స) ఇలా అన్నారు, "అష్‌హదు అల్లాఇలాహ ఇల్లల్లాహు వ అష్‌హదు అన్న ము'హమ్మదన్ 'అబ్దుహూ వ రసూలుహు" -- 'అల్లాహ్ తప్ప ఆరాధ్యులెవరూ లేరని నేను సాక్ష్యం ఇస్తున్నాను. ఇంకా ము'హమ్మద్ (స) అల్లాహ్ (త) దాసులు మరియు ఆయన ప్రవక్త అని నేను సాక్ష్యం ఇస్తున్నాను.' ఆ తరువాత ఏదైనా మంచి దు'ఆ గుర్తుంటే చదవండి,' అని, అన్నారు. (బు'ఖారీ, ముస్లిమ్)

910-[5] (صحيح) (286/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ عَبَّاسٍ أَنَّهُ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُعَلِّمُنَا التَّشَهُّدَ كَمَا يُعَلِّمُنَا السُّوْرَةَ مِنَ الْقُرْآنِ فَكَانَ يَقُوْلُ: "اَلتَّحِيَّاتُ الْمُبَارَكَاتُ الصَّلَوَاتُ الطَّيِّبَاتِ لِلّٰهِ السَّلَامُ عَلَيْكَ أَيُّهَا النَّبِيُّ وَرَحْمَةُ اللهِ وَبَرَكَاتُهُ السَّلَامُ عَلَيْنَا وَعَلَى عِبَادِ اللهِ الصَّالِحِيْنَ أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا رَّسُوْلُ اللهِ". رَوَاهُ مُسْلِمٌ وَلَمْ أَجِدْ فِيْ الصَّحِيْحَيْنِ وَلَا فِيْ الْجَمْعِ بَيْنَ الصَّحِيْحَيْنِ: "سَلَامٌ عَلَيْكَ". وَ "سَلَامٌ عَلَيْنَا" بِغَيْرِ أَلِفٍ وَلَامٍ وَلٰكِنْ رَوَاهُ صَاحِبُ الْجَامِعِ عَنِ التِّرْمِذِيِّ.

910. (5) [1/286-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జు లోని తషహ్హుద్‌ను ఖుర్‌ఆన్‌లోని సూరహ్‌ను నేర్పించినట్టు నేర్పించేవారు. ప్రవక్త (స) ఇలా నేర్పేవారు, 'అత్తహియ్యాతు ముబారకాతు అస్సలాతు అత్తయ్యిబాతు అస్సలాము 'అలైక అయ్యు హన్నబియ్యు వరహ్‌మతుల్లాహి వబర కాతుహు, అస్స లాము 'అలైనా వ 'అలా 'ఇబాదిల్లా హిస్సాలిహీన్. అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహ్ వ అష్‌హదు అన్న ము'హమ్మదర్ర సూలుల్లాహ్.' -- 'వాక్పరమైన, శుభకరమైన, శారీరకమైన, ధనపర మైన ఆరాధనలన్నీ అల్లాహ్ కొరకే. ఓ ప్రవక్తా! నీపై శాంతి, కారుణ్యం, శుభం కురియు గాక! మాపై మరియు అల్లాహ్ ప్రియ భక్తులపైననూ. అల్లాహ్ తప్ప ఆరాధ్యులెవరూ లేరని నేను సాక్ష్యం ఇస్తున్నాను. ఇంకా ము'హమ్మద్ (స) అల్లాహ్ ప్రవక్త అని నేను సాక్ష్యం ఇస్తున్నాను.' [150] (ముస్లిమ్)

'స'హీ'హైన్ మరియు జమ్ 'ఉబైన 'స్స'హీ'హైన్‌లో నాకు ఈ ఉల్లేఖనాలు లభించలేదు. సలామున్ అలైక, సలామున్ అలైనా. ఈ ఉల్లేఖనంలో ఉన్నాయి. కాని 'సాహిబుల్ జామి దీన్ని తిర్మిజ' ద్వారా ఉల్లేఖించారు.

---

150) వివరణ-910: రెండు తషహ్హుద్‌లు ధర్మసమ్మత మైనవే. అయితే 'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ తషహ్హుద్‌ను అత్యధిక మంది పండితులు సమర్థించారు. ఎందుకంటే ఇది బు'ఖారీ, ముస్లిమ్‌లో ఉంది. ఇబ్నె 'అబ్బాస్ ఉల్లేఖనం కేవలం ముస్లిమ్‌లో ఉంది.

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

911–[6] (صحيح) (287/1)

وَعَنْ وَائِلِ بْنِ حُجْرٍ عَنْ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم قَالَ: ثُمَّ جَلَسَ فَافْتَرَشَ رِجْلَهُ الْيُسْرَى وَوَضَعَ يَدَهُ الْيُسْرَى عَلَى فَخِذِهِ الْيُسْرَى وَحَدَّ مِرْفَقَهُ الْيُمْنَى عَلَى فَخِذِهِ الْيُمْنَى وَقَبَضَ ثِنْتَيْنِ وَحَلَقَ حَلْقَةً ثُمَّ رَفَعَ أُصْبَعَهُ فَرَأَيْتُهُ يُحَرِّكُهَا يَدْعُوْ بِهَا. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالدَّارِمِيُّ.

911. (6) [1/287-దృఢం]

వాయి'ల్ బిన్ 'హుజ్‌ర్ నమా'జును గురించి ప్రస్తావించిన తర్వాత కథనం: ప్రవక్త (స) మళ్ళీ నమా'జ్‌లో కూర్చున్నారు. ఎడమ కాలు పరచి, ఎడమ చేతిని ఎడమ తొడపై ఉంచారు. ఇంకా తన కుడి మోచేతిని ప్రక్కకు దూరంగా ఉంచి, కుడి తొడపై ఉంచారు. చిన్న రెండు వ్రేళ్ళను మూసి, మధ్య వేలును బొటన వ్రేలితో కలిపి వృత్తంగా చేశారు. చూపుడు వ్రేలును ఎత్తి సైగ చేస్తూ ఉండటం నేను చూశాను. [151] (అబూ దావూ'ద్)

912–[7] (حسن) (287/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ الزُّبَيْرِ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يُشِيْرُ بِأُصْبَعِهِ إِذَا دَعَا وَلَا يُحَرِّكُهَا. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَزَادَ أَبُوْ دَاوُدَ وَلَا يُجَاوِزُ بَصَرُهُ إِشَارَتَهُ.

912. (7) [1/287-ప్రామాణికం]

'అబ్దుల్లాహ్ బిన్ 'జుబైర్ (ర) కథనం: ప్రవక్త(స) చూపుడు వేలును ఎత్తి సైగ చేసేవారు. కూర్చున్నంత సేపు చేసేవారు కాదు. సైగ చేస్తున్నప్పుడు దానివైపే దృష్టి పెట్టేవారు. పైనుండి దృష్టి మరలేది కాదు. (అబూ-దావూ'ద్, నసాయి')

913–[8] (حسن) (288/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: إِنَّ رَجُلًا كَانَ يَدْعُوْ بِأُصْبَعَيْهِ. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أحد أحد". رَوَاهُ التِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ وَالْبَيْهَقِيُّ فِي الدَّعْوَاتِ الْكَبِيْرِ.

913. (8) [1/288-ప్రామాణికం]

అబూ హురైరహ్ (ర) కథనం: ఒక వ్యక్తి నమా'జులో రెండు వ్రేళ్ళతో సైగ చేసేవాడు.అది చూచిన ప్రవక్త (స), 'ఒక వేలుతో సైగచేయి, రెండు వేళ్ళతో సైగ చేయకు. ఒక వ్రేలుతో ఒకే అల్లాహ్ ఒక్కడే అని సైగ చేయటం,' అని అన్నారు. (తిర్మిజి', నసాయి', బైహఖీ-ద'అతుల్ కబీర్)

914–[9] (صحيح) (288/1)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: نَهَى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم أَنْ يَّجْلِسَ الرَّجُلُ فِي الصَّلَاةِ وَهُوَ مُعْتَمِدٌ عَلَى يَدِهِ. رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ.

وَفِيْ رِوَايَةٍ لَّهُ: نَهَى أَنْ يَّعْتَمِدَ الرَّجُلُ عَلَى يَدَيْهِ إِذَا نَهَضَ فِي الصَّلَاةِ.

914. (9) [1/288-దృఢం]

ఇబ్నె 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త(స) నమా'జులో చేతులు నేలపై ఆనించి కూర్చోకూడదని ప్రవక్త (స) వారించారు. ('అ'హ్మద్, అబూ దావూ'ద్)

మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది, 'సజ్దా నుండి లేచినపుడు రెండు చేతులను భూమికి ఆనించి లేవకూడదు,' అని ప్రవక్త (స) వారించారు. [152]

915–[10] (حسن) (288/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُوْدٍ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم فِي الرَّكْعَتَيْنِ الْأُوْلَيَيْنِ كَأَنَّهُ عَلَى الرَّضْفِ حَتَّى يَقُوْمَ. رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ.

915. (10) [1/288-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స) మొదటి రెండు రకాతుల ఖ'అదహ్‌లో వేడి బండపై

---

151) వివరణ-911: అంటే ఒకసారి సైగచేసి వదలివేసే వారు. ఆ తరువాత సైగ చేయలేదు. సైగచేస్తూ ఉండ కూడదు.

152) వివరణ-914: నమా'జులో తషహ్హుద్ స్థితిలో రెండు చేతులను నేలపై పెట్టరాదు. ఇంకా తషహ్హుద్ మరియు ఖ'అదహ్ స్థితుల్లో చేతుల సహాయంతో కూర్చోరాదు. తషహ్హుద్‌లో రెండు చేతులను రెండు మోకాళ్ళపై పెట్టి, కూర్చోవాలి. బు'ఖారీ ప్రకారం, ప్రవక్త(స) 'రెండవ సజ్దా చేసి మొదటి లేదా మూడవ రకాతులో లేచినపుడు, కూర్చొని, అంటే జల్స ఇస్తిరా'హత్ చేసి, నేలపై చేతులు ఆనించి నిలబడేవారు. 'హదీసు'వేత్తలు దీనికి, అంటే బు'ఖారీ ఉల్లేఖనానికి ప్రాధాన్యత ఇచ్చారు.

కూర్చున్నంతసేపు కూర్చునేవారు. చివరికి నిలబడి పోయేవారు.[153] (తిర్మిజి', అబూ దావూ'ద్, నసాయి')

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

916–[11] (ضعيف) (288/1)

عَنْ جَابِرٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُعَلِّمُنَا التَّشَهُّدَ كَمَا يُعَلِّمُنَا السُّوْرَةَ مِنَ الْقُرْآنِ: "بِسْمِ اللهِ، وَبِاللهِ، التَّحِيَّاتُ لِلّٰهِ وَالصَّلَوَاتُ وَالطَّيِّبَاتُ السَّلَامُ عَلَيْكَ أَيُّهَا النَّبِيُّ وَرَحْمَةُ اللهِ وَبَرَكَاتُهُ، السَّلَامُ عَلَيْنَا وَعَلَى عِبَادِ اللهِ الصَّالِحِيْنَ، أَشْهَدُ أَنْ لَّا إِلَهَ إِلَّا اللهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ، أَسْأَلُ اللهَ الْجَنَّةَ، وَأَعُوْذُ بِاللهِ مِنَ النَّارِ". رَوَاهُ النَّسَائِيُّ.

916. (11) [1/288-బలహీనం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) మాకు అత్త'హియ్యాతు (తషహ్హుద్)ను ఖుర్ఆన్ సూరాలు నేర్పించినట్టు నేర్పించే వారు. అంటే తషహ్హుద్‌ను కూడా ప్రత్యేక శ్రద్ధతో నేర్పించే వారు. ఆ తషహ్హుద్ ఇది:

"బిస్మిల్లాహి, వబిల్లాహి, అత్త'హి య్యాతు లిల్లాహి వ'స్సలవాతు వ'త్తయ్యిబాతు అస్సలాము అలైక అయ్యుహన్న బియ్యు వర'హ్మ తుల్లాహి వ బరకా తుహు, అస్సలాము 'అలైనావ'అలా 'ఇబాదిల్లా హి'స్సాలి'హీన్. అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వఅష్‌హదు అన్న ము'హ మ్మదన్ 'అబ్‌దుహు వ రసూలుహు. అస్‌అలుల్లాహల్ జన్నత, వ అ'ఊ'జుబిల్లాహి మినన్నా రి." -- 'అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను. అల్లాహ్ భాగ్యంతో, ఆరాధనలన్నీ అల్లాహ్ కొరకే. ఓ ప్రవక్తా! మీపై శాంతి మరియు అల్లాహ్ కారుణ్య శుభాలు కురియు గాక! మాపై మరియు ఇతర అల్లాహ్ దాసులపై కూడా. అల్లాహ్ తప్ప ఆరాధ్యులెవరూ లేరని సాక్ష్యం ఇస్తున్నాను. ఇంకా ము'హమ్మద్ (స) అల్లాహ్ ప్రవక్త అని నేను సాక్ష్యం ఇస్తున్నాను. ఇంకా నేను అల్లాహ్‌ను స్వర్గం కోరుతున్నాను. ఇంకా నేను నరకం నుండి విముక్తి కోరుతున్నాను.' (నసాయి')

అయితే మొదటి తషహ్హుద్ మాత్రమే సరైనది.

917–[12] (حسن) (289/1)

وَعَنْ نَافِعٍ قَالَ: كَانَ عَبْدُ اللهِ بْنِ عُمَرَ إِذَا جَلَسَ فِي الصَّلَاةِ وَضَعَ يَدَيْهِ عَلَى رُكْبَتَيْهِ وَأَشَارَ بِأُصْبَعِهِ وَأَتْبَعَهَا بَصَرَهُ ثُمَّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَهِيَ أَشَدُّ عَلَى الشَّيْطَانِ مِنَ الْحَدِيْدِ". يَعْنِي السَّبَّابَةَ. رَوَاهُ أَحْمَدُ.

917. (12) [1/289-ప్రామాణికం]

నా'ఫె (ర) కథనం: ''అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్(ర) 1/289 నమా'జులో కూర్చున్నప్పుడు, రెండు చేతులను రెండు మోకాళ్ళపై ఉంచేవారు. వేలుతో సైగచేస్తూ, వేలిపైనే దృష్టిని కేంద్రీకరించి ఉంచేవారు. ఇంకా ప్రవక్త (స) ప్రవచనం, 'షహాదత్ వ్రేలితో దేవుని ఏకత్వం వైపు సైగచేయటం షై'తాన్‌కు భారంగా ఉంటుంది. కరవాలం, బల్లెంతో కొట్టినంతగా కఠినంగా ఉంటుంది,' అని అన్నారని, '' అన్నారు. ('అ'హ్మద్)

918–[13] (صحيح) (289/1)

وَعَنِ ابْنِ مَسْعُوْدٍ كَانَ يَقُوْلُ: مِنَ السُّنَّةِ إِخْفَاءُ التَّشَهُّدِ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَقَالَ: هَذَا حَدِيْثٌ حَسَنٌ غَرِيْبٌ.

918. (13) [1/289-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: తషహ్హుద్ మెల్లగా చదవటం ప్రవక్త సాంప్రదాయం. (అబూ దావూ'ద్, తిర్మిజి' / ప్రామాణికం, ఏకోల్లేఖనం)

అంటే అత్త'హియ్యాతు మరియు దరూద్‌ను మెల్లగా చదవాలి. బిగ్గరగా చదవరాదు.

=====

16- بَابُ الصَّلَاةِ عَلَى النَّبِيِّ صلى الله عليه وسلم وَفَضْلِهَا

16. ప్రవక్త (స)పై దరూద్, దాని ప్రాధాన్యత

'సలాత్ అంటే నమా'జు, దు'ఆ, ప్రార్థన, కారుణ్యం, దరూద్ అని అర్థం. ప్రవక్త (స)పై దరూద్ పంపటం

---

153) వివరణ-915: అంటే ఖ'అదహ్ ఊలాలో కేవలం అత్త'హి య్యాతు చదివి తొందరగా లేచి నిలబడేవారు. అంటే అత్త'హి య్యాతు తప్ప ఇతర దు'ఆలను ఖ'అదహ్ ఊలాలో చదివేవారు కారు. ఒకవేళ ఎవరైనా అత్త'హియ్యాతుతో పాటు దురూద్ పఠిస్తే, సజ్దా సహు చేయవలసిన అవసరం లేదు.

తప్పనిసరి విధి. అల్లాహ్ **ఆదేశం**: *"ఇన్న అల్లాహ వ మలాయి కతహు యు'స్సల్లూన 'అలన్న బియ్యి, యా అయ్యుహల్ల'జీన ఆమనూ 'సల్లూ 'అలైహి వ'సల్లిమూ తస్లీమా"* (సూ. అల్-అహ్జాబ్, **33:56**) --'అల్లాహ్ మరియు ఆయన దైవదూతలు ప్రవక్త (స)పై దరూద్ పంపుతుంటారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా ప్రవక్త (స)పై దరూద్, సలాములు పంపండి.' దీన్ని గురించి అనేక 'హదీసు'లు ఉన్నాయి. కొన్నింటిని పేర్కొంటాము.

దరూద్ పఠించటం వల్ల శుభం కలుగుతుంది. ఉభయ లోకాల్లో సాఫల్య భాగ్యం కలుగుతుంది. దీన్ని అత్యధికంగా పఠిస్తూ ఉండాలి. ప్రత్యేకంగా 25 సమయాల్లో దీన్ని తప్పకుండా పఠించాలని గుర్చి చెప్పటం జరిగింది: 1. నమా 'జులోని చివరి తషహ్హుద్‌లో, 2. దు'ఆయె ఖునూత్ చివర, 3. జనా'జా నమా'జులో రెండవ తక్‌బీర్ తర్వాత, 4. ప్రసంగం (ఖుత్బా)లో, 5. అ'జాన్ తర్వాత ఇఖామత్ తర్వాత, 6. దు'ఆ చేసేటప్పుడు ప్రారంభంలో, మధ్యలో, చివర్లో, 7. మస్జిద్‌లో ప్రవేశించినపుడు, బయటకు వచ్చినపుడు, 8. సఫా మర్వాలపై, 9. సభలు, సమావేశాల్లో, 10. ప్రవక్త (స) పేరు విన్న వెంటనే, 11. లబ్బయక్ అని పలికిన తర్వాత, 12. హజరె అస్వద్‌ను ముద్దు పెట్టుకున్నప్పుడు, 13. బజారుకు వెళ్ళినపుడు, తిరిగి వచ్చినప్పుడు, 14. రాత్రి పడుకొని నిద్రలేచినపుడు, 15. ఖుర్ఆన్ పఠనం పూర్తిచేసిన తర్వాత, 16. దుఃఖ, విచారాల్లో, 17. జుము'అహ్ రోజు, 18. మస్జిద్ ప్రక్క నుండి వెళ్ళినప్పుడు, చూసినప్పుడు, 19. ప్రవక్త (స) పేరు వ్రాసినప్పుడు. ప్రవక్త (స) ప్రవచనం, 'ఎవరైనా ఏమైనా వ్రాసినప్పుడు నాపై దరూద్ వ్రాస్తే, దైవ దూతలు నా పేరు ఆ పుస్తకంలో ఉన్నంత వరకు, ఎల్లప్పుడూ అతని కోసం ఇస్తి'గ్ఫార్ చేస్తూ ఉంటారు.' చూడండి, దరూద్ కు ఎంత గొప్ప ప్రాముఖ్యత ఉందో. ఆధునిక యుగంలో రచయితలు, ప్రవక్త (స) పేరు తర్వాత కేవలం (సల్లం) అని వ్రాస్తారు. ఈ విధమైన పిసినారి తనాన్ని 'ఉలమా ఖండించారు. 20. ఉదయం, సాయంత్రం, 21. పాపాల పట్ల పశ్చాత్తాపపడే టప్పుడు, 22. దారిద్ర్యానికి గురయినప్పుడు, 23. పెండ్లి ఒప్పందం (నిశ్చితార్థం), నికా'హ్ సమయంలో, 24. వు'దూ చేసిన తరువాత, 25. విధి నమా'జుల తర్వాత, 26. ప్రతి పని ప్రారంభించేటపుడు.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

919–[1] (متفق عليه) (290/1)

وَعَنْ عَبْدِ الرَّحْمٰنِ بْنِ أَبِيْ لَيْلَى قَالَ: لَقِيَنِيْ كَعْبُ بْنُ عُجْرَةَ فَقَالَ: أَلَا أُهْدِيْ لَكَ هَدِيَّةً سَمِعْتُهَا مِنَ النَّبِيِّ صلى الله عليه وسلم. فَقُلْتُ: بَلَى فَأَهْدِهَا لِيْ. فَقَالَ: سَأَلْنَا رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم. فَقُلْنَا: يَا رَسُوْلَ اللهِ كَيْفَ الصَّلَاةُ عَلَيْكُمْ أَهْلَ الْبَيْتِ. فَإِنَّ اللهَ قَدْ عَلَّمْنَا كَيْفَ نُسَلِّمُ عَلَيْكُمْ. قَالَ: قُوْلُوْا "اللّٰهُمَّ صَلِّ عَلَى مُحَمَّدٍ وَعَلَى آلِ مُحَمَّدٍ كَمَا صَلَّيْتَ عَلَى إِبْرَاهِيْمَ وَعَلَى آلِ إِبْرَاهِيْمَ إِنَّكَ حَمِيْدٌ مَجِيْدٌ؛ اللّٰهُمَّ بَارِكْ عَلَى مُحَمَّدٍ وَّعَلَى آلِ مُحَمَّدٍ كَمَا بَارَكْتَ عَلَى إِبْرَاهِيْمَ وَعَلَى آلِ إِبْرَاهِيْمَ إِنَّكَ حَمِيْدٌ مَّجِيْدٌ". إِلَّا أَنَّ مُسْلِمًا لَمْ يَذْكُرْ "عَلَى إِبْرَاهِيْمَ فِيْ الْمَوْضِعَيْنِ.

919. (1) [1/290-ఏకీభవితం]

'అబ్దుర్ర'హ్మాన్ బిన్ అబీ లైలా (ర) కథనం: క'అబ్ బిన్ 'ఉజ్ర (ర) నన్ను కలిశారు. 'ప్రవక్త (స) ద్వారా విషయం మీకు తెలియపరచనా!' అని అన్నారు. దానికి నేను తప్ప కుండా వినిపించండి,' అని అన్నాను. అప్పుడతను, 'మేము ప్రవక్త (స)ను, ఓ ప్రవక్తా! తమరిపై, తమ ఇంటి వారిపై ఎలా దరూద్ పంపాలి. ఎందుకంటే అల్లాహ్ సలామ్ పంపించే పద్ధతి మాకు నేర్పాడు,' అని విన్నవించుకున్నాం. అప్పుడు ప్రవక్త (స) ఇలా పంపాలి అని అన్నారు:

"అల్లాహుమ్మ 'సల్లి 'అలా ము'హమ్మదిన్ వ 'అలా 'ఆలి ము'హమ్మదిన్ కమా 'సల్లైత 'అలా ఇబ్‌రాహీమ వ'అలా 'ఆలి ఇబ్రాహీమ ఇన్నక 'హమీదుమ్మజీద్. అల్లాహుమ్మ బారిక్ 'అలా ము'హమ్మదిన్ వ'అలా 'ఆలి ముహమ్మదిన్ కమా బారక్‌త 'అలా ఇబ్రాహీమ వ'అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక 'హమీదుమ్మజీద్." -- 'ఓ మా ప్రభూ! ము'హమ్మద్ (స) మరియు

ము'హమ్మద్ కుటుంబంపై కారుణ్యాన్ని అవతరింప జేయి. ఇబ్రాహీమ్‌పై మరియు ఇబ్రాహీమ్ కుటుంబంపై కారుణ్యాన్ని అవతరింపజేసినట్టు. నిస్సందేహంగా నీవే ప్రశంసించదగ్గ గొప్పవాడవు. ఓ మా ప్రభూ! ము'హమ్మద్‌పై మరియు ము'హమ్మద్ కుటుంబంపై శుభాన్ని అవతరింపజేయి. ఇబ్రాహీమ్‌పై మరియు ఇబ్రాహీమ్ కుటుంబంపై శుభాన్ని అవతరింపజేసి నట్టు. నిస్సందేహంగా నీవే ప్రశంసించదగ్గ గొప్ప వాడవు.' (బు'ఖారీ, ముస్లిమ్)

ముస్లిమ్‌లో రెండవ చోటులో ఇబ్రాహీమ్ అనే పదం లేదు.

920–[2] (متفق عليه) (290/1)

وَعَنْ أَبِيْ حُمَيْدٍ السَّاعِدِيِّ قَالَ: قَالُوْا: يَا رَسُوْلَ اللهِ كَيْفَ نُصَلِّيْ عَلَيْكَ؟ فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: " قُوْلُوْا: اَللّٰهُمَّ صَلِّ عَلَى مُحَمَّدٍ وَّأَزْوَاجِهِ وَذُرِّيَّتِهِ كَمَا صَلَّيْتَ عَلَى آلِ إِبْرَاهِيْمَ وَبَارِكْ عَلَى مُحَمَّدٍ وَّأَزْوَاجِهِ وَذُرِّيَّتِهِ كَمَا بَارَكْتَ عَلَى آلِ إِبْرَاهِيْمَ إِنَّكَ حَمِيْدٌ مَّجِيْدٌ".

920. (2) [1/290-ఏకీభవితం]

అబూ 'హుమైద్ సా'ఇదీ (ర) కథనం: ప్రవక్త (స)ను అనుచరులు, 'ఓ ప్రవక్తా! మేము తమపై దరూద్ ఎలా పంపాలి,' అని విన్నవించుకున్నారు. అప్పుడు ప్రవక్త (స), 'ఇలా పంపాలి అని ప్రవచించారు:

"అల్లాహుమ్మ 'సల్లి 'అలా ము'హమ్మదిన్ వ అ'జ్‌వాజిహీ, వ 'జు'ర్రియ్యాతిహీ కమా సల్లైత 'అలా 'ఆల ఇబ్రాహీమ, వ బారిక్ 'అలా ము'హమ్మదిన్ వ అ'జ్‌వాజిహీ వ'జుర్రియాతిహీ కమా బారక్‌త 'అలా 'ఆల ఇబ్రాహీమ ఇన్నక 'హమీదు మ్మజీద్." -- 'ఓ మా ప్రభూ! ము'హమ్మద్‌పై, ఆయన భార్యలపై, ఆయన బిడ్డలపై కారుణ్యం అవతరింపజేయి. ఇబ్రాహీమ్ కుటుంబం వారిపై కారుణ్యం అవతరింప జేసినట్టు. ఓ మా ప్రభూ! ము'హమ్మద్‌పై, ఆయన భార్యలపై, ఆయన బిడ్డలపై శుభం అవతరింపజేయి, ఇబ్రాహీమ్ కుటుంబం వారిపై శుభం అవతరింపజేసి నట్లు.' (బు'ఖారీ, ముస్లిమ్)

921–[3] (صحيح) (291/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْه قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ صَلَّى عَلَيَّ وَاحِدَةً صَلَّى اللهُ عَلَيْهِ عَشْرًا". رَوَاهُ مُسْلِمٌ.

921. (3) [1/291-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, 'నాపై ఒకసారి దరూద్ పంపినవారిపై అల్లాహ్ **10** సార్లు కారుణ్యం అవతరింపజేస్తాడు.' (ముస్లిమ్)

ఎందుకంటే అల్లాహ్ ఒక పుణ్యం చేస్తే, 10 పుణ్యాలు ప్రసాదిస్తాడు.

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

922–[4] (صحيح) (291/1)

عَنْ أَنَسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ صَلَّى عَلَيَّ صَلَاةً وَّاحِدَةً صَلَّى اللهُ عَلَيْهِ عَشْرَ صَلَوَاتٍ وَحُطَّتْ عَنْهُ عَشْرُ خَطِيْئَاتٍ وَرُفِعَتْ لَهُ عَشْرُ دَرَجَاتٍ". رَوَاهُ النَّسَائِيُّ.

922. (4) [1/291-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, 'ఒకసారి నాపై దరూద్ పంపిన వాడిపై అల్లాహ్ 10 సార్లు కారుణ్యం అవతరింపజేస్తాడు, ఇంకా అతని 10 పాపాలు క్షమిస్తాడు, 10 స్థానాలు ఉన్నతం చేస్తాడు." (నసాయి')

923–[5] (ضعيف) (291/1)

وَعَنِ ابْنِ مَسْعُوْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَوْلَى النَّاسِ بِيْ يَوْمَ الْقِيَامَةِ أَكْثَرُهُمْ عَلَيَّ صَلَاةً". رَوَاهُ التِّرْمِذِيُّ.

923. (5) [1/291-బలహీనం]

ఇబ్నె మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, 'తీర్పుదినం నాడు - అందరికంటే నాకు సమీపంగా - నాపై అధికంగా దరూద్ పంపేవాడే, ఉంటాడు.' (తిర్మిజి')

924–[6] (صحيح) (291/1)

وَعَنِ ابْنِ مَسْعُوْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ لِلّٰهِ مَلَائِكَةً سَيَّاحِيْنَ فِي الْأَرْضِ يُبَلِّغُوْنِيْ مِنْ أُمَّتِيْ السَّلَامَ". رَوَاهُ النَّسَائِيُّ وَالدَّارِمِيُّ.

924. (6) [1/291-దృఢం]

ఇబ్నె మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, 'అల్లాహ్ కారుణ్య దూతలు భూమిపై సంచరిస్తూ ఉంటారు. నా అనుచర సమాజం పంపే దరూద్‌ను నాకు అందజేస్తూ ఉంటారు.' (నసాయి', దార్మీ)

925–[7] (حسن) (291/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا مِنْ أَحَدٍ يُسَلِّمُ عَلَيَّ إِلَّا رَدَّ اللهُ عَلَيَّ رُوْحِيْ حَتَّى أَرُدَّ عَلَيْهِ السَّلَام". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالْبَيْهَقِيُّ فِيْ الدَّعْوَاتِ الْكَبِيْرِ.

925. (7) [1/291-ప్రామాణికం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, 'మీలో ఎవరు నాపై దరూద్ పంపినా, అల్లాహ్ నా ఆత్మను తిరిగి పంపివేస్తాడు, నేనతని సలాముకు సమాధానం ఇస్తాను.' [154] (అబూదావూ'ద్, బైహఖీ-ద'అవాతిల్ కబీర్)

926–[8] (حسن) (291/1)

وَعَنْهُ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "لَا تَجْعَلُوْا بُيُوْتَكُمْ قُبُوْرًا. وَلَا تَجْعَلُوْا قَبْرِيْ عِيْدًا وَصَلُّوْا عَلَيَّ. فَإِنَّ صَلَاتَكُمْ تَبْلُغُنِيْ حَيْثُ كُنْتُمْ". رَوَاهُ النَّسَائِيُّ.

926. (8) [1/291-ప్రామాణికం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "మీరు మీ ఇళ్ళను సమాధులుగా చేసుకోకండి. ఇంకా నా సమాధిపై జాతరలు (ఉత్సవాలు) చేయకండి. నాపై దరూద్ పంపిస్తూ ఉండండి. ఎందుకంటే, మీరు ఎక్కడున్నాసరే, మీరు పంపిన దరూద్ నాకు చేరుతుంది." [155] (నసాయి')

927–[9] (صحيح) (292/1)

وَعَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "رَغِمَ أَنْفُ رَجُلٍ ذُكِرْتُ عِنْدَهُ فَلَمْ يُصَلِّ عَلَيَّ. وَرَغِمَ أَنْفُ رَجُلٍ دَخَلَ عَلَيْهِ رَمَضَانَ ثُمَّ انْسَلَخَ قَبْلَ أَنْ يُغْفَرَ لَهُ. وَرَغِمَ أَنْفُ رَجُلٍ أَدْرَكَ عِنْدَهُ أَبَوَاهُ الْكِبَرَ أَوْ أَحَدُهُمَا فَلَمْ يُدْخِلَاهُ الْجَنَّةَ". رَوَاهُ التِّرْمِذِيُّ.

927. (9) [1/292-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స), "తన ముందు నా పేరు ప్రస్తావించబడినా, నాపై దరూద్ పఠించని వ్యక్తి పరాభవం పాలుగాను. అదేవిధంగా రమజాన్ మాసాన్ని పొందికూడా, తన పాపాలకు క్షమాపణ పొందని వ్యక్తి పరాభవం పాలుగాను. అదే విధంగా వృద్ధాప్యంలో తల్లి-దండ్రులను పొంది కూడా, తల్లి-దండ్రులు స్వర్గంలో ప్రవేశింపజేయని వ్యక్తి అగౌరవం పాలుగాక!" అని ప్రవచించారు. [156] (తిర్మిజి')

---

154) వివరణ-925: అంటే ప్రవక్త (స)పై ఒక వ్యక్తి సలామ్ వ సలాత్ పంపినప్పుడు అల్లాహ్(త), ప్రవక్త (స) ఆత్మను తిరిగి పంపివేస్తాడు. ఫలితంగా ప్రవక్త (స) సలామ్ వ సలాత్‌కు సమాధానం ఇస్తారు. ఈ 'హదీసు' ద్వారా ప్రవక్త (స) ఆలమె బర్‌జఖ్‌లో సజీవంగా ఉన్నారని, సలామ్ కు ప్రతిసలామ్ ఇస్తారని తెలుస్తుంది. ప్రవక్త (స) ఇహలోకం నుండి మరణించి ఆలమె బర్‌జఖ్‌లో సజీవంగా ఉన్నారు. దీన్ని గురించి ఖుర్‌ఆన్ లో, "ఇన్నక మయ్యితున్..." (సూ. అజ్-జుమర్, **39:30**) అనే ఆయతులో ఉంది. అదేవిధంగా 'హదీసు'లో, "ఫఇన్న ముహమ్మదన్ ఖద్ మాత," అని బు'ఖారీలో ఉంది. ఆత్మ తిరిగి వస్తుందని అంటే, ప్రవక్త(స) శ్రద్ధను సలామ్ సమాధానం వైపు మరల్చడం జరుగు తుంది. అయితే వాస్తవం అల్లాహ్ కే తెలుసు.

155) వివరణ-926: ఇండ్లను సమాధులుగా చేయకండి, అంటే ఇండ్లలో నమాజులు, తస్బీహ్, ఖుర్‌ఆన్ పఠనం చేస్తూ ఉండాలని అర్థం. దీనివల్ల ఇండ్లలో కారుణ్య శుభాలు అవతరిస్తాయి. అయితే విధి నమా'జులను మస్జిద్‌లలో ఆచరించాలి. ఇంకా నా సమాధిపై జాతరలు (ఉత్సవాలు) చేయకండి, అంటే ధర్మ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి సమాధిని అశుద్ధం చేయకండి, అని అర్థం. ఇది మహా పాపం. ఆట-పాటలు, ధర్మ వ్యతిరేక కార్యకలాపాలు చేయవద్దని పేర్కొనడం జరిగింది.

156) వివరణ-927: పరాభవం, అవమానం పాలుగాక! అంటే ప్రవక్త (స) పేరు తన ముందు ప్రస్తావించబడినా, దరూద్ పంపని వ్యక్తి, రమ'దాన్ మాసం పొంది కూడా క్షమాపణ పొందని వ్యక్తి, వృద్ధ తల్లిదండ్రులను పొంది కూడా సేవచేయ నందువల్ల స్వర్గంలో ప్రవేశించ లేక పోయాడు.

928–[10] (صحيح) (292/1)

وَعَنْ أَبِيْ طَلْحَةَ: أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم جَاءَ ذَاتَ يَوْمٍ وَالْبِشْرُ فِيْ وَجْهِهِ فَقَالَ: "إِنَّهُ جَاءَنِيْ جِبْرِيْلُ فَقَالَ: إِنَّ رَبَّكَ يَقُوْلُ: أَمَا يُرْضِيْكَ يَا مُحَمَّدُ: "أَنْ لَّا يُصَلِّيْ عَلَيْكَ أَحَدٌ مِّنْ أُمَّتِكَ إِلَّا صَلَّيْتُ عَلَيْهِ عَشْرًا. وَلَا يُسَلِّمُ عَلَيْكَ أَحَدٌ مِّنْ أُمَّتِكَ إِلَّا سَلَّمْتُ عَلَيْهِ عَشْرًا؟" رَوَاهُ النَّسَائِيُّ وَالدَّارِمِيُّ.

928. (10) [1/292-దృఢం]

అబూ 'తల్'హా (ర) కథనం: ఒకరోజు ప్రవక్త (స) తన అనుచరుల వద్దకు సంతోషకరమైన స్థితిలో వచ్చి, ఇప్పుడిప్పుడే నావద్దకు జిబ్రీల్ (అ) వచ్చారు. ఒక శుభవార్త వినిపించారు. అదేమిటంటే, అల్లాహ్ అంటున్నాడు: "ఓ ముహమ్మద్! నీ అనుచర సమాజంలో నుండి ఎవరు నీపై ఒకసారి దరూద్ పంపుతారో, నేను అతనిపై 10 సార్లు కారుణ్యం అవతరింపజేస్తాను. ఇంకా ఎవరు ఒకసారి సలామ్‌ను పంపుతారో, నేనతనిపై 10 సార్లు సలామ్ పంపుతాను,' అనే విషయం పట్ల మీరు సంతోషించరా?" (నసాయి', దార్మీ)

929–[11] (حسن) (293/1)

وَعَنْ أُبَيِّ بْنِ كَعْبٍ قَالَ: قُلْتُ: يَا رَسُوْلَ اللهِ إِنِّيْ أُكْثِرُ الصَّلَاةَ عَلَيْكَ فَكَمْ أَجْعَلُ لَكَ مِنْ صَلَاتِيْ؟ فَقَالَ: "مَا شِئْتَ". قُلْتُ: الرُّبُعَ؟ قَالَ: "مَا شِئْتَ فَإِنْ زِدْتَّ فَهُوَ خَيْرٌ لَكَ". قُلْتُ: اَلنِّصْفَ؟ قَالَ: "مَا شِئْتَ فَإِنْ زِدْتَّ فَهُوَ خَيْرٌ لَكَ". قُلْتُ: فَالثُّلُثَيْنِ؟ قَالَ: "مَا شِئْتَ فَإِنْ زِدْتَّ فَهُوَ خَيْرٌ لَكَ". قُلْتُ: اَجْعَلُ لَكَ صَلَاتِيْ كُلَّهَا؟ قَالَ: "إِذًا يُكْفَى هَمُّكَ وَيُكَفَّرُ لَكَ ذَنْبُكَ". رَوَاهُ التِّرْمِذِيُّ.

929. (11) [1/293-ప్రామాణికం]

ఉబయ్ బిన్ క'అబ్ (ర) కథనం: ప్రవక్త (స)ను నేను, 'ఓ ప్రవక్తా! తమపై అత్యధికంగా దరూద్ పంపుతూ ఉంటాను. మరి నేను ప్రార్థించే సమయాల్లో దరూద్ కోసం ఎంత సమయం కేటాయించను?' అని విన్నవించుకున్నాను. దానికి ప్రవక్త(స), 'నీవు ఎంత కోరితే అంత,' అని అన్నారు. దానికి నేను, '1/4 వంతు కేటాయించాలా?' అని విన్నవించుకున్నాను. దానికి ప్రవక్త(స), 'నీ ఇష్టం ఎంతైనా కేటాయించు. అంత కంటే ఎక్కువ నిర్ణయిస్తే నీకే మంచిది,' అని అన్నారు. దానికి నేను, 'సగం సమయాన్ని దరూద్ పఠించటానికి కేటాయించాలా?' అని విన్నవించుకున్నాను. దానికి ప్రవక్త (స), 'నీ ఇష్టం, కాని అంత కంటే ఎక్కువ నిర్ణయిస్తే నీకే మంచిది,' అని అన్నారు. అప్పుడు నేను, '2/3వవంతు కేటాయించాలా?' అని విన్నవించుకున్నాను. దానికి ప్రవక్త (స), 'నీ ఇష్టం, అంత కంటే ఎక్కువ కేటాయిస్తే నీకే మంచిది,' అని అన్నారు. దానికి నేను, 'పూర్తి సమయాన్ని దరూద్ కోసం కేటాయించాలా?' అని అడిగాను. దానికి ప్రవక్త (స), 'మరయితే నీ ఉభయలోకాల కార్యాలు పరిష్కరించబడినట్టే. ఇంకా ఉభయలోకాల కష్టాలన్నీ తొలగిపోతాయి. ఇంకా నీ పాపాలన్నీ క్షమించబడతాయి,' అని అన్నారు." [157] (తిర్మిజి')

930–[12] (صحيح) (293/1)

وَعَنْ فَضَالَةَ بْنِ عُبَيْدٍ قَالَ: بَيْنَمَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم قَاعِدٌ إِذْ دَخَلَ رَجُلٌ فَصَلَّى فَقَالَ: اَللّٰهُمَّ اغْفِرْ لِيْ وَارْحَمْنِيْ. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "عَجِلْتَ أَيُّهَا الْمُصَلِّيْ إِذَا صَلَّيْتَ فَقَعَدْتَّ فَاحْمَدِ اللهَ بِمَا هُوَ أَهْلُهُ وَصَلِّ عَلَيَّ ثُمَّ ادْعُهُ". قَالَ: ثُمَّ صَلّى رَجُلٌ آخَرُ بَعْدَ ذٰلِكَ فَحَمِدَ اللهَ وَصَلَّى عَلَى النَّبِيِّ صلى الله عليه وسلم. فَقَالَ النَّبِيُّ صلى الله عليه وسلم: "أَيُّهَا الْمُصَلِّيْ اُدْعُ تُجَبْ". رَوَاهُ التِّرْمِذِيُّ وَرَوَى أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ نَحْوَهُ

930. (12) [1/293-దృఢం]

'ఫు'దాల బిన్ 'ఉబైద్ (ర) కథనం: ప్రవక్త (స) కూర్చొని ఉన్నారు. ఒక వ్యక్తి వచ్చి ప్రవక్త (స) వద్ద నమా'జు చదివాడు. అనంతరం ఇలా ప్రార్థించాడు. "అల్లాహుమ్మ'గ్ ఫిర్‌లీ వర్'హమ్‌నీ" -- 'ఓ అల్లాహ్! నన్ను క్షమించు, ఇంకా నన్ను కరుణించు." అది విన్న ప్రవక్త (స), 'ఓ నమా'జీ, నువ్వు తొందరపడుతున్నావు. నమా'జు చదివిన తరువాత అల్లాహ్ స్తోత్రం పలుకు, తరువాత నాపై దరూద్ పఠించు, ఆ తరువాత కోరింది అడుగు,' అని అన్నారు. ఆ తరువాత మరో వ్యక్తి వచ్చాడు. అతడు నమా'జు

157) వివరణ-929: ఈ 'హదీసు' ద్వారా ప్రవక్త (స)పై అత్యధికంగా దరూద్ పఠిస్తూ ఉండాలి. ఒకవేళ ప్రార్థనా సమయాల్లో అత్యధిక సమయాన్ని దీనికోసం కేటాయిస్తే అన్నిటికంటే మంచిది.

చదివి, అల్లాహ్ స్తోత్రం పఠించి, ప్రవక్త (స)పై దరూద్ పఠించాడు. అది విని ప్రవక్త (స), 'ఓ నమా'జీ! ఇప్పుడు నువ్వు దు'ఆ చేయి, నీ దు'ఆ స్వీకరించ బడుతుంది,' అని అన్నారు. [158] (తిర్మిజి', అబూ దావూద్, నసాయి')

931–[13] (حسن) (293/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُوْدٍ قَالَ: كُنْتُ أُصَلِّيْ وَالنَّبِيُّ صلى الله عليه وسلم وَأَبُوْ بَكْرٍ وَعُمَرُ مَعَهُ. فَلَمَّا جَلَسْتُ بَدَأْتُ بِالثَّنَاءِ عَلَى اللهِ تَعَالَى ثُمَّ الصَّلَاةِ عَلَى النَّبِيِّ صلى الله عليه وسلم. ثُمَّ دَعَوْتُ لِنَفْسِيْ. فَقَالَ النَّبِيُّ صلى الله عليه وسلم: "سَلْ تُعْطَهْ سَلْ تُعْطَهْ". رَوَاهُ التِّرْمِذِيُّ.

931. (13) [1/293-ప్రామాణికం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: నేను నమా'జు చదువుతున్నాను. ప్రవక్త (స) అక్కడే ఉన్నారు. ప్రవక్త (స) వెంట అబూ బకర్ (ర), 'ఉమర్ (ర) కూడా ఉన్నారు. నమా'జు ముగించిన తరువాత కూర్చొని ముందు అల్లాహ్ స్తోత్రం చేశాను. ఆ తరు వాత ప్రవక్త (స)పై దరూద్ పంపాను. ఆ తరువాత నా కోసం దు'ఆ చేశాను. అది చూసి ప్రవక్త (స), "అర్థించు, ఇవ్వబడతావు" – అంటే, 'దైవాన్ని ప్రార్థించు, స్వీకరించబడుతుంది,' అని అన్నారు. (తిర్మిజి')

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

932–[14] (ضعيف) (294/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "مَنْ سَرَّهُ أَنْ يَكْتَالَ بِالْمِكْيَالِ الْأَوْفَى إِذَا صَلَّى عَلَيْنَا أَهْلَ الْبَيْتِ فَلْيَقُلْ: "اَللّٰهُمَّ صَلِّ عَلَى مُحَمَّدٍ وَأَزْوَاجِهِ أُمَّهَاتِ الْمُؤْمِنِيْنَ وَذُرِّيَّتِهِ وَأَهْلِ بَيْتِهِ كَمَا صَلَّيْتَ عَلَى آلِ إِبْرَاهِيْمَ إِنَّكَ حَمِيْدٌ مَّجِيْدٌ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

932. (14) [1/294-బలహీనం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నిండుగా పుణ్యం పొందాలని కోరుకునేవారు, మా అహ్లెబైత్ కుటుంబంపై దరూద్ పంపితే, ఇలా పలకాలి, "అల్లాహుమ్మ సల్లిఅలా ముహమ్మదిని న్నబియ్యిల్ ఉమ్మియ్యి వ అజ్‌వాజిహి, ఉమ్మహాతిల్ మూమినీన వజ'ర్రియ్యతిహి, వ అహ్లి బైతిహి కమా సల్లైత 'అలా ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్మజీద్." [159] (అబూ దావూద్)

933–[15] (صحيح) (294/1)

وَعَنْ عَلِيٍّ رضي الله عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلْبَخِيْلُ الَّذِيْ ذُكِرْتُ عِنْدَهُ فَلَمْ يُصَلِّ عَلَيَّ". رَوَاهُ التِّرْمِذِيُّ. وَرَوَاهُ أَحْمَدُ عَنِ الْحُسَيْنِ بْنِ عَلِيٍّ رَضِيَ اللهُ عَنْهُمَا. وَقَالَ التِّرْمِذِيُّ: هَذَا حَدِيْثٌ حَسَنٌ صَحِيْحٌ غَرِيْبٌ.

933. (15) [1/294-దృఢం]

అలీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "తన ముందు నా పేరు ప్రస్తావించబడినా, నాపై దరూద్ పంపని వ్యక్తి పిసినారి." (తిర్మిజి' / ప్రామాణికం, దృఢం, ఏకోల్లేఖనం)

దీన్నే అహ్మద్, 'హుసైన్ బిన్'అలీ ద్వారా ఉల్లేఖించారు.

934–[16] (ضعيف) (295/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ صَلَّى عَلَيَّ عِنْدَ قَبْرِيْ سَمِعْتُهُ وَمَنْ صَلَّى عَلَيَّ نَائِيًا أُبْلِغْتُهُ". رَوَاهُ الْبَيْهَقِيُّ فِيْ شُعَبِ الْإِيْمَانِ.

934. (16) [1/295-బలహీనం]

---

158) వివరణ-930: ఈ 'హదీసు' ద్వారా నమా'జు చదివిన తర్వాత అల్లాహ్(త)ను ప్రార్థించినపుడు ముందు అల్లాహ్ (త) స్తోత్రాన్ని పలకండి. ప్రవక్త (స)పై దరూద్ పఠించండి, ఆ తరువాత ప్రార్థించండి. మళ్ళీ హమ్‌ద్ వ సలాత్ ద్వారా ముగించండి. ఈ విధంగా దు'ఆ చేస్తే స్వీకరించబడుతుంది.

159) వివరణ-932: ప్రవక్త (స)కు ఉమ్మీ అనే బిరుదు కూడా ఉంది. ఇది దైవగ్రంథాలన్నిటిలో ప్రస్తావించబడి ఉంది. అంటే దానికి నిరక్షరాసి అని అర్థం. ప్రవక్త (స) చదవడం గానీ వ్రాయడంగానీ నేర్చుకోలేదు. అందువల్లే ప్రవక్త (స) కు ఉమ్మీ అనే బిరుదు కలిగింది. ఉమ్ముల్ ఖురా' అంటే మక్కహ్.

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నా సమాధి వద్దకు వచ్చి, పఠించిన దరూద్‌ను నేను వింటాను. అదేవిధంగా దూరం నుండి దరూద్ పంపితే, దాన్ని నాకు చేర్చడం జరుగుతుంది." [160] (బైహఖీ-షు'అబిల్ ఈమాన్)

935-[17] (ضعيف) (295/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرٍو قَالَ: مَنْ صَلَّى عَلَى النَّبِيِّ صلى الله عليه وسلم وَاحِدَةً صَلَّى اللهُ عَلَيْهِ وَمَلَائِكَتُهُ سَبْعِيْنَ صَلَاةً. رَوَاهُ أَحْمَدُ.

935. (17) [1/295-బలహీనం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స)పై ఒక సారి దరూద్ పంపిన వ్యక్తిపై అల్లాహ్ (త) మరియు ఆయన దూతలు70 సార్లు దరూద్ పంపుతారు. [161] ('అ'హ్మద్)

936-[18] (ضعيف) (295/1)

وَعَنْ رُوَيْفِعٍ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ: مَنْ صَلَّى عَلَى مُحَمَّدٍ وَقَالَ: "اَللّٰهُمَّ أَنْزِلْهُ الْمَقْعَدَ الْمُقَرَّبَ عِنْدَكَ يَوْمَ الْقِيَامَةِ وَجَبَتْ لَهُ شَفَاعَتِيْ". رَوَاهُ أَحْمَدُ.

936. (18) [1/295-బలహీనం]

రువై'ఫి'అ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ము'హమ్మద్‌పై దరూద్ పఠించి, "అల్లా'హుమ్మ అన్ 'జల్‌హుల్ మఖ్'అదల్ ముఖర్రబ 'ఇన్‌దక యౌమల్ ఖియామహ్ వజబత్ లహూషఫా'అతి" -- 'ఓ అల్లాహ్! తీర్పుదినం నాడు ప్రవక్త (స)కు మఖామె మ'హ్‌మూద్ మరియు ఉన్నత స్థానాన్ని ప్రసాదించు,' అని దు'ఆ పఠించే వ్యక్తికోసం నా సిఫారసు తప్పనిసరి అయిపోతుంది. (అ'హ్మద్)

937-[19] (حسن) (295/1)

وَعَنْ عَبْدُ الرَّحْمٰنِ بْنِ عَوْفٍ قَالَ: خَرَجَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم حَتَّى دَخَلَ نَخْلًا فَسَجَدَ. فَأَطَالَ السُّجُوْدَ حَتَّى خَشِيْتُ أَنْ يَكُوْنَ اللهُ تَعَالَى قَدْ تَوَفَّاهُ. قَالَ: فَجِئْتُ أَنْظُرُ فَرَفَعَ رَأْسَهُ. فَقَالَ: "مَا لَكَ؟" فَذَكَرْتُ لَهُ ذٰلِكَ. قَالَ: فَقَالَ: "إِنَّ جِبْرَيْلَ عَلَيْهِ السَّلَامُ قَالَ لِيْ: "أَلَا أُبَشِّرُكَ أَنَّ اللهَ عَزَّ وَجَلَّ يَقُوْلُ لَكَ مَنْ صَلَّى عَلَيْكَ صَلَاةً صَلَّيْتُ عَلَيْهِ. وَمَنْ سَلَّمَ عَلَيْكَ سَلَّمْتُ عَلَيْهِ". رَوَاهُ أَحْمَدُ.

937. (19) [1/295-ప్రామాణికం]

'అబ్దుర్రహ్మాన్ బిన్ 'ఔఫ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇంటి నుండి బయలుదేరి ఒక ఖర్జూరపు తోటలోకి వెళ్ళారు. అక్కడ నమా'జు చదివారు. దీర్ఘంగా సజ్దా చేశారు. చివరికి నేను ప్రవక్త (స) మరణించారేమోనని భయపడ్డాను. దగ్గరకు వచ్చి చూశాను. ప్రవక్త (స) తలఎత్తారు. ఏమైంది,' అని అన్నారు. దానికి నేను తమరు ఇంత దీర్ఘంగా సజ్దా చేశారు. తమరు మరణించారేమోనని నేను ఆందోళన చెందాను. అందు వల్లే దగ్గరకు వచ్చాను.' అప్పుడు ప్రవక్త (స), ఇప్పు డిప్పుడే జిబ్రీల్(అ) నా వద్దకు వచ్చారు. ఒక శుభవార్త వినిపించనా, అల్లాహ్ (త) మీపై దరూద్ పంపిన వ్యక్తిపై నేను దరూద్ పంపుతాను, అదేవిధంగా మీపై సలామ్ పంపిన వ్యక్తిపై నేను సలామ్ పంపుతాను," అని ఆదేశించాడు. (అ'హ్మద్)

938-[20] (ضعيف) (296/1)

وَعَنْ عُمَرَ بْنِ الْخَطَّابِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: إِنَّ الدُّعَاءَ مَوْقُوْفٌ بَيْنَ السَّمَاءِ وَالْأَرْضِ لَا يَصْعَدُ مِنْهُ شَيْءٌ حَتَّى تُصَلِّيَ عَلَى نَبِيِّكَ. رَوَاهُ التِّرْمِذِيُّ.

938. (20) [1/296-బలహీనం]

'ఉమర్ (ర) కథనం: మీరు మీ ప్రవక్తపై దరూద్ పంప నంత వరకు మీ దు'ఆ ఆకాశంపై ఎక్కకుండా

---

160) వివరణ-934: అంటే ఎవరైనా ప్రవక్త(స) యొక్క సమాధి వద్దకు వెళ్ళి, దరూద్ వ సలామ్ పఠిస్తే, ఎటు వంటి మధ్య వర్తిత్వం లేకుండా స్వయంగా ప్రవక్త (స) వింటారు. ఇంకా అతనికి సమాధానం ఇస్తారు. అయితే దూరం నుండి పఠించినవారి దరూద్ వ సలామ్ ను దైవదూతలు ప్రవక్త(స)కు అందజేస్తారు. ప్రవక్త(స) వారి దరూద్ వ సలామ్ కు సమాధానం ఇస్తారు.

161) వివరణ-935: కొన్ని ఉల్లేఖనాల్లో 10 సార్లు, మరికొన్ని ఉల్లేఖ నాల్లో 70 సార్లని పేర్కొనడం జరిగింది. ఇందులో ఎటువంటి వ్యతిరేకత లేదు. ఎందుకంటే ఒక సమయంలో 10 కారుణ్యాలు అవతరిస్తాయి, మరో ప్రత్యేక సమయంలో 70 కారుణ్యాలు అవతరిస్తాయి.

భూమ్యాకాశాల మధ్య వ్రేలాడుతూ ఉంటుంది.[162] (తిర్మిజి')

=====

17- بَابُ الدُّعَاءِ فِي التَّشَهُّدِ
17. తషహ్హుద్ లో దు'ఆలు

అంటే అత్తహియ్యాతు మరియు దరూద్ తర్వాత సలామ్ పలకడానికి ముందు కొన్ని ప్రత్యేక దు'ఆలు పఠించాలి.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

939–[1] (متفق عليه) (297/1)

عَنْ عَائِشَةَ قَالَتْ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَدْعُوْ فِي الصَّلَاةِ يَقُوْلُ: "اَللّٰهُمَّ إِنِّيْ أَعُوْذُ بِكَ مِنْ عَذَابِ الْقَبْرِ وَأَعُوْذُ بِكَ مِنْ فِتْنَةِ الْمَسِيْحِ الدَّجَّالِ وَأَعُوْذُ بِكَ مِنْ فِتْنَةِ الْمَحْيَا وَفِتْنَةِ الْمَمَاتِ اللّٰهُمَّ إِنِّيْ أَعُوْذُ بِكَ مِنَ الْمَأْثَمِ وَالْمَغْرَمِ". فَقَالَ لَهُ قَائِلٌ مَا أَكْثَرَ مَا تَسْتَعِيْذُ مِنَ الْمَغْرَمِ يَا رَسُوْلَ اللهِ. فَقَالَ: "إِنَّ الرَّجُلَ إِذَا غَرِمَ حَدَّثَ فَكَذَبَ وَوَعَدَ فَأَخْلَفَ".

939. (1) [1/297-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జులో తషహ్హుద్ తర్వాత ఈ దు'ఆ పఠించేవారు: "అల్లాహుమ్మ ఇన్నీ అ'ఊజు'బిక మిన్ అజా'బిల్ ఖబ్రి వఅ'ఊజు'బిక మిన్ ఫిత్నతిల్ మసీ'హి-ద్దజ్జాల్, వఅ'ఊజు' బిక మిన్ ఫిత్నతిల్ మ'హ్యా వఫిత్నతిల్ మమాతి అల్లాహుమ్మ ఇన్నీ అ'ఊజు'బిక మినల్ మాస'మి వమినల్ మ'గ్ రమి." -- 'ఓ అల్లాహ్! సమాధి శిక్ష నుండి నేను నీ శరణు కోరుతున్నాను. మరియు దజ్జాల్ ఉపద్రవం నుండి నేను నీ శరణు కోరుతున్నాను. ఇంకా జీవన్మరణాల ఉపద్రవాల నుండి నేను నీ శరణు కోరుతున్నాను. ఓ అల్లాహ్! పాపాల నుండి, రుణం నుండి నేను నీ శరణు కోరుతున్నాను.'

అది విని ఒక వ్యక్తి ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ, 'తమరు రుణం నుండి చాలా అధికంగా అల్లాహ్‌ను శరణు కోరుతుంటారు,' అని అన్నాడు. దానికి ప్రవక్త (స), 'మనిషి రుణభారానికి గురైతే అసత్యం పలుకుతాడు, వాగ్దానం చేస్తే వాగ్దాన భంగం చేస్తాడు,' అని సమాధానం ఇచ్చారు. (బు'ఖారీ, ముస్లిమ్)

940–[2] (صحيح) (297/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا فَرَغَ أَحَدُكُمْ مِنَ التَّشَهُّدِ الْآخِرِ فَلْيَتَعَوَّذْ بِاللهِ مِنْ أَرْبَعٍ مِنْ عَذَابِ جَهَنَّمَ وَمِنْ عَذَابِ الْقَبْرِ وَمِنْ فِتْنَةِ الْمَحْيَا وَالْمَمَاتِ وَمِنْ شَرِّ الْمَسِيْحِ الدَّجَّالِ". رَوَاهُ مُسْلِمٌ.

940. (2) [1/297-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం: 'మీరు చివరి తషహ్హుద్ పఠించిన తర్వాత నాలుగు విషయాల నుండి శరణు కోరాలి: **1**. నరక శిక్ష నుండి, **2**. సమాధి శిక్ష నుండి, **3**. జీవన్మరణాల ఉపద్రవాల నుండి, **4**. మసీహ్ దజ్జాల్ చెడునుండి.' (ముస్లిమ్)

941–[3] (صحيح) (297/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا: أَنَّ النَّبِيَّ صَلَى اللهُ عَلَيْهِ وَسلم كَانَ يُعَلِّمُهُمْ هَذَا الدُّعَاءِ كَمَا يُعَلِّمُهُمُ السُّوْرَةَ مِنَ الْقُرْآنِ يَقُوْلُ: قُوْلُوْا "اَللّٰهُمَّ إِنِّيْ أَعُوْذُ بِكَ مِنْ عَذَابِ جَهَنَّمَ وَأَعُوْذُ بِكَ مِنْ عَذَابِ الْقَبْرِ وَأَعُوْذُ بِكَ مِنْ فِتْنَةِ الْمَسِيْحِ الدَّجَالِ وَأَعُوْذُ بِكَ مِنْ فِتْنَةِ الْمَحْيَا وَالْمَمَاتِ". رَوَاهُ مُسْلِمٌ.

941. (3) [1/297-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ఈ దు'ఆను ఖుర్ఆన్ సూరహ్ నేర్పించినట్టు నేర్పించే వారు, "అల్లా హుమ్మ ఇన్నీ అఊజు' బిక మిన్ అజా'బి జ'హన్నమ వ అఊజు'బిక మిన్ అజా'బిల్ ఖబ్రి వ అవూజు'బిక మిన్ ఫిత్నతిల్ మసీ'హి ద్దజ్జాల్, వ అఊ'జుబిక మిన్ ఫిత్నతిల్ మహ్యా వల్ మమాతి." -- 'ఓ అల్లాహ్! నరక శిక్ష నుండి నేను నీ శరణు కోరుతున్నాను. ఇంకా సమాధి శిక్ష నుండి

162) వివరణ-938: అంటే ప్రవక్త (స)పై దరూద్ పంపనంత వరకు దు'ఆ స్వీకరించబడదు. ఇది 'ఉమర్ (ర) వాక్కు. అయితే ఇతర 'హదీసు'లు కూడా దీన్ని సమర్థిస్తున్నాయి.

నేను నీ శరణు కోరుతున్నాను. ఇంకా మసీ'హు ద్దజ్జాల్ ఉపద్రవాల నుండి నీ శరణు కోరుతున్నాను, ఇంకా జీవన్మ రణాల కల్లోలాల నుండి నేను నీ శరణు కోరుతున్నాను.' (ముస్లిమ్)

942–[4] (متفق عليه) (297/1)

وَعَنْ أَبِيْ بَكْرٍ اَلصِّدِّيْقِ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ قَالَ: قُلْتُ: يَا رَسُوْلَ اللهِ عَلِّمْنِيْ دُعَاءً أَدْعُوْ بِهِ فِيْ صَلَاتِيْ. قَالَ: قُلْ "اَللّٰهُمَّ إِنِّيْ ظَلَمْتُ نَفْسِيْ ظُلْمًا كَثِيْرًا وَلَا يَغْفِرُ الذُّنُوْبَ إِلَّا أَنْتَ فَاغْفِرْ لِيْ مَغْفِرَةً مِّنْ عِنْدَكَ وَارْحَمْنِيْ إِنَّكَ أَنْتَ الْغَفُوْرُ الرَّحِيْم".

942. (4) [1/297-ఏకీభవితం]

అబూ బకర్ (ర) కథనం: నేను ఓ ప్రవక్తా! నమా'జు లో చదవడానికి ఏదైనా దు'ఆ నేర్పండి అని విన్నవించుకున్నాను. దానికి ప్రవక్త (స), 'ఈ దు'ఆను పఠిస్తూ ఉండు,' అని అన్నారు: "అల్లాహుమ్మ ఇన్నీ 'జలమ్‌తు నఫ్‌సీ 'జుల్‌మన్ కసీ'రన్ వలా య'గ్‌ఫిరు'జ్జునూబ ఇల్లా అంత, ఫ'గ్‌ఫిర్‌లీ మ'గ్‌ఫిరతన్ మిన్ 'ఇందిక, వర్'హమ్‌నీ ఇన్నక అనతల్ 'గఫూరు ర్రహీమ్." -- 'ఓ అల్లాహ్! నాకు నేను చాలా అన్యాయం చేసుకున్నాను. నీవు తప్ప పాపాలను క్షమించే వారెవరూ లేరు. మరి నీవు ప్రత్యేక క్షమాపణతో నన్ను క్షమించు మరియు కరుణించు, ఎందుకంటే నిస్సందేహంగా నీవే క్షమించేవాడవూ, కరుణించేవాడవూను.' (బు'ఖారీ, ముస్లిమ్)

943–[5] (صحيح) (298/1)

وَعَنْ عَامِرِ بْنِ سَعْدٍ عَنْ أَبِيْهِ قَالَ: كُنْتُ أَرَى رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يُسَلِّمُ عَنْ يَمِيْنِهِ وَعَنْ يَسَارِهِ حَتَّى أَرَى بَيَاضَ خَدِّهِ. رَوَاهُ مُسْلِمٌ.

943. (5) [1/298-దృఢం]

'ఆమిర్ బిన్ స'అద్ (ర) తన తండ్రి ద్వారా కథనం: ప్రవక్త (స)ను కుడి ప్రక్క, ఎడమ ప్రక్క సలామ్ పలుకుతూ ఉండగా చూశాను. చివరికి ఆయన బుగ్గల తెల్లదనాన్ని కూడా చూశాను. [163] (ముస్లిమ్)

944–[6] (صحيح) (298/1)

وَعَنْ سَمُرَةَ بْنِ جُنْدُبٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلَّى الله عليه وسلم إِذَا صَلَّى صَلَاةً أَقْبَلَ عَلَيْنَا بِوَجْهِهِ. رَوَاهُ الْبُخَارِيُّ.

944. (6) [1/298-దృఢం]

సమురహ్ బిన్ జున్‌దుబ్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జు ముగిసిన పిదప మా వైపు తిరిగి కూర్చునే వారు. (బు'ఖారీ)

945–[7] (صحيح) (298/1)

وَعَنْ أَنَسٍ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يَنْصَرِفُ عَنْ يَمِيْنِهِ. رَوَاهُ مُسْلِمٌ.

945. (7) [1/298-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జు ముగిసిన పిదప కుడివైపు తిరిగేవారు. (ముస్లిమ్)

946–[8] (متفق عليه) (298/1)

وَعَنْ عَبْدِاللهِ بْنِ مَسْعُوْدٍ قَالَ: لَا يَجْعَلُ أَحَدُكُمْ لِلشَّيْطَانِ شَيْئًا مِّنْ صَلَاتِهِ يَرَى أَنَّ حَقًّا عَلَيْهِ أَنَّ لَا يَنْصَرِفَ إِلَّا عَنْ يَمِيْنِهِ لَقَدْ رَأَيْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم كَثِيْرًا يَّنْصَرِفُ عَنْ يَسَارِهِ.

946. (8) [1/298-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: "మీలో ఎవరూ నమా'జులోని ఏ భాగాన్ని షై'తాన్ కోసం నిర్ధారించకూడదు. నమా'జు అయిన తర్వాత కేవలం కుడివైపు నుండే తిరగటానికి ప్రాధాన్యత ఇవ్వ కూడదు. నేను ప్రవక్త (స)ను అధికంగా ఎడమ ప్రక్కకు తిరగటం కూడా చూశాను. [164] (బు'ఖారీ, ముస్లిమ్)

---

163) వివరణ-943: ప్రవక్త (స) సలామ్ పలికి నమా'జు ముగించి నపుడు తలకుడి, ఎడమ ప్రక్కలకు తిప్పి నపుడు ప్రజలు ఆయన ముఖాన్ని స్పష్టంగా చూసుకునేవారు.

164) వివరణ-946: నమా'జు ముగిసిన అంటే సలామ్ పలికిన తర్వాత ముసల్లాపై ప్రవక్త (స) ఒక్కోసారి కుడివైపు నుండి, ఒక్కోసారి ఎడమవైపు నుండి తిరిగి ప్రజల ముందు కూర్చునే వారు. అంటే కుడివైపు వెళ్ళాలని ఉంటే కుడివైపు తిరిగేవారు, ఎడమవైపు వెళ్ళాలని ఉంటే ఎడమవైపు తిరిగే వారు. ఎల్లప్పుడూ ఒకేవైపు తిరిగి కూర్చొనేవారు కాదు. ఒకవేళ ఎవరైనా ఒకేవైపు నుండి తిరిగి కూర్చోవటాన్ని అలవాటుగా

947–[9] (صحيح) (298/1)

وَعَنِ الْبَرَاءِ قَالَ: كُنَّا إِذَا صَلَّيْنَا خَلْفَ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم أَحْبَبْنَا أَنْ نَكُوْنَ عَنْ يَمِيْنِهِ يُقْبِلُ عَلَيْنَا بِوَجْهِهِ. قَالَ: فَسَمِعْتُهُ يَقُوْلُ: "رَبِّ قِنِيْ عَذَابَكَ يَوْمَ تَبْعَثُ - أَوْ تَجْمَعُ - عِبَادَكَ". رَوَاهُ مُسْلِمٌ.

947. (9) [1/298-దృఢం]

బరా' బిన్ 'ఆ'జిబ్ (ర) కథనం: మేము ప్రవక్త (స) వెనుక నమా'జు చదివితే, మేము ఆయనకు కుడివైపు ఉండాలని కోరుకునేవాళ్ళం. ఎందుకంటే నమా'జు తర్వాత ఆయన దృష్టి మాపై పడాలని. నేను ప్రవక్త (స)ను ఈ దు'ఆ పఠిస్తూ ఉండగా విన్నాను: "రబ్బి ఖినీ అజా'బక యౌమతబ్అసు' - అవ్ తజ్మ'ఉ – ఇబాదక." - 'ఓ మా ప్రభూ! నీవు అందరిని తిరిగి లేపే లేదా ఒకచోట చేర్చే రోజు శిక్ష నుండి నన్ను కాపాడు.' (ముస్లిమ్)

948–[10] (صحيح) (299/1)

وَعَنْ أُمِّ سَلَمَةَ قَالَتْ: إِنَّ النِّسَاءَ فِيْ عَهْدِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. كُنَّ إِذَا سَلَّمْنَ مِنَ الْمَكْتُوْبَةِ قُمْنَ وَثَبَتَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم. وَمَنْ صَلَّى مِنَ الرِّجَالِ مَا شَاءَ اللهُ فَإِذَا قَامَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم قَامَ الرِّجَالُ. رَوَاهُ الْبُخَارِيُّ وَسَنَذْكُرُ حَدِيْثَ جَابِرِ بْنِ سَمُرَةَ فِيْ بَابِ الضِّحْكِ إِنْ شَاءَ اللهُ تَعَالَى

948. (10) [1/299-దృఢం]

ఉమ్మె సలమహ్ (ర) కథనం: ప్రవక్త(స) కాలంలో ప్రవక్త (స) వెనుక నమా'జు చదివితే, నమా'జు పూర్తయిన వెంటనే లేచి ఇంటికి వెళ్ళిపోయేదాన్ని. ప్రవక్త (స) మరియు ఇతరులు తాము కోరినంతసేపు కూర్చొని ఉండేవారు. ప్రవక్త (స) నిలబడితే ఇతరులు కూడా నిలబడేవారు. (బు'ఖారీ)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

949–[11] (صحيح) (299/1)

عَنْ مُعَاذِ بْنِ جَبَلٍ قَالَ: أَخَذَ بِيَدِيْ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فَقَالَ: "إِنِّيْ لَأُحِبُّكَ يَا مُعَاذُ". فَقُلْتُ: وَأَنَا أُحِبُّكَ يَا رَسُوْلَ اللهِ. قَالَ: "فَلَا تَدَعْ أَنْ تَقُوْلَ فِيْ دُبُرِ كُلِّ صَلَاةٍ: "رَبِّ أَعِنِّيْ عَلَى ذِكْرِكَ وَشُكْرِكَ وَحُسْنِ عِبَادَتِكَ". رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ. إِلَّا أَنَّ أَبَا دَاوُدَ لَمْ يَذْكُرْ: قَالَ مُعَاذٌ وَأَنَا أُحِبُّكَ.

949. (11) [1/299-దృఢం]

ము'ఆజ్' బిన్ జబల్ (ర) కథనం: ఒకరోజు ప్రవక్త (స) నా చేతిని తన చేతిలో తీసుకొని, 'ఓ ము'ఆజ్'! నేను నిన్ను ప్రేమిస్తున్నాను,' అని అన్నారు. దానికి నేను, 'ఓ ప్రవక్తా! నేను కూడా మిమ్మల్ని ప్రేమిస్తున్నాను,' అని అన్నాను. అప్పుడు ప్రవక్త (స), 'ఓ ము'ఆజ్'! నీవు ఈ దు'ఆను ఎల్లప్పుడూ నమా'జు తర్వాత పఠిస్తూ ఉండు, ఎన్నడూ వదలకు, "రబ్బి అ'ఇన్ని అలా జి'క్రిక వషుక్రిక వ'హుస్ని 'ఇబాదతిక," -- 'ఓ నా ప్రభూ! నిన్ను స్మరించటంలోనూ, నీకు కృతజ్ఞుడనై ఉండటంలో, నిన్ను ఉత్తమంగా ఆరాధించటంలోనూ నన్ను సహకరించు.' అంటే, 'నిన్ను స్మరించే, నీకు కృతజ్ఞత తెలిపే, ఆరాధించే భాగ్యం ప్రసా దించు' అని అర్థం. (అ'హ్మద్, అబూ దావూ'ద్, నసాయి')

కాని అబూ దావూ'ద్‌లో 'వ అనా ఉహిబ్బుక' అనే పదాలు పేర్కొనబడ లేదు.

950–[12] (صحيح) (299/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُوْدٍ قَالَ: إِنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم كَانَ يُسَلِّمُ عَنْ يَمِيْنِهِ: "اَلسَّلَامُ عَلَيْكُمْ وَرَحْمَةُ اللهِ" حَتَّى يُرَى بَيَاضُ خَدِّهِ الْأَيْمَنِ وَعَنْ يَسَارِهِ: "اَلسَّلَامُ عَلَيْكُمْ وَرَحْمَةُ اللهِ" حَتَّى يَرَى بَيَاضُ خَدِّهِ الْأَيْسَرِ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَالتِّرْمِذِيُّ وَلَمْ يَذْكُرِ التِّرْمِذِيُّ حَتَّى يُرَى بَيَاضُ خَدِّهِ.

950. (12) [1/299-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స) కుడివైపు అస్సలాము 'అలైకుమ్ వ రహ్మతుల్లాహ్,' అని పలుకుతూ తన ముఖాన్ని కుడివైపు త్రిప్పేవారు. ముఖంపై గల తెలుపుదనం కనిపించేది. ఇంకా ఎడమవైపు ముఖం త్రిప్పుతూ అస్సలాము 'అలైకుమ్ వ రహ్మతుల్లాహ్ పలికేవారు. ఎడమ వైపు

చేసుకుంటే, అటువంటి వ్యక్తి ప్రవక్త సాంప్రదాయాన్ని తిరస్కరించి, షై'తాన్‌ను అనుసరించి నట్టే.

ఉన్న వారికి కూడా ముఖంపై గల తెలుపు కనబడేది. (అబూదా వూ'ద్, తిర్మిజి', నసాయి')

అయితే తిర్మిజి'లో, ''హత్తా యురా' బయా'దు ఖద్దిహీ' అనే పదాలు లేవు.

(300/1)(صحيح)[13]–951

وَرَوَاهُ ابْنُ مَاجَهُ عَنْ عَمَّارِ بْنِ يَاسِرٍ.

951. (13) [1/300-దృఢం]

ఇబ్నె మాజహ్ ఈ 'హదీసు'ను 'అమ్మార్ బిన్ యాసిర్ ద్వారా ఉల్లేఖించారు.

(300/1)(صحيح)[14]–952

وَعَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُوْدٍ قَالَ: كَانَ أَكْثَرُ اِنْصِرَافِ النَّبِيِّ صلى الله عليه وسلم مِنْ صَلَاتِهِ إِلَى شِقِّهِ الْأَيْسَرِ إِلَى حُجْرَتِهِ. رَوَاهُ فِيْ شَرْحِ السُّنَّةِ.

952. (14) [1/300-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జు తర్వాత అధికంగా ఎడమవైపు తిరిగేవారు. ఎందుకంటే ప్రవక్త(స) గది ఎడమవైపు ఉండేది. (షర్హు స్సున్నహ్)

(300/1)(صحيح)[15]–953

وَعَنْ عَطَاءٍ الْخُرَاسَانِيِّ عَنِ الْمُغِيْرَةِ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا يُصَلِّي الْإِمَامُ فِيْ الْمَوْضِعِ الَّذِيْ صَلَّى فِيْهِ حَتَّى يَتَحَوَّلَ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَقَالَ عَطَاءُ الْخُرَسَانِيُّ لَمْ يُدْرِكِ الْمُغِيْرَةَ.

953. (15) [1/300-దృఢం]

'అ'తా' అల్-'ఖురాసానీ, ము'గైరహ్ ద్వారా కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఇమాము ఇప్పుడిప్పుడే నమా'జు చదివినచోట నమా'జు చదవరాదు. ఆ స్థలానికి కుడి ప్రక్కగాని, ఎడమ ప్రక్కగాని, ముందు గాని, వెనుకగాని జరగాలి." [165] (అబూ దావూ'ద్)

అయితే, అబూ దావూ'ద్, 'అ'తా అల్-'ఖురాసానీ ము'గీరను కలవలేదని పేర్కొన్నారు.

(300/1)(صحيح)[16]–954

وَعَنْ أَنَسٍ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم حَضَّهُمْ عَلَى الصَّلَاةِ وَنَهَاهُمْ أَنْ يَّنْصَرِفُوْا قَبْلَ انْصِرَافِهِ مِنَ الصَّلَاةِ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

954. (16) [1/300-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) అనుచరులను నమా'జు చదవటం పట్ల ప్రోత్సహించే వారు. ఇంకా ఇమాము ముగించక ముందు నమా'జు ముగించ రాదని వారించే వారు. [166] (అబూ దావూ'ద్)

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

(301/1)(ضعيف)[17]–955

وَعَنْ شَدَّادِ بْنِ أَوْسٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ فِيْ صَلَاتِهِ: "اَللّٰهُمَّ إِنِّيْ أَسْأَلُكَ الثَّبَاتَ فِيْ الْأَمْرِ وَالْعَزِيْمَةَ عَلَى الرُّشْدِ وَأَسْأَلُكَ شُكْرَ نِعْمَتِكَ وَحُسْنَ عِبَادَتِكَ وَأَسْأَلُكَ قَلْبًا سَلِيْمًا وَلِسَانًا صَادِقًا. وَأَسْأَلُكَ مِنْ خَيْرِ مَا تَعْلَمُ وَأَعُوْذُ بِكَ مِنْ شَرِّ مَا تَعْلَمُ وَأَسْتَغْفِرُكَ لِمَا تَعْلَمُ". رَوَاهُ النَّسَائِيُّ وَرَوَى أَحْمَدُ نَحْوَهُ.

955. (17) [1/301-బలహీనం]

షద్దాద్ బిన్ ఓస్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జులో ఈ దు'ఆను చదివేవారు.

"అల్లాహుమ్మ ఇన్నీ అస్ అలుకస్స'బాత ఫిల్ అమ్రి, వల్ అ'జీమత అలా ర్రుష్ది, వఅస్అలుక షుక్ర ని'అమతిక, వ'హుస్న 'ఇబాదతిక, వ అస్అలుక ఖల్బన్ సలీమన్, వ లిసానన్ సాదిఖన్. వఅస్అలుక మిన్ ఖైరి మాత'అలము. వ

---

165) వివరణ-953: అంటే విధి నమా'జు చదివిన చోట సున్నతు నమా'జు చదవకూడదు.కొంత అటూఇటూ జరిగి చదవాలి. స్థలం మార్చు కోవాలి. ఈ రెండు స్థానాలు తీర్పు దినం నాడు సాక్ష్యం పలుకుతాయి. ఇలా చేయడం అభిలష ణీయం. విధి కాదు.

166) వివరణ-954: అంటే ప్రవక్త (స) తన అనుచరులకు నమా'జు సామూహికంగా చదవాలని, ఇమాము కంటే ముందు లేచి వెళ్ళరాదని, నమా'జులో ఇమాము కంటే ముందు ఏదీ చేయరాదని బోధించేవారు. ఎందుకంటే ఇమామును అనుసరించటం తప్పనిసరి.

అ'ఊజు'బిక మిన్ షర్రిమా త'అలము, వ అంత'గ్ఫిరుక లిమా త'అలము." -- 'ఓ అల్లాహ్! నిన్ను ధార్మిక విషయాల్లో స్థిరత్వాన్ని రుజుమార్గంపై దృఢత్వాన్ని అర్థిస్తున్నాను. ఇంకా నీ అనుగ్రహాల పట్ల కృతజ్ఞతను, నిన్ను చిత్త శుద్ధితో ఆరాధించే భాగ్యాన్ని అర్థిస్తున్నాను. ఇంకా పరిశు ద్ధమైన హృదయాన్ని, సత్యం పలికే నోటిని అర్థిస్తున్నాను. ఇంకా నీకు తెలిసిన మేలును అర్థిస్తున్నాను. ఇంకా నీకు తెలిసిన చెడునుండి శరణు కోరుతున్నాను. ఇంకా నీకు తెలిసిన పాపాలకు నేను క్షమాపణ కోరుతున్నాను.' (నసాయి', అ'హ్మద్)

956–[18] (صحيح) (301/1)

وَعَنْ جَابِرٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ فِيْ صَلَاتِهِ بَعْدَ التَّشَهُّدِ: "أَحْسَنُ الْكَلَامِ كَلَامُ اللهِ وَأَحْسَنُ الْهَدْيِ هَدْيُ مُحَمَّدٍ". رَوَاهُ النَّسَائِيُّ.

956. (18) [1/301-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) తన నమా'జులో అత్త'హియ్యాతు తర్వాత ఈ దు'ఆను పఠించే వారు:

"అహ్ సనుల్ కలామి కలాముల్లాహి, వ అ'హ్సనుల్ హద్‌యి హద్‌యు ము'హమ్మదిన్ సల్లల్లాహు అలైహి వసల్లమ్." -- 'అన్నిటి కంటే గొప్పది దైవగ్రంథం (అల్లాహ్ ప్రవచనం), అన్నిటి కంటే ఉత్తమమైనది ప్రవక్త (స) పద్ధతి.' (నసాయి')

957–[19] (ضعيف) (302/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ رَسُوْلُ اللهِ صلى يُسَلِّمُ فِيْ الصَّلَاةِ تَسْلِيْمَةً تِلْقَاءَ وَجْهِهِ ثُمَّ تَمِيْلُ إِلَى الشِّقِّ الْأَيْمَنِ شَيْئًا. رَوَاهُ التِّرْمِذِيُّ.

957. (19) [1/302-బలహీనం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జులో తన ముఖం ముందు ఒక సలామ్ పలికి, ఆ తరువాత కుడి వైపు కొంత వంగేవారు. [167] (తిర్మిజి')

958–[20] (ضعيف) (302/1)

وَعَنْ سَمُرَةَ قَالَ: أَمَرَنَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم أَنْ نَرُدَّ عَلَى الْإِمَامِ وَنَتَحَابَّ وَأَنْ يُّسَلِّمَ بَعْضُنَا عَلَى بَعْضٍ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

958. (20) [1/302-బలహీనం]

సమురహ్ (ర) కథనం: ప్రవక్త (స) మాకు ఇమాము యొక్క సలామ్‌కు ప్రతి సలామ్ ఇవ్వాలని ఆదేశించారు. అంటే ఇమాము, *"అస్సలాము అలైకుమ్ వ రహ్మతుల్లాహి వ బరకాతుహ్,"* అని అంటే మేము కూడా అతనికి సమాధానంగా, *"అస్సలాము అలైకుమ్ వ రహ్మతుల్లాహ్,"* అని పలకాలని ఆదేశించారు. ఇంకా మేము పరస్పరం ప్రేమించాలని, కలుసుకున్నప్పుడు కూడా సలామ్ చేసుకోవాలని ఆదేశించారు. (అబూ దావూ'ద్)

=====

18- بَاب الذِّكْر بَعد الصَّلَاة

18. నమా'జు తర్వాత దు'ఆలు

సలామ్ పలికి నమా'జు ముగించిన తర్వాత, ఈ క్రమంలో దు'ఆలను పఠించాలి. "ఒకసారి, అల్లాహు అక్బర్, 3 సార్లు అస్తగ్ఫిరుల్లాహ్, 33 సార్లు అల్‌హమ్‌దులిల్లాహ్, 33 సార్లు సుబ్‌హానల్లాహ్, 33 సార్లు, అల్లాహు అక్బర్ మరియు ఒకసారి, లా ఇలాహ ఇల్లల్లాహు వ'హ్‌దహు, లా షరీకలహు లహుల్ ముల్కు, వలహుల్ 'హమ్‌దు, వహువ అలాకుల్లి షైయిన్ ఖదీర్."

ఆ తరువాత సూరహ్ ఇ'ఖ్‌లాస్ (112), సూరహ్ ఫలఖ్ (113), సూరహ్ నాస్ (114) పఠించాలి.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

---

167) వివరణ-957: ధార్మిక పండితులు రెండువైపుల సలామ్ పలకడం సాంప్రదాయమని అభిప్రాయపడు తున్నారు. ఈ హదీసు ఇస్లామ్ ప్రారంభ కాలాన్ని సూచిస్తుంది. అంటే ఇస్లామ్ ప్రారంభంలో ఒక సలామ్ మాత్రమే ఉండేది. తరువాత ఇది రద్దయిపోయింది. ఇంతకు ముందు పేర్కొన్న హదీసుల్లో ప్రవక్త (స) రెండు వైపుల తిరిగి సలామ్ చేసేవారని తెలిసింది. ప్రవక్త(స) ముఖం స్పష్టంగా కనబడినంతగా తల త్రిప్పేవారు.

959–[1] (متفق عليه) (303/1)

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: كُنْتُ أَعْرِفُ انْقِضَاءَ صَلَاةِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم بِالتَّكْبِيْرِ.

959. (1) [1/303-ఏకీభవితం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: "ప్రవక్త (స) నమా'జు పూర్తయ్యిందని నేను అల్లాహు అక్బర్ ద్వారా తెలుసుకునే వాడ్ని. అంటే సలామ్ పలికిన తర్వాత ప్రవక్త (స) బిగ్గరగా అల్లాహు అక్బర్ అని పలుకుతారు, ముఖ్తదీలు కూడా బిగ్గరగా పలుకుతారు. అప్పుడు నేను నమా'జ్ పూర్తయ్యిందని తెలుసు కునేవాడిని." [168] (బు'ఖారీ, ముస్లిమ్)

960–[2] (صحيح) (303/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا سَلَّمَ لَمْ يَقْعُدْ إِلَّا مِقْدَارَ مَا يَقُوْلُ: "اَللّٰهُمَّ أَنْتَ السَّلَامُ وَمِنْكَ السَّلَامُ تَبَارَكْتَ يَا ذَا الْجَلَالِ وَالْإِكْرَامِ". رَوَاهُ مُسْلِمٌ.

960. (2) [1/303-దృఢం]

'ఆయిషహ్ (ర) కథనం: "ప్రవక్త (స) సలాము పలికిన తర్వాత ఈ దు'ఆను చదివినంతసేపు ముసల్లాపై కూర్చునే వారు,

"అల్లాహుమ్మ అంతస్సలాము వమిన్‌కస్సలాము, తబారక్‌త యా జ'ల్‌జలాలి వల్ ఇక్‌రామ్." -- 'ఓ అల్లాహ్! నీవే శాంతివి, శాంతి నీవద్ద నుండే లభిస్తుంది. నీవు శుభసాగరుడవు, ఓ ఔన్నత్యం, గౌరవం గలవాడా!' (ముస్లిమ్)

961–[3] (صحيح) (303/1)

وَعَنْ ثَوْبَانَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا انْصَرَفَ مِنْ صَلَاتِهِ اسْتَغْفَرَ ثَلَاثًا وَقَالَ: "اَللّٰهُمَّ أَنْتَ السَّلَامُ وَمِنْكَ السَّلَامُ تَبَارَكْتَ يَا ذَا الْجَلَالِ وَالْإِكْرَامِ". رَوَاهُ مُسْلِمٌ.

961. (3) [1/303-దృఢం]

సౌ'బాన్ (ర) కథనం: "ప్రవక్త (స) నమా'జు ముగించిన తర్వాత మూడుసార్లు, 'అస్తగ్‌ఫిరుల్లాహ్' అని పలికిన తర్వాత ఈ దు'ఆ పఠించేవారు,

"అల్లాహుమ్మ అన్‌తస్సలాము వ మిన్‌కస్సలాము, తబారక్‌త యా జ'ల్‌జలాలి వల్ ఇక్‌రామ్" -- 'ఓ అల్లాహ్! నీవు శాంతిమయుడవు, శాంతి నీ వద్ద నుండే లభిస్తుంది. నీవు శుభసాగరుడవు, ఓ ఔన్నత్యం, గౌరవం కలవాడా!' (ముస్లిమ్)

962–[4] (متفق عليه) (303/1)

وَعَنِ الْمُغِيْرَةِ بْنِ شُعْبَةَ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم: كَانَ يَقُوْلُ فِيْ دُبُرِ كُلِّ صَلَاةٍ مَّكْتُوْبَةٍ: "لَا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيْرٌ. اَللّٰهُمَّ لَا مَانِعَ لِمَا أَعْطَيْتَ وَلَا مُعْطِيَ لِمَا مَنَعْتَ وَلَا يَنْفَعُ ذَا الْجَدِّ مِنْكَ الْجَدُّ".

962. (4) [1/303-ఏకీభవితం]

ము'గీర బిన్ ష'అబ (ర) కథనం: "ప్రవక్త (స) ప్రతి ఫర్'ద్ నమా'జు తర్వాత ఈ దు'ఆను పఠించేవారు,

"లా ఇలాహ ఇల్లల్లాహు వ'హ్‌దహు లాషరీకలహు, లహుల్ ముల్కు వలహుల్ హమ్‌దు వహువ అలాకుల్లి షైయిన్ ఖదీర్. అల్లాహుమ్మ లామాని'అ లిమా అ'అతైత వలా మ'అతియ లిమా మన'అత వలా యన్‌ఫ'ఉ జ'ల్‌జద్ధి మిన్‌కల్‌జద్ధు." -- 'అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హులు ఎవరూ లేరు. ఆయన ఒకే ఒక్కడు. ఆయనకు సాటి ఎవ్వరూ లేరు, సర్వాధికారాలు ఆయనవే, సర్వస్తోత్రాలు ఆయనవే. ఆయనకు సమస్త విషయాలన్నిటిపై అధికారం ఉంది. ఓ అల్లాహ్! నీవు ఇచ్చేదాన్ని ఆపేవాడెవ్వడూ లేడు. ఇంకా నీవు ఆపేదాన్ని ఇచ్చేవాడెవ్వడూ లేడు. ఇంకా ధనవంతునికి అతని ధనం నీ శిక్ష నుండి రక్షించ లేదు.' (బుఖారీ, ముస్లిమ్)

963–[5] (صحيح) (304/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ الزُّبَيْرِ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا سَلَّمَ مِنْ صَلَاتِهِ يُقُوْلُ بِصَوْتِهِ الْأَعْلَى: "لَا إِلٰهَ إِلَّا اللهُ

---

168) వివరణ-959: ఈ 'హదీసు' ద్వారా దైవస్మరణ బిగ్గరగా చేయడం ప్రవక్త (స) సాంప్రదాయం అని తెలిసింది. బయట నుండి తక్‌బీర్ల ద్వారా నమా'జు ముగిసిందని తెలుసుకునే వారు.

وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيْرٌ، لَا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِاللهِ، لَا إِلَهَ إِلَّا اللهُ، لَا إِلَهَ إِلَّا اللهُ، وَلَا نَعْبُدُ إِلَّا إِيَّاهُ، لَهُ النِّعْمَةُ وَلَهُ الْفَضْلُ، وَلَهُ الثَّنَاءُ الْحَسَنُ، لَا إِلَهَ إِلَّا اللهُ مُخْلِصِيْنَ لَهُ الدِّيْنَ وَلَوْ كَرِهَ الْكَافِرُوْنَ". رَوَاهُ مُسْلِمٌ.

963. (5) [1/303-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'జుబైర్ (ర) కథనం: "ప్రవక్త (స) నమా'జు చదివిన తర్వాత, బిగ్గరగా ఈ దు'ఆ చదివేవారు.

'లా ఇలాహ ఇల్లల్లాహు వ'హ్దహు లాషరీక లహు లహుల్ ముల్కు వలహుల్ హమ్దు వహువ 'అలాకుల్లి షైఇ'న్ ఖదీర్. లాహౌల వలా ఖువ్వత ఇల్లాబిల్లాహి, లాఇలాహ ఇల్లల్లాహు వలా నఅబుదు ఇల్లా ఇయ్యాహు లహున్నె'అమతు వలహుల్ ఫ'ద్లు, వలహుస్స'నా ఉల్హసను, లాఇలాహ ఇల్లల్లాహు ము'ఖ్లిసీన లహుద్దీన వలౌ కరిహల్ కాఫిరూన్.' -- 'అల్లాహ్ తప్ప ఆరాధ్యు లెవరూ లేరు, ఆయన ఒకే ఒక్కడు. ఆయనకు ఎవరూ సాటిలేరు. ఆయనే యజమాని, సర్వ స్తోత్రాలూ ఆయనవే. ఆయనే ప్రతీది చేయగల సమర్థుడు. పాపాల నుండి దూరంగా ఉండే శక్తి కేవలం అల్లాహ్ సహాయం ద్వారానే లభిస్తుంది. అల్లాహ్ తప్ప ఆరాధ్యులెవరూ లేరు. మేము ఆయన్నే ఆరాధిస్తున్నాము. అనుగ్రహాలు, దయా, స్తోత్రాలు అన్నీ ఆయనవే. అల్లాహ్ తప్ప ఆరాధ్యులెవరూ లేరు. మేము ఆయన్నే ఆరాధిస్తాము. అవిశ్వాసులు ఎలా భావించినా సరే.' (ముస్లిమ్)

964–[6] (صحيح) (304/1)

وَعَنْ سَعْدٍ أَنَّ كَانَ يُعَلِّمُ بَنِيْهِ هَؤُلَاءِ الْكَلِمَاتِ وَيَقُوْلُ: إِنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم كَانَ يَتَعَوَّذُ بِهِنَّ دُبُرَ الصَّلَاةِ: "اَللّٰهُمَّ إِنِّيْ أَعُوْذُ بِكَ مِنَ الْجُبْنِ وَأَعُوْذُ بِكَ مِنَ الْبُخْلِ وَأَعُوْذُ بِكَ مِنْ أَرْذَلِ الْعُمُرِ وَأَعُوْذُ بِكَ مِنْ فِتْنَةِ الدُّنْيَا وَعَذَابِ الْقَبْرِ". رَوَاهُ الْبُخَارِيُّ.

964. (6) [1/304-దృఢం]

స'అద్ (ర) తన కుమారులకు ఈ వచనాలు నేర్పేవారు. 'ఇంకా ప్రవక్త (స) నమా'జు తరువాత ఈ దు'ఆ ను చదివి ఈ చెడుల నుండి శరణుకోరేవారు,' అని అనేవారు.

"అల్లాహుమ్మ ఇన్నీ అ'ఊజు'బిక మినల్ జుబ్ని, వఅ'ఊజు' బిక మినల్ బు'ఖ్లి, వఅ 'ఊజు'బిక మిన్అర్జ'లిల్ ఉమ్రి, వఅ'ఊజు'బిక మిన్ ఫిత్న తిద్దునియా వ అజా'బిల్ ఖబ్రి." -- 'ఓ అల్లాహ్! నేను అధైర్యం నుండి నీ శరణు కోరు తున్నాను. ఇంకా నేను పిసినారితనం నుండి నీ శరణు కోరుతున్నాను. ఇంకా నీచ వృద్ధాప్యం నుండి నీ శరణు కోరుతున్నాను. ఇంకా ప్రాపంచిక కల్లోలాల నుండి, సమాధి శిక్ష నుండి నీ శరణు కోరుతున్నాను.' (బుఖారీ)

965–[7] (متفق عليه) (304/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: إِنَّ فُقَرَاءَ الْمُهَاجِرِيْنَ أَتَوْا رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم فَقَالُوْا: قَدْ ذَهَبَ أَهْلُ الدُّثُوْرِ بِالدَّرَجَاتِ الْعُلَى وَالنَّعِيْمِ الْمُقِيْمِ. فَقَالَ: وَمَا ذَاكَ قَالُوْا يُصَلُّوْنَ كَمَا نُصَلِّيْ وَيَصُوْمُوْنَ كَمَا نَصُوْمُ وَيَتَصَدَّقُوْنَ وَلَا نَتَصَدَّقُ وَيُعْتِقُوْنَ وَلَا نُعْتِقُ. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَفَلَا أُعَلِّمُكُمْ شَيْئًا تُدْرِكُوْنَ بِهِ مَنْ سَبَقَكُمْ وَتَسْبِقُوْنَ بِهِ مَنْ بَعْدَكُمْ وَلَا يَكُوْنَ أَحَدٌ أَفْضَلَ مِنْكُمْ إِلَّا مَنْ صَنَعَ مِثْلَ مَا صَنَعْتُمْ". قَالُوْا بَلَى يَا رَسُوْلَ اللهِ قَالَ: "تُسَبِّحُوْنَ وَتُكَبِّرُوْنَ وَتَحْمَدُوْنَ دُبُرَ كُلِّ صَلَاةٍ ثَلَاثًا وَّثَلَاثِيْنَ مَرَّةً". قَالَ أَبُوْ صَالِحٍ: فَرَجَعَ فُقَرَاءُ الْمُهَاجِرِيْنَ إِلَى رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. فَقَالُوْا سَمِعَ إِخْوَانُنَا أَهْلُ الْأَمْوَالِ بِمَا فَعَلْنَا فَفَعَلُوْا مِثْلَهُ. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "ذَلِكَ فَضْلُ اللهِ يُؤْتِيْهِ مَنْ يَّشَاءُ". وَلَيْسَ قَوْلُ أَبِيْ صَالِحٍ إِلَى آخِرِهِ إِلَّا عِنْدَ مُسْلِمٍ.

وَفِيْ رِوَايَةٍ لِّلْبُخَارِيِّ: "تُسَبِّحُوْنَ فِيْ دُبُرِ كُلِّ صَلَاةٍ عَشْرًا وَتَحْمَدُوْنَ عَشْرًا وَتُكَبِّرُوْنَ عَشْرًا". بَدْلَ ثَلَاثًا وَثَلَاثِيْنَ.

965. (7) [1/304-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: పేద ముహాజిరీన్లు ప్రవక్త (స) వద్దకు వచ్చి, "ధనవంతులు ఉన్నత స్థానాలు, స్వర్గ అనుగ్రహాలు పొందారు," అని అన్నారు. అప్పుడు ప్రవక్త(స) "అదెలా," అని అన్నారు. దానికి వారు, "మేము నమా'జు చదివినట్టే వారూ నమా'జు చదువుతారు. మేము ఉపవాసం

ఉన్నట్టే వారూ ఉపవాసం ఉంటారు. కాని వారు ధన వంతులు కావటం వల్ల దానధర్మాలు చేస్తారు. 'జకాత్ చెల్లిస్తారు. కాని మేము పేదరికం వల్ల దానధర్మాలు చేయలేం. వాళ్ళు బానిసలను విడుదల చేస్తారు. మేము చేయలేము," అని అన్నారు. అప్పుడు ప్రవక్త (స), "నేను మీకు ఎలాంటి విషయం తెలుపుతా నంటే, ఒకవేళ మీరు ఆచరించసాగితే, వారికంటే ముందు అయిపోతారు. మీరు మీ పూర్వీకులను, మీ తర్వాత వచ్చేవారిని అధిగమిస్తారు. మీకంటే ఉన్నతులు ఎవరూ ఉండరు. అయితే మీలా ఆచరించినవారు తప్ప." దానికి వారు, "సరే, ఓ ప్రవక్తా! తెలుపండి," అని అన్నారు. అప్పుడు ప్రవక్త (స), "మీరు ప్రతి నమా'జు తరువాత 33 సార్లు సుబ్‌హానల్లాహ్, 33 సార్లు అల్లాహు అక్బర్, 33 సార్లు అల్‌హమ్‌దులిల్లాహ్, అని పలకండి," అని హితబోధ చేశారు. ఆ పేద ముహాజిర్లు మళ్ళీ ప్రవక్త (స) వద్దకు వచ్చి, "ఓ ప్రవక్తా! ఆ సోదర ధనవంతులు మీరు మాకు నేర్పిన దు'ఆ విని, వారు కూడా దాన్ని చదవసాగారు. మరి వాళ్ళు మేము సమానం అయిపోయాము. దానధర్మాల వల్ల వాళ్ళు మమ్మల్ని అధిగమించారు." అది విని ప్రవక్త (స), "ఇది అల్లాహ్ దయ, తాను కోరిన వారికి ప్రసాదిస్తాడు," అని అన్నారు. (బు'ఖారీ, ముస్లిమ్)

బు'ఖారీ కొన్ని ఉల్లేఖనాల్లో 33 సార్లుకు బదులు 10 సార్లు అని ఉంది.

966–[8] (صحيح) (305/1)

وَعَنْ كَعْبِ بْنِ عُجْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مُعَقِّبَاتٌ لَا يُخِيْبُ قَائِلُهُنَّ أَوْ فَاعِلُهُنَّ دُبُرِ كُلِّ صَلَاةٍ مَّكْتُوْبَةٍ: ثَلَاثٌ وَثَلَاثُوْنَ تَسْبِيْحَةً ثَلَاثٌ وَثَلَاثُوْنَ تَحْمِيْدَةً وَأَرْبَعٌ وَثَلَاثُوْنَ تَكْبِيْرَةً". رَوَاهُ مُسْلِمٌ.

966. (8) [1/305-దృఢం]

క'అబ్ బిన్ 'ఉజ్ర (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, 'ఈ కొన్ని వచనాలు ఉన్నాయి, వీటిని నమా'జు తర్వాత పలికిన వారికి పుణ్యమే పుణ్యం లభిస్తుంది. ఏమాత్రం నిరాశ కలుగదు. "33 సార్లు సుబ్‌హానల్లాహ్, 33 సార్లు అల్‌హమ్‌దులిల్లాహ్, 34 సార్లు అల్లాహు అక్బర్." (ముస్లిమ్)

967–[9] (صحيح) (305/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ سَبَّحَ اللهُ فِيْ دُبُرِ كُلِّ صَلَاةٍ ثَلَاثًا وَثَلَاثِيْنَ وَحَمِدَ اللهُ ثَلَاثًا وَّثَلَاثِيْنَ وَكَبَّرَ اللهُ ثَلَاثًا وَثَلَاثِيْنَ فَتِلْكَ تِسْعَةٌ وَّتِسْعُوْنَ. وَقَالَ تَمَامُ الْمِائَةِ: "لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيْرٌ". غُفِرَتْ خَطَايَاهُ وَإِنْ كَانَتْ مِثْلَ زَبَدِ الْبَحْرِ. رَوَاهُ مُسْلِمٌ.

967. (9) [1/305-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, 'ప్రతి విధి నమాజుల తర్వాత: "33 సార్లు సుబ్‌హానల్లాహ్, 33 సార్లు అల్‌హమ్‌దులిల్లాహ్, 33 సార్లు అల్లాహు అక్బర్, ఒకసారి: 'లా ఇలాహ ఇల్లల్లాహు వ'హ్‌దహు లాషరీకలహు, లహుల్ ముల్కు వలహుల్ 'హమ్‌దు, వహువ 'అలాకుల్లి షయ్యిన్ ఖదీర్' ". పఠించిన వ్యక్తి పాపాలన్నీ క్షమించ బడతాయి. ఒకవేళ సముద్రంపై నురుగుకు సమానంగా ఉన్నాసరే. [169] (ముస్లిమ్)

---

169) వివరణ-967: వీటి సంఖ్య యొక్క పరమార్థం అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకే తెలియాలి. మనం కేవలం ఆజ్ఞాపాలన చేయాలి. వీటి సంఖ్య ప్రకారం చదువుతూ ఉండాలి. చేతివ్రేళ్ళ ద్వారా లెక్కపెట్టటమే ఉత్తమం. ఆధునిక యుగంలో చిత్తశుద్ధితో త'స్‌బీ'హ్ హారం ద్వారా కూడా లెక్కపెట్టవచ్చు. 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) తన చేతి వ్రేళ్ళ ద్వారా త'స్‌బీ'హ్ లెక్కపెట్టడం నేను చూశాను. చేతి వ్రేళ్ళ ద్వారా చదవమని ఆదేశించారు. (తిర్మిజి')

యసీర (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఓ స్త్రీలారా! మీరు 'సుబ్'హానల్లాహ్, లా ఇలాహ ఇల్లల్లాహ్, సుబ్'హానల్ మలికిల్ ఖుద్దూస్,' తప్పనిసరిగా పఠిస్తూ ఉండండి. వాటిని చేతివ్రేళ్ళ ద్వారా లెక్కపెడుతూ ఉండండి. తీర్పుదినం నాడు ఈ వ్రేళ్ళను అడగటం జరుగుతుంది, అవి మాట్లాడేందుకు వాటికి నోరు ప్రసాదించటం జరుగుతుంది, వీటి నుండి ఏమరు పాటుకు గురికారాదు, లేకపోతే దైవకారుణ్యానికి దూరమవుతారు,' అని హెచ్చరించారు. ఈ రెండు 'హదీసు'ల ద్వారా

వ్రేళ్ళతో లెక్కపెట్టాలని తెలిసింది. ఇదే ఉత్తమమైన పద్ధతి. కాని ఒకవేళ త'స్‌బీ'హ్ గింజల ద్వారా, ఖర్జూరం గింజల ద్వారా, కంకర రాళ్ళ ద్వారా లెక్కపెట్టుకుంటే అభ్యంతరం ఏమీ లేదు. ఎందుకంటే కొందరు ప్రవక్త అనుచరుల్లోని స్త్రీలు ఇలా చేసి ఉన్నారు. ప్రవక్త (స) వారిని వారించలేదు.

'సఫియ్యహ్ (ర) కథనం: నా వద్దకు ప్రవక్త (స) వచ్చారు. అప్పుడు నా వద్ద 4000 గింజలు ఉన్నాయి. వాటి ద్వారా త'స్‌బీ'హ్ చదువుతున్నాను. అప్పుడు ప్రవక్త (స), 'ఇంతకంటే మంచి పద్ధతి చూపెట్టనా,' అని అన్నారు. దానికి నేను, 'తప్పకుండా చూపెట్టండి,' అని అన్నాను. అప్పుడు ప్రవక్త (స) "సుబ్'హానల్లాహి 'అదద 'ఖల్‌ఖిహి" అని పలుకు,' అని అన్నారు.

స'అద్ బిన్ అబి వఖ్ఖాస్ (ర) కథనం: నేను ప్రవక్త (స) వెంట ఒక ఆమె ఇంటికి వెళ్ళాను. ఆమె ముందు గింజలు లేదా కంకరరాళ్ళు ఉన్నాయి. వాటి ద్వారా సుబ్'హానల్లాహ్, సుబ్'హానల్లాహ్ అని పఠిస్తున్నారు. అప్పుడు ప్రవక్త (స), 'నీకు ఇంతకంటే సులువైన ఉత్తమమైన పద్ధతి చూపెట్టనా, "సుబ్‌హానల్లాహి అదద 'ఖల్‌ఖిహి," పఠించు, అని అన్నారు. (తిర్మిజి')

ఈ రెండు 'హదీసు'ల ద్వారా గింజల ద్వారా, కంకరరాళ్ళ ద్వారా, ప్రస్తుత త'స్‌బీ'హ్ ద్వారా, త'స్‌బీ'హ్ లెక్క పెట్టటం ధర్మసమ్మతమే. ఎందుకంటే లెక్కపెట్టటానికి వ్రేళ్ళు, గింజలు, కంకరరాళ్ళు అన్నీ సమాన పాత్ర పోషిస్తాయి. ఇందులో ఎటువంటి తేడా లేదు. ప్రవక్త (స) ఆ ఇద్దరు స్త్రీలను గింజల ద్వారా కంకరరాళ్ళ ద్వారా త'స్‌బీ'హ్ చదువుతుండగా చూసి వారించలేదు. వారించక పోవడం ద్వారా ధర్మసమ్మతమని తెలు స్తుంది. ఉత్తమమైనదాన్ని సూచించడం ధర్మ సమ్మతమైన దానికి విరుద్ధం కాదు. అనుచరుల్లో అనేక మంది గింజలపై తస్బీహ్ చదివినట్టు ఆధారాలు ఉన్నాయి. ఇమామ్ అ'హ్మద్ కితాబుజ్జిహద్ లో ఇలా ఉల్లేఖించరు, ప్రవక్త(స) విడుదల చేసిన బానిస అబూ సఫియ్యహ్ కోసం ఒక చర్మం పరుపు పరచబడేది. ఆ తరువాత ఒక కుండ తీసుకు రాబడేది. అందులో కంకర రాళ్ళు ఉండేవి. మధ్యాహ్నం వరకు వాటి ద్వారా తస్బీహ్ చదవబడేది, తరువాత దాన్ని ఎత్తివేసే వారు. "జుహ్ర్ నమా'జు అయిన తరువాత మళ్ళీ దానిపై తస్బీహ్ సాయంత్రం వరకు చదివేవారు. ఇంకా, సఅద్ బిన్ అబి వఖ్ఖాస్ కంకర రాళ్ళపై తస్బీహ్ చదివేవారని దేలమీలో ఉంది. తబఖాతు ఇబ్ను స'అద్ లో ఫాతిమహ్ బిన్తె 'హుసైన్ బిన్ 'అలీ సమూహంగా కూర్చోని దారం ద్వారా తస్బీహ్ చదివేవారని ఉంది. ఇంకా 'అబ్దుల్లాహ్ బిన్ అ'హ్మద్ జవాయిదుజ్జిహద్ లో అబూ హురైరహ్ వద్ద ఒక దారం ఉండేదని, అందులో 2000 ముడులు ఉండేవని, వాటి ద్వారా తస్బీహ్ చదివి పడుకునే వారని ఉంది. ఇమామ్ అ'హ్మద్, జిహద్ లో అబూ దర్దా వద్ద సంచి ఉండేదని, అందులో అజ్వ ఖర్జూరపు గింజలు నిండి ఉండేవని, ఫజ్ర్ నమా'జు తరువాత వాటిపై తస్బీహ్ చదివే వారని, అంటే ప్రతి గింజపై తస్బీహ్ చదివే వారని, చివరికి అవన్నీ అయిపోయేవని పేర్కొన్నారు. ఇబ్ను స'అద్ లో, అబూ హురైరహ్ వద్ద చాలా అధిక సంఖ్యలో గింజలు ఉండేవని, వాటిపై అతను తస్బీహ్ చదివేవారని ఉంది. దైలమీ ముస్నదుల్ ఫిర్ దౌస్ లో, 'అలీ(ర) తస్బీహ్ దైవ స్మరణకు చాలా ఉత్తమమైన మార్గమని చెప్పారని పేర్కొన్నారు. సుయూతీ, తన పుస్తకం ఫతావాలో ఇటు వంటి అనేక సంఘటనలు, ఆధారాలు చేర్చారు. చివరిలో ఏ తరంలోనూ ఎవ్వరూ గింజలపై, కంకర రాళ్ళపై తస్బీహ్ చదవటాన్ని వ్యతిరేకించలేదని, పైగా చాలా మంది వీటిపైనే తస్బీహ్ చదివే రని, అసహ్యంగా భావించే వారు కారని పేర్కొన్నారు. ఏది ఏమైనా వ్రేళ్ళద్వారా, గింజలద్వారా, కంకరరాళ్ళ ద్వారా ముడులద్వారా త'స్‌బీ'హ్ చదవవచ్చును. ఇందులో ఎటువంటి అభ్యంతరం లేదు. అయితే వాస్తవం అల్లాహ్ కే తెలుసు.

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

968–[10] (حسن) (305/1)

وَعَنْ أَبِيْ أُمَامَةَ قَالَ: قِيْلَ: يَا رَسُوْلَ اللهِ أَيُّ الدُّعَاءِ أَسْمَعُ؟ قَالَ: "جَوْفُ اللَّيْلِ الْآخِرِ وَدُبُرِ الصَّلَوَاتِ الْمَكْتُوْبَاتِ". رَوَاهُ التِّرْمِذِيُّ.

968. (10) [1/305-ప్రామాణికం]

అబూ ఉమామహ్ (ర) కథనం: ప్రవక్త (స)ను, 'ఓ ప్రవక్తా! ఏ సమయంలో దు'ఆ తప్పకుండా స్వీకరించబడుతుంది,' అని ప్రశ్నించడం జరిగింది. దానికి ప్రవక్త (స), 'రాత్రి మధ్య భాగంలో, రాత్రి చివరి భాగానికి ముందు. ఇంకా విధి నమా'జుల తర్వాత,' అని సమాధానం ఇచ్చారు. (తిర్మిజి')

969–[11] (صحيح) (306/1)

وَعَنْ عُقْبَةَ بْنِ عَامِرٍ قَالَ: أَمَرَنِيْ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم أَنْ أَقْرَأَ بِالْمُعَوِّذَاتِ فِيْ دُبُرِ كُلِّ صَلَاةٍ. رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَالْبَيْهَقِيُّ فِي الدَّعْوَاتِ الْكَبِيْرِ.

969. (11) [1/306-దృఢం]

'ఉఖ్బ బిన్ 'ఆమిర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రతి విధి నమా'జుల తర్వాత ము'అవిజ్జా'త్ లను పఠించమని ఆదేశించారు. అంటే సూరహ్ ఫలఖ్ (113), సూరహ్ నాస్ (114). ('అ'హ్మద్, అబూ దావూ'ద్, నసాయి', బైహఖీ-ద'అవాతిల్ కబీర్)

970–[12] (حسن) (306/1)

وَعَنْ أَنَسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَأَنْ أَقْعُدَ مَعَ قَوْمٍ يَّذْكُرُوْنَ اللهَ مِنْ صَلَاةِ الْغَدَاةِ حَتَّى تَطْلُعَ الشَّمْسُ أَحَبُّ إِلَيَّ مِنْ أَنْ أُعْتِقَ أَرْبَعَةً مِّنْ وُلْدِ إِسْمَاعِيْلَ وَلَأَنْ أَقْعُدَ مَعَ قَوْمٍ يَذْكُرُوْنَ اللهَ مِنْ صَلَاةِ الْعَصْرِ إِلَى أَنْ تَغْرُبَ الشَّمْسُ أَحَبُّ إِلَيَّ مِنْ أَنْ أُعْتِقَ أَرْبَعَةً". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

970. (12) [1/306-ప్రామాణికం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, 'ఫజ్ర్ నమా'జు నుండి సూర్యోదయం అయ్యేవరకు దైవ స్మరణలో ఉన్న వారితో కలసి కూర్చోవటం, నాలుగు ఇస్మాయీలీ బానిసలను విడుదల చేయటం కంటే శ్రేష్ఠమైనది. అదేవిధంగా అస్ర్ నమా'జు నుండి సూర్యాస్తమయం వరకు దైవస్మరణలో ఉన్న వారితో కలసి కూర్చోవటం, నాలుగు అరబీ, ఇస్మాయీలీ బానిసలను విడుదలచేయటం కంటే శ్రేష్ఠమైనది. [170] (అబూ దావూద్)

971–[13] (حسن) (306/1)

وَعَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ صَلَّى الْفَجْرَ فِيْ جَمَاعَةٍ ثُمَّ قَعَدَ يَذْكُرُ اللهَ حَتَّى تَطْلُعَ الشَّمْسُ ثُمَّ صَلَّى رَكْعَتَيْنِ كَانَتْ لَهُ كَأَجْرِ حَجَّةٍ وَّعُمْرَةٍ". قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "تَامَّةٍ تَامَّةٍ تَامَّةٍ". رَوَاهُ التِّرْمِذِيُّ.

971. (13) [1/306-ప్రామాణికం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఫజ్ర్ నమా'జును సామూహికంగా ఆచరించి, సూర్యోదయం అయ్యేవరకు కూర్చొని అల్లాహ్(త) స్మరణచేసి, సూర్యోదయం తరువాత రెండు రకాతులు (ఇష్రాఖ్) చదివితే, 'హజ్జ్ మరియు ఉమ్ర్ల పుణ్యం లభిస్తుంది. పరిపూర్ణంగా లభిస్తుంది అని మూడుసార్లు అన్నారు." [171] (తిర్మిజి')

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

972–[14] (ضعيف) (306/1)

عَنِ الْأَزْرَقِ بْنِ قَيْسٍ قَالَ: صَلَّى بِنَا إِمَامٌ لَنَا يُكْنَى أَبَا رِمْثَةَ. قَالَ صَلَّيْتُ هَذِهِ الصَّلَاةَ أَوْ مِثْلَ هَذِهِ الصَّلَاةَ مَعَ رسول الله صلى الله عليه وسلم. قَالَ: وَكَانَ أَبُوْ بَكْرٍ وَعُمَرُ يَقُوْمَانِ فِي الصَّفِّ الْمُقَدَّمِ عَنْ يَمِيْنِهِ وَكَانَ رَجُلٌ قَدْ شَهِدَ التَّكْبِيْرَةَ الْأُوْلَى مِنَ الصَّلَاةِ فَصَلَّى نَبِيُّ اللهِ صلى الله عليه وسلم. ثُمَّ سَلَّمَ عَنْ يَّمِيْنِهِ وَعَنْ يَّسَارِهِ حَتَّى رَأَيْنَا بَيَاضَ خَدَّيْهِ. ثُمَّ انْفَتَلَ كَانْفِتَالِ أَبِيْ رِمْثَةَ. يَعْنِيْ نَفْسَهُ فَقَامَ الرَّجُلُ الَّذِيْ أَدْرَكَ مَعَهُ التَّكْبِيْرَةَ الْأُوْلَى مِنَ الصَّلَاةِ يَشْفَعُ فَوَثَبَ إِلَيْهِ عُمَرُ. فَأَخَذَ بِمَنْكِبَيْهِ فَهَزَّهُ. ثُمَّ قَالَ اِجْلِسْ فَإِنَّهُ لَمْ يَهْلِكْ أَهْلُ الْكِتَابِ إِلَّا أَنَّهُ لَمْ يَكُنْ بَيْنَ صَلَاتِهِمْ فَصْلٌ. فَرَفَعَ النَّبِيُّ صلى الله عليه وسلم بَصَرَهُ. فَقَالَ: "أَصَابَ اللهُ بِكَ يَا ابْنَ الْخَطَّابِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

972. (14) [1/306-బలహీనం]

అజ్రఖ్ బిన్ ఖైస్ (ర) కథనం: మా ఇమాము అబూ రిమ్సా' మాకు నమా'జు చదివించారు. నమా'జు తర్వాత ఈ నమా'జు లేదా ఇటువంటి నమా'జును నేను ప్రవక్త (స)తో కలసి చదివాను. ఆ నమా'జులో అబూ బకర్ (ర), 'ఉమర్ (ర) ఉన్నారు. వీరు మొదటి పంక్తిలో ప్రవక్త (స)కు కుడి ప్రక్కల నిలబడ్డారు. మరోవ్యక్తి మొదటి తక్బీర్ నుండి ఆ నమా'జులో ఉన్నాడు. ప్రవక్త (స) నమా'జు చదివించి, కుడి, ఎడమలు సలామ్ పలికారు. చివరికి మేము ప్రవక్త (స) బుగ్గల తెల్లదనాన్ని చూశాము. ఆ

---

170) వివరణ-970: ఈ 'హదీసు'ల ద్వారా ఈ రెండు సమయాల్లో సామూహికంగా నమా'జు చదివి దైవస్మరణలో గడపటం గురించి చాలా ప్రాధాన్యత ఉందని తెలిసింది.

171) వివరణ-971: ఈ 'హదీసు' ద్వారా **ఇష్రాఖ్** నమా'జు ప్రాధాన్యత తెలుస్తుంది. దీన్ని సూర్యోదయం తరువాత చదవాలి. అదే విధంగా సూర్యుడు వాలడానికి (మిట్ట మధ్యాన్నంకు) ముందు చదివే నమా'జును **చాష్త్** నమా'జు అంటారు. దీనికి కూడా చాలా ప్రాధాన్యత ఉంది.

తరువాత ప్రవక్త (స) తిరిగారు. మొదటి తక్‌బీర్ నుండి ఉన్న వ్యక్తి సలామ్ పలికిన తరువాత రెండు రకాతులు చదవడానికి నిలబడ్డాడు. అది చూచి వెంటనే 'ఉమర్ (ర) అతనితోపాటు నిలబడి, అతని రెండు భుజాలను పట్టుకొని కదిలించి, కూర్చో, ఫర్ద్ మరియు నఫిల్ నమా'జుల్లో కొంత తేడా ఉంచక పోవటం వల్లనే గ్రంథప్రజలు నాశనం అయ్యారు,' అని అన్నారు. అది విన్న ప్రవక్త (స) వాళ్ళవైపు చూసి, 'ఉమర్‌ను అల్లాహ్ సరైన విషయం వైపుకు నిర్దేశించాడు అని అన్నారు. [172] (అబూ దావూ'ద్)

973–[15] (صحيح) (307/1)

وَعَنْ زَيْدِ بْنِ ثَابِتٍ قَالَ: أُمِرْنَا أَنْ نُسَبِّحَ فِيْ دُبُرِ كُلِّ صَلَاةٍ ثَلَاثًا وَّثَلَاثِيْنَ وَنَحْمِدُ ثَلَاثًا وَثَلَاثِيْنَ وَنُكَبِّرُ أَرْبَعًا وَثَلَاثِيْنَ. فَأُتِيَ رَجُلٌ فِيْ الْمَنَامِ مِنَ الْأَنْصَارِ فَقِيْلَ لَهُ: أَمَرَكُمْ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم أَنْ تُسَبِّحُوْا فِيْ دُبُرِ كُلِّ صَلَاةٍ كَذَا وَكَذَا. قَالَ الْأَنْصَارِيُّ فِيْ مَنَامِهِ: نَعَمْ. قَالَ: فَاجْعَلُوْهَا خَمْسًا وَّعِشْرِيْنَ خَمْسًا وَّعِشْرِيْنَ وَاجْعَلُوْا فِيْهَا التَّهْلِيْلَ فَلَمَّا أَصْبَحَ غَدَا عَلَى النَّبِيِّ صلى الله عليه وسلم. فَأَخْبَرَهُ. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "فَافْعَلُوْا". رَوَاهُ أَحْمَدُ وَالنَّسَائِيُّ وَالدَّارِمِيُّ.

973. (15) [1/307-దృఢం]

'జైద్ బిన్ సా'బిత్ (ర) కథనం: మమ్మల్ని ప్రతి విధి నమా'జు తర్వాత 33 సార్లు సుబ్‌హానల్లాహ్, 33 సార్లు అల్‌హమ్‌దులిల్లాహ్, 34 సార్లు అల్లాహు అక్బర్ పలకాలని ఆదేశించడం జరిగింది. మేము ఇలాగే చేసేవాళ్ళం. ఒక అ'న్సారీ కలలో ఇలా చూశాడు, 'ఒక వ్యక్తి అతన్ని ప్రవక్త (స) మిమ్మల్ని నమా'జు తర్వాత ఈ విధంగా త'స్‌బీ'హ్ చదవమన్నారా?' అని అడిగాడు. అ'న్సారీ అవునని,' సమా ధానం ఇచ్చాడు. దానికి ఆ వ్యక్తి నువ్వు 33సార్లకు బదులు, 25 సార్లు పఠించి, దీనికి తోడు '**లాయిలాహ ఇల్లల్లాహ్**'ను 25 సార్లు కూడా, చదవటాన్ని చేర్చుకో,' అని అన్నాడు. ఉదయం ఆ అ'న్సారీ ప్రవక్త (స) వద్దకు వచ్చి, తన కల గురించి విన్నవించుకున్నాడు. దానికి ప్రవక్త (స) నువ్వు దీన్ని ఆచరించు,' అని అన్నారు. [173] ('అ'హ్మద్, నసాయి', దార్మీ)

974–[16] (موضوع) (308/1)

وَعَنْ عَلِيٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم عَلَى أَعْوَادِ الْمِنْبَرِ يَقُوْلُ: "مَنْ قَرَأَ آيَةَ الْكُرْسِيِّ فِيْ دُبُرِ كُلِّ صَلَاةٍ لَمْ يَمْنَعْهُ مِنْ دُخُوْلِ الْجَنَّةِ إِلَّا الْمَوْتُ وَمَنْ قَرَأَهَا حِيْنَ يَأْخُذُ مَضْجَعَهُ آمِنَهُ اللهُ عَلَى دَارِهِ وَدَارِ جَارِهِ وَأَهْلِ دُوَيْرَاتٍ حَوْلَهُ". رَوَاهُ الْبَيْهَقِيُّ فِيْ شُعَبِ الْإِيْمَانِ. وَقَالَ إِسْنَادُهُ ضَعِيْفٌ.

974. (16) [1/308-కల్పితం]

'అలీ (ర) కథనం: నేను ప్రవక్త (స)ను ఈ కట్టె మెంబరుపై ఇలా ప్రవచిస్తూ ఉండగా విన్నాను, 'ప్రతి విధి నమా'జు తర్వాత ఆయతుల్ కుర్‌సీ చదివే వ్యక్తి స్వర్గంలో ప్రవేశించటానికి మరణం తప్ప మరేదీ ఆపలేదు. (అంటే మరణం తరువాత మాత్రమే స్వర్గంలో ప్రవేశిస్తాడు). అదేవిధంగా ప్రతిరోజు రాత్రి పడుకున్నప్పుడు ఆయతుల్ కుర్‌సీ చదివే వ్యక్తి ఇరుగు పొరుగు వారిని, చుట్టుప్రక్కల వారిని అందరినీ అల్లాహ్ (త) శాంతిభద్రతలతో ఉంచుతాడు.' (బైహఖీ / ఆధారాలు బలహీనం)

975–[17] (لم تتم دراسته) (308/1)

وَعَنْ عَبْدِ الرَّحْمَنِ بْنِ غَنْمٍ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم أَنَّهُ قَالَ: "مَنْ قَالَ قَبْلَ أَنْ يَّنْصَرِفَ وَيَثْنِيَ رِجْلَيْهِ مِنْ صَلَاةِ الْمَغْرِبِ وَالصُّبْحِ: "لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ بِيَدِهِ الْخَيْرُ يُحْيِيْ وَيُمِيْتُ وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيْرٌ" عَشْرَ مَرَّاتٍ كُتِبَ لَهُ بِكُلِّ وَاحِدَةٍ عَشْرُ حَسَنَاتٍ وَمُحِيَتْ عَنْهُ عَشْرُ سَيِّئَاتٍ وَرُفِعَ لَهُ عَشْرُ دَرَجَاتٍ وَكَانَتْ حِرْزًا مِّنْ كُلِّ مَكْرُوْهٍ وَحِرْزًا مِّنَ الشَّيْطَانِ الرَّجِيْمِ وَلَمْ يَحِلْ لِذَنْبٍ يُدْرِكُهُ إِلَّا الشِّرْكَ وَكَانَ مِنْ أَفْضَلِ النَّاسِ عَمَلًا إِلَّا رَجُلًا يُفَضِّلُهُ يَقُوْلُ أَفْضَلُ مِمَّا قَالَ". رَوَاهُ أَحْمَدُ.

975. (17) [1/308-అపరిశోధితం]

---

172) వివరణ-972: **విధి** అంటే **ఫ'ర్ద్** నమా'జు చదివిన చోట వెంటనే నఫిల్ నమా'జు చదవడం మంచిది కాదని ఈ 'హదీసు' ద్వారా తెలిసింది. కొంతసేపు తర్వాత గాని, మరోచోట గాని చదవాలి.

173) వివరణ-973: కలలో దైవదూత, ప్రవక్త (స) ఇలా అన్నారని పేర్కొన్నాడు. కనుక ఇలా చేయడం కూడా ప్రవక్త (స) సాంప్రదాయమే.

'అబ్దుర్ర'హ్మాన్ బిన్ 'గనమ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, 'నమా'జు చోటు నుండి లేవడానికి ముందు, ఇంకా మ'గ్‌రిబ్ మరియు ఫజ్ర్ నమా'జు తర్వాత వెనుతిరగటానికి ముందు ఈ దు'ఆను 10 సార్లు చదివితే, అతనికి ప్రతి వచనానికి బదులు 10 పుణ్యాలు లిఖించబడతాయి. 10 పాపాలు క్షమించ బడతాయి, 10 స్థానాలు ఉన్నతం చేయబడతాయి. ఇంకా ఆ వచనాలు ప్రతిచెడు నుండి, షై'తాను ప్రేరణల నుండి రక్షణగా ఉంటాయి. షిర్క్ తప్ప మరే పాపం అతన్ని నష్టం కలిగించలేదు. ఇంకా అంతకు మించిన ఆచరణ చేసేవాడెవడూ ఉండడు. అయితే అతని కంటే ఎక్కువసార్లు పలికినవాడు తప్ప. ఆ దు'ఆ ఇది: **"లా ఇలాహ ఇల్లల్లాహు వ'హ్‌దహు లాషరీక లహు లహుల్ ముల్కు వలహుల్ 'హమ్‌దు, బియదిహిల్ 'ఖైరు యుహ్‌యీ వ యుమీతు వహువ అలాకుల్లి షైయిన్ 'ఖదీర్."** (అ'హ్మద్)

976–[18] (ضعيف) (308/1)

وَرَوَى التِّرْمِذِيُّ نَحْوَهُ عَنْ أَبِيْ ذَرٍّ إِلَى قَوْلِهِ: "إِلَّا الشِّرْك" وَلَمْ يَذْكُرْ: "صَلَاةُ الْمَغْرِبِ وَلَا بِيَدِهِ الْخَيْرِ". وَقَالَ: هَذَا حَدِيْثٌ حَسَنٌ صَحِيْحٌ غَرِيْبٌ.

976. (18) [1/308-బలహీనం]

అబూ జ'ర్ ద్వారా తిర్మిజ' ఇదేవిధంగా ఉల్లేఖించారు. అతని వాక్యాలు ఇల్లా షిర్క్ వరకు ఉన్నాయి, మ'గ్రిబ్ నమా'జు గురించి, బియదిహిల్ ఖైర్ పదాన్ని పేర్కొన లేదు. (తిర్మిజ' / ప్రామాణికం, దృఢం, ఏకోల్లేఖనం)

977–[19] (ضعيف) (309/1)

وَعَنْ عُمَرَ بْنِ الْخَطَّابِ رضي الله عَنْه. أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم بَعَثَ بَعْثًا قِبَلَ نَجْدٍ فَغَنِمُوْا غَنَائِمَ كَثِيْرَةً. وَأَسْرَعُوْا الرَّجْعَةَ. فَقَالَ رَجُلٌ مِنَّا لَمْ يَخْرُجْ مَا رَأَيْنَا بَعْثًا أَسْرَعُ رَجْعَةً وَلَا أَفْضَلُ غَنِيْمَةً مِّنْ هَذَا الْبَعْثِ. فَقَالَ النَّبِيُّ صلى الله عليه وسلم: "أَلَا أَدُلُّكُمْ عَلَى قَوْمٍ أَفْضَلُ غَنِيْمَةً وَأَفْضَلُ رَجْعَةً؟ قَوْمًا شَهِدُوْا صَلَاةَ الصُّبْحِ ثُمَّ جَلَسُوْا يَذْكُرُوْنَ اللهَ حَتَّى طَلَعَتِ الشَّمْسُ أُوْلَئِكَ أَسْرَعُ رَجْعَةً وَأَفْضَلُ غَنِيْمَةً". رَوَاهُ التِّرْمِذِيُّ. وَقَالَ هَذَا حَدِيْثٌ غَرِيْبٌ. وَحَمَّادُ بْنُ أَبِيْ حُمَيْدٍ هُوَ ضَعِيْفٌ فِيْ الْحَدِيْثِ.

977. (19) [1/309-బలహీనం]

'ఉమర్ (ర) కథనం: నజ్‌ద్ వైపు ఒక సైన్యాన్ని పంపారు. ఆ సైన్యం విజయం పొంది చాలా యుద్ధ ధనాన్ని పొందింది. ఇంకా చాలా త్వరగా వచ్చింది. ఆ సైన్యంలో వెళ్ళని మాలో ఒక వ్యక్తి, ఇంత త్వరగా ఇంత యుద్ధ ధనాన్నితెచ్చే సైన్యం వంటి సైన్యం నేను చూడనేలేదు,' అని అన్నాడు. అది విన్న ప్రవక్త (స) అత్యధికంగా యుద్ధ ధనాన్ని తీసుకువచ్చే, 'ఇంకా త్వరగా వచ్చే సైన్యం నేను నీకు చూపెట్టనా? అదేమిటంటే ఉదయం ఫజ్ర్ నమా'జుకు 'హాజరై, కూర్చొని సూర్యోదయం వరకు దైవధ్యానం చేస్తూ ఉన్నవారు. వీరే అందరగా తిరిగి వచ్చేవారు, ఇంకా అత్యధికంగా యుద్ధధనం పొందేవారు. అంటే వారికి పరలోక సంపద లభించింది. అదే శాశ్వతంగా ఉంటుంది,' అని అన్నారు. (తిర్మిజ')

=====

19-اَلْعَمَلُ فِيْ الصَّلَاةِ وَمَا يُبَاحُ مِنْهُ

19. నమా'జులో సమ్మత, అసమ్మత విషయాలు

నమా'జులోని ధర్మసమ్మతమైన విషయాలను **ముబా'హాతు**స్సలాహ్ అంటారు. వీటిని చేయటం వల్ల నమా'జుకు ఏ మాత్రం నష్టం కలుగదు, నమా'జు అయిపోతుంది. నమా'జులోని **నిషిద్ధాలు** రెండు రకాలు. (a) కొన్ని పనులు చేయటంవల్ల నమా'జు రద్దవుతుంది, అంటే భంగమవుతుంది. వీటిని ముఫ్సిదాతుస్సలాహ్ అంటారు. కొన్ని పనులు నమా'జులో చేయరాదు. ఒకవేళ చేసినా నమా'జు అయిపోతుంది. కాని పూర్తి ప్రతిఫలం లభించదు. చేసిన వ్యక్తి పాపాత్ముడవుతాడు. ఇటువంటి పనులను, (b) మమ్నూఆతుస్సలాహ్ అంటారు. సౌకర్యం కోసం, భంగపరిచే వాటిని, నిషిద్ధాలను క్రింద పేర్కొనడం జరిగింది.

(a) నమా'జును భంగపరిచేవి (**ముఫ్సిదాత్**) 9. (1) నమా'జులో ఉద్దేశ్యపూర్వకంగా ఇతరులతో మాట్లా డటం. ఒకవేళ మరచి, తెలియక మాట్లాడితే నమా'జు భంగం కాదు, (2) ఉద్దేశ్యపూర్వకంగా

తినటం, త్రాగటం, (3) అకారణంగా ఖిబ్లా వైపు నుండి మరో వైపు తిరగటం, (4) అపరిశుభ్రంగా ఉన్న చోట నమా'జు చేయటం, సజ్దా చేయటం, (5) అకారణంగా నగ్నంగా నమా'జు చదవటం, (6) నోటితో సలాముకు ప్రతి సలాము చేయటం, (7) పగలబడి నవ్వటం, (8) అపానవాయువు, (9) ముక్కు ద్వారా రక్తం కారటం వల్ల వు'దూ భంగమవుతుంది. వు'దూ చేసి మళ్ళీ నమా'జు ప్రారంభించాలి.

(b) నమా'జులో నిషిద్ధాలు (మమ్నూ'ఆత్): ఇవి సుమారు **21** ఉన్నాయి. 1. విధి నమా'జుల్లో అటు ఇటూ మెడ త్రిప్పి చూడ కూడదు. (నఫిల్ నమా'జుల్లో అత్యవసర పరిస్థితుల్లో చూడవచ్చును), 2. ఆవులింత. ఒకవేళ నమా'జులో ఆవులింతలు వస్తే సాధ్యమైనంత వరకు నోటిని మూసే ప్రయత్నం చేయాలి, 3. నమా'జులో ప్రతిసారి సజ్దా చోట ఊదటం, 4. బట్టలకు మట్టి అంటకుండా సర్దుకోవటం, 5. సద్ల్ అంటే వస్త్రాన్ని తలపై వేసి దాని రెండు మూలలు వ్రేలాడ గట్టడం, 6. భుజాలను విప్పి నమా'జు చదవటం, 7. తన బట్టలతో లేదా శరీరంతో ఆడుకోవటం, 8. వెంట్రుకలను ఒకచోట చేర్చి జడవేయటం, 9. కంకరరాళ్ళను సజ్దా స్థానం నుండి తొలగించటం, కష్టంగా ఉంటే ఒకసారి చేయడంలో తప్పులేదు, 10. వ్రేళ్ళు విరచటం. ఒక చేతి వ్రేళ్ళు మరోచేతి వేళ్ళలో దూర్చటం, 11. నడుము లేదా పిరుదుపై చేయి ఉంచడం, 12. కుక్కలా కూర్చోవటం - పిరుదులపై కూర్చోవటం - తొడలను కడుపుతో, గుండెతో కలపటం, మోచేతులను నేలపై పెట్టటం, 13. సజ్దాలో రెండు మణికట్లను పరచుకోవటం. స్త్రీ పురుషులకూ ఇది నిషిద్ధం, 14. అకారణంగా పిరుదులు కాళ్ళు పరచి కూర్చోవటం, 15. ప్రాణుల బొమ్మలు గల వస్త్రాన్ని ధరించిగాని, పరచిగాని నమా'జు చదవటం, 16. సమ్మాఅ. చేతులు బయటికి రాకుండా చాదరు కప్పుకోవటం, 17. నమా'జులో శరీరాన్ని విరుచుకోవటం, 18. పంక్తి వెనుక అకారణంగా ఒంటరిగా నిలబడటం, 19. దు'ఆ చేసినపుడు ఆకాశం వైపు చూడటం, 20. మలమూత్ర విసర్జన అవసరం ఉన్నా నమా'జు చదవటం, 21. పురుషులు చీలమండల కంటే క్రింద వస్త్రాలు వ్రేలాడ గట్టి నమా'జు చదవటం. స్త్రీలు పాదాలతో సహా వస్త్రం కప్పుకొని చదవాలి.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

978–[1] (صحيح) (310/1)

عَنْ مُعَاوِيَةَ بْنِ الْحَكَمِ قَالَ: بَيْنَا أَنَا أُصَلِّيْ مَعَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذْ عَطَسَ رَجُلٌ مِّنَ الْقَوْمِ فَقُلْتُ: يَرْحَمُكَ اللهُ. فَرَمَانِيْ الْقَوْمُ بِأَبْصَارِهِمْ. فَقُلْتُ: وَا ثُكْلَ أُمِيَّاهُ مَا شَأْنُكُمْ تَنْظُرُوْنَ إِلَيَّ. فَجَعَلُوْا يَضْرِبُوْنَ بِأَيْدِيْهِمْ عَلَى أَفْخَاذِهِمْ. فَلَمَّا رَأَيْتُهُمْ يُصَمِّتُوْنَنِيْ لَكِنِّيْ سَكَتُّ فَلَمَّا صَلَّى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فَبِأَبِيْ هُوَ وَأُمِّيْ مَا رَأَيْتُ مُعَلِّمًا قَبْلَهُ وَلَا بَعْدَهُ أَحْسَنَ تَعْلِيْمًا مِّنْهُ فَوَاللهِ مَا كَهَرَنِيْ وَلَا ضَرَبَنِيْ وَلَا شَتَمَنِيْ قَالَ: "إِنَّ هَذِهِ الصَّلَاةَ لَا يَصْلُحُ فِيْهَا شَيْءٌ مِّنْ كَلَامِ النَّاسِ. إِنَّمَا هُوَ التَّسْبِيْحُ وَالتَّكْبِيْرُ وَقَرَاءَةُ الْقُرْآنِ".

أَوْ كَمَا قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم. قُلْتُ: يَا رَسُوْلُ اللهِ إِنِّيْ حَدِيْثُ عَهْدٍ بِجَاهِلِيَّةٍ وَقَدْ جَاءَ اللهُ بِالْإِسْلَامِ. وَإِنَّ مِنَّا رِجَالًا يَأْتُوْنَ الْكُهَّانَ. قَالَ: "فَلَا تَأْتِهِمْ". قُلْتُ: وَمِنَّا رِجَالٌ يَتَطَيَّرُوْنَ. قَالَ: "ذَاكَ شَيْءٌ يَّجِدُوْنَهُ فِيْ صُدُوْرِهِمْ فَلَا يَصُدَّنَّهُمْ". قَالَ: قُلْتُ: وَمِنَّا رِجَالٌ يَّخُطُّوْنَ. قَالَ: "كَانَ نَبِيٌّ مِّنَ الْأَنْبِيَاءِ يَخُطُّ فَمَنْ وَافَقَ خَطَّهُ فَذَاكَ". رَوَاهُ مُسْلِمٌ قَوْلُهُ: لَكِنِّيْ سَكَتُّ هَكَذَا وَجَدْتُ فِيْ صَحِيْحِ مُسْلِمٍ. وَكِتَابِ الْحُمَيْدِيْ وَصَحَّحَ فِيْ "جَامِعِ الْأُصُوْلِ". بِلَفْظِهِ كَذَا فَوْقَ: لَكِنِّيْ.

978. (1) [1/310-దృఢం]

ము'ఆవియహ్ బిన్ 'హకమ్ (ర) కథనం: ప్రవక్త (స)తో కలసి నేను నమా'జు చదువుతున్నాను. అకస్మాత్తుగా ఒక వ్యక్తికి తుమ్ము వచ్చింది. నేనతని తుమ్ముకు సమాధానంగా '**యర్‌హముకల్లాహ్**' అని అన్నాను. అది విని ప్రజలు నా వైపు సూటిగా చూడ సాగారు. అప్పుడు నేను, 'మీ పాడుగాను, మీరు నా వైపు ఎందుకు సూటిగా చూస్తున్నారు,' అని అన్నాను. అప్పుడు ప్రజలు తమ చేతులతో తమ తొడలపై కొట్టసాగారు. అది విని నేను మౌనంగా ఉండి పోయాను. ప్రవక్త (స) నమా'జు ముగించారు. నా

తల్లిదండ్రులు ప్రవక్త (స) కోసం త్యాగం కాను. నేను ప్రవక్త (స)కు ముందుగాని, తర్వాత గాని అతనికంటే ఉత్తమ బోధకుడ్ని చూడలేదు. అల్లాహ్ సాక్షి! ఆ పొరపాటుపై ప్రవక్త (స) నన్ను చివాట్లు పెట్టలేదు, తిట్టలేదు, కొట్టలేదు, అసహ్యించుకోలేదు. కేవలం ఇది నమా'జు, ఇందులో ప్రజలతో మాట్లాడినట్టు మాట్లాడ కూడదు. ఈ నమాజులో త'స్బీ'హ్, తక్బీర్, ఖుర్ఆన్ పఠనం చేయాలి,' అని అన్నారు. అప్పుడు నేను, "ఓ ప్రవక్తా! నేను కొత్త ముస్లిమ్‌ను. నేను అజ్ఞాన కాలానికి చెందినవాడిని. ఇస్లామీయ నియమ నిబంధనలు నాకు తెలియవు. అల్లాహ్(త) ఇప్పుడు మాకు ఇస్లామ్ ధర్మం ప్రసాదించాడు. మేము ఇస్లామ్ స్వీకరించాము. నేను కొన్ని ప్రశ్నలు అడుగుతాను. తమరు సరిగ్గా సమాధానం ఇవ్వండి," అని అన్నాను. '1. మాలో కొందరు జ్యోతిష్కుల వద్దకు వెళుతూ ఉంటారు. వారిని అగోచర విషయాలు అడుగుతూ ఉంటారు,' అని అన్నాను. దానికి ప్రవక్త (స), 'మీరు ఆ జ్యోతిష్కుల వద్దకు వెళ్ళకండి, వారి మాటలనూ నమ్మకండి.' '2. మళ్ళీ నేను కొందరు పక్షులను ఎగురవేస్తారు. అంటే శుభాలను అన్వేషిస్తారు,' అని అన్నాను. దానికి ప్రవక్త (స), 'శుభాశుభాలను భావించటం సరికాదు. చేయదలచుకున్నది చేయండి. లాభనష్టాలు అల్లాహ్ చేతుల్లో ఉన్నాయి,' అని అన్నారు. '3. ఇంకా మాలో కొందరు గీతలు గీసి లాటరీ తీస్తారు,' అని అన్నాను. దానికి ప్రవక్త (స), 'ప్రవక్తల్లో ఒకరు గీత గీసి తెలిపే వారు. ఎవరి గీత అతని గీతకు సమానంగా ఉంటే అలా జరిగేది. కాని ఇప్పుడు ఆ గీతల గురించి ఎవరికీ తెలియదు. అందువల్ల ఇప్పుడు గీతలు గీయడం సరికాదు,' అని అన్నారు. [174] (ముస్లిమ్)

979–[2] (متفق عليه) (311/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُوْدٍ قَالَ: كُنَّا نُسَلِّمُ عَلَى النَّبِيِّ صلى الله عليه وسلم وَهُوَ فِيْ الصَّلَاةِ فَيَرُدُّ عَلَيْنَا. فَلَمَّا رَجَعْنَا مِنْ عِنْدَ النَّجَاشِيْ سَلَّمْنَا عَلَيْهِ فَلَمْ يَرُدَّ عَلَيْنَا. فَقُلْنَا: يَا رَسُوْلَ اللهِ كُنَّا نُسَلِّمُ عَلَيْكَ فِيْ الصَّلَاةِ فَتَرُدُّ عَلَيْنَا. فَقَالَ: إِنَّ فِيْ الصَّلَاةِ لَشُغْلًا".

979. (2) [1/311-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జు చదువుతున్నప్పుడు మేము సలామ్ చేస్తే ప్రవక్త (స) ప్రతిసలామ్ చేసేవారు. కాని మేము హిజ్రత్ చేసి 'హబ్‌షాలోని నజ్జాషీ చక్రవర్తి వద్దకు వెళ్ళి, అక్కడి నుండి తిరిగి వచ్చిన తర్వాత నమా'జులో ఉన్న ప్రవక్త (స)కు సలామ్ చేస్తే, మా సలాముకు ప్రతిసలామ్ చేయలేదు. ఆ తరువాత ప్రవక్త (స)ను తమరు నమా'జులో ప్రతి సలామ్ చేసేవారు, కాని ఇప్పుడు తమరు సమాధానం ఇవ్వలేదు' అని, విన్నవించు కున్నాం. దానికి ప్రవక్త (స), 'ఇప్పుడు నమా'జులో మాట్లాడటం నిషిద్ధం. దానివల్ల నమా'జుకు అంత రాయం కలుగుతుంది. అందువల్లే మీ సలాముకు సమాధానం ఇవ్వలేదు,' అని అన్నారు. కనుక మొదటి ఆదేశాన్ని రెండవ ఆదేశం రద్దుచేసింది. (బు'ఖారీ, ముస్లిమ్)

980–[3] (متفق عليه) (311/1)

وَعَنْ مُعَيْقِيْبٍ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم فِيْ الرَّجُلِ يُسَوِّي التُّرَابَ حَيْثُ يَسْجُدُ؟ قَالَ: "إِنْ كُنْتَ فَاعِلًا فَوَاحِدَةً".

980. (3) [1/311-ఏకీభవితం]

ము'ఐఖీబ్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జులో నమా'జు స్థలంలో మట్టి సరిచేసే ఒక వ్యక్తి గురించి మాట్లాడుతూ, 'ఒకసారి మట్టి సరిచేయవచ్చు, లేదా కంకర రాళ్ళు తొలగించ వచ్చు, నమా'జు చదవ డానికి నేల సరిచేయవచ్చు, కాని అనేకసార్లు కాదు' అని హితబోధచేశారు. (బు'ఖారీ, ముస్లిమ్)

981–[4] (متفق عليه) (311/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: نَهَى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم عَنِ الْخَصْرِ فِيْ الصَّلَاةِ".

981. (4) [1/311-ఏకీభవితం]

174) వివరణ-978: పొరపాటున ఎవరైనా మాట్లాడినా, సలామ్ చేసినా, తుమ్ముకు సమాధానం ఇచ్చినా నమా'జు భంగం కాదు. కాని ఉద్దేశ్యపూర్వకంగా అలా చేయరాదు.

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జులో నడుముపై చేయి పెట్టటాన్ని వారించారు. [175] (బు'ఖారీ, ముస్లిమ్)

982–[5] (متفق عليه) (311/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: سَأَلْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم عَنِ الْاِلْتِفَاتِ فِيْ الصَّلَاةِ فَقَالَ: "هُوَ اخْتِلَاسٌ يَّخْتَلِسُهُ الشَّيْطَانُ مِنْ صَلَاةِ الْعَبْدِ".

982. (5) [1/311-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స)ను నేను నమా'జులో అటూఇటూ చూడవచ్చా,' అని అడిగాను. ఇది దోచుకోవటం అవుతుంది. షై'తాన్ మనిషిని నమా'జు నుండి దోచుకుంటాడు. [176] (బు'ఖారీ, ముస్లిమ్)

983–[6] (صحيح) (311/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَيَنْتَهِيَنَّ أَقْوَامٌ عَنْ رَفْعِهِمْ أَبْصَارَهُمْ عِنْدَ الدُّعَاءِ فِيْ الصَّلَاةِ إِلَى السَّمَاءِ أَوْ لَتُخْطَفَنَّ أَبْصَارُهُمْ". رَوَاهُ مُسْلِمٌ.

983. (6) [1/311-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, 'ప్రజలు నమా'జులో దు'ఆ చేసినపుడు ఆకాశంవైపు చూడకూడదు, లేకపోతే వారి కళ్ళు లాక్కోబడతాయి.' [177] (ముస్లిమ్)

984–[7] (متفق عليه) (312/1)

وَعَنْ أَبِيْ قَتَادَةَ قَالَتْ: رَأَيْتُ النَّبِيَّ صلى الله عليه وسلم يَؤُمُّ النَّاسَ وَأُمَامَةُ بِنْتُ أَبِيْ الْعَاصِ عَلَى عَاتِقِهِ فَإِذَا رَكَعَ وَضَعَهَا وَإِذَا رَفَعَ مِنَ السُّجُوْدِ أَعَادَهَا".

984. (7) [1/312-ఏకీభవితం]

అబూ ఖతాదహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇమామత్ చేస్తున్నప్పుడు ఆయన మనవరాలు ఉమామ బిన్‌తె అబిల్ 'ఆ'స్ (ర) భుజంపై కూర్చోవటం నేను చూశాను. ప్రవక్త (స) రుకూ చేసినపుడు ఉమామను దించేవారు. సజ్దాచేసి నిలబడినపుడు మళ్ళీ ఎత్తుకొని భుజంపై కూర్చోబెట్టుకునే వారు. [178] (బు'ఖారీ, ముస్లిమ్)

985–[8] (صحيح) (312/1)

وَعَنْ أَبِيْ سَعِيْدِ الْخُدْرِيِّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا تَثَاءَبَ أَحَدُكُمْ فَلْيَكْظِمْ مَا اسْتَطَاعَ فَإِنَّ الشَّيْطَانَ يَدْخُلُ". رَوَاهُ مُسْلِمٌ.

985. (8) [1/312-దృఢం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, 'నమా'జులో ఎవరికైనా ఆవులింతవస్తే, సాధ్యమైనంత వరకు దాన్ని ఆపే ప్రయత్నం చేయాలి. ఎందుకంటే షై'తాన్ నోటిలోకి దూరి పోతాడు.' (ముస్లిమ్)

986–[9] (صحيح) (312/1)

---

175) వివరణ-981: ఎందుకంటే దీనివల్ల ఇతర జాతులను అనుకరించినట్టు అవుతుంది.

176) వివరణ-982: అంటే నమా'జులోని భక్తిశ్రద్ధలు లాక్కుంటాడు. ఒకవేళ ఖిబ్లావైపు నుండి ముఖం, గుండె త్రిప్పుకుంటే నమా'జు భంగమవుతుంది. ఎందుకంటే నమా'జులో ఖిబ్లాకు అభిముఖం తప్పనిసరి. ఇంకా ఒకవేళ కంటిసైగతో చూచి ఉంటే నమా'జు మక్రూ అవుతుంది కాని భంగం కాదు. నఫిల్ నమా'జుల్లో కంటిసైగతో చూడటంలో అభ్యంతరం ఏమీ లేదు.

177) వివరణ-983: అంటే నమా'జులో దు'ఆ చేసినపుడు ఆకాశంవైపు చూడరాదు. తలవంచుకొని సజ్దా స్థలంపై చూడాలి. ఒకవేళ ఆ అలవాటును మానుకోకపోతే వారి దృష్టి లాక్కోబడుతుంది. అంటే నమా'జులో ఆకాశం వైపు చూడ కూడదని తెలిసింది.

178) వివరణ-984: **అబుల్ 'ఆ'స్** ప్రవక్త (స) అల్లుడు. **జైనబ్** పెళ్ళి ఆయనతో చేయటం జరిగింది. **ఉమామ** ప్రవక్త (స) మనవరాలు. ప్రవక్త (స) ఆమెను చాలా ప్రేమ, వాత్సల్యంతో ఎత్తుకునేవారు. ఆమె కూడా ప్రవక్త (స)ను వదిలేది కాదు. ప్రవక్త (స) నమా'జు చదివినపుడు, ఉమామ ఆయన దగ్గరే ఉండేది. ఆమె ఏడుస్తుందనే భయంతో ఆమెను తన భుజంపై కూర్చోబెట్టుకునే వారు. రుకూ'లోకి వెళ్ళినపుడు దించేవారు. సజ్దా చేసి నిలబడి నపుడు మళ్ళీ ఎత్తుకునేవారు. స్త్రీలు లేదా పురుషులు ఇలా చేయడం ధర్మసమ్మతమే.

وَفِيْ رِوَايَةِ الْبُخَارِيِّ عَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: "إِذَا تَثَاءَبَ أَحَدُكُمْ فِيْ الصَّلَاةِ فَلْيَكْظِمْ مَا اسْتَطَاعَ وَلَا يَقُلْهَا فَإِنَّمَا ذَلِكُمْ مِنَ الشَّيْطَانِ يَضْحَكُ مِنْهُ".

986. (9) [1/312-దృఢం]

బు'ఖారీలో అబూ హురైరహ్ (ర) కథనం ఇలా ఉంది, 'ఎవరికైనా నమా'జులో ఆవులింత వస్తే, సాధ్యమైనంత వరకు ఆపాలి. 'హా' అని అనకూడదు. ఎందుకంటే ఆవులింత షై'తాన్ వల్ల వస్తుంది. షై'తాన్ దానివల్ల నవ్వుతాడు.[179]

987−[10] (متفق عليه) (312/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ عِفْرِيْتًا مِّنَ الْجِنِّ تَفَلَّتَ الْبَارِحَةَ لِيَقْطَعَ عَلَيَّ صَلَاتِيْ فَأَمْكَنَنِيَ اللهُ مِنْهُ فَأَخَذْتُهُ فَأَرَدْتُ أَنْ أَرْبِطَهُ عَلَى سَارِيَةٍ مِّنْ سَوَارِيِ الْمَسْجِدِ حَتَّى تَنْظُرُوْا إِلَيْهِ كُلُّكُمْ فَذَكَرْتُ دَعْوَةَ أَخِيْ سُلَيْمَانَ: (رَبِّ هَبْ لِيْ مُلْكًا لَا يَنْبَغِيْ لِأَحَدٍ مِّنْ بَعْدِيْ؛) فَرَدَدْتُهُ خَاسِئًا".

987. (10) [1/312-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, 'జిన్నుల్లోని తల తిరిగిన ఒక జిన్ను నిన్నటి రాత్రి నా దగ్గరకు వచ్చాడు. నా నమా'జుకు అంతరాయం కలిగించాలని. అల్లాహ్(త) నాకు వాడిపై ఆధిక్యత ప్రసాదించాడు. నేను వాడిని పట్టుకున్నాను. మస్జిద్‌లో స్తంభాల్లో ఒక స్తంభానికి కట్టివేద్దామని అనుకున్నాను. కాని, సోదరుడు సులైమాన్ (అ) దు'ఆ గుర్తుకు వచ్చింది. - "*రబ్బిహబ్‌లీ ముల్‌కన్, లాయంబ'గీ లి అ'హదిన్ మిన్‌బ'అది*". (సూ. సాద్, **38:35**) -- 'అందువల్ల ఆ తలబిరుసుతనంగల జిన్నును అవమానపరచి వదలివేశాను.'[180] (బు'ఖారీ, ముస్లిమ్)

988−[11] (متفق عليه) (313/1)

179) వివరణ-986: ఆవులింత సాధారణంగా అలసత్వం, సోమరితనం వల్ల వస్తుంది. ఆరాధనలో సోమరితనాన్ని సృష్టించటం షై'తాన్ పనే. ఆవులింత వచ్చినపుడు నోరు తెరచుకుంటుంది. దానివల్ల నోటిలోకి ఈగలు, దోమలు ప్రవేశించే ప్రమాదం ఉంది. నమా'జులో అంతరాయం ఎలా జరిగినా అది షై'తాన్ వల్లే జరుగుతుంది. అందువల్లే ఆవులింత షై'తాన్ తరఫునుండి అనబడింది. ఆవులింత వచ్చినపుడు చేతితో నోరు మూసుకోవాలి.

180) వివరణ-987: సులైమాన్ (అ) దైవప్రవక్త. అల్లాహ్ ఆదేశంపై జిన్నులను, షై'తానులను తన అధీనంలో ఉంచే వారు. అల్లాహ్ **ఆదేశం**: "**మరియు** మేము గాలిని సులైమాన్‌కు వశపరిచాము. దాని ఉదయపు గమనం ఒక నెల రోజుల ప్రయాణాన్ని పూర్తిచేసేది. మరియు దాని సాయంత్రపు గమనం ఒక నెల. మరియు మేము అతని కొరకు రాగి ఊటను ప్రవహింపజేశాము. మరియు అతని ప్రభువు ఆజ్ఞతో, అతని సన్నిధిలో పనిచేసే జిన్నాతులను అతనికి వశపరిచాము. మరియు వారిలో మా ఆజ్ఞను ఉల్లంఘించిన వాడికి ప్రజ్వలించే నరకాగ్ని శిక్షను రుచిచూపుతూ ఉండేవారం. వారు (**జిన్నాతులు**) అతనికి, అతను కోరే పెద్దపెద్ద కట్టడాలను, ప్రతిమలను, గుంటల వంటి పెద్దపెద్ద గంగాళాలను, (తమ స్థానం నుండి) కదిలింపలేని కళాయిలను తయారు చేసేవారు..." (సూ. సబా, **34:12-13**)

"**అతను** ఇలా ప్రార్థించాడు, "ఓ నా ప్రభూ! నన్ను క్షమించు, నా తరువాత మరెవ్వరికీ లభించనటు వంటి సామ్రాజ్యాన్ని నాకు ప్రసాదించు. నిశ్చయంగా నీవే సర్వప్రదుడవు." **అప్పుడు** మేము గాలిని అతనికి వశపరిచాము. అది అతని ఆజ్ఞానుసారంగా అతను కోరిన వైపునకు తగినట్లుగా మెల్లగా వీచేది. మరియు షై'తానులలో (జిన్నాతులలో) నుండి కూడా రకరకాల కట్టడాలు నిర్మించేవాటిని మరియు సముద్రంలో మునిగి (ముత్యాలుతీసేవాటినీ అతనికి వశపరిచి ఉన్నాము). మరికొన్ని సంకెళ్ళతో బంధించబడినవి కూడా ఉండేవి." (సూ. సాద్, **38:35-38**) ఈ ఆయాతుల ద్వారా అల్లాహ్ సులైమాన్ (అ)కు మహిమలు ప్రసాదించాడని, జిన్నులు షై'తానులు కూడా అతని అధీనంలో పనిచేసేవని తెలిసింది. ప్రవక్త (స) ఆ తల బిరుసుతనం గల జిన్నును స్తంభానికి కట్టివేద్దామని అనుకున్నారు. వెంటనే సులైమాన్ (అ) గురించి గుర్తుకు వచ్చి, వాడిని కట్టివేయడం సరికాదని ఉద్దేశ్యం మార్చుకున్నారు. సులైమాన్ (అ) దు'ఆకు వ్యతిరేకం కాకూడదని. దీని ద్వారా జిన్నులను తమ అధీనంలో ఉంచటం సరికాదని తెలిసింది. ఈ 'హదీసు' ద్వారా నమా'జులో ఉన్న వ్యక్తి ఏదైనా వస్తువును పట్టుకుంటే, నమా'జు భంగం కాదని తెలిసింది.

وَعَنْ سَهْلِ بْنِ سَعْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم" مَنْ نَابَهُ شَيْءٌ فِيْ صَلَاتِهِ فَلْيُسَبِّحْ فَإِنَّمَا التَّصْفِيْقُ لِلنِّسَاءِ".

وَفِيْ رِوَايَةٍ: قَالَ: "التَّسْبِيْحُ لِلرِّجَالِ وَالتَّصْفِيْقُ لِلنِّسَاءِ".

988. (11) [1/313-ఏకీభవితం]

సహల్ బిన్ స'అద్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నమా'జు స్థితిలో ఏదైనా సంఘటన జరిగితే, అంటే ఎవరైనా పిలిచినా, ఏదైనా అడిగినా, ఏదైనా మరచిపోయినా, అంటే ఖ'అదహ్ చేయటానికి బదులు నిలబడిపోతే, "**సుబ్‌హా నల్లాహ్**" అని పలకాలి. ఒకవేళ స్త్రీలయితే, చేతితో చప్పుడు చేయాలి.

మరో 'హదీసు'లో పురుషులు సుబ్‌హానల్లాహ్ అని పలకాలని, స్త్రీలు చేతితో చప్పుడుచేయాలని ఉంది. (బు'ఖారీ, ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

989–[12] (حسن) (313/1)

عَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُوْدٍ قَالَ: كُنَّا نُسَلِّمُ عَلَى النَّبِيِّ صلى الله عليه وسلم وَهُوَ فِيْ الصَّلَاةِ قَبْلَ أَنْ نَأْتِيَ أَرْضَ الْحَبَشَةِ فَيَرُدُّ عَلَيْنَا فَلَمَّا رَجَعْنَا مِنْ أَرْضِ الْحَبَشَةِ أَتَيْتُهُ فَوَجَدْتُهُ يُصَلِّيْ فَسَلَّمْتُ عَلَيْهِ فَلَمْ يَرُدَّ عَلَيَّ حَتَّى إِذَا قَضَى صَلَاتَهُ. قَالَ: "إِنَّ اللهَ يُحْدِثُ مِنْ أَمْرِهِ مَا يَشَاءُ وَإِنَّ مِمَّا أَحْدَثَ أَنْ لَا تَتَكَلَّمُوْا فِيْ الصَّلَاةِ". فَرَدَّ عَلَيَّ السَّلَامَ.

989. (12) [1/313-ప్రామాణికం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: 'హబ్‌షహ్ వెళ్ళడానికి ముందు మేము మక్కహ్ లో ప్రవక్త (స) నమా'జు స్థితిలో ఉన్నప్పుడు సలామ్ చేసేవాళ్ళం. ప్రవక్త (స) మా సలాముకు ప్రతిసలామ్ చేసేవారు. అయితే మేము 'హబ్‌షహ్ వలస వెళ్ళి, కొంతకాలం తర్వాత తిరిగివచ్చిన తర్వాత, నేను ప్రవక్త (స) నమా'జు స్థితిలో ఉన్నప్పుడు ఇంతకు ముందులా సలామ్ చేశాను. కాని ప్రవక్త (స) ప్రతి సలామ్ చేయ లేదు. నమా'జు ముగించిన పిదప ప్రవక్త (స) అల్లాహ్ (త) తానుకోరిన, క్రొత్తక్రొత్త ఆదేశాలు ఇస్తుంటాడు, ఇప్పుడు అల్లాహ్(త) క్రొత్త ఆదేశం ఏమిటంటే, నమా'జులో మాట్లాడటం, సలామ్ చేయటం నిషేధించాడు అని పలికి, తర్వాత నా సలాముకు ప్రతి సలాము చేశారు.

990–[13] (حسن) (313/1)

وَقَالَ: "إِنَّمَا الصَّلَاةُ لِقِرَاءَةِ الْقُرْآنِ وَذِكْرِ اللهِ فَإِذَا كُنْتَ فِيْهَا فَلْيَكُنْ ذَلِكَ شَأْنُكَ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

990. (13) [1/313-ప్రామాణికం]

ఇంకా, "నమాజు అంటే ఖుర్ఆన్ పఠించటం, దైవస్మరణ చేయటం. మీరు నమా'జులో ఉంటే మీ స్థితి ఇలాగే ఉండాలి," అని అన్నారు. [181] (అబూ దావూ'ద్)

991–[14] (صحيح) (313/1)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: قُلْتُ لِبِلَالٍ: كَيْفَ كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يَرُدُّ عَلَيْهِمْ حِيْنَ كَانُوْا يُسَلِّمُوْنَ عَلَيْهِ وَهُوَ فِيْ الصَّلَاةِ؟ قَالَ: كَانَ يُشِيْرُ بِيَدِهِ. رَوَاهُ التِّرْمِذِيُّ.

وَفِيْ رِوَايَةِ النَّسَائِيِّ نَحْوَهُ وَعِوَضُ بِلَالٍ صُهَيْبٌ.

991. (14) [1/313-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: నేను బిలాల్ (ర) ను, 'ప్రవక్త (స) నమా'జుస్థితిలో సలామ్‌కు ప్రతిసలామ్ చేసేవారా?' అని అడిగాను. దానికి బిలాల్ (ర) ప్రవక్త (స) నమా'జులో ఉన్నప్పుడు ప్రజలు సలామ్ చేస్తే, చేతిసైగతో ప్రతి సలామ్ చేసేవారని సమాధానం ఇచ్చారు. (తిర్మిజి',నసాయి')

992–[15] (صحيح) (314/1)

وَعَنْ رِفَاعَةَ بْنِ رَافِعٍ قَالَ: صَلَّيْتُ خَلْفَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فَعَطَسْتُ فَقُلْتُ: "الْحَمْدُ للهِ حَمْدًا كَثِيْرًا طَيِّبًا

---

181) వివరణ-990: అంటే ఇస్లామ్ ప్రారంభకాలంలో నమా'జులో మాట్లాడే అనుమతి ఉండేది. తరువాత ఇది రద్దయి పోయింది. ఖుర్ఆన్‌లో ఇలా ఉంది, "ఖూమూ లిల్లాహి ఖానితీన్" (సూ. అల్ బఖరహ్, **2:238**) - 'అల్లాహ్ ముందు భయ-భక్తులతో, వినయ-విధేయతలతో నిలబడండి.' అందువల్ల నమా'జులో ఉన్నప్పుడు ఎవరైనా సలామ్ చేస్తే, ప్రతిసలామ్ చేయకూడదు. చేతిసైగతో ఇవ్వవచ్చు లేదా నమా'జు తర్వాత సమాధానం ఇవ్వాలి.

مُبَارَكًا فِيهِ مُبَارَكًا عَلَيْهِ كَمَا يُحِبُّ رَبُّنَا وَيَرْضَى". فَلَمَّا صَلَّى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم اِنْصَرَفَ فَقَالَ: "مَنِ الْمُتَكَلِّمُ فِي الصَّلَاةِ؟" فَلَمْ يَتَكَلَّمْ أَحَدٌ. ثُمَّ قَالَهَا الثَّانِيَةَ. فَلَمْ يَتَكَلَّمْ أَحَدٌ. ثُمَّ قَالَهَا الثَّالِثَةَ. فَقَالَ رِفَاعَةُ: أَنَا يَا رَسُوْلَ اللهِ. فَقَالَ النَّبِيُّ صلى الله عليه وسلم: "وَالَّذِي نَفْسِي بِيَدِهِ لَقَدْ ابْتَدَرَهَا بِضْعَةٌ وَثَلَاثُوْنَ مَلَكًا أَيُّهُمْ يَصْعَدُ بِهَا". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ

992. (15) [1/314-దృఢం]

రిఫాఅ'హ్ బిన్ రా'ఫె (ర) కథనం: ప్రవక్త(స) వెనుక నేను నమా'జు చదివాను. నమా'జులో నాకు తుమ్ము వచ్చింది. నేను తుమ్మి, "అల్'హమ్‌దులిల్లాహి 'హమ్‌దన్, కసీ'రన్, 'తయ్యిబన్ ముబారకన్ ఫీహ్, ముబారకన్ అలైహి, కమా యుహిబ్బు రబ్బునా వ యర్'దా." -- 'పరిశుద్ధమైన, శుభకరమైన స్తోత్రాలు అల్లాహ్ కొరకే. ఆయన అభిలషించేవి, సంతోషించేవి.'

ప్రవక్త (స) నమా'జు పూర్తయిన తర్వాత ముఖ్తదీల వైపు తిరిగి, 'నమా'జులో ఇలా ఎవరన్నారు,' అని అడిగారు. ఎవరూ మాట్లాడలేదు. ప్రవక్త (స) మూడుసార్లు అడిగారు. ఎవరూ మాట్లాడ లేదు. మూడవసారి అడిగిన తర్వాత రిఫాఅ, 'ఓ ప్రవక్తా! నేనన్నాను,' అని అన్నాను. అప్పుడు ప్రవక్త (స), 'ఎవరిచేతిలో నా ప్రాణం ఉందో ఆయన సాక్షి! 30 కంటే అధిక దైవదూతలు ఈ వచనాల్ని తీసుకు వెళ్ళ డానికి, ఎవరు ముందు తీసుకొని వెళదామని పోటీపడ్డారు,' అని అన్నారు. [182] (తిర్మిజి', అబూ దావూ'ద్, నసాయి')

994–[17] (صحيح) (314/1)

وَعَنْ كَعْبِ بْنِ عُجْرَةَ قَالَ قَالَ: رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا تَوَضَّأَ أَحَدُكُمْ فَأَحْسَنَ وُضُوْءَهُ ثُمَّ خَرَجَ عَامِدًا إِلَى الْمَسْجِدِ فَلَا يُشَبِّكَنَّ بَيْنَ أَصَابِعِهِ فَإِنَّهُ فِي الصَّلَاةِ". رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ وَالدَّارِمِيُّ.

994. (17) [1/314-దృఢం]

క'అబ్ బిన్ 'ఉజ్ర (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, 'మీలో ఎవరైనా చక్కగా వు'దూ చేసి, నమా'జు చదివే ఉద్దేశ్యంతో మస్జిద్ వైపు నడచినపుడు వ్రేళ్ళమధ్య వ్రేళ్ళుపెట్టి నడవరాదు. ఎందుకంటే అతడు నమా'జులో ఉన్నాడు.' [183] (అ'హ్మద్, అబూ దావూ'ద్, తిర్మిజి', నసాయి', దార్మి)

995–[18] (ضعيف) (315/1)

وَعَنْ أَبِي ذَرٍّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا يَزَالُ اللهُ عز وجل مُقْبِلًا عَلَى الْعَبْدِ وَهُوَ فِي صَلَاتِهِ مَا لَمْ يَلْتَفِتْ. فَإِذَا الْتَفَتَ انْصَرَفَ عَنْهُ. رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَالدَّارِمِيُّ.

995. (18) [1/315-బలహీనం]

అబూ జ'ర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "దాసుడు భక్తిశ్రద్ధలతో, వినయ-విధేయతలతో అటూ ఇటూ చూడకుండా నమా'జు చదువు తున్నంత సేపు అల్లాహ్ తన దృష్టిని కేంద్రీకరించి ఉంటాడు. ఒకవేళ అటూ ఇటూ చూడటం ప్రారంభిస్తే అల్లాహ్ తన దృష్టిని మరల్చుకుంటాడు." (అ'హ్మద్, అబూ దావూ'ద్, నసాయి', దార్మి)

---

182) వివరణ-992: ఈ వచనాలు స్వీకరించబడ్డాయి. దీని ద్వారా తెలిసిన విషయం ఏమిటంటే, నమా'జులో తుమ్ము వచ్చి, ఈ వచనాలు పలికితే నమా'జుకు ఏమాత్రం అంతరాయం కలుగదు.

183) వివరణ-994: అంటే పరిపూర్ణంగా వు'దూ చేయాలి. వ్రేళ్ళను వ్రేళ్ళమధ్య పెట్టి నడవరాదు. ఎందుకంటే అతడు నమా'జులో ఉన్నట్టే నమా'జులో అది నిషిద్ధం.

وَعَنْ عَدِيِّ بْنِ ثَابِتٍ عَنْ أَبِيهِ عَنْ جَدِّهِ رَفَعَهُ قَالَ: "اَلْعُطَاسُ وَالنُّعَاسُ وَالتَّثَاؤُبُ فِي الصَّلَاةِ وَالْحَيْضُ وَالْقَيْءُ وَالرُّعَافُ مِنَ الشَّيْطَانِ". رَوَاهُ التِّرْمِذِيُّ.

999. (22) [1/315-బలహీనం]

'అదీ బిన్ సా'బిత్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నమా'జ్‌లో తుమ్ము, కునుకు, ఆవులింత, బహిష్టు, ముక్కు నుండి రక్తం కారటం, వాంతి షై'తాన్ వల్లే వస్తాయి." [184] (తిర్మిజి')

1000–[23] (صحيح) (316/1)

وَعَنْ مُطَرِّفِ بْنِ عَبْدِ اللهِ بْنِ الشِّخِّيْرِ عَنْ أَبِيهِ قَالَ: أَتَيْتُ النَّبِيَّ صلى الله عليه وسلم وَهُوَ يُصَلِّي وَلِجَوْفِهِ أَزِيْزٌ كَأَزِيْزِ الْمِرْجَلِ يَعْنِي: يَبْكِي.

وَفِي رِوَايَةٍ قَالَ: رَأَيْتُ النَّبِيَّ صلى الله عليه وسلم يُصَلِّي وَفِي صَدْرِهِ أَزِيْزٌ كَأَزِيْزِ الرَّحَا مِنَ الْبُكَاءِ. رَوَاهُ أَحْمَدُ وَرَوَى النَّسَائِيُّ الرِّوَايَةَ الْأُوْلَى وَأَبُوْ دَاوُدَ الثَّانِيَةَ.

1000. (23) [1/316-దృఢం]

ము'తర్రిఫ్ బిన్ 'అబ్దుల్లాహ్ బిన్ అష్ష'ఖ్ఖిరి తన తండ్రి ద్వారా ఉల్లేఖనం: నేను ప్రవక్త(స) వద్దకు వెళ్ళాను. అప్పుడు ప్రవక్త (స) నమా'జు చదువుతున్నారు. ప్రవక్త (స) శరీరం నుండి కుండ ఉడికినట్లు శబ్దం వస్తూ ఉంది. అంటే ప్రవక్త (స) దైవభీతితో ఏడుస్తున్నారు.

మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది, "నేను ప్రవక్త (స)ను నమా'జు చదువుతూ ఉండటం చూశాను. ప్రవక్త (స)లో నుండి ఏడుస్తున్నట్టు శబ్దం వస్తుంది. పిండి మరలో నుండి వచ్చినట్టు." [185] (అ'హ్మద్, నసాయి', అబూ దావూ'ద్)

1001–[24] (ضعيف) (316/1)

وَعَنْ أَبِي ذَرٍّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا قَامَ أَحَدُكُمْ إِلَى الصَّلَاةِ فَلَا يَمْسَحِ الْحَصَى فَإِنَّ الرَّحْمَةَ تُوَاجِهُهُ". رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهْ.

996–[19] (ضعيف) (315/1)

وَعَنْ أَنَسٍ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم قَالَ: "يَا أَنَس اجْعَلْ بَصَرَكَ حِيْثُ تَسْجُدُ". رَوَاهُ الْبَيْهَقِيُّ فِي سُنَنِهِ الْكَبِيْرِ مِنْ طَرِيْقِ الْحَسَنِ عَنْ أَنَسٍ يَرْفَعُهُ.

996. (19) [1/315-బలహీనం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఓ అనస్! నమా'జులో నీవు నీ దృష్టిని సజ్దా చేసేచోట కేంద్రీకరించి ఉంచు." (బైహఖీ-సునన్ కబీరహ్ / సహచరుని ప్రోక్తం)

997–[20] (ضعيف) (315/1)

وَعَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "يَا بُنَيَّ إِيَّاكَ وَالْاِلْتِفَاتَ فِي الصَّلَاةِ. فَإِنَّ الْاِلْتِفَاتَ فِي الصَّلَاةِ هَلَكَةٌ. فَإِنْ كَانَ لَابُدَّ فَفِي التَّطَوُّعِ لَا فِي الْفَرِيْضَةِ". رَوَاهُ التِّرْمِذِيُّ.

997. (20) [1/315-బలహీనం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) నాతో ఇలా అన్నారు, ఓ కుమారా! నీవు నమా'జులో అటూ ఇటూ చూడకుండా జాగ్రత్తగా ఉండు. ఎందుకంటే నమా'జులో అటూఇటూ చూడటం వల్ల వినాశనం చుట్టుకుంటుంది. అవసరం అనుకుంటే నఫిల్ నమా'జుల్లో చూడవచ్చును. విధినమా'జుల్లో కాదు. (తిర్మిజి')

998–[21] (صحيح) (315/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ رضي الله عَنْهُمَا قَالَ: إِنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم كَانَ يَلْحَظُ فِي الصَّلَاةِ يَمِيْنًا وَشِمَالًا وَلَا يَلْوِي عُنُقَهُ خَلْفَ ظَهْرِهِ. رَوَاهُ التِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ.

998. (21) [1/315-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జులో అప్పుడప్పుడూ, అత్యావసరపరిస్థితుల్లో కుడి, ఎడమ ప్రక్కల చూచే వారు. కాని మెడను వీపువైపు త్రిప్పే వారు కాదు. అంటే గుండెభాగం, మెడ త్రిప్పేవారు కారు. (తిర్మిజి', నసాయి')

999–[22] (ضعيف) (315/1)

184) వివరణ-999: వీటివల్ల షై'తాన్ సంతోషిస్తాడు. నమా'జులో అంతరాయం కలుగుతుంది. అందువల్లే వీటికి మూలం షై'తాన్ అని పేర్కొనడం జరిగింది.

185) వివరణ-1000: నమా'జులో దైవభీతివల్ల ఏడిస్తే నమా'జు భంగం కాదు.

1001. (24) [1/316-బలహీనం]

అబూ జ'ర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీలో ఎవరైనా నమా'జు చదవడానికి నిలబడితే, కంకర రాళ్లను చేతితో ముట్టుకోకూడదు, తొలగించ కూడదు. ఎందుకంటే దైవకారుణ్యం అతని ముందు ఉంటుంది." (అ'హ్మద్, తిర్మిజి', అబూ దావూ'ద్, నసాయి', ఇబ్నె మాజహ్)

1002 [25] (ضعيف) (316/1)

وَعَنْ أُمِّ سَلَمَةَ قَالَتْ: رَأَى النَّبِيُّ صلى الله عليه وسلم غُلَامًا لَنَا يُقَالُ لَهُ: أَفْلَحُ إِذَا سَجَدَ نَفَخَ. فَقَالَ: "يَا أَفْلَحُ تَرِّبْ وَجْهَكَ". رَوَاهُ التِّرْمِذِيُّ.

1002. (25) [1/316-బలహీనం]

ఉమ్మె సలమహ్ (ర) కథనం: ప్రవక్త (స) మా సేవకుడు అఫ్ల'హ్ సజ్దా చేసినపుడు సజ్దా స్థానంలో ఊది సజ్దా చేస్తుండగా చూశారు. అప్పుడు ప్రవక్త (స), ఓ అఫ్ల'హ్! నీ పాడుగాను, ఊదకు, నుదురు, ముక్కులకు మట్టి తగలని, అది దీనత్వానికి చిహ్నం,' అని అన్నారు. (తిర్మిజి')

1003 [26] (منكر) (316/1)

وَعَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلْاِخْتِصَارُ فِيْ الصَّلَاةِ رَاحَةُ أَهْلِ النَّارِ". رَوَاهُ فِيْ شَرْحِ السُّنَّةِ.

1003. (26) [1/316-తిరస్కృతం]

ఇబ్నె 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నమా'జులో ప్రక్కలపై చేయిపెట్టడం నరకవాసుల అలవాటు." [186] (షర్'హుస్సున్నహ్)

1004 [27] (صحيح) (317/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اُقْتُلُوا الْأَسْوَدَيْنِ فِيْ الصَّلَاةِ الْحَيَّةَ وَالْعَقْرَبَ". رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَلِلنَّسَائِيِّ مَعْنَاهُ.

186) వివరణ-1003: అంటే నరకవాసులు నరకంలో ఎల్లప్పుడూ బంధించబడి ఉంటారు. ఒక్కోసారి విశ్రాంతి తీసుకోవటానికి నడుముపై చేయిపెట్టుకుంటారు. అందువల్ల నమా'జులో నడుముపై చేయిపెట్టకూడదని వారించడం జరిగింది.

1004. (27) [1/317-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "తేలును, పామును నమా'జులోనైనా చంపివేయండి." (అ'హ్మద్, అబూదావూ'ద్, తిర్మిజి', నసాయి')

1005 [28] (صحيح) (317/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُصَلِّيْ تَطَوُّعًا. وَالْبَابُ عَلَيْهِ مُغْلَقٌ فَجِئْتُ فَاسْتَفْتَحْتُ فَمَشَى فَفَتَحَ لِيْ ثُمَّ رَجَعَ إِلَى مُصَلَّاهُ وَذَكَرَتْ أَنَّ الْبَابَ كَانَ فِيْ الْقِبْلَةِ. رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَرَوَى النَّسَائِيُّ نَحْوَهُ.

1005. (28) [1/317-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) తలుపులు మూసుకొని లోపల నఫిల్ నమా'జు చదివేవారు. నేను బయట నుండి వచ్చి తెరవమంటే ప్రవక్త (స) తలుపు వద్దకు నడచి వచ్చి తలుపు తెరచి మళ్ళీ నమా'జు చదివే చోటుకు వెళ్ళిపోయే వారు. తలుపు ఖిబ్లా వైపు ఉండేది. [187] (అ'హ్మద్, అబూ దావూ'ద్, తిర్మిజి', నసాయి')

1006 [29] (ضعيف) (317/1)

وعَنْ طَلْقِ بْنِ عَلِيٍّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا فَسَا أَحَدُكُمْ فِيْ الصَّلَاةِ فَلْيَنْصَرِفْ فَلْيَتَوَضَّأْ وَلْيُعِدِ الصَّلَاةَ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَرَوَى التِّرْمِذِيُّ مَعَ زِيَادَةٍ وَنُقْصَانٍ.

1006. (29) [1/317-బలహీనం]

'తల్ఖ్ బిన్ 'అలీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నమా'జులో ఉన్నప్పుడు అపాన వాయువు వెలువడితే, నమాజు నుండి తిరిగి వెళ్ళి వెంటనే వు'దూచేసి నమా'జు ను మళ్ళీచదవాలి." [188] (అబూ దావూ'ద్, తిర్మిజి')

187) వివరణ-1005: నమా'జులో ఉన్న వ్యక్తి తలుపు తెరవటానికి రెండు, మూడు అడుగులు నడిస్తే నమా'జు భంగం కాదు అని తెలిసింది. అయితే ఖిబ్లా వైపే ఉండాలి. ప్రవక్త(స) తలుపు తెరవటానికి వచ్చి, తలుపు తెరచి వెనుక అడుగులు వేస్తూ నమా'జు చదివే స్థలానికి చేరుకునే వారు. అయితే తలనుగాని శరీరాన్నిగాని త్రిప్పేవారుకారు.

188) వివరణ-1006: అపాన వాయువు వెలువడితే, వు'దూ భంగం అవుతుంది. నమా'జులో అపాన వాయువు

1007 [30] (صحيح) (318/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا أَنَّهَا قَالَتْ: قَالَ النَّبِيُّ صلى الله عليه وسلم: "إِذَا أَحْدَثَ أَحَدُكُمْ فِيْ صَلَاتِهِ فَلْيَأْخُذْ بِأَنْفِهِ ثُمَّ لْيَنْصَرِفْ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1007. (30) [1/318-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నమా'జులో వు'దూ భంగమైతే తన ముక్కు పట్టుకొని వెళ్ళి వు'జూ చేసిరావాలి." [189] (అబూ దావూ'ద్)

1008 [31] (ضعيف) (318/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرٍو قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا أَحْدَثَ أَحَدُكُمْ وَقَدْ جَلَسَ فِيْ آخِرِ صَلَاتِهِ قَبْلَ أَنْ يُّسَلِّمَ فَقَدْ جَازَتْ صَلَاتُهُ". رَوَاهُ التِّرْمِذِيُّ وَقَالَ: هَذَا حَدِيْثٌ إِسْنَادُهُ لَيْسَ بِالْقَوِيِّ وَقَدِ اضْطَرَبُوْا فِيْ إِسْنَادِهِ.

1008. (31) [1/318-బలహీనం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నమా'జులో అపాన వాయువు వెలువ డడం వల్ల వు'జూ భంగమయితే, సలామ్ పలకటానికి ముందు కూర్చొని ఉంటే, అతని నమా'జు అయిపో తుంది." (తిర్మిజ' / ఆధారాలు దృఢమైనవి కావు)

అయితే ఇది ప్రామాణికమైన 'హదీసు' కాదు. దీని పరంపర అసంతృప్తికరంగా ఉంది. అంటే ఇది బలహీనమైన 'హదీసు'.

'స'హీ'హ్ బు'ఖారీలో "నమా'జులో వు'దూ భంగ మైతే, వు'దూ చేసివచ్చి మళ్ళీ నమా'జు చదవాలి" అని ఉంది.

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

1009 [32] (حسن) (318/1)

عَنْ أَبِيْ هُرَيْرَةَ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم خَرَجَ إِلَى الصَّلَاةِ فَلَمَّا كَبَّرَ انْصَرَفَ وَأَوْمَأَ إِلَيْهِمْ أَنْ كَمَا كُنْتُمْ. ثُمَّ خَرَجَ فَاغْتَسَلَ ثُمَّ جَاءَ وَرَأْسُهُ يُقْطِرُ. فَصَلَّى بِهِمْ. فَلَمَّا صَلَّى قَالَ: "إِنِّيْ كُنْتُ جُنُبًا فَنَسِيْتُ أَنْ أَغْتَسِلَ". رَوَاهُ أَحْمَدُ.

1009. (32) [1/318-ప్రామాణికం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జు కోసం వెళ్ళారు. తక్‌బీరె త'హ్రీమ పలకటానికి ముందు, "నేను అశుద్ధంగా ఉన్నానని గుర్తుకు వచ్చింది. ముఖ్తదీలకు మీరు ఇలాగే ఉండండని సైగచేసి బయటకు వెళ్ళారు. స్నానం చేసి తిరిగి వచ్చారు. అప్పుడు తల నుండి నీళ్ళు కారుతున్నాయి. ప్రవక్త (స) నమా'జు చదివించారు. నమా'జు తర్వాత, "అప్పుడు నేను అశుద్ధంగా ఉన్నాను. స్నానం చేయటం మరచిపోయాను. తక్‌బీరె త'హ్రీమ సమయంలో నాకు గుర్తుకు వచ్చింది. స్నానం చేయటానికి వెళ్ళాను," అని అన్నారు. (అ'హ్మద్)

1010 [33] (صحيح مرسل) (319/1)

وَرَوَى مَالِكٌ عَنْ عَطَاءِ بْنِ يَسَارٍ نَحْوَهُ مُرْسَلًا.

1010. (33) [1/319-దృఢ **తాబయీ** ప్రోక్తం]

దీనిని మాలిక్, 'అ'తా'బిన్ యసార్ ద్వారా కూడా ఉల్లేఖించారు.

1011 [34] (حسن) (319/1)

وَعَنْ جَابِرٍ قَالَ: كُنْتُ أُصَلِّيْ الظُّهْرَ مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فَآخُذُ قَبْضَةً مِّنَ الْحَصَى لِتَبْرُدَ فِيْ كَفِّي أَضَعُهَا لِجَبْهَتِيْ أَسْجُدُ عَلَيْهَا لِشِدَّةِ الْحَرِّ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَرَوَى النَّسَائِيُّ نَحْوَهُ.

1011. (34) [1/319-ప్రామాణికం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స)తో కలసి నేను "జుహ్ర్ నమా'జు చదివేవాడిని. ఒక పిడికెడు కంకర రాళ్ళు చేత్తో తీసుకునే వాడిని. అవి చల్లబడితే, సజ్దా చేసే చోట వాటిని ఉంచి సజ్దా చేసేవాడిని. (అబూ దావూ'ద్, నసాయి')

వెలువడితే వెళ్ళి వు'దూ చేసిరావాలి. ఈ మధ్య మాట్లాడితే నమా'జును మొదటి నుండి చదవాలి. ఒకవేళ మాట్లాడక పోతే వదలిన దగ్గరి నుండి పూర్తిచేయాలి.

189) వివరణ-1007: ముక్కు పట్టుకోవటం వల్ల లాభం ఏమిటంటే, ప్రజలు ముక్కు నుండి రక్తం కారుతుందని అనుకుంటారు. పంక్తి నుండి వెళ్ళడానికి దారి ఇస్తారు.

1012 [35] (صحيح) (319/1)

وَعَنْ أَبِي الدَّرْدَاءِ قَالَ: قَامَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فَسَمِعْنَاهُ يَقُوْلُ: "أَعُوْذُ بِاللهِ مِنْكَ" ثُمَّ قَالَ: "أَلْعَنُكَ بِلَعْنَةِ اللهِ" ثَلَاثًا. وَبَسَطَ يَدَهُ كَأَنَّهُ يَتَنَاوَلُ شَيْئًا فَلَمَّا فَرَغَ مِنَ الصَّلَاةِ. قُلْنَا يَا رَسُوْلَ اللهِ قَدْ سَمِعْنَاكَ تَقُوْلُ فِي الصَّلَاةِ شَيْئًا لَمْ نَسْمَعْكَ تَقُوْلُهُ قَبْلَ ذَلِكَ. وَرَأَيْنَاكَ بَسَطْتَّ يَدَكَ. قَالَ: "إِنَّ عَدُوَّ اللهِ إِبْلِيْسَ جَاءَ بِشِهَابٍ مِّنْ نَارٍ لِيَجْعَلَهُ فِيْ وَجْهِيْ. فَقُلْتُ أَعُوْذُ بِاللهِ مِنْكَ ثَلَاثَ مَرَّاتٍ. ثُمَّ قُلْتُ: أَلْعَنُكَ بِلَعْنَةِ اللهِ التَّامَّةِ. فَلَمْ يَسْتَأْخِرْ ثَلَاثَ مَرَّاتٍ. ثُمَّ أَرَدْتُّ أَخْذَهُ. وَاللهِ لَوْلَا دَعْوَةُ أَخِيْنَا سُلَيْمَانَ لَأَصْبَحَ مُوْثَقًا يَّلْعَبُ بِهِ وِلْدَانُ أَهْلِ الْمَدِيْنَةِ. رَوَاهُ مُسْلِمٌ.

1012. (35) [1/319-దృఢం]

అబూ దర్‌దా' (ర) కథనం: ఒకసారి ప్రవక్త (స) నమా'జు చదవడానికి నిలబడ్డారు. నమా'జు చదివించడం ప్రారంభించారు. నమా'జు స్థితిలోనే ప్రవక్త (స) ఇలా పలకడం విన్నాను, "అ'ఊజుబిల్లాహి మిన్‌క," -- 'నేను నీ నుండి అల్లాహ్ శరణు కోరుతున్నాను.' ఆ తరువాత, "అల్ 'అనుక బి ల'అన తిల్లాహి" -- 'నిన్ను అల్లాహ్ శాపం ద్వారా శపిస్తున్నాను'. ఇలా మూడుసార్లు అన్నారు. ఆ తరువాత తన చేతిని ముందుకు చాచారు. అంటే ఏదో వస్తువును పట్టుకోవటానికి ప్రయత్నించినట్టు. నమా'జు ముగించిన తరువాత, మేము, 'ఓ ప్రవక్తా! ఈ రోజు నమా'జులో ఇంతకు ముందు ఎన్నడూ విననటువంటి విషయాన్ని విన్నాము. ఇంకా చేయి చాచి ఏదో అందుకుంటున్నట్టు చూశాము,' అని విన్నవించుకున్నాము. అప్పుడు ప్రవక్త (స) నేను నమా'జుకు నిలబడినప్పుడు అల్లాహ్ శత్రువు అగ్ని కణాన్ని తీసుకొని నా ముందు ప్రత్యక్షమయ్యాడు. నా ముఖం మీద విసరబోయాడు. దాన్నుండి రక్షించుకోవ డానికి మూడుసార్లు "అ'ఊజు'బిల్లాహి" మరియు "అల్'అనుక బి ల'అనతిల్లాహి" అని పలికాను. కాని వెనక్కి తగ్గలేదు. అప్పుడు నేను వాడిని పట్టు కుందామని, పట్టుకొని స్తంభానికి కట్టివేద్దామని అను కున్నాను. అల్లాహ్ సాక్షి! సులైమాన్ (అ) దు'ఆను గౌరవించకుంటే, వాడిని కట్టివేసే వాడిని. ఉదయం వరకు బంధించబడి ఉండేవాడు. మదీనహ్ పిల్లలు వాడితో ఆడుకునేవారు,' అని అన్నారు.[190] (ముస్లిమ్)

1013 [36] (صحيح) (319/1)

وَعَنْ نَافِعٍ قَالَ: إِنَّ عَبْدَ اللهِ بْنِ عُمَرَ مَرَّ عَلَى رَجُلٍ وَهُوَ يُصَلِّيْ فَسَلَّمَ عَلَيْهِ فَرَدَّ الرَّجُلُ كَلَامًا فَرَجَعَ إِلَيْهِ عَبْدِ اللهِ بْنِ عُمَرَ. فَقَالَ لَهُ: إِذَا سَلَّمَ عَلَى أَحَدُكُمْ وَهُوَ يُصَلِّيْ فَلَا يَتَكَلَّمْ وَلْيُشِرْ بِيَدِهِ. رَوَاهُ مَالِكٌ.

1013. (36) [1/319-దృఢం]

నా'ఫె (ర) కథనం: 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) నమా'జు చదువుతున్న ఒక వ్యక్తి ప్రక్క నుండి వెళ్ళడం జరిగింది. 'అబ్దుల్లాహ్ అతనికి సలామ్ చేసారు. నమా'జ్ స్థితిలో ఆ వ్యక్తి సలామ్‌కు ప్రతి సలామ్ చేశాడు. అది విన్న 'అబ్దుల్లాహ్ తిరిగి వచ్చి, 'నమా'జు స్థితిలో ఉన్న వ్యక్తి సలామ్ చేస్తే, అతడు నోటితో సలామ్ చేయకూడదు, చేతి సైగతో సలామ్ చేయాలి,' అని అన్నారు. (మువ'త్తా ఇమామ్ మాలిక్)

=====

20- بَابُ السَّهْوِ

20. నమాజులో మరుపు, పొరపాటు

సహూ అంటే మరచిపోవటం, ఏమరుపాటుకు గురి కావటం. అంటే ఒక్కోసారి రెండు రకాతులు చదివామా, మూడు రకా'తులు చదివామా అనేది మరచిపోతాము. ఒక్కోసారి కొంతభాగం మరచి పోతాము. దానివల్ల నమా'జులో లోపం సంభవిస్తుంది.

190) వివరణ-1012: ఒకవేళ నమా'జులో షై'తాన్ కీడు నుండి రక్షణ పొందటానికి "అ'ఊజుబిల్లాహ్" లేదా "అల్'అనుక బి ల'అనతిల్లాహి" అని అనటంలో అభ్యంతరం లేదని తెలిసింది.

ఆ లోపాన్ని పూర్తిచేయటానికి **రెండు అదనపు** సజ్దాలు చేయాలి. ఈ అదనపు సజ్దాలను సజ్దా సహ్‌వ్ అంటారు. మరిచి తప్పనిసరి విధిని వదలివేసినా, ముఖ్య విధిని ముందూ, వెనుక చేసినా, ఒకటి కంటే ఎక్కువ సార్లు చేసినా సజ్దా సహ్‌వ్ తప్పనిసరి అవుతుంది. వీటన్నిటి వివరాలు, సాక్ష్యాధారాలను క్రింద పేర్కొనడం జరిగింది.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1014 [1] (متفق عليه) (320/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ أَحَدَكُمْ إِذَا قَامَ يُصَلِّي جَاءَهُ الشَّيْطَانُ فَلَبَسَ عَلَيْهِ حَتَّى لَايَدْرِيْ كَمْ صَلَّى؟ فَإِذَا وَجَدَ ذَلِكَ أَحَدُكُمْ فَلْيَسْجُدْ سَجْدَتَيْنِ وَهُوَ جَالِسٌ".

1014. (1) [1/320-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీలో ఎవరైనా నమా'జుకు నిలబడినపుడు, షై'తాన్ నమా'జులో అనుమానానికి గురిచేస్తాడు. దానివల్ల ఎన్ని రకా'తులు చదివింది మరచిపోతాడు. మీలో ఎవరికైనా ఇలాంటి పరిస్థితి ఏర్పడితే, కూర్చొని రెండు సజ్దాలు చేసుకోవాలి." [191] (బు'ఖారీ, ముస్లిమ్)

1015 [2] (صحيح) (320/1)

وَعَنْ عَطَاءِ بْنِ يَسَارٍ وَعَنْ أَبِيْ سَعِيْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا شَكَّ أَحَدُكُمْ فِيْ صَلَاتِهِ فَلَمْ يَدْرِ كَمْ صَلَّى ثَلَاثًا أَمْ أَرْبَعًا فَلْيَطْرَحِ الشَّكَّ وَلْيَبْنِ عَلَى مَا اسْتَيْقَنَ ثُمَّ يَسْجُدُ سَجْدَتَيْنِ قَبْلَ أَنْ يُّسَلِّمَ فَإِنْ كَانَ صَلَّى خَمْسًا شَفَعْنَ لَهُ صَلَاتَهُ. وَإِنْ كَانَ صَلَّى إِتْمَامًا لِّأَرْبَعٍ كَانَتَا تَرْغِيْمًا لِلشَّيْطَانِ". رَوَاهُ مُسْلِمٌ وَرَوَاهُ مَالِكٌ عَنْ عَطَاءٍ مُرْسَلًا. وَفِيْ رِوَايَتِهِ: "شَفَّعَهَا بِهَاتَيْنِ السَّجْدَتَيْنِ".

1015. (2) [1/320-దృఢం]

'అ'తా'బిన్ యసార్ మరియు అబూ స'యీద్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీలో ఎవరికైనా నమా'జులో అనుమానం వచ్చి, ఎన్ని రకా'తులు చదివానో అనేది తెలియక పోతే, అంటే మూడు రకాతులు లేదా నాలుగు రకాతులు, అనుమానాన్ని దూరం చేసి ఒక నిర్ధారణకు రావాలి. 3 లేదా నాలుగులో అయితే మూడును నిర్ధారించుకోవాలి. దానిపై ఒక రకా'తు చదివి అత్య 'హియ్యాత్, దరూద్ చదివి సలామ్ పలకటానికి ముందు రెండు సజ్దా సహూలు చేయాలి. ఒకవేళ 5 రకాతులు చదివి ఉంటే ఈ రెండు సజ్దాలు దాన్ని 6 చేసివేస్తాయి. 4 ఫర్జ్, 2 నఫిల్ అయిపోతాయి. ఒకవేళ 4 రకాతులు చదివి ఉంటే, ఈ రెండు సజ్దాలు షై'తాన్‌ను అవమానానికి గురిచేస్తాయి. (ముస్లిమ్, ము'అత్తా ఇమామ్ మాలిక్)

1016 [3] (متفق عليه) (320/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُوْدٍ: أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم صَلَّى الظُّهْرَ خَمْسًا فَقِيْلَ لَهُ: أَزِيْدُ فِيْ الصَّلَاةِ؟ فَقَالَ: "وَمَا ذَاكَ؟" قَالُوْا: صَلَّيْتَ خَمْسًا. فَسَجَدَ سَجْدَتَيْنِ بَعْدَمَا سَلَّمَ.

---

191) వివరణ-1014: నమా'జులో సాధారణంగా షై'తాన్ ఆలోచనలకు గురిచేస్తూ ఉంటాడు. దానివల్ల ఏమరు పాటుకు గురికావటం జరుగుతుంది. ఎన్ని రకాతులు చదివాము అనేది మరచిపోతాము. ఒక్కోసారి ముఖ్య విధులను కూడా మరచి పోవటం జరుగుతుంది. ఆ అనుమానాన్ని దూరం చేసి, ఒక నిర్ధారణకు వచ్చి, చివరిలో రెండు సహూసజ్దాలు చేసుకోవాలి. అంటే ఒకటి, రెండులో అనుమానం ఉంటే ఒకటిగా నిర్ధారించుకోవాలి. రెండు మూడులో అనుమానం ఉంటే రెండుగా భావించాలి. మూడు నాలుగులో అనుమానం ఉంటే మూడుగా నిర్ధారించుకోవాలి. ఒక రకాతు చదివి రెండు సహూ సజ్దాలు చేయాలి. ఒకవేళ ఎవరైనా నాలుగు రకాతుల నమా'జును రెండు రకాతులు చదివి 4 అనుకొని సలామ్ పలికితే, గుర్తుకువచ్చిన తర్వాత రెండు రకాతులు చదివి, రెండు సహూ సజ్దాలు చేసి సలామ్ పలకాలి. ఒకవేళ ఎవరైనా 4కు బదులు 5 రకాతులు చదివితే చివరగా రెండు సహూ సజ్దాలు చేయాలి. ఈ రెండు సజ్దాలు ఒక రకాతుగా మారి 6 రకాతులు అయిపోతాయి. 4 ఫ'ర్ద్, రెండు నఫిల్. ఒకవేళ అతడు 4 రకాతులు చదివి ఉంటే, ఈ రెండు సజ్దాలు షై'తాన్‌కు అవమానానికి గురిచేస్తాయి.

وَفِيْ رِوَايَةٍ: قَالَ: "إِنَّمَا أَنَا بَشَرٌ مِّثْلُكُمْ أَنْسى كَمَا تَنْسَوْنَ فَإِذَا نَسِيْتُ فَذَكِّرُوْنِيْ. وَإِذَا شَكَّ أَحَدُكُمْ فِيْ صَلَاتِهِ فَلْيَتَحَرَّ الصَّوَابَ فَلْيُتِمَّ عَلَيْهِ ثُمَّ لِيُسَلِّمْ ثُمَّ يَسْجُدُ سَجْدَتَيْنِ".

1016. (3) [1/320-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స) "జుహ్ర్ నమా'జులో మరచి 5 రకా'తులు చదివించారు. అనంతరం నమా'జులో మార్పు వచ్చిందా అని విన్నవించుకోవటం జరిగింది. దానికి ప్రవక్త (స), 'అసలు విషయం ఏమిటి?' అని అడిగారు. దానికి అనుచరులు, 'తమరు 5 రకాతులు చదివించారు,' అని అన్నారు. అది విన్న ప్రవక్త (స) **సలామ్ తర్వాత** రెండు సజ్దా సహూలు చేశారు.

మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది, అప్పుడు ప్రవక్త (స), 'నేనూ మీలాంటి మానవుడినే, మీలా నేనూ మరచిపోతాను. నేను మరచిపోయినప్పుడు, మీరు నన్ను గుర్తుచేయాలి. మీలో ఎవరికైనా నమా'జులో అనుమానం వస్తే, ఒక నిర్ధారణకు రావాలి. అంటే 1 లేదా 2లో అయితే, 1ని నిర్ధారించుకొని, నమా'జును పూర్తిచేసి, ఆ తరువాత రెండు సజ్దాలు చేయాలి,' అని అన్నారు. [192] (బు'ఖారీ, ముస్లిమ్)

1017 [4] (متفق عليه) (320/1)

وَعَنِ ابْنِ سِيْرِيْنَ عَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: صَلَّى بِنَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِحْدَى صَلَاتَيِ الْعَشِيِّ قَالَ ابْنُ سِيْرِيْنَ سَمَّاهَا أَبُوْ هُرَيْرَةَ وَلَكِنْ نَسِيْتُ أَنَا. قَالَ فَصَلَّى بِنَا رَكْعَتَيْنِ ثُمَّ سَلَّمَ. فَقَامَ إِلَى خَشَبَةٍ مَّعْرُوْضَةٍ فِيْ الْمَسْجِدِ فَاتَّكَأَ عَلَيْهَا كَأَنَّهُ غَضْبَانُ وَوَضَعَ يَدَهُ الْيُمْنَى عَلَى الْيُسْرَى وَشَبَّكَ بَيْنَ أَصَابِعِهِ وَوَضَعَ خَدَّهُ الْأَيْمَنَ عَلَى ظَهْرِ كَفِّهِ الْيُسْرَى وَخَرَجَتْ سَرَعَانُ مِنْ أَبْوَابِ الْمَسْجِدِ. فَقَالُوْا قُصِرَتِ الصَّلَاةُ.

وَفِيْ الْقَوْمِ أَبُوْ بَكْرٍ وَعُمَرُ رَضِيَ اللهُ عَنْهُمَا فَهَابَاهُ أَنْ يُّكَلِّمَاهُ وَفِيْ الْقَوْمِ رَجُلٌ فِيْ يَدَيْهِ طُوْلٌ يُّقَالُ لَهُ ذُو الْيَدَيْنِ. قَالَ يَا رَسُوْلَ اللهِ أَنَسِيْتَ أَمْ قُصِرَتِ الصَّلَاةُ. قَالَ: "لَمْ أَنْسَ وَلَمْ تُقْصَرْ". فَقَالَ: "أَكَمَا يَقُوْلُ ذُو الْيَدَيْنِ؟" فَقَالُوْا: نَعَمْ. فَتَقَدَّمَ فَصَلَّى مَا تَرَكَ ثُمَّ سَلَّمَ ثُمَّ كَبَّرَ وَسَجَدَ مِثْلَ سُجُوْدِهِ أَوْ أَطْوَلَ ثُمَّ رَفَعَ رَأْسَهُ وَكَبَّرَ ثُمَّ كَبَّرَ وَسَجَدَ مِثْلَ سُجُوْدِهِ أَوْ أَطْوَلَ ثُمَّ رَفَعَ رَأْسَهُ وَكَبَّرَ فَرُبَّمَا سَأَلُوْهُ ثُمَّ سَلَّمَ. فَيَقُوْلُ نُبِّئْتُ أَنَّ عِمْرَانَ بْنَ حُصَيْنٍ. قَالَ ثُمَّ سَلَّمَ. وَلَفْظُهُ لِلْبُخَارِيِّ.

وَفِيْ أُخْرَى لَهُمَا: فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم بَدَلَ "لَمْ أَنْسَ وَلَمْ تُقْصَرْ": "كُلُّ ذَلِكَ لَمْ يَكُنْ". فَقَالَ: قَدْ كَانَ بَعْضُ ذَلِكَ يَا رَسُوْلَ اللهِ.

1017. (4) [1/320-ఏకీభవితం]

ఇబ్నె సీరీన్, అబూ హురైరహ్(ర) ద్వారా కథనం: అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) "జుహ్ర్ లేదా 'అ'స్ర్ నమా'జును చదివించారు. అబూ హురైరహ్ నమా'జు పేరు పేర్కొన్నారు. కాని నేను మరచి పోయాను. ప్రవక్త (స) ఆ 4 రకాతుల నమా'జును రెండు రకాతులు మాత్రమే చదివించి సలామ్ పలికారు. ముసల్లా నుండి లేచి మస్జిద్ ప్రాంగణం లోకి వెళ్ళారు. అక్కడున్న కట్టె వద్ద నిలబడ్డారు. అప్పుడు ప్రవక్త (స) కోపంగా ఉన్నారని అనిపించింది. ఒక చేతి వ్రేళ్ళను మరో చేతిలో వేసి, ఎడమచేతి వెనుక భాగంపై కుడి బుగ్గ పెట్టి ఉన్నారు. నమా'జు తర్వాత త్వరగా వెళ్ళదలచుకున్నవారు త్వరగా బయటకు వెళ్ళి, నమా'జు తగ్గించబడింది, అంటే 4 కు బదులు 2 రకాతులు అయిపోయింది. ఎందుకంటే ప్రవక్త (స) 2 రకాతులే చదివించారు,' అని అన సాగారు. వారిద్దరూ మాట్లాడటానికి భయపడ్డారు. ప్రవక్త (స) అనుచరుల్లో పొడవైన చేతులు గల ఒకవ్యక్తి ఉండే వాడు. అతన్ని "జుల్‌యదైన్" అని పిలిచేవారు. అతడు ధైర్యం చేసి, 'ఓ ప్రవక్తా! ఈ రోజు తమరు మరచిపోయారా లేక నమా'జు తగ్గించబడిందా?' అని విన్నవించుకున్నాడు. దానికి ప్రవక్త (స) నేను మరచి పోలేదు, నమా'జు తగ్గించబడలేదు,' అని అన్నారు. ఆ తరువాత ప్రవక్త (స) తన అనుచరులను 'ఇది నిజమా?' అని అడిగారు. దానికి అనుచరులు,

192) వివరణ-1016: **1.** ఈ 'హదీసు' ద్వారా ప్రవక్త (స) కూడా మరచి పోయారని తెలిసింది. అనుమానానికి, పొర పాటుకు ఒకే పరిష్కారం. **2.** ఒకవేళ ఎవరైనా మరచి 5 రకా'తులు చదివితే, చివరిలో రెండు సజ్దాలుచేసుకోవాలి. ఈ రెండు రకాతులు ఒక రకా'తుకు సమానంగా అయి పోతాయి. **3.** అనుమానం వస్తే ఒక నిర్ధారణకు రావాలి. నిర్ధారణ పై అమలు చేయాలి. **4.** సజ్దా సహూ సలామ్‌కు ముందు, సలామ్ తర్వాత కూడా చేయవచ్చును.

అవునని అన్నారు. అనంతరం మరచిపోయిన రెండు రకాతులు చదివించారు. ఆ తరువాత అల్లాహు అక్బర్ అని పలికి సజ్దా చేశారు. సాధారణం కంటే కొంచెం దీర్ఘంగా చేశారు. సజ్దా నుండి లేచి మళ్ళీ సజ్దా చేసి అల్లాహు అక్బర్ అని పలికి లేచారు' అని అన్నారు. ప్రజలు ఇబ్ను సీరీన్‌ను 'ఆ తరువాత ప్రవక్త (స) సలామ్ పలికారా?' అని అడిగారు. దానికి ఇబ్ను సీరీన్, 'ప్రవక్త (స) సలామ్ పలికారని ఇమ్రాన్ బిన్ హుసైన్ నాకు తెలిపారని అన్నారు.[193] (బు'ఖారీ, ముస్లిమ్)

ఇంకా బుఖారీ ఒక ఉల్లేఖనలో ఈ పదాలు ఉన్నాయి, "లమ్ అన్స వలా తుఖ్సర్ కు బదులు కుల్లు జా'లిక లమ్ యకున్ అని ఉంది. అంటే ఇందులో ఎటువంటి మార్పు జరగలేదు, అంటే, 'నేను మరువలేదు లేదా నమా'జు తగ్గలేదు,' అని అన్నారు. అప్పుడు జుల్ యదైన్, 'ఓ ప్రవక్తా ఇందులో ఏదో ఒకటి జరిగింది, తమరు మరచిపోయారు, లేదా నమా'జు తగ్గించబడింది,' అని అన్నాడు.

1018 [5] (متفق عليه) (321/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ بُحَيْنَةَ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم صَلَّى بِهِمُ الظُّهْرَ فَقَامَ فِي الرَّكْعَتَيْنِ الْأُوْلَيَيْنِ لَمْ يَجْلِسْ. فَقَامَ النَّاسُ مَعَهُ حَتَّى إِذَا قَضَى الصَّلَاةَ. وَانْتَظَرَ النَّاسُ تَسْلِيْمَهُ كَبَّرَ وَهُوَ جَالِسٌ فَسَجَدَ سَجْدَتَيْنِ. قَبْلَ أَنْ يُّسَلِّمَ ثُمَّ سَلَّمَ.

1018. (5) [1/321-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ బు'హైనహ్ (ర) కథనం: ప్రవక్త(స) ప్రజలకు "జుహ్ర్ నమా'జు చదివించారు. మొదటి రెండు రకాతుల తర్వాత నిలబడిపోయారు. అంటే ఖ'అదహ్‌లో కూర్చోకుండా నిలబడ్డారు. అనుచరులు కూడా నిలబడ్డారు. చివరికి నమా'జు పూర్తయి సలామ్ పలికే సమయం వచ్చి ప్రజలు సలామ్ పలకడానికి ఎదురు చూస్తున్నారు. అప్పుడు ప్రవక్త (స)కు ఖ'అదహ్ ఊలాలో కూర్చోలేదని గుర్తుకు వచ్చింది. కూర్చోని 'అల్లాహు అక్బర్' అని పలికి రెండు సజ్దాలు చేసి సలామ్ పలికారు. (బు'ఖారీ, ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1019 [6] (ضعيف) (321/1)

عَنْ عِمْرَانَ بْنِ حُصَيْنٍ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم صَلَّى بِهِمْ فَسَهَا فَسَجَدَ سَجْدَتَيْنِ ثُمَّ تَشَهَّدَ ثُمَّ سَلَّمَ. رَوَاهُ التِّرْمِذِيُّ. وَقَالَ: هَذَا حَدِيْثٌ حَسَنٌ غَرِيْبٌ.

1019. (6) [1/321-బలహీనం]

'ఇమ్రాన్ బిన్ 'హు'సైన్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రజలకు నమా'జు చదివించారు. నమా'జులో మరచి పోయారు. రెండు సజ్దాలు చేసి, తషహ్హుద్ చదివి సలామ్ పలికారు. (తిర్మిజి' / ప్రామాణికం, ఏకోల్లేఖనం)

1020 [7] (صحيح) (322/1)

وَعَنِ الْمُغِيْرَةِ بْنِ شُعْبَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا قَامَ الْإِمَامُ فِي الرَّكْعَتَيْنِ فَإِنْ ذَكَرَ قَبْلَ أَنْ يَّسْتَوِيَ قَائِمًا فَلْيَجْلِسْ وَإِنِ اسْتَوَى قَائِمًا فَلَا يَجْلِسْ وَلْيَسْجُدْ سَجْدَتَيِ السَّهْوِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهْ.

1020. (7) [1/322-దృఢం]

ము'గీర బిన్ షు'అబహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఇమాము మొదటి రెండు రకాతుల తర్వాత ఖ'అదహ్ చేయకుండా నిలబడినపుడు, ఒకవేళ నిలబడటానికి ముందు గుర్తుకు వచ్చి, మళ్ళీ కూర్చుండి ఖ'అదహ్‌చేసి నమా'జు ముగించాలి. ఒకవేళ నిలబడిపోతే కూర్చోకుండా మిగిలిన రెండు రకా'తులు పూర్తిచేసి, అత్త'హియ్యాత్, దరూద్ చదివి సజ్దా సహూ చేసి సలామ్ పలికి నమా'జు ముగించాలి. (అబూ దావూద్, ఇబ్నె మాజహ్)

---

193) వివరణ-1017:ఈ 'హదీసు' ద్వారా 1. ఒకవేళ మరచి నాలుగురకా'తులకు బదులు రెండు రకాతులు చదివితే గుర్తుకు వచ్చిన తర్వాత మిగిలిన రెండు రకాతులు చదవడం తప్పనిసరి. 2. ఒకవేళ మరిచి నమా'జులో మాట్లాడితే నమా'జు అయిపోతుంది. 3. అటువంటప్పుడు రెండు సజ్దాలు కూడా తప్పనిసరి అని తెలిసింది.

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

1021 [8] (صحيح) (322/1)

عَنْ عِمْرَانَ بْنِ حُصَيْنٍ: أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم صَلَّى الْعَصْرَ وَسَلَّمَ فِيْ ثَلَاثِ رَكْعَاتٍ ثُمَّ دَخَلَ مَنْزِلَهُ. فَقَامَ إِلَيْهِ رَجُلٌ يُقَالُ لَهُ الْخِرْبَاقُ. وَكَانَ فِيْ يَدَيْهِ طُوْلٌ. فَقَالَ: يَا رَسُوْلَ اللهِ فَذَكَرَ لَهُ صَنِيْعَهُ فَخَرَجَ غَضْبَانَ يَجُرُّ رِدَاءَهُ حَتَّى انْتَهَى إِلَى النَّاسِ فَقَالَ: "أَصَدَقَ هَذَا؟" قَالُوْا: نَعَمْ. فَصَلَّى رَكْعَةً. ثُمَّ سَلَّمَ ثُمَّ سَجَدَ سَجْدَتَيْنِ ثُمَّ سَلَّمَ. رَوَاهُ مُسْلِمٌ.

1021. (8) [1/322-దృఢం]

'ఇమ్రాన్ బిన్ 'హు'సైన్ (ర) కథనం: ప్రవక్త(స) మరచిపోయి 'అ'స్ర్‌లో 3 రకాతులు చదివించి సలామ్ పలికారు. అనంతరం ఇంటికి వెళ్ళిపోయారు. 'ఖిర్‌బాఖ్ అనే వ్యక్తి నిలబడి, 'ఓ ప్రవక్తా! తమరు ఈ రోజు 3 రకాతులు చదివించారు,' అని అన్నాడు. ప్రవక్త (స) ఆగ్రహంతో దుప్పటి ఈడ్చుకుంటూ బయటకు వెళ్ళారు. అనుచరుల వద్దకు వచ్చి, 'ఇతను చెప్పింది నిజమా,' అని పలికారు. దానికి వారు, 'అవునని,' అన్నారు. అది విన్న తరువాత ప్రవక్త (స), ఒక రకాత్ చదివించి రెండు సహూ సజ్దాలు చేసి సలామ్ పలికారు. [194] (ముస్లిమ్)

1022 [9] (حسن) (322/1)

وَعَنْ عَبْدِ الرَّحْمَنِ بْنِ عَوْفٍ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "مَنْ صَلَّى صَلَاةً يَّشُكُّ فِيْ النُّقْصَانِ فَلْيُصَلِّ حَتَّى يَشُكَّ فِيْ الزِّيَادَةِ". رَوَاهُ أَحْمَدُ.

1022. (9) [1/322-ప్రామాణికం]

'అబ్దుర్ర'హ్మాన్ బిన్ 'ఔఫ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "ఒకవేళ ఎవరైనా నమా'జులో, నమా'జు తక్కువ చదివానని అనుమానానికి గురైతే, అనుమానం పోయిన విధంగా అధికంగా చదవాలి." (అ'హ్మద్)

=====

21- بَابُ سُجُوْدِ الْقُرْآنِ

21. ఖుర్ఆన్ పారాయణపు సజ్దా

ఖుర్ఆన్‌లో కొన్ని ఆయతులు ఉన్నాయి. వాటిని చదివినా, ఇతరులు చదువుతుండగా విన్నా సజ్దా చేయాలి. దీన్నే **సజ్దా తిలావత్** అంటారు. నమా'జుకు తప్పనిసరి అయినవే, దీనికి తప్పనిసరి. అంటే శరీరం, దుస్తులు, స్థలం పరిశుభ్రంగా ఉండాలి. దుస్తులు ధరించాలి. ఖిబ్లావైపు తిరగాలి. వు'జూతో ఉండాలి. ఒకవేళ నమా'జు వెలుపల ఎవరైనా వు'దూ లేకుండా సజ్దా తిలావత్ చేస్తే అయిపోతుంది. అయితే వు'దూ చేసి సజ్దా తిలావత్ చేయడం ఉత్తమం. సజ్దా తిలావత్ పద్ధతి ఏమిటంటే, పఠిస్తూ ఆయతు పూర్తవగానే, లేదా విన్నా సజ్దా చేయాలి. ఒకవేళ నమా'జులో ఉంటే ఆయతు పూర్తవగానే అల్లాహు అక్బర్ అని పలికి సజ్దా చేయాలి. మళ్ళీ అల్లాహు అక్బర్ అని నిలబడాలి. నమా'జును కొనసాగించాలి. ఒకవేళ నమా'జు బయట ఉంటే అల్లాహు అక్బర్ అని సజ్దా చేయాలి. అల్లాహు అక్బర్ అని పలికి నిలబడాలి. ఒకవేళ కూర్చొని ఉంటే, కూర్చునే సజ్దా తిలావత్ చేసుకోవాలి. నిలబడే అవసరం లేదు. ఒకే సభలో అనేక సజ్దాలు వస్తే, ఒకే సజ్దా సరిపోతుంది. ఒకవేళ ఎవరైనా వాహనంపై ఉంటే వాహనంపైనే సజ్దా తిలావత్ చేసుకోవచ్చును. ఖుర్ఆన్‌లో 15 ఆయతులు ఉన్నాయి. వీటిని చదివినా, విన్నా **సజ్దా తిలావత్** చేయాలి. (i) సూరహ్ అల్-అ'అరాఫ్,7: 206, (ii) సూరహ్ అర్-'రఅద్, 13:15, (iii) సూరహ్ అన్-న'హ్ల్, 16:49 (50), (iv) సూరహ్ బనీ-ఇస్రాయీల్ (అల్-ఇస్రా'), 17:107 (109), (v) సూరహ్ మర్యమ్, 19:58, (vi) సూరహ్ అల్-

---

194) వివరణ-1021: జ'ల్‌యదైన్, జుష్ష'మాలైన్ అనే ఇద్దరు వేర్వేరు అనుచరులు ఉండేవారు. జుల్‌యదైన్ పేరు 'ఖిర్‌బాఖ్. ఇతను బనీ సులైమ్ తెగకు చెందిన వారు. ప్రవక్త (స) మరణానంతరం కూడా చాలా కాలం బ్రతికి ఉన్నారు. ము'ఆవియహ్ పరిపాలనా కాలంలో మరణించారు. జు'ష్షమాలైన్ అనేది 'ఉమైర్ బిన్ 'అబ్ద్ బిన్ అమ్ర్ - ఇతను బద్ర్ యుద్ధంలో మరణించాడు. అబూ హురైరహ్ 'హదీసు'లో రెండు రకాతులు అని ఉంది. ఇక్కడ మూడు రకాతులు అని ఉంది. అంటే ఇవి రెండు సంఘటనలు.

'హజ్జ్, 22:18, (vii) సూరహ్ అల్-'హజ్జ్, 22:77; (viii) సూరహ్ అల్-ఫుర్ఖాన్, 25:60, (ix) సూరహ్ అన్-నమల్, 27:25 (26), (x) సూరహ్ అలిఫ్-లామ్-మీమ్ (సజ్దా) తన్‌జీల్, 32:15, (xi) సూరహ్ 'సాద్, 38:24, (xii) సూరహ్ హా-మీమ్ అస్-సజ్‌దహ్ (ఫుస్సిలత్), 41:37 (38), (xiii) సూరహ్ అన్-నజ్మ్, 53:62, (xiv) సూరహ్ అల్-ఇన్‌షిఖాఖ్, 82:21, (xv) సూరహ్ 'అలఖ్, 96:19.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1023 [1] (صحيح) (323/1)

عَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: سَجَدَ النَّبِيُّ صلى الله عليه وسلم بِالنَّجْمِ وَسَجَدَ مَعَهُ الْمُسْلِمُوْنَ وَالْمُشْرِكُوْنَ وَالْجِنُّ وَالْإِنْسُ. رَوَاهُ الْبُخَارِيُّ.

1023. (1) [1/323-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) సూరహ్ నజ్మ్(53)లో సజ్దా తిలావత్ చేశారు. ఆయనతో పాటు ముస్లిములు, అవిశ్వాసులు జిన్నులు, మానవులు అందరూ సజ్దా చేశారు. [195] (బు'ఖారీ)

1024 [2] (صحيح) (323/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَجَدْنَا مَعَ النَّبِيِّ صَلى الله عليه وسلم فِيْ: (إِذَا السَّمَاءُ انْشَقَّتْ 84) وَ (اقْرَأْ بِاسْمِ رَبِّكَ 96) رَوَاهُ مُسْلِمٌ.

1024. (2) [1/323-దృఢం]

---

195) వివరణ-1023: సూరహ్ నజ్మ్(53)లో సజ్దా తిలావత్ ఉంది. ప్రవక్త(స) మక్కహ్ లో ప్రజలందరి ముందు ఈ సూరహ్ నజ్మ్‌ను పఠించారు. సజ్దా తిలావత్ చేశారు. ఆయన్ను అనుసరిస్తూ అక్కడున్న వారందరూ సజ్దా చేశారు. అంటే మానవులు, జిన్నులు, విశ్వాసులు, అవిశ్వాసులు అందరూ సజ్దా తిలావత్ చేసారు. కొందరు ప్రవక్త(స) అఫరఐతు ముల్లాత వల్ 'ఉ'జ్జ వాక్యం పఠించారని, షై'తాన్ తన కంఠస్వరాన్ని ప్రవక్త (స) కంఠస్వరంలా మార్చి ఈ వాక్యాన్ని చదివేశాడు అని కారణం పేర్కొన్నారు.

అబూ హురైరహ్ (ర) కథనం: మేము సూరహ్, ఇజస్స మాఉ'న్ షఖ్ఖుత్ (84) మరియు ఇఖ్‌ర'బిఇస్మి రబ్బిక (96) లలో ప్రవక్త(స)తో కలసి సజ్దా చేశాము. (ముస్లిమ్)

1025 [3] (متفق عليه) (323/1)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَقْرَأُ (السَّجْدَةَ) وَنَحْنُ عِنْدَهُ فَيَسْجُدُ وَنَسْجُدُ مَعَهُ فَنَزْدَحِمُ حَتَّى مَا يَجِدُ أَحَدُنَا لِجَبْهَتِهِ مَوْضِعًا يَسْجُدُ عَلَيْهِ.

1025. (3) [1/323-ఏకీభవితం]

ఇబ్నె 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త(స) సజ్దా వాక్యం పఠించినపుడు మేము ప్రవక్త(స) వెంట ఉంటే, ప్రవక్త (స) సజ్దా చేస్తే, మేము కూడా ప్రవక్త (స)తో పాటు సజ్దా చేస్తాము. ఎంత జనసమూహం ఉంటుందంటే, సజ్దా చేయటానికి చోటే లభించదు. (బు'ఖారీ, ముస్లిమ్)

1026 [4] (متفق عليه) (323/1)

وَعَنْ زَيْدِ بْنِ ثَابِتٍ قَالَ: قَرَأْتُ عَلَى رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم (وَالنَّجْمِ 53) فَلَمْ يَسْجُدْ فِيْهَا.

1026. (4) [1/323-ఏకీభవితం]

'జైద్‌బిన్ సా'బిత్ (ర) కథనం: ప్రవక్త (స) ముందు నేను సూరహ్ నజ్మ్ (53) లోని ఆయతు చదివాను. కాని ప్రవక్త (స) సజ్దా చేయలేదు. [196] (బు'ఖారీ, ముస్లిమ్)

1027 [5] (صحيح) (323/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: قَالَ سَجْدَةُ (ص 38) لَيْسَ مِنْ عَزَائِمِ السُّجُوْدِ وَقَدْ رَأَيْتُ النَّبِيَّ صلى الله عليه وسلم يَسْجُدُ فِيْهَا.

1027. (5) [1/323-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: సూరహ్ 'సాద్(38) లోని సజ్దా తప్పనిసరి సజ్దా కాదు. అయితే నేను ప్రవక్త (స)ను ఈ సూరహ్‌లో సజ్దా తిలావత్ చేస్తూ ఉండగా చూశాను.

---

196) వివరణ-1026: సజ్దా ఎందుకు చేయలేదంటే, సజ్దా చేయడం తప్పని సరి కాదు.

1028 [6] (صحيح) (324/1)

وَفِيْ رِوَايَةٍ: قَالَ مُجَاهِدٌ: قُلْتُ لِابْنِ عَبَّاسٍ: أَأَسْجُدُ فِيْ (ص 38) فَقَرَأَ: (مِنْ ذُرِّيَّتِهِ دَاوُدَ وَسُلَيْمَانَ) حَتَّى أَتَى (فَبِهُدَاهُمُ اقْتَدِهْ؛) فَقَالَ: نَبِيُّكُمْ صلى الله عليه وسلم مِمَّنْ أُمِرَ أَنْ يَّقْتَدِيَ بِهِمْ. رَوَاهُ الْبُخَارِيُّ.

1028. (6) [1/324-దృఢం]

ముజాహిద్ కథనం: నేను ఇబ్నె 'అబ్బాస్‌ను, "సూరహ్ 'సాద్(38)లో సజ్దా చేయవచ్చా?" అని అడిగితే, ఇబ్నె 'అబ్బాస్ ఈ ఆయతు చదివారు. 'వమిన్ జు'ర్రియ్యతిహీ దావూ'ద వ సులైమాన 'నుండి ఫబిహుదాహు ముఖ్‌తదిహ్' పఠించిన తర్వాత, మీ ప్రవక్త (స) ఎలాంటి వారంటే, ఇతర ప్రవక్తలను అనుసరించమని అతన్ని ఆదేశించడం జరిగింది. [197] (బు'ఖారీ)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1029 [7] (ضعيف) (324/1)

عَنْ عَمْرِو بْنِ الْعَاصِ قَالَ: أَقْرَأَنِيْ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم خَمْسَ عَشْرَةَ سَجْدَةً فِيْ الْقُرْآنِ مِنْهَا ثَلَاثٌ فِيْ الْمُفَصَّلِ وَفِيْ سُوْرَةِ الْحَجِّ سَجْدَتَيْنِ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهْ.

1029. (7) [1/324-బలహీనం]

'అమ్రూ బిన్ 'ఆ'స్ (ర) కథనం: ప్రవక్త (స) నన్ను ఖుర్ఆన్‌లోని 15 సజ్దా వాక్యాలు నేర్పించారు. వాటిలో మూడు ముఫస్సల్ సూరాల్లో ఉన్నాయి. రెండు సూరహ్ 'హజ్జ్(22)లో ఉన్నాయి.[198] (అబూ దావూ'ద్, ఇబ్నె మాజహ్)

1030 [8] (صحيح) (324/1)

وَعَنْ عُقْبَةَ بْنِ عَامِرٍ قَالَ: قُلْتُ يَا رَسُوْلَ اللهِ فُضِّلَتْ سُوْرَةُ الْحَجِّ بِأَنَّ فِيْهَا سَجْدَتَيْنِ؟ قَالَ: نَعَمْ وَمَنْ لَّمْ يَسْجُدْهُمَا فَلَا يَقْرَأْهُمَا". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ. وَقَالَ: هَذَا حَدِيْثٌ لَيْسَ إِسْنَادُهُ بِالْقَوِيِّ.

وَفِيْ الْمَصَابِيْحِ: "فَلَا يَقْرَأْهَا" كَمَا فِيْ شَرْحِ السُّنَّةِ.

1030. (8) [1/324-దృఢం]

'ఉఖ్‌బహ్ బిన్ 'ఆమిర్ (ర) కథనం: నేను ప్రవక్త (స)ను, ఓ ప్రవక్తా! సూరహ్ హజ్జ్(22)కు 2 సజ్దాల వల్ల ప్రాముఖ్యత ఇవ్వబడిందా అని విన్నవించుకున్నాను. దానికి ప్రవక్త (స), 'అవును, ఆ రెండు సజ్దాలు చేయనివాడు, ఆ ఆయతులను కూడా చదవరాదు' అని అన్నారు. [199] (అబూ దావూ'ద్, తిర్మిజి')

ఇది ప్రామాణికమైన 'హదీసు' కాదని తిర్మిజి' పేర్కొన్నారు.

మసాబీహ్ యొక్క ఒక ప్రతిలో హుమా కు బదులు హా ఉంది షర్ హుసున్నహ్ లో ఉన్నట్టు. [200]

1031 [9] (ضعيف) (325/1)

وَعَنِ ابْنِ عُمَرَ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم سَجَدَ فِيْ صَلَاةِ الظُّهْرِ ثُمَّ قَامَ فَرَكَعَ فَرَأَوْا أَنَّهُ قَرَأَ تَنْزِيْلَ السَّجْدَةِ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1031. (9) [1/325-బలహీనం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) "జుహ్ర్ నమా'జులో సజ్దా చేశారు. మళ్ళీ నిలబడ్డారు. మళ్ళీ రుకూ చేశారు. అనుచరులు ప్రవక్త (స) అలిఫ్-లామ్-మీమ్ తన్‌జీల్ (ఫుస్సిలత్, 41) చదివారని అనుకున్నారు. [201] (అబూ దావూ'ద్)

---

197) వివరణ-1028: సూరహ్ 'సాద్(38)లో సజ్దా తిలావత్ ఉంది. దావూ'ద్ (అ) పశ్చాత్తాపం స్వీకరించబడింది. దానికి కృతజ్ఞతగా అతను సజ్దా చేశారు. అతన్ని అనుసరిస్తూ ప్రవక్త (స) కూడా సజ్దా చేశారు. మనం కూడా ప్రవక్త (స)ను అనుసరిస్తూ సజ్దా చేయాలి. అయితే ఈ సజ్దా తప్పనిసరి కాదు.

198) వివరణ-1029: ముఫస్సల్ సూరాల్లో 3 సజ్దాలు ఉన్నాయి. ఒకటి సూరహ్ నజ్మ్(53)లో, ఒకటి ఇజస్సమాఉన్‌షఖ్ఖత్‌లో (అల్ ఇన్ షిఖాఖ్, 84), ఒకటి సూరహ్ అలఖ్ (96)లో సూరహ్ హజ్జ్ (22)లో రెండు సజ్దాలు ఉన్నాయి.

199) వివరణ-1030: ఈ 'హదీసు' ద్వారా సూరహ్ హజ్జ్ (22)లో రెండు సజ్దాలు ఉన్నాయని, వాటిని తప్పకుండా చేయాలని పేర్కొనడం జరిగింది.

200) వివరణ-1030: ఈ 'హదీసు' ద్వారా తెలిసింది ఏమిటంటే, సూ. అల్ హజ్జ్ (22) రెండు సజ్దాలు ఉన్నాయి. వీటిని తప్పనిసరిగా చేయాలి.

201) వివరణ-1031: ఈ 'హదీసు' ద్వారా ఎవరైనా "జుహ్ర్, 'అ'స్ర్ నమా'జుల్లో సజ్దా ఆయాతులను, సజ్దా

1032 [10] (ضعيف) (325/1)

وَعَنْهُ: أَنَّهُ كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَقْرَأُ عَلَيْنَا الْقُرْآنَ فَإِذَا مَرَّ بِالسَّجْدَةِ كَبَّرَ وَسَجَدَ وَسَجَدْنَا مَعَهُ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1032. (10) [1/325-బలహీనం]

ఇబ్నె 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) తన అనుచరుల ముందు ఖుర్ఆన్ పఠించేవారు. సజ్దా ఆయతు చదివితే, సజ్దా చేసేవారు. మేము కూడా ఆయనతో కలసి సజ్దా చేసేవాళ్ళం. [202] (అబూ దావూ'ద్)

1033 [11] (ضعيف) (325/1)

وَعَنِ ابْنِ عُمَرَ أَنَّهُ قَالَ: إِنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَرَأَ عَامَ الْفَتْحِ سَجْدَةً فَسَجَدَ النَّاسُ كُلُّهُمْ مِّنْهُمُ الرَّاكِبُ وَالسَّاجِدُ عَلَى الْأَرْضِ حَتَّى إِنَّ الرَّاكِبَ لَيَسْجُدُ عَلَى يَدِهِ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1033. (11) [1/325-బలహీనం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) మక్కహ్ విజయం సంవత్సరం ఒక సజ్దా తిలావత్ ఆయతు పఠించారు. ప్రవక్త (స) తో పాటు అందరూ సజ్దా చేశారు. నేలపై ఉన్నవారు, వాహనాలపై ఉన్నవారూ. వాహనంపై ఉన్న వారూ తమ చేతులపై సజ్దా చేశారు. [203] (అబూ దావూ'ద్)

1034 [12] (ضعيف) (325/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم لَمْ يَسْجُدْ فِيْ شَيْءٍ مِّنَ الْمُفَصَّلِ مُنْذُ تَحَوَّلَ إِلَى الْمَدِيْنَةِ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1034. (12) [1/325-బలహీనం]

ఇబ్ను 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) మదీనహ్ వచ్చినప్పటి నుండి ముఫస్సల్ సూరాల్లోని ఏ సూరాలోనూ సజ్దా చేయలేదు. [204] (అబూ దావూ'ద్)

1035 [13] (صحيح) (325/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ فِيْ سُجُوْدِ الْقُرْآنِ بِاللَّيْلِ: "سَجَدَ وَجْهِيَ لِلَّذِيْ خَلَقَهُ وَشَقَّ سَمْعَهُ وَبَصَرَهُ بِحَوْلِهِ وَقُوَّتِهِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ. وَقَالَ التِّرْمِذِيُّ: هَذَا حَدِيْثٌ حَسَنٌ صَحِيْحٌ

1035. (13) [1/325-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) రాత్రి సజ్దా తిలావత్‌లో ఈ దు'ఆ పఠించేవారు: "సజద వజ్‌హియ లిల్లజీ' 'ఖలఖహు వ షఖ్ఖ సమ్'అహు వ బ'సరహు బి'హౌలి హీ వ ఖువ్వతిహి" -- 'నా ముఖం తనను తన శక్తియుక్తుల ద్వారా సృష్టించిన, మరియు దాని చెవులను సృష్టించిన, మరియు దాని కళ్ళను సృష్టించిన ప్రభువుకు సజ్దా చేసింది.' [205] (అబూ దావూ'ద్, నసాయి'. తిర్మిజీ' / ప్రామాణికం, దృఢం)

1036 [14] (ضعيف) (325/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: جَاءَ رَجُلٌ إِلَى رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. فَقَالَ: يَا رَسُوْلَ اللهِ رَأَيْتُنِيَ اللَّيْلَةَ وَأَنَا نَائِمٌ كَأَنِّيْ أُصَلِّيْ خَلْفَ شَجَرَةٍ فَسَجَدْتُ فَسَجَدَتِ الشَّجَرَةُ لِسُجُوْدِيْ. فَسَمِعْتُهَا تَقُوْلُ: "اللَّهُمَّ اكْتُبْ لِيْ بِهَا عِنْدَكَ أَجْرًا وَّضَعْ عَنِّيْ بِهَا وِزْرًا وَاجْعَلْهَا لِيْ عِنْدَكَ ذُخْرًا وَّتَقَبَّلْهَا مِنِّيْ كَمَا تَقَبَّلْتَهَا مِنْ عَبْدِكَ دَاوُدَ". قَالَ ابْنُ عَبَّاسٍ: فَقَرَأَ النَّبِيُّ صلى الله

సూరాలను పఠిస్తే సజ్దా తిలావత్ చేసుకోవాలి. ఇంకా ఈ 'హదీసు' ద్వారా సజ్దా తిలావత్ చేసిన తర్వాత ఇంకా ముందు చదవ వలసిన అవసరం లేదని కూడా తెలిసింది. సజ్దా తిలావత్ చేసిన తర్వాత, లేచి రుకూ చేసుకున్నా సరిపోతుంది.

202) వివరణ-1032: ఈ 'హదీసు' ద్వారా చదివిన వాళ్ళూ, వినే వాళ్ళూ ఇద్దరూ సజ్దా చేయాలని తెలిసింది. సజ్దా తిలావత్ చేసినపుడు అల్లాహు అక్బర్ అని పలకాలి.

203) వివరణ-1033: అంటే వాహనంపై కూడా సజ్దా తిలావత్ చేయవచ్చును. దిగవలసిన అవసరం లేదు.

204) వివరణ-1034: కాని ఈ 'హదీసు' బలహీనమైనది. వాస్తవం ఏమిటంటే ముఫస్సల్లలో సజ్దా ఉంది. దీన్ని గురించి అబూ హురైరహ్ (ర) 'హదీసు'లో వచ్చింది. ఇబ్నె 'అబ్బాస్(ర) మదీనహ్ లో ప్రవక్త(స)తో కలసి సజ్దా చేయకుండా ఉండకపోవచ్చు. సూరహ్ 'హుజురాత్ (49) నుండి చివరి వరకు ముఫ స్సల్ సూరాలు అంటారు.

205) వివరణ-1035: అంటే సజ్దా తిలావత్ ఎప్పుడైనా చేయ వచ్చు. ఇంకా అనేక దు'ఆలు ఉన్నాయి.

عليه وسلم سَجْدَةً ثُمَّ سَجَدَ فَسَمِعْتُهُ وَهُوَ يَقُوْلُ مِثْلَ مَا أَخْبَرَهُ الرَّجُلُ عَنْ قَوْلِ الشَّجَرَةِ. رَوَاهُ التِّرْمِذِيُّ وَابْنُ مَاجَهُ إِلَّا أَنَّهُ لَمْ يَذْكُرْ "وَتَقَبَّلْهَا مِنِّيْ كَمَا تَقَبَّلْتَهَا مِنْ عَبْدِكَ دَاوُدَ". وَقَالَ التِّرْمِذِيُّ: هَذَا حَدِيْثٌ غَرِيْبٌ.

1036. (14) [1/325-బలహీనం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ఒక వ్యక్తి ప్రవక్త (స) వద్దకు వచ్చి, ఓ ప్రవక్తా! నేను రాత్రి కలలో ఇలా చూశాను, "నేను ఒక చెట్టు వెనుక నమా'జు చదువు తున్నాను. నేను సజ్దా చేసినపుడు, ఆ చెట్టు కూడా నాతో పాటు సజ్దా చేసింది. ఆ చెట్టు ఇలా పలకడం నేను విన్నాను. 'అల్లాహుమ్మక్తుబ్ లీ బిహా 'ఇందక అజ్‌రన్ వ'ద'అ 'అన్నీ బిహా వి'జ్‌రన్. వజ్‌అల్‌హా లీ ఇన్‌దక 'జు'ఖ్‌రన్ వతఖ్‌బ్బల్‌హా మిన్నీ కమా తఖ్‌బ్బల్‌తహా మిన్ 'అబ్దిక దావూ'ద." -- 'ఓ అల్లాహ్! ఈ సజ్దా ద్వారా నాకోసం నీవద్ద పుణ్యం లిఖించు. ఈసజ్దా ద్వారా నా పాపాలను మన్నించు, ఇంకా దాన్ని నా కోసం పెద్ద మొత్తంలో కూడబెట్టి ఉంచు. ఇంకా నా నుండి ఈ సజ్దాను స్వీకరించు. నీ దాసుడైన దావూద్ నుండి సజ్దా స్వీకరించినట్టు.' ఆ తరువాత ప్రవక్త (స) సజ్దా తిలావత్ ఆయతు పఠించి సజ్దా తిలావత్ చేస్తే ఈ దు'ఆనే చదివేవారు. (తిర్మిజి' / ఏకోల్లేఖనం, ఇబ్నె మాజహ్)

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

1037 - [15] (متفق عليه) (326/1)

عَنِ ابْنِ مَسْعُوْدٍ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم قَرَأَ (وَالنَّجْمِ 53) فَسَجَدَ فِيْهَا وَسَجَدَ مَنْ كَانَ مَعَهُ غَيْرَ أَنَّ شَيْخًا مِنْ قُرَيْشٍ أَخَذَ كَفًّا مِنْ حَصًى أَوْ تُرَابٍ فَرَفَعَهُ إِلَى جَبْهَتِهِ. وَقَالَ: يَكْفِيْنِيْ هَذَا. قَالَ عَبْدُ اللهِ: فَلَقَدْ رَأَيْتُهُ بَعْدَ قُتِلَ كَافِرًا. وَزَادَ الْبُخَارِيُّ فِيْ رِوَايَةٍ: وَهُوَ أُمَيَّةُ بْنُ خَلَفٍ.

1037. (15) [1/326-ఏకీభవితం]

ఇబ్నె మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స) సూరహ్ నజ్మ్ (53) పఠించారు. అందులో సజ్దా చేశారు. ఆయనతో పాటు అక్కడున్న వారు అందరూ సజ్దా చేశారు. ఒక్క ఖురైషీ ముసలివాడు తప్ప. పిడికెడు కంకరరాళ్ళు తీసుకొని నుదురు వరకు ఎత్తి, 'ఇవే నాకు చాలు,' అని అన్నాడు. ఈ సంఘటన తర్వాత ఆ వ్యక్తి బద్ర్ యుద్ధంలో అవిశ్వాసస్థితిలో చంప బడ్డాడు. (బు'ఖారీ, ముస్లిమ్)

బు'ఖారీ ఉల్లేఖనంలో ఆ వ్యక్తి 'ఉమయ్య బిన్ 'ఖల్ఫ్ అని ఉంది. అతడు సజ్దా చేయలేదు.

1038 [16] (صحيح) (326/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: إِنَّ النَّبِيَّ صلى الله عليه وسلم سَجَدَ فِيْ (ص38) وَقَالَ: سَجَدَهَا دَاوُدَ تَوْبَةً وَنَسْجُدُهَا شُكْرًا. رَوَاهُ النَّسَائِيُّ.

1038. (16) [1/326-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) సూరహ్ 'సాద్ (38)లో సజ్దా చేశారు, ఇంకా దావూ'ద్ (అ) సూరహ్ 'సాద్‌లోని సజ్దా పశ్చాత్తాపం స్వీకరించబడి నందు వల్ల కృతజ్ఞతగా చేశారని అన్నారు. (నసాయి')

=====

22- أَوْقَاتِ النَّهْيِ

22. నమా'జు చేయకూడని వేళలు

ఈ సమయాల్లో ఉద్దేశ్యపూర్వకంగా అనవసరంగా నమా'జు చదవటం నిషిద్ధం: **1.** సూర్యుడు ఉదయించి నపుడు, **2.** సూర్యుడు అస్తమించినపుడు, **3.** మిట్ట మధ్యాహ్నం సమయంలో. అనవసరంగా 'అ'స్ర్ మరియు ఫజ్ర్ నమా'జుల తర్వాత కూడా నిషిద్ధం. అయితే అవసరముండి తగిన కారణం ఉంటే చదవ వచ్చును. వీటిని గురించి తెలుసు కుందాం.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1039 [1] (متفق عليه) (327/1)

عَنِ ابْنِ عُمَرَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا يَتَحَرَّى أَحَدُكُمْ فَيُصَلِّيْ عِنْدَ طُلُوْعِ الشَّمْسِ وَلَا عِنْدَ غُرُوْبِهَا" وَفِيْ رِوَايَةٍ قَالَ: "إِذَا طَلَعَ حَاجِبُ الشَّمْسِ فَدَعُوْا الصَّلَاةَ حَتَّى تَبْرُزَ. فَإِذَا غَابَ حَاجِبُ الشَّمْسِ فَدَعُوْا الصَّلَاةَ حَتَّى تَغِيْبَ وَلَا

تَحَيَّنُوْا بِصَلَاتِكُمْ طُلُوْعَ الشَّمْسِ وَلَا غُرُوْبَهَا فَإِنَّهَا تَطْلُعُ بَيْنَ قَرْنَيِ الشَّيْطَانِ".

1039. (1) [1/327-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, 'మీలో ఎవ్వరూ సూర్యోదయం అవుతున్నప్పుడు, సూర్యాస్తమయం అవుతున్నప్పుడు నమా'జు చదవకండి. మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది, 'సూర్యుడు ఉదయించడం ప్రారంభించగానే నమా'జు చదవడం మానివేయండి. సూర్యుడు ఉదయించి బల్లెమంత ఎత్తుకు రాగానే చదవవచ్చును. అదే విధంగా సూర్యుడు అస్తమించటం ప్రారంభించగానే పూర్తిగా అస్తమించేవరకు నమా'జు చదవటం వదలి వేయండి. రెండు సమయాల్లో ఉద్దేశ్యపూర్వకంగా నమా'జు చదవడానికి సిద్ధంకాకండి. ఎందుకంటే సూర్యుడు షై'తాన్ రెండు కొమ్ముల మధ్య ఉదయిస్తాడు. [206] (బు'ఖారీ, ముస్లిమ్)

1040 [2] (صحيح) (327/1)

وَعَنْ عُقْبَةَ بْنِ عَامِرٍ قَالَ: ثَلَاثُ سَاعَاتٍ كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَنْهَانَا أَنْ نُصَلِّيَ فِيْهِنَّ أَوْ نَقْبُرَ فِيْهِنَّ مَوْتَانَا: حِيْنَ تَطْلُعُ الشَّمْسُ بَازِغَةً حَتَّى تَرْتَفِعَ وَحِيْنَ يَقُوْمُ قَائِمُ الظَّهِيْرَةِ حَتَّى تَمِيْلَ الشَّمْسُ وَحِيْنَ تَضَيَّفُ الشَّمْسُ لِلْغُرُوْبِ حَتَّى تَغْرُبَ. رَوَاهُ مُسْلِمٌ.

1040. (2) [1/327-దృఢం]

'ఉఖ్బ బిన్ 'ఆమిర్ (ర) కథనం: ప్రవక్త (స) ఈ మూడు సమయాల్లో నమా'జు చదవరాదని వారించే వారు. ఇంకా మృతులను సమాధులలో ఖననం చేయరాదనీ వారించే వారు: **1.** సూర్యుడు ఉదయించి నపుడు, కొంత ఎత్తుకు వచ్చే వరకు, **2.** మిట్ట మధ్యాహ్నం, సూర్యుడు వాలే వరకు, **3.** సూర్యుడు అస్తమించినపుడు, పూర్తిగా అస్తమించే వరకు. (ముస్లిమ్)

1041 [3] (متفق عليه) (327/1)

وَعَنْ أَبِيْ سَعِيْدٍ الْخُدْرِيِّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا صَلَاةَ بَعْدَ الصُّبْحِ حَتَّى تَرْتَفِعَ الشَّمْسُ. وَلَا صَلَاةَ بَعْدَ الْعَصْرِ حَتَّى تَغِيْبَ الشَّمْسُ".

1041. (3) [1/327-ఏకీభవితం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఉదయం నమా'జు తర్వాత సూర్యుడు కొంత ఎత్తుకు వచ్చేవరకు ఏ నమా'జు లేదు. అదే విధంగా 'అస్ర్' నమా'జు తర్వాత సూర్యుడు పూర్తిగా అస్తమించేవరకు ఏ నమా'జు లేదు." [207] (బు'ఖారీ, ముస్లిమ్)

1042 [4] (صحيح) (328/1)

وَعَنْ عَمْرِو بْنِ عَبَسَةَ قَالَ: قَدِمَ النَّبِيُّ صلى الله عليه وسلم الْمَدِيْنَةَ فَقَدِمْتُ الْمَدِيْنَةَ فَدَخَلْتُ عَلَيْهِ فَقُلْتُ: أَخْبِرْنِيْ عَنِ الصَّلَاةِ فَقَالَ: "صَلِّ صَلَاةَ الصُّبْحِ ثُمَّ أَقْصِرْ عَنِ الصَّلَاةِ حَتَّى تَطْلُعَ الشَّمْسُ حَتَّى تَرْتَفِعَ فَإِنَّهَا تَطْلُعُ حِيْنَ تَطْلُعُ بَيْنَ قَرْنَيْ شَيْطَانٍ وَحِيْنَئِذٍ يَّسْجُدُ لَهَا الْكُفَّارُ. ثُمَّ صَلِّ فَإِنَّ الصَّلَاةَ مَشْهُوْدَةٌ مَّحْضُوْرَةٌ حَتَّى يَسْتَقِلَّ الظِّلُّ بِالرُّمْحِ ثُمَّ أَقْصِرْ عَنِ الصَّلَاةِ. فَإِنَّ حِيْنَئِذٍ تُسَجَّرُ جَهَنَّمُ. فَإِذَا أَقْبَلَ الْفَيْءُ فَصَلِّ فَإِنَّ الصَّلَاةَ مَشْهُوْدَةٌ مَّحْضُوْرَةٌ حَتَّى تُصَلِّيَ الْعَصْرَ ثُمَّ أَقْصِرْ عَنِ الصَّلَاةِ حَتَّى تَغْرُبَ الشَّمْسُ فَإِنَّهَا تَغْرُبُ بَيْنَ قَرْنَيْ شَيْطَانٍ وَحِيْنَئِذٍ يَّسْجُدُ لَهَا الْكُفَّارُ". قَالَ فَقُلْتُ يَا نَبِيَّ اللهِ فَالْوُضُوْءُ حَدِّثْنِيْ عَنْهُ. قَالَ: "مَا مِنْكُمْ رَجُلٌ يُّقَرِّبُ وُضُوْءَهُ فَيُمَضْمِضُ وَيَسْتَنْشِقُ فَيَنْتَثِرُ إِلَّا خَرَّتْ خَطَايَا وَجْهِهِ وَفِيْهِ وَخَيَاشِيْمِهِ ثُمَّ إِذَا غَسَلَ وَجْهَهُ كَمَا أَمَرَهُ اللهُ إِلَّا خَرَّتْ خَطَايَا وَجْهِهِ مِنْ أَطْرَافِ لِحْيَتِهِ مَعَ الْمَاءِ ثُمَّ يَغْسِلُ يَدَيْهِ إِلَى الْمِرْفَقَيْنِ إِلَّا خَرَّتْ خَطَايَا

---

206) వివరణ-1039: సూర్యుడు షై'తాన్ రెండు కొమ్ముల మధ్య ఉదయించటం, అస్తమించటం అంటే సూర్యుడు ఉదయించినపుడు, అస్తమించినపుడు దాని ముందు నిలబడతాడు. తన తలను దాని ముందు ఉంచుతాడు. సూర్య ఆరాధకులు సూర్యుణ్ణి ఆరాధిస్తే షై'తాన్ వారు తనను ఆరాధిస్తున్నారని అనుకుంటాడు. చాలా సంతోషిస్తాడు. అందువల్ల వారి అనుసరణకు దూరంగా ఉండటానికి ఆ సమయాల్లో నమా'జు నిషేధించబడింది.

207) వివరణ-1041: ఈ రెండు సమయాల్లో కారణం లేకుండా నఫిల్ నమా'జు చదవడం ధర్మసమ్మతం కాదు. అయితే తప్పిపోయిన నమా'జులను చదవవచ్చును. అదేవిధంగా తప్పిపోయిన నఫిల్ నమా'జులను కూడా చదువుకోవచ్చును. అదే విధంగా త'హియ్యతుల్ మస్జిద్, త'హియ్యతుల్ వు'దూ మరియు 'తవాఫ్ రెండు రకా'తులు చదవడం కూడా ధర్మ సమ్మతమే.

يَدَيْهِ مِنْ أَنَامِلِهِ مَعَ الْمَاءِ. ثُمَّ يَمْسَحُ رَأْسَهُ إِلَّا خَرَّتْ خَطَايَا رَأْسِهِ مِنْ أَطْرَافِ شَعْرِهِ مَعَ الْمَاءِ. ثُمَّ يَغْسِلُ قَدَمَيْهِ إِلَى الْكَعْبَيْنِ إِلَّا خَرَّتْ خَطَايَا رِجْلَيْهِ مِنْ أَنَامِلِهِ مَعَ الْمَاءِ. فَإِنْ هُوَ قَامَ فَصَلَّى فَحَمِدَ اللهَ وَأَثْنَى عَلَيْهِ وَمَجَّدَهُ بِالَّذِي هُوَ لَهُ أَهْلٌ وَفَرَّغَ قَلْبَهُ للهِ إِلَّا انْصَرَفَ مِنْ خَطِيئَتِهِ كَهَيْئَتِهِ يَوْمَ وَلَدَتْهُ أُمُّهُ." رَوَاهُ مُسْلِمٌ.

1042. (4) [1/328-దృఢం]

'అమ్ర్ బిన్ 'అబస (ర) కథనం: ప్రవక్త (స) మదీనహ్ వచ్చి నపుడు నేను ప్రవక్త (స) వద్దకు వెళ్ళి, నాకు నమా'జు వేళలు బోధించండని విన్నవించు కున్నాను. దానికి ప్రవక్త (స) నువ్వు ఉదయం నమా'జు చదువు, ఆ తరువాత సూర్యుడు ఉదయించి కొంత ఎత్తుకు వచ్చేవరకు నమా'జు చదవకు. ఎందుకంటే సూర్యుడు షై'తాన్ రెండు కొమ్ముల మధ్య నుండి ఉదయిస్తాడు. ఆ సమయంలో అవిశ్వాసులు సూర్యునికి సాష్టాంగ ప్రమాణం చేస్తారు. సూర్యుడు ఉదయించిన తర్వాత నమా'జు చదువు, ఎందుకంటే నమా'జు సమయంలో దైవదూతలు హాజరవుతారు. ఇంకా తీర్పుదినం నాడు నమా'జు చదివిన వ్యక్తి గురించి సాక్ష్యం ఇస్తారు. అంటే సూర్యోదయం తరువాత నుండి మధ్యాహ్నం వరకు నమా'జు చదివే సమయం. ఇందులో ఫ'ర్ద్, నఫిల్ నమా'జులు చదువుకోవచ్చును. మిట్ట మధ్యాహ్నం కాగానే నమా'జు చదవకండి. ఎందుకంటే అప్పుడు నరకం మండించటం జరుగుతుంది. సూర్యుడు వాలిన తర్వాత నమా'జు చదవండి. ఎందుకంటే దైవదూతలు హాజరవుతారు. ఇంకా సాక్ష్యం ఇస్తారు. సూర్యుడు వాలిన తర్వాత నుండి 'అ'స్ర్ వరకు నమా'జు చదవవచ్చును. 'అ'స్ర్ నమా'జు చదివిన తర్వాత సూర్యుడు పూర్తిగా అస్తమించనంత వరకు నమాజు చదవకండి. ఎందుకంటే సూర్యుడు షై'తాన్ రెండు కొమ్ముల మధ్య అస్తమిస్తాడు. అవిశ్వాసులు సూర్యునికి సాష్టాంగ ప్రమాణం చేస్తారు,' అని బోధించారు.

అప్పుడు నేను, 'ఓ ప్రవక్తా! వు'దూ గురించి కూడా అంటే వు'జూ ప్రాధాన్యత గురించి బోధించండి,' అని విన్నవించుకున్నాను. దానికి ప్రవక్త (స) "మీలో ఎవరైనా నీటితో వు'దూ చేస్తూ, పుక్కిలిస్తే ముక్కులో నీళ్ళువేసి శుభ్రపరిస్తే, అతని నోటినుండి, ముక్కు నుండి పాపాలు రాలిపోతాయి, క్షమించబడతాయి. ఆ తర్వాత అతను అల్లాహ్ (త) ఆదేశించిన విధంగా ముఖం కడిగితే, ముఖంనుండి పాపాలన్నీ గడ్డం ద్వారా నీటితో పాటు రాలిపోతాయి. ఆ తరువాత రెండుచేతులను మోచేతులతో సహా కడిగితే, ఆ రెండుచేతుల పాపాలు వ్రేళ్ళ చివరల నుండి నీటితో పాటు రాలిపోతాయి. ఆ తరువాత తల మస'హ్ చేస్తే తల పాపాలు నీటితో పాటు తొలగిపోతాయి. ఆ తరువాత రెండు కాళ్ళను చీలమండలతో సహా కడిగితే, కాళ్ళ పాపాలు వ్రేళ్ళ చివరల నుండి రాలిపోతాయి. ఆ తరువాత అతడు నిలబడి నమా'జు చదువుతూ అల్లాహ్ ను స్తుతిస్తే, ఆయన గొప్పతనాన్ని కొనియాడితే, చిత్తశుద్ధితో నమా'జు చదివితే, నమా'జు పూర్తయిన తర్వాత తల్లి గర్భం నుండి జన్మించి నట్టు, అంటే పాపాల నుండి పరిశుద్ధుడైపోతాడు,' అని అన్నారు. (ముస్లిమ్)

1043 [5] (متفق عليه) (328/1)

وعَنْ كُرَيْبٍ: أَنَّ ابْنَ عَبَّاسٍ وَالْمِسْوَرَ بْنِ مَخْرَمَةَ وَعَبْدَالرَّحْمٰنِ بْنِ أَزْهَرِ رَضِيَ اللهُ عَنْهُمْ وَأَرْسَلُوْهُ إِلَى عَائِشَةَ فَقَالُوْا اقْرَأْ عَلَيْهَا السَّلَامَ وَسَلْهَا عَنِ الرَّكْعَتَيْنِ بَعْدَالْعَصْرِ قَالَ: "فَدَخَلْتُ عَلَى عَائِشَةَ فَبَلَّغْتُهَا مَا أَرْسَلُوْنِيْ". فَقَالَتْ: سَلْ أُمَّ سَلَمَةَ فَخَرَجْتُ إِلَيْهِمْ فَرَدُّوْنِيْ إِلَى أُمِّ سَلَمَةَ. فَقَالَتْ أُمُّ سَلَمَةَ رَضِيَ اللهُ عَنْهَا: "سَمِعْتُ النَّبِيَّ صلى الله عليه وسلم يَنْهَى عَنْهُمَا ثُمَّ رَأَيْتُهُ يُصَلِّيْهِمَا ثُمَّ دَخَلَ فَأَرْسَلْتُ إِلَيْهِ الْجَارِيَةَ فَقُلْتُ: قُوْلِيْ لَهُ تَقُوْلُ أُمُّ سَلَمَةَ يَا رَسُوْلَ اللهِ سَمِعْتُكَ تَنْهَى عَنْ هَاتَيْنِ وَأَرَاكَ تُصَلِّيْهِمَا؟ قَالَ: "يَا ابْنَةَ أَبِيْ أُمَيَّةَ سَأَلْتِ عَنِ الرَّكْعَتَيْنِ بَعْدَ الْعَصْرِ وَإِنَّهُ أَتَانِيْ نَاسٌ مِّنْ عَبْدِالْقَيْسِ فَشَغَلُوْنِيْ عَنِ الرَّكْعَتَيْنِ اللَّتَيْنِ بَعْدَ الظُّهْرِ فَهُمَا هَاتَانِ".

1043. (5) [1/328-ఏకీభవితం]

కురైబ్ (ర) కథనం: ఇబ్నె 'అబ్బాస్ (ర) మరియు మిస్వర్ బిన్ మ'ఖ్రమహ్ మరియు 'అబ్దుర్ర'హ్మాన్ బిన్ అల్ అ'జ్హర్ ముగ్గురూ కురైబ్‌ను 'ఆయి'షహ్ (ర) వద్దకు పంపారు. 'వెళ్ళి 'ఆయి'షహ్ (ర)కు మా సలామ్ చెప్పి, 'అ'స్ర్ తరువాత రెండు రకాతుల సున్నతుల గురించి అడిగి తెలుసుకో,' అని అన్నారు. నేను 'ఆయి'షహ్ (ర) వద్దకు వెళ్ళాను. వారు చెప్పినట్టే నేను ఆమెకు చెప్పాను. దానికి

'ఆయి'షహ్ (ర), 'ఈ విషయాన్ని గురించి ఉమ్మె సలమహ్ ను అడుగు,' అని అన్నారు. నేను ఆమె వద్ద నుండి తిరిగి వచ్చి ముగ్గురికి జరిగింది చెప్పాను. వారు నన్ను ఉమ్మె సలమహ్ వద్దకు పంపారు. నేను ఆమెను 'అ'స్ర్ తరువాత రెండు రకా'తులు సున్నత్‌లను గురించి అడిగాను. దానికి ఆమె నేను ప్రవక్త (స) ఆ రెండు సున్నతులను చదవరాదని వారిస్తూ ఉండటం విన్నాను. కాని 'అ'స్ర్ తరువాత ప్రవక్త (స) ను రెండు రకా'తులు చదువుతుండగా చూశాను. ప్రవక్త (స) ఇంటికి వచ్చారు. నేను సేవకురాలిని నీవు ప్రవక్త (స) వద్దకు వెళ్ళి, ఓ ప్రవక్తా! అస్ర్ తరువాత రెండు రకా'తులు చదవరాదని తమరు వారించారు, కాని తమరు 'అస్ర్' తరువాత రెండు రకా'తులు చదవడం నేను చూశానని ఉమ్మె సలమహ్ అడుగుతున్నారని,' చెప్పమన్నారు. అప్పుడు ప్రవక్త (స), ఓ అబూ 'ఉమయ్యహ్ కూతురా! దానికి కారణం ఏమిటంటే, 'అబ్దుల్ 'ఖైస్ తెగకు చెందిన కొంతమంది నా దగ్గరకు వచ్చారు. వారి మాటల్లో ఉండి, "జుహ్ర్ తరువాత చదివే రెండురకా'తుల నమా'జ్ చదివే అవకాశం లభించలేదు. వాటినే నేను 'అ'స్ర్ తరువాత ఆచరించాను,' అని అన్నారు. [208] (బు'ఖారీ, ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1044 [6] (صحيح) (329/1)

عَنْ مُحَمَّدِ بْنِ إِبْرَاهِيْمَ عَنْ قَيْسِ بْنِ عَمْرٍو قَالَ: رَأَى النَّبِيُّ صلى الله عليه وسلم رَجُلًا يُّصَلِّيْ بَعْدَ صَلَاةِ الصُّبْحِ رَكْعَتَيْنِ. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "صَلَاةُ الصُّبْحِ رَكْعَتَيْنِ رَكْعَتَيْنِ". فَقَالَ الرَّجُلُ: إِنِّيْ لَمْ أَكُنْ صَلَّيْتُ الرَّكْعَتَيْنِ اللَّتَيْنِ قَبْلَهُمَا فَصَلَّيْتُهُمَا الآنَ. فَسَكَتَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَرَوَى التِّرْمِذِيُّ نَحْوَهُ. وَقَالَ: إِسْنَادُ هَذَا الْحَدِيْثِ لَيْسَ بِمُتَّصِلٍ لِأَنَّ مُحَمَّدَ بْنَ إِبْرَاهِيْمَ لَمْ يَسْمَعْ مِنْ قَيْسِ بْنِ عَمْرٍو.

وَفِيْ شَرْحِ السُّنَّةِ وَنُسِخَ الْمَصَابِيْحِ عَنْ قَيْسِ بْنِ فَهْدٍ نَحْوَهُ.

1044. (6) [1/329-దృఢం]

ము'హమ్మద్ బిన్ ఇబ్రాహీమ్ ఖైస్ బిన్ 'అమ్ర్ ద్వారా కథనం: ప్రవక్త (స) ఒక వ్యక్తిని ఫజ్ర్ నమా'జు తర్వాత రెండు రకాతులు చదువుతుండగా చూశారు. అప్పుడు ప్రవక్త (స) ఉదయం నమా'జు రెండు రకాతులే, మరి దాని తరువాత ఈ రెండు రకాతులు ఏమిటి,' అని అడిగారు. దానికి ఆ వ్యక్తి ఫ'ర్ద్ కు ముందు చవివే రెండు రకాతులు ఉండిపోయాయి. ఇప్పుడు ఫ'ర్ద్ నమా'జు తర్వాత రెండు రకాతుల సున్నత్ చదువుతున్నాను,' అని సమాధానం ఇచ్చాడు. అది విని ప్రవక్త (స) మౌనం వహించారు. (అబూ దావూ'ద్, తిర్మిజి')

ఇతర ఉల్లేఖనాల ద్వారా దీనికి సమర్థన లభిస్తుంది. ఈ 'హదీసు' అనేక మార్గాల ద్వారా ఉల్లేఖించబడింది. వీటిని ఇబ్నె 'ఖు'జైమ, ఇబ్ను 'హిబ్బాన్, 'హాకిమ్ మరియు బైహఖీ ప్రామాణిక మైనవని పేర్కొన్నారు.

1045 [7] (صحيح) (330/1)

وَعَنْ جُبَيْرِ بْنِ مُطْعَمٍ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم قَالَ: "يَا بَنِيْ عَبْدِ مُنَافٍ لَا تَمْنَعُوْا أَحَدًا طَافَ بِهَذَا الْبَيْتِ وَصَلَّى أَيَّةَ سَاعَةٍ شَاءَ مِنْ لَيْلٍ أَوْ نَهَارٍ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ

1045. (7) [1/330-దృఢం]

జుబైర్ బిన్ ము'త్'అమ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఓ 'అబ్దుమునాఫ్ కుమారులారా! మీరు ఎవరినీ ఈ గృహ ప్రదక్షిణ చేయటం పట్ల వారించకండి. ఇంకా రాత్రి పగల్లో ఏ సమయంలోనూ ఇక్కడ నమా'జు చదవటాన్ని వారించకండి. అంటే ఏ సమయంలోనైనా బైతుల్లాహ్ 'తవాఫ్ చేయవచ్చును. వారించే హక్కు ఎవరికీ లేదు. ఎప్పుడైనా అక్కడ నమా'జు చదవవచ్చును. 'అస్ర్' తరువాత అయినా, ఫజ్ర్ తరువాత అయినా, మధ్యాహ్నం అయినా, సూర్యోదయం అయినా, సూర్యాస్తమయం అయినా. (తిర్మిజి', అబూ దావూ'ద్, నసాయి')

---

208) వివరణ-1043: దీని ద్వారా తప్పిపోయిన సున్నతులను 'అస్ర్' తరువాత ఆచరించుకోవచ్చని తెలిసింది. అదేవిధంగా తప్పిపోయిన ఫ'ర్ద్ నమాజులను కూడా ఆచరించుకోవచ్చని తెలిసింది. ప్రవక్త (స)కు కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి. మనం వాటిని ఆచరించడం మంచిది కాదు.

1046 [8] (ضعيف) (330/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم نَهَى عَنِ الصَّلَاةِ نِصْفَ النَّهَارِ حَتَّى تَزُوْلَ الشَّمْسُ إِلَّا يَوْمَ الْجُمُعَةِ. رَوَاهُ الشَّافِعِيُّ.

1046. (8) [1/330-బలహీనం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) మిట్ట మధ్యాహ్నం సమయంలో నమా'జు చదవరాదని వారించారు. అయితే సూర్యుడు వాలిన తర్వాత చదవవచ్చును. కాని శుక్రవారం సూర్యుడు నడినెత్తిన ఉన్నా నమా'జు చదవవచ్చును. (షాఫ'యీ)

1047 [9] (ضعيف) (330/1)

وَعَنْ أَبِيْ الْخَلِيْلِ عَنْ أَبِيْ قَتَادَةَ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم كَرِهَ الصَّلَاةَ نِصْفَ النَّهَارِ حَتَّى نِصْفَ النَّهَارِ حَتَّى تَزُوْلَ الشَّمْسُ إِلَّا يَوْمَ الْجُمُعَةِ. وَقَالَ: "إِنَّ جَهَنَّمَ تُسَجَّرُ إِلَّا يَوْمَ الْجُمُعَةِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ. وَقَالَ أَبُوْ الْخَلِيْلِ لَمْ يَلْقَ أَبَا قَتَادَةَ.

1047. (9) [1/330-బలహీనం]

అబూ ఖతాదహ్ (ర) ద్వారా, అబుల్ 'ఖలీల్, కథనం: ప్రవక్త (స) సరిగ్గా మిట్టమధ్యాహ్నం సూర్యుడు వాలేవరకు నమా'జు చదవటాన్ని అసహ్యించుకునే వారు. కాని జుమ'అహ్ రోజు తప్ప. నరకం రోజూ మండించబడుతుంది. అంటే ప్రతి రోజూ మధ్యాహ్నం మండించబడుతుంది. అయితే జుమ'అహ్ రోజు తప్ప." (అబూ దావూద్)

అబుల్ 'ఖలీల్ అబూ ఖతాదహ్‌ను కలవలేదని, అబూ దావూద్ అన్నారు.

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

1048 [10] (صحيح) (330/1)

عَنْ عَبْدِ اللهِ الصَّنَابِحِيِّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ الشَّمْسَ تَطْلُعُ وَمَعَهَا قَرْنُ الشَّيْطَانِ. فَإِذَا ارْتَفَعَتْ فَارَقَهَا. ثُمَّ إِذَا اسْتَوَتْ قَارَنَهَا فَإِذَا زَالَتْ فَارَقَهَا فَإِذَا دَنَتْ لِلْغُرُوْبِ قَارَنَهَا. فَإِذَا غَرَبَتْ فَارَقَهَا". وَنَهَى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم عَنِ الصَّلَاةِ فِيْ تِلْكَ السَّاعَاتِ. رَوَاهُ مَالِكٌ وَأَحْمَدُ وَالنَّسَائِيُّ.

1048. (10) [1/330-దృఢం]

'అబ్దుల్లాహ్ సు'నాబి'హియ్యి (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "సూర్యుడు ఉదయించినపుడు, దానితో పాటు షై'తాన్ కొమ్ము కూడా ఉంటుంది. సూర్యుడు కొంత ఎత్తుకు వస్తే షై'తాన్ తన కొమ్మును వేరుచేసు కుంటాడు. సరిగ్గా మిట్ట మధ్యాహ్నం షై'తాన్ తన కొమ్మును దానితో కలిపివేస్తాడు. సూర్యుడు వాలితే షై'తాన్ తన కొమ్ము దాని నుండి వేరుచేసుకుంటాడు. సూర్యాస్తమయం అయినపుడు షై'తాన్ తన కొమ్మును దానితో కలుపు కుంటాడు. సూర్యాస్తమయం అయిపోయిన తర్వాత వేరుచేసుకుంటాడు. ప్రవక్త (స) ఈ మూడు సమయాల్లో నమా'జ్ చదవడాన్ని వారించారు. (మాలిక్, అ'హ్మద్, నసాయి')

1049 [11] (صحيح) (331/1)

وَعَنْ أَبِيْ بَصْرَةَ الْغِفَارِيِّ قَالَ: صَلَّى بِنَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم بِالْمُخَمَّصِ صَلَاةَ الْعَصْرِ فَقَالَ: "إِنَّ هَذِهِ صَلَاةٌ عُرِضَتْ عَلَى مَنْ كَانَ قَبْلَكُمْ فَضَيَّعُوْهَا فَمَنْ حَافَظَ عَلَيْهَا كَانَ لَهُ أَجْرُهُ مَرَّتَيْنِ وَلَا صَلَاةٌ بَعْدَهَا حَتَّى يَطْلُعَ الشَّاهِدُ". وَالشَّاهِدُ النَّجْمُ. رَوَاهُ مُسْلِمٌ.

1049. (11) [1/331-దృఢం]

అబూ బస్'రహ్ 'గుఫారీ (ర) కథనం: ప్రవక్త (స) ము'ఖమ్మ'స్ ప్రాంతంలో మాకు 'అ'స్ర్ నమా'జు చదివించారు. నమా'జు ముగించిన తరువాత ఈ 'అ'స్ర్ నమా'జును ఇతర అనుచర సమాజాల ముందు ప్రవేశపెట్టబడింది. అంటే వారిపై కూడా విధించబడింది. కాని వారు దాన్ని వృథా చేశారు. సంరక్షించలేక పోయారు. అందువల్ల 'అ'స్ర్ నమా'జును సంరక్షించే వారికి రెండింతలు పుణ్యం లభిస్తుంది. ఒకటి చదివి నందుకు, మరొకటి సంరక్షించి నందుకు. 'అ'స్ర్ తరువాత ఎటువంటి నఫిల్ నమా'జు లేదు. షాహిద్ ప్రత్యక్షం అయ్యేవరకు, షాహిద్ అంటే నక్షత్రం. అంటే సూర్యాస్తమయం అయ్యేవరకు. (ముస్లిమ్)

1050 [12] (صحيح) (331/1)

وَعَنْ مُعَاوِيَةَ قَالَ: إِنَّكُمْ لَتُصَلُّوْنَ صَلَاةً لَقَدْ صَحِبْنَا رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم فَمَا رَأَيْنَاهُ يُصَلِّيْهِمَا. وَلَقَدْ نَهَى عَنْهُمَا يَعْنِيْ الرَّكْعَتَيْنِ بَعْدَ الْعَصْرِ. رَوَاهُ الْبُخَارِيُّ.

1050. (12) [1/331-దృఢం]

ము'ఆవియహ్ (ర) కథనం: మీరు నమా'జు చదువుతున్నారు. కాని మేము ప్రవక్త (స) వెంట ఉండి ఉన్నాము. కాని ప్రవక్త (స)ను 'అ'స్ర్ తరువాత నమా'జు చదువుతుండగా చూడలేదు. వాస్తవం ఏమిటంటే ప్రవక్త (స) 'అ'స్ర్ తర్వాత నమా'జు చదవటాన్ని వారించారు. [209] (బు'ఖారీ)

1051 [13] (ضعيف) (331/1)

وَعَنْ أَبِيْ ذَرٍّ قَالَ وَقَدْ صَعِدَ عَلَى دَرَجَةِ الْكَعْبَةِ: مَنْ عَرَفَنِيْ فَقَدْ عَرَفَنِيْ وَمن لم يعرفني فأنا جندب سمعت رسول الله صلى الله عليه وسلم يقول: "لا صلاة بعد الصبح حتى تطلع الشمس ولا بعد العصر حتى تغرب الشمس إلا بمكة إلا بمكة إلا بمكة". رواه أحمد ورزين.

1051. (13) [1/331-బలహీనం]

అబూ జ'ర్ (ర) కథనం: అతను క'అబహ్ మెట్లపైకి ఎక్కి ఇలా అన్నారు, "నన్ను గుర్తించే వారు నన్ను గుర్తిస్తారు. నన్ను గుర్తించని వారు ఇప్పుడు గుర్తించండి. నేను **జుందుబ్**, నా కునియత్ అబూ జ'ర్ (ర). ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, 'ఉదయం తరువాత సూర్యుడు ఉదయించిన తరువాత వరకు ఏ నమా'జు లేదు. అలాగే 'అ'స్ర్ నమా'జు తరువాత సూర్యుడు అస్తమించే వరకు ఏనమా'జు లేదు. కాని మక్కహ్ ముకర్రమహ్ లో తప్ప, మక్కహ్ ముకర్రమహ్ లో తప్ప, మక్కహ్ ముకర్రమహ్ లో తప్ప.' (అ'హ్మద్, ర'జీన్)

209) వివరణ-1050: మొదటి 'హదీసు'లో ప్రవక్త (స) 'అ'స్ర్ తర్వాత ఎల్ల ప్పుడూ ఇంటిలో రెండు రకాతులు చదివేవారని ఉంది. ము'ఆవియహ్ (ర) ప్రవక్త (స)ను నమా'జు చదువుతూ ఉండగా చూడలేదు. ఎందుకంటే ప్రవక్త (స) బయట చదివేవారు కారు. అయితే ఇది ప్రవక్త (స)కు ప్రత్యేకం. ఇతరులకు 'అ'స్ర్ తర్వాత అనవసరంగా నమా'జు చదివే అనుమతి లేదు.

మక్కహ్ లో ఎల్లప్పుడూ నమా'జు చదువుకో వచ్చును. చివరికి ఈ మూడు సమయాల్లో కూడా.

=====

23- بَابُ الْجَمَاعَةِ وَفَضْلِهَا

23. సామూహిక నమా'జు, దాని ఘనత

కొంతమంది కలసి నమా'జు చదవటాన్ని సామూహిక నమా'జు అంటారు. ఇది తప్పనిసరి. దీన్ని చదవనివారు పాపాత్ములౌతారు. అల్లాహ్ **ఆదేశం:** "...యర్క'ఊ మ'అ అర్రాకి'యీన్... (సూ. అల్ బఖరహ్, **2:43**) -- '..మరియు (నా సాన్నిధ్యంలో వినమ్రులై) వంగే (*రుకూ'ఉ* చేసే) వారితో పాటు మీరూ (వినమ్రులై) వంగండి (*రుకూ'ఉ* చేయండి)..' అంటే సామూహికంగా నమా'జు చదవండి. ప్రవక్త (స) ప్రవచనం, "సామూహికంగా నమా'జు చదవడానికి రాని వారి ఇళ్ళను కాల్చి వేద్దామని అనుకున్నాను." (బు'ఖారీ)

ఎక్కడైనా ముగ్గురు ఉన్నాసరే, సామూహికంగా నమా'జు చదవకపోతే, వారిపై షై'తాన్ ఆధిక్యత పొందుతాడు. జమా'అత్‌తో కలసి ఉండండి. (అ'హ్మద్)

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: ఒకవేళ మీరు అల్లాహ్ దర్శనం కోసం ఉత్సాహం కలిగి ఉంటే, ఈ ఐదు నమా'జులను అజా'న్ అయిన చోటే గుర్తుంచండి. అంటే మస్జిద్‌లో సామూహికంగా నమా'జు చదవండి. ఎందుకంటే అల్లాహ్ ప్రవక్త (స) మార్గదర్శక పద్ధతులు నిర్ణయించి ఉంచారు. సామూహిక నమా'జు కూడా వాటిలో ఒకటే. ఒకవేళ మీరు ఈ నమా'జులను ఒంటరిగా ఇంట్లో చదివితే, మీరు మీ ప్రవక్త (స) పద్ధతిని వదలివేసినట్టే. ఒకవేళ మీరు మీ ప్రవక్త(స) పద్ధతిని వదలివేస్తే మార్గభ్రష్టత్వానికి గురవుతారు. మీరు చక్కగా వు'జూచేసి మస్జిద్‌లో నమా'జు చదవటానికి వస్తే, వేసిన ప్రతి అడుగుకు పుణ్యం లభిస్తుంది, పాపం తొలగించబడుతుంది. తగిన కారణం ఉండి సామూహికంగా చదవని వారు తప్ప, సామూహికంగా చదవని వారు కపటాచారులే. (ముస్లిమ్)

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1052 [1] (متفق عليه) (332/1)

عَنِ ابْنِ عُمَرَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "صَلَاةُ الْجَمَاعَةِ تَفْضُلُ صَلَاةَ الْفَذِّ بِسَبْعٍ وَّعِشْرِيْنَ دَرَجَةً".

1052. (1) [1/332-ఏకీభవితం]

ఇబ్నె 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "సామూహికంగా చదివే నమా'జుకు ఒంటరిగా చదివే నమా'జు కంటే 27 రెట్లు పుణ్యం అధికంగా లభిస్తుంది." [210] (బు'ఖారీ, ముస్లిమ్)

1053 [2] (صحيح) (332/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "وَالَّذِيْ نَفْسِيْ بِيَدِهِ لَقَدْ هَمَمْتُ أَنْ آمُرَ بِحَطَبٍ فَيُحْطَبَ. ثُم آمُر بِالصَّلَاةِ فَيُؤَذَّنَ لَهَا. ثُمَّ آمُرَ رَجُلًا فَيَؤُمَّ النَّاسَ ثُمَّ أُخَالِفَ إِلَى رِجَالٍ.

وَفِيْ رِوَايَةٍ: لَا يَشْهَدُوْنَ الصَّلَاةَ فَأُحَرِّقَ عَلَيْهِمْ بُيُوْتَهُمْ وَالَّذِيْ نَفْسِيْ بِيَدِهِ لَوْ يَعْلَمُ أَحَدُهُمْ أَنَّهُ يَجِدُ عِرْقًا سَمِيْنًا أَوْ مِرْمَاتَيْنِ حَسَنَتَيْنِ لَشَهِدَ الْعِشَاءَ". رَوَاهُ الْبُخَارِيُّ وَلِمُسْلِمٍ نَحْوَهُ.

1053. (2) [1/332-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఎవరి చేతిలో నా ప్రాణం ఉందో, ఆయన సాక్షి! కట్టెలను ఒకచోట ప్రోగుచేయమని ఆదేశించాలని, ఆ తరువాత నమా'జు కోసం అజా'న్ ఇవ్వమని ఆదేశించి, ప్రజలకు నమా'జు చదివించమని ఒక వ్యక్తిని నియమించి, సామూహిక నమా'జుకు రానివారి ఇండ్లకువెళ్ళి చూసి వారి ఇండ్లకు నిప్పంటించాలని దృఢసంకల్పం చేసుకున్నాను. ఎవరి చేతిలో నా ప్రాణం ఉందో, ఆయన సాక్షి! ఒకవేళ వారికి మస్జిద్‌లో బలిసిన మేక దుమ్ములు లేదా బలిసిన మేక కాలి డెక్కలు లభిస్తాయంటే 'ఇషా' నమా'జుకు కూడా వచ్చేస్తారు,' అని అన్నారు. [211] (బు'ఖారీ, ముస్లిమ్)

1054 [3] (صحيح) (332/1)

وَعَنْهُ قَالَ: أَتَى النَّبِيَّ صلى الله عليه وسلم رَجُلٌ أَعْمَى فَقَالَ: يَا رَسُوْلَ اللهِ إِنَّهُ لَيْسَ لِيْ قَائِدٌ يَقُوْدُنِيْ إِلَى الْمَسْجِدِ. فَسَأَلَ رَسُوْلَ اللهِ صلى الله عليه و سلم أَنْ يُّرَخِّصَ لَهُ فَيُصَلِّيَ فِيْ بَيْتِهِ فَرَخَّصَ لَهُ. فَلَمَّا وَلَّى دَعَاهُ. فَقَالَ: "هَلْ تَسْمَعُ النِّدَاءَ بِالصَّلَاةِ؟" قَالَ: نَعَمْ قَالَ: "فَأَجِبْ". رَوَاهُ مُسْلِمٌ.

1054. (3) [1/332-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ఒక అంధుడు ('అబ్దుల్లాహ్ బిన్ ఉమ్మె మక్‌తూమ్) ప్రవక్త (స) వద్దకు వచ్చాడు. 'ఓ ప్రవక్తా! నన్ను మస్జిద్ వరకు తెచ్చేవారెవరూ లేరు. నేను మస్జిద్‌కు రాకుండా ఇంట్లో నమా'జు చదువుకోవచ్చా?' అని విన్నవించు కున్నాడు. ప్రవక్త (స) అనుమతించారు. అతడు తిరిగి వెళుతుండ ప్రవక్త (స) అతన్ని పిలిపించి, 'నీకు అజా'న్ వినిపిస్తుందా,' అని అడిగారు. దానికి అతడు, 'అవునని,' అన్నాడు. అప్పుడు ప్రవక్త (స), 'మరైతే నమా'జు చదవడానికి మస్జిదుకు రావలసిందే,' అని అన్నారు. [212] (ముస్లిమ్)

1055 [4] (متفق عليه) (333/1)

وَعَنِ ابْنِ عُمَرَ: أَنَّهُ أَذَّنَ بِالصَّلَاةِ فِيْ لَيْلَةٍ ذَاتَ بَرْدٍ وَّرِيْحٍ. ثُمَّ قَالَ أَلَا صَلُّوْا فِي الرِّحَالِ. ثُمَّ قَالَ: إِنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه

---

210) వివరణ-1052: కొన్ని ఉల్లేఖనాల్లో 25 రెట్లు అని వచ్చింది. అంటే ముందు 25రెట్ల పుణ్యం గురించి, ఆ తరువాత 27 రెట్ల పుణ్యం గురించి దైవవాణి వచ్చి ఉండ వచ్చు. లేదా అధిక సంఖ్య ఉంటే 27రెట్లు పుణ్యం అధికంగా లభిస్తుంది. తక్కువ సంఖ్య ఉంటే 25రెట్లు పుణ్యం అధికంగా లభిస్తుంది.

211) వివరణ-1053: అంటే ప్రాపంచిక వస్తువేదైనా లభిస్తుందంటే, మస్జిదుకు వస్తారు. కాని నమా'జు చదవ డానికి మాత్రం రారు. ఇటువంటి వారి ఇండ్లను కాల్చి వేద్దామని అనుకున్నాను. కాని ఇండ్లలో స్త్రీలు, పిల్లలు ఉంటారు. వారిపై సామూహిక నమా'జు విధి కాదు. అందు వల్ల వారిని దృష్టిలో పెట్టుకొని ఉద్దేశ్యం మార్చుకున్నాను.

212) వివరణ-1054: బు'ఖారీలో 'ఉత్‌బాన్ బిన్ మాలిక్ కూడా అనుమతి కోరగా ప్రవక్త (స) అనుమతించినట్టు ఉంది. దీని ద్వారా ఇస్లామ్ ప్రారంభకాలంలో కూడా అంధులకు సామూహిక నమా'జు చదివే అనుమతి ఉండేది కాదని తెలుస్తుంది.

وسلم كَانَ يَأْمُرُ الْمُؤَذِّنَ إِذَا كَانَتْ لَيْلَةٌ ذَاتَ بَرْدٍ وَّمَطَرٍ يَقُوْلُ: "أَلَا صَلُّوْا فِيْ الرِّحَالِ".

1055. (4) [1/333-ఏకీభవితం]

ఇబ్నె 'ఉమర్ (ర) కథనం: నేను తీవ్రమైన వర్షం, చలి ఉన్న రాత్రి అజా'న్ ఇస్తూ, అజా'న్ మధ్యలో, ("హయ్య అలస్సలాహ్"కు బదులు") 'అలా 'సల్లూ ఫీ రిహాల్," అని అనేవాడిని. ఎందుకంటే, ప్రవక్త (స) ముఅజ్జి'న్‌ను తీవ్రగాలి, వర్షంగల రాత్రి " 'అలా 'సల్లూ ఫీ రిహాల్," అనిపలకమని ఆదేశించేవారు,' అని అన్నారు.[213] (బు'ఖారీ, ముస్లిమ్)

1056 [5] (متفق عليه) (333/1)

وَعَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا وُضِعَ عَشَاءُ أَحَدِكُمْ وَأُقِيْمَتِ الصَّلَاةَ فَابْدَؤُوْا بِالْعَشَاءِ وَلَا يَعْجَلْ حَتَّى يَفْرُغَ مِنْهُ". وَكَانَ ابْنُ عُمَرَ يُوْضَعُ لَهُ الطَّعَامُ وَتُقَامُ الصَّلَاةُ فَلَا يَأْتِيْهَا حَتَّى يَفْرُغَ مِنْهُ وَإِنَّهُ لَيَسْمَعُ قِرَاءَةَ الْإِمَامِ.

1056. (5) [1/333-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీలో ఎవరి ముందు అయినా రాత్రి భోజనం ఉంచబడి, ఇటు నమా'జుకు ఇఖామత్ పలక బడితే ముందు నిదానంగా భోజనం చేయాలి. తొందర పడకూడదు. అవసరం పూర్తి చేసుకోవాలి. అందువల్లే ఇబ్నె 'ఉమర్ (ర) ముందు రాత్రి భోజనం ఉంచబడి, ఇఖామత్ అయినా నమా'జుకు వెళ్ళకుండా భోజనం చేసేవారు. అయితే ఇమాము శబ్దం వినబడుతూ ఉండేది. [214] (బు'ఖారీ, ముస్లిమ్)

1057 [6] (متفق عليه) (333/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا أَنَّهَا قَالَتْ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "لَا صَلَاةَ بِحَضْرَةِ الطَّعَامِ وَلَاهُوَ يُدَافِعُهُ الْأَخْبَثَانِ".

1057. (6) [1/333-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "అన్నం ముందు ఉంటే నమా'జు లేదు. అంటే ఆకలిగా ఉండి ముందు అన్నం ఉంటే నమా'జు సమయం అయినా ముందు అన్నం తినాలి. ఆ తరువాత నమా'జు చదవాలి. అదే విధంగా నమా'జు అవుతున్నా మలమూత్ర అవసరం ఉంటే ముందు మలమూత్ర అవసరం తీర్చుకోవాలి." (ముస్లిమ్)

1058 [7] (صحيح) (333/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا أُقِيْمَتِ الصَّلَاةُ فَلَا صَلَاةَ إِلَّا الْمَكْتُوْبَةَ". رَوَاهُ مُسْلِمٌ.

1058. (7) [1/333-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నమా'జు ప్రారంభమయితే, అంటే నమా'జు కోసం తక్‌బీర్ పలకబడితే, విధినమా'జుతప్ప మరేనమా'జు లేదు." [215] (ముస్లిమ్)

1059 [8] (متفق عليه) (333/1)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: قَالَ النَّبِيُّ صلى الله عليه وسلم: "إِذَا اسْتَأْذَنَتْ امْرَأَةُ أَحَدِكُمْ إِلَى الْمَسْجِدِ فَلَا يَمْنَعْهَا".

1059. (8) [1/333-ఏకీభవితం]

---

213) వివరణ-1055: తీవ్రమైన చలి, వర్షం ఉన్నా, మార్గాలు కూడా సరిగా లేకున్నా ము'అజ్జి'న్ 'హయ్య అలస్స లాహ్'కు బదులు "ఇంటిలో నమా'జు చదువు కోండి" అని పలకాలి. ఒక వేళ అనారోగ్యంగా ఉన్నా, గ్రుడ్డివారైనా, తీవ్రమైన వర్షం ఉన్నా, శత్రు భయం ఉన్నా, ఇంట్లోనే నమా'జు చదువుకోవచ్చు.

214) వివరణ-1056: భోజనం సిద్ధంగా ఉండి, ఆకలిగా ఉండి, ఇటు ఇఖామత్ అయితే ముందు భోజనం చేయాలి. అదేవిధంగా మలమూత్ర విసర్జన అవసరం ఉంటే ముందు వాటిని పూర్తిచేసుకొని ఆ తరువాత నమాజు చేయాలి.

215) వివరణ-1058: అంటే ఇఖామత్ పలికిన తర్వాత నఫిల్ సున్నత్ నమా'జులు చదవడం సరికాదు. ఇఖామత్ పలికిన విధినమా'జు మాత్రమే చదవాలి. ఇఖామత్ తర్వాత సున్నతులు చదవడంకూడా సరికాదు. మరో ఉల్లేఖనంలో, 'ఇఖామత్ తర్వాత ఫజ్ర్ సున్నతులు కూడా చదవకూడదా,' అని ప్రశ్నించ బడింది. దానికి ప్రవక్త (స), 'అవును, చదవకూడదు,' అని అనడం జరిగింది. (బైహఖీ)

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీలో ఎవరి భార్య అయినా మస్జిద్‌లో నమా'జు చదివేందుకు అనుమతి కోరితే వారికి అనుమతి ఇవ్వాలి. వారించకూడదు." [216] (బు'ఖారీ, ముస్లిమ్)

1060 [9] (صحيح) (333/1)

وَعَنْ زَيْنَبَ امْرَأَةِ عَبْدِ اللهِ بْنِ مَسْعُوْدٍ قَالَتْ: قَالَ لَنَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا شَهِدَتْ إِحْدَاكُنَّ الْمَسْجِدَ فَلَا تَمَسَّ طِيْبًا". رَوَاهُ مُسْلِمٌ

1060. (9) [1/333-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) భార్య 'జైనబ్ (ర) కథనం: ప్రవక్త (స) మా స్త్రీలతో ఇలా అన్నారు, 'ఒకవేళ మీలో ఎవరైనా మస్జిద్‌లో నమా'జు చదవడానికి వస్తే, వారు సువాసన పులుముకొని రాకూడదు,' అని అన్నారు. (ముస్లిమ్)

1061 [10] ? (333/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَيُّمَا امْرَأَةٍ أَصَابَتْ بخُوْرًا فَلَا تَشْهَدَ مَعَنَا الْعِشَاءَ الْآخِرَةَ". رَوَاهُ مُسْلِمٌ .

1061. (10) [1/333-?]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "సువాసన పులుముకున్న స్త్రీ మాతో కలసి 'ఇషా' నమా'జు చదవటానికి రాకూడదు." (ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1062 [11] (صحيح) (334/1)

عَنِ ابْنِ عُمَرَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا تَمْنَعُوْا نِسَاءَكُمُ الْمَسَاجِدَ وَبُيُوْتُهُنَّ خَيْرٌ لَّهُنَّ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1062. (11) [1/334-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీరు మీ స్త్రీలను మస్జిదులోకి వెళ్ళ కుండా ఆపకండి. అయితే వారి ఇల్లే వారి కొరకు ఉత్తమం." (అబూ దావూ'ద్)

1063 [12] (صحيح) (334/1)

وَعَنِ ابْنِ مَسْعُوْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "صَلَاةُ الْمَرْأَةِ فِيْ بَيْتِهَا أَفْضَلُ مِنْ صَلَاتِهَا فِيْ حُجْرَتِهَا وَصَلَاتُهَا فِيْ مِخْدَعِهَا أَفْضَلُ مِنْ صَلَاتِهَا فِيْ بَيْتِهَا". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1063. (12) [1/334-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "స్త్రీ తన ఇంటి వరండాలో నమా'జు చదవడం కంటే ఇంటి హాలులో చదవటమే ఉత్తమం. అదేవిధంగా ఇంటి హాలులో నమా'జు చదవడం కంటే లోపలి గదిలో నమా'జు చదవడం ఉత్తమం." [217] (అబూ దావూ'ద్)

1064 [13] (ضعيف) (334/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: إِنِّيْ سَمِعْتُ حِبِّيْ أَبَا الْقَاسِمِ صلى الله عليه وسلم يَقُوْلُ: "لَا تُقْبَلُ صَلَاةُ امْرَأَةٍ تَطَيَّبَتْ لِلْمَسْجِدِ حَتَّى تَغْتَسِلَ غُسْلَهَا مِنَ الْجَنَابَةِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَرَوَى أَحْمَدُ وَالنَّسَائِيُّ نَحْوَهُ.

1064. (13) [1/334-బలహీనం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "సువాసన పులుముకొని మస్జిదుకు వచ్చిన స్త్రీ నమా'జు జనాబత్ స్నానంలా, కడిగనంత వరకు స్వీకరించ బడదు." [218] (అబూ దావూద్, అ'హ్మద్, నసాయి')

1065 [14] (صحيح) (334/1)

وَعَنْ أَبِيْ مُوْسَى قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "كُلُّ عَيْنٍ زَانِيَةٌ وَإِنَّ الْمَرْأَةَ إِذَا اسْتَعْطَرَتْ فَمَرَّتْ بِالْمَجْلِسِ فَهِيَ كَذَا وَكَذَا". يَعْنِيْ زَانِيَةٌ. رَوَاهُ التِّرْمِذِيُّ وَلِأَبِيْ دَاوُدَ وَالنَّسَائِيِّ نَحْوَهُ.

---

216) వివరణ-1059: స్త్రీలు తమ ఇళ్ళల్లో నమా'జు చదవటమే ఉత్తమం. ఒకవేళ సామూహిక నమా'జులో పాల్గొనగోరితే తన భర్త అనుమతి తీసుకోవాలి. అతను కూడా ఆమెకు అనుమతి ఇవ్వాలి. అయితే సాధారణ దుస్తుల్లో వస్త్రం కప్పుకొని వెళ్ళాలి.

217) వివరణ-1063: అంటే ఎంత తెరచాటు ఉంటే అంత మంచిది.

218) వివరణ-1064: అంటే స్త్రీలు, సువాసన పులుముకొని మస్జిదుకు వెళ్ళరాదు, సామాన్య దుస్తులు ధరించి సువాసనలు లేకుండా వెళ్ళాలి.

1065. (14) [1/334-దృఢం]

అబూ మూసా అష్'అరీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "కామ వాంఛతో పరాయి స్త్రీ లేదా పరాయి పురుషుడిని చూసే కన్ను వ్యభిచారం చేసే కన్నే. సువాసన పులుముకొని పురుషుల సమీపం నుండి వెళ్ళే స్త్రీ కూడా వ్యభిచారియే." (తిర్మిజి', అబూ దావూ'ద్, నసాయి')

1066 [15] (حسن) (335/1)

وَعَنْ أُبَيِّ بْنِ كَعْبٍ قَالَ: صَلَّى بِنَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَوْمًا الصُّبْحَ. فَلَمَّا سَلَّمَ قَالَ: "أَشَاهِدٌ فَلَانٌ؟" قَالُوْا: لَا. قَالَ: "أَشَاهِدٌ فُلَانٌ؟" قَالُوْا: لَا. قَالَ: "إِنَّ هَاتَيْنِ الصَّلَاتَيْنِ أَثْقَلُ الصَّلَوَاتِ عَلَى الْمُنَافِقِيْنَ وَلَوْ تَعْلَمُوْنَ مَا فِيْهِمَا لَأَتَيْتُمُوْهُمَا وَلَوْ حَبْوًا عَلَى الرُّكَبِ وَإِنَّ الصَّفَّ الْأَوَّلَ عَلَى مِثْلِ صَفِّ الْمَلَائِكَةِ وَلَوْ عَلِمْتُمْ مَا فَضِيْلَتُهُ لَابْتَدَرْتُمُوْهُ وَإِنَّ صَلَاةَ الرَّجُلِ مَعَ الرَّجُلِ أَزْكَى مِنْ صَلَاتِهِ وَحْدَهُ وَصَلَاتُهُ مَعَ الرَّجُلَيْنِ أَزْكَى مِنْ صَلَاتِهِ مَعَ الرَّجُلِ وَمَا كَثُرَ فَهُوَ أَحَبُّ إِلَى اللهِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ

1066. (15) [1/335-ప్రామాణికం]

ఉబయ్ బిన్ క'అబ్ (ర) కథనం: ప్రవక్త (స) ఒకరోజు ఫజ్ర్ నమా'జు మాకు చదివించారు. సలామ్ పలికి ముగించిన తర్వాత, 'ఫలానా వ్యక్తి ఉన్నాడా?' అని అన్నారు. ప్రజలు, 'లేడని,' అన్నారు. మళ్ళీ 'ఫలానా వ్యక్తి ఉన్నాడా?' అన్నారు. ప్రజలు 'లేడని' అన్నారు. అప్పుడు ప్రవక్త (స) ఈ రెండు నమా'జులు అంటే ఫజ్ర్ మరియు 'ఇషా' కపటాచారులపై నమా'జులన్నింటి కంటే భారంగా ఉంటాయి. కాని వారు ఈ నమాజులకు గల ప్రతిఫలం ఎంత ఉందో తెలుసుకుంటే, మోకాళ్ళపై నడిచి వస్తారు. ఇంకా నమా'జులోని మొదటి పంక్తి దైవదూతల మొదటి పంక్తితో సమానం. ఒకవేళ మొదటి పంక్తి విశిష్ఠత ప్రజలకు తెలిస్తే పరిగెత్తుకుంటూ వస్తారు. ఒంటరి వ్యక్తి నమా'జు చదవడం కంటే ఇద్దరు వ్యక్తులు కలసి చదవడం మేలు. ఒక వ్యక్తితో కలసి నమా'జు చదవడం కంటే ముగ్గురు వ్యక్తులు కలసి నమా'జు చదవడం మేలు. వ్యక్తులు ఎంత అధికంగా ఉంటే, అంతే అల్లాహ్(త)కు ప్రీతికరం" అని అన్నారు. (అబూ దావూ'ద్, నసాయి')

1067 [16] (حسن) (335/1)

وَعَنْ أَبِي الدَّرْدَاءِ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا مِنْ ثَلَاثَةٍ فِيْ قَرْيَةٍ وَلَا بَدْوٍ لَا تُقَامُ فِيْهِمُ الصَّلَاةُ إِلَّا قَدْ اسْتَحْوَذَ عَلَيْهِمُ الشَّيْطَانُ. فَعَلَيْكَ بِالْجَمَاعَةِ فَإِنَّمَا يَأْكُلُ الذِّئْبُ الْقَاصِيَةَ". رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ.

1067. (16) [1/335-ప్రామాణికం]

అబూ దర్'దా' (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఏ ఊరిలో లేదా ఏ పట్టణంలో అయినా ముగ్గురు వ్యక్తులు ఉండి, సామూహికంగా నమా'జు ఆచరించక పోతే, వారి పై షై'తాన్ అధిగమిస్తాడు. అందువల్ల మీరు సామూహికంగా ఉండండి, సామూహికంగా నమా'జు చదవండి. ఎందుకంటే ఒంటరిగా ఉన్న మేక, గొర్రెను తోడేలు తినేస్తుంది." (అ'హ్మద్, అబూ దావూ'ద్, నసాయి')

1068 [17] (ضعيف) (335/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ سَمِعَ الْمُنَادِيَ فَلَمْ يَمْنَعْهُ مِنْ اِتِّبَاعِهِ عُذْرٌ". قَالُوْا وَمَا الْعُذْرُ؟ قَالَ: "خَوْفٌ أَوْ مَرَضٌ لَمْ تُقْبَلْ مِنْهُ الصَّلَاةُ الَّتِيْ صَلَّى" رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالدَّارَقُطْنِيُّ

1068. (17) [1/335-బలహీనం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ముఅ'జ్జి'న్ పిలుపు విని, ఎటువంటి కారణం లేకుండా నమా'జు చదవడానికి మస్జిద్‌కు పోయి, సామూహికంగా నమా'జు చదవకపోతే, అతడు ఒంటరిగా చదివే నమాజు స్వీకరించబడదు,' అని అన్నారు. ప్రజలు, 'కారణం అంటే,' అని అన్నారు. దానికి ప్రవక్త (స) ప్రాణభయం, వర్షం, ధనభయం, నడవలేని వ్యాధి మొదలైన కారణాలు లేకుండా ఒంటరిగా నమా'జు చదివితే, అతనినమా'జు స్వీకరించబడదు" అని అన్నారు.[219] (అబూ దావూ'ద్, దారు ఖు'తునీ)

1069 [18] (صحيح) (336/1)

219) వివరణ-1068: దీని ద్వారా సామూహిక నమా'జు ప్రాముఖ్యత తెలుస్తుంది. దీని ద్వారా కొందరు పండితులు సామూహిక నమా'జు తప్పనిసరి విధి అని నిర్ధారించారు.

وَعَنْ عَبْدِ اللهِ بْنِ أَرْقَمَ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "إِذَا أُقِيْمَتِ الصَّلَاةُ وَوَجَدَ أَحَدُكُمُ الْخَلَاءَ فَلْيَبْدَأْ بِالْخَلَاءِ". رَوَاهُ التِّرْمِذِيُّ وَرَوَى مَالِكٌ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ نَحْوَهُ.

1069. (18) [1/336-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ అర్ఖమ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "సామూహిక నమా'జు ప్రారంభమయినపుడు, మీకు మలమూత్ర విసర్జన అవసరం వస్తే, ముందు మలమూత్ర విసర్జన అవసరాన్ని తీర్చుకోండి. ఆ తరువాత నమా'జు చదవండి. సామూహిక నమా'జు దొరికితే సరే, లేదా సామూహిక పుణ్యం లభిస్తుంది." (తిర్మిజి', మాలిక్, అబూ దావూ'ద్, నసాయి')

1070 [19] (ضعيف) (336/1)

وَعَنْ ثَوْبَانَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "ثَلَاثٌ لَّا يَحِلُّ لِأَحَدٍ أَنْ يَّفْعَلَهُنَّ: لَا يَؤُمَّنَّ رَجُلٌ قَوْمًا فَيَخُصَّ نَفْسَهُ بِالدُّعَاءِ دُوْنَهُمْ. فَإِنْ فَعَلَ ذَلِكَ فَقَدْ خَانَهُمْ. وَلَا يَنْظُرُ فِيْ قَعْرِ بَيْتٍ قَبْلَ أَنْ يَّسْتَأْذِنَ. فَإِنْ فَعَلَ ذَلِكَ فَقَدْ خَانَهُمْ وَلَا يُصَلِّ وَهُوَ حَقِنٌ حَتَّى يَتَخَفَّفَ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَلِلتِّرْمِذِيِّ نَحْوَهُ.

1070. (19) [1/336- బలహీనం]

సౌ'బాన్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మూడు విషయాలు ఎవరికీ తగనివి. అంటే చేయటం ధర్మం కాదు: **1.** ఎవరైనా ఒకజాతికి ఇమామత్ చేయటం, అంటే జాతిని వదలి కేవలం తన గురించే దు'ఆ చేయటం, ముఖ్తదీలను వదలివేయటం. అంటే ఇమాము తనతో పాటు ముఖ్తదీ లను గురించి కూడా దు'ఆ చేయాలి, **2.** అనుమతి లేకుండా ఇతరుల ఇంట్లో తొంగి చూడడం. అలా చేస్తే ద్రోహం చేసినట్టే, **3.** మలమూత్రాల విసర్జనా అవసరం ఉన్నప్పుడు నమా'జు చదవరాదు. వాటిని విసర్జించిన తరువాత చదవాలి. (అబూ దావూ'ద్, తిర్మిజి')

1071 [20] (ضعيف) (336/1)

وَعَنْ جَابِرٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا تُؤَخِّرُوا الصَّلَاةَ لِطَعَامٍ وَلَا لِغَيْرِهِ". رَوَاهُ فِيْ شَرْحِ السُّنَّةِ.

1071. (20) [1/336-బలహీనం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అన్నం మరియు ఇతర విషయాల వల్ల నమా'జులో ఆలస్యం చేయకండి." [220] (షర్'హుస్సున్నహ్)

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

1072 [21] (صحيح) (336/1)

عَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُوْدٍ قَالَ: لَقَدْ رَأَيْتُنَا وَمَا يَتَخَلَّفُ عَنِ الصَّلَاةِ إِلَّا مُنَافِقٌ قَدْ عُلِمَ نِفَاقُهُ أَوْ مَرِيْضٌ إِنْ كَانَ الْمَرِيْضُ لَيَمْشِيْ بَيْنَ رَجُلَيْنِ حَتَّى يَأْتِيَ الصَّلَاةَ. وَقَالَ إِنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم عَلَّمَنَا سُنَنَ الْهُدَى. وَإِنَّ مِنْ سُنَنِ الْهُدَى الصَّلَاةَ فِيْ الْمَسْجِدِ الَّذِيْ يُؤَذَّنُ فِيْهِ.

وَفِيْ رِوَايَةٍ: "مَنْ سَرَّهُ أَنْ يَّلْقَى اللهَ غَدًا مُسْلِمًا فَلْيُحَافِظْ عَلَى هؤلاء الصَّلَوَاتِ الْخَمْسِ حَيْثُ يُنَادَى بِهِنَّ. فَإِنَّ اللهَ شَرَعَ لِنَبِيِّكُمْ صلى الله عليه وسلم سُنَنَ الْهُدَى. وَإِنَّهُنَّ مِنْ سُنَنِ الْهُدَى وَلَوْ أَنَّكُمْ صَلَّيْتُمْ فِيْ بُيُوْتِكُمْ كَمَا يُصَلِّي هَذَا الْمُتَخَلِّفُ فِيْ بَيْتِهِ لَتَرَكْتُمْ سُنَّةَ نَبِيِّكُمْ وَلَوْ تَرَكْتُمْ سُنَّةَ نَبِيِّكُمْ لَضَلَلْتُمْ. وَمَا مِنْ رَجُلٍ يَّتَطَهَّرُ فَيُحْسِنُ الطُّهُوْرَ ثُمَّ يَعْمِدُ إِلَى مَسْجِدٍ مِّنْ هَذِهِ الْمَسَاجِدِ إِلَّا كَتَبَ اللهُ لَهُ بِكُلِّ خُطْوَةٍ يَّخْطُوْهَا حَسَنَةً. وَرَفَعَهُ بِهَا دَرَجَةً وَحَطَّ عَنْهُ بِهَا سَيِّئَةً وَلَقَدْ رَأَيْتُنَا وَمَا يَتَخَلَّفُ عَنْهَا إِلَّا

---

220) వివరణ-1071: ఇంతకు ముందు 'హదీసు'ల్లో ఆకలిగా ఉండి, అన్నం ముందుంటే, ముందు అన్నం తినాలని, తరువాత నమా'జు చదవాలని ఉంది. అంటే అన్నం వల్ల నమా'జు ఆలస్యం చేయవచ్చు అని ఉంది. ఈ 'హదీసు' ద్వారా నమా'జులో ఆలస్యం చేయరాదని ఉంది. రెండు 'హదీసు'ల్లో వ్యతిరేకత ఉన్నట్టు అనిపిస్తుంది. ఈ రెండు 'హదీసు'లను దృష్టిలో పెట్టుకొని, ఒకవేళ సమయం అధికంగా ఉండి, అన్నం ముందు ఉండి, ఆకలిగా ఉంటే ముందు అన్నం తిని నమాజుకు వెళ్ళవచ్చు. ఒకవేళ సమయం తక్కువగా ఉండి, అన్నం తినటం వల్ల నమా'జు తప్పిపోతుందనే భయం ఉంటే ముందు నమా'జు చదువుకొని తరువాత అన్నం తినాలి. ఎందుకంటే అన్నం ముందు తినటం వల్ల నమా'జు తప్పి పోయే భయం ఉంది. నమా'జు అన్నిటికంటే ఉత్తమ మైనది. అయితే కొందరు పండితులు ఇంతకు ముందు 'హదీసు' కంటే ఈ 'హదీసు' ప్రామాణికమైనది కాదని, అందువల్ల మొదటి 'హదీసు' ఆచరణ యోగ్యమైనదని అభిప్రాయపడ్డారు. అయితే వాస్తవం అల్లాహ్ కే తెలుసు.

مُنَافِقٌ مَّعْلُوْمُ النِّفَاقِ وَلَقَدْ كَانَ الرَّجُل يُؤْتَى بِهِ يُهَادَى بَيْنَ الرَّجُلَيْنِ حَتَّى يُقَامَ فِيْ الصَّفِّ. رَوَاهُ مُسْلِمٌ.

1072. (21) [1/336-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: మేము సామూ హిక నమా'జుకు వెనుక ఉండిపోయే వారెవరినీ చూడలేదు. అయితే కపటాచారి అని తెలిసినవారు తప్ప. లేదా వ్యాధితో ఉన్నవారు. ఇద్దరు వ్యక్తుల సహాయంతో రాగలిగే వ్యక్తి మస్జిద్ వరకు రాగలిగే వాడైతే నమా'జు చదవడానికి వస్తాడు. ప్రవక్త (స) రుజుమార్గ పద్ధతిని నేర్పారు. రుజుమార్గ పద్ధతుల్లో ఒకటి అజా'న్ అయిన మస్జిద్‌లో నమా'జు చదవటం. మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది, "ముస్లిమ్‌గా అల్లాహ్‌ను కలవగోరే వారు అజా'న్ పలికేచోట ఐదు నమాజులను పరిరక్షించాలి. ఎందుకంటే అల్లాహ్ మీ ప్రవక్త కోసం మార్గదర్శకత్వం పద్ధతులు నిర్దేశించి ఉన్నాడు. ఈ నమా'జులు కూడా ఆ మార్గదర్శక పద్ధతుల్లోనివే. ఒకవేళ మీరు ఈ నమాజులను మీ ఇళ్ళల్లో చదువుకుంటే, మీ ప్రవక్త పద్ధతిని వదలి వేస్తారు. ఒకవేళ మీరు మీ ప్రవక్త (స) సాంప్ర దాయాన్ని వదలివేస్తే, మార్గభ్రష్టత్వానికి గురవుతారు. మీలో ఎవరైనా పరిశుభ్రత పొంది, చక్కగా వు'దూ చేసి సామూహికంగా నమా'జు చదవబడే మస్జిదుకు వెళితే, ప్రతి అడుగుకు పుణ్యం లభిస్తుంది. మరియు పాపం తొలగించబడుతుంది. ఇంకా అతని స్థానాలు ఉన్నతం చేయబడతాయి. సామూహిక నమాజు నుండి కపటాచారులే వెనుక ఉండేవారు. వాళ్ళ గురించి అందరికీ తెలిసి ఉండేది. బలహీనులు ఇద్దరు వ్యక్తుల సహాయంతో తీసుకురాబడి, నిలబెట్టబడే అవసరమున్నా, వచ్చి నమాజు చదివేవారు.[221] (ముస్లిమ్)

ఈ 'హదీసు' ద్వారా సామూహిక నమా'జు యొక్క విశిష్టత, ప్రాధాన్యత విశదమవుతుంది. ఏదైనా పెద్ద కారణం లేకుండా వదలినవాడు కపటాచారిగా పరిగణించబడతాడు.

1073 [22] (ضعيف) (337/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "لَوْلَا مَا فِيْ الْبُيُوْتِ مِنَ النِّسَاءِ وَالذُّرِّيَّةِ أَقَمْتُ صَلَاةَ الْعَشَاءِ وَأَمَرْتُ فِتْيَانِيْ يُحَرِّقُوْنَ مَا فِيْ الْبُيُوْتِ بِالنَّارِ". رَوَاهُ أَحْمَدُ.

1073. (22) [1/337-బలహీనం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఒకవేళ ఇండ్లలో స్త్రీలు, పిల్లలు లేనట్లయితే, నేను 'ఇషా' నమా'జు చదివిస్తాను. ఇంకా యువకులను, సేవకులను నమా'జుకు రాని పురుషుల ఇండ్లను కాల్చి వేయమని ఆదేశిస్తాను." (అ'హ్మద్)

1074 [23] (حسن) (337/1)

وَعَنْهُ قَالَ: أَمَرَنَا رَسُوْلُ اللهِ صلى اللهِ عليه وسلم: "إِذَا كُنْتُمْ فِيْ الْمَسْجِدِ فَنُوْدِيَ بِالصَّلَاةِ فَلَا يَخْرُجْ أَحَدُكُمْ حَتَّى يُصَلِّيَ. رَوَاهُ أَحْمَدُ.

1074. (23) [1/337-ప్రామాణికం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) మమ్మల్ని ఇలా ఆదేశించారు, "మీరు మస్జిద్‌లో ఉన్నప్పుడు అజా'న్ అయితే, నమా'జు చదవకుండా మస్జిద్ నుండి బయటకు వెళ్ళకండి." [222] (అ'హ్మద్)

1075 [24] (صحيح) (337/1)

وَعَنْ أَبِيْ الشَّعْثَاءِ قَالَ: خَرَجَ رَجُلٌ مِّنَ الْمَسْجِدِ بَعْدَمَا أُذِّنَ فِيْهِ. فَقَالَ أَبُوْ هُرَيْرَةَ: أَمَّا هَذَا فَقَدْ عَصَى أَبَا الْقَاسِمِ صلى الله عليه وسلم. رَوَاهُ مُسْلِمٌ.

1075. (24) [1/337-దృఢం]

అబూ అష్'అసా'అ' (ర) కథనం: అజా'న్ అయిన తర్వాత ఒక వ్యక్తి బయటకు వెళ్ళిపోయాడు. అప్పుడు అబూ హురైరహ్ (ర), "అజా'న్ తరువాత మస్జిద్‌లో ఉండి, జమా'అత్‌తో నమా'జు చదివిన వాడు ప్రవక్త (స) కు విధేయత చూపాడు, నమా'జు

221) వివరణ-1072: దీనిద్వారా జమా'అత్ ప్రాధాన్యత నిరూపించబడింది. అకారణంగా సామూహిక నమా'జు వదిలేవాడు కపటాచారి.

222) వివరణ-1074: ఒకవేళ ఇమామ్ లేదా ముఅజ్జి'న్ అయితే వెళ్ళవచ్చు. అదేవిధంగా మలమూత్ర విసర్జన చేసి, వు'దూ చేసిరావచ్చు.

చదవకుండా మస్జిద్ నుండి బయటకు వెళ్ళిపోయిన వాడు, ప్రవక్త (స)కు అవిధేయత చూపాడు," అని అన్నారు. (ముస్లిమ్)

1076 [25] (ضعيف جدا) (337/1)

وَعَنْ عُثْمَانَ بْنِ عَفَّانٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ أَدْرَكَهُ الْأَذَانُ فِيْ الْمَسْجِدِ ثُمَّ خَرَجَ لَمْ يَخْرُجْ لِحَاجَةٍ وَهُوَ لَا يُرِيْدُ الرَّجْعَةَ فَهُوَ مُنَافِقٌ". رَوَاهُ ابْنُ مَاجَهْ.

1076. (25) [1/337-అతి బలహీనం]

'ఉస్మాన్ బిన్ 'అఫ్ఫాన్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "తాను మస్జిద్‌లో ఉండగా అజా'న్ అయినా మస్జిద్ నుండి బయటకు వెళ్ళి అకారణంగా రానివాడు కపటాచారి." (ఇబ్నె మాజహ్)

1077 [26] (صحيح) (338/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "مَنْ سَمِعَ النِّدَاءَ فَلَمْ يُجِبْهُ فَلَا صَلَاةَ لَهُ إِلَّا مِنْ عُذْرٍ". رَوَاهُ الدَّارَقُطْنِيُّ.

1077. (26) [1/338-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అజా'న్ విని సమాధానం ఇవ్వనివాడు అంటే నోటితో ముఅజ్జిన్ పలుకులను వల్లించనివాడూ, మస్జిద్‌లోకి నమా'జు చదవడానికి రానివాడి యొక్క నమా'జు స్వీకరించబడదు. ఎందుకంటే, ముఅజ్జిన్, 'నమా'జు చదవడానికి రండి,' అని అన్నాడు. దానికి సమాధానం నమా'జు చదవడానికి వచ్చి ఉండ వలసింది. కాని అతను నమా'జు చదవడానికి రాలేదు. అంటే అతను అజా'న్ కు సమాధానం ఇవ్వలేదు. అందువల్ల అతని నమా'జు స్వీకరించబడదు. అంటే ఒకవేళ మస్జిదుకు రాకుండా ఇంట్లో ఒంటరిగా నమా'జు చదివితే, అతని ఈ నమా'జు స్వీకరించ బడదు. అయితే ఏదైనా అనారోగ్య కారణం ఉండి, మస్జిదుకు రాకుండా ఇంట్లో నమా'జు చదువుకుంటే, అతని నమాజు స్వీకరించబడుతుంది. (దారు ఖు'తునీ)

1078 [27] (صحيح) (338/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ أُمِّ مَكْتُوْمٍ قَالَ: يَا رَسُوْلَ اللهِ إِنَّ الْمَدِيْنَةَ كَثِيْرَةُ الْهَوَامِّ وَالسِّبَاعِ. وَأَنَا ضَرِيْرُ الْبَصَرِ فَهَلْ تَجِدُ لِيْ مِنْ رُّخْصَةٍ؟ قَالَ: "هَلْ تَسْمَعُ حَيَّ عَلَى الصَّلَاةِ حَيَّ عَلَى الْفَلَاحِ؟" قَالَ: نَعَمْ. قَالَ: "فَحَيَّهَلًا". وَلَمْ يَرَخِّصْ لَهُ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ.

1078. (27) [1/338-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ ఉమ్మె మక్తూమ్ (ర) కథనం: 'ఓ ప్రవక్తా! మదీనహ్ లో చాలా హానికరమైన జంతువులు ఉన్నాయి. నేను అంధుడను. ఒకవేళ నేను ఈ కారణం వల్ల నమా'జు చదవడానికి మస్జిద్‌కు రాలేకపోతే మీరు నాకు ఇంట్లో నమా'జు చదువుకోమని అనుమతిస్తారా?' అని విన్నవించుకున్నాను. దానికి ప్రవక్త (స) ముఅజ్జి'న్ " 'హయ్య 'అల'స్సలాహ్" -- 'నమా'జు వైపునకు రండి', " 'హయ్య 'అలల్ ఫలా'హ్" -- 'సాఫల్యం వైపునకు రండి.' అనేవి వింటావా?' అని అడిగారు. నేను, 'అవునని,' అన్నాను. అప్పుడు ప్రవక్త (స), 'మరయితే రావాలి,' అని అన్నారు. అతనికి అనుమతి ఇవ్వలేదు. [223] (అబూ దావూ'ద్, నసాయి')

---

223) వివరణ-1078: ఇది ఇస్లామ్ ప్రారంభకాలం నాటి ఆదేశం. ఆ తరువాత ఈ ఆదేశం రద్దయిపోయింది. అంధులకు ఇంట్లో నమా'జుచదువుకునే అనుమతి లభించింది. 'ఉత్‌బాన్ బిన్ మాలిక్ కు అతని అంధత్వం వల్ల ఇంట్లో నమా'జు చదువుకునే అనుమతి ఇవ్వబడింది. ఇంకా సామూహిక నమా'జు నుండి కూడా మినహాయింపు ఇవ్వబడింది. స్వయంగా ప్రవక్త (స) అతని ఇంటికి వెళ్ళి అతనికి నమా'జు చదివించారు. 'ఉత్‌బాన్ బిన్ మాలిక్ తన సంఘటనను ఇలా పేర్కొన్నారు, "నేను నా జాతి వారిని ఇమాముగా నమా'జు చదివించేవాడిని. అంధుడిగా అయిపోయాను. మస్జిద్ వరకు చేయి పట్టుకొని తీసుకువచ్చేవారు కూడా ఎవరూ లేరు. చీకటి రాత్రులు, వర్షం పడి వీధులు నీటిమయంగా ఉండేవి. అప్పుడు నేను, ఓ ప్రవక్తా! చీకటిగా ఉంటుంది. నీరు చాలా ఎక్కువగా ఉంది. మస్జిద్‌కు రాలేను. సామూహికంగా నమా'జు చదవలేను. తమరు నా ఇంటికి వచ్చి, నమా'జు చదివితే, నేను మీరు నమా'జు చదివిన స్థలాన్ని ముసల్లాగా చేసుకొని అక్కడే నమా'జు చదువు కుంటాను అని విన్నవించుకున్నాడు. ప్రవక్త (స) అతని కోరికపై అతని ఇంటికి వెళ్ళారు. నీవు

1079 [28] (صحيح) (338/1)

وَعَنْ أُمِّ الدَّرْدَاءِ قَالَتْ: دَخَلَ عَلَيَّ أَبُو الدَّرْدَاءِ وَهُوَ مُغْضَبٌ فَقُلْتُ: مَا أَغْضَبَكَ؟ قَالَ: وَاللهِ مَا أَعْرِفُ مِنْ أَمْرِ أُمَّةِ مُحَمَّدٍ صلى الله عليه وسلم شَيْئًا إِلَّا أَنَّهُمْ يُصَلُّونَ جَمِيعًا. رَوَاهُ الْبُخَارِيُّ.

1079. (28) [1/338-దృఢం]

ఉమ్ము దర్‌దా' (ర) కథనం: నా భర్త అబూ దర్‌దా కోపంలో వచ్చారు. 'కోపం ఎలా వచ్చిందని,' నేను అడిగాను. దానికి అతడు, 'అల్లాహ్ సాక్షి! ము'హమ్మద్ అనుచర సమాజం యొక్క ఏ పనీ నాకు తెలియదు, వారు కేవలం సామూహికంగా నమా'జు మాత్రం చదువుకుంటున్నారు,' అని అన్నారు. [224] (బు'ఖారీ)

1080 [29] (صحيح) (338/1)

وَعَنْ أَبِي بَكْرِ بْنِ سُلَيْمَانَ بْنِ أَبِي حَثْمَةَ قَالَ: إِنَّ عُمَرَ بْنَ الْخَطَّابِ فَقَدَ سُلَيْمَانَ بْنَ أَبِي حَثْمَةَ فِي صَلَاةِ الصُّبْحِ وَإِنَّ عُمَرَ غَدَا إِلَى السُّوقِ وَمَسْكَنُ سُلَيْمَانَ بَيْنَ الْمَسْجِدِ وَالسُّوقِ فَمَرَّ عَلَى الشِّفَاءِ أُمِّ سُلَيْمَانَ. فَقَالَ لَهَا لَمْ أَرَ سُلَيْمَانَ فِي الصُّبْحِ فَقَالَتْ إِنَّهُ بَاتَ يُصَلِّي فَغَلَبَتْهُ عَيْنَاهُ. فَقَالَ عُمَرُ لَأَنْ أَشْهَدَ صَلَاةَ الصُّبْحِ فِي الْجَمَاعَةِ أَحَبُّ إِلَيَّ مِنْ أَنْ أَقُومَ لَيْلَةً. رَوَاهُ مَالِكٌ.

1080. (29) [1/338-దృఢం]

అబూ బకర్ బిన్ సులైమాన్ బిన్ అబూ 'హుస్మా' (ర) కథనం: సులైమాన్ బిన్ అబీ హుస్మ' (ర) ఉదయం సామూహిక నమా'జులో పాల్గొనలేదు. 'ఉమర్ (ర) అతన్ని చూడలేదు. నమా'జు తర్వాత బజారువైపు వెళ్ళారు. సులైమాన్ ఇల్లు మస్జిద్ మరియు బజారుకు మధ్యలో ఉంది. వాస్తవం తెలుసుకోవడానికి సులైమాన్ ఇంటికి వెళ్ళారు. ఈ రోజు సులైమాన్ ఎందుకు రాలేదని సులైమాన్ తల్లి షఫాను, 'ఈ రోజు నేను ఉదయం నమా'జులో సులైమాన్‌ను చూడలేదని,' అన్నారు. దానికి సులైమాన్ తల్లి, 'ఈ రోజు రాత్రంతా సులైమాన్ నమా'జులు చదివాడు. ఉదయం అతనికి నిద్ర ముంచుకొచ్చింది. నిద్రపోయాడు. అందువల్లే మస్జిదుకు రాలేక పోయాడు,' అని అన్నది. దానికి 'ఉమర్(ర), 'రాత్రంతా నమా'జు చదవటం కన్నా ఉదయం నమా'జు సామూహికంగా చదవడం శ్రేష్ఠమైనది,' అని అన్నారు. [225] (మాలిక్)

1081 [30] (ضعيف) (339/1)

وَعَنْ أَبِي مُوسَى الْأَشْعَرِيِّ قَالَ: قَالَ رَسُولُ اللهِ صلى الله عليه وسلم: "اثْنَانِ فَمَا فَوْقَهُمَا جَمَاعَةٌ". رَوَاهُ ابْنُ مَاجَهْ.

1081. (30) [1/339-బలహీనం]

అబూ మూసా అష్'అరీ(ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం "రెండు మరియు రెండుకంటే ఎక్కువ సామూహిక నమా'జు అవుతుంది." [226] (ఇబ్నె మాజహ్)

1082 [31] (صحيح) (339/1)

ఎక్కడ నమా'జు చదువుతావు అని అడిగారు. దాని కతను ఇంట్లో ఒక మూలవైపు చూపించాడు. ప్రవక్త (స) మరియు అనుచరులు నమా'జు చదివారు. వివరాలు బు'ఖారీలో ఉన్నాయి. ఈ 'హదీసు' ద్వారా అంధులకు సామూహిక నమా'జు నుండి మినహాయింపు ఉందని తెలిసింది. అబూ దావూద్ లో 'అబ్దుల్లాహ్ బిన్ ఉమ్మె మక్తూమ్ కు కూడా అనుమతి ఇవ్వడం జరిగింది. వీటి ద్వారా ముందు అనుమతి ఇవ్వడం జరగలేదు. తరువాత ప్రవక్త(స) అనుమతి ఇచ్చారు. అయితే వాస్తవం అల్లాహ్(త) కే తెలుసు.

224) వివరణ-1079: ప్రవక్త (స) కాలంలో సత్కార్యాల్లో చూపి నంత ఉత్సాహం, ప్రవక్త (స) మరణానంతరం లేదు. ఈ పరిస్థితిని చూచి, ప్రవక్త (స) చాలా బాధ కలిగింది. అందువల్ల ప్రవక్త (స) ఆగ్రహానికి గురయ్యారు. ప్రజలు అన్ని విషయాలను చిందరవందరగా చేసివేశారు. ఇప్పుడు కేవలం సామూహికంగా నమా'జు మాత్రం చదువుకుంటున్నారు. దాన్ని కూడా కొంత అటూ ఇటూ చేసి ఉంచారని బాధపడ్డారు.

225) వివరణ-1080: అంటే ఈ 'హదీసు' ద్వారా ఉదయం నమా'జు సామూహికంగా చదవటం రాత్రంతా నమా'జులు చదవటం కన్నా ఉత్తమం అని తెలిసింది.

226) వివరణ-1081: ఇద్దరు ఉంటే ఒకరు ఇమాముగా, మరొకరు ముఖ్తదీగా కలసి చదవాలి. సామూహిక నమా'జు పుణ్యం వారికి లభిస్తుంది. ఒకవేళ ముగ్గురు ఉంటే, ఒకరు ఇమాముగా ఇద్దరు ముఖ్తదీలుగా నమా'జు చదవాలి. వారికి సామూహిక నమా'జు పుణ్యం లభిస్తుంది.

وَعَنْ بِلَالِ بْنِ عَبْدِ اللهِ بْنِ عُمَرَ عَنْ أَبِيْهِ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا تَمْنَعُوا النِّسَاءُ حُظُوْظَهُنَّ مِنَ الْمَسَاجِدِ إِذَا اسْتَأْذَنْتَكُمْ". فَقَالَ بِلَالٌ: وَاللهِ لَنَمْنَعُهُنَّ. فَقَالَ لَهُ عَبْدُ اللهِ أَقُوْلُ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَتَقُوْلُ أَنْتَ لَنَمْنَعُهُنَّ.

1082. (31) [1/339-దృఢం]

బిలాల్ బిన్ 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) తన తండ్రి 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) ద్వారా కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీ స్త్రీలు మిమ్మల్ని మస్జిదులకు వెళతామని అనుమతి కోరితే, మస్జిదుల నుండి తమ వంతు పొందటం నుండి వారిని ఆపకండి. అంటే మస్జిదుల్లో నమా'జు చదవటం వల్ల అధిక పుణ్యం లభిస్తుంది. అది వారివంతు. మస్జిదులకు వెళ్ళటాన్ని వారించకండి, అనుమతించండి."

'అబ్దుల్లాహ్ కుమారులు మరియు బిలాల్ (ర), "అల్లాహ్ సాక్షి! మేము తప్పకుండా స్త్రీలను మస్జిద్‌కు రాకుండా వారిస్తాము,' అని అన్నారు. అది విని 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్, ప్రవక్త (స) ఆపవద్దని,' అన్నారని నేనంటే నువ్వు ఆపుతానని అంటున్నావు." అని అన్నారు.

1083 [32] (صحيح) (339/1)

وَفِيْ رِوَايَةِ سَالِمٍ عَنْ أَبِيْهِ قَالَ: فَأَقْبَلَ عَلَيْهِ عَبْدُ اللهِ فَسَبَّهُ سَبًّا مَا سَمِعْتُ سَبَّهُ مِثْلَهُ قَطُّ وَقَالَ: أُخْبِرُكَ عَنْ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم وَتَقُوْلُ: وَاللهِ لَنَمْنَعُهُنَّ. رَوَاهُ مُسْلِمٌ.

1083. (32) [1/339-దృఢం]

సాలిమ్ ఉల్లేఖనంలో ఇలా ఉంది," 'అబ్దుల్లాహ్ బిన్ బిలాల్ వైపు తిరిగి చాలా కఠినంగా మాట్లాడారు. అలా అధికంగా మాట్లాడటం నేనెప్పుడూ చూడలేదు. ఇంకా నేను నీకు ప్రవక్త (స) 'హదీసు'ను వినిపిస్తున్నాను. కాని నువ్వు ప్రమాణం చేసి వారిస్తానని అంటున్నావు,' అని అన్నారు. (ముస్లిమ్)

1084 [33] (صحيح) (339/1)

وَعَنْ مُجَاهِدٍ عَنْ عَبْدِ اللهِ بْنِ عُمَرَ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم قَالَ: "لَا يَمْنَعَنَّ رَجُلٌ أَهْلَهُ أَنْ يَّأْتُوا الْمَسَاجِدَ". فَقَالَ ابْنٌ لِّعَبْدِ اللهِ بْنِ عُمَرَ: فَإِنَّا نَمْنَعُهُنَّ. فَقَالَ عَبْدُ اللهِ: أُحَدِّثُكَ عَنْ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم وَتَقُوْلُ هَذَا؟ قَالَ: فَمَا كَلَّمَهُ عَبْدُ اللهِ حَتَّى مَاتَ. رَوَاهُ أَحْمَدُ.

1084. (33) [1/339-దృఢం]

ముజాహిద్, 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ ద్వారా ప్రవక్త (స), "మీలో ఎవ్వరూ తమ ఇంటివారిని అంటే స్త్రీలను మస్జిదులకు రాకూడదని వారించకూడదు," అని అన్నారని అన్నారు. దానిపై 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ కొడుకు బిలాల్, 'మేము తప్పకుండా స్త్రీలను మస్జిదులకు రాకుండా వారిస్తాం,' అని అన్నారు. అది విని, 'అబ్దుల్లాహ్ బిన్'ఉమర్ "నేను నీకు ప్రవక్త (స) 'హదీసు' వినిపిస్తుంటే, నీవు వారిస్తానని అంటున్నావు. ఆ తరువాత నుండి 'అబ్దుల్లాహ్ మరణించేవరకు తన కొడుకుతో మాట్లాడలేదు." [227] (అ'హ్మద్)

=====

24 - بَابُ تَسْوِيَةِ الصَّفِّ

24. పంక్తులను సరిచేయటం

ఇందులో పంక్తులను సరిచేయటాన్ని గురించి ప్రాధాన్యత చెప్పటం జరిగింది. కలసి నిలబడాలని, ముందూ వెనుకా కాకూడదని, మధ్య ఖాళీ ఉంచ కూడదని, హెచ్చరించటం జరిగింది. కలసి నిలబడక పోయినా, మధ్య ఖాళీగా ఉంచినా, ఆ నమా'జు అసంపూర్ణమైనది. వీటిని గురించి క్రింది 'హదీసు'లు పేర్కొనబడ్డాయి.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1085 [1] (صحيح) (340/1)

عَنِ النُّعْمَانَ بْنِ بَشِيْرٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُسَوِّيْ صُفُوْفَنَا حَتَّى كَأَنَّمَا يُسَوِّيْ بِهَا الْقِدَاحَ حَتَّى رَأَى أَنَّا

227) వివరణ-1084: ఈ రెండు 'హదీసు'ల ద్వారా స్త్రీలు మస్జిదులో నమా'జు చదువుతామని అంటే వారికి అనుమతి ఇవ్వాలి. వారించకూడదు. లేకుంటే 'హదీసు'కు వ్యతిరేకత అవుతుంది. దైవాదేశాల కోసం, ప్రవక్త (స) ఉపదేశాల కోసం ఎవరైనా తన వారితో మాట్లాడటం మానివేస్తే, ధర్మసమ్మతమే.

قَدْ عَقَلْنَا عَنْهُ ثُمَّ خَرَجَ يَوْمًا فَقَامَ حَتَّى كَادَ أَنْ يُكَبِّرَ فَرَأَى رَجُلًا بَادِيًا صَدْرُهُ مِنَ الصَّفِّ. فَقَالَ: "عِبَادَ اللهِ لَتُسَوُّنَ صُفُوفَكُمْ أَوْ لَيُخَالِفَنَّ اللهُ بَيْنَ وُجُوهِكُمْ". رَوَاهُ مُسْلِمٌ.

1085. (1) [1/340-దృఢం]

నో'మాన్ బిన్ బషీర్ (ర) కథనం: ప్రవక్త (స) మా పంక్తులను సరిచేసేవారు. చివరికి బాణం ద్వారా సరి చేసేవారు. మేమంతా పంక్తులను సరిచేసుకున్నామని గ్రహించిన తర్వాత నమా'జు ప్రారంభించేవారు. ఒక రోజు ప్రవక్త (స) వచ్చారు. నమా'జు చదివించటానికి నిలబడ్డారు. తక్‌బీర్ పలకాలని అనుకున్నారు. ఇంతలో ఒక వ్యక్తి తన గుండె భాగాన్ని కొంత ముందుకు ఉంచినట్టు అనిపించింది. అప్పుడు ప్రవక్త (స), "ఓ అల్లాహ్ దాసులారా! మీరు మీ పంక్తులను ఖచ్చితంగా సరిచేసుకోండి. లేకుంటే అల్లాహ్ మీ ముఖాల మధ్య వ్యతిరేకత జనింపజేస్తాడు." [228] (ముస్లిమ్)

1086 [2] (صحيح) (340/1)

وَعَنْ أَنَسٍ قَالَ: أُقِيمَتِ الصَّلَاةُ فَأَقْبَلَ عَلَيْنَا رَسُولُ اللهِ صلى الله عليه وسلم بِوَجْهِهِ فَقَالَ: "أَقِيمُوا صُفُوفَكُمْ وَتَرَاصُّوا فَإِنِّي أَرَاكُمْ مِنْ وَرَاءِ ظَهْرِي". رَوَاهُ الْبُخَارِيُّ. وَفِي الْمُتَّفَقِ عَلَيْهِ قَالَ: "أَتِمُّوا الصُّفُوفَ فَإِنِّي أَرَاكُمْ مِنْ وَرَاءِ ظَهْرِي".

1086. (2) [1/340-దృఢం]

అనస్ (ర) కథనం: ఇఖామత్ పలకబడింది. ప్రవక్త (స) మావైపు తిరిగి ఇలా అన్నారు, "పంక్తులను సరిచేసుకోండి, పరస్పరం కలసి నిలబడండి. నేను మిమ్మల్ని వెనుక నుండి కూడా చూస్తాను." [229] (బు'ఖారీ, ముస్లిమ్)

1087 [3] (متفق عليه) (340/1)

وَعَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ صلى الله عليه وسلم: "سَوُّوا صُفُوفَكُمْ. فَإِنَّ تَسْوِيَةَ الصُّفُوفِ مِنْ إِقَامَةِ الصَّلَاةِ". إِلَّا أَنَّ عِنْدَ مُسْلِمٍ: "مِنْ تَمَامِ الصَّلَاةِ".

1087. (3) [1/340-ఏకీభవితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "పంక్తులను తిన్నగా, సరిగా చేసుకోండి. ఎందుకంటే పంక్తులను సరిచేయటం నమా'జును పూర్తిచేయటం లేదా నమా'జును సరిగాచేయటం అవుతుంది." [230] (బు'ఖారీ, ముస్లిమ్)

---

228) వివరణ-1085: ముఖాల మధ్య వ్యతిరేకత అంటే మీరు పంక్తులను వంకరగా ఉంచితే, మీలో వ్యతిరేకత ఉంటుంది. సరిచేస్తే, ఐకమత్యం, ఏకాభిప్రాయం ఉంటుంది. పంక్తులను వంకరగా ఉంచితే, హృదయాల్లో వ్యతిరేకత చోటుచేసు కుంటుంది. పంక్తులను సరిచేయటం వల్ల హృదయాల్లో ప్రేమ జనిస్తుంది. కనుక పంక్తులను తిన్నగా ఉంచండి.

229) వివరణ-1086: ఈ 'హదీసు'లో "తరా'స్సూ" అనే పదం ఉంది. దీని అర్థం, నమాజు పంక్తుల్లో కలసి నిలబడండి. ఒక వ్యక్తి చీలమండ మరొకరి చీలమండతో కలసి ఉండాలి. భుజానికి భుజం కలసి ఉండాలి. మధ్య ఖాళీ ఉండకూడదు. అందువల్లే అనుచరులు చీలమండలు, భుజాలు కలిపి నిలబడేవారు. బు'ఖారీలో ఇలా ఉంది, "నో'మాన్ బిన్ బషీర్ (ర) కథనం: పంక్తుల్లో పరస్పరం చీలమండలు, భుజాలు కలిపి నిలబడటం చూసేవాడిని. ప్రవక్త(స) ద్వారా అనస్ (ర) కథనం: 'మీ పంక్తులు తిన్నగా ఉంచండి. మిమ్మల్ని వెనుక నుండి చూస్తూ ఉంటాను.' మాలో ప్రతి ఒక్కరూ నమాజులో తన ప్రక్కవారి **పాదానికి పాదంతో, భుజానికి భుజంతో** కలిపి నిలబడేవారు." (బు'ఖారీ). ముందు 'హదీసు'ల్లో ఈ పదాలు వస్తున్నాయి. అదేవిధంగా "**సుద్దుల్ ఖలల్**," అంటే మధ్య స్థలాన్ని మూసివేయండి. షై'తాన్ కోసం మధ్యలో స్థలాన్ని ఉంచకండి,' అని ఆదేశించేవారు. దీని ద్వారా నమా'జులో చక్కగా కలసి నిలబడాలని తెలుస్తుంది. దీన్ని గురించి ప్రవక్త (స) నొక్కిచెప్పి ఉన్నారు. కాని చాలా విచారకరమైన విషయం ఏమి టంటే, ప్రజలు ప్రవక్త (స) సాంప్రదాయాన్ని వదలివేశారు. ఎంత విడిగా నిలుచుంటారంటే మరో వ్యక్తి వారిమధ్య నిలబడాలనుకుంటే నిలబడగలడు. ఉద్దేశ్యపూర్వకంగా ఇలా నిలబడటం ప్రవక్త సాంప్రదాయానికి వ్యతిరేకం. ఇది నమా'జుకు హానికరం. ఎందుకంటే కొన్ని ఉల్లేఖనాల్లో పంక్తులను సరిచేయటం నమా'జును స్థాపించటంగా పేర్కొనటం జరిగింది. అంటే ఒకవేళ పంక్తి సరిగా లేకుంటే నమా'జు అసంపూర్ణంగా ఉంటుందని తెలిసింది. క్రింది 'హదీసు'ల ద్వారా ఈ విషయం స్పష్టమవుతుంది.

230) వివరణ-1088: ఇఖామతుస్సలాహ్ మరియు ఇత్మామ్‌ముస్సలాహ్ అంటే నమాజును సరిగా చేయడం

1088 [4] (صحيح) (340/1)

وَعَنْ أَبِيْ مَسْعُوْدِ الْأَنْصَارِيِّ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَمْسَحُ مَنَاكِبَنَا فِيْ الصَّلَاةِ وَيَقُوْلُ: "اسْتَوُوا وَلَا تَخْتَلِفُوْا فَتَخْتَلِفَ قُلُوْبُكُمْ لِيَلِيَنِّيْ مِنْكُمْ أُوْلُوا الْأَحْلَامِ وَالنُّهَى. ثُمَّ الَّذِيْنَ يَلُوْنَهُمْ ثُمَّ الَّذِيْنَ يَلُوْنَهُمْ". قَالَ أَبُوْ مَسْعُوْدٍ: فَأَنْتُمُ الْيَوْمُ أَشَدُّ اخْتِلَافًا. رَوَاهُ مُسْلِمٌ.

1088. (4) [1/340-దృఢం]

అబూ మస్'ఊద్ అ'న్సారీ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జులో మా భుజాలపై చేయిపెట్టి, తిన్నగా నిల బడండి, వ్యతిరేకంగా ఉండకండి. అంటే ముందూ వెనుకా నిలబడకండి, హృదయాలు వ్యతిరేకంగా అయిపోతాయి. వారిలో పెద్దలు తెలివైనవారు నాకు దగ్గరగా నిలబడాలి. ఆ తరువాత వాళ్ళు నిలబడాలి. ఆ తరువాత వాళ్ళు నిలబడాలి అని అనేవారు. అబూ మస్'ఊద్ ఈ కాలంలో మీరు ప్రవక్త (స)కు వ్యతిరేకంగా ఆచరిస్తున్నారు. అంటే ప్రవక్త (స) ఉపదేశాలకు అనుగుణంగా ఆచరించటంలేదు,' అని అన్నారు. [231] (ముస్లిమ్)

1089 [5] (صحيح) (341/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُوْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: لَيَلِنِي مِنْكُمْ أُوْلُو الْأَحْلَامِ وَالنُّهَى ثُمَّ الَّذِيْنَ يَلُوْنَهُمْ "ثَلَاثًا وَإِيَّاكُمْ وَهَيْشَاتِ الْأَسْوَاقِ". رَوَاهُ مُسْلِمٌ.

1089. (5) [1/341-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నాకు దగ్గరగా యుక్తవయస్సుకు చేరి బుద్ధిజ్ఞానాలు గలవారు నిలబడాలి. ఇంకా వారికి దగ్గరగా ఇతర యుక్తవయస్సుకు చేరినవారు నిలబడాలి. బజారుల్లా మస్జిదుల్లో అల్లర్లు చేయకుండా మిమ్మల్ని మీరు కాపాడుకోండి. అంటే బజారుల్లో అల్లర్లు జరిగినట్టు మస్జిదుల్లో అల్లర్లు చేయకండి. (ముస్లిమ్)

1090 [6] (صحيح) (341/1)

وَعَنْ أَبِيْ سَعِيْدِ الْخُدْرِيِّ قَالَ: رَأَى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فِيْ أَصْحَابِهِ تَأَخُّرًا. فَقَالَ لَهُمْ: "تَقَدَّمُوْا وَأْتَمُّوْا بِيْ وَلْيَأْتَمَّ بِكُمْ مَنْ بَعْدَكُمْ لَا يَزَالُ قَوْمٌ يَتَأَخَّرُوْنَ حَتَّى يُؤَخِّرَهُمُ اللهُ". رَوَاهُ مُسْلِمٌ.

1090. (6) [1/341-దృఢం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: ప్రవక్త (స) అనుచరులను నమా'జు పంక్తుల్లో వెనుకనిల్చుని ఉండగా చూశారు. అప్పుడు ప్రవక్త (స) ముందుకు రండి, నన్ను అనుసరించండి. మీ వెనుక వారు మిమ్మల్ని అనుసరిస్తారు. మీరు తిన్నగా ఉంటే మీ వెనుకవారు తిన్నగా ఉంటారు. కొందరు ఎల్లప్పుడూ వెనుక ఉంటారు. ముందు పంక్తులకు, మంచి కార్యాల్లో వెనుక ఉంటారు. చివరికి అల్లాహ్(త) వారిని తన కారుణ్యానికి వెనుకే ఉంచుతాడు. ఒకవేళ వారు స్వర్గంలోకి వెళ్ళే అర్హత గలవారైనా అందరి తరువాత ప్రవేశిస్తారు." (ముస్లిమ్)

1091 [7] (صحيح) (341/1)

وَعَنْ جَابِرِ بْنِ سَمُرَةَ قَالَ: خَرَجَ عَلَيْنَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فَرَآنَا حِلَقًا فَقَالَ: "مَالِيْ أَرَاكُمْ عِزِيْنَ؟" ثُمَّ خَرَجَ عَلَيْنَا فَقَالَ: "أَلَا تَصُفُّوْنَ كَمَا تَصُفُّ الْمَلَائِكَةُ عِنْدَ رَبِّهَا؟" فَقُلْنَا: يَا رَسُوْلَ اللهِ وَكَيْفَ تَصُفُّ الْمَلَائِكَةُ عِنْدَ رَبِّهَا؟ قَالَ: "يُتِمُّوْنَ الصُّفُوْفَ الْأُوْلَى وَيَتَرَاصُّوْنَ فِيْ الصَّفِّ". رَوَاهُ مُسْلِمٌ.

1091. (7) [1/341-దృఢం]

జాబిర్ బిన్ సమురహ్ (ర) కథనం: ప్రవక్త (స) మా వద్దకు వచ్చారు. మమ్మల్ని వేర్వేరుగా గ్రూపులుగా కూర్చోవటం చూశారు. అంటే మేము వేర్వేరుగా కూర్చొని ఉన్నాము. 'వేర్వేరుగా కూర్చోకూడదు. అందరూ కలసి సామూహికంగా కూర్చోవాలి.

అని అర్థం. ఇది యుఖిమూనస్సలాహ్ లో వచ్చింది. అందువల్లే ఇబ్ను హజ్మ్, ఇఖామతుస్సలాహ్ విధి అని అభిప్రాయపడ్డారు. కాని, ఇది విధికాదు. నమా'జును చాలా చక్కగా ఆచరించటం కోసం మాత్రమే.

231) వివరణ-1087: ఇమాము వెనుక వివేకవంతులు, విద్యావంతులు, యుక్తవయస్సు దాటినవారు ఉండాలి. నమా'జు యొక్క నియమ నిబంధనలను అర్థం చేసుకున్నవారు ఉండాలి. ఒకవేళ ఇమాము వు'జూ భంగమయితే, తన వెనుక ఉన్న వారిలో ఒకరిని ఇమాముగా చేసి, తన అవసరం కోసం వెళ్ళాలి. ఈ విధంగా పెద్దలు, పిల్లలు, స్త్రీల పంక్తులు ఉండాలి.

బృందంగా కాక దూరంగా కూర్చోవడం కాపట్య చిహ్నం,' అని అన్నారు. ఆ తరువా మళ్ళీ వచ్చి, మీరు దైవదూతలు పంక్తుల్లా ఎందుకు పంక్తుల్లో ఉండరు,' అని అన్నారు. దానికి మేము, 'ఓ ప్రవక్తా! దైవదూతలు తమ ప్రభువు ముందు ఎలా పంక్తులు కడతారు,' అని విన్నవించుకున్నాము. దానికి ప్రవక్త (స) వారు మొదటి పంక్తిని పూర్తిచేస్తారు. కలసి నిలబడతారు,' అని అన్నారు. [232] (ముస్లిమ్)

1092 [8] (صحيح) (341/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "خَيْرُ صُفُوْفِ الرِّجَالِ أَوَّلُهَا وَشَرُّهَا آخِرُهَا وَخَيْرُ صُفُوْفِ النِّسَاءِ آخِرُهَا وَشَرُّهَا أَوَّلُهَا". رَوَاهُ مُسْلِمٌ.

1092. (8) [1/341-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అందరి కంటే ముందు ఉండే పురుషుల పంక్తి అన్నిటి కంటే ఉత్తమమైనది. స్త్రీలలో ముందు ఉన్నది అన్నిటికంటే చెడ్డ పంక్తి. అందరికంటే వెనుక ఉండే స్త్రీల పంక్తి అన్నిటికంటే ఉత్తమమైనది. పురుషుల వెనుక ఉండే స్త్రీల పంక్తి అన్నిటి కంటే చెడ్డది." [233] (ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1093 [9] (صحيح) (341/1)

وَعَنْ أَنَسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "رُصُّوْا صُفُوْفَكُمْ وَقَارِبُوا بَيْنَهَا وَحَاذُوْا بِالْأَعْنَاقِ فَوَالَّذِيْ نَفْسِيْ بِيَدِهِ إِنِّيْ لَأَرَى الشَّيْطَانَ يَدْخُلُ مِنْ خَلَلِ الصَّفِّ كَأَنَّهَا الْحَذَفُ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1093. (9) [1/341-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీరు నమా'జు పంక్తుల్లో కలసి నిలబడండి. ఇంకా పంక్తుల మధ్య మరో పంక్తికి సరిపడేంత ఖాళీ ఉంచకండి. చేతులకు చేతులు, భుజాలకు భుజాలు సరిగ్గా ఉంచండి. ఎవరిచేతిలో నా ప్రాణం ఉందో ఆయన సాక్షి! షై'తాన్ పంక్తుల మధ్య ఖాళీగా ఉన్న సందుల్లో నల్లని మేక పిల్లలా దూరటం నేను చూస్తున్నాను." [234] (అబూ దావూ'ద్)

1094 [10] (صحيح) (342/1)

وَعَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَتِمُّوا الصَّفَّ الْمُقَدَّمَ ثُمَّ الَّذِيْ يَلِيْهِ فَمَا كَانَ مِنْ نَقْصٍ فَلْيَكُنْ فِيْ الصَّفِّ الْمُؤَخَّرِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1094. (10) [1/342-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీరు మొదటి పంక్తిని పూర్తిచేయండి. తరువాత రెండవ పంక్తిలో నిలబడండి. కొరత ఉంటే చివరి పంక్తిలో కొరత ఉండాలి." (అబూ దావూ'ద్)

1095 [11] (ضعيف) (342/1)

---

232) వివరణ-1091: అంటే మొదటి పంక్తి పూర్తయితే, రెండవ పంక్తి పూర్తిచేస్తారు. పరస్పరం కలసి నిలబడతారు. ఒకవేళ మొదటి పంక్తిలో స్థలం ఉంటే రెండవ పంక్తిలో నిలబడకూడదు. పంక్తిలో దూరంగా నిలబడకూడదు.

233) వివరణ-1092: పురుషుల మొదటి పంక్తి అన్నిటికంటే ఉత్తమమైనది అంటే, అన్నిటి కంటే మొదటి పంక్తికి పుణ్యం అధికంగా లభిస్తుంది. స్త్రీలకు దూరంగా ఉండటం వల్ల వినయ విధేయతలు, భక్తిశ్రద్ధలు వారిలో ఎక్కువగా ఉంటాయి. అదే విధంగా పురుషుల చివరి పంక్తి అన్నిటికంటే చెడ్డది అని అంటే స్త్రీలకు దగ్గరగా ఉండటం వల్ల వెనుక ఉండే పంక్తిలో భక్తి శ్రద్ధలు అంత అధికంగా ఉండవు. అందువల్ల వారికి పుణ్యం తక్కువగా లభిస్తుంది. అదేవిధంగా పురుషులకు దగ్గరగా ఉన్న స్త్రీల మొదటి పంక్తిలో వినయ విధేయతలు, భక్తి శ్రద్ధలు పురుషులకు దగ్గరగా ఉండటంవల్ల అధికంగా ఉండవు. అందు వల్ల వారికి కూడా తక్కువ పుణ్యం లభిస్తుంది. అదేవిధంగా స్త్రీల చివరి పంక్తిలో పురుషులకు దూరంగా ఉండటంవల్ల వారిలో వినయవిధేయతలు, భక్తి శ్రద్ధలు అధికంగా ఉండటం వల్ల వారికి అధికంగా పుణ్యం లభిస్తుంది.

234) వివరణ-1093: ఈ 'హదీసు' ద్వారా పంక్తిలో రెండు వ్యక్తుల మధ్య ఖాళీ స్థలాన్ని ఉంచకూడదు. ఒకరి పాదంతో మరొకరి పాదం కలసి ఉండాలి. లేకపోతే షైతాన్ ఇద్దరి మధ్య నిలబడి ప్రేరేపణలకు గురిచేసి వారి నమా'జును పాడుచేస్తాడు.

وَعَنِ الْبَرَاءِ بْنِ عَازِبٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "إِنَّ اللهَ وَمَلَائِكَتَهُ يُصَلُّوْنَ عَلَى الَّذِيْنَ يَلُوْنَ الصُّفُوْفَ الْأُوَّلَ وَمَا مِنْ خُطْوَةٍ أَحَبَّ إِلَى اللهِ مِنْ خُطْوَةٍ يَّمْشِيْهَا يَصِلُ الْعَبْدُ بِهَا صَفًّا". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1095. (11) [1/342-బలహీనం]

బరా' బిన్ 'ఆ'జిబ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్ మరియు ఆయన దూతలు మొదటి పంక్తిలో ఉన్న వారిపై కారుణ్యం అవతరింపజేస్తారు. ఇంకా వారి క్షమాపణ కొరకు ప్రార్థిస్తారు. అదేవిధంగా మొదటి పంక్తికి దగ్గరగా ఉన్నవారికి కూడా ఈ విశిష్ఠత లభిస్తుంది. ఇంకా పంక్తిని సరిచేయటానికి, పూర్తిచేయటానికి వేసే అడుగు అల్లాహ్(త)కు చాలా ప్రియమైనది." [235] (అబూ దావూ'ద్)

1096 [12] (حسن) (342/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ اللهَ وَمَلَائِكَتَهُ يُصَلُّوْنَ عَلَى مَيَامِنِ الصُّفُوْفِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1096. (12) [1/342-ప్రామాణికం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "పంక్తిలో కుడిప్రక్క నిలబడే వారిపై అల్లాహ్ మరియు ఆయన దూతలు కారుణ్యం కురిపిస్తారు, మరియు వారి క్షమాపణకు దు'ఆ చేస్తారు." [236] (అబూ దావూ'ద్)

1097 [13] (صحيح) (342/1)

وَعَنِ النُّعْمَانَ بْنِ بَشِيْرٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُسَوِّيْ صُفُوْفَنَا إِذَا قُمْنَا إِلَى الصَّلَاةِ فَإِذَا اسْتَوَيْنَا كَبَّرَ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1097. (13) [1/342-దృఢం]

నో'మాన్ బిన్ బషీర్ (ర) కథనం: "ప్రవక్త (స) స్వయంగా మా పంక్తులను సరిచేసేవారు. అప్పుడు మేము నమా'జు కోసం పంక్తుల్లో నిలబడి ఉండేవాళ్ళం. మేము పంక్తులను సరిచేసుకున్న తరువాత ప్రవక్త (స) తక్బీరె త'హ్రీమ పలికి నమా'జు ప్రారంభించే వారు." (అబూ దావూ'ద్)

1098 [14] (ضعيف) (342/1)

وَعَنْ أَنَسٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ عَنْ يَّمِيْنِهِ: "اعْتَدِلُوْا سَوُّوْا صُفُوْفَكُمْ". وَعَنْ يَّسَارِهِ: "اعْتَدِلُوْا سَوُّوْا صُفُوْفَكُمْ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1098. (14) [1/342-బలహీనం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) తన కుడివైపు ఉన్న వారితో 'తిన్నగా నిలబడండి, పంక్తులను సరిచేసుకోండి,' అని చెప్పే వారు. ఇంకా ఎడమవైపు ఉన్న వారితో కూడా ఇలాగే అనే వారు. (అబూదావూ'ద్)

1099 [15] (صحيح) (343/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "خِيَارُكُمْ أَلْيَنُكُمْ مَنَاكِبَ فِيْ الصَّلَاةِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1099. (15) [1/343-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నమా'జులో తమ భుజాలను వినయ విధేయతలతో ఉంచేవారే అందరికంటే ఉత్తములు." [237] (అబూ దావూ'ద్)

---

235) వివరణ-1095: పంక్తిలో పాదానికి పాదం కలిపి నిలబడటం గురించి చాలా ప్రాధాన్యత ఉంది. పంక్తిని కలపడానికి, పంక్తిని పూర్తిచేయడానికి వేసే అడుగు అల్లాహ్ (త) వద్ద అన్నిటి కంటే శ్రేష్ఠమైనది.

236) వివరణ-1096: పంక్తిలో కుడివైపు అంటే, ఇమాముకు కుడివైపు నిలబడేవారు. అలా అని అందరూ కుడివైపు నిలబడకూడదు. ఎడమవైపు కూడా నిలబడటానికి ప్రాధాన్యత ఉంది.

237) వివరణ-1099: భుజాలను సన్నిహితంగా ఉంచటం అంటే, తన భుజాన్ని ప్రక్కవారి భుజంతో కలిపి ఉంచాలి, గర్వంగా ప్రవర్తించరాదు. వినయవిధేయతలు, భక్తిశ్రద్ధలు కనబరచాలి. అటూఇటూ చూడకూడదు. తన ప్రక్కవారిని, ఇతరులకు భుజాల ద్వారా హాని చేకూర్చరాదు. ఇంకా ఒకవేళ ఇద్దరు వ్యక్తుల మధ్య స్థలం ఖాళీగా ఉండి, వెనుక స్థలం లేక అక్కడ నిలబడగోరితే, తన భుజాలను సన్నిహితంగా చేసుకోవాలి, కఠినంగా వ్యవహరించరాదు. అతనికి అక్కడ నిలబడటానికి అవకాశం ఇవ్వాలి.

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

1100 [16] (صحيح) (343/1)

عَنْ أَنَسٍ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يَقُوْلُ: "اِسْتَوُوا اِسْتَوُوا اِسْتَوُوا فَوَالَّذِيْ نَفْسِيْ بِيَدِهِ إِنِّيْ لَأَرَاكُمْ مِّنْ خَلْفِيْ كَمَا أَرَاكُمْ مِنْ بَيْنَ يَدَيَّ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1100. (16) [1/343-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జు చదివించ డానికి నిలబడినపుడు, "సరిగ్గా నిలబడండి, సరిచేసు కోండి, ముందూ వెనుకా నిలబడకండి. అల్లాహ్ సాక్షి! నేనెలా ముందు నుండి చూస్తానో, వెనుక నుండి కూడా చూస్తాను అని అన్నారు." (అబూ దావూ'ద్)

1101 [17] (ضعيف) (343/1)

وَعَنْ أَبِيْ أُمَامَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ اللهَ وَمَلَائِكَتَهُ يُصَلُّوْنَ عَلَى الصَّفِّ الْأَوَّلِ". قَالُوْا يَا رَسُوْلَ اللهِ وَعَلَى الثَّانِيْ قَالَ: "إِنَّ اللهَ وَمَلَائِكَتَهُ يُصَلُّوْنَ عَلَى الصَّفِّ الْأَوَّلِ". قَالُوْا يَا رَسُوْلَ اللهِ وَعَلَى الثَّانِيْ. قَالَ: "إِنَّ اللهَ وَمَلَائِكَتَهُ يُصَلُّوْنَ عَلَى الصَّفِّ الْأَوَّلِ". قَالُوْا يَا رَسُوْلَ اللهِ وَعَلَى الثَّانِيْ؟ قَالَ: "وَعَلَى الثَّانِيْ". قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "سَوُّوْا صُفُوْفَكُمْ وَحَاذُوْا بَيْنَ مَنَاكِبِكُمْ وَلِيْنُوْا فِيْ أَيْدِيْ إِخْوَانِكُمْ وَسُدُّوا الْخَلَلَ فَإِنَّ الشَّيْطَانَ يَدْخُلُ بَيْنَكُمْ بِمَنْزِلَةِ الْحَذْفِ". يَعْنِيْ أَوْلَادَ الضَّأْنِ الصِّغَارِ. رَوَاهُ أَحْمَدُ.

1101. (17) [1/343-బలహీనం]

అబూ 'ఉమామహ్ (ర) కథనం: ప్రవక్త (స) 'మొదటి పంక్తిలో ఉన్న వారిపై అల్లాహ్ (త) కారుణ్యం అవత రింపజేస్తాడు మరియు ఆయన దూతలు వారి క్షమాపణ కోసం ప్రార్థిస్తూ ఉంటారు,' అని అన్నారు. దానికి అనుచరులు ఓ ప్రవక్తా! రెండవ పంక్తి వారి గురించి,' అని విన్నవించుకున్నారు. ప్రవక్త (స) అల్లాహ్ (త) మొదటి పంక్తిలో ఉన్న వారిపై తన కారుణ్యం కురిపిస్తాడు. మరియు ఆయన దూతలు వారి క్షమాపణ కొరకు ప్రార్థిస్తారు,' అని అన్నారు. అప్పుడు అనుచరులు, 'ఓ ప్రవక్తా! రెండవ పంక్తి వారిపై,' అని విన్నవించుకున్నారు. మళ్ళీ ప్రవక్త (స), 'అల్లాహ్ మొదటి పంక్తి వారిపై తన కారుణ్యాన్ని కురి పిస్తాడు, మరియు ఆయన దూతలు వారి క్షమాపణ కొరకు దు'ఆ చేస్తారు,' అని అన్నారు. అనుచరులు మళ్ళీ, 'రెండవపంక్తి గురించి, ' అని విన్నవించు కున్నారు. దానికి ప్రవక్త (స) రెండవ పంక్తిపై కూడా,' అని అన్నారు. మొదటి పంక్తివారి గురించి మూడు సార్లు ప్రార్థించారు. రెండవపంక్తి వారి గురించి నాల్గవ సారి అన్నారు. ఆ తరువాత ప్రవక్త (స) "మీ పంక్తులను సరిచేసుకోండి. భుజాలకు భుజాలు కలపి ఉంచండి. మీ సోదరుల కోసం మెత్తబడిపోండి. మధ్య ఖాళీలను పూర్తిచేయండి. ఎందుకంటే షై'తాన్ మేక పిల్లలా మధ్య ప్రవేశిస్తాడు," అని అన్నారు. (అ'హ్మద్)

1102 [18] (صحيح) (344/1)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَقِيْمُوا الصُّفُوْفَ وَحَاذُوْا بَيْنَ الْمَنَاكِبِ وَسُدُّوْا الْخَلَلَ وَلِيْنُوْا بِأَيْدِيْ إِخْوَانِكُمْ وَلَا تَذَرُوْا فُرُجَاتٍ لِّلشَّيْطَانِ وَمَنْ وَصَلَ صَفًّا وَصَلَهُ اللهُ وَمَنْ قَطَعَهُ قَطَعَهُ اللهُ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ مِنْهُ قَوْلِهِ: "وَمَنْ وَصَلَ صَفا". إِلَى أَخِرِهِ.

1102. (18) [1/344-దృఢం]

ఇబ్నె 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "పంక్తులను సరిచేయండి, భుజాలను సమానంగా ఉంచండి. మధ్య ఖాళీలను పూర్తిచేయండి. మీ సోద రుల కోసం మెత్తపడండి. ఒకవేళ మీ భుజాలపై చేయి పెట్టి ఎవరైనా సరిచేస్తే, అతనికి సహకరించండి. అతనితో వివాదపడకండి. మధ్యఖాళీలను పూర్తి చేయండి. పంక్తిని కలిపిన వాడిని అల్లాహ్ (త) తన కారుణ్యంతో కలుపుతాడు. పంక్తికి దూరంగా నిలబడిన వాడు పంక్తిని కోసివేశాడు. అల్లాహ్ (త) అతన్ని తన కారుణ్యానికి దూరం చేస్తాడు. (అబూ దావూ'ద్, నసాయి')

1103 [19] (ضعيف) (344/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "تَوَسَّطُوا الْإِمَامَ وَسُدُّوا الْخَلَلَ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1103. (19) [1/344-బలహీనం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఇమామును మధ్య ఉంచండి, అంటే పంక్తి ముందు మధ్యలో నిలబడాలి. సరిగ్గా మధ్యలో నిలబడాలి. మధ్య ఖాళీ స్థలాన్ని పూర్తిచేయండి." (అబూ దావూ'ద్)

1104 [20] (ضعيف) (344/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا يَزَالُ قَوْمٌ يَّتَأَخَّرُوْنَ عَنِ الصَّفِّ الْأَوَّلِ حَتَّى يُؤَخِّرَهُمُ اللهُ فِيْ النَّارِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1104. (20) [1/344-బలహీనం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఒక జాతి ఎల్లప్పుడూ అలసత్వం వల్ల మొదటి పంక్తికి దూరంగా ఉంటుంది. చివరికి అల్లాహ్ (త) వారిని నరకంలో చాలా కాలం వరకు పడవేస్తాడు." [238] (అబూ దావూ'ద్)

1105 [21] (صحيح) (345/1)

وَعَنْ وَابِصَةَ بْنِ مَعْبَدٍ قَالَ: رَأَى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم رَجُلًا يُّصَلِّي خَلْفَ الصَّفِّ وَحْدَهُ فَأَمَرَهُ أَنْ يُّعِيْدَ الصَّلَاةَ. رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ. وَقَالَ التِّرْمِذِيُّ هَذَا حَدِيْثٌ حَسَنٌ.

1105. (21) [1/345-దృఢం]

వాబి'సహ్ బిన్ మ'అబద్ (ర) కథనం: ప్రవక్త (స) ఒక వ్యక్తి ఒంటరిగా పంక్తి వెనుక నమా'జు చదువు తుండగా చూశారు. ప్రవక్త (స) అతన్ని నమా'జును మళ్ళీ చదవమని ఆదేశించారు. [239] (అ'హ్మద్, తిర్మిజి' / ప్రామాణికం, దృఢం, అబూ దావూ'ద్)

238) వివరణ-1104: అంటే నమా'జులో అలసత్వం చూపటం వల్ల కపటాచారుల్లా ఆలస్యంగా రావటం వల్ల వారికి నరకంలో వెళ్ళవలసి వస్తుంది. అందువల్ల సాధ్య మైనంత వరకు త్వరగా రావటానికి ప్రయత్నించాలి. అనుకోకుండా ఆలస్యం అయితే అల్లాహ్ క్షమిస్తాడు.

239) వివరణ-1105: పంక్తి వెనుక ఒంటరిగా నిలబడ కూడదు. పంక్తిలో చోటు దొరికితే సరే. లేకుంటే పంక్తిలో నుండి ఒకరిని తన ప్రక్కన నిలబెట్టాలి. ఇద్దరు వ్యక్తులు ఉంటే పంక్తి అయిపోతుంది. ఒకవేళ పంక్తి వెనుక ఒంటరిగా నిలబడితే, నమా'జు అవదు. పంక్తి వెనుక ఒక స్త్రీ ఒంటరిగా నిల్చుంటే, ఆమె నమా'జు అవుతుంది. పంక్తి నుండి ఒక వ్యక్తి తగ్గటం వల్ల ఏర్పడిన ఖాళీ స్థలాన్ని పూర్తిచేసుకోవాలి.

=====

25- بَابُ الْمَوْقِفِ

25. ఇమాము, ముఖ్తదీలు నిలబడే స్థలం

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1106 [1] (متفق عليه) (346/1)

عَنْ عَبْدِ اللهِ بْنِ عَبَّاسٍ قَالَ: بِتُّ فِيْ بَيْتِ خَالَتِيْ مَيْمُوْنَةَ فَقَامَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُصَلِّيْ. فَقُمْتُ عَنْ يَّسَارِهِ فَأَخَذَ بِيَدِيْ مِنْ وَّرَاءِ ظَهْرِهِ فَعَدَلَنِيْ كَذَلِكَ مِنْ وَّرَاءِ ظَهْرِهِ إِلَى الشِّقِّ الْأَيْمَنِ.

1106. (1) [1/346-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'అబ్బాస్ (ర) కథనం: ఒకరోజు రాత్రి పిన్ని **మైమూనహ్** ఇంట్లో ఉన్నాను. ప్రవక్త (స) తహజ్జుద్ నమా'జు కోసం నిలబడ్డారు. నమా'జు చదవ సాగారు. నేను కూడా నమా'జు చదవడానికి నిలబడ్డాను. ప్రవక్త (స)కు ఎడమవైపు నిలబడ్డాను. ప్రవక్త (స) తన వెనుకవైపు నుండి చేయి పట్టుకొని, తన వెనుక నుండి తన కుడివైపు నిలబెట్టారు. [240] (బు'ఖారీ, ముస్లిమ్)

1107 [2] (صحيح) (346/1)

وَعَنْ جَابِرٍ قَالَ: قَامَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم لِيُصَلِّيَ فَجِئْتُ حَتَّى قُمْتُ عَنْ يَسَارِهِ فَأَخَذَ بِيَدِيْ فَأَدَارَنِيْ حَتَّى أَقَامَنِيْ

240) వివరణ-1106: **1.** అదనపు నమా'జు అంటే తహజ్జుద్ మొదలైనవి సామూహికంగా చదవవచ్చును. **2.** ఇద్దరు వ్యక్తులు ఉంటే, ఒకరు ఇమాముగా మరొకరు ముఖ్తదీగా. ముఖ్తదీ, ఇమాముకు కుడివైపు నిలబడాలి. ఒకవేళ ముఖ్తదీ తెలియక ఇమాముకు ఎడమ వైపున నిలబడితే, ఇమాము అతన్ని చేయిపట్టుకొని కుడివైపు నిలబెట్టాలి. **3.** నమాజును సరిచేయడానికి ఇమాము ఏదైనా చేస్తే చేయవచ్చును.

عَنْ يَّمِيْنِهِ. ثُمَّ جَاءَ جَبَّارُ بْنُ صَخْرٍ. فَقَامَ عَنْ يَّسَارِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فَأَخَذَ بِيَدَيْنَا جَمِيْعًا فَدَفَعَنَا حَتَّى أَقَامَنَا خَلْفَهُ. رَوَاهُ مُسْلِمٌ.

1107. (2) [1/346-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జు చదవడానికి నిలబడ్డారు. నేనూ వచ్చి ప్రవక్త (స) ఎడమవైపు నిలబడ్డాను. ప్రవక్త (స) నా చేయి పట్టుకొని తిప్పి తన కుడిచేతివైపు నిలబెట్టారు. ఆ వెంటనే జబ్బార్ బిన్ 'స'ఖర్ అనే అనుచరుడు వచ్చి ప్రవక్త (స) ఎడమవైపు నిలబడ్డాడు. ప్రవక్త (స) మా ఇద్దరిని చేయిపట్టుకొని వెనుకకు నెట్టారు. (ముస్లిమ్)

1108 [3] (صحيح) (346/1)

وَعَنْ أَنَسٍ قَالَ: صَلَّيْتُ أَنَا وَيَتِيْمٌ فِيْ بَيْتِنَا خَلْفَ النَّبِيِّ صلى الله عليه وسلم وَأُمُّ سُلَيْمٍ خَلْفَنَا. رَوَاهُ مُسْلِمٌ .

1108. (3) [1/346-దృఢం]

అనస్ (ర) కథనం: నేనూ మరియు ఒక అనాథుడు కలసి మా ఇంట్లో ప్రవక్త (స) వెనుక నమా'జు చదివాము. ఉమ్మె సులైమ్ మా వెనుక నిలబడింది. [241] (ముస్లిమ్)

1109 [4] (صحيح) (346/1)

وَعَنْهُ أَنَّ النَّبِيَّ صلى الله عَلَيْهِ وَسَلم صَلَّى بِهِ وَبِأُمِّهِ أَوْ خَالَتِهِ قَالَ: فَأَقَامَنِيْ عَنْ يَّمِيْنِهِ وَأَقَامَ الْمَرْأَةَ خَلْفَنَا. رَوَاهُ مُسْلِمٌ.

1109. (4) [1/346-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) నన్ను, నా తల్లి గారికి, పిన్నిగారికి నమా'జు చదివించారు. నన్ను తన కుడివైపు నిలబెట్టారు. మా అమ్మగారిని, మా పిన్నిగారిని వెనుక నిలబెట్టారు. (ముస్లిమ్)

1110 [5] (صحيح) (346/1)

وَعَنْ أَبِيْ بَكْرَةَ أَنَّهُ انْتَهَى إِلَى النَّبِيِّ صلى الله عليه وسلم وَهُوَ رَاكِعٌ فَرَكَعَ قَبْلَ أَنْ يَّصِلَ إِلَى الصَّفِّ ثُمَّ مَشَى إِلَى الصَّفِّ. فَذَكَرَ ذَلِكَ لِلنَّبِيِّ صلى الله عليه وسلم فَقَالَ: "زَادَكَ اللهُ حِرْصًا وَلَا تَعُدْ". رَوَاهُ الْبُخَارِيُّ.

1110. (5) [1/346-దృఢం]

అబూ బక్ర (ర) కథనం: నేను ప్రవక్త (స) వద్దకు వెళ్ళేసరికి రుకూ'లోకి వెళ్ళిపోయారు. పంక్తి వద్దకు వెళ్ళకముందే రుకూ'లోకి వెళ్ళాను. రుకూ'లోనే పంక్తివద్దకు చేరుకున్నాను. నమా'జు తర్వాత ప్రవక్త (స) వద్ద దీన్ని గురించి ప్రస్తావించాను. దానికి ప్రవక్త (స), 'అల్లాహ్(త) నీ కోరికను ఇంకా అధికం చేయు గాక, ఇకముందు అలాచేయకు,' అని అన్నారు. [242] (బు'ఖారీ)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1111 [6] (ضعيف) (347/1)

عَنْ سَمُرَةَ بْنِ جُنْدُبٍ قَالَ: أَمَرَنَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم. إِذَا كُنَّا ثَلَاثَةً أَنْ يَّتَقَدَّمَنَا أَحَدُنَا. رَوَاهُ التِّرْمِذِيُّ.

1111. (6) [1/347-బలహీనం]

సమురహ్ బిన్ జున్‌దుబ్ (ర) కథనం: ప్రవక్త (స) "ఒకవేళ మేము ముగ్గురం ఉంటే, మాలో ఒకరు ముందు ఉండి అంటే ఇమాముగా మరియు ఇద్దరు ముఖ్తదీలుగా నమా'జు చదవాలని" ఆదేశించారు. (తిర్మిజ')

1112 [7] (ضعيف) (347/1)

وَعَنْ عَمَّارِ بْنِ يَاسِرٍ: أَنَّهُ أَمَّ النَّاسَ بِالْمَدَائِنِ وَقَامَ عَلَى دُكَّانٍ يُّصَلِّيْ وَالنَّاسُ أَسْفَلُ مِنْهُ فَتَقَدَّمَ حُذَيْفَةُ فَأَخَذَ عَلَى يَدَيْهِ

---

241) వివరణ-1108: ఒకవేళ ముగ్గురు ఉంటే, ఇమాము ముందు ఉండాలి. ముఖ్తదీలు ఇద్దరూ వెనుక ఉండాలి. స్త్రీలు అందరికంటే వెనుక ఉండాలి. ఒంటరిగా ఉన్నాసరే. **ఉమ్మె సులైమ్ అనస్ (ర) తల్లిగారు.** ఈమె తన కొడుకుతో కలసి నిలబడలేదు. ఒంటరిగా నిలబడ్డారు. స్త్రీలు పురుషులతో కలసి నిలబడరాదు. పంక్తిలో కొడుకు, సోదరుడు ఉన్నాసరే.

242) వివరణ-1110: అంటే అబూ బక్ర పంక్తికి దూరంగా రుకూచేసి, రుకూలోనే నడచి వచ్చి పంక్తిలో చేరారు. ప్రవక్త (స)ను ప్రస్తావించగా, ప్రవక్త (స) అల్లాహ్(త) నీ శ్రద్ధా శక్తులను అధికం చేయుగాక, కాని ఇక ముందు అలా చేయకు, ముందు పంక్తిలో చేరిన తర్వాత, ఇమాము ఏ స్థితిలో ఉంటే ఆ స్థితిలోనే ప్రారంభించు. మిగిలింది ఇమాము సలాము పలికిన తర్వాత పూర్తిచేసుకోవాలి.

فَاتَّبَعَهُ عَمَّارٌ حَتَّى أَنْزَلَهُ حُذَيْفَةُ. فَلَمَّا فَرَغَ عَمَّارٌ مِّنْ صَلَاتِهِ قَالَ لَهُ حُذَيْفَةُ: أَلَمْ تَسْمَعْ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "إِذَا أَمَّ الرَّجُلُ الْقَوْمَ فَلَا يَقُمْ فِيْ مَقَامٍ أَرْفَعَ مِنْ مَّقَامِهِمْ أَوْ نَحْوَ ذٰلِكَ؟" فَقَالَ عَمَّارٌ: لِّذٰلِكَ اتَّبَعْتُكَ حِيْنَ أَخَذْتَ عَلَى يَدَيَّ. رَوَاهُ أَبُوْ دَاوُدَ

1112. (7) [1/347-బలహీనం]

'అమ్మార్ (ర) కథనం: నేను మదాయన్‌లో ప్రజలకు నమా'జు చదివించాను. *దుకాణంపై* నిలబడి నమా'జు ప్రారంభించాను. అంటే ఎత్తైన ప్రదేశంపై నిలబడి నమా'జు చదివించసాగాను. ముఖ్తదీలు వెనుక క్రింద నిలబడసాగారు. అప్పుడు 'హుజై'ఫా (ర) ముందుకు వెళ్ళి నా (అమ్మార్) చేయిపట్టుకొని క్రిందికి దించారు. అనంతరం నేను క్రిందికి దిగివచ్చాను. క్రిందికి దిగి నమా'జు చదివించాను. నమా'జు ముగిసిన పిదప 'హుజై'ఫా (ర) నాతో, ప్రవక్త (స), "మీలో ఎవరైనా నమా'జు చదివిస్తే, ముఖ్తదీలకంటే ఎత్తైన ప్రదేశంలో నిలబడకూడదని" పలకటం నీవు వినలేదా, అని అన్నారు. అప్పుడు 'అమ్మార్ 'హుజై'ఫాతో అందువల్లే నేను మిమ్మల్ని అనుసరించాను. మీరు చేయి పట్టుకొని దించితే దిగిపోయాను. ఎటువంటి అభ్యంతరాన్ని ప్రదర్శించలేదు,' అని అన్నారు. [243] (అబూ దావూ'ద్)

1113 [8] (متفق عليه) (347/1)

وَعَنْ سَهْلِ بْنِ سَعْدٍ السَّاعِدِيِّ أَنَّهُ سُئِلَ: مِنْ أَيِّ شَيْءٍ الْمِنْبَرُ؟ فَقَالَ: هُوَ مِنْ أَثْلِ الْغَابَةِ عَمِلَهُ فُلَانٌ مَّوْلَى فُلَانَةَ لِرَسُوْلِ اللهِ صلى الله عليه وسلم وَقَامَ عَلَيْهِ رَسُوْلُ الله صلى الله عليه وسلم حِيْنَ عُمِلَ وَوُضِعَ فَاسْتَقْبَلَ الْقِبْلَةَ وَكَبَّرَ وَقَامَ النَّاسُ خَلْفَهُ فَقَرَأَ وَرَكَعَ وَرَكَعَ النَّاسُ خَلْفَهُ ثُمَّ رَفَعَ رَأْسَهُ ثُمَّ رَجَعَ الْقَهْقَرِي فَسَجَدَ عَلَى الْأَرْضِ ثُمَّ عَادَ إِلَى الْمِنْبَرِ ثُمَّ قَرَأَ ثُمَّ رَكَعَ ثُمَّ رَفَعَ رَأْسَهُ ثُمَّ رَجَعَ الْقَهْقَرِي حَتَّى سَجَدَ بِالْأَرْضِ. هٰذَا لَفْظُ الْبُخَارِيِّ. وَفِي الْمُتَّفَقِ عَلَيْهِ نَحْوَهُ. وَقَالَ فِيْ آخِرِهِ: فَلَمَّا فَرَغَ أَقْبَلَ عَلَى النَّاسِ فَقَالَ: "أَيُّهَا النَّاسُ إِنَّمَا صَنَعْتُ هٰذَا لِتَأْتَمُّوْا بِيْ وَلِتَعَلَّمُوْا صَلَاتِيْ".

1113. (8) [1/347-ఏకీభవితం]

సహల్ బిన్ స'అద్ అస్సా'ఇదీ (ర) కథనం: అతన్ని ప్రవక్త (స) మెంబర్ ఏ కర్రతో చేయబడిందని ప్రశ్నించడం జరిగింది. దానికి అతను ఆ మెంబరు అడవి కట్టెతో చేయబడిందని, దాన్ని ఫలానా వ్యక్తి తయారు చేసారని, ఆ వ్యక్తి ప్రవక్త (స) కోసం మెంబరు తయారు చేసి, మస్జిద్‌లోకి తీసుకు వచ్చిన తర్వాత, ప్రవక్త (స) దానిపై నిలబడ్డారు. ఖిబ్లావైపు నిలబడి తక్‌బీరె త'హ్రీమ పలికారు. ప్రజలు ప్రవక్త (స) వెనుక నిలబడ్డారు. ప్రవక్త (స) మెంబరు పైనే ఖిరాత్, రుకూ' చేశారు. ప్రజలు కూడా రుకూ చేశారు. తరువాత ప్రవక్త (స) రుకూ' నుండి తలఎత్తారు. ఆ తరువాత వెను కడుగులు వేస్తూ క్రిందదిగారు, నేలపై సజ్దా చేశారు. మళ్ళీ మెంబరుపైకి తిరిగి ఎక్కారు. మళ్ళీ ఖిరాఅత్, రుకూ' చేశారు. రుకూ' నుండి తలెత్తి, వెనుకడుగులు వేసి క్రిందిదిగి సజ్దాచేశారు. నమాజు ముగిసిన తర్వాత, ప్రవక్త (స) ప్రజలవైపు తిరిగి, 'ప్రజలారా! నేనిలా మీరు నన్ను అనుసరించాలని, నమా'జు నేర్చుకోవాలని చేశాను,' అని అన్నారు. (బు'ఖారీ, ముస్లిమ్)

1114 [9] (صحيح) (348/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: صَلَّى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فِيْ حُجْرَتِهِ وَالنَّاسُ يَأْتَمُّوْنَ بِهِ مِنْ وَّرَاءِ الْحُجْرَةِ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1114. (9) [1/348-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) తన గదిలో నమా'జు చదివారు. ప్రజలు గదికి బయటఉండి, ప్రవక్త (స)ను అనుసరిస్తూ నమా'జు చదివారు. రమ'దాన్‌లో తరావీహ్ సందర్భంగా చేసినట్టు. (అబూ దావూ'ద్)

---

243) వివరణ-1112: ఈ 'హదీసు' ద్వారా ఇమాము మరియు ముఖ్తదీలు సరిసమానమైన ప్రదేశంపై నిలబడాలి. ఇమాము ఎత్తైన ప్రదేశంపై, ముఖ్తదీలు అంతకంటే క్రింద ఉన్న ప్రదేశంపై నిలబడరాదు. ఎందుకంటే ఇలా చేస్తే గ్రంథప్రజలను అనుకరించినట్టు అవుతుంది. అయితే బోధనా ఉద్దేశ్యంతో ఎత్తుగా ఉన్నచోట చేస్తే అభ్యంతరం లేదు. ఎందుకంటే ఒకసారి ప్రవక్త (స) మెంబరుపై నిలబడి నమా'జు చేసి చూపించారు. అంటే ఖియామ్, రుకూ మెంబర్‌పై చేసి, సజ్దా చేయడానికి క్రిందకు దిగారు.

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

1115 [10] (ضعيف) (348/1)

عَنْ أَبِيْ مَالِكِ الْأَشْعَرِيِّ قَالَ: أَلَا أُحَدِّثُكُمْ بِصَلَاةِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم؟ قَالَ: أَقَامَ الصَّلَاةَ وَصَفَّ الرِّجَالُ وَصَفَّ خَلْفَهُمُ الْغِلْمَانُ ثُمَّ صَلَّى بِهِمْ فَذَكَرَ صَلَاتَهُ ثُمَّ قَالَ: "هَكَذَا صَلَاةُ". قَالَ عَبْدُ الْعلى: لَا أَحْسِبُهُ إِلَّا قَالَ: أُمَّتِيْ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1115. (10) [1/348-బలహీనం]

అబూ మాలిక్ అష్'అరీ (ర) కథనం: అతను ప్రజలతో, 'నేను మీకు ప్రవక్త (స) నమా'జు విధానాన్ని తెలపనా' అని పలికి, అనంతరం, "ప్రవక్త (స) నమా'జుకు సిద్ధమయ్యారు, తన వెనుక పురుషులను పంక్తిలో నిలబెట్టారు. వారి వెనుక యువకుల పంక్తి నిలబెట్టారు. పంక్తులను సరిచేసిన తర్వాత నమా'జు చదివించారు. ఈ విధంగా ప్రవక్త (స) నమా'జు గురించి ప్రస్తావించారు. ఆ తర్వాత ప్రవక్త (స), "అనుచర సమాజ నమా'జు ఈ విధంగా ఉంటుంది," అని అన్నారని, అన్నారు. (అబూదావూ'ద్)

1116 [11] (صحيح) (348/1)

وَعَنْ قَيْسِ بْنِ عُبَّادٍ قَالَ: بَيْنَا أَنَا فِي الْمَسْجِدِ فِي الصَّفِّ الْمُقَدَّمِ فَجَبَذَنِيْ رَجُلٌ مِّنْ خَلْفِيْ جَبْذَةً فَنَحَّانِيْ وَقَامَ مَقَامِيْ فَوَاللهِ مَا عَقَلْتُ صَلَاتِيْ. فَلَمَّا انْصَرَفَ إِذَا هُوَ أُبَيُّ بْنُ كَعْبٍ فَقَالَ: يَا فَتَى لَا يَسُوْءُكَ اللهُ إِنَّ هَذَا عَهْدٌ مِّنَ النَّبِيِّ صلى الله عليه وسلم إِلَيْنَا أَنْ نُلِيَهُ ثُمَّ اسْتَقْبَلَ الْقِبْلَةَ فَقَالَ: هَلَكَ أَهْلُ الْعَقْدِ وَرَبِّ الْكَعْبَةِ ثَلَاثًا ثُمَّ قَالَ: وَاللهِ مَا عَلَيْهِمْ آسى وَلَكِنْ آسى عَلَى مَنْ أَضَلُّوْا. قُلْتُ يَا أَبَا يَعْقُوْبَ مَا تَعْنِيْ بِأَهْلِ الْعَقْدِ؟ قَالَ: الْأُمَرَاءُ. رَوَاهُ النَّسَائِيُّ.

1116. (11) [1/348-దృఢం]

ఖైస్ బిన్ 'ఉబ్బాద్ (ర) కథనం: నేను మస్జిద్‌లో మొదటి పంక్తిలో నిలబడ్డాను. ఎవరో నన్ను వెనక్కి లాగి, నా స్థానంలో అతను నిలబడిపోయారు. నన్ను వెనుక పంక్తిలో నిలబెట్టి నా స్థానంలో అతను నిలబడి నందుకు నాకు చాలా కోపం వచ్చింది. కోపంవల్ల నేను ఏమి చదువుతున్నానో నాకు తెలియలేదు. నమా'జు ముగిసిన తర్వాత చూస్తే, అతను 'ఉబయ్ బిన్ క'అబ్ (ర). అతను నాతో, "కుమారా! ఆగ్రహం చెందకు, నిన్ను అల్లాహ్ సంతోషంగా ఉంచుగాక!" అన్నారు. ప్రవక్త (స) మాకు, "పెద్దలు, విద్య వంతులు, ఇమాముకు సమీపంగా నిలబడాలని, పిల్లలు వెనుక నిలబడాలని," హితబోధ చేసారని చెప్పి అతను ఖిబ్లావైపు తిరిగి "అల్లాహ్ సాక్షి! నాయకులు నాశనం అయ్యారు" అని మూడు సార్లు పలికి మళ్ళీ "అల్లాహ్ సాక్షి! ఆ నాయకుల పట్ల విచారించను, వీళ్ళు మార్గభ్రష్టత్వానికి గురిచేసిన వారిపట్ల విచారిస్తున్నాను" అని అన్నారు. నేను 'ఉబయ్ బిన్ క'అబ్‌ను అహ్‌లిల్-'అఖ్‌ద్ అంటే ఎవరని అడిగాను. దానికి అతను పాలకులు, నాయకులు,' అని అన్నారు. (నసాయి)

=====

26-بَابُ الْإِمَامَةِ

26. నమా'జులో నాయకత్వం (ఇమామత్)

పాలకులు లేదా నాయకులను ఇమాము అంటారు. ఇక్కడ ఇమాము అంటే నమా'జు చదివించేవారు. అతని వెనుక నమా'జు చదివే వారందరినీ ముఖ్తదీలు అంటారు. ధార్మిక జ్ఞానం అధికంగా ఉన్నవారు ఇమామత్‌కు అర్హులు. అంటే ఖుర్ఆన్, 'హదీసు'ల జ్ఞానం గలవారై ఉండాలి. ఖుర్ఆన్ బాగా చదవడం వచ్చిన వారు, దైవభీతిపరులు, ఉత్తములు, మంచి స్వభావం గలవారు ఇమామత్‌కు అర్హులు.

ప్రవక్త (స) **ఉపదేశం**: మీలో ఉత్తములను, మంచి వారిని, ఇమాముగా ఎన్నుకోండి. ఎందుకంటే అతడు మీకు, అల్లాహ్ కు మధ్య కార్యకర్త. అతడు మీ ప్రతినిధిగా ఉంటాడు. (దార్ ఖుత్నీ)

మరో **ఉపదేశం**: ఒకవేళ మీరు మీ నమా'జులు స్వీకరించబడాలని కోరుకుంటే దైవభీతిపరులను ఇమాముగా నియమించుకోండి. ('**తబ్రాని**)

మరో **ఉపదేశం**: ముగ్గురుంటే ఒకరిని ఇమాముగా చేసుకోండి, ఖుర్ఆన్ బాగా చదివేవారే ఇమామత్‌కు అందరికంటే ఎక్కువ అర్హులు. (ముస్లిమ్)

మరో **ఉపదేశం:** ఖుర్ఆన్ అధికంగా గుర్తు ఉన్న వారే ఇమామత్‌కు అర్హులు. ఒకవేళ అందరూ సమానులైతే, వారిలో సున్నత్ గురించి ఇతరుల కంటే అధికంగా తెలిసిన వారు ఇమాముగా ఉండాలి. ఈ రెంటిలో సమానంగా ఉంటే, అందరికంటే ముందు హిజ్రత్ చేసినవారు. అందరూ సమానులైతే అందరి కంటే అధిక వయస్సు గలవాడు ఇమాము అవ్వాలి. (ముస్లిమ్)

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1117 [1] (صحيح) (349/1)

عَنْ أَبِيْ مَسْعُوْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "يَؤُمُّ الْقَوْمَ أَقْرَؤُهُمْ لِكِتَابِ اللهِ فَإِنْ كَانُوْا فِيْ الْقِرَاءَةِ سَوَاءً فَأَعْلَمُهُمْ بِالسُّنَّةِ فَإِنْ كَانُوْا فِيْ السُّنَّةِ سَوَاءً فَأَقْدَمُهُمْ هِجْرَةً فَإِنْ كَانُوْا فِيْ الْهِجْرَةِ سَوَاءً فَأَقْدَمُهُمْ سِنًّا وَلَا يَؤُمَّنَّ الرَّجُلُ الرَّجُلَ فِيْ سُلْطَانِهِ وَلَا يَقْعُدُ فِيْ بَيْتِهِ عَلَى تَكْرِمَتِهِ إِلَّا بِإِذْنِهِ". رَوَاهُ مُسْلِمٌ. وَفِيْ رِوَايَةٍ لَّهُ: "وَلَا يَؤُمَّنَّ الرَّجُلُ الرَّجُلَ فِيْ أَهْلِهِ".

1117. (1) [1/349-దృఢం]

అబూ మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త(స) ప్రవచనం, "ఖుర్ఆన్ చక్కగా చదవగలిగిన వారే, ప్రజలకు ఇమామత్ చేయాలి. ఇందులో అందరూ సమానులైతే, సున్నత్ గురించి అధికంగా తెలిసిన వారు ఇమాము అవ్వాలి. సున్నత్‌లో కూడా అందరూ సమానులైతే అందరికంటే ముందు హిజ్రత్ చేసిన వ్యక్తి ఇమాము అవ్వాలి. హిజ్రత్‌లో అందరూ సమానులైతే ఎక్కువ వయస్సు గల వారు చదివించాలి. ఒక వ్యక్తి మరో వ్యక్తి రాజ్యం ప్రభుత్వంలో ఇమామత్ చేయరాదు. అదేవిధంగా ఒక వ్యక్తి మరో వ్యక్తి ఇంట్లో అతను కూర్చునేచోట కూర్చో కూడదు. అయితే అతని అనుమతితో కూర్చోవచ్చు. మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది, "ఒక వ్యక్తి మరో వ్యక్తి ఇంట్లో ఇమామత్ చేయరాదు." [244] (ముస్లిమ్)

1118 [2] (صحيح) (349/1)

وَعَنْ أَبِيْ سَعِيْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا كَانُوْا ثَلَاثَةً فَلْيَؤُمُّهُمْ أَحَدُهُمْ وَأَحَقُّهُمْ بِالْإِمَامِ أَقْرَؤُهُمْ". رَوَاهُ مُسْلِمٌ وَذَكَرَ حَدِيْثُ مَالِكِ بْنِ الْحُوَيْرِثِ فِيْ بَابِ بَعْدَ بَابِ "فَضْلِ الْأَذَانِ".

1118. (2) [1/349-దృఢం]

అబూ స'యీద్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ముగ్గురు ఉంటే వారిలో ఒకరు ఇమాము అయి పోవాలి. అందరి కంటే ఎక్కువ విద్యార్హతలు గలవారు ఇమామత్‌కు అర్హులు." (ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1119 [3] (ضعيف) (350/1)

عَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لِيُؤَذِّنْ لَكُمْ خِيَارُكُمْ وَلْيَؤُمَّكُمْ قُرَّاؤُكُمْ". رَوَاهُ أَبُوْ دَاوُد.

1119. (3) [1/350-బలహీనం]

244) వివరణ-1117: సున్నత్ అంటే 'హదీసు'. ప్రవక్త (స) కాలంలో 'హదీసు' తెలిసి ఉన్నవారు ఖుర్ఆన్ కూడా తెలిసి ఉండేవారు. అంటే ఖుర్ఆన్, 'హదీసు'ల పండితులై ఉండేవారు. అందువల్ల ఖుర్ఆన్, 'హదీసు'ల పండితులను ఇమాముగా నియమించాలి. అందరూ సమానులైతే 'హాఫి"జ్, ఆలిమ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ 'హదీసు'లో క్రమంగా పేర్కొన్నట్టు. క్రమాన్ని అనుసరించాలి. మరొకరి రాజ్యంలో ఇమామత్ చేయడ మంటే, ఒకవేళ రాజు లేదా పాలకుడు నమా'జు చదివిస్తుంటే, అతను ఉండగా మరొకరు నమా'జు చదివించకూడదు. అతన్ని అవమానపరచినట్లు అవుతుంది. అదేవిధంగా ఎక్కడైనా ఎవరైనా ఇమాముగా నియమించబడి ఉంటే, అతని అనుమతి లేదా అతని ఇష్టం లేకుండా ఇతరులు ఇమామత్ చేయరాదు. ఒకవేళ అతను అనుమతి ఇస్తే అభ్యంతరం లేదు. అదేవిధంగా ఇతరుల ఇంటికి వెళితే అతని అనుమతి లేకుండా అతను కూర్చునే స్థలంలో కూర్చోరాదు. ఒకవేళ అతను అనుమతిస్తే కూర్చోవచ్చును. కలవటానికి ఒకరి ఇంటికి వెళితే, ఆ ఇంటి యజమానియే ఇమామత్ చేయాలి. వెళ్ళిన వ్యక్తి స్వయంగా ఇమామత్ చేయరాదు. ఒకవేళ ఇంటి యజమాని సంతోషంగా అనుమతి ఇస్తే, అది వేరే సంగతి. ఒకవేళ ఆ ఇంటివారు విద్యావంతులు కాని పక్షంలో, వచ్చిన వ్యక్తి పండితుడైతే, వారి శిక్షణకోసం ఇమాముగా నమా'జు చదివించగలడు.

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీలో మంచివారు అజా'న్ ఇవ్వాలి, మీలో అందరి కంటే విద్యార్హతలు గలవారు ఇమాము అవ్వాలి." (అబూ దావూ'ద్)

1120 [4] (صحيح) (350/1)

وَعَنْ أَبِيْ عَطِيَّةَ الْعُقَيْلِيِّ قَالَ: كَانَ مَالِكُ بْنُ الْحُوَيْرِثِ يَأْتِيْنَا إِلَى مُصَلَّانَا يَتَحَدَّثُ فَحَضَرَتِ الصَّلَاةُ يَوْمًا قَالَ أَبُوْ عَطِيَّةَ: فَقُلْنَا لَهُ: تَقَدَّمْ فَصَلِّهْ. قَالَ لَنَا قَدِّمُوْا رَجُلًا مِنْكُمْ يُصَلِّيْ بِكُمْ وَسَأُحَدِّثُكُمْ لِمَ لَا أُصَلِّيْ بِكُمْ؟ سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "مَنْ زَارَ قَوْمًا فَلَا يَؤُمَّهُمْ وَلْيَؤُمَّهُمْ رَجُلٌ مِّنْهُمْ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ إِلَّا أَنَّهُ اقْتَصَرَ عَلَى لَفْظِ النَّبِيِّ صلى الله عليه وسلم.

1120. (4) [1/350-దృఢం]

అబూ 'అ'తియ్య 'ఉఖైలి (ర) కథనం: మాలిక్ బిన్ 'హువైరిస్' మా మస్జిద్‌కు వచ్చారు. ప్రవక్త (స) 'హదీసు'లను వినిపించసాగారు. ఇంతలో నమా'జు సమయం అయిపోయింది. మేము మాలిక్ బిన్ 'హువైరిస్'ను, 'తమరు నమా'జు చదివించండి,' అని అన్నాము. అప్పుడతను మాతో, "మీలో నుండే ఎవరినైనా చదివించమనండి. అతను నమా'జు చదివిస్తాడు. ఇంకా నేను మీకు ఎందుకు నమా'జు చదివించలేనో చెపుతాను, వినండి, ప్రవక్త (స)ను ఇలా అంటూ ఉండగా నేను విన్నాను, 'ఎవరైనా ఒక వర్గం వారితో కలవడానికి వెళితే వారికి ఇమామత్ చేయకూడదు, వారిలోనే ఒకరు వారికి ఇమామత్ చేయాలి.' అని అన్నారు." (అబూ దావూ'ద్, తిర్మిజి', నసాయి')

తిర్మిజి'లో కేవలం 'హదీసు' పదాలు ఉన్నాయి.

1121 [5] (صحيح) (350/1)

وَعَنْ أَنَسٍ قَالَ: اسْتَخْلَفَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم ابْنَ أُمِّ مَكْتُوْمٍ يَؤُمُّ النَّاسَ وَهُوَ أَعْمَى. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1121. (5) [1/350-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ఇబ్నె ఉమ్మె మక్తూమ్‌ను తన స్థానంలో ప్రజలకు నమా'జు చదివించమని ఇమాముగా నియమించారు.[245] (అబూ దావూ'ద్)

1122 [6] (حسن) (350/1)

وَعَنْ أَبِيْ أُمَامَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "ثَلَاثَةٌ لَا تُجَاوِزُ صَلَاتُهُمْ آذَانَهُمْ: الْعَبْدُ الْآبِقُ حَتَّى يَرْجِعَ وَامْرَأَةٌ بَاتَتْ وَزَوْجُهَا عَلَيْهَا سَاخِطٌ وَإِمَامُ قَوْمٍ وَهُمْ لَهُ كَارِهُوْنَ". رَوَاهُ التِّرْمِذِيُّ وَقَالَ: هَذَا حَدِيْثٌ غَرِيْبٌ.

1122. (6) [1/350-ప్రామాణికం]

అబూ ఉమామహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ముగ్గురు వ్యక్తుల నమా'జు వారి చెవులపైకి వెళ్ళదు. అంటే వారి నమా'జు స్వీకరించబడదు. **1.** పారి పోయిన సేవకుడు తిరిగివచ్చే వరకు, **2.** రాత్రంతా భర్తను అయిష్టానికి గురిచేసిన స్త్రీ, **3.** తన చెడుపనుల వల్ల ముఖ్తదీలు అయిష్టంగా ఉన్న ఇమాము. (తిర్మిజి' / ఏకోల్లేఖనం)

1123 [7] (ضعيف) (351/1)

وَعَنِ ابْنِ عَمْرٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "ثَلَاثَةٌ لَا تُقْبَلُ مِنْهُمْ صَلَاتُهُمْ: مَنْ تَقَدَّمَ قَوْمًا وَهُمْ لَهُ كَارِهُوْنَ وَرَجُلٌ أَتَى الصَّلَاةَ دِبَارًا وَالدِّبَارُ: أَنْ يَّأْتِيَهَا بَعْدَ أَنْ تَفُوْتَهُ وَرَجُلٌ اعْتَبَدَ مُحَرَّرَةً". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهْ.

1123. (7) [1/351-బలహీనం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ముగ్గురు వ్యక్తుల నమా'జు స్వీకరించ బడదు. **1.** తన చెడు నడవడిక వల్ల ప్రజలు అయిష్టంగా ఉన్న ఇమాము, **2.** అకారణంగా నమా'జు ఆలస్యంగా చదివేవాడు, **3.** స్వతంత్రుడ్ని బానిసగా చేసిన వాడు. (అబూ దావూ'ద్, ఇబ్నె మాజహ్)

1124 [8] (ضعيف) (351/1)

وَعَنْ سَلَامَةَ بِنْتِ الْحُرِّ قَالَتْ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ مِنْ أَشْرَاطِ السَّاعَةِ أَنْ يَّتَدَافَعَ أَهْلُ الْمَسْجِدِ لَا يَجِدُوْنَ إِمَامًا يُّصَلِّيْ بِهِمْ". رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهْ.

---

245) వివరణ-1121: ఏదో పొరాటంలో వెళ్ళవలసి వచ్చి నప్పుడు, తన స్థానంలో నమా'జు చదివించటానికి 'అబ్దుల్లాహ్ బిన్ ఉమ్మె మక్తూమ్‌ను నియమించారు. అతను అంధులు. అంటే ఇమామత్‌కు తగినవారు అంధులైనా వారిని ఇమాముగా నియమించవచ్చును.

1124. (8) [1/351-బలహీనం]

సలామహ్ బిన్‌తె 'హుర్రి (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "పునరుత్థాన సూచనల్లో ఇది కూడా ఒకటి, ప్రజలు పరస్పరం ఇమామత్‌ను ఒకరిపైఒకరు వేస్తారు. అంటే తనను తగనివారుగా భావించి ఇమామత్‌కు దూరంగా ఉంటారు. నమా'జు చదివించే వారెవరూ ఉండరు." (అ'హ్మద్, అబూ దావూ'ద్, ఇబ్నె మాజహ్)

1125 [9] (ضعيف) (351/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلْجِهَادُ وَاجِبٌ عَلَيْكُمْ مَعَ كُلِّ أَمِيْرٍ بَرًّا كَانَ أَوْفَاجِرًا وَّإِنْ عَمِلَ الْكَبَائِرَ. وَالصَّلَاةُ وَاجِبَةٌ عَلَيْكُمْ خَلْفَ كُلِّ مُسْلِمٍ بَرًّا كَانَ أَوْ فَاجِرًا وَّإِنْ عَمِلَ الْكَبَائِرَ. وَالصَّلَاةُ وَاجِبَةٌ عَلَى كُلِّ مُسْلِمٍ بَرًّا كَانَ أَوْ فَاجِرًا وَإِنْ عَمِلَ الْكَبَائِرَ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1125. (9) [1/351-బలహీనం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీ పై అల్లాహ్ మార్గంలో పోరాడటం తప్పనిసరివిధి. నాయకుడు మంచివాడైనా, చెడ్డవాడైనా, మహా పాపాలు చేసే వాడైనా సరే. అదేవిధంగా ప్రతి ముస్లిమ్ వెనుక నమా'జు తప్పని సరి, అతడు మంచివాడైనా, చెడ్డవాడైనా, అతడు మహాపాపాలు చేసేవాడైనా సరే. అదేవిధంగా ప్రతి ముస్లిమ్‌పై జనా'జహ్ నమా'జు తప్పనిసరి విధి. అతడు మంచివాడైనా, చెడ్డవాడైనా, మహా పాపాలు చేసిన వాడైనా సరే. (అబూ దావూ'ద్)

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

1126 [10] (صحيح) (352/1)

عَنْ عَمْرِو بْنِ سَلَمَةَ قَالَ: كُنَّا بِمَاءٍ مَّمَرَّ النَّاسِ وَكَانَ يَمُرُّ بِنَا الرُّكْبَانُ نَسْأَلُهُمْ مَا لِلنَّاسِ مَا لِلنَّاسِ؟ مَا هَذَا الرَّجُلُ فَيَقُوْلُوْنَ يَزْعَمُ أَنَّ اللهَ أَرْسَلَهُ أَوْحَى إِلَيْهِ أَوْ أَوْحَى اللهُ كَذَا. فَكُنْتُ أَحْفَظُ ذَلِكَ الْكَلَامَ فَكَأَنَّمَا يُغَرّى فِيْ صَدْرِيْ وَكَانَتِ الْعَرَبُ تَلَوَّمُ بِإِسْلَامِهِمُ الْفَتْحَ فَيَقُوْلُوْنَ اتْرُكُوْهُ وَقَوْمَهُ فَإِنَّهُ إِنْ ظَهَرَ عَلَيْهِمْ فَهُوَ نَبِيٌّ صَادِقٌ. فَلَمَّا كَانَتْ وَقْعَةُ الْفَتْحِ بَادَرَ كُلُّ قَوْمٍ بِإِسْلَامِهِمْ وَبَدَرَ أَبِيْ قَوْمِيْ بِإِسْلَامِهِمْ فَلَمَّا قَدِمَ قَالَ: جِئْتُكُمْ وَاللهِ مِنْ عِنْدَ النَّبِيِّ حَقًّا فَقَالَ: "صَلُّوْا صَلَاةَ كَذَا فِيْ حِيْنَ كَذَا وَصَلُّوْا صَلَاةَ كَذَا فِيْ حِيْنَ كَذَا. فَإِذَا حَضَرَتِ الصَّلَاةُ فَلْيُؤَذِّنْ أَحَدُكُمْ وَلْيَؤُمَّكُمْ أَكْثَرُكُمْ قُرْآنًا". فَنَظَرُوْا فَلَمْ يَكُنْ أَحَدٌ أَكْثَرَ قُرْآنًا مِّنِّيْ لِمَا كُنْتُ أَتَلَقّى مِنَ الرُّكْبَانِ فَقَدَّمُوْنِيْ بَيْنَ أَيْدِيْهِمْ وَأَنَا ابْنُ سِتٍّ أَوْ سَبْعِ سِنِيْنَ وَكَانَتْ عَلَيَّ بُرْدَةٌ كُنْتُ إِذَا سَجَدْتُّ تَقَلَّصَتْ عَنِّيْ. فَقَالَتْ امْرَأَةٌ مِّنَ الْحَيِّ أَلَا تُغَطُّوْنَ عَنَّا إِسْتَ قَارِئِكُمْ فَاشْتَرَوْا فَقَطَّعُوْا لِيْ قَمِيْصًا فَمَا فَرِحْتُ بِشَيْءٍ فَرَحِيْ بِذَلِكَ الْقَمِيْصِ. رَوَاهُ الْبُخَارِيُّ.

1126. (10) [1/352-దృఢం]

అమ్ర్ బిన్ సలమహ్ (ర) కథనం: మేము ఒక చెరువు ప్రక్కన ఉండేవాళ్ళం. అది రహదారి కూడా. బిడారాలు రెండు వైపుల నుండి వచ్చిపోయేటప్పుడు నీటిదగ్గర ఆగేవి. మేము ఆ బాటసారులను వారి పరిస్థితులను అడిగేవాళ్ళం. అంటే, 'మక్కహ్ నుండి ఇస్లామ్ అనే ఒక మతం ప్రారంభం అయిందని, ప్రజలు ఇస్లామ్ స్వీకరిస్తున్నారా? లేదా ఇస్లామ్ ప్రచారం చేస్తున్న ఆ వ్యక్తి పరిస్థితి ఏంటి? అతని గురించి ప్రజలు ఏమనుకుంటున్నారు?' అని అడిగే వాళ్ళం. దానికి ఆ బిడారువారు, 'ఇస్లామ్ గురించి ప్రచారం చేస్తున్న ఆ వ్యక్తి అల్లాహ్ తనను ప్రవక్తగా పంపాడని, అతనిపై దైవవాణి అవతరిస్తుందని, మరియు వాళ్ళు ఖుర్ఆన్ పఠించి, వినిపించేవారు.' నేను ఆ దైవవాణి, ఖుర్ఆన్‌ను కంఠస్తం చేసుకునేవాడిని. నా హృదయంలో ఆ ఖుర్ఆన్ అతుక్కుపోయేది. విని విని ఖుర్ఆన్ నాకు జ్ఞాపకం అయిపోయేది. అరబ్ ప్రజలు అప్పుడు ఇస్లామ్ స్వీకరించడానికి మక్కహ్ విజయం గురించి వేచి ఉన్నారు. ఇంకా ఈ ప్రవక్తను, ఇతని జాతిని వదలి వేయండి. ఒకవేళ ఇతడు వారందరిని అధిగమిస్తే, సత్యప్రవక్త అని అనేవారు. మక్కహ్ విజయం కాగానే ప్రతి తెగవారు త్వర త్వరగా ఇస్లామ్ స్వీకరించారు. మా తండ్రిగారు కూడా ఇస్లామ్ చాలా తొందరగా స్వీకరించారు. మా తండ్రి గారు ఇస్లామ్ స్వీకరించి మక్కహ్ నుండి వచ్చి, అల్లాహ్ సాక్షి! నేను ప్రవక్త (స) దగ్గరి నుండి సత్యం తీసుకొని వచ్చాను అని పలికి, ప్రవక్త (స) ఫలానా వేళలో ఇన్ని నమా'జులు చదవమని, నమా'జు సమయం అయితే, ఒక వ్యక్తి అజా'న్ ఇవ్వాలని,

ఖుర్ఆన్ అధికంగా జ్ఞాపకం ఉన్నవారు ఇమాముగా నమా'జు చదివించాలని ఆదేశించారని, అప్పుడు ప్రజలు నాకంటే ఎక్కువ ఖుర్ఆన్ మరెవ్వరికీ జ్ఞాపకం లేదని తెలుసుకొని, ఎందుకంటే నేను ముందే వచ్చే, పోయే ప్రయాణీకుల ద్వారా, ఖుర్ఆన్ నేర్చుకొని ఉన్నాను. అనంతరం ప్రజలు నన్ను ముందుకు నెట్టారు. అప్పుడు నా వయస్సు 6 లేదా 7 సంవత్సరాలు ఉంటుంది. అప్పుడు నా శరీరంపై ఒక దుప్పటి మాత్రమే ఉండేది. సజ్దా చేసినపుడు దుప్పటి ఇరుకుగా అయిపోయేది. కొంత దుప్పటి విడిపోయేది. ఈ పరిస్థితి చూసి, వీధిలోని ఒక స్త్రీ, 'మీరు మీ ఇమాము సతర్‌ను మా నుండి ఎందుకు దాచరు,' అని చెప్పింది. అప్పుడు ప్రజలు వస్త్రం కొని, నా కోసం చొక్కా కుట్టించారు. దానివల్ల నాకు చాలా సంతోషం కలిగింది." [246] (బు'ఖారీ)

1127 [11] (صحيح) (353/1)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: لَمَّا قَدِمَ الْمُهَاجِرُوْنَ الْأَوَّلُوْنَ الْمَدِيْنَةَ كَانَ يَؤُمُّهُمْ سَالِمٌ مَوْلَى أَبِيْ حُذَيْفَةَ وَفِيْهِمْ عُمَرُ وَأَبُوْ سَلَمَةَ بْنُ عَبْدِ الْأَسَدِ. رَوَاهُ الْبُخَارِيُّ.

1127. (11) [1/353-దృఢం]

ఇబ్నె 'ఉమర్ (ర) కథనం: ముహాజిరీన్లు మదీనహ్ వచ్చిన ప్రారంభంలో అబూ 'హుజై'ఫహ్ విడుదల చేసిన బానిస సాలిమ్ ప్రజలకు నమా'జు చదివించే వారు. అప్పుడు ముఖ్తదీల్లో 'ఉమర్ మరియు అబూ సలమహ్ కూడా ఉండే వారు. [247] (బు'ఖారీ)

1128 [12] (حسن) (353/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "ثَلَاثَةٌ لَا تُرْفَعُ لَهُمْ صَلَاتُهُمْ فَوْقَ رُؤُوْسِهِمْ شِبْرًا: رَّجُلٌ أَمَّ قَوْمًا وَهُمْ لَهُ كَارِهُوْنَ وَامْرَأَةٌ بَاتَتْ وَزَوْجُهَا عَلَيْهَا سَاخِطٌ وَأَخَوَانِ مُتَصَارِمَانِ". رَوَاهُ ابْنُ مَاجَهُ.

1128. (12) [1/353-ప్రామాణికం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ముగ్గురు వ్యక్తుల నమా'జు వారి తలల నుండి ఒక్క జానెడు కూడా పైకి వెళ్ళదు. అంటే వారి నమా'జు స్వీకరించబడదు. **1.** ప్రజలు అయిష్టంగా ఉన్న ఇమాము, **2.** భర్త రాత్రంతా అయిష్టంగా ఉన్న స్త్రీ, **3.** పరస్పరం ద్వేషానికి గురయి సలాము, మాటలు మానుకున్న ఇద్దరు సోదరులు. (ఇబ్నె మాజహ్)

=====

27- بَابُ مَا عَلَى الْإِمَامِ

27. ఇమామ్ బాధ్యతలు

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1129 [1] (متفق عليه) (354/1)

عَنْ أَنَسٍ قَالَ: مَا صَلَّيْتُ وَرَاءَ إِمَامٍ قَطُّ أَخَفَّ صَلَاةً وَلَا أَتَمَّ صَلَاةً مِّنَ النَّبِيِّ صلى الله عليه وسلم وَإِنْ كَانَ لَيَسْمَعُ بُكَاءَ الصَّبِيِّ فَيُخَفِّفُ مَخَافَةَ أَنْ تُفْتَنَ أُمُّهُ.

1129. (1) [1/354-ఏకీభవితం]

అనస్ (ర) కథనం: నేను ప్రవక్త (స) వెనుక సులభమైన, పరిపూర్ణమైన నమా'జు చదివినట్టు మరెవరివెనుకా చదవలేదు. ప్రవక్త (స) నమాజులో పిల్లల ఏడుపువిని నమా'జును త్వరగా ముగించే వారు. తల్లులు పిల్లల పట్ల ఆందోళన చెంద కూడదని. [248] (బు'ఖారీ, ముస్లిమ్)

1130 [2] (صحيح) (354/1)

---

246) వివరణ-1126: అంటే ఎక్కడైనా పెద్దలు విద్య వంతులు లేకపోతే, అక్కడ యుక్తవయస్సుకు చేరని బాలుడికి ఖుర్ఆన్ గుర్తుంటే, నమా'జు విషయాలు కూడా తెలిసి ఉంటే, ఆ బాలుడు పెద్దలకు నమా'జు చదివించవచ్చును. ఆ బాలుని వెనుక చిన్నా పెద్ద అందరూ నమా'జు చదవ వచ్చును.

247) వివరణ-1127: అంటే విడుదల పొందిన బానిస కూడా నమా'జు చదివించవచ్చును.

248) వివరణ-1129: అంటే నమా'జులో స్త్రీలు కూడా పాల్గొనే వారు. వారివెంట వారిపిల్లలు కూడా వచ్చేవారు. ఒక్కోసారి పిల్లల ఏడుపు విని, తల్లులు ఆందోళన చెందకుండా నమా'జును త్వరగా ముగించేవారు. దీనివల్ల ఇమాము నమా'జుకు వచ్చే వారందరిని దృష్టిలో పెట్టుకోవాలని తెలిసింది.

وَعَنْ أَبِيْ قَتَادَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنِّيْ لَأَدْخُلُ فِيْ الصَّلَاةِ وَأَنَا أُرِيْدُ إِطَالَتَهَا فَأَسْمَعُ بُكَاءَ الصَّبِيِّ فَأَتَجَوَّزُ فِيْ صَلَاتِيْ مِمَّا أَعْلَمُ مِنْ شِدَّةِ وَجْدِ أُمِّهِ مِنْ بُكَائِهِ". رَوَاهُ الْبُخَارِيُّ.

1130. (2) [1/354-దృఢం]

అబూ ఖతాదహ్ (ర) కథనం: ప్రవక్త (స), "నేను నమా'జు ప్రారంభించినప్పుడు, నమా'జును దీర్ఘంగా చదివించాలని అనుకుంటాను. కాని పిల్లల ఏడుపులు విని, నమా'జును సంక్షిప్తం చేసుకుంటాను. ఎందుకంటే పిల్లల ఏడుపులు విని తల్లులు చాలా ఆందోళన చెందుతారు. ఆమె నమా'జుకు అంతరాయం కలగ గూడదని," అన్నారు. (బు'ఖారీ)

1131 [3] (متفق عليه) (354/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا صَلَّى أَحَدُكُمْ لِلنَّاسِ فَلْيُخَفِّفْ فَإِنَّ فِيْهِمُ السَّقِيْمَ وَالضَّعِيْفَ وَالْكَبِيْرَ. وَإِذَا صَلَّى أَحَدُكُمْ لِنَفْسِهِ فَلْيُطَوِّلْ مَا شَاءَ".

1131. (3) [1/354-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీలో ఎవరైనా ప్రజలకు నమా'జు చదివిస్తే తేలికైన, సంక్షిప్తంగా నమా'జు చదివించాలి. ఎందుకంటే ముఖ్తదీల్లో రోగులూ ఉంటారు, బలహీనులూ ఉంటారు. ముసలివారూ ఉంటారు. అయితే తాను ఒంటరిగా నమా'జు చదివితే తన ఇష్టం వచ్చినట్లు దీర్ఘంగా చదువుకోవచ్చు. (బు'ఖారీ, ముస్లిమ్)

1132 [4] (متفق عليه) (354/1)

وَعَنْ قَيْسِ بْنِ أَبِيْ حَازِمٍ قَالَ: أَخْبَرَنِيْ أَبُوْ مَسْعُوْدٍ أَنَّ رَجُلًا قَالَ: وَاللهِ يَا رَسُوْلَ اللهِ إِنِّيْ لَأَتَأَخَّرُ عَنْ صَلَاةِ الْغَدَاةِ مِنْ أَجْلِ فُلَانٍ مِمَّا يُطِيْلُ بِنَا فَمَا رَأَيْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم فِيْ مَوْعِظَةٍ أَشَدَّ غَضَبًا مِنْهُ يَوْمَئِذٍ. ثُمَّ قَالَ: "إِنَّ مِنْكُمْ مُنَفِّرِيْنَ فَأَيُّكُمْ مَا صَلَّى بِالنَّاسِ فَلْيَتَجَوَّزْ: فَإِنَّ فِيْهِمُ الضَّعِيْفَ وَالْكَبِيْرَ وَذَا الْحَاجَةِ".

1132. (4) [1/354-ఏకీభవితం]

ఖైస్ బిన్ అబీ 'హా'జిమ్ (ర) కథనం: అబూ మస్'ఊద్ (ర) నాకు ఈ విషయాన్ని తెలిపారు, "ఒక వ్యక్తి ప్రవక్త (స)ను, 'అల్లాహ్ సాక్షి! ఓ ప్రవక్తా! ఫలానా వ్యక్తివల్ల నేను ఉదయం నమా'జు ఆలస్యం చేస్తున్నాను. ఎందుకంటే, అతను దీర్ఘంగా నమా'జు చదివిస్తున్నాడు,' అని విన్నవించుకున్నాడు. అప్పుడు ప్రవక్త (స) హితబోధచేస్తూ, 'దీర్ఘంగా నమా'జు చదివించే వారి పట్ల అయిష్టాన్ని వ్యక్తం చేశారు. అంత అయిష్టం చూపటం నేనెప్పుడూ చూడలేదు. ఆ తరువాత, 'మీలో కొందరు దీర్ఘంగా నమా'జు చదివించి, ప్రజలకు నమా'జు పట్ల విసుగు పుట్టేలా చేస్తున్నారు. ప్రజలకు నమా'జు చదివించి నపుడు తేలికైన నమా'జు చదివించాలి. ఎందుకంటే ప్రజల్లో బలహీనులు, వృద్ధులు, అవసరం ఉన్నవారూ ఉంటారు,' అని ప్రవచించారు. (బు'ఖారీ, ముస్లిమ్)

1133 [5] (صحيح) (355/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "يُصَلُّوْنَ لَكُمْ فَإِنْ أَصَابُوْا فَلَكُمْ وَإِنْ أَخْطَئُوْا فَلَكُمْ وَعَلَيْهِمْ". رَوَاهُ الْبُخَارِيُّ.

1133. (5) [1/355-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీ ఇమాములు మీకు నమా'జు చదివించాలి. ఒక వేళ వారు సరైన విధంగా నమా'జు చదివిస్తే, దాని వల్ల మీకూ లాభం కలుగుతుంది, వారికీ లాభం కలుగు తుంది. ఒకవేళ తప్పుగా నమా'జు చదివిస్తే, పద్ధతికి వ్యతిరేకంగా చదివిస్తే మీ నమా'జు అయి పోతుంది. వారికి సంకటంగా తయారవుతుంది." (బు'ఖారీ)

وَهَذَا الْبَابُ خَالٍ عَنِ الْفَصْلِ الثَّانِيْ

ఇందులో రెండవ విభాగం లేదు.

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

1134 [6] (صحيح) (355/1)

عَنْ عُثْمَانَ بْنِ أَبِيْ الْعَاصِ قَالَ: آخِرُ مَا عَهِدَ إِلَيَّ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا أَمَمْتَ قَوْمًا فَأَخِفَّ بِهِمُ الصَّلَاةَ". رَوَاهُ مُسْلِمٌ.

وَفِيْ رِوَايَةٍ لَهُ: أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ لَهُ: "أُمَّ قَوْمَكَ" قَالَ: قُلْتُ يَا رَسُوْلَ اللهِ إِنِّيْ أَجِدُ فِيْ نَفْسِيْ شَيْئًا. قَالَ: "ادْنُهْ". فَأَجْلَسَنِيْ بَيْنَ يَدَيْهِ ثُمَّ وَضَعَ كَفَّهُ فِيْ صَدْرِيْ بَيْنَ ثَدْيَيَّ

ثُمَّ قَالَ: "تَحَوَّلْ". فَوَضَعَهَا فِيْ ظَهْرِيْ بَيْنَ كَتِفَيَّ ثُمَّ قَالَ: "أُمَّ قَوْمَكَ فَمَنْ أَمَّ قَوْمًا فَلْيُخَفِّفْ فَإِنَّ فِيْهِمُ الْكَبِيْرَ وَإِنَّ فِيْهِمُ الْمَرِيْضَ وَإِنَّ فِيْهِمُ الضَّعِيْفَ وَإِنَّ فِيْهِمْ ذَاالْحَاجَةِ فَإِذَا صَلَّى أَحَدُكُمْ وَحْدَهُ فَلْيُصَلِّ كَيْفَ شَاءَ".

1134. (6) [1/355-దృఢం]

'ఉస్మా'న్ బిన్ అబుల్ 'ఆ'స్ (ర) కథనం: ప్రవక్త (స) నాకు చివరి హితబోధ చేశారు, "మీరు ఎవరికైనా నమా'జు చదివిస్తే తేలికైన నమా'జు చదివించండి." (ముస్లిమ్)

ముస్లిమ్‌లోని మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది, "ప్రవక్త (స) 'ఉస్మా'న్ బిన్ అబిల్ 'ఆస్‌తో, 'నీవు నీ జాతి వారికి ఇమాముగా నమా'జు చదివిస్తూ ఉండు,' అని అన్నారు. దానికి నేను, 'ఓ ప్రవక్తా! నేను దానికి తగనని అనుకుంటున్నాను,' అని విన్నవించు కున్నాను. అప్పుడు ప్రవక్త (స), 'నా దగ్గరకు రమ్మని అన్నారు. ప్రవక్త (స) నన్ను తనముందు కూర్చో బెట్టుకున్నారు. ప్రవక్త (స) తన చేతిని నా గుండెపై పెట్టారు. ఆ తరువాత వెనక్కి తిరగమన్నారు. ప్రవక్త (స) నా వీపుపై చేయిపెట్టారు. ఆ తరువాత ఇలా అన్నారు, 'నీవు నీ జాతి వారికి ఇమామత్ చేయి, తన జాతికి ఇమాముగా ఉన్నవారు తేలికైన నమా'జు చదివించాలి. ఎందుకంటే అతని వెనుక వృద్ధులు, రోగులు, బలహీనులు, అవసరం ఉన్నవారు ఉంటారు. ఒంటరిగా నమా'జు చదివినపుడు తన ఇష్టం వచ్చినట్టుగా చదువుకోవచ్చు. అని అన్నారు.

1135 [7] (صحيح) (355/1)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَأْمُرُنَا بِالتَّخْفِيْفِ وَيَؤُمُّنَا ب (اَلصَّافَّاتِ 37) رَوَاهُ النَّسَائِيُّ.

1135. (7) [1/355-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) మమ్మల్ని నమా'జు తేలిగ్గా చదివించమని ఆదేశించే వారు. మరియు ప్రవక్త (స) సూరహ్ అ'స్-'సాఫ్ఫాత్ (37) ద్వారా మాకు ఇమామత్ చేసేవారు.[249] (నసాయి')

=====

249) వివరణ-1135: ఇందులో ఎలాంటి వ్యతిరేకత లేదు.

28- بَابُ مَا عَلَى الْمَأْمُوْمِ

(مِنَ الْمُتَابَعَةِ وَحُكْمِ الْمَسْبُوْقِ)

28. నమా'జును అనుసరించే వారి (ముఖ్తదీల) బాధ్యతలు

ఇఖ్‌తిదా' అంటే విధేయత, అనువర్తించుట, అనుస రించుట. ఇమామును అనుసరిస్తూ నమా'జు చదివే వారిని ముఖ్‌తదీ అంటారు. ముఖ్తదీ మూడు రకాలు: **1**. ముద్‌రిక్, **2**. మస్‌బూఖ్, **3**. లాహిఖ్.

ఇమాముతో కలసి ప్రారంభం నుండి చివరి వరకు నమా'జు చదివిన వ్యక్తి ముద్‌రిక్. ఇమాముతో కలసి ఒకటి లేక రెండు రకాతులు తప్పిపోయినవారు అంటే కూర్చుండి నిద్రపోయి, ఇమాము ఒకటి లేదా రెండు రకాతులు చదువే వరకు లేవని వ్యక్తిని లాహిఖ్ అంటారు. మస్‌బూఖ్ మరియు లాహిఖ్‌కు ఒకే రకమైన ఆదేశాలు వర్తిస్తాయి, అంటే ఇమాము సలామ్ పలికిన తరువాత తప్పిపోయిన రకాతులు పూర్తి చేసుకోవాలి. ముఖ్తదీ నమా'జులోని ప్రతి విషయంలో ఇమామును అనుసరించాలి. ఇమాము తర్వాత అనుసరించాలి. ఇమాముకు ముందు ఏదీ ఆచరించ కూడదు. ఇమాము రుకూ చేసిన తర్వాత రుకూ చేయాలి, సజ్దాలోకి వెళ్ళిన తర్వాత సజ్దా చేయాలి. వీటన్నిటి గురించి తెలుసుకుందాం.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1136 [1] (متفق عليه) (356/1)

عَنِ الْبَرَاءِ بْنِ عَازِبٍ قَالَ: كُنَّا نُصَلِّيْ خَلْفَ النَّبِيِّ صلى الله عليه وسلم فَإِذَا قَالَ: "سَمِعَ اللهُ لِمَنْ حَمِدَهُ". لَمْ يَحْنُ أَحَدٌ مِّنَّا ظَهْرَهُ حَتَّى يَضَعَ النَّبِيُّ صلى الله عليه وسلم جَبْهَتَهُ عَلَى الْأَرْضِ.

1136. (1) [356-ఏకీభవితం]

బరాఅ' బిన్ 'ఆ'జిబ్ (ర) కథనం: ప్రవక్త (స) వెనుక మేము నమా'జు చదివేవాళ్ళం. ప్రవక్త (స) "సమిఅల్లా హులిమన్ హమిదహ్" అని పలికిన తరువాత, ప్రవక్త (స) తన నుదురు నేలపై పెట్టేవరకు, మాలో ఎవ్వరూ

సజ్దా కోసం వంగేవారం కాము." [250] (బు'ఖారీ, ముస్లిమ్)

1137 [2] (صحيح) (356/1)

وَعَنْ أَنَسٍ قَالَ: صَلَّى بِنَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم ذَاتَ يَوْمٍ فَلَمَّا قَضَى صَلَاتَهُ أَقْبَلَ عَلَيْنَا بِوَجْهِهِ فَقَالَ: أَيُّهَا النَّاسُ إِنِّيْ إِمَامُكُمْ فَلَا تَسْبِقُوْنِيْ بِالرُّكُوْعِ وَلَا بِالسُّجُوْدِ وَلَا بِالْقِيَامِ وَلَا بِالْانْصِرَافِ: فَإِنِّيْ أَرَاكُمْ أَمَامِيْ وَمِنْ خَلْفِي". رَوَاهُ مُسْلِمٌ.

1137. (2) [1/356-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ఒక రోజు మాకు నమా'జు చదివించారు. నమా'జు ముగిసిన తర్వాత మా వైపు తిరిగి, ప్రజలారా! నేను మీ ఇమామును, మీరు నాకంటే ముందు రుకూ'లోకి వెళ్ళకండి. సజ్దా కూడా నాకంటే ముందు చేయకండి. నాకంటే ముందు లేచి నిలబడకండి, నాకంటే ముందు ముగించకండి. నేను మిమ్మల్ని ముందునుండి వెనుకనుండి చూస్తూ ఉంటాను, అని అన్నారు. (ముస్లిమ్)

1138 [3] (متفق عليه) (356/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا تُبَادِرُوْا الْإِمَامَ إِذَا كَبَّرَ فَكَبِّرُوْا وَإِذَا قَالَ: وَلَا الضَّالِّيْنَ. فَقُوْلُوْ: آمِيْن وَإِذَا رَكَعَ فَارْكَعُوْا وَإِذَا قَالَ: سَمِعَ اللهُ لِمَنْ حَمِدَهُ فَقُوْلُوْا: اللَّهُمَّ رَبَّنَا لَكَ الْحَمْدُ". إِلَّا أَنَّ الْبُخَارِيَّ لَمْ يَذْكُرْ: "وَإِذَا قَالَ: وَلَا الضَّالِّيْنَ".

1138. (3) [1/356-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీరు ఇమాముకు ముందు ఏదీ చేయకండి. ఇమాము, 'అల్లాహు అక్బర్' అని అంటే మీరు కూడా, 'అల్లాహు అక్బర్' అని పలకండి. అతడు, 'వల'ద్దాల్లీన్' అని పలికితే మీరు, 'ఆమీన్' అని పలకండి. అతడు రుకూ' చేస్తే మీరు కూడా రుకూ' చేయండి. అతడు, 'సమిఅల్లాహులిమన్'హమిదహ్' అని అంటే మీరు, 'రబ్బనా వలకల్ 'హమ్‌ద్' అని పలకండి." (బు'ఖారీ, ముస్లిమ్) కాని బు'ఖారీలో "ఇజా' ఖాల వల'ద్దాల్లీన్... " చివరి వరకు లేదు.

1139 [4] (متفق عليه) (357/1)

وَعَنْ أَنَسٍ: أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم رَكِبَ فَرَسًا فَصُرِعَ عَنْهُ فَجُحِشَ شِقُّهُ الْأَيْمَنُ فَصَلَّى صَلَاةً مِّنَ الصَّلَوَاتِ وَهُوَ قَاعِدٌ فَصَلَّيْنَا وَرَاءَهُ قُعُوْدًا فَلَمَّا انْصَرَفَ قَالَ: "إِنَّمَا جُعِلَ الْإِمَامُ لِيُؤْتَمَّ بِهِ فَإِذَا صَلَّى قَائِمًا فَصَلُّوا قِيَامًا فَإِذَا رَكَعَ فَارْكَعُوْا وَإِذَا رفع فارفعوا. وإذا قَالَ سَمِعَ اللهُ لِمَنْ حَمِدَهُ. فَقُوْلُوْا رَبَّنَا وَلَكَ الْحَمْدُ. وَإِذَا صَلَّى قَائِمًا فَصَلُّوْا قِيَامًا. وَإِذَا صَلَّى جَالِسًا فَصَلُّوْا جُلُوْسًا أَجْمَعُوْنَ " قَالَ الْحُمَيْدِيُّ: قَوْلُهُ: "إِذَا صَلَّى جَالِسًا فَصَلُّوْا جُلُوْسًا" هُوَ فِيْ مَرَضِهِ الْقَدِيْمِ. ثُمَّ صَلَّى بَعْدَ ذَلِكَ النَّبِيُّ صلى الله عليه وسلم جَالِسًا وَالنَّاسُ خَلْفَهُ قِيَامٌ لَمْ يَأْمُرْهُمْ بِالْقُعُوْدِ وَإِنَّمَا يُؤْخَذُ بِالْآخِرِ فَالْآخِرِ مِنْ فِعْلِ النَّبِيِّ صلى الله عليه وسلم. هَذَا لَفْظُ الْبُخَارِيِّ. وَاتَّفَقَ مُسْلِمٌ إِلَى أَجْمَعُوْنَ. وَزَادَ فِيْ رِوَايَةٍ: "فَلَا تَخْتَلِفُوْا عَلَيْهِ وَإِذَا سَجَدَ فَاسْجُدُوْا".

1139. (4) [1/357-ఏకీభవితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) గుర్రంపై కూర్చున్నారు. వెంటనే దానిపై నుండి క్రిందపడ్డారు. దానివల్ల ప్రవక్త (స) కుడి ప్రక్క గీసుకుపోయింది. ప్రవక్త (స) చాలా నమా'జులు కూర్చొని చదివించారు. మేము కూడా ప్రవక్త (స) వెనుక కూర్చొనే నమా'జులు ఆచరించాము. నమా'జు ముగిసిన తరువాత ప్రవక్త (స) ఇమామును అనుసరించడానికే నియమించడం జరిగింది. ఇమాము నిలబడి నమా'జు చదివిస్తే, మీరూ నిలబడి నమా'జు చదవండి. అతను రుకూ' చేస్తే, మీరూ రుకూ' చేయండి. అతను రుకూ' నుండి తలఎత్తితే మీరూ రుకూ' నుండి తలఎత్తండి. అతను 'సమిఅల్లాహులిమన్'హమిదహ్' అని పలికితే, మీరు 'రబ్బనావలకల్'హమ్‌ద్' అని పలకండి. అతను కూర్చొని నమా'జు చదివిస్తే, మీరందరూ కూర్చొని చదవండి. ప్రవక్త (స) ఇమాము కూర్చొని నమా'జు చదివిస్తే మీరు కూడా కూర్చొని చదవండి అని మొదటి సారి అనారోగ్యానికి గురయినపుడు ఆదేశించారు. ఆ తరువాత ప్రవక్త (స) కూర్చొని నమా'జు చదివారు. ప్రజలు ఆయన వెనుక నిలబడి ఉన్నారు. ప్రవక్త (స) వారిని కూర్చోమని ఆదేశించ లేదు. అంటే ప్రవక్త (స) చివరి ఆచరణ మనకు ప్రమాణం. (బు'ఖారీ)

250) వివరణ-1136: అంటే ప్రవక్త (స) సజ్దాలోనికి చేరుకున్న తరువాత మేము సజ్దా చేయడానికి వంగుతాము.

అంటే మొదటి ఆదేశం రద్దయినట్టు, దీన్ని కొనసాగించి నట్టు. (బు'ఖారీ, ముస్లిమ్)

1140 [5] (متفق عليه) (358/1)

وَعَنْ عَائِشَةَ قَالَتْ: لَمَّا ثَقُلَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم جَاءَ بِلَالٌ يُؤْذِنُهُ لِصَّلَاةِ فَقَالَ: "مُرُوْا أَبَا بَكْرٍ أَنْ يُّصَلِّيَ بِالنَّاسِ" فَصَلَّى أَبُوْ بَكْرٍ تِلْكَ الْأَيَّامُ. ثُمَّ إِنَّ النَّبِيَّ صلى الله عليه وسلم وَجَدَ فِيْ نَفْسِهِ خِفَّةً. فَقَامَ يُهَادَى بَيْنَ رَجُلَيْنِ وَرِجْلَاهُ يَخُطَّانِ فِي الْأَرْضِ حَتَّى دَخَلَ الْمَسْجِدُ. فَلَمَّا سَمِعَ أَبُوْ بَكْرٍ حِسَّهُ ذَهَبَ أَخر فَأَوْمَأَ إِلَيْهِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم أَنْ لَّا يَتَأَخَّرَ فَجَاءَ حَتَّى جَلَسَ عَنْ يَّسَارِ أَبِيْ بَكْرٍ فَكَانَ أَبُوْ بَكْرٍ يُّصَلِّيْ قَائِمًا وَكَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُصَلِّيْ قَاعِدًا يَقْتَدِيْ أَبُوْ بَكْرٍ بِصَلَاةِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم وَالنَّاسُ يَقْتَدُوْنَ بِصَلَاةِ أَبِيْ بَكْرٍ. وَفِيْ رَوَايَةٍ لَهُمَا: يُسْمِعُ أَبُوْ بَكْرٍ النَّاسَ التَّكْبِيْرَ.

1140. (5) [1/358-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. బిలాల్ (ర) నమా'జును గురించి తెలియపరచటానికి వచ్చారు. అప్పుడు ప్రవక్త (స), 'అబూ బకర్‌ను నమా'జు చదివించమని చెప్పమని,' అన్నారు. అనంతరం అబూ-బకర్ (ర), ప్రవక్త (స) అనారోగ్యంగా ఉన్న దినాలలో నమా'జులు చదివించారు. కొంత కోలుకున్న తర్వాత ఇద్దరు వ్యక్తుల సహాయంతో మస్జిదువైపు తీసుకురావటం జరిగింది. బలహీనత వల్ల ప్రవక్త (స) కాళ్ళతో నేలపై గీసుకుంటూ వచ్చారు. ప్రవక్త (స) మస్జిద్‌లోకి వచ్చారు. ప్రవక్త (స) వచ్చారని అబూ బకర్ (ర) గ్రహించారు. వెనక్కి తగ్గసాగారు. ప్రవక్త (స) వెనక్కి తగ్గ వద్దని సైగచేశారు. ప్రవక్త (స) వచ్చి అబూ బకర్ (ర) ఎడమ వైపు కూర్చున్నారు. అబూ బకర్ (ర) నిలబడి నమా'జు చదివించారు. ప్రవక్త (స) కూర్చొని నమా'జు చదివారు. అబూ బకర్ ప్రవక్త (స) ను అనుసరించారు. వెనుక ఉన్నవారు అబూ-బకర్‌ను అనుసరించారు. [251] (బు'ఖారీ)

మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది, "అబూ బకర్ (ర) ప్రజలకు తక్‌బీర్లు వినిపించేవారు. అంటే ప్రవక్త (స) ఇమాముగా ఉన్నారు. అనారోగ్యం వల్ల గొంతు బలహీనంగా ఉండేది. అబూ బకర్ (ర) ముకబ్బిర్ అంటే 'అల్లాహు అక్బర్' అని బిగ్గరగా పలికేవారు, ప్రజలకు వినబడాలని.

1141 [6] (متفق عليه) (358/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَمَا يَخْشَى الَّذِيْ يَرْفَعُ رَأْسَهُ قَبْلَ الْإِمَامِ أَنْ يُّحَوِّلَ اللهُ رَأْسَهُ رَأْسَ حِمَارٍ".

1141. (6) [1/358-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "తన ఇమాము కన్నా ముందు తన తలను ఎత్తే వాడికి అల్లాహ్ (త) అతని తలను గాడిదతలగా మార్చి వేస్తాడని భయం లేదా?" [252] (బు'ఖారీ, ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1142 [7] (صحيح) (358/1)

عَنْ عَلِيٍّ وَمُعَاذِ بْنِ جَبَلٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَا: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا أَتَى أَحَدُكُمُ الصَّلَاةَ وَالْإِمَامُ عَلَى حَالٍ فَلْيَصْنَعْ كَمَا يَصْنَعُ الْإِمَامُ". رَوَاهُ التِّرْمِذِيُّ وَقَالَ: هَذَا حَدِيْثٌ غَرِيْبٌ.

1142. (7) [1/358-దృఢం]

'అలి మరియు ము'ఆజ్' బిన్ జబల్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీలో ఎవరైనా నమా'జు

---

251) వివరణ-1140: ఈ 'హదీసు' ద్వారా ఒకవేళ ఇమాము తన అనారోగ్యం వల్ల కూర్చొని నమాజు చదివిస్తే, ముఖ్తదీలు నిలుచొని నమా'జు చదవాలి. ఒకవేళ ఇమాము శబ్దం బలహీనంగా ఉంటే, ఎవరైనా ముఖ్తదీ తక్‌బీర్లను బిగ్గరగా ముఖ్తదీలకు వినబడినట్లు పలకాలి అని తెలిసింది.

252) వివరణ-1141: అంటే ఇమాము కంటే ముందు రుకూ' గాని, సజ్దా గాని చేయకూడదు. ఇమాము కంటే ముందు తల ఎత్తకూడదు. ఇమాముకంటే ముందు తల ఎత్తే వ్యక్తి అల్లాహ్ అతని తలను గాడిద తలగా మార్చివేస్తాడని భయ పడాలి. అల్లాహ్ మనందరినీ దీన్నుండి రక్షించుగాక! (ఆమీన్)

చదవడానికి వస్తే, ఇమాము ఏ స్థితిలో ఉంటే, ఆ స్థితిలోనే నమా'జులో కలసిపోవాలి. ఇమాము చేసిందే అతనూ చేయాలి. [253] (తిర్మిజి' / ఏకోల్లేఖనం)

1143 [8] (ضعيف) (359/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا جِئْتُمْ إِلَى الصَّلَاةِ وَنَحْنُ سُجُوْدٌ فَاسْجُدُوْا وَلَا تَعُدُّوْهُ شَيْئًا وَمَنْ أَدْرَكَ رَكْعَةً فَقَدْ أَدْرَكَ الصَّلَاةَ". رَوَاهُ أَبُوْ دَاوُدَ

1143. (8) [1/359-బలహీనం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీరు నమా'జుకు వచ్చినపుడు, మేము సజ్దాలో ఉంటే మీరు కూడా సజ్దాలో కలసిపోండి. అయితే ఆ సజ్దాను లెక్కపెట్టకండి. ఎవరైనా ఇమాముతో కలసి ఒక్కరకాతు పొందితే, పూర్తి నమా'జు యొక్క పుణ్యం పొందినట్లే. [254] (అబూ దావూ'ద్)

1144 [9] (ضعيف) (359/1)

وَعَنْ أَنَسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ صَلَّى لِلّٰهِ أَرْبَعِيْنَ يَوْمًا فِيْ جَمَاعَةٍ يُّدْرِكُ التَّكْبِيْرَةَ الْأُوْلَى كُتِبَ لَهُ بَرَاءَتَانِ: بَرَاءَةٌ مِّنَ النَّارِ وَبَرَاءَةٌ مِّنَ النِّفَاقِ". رَوَاهُ التِّرْمِذِيُّ.

1144. (9) [1/359-బలహీనం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్ ప్రీతి కోసం 40 రోజులు సామూహికంగా ప్రారంభ తక్‌బీర్‌తో సహా నమా'జు చదివినవాడు నరక శిక్ష నుండి తప్పించు కుంటాడు మరియు కాపట్యం నుండి బయటపడతాడు." (తిర్మిజి')

1145 [10] (صحيح) (359/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ تَوَضَّأَ فَأَحْسَنَ وُضُوْءَهُ ثُمَّ رَاحَ فَوَجَدَ النَّاسَ قَدْ صَلَّوْا أَعْطَاهُ اللهُ مِثْلَ أَجْرِ مَنْ صَلَّاهَا وَحَضَرَهَا لَا يَنْقُصُ ذٰلِكَ مِنْ أُجُوْرِهِمْ شَيْئًا". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ.

1145. (10) [1/359-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఎవరైనా చక్కగా వు'జూచేసి, నమా'జు చదవడానికి మస్జిద్ చేరితే, అప్పటికి ప్రజలు నమా'జు చదువు కున్నప్పటికీ, అల్లాహ్ అతనికి సామూహిక నమా'జు పుణ్యం ప్రసాదిస్తాడు. ఇంకా వారి పుణ్యంలో ఏమాత్రం కొరత రానివ్వడు." [255] (అబూ దావూ'ద్, నసాయి')

1146 [11] (صحيح) (360/1)

وَعَنْ أَبِيْ سَعِيْدِ الْخُدْرِيِّ قَالَ: جَاءَ رَجُلٌ وَقَدْ صَلَّى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فَقَالَ: "أَلَا رَجُلٌ يَّتَصَدَّقُ عَلَى هٰذَا فَيُصَلِّيْ مَعَهُ؟" فقامَ رَجُلٌ فَيُصَلِّيْ مَعَهُ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ.

1146. (11) [1/360-దృఢం]

అబూ 'సయీద్ 'ఖుద్రీ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జు చదువుకున్న తరువాత ఒక వ్యక్తి వచ్చాడు. అప్పుడు ప్రవక్త (స), 'ఈ వ్యక్తిపై 'సదఖహ్ చేసేవ్యక్తి ఎవరైనా ఉన్నారా?' అంటే అతనితో కలసి నమా'జు చదివేవారెవరైనా ఉన్నారా?' అని అడిగారు. ఒక వ్యక్తి సిద్ధమై అతనితో కలసి నమా'జు చదివాడు. [256] (తిర్మిజి', అబూ దావూ'ద్)

---

253) వివరణ-1142: అంటే ఇమాము రుకూ'లో ఉంటే, ఆ స్థితిలోనే నమా'జులో కలవాలి. ఒకవేళ సజ్దాలో ఉంటే సజ్దాలోకలవాలి. ఇమాముచేస్తున్నదే అతనూ చేయాలి.

254) వివరణ-1143: అంటే సామూహికంగా ఒక్క రకాతు పొందితే, పూర్తి నమా'జు యొక్క పుణ్యం లభిస్తుంది. అయితే మిగిలిన రకాతులు పూర్తిచేయాలి.

255) వివరణ-1145: అంటే చిత్తశుద్ధితో తరువాత వెళ్ళినా, సామూహిక నమా'జు పుణ్యం లభిస్తుంది.

256) వివరణ-1146: ఈ 'హదీసు' ద్వారా సామూహిక నమా'జు (జమా'అత్) అయిపోయిన తర్వాత కూడా మరో జమా'అత్ అంటే సామూహికంగా నమా'జు చదువు కోవచ్చని తెలిసింది. ఇది ప్రవక్త సాంప్రదాయం. ఈ 'హదీసు'లో ప్రవక్త (స) ప్రోత్సహించారు. ఒంటరిగా చదివితే ఒక్క నమా'జు పుణ్యం లభిస్తుంది. అందువల్ల మరోవ్యక్తి అతనితో కలసి నమా'జు చదవమని ఆదేశించారు. దానివల్ల అతనికి 27 రెట్లు పుణ్యం లభిస్తుంది. 'తబ్‌రానీలో ఇలా ఉంది, "ప్రవక్త (స) ఒక వ్యక్తిని ఒంటరిగా నమా'జు చదువు తుండగా చూసి, 'ఎవరైనా అతనికి సహాయం చెయ్యగలరా, అంటే అతనితో కలసి నమా'జు చదవగలరా?' అని అన్నారు. ఒక వ్యక్తి నిలబడి అతనితో కలసి నమాజు చదివాడు.

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

1147 [12] (متفق عليه) (360/1)

عَنْ عُبَيْدِاللهِ بْنِ عَبْدِاللهِ قَالَ: دَخَلْتُ عَلَى عَائِشَةَ فَقُلْتُ أَلَا تُحَدِّثِيْنِيْ عَنْ مَرَضِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. قَالَتْ بَلَى ثَقُلَ النَّبِيُّ صلى الله عليه وسلم فقَالَ: "أَصَلَّى النَّاسَ؟" قُلْنَا لَا يَا رَسُوْلَ اللهِ وَهُمْ يَنْتَظِرُوْنَكَ فَقَالَ: "ضَعُوْا لِيْ مَاءً فِيْ الْمِخْضَبِ" قَالَتْ فَفَعَلْنَا فَاغْتَسَلَ فَذَهَبَ لِيَنُوْءَ فَأُغْمِيَ عَلَيْهِ ثُمَّ أَفَاقَ. فَقَالَ صَلى الله عليه وسلم: "أَصَلَّى النَّاسُ؟" قُلْنَا لَا هُمْ يَنْتَظِرُوْنَكَ يَا رَسُوْلَ اللهِ قَالَ: "ضَعُوْا لِيْ مَاءً فِيْ الْمِخْضَبِ" قَالَتْ فَقَعَدَ فَاغْتَسَلَ ثُمَّ ذَهَبَ لِيَنُوْءَ فَأُغْمِيَ عَلَيْهِ ثُمَّ أَفَاقَ فَقَالَ: "أَصَلَّى النَّاسَ؟" قُلْنَا لَا هُمْ يَنْتَظِرُوْنَكَ يَا رَسُوْلَ اللهِ. فَقَالَ: "ضَعُوْا لِيْ مَاءً فِيْ الْمِخْضَبِ" فَقَعَدَ فَاغْتَسَلَ ثُمَّ ذَهَبَ لِيَنُوْءَ فَأُغْمِيَ عَلَيْهِ. ثُمَّ أَفَاقَ فَقَالَ: "أَصَلَّى النَّاسُ". قُلْنَا لَا هُمْ يَنْتَظِرُوْنَكَ يَا رَسُوْلَ اللهِ. وَالنَّاسُ عُكُوْفٌ فِيْ الْمَسْجِدِ يَنْتَظِرُوْنَ النَّبِيَّ صلى الله عليه وسلم لِصَلَاةِ الْعِشَاءِ الْآخِرَةِ. فَأَرْسَلَ النَّبِيُّ صلى الله عليه وسلم إِلَى أَبِيْ بَكْرٍ بِأَنْ يُّصَلِّيَ بِالنَّاسِ. فَأَتَاهُ الرَّسُوْلُ. فَقَالَ: إِنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَأْمُرُكَ أَنْ تُصَلِّيَ بِالنَّاسِ. فَقَالَ أَبُوْ بَكْرٍ وَكَانَ رَجُلًا رَقِيْقًا: يَا عُمَرُ صَلِّ بِالنَّاسِ: فَقَالَ لَهُ عُمَرُ: أَنْتَ أَحَقُّ بِذَلِكَ. فَصَلَّى أَبُوْ بَكْرٍ تِلْكَ الْأَيَّامُ. ثُمَّ إِنَّ النَّبِيَّ صلى الله عليه وسلم وَجَدَ مِنْ نَفْسِهِ خِفَّةً وَخَرَجَ بَيْنَ رَجُلَيْنِ أَحَدُهُمَا الْعَبَّاسُ لِصَلَاةِ الظُّهْرِ وَأَبُوْ بَكْرٍ يُّصَلِّيْ بِالنَّاسِ. فَلَمَّا رَآهُ أَبُوْ بَكْرٍ ذَهَبَ لِيَتَأَخَّرَ فَأَوْمَأَ إِلَيْهِ النَّبِيُّ صلى الله عليه وسلم بِأَنْ لَّا يَتَأَخَّرَ. قَالَ: "أَجْلِسَانِيْ إِلَى جَنْبِهِ". فَأَجْلَسَاهُ إِلَى جَنْبِ أَبِيْ بَكْرٍ وَالنَّبِيُّ صلى الله عليه وسلم قَاعِدٌ. قَالَ عُبَيْدُاللهِ: فَدَخَلْتُ عَلَى عَبْدِاللهِ بْنِ عَبَّاسٍ فَقُلْتُ لَهُ: أَلَا أَعْرِضُ عَلَيْكَ مَا حَدَّثَتْنِيْ بِهِ عَائِشَةُ عَنْ مَرَضِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم؟ قَالَ: هَاتِ فَعَرَضْتُ عَلَيْهِ حَدِيْثَهَا فَمَا أَنْكَرَ مِنْهُ شَيْئًا غَيْرَ أَنَّهُ قَالَ: أَسَمَّتْ لَكَ الرَّجُلَ الَّذِيْ كَانَ مَعَ الْعَبَّاسِ. قُلْتُ: لَا. قَالَ: هُوَ عَلِيٌّ رَضِيَ اللهُ عَنْهُ.

1147. (12) [1/360-ఏకీభవితం]

'ఉబేదుల్లాహ్ బిన్ 'అబ్దుల్లాహ్ (ర) కథనం: నేను 'ఆయి'షహ్ (ర) వద్దకు వెళ్ళి, తమరు నాకు ప్రవక్త (స) అనారోగ్య పరిస్థితిని గురించి చెప్పగలరా, అని విన్నవించుకున్నాను. దానికి ఆమె అవును, చెప్పగలను అని చెప్పి ఇలా వివరించారు, "ప్రవక్త (స) అనారోగ్యం చాలా తీవ్రంగా తయారయింది. దానివల్ల నమా'జు చదివించడానికి మస్జిదుకు వెళ్ళ లేక పోయారు. ప్రవక్త (స), 'ప్రజలు నమా'జు చదువుకున్నారా?' అని అడిగారు. దానికి మేము, 'లేదు, మీ కొరకు ఎదురుచూస్తున్నారు,' అని అన్నాం. అప్పుడు ప్రవక్త (స), 'నేను స్నానం చేయటానికి పాత్రలో నీళ్ళువేయండి, నేను స్నానంచేస్తాను,' అని అన్నారు. మేము అలాగే చేశాము. ప్రవక్త (స) స్నానం చేసి వెళ్లడానికి నిలబడ్డారు. వెంటనే స్పృహ కోల్పోయారు. కొంతసేపు తర్వాత స్పృహలోకి వచ్చారు. మళ్ళి ప్రవక్త (స), 'ప్రజలు నమా'జు చదువుకున్నారా?' అని అడిగారు. మేము, 'లేదు, వారు మీ గురించి ఎదురుచూస్తున్నారు,' అని అన్నాం. అప్పుడు ప్రవక్త (స), 'నేను స్నానం చేయడానికి నీళ్ళు నింపండి,' అని అన్నారు. మేము అలాగే చేశాము. ప్రవక్త(స) స్నానంచేసి, నిలబడటానికి ప్రయత్నించగా మళ్ళి స్పృహ కోల్పోయారు. స్పృహ వచ్చిన తరువాత మళ్ళి, 'ప్రజలు నమాజు చదువుకున్నారా,' అని అడిగారు. దానికి మేము, 'లేదు, మీ గురించి ఎదురు చూస్తున్నారు,' అని అన్నాం. అప్పుడు ప్రవక్త (స) నా కొరకు నీళ్ళు నింపండి అని అన్నారు. ప్రవక్త (స) కూర్చొని స్నానంచేసి, మళ్ళి నిలబడటానికి ప్రయత్నించగా మళ్ళి స్పృహ కోల్పోయారు. స్పృహ వచ్చిన తర్వాత, 'ప్రజలు నమా'జు చదువుకున్నారా,' అని అడిగారు. మేము 'లేదు, ప్రజలు మీ కొరకు ఎదురు చూస్తున్నారు ఓ ప్రవక్తా!' అని అన్నాం. ఇటు ప్రజలు 'ఇషా' నమా'జు కోసం ప్రవక్త (స) కొరకు ఎదురుచూస్తున్నారు. ప్రవక్త (స) తాను వెళ్ళలేని పరిస్థితి చూసి అబూ బకర్ (ర)కు, ప్రజలకు నమా'జు చదివించమని సందేశం పంపారు. పంపిన వ్యక్తి వచ్చి, అబూ బకర్‌తో, 'ప్రవక్త

అప్పుడు ప్రవక్త (స), 'పిరిద్దరిదీ సామూహిక నమా'జు,' అని అన్నారు. ఈ 'హదీసు' ద్వారా మళ్ళి జమా'అత్ చేసుకోవచ్చని తెలుస్తుంది. కాని దీన్ని అలవాటుగా చేసుకోకూడదు.

(స) మిమ్మల్ని ప్రజలకు నమా'జు చదివించ మన్నారు,' అని చెప్పాడు. అబూ బకర్ (ర) సున్నిత స్వభావులు. అందువల్ల అబూ బకర్ (ర) 'ఉమర్‌తో, 'ప్రజలకు నమా'జు చదివించు,' అని అన్నారు. దానికి 'ఉమర్ (ర), 'మీరే ఇమామత్‌కు నాకంటే తగినవారు,' అని అన్నారు. అబూ బకర్ (ర) ఆ రోజుల్లో నమా'జు చదివించారు. ఆ తరువాత ప్రవక్త (స) ఆరోగ్యం కొంత కుదుటపడింది. అది గ్రహించిన ప్రవక్త (స) ఇద్దరు వ్యక్తుల సహాయంతో ఒకవైపు, ఇబ్ను 'అబ్బాస్ (ర), మరోవైపు మరోవ్యక్తి ఉన్నారు. వారిద్దరి సహాయంతో ప్రవక్త (స) "జుహ్‌ర్ నమా'జు కోసం మస్జిద్‌కు వెళ్ళారు. ఆ సమయంలో అబూ బకర్ (ర) ప్రజలకు నమా'జు చదివిస్తున్నారు. ప్రవక్త (స) వచ్చారని తెలిసిన అబూ బకర్ (ర) వెనక్కి తగ్గసాగారు. ప్రవక్త (స) వెనక్కి తగ్గ వద్దని సైగ చేశారు. ఆ ఇద్దరు వ్యక్తులతో తనను అబూ బకర్ (ర) ప్రక్కన కూర్చోబెట్టమని చెప్పారు. వారిద్దరూ ప్రవక్త (స)ను అబూ బకర్ (ర) ప్రక్కన కూర్చోబెట్టారు. ప్రవక్త (స) కూర్చున్నారు.

'ఉబేదుల్లాహ్ (ర) కథనం: నేను 'అబ్దుల్లాహ్ బిన్ 'అబ్బాస్ వద్దకు వెళ్ళి, 'ఆయి'షహ్ (ర) ప్రవక్త (స) అనారోగ్యాన్ని గురించి చెప్పిన 'హదీసు' మీకు వినిపించనా,' అని అన్నాను. దానికి ఇబ్నె అబ్బాస్, 'వినిపించండి' అని అన్నారు. అప్పుడు నేను పై 'హదీసు' పూర్తిగా పేర్కొన్నాను. ఇబ్నె 'అబ్బాస్ (ర) ఈ 'హదీసు'లోని ఏ విషయం గురించి అభ్యంతరం చెప్పలేదు. కేవలం అబ్బాస్ వెంట ఉన్న ఆ రెండవ వ్యక్తి గురించి 'ఆయి'షహ్ (ర) ఏమన్నారు,' అని అడిగారు. దానికి నేను, 'పేరు చెప్పలేదు,' అని అన్నాను. దానికి అతను, 'ఆ రెండవ వ్యక్తి 'అలీ,' అని అన్నారు. (బు'ఖారీ, ముస్లిమ్)

1148 [13] (ضعيف) (361/1)

وَعَنْ أَبِي هُرَيْرَةَ أَنَّهُ كَانَ يَقُوْلُ: "مَنْ أَدْرَكَ الرَّكْعَةَ فَقَدْ أَدْرَكَ السَّجْدَةَ وَمَنْ فَاتَتْهُ قِرَاءَةُ أُمِّ الْقُرْآنِ فَقَدْ فَاتَهُ خَيْرٌ كَثِيْرٌ". رَوَاهُ مَالِكٌ.

1148. (13) [1/361-బలహీనం]

అబూ హురైరహ్ (ర) కథనం: ఎవరికైనా రుకూ' దొరికితే, సజ్దా కూడా దొరికినట్టే, అంటే రక'అత్ మొత్తం లభించినట్లే. సూరహ్ ఫాతి'హా తప్పిపోయిన వారి చాలా పుణ్యం తప్పిపోయినట్టే. [257] (మాలిక్)

1149 [14] (ضعيف) (361/1)

وَعَنْهُ قَالَ: اَلَّذِيْ يَرْفَعُ رَأْسَهُ وَيَخْفِضُهُ قَبْلَ الْإِمَامِ فَإِنَّمَا نَاصِيَتُهُ بِيَدِ الشَّيْطَانِ". رَوَاهُ مَالِكٌ.

1149. (14) [1/361-బలహీనం]

అబూ హురైరహ్ (ర) కథనం: ఇమాము కంటే ముందు తల ఎత్తినా, వంచినా అతని నుదురు షై'తాన్ చేతిలో ఉన్నట్టే. (మాలిక్)

=====

29 - بَابُ مَنْ صَلَّى صَلَاةً مَّرَّتَيْنِ

29. రెండుసార్లు నమా'జు చదవటం

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1150 [1] (متفق عليه) (362/1)

عَنْ جَابِرٍ قَالَ: كَانَ مُعَاذُ بْنُ جَبَلٍ يُّصَلِّيْ مَعَ النَّبِيِّ صلى الله عليه وسلم ثُمَّ يَأْتِيْ قَوْمَهُ فَيُصَلِّيْ بِهِمْ.

1150. (1) [1/362-ఏకీభవితం]

జాబిర్ (ర) కథనం: ము'ఆజ్' బిన్ జబల్ (ర) ప్రవక్త (స)తో కలసి నమా'జు చదివేవారు. ఆ తరువాత తన జాతివారి వద్దకువెళ్ళి నమాజు చదివించేవారు. [258] (బు'ఖారీ, ముస్లిమ్)

---

257) వివరణ-1148: ఈ 'హదీసు'లో రుకూ లభించిన వ్యక్తికి రక'అత్ లభించినట్టే అనేది అబూ హురైరహ్ (ర) అభిప్రాయం మాత్రమే. వాస్తవం ఏమిటంటే, రుకూ లభిస్తే, మొత్తం రక'అత్ దొరికినట్టు కాదు. ఎందుకంటే ఖియామ్, సూరహ్ ఫాతి'హా పఠనం తప్పిపోయాయి. సూరహ్ ఫాతి'హా చదవకుండా నమా'జు పరిపూర్ణంకాదు. లేదా రక'అత్ అంటే పూర్తి రక'అతు.

258) వివరణ-1150: అంటే ప్రవక్త (స)తో కలసి 'ఇషా' నమా'జు చదివి, తన జాతివారి వద్దకు వచ్చి 'ఇషా'

1151 [2] (صحيح) (362/1)

وعَنْهُ قَالَ: كَانَ مُعَاذٌ يُّصَلِّيْ مَعَ النَّبِيِّ صلى الله عليه وسلم الْعِشَاءُ ثُمَّ يَرْجِعُ إِلَى قَوْمِهِ فَيُصَلِّيْ بِهِمُ الْعِشَاءَ وَهِيَ لَهُ نَافِلَةٌ. رَوَاهُ بَيْهَقِيٌّ.

1151. (2) [1/362-దృఢం]

జాబిర్ (ర) కథనం: ము'ఆజ్' బిన్ జబల్ ప్రవక్త (స) తో కలసి 'ఇషా' నమా'జు చదివి, తిరిగి తన జాతి వారి వద్దకు వెళ్ళి 'ఇషా' నమా'జు చదివించేవారు. రెండవసారి చదివింది నఫిల్ నమా'జు అవుతుంది. (బైహఖీ)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1152 [3] (صحيح) (362/1)

عَنْ يَزِيْدَ بْنِ الْأَسْوَدِ قَالَ: شَهِدْتُّ مَعَ النَّبِيِّ صلى الله عليه وسلم حَجَّتَهُ فَصَلَّيْتُ مَعَهُ صَلَاةَ الصُّبْحِ فِيْ مَسْجِدِ الْخَيْفِ فَلَمَّا قَضَى صَلَاتَهُ وَانْحَرَفَ فَإِذَا هُوَ بِرَجُلَيْنِ فِيْ آخِرِ الْقَوْمِ لَمْ يُصَلِّيَا مَعَهُ قَالَ: "عَلَيَّ بِهِمَا" فَجِيْءَ بِهِمَا تُرْعَدُ فَرَائِصُهُمَا. فَقَالَ: "مَا مَنَعَكُمَا أَنْ تُصَلِّيَا مَعَنَا؟" فَقَالَا: يَا رَسُوْلَ اللهِ إِنَّا كُنَّا قَدْ صَلَّيْنَا فِيْ رِحَالِنَا. قَالَ: "فَلَا تَفْعَلَا. إِذَا صَلَّيْتُمَا فِيْ رِحَالِكُمَا ثُمَّ أَتَيْتُمَا مَسْجِدَ جَمَاعَةٍ فَصَلِّيَا مَعَهُمْ فَإِنَّهَا لَكُمَا نَافِلَةٌ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ.

1152. (3) [1/362-దృఢం]

య'జీద్ బిన్ అస్వద్ (ర) కథనం: హజ్జ్ లో ప్రవక్త (స) వెంట నేనున్నాను. మస్జిదె **'ఖీఫ్‌లో** ప్రవక్త (స) తో కలసి ఫజర్ నమా'జు చదివాను. నమా'జు ముగిసిన తర్వాత ప్రవక్త (స) తిరిగి వెళ్ళినపుడు ఇద్దరు వ్యక్తులు కూర్చొని ఉన్నారు. వారిద్దరూ ప్రవక్త (స)తో కలసి నమా'జు చదవలేదు. ప్రవక్త (స), "వెళ్ళి ఆ ఇద్దరినీ నా వద్దకు పిలుచు రా" అని అన్నారు. వారిద్దరినీ పిలుచుకొని వచ్చాను. అప్పుడు వారిద్దరూ భయంతో వణుకుతున్నారు. ప్రవక్త (స) వారిని, 'మాతో కలసి నమా'జు ఎందుకు చదవలేదు,' అని అన్నారు. దానికి వారు, 'ప్రవక్తా! మేము మా ఇంట్లో నమా'జు చదువుకున్నాం,' అని అన్నారు. దానికి ప్రవక్త (స), 'ఇక ముందు ఇలా చేయకండి, ఒకవేళ మీరు మీ ఇంట్లో నమా'జు చదువుకున్న తరువాత మస్జిదుకు వస్తే, వారితో పాటు మళ్ళీ నమా'జు చదువుకోండి. రెండవసారి చదివిన నమా'జు నఫిల్ నమా'జు అయిపోతుంది' అని హితబోధచేశారు. (తిర్మిజి', అబూదావూ'ద్, నసాయి')

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

1153 [4] (صحيح) (363/1)

وَعَنْ بُسْرِ بْنِ مِحْجَنٍ عَنْ أَبِيْهِ أَنَّهُ كَانَ فِيْ مَجْلِسٍ مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. فَأُذِّنَ بِالصَّلَاةِ. فَقَامَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فَصَلَّى وَرَجَعَ وَمِحْجَنٌ فِيْ مَجْلِسِهِ. فَقَالَ لَهُ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا مَنَعَكَ أَنْ تُصَلِّيَ مَعَ النَّاسِ؟ أَلَسْتَ بِرَجُلٍ مُّسْلِمٍ؟" فَقَالَ: بَلَى يَا رَسُوْلَ اللهِ وَلَكِنِّيْ كُنْتُ قَدْ صَلَّيْتُ فِيْ أَهْلِيْ. فَقَالَ لَهُ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا جِئْتَ الْمَسْجِدَ وَكُنْتَ قَدْ صَلَّيْتَ فَأُقِيْمَتِ الصَّلَاةُ فَصَلِّ مَعَ النَّاسِ وَإِنْ كُنْتَ قَدْ صَلَّيْتَ". رَوَاهُ مَالِكٌ وَالنَّسَائِيُّ.

1153. (4) [1/363-దృఢం]

బుస్ర్ బిన్ మి'హ్ జన్ (ర) తన తండ్రి ద్వారా కథనం: అతను ప్రవక్త (స)తో కలసి ఒక సభలో కూర్చొని ఉన్నారు. ఇంతలో నమా'జు కోసం అజా'న్ ఇవ్వబడింది. ప్రవక్త (స) వెళ్ళి నమా'జు చదివించి తిరిగి సభలోకి వచ్చారు. మి'హ్ జన్ అక్కడే కూర్చొని ఉన్నారు. ప్రవక్త(స) అతన్ని మాతో కలసి నమా'జు ఎందుకు చదవలేదు, నీవు ముస్లిమ్ కావా?' అని అన్నారు. దానికి అతను, 'ఓ ప్రవక్తా! నేను ముస్లిమును కాని, నేను నా ఇంట్లో నమా'జు చదువు కున్నాను. అందువల్లే మీతో కలసి నమాజు చదవ లేదు,' అని విన్నవించుకున్నాడు. అప్పుడు ప్రవక్త(స) 'ఇంట్లో నమా'జు చదివి ఉన్నా, మస్జిద్‌లో

నమా'జు చదివించేవారు. ప్రవక్త (స)తో కలసి చదివినది విధి నమా'జు, వెళ్ళి చదివించినది అదనపు నమా'జు అవుతుంది. అంటే అదనపు నమా'జు చదువుతున్న వ్యక్తితో కలసి విధి నమా'జు చదవవచ్చును. ఈ విధంగా ఒకే నమా'జును రెండుసార్లు చదవవచ్చును. అయితే ఒకే నమా'జును రెండుసార్లు ఫ'ర్ద్ నమా'జు సంకల్పంతో చదవరాదు.

ప్రజలతో కలసి మళ్ళీ నమా'జు చదువుకో,' అని అన్నారు. (మాలిక్, నసాయి')

1154 [5] (ضعيف) (363/1)

وَعَنْ رَجُلٍ مِّنْ أَسَدِ بْنِ خُزَيْمَةَ أَنَّهُ سَأَلَ أَبَا أَيُّوبَ الْأَنْصَارِيَّ قَالَ: يُصَلِّيْ أَحَدُنَا فِيْ مَنْزِلِهِ الصَّلَاةَ ثُمَّ يَأْتِيْ الْمَسْجِدُ وَتُقَامُ الصَّلَاةُ فَأُصَلِّيْ مَعَهُمْ فَأَجِدُ فِيْ نَفْسِيْ شَيْئًا مِّنْ ذَلِكَ. فَقَالَ أَبُوْ أَيُّوْبَ: سَأَلْنَا عَنْ ذَلِكَ النَّبِيَّ صلى الله عليه وسلم قَالَ: "فَذَلِكَ لَهُ سَهْمُ جَمْعٍ". رَوَاهُ مَالِكٌ وَأَبُوْ دَاوُدَ.

1154. (5) [1/363-బలహీనం]

అసద్ బిన్ 'ఖుజైమహ్ తెగకు చెందిన ఒక వ్యక్తి కథనం: "నేను అబూ అయ్యూబ్ అ'న్సారీని, 'ఎవరైనా తన ఇంటిలో నమా'జు చదివి, ఇఖామత్ అవుతున్నప్పుడు మస్జిద్‌కు వస్తే, నేను వారితో కలసి మళ్ళీ నమా'జు చదవవచ్చా? ఎందుకంటే నాకు కొంత అనుమానంగా ఉంది," అని అన్నారు. దానికి అబూ అయ్యూబ్ అ'న్సారీ, "దీన్ని గురించి, మేము ప్రవక్త (స)ను విన్నవించుకోగా, ప్రవక్త (స) ఈ రెండవ సారి నమా'జు వల్ల సామూహిక నమా'జు పుణ్యం లభిస్తుంది,' అని అన్నారు," అని సమాధాన మిచ్చారు. (మాలిక్, అబూ దావూద్)

1155 [6] (صحيح) (363/1)

وَعَنْ يَزِيْدِ بْنِ عَامِرٍ قَالَ: جِئْتُ رَسُوْلَ الله صلى الله عليه وسلم وَهُوَ فِيْ الصَّلَاةِ فَجَلَسْتُ وَلَمْ أَدْخُلْ مَعَهُمْ فِيْ الصَّلَاةِ. فَلَمَّا انْصَرَفَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم رَآنِيْ جَالِسًا فَقَالَ: "أَلَمْ تُسْلِمْ يَا زَيْدُ؟" قُلْتُ: بَلَى يَا رَسُوْلَ اللهِ قَدْ أَسْلَمْتُ. قَالَ: "وَمَا مَنَعَكَ أَنْ تَدْخُلَ مَعَ النَّاس فِيْ صَلَاتِهِمْ؟" قَالَ: إِنِّيْ كُنْتُ قَدْ صَلَّيْتُ فِيْ مَنْزِلِيْ أَحْسِبُ أَنْ قَدْ صَلَّيْتُمْ. فَقَالَ: "إِذَا جِئْتَ الصَّلَاةَ فَوَجَدْتَّ النَّاسَ فَصَلِّ مَعَهُمْ وَإِنْ كُنْتَ قَدْ صَلَّيْتَ تَكُنْ لَّكَ نَافِلَةً وَهَذِهِ مَكْتُوْبَةٌ". رَوَاهُ أَبُوْدَاوُدَ.

1155. (6) [1/363-దృఢం]

య'జీద్ బిన్ 'ఆమిర్ (ర) కథనం: ప్రవక్త (స) వద్దకు నేను వెళ్ళాను. ప్రవక్త (స) నమా'జు చదువు తున్నారు. నేను కూర్చున్నాను. వారితో పాటు నమా'జులో పాల్గొనలేదు. ప్రవక్త (స) నమా'జు ముగించిన తర్వాత నేను కూర్చొని ఉండటం చూచి, 'యజీద్ నీవు ముస్లిమ్ కావా? నమా'జు ఎందుకు చదవలేదు?' అని అన్నారు. దానికి నేను, 'ఓ ప్రవక్తా! నేను ముస్లిమ్‌ను,' అని అన్నాను. దానికి ప్రవక్త (స), 'మరి ప్రజలతో కలసి నమా'జు ఎందుకు చదవలేదు?' అని అన్నారు. దానికి నేను, 'ఓ ప్రవక్తా! తమరు నమా'జు చదువుకున్నారని, అనుకొని, నేను ఇంట్లో నమా'జు చదువుకొని వచ్చాను,' అని అన్నారు. 'నీవు మస్జిద్‌కు వస్తే, ప్రజలను నమా'జు చదువుతుండగా చూస్తే, వారితో కలసి నమా'జు చదువుకో, అంతకు ముందు నువ్వు నమా'జు చదివిఉన్నా సరే. రెండవ సారి చదివిన నమా'జు నఫిల్ అయిపోతుంది. ముందు చదివినది ఫ'ర్ద్ అయిపోతుంది,' అని అన్నారు. (అబూ దావూ'ద్)

1156 [7] (صحيح) (364/1)

وَعَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا: أَنَّ رَجُلًا سَأَلَهُ فَقَالَ: إِنِّيْ أُصَلِّيْ فِيْ بَيْتِيْ ثُمَّ أُدْرِكُ الصَّلَاةَ فِيْ الْمَسْجِدِ مَعَ الْإِمَامِ أَفَأُصَلِّيْ مَعَهُ؟ قَالَ لَهُ: نَعَمْ. قَالَ الرَّجُلُ: أَيَّتَهُمَا أَجْعَلُ صَلَاتِيْ؟ قَالَ عُمَرَ: وَذَلِكَ إِلَيْكَ؟ إِنَّمَا ذَلِكَ إِلَى اللهِ عز وجل يَجْعَلُ أَيَّتُهُمَا شَاءَ. رَوَاهُ مَالِكٌ.

1156. (7) [1/364-దృఢం]

ఇబ్నె 'ఉమర్ (ర) కథనం: ఒకవ్యక్తి, ఆయన్ను, 'నేను మా ఇంట్లో నమా'జు చదువుకున్న తరువాత మస్జిదుకు వచ్చి, ఇమాము నమా'జు చదువుతూ ఉండటం చూచి, ఆ ఇమాముతో కలసి మళ్ళీ నమా'జు చదువుకోవచ్చా?' అని ప్రశ్నించాడు. దానికి 'అబ్దుల్లాహ్ బిన్, 'ఉమర్, 'అవును, చదువుకో,' అని అన్నారు. దానికి ఆ వ్యక్తి, 'ఆ రెండు నమా'జుల్లో ఏది ఫ'ర్ద్ అవుతుంది, ఏది నఫిల్ అవుతుంది,' అని విన్నవించుకున్నాడు. దానికి 'అబ్దుల్లాహ్ బిన్-'ఉమర్, 'ఇది నీ బాధ్యతకాదు, ఇది అల్లాహ్ బాధ్యత, ఆయన తాను కోరినదాన్ని ఫర్జ్‌గా, తాను కోరిన దాన్ని నఫిల్‌గా పరిగణిస్తాడు,' అని అన్నారు. [259] (ము'వత్తా ఇమామ్ మాలిక్)

1157 [8] (حسن) (364/1)

---

259) వివరణ-1156: ఇంతకు ముందు 'హదీసు'ల్లో మొదట చదివింది ఫ'ర్ద్, రెండవసారి చదివింది నఫిల్ అవుతుంది. అబ్దుల్లాహ్ చెప్పింది అతని అభిప్రాయం.

وَعَنْ سُلَيْمَانَ مَوْلَى مَيْمُوْنَةَ قَالَ: أَتَيْنَا ابْنَ عُمَرَ عَلَى الْبَلَاطِ وَهُمْ يُصَلُّوْنَ. فَقُلْتُ: أَلَا تُصَلِّيْ مَعَهُمْ؟ فَقَالَ: قَدْ صَلَّيْتُ وَإِنِّيْ سَمِعْتُ رَسُوْلَ اللهِ يَقُوْلُ: "لَا تُصَلُّوْا صَلَاةً فِيْ يَوْمٍ مَّرَّتَيْنِ". رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ.

1157. (8) [1/364-ప్రామాణికం]

మైమూనహ్ విడుదల చేసిన సేవకుడు సులైమాన్ (ర) కథనం: "బలా'త్ ప్రాంతంలోని 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ వద్దకు మేము వచ్చాము. అక్కడ అందరూ నమా'జు చదువుతున్నారు. 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ నమా'జులో కలవకుండా వేరేగా కూర్చున్నారు. అప్పుడు నేను అతన్ని, 'మీరు వారితో ఎందుకు నమా'జు చదవలేదు' అని అన్నాను. దానికి అతను, 'నేను నమా'జు చదువుకున్నాను. ప్రవక్త (స) ఇలా అంటుండగా నేను విన్నాను, 'ఒక్కరోజులో ఒకే నమా'జును రెండుసార్లు చదవకండి," అని అన్నారు.[260] (అ'హ్మద్, అబూ దావూ'ద్, నసాయి')

1158 [9] (صحيح) (364/1)

وَعَنْ نَافِعٍ قَالَ: إِنَّ عَبْدَ اللهِ بْنِ عُمَرَ كَانَ يَقُوْلُ: مَنْ صَلَّى الْمَغْرِبَ أَوْ الصُّبْحَ ثُمَّ أَدْرَكَهُمَا مَعَ الْإِمَامِ فَلَا يَعُدْ لَهُمَا. رَوَاهُ مَالِكٌ.

1158. (9) [1/364-దృఢం]

నా'ఫె (ర) కథనం: 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) "మ'గ్‌రిబ్ మరియు ఫజ్ర్ నమా'జు చదువుకున్న వ్యక్తి, మళ్ళీ ఆ రెంటిని ఇమామును చదువుతూ చూసినా తిరిగి (ఫ'ర్ద్ సంకల్పంతో) చదవరాదు" అని అనే వారు.[261] (మాలిక్)

---

260) వివరణ-1157: ఒక్కరోజులో ఒకే నమా'జును రెండు సార్లు చదవడం అంటే, రెండూ ఫ'ర్ద్ సంకల్పంతో చదవ రాదు. ఒకటి ఫ'ర్ద్ మరియు మరొకటి నఫిల్ సంకల్పంతో చదవవచ్చును. రెండవసారి నఫిల్ సంకల్పంతో చదవటం తప్పనిసరి కాదు, అభిలష ణీయం. 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ జమా'అత్‌తో చదివి ఉంటారు. అందువల్లే మళ్ళీ చదవటం అవసరం లేదని భావించి ఉంటారు.

261) వివరణ-1158: అంటే ఫ'ర్ద్ సంకల్పంతో మళ్ళీ తిరిగి చదవరాదు. నఫిల్ సంకల్పంతో మళ్ళీ చదవటం ధర్మసమ్మతమే. అయితే ఏ నమా'జు అయినా నఫిల్ సంకల్పంతో చదవవచ్చును.

=====

30- بَابُ السُّنَنِ وَفَضَائِلِهَا

30. నమాజులోని సున్నతుల ఘనత

అల్లాహ్ ఆదేశంలో ఎటువంటి అనుమానం, సందేహంలేని దాన్ని ఫ'ర్ద్ అంటారు. దీన్ని తిరస్కరిస్తే. అవిశ్వాసులు అవుతారు. అకారణంగా వదలినవాడు పాపాత్ముడవుతాడు. అదేవిధంగా తిరస్కరిస్తే అవిశ్వాసానికి గురిచేసే ధార్మిక ఆదేశాన్ని **వాజిబ్** అంటారు. దాన్ని వదలివేస్తే పాపానికి, శిక్షకు గురవుతాడు. దీన్నే **సున్నతె ము'అక్కదహ్** అని కూడా అంటారు. ప్రవక్త (స) ఎల్లప్పుడూ చేస్తూఉన్న దాన్ని సున్నత్ అంటారు. ఇటువంటి సున్నత్‌ను వదలితే, మనిషి పాపాత్ముడవుతాడు. అదేవిధంగా చేస్తే పుణ్యం, చేయకపోతే ఏమీ లేదు అయినటు వంటిది నఫిల్. ఐదునమా 'జులు తప్పనిసరి విధి. ఇవేకాక సున్నతులు, నఫిల్‌లు కూడా ఉన్నాయి. రాత్రి పగలులో 12 లేదా 10 సున్నతె ము'అక్కదహ్ ఉన్నాయి. దీన్ని గురించి, ప్రత్యేకంగా చెప్పడం జరిగింది. 2 రకాతులు ఫజ్ర్ నమా'జు కు ముందు, 4 లేదా 2 రకాతులు "జుహ్ర్ నమా'జుకు ముందు 2 రకాతులు "జుహ్ర్ నమా'జు తర్వాత, 2 రకాతులు మ'గ్‌రిబ్ నమా'జు తర్వాత, 2 రకాతులు 'ఇషా' నమా'జు తర్వాత. వీటన్నిటి గురించి క్రింద తెలుసు కుందాం.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1159 [1] (صحيح) (365/1)

عَنْ أُمِّ حَبِيْبَةَ قَالَتْ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ صَلَّى فِيْ يَوْمٍ وَلَيْلَةٍ اِثْنَتَيْ عَشَرَةَ رَكْعَةً بُنِيَ لَهُ بَيْتٌ فِيْ الْجَنَّةِ: أَرْبَعًا قَبْلَ الظُّهْرِ وَرَكْعَتَيْنِ بَعْدَهَا وَرَكْعَتَيْنِ بَعْدَ الْمَغْرِبِ وَرَكْعَتَيْنِ بَعْدَ الْعِشَاءِ وَرَكْعَتَيْنِ قَبْلَ صَلَاةِ الْفَجْرِ". رَوَاهُ التِّرْمِذِيُّ.

وَفِيْ رِوَايَةٍ لِّمُسْلِمٍ أَنَّهَا قَالَتْ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "مَا مِنْ عَبْدٍ مُّسْلِمٍ يُّصَلِّيْ لِلهِ كُلَّ يَوْمٍ ثِنْتَيْ عَشْرَةَ رَكْعَةً تَطَوُّعًا غَيْرَ فَرِيْضَةٍ إِلَّا بَنَى اللهُ لَهُ بَيْتًا فِيْ الْجَنَّةِ أَوْ إِلَّا بُنِيَ لَهُ بَيْتٌ فِيْ الْجَنَّةِ".

1159. (1) [1/365-దృఢం]

ఉమ్మె 'హబీబహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "రాత్రి పగలులో 12 రకా'తుల సున్నతులు చదివే వారి కొరకు స్వర్గంలో భవనం నిర్మించబడును. 4 రకా' తులు "జుహ్ర్‌కు ముందు, 2 రకా'తులు "జుహ్ర్ తరువాత, 2 రకా'తులు మ'గ్రిబ్ తరువాత, 2 రకా'తులు 'ఇషా' తర్వాత, 2 రకా'తులు ఫజ్ర్ ముందు. (తిర్మిజి')

ముస్లిమ్ ఉల్లేఖనంలో ఇలా ఉంది, "ఉమ్మె 'హబీబహ్ (ర) ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా విన్నారు, 'ఎల్లప్పుడూ అంటే ప్రతిరోజు 12 రకాతులు సున్నతులు చదివే వారి కోసం అల్లాహ్ స్వర్గంలో ఒక భవనం నిర్మిస్తాడు."

1160 [2] (متفق عليه) (365/1)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: صَلَّيْتُ مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم رَكْعَتَيْنِ قَبْلَ الظُّهْرِ وَرَكْعَتَيْنِ بَعْدَهَا وَرَكْعَتَيْنِ بَعْدَ الْمَغْرِبِ فِيْ بَيْتِهِ وَرَكْعَتَيْنِ بَعْدَ الْعِشَاءِ فِيْ بَيْتِهِ. قَالَ: وَحَدَّثَتْنِيْ حَفْصَةُ: أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم كَانَ يُصَلِّيْ رَكْعَتَيْنِ خَفِيْفَتَيْنِ حِيْنَ يَطْلُعُ الْفَجْرُ".

1160. (2) [1/365-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: నేను ప్రవక్త (స), 2 రకా'తులు "జుహ్ర్‌కు ముందు, 2 రకా'తులు "జుహ్ర్ తరువాత, 2 రకా'తులు మ'గ్రిబ్ తరువాత, 2 రకా'తులు 'ఇషా' తరువాత తన ఇంట్లో చదివేవారు.

ఇంకా 'హఫ్'సహ్ (ర), 'ప్రవక్త (స) 2 రకా'తులు తేలిగ్గా ఫజ్ర్‌కు ముందు చదివే వారు,' అని అన్నారు.[262] (బు'ఖారీ, ముస్లిమ్)

1161 [3] (متفق عليه) (366/1)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم لَا يُصَلِّيْ بَعْدَ الْجُمُعَةِ حَتَّى يَنْصَرِفَ. فَيُصَلِّيَ رَكْعَتَيْنِ فِيْ بَيْتِهِ.

1161. (3) [1/366-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) జుము'అహ్ తరువాత మస్జిద్‌లో సున్నతులు చదివేవారు కాదు. ఇంటికి వచ్చి, రెండు రకా'తులు చదివేవారు.[263] (బు'ఖారీ, ముస్లిమ్)

1162 [4] (صحيح) (366/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ شَقِيْقٍ قَالَ: سَأَلْتُ عَائِشَةَ عَنْ صَلَاةِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم عَنْ تَطَوُّعِهِ. فَقَالَتْ: كَانَ يُصَلِّيْ فِيْ بَيْتِيْ قَبْلَ الظُّهْرِ أَرْبَعًا ثُمَّ يَخْرُجُ فَيُصَلِّيْ بِالنَّاسِ ثُمَّ يَدْخُلُ فَيُصَلِّيْ رَكْعَتَيْنِ. وَكَانَ يُصَلِّيْ بِالنَّاسِ الْمَغْرِبَ ثُمَّ يَدْخُلُ فَيُصَلِّيْ رَكْعَتَيْنِ. وَيُصَلِّيْ بِالنَّاسِ الْعِشَاءِ وَيَدْخُلُ بَيْتِيْ فَيُصَلِّيْ رَكْعَتَيْنِ. وَكَانَ يُصَلِّيْ مِنَ اللَّيْلِ تِسْعَ رَكْعَاتٍ فِيْهِنَّ الْوِتْرَ وَكَانَ يُصَلِّيْ لَيْلًا طَوِيْلًا قَائِمًا. وَلَيْلًا طَوِيْلًا قَاعِدًا. وَكَانَ إِذَا قَرَأَ وَهُوَ قَائِمٌ رَكَعَ وَسَجَدَ وَهُوَ قَائِمٌ. وَإِذَا قَرَأَ قَاعِدًا رَكَعَ وَسَجَدَ وَهُوَ قَاعِدٌ. وَكَانَ إِذَا طَلَعَ الْفَجْرُ صَلَّى رَكْعَتَيْنِ. رَوَاهُ مُسْلِمٌ. وَزَادَ أَبُوْ دَاوُدَ: ثُمَّ يَخْرُجُ فَيُصَلِّيْ بِالنَّاسِ صَلَاةَ الْفَجْرِ.

1162. (4) [1/366-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ షఖీఖ్ (ర) కథనం: నేను 'ఆయి'షహ్ (ర)ను ప్రవక్త (స) నఫిల్ నమా'జుల గురించి అడిగాను. దానికి 'ఆయి'షహ్ (ర) "ప్రవక్త (స) మా ఇంటిలో "జుహ్ర్‌కు ముందు 4 రకా'తులు చదివే వారు. తరువాత మస్జిద్‌కు వెళ్ళి నమా'జు చదివించే

262) వివరణ-1160: ఈ 'హదీసు' ద్వారా సున్నతె ము'అక్కద **10** రకాతులని తెలిసింది. ఇంతకు ముందు 'హదీసు'ల ద్వారా **12** రక'అతులని తెలిసింది. అంటే సాధారణంగా 12 రకాతులు చదివేవారు. ఒక్కోసారి 10 రకాతులు చదివేవారు. లేదా "జుహ్ర్ కు ముందు సున్నతులను రెండు సలాముల ద్వారా చదువుతూ ఉండి ఉంటారు. లేదా "జుహ్ర్ కు చెందిన 4 రకాతులను ఇంట్లో చదివి మస్జిద్ లోనికి వచ్చి తహియ్యతుల్ మస్జిద్ రెండు రకాతులు చదువి ఉంటారు .

263) వివరణ-1161: జుమ'అహ్ నమా'జు తర్వాత 2 లేక 4 లేక 6 రకాతుల వరకు సున్నతులు చదవవచ్చును. మస్జిద్‌లో అయినా చదవవచ్చు. ఇంట్లో అయినా చదవ వచ్చు. ప్రవక్త (స) మస్జిద్‌లో, ఒక్కోసారి ఇంట్లో చదివేవారు.

వారు. ఇంటికి వచ్చిన తర్వాత 2 రకా'తులు సున్నతులు చదివేవారు. ప్రజలకు మ'గ్రిబ్ నమా'జు చదివించిన తరువాత ఇంటికి వచ్చి 2 రకా'తులు సున్నతులు చదివేవారు. ప్రజలకు 'ఇషా' నమా'జు చదివించి మా ఇంటికి వచ్చి 2 రకా'తులు సున్నతులు చదివేవారు, రాత్రి తహజ్జుద్ నమా'జు **9** రకాతులు చదివేవారు. అందులో విత్ర్ కూడా ఉండేది. ప్రవక్త (స) రాత్రి చాలాసేపు వరకు నిలబడి చాలాసేపు వరకు కూర్చొని చదివేవారు. నిలబడి చదివితే ఖియామ్ తర్వాత రుకూ', సజ్దాలు చేసేవారు. కూర్చొని చదివితే రుకూ' మరియు సజ్దాలు కూడా కూర్చొనే చేసేవారు. ఇంకా 'సుబహ్ 'సాదిఖ్ అయిన తర్వాత ఫజ్ర్‌కు ముందు 2 రకాతులు చదివేవారు. ఆ తరువాత ఫజ్ర్ నమా'జు చదివించటానికి మస్జిద్‌కు వెళ్ళేవారు. (ముస్లిమ్, అబూ దావూ'ద్)

1163 [5] (متفق عليه) (366/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: لَمْ يَكُنِ النَّبِيُّ صلى الله عليه و سلم عَلَى شَيْءٍ مِّنَ النَّوَافِلِ أَشَدَّ تَعَاهُدًا مِّنْهُ عَلَى رَكْعَتَيِ الْفَجْرِ.

1163. (5) [1/366-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) నఫిల్ నమా'జుల్లో ఫజ్ర్‌లోని 2 రకా'త్‌ల సున్నతులకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇచ్చేవారు. ఈ విధంగా ఇతర నఫిల్ నమా'జులకు ఇచ్చేవారు కారు. (బు'ఖారీ, ముస్లిమ్)

1164 [6] (صحيح) (366/1)

وَعَنْهَا قَالَتْ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "رَكْعَتَا الْفَجْرِ خَيْرٌ مِّنَ الدُّنْيَا وَمَا فِيْهَا". رَوَاهُ مُسْلِمٌ.

1164. (6) [1/366-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స), "ఫజ్ర్ యొక్క 2 రకా'తులు ప్రపంచం మరియు ప్రపంచంలోని అనుగ్రహాలన్నింటి కంటే ఉత్తమమైనవి," అని ప్రవచించారు. (ముస్లిమ్)

1165 [7] (متفق عليه) (366/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ مُغَفَّلٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "صَلُّوْا قَبْلَ صَلَاةِ الْمَغْرِبِ رَكْعَتَيْنِ' صَلُّوْا قَبْلَ صَلَاةِ الْمَغْرِبِ رَكْعَتَيْنِ"؛ قَالَ فِيْ الثَّالِثَةِ: "لِمَنْ شَاءَ". كَرَاهِيَةَ أَنْ يَّتَّخِذَهَا النَّاسُ سُنَّةً.

1165. (7) [1/366-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ ము'గప్ఫల్ (ర) కథనం: ప్రవక్త (స), 'మ'గ్రిబ్ విధి నమా'జుకు ముందు 2 రకా'తులు సున్నత్ చదువుకోండి అని మూడుసార్లు పలికారు. మూడవసారి కోరినవారు చదువుకోండి, కోరనివారు చదవకండి.' ప్రజలు దాన్ని సున్నతులుగా ఎక్కడ భావిస్తారో అని వివరంగా పేర్కొన్నారు. [264] (బు'ఖారీ, ముస్లిమ్)

1166 [8] (صحيح) (366/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ كَانَ مِنْكُمْ مُصَلِّيًا بَعْدَ الْجُمُعَةِ فَلْيُصَلِّ أَرْبَعًا". رَوَاهُ مُسْلِمٌ وَفِيْ أُخْرَى لَهُ قَالَ: "إِذَا صَلَّى أَحَدُكُمُ الْجُمُعَةَ فَلْيُصَلِّ بَعْدَهَا أَرْبَعًا".

1166. (8) [1/366-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీలో ఎవరైనా జుము'అహ్ తరువాత సున్నతులు చదవాలనుకుంటే, వారు 4 రకాతులు చదువుకోవాలి." మరో ఉల్లేఖనంలో జుము'అహ్ నమా'జు చదివినవారు 4 రకాతులు సున్నతులు చదువుకోవాలి. (ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1167 [9] (صحيح) (367/1)

---

264) వివరణ-1165: మ'గ్రిబ్ విధి నమా'జులకు ముందు 2 రకాతులు చదవటం అభిలషణీయం. ప్రవక్త (స) అనుచరులు అత్యధికంగా చదివేవారు. ప్రవక్త (స) 'మ'గ్రిబ్ విధి నమా'జులకు ముందు 2 రకాతులు సున్నతులు చదవమని మూడుసార్లు పలికారు. మూడవసారి కోరినవారు' అని అన్నారు. 'ప్రజలు సున్నతి ము'అక్కద అని ఎక్కడ అనుకుంటారో,' అని వివరించారు.

عَنْ أُمِّ حَبِيْبَةَ قَالَتْ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "مَنْ حَافَظَ عَلَى أَرْبَعِ رَكْعَاتٍ قَبْلَ الظُّهْرِ وَأَرْبَعٍ بَعْدَهَا حَرَّمَهُ اللهُ عَلَى النَّارِ". رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهُ.

1167. (9) [1/367-దృఢం]

ఉమ్మె 'హబీబహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "జుహ్ర్‌కు ముందు 4 రకా'తులను, "జుహ్ర్ తరువాత 4 రకా'తులను పరిరక్షించే వారిపై అల్లాహుత'ఆలా నరకాగ్నిని నిషేధిస్తాడు. (అ'హ్మద్, తిర్మిజి', అబూ దావూ'ద్, నసాయి', ఇబ్నె మాజహ్)

1168 [10] (ضعيف) (367/1)

وَعَنْ أَبِيْ أَيُّوْبَ الْأَنْصَارِيِّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَرْبَعٌ قَبْلَ الظُّهْرِ لَيْسَ فِيْهِنَّ تَسْلِيْمٌ تُفْتَحُ لَهُنَّ أَبْوَابُ السَّمَاءِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهُ.

1168. (10) [1/367-బలహీనం]

అబూ అయ్యూబ్ అ'న్సారీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జుహ్ర్‌కు ముందు 4 రకాతులు సున్నతులు ఉన్నాయి. వాటి రెండు రకాతుల మధ్య సలామ్ లేదు. అంటే 4 రకాతులు ఒకే సలామ్‌తో చదవాలి. వీటిని చదివే వారికోసం ఆకాశద్వారాలు తెరువబడతాయి. అంటే 4 రకాతులు స్వీకరించ బడతాయి." (అబూ దావూ'ద్, ఇబ్నె మాజహ్)

1169 [11] (صحيح) (367/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ السَّائِبِ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُصَلِّيْ أَرْبَعًا بَعْدَ أَنْ تَزُوْلَ الشَّمْسُ قَبْلَ الظُّهْرِ وَقَالَ: "إِنَّهَا سَاعَةٌ تُفْتَحُ فِيْهَا أَبْوَابُ السَّمَاءِ فَأُحِبُّ أَنْ يَّصْعَدَ لِيْ فِيْهَا عَمَلٌ صَالِحٌ". رَوَاهُ التِّرْمِذِيُّ.

1169. (11) [1/367-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ సాయి'బ్ (ర) కథనం: ప్రవక్త (స) సూర్యుడు వాలిన తరువాత "జుహ్ర్‌కు ముందు 4 రకా'తులు సున్నతులు చదివేవారు. ఇంకా, "ఈ సమయంలో ఆకాశద్వారాలు తెరువబడతాయి. ఈ సమయంలో సత్కార్యాలు పైకి వెళ్ళాలని నేను అభిలషిస్తున్నాను" అని అన్నారు. (తిర్మిజి')

1170 [12] (حسن) (367/1)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "رَحِمَ اللهُ امْرَءًا صَلَّى قَبْلَ الْعَصْرِ أَرْبَعًا". رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ

1170. (12) [1/367-ప్రామాణికం]

ఇబ్నె 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స), " 'అ'స్ర్‌కు ముందు 4 రకా'తులు చదివేవారిని అల్లాహ్ కరుణించుగాక" అని దీవించారు. (తిర్మిజి', అబూ దావూ'ద్)

1171 [13] (حسن) (367/1)

وَعَنْ عَلِيٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُصَلِّيْ قَبْلَ الْعَصْرِ أَرْبَعَ رَكْعَاتٍ يَفْصِلُ بَيْنَهُنَّ بِالتَّسْلِيْمِ عَلَى الْمَلَائِكَةِ الْمُقَرَّبِيْنَ وَمَنْ تَبِعَهُمْ مِّنَ الْمُسْلِمِيْنَ وَالْمُؤْمِنِيْنَ". رَوَاهُ التِّرْمِذِيُّ.

1171. (13) [1/367-ప్రామాణికం]

'అలీ (ర) కథనం: ప్రవక్త (స) 'అస్ర్'కు ముందు 4 రకా'తులు చదివేవారు. వాటి మధ్య సన్నిహిత దైవదూతలపై, ముస్లిములపై సలామ్ పలికి విరామం ఇచ్చేవారు.[265] (తిర్మిజి')

1172 [14] (حسن) (368/1)

وَعَنْ عَلِيٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُصَلِّيْ قَبْلَ الْعَصْرِ رَكْعَتَيْنِ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1172. (14) [1/368-ప్రామాణికం]

'అలీ (ర) కథనం: ప్రవక్త (స) అస్ర్‌కు ముందు 2 రకా'అతులు చదివేవారు.[266] (అబూ దావూ'ద్)

1173 [15] (لم تتم دراسته) (368/1)

---

265) వివరణ-1171: సలామ్ అంటే అత్త'హియ్యాతు. రెండు రకా'తుల తర్వాత అత్త'హియ్యాత్ చదివేవారు. 4 రకా'తుల తర్వాత సలామ్ పలికేవారు. మరికొందరు సలామ్ అంటే తషహ్హుద్. అంటే రెండు, రెండు రకా తులు చదివి సలామ్ పలికేవారు. ఎందుకంటే నఫిల్ నమా'జులు రెండేసి రకాతులు చదవడమే ఉత్తమం.

266) వివరణ-1172: మొదటి 'హదీసు'లో 4 రకాతులు అని ఉంది. ఈ 'హదీసు'లో 2 రకాతులు అని ఉంది. అంటే ఒక్కోసారి 4 రకా'తులు, ఒక్కోసారి 2 రకా'తులు చదివే వారని అర్థం.

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ صَلَّى بَعْدَ الْمَغْرِبِ سِتَّ رَكْعَاتٍ لَمْ يَتَكَلَّمْ فِيْمَا بَيْنَهُنَّ بِسُوْءٍ عُدِلْنَ لَهُ بِعِبَادَةِ ثِنْتَيْ عَشَرَةَ سَنَةً". رَوَاهُ التِّرْمِذِيُّ. وَقَالَ: هَذَا حَدِيْثٌ غَرِيْبٌ لَا نَعْرِفُهُ إِلَّا مِنْ حَدِيْثِ عُمَرَ بْنِ أَبِيْ خَثْعَمٍ وَسَمِعْتُ مُحَمَّدَ بْنَ إِسْمَاعِيْلَ يَقُوْلُ: هُوَ مُنْكَرُ الْحَدِيْثِ وَضَعَّفَهُ جِدًّا.

1173. (15) [1/368-అపరిశోధితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మ'గ్రిబ్ తరువాత 6 రకాతులు నఫిల్‌చదివి, వాటి మధ్య నోటితో ఎటువంటి చెడుమాట పలకకపోతే, ఈ 6 రకాతులు 12 సంవత్సరాల ఆరాధనకు సమానంగా చేయబడతాయి. అంటే అతనికి 12 సంవత్సరాల పుణ్యం లభిస్తుంది." (తిర్మిజి')

తిర్మిజి' దీన్ని 'హదీసె' 'గరీబ్‌గా పేర్కొన్నారు. ఇంకా ఇది కేవలం 'ఉమర్ బిన్ అబీ 'హకీమ్ 'హదీసు'గా మాకు తెలుసునని ఇంకా బు'ఖారీ, " 'ఉమర్ బిన్ అబీ హకీమ్ మున్‌కిరుల్ 'హదీస'ని, ఇది చాలా బలహీనమైన 'హదీస'ని పేర్కొన్నారని" అన్నారు.

1174 [16] (موضوع) (368/1)

وَعَنْ عَائِشَةَ قَالَتْ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ صَلَّى بَعْدَ الْمَغْرِبِ عِشْرِيْنَ رَكْعَةً بَنَى اللهُ لَهُ بَيْتًا فِيْ الْجَنَّةِ". رَوَاهُ التِّرْمِذِيُّ.

1174. (16) [1/368-కల్పితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మ'గ్రిబ్ తరువాత 20 రకాతులు చదివితే, దానికి బదులుగా అల్లాహ్ అతని కోసం స్వర్గంలో భవనం నిర్మిస్తాడు." [267] (తిర్మిజి')

1175 [17] (ضعيف) (368/1)

وَعَنْهَا قَالَتْ: مَا صَلَّى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم الْعِشَاءَ قَطُّ فَدَخَلَ عَلَيَّ إِلَّا صَلَّى أَرْبَعَ رَكْعَاتٍ أَوْ سِتَّ رَكْعَاتٍ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1175. (17) [1/368-బలహీనం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) 'ఇషా' నమా'జు చదివి మా ఇంటికి వచ్చిన తర్వాత 4 రకా'తులు లేదా 6 రకా'త్‌లు సున్నత్ చదివేవారు. [268] (అబూ దావూ'ద్)

1176 [18] (ضعيف) (368/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِدْبَارَ النُّجُوْمِ الرَّكْعَتَانِ قَبْلَ الْفَجْرِ وَإِدْبَارَ السُّجُوْدِ الرَّكْعَتَانِ بَعْدَ الْمَغْرِبِ". رَوَاهُ التِّرْمِذِيُّ.

1176. (18) [1/368-బలహీనం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఇద్‌బారన్నుజూమ్" అంటే ఫజ్ర్‌లోని 2 రకా'త్‌ల సున్నతులు. అదేవిధంగా "ఇద్‌బారస్సుజూద్" అంటే మ'గ్రిబ్ తరువాత 2 రకాత్‌ల సున్నతులు. [269] (తిర్మిజి')

---

267) వివరణ-1174: మ'గ్రిబ్ తరువాత 2 రకా'తులు సున్నతులే కాకుండా 6 రకా'తులు లేదా 20 రకా'తులు చదవడాన్ని గురించి అనేక 'హదీసు'లు ఉన్నాయి. కాని ఇవన్నీ **'ద'యీఫ్** 'హదీసు'లు. 'తబ్‌రానీలో, 'అమ్మార్ బిన్ యా'సిర్ (ర) కథనం: 'నా ప్రియ ప్రవక్త (స) మ'గ్రిబ్ తర్వాత 6 రకా'త్‌లు చదువుతుండగా చూశాను. ఇంకా మ'గ్రిబ్ తర్వాత 6 రకా'త్‌లు చదివే వారి పాపాలన్నీ క్షమించబడతాయి, అవి సముద్రంపై నురుగుకు సమానంగా ఉన్నా సరే అని అన్నారు. ఖియాముల్ లైల్ గురించి ము'హమ్మద్ బిన్ అసద్, 'ఉమర్ (ర) ద్వారా ఉల్లేఖనం: మ'గ్రిబ్ తర్వాత మాట్లాడకుండా 6 రకాత్‌లు చదివిన వారి 50 సంవత్సరాల పాపాలు క్షమించబడతాయి అని ఉంది. షౌకానీ అభిప్రాయం: అనేక 'హదీసు'ల్లో మ'గ్రిబ్, ఇషాల మధ్య నఫిల్ నమా'జులను చదవటం గురించి ఉంది. ఇవన్నీ **'దయీఫ్** 'హదీసు'లు.

268) వివరణ-1175: 'ఇషా' తర్వాత సున్నతె ము'అక్కద 2 రకా'త్‌లు ఉన్నాయి. అయితే 4 లేదా 6 రకా'త్‌లు చదవటం అభిలషణీయం. కొన్ని ఉల్లేఖనాల్లో 'ఇషా'కు ముందు 4 రకా'త్‌లు చదివినవారు షబెఖద్ర్‌లో 4 రకాత్‌లు చదివినట్లు అని ఉంది. ఏది ఏమైనా 'ఇషా' తర్వాత 2 రకా'త్‌లు సున్నతె ముఅక్కద కాకుండా ఇంకా అభిలషణీయంగా నమా'జు చదవవచ్చును.

269) వివరణ-1176: ఖుర్‌ఆన్‌లోని సూరహ్ 'తూర్ (52) లో ఈ ఆయతు ఉంది: "...మరియు నీవు నిద్ర నుండి లేచినపుడు నీ ప్రభువు పవిత్రతను కొనియాడు, ఆయన స్తోత్రం చెయ్యి. మరియు రాత్రి వేళలో కూడా ఆయన

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

1177 [19] (ضعيف) (369/1)

عَنْ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "أَرْبَعُ رَكْعَاتٍ قَبْلَ الظُّهْرِ بَعْدَ الزَّوَالِ تُحْسَبُ بِمِثْلِهِنَّ فِيْ صَلَاةِ السَّحَرِ. وَمَا مِنْ شَيْءٍ إِلَّا وَهُوَ يُسَبِّحُ اللهُ تِلْكَ السَّاعَةَ ثُمَّ قَرَأَ: (يَتَفَيَّأُ ظِلَالُهُ عَنِ الْيَمِيْنِ وَالشَّمَائِلِ سُجَّدًا لِلهِ وَهُمْ دَاخِرُوْنَ؛16: 48). رَوَاهُ التِّرْمِذِيُّ وَالْبَيْهَقِيُّ فِيْ شُعَبِ الْإِيْمَانِ.

1177. (19) [1/369-బలహీనం]

'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "జుహ్ర్‌కు ముందు సూర్యుడు వాలిన తర్వాత 4 రకా'తులు సున్నతులు ఉన్నాయి. ఇవి తహజ్జుద్ నమా'జులా పరిగణించబడతాయి. అంటే సూర్యుడు వాలిన తరువాతి 4 రకా'తుల సున్నతులు తహజ్జుద్ 4 రకా'త్‌లుగా పరిగణించబడతాయి. ఆ సమయంలో ప్రతి వస్తువూ దైవస్మరణ చేస్తుంది. ఆ తరువాత ప్రవక్త (స) ఈ ఆయతును పఠించారు: " ఏమి? వారు అల్లాహ్ సృష్టించిన ప్రతి వస్తువునూ గమనించటం (చూడటం) లేదా? వాటి నీడలు కుడివైపుకూ, ఎడమ వైపుకూ వంగుతూ ఉండి, అల్లాహ్‌కు సాష్టాంగం (సజ్దా) చేస్తూ, ఎలా వినమ్రత చూపుతున్నాయో." (సూ. అన్ నహ్ల్, **16:48**). (తిర్మిజి', బైహఖీ - షు'అబిల్ ఈమాన్)

1178 [20] (متفق عليه) (369/1)

وَعَنْ عَائِشَةَ قَالَتْ: مَا تَرَكَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم رَكْعَتَيْنِ بَعْدَ الْعَصْرِ عِنْدِيْ قَطُّ وَفِيْ رِوَايَةٍ لِّلْبُخَارِيِّ قَالَتْ: وَالَّذِيْ ذَهَبَ بِهِ مَا تَرَكَهُمَا حَتَّى لَقِيَ اللهَ.

1178. (20) [1/369-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) 'అ'స్ర్ తరువాత ఎల్లప్పుడూ నా ఇంట్లో 2 రకాత్‌లు చదివే వారు. వాటిని మరణించే వరకు వదలలేదు. [270] (బు'ఖారీ, ముస్లిమ్)

1179 [21] (صحيح) (370/1)

وَعَنِ الْمُخْتَارِ بْنِ فُلْفُلٍ قَالَ: سَأَلْتُ أَنَسَ بْنَ مَالِكٍ عَنِ التَّطَوُّعِ بَعْدَ الْعَصْرِ فَقَالَ: كَانَ عُمَرُ يَضْرِبُ الْأَيْدِيَ عَلَى صَلَاةِ بَعْدَ الْعَصْرِ وَكُنَّا نُصَلِّيْ عَلَى عَهْدِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم رَكْعَتَيْنِ بَعْدَ غُرُوْبِ الشَّمْسِ قَبْلَ صَلَاةِ الْمَغْرِبِ. فَقُلْتُ لَهُ: أَكَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُصَلِّيْهِمَا؟ قَالَ: كَانَ يَرَانَا نُصَلِّيْهِمَا فَلَمْ يَأْمُرْنَا وَلَمْ يَنْهَنَا. رَوَاهُ مُسْلِمٌ.

1179. (21) [1/370-దృఢం]

ము'ఖ్తార్ బిన్ ఫుల్‌ఫుల్ (ర) కథనం: నేను అనస్ బిన్ మాలిక్‌ను 'అ'స్ర్ తరువాత నఫిల్ నమా'జులు చదవటాన్ని గురించి అడిగాను. దానికి అతను, " 'ఉమర్ (ర) 'అ'స్ర్ తరువాత నఫిల్ నమా'జు చదివేవారి చేతులపై బెత్తంతో కొట్టేవారు. అంటే 'అ'స్ర్ తరు వాత నమా'జు చదివేవారిని వారించే వారు. ఇంకా మేము ప్రవక్త (స) కాలంలో సూర్యాస్త మయం తరువాత మగ్రిబ్ నమా'జుకు ముందు రెండు రకా తులు నమా'జు చదివేవాళ్ళం.' నేను 'ప్రవక్త (స) కూడా చదివేవారా,' అని అడిగాను. దానికి అతను 'మమ్మల్ని చదువుతుండగా చూసి, తప్పనిసరి అని,' సూచించనూ లేదు, వారించనూ లేదు అని అన్నారు." [271] (ముస్లిమ్)

1180 [22] (صحيح) (370/1)

పవిత్రతను కొనియాడు. ...మరియు నక్షత్రాలు అస్త మించే వేళలో కూడాను!" (సూ. అ'త్తూర్, **52:48-49**)
మరో ఆయతు: "...నీ ప్రభువు పవిత్రతను కొనయాడు, ఆయన స్తోత్రం చేయ్యి. మరియు రాత్రి సమయాలలో మరియు పగటివేళలో కూడా ఆయన పవిత్రతను కొనియాడు..." (సూ. 'తా-హా, **20:130**)

270) వివరణ-1178: అంటే 'అబ్దుల్ ఖైస్ ఖబీలా వారు, వచ్చినప్పటి నుండి 'అ'స్ర్ నమాజు తర్వాత 2 రక'అత్‌లు నా ఇంట్లో చదివేవారు. మరణించే వరకు వాటిని వదలలేదు. ఇది ప్రవక్త (స) ప్రత్యేకతల్లో ఒకటి. ఇతరులకు తగదు.

271) వివరణ-1179: సూర్యాస్తమయం తరువాత మ'గ్రిబ్‌కు ముందు రెండు రకాతులు చదవటం అభిలషణీయం. ప్రవక్త (స) 3 సార్లు ఆదేశించారు. మూడవసారి 'కోరినవారు' అని అన్నారు. చదివిన వారికి పుణ్యం లభిస్తుంది. చదవని వారికి ఏమీ లేదు.

وَعَنْ كَعْبِ بْنِ عُجْرَةَ قَالَ: إِنَّ النَّبِيَّ صلى الله عليه وسلم أَتَى مَسْجِدَ بَنِيْ عَبْدِ الْأَشْهَلِ فَصَلَّى فِيْهِ الْمَغْرِبَ فَلَمَّا قَضَوْا صَلَاتَهُمْ رَآهُمْ يُسَبِّحُوْنَ بَعْدَهَا فَقَالَ: "هَذِهِ صَلَاةُ الْبُيُوْتِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ

وَفِيْ رِوَايَةِ التِّرْمِذِيِّ وَالنَّسَائِيِّ قَامَ نَاسٌ يَّتَنَفَّلُوْنَ. فَقَالَ النَّبِيُّ صلى الله عليه وسلم: "عَلَيْكُمْ بِهَذِهِ الصَّلَاةِ فِيْ الْبُيُوْتِ".

1182. (24) [1/370-బలహీనం]

క'అబ్ బిన్ ఉజ్ర (ర) కథనం: ప్రవక్త (స) బనూ అబ్దిల్ అష్‌హల్ మస్జిద్‌కు ఒకసారి వచ్చారు. అక్కడ మ'గ్రిబ్ నమా'జు చదివారు. ప్రజలందరూ మ'గ్రిబ్ నమా'జు చదువుకున్న తరువాత ప్రవక్త (స) ప్రజలను మస్జిద్‌లోనే సున్నతులు చదువుతుండగా చూచి, 'ఈ నఫిల్ నమా'జులు ఇంట్లో చదవాలి. అందువల్ల సున్నతులను, నఫిల్ నమా'జులను ఇళ్ళల్లో చదవండి' అని అన్నారు. [274] (అబూ దావూ'ద్, తిర్మిజి')

1183 [25] (ضعيف) (371/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُطِيْلُ الْقِرَاءَةَ فِيْ الرَّكْعَتَيْنِ بَعْدَ الْمَغْرِبِ حَتَّى يَتَفَرَّقَ أَهْلُ الْمَسْجِدِ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1183. (25) [1/371-బలహీనం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) మగ్రిబ్ తర్వాత 2 రకాత్‌లలో దీర్ఘంగా ఖిరాఅ'త్ చేసేవారు. చివరికి అందరూ వెళ్ళిపోయే వారు. [275] (అబూ దావూద్)

1184 [26] (ضعيف) (371/1)

وَعَنْ مَكْحُوْلٍ يَّبْلُغُ بِهِ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ: "مَنْ صَلَّى بَعْدَ الْمَغْرِبِ قَبْلَ أَنْ يَّتَكَلَّمَ رَكْعَتَيْنِ.

وَفِيْ رِوَايَةٍ أَرْبَعَ رَكَعَاتٍ رُفِعَتْ صَلَاتُهُ فِيْ عِلِّيِّيْنَ". مُرْسَلًا.

---

274) వివరణ-1182: సున్నతులు, నఫిల్ నమా'జులను ఇళ్ళల్లో చదవటం అభిలషణీయం. ఒకవేళ మస్జిద్‌లో చదువుకుంటే అభ్యంతరం ఏమీ లేదు.

275) వివరణ-1183: మ'గ్రిబ్ తర్వాత 2 రకాత్‌ల సున్నతు లను మస్జిద్‌లో చదవవచ్చును.

وَعَنْ أَنَسٍ قَالَ: كُنَّا بِالْمَدِيْنَةِ فَإِذَا أَذَّنَ الْمُؤَذِّنُ لِصَلَاةِ الْمَغْرِبِ ابْتَدَرُوا السَّوَارِيَ فَرَكَعُوْا رَكْعَتَيْنِ حَتَّى إِنَّ الرَّجُلَ الْغَرِيْبَ لَيَدْخُلُ الْمَسْجِدَ فَيَحْسَبُ أَنَّ الصَّلَاةَ قَدْ صُلِّيَتْ مِنْ كَثْرَةِ مَنْ يُّصَلِّيْهِمَا. رَوَاهُ مُسْلِمٌ.

1180. (23) [1/370-దృఢం]

అనస్ (ర) కథనం: మేము మదీనహ్ లో ఉన్నప్పుడు, ము'అజ్జిన్ మ'గ్రిబ్ అజాన్ ఇచ్చిన తర్వాత, ప్రజలు మస్జిద్‌లోని స్తంభాల వైపు తొందరగా వెళ్ళి 2 రకాత్‌ల సున్నతులు చదివేవారు. బాటసారులెవరైనా వస్తే, నమా'జు అయి పోయిందని భావించేవారు. [272] (ముస్లిమ్)

1181 [23] (صحيح) (370/1)

وَعَنْ مَّرْثِدِ بْنِ عَبْدِ اللهِ قَالَ: أَتَيْتُ عُقْبَةَ الْجُهَنِيَّ فَقُلْتُ: أَلَا أُعَجِّبُكَ مِنْ أَبِيْ تَمِيْمٍ يَرْكَعُ رَكْعَتَيْنِ قَبْلَ صَلَاةِ الْمَغْرِبِ؟ فَقَالَ عُقْبَةُ: إِنَّا كُنَّا نَفْعَلُهُ عَلَى عَهْدِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. قُلْتُ: فَمَا يَمْنَعُكَ الآنَ؟ قَالَ: الشُّغْلُ. رَوَاهُ الْبُخَارِيُّ.

1181. (23) [1/370-దృఢం]

మర్‌స'ద్ బిన్ 'అబ్దుల్లాహ్ (ర) కథనం: నేను ఉఖ్‌బహ్ అల్ జుహ్‌నీ వద్దకు వచ్చాను. నేను అతన్ని, "అబూ తమీమ్ మ'గ్రిబ్‌కు ముందు 2 రకాతులు చదవటం మీకు ఆశ్చర్యం కలిగించటం లేదా?" అని అడిగాను. దానికి ఉఖ్‌బహ్, "ఇందులో ఎటువంటి ఆశ్చర్యంలేదు. మేము ప్రవక్త (స) కాలంలో చదివే వాళ్ళం," అని అన్నారు. దానికి నేను 'మరి ఇప్పుడు మీరెందుకు చదవడంలేదు?' అని అడిగాను. దానికి అతను 'వ్యాపార లావాదేవీల వల్ల మాకు చదవటానికి సమయం దొరకనందువల్ల,' అని సమాధానం ఇచ్చారు. [273] (బు'ఖారీ)

1182 [24] (ضعيف) (370/1)

---

272) వివరణ-1180: ఈ 'హదీసు' ద్వారా ప్రవక్త (స) కాలంలో అనుచరులు మ'గ్రిబ్‌కు ముందు అత్యధికంగా 2 రకాతులు చదివేవారని తెలుస్తుంది. అందువల్ల వీటిని చదవటం ఇప్పుడు కూడా అభిలషణీయమే.

273) వివరణ-1181: ప్రవక్త (స) కాలం తరువాత కూడా ప్రజలు మ'గ్రిబ్‌కు ముందు 2 రకాతులు నమా'జు చదివే వారని తెలుస్తుంది.

1184. (26) [1/371-బలహీనం]

మక్'హూల్ తాబ'యీ, ప్రవక్త (స) ద్వారా ఉల్లేఖిస్తున్నారు. ప్రవక్త (స)ప్రవచనం, "మ'గ్రిబ్ తర్వాత మాట్లాడకుండా, 2 లేదా 4 రకాత్‌లు చదివితే, అతని నమా'జును 'ఇల్లియ్యీన్‌లో చేర్చబడును. అంటే స్వీకరించబడుతుంది."

1185 [27] (ضعيف) (371/1)

وَعَنْ حُذَيْفَةَ نَحْوَهُ وَزَادَ فَكَانَ يَقُوْلُ: "عَجِّلُوْا الرَّكْعَتَيْنِ بَعْدَ الْمَغْرِبِ فَإِنَّهُمَا تُرْفَعَانِ مَعَ الْمَكْتُوْبَةِ". رَوَاهُمَا رَزِيْنٌ وَرَوَى الْبَيْهَقِيُّ الزِّيَادَةَ عَنْهُ نَحْوَهَا فِيْ شُعَبِ الْإِيْمَانِ.

1185. (27) [1/371-బలహీనం]

'హుజై'ఫహ్కూడా ఈవిధంగా ఉల్లేఖించారు. అయితే అతని ఉల్లేఖనంలో ఈ పదాలు అధికంగా ఉన్నాయి, "ప్రవక్త (స) ప్రవచనం, 'మ'గ్రిబ్ నమా'జు తర్వాత 2 రకాత్ ల సున్నతులను త్వరగా చదువుకోండి. ఎందుకంటే ఆ రెండూ విధి నమా'జులతో పాటు లేపబడతాయి." [276] (ర'జిన్, బైహఖీ - ష'అబిల్ ఈమాన్)

1186 [28] (صحيح) (371/1)

وَعَنْ عَمْرِو بْنِ عَطَاءٍ قَالَ: إِنَّ نَافِعَ بْنَ جُبَيْرٍ أَرْسَلَهُ إِلَى السَّائِبِ يَسْأَلُهُ عَنْ شَيْءٍ رَآهُ مِنْهُ مُعَاوِيَةُ فِيْ الصَّلَاةِ فَقَالَ: نَعَمْ صَلَّيْتُ مَعَهُ الْجُمُعَةَ فِيْ الْمَقْصُوْرَةِ. فَلَمَّا سَلَّمَ الْإِمَامُ قُمْتُ فِيْ مَقَامِيْ فَصَلَّيْتُ. فَلَمَّا دَخَلَ أَرْسَلَ إِلَيَّ. فَقَالَ: لَا تَعُدْ لِمَا فَعَلْتَ إِذَا صَلَّيْتَ الْجُمُعَةَ فَلَا تَصِلْهَا بِصَلَاةٍ حَتَّى تُكَلِّمَ أَوْتَخْرُجَ. فَإِنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم أَمَرَنَا بِذَلِكَ أَنْ لَّا نُوْصِلَ بِصَلَاةٍ حَتَّى نَتَكَلَّمَ أَوْنَخْرُجَ. رَوَاهُ مُسْلِم.

1186. (28) [1/371-దృఢం]

'అమ్ర్ బిన్ 'అ'తాఅ' (ర) కథనం: అతన్ని నా'ఫె బిన్ 'జుబైర్ సాయి'బ్ వద్దకు పంపి ము'ఆవియహ్ నమా'జు విషయంలో అతన్ని చూసిన దాన్ని గురించి అడగమన్నారు. దానికి సాయి'బ్, "అవును, నేను అతనితో కలసి మఖ్'సూరహ్ అనే ప్రాంతంలో జుమ'అహ్ నమా'జు చదివాను. ఇమాము సలామ్ పలికి నమా'జు ముగించిన వెంటనే నేను నా స్థానంలోనే నిలబడి, జుమ'అహ్ సున్నతులు చదివాను. ము'ఆవియహ్ (ర) నమా'జు చదివి, ఇంటికి వెళ్ళిన తర్వాత నన్ను పిలిపించి, 'ఈ రోజు చేసినట్టు, ఇక ముందు ఇలా చేయకు అంటే ఫర్ద్ నమా'జు తర్వాత వెంటనే సున్నతులు చదవకు. నువ్వు జుమ'అహ్ నమా'జు లేదా ఇతర ఏ నమాజైనా చదువుకున్న తర్వాత సున్నతును, ఫ'ర్ద్ నమా'జుతో కలపకు. మాట్లాడుకో లేదా స్థలం మార్చుకో, ఎందుకంటే ప్రవక్త (స) మమ్మల్ని ఒక నమా'జును మరో నమా'జుతో కలపరాదని, మాట్లాడుకోవాలని లేదా చోటు మార్చుకోవాలని ఆదేశించారు' అని అన్నారు. (ముస్లిమ్)

1187 [29] (صحيح) (371/1)

وَعَنْ عَطَاءٍ قَالَ: كَانَ ابْنُ عُمَرَ إِذَا صَلَّى الْجُمُعَةَ بِمَكَّةَ تَقَدَّمَ فَصَلَّى رَكْعَتَيْنِ ثُمَّ يَتَقَدَّمَ فَيُصَلِّيْ أَرْبَعًا. وَإِذَا كَانَ بِالْمَدِيْنَةِ صَلَّى الْجُمُعَةَ ثُمَّ رَجَعَ إِلَى بَيْتِهِ فَصَلَّى رَكْعَتَيْنِ وَلَمْ يُصَلِّ فِيْ الْمَسْجِدِ. فَقِيْلَ لَهُ. فَقَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَفْعَلُهُ. رَوَاهُ أَبُوْ دَاوُدَ

وَفِيْ رِوَايَةِ التِّرْمِذِيِّ قَالَ: "رَأَيْتُ ابْنَ عُمَرَ صَلَّى بَعْدَ الْجُمُعَةِ رَكْعَتَيْنِ ثُمَّ صَلَّى بَعْدَ ذَلِكَ أَرْبَعًا".

1187. (29) [1/371-దృఢం]

'అ'తాఅ' (ర) కథనం: 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ మక్కహ్ లో ఉంటే జుమ'అహ్ నమా'జు చదివిన తర్వాత, తన చోటునుండి ముందుకుజరిగి 2 రకాతులు సున్నత్ చదివేవారు. ఆ తర్వాత మళ్ళీ రెండడుగులు ముందుకు మారి 4 రక'అతులు సున్నతులు చదివేవారు. మదీనాలో ఉంటే, జుమ'అహ్ నమా'జు చదివి ఇంటికి వెళ్ళి, ఇంట్లో 2 రకాత్‌లు చదివే వారు. మస్జిద్‌లో చదివేవారు కాదు. 'మీరు ఇలా ఎందుకు చేస్తారని,' ప్రశ్నిస్తే. దానికి

---

276) వివరణ-1185: ఇటువంటి ప్రోత్సహించే 'హదీసు'లు చాలా ఉన్నాయి. కాని ప్రమాణాలన్నీ బలహీనంగా ఉన్నాయి. సున్నతులు, నఫిల్‌లు ఇళ్ళల్లో చదవటం ఉత్తమం. ప్రతి నమా'జుతో పాటు వాటి సున్నతులను కూడా చదువుకోవాలి.

అతను, 'ప్రవక్త (స) కూడా ఇలాగే చేసేవారు,' అని అన్నారు. [277] (అబూ దావూద్)

తిర్మిజి'లో ఇలాగే ఉంది, " 'అ'తాఅ' (ర) కథనం: "నేను 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్‌ను 2 రకా'త్‌లు చదువుతుండగా, ఆ తరువాత మళ్ళీ 4 రకా'త్‌లు చదువుతుండగా చూశాను."

=====

31-بَابُ صَلَاةِ اللَّيْلِ

31. రాత్రి పూట (తహజ్జుద్) నమా'జు

రాత్రి నమా'జుకోసం నిలబడటాన్ని **ఖియాముల్లైల్** అంటారు. ఐదు విధి నమా'జులు కాకుండా, రాత్రి చివరిజాములో మేల్కొని నమా'జు చదవటాన్ని తహజ్జుద్ అంటారు. ఇది ఇస్లామ్ ప్రారంభంలో విధించబడింది. తరువాత రద్దు చేయబడింది. అయితే అభిలషణీయంగా పేర్కొనబడింది. కాని ప్రవక్త (స) ఎల్లప్పుడూ దీన్ని చదివేవారు. ఖుర్ఆన్‌లో అల్లాహ్ **ఆదేశం**: "ఓ దుప్పటి కప్పుకున్నవాడా! రాత్రంతా (*నమా'జ్‌లో*) నిలబడు, కొంత భాగాన్ని విడిచి; దాని సగ భాగంలో, లేదా దానికంటే కొంత తక్కువ; లేదా దానికంటే కొంత ఎక్కువ; మరియు ఖుర్ఆన్‌ను ఆగి-ఆగి, నెమ్మదిగా, స్పష్టంగా పఠించు. నిశ్చయంగా, మేము నీపై భారమైన సందేశాన్ని అవతరింపజేయబోతున్నాము. నిశ్చయంగా, రాత్రి వేళ లేవటం (మనస్సును) అదుపులో ఉంచుకోవటానికి ఎంతో ఉపయుక్త మైనది మరియు (అల్లాహ్) ప్రవచనాలను (అర్థం చేసుకోవటానికి) కూడా ఎంతో అనుగుణమైనది. వాస్తవానికి, పగటివేళ నీకు చాలా పనులుంటాయి. మరియు నీవు నీ ప్రభువు నామాన్ని స్మరిస్తూ ఉండు. మరియు అత్యంత శ్రద్ధతో ఆయన వైపుకు మరలుతూ ఉండు." (సూ. ముజ్జమ్మిల్, **73:1-8**)

అల్లాహ్(త) ప్రవక్త(స)కు రాత్రి కొంతకాలం నిద్ర పోయి, తరువాత లేచి తహజ్జుద్ నమా'జు చదవమని ఆదేశించాడు.

అల్లాహ్ **ఆదేశం:** "మరియు రాత్రి వేళలో జాగరణ (తహ జ్జుద్) నమా'జు చెయ్యి. ఇది నీకొరకు అదనపు (నఫిల్) నమాజు. దీనితో నీ ప్రభువు నీకు (పునరుత్థాన దినమున) ప్రశంసనీయమైన స్థానము (మఖామమ్మ్ మ'హమూద్) నొసంగవచ్చు." (సూ. అల్ ఇస్రాఅ, **17:79**)

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1188 [1] (متفق عليه) (373/1)

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يُصَلِّيْ فِيْمَا بَيْنَ أَنْ يَّفْرُغَ مِنْ صَلَاةِ الْعِشَاءِ إِلَى الْفَجْرِ إِحْدَى عَشَرَةَ رَكْعَةً يُسَلِّمُ مِنْ كُلِّ رَكْعَتَيْنِ وَيُوْتِرُ بِوَاحِدَةٍ فَيَسْجُدُ السَّجْدَةَ مِنْ ذَلِكَ قَدْرَمَا يَقْرَأُ أَحَدُكُمْ خَمْسِيْنَ آيَةً قَبْلَ أَنْ يَّرْفَعَ رَأْسَهُ فَإِذَا سَكَتَ الْمُؤَذِّنُ مِنْ صَلَاةِ الْفَجْرِ وَتَبَيَّنَ لَهُ الْفَجْرُ قَامَ فَرَكَعَ رَكْعَتَيْنِ خَفِيْفَتَيْنِ ثُمَّ اضْطَجَعَ عَلَى شِقِّهِ الْأَيْمَنِ حَتَّى يَأْتِيَهِ الْمُؤَذِّنُ لِلْإِقَامَةِ فَيَخْرُجُ.

1188. (1) [1/373-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) 'ఇషా' నమా'జు చదివిన తర్వాత ఫజ్ర్‌కు ముందు వరకు 11 రక'అతులు నమా'జు చదివేవారు. ప్రతి 2 రక'అతుల తర్వాత సలామ్ పలికేవారు. వీటిలో ఒక రక'అతు విత్ర్ చదివేవారు. ఎంత దీర్ఘంగా సజ్దా చేసేవారంటే, మీలో ఎవరైనా అందులో 50 ఆయతులు చదువుకుంటారు. ముఅ'జ్జి'న్ ఫజ్ర్ అజా'న్ ఇచ్చిన తర్వాత ప్రవక్త (స) నిలబడి తేలికైన 2 రక'అతుల సున్నత్ చదివేవారు. ఆ తరువాత కుడిప్రక్కకు తిరిగి పరుండేవారు. చివరికి ము'అజ్జి'న్ వచ్చి ఇఖామత్ పలకడానికి అనుమతి కోరుతాడు. అప్పుడు ప్రవక్త (స) నమా'జు చదివించటానికి బయటకు వెళ్ళేవారు. [278] (బు'ఖారీ, ముస్లిమ్)

---

277) వివరణ-1187: ఈ రెండు 'హదీసు'ల ద్వారా ఫ'ర్ద్ నమా'జు చదివినచోటనే సున్నతులు చదవకా, ఎవరితోనైనా మాట్లాడి లేదా చోటు మార్చి సున్నతులు చదవటం మంచిదని తెలిసింది.

278) వివరణ-1188: ఖియాముల్లైల్ అంటే తహజ్జుద్‌లో అల్పసంఖ్య 2 రకాత్‌లు, అధిక సంఖ్య 8 రకాతులు.

1189 [2] (صحيح) (373/1)

وَعَنْهَا قَالَتْ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم إِذَا صَلَّى رَكْعَتَيِ الْفَجْرِ فَإِنْ كُنْتُ مُسْتَيْقِظَةً حَدَّثَنِيْ وَإِلَّا اضْطَجَعَ. رَوَاهُ مُسْلِمٌ.

1189. (2) [1/373-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త(స) ఫజ్ర్‌లోని 2 రక'అతుల సున్నత్ చదువుకున్న తర్వాత, ఒకవేళ నేను మేల్కొని ఉంటే, నాతో మాట్లాడుకుంటారు. ఒకవేళ నేను పడుకొని ఉంటే పరుండిపోతారు. [279] (ముస్లిమ్)

1190 [3] (متفق عليه) (373/1)

وَعَنْهَا قَالَتْ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم إِذَا صَلَّى رَكْعَتَيِ الْفَجْرِ اضْطَجَعَ عَلَى شِقِّهِ الْأَيْمَنِ".

1190. (3) [1/373-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఫజ్ర్‌లోని 2 రక'అతులు చదువుకున్న తర్వాత కుడిప్రక్కకు తిరిగి పరుండి పోతారు. [280] (బు'ఖారీ, ముస్లిమ్)

1191 [4] (صحيح) (373/1)

وَعَنْهَا قَالَتْ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يُصَلِّيْ مِنَ اللَّيْلِ ثَلَاثَ عَشَرَةَ رَكْعَةً مِّنْهَا الْوِتْرُ وَرَكْعَتَا الْفَجْرِ. رَوَاهُ مُسْلِمٌ.

1191. (4) [1/373-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) రాత్రి 13 రకా'తులు చదివేవారు. అందులో విత్ర్ మరియు ఫజ్ర్ సున్నతులు కూడా చేరి ఉన్నాయి. అంటే 8 రకా'తులు తహజ్జుద్, 3 రకా'తులు విత్ర్, 2 రకా'తులు ఫజ్ర్ సున్నత్‌లు. (ముస్లిమ్)

1192 [5] (صحيح) (373/1)

وَعَنْ مَسْرُوْقٍ قَالَ: سَأَلْتُ عَائِشَةَ عَنْ صَلَاةِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم بِاللَّيْلِ. فَقَالَتْ: سَبْعٌ وَتِسْعٌ وَإِحْدَى عَشَرَ رَكْعَةً سِوَى رَكْعَتَيِ الْفَجْرِ. رَوَاهُ الْبُخَارِيُّ.

1192. (5) [1/373-దృఢం]

మస్‌రూఖ్ (ర) కథనం: నేను ప్రవక్త (స) రాత్రి నమా'జు ఎన్ని రకా'తులు చదువుతారని 'ఆయి'షహ్ (ర)ను అడిగాను. దానికి ఆమె, 7, 9, 11 రకా'తులు ఫజర్ సున్నతులు తప్ప అని అన్నారు. (బు'ఖారీ)

1193 [6] (صحيح) (374/1)

وَعَنْ عَائِشَةَ قَالَتْ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم إِذَا قَامَ مِنَ اللَّيْلِ لِيُصَلِّيَ افْتَتَحَ صَلَاتَهُ بِرَكْعَتَيْنِ خَفِيْفَتَيْنِ. رَوَاهُ مُسْلِمٌ.

1193. (6) [1/374- దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) రాత్రి తహజ్జుద్ కోసం నిలబడి ముందు తేలిగ్గా రెండు రకా'తులు చదువుకునే వారు. (ముస్లిమ్)

1194 [7] (صحيح) (374/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا قَامَ أَحَدُكُمْ مِّنَ اللَّيْلِ فَلْيَفْتَحِ الصَّلَاةَ بِرَكْعَتَيْنِ خَفِيْفَتَيْنِ. رَوَاهُ مُسْلِمٌ.

1194. (7) [1/374- దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీలో ఎవరైనా తహజ్జుద్ నమా'జుకోసం నిలబడితే, ముందు తేలికైన రెండు రకా'త్‌లు చదువుకోవాలి." (ముస్లిమ్)

1195 [8] (متفق عليه) (374/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: بِتُّ عِنْدَ خَالَتِيْ مَيْمُوْنَةَ لَيْلَةً وَالنَّبِيُّ صلى الله عليه وسلم عِنْدَهَا فَتَحَدَّثَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم مَعَ أَهْلِهِ سَاعَةً. ثُمَّ رَقَدَ فَلَمَّا كَانَ ثُلُثُ اللَّيْلِ الْآخِرُ أَوْ بَعْضُهُ قَعَدَ فَنَظَرَ إِلَى السَّمَاءِ فَقَرَأَ: (إِنَّ فِيْ خَلْقِ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَاخْتِلَافِ اللَّيْلِ وَالنَّهَارِ... 2: 164) حَتَّى خَتَمَ

మిగిలినవి విత్ర్. విత్ర్ 1 లేదా 3 రకాతులు చదవ వచ్చును. 5 కూడా చదవవచ్చు. ఫజ్ర్ సున్నతుల తర్వాత కొంతసేపు కుడిప్రక్కకు తిరిగి పరుండడం అభిలషణీయం.

279) వివరణ-1189: అంటే ఫజ్ర్ సున్నతుల తర్వాత పరుండుట అభిలషణీయం అని తెలుస్తుంది.

280) వివరణ-1190: ఈ 'హదీసు'ద్వారా ఫజ్ర్‌లోని 2 రక'అతులను సున్నత్ చదువుకున్న తర్వాత కుడి ప్రక్కకు తిరిగి పరుండుట ప్రవక్త సాంప్రదాయం అని తెలిసింది. ఇది కేవలం ప్రవక్త (స) ఒక్కరికే ప్రత్యేకం కాదు. ప్రవక్త (స) ప్రవచనం, "ఫజ్ర్ సున్నతులు చదువుకున్న తరువాత ఫ'ర్ద్ కు ముందు కొంతసేపు కుడిప్రక్కకు తిరిగి పండుకొండి." (తిర్మిజి')

السُّوْرَةَ ثُمَّ قَامَ إِلَى الْقِرْبَةِ فَأَطْلَقَ شِنَاقَهَا ثُمَّ صَبَّ فِيْ الْجَفْنَةِ ثُمَّ تَوَضَّأَ وُضُوْءًا حَسَنًا بَيْنَ الْوُضُوْءَيْنِ لَمْ يُكْثِرْ وَقَدْ أَبْلَغَ فَقَامَ فَصَلَّى فَقُمْتُ وَتَوَضَّأْتُ. فَقُمْتُ عَنْ يَّسَارِهِ فَأَخَذَ بِأُذُنِيْ فَأَدَارَنِيْ عَنْ يَّمِيْنِهِ فَتَتَامَّتْ صَلَاتُهُ ثَلَاثَ عَشَرَةَ رَكْعَةً ثُمَّ اضْطَجَعَ فَنَامَ حَتَّى نَفَخَ وَكَانَ إِذَا نَامَ نَفَخَ. فَآذَنَهُ بِلَالٌ بِالصَّلَاةِ فَصَلَّى وَلَمْ يَتَوَضَّأْ وَكَانَ فِيْ دُعَائِهِ: "اللَّهُمَّ اجْعَلْ فِيْ قَلْبِيْ نُوْرًا وَفِيْ بَصَرِيْ نُوْرًا وَفِيْ سَمْعِيْ نُوْرًا وَعَنْ يَّمِيْنِيْ نُوْرًا وَعَنْ يَّسَارِيْ نُوْرًا وَفَوْقِيْ نُوْرًا وَتَحْتِيْ نُوْرًا وَأَمَامِيْ نُوْرًا وَّخَلْفِيْ نُوْرًا وَاجْعَلْ لِّيْ نُوْرًا".

وَزَادَ بَعْضُهُمْ: "وَفِيْ لِسَانِيْ نُوْرًا" وَّذَكَرَ: "وَعَصَبِيْ وَلَحْمِيْ وَدَمِيْ وَشَعْرِيْ وَبَشَرِيْ.

وَفِيْ رِوَايَةٍ لَّهُمَا: "وَاجْعَلْ فِيْ نَفْسِيْ نُوْرًا وَأَعْظِمْ لِيْ نُوْرًا".

وَفِيْ أُخْرَى لِمُسْلِمٍ: "اَللَّهُمَّ أَعْطِنِيْ نُوْرًا".

1195. (8) [1/374-ఏకీభవితం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ఒక రోజు రాత్రి నేను మా పిన్ని **మైమూనహ్** (ర) ఇంట్లో ఉండిపోయాను. ఆ రోజు రాత్రి ప్రవక్త (స) మైమూనహ్ (ర) ఇంటిలోనే ఉన్నారు. ప్రవక్త (స) కొంతసేపు తన ఇంటివారితో మాట్లాడారు. ఆ తరువాత నిద్రపోయారు. రాత్రి చివరిభాగం లేదా అంతకన్నాముందు మేల్కొని కూర్చున్నారు. ఆకాశం వైపు చూచి: "ఇన్న ఫీ 'ఖల్ఖిస్సమావాతి వల్ అర్'ది, వ'ఖ్తిలాఫిల్ లైలి, వన్నహారి ల ఆయాతిన్ లిఊలిల్ అల్బాబ్ ...."(సూ. అల్ బఖరహ్, **2:164**) సూరహ్ చివరి వరకు పఠించారు. ఆ తరువాత నీటి కుండ దగ్గర నిలబడి దాని మూత విప్పి ముంతలో నీళ్ళు తీసుకొని చక్కగా వు'దూ చేశారు. చాలినన్ని నీళ్ళే ఉపయోగించారు. ఆ తరువాత నిలబడి తహజ్జుద్ నమా'జ్ ప్రారంభించారు. అది చూసి నేను కూడా నిలబడి వు'జూ చేసి ప్రవక్త (స)కు ఎడమవైపు నిలబడ్డాను. ప్రవక్త (స) నా చెవిపట్టుకొని కుడి వైపు నిలబెట్టారు. ప్రవక్త (స) **13** రకా'త్‌లు పూర్తిచేసు కున్నారు. ఆ తరువాత ప్రవక్త (స) పండుకున్నారు. చివరికి ప్రవక్త (స) ముక్కునుండి శబ్దం రాసాగింది. ప్రవక్త(స) నిద్రలో ఉన్నప్పుడు శబ్దం వచ్చేది. ఆ తరువాత బిలాల్ వచ్చి ప్రవక్త(స)కు నమా'జు గురించి తెలియపరిచారు. ప్రవక్త (స) ఫజ్ర్ యొక్క 2 రకాతుల సున్నత్ చదివారు. మళ్ళీ వు'దూ చేయలేదు. సున్నతులు, ఫ'ర్ల్ మధ్య ఈ దు'ఆ చదివారు.

"అల్లాహుమ్మజ్అల్ ఫీ ఖల్బీ నూరన్, వబ'సరీ నూరన్, వఫీ సమ్'యీ నూరన్, వ'అన్‌యమీనీ నూరన్, వఅన్‌యసారీ నూరన్, వఫౌఖీ నూరన్, వతహ్‌తీ నూరన్, వఅమూమీ నూరన్, వ'ఖల్ఫీ నూరన్, వజ్'అల్లీ నూరన్, వఫీ లిసానీ నూరన్, వ ఫీ 'అ'సబీ నూరన్, వఫీ ల'హ్‌మీ నూరన్, వదమీ నూరన్, వషఅరీ నూరన్, వబష్‌రీ నూరన్, వజ్'అల్ ఫీ నఫ్‌సీ నూరన్, వ అ'అ''జమ్ లీ నూరన్ అల్లాహుమ్మ ఆ'అతినీ నూరన్." -- 'ఓ అల్లాహ్! నా హృదయంలో వెలుగును ప్రసాదించు, నా కళ్ళల్లో వెలుగును ప్రసాదించు, నా చెవులలో వెలుగును ప్రసాదించు, నా కుడివైపు వెలుగును ప్రసాదించు, నా ఎడమవైపు వెలుగును ప్రసాదించు, నా పైన వెలుగును ప్రసాదించు, నా క్రింద వెలుగును ప్రసాదించు, నా ముందు వెలుగును ప్రసాదించు, నా వెనుక వెలుగును ప్రసాదించు, నా కోసం వెలుగు ప్రసాదించు, నా నాలుకలో వెలుగును ప్రసాదించు, నా నరాలలో వెలుగును ప్రసాదించు, నా మాంసంలో వెలుగును ప్రసాదించు, నా రక్తంలో వెలుగును ప్రసాదించు, నా వెంట్రుకల్లో వెలుగును ప్రసాదించు, నా చర్మం (శరీరం) లో వెలుగును ప్రసాదించు, నా హృదయం (మనస్సు) లో వెలుగును ప్రసాదించు, ఇంకా నా వెలుగును ఉత్తమం చేయి, ఇంకా నాకు వెలుగే వెలుగు ప్రసాదించు." (బు'ఖారీ, ముస్లిమ్)

1196 [9] (صحيح) (375/1)

وَعَنْهُ: أَنَّهُ رَقَدَ عِنْدَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فَاسْتَيْقَظَ فَتَسَوَّكَ وَتَوَضَّأَ وَهُوَ يَقُوْلُ: إِنَّ فِيْ خَلْقِ السَّمَاوَاتِ وَالْأَرْضِ2: 164) حَتَّى خَتَمَ السُّوْرَةَ ثُمَّ قَامَ فَصَلَّى رَكْعَتَيْنِ أَطَالَ فِيْهِمَا الْقِيَامَ وَالرُّكُوْعَ وَالسُّجُوْدَ. ثُمَّ انْصَرَفَ فَنَامَ حَتَّى نَفَخَ. ثُمَّ فَعَلَ ذَلِكَ ثَلَاثَ مَرَّاتٍ سِتَّ رَكَعَاتٍ كُلَّ ذَلِكَ يَسْتَاكُ وَيَتَوَضَّأُ وَيَقْرَأُ هَؤُلَاءِ الْآيَاتِ. ثُمَّ أَوْتَرَ بِثَلَاثٍ. رَوَاهُ مُسْلِمٌ.

1196. (9) [1/375-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ఒక రోజు రాత్రి ప్రవక్త (స) ఇంట్లో ఉన్నాను. ప్రవక్త (స) రాత్రి మేల్కొన్నారు. మిస్వాక్ చేశారు, వు'దూ చేశారు, ఇంకా ఈ ఆయతు నుండి సూరహ్ చివరి వరకు చదివారు. "ఇన్న ఫీ ఖల్ఖిస్సమా వాతి... "(సూ. అల్-బఖరహ్, **2:164**) ఆ తరువాత ప్రవక్త (స) నిలబడి రెండేసి రకాత్‌లు తహజ్జుద్ నమా'జును ఆచరించారు. వీటిలో ఇతర నమా'జులకంటే ఖియామ్ రుకూ', సజ్దాలు, దీర్ఘంగా చేశారు. చదివిన తర్వాత నిద్రపోయారు, గురకలు కొట్టసాగారు. రాత్రంతా ఈ విధంగా మూడుసార్లు చేశారు. 6 రక'అత్‌లు చదివారు. ప్రతిసారి మిస్వాక్ చేసి, వు'దూ చేసి పై ఆయతులు పఠించారు. చివరిగా **3** రక'అత్‌లు విత్ర్ చదివారు. (ముస్లిమ్)

1197 [10] (صحيح) (375/1)

وَعَنْ زَيْدِ بْنِ خَالِدٍ الْجُهَنِيِّ أَنَّهُ قَالَ: لِأَرْمُقَنَّ صَلَاةَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم اللَّيْلَةَ فَصَلَّى رَكْعَتَيْنِ خَفِيْفَتَيْنِ ثُمَّ صَلّى رَكْعَتَيْنِ طَوِيْلَتَيْنِ طَوِيْلَتَيْنِ طَوِيْلَتَيْنِ. ثُمَّ صَلَّى رَكْعَتَيْنِ وَهُمَا دُوْنَ اللَّتَيْنِ قَبْلَهُمَا. ثُمَّ صَلَّى رَكْعَتَيْنِ وَهُمَا دُوْنَ اللَّتَيْنِ قَبْلَهُمَا ثُمَّ صَلَّى رَكْعَتَيْنِ وَهُمَا دُوْنَ اللَّتَيْنِ قَبْلَهُمَا [ثُمَّ صَلَّى رَكْعَتَيْنِ وَهُمَا دُوْنَ اللَّتَيْنِ قَبْلَهُمَا] ثُمَّ أَوْتَرَ فَذَلِكَ ثَلَاثَ عَشَرَةَ رَكْعَةً. رَوَاهُ مُسْلِمٌ قَوْلُهُ: ثُمَّ صَلَّى رَكْعَتَيْنِ وَهُمَا دُوْنَ اللَّتَيْنِ قَبْلَهُمَا أَرْبَعَ مَرَّاتٍ. هَكَذَا فِيْ صَحِيْحِ مُسْلِمٍ. وَأَفْرَادُهُ مِنْ كِتَابِ الْحُمَيْدِيِّ وَمُوَطَّأِ مَالِكٍ. وَسُنَنِ أَبِيْ دَاوُدَ. وَجَامِعِ الْأُصُوْلِ.

1197. (10) [1/375-దృఢం]

'జైద్ బిన్ 'ఖాలిద్ జుహ్నీ (ర) కథనం: ఒకసారి అతను, "ఈ రోజు ప్రవక్త (స) తహజ్జుద్ నమా'జు ఎలా ఉంటుందో చూస్తాను," అని అనుకొని, చూసి, ఇలా పేర్కొన్నారు, "అన్నిటి కంటే ముందు ప్రవక్త (స) రెండు రక'అతులు తేలిగ్గా చదివారు. ఆ తరువాత 2 రకా'త్‌లు దీర్ఘంగా చదివారు. ఆ తరువాత 2 రకా'త్‌లు మధ్యస్థంగా చదివారు. మళ్ళీ 2 రకా'త్‌లు వాటి కంటే తేలిగ్గా చదివారు. ఆ తరువాత విత్ర్ చదివారు. అన్నీ కలిపి **13** రకాత్‌లు అయ్యాయి. అంటే రెండేసి రకాత్‌లు 4 సార్లు వచ్చాయి." ('స'హీ'హ్ ముస్లిమ్, 'హుమైది, మువ'త్తా ఇమామ్ మాలిక్, జామి'ఉల్ ఉ'సూల్)

1198 [11] (متفق عليه) (376/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: لَمَّا بَدَّنَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَثَقُلَ كَانَ أَكْثَرُ صَلَاتِهِ جَالِسًا.

1198. (11) [1/376-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: చివరికాలంలో, ప్రవక్త (స) శరీరం బరువైపోయింది. అందువల్ల ప్రవక్త (స) తరచూ కూర్చొనే నమా'జు చదివేవారు. (బు'ఖారీ, ముస్లిమ్)

1199 [12] (متفق عليه) (376/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُوْدٍ قَالَ: لَقَدْ عَرَفْتُ النَّظَائِرَ الَّتِيْ كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يَقْرُنُ بَيْنَهُنَّ فَذَكَرَ عِشْرِيْنَ سُوْرَةً مِّنْ أَوَّلِ الْمُفَصَّلِ عَلَى تَأْلِيْفِ ابْنِ مَسْعُوْدٍ سُوْرَتَيْنِ فِيْ رَكْعَةٍ آخِرُهُنَّ (حم الدُّخَانِ 44) وَ (عَمَّ يَتَسَاءَلُوْنَ 78)

1199. (12) [1/376-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: నాకు పరస్పరం సమానంగా ఉన్న ఆ సూరాల గురించి నాకు తెలుసు. ప్రవక్త (స) ఈ రెండు సూరాలను ఒక్కొక్క రక'అత్‌లో కలిపి చదివేవారు. ప్రారంభ ముఫ'స్సల్ లోని 20 సూరాలను గురించి పేర్కొన్నారు. ఈ విధంగా 'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ ఖుర్ఆన్‌లో వ్రాయబడి ఉంది. ప్రవక్త (స) ఒక రక'అత్‌లో రెండేసి సూరాలు చదివేవారు. ఈ 20 సూరాల్లో చివరి రెండు సూరాలు 'హా-మీమ్, దు'ఖాన్ (44), అమ్మ యతసాఅ'లూన్ (78) ఉన్నాయి. [281] (బు'ఖారీ, ముస్లిమ్)

---

281) వివరణ-1199: న"జాయిర్ అంటే ఒకేవిధంగా, సమానంగా ఉన్నవి. వాక్యాల్లో వివరణలో ఒకేవిధంగా ఉన్నవి. సూరహ్ 'హుజురాత్ నుండి చివరి వరకు గల సూరాలను ముఫ'స్సిల్ సూరాలు అంటారు. ఇందులో **మూడు** తరగతులు ఉన్నాయి: I. 'తివాల్ ముఫ'స్సల్, **II**. అవ్ సా"త్ ముఫ'స్సల్, **III**. ఖి'సార్ ముఫస్సల్. 'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) ఖుర్ఆన్‌ను ప్రస్తుత విధానానికి వ్యతిరేకంగా వ్రాశారు. అతని అభిప్రాయం ప్రకారం న"జాయిర్ గల సూరాలు **20** ఉన్నాయి. వాటిని దావూద్ పేర్కొన్నారు. **1**. మొదటి రకాత్‌లో సూరహ్ అన్ నజ్మ్ (53) - సూరహ్ అర్ ర'హ్మాన్ (55), రెండవ రకాత్‌లో, సూరహ్ ఇఖ్‌తరబతి స్సాఅతు (54) - సూరహ్ అల్‌హాఖ్ఖహ్ (69); **2**. మొదటి రకాత్‌లో

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1200 [13] (صحيح) (376/1)

عَنْ حُذَيْفَةَ: أَنَّهُ رَأَى النَّبِيَّ صلى الله عليه وسلم يُصَلِّيْ مِنَ اللَّيْلِ وَكَانَ يَقُوْلُ: "اللهُ أَكْبَرُ" ثَلَاثًا. "ذُو الْمَلَكُوْتِ وَالْجَبَرُوْتِ وَالْكِبْرِيَاءِ وَالْعَظَمَةِ". ثُمَّ اسْتَفْتَحَ فَقَرَأَ الْبَقَرَةَ ثُمَّ رَكَعَ فَكَانَ رُكُوْعُهُ نَحْوًا مِّنْ قِيَامِهِ فَكَانَ يَقُوْلُ فِيْ رُكُوْعِهِ: "سُبْحَانَ رَبِّيَ الْعَظِيْمِ". ثُمَّ رَفَعَ رَأْسَهُ مِنَ الرُّكُوْعِ. فَكَانَ قِيَامُهُ نَحْوًا مِّنْ رُّكُوْعِهِ يَقُوْلُ: "لِرَبِّيَ الْحَمْدُ". ثُمَّ سَجَدَ فَكَانَ سُجُوْدُهُ نَحْوًا مِّنْ قِيَامِهِ فَكَانَ يَقُوْلُ فِيْ سُجُوْدِهِ: "سُبْحَانَ رَبِّيَ الْأَعْلَى". ثُمَّ رَفَعَ رَأْسَهُ مِنَ السُّجُوْدِ وَكَانَ يَقْعُدُ فِيْمَا بَيْنَ السَّجْدَتَيْنِ. نَحْوًا مِّنْ سُجُوْدِهِ وَكَانَ يَقُوْلُ: "رَبِّ اغْفِرْ لِيْ رَبِّ اغْفِرْ لِيْ". فَصَلَّى أَرْبَعَ رَكَعَاتٍ قَرَأَ فِيْهِنَّ: (اَلْبَقَرَةَ2 وَ آلَ عِمْرَانَ3 وَ النِّسَاءَ4 وَ الْمَائِدَةَ5 أَوْ الْأَنْعَامَ6) شَكَّ شُعْبَةُ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1200. (14) [1/376-దృఢం]

'హుజై'ఫహ్ (ర) కథనం: నేను ప్రవక్త (స)ను రాత్రి తహజ్జుద్ నమా'జు చదువుతుండగా చూశాను, "ప్రవక్త (స) తక్‌బీరె త'హ్రీమ పలికిన తరువాత మూడు సార్లు 'అల్లాహు అక్బర్, జు'ల్ మలకూత్ వల్ జబరూత్ వల్ కిబ్‌రియాయి', వల్ 'అ"జ్‌మహ్' చదివారు. ఆ తరువాత నమా'జు ప్రారంభించారు. సూరహ్ అల్ బఖరహ్ (2) చదివారు. ఆ తరువాత రుకూ' చేశారు. ప్రవక్త (స) రుకూ' కూడా ఖియామ్‌లా దీర్ఘంగా ఉంది. రుకూ'లో "సుబ్'హాన రబ్బియల్ 'అ"జీమ్" చదివారు. ఆ తరువాత రుకూ' నుండి తల ఎత్తారు. ఆ తరువాత సజ్దా చేశారు. సజ్దా కూడా ఖియామ్‌లా దీర్ఘంగా ఉంది. సజ్దా లో, "రబ్బి'గ్‌ఫిర్‌లి, రబ్బి'గ్‌ఫిర్‌లి," చదివారు. ఆ తరువాత సజ్దా నుండి తలఎత్తారు, రెండుసజ్దాల మధ్య ఒక సజ్దాలో ఉన్నంతసేపు కూర్చున్నారు. ఈ విధంగా 4 రకా'త్‌లు చదివారు. వీటిలో సూరహ్ అల్-బఖరహ్ (2), సూరహ్ ఆ'ల 'ఇమ్రాన్ (3), సూరహ్ అన్ నిసా' (4), సూరహ్ అల్ అన్'ఆమ్ (6) చదివారు." (అబూ దావూద్)

1201 [14] (حسن) (377/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرِو بْنِ الْعَاصِ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ قَامَ بِعَشْرِ آيَاتٍ لَمْ يُكْتَبْ مِنَ الْغَافِلِيْنَ. وَمَنْ قَامَ بِمِائَةِ آيَةٍ كُتِبَ مِنَ الْقَانِتِيْنَ. وَمَنْ قَامَ بِأَلْفِ آيَةٍ كُتِبَ مِنَ الْمُقَنْطِرِيْنَ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1201. (14) [1/377-ప్రామాణికం]

'అబ్దుల్లాహ్ బిన్ 'అమ్ర్ బిన్ 'ఆ'స్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నమా'జులో 10 ఆయతులు చదివితే, ఏమరుపాటుకు గురికాని వాడుగా లిఖించబడతాడు. నమా'జులో 100 ఆయతులు పఠించిన వారు విధేయుల్లో లిఖించబడతారు. నమా'జులో 1000 ఆయతులు చదివిన వారు అధిక పుణ్యం సంపాదించే వారిలో లిఖించబడతారు." [282] (అబూ దావూద్)

1202 [15] (ضعيف) (377/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: كَانَ قِرَاءَةُ النَّبِيِّ صلى الله عليه وسلم بِاللَّيْلِ يَرْفَعُ طَوْرًا وَيَخْفِضُ طَوْرًا. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

సూరహ్ జారియాత్ (51) - సూరహ్ తూర్ (52), రెండవ రకాత్‌లో సూరహ్ వాఖిఅహ్ (56)- సూరహ్ నూన్ (68); **3**. మొదటి రకాత్‌లో, సూరహ్ సఅ'ల సాయి'లున్ (70) - సూరహ్ వన్నాజిఆత్ (79), రెండవ రకాత్‌లో సూరహ్ వైలుల్ లిల్ ముతఫ్ఫిఫీన్ (83) - సూరహ్ అబస (80); **4**. మొదటి రకాత్‌లో సూరహ్ ముద్దస్సిర్ (74)- సూరహ్ ముజ్జమ్మిల్ (73). రెండవ రకాత్‌లో, సూరహ్ ఖియామహ్ (75) - సూరహ్ హల్-అతా (76), **5**. మొదటి రకాత్‌లో, సూరహ్ ముర్‌సలాత్ (77) - సూరహ్ 'అమ్మ యతసాఅ'లూన్ (78), రెండవ రకాతులో సూరహ్ దుఖాన్ (44) - సూరహ్ ఇజష్షమ్‌సు కువ్విరత్ (81); ఒకవేళ ఎవరైనా ఈ క్రమసంఖ్యకు వ్యతిరేకంగా చదివితే చదవవచ్చును.

282) వివరణ-1201: ఖియామ్ అంటే ఖియాముల్లైల్ అని అర్థం. అంటే తహజ్జుద్ నమా'జులో **10** ఆయతులు చదివిన వారు ఏమరుపాటుకు గురికాని వారిలో చేర్చ బడతారు. దైవాన్ని స్మరించే వారిలో చేర్చబడతారు. అదేవిధంగా 100 ఆయతులుచదివితే వారు విధేయుల్లో చేర్చబడతారు. 1000 ఆయతులు చదివిన వారు అధిక పుణ్యం సంపాదించేవారిలో లిఖించబడతారు.

1202. (15) [1/377-బలహీనం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) రాత్రి అనేక విధాలుగా పఠించేవారు. ఒంటరిగా ఉంటే బిగ్గరగా చదివేవారు. ఒక వేళ చుట్టుప్రక్కల ప్రజలు పడుకొని ఉంటే మెల్లగా ఖుర్ఆన్ చదివేవారు. అంటే బిగ్గరగా, మెల్లగా చదివేవారు. (అబూ దావూద్)

1203 [16] (حسن) (377/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: كَانَتْ قِرَاءَةُ النَّبِيِّ صلى الله عليه وسلم عَلَى قَدْرِ مَا يَسْمَعُهُ مَنْ فِي الْحُجْرَةِ وَهُوَ فِي الْبَيْتِ. رَوَاهُ أَبُو دَاوُدَ

1203. (16) [1/377-ప్రామాణికం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ఎంత బిగ్గరగా చదివే వారంటే, ఒకవేళ ప్రవక్త (స) ఇంట్లో చదివితే ప్రాంగణంలో ఉన్నవారు వినేవారు. (అబూ దావూద్)

1204 [17] (صحيح) (377/1)

وَعَنْ أَبِي قَتَادَةَ قَالَ: إِنَّ رَسُولَ اللهِ صلى الله عليه وسلم خَرَجَ لَيْلَةً فَإِذَا هُوَ بِأَبِي بَكْرٍ يُصَلِّي يَخْفِضُ مِنْ صَوْتِهِ وَمَرَّ بِعُمَرَ وَهُوَ يُصَلِّي رَافِعًا صَوْتَهُ قَالَ: فَلَمَّا اجْتَمَعَا عِنْدَ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "يَا أَبَا بَكْرٍ مَرَرْتُ بِكَ وَأَنْتَ تُصَلِّي تَخْفِضُ صَوْتَكَ". قَالَ: قَدْ أَسْمَعْتُ مَنْ نَاجَيْتُ يَا رَسُولَ اللهِ. وَقَالَ لِعُمَرَ: "مَرَرْتُ بِكَ وَأَنْتَ تُصَلِّي رَافِعًا صَوْتَكَ". فَقَالَ: يَا رَسُولَ اللهِ أُوقِظُ الْوَسْنَانَ وَأَطْرُدُ الشَّيْطَانَ. فَقَالَ النَّبِيُّ صلى الله عليه وسلم: "يَا أَبَا بَكْرٍ ارْفَعْ مِنْ صَوْتِكَ شَيْئًا". وَقَالَ لِعُمَرَ: "اخْفِضْ مِنْ صَوْتِكَ شَيْئًا". رَوَاهُ أَبُو دَاوُدَ. وَرَوَى التِّرْمِذِيُّ نَحْوَهُ.

1204. (17) [1/377-దృఢం]

అబూ ఖతాదహ్ (ర) కథనం: ఒకరోజు రాత్రి ప్రవక్త (స) బయటకు వెళ్ళారు. ప్రవక్త (స) అబూ బక్ ర్ (ర) ఇంటివైపు వెళ్ళారు. అప్పుడు అబూ బక్ ర్ (ర) తహజ్జుద్ నమా'జు చదువుతున్నారు. ఖుర్ఆన్ మెల్లమెల్లగా చదువుతున్నారు. ఆ తరువాత 'ఉమర్ ఇంటివైపు వెళ్ళారు. అతను తహజ్జుద్ నమా'జులో ఖుర్ఆన్ బిగ్గరగా చదువుతున్నారు. మరునాడు వీరిద్దరూ ప్రవక్త (స) వద్దకు వెళ్ళినపుడు, ప్రవక్త (స) వారితో, 'అబూ బకర్ నేను మీ ఇంటి ప్రక్కనుండి వెళ్ళాను. నీవు ఖుర్ఆన్ మెల్లగా చదువుతున్నావు' అని అన్నారు. దానికి అతను 'ఓ ప్రవక్తా! నేను మాట్లాడుతున్న వానికి వినిపిస్తున్నాను. అతడు మెల్లగానూ వింటాడు, బిగ్గరగానూ వింటాడు,' అని అన్నారు. ఆ తరువాత ప్రవక్త (స) 'ఉమర్‌తో, 'నేను మీ ఇంటి వైపునుండి వెళ్ళాను. నీవు తహజ్జుద్ నమా'జులో ఖుర్ఆన్‌ను బిగ్గరగా చదువుతున్నావు' అని అన్నారు. దానికి 'ఉమర్ (ర) పడుకున్నవారిని లేపటానికి, షై'తానులను తరిమివేయటానికి నేను బిగ్గరగా చదివాను,' అని అన్నారు. దానికి ప్రవక్త (స), 'ఓ అబూ బకర్ నీవు నీ శబ్దాన్ని కొంతపెంచు,' అని. 'ఉమర్‌తో, 'నీవు నీ శబ్దాన్ని కొంత తగ్గించు,' అని అన్నారు. (తిర్మిజి')

1205 [18] (صحيح) (378/1)

وَعَنْ أَبِي ذَرٍّ قَالَ: قَامَ رَسُولُ اللهِ صلى الله عليه وسلم حَتَّى أَصْبَحَ بِآيَةٍ وَالْآيَةُ: إِنْ تُعَذِّبْهُمْ فَإِنَّهُمْ عِبَادُكَ وَإِنْ تَغْفِرْ لَهُمْ فَإِنَّكَ أَنْتَ الْعَزِيزُ الْحَكِيمُ 5:118) رَوَاهُ النَّسَائِيُّ وَابْنُ مَاجَهْ.

1205. (18) [1/378-దృఢం]

అబూజ'ర్ (ర) కథనం: ప్రవక్త (స) తహజ్జుద్ కోసం నిలబడ్డారు. ఉదయం వరకు ఈ ఒక్క ఆయతునే పఠిస్తూ ఉన్నారు. "ఇన్ తు'అజ్జి'బ్‌హుమ్ ఫ ఇన్నహుమ్ 'ఇబాదుక, వ ఇన్ త'గ్‌ఫిర్ లహుమ్, ఫ ఇన్నక అన్‌తల్ 'అ'జీ'జుల్ 'హకీమ్." (అల్ మాయిదహ్, **5:118**) [283]. (నసాయి', ఇబ్నె మాజహ్)

1206 [19] (صحيح) (378/1)

وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا صَلَّى أَحَدُكُمْ رَكْعَتَيِ الْفَجْرِ فَلْيَضْطَجِعْ عَلَى يَمِينِهِ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُو دَاوُدَ.

1206. (19) [1/378-దృఢం]

---

283) వివరణ-1205: తీర్పుదినం నాడు 'ఈసా (అ) ఇలా ప్రార్థిస్తారు. ప్రవక్త (స) తహజ్జుద్‌లో విరామం లేకుండా ఈ ఆయతును పఠించారు. అంటే ఈ ప్రార్థన తన అనుచర సమాజ క్షమాపణను సూచిస్తుంది.

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీలో ఎవరైనా ఫజ్ర్ సున్నతులు చదువుకుని, కుడి ప్రక్కకు తిరిగి పరుండాలి. దానివల్ల తహజ్జుద్ అలసట కొంత తగ్గుతుంది." (తిర్మిజి', అబూ దావూద్)

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

1207 [20] (متفق عليه) (378/1)

عَنْ مَسْرُوْقٍ قَالَ: سَأَلْتُ عَائِشَةَ: أَيُّ الْعَمَلِ كَانَ أَحَبَّ إِلَى رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم؟ قَالَتْ: الدَّائِمُ. قُلْتُ: فَأَيَّ حِيْنَ كَانَ يَقُوْمُ مِنَ اللَّيْلِ؟ قَالَتْ: كَانَ يَقُوْمُ إِذَا سَمِعَ الصَّارِخَ.

1207. (20) [1/378-ఏకీభవితం]

మస్‌రూఖ్ (ర) కథనం: నేను 'ఆయి'షహ్ (ర)ను, 'ప్రవక్త (స)కు ఏపని అన్నింటి కంటే ప్రియమైనది,' అని అడిగాను. దానికి 'ఆయి'షహ్ (ర) 'ఎల్లప్పుడూ చేస్తూ ఉన్నది,' అని అన్నారు. మళ్ళీ నేను, 'ప్రవక్త (స) తహజ్జుద్ నమా'జు కొరకు ఎప్పుడు మేల్కొనే వారు,' అని అడిగాను. దానికి ఆమె 'కోడి కూత వినగానే లేచేవారు,' అని అన్నారు. (నసాయి')

1208 [21] (صحيح) (379/1)

وَعَنْ أَنَسٍ قَالَ: مَا كُنَّا نَشَاءُ أَنْ نَرَى رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم فِيْ اللَّيْلِ مُصَلِّيًا إِلَّا رَأَيْنَاهُ وَلَا نَشَاءُ أَنْ نَرَاهُ نَائِمًا إِلَّا رَأَيْنَاهُ. رَوَاهُ النَّسَائِيُّ

1208. (21) [1/379-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స)ను రాత్రి నమా'జు స్థితిలో చూడాలనుకుంటే మేము ప్రవక్త (స)ను నమా'జు స్థితిలో చూసుకునే వాళ్ళం. అదేవిధంగా మేము రాత్రి ప్రవక్త (స)ను పడుకునే స్థితిలో చూడాలనుకుంటే, ప్రవక్త (స)ను పడుకున్న స్థితిలో చూసుకునే వాళ్ళం. అంటే ప్రవక్త (స) రాత్రి పడుకునే వారు, ఇంకా తహజ్జుద్ కోసం మేల్కొనే వారు. అంటే ప్రవక్త (స) రాత్రంతా నమా'జు చదివేవారు కాదు లేదా రాత్రంతా పడుకునేవారునూ కాదు. (నసాయి')

1209 [22] (صحيح) (379/1)

وَعَنْ حُمَيْدِ بْنِ عَبْدِ الرَّحْمَنِ بْنِ عَوْفٍ قَالَ: إِنَّ رَجُلًا مِّنْ أَصْحَابِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: قُلْتُ وَأَنَا فِيْ سَفَرٍ مَّعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم: وَاللهِ لَأَرْقُبَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم لِلصَّلَاةِ حَتَّى أَرَى فَعَلَهُ. فَلَمَّا صَلَّى صَلَاةَ الْعِشَاءِ وَهِيَ الْعَتَمَةُ اِضْطَجَعَ هَوِيًّا مِّنَ اللَّيْلِ ثُمَّ اسْتَيْقَظَ فَنَظَرَ فِيْ الْأُفُقِ. فَقَالَ: (...رَبَّنَا مَا خَلَقْتَ هَذَا بَاطِلًا... حَتَّى بَلَغَ إِلَى ...إِنَّكَ لَا تُخْلِفُ الْمِيْعَادَ3: 194191) ثُمَّ أَهْوَى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِلَى فِرَاشِهِ فَاسْتَلَّ مِنْهُ سِوَاكًا. ثُمَّ أَفْرَغَ فِيْ قَدَحٍ مِّنْ إِدَاوَةٍ عِنْدَهُ مَاءً فَاسْتَنَّ ثُمَّ قَامَ فَصَلَّى حَتَّى قُلْتُ: قَدْ صَلَّى قَدْرَ مَا نَامَ. ثُمَّ اضْطَجَعَ حَتَّى قُلْتُ قَدْ نَامَ. قَدْرَ مَا صَلَّى ثُمَّ اسْتَيْقَظَ. فَفَعَلَ كَمَا فَعَلَ أَوَّلَ مَرَّةٍ. وَقَالَ مِثْلَ مَا قَالَ. فَفَعَلَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم ثَلَاثَ مَرَّاتٍ قَبْلَ الْفَجْرِ. رَوَاهُ النَّسَائِيُّ

1209. (22) [1/379-దృఢం]

'హుమైద్ బిన్ 'అబ్దుర్ర'హ్మాన్ బిన్ 'ఔఫ్ (ర) కథనం: ప్రవక్త (స) అనుచరుల్లో ఒక అనుచరుడి కథనం: నేను ప్రవక్త (స) వెంట ప్రయాణంలో ఉన్నాను. అల్లాహ్ సాక్షి! ప్రవక్త (స) తహజ్జుద్ నమా'జు చదువుతుండగా నేను చూశాను. అది చూసి నేను కూడా అలాగే ఆచరించాలని, అనుకున్నాను. అనంతరం ప్రవక్త (స) 'ఇషా' నమా'జు చదువుకున్నారు. దీన్ని 'అతమహ్' అని కూడా అంటారు. చాలాసేపు వరకు పడుకున్నారు. ఆ తరువాత మేల్కొన్నారు. ఆకాశం వైపు దృష్టి సారించి ఈ ఆయతు చదివారు: "...రబ్బనా మా 'ఖలఖ్‌తహాజా బాతిలన్..." నుండి "లాతు'ఖ్‌లిఫుల్ మీ'ఆద్." వరకు, (సూ. ఆల ఇమ్రాన్, **3:191-194**). ఆ తరువాత పడకపై ఉన్న మిస్వాక్‌ను చేతిలో తీసుకున్నారు. తొట్టెలో నుండి ముంతలో నీళ్ళు తీసుకున్నారు. మిస్వాక్ చేసారు, వు'దూ చేసారు. ఆ తరువాత తహజ్జుద్ నమా'జు కోసం నిలబడ్డారు. పడుకున్నంత సేపు నమా'జు చదివారు. ఆ తరువాత పడుకున్నారు. నమా'జు చదివినంతసేపు పడుకున్నారని నేను అనుకున్నాను. మళ్ళీ ప్రవక్త (స) మేల్కొన్నారు. మళ్ళీ ఇంతకు ముందు చేసినట్టే చేశారు. రాత్రంతా

ఫజ్ర్‌కు ముందు మూడుసార్లు ఇలా చేశారు. (నసాయి')

1210 [23] (صحيح) (379/1)

وَعَنْ يَّعْلَى بْنِ مَمْلَكٍ أَنَّهُ سَأَلَ أُمَّ سَلَمَةَ زَوْجَ النَّبِيِّ صلى الله عليه وسلم عَنْ قِرَاءَةِ النَّبِيِّ صلى الله عليه وسلم وَصَلَاتَهُ؟ فَقَالَتْ: وَمَا لَكُمْ وَصَلَاتُهُ؟ كَانَ يُصَلِّيْ ثُمَّ يَنَامُ قَدْرَ مَا صَلَّى ثُمَّ يُصَلِّيْ قَدْرَ مَا نَامَ ثُمَّ يَنَامُ قَدْرَ مَا صَلَّى حَتَّى يُصْبِحَ ثُمَّ نَعَتَتْ قِرَاءَتَهُ فَإِذَا هِيَ تَنْعَتُ قِرَاءَةً مُّفَسَّرَةً حَرْفًا حَرْفًا) رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ.

1210. (23) [1/379-దృఢం]

య'అలా బిన్ మమ్ లకి ప్రవక్త (స) భార్య **ఉమ్మె సలమహ్** ను ప్రవక్త (స) ఖిరా'అత్, తహజ్జుద్ నమా'జు గురించి అడిగారు. దానికి ఉమ్మె సలమహ్ "ప్రవక్త (స) ఖిరాఅత్ మరియు ఆయన తహజ్జుద్ నమా'జు వల్ల మీకేం లాభం. ఆయనలా ఖిరా'అత్ చేయలేరు, ఆయనలా తహజ్జుద్ చదవలేరు. తెలుసుకోవటం వల్ల మీకేం లాభం. అయినా సంక్షిప్తంగా చెప్తాను వినండి. ప్రవక్త (స) నమా'జు చదివే వారు, ఆ తరువాత నమా'జు చదివినంతసేపు విశ్రాంతి తీసుకునేవారు. మళ్ళీ విశ్రాంతి తీసుకున్నంత సేపు నమా'జు చదివేవారు. మళ్ళీ మేల్కొని విశ్రాంతి తీసుకున్నంతసేపు నమా'జు చదివేవారు. చివరికి తెల్లవారి పోయేది. అంటే రాత్రంతా ఈ విధంగా గడిచేది." ఆ తరువాత ఉమ్మె సలమహ్ ఖిరా'అత్ గురించి ప్రస్తావిస్తూ, "ప్రవక్త (స) ప్రతి అక్షరం స్పష్టంగా చదివేవారు," అని చెప్పారు. (అబూ దావూద్, తిర్మిజి', నసాయి')

=====

32 - بَابُ مَا يَقُوْلُ إِذَا قَامَ مِنَ اللَّيْلِ

32. తహజ్జుద్ నమా'జులో ప్రవక్త (స) చదివిన దు'ఆలు

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1211 [1] (متفق عليه) (381/1)

عَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم إِذَا قَامَ مِنَ اللَّيْلِ يَتَهَجَّدُ قَالَ: "اَللّٰهُمَّ لَكَ الْحَمْدُ أَنْتَ قَيِّمُ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَمَنْ فِيْهِنَّ، وَلَكَ الْحَمْدُ أَنْتَ نُوْرُ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَمَنْ فِيْهِنَّ، وَلَكَ الْحَمْدُ أَنْتَ مَلِكُ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَمَنْ فِيْهِنَّ، وَلَكَ الْحَمْدُ، أَنْتَ الْحَقُّ، وَوَعْدُكَ الْحَقُّ، وَلِقَاؤُكَ حَقٌّ، وَقَوْلُكَ حَقٌّ، وَالْجَنَّةُ حَقٌّ، وَالنَّارُ حَقٌّ، وَالنَّبِيُّوْنَ حَقٌّ، وَّمُحَمَّدٌ حَقٌّ، وَالسَّاعَةُ حَقٌّ، اللّٰهُمَّ لَكَ أَسْلَمْتُ، وَبِكَ آمَنْتُ، وَعَلَيْكَ تَوَكَّلْتُ، وَإِلَيْكَ أَنَبْتُ، وَبِكَ خَاصَمْتُ، وَإِلَيْكَ حَاكَمْتُ، فَاغْفِرْ لِيْ مَا قَدَّمْتُ وَمَا أَخَّرْتُ، وَمَا أَسْرَرْتُ وَمَا أَعْلَنْتُ، وَمَا أَنْتَ أَعْلَمُ بِهِ مِنِّيْ، أَنْتَ الْمُقَدِّمُ، وَأَنْتَ الْمُؤَخِّرُ، لَا إِلٰهَ إِلَّا أَنْتَ، وَلَا إِلٰهَ غَيْرُكَ".

1211. (1) [1/381-ఏకీభవితం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) తహజ్జుద్ నమా'జు చదవటానికి నిలబడినప్పుడు తక్‌బీరె త'హ్రీమ తరువాత ఈ దు'ఆ పఠించేవారు. "అల్లా హుమ్మ లకల్ 'హమ్‌దు, అన్‌త ఖయ్యిము స్సమా వాతి వల్‌అర్'ది, వమన్ ఫీహిన్న వలకల్'హమ్‌దు. అన్‌త నూరుస్స మావాతి వల్‌అర్'ది, వమన్ ఫీహిన్న, వలకల్ హమ్‌దు. అన్‌త మలికుస్సమా వాతి వల్ అర్'ది, వమన్ ఫీహిన్న, వలకల్ హమ్‌దు. అన్‌తల్ 'హఖ్ఖు, వ వఅద కల్'హఖ్ఖు, వలిఖాఉ'క 'హఖ్ఖున్. వఖౌలుక 'హఖ్ఖున్. వల్‌జన్నతు హఖ్ఖున్. వన్నారు హఖ్ఖున్. వన్నబియ్యూన హఖ్ఖున్. వ ము'హమ్మదున్ హఖ్ఖున్. వస్సాఅతు హఖ్ఖున్. అల్లాహుమ్మ లక అస్‌లమ్‌తు, వబిక ఆమన్‌తు, వ అలైక తవక్కల్‌తు, వఇలైక అనబ్‌తు, వబిక 'ఖా'సమ్‌తు, వ ఇలైక 'హాకమ్‌తు, ఫగ్‌ఫిర్‌లీ మా ఖద్దమ్తు వమా అఖ్ఖర్‌తు, వమా అస్‌రర్‌తు వమా ఆ'అలన్ తు, వమా అన్‌త ఆ'అలము బిహీ మిన్నీ, అన్‌తల్ ముఖద్దిము, వఅన్‌తల్ ముఅ'ఖ్ఖిరు, లాయి లాహ ఇల్లా అన్‌త, వలా ఇలాహ 'గైరుక." -- 'ఓ అల్లాహ్! సర్వ స్తోత్రాలన్నీ నీకొరకే, నీవే భూమ్యా-కాశాలను, వాటిలో ఉన్న వాటన్నింటినీ స్థాపించావు. సర్వ స్తోత్రాలన్నీ నీ కొరకే, నీవే భూమ్యా-కాశాలకు, వాటిలో ఉన్న వాటన్నింటికీ వెలుగు ప్రసాదిస్తావు. స్తోత్రాలన్నీ నీ కోసమే. నీవే భూమ్యాకాశాలకు, వాటిలో ఉన్నవాటన్నిటికి చక్రవర్తివి. స్తోత్రాలన్నీ నీకోసమే. నీవే సత్యం. నీ వాగ్దానమే సత్యమైనది. నీ దర్శనమే సత్యమైనది. నీ పలుకే సత్యమైనది. స్వర్గం

సత్యం, నరకం సత్యం. మరియు ప్రవక్తలందరూ సత్యం. మరియు ము'హమ్మద్ (స) సత్యం. మరియు తీర్పు దినం సత్యం. ఓ అల్లాహ్! నేను నీకు విధేయుడను అయ్యాను. మరియు నిన్నే విశ్వసించాను మరియు నిన్నే నమ్ముకున్నాను. మరియు నీవైపే మరలాను. మరియు నీ సహాయం తోనే పోరాడుతున్నాను. మరియు నిన్నే మొరపెట్టు కుంటున్నాను. కనుక నీవు ఇంతకు ముందు, ఇక ముందు, రహస్యంగా ఉన్నవి, బహిర్గతంగా ఉన్నవి, నీకు తెలిసిన పాపాలన్నిటినీ క్షమించు. ముందూ, వెనుకా చేసే వాడవు నీవే. నీవు తప్ప ఆరాధ్యులెవరూ లేరు, సత్కార్యాలు చేసే శక్తి, పాపాలకు దూరంగా ఉండే శక్తి నీవు తప్ప మరెవ్వరూ ప్రసాదించలేరు." (బు'ఖారీ, ముస్లిమ్)

1212 [2] (صحيح) (381/1)

وَعَنْ عَائِشَةَ قَالَتْ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم إِذَا قَامَ مِنَ اللَّيْلِ افْتَتَحَ صَلَاتَهُ فَقَالَ: "اللَّهُمَّ رَبَّ جِبْرِيْلَ وَمِيْكَائِيْلَ وَإِسْرَافِيْلَ، فَاطِرَ السَّمَاوَاتِ وَالْأَرْضِ، عَالِمَ الْغَيْبِ وَالشَّهَادَةِ، أَنْتَ تَحْكُمُ بَيْنَ عِبَادِكَ فِيْمَا كَانُوْا فِيْهِ يَخْتَلِفُوْنَ، اهْدِنِيْ لِمَا اخْتُلِفَ فِيْهِ مِنَ الْحَقِّ بِإِذْنِكَ، إِنَّكَ تَهْدِيْ مَنْ تَشَاءُ إِلَى صِرَاطٍ مُّسْتَقِيْمٍ". رَوَاهُ مُسْلِمٌ.

1212. (2) [1/381-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) రాత్రి తహజ్జుద్ నమా'జు చదవడానికి నిలబడినపుడు, ఈ దు'ఆ ద్వారా నమా'జు ప్రారంభించేవారు: "అల్లాహుమ్మ రబ్బజిబ్రీల వ మీకాయీ'ల వ ఇస్రాఫీల. ఫా'తిర స్సమావాతి వల్అర్'ది. ఆలిమల్'గైబి వష్షహాదహ్. అన్'త త'హ్కుము బైన ఇబాదిక ఫీమా కానూ ఫీహి య'ఖ్తలిఫూన్. ఇహ్దిని లిమ'ఖ్తులిఫ ఫీహి, మినల్ హఖ్ఖి బిఇ'జ్నిక. ఇన్నక తహ్దీ మన్'తషాఉ ఇలా సిరా'తిమ్ ముస్తఖీమ్." -- 'ఓ అల్లాహ్! జిబ్రీల్, మీకాయీ'ల్, ఇస్రాఫీల్‌ల ప్రభువా! భూమ్యా-కాశాలను సృష్టించినవాడా! గోచర అగోచరాలు తెలిసినవాడా! భేదాభిప్రాయాలకు గురైన నీ దాసుల మధ్య నీవే తీర్పుచేస్తావు. నేను మార్గం తప్పినప్పుడు నాకు, నీ అనుమతితో సత్యం వైపుకు మార్గదర్శకత్వం చేయి. నిస్సందేహంగా నీవు కోరిన వారికి రుజుమార్గం వైపుకు మార్గదర్శకత్వం చేస్తావు.' (ముస్లిమ్)

1213 [3] (صحيح) (382/1)

وَعَنْ عُبَادَةَ بْنِ الصَّامِتِ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ تَعَارَّ مِنَ اللَّيْلِ فَقَالَ: "لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ، لَهُ الْمُلْكُ، وَلَهُ الْحَمْدُ، وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيْرٌ، وَسُبْحَانَ اللهِ، وَالْحَمْدُ لِلهِ، وَلَا إِلَهَ إِلَّا اللهُ، وَاللهُ أَكْبَرُ، وَلَا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِاللهِ". ثُمَّ قَالَ: "رَبِّ اغْفِرْ لِيْ" أَوْ قَالَ: ثُمَّ دَعَا؛ اسْتُجِيْبَ لَهُ، فَإِنْ تَوَضَّأَ وَصَلَّى، قُبِلَتْ صَلَاتُهُ". رَوَاهُ الْبُخَارِيُّ.

1213. (3) [1/382-దృఢం]

'ఉబాదహ్ బిన్ 'సామిత్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "రాత్రి మేల్కొని ఈ దు'ఆను చదివితే, అతని దు'ఆ స్వీకరించబడుతుంది. ఒకవేళ వు'జూ చేసి నమా'జు చదివితే, అతని నమా'జు కూడా స్వీకరించబడుతుంది." ఆ దు'ఆ ఇది: "లాఇలాహ ఇల్లల్లాహు. వ'హ్దహు లాషరీక లహు. లహుల్ ముల్కు వలహుల్ 'హమ్దు, వహువ 'అలాకుల్లి షైయి'న్ ఖదీర్. వ సుబ్'హానల్లాహి, వల్'హమ్దులిల్లాహి, వలా యి'లాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్, వలాహౌల వలాఖువ్వత ఇల్లాబిల్లాహి. రబ్బి'గ్ఫిర్‌లి." -- 'అల్లాహ్ తప్ప ఆరాధ్యులెవరూ లేరు. ఆయన ఒకే ఒక్కడు. ఆయనకు సాటి ఎవ్వరూ లేరు. సర్వాధికారాలు ఆయనవే. స్తోత్రాలన్నీ ఆయన కొరకే. ప్రతి విషయంపై శక్తి గలవాడు. లోపాలన్నిటికీ అతీతుడు. స్తోత్రాలన్నీ ఆయన కొరకే. అల్లాహ్ తప్ప ఆరాధ్యులెవరూ లేరు. అల్లాహ్ అందరికంటే గొప్పవాడు, చెడులకు దూరంగా ఉండేశక్తి, సత్కార్యాలు చేసే శక్తి అల్లాహ్ భాగ్యం వల్లనే. కనుక ఓ అల్లాహ్ నన్ను క్షమించు.' (బు'ఖారీ)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1214 [4] (ضعيف) (382/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا اسْتَيْقَظَ مِنَ اللَّيْلِ قَالَ: "لَا إِلَهَ إِلَّا أَنْتَ سُبْحَانَكَ

اللَّهُمَّ وَبِحَمْدِكَ اسْتَغْفِرُكَ لِذَنْبِيْ وَأَسْأَلُكَ رَحْمَتَكَ اللَّهُمَّ زِدْنِيْ عِلْمًا وَلَا تُزِغْ قَلْبِيْ بَعْدَ إِذْ هَدَيْتَنِيْ وَهَبْ لِيْ مِنْ لَّدُنْكَ رَحْمَةً إِنَّكَ أَنْتَ الْوَهَّابُ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1214. (4) [1/382-బలహీనం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) రాత్రి మేల్కొని ఈ దు'ఆ చదివేవారు: "లాయి'లాహ ఇల్లా అన్‌త. సుబ్'హానక, అల్లాహుమ్మ, వబి'హమ్‌దిక. అస్త'గ్‌ఫిరుక లి'జన్‌బి. వఅస్‌అలుక ర'హ్‌మతక. అల్లాహుమ్మ 'జిద్‌ని ఇల్‌మా. వలా తు'జిగ్ ఖల్‌బి, బ'అద ఇజ్' హదైతని. వహబ్‌లి మిల్లదున్‌క రహ్‌మహ్. ఇన్నక అన్‌తల్‌వహ్హాబ్." -- 'ఓ అల్లాహ్! నీవు తప్ప ఆరాధ్యులెవరూ లేరు. నీవు పరిశుద్ధుడవు. ఓ అల్లాహ్! స్తోత్రాలన్నీ నీ కొరకే. నేను, నిన్ను నా పాపాలకు క్షమాపణ కోరుతున్నాను. నీ కారుణ్యాన్ని కోరుతున్నాను. ఓ అల్లాహ్! నా జ్ఞానాన్ని అధికం చేయి. రుజుమార్గం ప్రసాదించిన తర్వాత నన్ను మార్గభ్రష్టత్వానికి గురిచేయకు. నాకు నీ ప్రత్యేక కారుణ్యాన్ని ప్రసాదించు. నిస్సందేహంగా నీవు అత్యధికంగా ప్రసాదించేవాడవు.' (అబూ దావూద్)

1215 [5] (صحيح) (382/1)

وَعَنْ مُّعَاذِ بْنِ جَبَلٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا مِنْ مُّسْلِمٍ يَّبِيْتُ عَلَى ذِكْرٍ طَاهِرًا فَيَتَعَارُّ مِنَ اللَّيْلِ فَيَسْأَلُ اللهُ خَيْرًا إِلَّا أَعْطَاهُ اللهُ إِيَّاهُ". رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ.

1215. (5) [1/382-దృఢం]

ము'ఆజ్ బిన్ జబల్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఒక ముస్లిమ్ వు'దూ చేసి అల్లాహ్ (త) స్మరణ చేస్తూ నిద్రపోయి, మళ్ళీ రాత్రి మేల్కొని అల్లాహ్ (త)ను ఏది కోరినా, అల్లాహ్ అతనికి ప్రసాదిస్తాడు." (అ'హ్మద్, అబూ దావూద్)

1216 [6] (ضعيف) (383/1)

وَعَنْ شُرَيْحٍ الْهَوْزَنِيِّ قَالَ: دَخَلْتُ عَلَى عَائِشَةَ فَسَأَلْتُهَا: بِمَ كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَفْتَتِحُ إِذَا هَبَّ مِنَ اللَّيْلِ فَقَالَتْ: سَأَلْتَنِيْ عَنْ شَيْءٍ مَا سَأَلَنِيْ عَنْهُ أَحَدٌ قَبْلَكَ. كَانَ إِذَا هَبَّ مِنَ اللَّيْلِ كَبَّرَ عَشْرًا، وَحَمِدَ اللهَ عَشْرًا، وَقَالَ: "سُبْحَانَ اللهِ وَبِحَمْدِهِ عَشْرًا"، وَقَالَ:"سُبْحَانَ الْمَلِكِ الْقُدُّوْسِ"عَشْرًا، وَّاسْتَغْفَرَ اللهَ عَشْرًا، وَّهَلَّلَ عَشْرًا، ثُمَّ قَالَ: "اَللَّهُمَّ إِنِّيْ أَعُوْذُ بِكَ مِنْ ضِيْقِ الدُّنْيَا وَضِيْقِ يَوْمِ الْقِيَامَةِ" عَشْرًا، ثُمَّ يَفْتَتِحُ الصَّلَاةَ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1216. (6) [1/383-బలహీనం]

షురైఖ్ అల్ హౌ'జని (ర) కథనం: నేను 'ఆయి'షహ్ (ర) వద్ద కు వెళ్ళాను. 'ప్రవక్త (స) రాత్రి మేల్కొని ఏ దు'ఆను ముందు పఠిస్తారని' అడిగాను. దానికి 'ఆయి'షహ్(ర), "ఇంతకు ముందు ఎవ్వరూ అడగ నటువంటి ప్రశ్న నువ్వు అడిగావు అని చెప్పి, ప్రవక్త (స) రాత్రి మేల్కొన్న తరువాత, 10 సార్లు అల్లాహు అక్బర్, 10 సార్లు అల్'హమ్‌దు లిల్లాహ్, 10 సార్లు సుబ్'హానల్లాహి వబి'హమ్‌దిహి, 10 సార్లు సుబ'హానల్లాహిల్ మలికిల్ ఖుద్దూస్, 10 సార్లు అస్త'గ్ ఫిరుల్లాహ్, 10 సార్లు లా యి'లాహ ఇల్లల్లాహ్, 10 సార్లు, అల్లాహుమ్మ ఇన్నీ అ'ఊజు'బిక మిన్ 'దీఖి ద్దునియా వ 'దీఖి యౌమిల్ ఖియామతి' అని పఠిస్తారు." -- 'ఓ అల్లాహ్! నేను ప్రాపంచిక కష్టాల నుండి, పరలోక పరీక్షల నుండి నీ శరణు కోరు తున్నాను." ఆ తరువాత తహజ్జుద్ నమా'జు ప్రారంభించే వారు. [284] (అబూ దావూద్)

మూడవ విభాగం الْفَصْلُ الثَّالِثُ

1217 [7] (صحيح) (383/1)

عَنْ أَبِيْ سَعِيْدٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا قَامَ مِنَ اللَّيْلِ كَبَّرَ ثُمَّ يَقُوْلُ: "سُبْحَانَكَ اللَّهُمَّ وَبِحَمْدِكَ وَتَبَارَكَ اسْمُكَ وَتَعَالَى جَدُّكَ وَلَا إِلَهَ غَيْرُكَ". ثُمَّ يَقُوْلُ: "اللهُ أَكْبَرُ كَبِيْرًا". ثُمَّ يَقُوْلُ: "أَعُوْذُ بِاللهِ السَّمِيْعُ الْعَلِيْمِ مِنَ الشَّيْطَانِ الرَّجِيْمِ مِنْ هَمْزِهِ وَنَفْخِهِ وَنَفْثِهِ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ.

وَزَادَ أَبُوْ دَاوُدَ بَعْدَ قَوْلِهِ: "غَيْرُكَ" ثُمَّ يَقُوْلُ: "لَا إِلَهَ إِلَّا اللهُ" ثَلَاثًا وَفِيْ آخِرِ الْحَدِيْثِ ثُمَّ يَقْرَأُ.

1217. (7) [1/383-దృఢం]

అబూ 'సయీద్ 'ఖుద్రీ (ర) కథనం: ప్రవక్త (స) రాత్రి తహజ్జుద్ నమా'జు కోసం నిలబడితే, "అల్లాహు అక్బర్" అని అంటారు. ఆ తరువాత

---

284) వివరణ-1216: ఈ 7 దుఆలను 10 సార్లు చదవాలి.

"సుబ్'హానకల్లాహుమ్మ వబి'హమ్దిక వతబార కస్ముక వత'ఆలా జద్దుక వలాయి లాహ 'గైరుక" -- 'ఓ అల్లాహ్! నేను నీ పరిశుద్ధతను స్తుతిస్తున్నాను. నీ స్తోత్రం కొనియాడుతున్నాను. నీ నామం శుభకరమైనది. నీ ఔన్నత్యం చాలా గొప్పది. నీ తప్ప ఆరాధ్యులెవరూ లేరు.' ఆ తరువాత, "అల్లాహు అక్బర్ కబీరా" అని పలికిన తరువాత "అ'ఊజు బిల్లాహి స్సమీ'యిల్ 'అలిమ్ మినష్షైతా నిర్రజీమ్, మిన్'హుమ్‌జిహి, వనఫ్'ఖిహి, వనఫ్సి'హి" -- 'వినే మరియు చూసే ఓ అల్లాహ్! షై'తాన్ నుండి, వాడి ప్రేరణల నుండి, వాడి అహంకారం నుండి, వాడి చెడు నుండి నీ శరణు కోరుతున్నాను.' (తిర్మిజ', అబూ దావూద్, నసాయి')

అబూ దావూద్‌లో ఇది అధికంగా ఉంది, "లా యిలాహ గైరుక" తర్వాత మూడుసార్లు "లా యిలాహ ఇల్లల్లాహ్" పలికిన తరువాత ఖిరాఅత్ ప్రారంభించేవారు.

1218 [8] (صحيح) (384/1)

وَعَنْ رَبِيْعَةَ بْنِ كَعْبٍ الْأَسْلَمِيِّ قَالَ: كُنْتُ أَبِيْتُ عِنْدَ حُجْرَةِ النَّبِيِّ صلى الله عليه وسلم. فَكُنْتُ أَسْمَعُهُ إِذَا قَامَ مِنَ اللَّيْلِ يَقُوْلُ: "سُبْحَانَ رَبِّ الْعَالَمِيْنَ" الْهَوِيَّ ثُمَّ يَقُوْلُ: "سُبْحَانَ اللهِ وَبِحَمْدِهِ" الْهَوِيَّ. رَوَاهُ النَّسَائِيُّ وَلِلتِّرْمِذِيِّ نَحْوَهُ وَقَالَ: هَذَا حَدِيْثٌ حَسَنٌ صَحِيْحٌ.

1218. (8) [1/384-దృఢం]

రబి'అహ్ బిన్ క'అబ్ అల్ అస్లమి (ర) కథనం: నేను ప్రవక్త (స) గదికి సమీపంగా పడుకునేవాణ్ణి. ప్రవక్త (స) తహజ్జుద్ నమా'జుకు నిలబడినపుడు చాలాసేపు వరకు ఇలా పలకడం వినేవాడ్ని. "సుబ్'హానరబ్బిల్ 'ఆలమీన్ వ సుబ్'హానల్లాహి వబి'హమ్దిహి." [285] (నసాయి', తిర్మిజ' / ప్రామాణికం, దృఢం)

=====

285) వివరణ-1218: రాత్రి అనేక దు'ఆలు చదివినట్టు ఉంది. ఎవరు ఏది వింటే దాన్ని పేర్కొన్నారు. ప్రవక్త (స) ఒక్కోసారి ఒక్కో దు'ఆ చదివేవారు. అందువల్ల వీటిలో ఏ దు'ఆనైనా చదవవచ్చును.

33-بَابُ التَّحْرِيْضِ عَلَى قِيَامِ اللَّيْلِ

33. తహజ్జుద్ (సలాతుల్లైల్)కై ప్రోత్సహించటం

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1219 [1] (متفق عليه) (385/1)

عَنْ أَبِيْ هُرَيْرَةَ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ: "يَعْقِدُ الشَّيْطَانُ عَلَى قَافِيَةِ رَأْسِ أَحَدِكُمْ إِذَا هُوَ نَامَ ثَلَاثَ عُقَدٍ يَّضْرِبُ عَلَى كُلِّ عُقْدَةٍ: عَلَيْكَ لَيْلٌ طَوِيْلٌ فَارْقُدْ. فَإِنِ اسْتَيْقَظَ فَذَكَرَ اللهَ انْحَلَّتْ عُقْدَةٌ فَإِنْ تَوَضَّأَ انْحَلَّتْ عُقْدَةٌ. فَإِنْ صَلَّى انْحَلَّتْ عُقْدَةٌ فَأَصْبَحَ نَشِيْطًا طَيِّبَ النَّفْسِ. وَإِلَّا أَصْبَحَ خَبِيْثَ النَّفْسِ كَسْلَانَ".

1219. (1) [1/385-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీలో ఎవరైనా పడుకున్నప్పుడు, షై'తాన్ అతని తల వెనుక భాగంలో మూడు ముళ్ళు వేస్తాడు. ప్రతి ముడికి, "రాత్రి చాలా ఉంది, నిశ్చింతగా పడుకో," అని మంత్రం చదువుతాడు. ఒకవేళ ఆ వ్యక్తి మేల్కొని అల్లాహ్‌ను స్మరిస్తే, ఒక ముడి విడిపోతుంది. ఆ తరువాత అతడు వు'దూ చేస్తే మరోముడి విడిపోతుంది, నమా'జు చదవ సాగితే మూడవముడి కూడా విడిపోతుంది. ఉదయం ఆ వ్యక్తి సంతోషంగా, ఉత్సాహంగా ఉంటాడు. ఒకవేళ అలా చేయకపోతే ఉదయం వికారంగా, విచారంగా సోమరితనంతో లేస్తాడు." [286] (బు'ఖారీ, ముస్లిమ్)

1220 [2] (متفق عليه) (385/1)

وَعَنِ الْمُغِيْرَةِ قَالَ: قَامَ النَّبِيُّ صلى الله عليه وسلم حَتَّى تَوَرَّمَتْ قَدَمَاهُ فَقِيْلَ لَهُ: لِمَ تَصْنَعُ هَذَا وَقَدْ غُفِرَ لَكَ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِكَ وَمَا تَأَخَّرَ؟ قَالَ: "أَفَلَا أَكُوْنَ عَبْدًا شَكُوْرًا".

1220. (2) [1/385-ఏకీభవితం]

286) వివరణ-1219: ముడి అంటే నిజంగా ముడివేయ వచ్చు, లేదా చెడు ప్రేరేపణలు రేకెత్తించవచ్చు. అతడు ఇంకా రాత్రి చాలా ఉంది అని ఉదయం వరకు నమా'జుకు లేవడు, అల్లాహ్ స్మరణ చేయడు. ఫలితంగా ఉదయం విచారంతో ఆందోళనతో, సోమరితనంతో మేల్కొంటాడు.

ము'గీరహ్ (ర) కథనం: ప్రవక్త (స) తహజ్జుద్ నమా 'జులో ఎంత అధికంగా నిలబడేవారంటే, ప్రవక్త (స) కాళ్ళు వాచిపోయేవి. ప్రవక్త (స)ను 'తమరు ఇంత ఎందుకు శ్రమిస్తున్నారని, తమరి ముందూ, వెనుకా పాపాలు క్షమించబడ్డాయి కదా?' అని విన్నవించు కోగా, 'నేను కృతజ్ఞుడైన దాసుడను కాకూడదా?' అని సమాధానం ఇచ్చారు. (బు'ఖారీ, ముస్లిమ్)

1221 [3] (متفق عليه) (385/1)

وَعَنِ ابْنِ مَسْعُوْدٍ قَالَ: ذُكِرَ عِنْدَ النَّبِيِّ صلى الله عليه وسلم رَجُلٌ فَقِيْلَ لَهُ مَازَالَ نَائِمًا حَتَّى أَصْبَحَ مَا قَامَ إِلَى الصَّلَاةِ قَالَ: "ذَلِكَ رَجُلٌ بَالَ الشَّيْطَانُ فِيْ أُذُنِهِ" أَوْ قَالَ: "فِيْ أُذُنَيْهِ".

1221. (3) [1/385-ఏకీభవితం]

ఇబ్నె మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స) ముందు, ఉదయం వరకు పడుకుని, నమా'జు కోసం లేవని వ్యక్తి గురించి ప్రస్తావించటం జరిగింది. దానికి ప్రవక్త (స) 'అతని చెవిలో షైతా'న్ మూత్రవిసర్జన చేస్తాడు లేదా అతని రెండు చెవులలో షై'తాన్ మూత్రవిసర్జన చేస్తాడు' అని అన్నారు. [287] (బు'ఖారీ, ముస్లిమ్)

1222 [4] (صحيح) (385/1)

وَعَنْ أُمِّ سَلَمَةَ قَالَتْ: اسْتَيْقَظَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم لَيْلَةً فَزِعًا يَقُوْلُ: "سُبْحَانَ اللهِ مَاذَا أُنْزِلَ اللَّيْلَةَ مِنَ الْخَزَائِنِ؟ وَمَاذَا أُنْزِلَ مِنَ الْفِتَنِ؟ مَنْ يُّوْقِظُ صَوَاحِبَ الْحُجُرَاتِ". يُرِيْدُ أَزْوَاجَهُ "لِكَيْ يُصَلِّيْنَ؟ رُبَّ كَاسِيَةٍ فِيْ الدُّنْيَا عَارِيَةٍ فِيْ الْآخِرَةِ". أَخْرَجَهُ الْبُخَارِيُّ.

1222. (4) [1/385-దృఢం]

ఉమ్మె సలమహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఒక రోజు రాత్రి ఆందోళనతో మేల్కొన్నారు. ఇంకా ఇలా ప్రవచించారు: "సుబ్‌హానల్లాహ్! ఈ రోజు రాత్రి ఎన్ని నిధులు మరియు ఎన్ని ఉపద్రవాలు అవతరించ బడ్డాయి! ఆ స్త్రీలను లేపే వారెవరైనా ఉన్నారా, వాళ్ళు నమా'జు చదువుకుంటారు. ఎందుకంటే చాలామంది స్త్రీలు ప్రపంచంలో దుస్తులు ధరిస్తారు కాని పరలోకంలో నగ్నంగా ఉంటారు." [288] (బు'ఖారీ)

1223 [5] (متفق عليه) (386/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "يَنْزِلُ رَبُّنَا تَبَارَكَ وَتَعَالَى كُلَّ لَيْلَةٍ إِلَى السَّمَاءِ الدُّنْيَا حِيْنَ يَبْقَى ثُلُثُ اللَّيْلِ الآخِرُ يَقُوْلُ: مَنْ يَّدْعُوْنِيْ فَأَسْتَجِيْبَ لَهُ؟ مَنْ يَّسْأَلُنِيْ فَأُعْطِيَهُ؟ مَنْ يَسْتَغْفِرُنِيْ فَأَغْفِرَ لَهُ؟"

وَفِيْ رِوَايَةٍ لِّمُسْلِمٍ: ثُمَّ يَبْسُطُ يَدَيْهِ وَيَقُوْلُ: "مَنْ يُّقْرِضُ غَيْرَ عَدُوْمٍ وَلَا ظَلُوْمٍ؟ حَتَّى يَنْفَجِرَ الْفَجْرُ".

1223. (5) [1/386-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్ (త) ప్రతిరాత్రి భూలోక ఆకాశంపైకి దిగుతాడు. రాత్రి చివరి జాములో 'ఎవరైనా ప్రార్థించేవారు ఉన్నారా? నేను అతని ప్రార్థన స్వీకరించడానికి, ఎవరైనా అడిగేవారు ఉన్నారా?

---

287) వివరణ-1221: అంటే రాత్రంతా పడుకుంటాడు. తహజ్జుద్ నమా'జు చదవడు, ఫజ్ర్ నమా'జు కూడా చదవడు. అంటే షై'తాన్ అతని చెవిలో మూత్రవిసర్జన చేస్తాడు, అందువల్ల దాని బరువువల్ల లేవలేకపోతాడు. సోమరితనంగా నిద్రలో ఉంటాడు. షై'తాన్ కూడా తింటాడు, త్రాగుతాడు. కొందరు షై'తాన్ అతన్ని అవమానాలకు, పరాభవాలకు గురిచేస్తాడు. అల్లాహ్ ధ్యానానికి దూరంచేస్తాడు అని అభిప్రాయపడ్డారు.

288) వివరణ-1222: అంటే రాత్రి కలగన్న తరువాత ప్రవక్త (స) ఆందోళనకు గురయ్యారు. ఈ కలలో వివాదాలు, పోరాటాలు, ఉపద్రవాలు చూపించబడ్డాయి. ఇందులో ఇస్లామ్ విజయం గురించి సూచించడం జరిగింది. అనేక ధనసంపదలు ముస్లిములకు లభిస్తాయని సూచించడం జరిగింది. అనంతరం కిస్రా మరియు 'ఖైసర్ చక్రవర్తుల నిధులు ముస్లిములకు లభించాయి. ప్రవక్త (స) స్వప్నం నిజమయింది. ఇంకా ఇంటివారి గురించి మాట్లాడుతూ వీరిని లేపండి, తహజ్జుద్ చదువు కుంటారు, దైవాన్ని స్మరించి కృతజ్ఞతలు తెలుపు కుంటారు. ఎందుకంటే చాలామంది స్త్రీలు దైవాను గ్రహాలలో కప్పబడి ఉన్నారు. కాని దైవస్మరణకు, కృతజ్ఞతకు దూరంగా ఉన్నారు. ఇటువంటివారు పర లోకంలో పుణ్యం లేకుండా ఖాళీగా ఉంటారు. లేదా ఇక్కడ పలుచని దుస్తులు ధరించే స్త్రీలు పరలోకంలో నగ్నంగా ఉంటారు. దీనిద్వారా తెలిసిన విషయం ఏమిటంటే స్త్రీలు పలుచని దుస్తులు ధరించరాదు.

నేను ప్రసాదించడానికి, ఎవరైనా క్షమాపణ కోరేవారు ఉన్నారా? నేను క్షమించడానికి' అని అంటాడు." [289] (బు'ఖారీ, ముస్లిమ్)

ముస్లిమ్ ఉల్లేఖనంలో ఇలా ఉంది, "అల్లాహ్ తన రెండు చేతులను విశాలపరుస్తాడు. 'అక్కర లేనివాడికి, దుర్మార్గుడు కాని వాడికి, అప్పు ఇచ్చే వారెవరైనా ఉన్నారా' అని ఉదయం వరకు ఇలాగే అంటూ ఉంటాడు.

1224 [6] (صحيح) (386/1)

وَعَنْ جَابِرٍ قَالَ: سَمِعْتُ النَّبِيَّ صلى الله عليه وسلم يَقُوْلُ: "إِنَّ فِيْ اللَّيْلِ لَسَاعَةً لَا يُوَافِقُهَا رَجُلٌ مُّسْلِمٌ يَّسْأَلُ اللهَ فِيْهَا خَيْرًا مِّنْ أَمْرِ الدُّنْيَا وَالْآخِرَةِ إِلَّا أَعْطَاهُ إِيَّاهُ وَذَلِكَ كُلَّ لَيْلَةٍ". رَوَاهُ مُسْلِمٌ

1224. (6) [1/386-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "రాత్రిపూట స్వీకరించబడే ఒక ఘడియ ఉంది. ఆ సమయంలో ఒక ముస్లిమ్ ఇహపర లోకాలకు సంబంధించిన మేలు కోరితే అల్లాహ్ (త) తప్పకుండా ప్రసాదిస్తాడు. ఈ ఘడియ ప్రతి రాత్రి వస్తుంది." [290] (ముస్లిమ్)

1225 [7] (متفق عليه) (386/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرٍو قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَحَبُّ الصَّلَاةِ إِلَى اللهِ صَلَاةُ دَاوُدَ. وَأَحَبُّ الصِّيَامِ إِلَى اللهِ صِيَامُ دَاوُدَ. كَانَ يَنَامُ نِصْفَ اللَّيْلِ وَيَقُوْمُ ثُلُثَهُ وَيَنَامُ سُدُسَهُ وَيَصُوْمُ يَوْمًا وَيُفْطِرُ يَوْمًا".

1225. (7) [1/386-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్ (త) వద్ద నమా'జులన్నిటిలో కెల్లా ప్రియమైనది దావూద్(అ) నమా'జు. ఉపవాసాలన్నిటిలోకెల్లా ప్రియమైనది దావూద్ (అ) ఉపవాసం. దావూద్ (అ) సగం రాత్రి నిద్రపోయేవారు, చివరి జాములో లేచి దైవారాధన చేసేవారు. మళ్ళీ రాత్రి 6వ వంతులో నిద్రపోయే వారు. రోజు విడిచి రోజు ఉపవాసం ఉండేవారు." (బు'ఖారీ, ముస్లిమ్)

1226 [8] (متفق عليه) (386/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ تَعْنِيْ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَنَامُ أَوَّلَ اللَّيْلِ وَيُحْيِيْ آخِرَهُ. ثُمَّ إِنْ كَانَتْ لَهُ حَاجَةٌ إِلَى أَهْلِهِ قَضَى حَاجَتَهُ ثُمَّ يَنَامُ. فَإِنْ كَانَ عِنْدَ النِّدَاءِ الْأَوَّلِ جُنُبًا وَّثَبَ فَأَفَاضَ عَلَيْهِ الْمَاءَ. وَإِنْ لَّمْ يَكُنْ جُنُبًا تَوَضَّأَ لِلصَّلَاةِ ثُمَّ صَلَّى رَكْعَتَيْنِ".

1226. (8) [1/386-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: "ప్రవక్త (స) రాత్రి మొదటి భాగంలో నిద్రపోయేవారు. చివరిభాగంలో మేల్కొని ఆరాధన చేసేవారు, అంటే తహజ్జుద్ నమా'జ్ చేసేవారు. ఒకవేళ భార్యతో ఏదైనా పనిఉంటే చేసుకునేవారు, లేకపోతే నిద్రపోయే వారు. ఒకవేళ మొదటి అ'జా'న్ అయినపుడు స్నానం అవసరం ఉంటే చేసుకునేవారు, అవసరం లేకపోతే వు'దూ చేసి, ఫజ్ర్ సున్నతులు చదువుకునేవారు." (బు'ఖారీ, ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1227 [9] (حسن بشواهده) (387/1)

عَنْ أَبِيْ أُمَامَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "عَلَيْكُمْ بِقِيَامِ اللَّيْلِ فَإِنَّهُ دَأْبُ الصَّالِحِيْنَ قَبْلَكُمْ وَهُوَ قُرْبَةٌ لَّكُمْ إِلَى رَبِّكُمْ وَمَكَفِّرَةٌ لِلسَّيِّئَاتِ وَمَنْهَاةٌ عَنِ الْإِثْمِ". رَوَاهُ التِّرْمِذِيُّ.

1227. (9) [1/387-సాక్షులచే ప్రామాణికం]

అబూ ఉమామహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీరు ఖియామల్ లైల్‌ను తప్పకుండా ఆచరించండి. ఎందుకంటే ఇది మీ పూర్వీకుల్లోని పుణ్యాత్ముల పద్ధతి. ఇంకా ఇది దైవసామీప్యానికి

---

289) వివరణ-1223: ఈ 'హదీసు' ద్వారా అల్లాహ్ భూలోక ఆకాశంపై అవతరిస్తాడని తెలిసింది. ఇవన్నీ అల్లాహ్ కు చాలా సులువైనవి. కనుక వీటిని విశ్వసించాలి. వీటి గురించి చర్చించడం సరికాదు. రాత్రి చివరి జాములో తహజ్జుద్ నమా'జు చదివినా, ప్రార్థించినా, క్షమాపణ కోరినా చాలా ఉత్తమం. అల్లాహ్‌కు అప్పు ఇవ్వటం అంటే దైవమార్గంలో ఖర్చు చేయటం దాని ప్రతిఫలం. ఉభయ లోకాల్లోనూ లభిస్తుంది.

290) వివరణ-1224: కాని ఈ ఘడియ ఎప్పుడు వస్తుందో తెలియలేదు. రాత్రిచివరిజాములో దీన్ని వెదకవచ్చును.

మార్గం. ఇంకా పాపాలను దూరం చేయటానికి ఉత్తమ సాధనం. [291] (తిర్మిజి')

1228 [10] (ضعيف) (387/1)

وَعَنْ أَبِيْ سَعِيْدِ الْخُدْرِيِّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "ثَلَاثَةٌ يَضْحَكُ اللهُ إِلَيْهِمُ. الرَّجُلُ إِذَا قَامَ بِاللَّيْلِ يُصَلِّيْ وَالْقَوْمُ إِذَاصَفُّوْا فِيْ الصَّلَاةِ. وَالْقَوْمُ إِذَا صَفُّوْا فِيْ قِتَالِ الْعُدُوِّ. رَوَاهُ فِيْ شَرْحِ السُّنَّةِ.

1228. (10) [1/387-బలహీనం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్ ఈ ముగ్గురి పట్ల సంతోషిస్తాడు:

1. రాత్రి మేల్కొని తహజ్జుద్ నమా'జు చదివే వ్యక్తి.

2. పంక్తులను సరిచేసి సరిగ్గా నిలబడే నమా'జీలు.

3. శత్రువుతో పోరాడటానికి పంక్తుల్లో సరిగ్గా నిలబడే పోరాట వీరులు. (షర్'హుస్సున్నహ్)

1229 [11] (صحيح) (387/1)

وَعَنْ عَمْرِو بْنِ عَبَسَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَقْرَبُ مَا يَكُوْنَ الرَّبُّ مِنَ الْعَبْدِ فِيْ جَوْفِ اللَّيْلِ الْآخِرِ فَإِنِ اسْتَطَعْتَ أَنْ تَكُوْنَ مِمَّنْ يَّذْكُرُ اللهَ فِيْ تِلْكَ السَّاعَةِ فَكُنْ". رَوَاهُ التِّرْمِذِيُّ وَقَالَ: هَذَا حَدِيْثٌ حَسَنٌ صَحِيْحٌ غَرِيْبٌ إِسْنَادًا.

1229. (11) [1/387-దృఢం]

'అమ్ర్ బిన్ 'అబసహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "రాత్రి చివరి భాగంలో దాసుడు అల్లాహ్(త)కు చాలా దగ్గరవుతాడు. ఒకవేళ సాధ్యమైతే మీరు, ఆ సమయంలో అల్లాహ్(త)ను ప్రార్థించేవారిలో చేరి పోండి." (తిర్మిజి' / ప్రామాణికం, దృఢం, ఆధారాలు-ఏకోల్లేఖనం)

1230 [12] (حسن) (388/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "رَحِمَ اللهُ رَجُلًا قَامَ مِنَ اللَّيْلِ فَصَلَّى وَأَيْقَظَ امْرَأَتَهُ فَصَلَّتْ فَإِنْ أَبَتْ نَضَحَ فِيْ وَجْهِهَا الْمَاءَ. رَحِمَ اللهُ امْرَأَةً قَامَتْ مِنَ اللَّيْلِ فَصَلَّتْ وَأَيْقَظَتْ زَوْجَهَا فَصَلَّى فَإِنْ أَبَى نَضَحَتْ فِيْ وَجْهِهِ الْمَاءَ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ.

1230. (12) [1/388-ప్రామాణికం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "రాత్రి తాను మేల్కొని నమా'జు చదివే, తన భార్యను కూడా లేపితే, ఆమె కూడా నమా'జ్ చదివితే, ఒకవేళ ఆమె మేల్కొనకపోతే, ఆమె ముఖంపై నీళ్ళు చిలకరించే వ్యక్తిని అల్లాహ్ (త) కరుణించుగాక! అదేవిధంగా రాత్రి తాను మేల్కొని నమా'జు చదివే, తన భర్తను కూడా లేపితే, అతను కూడా నమా'జ్ చదివే, ఒకవేళ అతను మేల్కొనక పోతే, అతని ముఖంపై నీళ్ళు చిలకరించే స్త్రీని అల్లాహ్ (త) కరుణించు గాక!" [292] (అబూ దావూద్, నసాయి')

1231 [13] (حسن) (388/1)

وَعَنْ أَبِيْ أُمَامَةَ قَالَ: قِيْلَ: يَا رَسُوْلَ اللهِ أَيُّ الدُّعَاءِ أَسْمَعُ؟ قَالَ: "جَوْفُ اللَّيْلِ الْآخِرُ وَدُبُرِ الصَّلَوَاتِ الْمَكْتُوْبَاتِ". رَوَاهُ التِّرْمِذِيُّ.

1231. (13) [1/388-ప్రామాణికం]

అబూ 'ఉమామ (ర) కథనం: ప్రవక్త (స)ను ఏ సమయంలో దు'ఆ స్వీకరించబడుతుందని ప్రశ్నించడం జరిగింది. దానికి ప్రవక్త (స), 'రాత్రి చివరిభాగంలో మరియు ప్రతి విధి నమా'జు తరువాత,' అని అన్నారు. (తిర్మిజి')

1232 [14] (صحيح) (388/1)

وَعَنْ أَبِيْ مَالِكٍ الْأَشْعَرِيِّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ فِيْ الْجَنَّةِ غُرَفًا يُّرَى ظَاهِرُهَا مِنْ بَاطِنِهَا وَبَاطِنُهَا مِنْ ظَاهِرِهَا أَعَدَّهَا اللهُ لِمَنْ آلانَ الْكَلَامَ وَأَطْعَمَ الطَّعَامَ وَتَابَعَ الصِّيَامَ وَصَلَّى بِاللَّيْلِ وَالنَّاسُ نِيَامٌ". رَوَاهُ الْبَيْهَقِيُّ فِيْ شُعَبِ الْإِيْمَانِ.

1232. (14) [1/388-దృఢం]

అబూ మాలిక్ అష్'అరీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "స్వర్గంలో ఎటువంటి గదులు ఉంటా

---

291) వివరణ-1227: అంటే ప్రాచీన కాలంలో ప్రవక్తలు, దైవ భక్తులు, పుణ్యాత్ములు ఖియామల్ లైల్ పద్ధతి, అంటే తహజ్జుద్‌ను ఆచరించేవారు. మీరు కూడా వారిని అనుసరించాలి. దానివల్ల అల్లాహ్ (త) సాన్నిహిత్యం లభిస్తుంది. ఇంకా పాపాలకు పరిహారం లభిస్తుంది.

292) వివరణ-1230: అంటే ఇటువంటి భార్యాభర్తలపై అల్లాహ్ (త) ప్రత్యేక కారుణ్యం అవతరిస్తుంది. వారికోసం ప్రవక్త (స) చాలా ప్రార్థించారు. దీనిద్వారా తహజ్జుద్ నమా'జు ప్రాధాన్యత తెలుస్తుంది.

యంటే, వాటి లోపలి నుండి బయటి వస్తువులు కనబడతాయి. లోపలి వస్తువులు బయటి నుండి కనబడతాయి. అంటే అవి అద్దంలా ఉంటాయి. ఈ గదులను అల్లాహ్ సున్నితంగా మాట్లాడే వారికోసం, పేదలకు, అక్కరగల వారికి, ఆకలి గొన్నవారికి అన్నంపెట్టే వారి కోసం, నిరంతరం నఫిల్ నమా'జు చదివే వారికోసం, రాత్రి అందరూ పడుకున్నప్పుడు లేచి నమా'జు చదివేవారి కోసం సిద్ధంచేసి ఉంచాడు." (బైహఖీ)

1233 [15] (صحيح) (388/1)

وَرَوَى التِّرْمِذِيُّ عَنْ عَلِيٍّ نَحْوَهُ وَفِيْ رِوَايَتِهِ: "لِمَنْ أَطَابَ الْكَلَامَ".

1233. (15) [1/389-దృఢం]

తిర్మిజి, దీనినే 'అలి (ర) ద్వారా, ఉల్లేఖించారు.

మూడవ విభాగం الفَصْلُ الثَّالِثُ

1234 [16] (متفق عليه) (389/1)

عَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرِو بْنِ الْعَاصِ قَالَ: قَالَ لِيْ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "يَا عَبْدَ اللهِ لَا تَكُنْ مِّثْلَ فُلَانٍ كَانَ يَقُوْمُ مِنَ اللَّيْلِ فَتَرَكَ قِيَامَ اللَّيْلِ".

1234. (16) [1/389-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'అమ్ర్ బిన్ 'ఆ'స్ (ర) కథనం: ప్రవక్త (స) నన్ను, ఓ 'అబ్దుల్లాహ్! నీవు ఫలానావ్యక్తిలా కా కూడదు. ఆ వ్యక్తి రాత్రి తహజ్జుద్ చదవడానికి లేచే వాడు, ఆ తరువాత వదలి వేశాడు." [293] (బు'ఖారీ, ముస్లిమ్)

1235 [17] (ضعيف) (389/1)

وَعَنْ عُثْمَانَ بْنِ أَبِيْ الْعَاصِ قَالَ: سَمِعْتَ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "كَانَ لِدَاوُدَ عَلَيْهِ السَّلَامُ مِنَ اللَّيْلِ سَاعَةٌ يُّوْقِظُ فِيْهَا أَهْلَهُ يَقُوْلُ: يَا آلَ دَاوُدَ قُوْمُوْا فَصَلُّوْا فَإِنْ هَذِهِ سَاعَةٌ يَّسْتَجِيْبُ اللهُ عَزَّوَجَلَّ فِيْهَا الدُّعَاءَ إِلَّا لِسَاحِرٍ أَوْ عَشَّارٍ". رَوَاهُ أَحْمَدُ.

1235. (17) [1/389-బలహీనం]

'ఉస్మాన్ బిన్ అబిల్ 'ఆ'స్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "దావూ'ద్ (అ) రాత్రి పూట ఒక నిర్ణీత సమయం ఉండేది. అందులో తన ఇంటి వారిని మేల్కొలిపే వారు. ఇంకా ఇలా అనేవారు, "ఓ దావూ'ద్ కుటుంబీకులారా! నిలబడండి, నమా'జు చదవండి, ఈ సమయంలో అల్లాహ్ మీ ప్రార్థనలను స్వీకరిస్తాడు. కాని మాంత్రికుల మరియు అన్యాయంగా పన్ను వసూలు చేసేవారి ప్రార్థనలు స్వీకరించడు." (అ'హ్మద్)

1236 [18] (صحيح) (389/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "أَفْضَلُ الصَّلَاةِ بَعْدَ الْمَفْرُوْضَةِ صَلَاةٌ فِيْ جَوْفِ اللَّيْلِ". رَوَاهُ أَحْمَدُ.

1236. (18) [1/38-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "ఫ'ర్ద్ నమాజుల తర్వాత అన్నిటి కంటే ఉత్తమమైనది చివరిరాత్రి నమా'జు అంటే తహజ్జుద్ నమా'జు." (అ'హ్మద్)

1237 [19] (صحيح) (389/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: جَاءَ رَجُلٌ إِلَى النَّبِيِّ صلى فَقَالَ: إِنَّ فُلَانًا يُّصَلِّي بِاللَّيْلِ فَإِذَا أَصْبَحَ سَرَقَ فَقَالَ: إِنَّهُ سَيَنْهَاهُ مَا تَقُوْلُ. رَوَاهُ أَحْمَدُ وَالْبَيْهَقِيُّ فِيْ شُعَبِ الْإِيْمَانِ.

1237. (19) [1/389-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) వద్దకు ఒక వ్యక్తి వచ్చి, 'ఓ ప్రవక్తా! ఒక వ్యక్తి రాత్రి నమా'జు చదువుతున్నాడు. ఉదయం దొంగతనం చేస్తున్నాడు,' అని విన్నవించుకున్నాడు. దానికి ప్రవక్త (స) 'త్వరలో ఈ నమా'జు అతన్ని నీవు చెప్పిన విషయాన్నుండి వారిస్తుంది,' అని అన్నారు.[294] (అ'హ్మద్, బైహఖీ-షు'అబిల్ ఈమాన్)

---

293) వివరణ-1234: అంటే తహజ్జుద్ నమా'జును ఎల్లప్పుడూ చదువుతూ ఉండు. ఒక రోజు చదవటం, ఒక రోజు చదవక పోవటం, ఇది మంచిది కాదు. కారణం వల్ల ఎప్పుడైనా వదలివేస్తే మరేం ఫరవాలేదు.

294) వివరణ-1237: అంటే ఒకవేళ ఐదు పూటలు మరియు తహజ్జుద్ నమా'జు చదువుతూ ఉంటే, ఈ

1238 [20] (صحيح) (390/1)

وَعَنْ أَبِيْ سَعِيْدٍ وَأَبِيْ هُرَيْرَةَ قَالَا: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا أَيْقَظَ الرَّجُلُ أَهْلَهُ مِنَ اللَّيْلِ فَصَلَّيَا أَوْ صَلَّى رَكْعَتَيْنِ جَمِيْعًا كُتِبَا فِي الذَّاكِرِيْنَ وَالذَّاكِرَاتِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهُ

1238. (20) [1/390-దృఢం]

అబూ స'యీద్ (ర) మరియు అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఒక వ్యక్తి రాత్రి తన భార్యను లేపి, ఇద్దరూ కలసి నమా'జు చదివినా, లేదా వీరిలో ప్రతి ఒక్కరూ రెండు రకా'తులు చదివినా, వారిద్దరూ అల్లాహ్ (త) స్మరించే వారు, అల్లాహ్(త) స్మరించే వారిలో లిఖించబడతారు." [295] (అబూ దావూద్, ఇబ్నె మాజహ్)

1239 [21] (ضعيف) (390/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَشْرَافُ أُمَّتِيْ حَمَلَةُ الْقُرْآنِ وَأَصْحَابُ اللَّيْلِ". رَوَاهُ الْبَيْهَقِيُّ فِيْ شُعَبِ الْإِيْمَانِ.

1239. (21) [1/390-బలహీనం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త(స)ప్రవచనం, "నా అనుచర సమాజంలో ఉత్తమ ప్రజలు ఖుర్ఆన్, విద్యా బోధనలు చేసేవారు, ఖుర్ఆన్ కంఠస్తం చేసేవారు, తహజ్జుద్ చదివేవారు." [296] (బైహఖీ-షు'అబిల్ ఈమాన్)

1240 [22] (صحيح) (390/1)

وَعَنِ ابْنِ عُمَرَ أَنَّ أَبَاهُ عُمَرَ بْنَ الْخَطَّابِ رضي الله عَنْهُ كَانَ يُصَلِّيْ مِنَ اللَّيْلِ مَا شَاءَ اللهُ حَتَّى إِذَا كَانَ مِنْ آخِرِ اللَّيْلِ أَيْقَظَ أَهْلَهُ لِلصَّلَاةِ يَقُوْلُ لَهُمْ: اَلصَّلَاةُ ثُمَّ يَتْلُوْ هَذِهِ الْآيَةِ: (وَأْمُرْ أَهْلَكَ بِالصَّلَاةِ وَاصْطَبِرْ عَلَيْهَا لَا نَسْأَلُكَ رِزْقًا نَحْنُ نَرْزُقُكَ وَالْعَاقِبَةُ لِلتَّقْوَى). رَوَاهُ مَالِكٌ.

1240. (22) [1/390-దృఢం]

ఇబ్నె 'ఉమర్ (ర) కథనం: 'ఉమర్ (ర) రాత్రి అల్లాహ్ కోరినంతసేపు నమా'జు చదివేవారు, రాత్రి చివరిభాగం అవగానే, తన ఇంటివారిని లేపి, "లేవండి, నమా'జు చదవండి," అని చెప్పి, ఈ **ఆయతు**, "వా'మ్ర్ అ'హ్లక బి'స్సలాతి వ'స్తబిర్ 'అలైహా. లా నస్అలుక రి'జ్ఖన్ న'హ్ను నర్'జుఖుక వల్ 'ఆఖిబతు లిత్తఖ్వా." పఠించేవారు -- 'నీ కుటుంబం వారిని నమాజు చేయమని ఆజ్ఞాపించు మరియు స్వయంగా నీవుకూడా దానిని సహనంతో పాటించు. మేము నీ నుండి జీవనోపాధిని ఆశించము. మేమే నీకు జీవనోపాధిని ఇచ్చేవారము. చివరకు దైవభీతి గలవారిదే ఉత్తమ ముగింపు.' [297] (సూ. 'తా హా, **20:132**), (మాలిక్)

నమా'జు అతన్ని దొంగతనం నుండి వారిస్తుంది. అల్లాహ్ **ఆదేశం**:...'ఇన్న 'స్సలాత తన్హా అనిల్ ఫ'హ్షాయి వల్ మున్కర్..." -- 'నిశ్చయంగా, 'నమాజు అసహ్యకరమైన పనులనుండి మరియు అధర్మమైన పనులనుండి నిషేధిస్తుంది.' (సూ. అల్-'అంకబూత్, **29:45**)

295) వివరణ-1238: అంటే ఎవరైనా రాత్రి లేచి తాను కూడా నమా'జు చదివి, తన భార్యను కూడా లేపి, ఆమె కూడా నమా'జు చదివితే, అంటే వారిద్దరూ తహజ్జుద్ చదివారు. వారిద్దరూ దైవభక్తుల్లో లిఖించబడతారు. వీరికి చాలా ప్రత్యేకత ఉంది. వీరి గురించి ఖుర్ఆన్‌లో ఇలా **ఆదేశించబడింది**: ..."అల్లాహ్‌ను అత్యధికంగా స్మరించే పురుషులు, అత్యధికంగా స్త్రీలు, ఇలాంటివారి కొరకు అల్లాహ్ క్షమాభిక్ష మరియు గొప్ప ప్రతిఫలాన్ని సిద్ధపరచి ఉంచాడు." (సూ. అల-అ'హ్జాబ్, **33:35**)

296) వివరణ-1239: అంటే నా అనుచర సమాజంలో ఉన్నత స్థానం గలవారు ఖుర్ఆన్ 'హాఫిజులు. వీరు ఖుర్ఆన్ ప్రకారం ఆచరిస్తారు మరియు తహజ్జుద్ చదివే వారూను.

297) వివరణ-1240: ప్రతి పనిలో మధ్యేమార్గాన్ని అనుసరించాలి. ఇది మంచి పద్ధతి. తినటంలో, త్రాగటంలో, నిద్రలో, నడకలో, మధ్యే మార్గం అనుసరించాలని ఆదేశించడం జరిగింది. ఖుర్ఆన్‌లో లుఖ్మాన్ (అ) బోధనల్లో: "నడకలో మధ్యేమార్గాన్ని అనుసరించండి" అని ఉంది. ఈ గుణం తన గమ్యాన్ని చేరుస్తుంది. ప్రవక్త (స) నమా'జు మధ్యస్థంగా ఉండేది. ప్రసంగం కూడా మధ్యస్థంగా ఉండేది. అదేవిధంగా ఖర్చు చేయటంలో కూడా మధ్యేమార్గాన్ని అనుసరించాలి. రాబడికంటే అధికంగా ఖర్చు చేయరాదు. తన స్తోమతకు తగ్గట్టు ఖర్చుచేయాలి. అదేవిధంగా పిసినారితనంగా కూడా వ్యవహరించరాదు. అదేవిధంగా ధనసంపదల్లో పడి

=====

34- بَابُ الْقَصْدِ فِي الْعَمَلِ

34. మితమైన ఆచరణ

ప్రతి పనిలో మధ్యేమార్గాన్ని అనుసరించాలి, అధికంగాగాని అల్పంగాగాని ప్రవర్తించరాదు. మధ్యే మార్గాన్ని అనుసరించే వారు మంచివారుగా పరిగణించబడతారు. ఇది మంచి పద్ధతి. తినటంలో, త్రాగటంలో, నిద్రలో, నడకలో, మధ్యేమార్గం అనుస రించాలని ఆదేశించడం జరిగింది. ఖుర్ఆన్‌లో లుఖ్‌మాన్ (అ) బోధనల్లో: "వ'ఖ్సిద్ ఫి మషయిక..." -- 'నీ నడకలో నమ్రతను (మధ్యేమార్గాన్ని) పాటించు...' (సూ. లుఖ్మాన్, **31:19**) అని ఉంది. ఈ గుణం తన గమ్యాన్ని చేరుస్తుంది. మధ్యేమార్గం మానవున్ని తన గమ్యానికి చేరుస్తుంది. పరిగెత్తేవారు అలసిపోయి కూర్చుండి పోతారు. అన్న పానీయాల్లో, శ్రమలో, విశ్రాంతిలో, నిద్రలో, మెలుకువలో, మాట్లడటంలో, అన్నిటిలో మధ్యేమార్గం చాలా అవసరం. ఎక్కువగా లేదా తక్కువగా ప్రవర్తించడం అపాయకరం. ప్రవక్త (స) నమా'జు మధ్యస్థంగా ఉండేది. ప్రసంగం కూడా మధ్యస్థంగా ఉండేది. అయితే అవివేకులు, అజ్ఞానులు ఖుత్బాలను దీర్ఘంగా నమా'జును సంక్షిప్తంగా చేస్తారు. ప్రవక్త(స), 'మధ్యేమార్గాన్ని అనుసరించండని,' ఆదేశించి ఉన్నారు. అదేవిధంగా ఖర్చు చేయటంలో కూడా మధ్యేమార్గాన్ని అనుసరించాలి. రాబడి కంటే అధికంగా ఖర్చు చేయరాదు. తరువాత ఇతరుల ముందు చేతులుచాచే పరిస్థితి తెచ్చుకోకూడదు. తన స్తోమతకు తగ్గట్టు ఖర్చు చేయాలి. అదేవిధంగా పిసినారితనంగా కూడా వ్యవహరించరాదు. ధనసంపదలు కలిగి ఉంటే కుటుంబ సభ్యుల హక్కులను నెరవేరుస్తూ, అల్లాహ్ తనపై విధించిన బాధ్యతలను నెరవేర్చాలి. ధనసంపదలు ఉండికూడా కుటుంబం విషయంలో పిసినారిగా వ్యవహ రించరాదు. ప్రవక్త (స) **ఉపదేశం**: రాబడి, ఖర్చుల్లో మధ్యే మార్గాన్ని అనుసరించడం జీవిత సుఖసంతోషాల్లోని సగ భాగం. (కన్జుల్ 'ఉమ్మాల్)

ఆర్థికం, మధ్యేమార్గం దైవదౌత్య భాగాల్లోని ఒక భాగం. ప్రవక్త (స) **ప్రవచనం**: మంచి నడవడిక, మంచి పద్ధతి, మధ్యేమార్గం దైవదౌత్య భాగాల్లోని ఒక భాగం. (అబూ దావూద్)

ఈ 'హదీసు' ద్వారా మధ్యేమార్గం యొక్క విశిష్టత స్పష్టమవుతుంది. ప్రతి విషయంలో మధ్యేమార్గం అనుసరించటం చాలా మంచిది. 'హు'దైఫహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం: "కలిమిలేముల్లో మధ్యేమార్గం ఎంతో మంచిది, ఆరాధనలో మధ్యేమార్గం ఎంతో మంచిది." (ముస్నద్ బ'జ్జార్)

అదేవిధంగా ధనసంపదల్లో పడి సత్యాన్ని తిరస్కరించ కూడదు. పేదరికానికి గురై అసహనాన్ని వ్యక్తం చేయరాదు. అందువల్లే ఇస్లామ్ మధ్యే మార్గాన్ని సూచిస్తుంది. ప్రజలు ధన సంపదలు రాగానే భోగవిలాసాల్లో మధ్యేమార్గాన్ని అధిగ మిస్తారు. మరికొందరు లేమికిగురై సహనం కోల్పోయి మంచి గుణాలన్నిటినీ వదలివేస్తారు. ఇది కూడా మంచిది కాదు. ఈ రెండు పరిస్థితుల్లోనూ ఇస్లామ్ బోధించేదేమిటంటే, ధనసంపదల్లో హద్దులు మీరి ప్రవర్తించరాదు. పేదరికంలో తన స్థాయికంటే దిగజారి పోరాదు. అదేవిధంగా ఆరాధనల్లో ప్రార్థనల్లో కూడా మధ్యే మార్గం అవలంభించాలని ఆదేశించడం జరిగింది. అదేవిధంగా ఆరాధనలో కూడా మధ్యేమార్గాన్ని అనుసరించాలి. అల్లాహ్ **ఆదేశం**: "...వలా తజ్ హర్ బి 'సలాతిక వలా తు'ఖాఫిత్ బిహా, వబ్'తగి బైన జా'లిక సబీలా." -- '...నీ నమా'జ్‌లో నీవు చాలా గట్టిగాగానీ, చాలా మెల్లగా

సత్యాన్ని తిరస్కరించకూడదు. పేదరికానికి గురై అసహ నాన్ని వ్యక్తం చేయరాదు. అందువల్లే ఇస్లామ్ మధ్యే మార్గాన్నిసూచిస్తుంది. అల్లాహ్ **ఆదేశం**: "మరియు ఎవరైతే, ఖర్చుచేసేటప్పుడు అనవసర ఖర్చుగాని లేక లోభత్వం గాని చేయకుండా, ఈ రెంటికీ మధ్యస్థంగా ఉంటారో." (సూ. అల్ ఫుర్ఖాన్, **25:67**) అదేవిధంగా ఆరాధనలో కూడా మధ్యే మార్గాన్ని అనుసరించాలి. అల్లాహ్ **ఆదేశం**: "నమాజు బిగ్గరగా గాని, నిశ్శబ్దంగా గానీ కాకుండా మధ్యే మార్గాన్ని అనుసరిస్తూ చదవాలి. ఇస్లామ్ ప్రతి విషయంలో మధ్యేమార్గాన్ని ఆదేశిస్తుంది.??

గానీ పరించక, వాటి మధ్య మార్గాన్ని అవలంబించు.' (సూ. బనీ ఇస్రాయీ'ల్, **17:110**)

ఖుర్ఆన్ లో పుణ్యాత్ముల గుణాలు ఈ విధంగా ఉంటారని పేర్కొనడం జరిగింది. అల్లాహ్ **ఆదేశం**: "మరియు ఎవరైతే, ఖర్చుచేసేటప్పుడు అనవసర ఖర్చుగానీ లేక లోభత్వంగానీ చేయకుండా, ఈ రెండింటి మధ్య మితంగా ఉంటారో." [298] (సూ. అల్ ఫుర్ఖాన్, **25:67**)

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1241 [1] (صحيح) (391/1)

عَنْ أَنَسٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُفْطِرُ مِنَ الشَّهْرِ حَتَّى يُظَنَّ أَنْ لَا يَصُوْمَ مِنْهُ وَيَصُوْمُ حَتَّى يُظَنَّ أَنْ لَا يُفْطِرُ مِنْهُ شَيْئًا وَكَانَ لَا تَشَاءُ أَنْ تَرَاهُ مِنَ اللَّيْلِ مُصَلِّيًا إِلَّا رَأَيْتَهُ وَلَا نَائِمًا إِلَّا رَأَيْتَهُ. رَوَاهُ الْبُخَارِيُّ.

1241. (1) [1/391-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ఒక్కోసారి నెలంతా ఉపవాసాలు పాటించేవారు కాదు, చివరికి మేము ఇక ప్రవక్త (స) ఉపవాసాలు పాటించరని భావించే వాళ్ళం. ఒక్కోసారి ప్రవక్త (స) ఉపవాసాలు పాటించేవారు, చివరికి మేము ఇక ప్రవక్త (స) ఉపవాసాలు మానరు అని భావించే వాళ్ళం. ఒకవేళ మీరు రాత్రివేళ ప్రవక్త (స)ను నమా'జు స్థితిలో చూడాలను కుంటే చూడ గలరు. అదేవి ధంగా ఒకవేళ మీరు ప్రవక్త (స)ను నిద్ర పోతూ ఉండగా చూడాలనుకుంటే చూడగలరు. [299] (బు'ఖారీ)

1242 [2] (متفق عليه) (391/1)

وَعَنْ عَائِشَةَ قَالَتْ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَحَبُّ الْأَعْمَالِ إِلَى اللهِ أَدْوَمُهَا وَإِنْ قَلَّ".

1242. (2) [1/391-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "సత్కార్యాలన్నింటిలో అల్లాహ్‌కు ప్రియమైనది - ఎల్లప్పుడూ చేసేదే, అది ఎంత చిన్నదైనా సరే." (బు'ఖారీ, ముస్లిమ్)

1243 [3] (صحيح) (391/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسل: "خُذُوْا مِنَ الْأَعْمَالِ مَا تُطِيْقُوْنَ. فَإِنَّ اللهَ لَا يَمَلُّ حَتَّى تَمَلُّوْا".

1243. (3) [1/391-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "సత్కార్యాల్లో మీరు చేయగలిగిందాన్నే ఎంచుకోండి. ఎందుకంటే అల్లాహ్ ప్రతిఫలం ఇవ్వటంలో వెనక్కి తగ్గడు. కాని చివరికి మీరు ఆచరిస్తూ అలసిపోతారు అంటే వదలివేస్తారు." [300] (బు'ఖారీ, ముస్లిమ్)

1244 [4] (متفق عليه) (391/1)

وَعَنْ أَنَسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لِيُصَلِّ أَحَدُكُمْ نَشَاطَهُ وَإِذَا فَتَرَ فَلْيَقْعُدْ.

1244. (4) [1/391]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీరు ఉత్సాహంగా ఉన్నంత వరకు, ఆరాధనలో శ్రద్ధ ఉన్నంత వరకు నమా'జు చదవండి. అలసటగా ఉంటే కూర్చోండి. అంటే నమా'జు ఆపివేయండి." [301] (బు'ఖారీ, ముస్లిమ్)

---

298) వివరణ-1240: ఇస్లామ్ ప్రతి విషయంలో మధ్యే మార్గాన్ని ఆదేశిస్తుంది.

299) వివరణ-1241: అంటే ప్రవక్త (స) ఎల్లప్పుడూ నఫిల్ ఉపవాసాలు ఉండటం చేసేవారుకారు. ప్రతినెలలో కొన్ని నఫిల్ ఉపవాసాలు ఉండేవారు. ఒక్కోసారి ఉపవాసం ఉండే వారు కాదు. అదేవిధంగా రాత్రంతా నిద్రపోవడంగాని లేదా రాత్రంతా నమా'జు చేయడంగాని చేసేవారు కాదు. అంటే ఆరాధనల్లో, ఉపవాసంలో కూడా మధ్యేమార్గాన్ని అనుసరించే వారు.

300) వివరణ-1243: అంటే తన శక్తిమేరకు ఎల్లప్పుడూ సత్కార్యాలు చేస్తూ ఉండాలి. ఎందుకంటే అల్లాహ్ ప్రతిఫలం ఇవ్వటంలో వెనుకాడడు. మనమే శక్తికి మించి పనిచేసి అలసిపోతాము, వదలివేస్తాము. అందుకే మధ్యేమార్గాన్ని అనుసరించాలి.

301) వివరణ-1244: ఉత్సాహంగా ఉన్నప్పుడు చేసే ఆరాధనలో భక్తి-శ్రద్ధలు, వినయవిధేయతలు, చిత్తశుద్ధి ఉంటాయి. అలసట ఉన్నా నిద్రముంచుకొస్తున్నా కూర్చుండండి లేదా నిద్రపోండి. నిశ్చింతగా, ఉత్సాహంగా

1245 [5] (متفق عليه) (391/1)

وَعَنْ عَائِشَةَ قَالَتْ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا نَعَسَ أَحَدُكُمْ وَهُوَ يُصَلِّيْ فَلْيَرْقُدْ حَتَّى يَذْهَبَ عَنْهُ النَّوْمُ فَإِنَّ أَحَدَكُمْ إِذَا صَلَّى وَهُوَ نَاعِسٌ لَا يَدْرِيْ لَعَلَّهُ يَسْتَغْفِرُ فَيَسُبَّ نَفْسَهُ".

1245. (5) [1/391-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీలో ఎవరికైనా నమా'జు స్థితిలో నిద్రవస్తే నిద్ర పూర్తయ్యే వరకు నిద్రపోవాలి. ఎందుకంటే నిద్ర లేదా, కునుకు ఉన్నప్పుడు నమా'జు చదివితే ఏమి పలుకు తున్నాడో అతనికి తెలియదు. క్షమాపణ కోరటానికి బదులు తన్ను-తాను దూషించుకోవచ్చు. తన గురించి ప్రార్థించటానికి బదులు తన్ను-తాను శపించుకో వచ్చు. [302] (బు'ఖారీ, ముస్లిమ్)

1246 [6] (صحيح) (391/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ الدِّيْنَ يُسْرٌ وَلَنْ يُّشَادَّ الدِّيْنَ أَحَدٌ إِلَّا غَلَبَهُ فَسَدِّدُوْا وَقَارِبُوْا وَأَبْشِرُوْا وَاسْتَعِيْنُوْا بِالْغَدْوَةِ وَالرَّوْحَةِ وَشَيْءٍ مِنَ الدُّلْجَةِ". رَوَاهُ الْبُخَارِيُّ.

1246. (6) [1/391-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ధర్మం సులువైనది. ధర్మంలో కఠినంగా వ్యవహరించిన వారిపై ధర్మమే ఆధిక్యత పొందు తుంది. కనుక మధ్యేమార్గాన్ని అవలంబించండి. మరియు తమ శక్తిమేరకు పనిచేయండి. ఇంకా తమ ఉత్తీర్ణత పట్ల సంతోషించండి. ఇంకా ఉదయం సాయంత్రం ఇంకా రాత్రి కొంతసేపు అల్లాహ్‌ను సహాయం అర్థించండి." [303] (బు'ఖారీ)

1247 [7] (صحيح) (392/1)

وَعَنْ عُمَرَ رَضِيَ اللهُ عنه قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ نَامَ عَنْ حِزْبِهِ أَوْ عَنْ شَيْءٍ مِّنْهُ فَقَرَأَهُ فِيْمَا بَيْنَ صَلَاةِ الْفَجْرِ وَ صَلَاةِ الظُّهْرِ كُتِبَ لَهُ كَأَنَّمَا قَرَأَهُ مِنَ اللَّيْلِ". رَوَاهُ مُسْلِمٌ.

1247. (7) [1/392-దృఢం]

'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "తన అలవాటు ప్రకారం చేసే ఆరాధనలను మరచి లేదా నిద్రవల్ల వదలి పడుకొని, ఫజ్ర్ మరియు "జుహర్‌ల మధ్య ఆచరిస్తే అతనికి రాత్రి ఆచరించినట్టు పుణ్యం లభిస్తుంది." [304] (ముస్లిమ్)

1248 [8] (صحيح) (392/1)

وَعَنْ عِمْرَانَ بْنِ حُصَيْنٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "صَلِّ قَائِمًا فَإِنْ لَمْ تَسْتَطِعْ فَقَاعِدًا فَإِنْ لَّمْ تَسْتَطِعْ فَعَلَى جَنْبٍ". رَوَاهُ الْبُخَارِيُّ.

1248. (8) [1/392-దృఢం]

ఉన్నప్పుడు నమా'జు చదవండి. అల్లాహ్ **ఆదేశం**: "**ఏమరుపాటులో** ఉన్నప్పుడు నమా'జు చదవకండి." (సూ. అన్నిసా', **4:43**)

302) వివరణ-1245: నిద్ర ముంచుకొస్తున్నప్పుడు మానసికస్థితి సరిగా ఉండదు. నోటి నుండి తప్పుడు పదాలు వెలువడే అవకాశం ఉంది. అందువల్ల దీవెనలకు బదులు శాపాలు వెలువడవచ్చు. అందువల్లే ప్రవక్త (స) నిద్రవచ్చినపుడు నమా'జు చదవరాదని వారించారు.

303) వివరణ-1246: ధర్మంలో ప్రతి విషయం సులభంగానే ఉంది. ఏ ఆచరణ కష్టంగా లేదు. అందు వల్ల ధార్మిక విష యాల్లో శక్తికి మించి ఏ పని చేయకండి. శక్తికి మించి శ్రమిస్తే నిరాశ చెంది సన్యాసుల్లా వదలిపెట్టి కూర్చుండిపోతారు. అదనపు ఆరాధనలను విధుల్లా నిర్వర్తిస్తే, అలసి వాటిని ఆచరించ లేక ఉండి పోతారు. అంటే ధర్మం మిమ్మల్ని అధిగమించినట్టే. కాబట్టి మధ్యేమార్గాన్ని అనుసరించండి. అల్లాహ్(త) సాన్నిహిత్యాన్ని పొందేపనిని చేయండి. శక్తికి తగ్గపని చేయండి. ఇన్‌షా' అల్లాహ్ మీకు స్వర్గం లభిస్తుంది. దాని వల్ల మీరు సంతోషిస్తారు. ఉదయం, సాయంత్రం ఆరా ధించండి, రాత్రి చివరి భాగంలో కూడా దాని వల్ల మీ స్థానాలు ఉన్నతం అవుతాయి.

304) వివరణ-1247: అంటే రాత్రి తహజ్జుద్ చదివే అలవాటు ఉండి, నిద్రవల్ల లేవలేకపోయి, లేదా ఖుర్‌ఆన్ చదివే అలవాటు ఉండి లేవలేక పోయిన వారు ఫజ్ర్ మరియు "జుహ్ర్‌ల మధ్య వాటిని ఆచరిస్తే, రాత్రి చదివినంత ప్రతిఫలం లభిస్తుంది.

'ఇమ్రాన్ బిన్ 'హు'సైన్(ర) కథనం: ప్రవక్త(స) ప్రవచనం, "ఒకవేళ నిలబడి నమా'జు చదవగలిగితే నిలబడి నమా'జు చదవండి. ఒకవేళ నిలబడి నమా'జు చదవలేకపోతే కూర్చొని నమా'జు చదవండి. ఒకవేళ కూర్చొని కూడా నమా'జు చదవలేకపోతే పరుండి నమా'జ్ చదవండి." (బు'ఖారీ)

1249 [9] (صحيح) (392/1)

وَعَنْ عِمْرَانَ بْنِ حُصَيْنٍ: أَنَّهُ سَأَلَ النَّبِيَّ صلى الله عليه وسلم عَنْ صَلَاةِ الرَّجُلِ قَاعِدًا. قَالَ: "إِنْ صَلَّى قَائِمًا فَهُوَ أَفْضَلُ وَمَنْ صَلَّى قَاعِدًا فَلَهُ نِصْفُ أَجْرِ الْقَائِمِ وَمَنْ صَلَّى نَائِمًا فَلَهُ نِصْفُ أَجْرِ الْقَاعِدِ". رَوَاهُ الْبُخَارِيُّ.

1249. (9) [1/392-దృఢం]

'ఇమ్రాన్ బిన్ 'హు'సైన్ (ర) కథనం: ప్రవక్త (స)ను కూర్చొని నమా'జు చదవటాన్ని గురించి ప్రశ్నించాను. దానికి ప్రవక్త (స) ఒకవేళ నిలబడి చదివితే మంచిది. ఒకవేళ కూర్చొని చదివితే సగం పుణ్యం లభిస్తుంది. ఒకవేళ పరుండి నమా'జు చదివితే కూర్చొని చదివిన దానిలో సగం పుణ్యం లభిస్తుంది అని అన్నారు. [305] (బు'ఖారీ)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1250 [10] (ضعيف) (392/1)

عَنْ أَبِيْ أُمَامَةَ قَالَ: سَمِعْتُ النَّبِيَّ صلى الله عليه وسلم يَقُوْلُ: "مَنْ أَوَى إِلَى فِرَاشِهِ طَاهِرًا وَذَكَرَ اللهَ حَتَّى يُدْرِكَهُ النُّعَاسُ لَمْ يَتَقَلَّبْ سَاعَةً مِّنَ اللَّيْلِ يَسْأَلُ اللهَ فِيْهَا خَيْرًا مِّنْ خَيْرِ الدُّنْيَا وَالْآخِرَةِ إِلَّا أَعْطَاهُ إِيَّاهُ". ذَكَرَهُ النَّوَوِيُّ فِيْ كِتَابِ الْأَذْكَارِ بِرِوَايَةِ ابْنِ السُّنِّيِّ.

1250. (10) [1/392-బలహీనం]

అబూ ఉమామ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "ఎవరైనా వు'దూ చేసి తన పడకపైకి వచ్చి నిద్రవచ్చే వరకు దైవాన్ని స్మరించితే, రాత్రి ఎప్పుడైనా ప్రక్కమారి అల్లాహ్ (త)ను ఏది కోరినా అల్లాహ్(త) అతనికి తప్పకుండా ప్రసాదిస్తాడు." (ఇబ్నుస్సున్నీ)

1251 [11] (صحيح) (392/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُوْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "عَجِبَ رَبُّنَا مِنْ رَّجُلَيْنِ رَجُلٌ ثَارَ عَنْ وِّطَائِهِ وَلِحَافِهِ مِنْ بَيْنِ حِبِّهِ وَأَهْلِهِ إِلَى صَلَاتِهِ. فَيَقُوْلُ اللهُ لِمَلَائِكَتِهِ: انْظُرُوْا إِلَى عَبْدِيْ ثَارَ عَنْ فِرَاشِهِ وَوِطَائِهِ مِنْ بَيْنِ حِبِّهِ وَأَهْلِهِ إِلَى صَلَاتِهِ رَغْبَةً فِيْمَا عِنْدِيْ وَشَفَقًا مِمَّا عِنْدِيْ. وَرَجُلٌ غَزَا فِيْ سَبِيْلِ اللهِ فَانْهَزَمَ مَعَ أَصْحَابِهِ فَعَلِمَ مَا عَلَيْهِ فِي الْانْهِزَامِ وَمَا لَهُ فِي الرُّجُوْعِ فَرَجَعَ حَتَّى أُهْرِيْقَ دَمُهُ. فَيَقُوْلُ اللهُ لِمَلَائِكَتِهِ: انْظُرُوْا إِلَى عَبْدِيْ رَجَعَ رَغْبَةً فِيْمَا عِنْدِيْ وَشَفَقًا مِمَّا عِنْدِيْ حَتَّى أُهْرِيْقَ دَمُهُ". رَوَاهُ فِيْ شَرْحِ السُّنَّةِ.

1251. (11) [1/392-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మన ప్రభువు ఇద్దరు వ్యక్తుల పట్ల సంతోషిస్తాడు. **1.** తన మెత్తనిపడక, తనకు ప్రియమైన భార్యను వదలి తహజ్జుద్ నమా'జు కోసం లేచి నమా'జు చదివేవాడు. అల్లాహ్ దైవదూతలతో నా ఈ దాసుణ్ణి చూడండి, కేవలం నమా'జు కోసం తన మెత్తని పడక, తన ప్రీతికరమైన భార్యా-బిడ్డలను వదలి నా వద్ద ఉన్న అనుగ్రహాలను పొందే సంతోషంలో, నా శిక్షకు భయపడుతూ నిలబడి నమా'జు చదువుతున్నాడు, అని అంటాడు. 2వ వ్యక్తి దైవమార్గంలో పోరాడుతూ తన మిత్రులతో పాటు ఓడిపోయి, పారిపోవడంలో ఉన్న పాపాన్ని గురించి ఆలోచించి, తిరిగి వచ్చి మళ్ళీ పోరాడటంలో గల పుణ్యాన్ని గురించి ఆలోచించి తిరిగి శత్రువులతో పోరాడుతూ వీరమరణం పొందుతాడు. అల్లాహ్ (త) దైవదూతలతో నా ఈ దాసుణ్ణి చూడండి, నా దగ్గరున్న స్వర్గం పొందటానికి, నా దగ్గరున్న నరకశిక్షకు భయపడి తన రక్తాన్ని చిందించి వీరమరణం పొందాడు,' అని అంటాడు." (షర్'హుస్సున్నహ్)

అంటే తహజ్జుద్ నమా'జు చదివేవారి పట్ల, దైవమార్గంలో వీరమరణం పొందినవారి పట్ల అల్లాహ్ చాలా సంతోషిస్తాడు.

---

305) వివరణ-1249: అంటే నఫిల్ నమా'జు నిలబడి చదివితే పుణ్యం పూర్తిగా లభిస్తుంది. **శక్తి ఉండి కూడా** కూర్చొని చదివితే సగం పుణ్యం లభిస్తుంది. అదేవిధంగా అకారణంగా పరుండి చదివితే, కూర్చొని చదివిన దానికి సగం పుణ్యం లభిస్తుంది.

మూడవ విభాగం الْفَصْلُ الثَّالِثُ

1252 [12] (صحيح) (393/1)

عَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرٍو قَالَ: حُدِّثْتُ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ: "صَلَاةُ الرَّجُلِ قَاعِدًا نِصْفُ الصَّلَاةِ". قَالَ: فَأَتَيْتُهُ فَوَجَدْتُهُ يُصَلِّيْ جَالِسًا فَوَضَعْتُ يَدِيْ عَلَى رَأْسِهِ. فَقَالَ: "مَالَكَ يَا عَبْدَ اللهِ بْنِ عَمْرٍو؟" قُلْتُ: حُدِّثْتُ يَا رَسُوْلَ اللهِ أَنَّكَ قُلْتَ: "صَلَاةُ الرَّجُلِ قَاعِدًا عَلَى نِصْفِ الصَّلَاةِ". وَأَنْتَ تُصَلِّيْ قَاعِدًا قَالَ: "أَجَلْ وَلَكِنِّيْ لَسْتُ كَأَحَدٍ مِّنْكُمْ". رَوَاهُ مُسْلِمٌ.

1252. (12) [1/393-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'అమ్ర్ (ర) కథనం: నాకు ఇలా తెలియ పరచటం జరిగింది: ప్రవక్త (స) ప్రవచనం, "శక్తి ఉండి కూడా, అకారణంగా కూర్చొని నమా'జు చదివితే, సగం పుణ్యం లభిస్తుంది." నేను ఒకసారి ప్రవక్త (స) వద్దకు వెళ్ళాను. అప్పుడు ప్రవక్త (స) కూర్చొని నమా'జు చదువు తున్నారు. ఆశ్చర్యంగా నేను ప్రవక్త (స) తలపై చేయి పెట్టాను. దానికి ప్రవక్త (స), 'ఓ 'అబ్దుల్లాహ్ బిన్ 'అమ్ర్! ఏం చేస్తున్నావు,' అని అడిగారు. దానికి నేను, "ఓ ప్రవక్తా! మీ 'హదీసు', కూర్చొని చదివితే సగం పుణ్యం లభిస్తుందని నాకు తెలియపర్చటం జరిగింది. మరి మీరు కూర్చొని చదువుతున్నారు," అని విన్నవించుకున్నాను. దానికి ప్రవక్త (స) 'అవును, నిజమే కాని నేను మీలాంటివాణ్ణి కాను' అని అన్నారు. [306] (ముస్లిమ్)

1253 [13] (صحيح) (393/1)

وَعَنْ سَالِمِ بْنِ أَبِيْ الْجَعْدِ قَالَ: قَالَ رَجُلٌ مِّنْ خُزَاعَةَ: لَيْتَنِيْ صَلَّيْتُ فَاسْتَرَحْتُ فَكَأَنَّهُمْ عَابُوْا ذَلِكَ عَلَيْهِ فَقَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "أَقِمِ الصَّلَاةَ يَا بِلَالُ أَرِحْنَا بِهَا". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1253. (13) [1/393-దృఢం]

సాలిమ్ బిన్ అబిల్ జ'అద్ (ర) కథనం: 'ఖు'జా'అ తెగకు చెందిన ఒక వ్యక్తి, 'నేను నమా'జు చదివితే, ఎంతో సుఖంగా ఉంటుంది' అని అన్నాడు. ప్రజలు అది విని చివాట్లు పెట్టసాగారు. అప్పుడావ్యక్తి నేను ప్రవక్త (స)ను, "ఓ బిలాల్! నీవు తక్‌బీర్ పలికితే నేను నమా'జు చదివి శాంతి సుఖాలను పొందుతాను. ఎందుకంటే నాకు నమా'జు ద్వారా సుఖం ప్రాప్తిస్తుంది" అని పలకటం విన్నాను అని అన్నాడు. (అబూ దావూద్)

=====

35-بَابُ الْوِتْرِ

35. విత్ర్ నమా'జు

విత్ర్ అంటే **బేసి సంఖ్య** రకాతులను అంటారు. ఉదా: 1, 3, 5, 7, 9. దీన్ని నమా'జులన్నీ చదివిన తర్వాత చదవాలి. దీన్ని రాత్రి చివరి భాగంలో ఆచరించటం ఉత్తమం. అప్పుడు లేవలేమని భయం ఉన్నవారు ఇషా విధి, సున్నతుల తర్వాత చదువుకో వచ్చును. రాత్రి చదవలేనివారు ఫజ్ర్‌కు ముందు చదువుకోవాలి. దీన్ని గురించి ప్రత్యేకంగా బోధించడం జరిగింది. అకారణంగా దీన్ని వదలకూడదు. ఇది **సున్నతి ముఅ'క్కదహ్**. ఇది తప్పనిసరి (విధి) కాదు. విత్ర్ 1 లేదా 3 లేదా 5 లేదా 7 లేదా 9 రకాతులు చదవాలి. ఒక్కోసారి 1, ఒక్కోసారి 3, ఒక్కోసారి 5, ఒక్కోసారి 7 చదవాలి. **3 లేదా 5 రకాత్‌లు ఒకే సలామ్‌తో చదవాలి**. 7 లేదా 9 చదివితే 1 రకాత్ మిగిల్చి రెండేసి రకా'త్‌ల తర్వాత కూర్చొని చివరగా ఒక రకా'త్ చదివి సలామ్ పలకాలి. వీటన్నిటిలో చివరి రకా'త్‌లో రుకూ తర్వాత రెండు చేతులను ఎత్తి **దు'ఆయె ఖునూత్** చదవాలి.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1254 [1] (متفق عليه) (394/1)

عَنِ ابْنِ عُمَرَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "صَلَاةُ اللَّيْلِ مَثْنَى مَثْنَى فَإِذَا خَشِيَ أَحَدُكُمُ الصُّبْحَ صَلَّى رَكْعَةً وَاحِدَةً تُوْتِرُ لَهُ مَا قَدْ صَلَّى".

1254. (1) [1/393-ఏకీభవితం]

ఇబ్నె'ఉమర్ (ర) కథనం: ప్రవక్త(స) ప్రవచనం, "రాత్రి నమా'జు రెండేసి రకాతులు. మీలో ఎవరైనా

---

306) వివరణ-1252: అకారణంగా కూర్చొని చదివితే సగం పుణ్యం లభిస్తుంది. కాని ప్రవక్త (స)కు పూర్తి పుణ్యం లభిస్తుంది. ఇది ప్రవక్త (స) ప్రత్యేకతల్లో ఒకటి.

ఉదయం అవబోతుందని ఆందోళనచెందితే **1** రకా'త్ చదువుకోవాలి. అంతకుముందు చదివిన నమా'జును అది బేసిగావిత్ర్‌గా మార్చివేస్తుంది. [307] (బు'ఖారీ, ముస్లిమ్)

1255 [2] (صحيح) (394/1)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلْوِتْرُ رَكْعَةٌ مِّنْ آخِرِ اللَّيْلِ". رَوَاهُ مُسْلِمٌ.

1255. (2) [1/394-దృఢం]

ఇబ్నె 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "రాత్రి చివరి భాగంలో విత్ర్ ఒక రకా'త్." (ముస్లిమ్)

1256 [3] (متفق عليه) (394/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُصَلِّيْ مِنَ اللَّيْلِ ثَلَاثَ عَشَرَةَ رَكْعَةً يُوْتِرُ مِنْ ذَلِكَ بِخَمْسٍ لَّا يَجْلِسُ فِيْ شَيْءٍ إِلَّا فِيْ آخِرِهَا".

1256. (3) [1/394-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) రాత్రి **13** రకా'తులు చదివేవారు. వీటిలో విత్ర్ **5** రక'అత్‌లు ఉండేవి. వీటిలో కేవలం చివరి రకాత్‌లో కూర్చునే వారు. [308] (బు'ఖారీ, ముస్లిమ్)

1257 [4] (صحيح) (394/1)

وعَنْ سَعْدِ بْنِ هَشَّامٍ قَالَ: انْطَلَقْتُ إِلَى عَائِشَةَ فَقُلْتُ يَا أُمَّ الْمُؤْمِنِيْنَ أَنْبِئِيْنِيْ عَنْ خُلُقِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم قَالَتْ: أَلَسْتَ تَقْرَأُ الْقُرْآنَ؟ قُلْتُ: بَلَى. قَالَتْ: فَإِنَّ خُلُقَ نَبِيِّ الله صلى الله عليه وسلم كَانَ الْقُرْآنُ. قُلْتُ: يَا أُمَّ الْمُؤْمِنِيْنَ أَنْبِئِيْنِيْ عَنْ وِتْرِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. فَقَالَتْ: كُنَّا نُعِدُّ لَهُ سِوَاكَهُ وَطَهُوْرَهُ فَيَبْعَثُهُ اللهُ مَا شَاءَ أَنْ يَّبْعَثَهُ مِنَ اللَّيْلِ فَيَتَسَوَّكُ وَيَتَوَضَّأُ وَيُصَلِّيْ تِسْعَ رَكَعَاتٍ لَا يَجْلِسُ فِيْهَا إِلَّا فِيْ الثَّامِنَةِ فَيَذْكُرُ اللهَ وَيَحْمَدُهُ وَيَدْعُوْهُ ثُمَّ يَنْهَضُ وَلَا يُسَلِّمُ فَيُصَلِّي التَّاسِعَةَ ثُمَّ يَقْعُدُ فَيَذْكُرُ اللهَ وَيَحْمَدُهُ وَيَدْعُوْهُ. ثُمَّ يُسَلِّمُ تَسْلِيْمًا يُسْمِعُنَا ثُمَّ يُصَلِّيْ رَكْعَتَيْنِ بَعْدَمَا يُسَلِّمُ وَهُوَ قَاعِدٌ فَتِلْكَ إِحْدَى عَشَرَةَ رَكْعَةً. يَابُنَيَّ فَلَمَّا أَسَنَّ صلى الله عليه وسلم وَأَخَذَ اللَّحْمَ أَوْتَرَ بِسَبْعٍ وَصَنَعَ فِيْ الرَّكْعَتَيْنِ مِثْلَ صَنِيْعِهِ فِيْ الْأُوْلَى فَتِلْكَ تِسْعٌ. يَا بُنَيَّ وَكَانَ نَبِيُّ الله صلى الله عليه وسلم إِذَا صَلَّى صَلَاةً أَحَبَّ أَنْ يُّدَاوِمَ عَلَيْهَا وَكَانَ إِذَا غَلَبَهُ نَوْمٌ أَوْ وَجَعٌ عَنْ قِيَامِ اللَّيْلِ صَلَّى مِنَ النَّهَارِ ثِنْتَيْ عَشَرَةَ رَكْعَةً وَلَا أَعْلَمُ نَبِيَّ اللهِ صلى الله عليه وسلم قَرَأَ الْقُرْآنَ كُلَّهُ فِيْ لَيْلَةٍ. وَلَا صَلَّى لَيْلَةٍ إِلَى الصُّبْحِ. وَلَا صَامَ شَهْرًا كَامِلًا غَيْرَ رَمَضَانَ. رَوَاهُ مُسْلِمٌ.

1257. (4) [1/394-దృఢం]

స'అద్ బిన్ హిషామ్ (ర) కథనం: నేను 'ఆయి'షహ్ (ర) వద్దకు వెళ్ళాను. ఓ విశ్వాసుల మాతృ మూర్తి! ప్రవక్త(స) సద్గుణాల గురించి వివరించండి, అని విన్నవించుకున్నాను. దానికి 'ఆయి'షహ్ (ర), 'నీవు ఖుర్ఆన్ చదవలేదా?' అని అడిగారు. నేను 'అవును, చదివాను' అని అన్నాను. దానికి 'ఆయి'షహ్ (ర), 'ప్రవక్త (స) సద్గుణాలు ఖుర్ఆన్‌లో ఉన్నాయి' అని అన్నారు. అంటే, ఖుర్ఆన్‌లో ఉన్న సద్గుణా లన్నింటినీ ప్రవక్త (స) ఆచరించేవారు. 'ప్రవక్త (స) సద్గుణాలను చూడాలనుకుంటే, ఖుర్ఆన్ అద్దంలో చూడండి' అని అన్నారు. దానికి నేను, 'ఓ మాతృ మూర్తి! ప్రవక్త (స) విత్ర్ నమా'జు ఎలా చదివేవారో తెలుపండి' అని విన్నవించుకున్నాను. దానికి 'ఆయి'షహ్ (ర) 'మేము ప్రవక్త (స) కోసం వు'దూ నీటిని, మిస్వాక్‌ను సిద్ధం చేసి ప్రవక్త (స) పడక వద్ద ఉంచేవాళ్ళం. అల్లాహ్(త) లేపినపుడు ప్రవక్త (స) మేల్కొని, మిస్వాక్ చేసి, వు'దూ చేసి 9 రకా'తులు నమా'జు చదువుతారు. వాటిలో కేవలం 8 రకా'త్‌ల తర్వాత తషహ్హుద్‌లో కూర్చుంటారు. ధైవాన్ని స్మరిస్తారు. స్తోత్రం చేస్తారు, ఇంకా దు'ఆ చేస్తారు. సలామ్ పలకకుండా లేచి నిలబడతారు. 9వ ర'కాత్ చదివి కూర్చుంటారు. అల్లాహ్‌ను స్మరిస్తారు. ఆయన్ను స్తోత్రం చేస్తారు, దు'ఆ చేస్తారు. ఆ

307) వివరణ-1254: రాత్రి పూట నఫిల్ నమా'జులను **రెండేసి రకా'త్‌లుగా** చదవాలి. ఒకే సలామ్‌తో 4 రకా'త్‌లు చదివినా చదవవచ్చును. ఈ 'హదీసు' ద్వారా విత్ర్ కనిష్ట రకా'త్ **1** అని తెలిసింది. ఆ ఒక్క రకా'త్ చదవడం వల్ల అంతకు ముందు చదివిన నమా'జులన్నీ బేసి సంఖ్యలో మారిపోతాయి.

308) వివరణ-1256: అంటే **8** రక'అత్‌లు తహజ్జుద్ నమా'జు, **5** రక'అత్‌లు విత్ర్ నమా'జు చదివేవారు. దీని ద్వారా విత్ర్ నమా'జు 5 రకా'తులు కూడా చదవవచ్చని తెలిసింది. 5 రకా'తుల్లో చివరి రక'అతుల్లో కూర్చోవాలి. **మధ్య కూర్చో కూడదు.**

తరువాత సలామ్ పలుకుతారు. దాన్ని మేము వినే వాళ్ళం. అంటే బిగ్గరగానూ, మెల్లగానూ కాకుండా పలికేవారు. మేము ఆయన ప్రక్కనే ఉంటాము. అందువల్ల ప్రవక్త (స) సలామ్ ను వినగలిగే వాళ్ళం. సలామ్ పలికిన తరువాత రెండు రక'అతులు కూర్చొని చదివేవారు. ఓ నా కుమారా ఇవన్నీ 11 రకాతులు అయ్యాయి.

ఆ తరువాత ప్రవక్త (స) వయస్సు పెరిగి, వృద్ధాప్యానికి చేరుకుని, శరీరం బరువెక్కిన తరువాత విత్ర్ 7 రక'అతులు మాత్రమే చదివేవారు. అలవాటు ప్రకారం 2 రక'అత్‌లు సలామ్ తరువాత కూర్చొని చదివేవారు. ఓ అబ్బాయి, ఇవన్నీ 9 రక'అత్‌లు అయ్యాయి. ప్రవక్త (స) నఫిల్ నమా'జు చదివితే దాన్ని ఎల్లప్పుడూ పాటించటాన్ని ఉత్సాహం చూపేవారు. ఒకవేళ నిద్రవల్ల లేదా అనారోగ్యం వల్ల లేదా శారీరక నొప్పివల్ల తహజ్జుద్ చదవలేని పక్షంలో **పగలు 12 రకాతులు చదువుకునే** వారు. ఇంకా ఒక్క రాత్రిలోనే ప్రవక్త (స) మొత్తం ఖుర్ఆన్ చదివినట్టు, రాత్రంతా ఉదయం వరకు నమా'జు చదివినట్టు, రమ'దాన్ తప్ప ఇతర దినాల్లో అన్ని రోజులు ఉపవాసం ఉన్నట్టు నాకు తెలియదు,' అని సమాధానం ఇచ్చారు. [309] (ముస్లిమ్)

1258 [5] (صحيح) (395/1)

وَعَنِ ابْنِ عُمَرَ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "اجْعَلُوْا آخِرَ صَلَاتِكُمْ بِاللَّيْلِ وِتْرًا". رَوَاهُ مُسْلِمٌ.

1258. (5) [1/395-దృఢం]

ఇబ్నె 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "రాత్రి నమా'జుల్లో విత్ర్‌ను చివరి నమా'జుగా చేసుకోండి. అంటే విత్ర్‌ను అన్నిటికంటే చివరిలో ఆచరించాలి." [310] (ముస్లిమ్)

1259 [6] (صحيح) (395/1)

وَعَنِ ابْنِ عُمَرَ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "بَادِرُوْا الصُّبْحَ بِالْوِتْرِ". رَوَاهُ مُسْلِمٌ.

1259. (6) [1/395-దృఢం]

ఇబ్నె 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఉదయం అవకముందే విత్ర్ చదువుకోండి." [311] (ముస్లిమ్)

1260 [7] (صحيح) (395/1)

وَعَنْ جَابِرٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ خَافَ أَنْ لَا يَقُوْمَ مِنْ آخِرِ اللَّيْلِ فَلْيُوْتِرْ أَوَّلَهُ وَمَنْ طَمِعَ أَنْ يَقُوْمَ آخِرَهُ فَلْيُوْتِرْ آخِرَ اللَّيْلِ فَإِنَّ صَلَاةَ آخِرَ اللَّيْلِ مَشْهُوْدَةٌ وَذَلِكَ أَفْضَلُ". رَوَاهُ مُسْلِمٌ.

1260. (7) [1/395-దృఢం]

---

309) వివరణ-1257: ఖియామల్-లైల్‌ను విత్ర్ అని కూడా అంటారు. ఈ 'హదీసు'లో ముందు 9 రకా'త్‌ల గురించి ప్రస్తావించబడింది. ఇందులో నిరంతరం **8** రక'అతులు ఉన్నాయి. మధ్యలో ఎక్కడా ఖ'అదహ్ లేదు. ప్రవక్త (స) 8 రకా'తుల తర్వాత కూర్చున్నారు. అత్త'హియ్యాతు చదివి నిలబడ్డారు. 9 రక'అతులు అయ్యాయి. ఎవరైనా ఇలాగ చదవాలనుకుంటే, చదవ గలరు. ఆ తరువాత ప్రవక్త (స) **2** రక'అత్‌లు **నఫిల్** నమా'జు కూర్చొనిచదివారు. అంటే విత్ర్ తరువాత కూడా నమా'జు చదవవచ్చును. కొన్ని ఉల్లేఖనాల్లో విత్ర్‌ను చివరి నమా'జుగా చేయమని ఆదేశించడం జరిగింది. అంటే విత్ర్‌ను చివరిలో చదవాలి. అదేవిధంగా ఒకవేళ రాత్రి తహజ్జుద్ నమా'జు చదవలేకపోతే, పగలు చదువుకోవాలి. అదేవిధంగా ఒక్కరాత్రిలో ఖుర్ఆన్ పూర్తి చేయడం ప్రవక్త (స) సాంప్రదాయానికి వ్యతిరేకం. అదే విధంగా రాత్రంతా మేల్కొని ఆరాధన చేయటం కూడా ప్రవక్త (స) సాంప్రదాయానికి వ్యతిరేకం. అదేవిధంగా రమ'దాన్ నెల తప్ప ఇతర నెలల్లో నెలంతా నఫిల్ ఉపవాసాలు పాటించటం ప్రవక్త సాంప్రదాయానికి వ్యతిరేకం.

310) వివరణ-1258: అంటే అభిలషణీయంగా ఆదేశించడం జరిగింది. తప్పని సరి అని కాదు.

311) వివరణ-1259: విత్ర్ అసలు సమయం 'ఇషా' తరువాత నుండి ఉషోదయం కాలం వరకు ఉంటుంది. కనుక ఉషోదయ కాలం ప్రారంభం అయితే విత్ర్ సమయం అయిపోతుంది. తప్పిపోయిన దాన్ని తరువాత చదువు కోవచ్చును.

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఎవరైనా రాత్రి చివరి భాగంలో లేవలేమని భయంగా ఉంటే, 'ఇషా' తరువాత రాత్రి ప్రారంభంలోనే విత్ర్ చదువుకోవాలి. రాత్రి చివరి భాగంలో లేవగలిగే వారు. విత్ర్‌ను రాత్రి చివరి భాగంలో చదువుకోవాలి. ఎందుకంటే రాత్రి చివరిభాగంలో శుభ-కారుణ్యాల దైవదూతలు అవతరిస్తారు. అంటే విత్ర్‌ను రాత్రి చివరి భాగంలో చదవటమే ఉత్తమం." (ముస్లిమ్)

1261 [8] (متفق عليه) (395/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: مِنْ كُلِّ اللَّيْلِ أَوْتَرَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم مِنْ أَوَّلِ اللَّيْلِ وَأَوْسَطِهِ وَآخِرِهِ وَانْتَهَى وِتْرُهُ إِلَى السَّحَرِ.

1261. (8) [1/395-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) విత్ర్‌ను రాత్రి ప్రతి భాగంలో చదివారు. ప్రారంభంలో, మధ్యలో, చివరిలో. ప్రవక్త (స) ఉషోదయ కాలం ప్రారంభం వరకు ఎప్పుడైనా చదివే వారు. (బు'ఖారీ, ముస్లిమ్)

1262 [9] (متفق عليه) (395/1)

وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: أَوْصَانِيْ خَلِيْلِيْ بِثَلَاثٍ: صِيَامِ ثَلَاثَةِ أَيَّامٍ مِّنْ كُلِّ شَهْرٍ وَرَكْعَتَيِ الضُّحَى وَأَنْ أُوْتِرَ قَبْلَ أَنْ أَنَامَ.

1262. (9) [1/395-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: నాకు నా ప్రియ ప్రవక్త (స) ఈ మూడు విషయాల గురించి హితబోధ చేశారు. 1. ప్రతి నెలలో **3** ఉపవాసాలు పాటించు. 2. మిట్టమధ్యాహ్నానికి ముందు **2** రకాతులు (చాష్ట్) చదువుతూ ఉండు. 3. నిద్రపోవడానికి ముందు విత్ర్ నమా'జును చదువుకుంటూ ఉండు. [312] (బు'ఖారీ, ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1263 [10] (صحيح) (396/1)

عَنْ غُضَيْفِ بْنِ الْحَارِثِ قَالَ: قُلْتُ لِعَائِشَةَ: أَرَأَيْتِ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم كَانَ يَغْتَسِلُ مِنَ الْجَنَابَةِ فِيْ أَوَّلِ اللَّيْلِ أَمْ فِيْ آخِرِهِ؟ قَالَتْ: رُبَّمَا اغْتَسَلَ فِيْ أَوَّلِ اللَّيْلِ وَرُبَّمَا اغْتَسَلَ فِيْ آخِرِهِ قُلْتُ: اللهُ أَكْبَرُ اَلْحَمْدُ لِلهِ الَّذِيْ جَعَلَ فِي الْأَمْرِ سَعَةً قُلْتُ: كَانَ يُوْتِرُ أَوَّلَ اللَّيْلِ أَمْ فِيْ آخِرِهِ؟ قَالَتْ: رُبَّمَا أَوْتَرَ فِيْ أَوَّلِ اللَّيْلِ وَرُبَّمَا أَوْتَرَ فِيْ آخِرِهِ. قُلْتُ: اللهُ أَكْبَرُ اَلْحَمْدُ لِلهِ الَّذِيْ جَعَلَ فِي الْأَمْرِ سَعَةً قُلْتُ: كَانَ يَجْهَرُ بِالْقِرَاءَةِ أَمْ يَخْفِتُ؟ قَالَتْ: رُبَّمَا جَهَرَ بِهِ وَرُبَّمَا خَفَتَ قُلْتُ: اللهُ أَكْبَرُ الْحَمْدُ للهِ الَّذِيْ جَعَلَ فِي الْأَمْرِ سَعَةً. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَرَوَى ابْنُ مَاجَهُ اَلْفَصْلُ الْأَخِيْرَ.

1263. (10) [1/396-దృఢం]

గు'ధైఫ్ బిన్ 'హారిస్ (ర) కథనం: నేను 'ఆయి'షహ్ (ర) ను ప్రవక్త (స) జనాబత్ 'గుసుల్ అంటే లైంగిక స్నానం, రాత్రి ప్రారంభం లో చేసేవారా లేక రాత్రి చివరి భాగంలో చేసేవారా అని అడిగాను. దానికి ఆమె ప్రవక్త (స) జనాబత్ స్నానం ఒక్కోసారి రాత్రి ప్రారంభంలో చేసేవారు, ఒక్కోసారి రాత్రి చివరి భాగంలో చేసేవారు అని సమాధానం ఇచ్చారు. దానికి నేను "అల్లాహ్ చాలా గొప్పవాడు, స్తోత్రాలన్నీ అల్లాహ్ కొరకే. ఆయన ఇందులో విశాలత పొందుపరిచాడు. ఆ తరువాత నేను ప్రవక్త (స) 'విత్ర్ నమా'జును రాత్రి చివరి భాగంలో చదివేవారా లేక రాత్రి ప్రారంభంలో చదివేవారా' అని అడిగాను. దానికి ఆమె 'ఒక్కోసారి ప్రారంభంలో, ఒక్కోసారి చివరిలో చదివేవారు' అని అన్నారు. నేను సంతోషం పట్టలేక 'అల్లాహు అక్బర్ స్తోత్రాలన్నీ అల్లాహ్ కొరకే, ఆయన ధార్మిక విషయాల్లో విశాలత ఉంచాడు', అని అన్నాను. ఆ తరువాత నేను 'ప్రవక్త (స) తన తహజ్జుద్ నమా'జులో ఖుర్ఆన్ పఠనం బిగ్గరగా చేసేవారా లేక మెల్లగా చేసేవారా' అని అడిగాను. దానికి ఆమె 'ఒక్కోసారి

---

312) వివరణ-1262: అబూ హురైరహ్ (ర) ప్రవక్త (స) అనుచరుల్లో ప్రముఖ అనుచరులు. రాత్రి పగలు ఖుర్ఆన్, 'హదీసు'లను అభ్యసించి కంటస్తం చేసుకునే వారు. ప్రవక్త (స) ఈ మూడు విషయాలను గురించి ప్రత్యేకంగా బోధించారు. '1. ప్రతి నెల వెన్నెల రాత్రుల 3 ఉపవాసాలు పాటిస్తూ ఉండు. 2. 2 రకాతుల చాష్ట్ నమా'జు ఆచరిస్తూ ఉండు. 3. రాత్రి ప్రారంభంలో విత్ర్ చదువుకో. ఎందుకంటే రాత్రిపూట 'హదీసు'లు అభ్యసించటంలో నిమగ్నమయి ఉండటం వల్ల, రాత్రి చివరి భాగంలో లేవటం కష్టం. అందువల్ల ప్రారంభంలోనే చదువుకో,' అని ఉపదేశించారు.

బిగ్గరగా, ఒక్కోసారి మెల్లగా చేసేవారు' అని అన్నారు. అప్పుడు నేను మళ్ళీ 'అల్లాహ్‌యే గొప్పవాడు, స్తోత్రాలన్నీ ఆయనకే, ఆయనే కర్మల్లో విశాలత పొందుపరిచాడు' అని అన్నాను. (అబూ దావూద్, ఇబ్నె మాజహ్)

1264 [11] (صحيح) (396/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ أَبِيْ قَيْسٍ قَالَ: سَأَلْتُ عَائِشَةَ: بِكَمْ كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُوْتِرُ؟ قَالَتْ: كَانَ يُوْتِرُ بِأَرْبَعٍ وَثَلَاثَ وَّسِتٍّ وَثَلَاثٍ وَّثَمَانٍ وَثَلَاثٍ وَّعَشَرٍ وَّثَلَاثٍ وَلَمْ يَكُنْ يُوْتِرُ بِأَنْقَصَ مِنْ سَبْعٍ وَلَا بِأَكْثَرَ مِنْ ثَلَاثَ عَشَرَةَ. رَوَاهُ أَبُوْ دَاوُدَ .

1264. (11) [1/396-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ అబీ ఖైస్ (ర) కథనం: నేను 'ఆయి'షహ్ (ర)ను "ప్రవక్త (స) విత్ర్ నమా'జు ఎన్ని రకా'తులు చదివే వారు' అని అడిగాను. దానికి ఆమె '4+3 అంటే 7; 6+3 అంటే 9; 8+3 అంటే 11; 10+3 అంటే 13 రకా'తులు అని; ఇంకా ప్రవక్త (స) **7** కంటే తక్కువ **13** రకా'తుల కంటే ఎక్కువ ఎన్నడూ చదవనే లేదు" అని అన్నారు. [313] (అబూ దావూద్)

1265 [12] (صحيح) (396/1)

وَعَنْ أَبِيْ أَيُّوْبَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلْوِتْرُ حَقٌّ عَلَى كُلِّ مُسْلِمٍ فَمَنْ أَحَبَّ أَنْ يُّوْتِرَ بِخَمْسٍ فَلْيَفْعَلْ وَمَنْ أَحَبَّ أَنْ يُّوْتِرَ بِثَلَاثٍ فَلْيَفْعَلْ وَمَنْ أَحَبَّ أَنْ يُّوْتِرَ بِوَاحِدَةٍ فَلْيَفْعَلْ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهُ.

1265. (12) [1/396-దృఢం]

అబూ అయ్యూబ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ప్రతి ముస్లిమ్‌పై విత్ర్, హక్కు (సున్నత్ ముఅక్కదహ్)గా విధించబడింది. కోరినవారు 5 రక'అతులు చదువుకోవచ్చు, కోరినవారు 3 రక'అతులు చదువుకోవచ్చు. ఒక రక'అతు చదవ గోరేవారు ఒక రక'అతు చదువుకోవచ్చు. (అబూ దావూద్, తిర్మిజి', నసాయి', ఇబ్నె మాజహ్)

1266 [13] (حسن) (397/1)

وَعَنْ عَلِيٍّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ اللهَ وِتْرٌ يُحِبُّ الْوِتْرَ فَأَوْتِرُوْا يَا أَهْلَ الْقُرْآنِ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ.

1266. (13) [1/397-ప్రామాణికం]

'అలీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్ బేసి అంటే ఏకైకుడు, ఒంటరి తనాన్ని ప్రేమిస్తాడు. ఓ ఖుర్ఆన్ ప్రజలారా! విత్ర్‌ను పాటించండి." [314] (తిర్మిజి', అబూ దావూద్, నసాయి')

1267 [14] (ضعيف) (397/1)

وَعَنْ خَارِجَةَ بْنِ حُذَافَةَ قَالَ: خَرَجَ عَلَيْنَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَقَالَ: "إِنَّ اللهَ أَمَدَّكُمْ بِصَلَاةٍ هِيَ خَيْرٌ لَّكُمْ مِّنْ حُمُرِ النَّعَمِ: اَلْوِتْرُ جَعَلَهُ اللهُ لَكُمْ فِيْمَا بَيْنَ صَلَاةِ الْعِشَاءِ إِلَى أَنْ يَّطْلُعَ الْفَجْرُ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ.

1267. (14) [1/397-బలహీనం]

'ఖారిజ బిన్ 'హుజా'ఫహ్ (ర) కథనం: ప్రవక్త (స) మా వద్దకు వచ్చి, 'అల్లాహ్(త) ఒక నమా'జు ద్వారా మీకు సహాయం చేసాడు. అది ఖరీదైన ఒంటెల కంటే విలువైనది. అది విత్ర్ నమా'జు. దానికి అల్లాహ్ 'ఇషా' నమా'జు తరువాత నుండి ఉషోదయం వరకు సమయం నిర్ణయించాడు,' అని అన్నారు. [315] (తిర్మిజి', అబూ దావూద్)

---

313) వివరణ-1264: ఇక్కడ విత్ర్ అంటే ఖియాముల్ లైల్ మరియు **తహజ్జుద్ నమా'జు**. 4 రకాతులు తహజ్జుద్ మరియు 3 రకా'తులు విత్ర్ ఇవి 7 అయ్యాయి. **6** + 3 = 9, **8**+3= 11, **10**+3 = 13. సాధారణంగా ప్రవక్త (స) ఇలా చదివే వారు. ఇందులో హెచ్చుతగ్గులు కూడా ఉన్నాయి.

314) వివరణ-1266: విత్ర్ అంటే **బేసి సంఖ్య**. అల్లాహ్ ఒకే ఒక్కడు, ఆయనకు ఎవరూ భాగస్వాములు లేరు. కనుక ముస్లిములు విత్ర్ చదువుతూ ఉండాలి. ఇది అల్లాహ్(త)కు చాలా ప్రియమైనవి. కొందరు పండితులు విత్ర్ ఒక్క రక'అతు చదవటం ఉత్తమం అని అభిప్రాయ పడ్డారు.

315) వివరణ-1267: విత్ర్ నమా'జు **సున్నత్** ముఅక్కదహ్. దీనికి 'ఇషా' తరువాత నుండి ఫజ్ర్ వరకు సమయం నిర్ణయించబడింది. ఒకవేళ ఎవరైనా 'ఇషా'కు ముందు చదివితే విత్ర్ నమా'జు అవదు. ప్రవక్త (స), 'అల్లాహ్ మీకు ఒక నమా'జు ద్వారా సహాయం చేసాడు' అని అన్నారు. అంటే 'ఒక నఫిల్ నమా'జు అధికం చేశాడు. అది ఇతర నఫిల్ నమాజుల కంటే ఉన్నత

1268 [15] (حسن) (397/1)

وَعَنْ زَيْدِ بْنِ أَسْلَمَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ نَامَ عَنْ وِتْرِهِ فَلْيُصَلِّ إِذَا أَصْبَحَ". رَوَاهُ التِّرْمِذِيُّ مُرْسَلًا.

1268. (15) [1/397-ప్రామాణికం]

'జైద్ బిన్ అస్లమ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఎవరైనా విత్ర్ చదవకుండా నిద్రపోతే ఉదయం లేచిన తర్వాత చదువుకోవాలి." [316] (తిర్మిజ' / తాబయీ ప్రోక్తం)

1269 [16] (صحيح) (397/1)

وَعَنْ عَبْدِ الْعَزِيْزِ بْنِ جُرَيْجٍ قَالَ: سَأَلْنَا عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا بِأَيِّ شَيْءٍ كَانَ يُوْتِرُ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم؟ قَالَتْ: كَانَ يَقْرَأُ فِي الْأُوْلَى ب (سَبِّحِ اسْمَ رَبِّكَ الْأَعْلَى 87) وَفِي الثَّانِيَةِ ب (قُلْ يَا أَيُّهَا الْكَافِرُوْنَ 109) وَفِي الثَّالِثَةِ ب (قُلْ هُوَ اللهُ أَحَدٌ 112؛ وَالْمُعَوِّذَتَيْنِ 113، 114). وَرَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ.

1269. (16) [1/397-దృఢం]

'అబ్దుల్ 'అ'జీ'జ్ బిన్ జురైజ్ (ర) కథనం: నేను 'ఆయి'షహ్ (ర) ను 'ప్రవక్త (స) విత్ర్ నమా'జులో ఏ ఏ సూరాలు చదివేవారు' అని అడిగాను. దానికి ఆమె సమాధానం ఇస్తూ 'మొదటి రకాతులో సూరహ్ ఫాతి'హా తరువాత "సూరహ్ అల్ అ'అలా (87)" రెండవ రకాతులో సూరహ్ ఫాతి'హా తరువాత "సూరహ్ అల్ కాఫిరూన్ (109) మరియు మూడవ రకాతులో సూరహ్ ఫాతి'హా తరువాత సూరగ్ అల్ ఇ'ఖ్లాస్ (112) మరియు ము'అవ్వజ'తైన్ సూరహ్ అల్ ఫలఖ్ (113), సూరహ్ అన్నాస్ (114) చదివే వారు అని అన్నారు." (తిర్మిజ', అబూ దావూద్)

1270 [17] (صحيح) (397/1)

وَرَوَاهُ النَّسَائِيُّ عَنْ عَبْدِ الرَّحْمٰنِ بْنِ أَبْزَى.

1270. (17) [1/397-దృఢం]

నసాయి', దీన్ని అబ్దుర్ ర'హ్మాన్ బిన్ అబ్జి ద్వారా ఉల్లేఖించారు.

1271 [18] (صحيح) (397/1)

وَرَوَاهُ أَحْمَدُ عَنْ أُبَيِّ بْنِ كَعْبٍ.

1271. (18) [1/397-దృఢం]

అ'హ్మద్ దీన్ని ఉబయ్ బిన్ క'అబ్ ద్వారా ఉల్లేఖించారు.

1272 [19] (صحيح) (398/1)

وَالدَّارِمِيُّ عَنِ ابْنِ عَبَّاسٍ وَلَمْ يَذْكُرُوْا وَالْمُعَوِّذَتَيْنِ.

1272. (19) [1/398-దృఢం]

దార్మీ, ఇబ్నె అబ్బాస్ ద్వారా, కొన్ని ఉల్లేఖనాల్లో ము'అవ్వజ'తైన్ అనే పదం లేదు.

1273 [20] (صحيح) (398/1)

وَعَنِ الْحَسَنِ بْنِ عَلِيٍّ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: عَلَّمَنِيْ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم كَلِمَاتٍ أَقُوْلُهُنَّ فِيْ قُنُوْتِ الْوِتْرِ: "اَللّٰهُمَّ اهْدِنِيْ فِيْمَنْ هَدَيْتَ، وَعَافِنِيْ فِيْمَنْ عَافَيْتَ، وَتَوَلَّنِيْ فِيْمَنْ تَوَلَّيْتَ، وَبَارِكْ لِيْ فِيْمَا أَعْطَيْتَ، وَقِنِيْ شَرَّ مَا قَضَيْتَ، فَإِنَّكَ تَقْضِيْ وَلَا يُقْضَى عَلَيْكَ، إِنَّهُ لَا يَذِلُّ مَنْ وَالَيْتَ، تَبَارَكْتَ رَبَّنَا وَتَعَالَيْتَ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهُ وَالدَّارِمِيُّ.

1273. (20) [1/398-దృఢం]

'హసన్ బిన్ 'అలీ (ర) కథనం: ప్రవక్త (స) నాకు విత్ర్‌లో చదవమని ఈ **దు'ఆయె ఖునూత్** నేర్పారు: "అల్లాహుమ్మహ్‌దినీ ఫీమన్ హదైత. వ 'ఆఫినీ ఫీమన్ 'ఆఫైత. వ తవల్లనీ ఫీమన్ తవల్లైత. వ బారిక్‌లీ ఫీమా అ'అతైత. వఖినీ షర్ర మాఖ'దైత, ఫ ఇన్నక తఖ్'దీ వలా యుఖ్'దా 'అలైక. ఇన్నహూ లా యజి'ల్లు మన్ వల్లైత. తబారక్‌త రబ్బనా వత'ఆలైత. వనస్‌తగ్‌ఫిరుక వనతూబు ఇలైక." -- 'ఓ అల్లాహ్! నీవు సన్మార్గం చూపించిన వారిలా నాకూ సన్మార్గం చూపించు. నీవు క్షేమాన్ని ప్రసాదించిన వారిలా నాకూ క్షేమాన్ని ప్రసాదించు. నీవు మిత్రులుగా చేసుకున్న వారిలా నన్ను మిత్రునిగా చేసుకో. ఇంకా నాకు ప్రసాదించిన వాటిలో శుభాన్ని ప్రసాదించు. నీవు

మైనది. ఈ విత్ర్ నమా'జు విధికాని, తప్పనిసరికాని కాదు.'

316) వివరణ-1268: సున్నతులను సమయం అయి పోయిన తర్వాత పూర్తి చేయవచ్చును.

నా విధి వ్రాతలో వ్రాసిన కీడు నుండి నన్ను కాపాడు, ఎందుకంటే నీవే అధికారం చలాయించేవాడవు. నీపై అధికారం చెలాయించడం జరుగదు. నీ మిత్రుడు అవమానానికి గురికాడు. ఓ మా ప్రభూ! నీవే శుభకరుడవు, గొప్పవాడవు. నిన్ను క్షమాపణ కోరుతున్నాము, పశ్చాత్తాపంచెంది నీవైపే మరలు తున్నాము.' (తిర్మిజి', అబూ దావూద్, నసాయి', ఇబ్ను మాజహ్, దార్మీ)

1274 [21] (صحيح) (398/1)

وَعَنْ أُبَيِّ بْنِ كَعْبٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا سَلَّمَ فِيْ الْوِتْرِ قَالَ: "سُبْحَانَ الْمَلِكِ الْقُدُّوْسِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَزَادَ: ثَلَاثَ مَرَّاتٍ يُّطِيْلُ فِيْ آخِرِهِنَّ.

1274. (21) [1/398-దృఢం]

ఉబయ్ బిన్ క'అబ్ (ర) కథనం: ప్రవక్త (స) విత్ర్‌లో సలామ్ పలికిన తర్వాత మూడుసార్లు, "**సుబ్‌హానల్ మలికిల్ ఖుద్దూస్**" అని పలికేవారు. (అబూ దావూ'ద్) మూడవసారి బిగ్గరగా పలికేవారు (నసాయి).

1275 [22] (صحيح) (398/1)

وَفِيْ رِوَايَةٍ لِلنَّسَائِيِّ عَنْ عَبْدِ الرَّحْمَنِ بْنِ أَبْزَى عَنْ أَبِيْهِ قَالَ: كَانَ يَقُوْلُ إِذَا سَلَّمَ: "سُبْحَانَ الْمَلِكِ الْقُدُّوْسِ" ثَلَاثًا وَيَرْفَعُ صَوْتَهُ بِالثَّالِثَةِ.

1275. (22) [1/398-దృఢం]

అబ్దుర్ ర'హ్మాన్ బిన్ అబ్జి తన తండ్రి ద్వారా 'దీన్నే ఉల్లేఖించి, మూడవ సారి బిగ్గరగా పలికేవారు,' అని అన్నారు. (నసాయి')

1276 [23] (صحيح) (398/1)

وَعَنْ عَلِيٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: إِنَّ النَّبِيَّ صلى الله عليه وسلم كَانَ يَقُوْلُ فِيْ آخِرِ وِتْرِهِ: "اللَّهُمَّ إِنِّيْ أَعُوْذُ بِرِضَاكَ مِنْ سَخَطِكَ وَبِمُعَافَاتِكَ مِنْ عُقُوْبَتِكَ وَأَعُوْذُ بِكَ مِنْكَ لَا أُحْصِي ثَنَاءً عَلَيْكَ أَنْتَ كَمَا أَثْنَيْتَ عَلَى نَفْسِكَ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهُ.

1276. (23) [1/398-దృఢం]

'అలీ (ర) కథనం: ప్రవక్త (స) విత్ర్ చివరిలో ఈ దు'ఆను చదివేవారు. "అల్లాహుమ్మ ఇన్నీ అ'ఊజు'బిక బి ర'దాక మిన్ స'ఖ'తిక, వ బి ము'ఆఫాతిక మిన్ 'ఉఖూ బతిక, వ అ'ఊజు 'బిక మిన్‌క. లా ఉ'హ్'సీ స'నాఅన్ అలైక. అన్‌త కమా అస్'నైత అలా నఫ్‌సిక." -- 'ఓ అల్లాహ్! నీ సాన్నిహిత్యం ద్వారా నీ ఆగ్రహం నుండి నీ శరణు కోరు తున్నాను. ఇంకా నీ క్షమాపణ ద్వారా నీ శిక్ష నుండి శరణు కోరుతున్నాను. ఇంకా నేను నిన్ను నీ ఆగ్రహం నుండి శరణు కోరుతున్నాను. నీ మంచి తనాలను నేను ఆపలేను. నీవు, నిన్ను-నీవు పేర్కొన్నట్లే ఉన్నావు.' (అబూ దావూద్, నసాయి', తిర్మిజి', ఇబ్నె మాజహ్)

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

1277 [24] (صحيح) (399/1)

عَنِ ابْنِ عَبَّاسٍ قِيْلَ لَهُ: هَلْ لَكَ فِيْ أَمِيْرِ الْمُؤْمِنِيْنَ مُعَاوِيَةَ فَإِنَّهُ مَا أَوْتَرَ إِلَّا بِوَاحِدَةٍ؟ قَالَ: أَصَابَ إِنَّهُ فَقِيْهٌ.

وَفِيْ رِوَايَةٍ: قَالَ ابْنُ أَبِيْ مُلَيْكَةَ: أَوْتَرَ مُعَاوِيَةُ بَعْدَ الْعِشَاءِ بِرَكْعَةٍ وَعِنْدَهُ مَوْلًى لِابْنِ عَبَّاسٍ فَأَتَى ابْنَ عَبَّاسٍ فَأَخْبَرَهُ. فَقَالَ: دَعْهُ فَإِنَّهُ قَدْ صَحِبَ النَّبِيَّ صلى الله عليه وسلم. رَوَاهُ الْبُخَارِيُّ

1277. (24) [1/399-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్‌ను, ము'ఆవియహ్ ఒక్క రకాతు మాత్రమే చదవటం గురించి మీ అభిప్రాయం ఏమిటి,' అని ప్రశ్నించడం జరిగింది. దానికి ఇబ్నె 'అబ్బాస్, "ము'ఆవియహ్ ఒక రకా'తు చదవటం సరైనదే. ఎందుకంటే, అతడు మేధావి, ధార్మిక పండితుడు," అని అన్నారు.

మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది, "ఇబ్ను అబీ ములైకహ్ కథనం: ము'ఆవియహ్ 'ఇషా' తర్వాత విత్ర్ ఒక్కరక'అతు మాత్రమే చదివారు. అక్కడ ఇబ్నె 'అబ్బాస్ విడుదల చేసిన సేవకుడు కూర్చొని ఉన్నాడు. ఈ విషయం చూసి, ఇబ్నె 'అబ్బాస్ (ర) వద్దకు వచ్చి తెలియపరిచాడు. దానికి ఇబ్నె

'అబ్బాస్ అతన్ని వదిలేయి, అతన్ని విమర్శించకు. అతను ప్రవక్త (స) వెంట ఉండేవారు. ప్రవక్త (స)ను విత్ర్ ఒక రకాతు చదువుతుండగా చూసి ఉన్నారు" అని అన్నారు. [317] (బు'ఖారీ)

1278 [25] (ضعيف) (399/1)

وَعَنْ بُرَيْدَةَ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "اَلْوِتْرُ حَقٌّ فَمَنْ لَمْ يُوْتِرْ فَلَيْسَ مِنَّا. اَلْوِتْرُ حَقٌّ فَمَنْ لَّمْ يُوْتِرْ فَلَيْسَ مِنَّا. اَلْوِتْرُ حَقٌّ فَمَنْ لَّمْ يُوْتِرْ فَلَيْسَ مِنَّا". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1278. (25) [1/399-బలహీనం]

బురైదహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "విత్ర్ హక్కు, విత్ర్ చదవని వారు మావారు కారు. విత్ర్ హక్కు, విత్ర్ చదవని వారు మావారు కారు. విత్ర్ హక్కు, విత్ర్ చదవని వారు మా వారు కారు" అని మూడుసార్లు పలికారు. (అబూ దావూద్)

1279 [26] (صحيح) (399/1)

وَعَنْ أَبِيْ سَعِيْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ نَامَ عَنِ الْوِتْرِ أَوْ نَسِيَهُ فَلْيُصَلِّ إِذَا ذَكَرَ أَوْ إِذَا اسْتَيْقَظَ". رَوَاهُ التِّرْمِذِيُّ وَ أَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهُ.

1279. (26) [1/399-దృఢం]

అబూ స'యీద్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "విత్ర్ చదవకుండా నిద్రపోయినా లేదా మరచి పోయినా, గుర్తుకు రాగానే చదువుకోవాలి." (తిర్మిజి', అబూ దావూద్, ఇబ్నె మాజహ్)

1280 [27] (ضعيف) (399/1)

وَعَنْ مَالِكٍ بَلَغَهُ أَنَّ رَجُلًا سَأَلَ ابْنَ عُمَرَ عَنِ الْوِتْرِ: أَوَاجِبٌ هُوَ؟ فَقَالَ عَبْدُ اللهِ: قَدْ أَوْتَرَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَأَوْتَرَ الْمُسْلِمُوْنَ. فَجَعَلَ الرَّجُلُ يُرَدِّدُ عَلَيْهِ. وَعَبْدُ اللهِ يَقُوْلُ: أَوْتَرَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَأَوْتَرَ الْمُسْلِمُوْنَ. رَوَاهُ فِي الْمُوَطَّأ.

1280. (27) [1/399-బలహీనం]

మాలిక్‌కు ఈ వార్త అందింది: ఇబ్నె 'ఉమర్‌ను ఒక వ్యక్తి విత్ర్ గురించి 'విత్ర్‌ను తప్పనిసరి విధిగా చద వాలా?' అని అడిగాడు. దానికి 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర), ప్రవక్త (స) విత్ర్ నమా'జు చదివారు, ముస్లిములు కూడా విత్ర్ నమా'జు చదివారు' అని అన్నారు. ఆ వ్యక్తి అనేకసార్లు 'విత్ర్ తప్పనిసరి విధా, కాదా?' అని అడగసాగాడు. దానికి ఇబ్నె 'ఉమర్ (ర) 'ప్రవక్త (స) విత్ర్ చదివారు, ముస్లిములు విత్ర్ చదివారు' అనే సమాధానం ఇస్తూపోయారు. [318] (ముఅత్తా ఇమామ్ మాలిక్)

1281 [28] (ضعيف جدا) (400/1)

وَعَنْ عَلِيٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُوْتِرُ بِثَلَاثٍ يَقْرَأُ فِيْهِنَّ بِتِسْعِ سُوَرٍ مِّنَ الْمُفَصَّلِ يَقْرَأُ فِيْ كُلِّ رَكْعَةٍ بِثَلَاثَ سُوَرٍ آخِرُهُنَّ: (قُلْ هُوَ اللهُ أَحَدٌ 114) رَوَاهُ التِّرْمِذِيُّ.

1281. (28) [1/400-అతి బలహీనం]

'అలీ (ర) కథనం: ప్రవక్త(స) విత్ర్ మూడు రకా'తులు చదివేవారు. వాటిలో 9 ముఫ'స్సల్ సూరాలు పఠించే వారు. చివరగా సూ. ఇ'ఖ్లాస్ (112) చదివేవారు. [319] (తిర్మిజి')

1282 [29] (صحيح) (400/1)

وَعَنْ نَافِعٍ قَالَ: كُنْتُ مَعَ ابْنِ عُمَرَ بِمَكَّةَ وَالسَّمَاءُ مُغَيَّمَةٌ فَخَشِيَ الصُّبْحَ فَأَوْتَرَ بِوَاحِدَةٍ ثُمَّ انْكَشَفَ فَرَأَى أَنَّ عَلَيْهِ لَيْلًا

---

317) వివరణ-1277: ఈ 'హదీసు' ద్వారా విత్ర్ ఒక రకాతు చదవడం కూడా సున్నత్ అని తెలిసింది. అంతకు ముందు 2 రకాతులు సున్నత్ చదివినా, చదవకపోయినా సరే.

318) వివరణ-1280: ఈ 'హదీసు'ల ద్వారా విత్ర్ యొక్క ప్రాముఖ్యత, ప్రాధాన్యత నిరూపించబడింది. తప్పి పోయినా దాన్ని పూర్తిచేసుకోవాలి. కాని విత్ర్ విధిగాని, తప్పనిసరిగాని కాదు. ఇబ్నె 'ఉమర్ విత్ర్‌ను తప్పనిసరి విధి అని చెప్పలేదు.

319) వివరణ-1281: ముస్నద్ అ'హ్మద్‌లో ఈ సూరాల గురించి వివరించబడింది. మొదటి రకాతులో సూరహ్ ఫాతి'హా తరువాత సూరతుల్ ఖద్ర్ (97), సూరహ్ జిల్‌జాల్ (99), సూరహ్ అత్తకాసుర్ (102); రెండవ రకా'తులో 'అస్ర్' (103), సూరహ్ కౌసర్ (108), సూరహ్ నస్ర్ (110) మరియు మూడవ రకాతులో సూరహ్ కాఫిరూన్ (109), సూరహ్ లహబ్ (111), సూరహ్ ఇ'ఖ్లాస్ (112) అని ఉంది. (అల్ మిర్'ఆత్)

فَشَفَّعَ بِوَاحِدَةٍ ثُمَّ صَلَّى رَكْعَتَيْنِ رَكْعَتَيْنِ فَلَمَّا خَشِيَ الصُّبْحَ أَوْتَرَ بِوَاحِدَةٍ. رَوَاهُ مَالِكٌ.

1282. (29) [1/400-దృఢం]

నా'ఫె (ర) కథనం: నేను మక్కహ్ లో ఇబ్నె 'ఉమర్ వెంట ఉన్నాను. అప్పుడు ఆకాశం మేఘాలమయంగా ఉంది. ఇబ్నె 'ఉమర్ ఉదయం అవుతుందని భయపడి, ఒక రకా'తు విత్ర్ చదువుకున్నారు. ఆ తరువాత మేఘాలు తొలగిపోయాయి. అప్పుడు ఇంకా రాత్రి మిగిలి ఉందని గ్రహించి మరో రక'అతు చదివి రెండు రక'అతులను జత చేసుకున్నారు. ఆ తరువాత రెండేసి రక'అతులు చదవసాగారు. రాత్రి చివరి బాగంలో ఉషోదయ కాలం కావస్తుందనితెలిసి ఒకరక'అతు విత్ర్ చదువుకున్నారు. [320] (మాలిక్)

1283 [30] (صحيح) (400/1)

وَعَنْ عَائِشَةَ: أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم كَانَ يُصَلِّيْ جَالِسًا فَيَقْرَأُ وَهُوَ جَالِسٌ. فَإِذَا بَقِيَ مِنْ قِرَاءَتِهِ قَدْرَ مَا يَكُوْنُ ثَلَاثِيْنَ أَوْ أَرْبَعِيْنَ آيَةً قَامَ وَقَرَأَ وَهُوَ قَائِمٌ ثُمَّ رَكَعَ ثُمَّ سَجَدَ ثُمَّ يَفْعَلُ فِيْ الرَّكْعَةِ الثَّانِيَةِ مِثْلَ ذَلِكَ. رَوَاهُ مُسْلِمٌ.

1283. (30) [1/400-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) నఫిల్ నమా'జులు కూర్చొని చదివేవారు. అందులో ఖుర్ఆన్‌ను చాలా సేపు వరకు పఠించేవారు. 30 లేదా 40 ఆయతులు మిగిలి ఉండగా నిలబడి, మిగిలిన ఆయతులను పఠించేవారు. ఆ తరువాత రుకూ', సజ్దా చేసేవారు. రెండవ రకాతులో కూడా ఇలాగే చేసేవారు. (ముస్లిమ్)

1284 [31] (صحيح) (400/1)

وَعَنْ أُمِّ سَلَمَةَ رَضِيَ اللهُ عَنْهَا: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم: "كَانَ يُصَلِّيْ بَعْدَ الْوِتْرِ رَكْعَتَيْنِ". رَوَاهُ التِّرْمِذِيُّ وَزَادَ ابْنُ مَاجِهُ: خَفِيْفَتَيْنِ وَهُوَ جَالِسٌ.

1284. (31) [1/400-దృఢం]

ఉమ్మె సలమహ్ (ర) కథనం: ప్రవక్త (స) విత్ర్ తర్వాత కూర్చొని తేలికైన రెండు రకాతులు (నఫిల్) చదివే వారు. (తిర్మిజి', ఇబ్నె మాజహ్)

1285 [32] (صحيح) (401/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُوْتِرُ بِوَاحِدَةٍ. ثُمَّ يَرْكَعُ رَكْعَتَيْنِ يَقْرَأُ فِيْهِمَا وَهُوَ جَالِسٌ فَإِذَا أَرَادَ أَنْ يَرْكَعَ قَامَ فَرَكَعَ. رَوَاهُ ابْنُ مَاجَهُ.

1285. (32) [1/401-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) విత్ర్ ఒక రకాతు చదివేవారు. ఆ తరువాత 2 రకాతులు కూర్చొని చదివే వారు. వాటిలో కూర్చొనే ఖిరాఅ'త్ చేసేవారు. రుకూ' చేయవలసి వచ్చినపుడు నిలబడి రుకూ' చేసేవారు.[321] (ఇబ్నె మాజహ్)

1286 [33] (صحيح) (401/1)

وَعَنْ ثَوْبَانَ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "إِنَّ هَذَا السَّهْرَ جُهْدٌ وَثِقْلٌ فَإِذَا أَوْتَرَ أَحَدُكُمْ فَلْيَرْكَعْ رَكْعَتَيْنِ. فَإِنْ قَامَ مِنَ اللَّيْلِ وَإِلَّا كَانَتَا لَهُ". رَوَاهُ الدَّارِمِيُّ.

1286. (33) [1/401-దృఢం]

సౌ'బాన్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "రాత్రి మేల్కొని ఉండటం చాలా కష్టం. మీలో ఎవరైనా విత్ర్ చదివితే, మరో రెండు రకా'తులు చదువుకోవాలి. ఒకవేళ రాత్రి మేల్కొని తహజ్జుద్ చదువుకుంటే మంచిదే. లేకపోతే ఈ రెండు రకా'తులు తహజ్జుద్‌కు బదులు సరిపోతాయి. వాటివల్ల తహజ్జుద్ పుణ్యం లభిస్తుంది." [322] (ఇబ్నె మాజహ్)

---

320) వివరణ-1282: రాత్రి మేఘాల వల్ల సమయం సరిగ్గా తెలియలేదు. అందువల్ల ఎక్కడ తెల్లవారయి పోతుందని, 1 రకాతు విత్ర్ చదువుకున్నారు. కాని మేఘాలు తొలగిపోయిన తర్వాత ఇంకా రాత్రి ఉందని తెలిసి, మరో రకాతు చదివి, ఆ రెండు రకాతులను జతచేసుకున్నారు. అంటే విత్ర్‌ను రద్దు చేసుకున్నారు. ఇది అతని అభిప్రాయం. విత్ర్‌ను రద్దుచేసుకునే అవకాశం లేదు. సమయం ఉంటే తరువాత కూడా నఫిల్ నమా'జులు చదవవచ్చును.

321) వివరణ-1285: అప్పుడప్పుడూ ఇలా చేసేవారు ఇందులో అభ్యంతరం ఏమీ లేదు.

322) వివరణ-1286: ఈ 'హదీసు'ద్వారా ఒకవేళ ఎవరైనా తహజ్జుద్ నమా'జుకు లేవలేకపోతే, విత్ర్

1287 [34] (حسن) (401/1)

وَعَنْ أَبِي أُمَامَةَ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم كَانَ يُصَلِّيهِمَا بَعْدَ الْوِتْرِ وَهُوَ جَالِسٌ يَقْرَأُ فِيهِمَا (إِذَا زُلْزِلَتِ 99) وَ(قُلْ يَا أَيُّهَا الْكَافِرُونَ 109) رَوَاهُ أَحْمَدُ.

1287. (34) [1/401-ప్రామాణికం]

అబూ ఉమామ (ర) కథనం: ప్రవక్త (స) విత్ర్ తరువాత రెండు రకాతులు కూర్చొని చదివేవారు. అందులో సూరహ్ 'జిల్'జాల్ (99), సూరహ్ కాఫిరూన్ (109) చదివేవారు. (అ'హ్మద్)

=====

36-بَابُ الْقُنُوتِ

36. దు'ఆయె ఖునూత్

ఈ పదం గురించి అనేక అర్థాలు ఉన్నాయి. దు'ఆ చేయడం, మౌనంగా ఉండటం, విధేయత చూపడం, నమా 'జులో నిలబడటం, అల్లాహ్ **ఆదేశం**: "అల్లాహ్ ముందు నిశ్శబ్దంగా నిలబడండి." మరోచోట, "ఆమె అల్లాహ్ విధేయురాలు." అన్నిటి కంటే ఉత్తమమైన నమా'జు ఖియామ్ దీర్ఘంగా ఉన్నదే. ఇక్కడ **ఖునూత్** అంటే ప్రత్యేక దు'ఆ. దీన్ని విత్ర్ నమా'జులో లేదా ఫజ్ర్ నమా'జులో లేదా కష్టాల నుండి గట్టెక్కడానికి చదవడం జరుగుతుంది.

దు'ఆయె ఖునూత్ చదవటం తప్పనిసరి కాదు. కాని అభిలషనీయం. దీన్ని చివరి రకాతులో **రుకూ'కు ముందు, రుకూ' తర్వాత** చదవవచ్చును. అయితే రుకూ తర్వాత చదవడం ఉత్తమం.

అనస్ (ర) కథనం: ప్రవక్త (స), అబూ బకర్, 'ఉమర్ (ర) రుకూ' తర్వాత ఖునూత్ చదివేవారు, ప్రజలు రుకూ' పొందాలని.

'అవ్వామ్ బిన్'హమ్'జహ్ కథనం: నేను అబూ 'ఉస్మాన్ నహ్దీను ఉదయం ఖునూత్ గురించి అడిగాను. దానికి అతను, "రుకూ' తరువాత,' అని అన్నారు. 'ఎవరినుండి నేకరించారు,' అని అడిగాను. దానికి అతను, 'అబూ బకర్, 'ఉమర్, 'ఉస్మా'న్‌ల నుండి,' అని అన్నారు.

ఇబ్నె సీరీన్ కథనం: 'ఉమర్ పరిపాలనా కాలంలో 'ఉబై (ర) ప్రజలకు తరావీహ్ నమా'జు చదివించే వారు. సగం రమ'దాన్ అయిన తరువాత రుకూ' తరువాత బిగ్గరగా ఖునూత్ చదివేవారు.

'అబ్దుర్ర'హ్మాన్ కథనం: " 'అలీ (ర) విత్ర్‌లో రుకూ' తర్వాత ఖునూత్ చదివేవారు." ఇబ్రాహీమ్ నఖ్యీ' కథనం: "**అస్వద్** కోసం నేను ఖుర్ఆన్ పట్టుకొని ఉండేవాడ్ని. అతను అనారోగ్యంగా ఉండేవారు. విత్ర్ మూడవ రకా'త్ రుకూ' నుండి లేచిన తర్వాత ఖునూత్ చదివేవారు."

అస్వద్ కథనం: " 'ఉమర్ (ర) విత్ర్‌లో రుకూ'కు ముందు ఖునూత్ చదివేవారు. మరో ఉల్లేఖనంలో ఖిరాఅత్ తర్వాత రుకూ'కు ముందు ఖునూత్ చదివే వారని ఉంది."

'అబ్దుర్ర'హ్మాన్ బిన్ షద్దాద్ కథనం: "నేను 'ఉమర్, 'అలీ, అబూ మూసాల వెనుక నమా'జు చదివాను. వీరు ఉదయం నమా'జులో రుకూ'కు ముందు ఖునూత్ చదివారు."

'హుమైదీ కథనం: "నేను అనస్‌ను ఖునూత్ రుకూ'కు ముందా లేక తరువాతనా?' అని అడిగాను. దానికి అతను "మేము రుకూ'కు ముందు, రుకూ' తర్వాత కూడా చదివే వాళ్ళం. అయితే అస్వద్ రుకూ'కు ముందు ఖునూత్ చదివారు." అదేవిధంగా అ'హ్మద్‌ను, "ఖునూత్ రుకూ'కు ముందా లేక తర్వాతనా?" అని, ఇంకా "ఖునూత్‌లో చేతులు ఎత్తాలా లేక ఎత్తకూడదా?' అని అడగటం జరిగింది. దానికి అతను 'ఖునూత్ రుకూ' తర్వాత చదవాలి, ఖునూత్‌లో చేతులు ఎత్తాలి, ఇది ప్రవక్త (స) 'హదీసు'కు అనుగుణంగా ఉంది. ప్రవక్త (స) ఫజ్ర్ నమా'జులో ఈ విధంగా చేసేవారు," అని అన్నారు. అబూ అయ్యూబ్ మరియు అబూ 'హైస'మ మరియు ఇబ్నె అబీ షైబ అభిప్రాయం కూడా ఇదే.

తరువాత రెండు రకాతులు చదువుకోవాలి. వాటివల్ల అతనికి తహజ్జుద్ పుణ్యం లభిస్తుంది.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1288 [1] (متفق عليه) (402/1)

عَنْ أَبِي هُرَيْرَةَ: أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم كَانَ إِذَا أَرَادَ أَنْ يَّدْعُوَ عَلَى أَحَدٍ أَوْ يَدْعُوْ لِأَحَدٍ قَنَتَ بَعْدَ الرُّكُوْعِ فَرُبَّمَا قَالَ إِذَا قَالَ: "سَمِعَ اللهُ لِمَنْ حَمِدَهُ رَبَّنَا لَكَ الْحَمْدُ: اللَّهُمَّ أَنْجِ الْوَلِيْدَ بْنَ الْوَلِيْدِ وَسَلَمَةَ ابْنَ هِشَّامٍ وَعَيَّاشَ بْنَ أَبِي رَبِيْعَةَ اللَّهُمَّ اشْدُدْ وَطْأَتَكَ عَلَى مُضَرَ وَاجْعَلْهَا سِنِيْنَ كَسِنِيْ يُوْسُفَ". يَجْهَرُ بِذَلِكَ وَكَانَ يَقُوْلُ فِيْ بَعْضِ صَلَاتِهِ: "اَللَّهُمَّ الْعَنْ فُلَانًا وَفُلَانًا لِأَحْيَاءٍ مِّنَ الْعَرَبِ حَتَّى أَنْزَلَ اللهُ: (لَيْسَ لَكَ مِنَ الْأَمْرِ شَيْءٌ 3: 128) الآية.

1288. (1) [1/402-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త(స) ఎవరినైనా శపించాలన్నా, ఎవరి గురించి అయినా ప్రార్థించాలనుకున్నా, రుకూ' తర్వాత ఖునూత్ చదివేవారు. ఒక్కోసారి "సమిఅల్లాహు లిమన్ హమిదహ్" తరువాత ఇలా పలికే వారు, "ఓ అల్లాహ్! **వలీద్** బిన్ వలీద్‌కు, **సలమహ్** బిన్ హిషామ్‌కు మరియు **'అయ్యాష్** 'బిన్ రబీ'అ కు సాఫల్యం ప్రసాదించు. మరియు అవిశ్వాసుల నుండి రక్షించు, ఓ అల్లాహ్! నీవు ము'దర్ తెగవారిపై నీ శిక్షను అవతరింపజేయి, యూసుఫ్ (అ) కాలం నాటి కరువు వంటిది వారిపై అవతరింపజేయి." ఈ దు'ఆను బిగ్గరగా చదివేవారు. కొన్ని నమా'జుల్లో, "ఓ అల్లాహ్! అరబ్బుల్లోని ఫలానా తెగలల్లోని ఫలానా వ్యక్తులపై నీ శాపాన్ని అవతరింపజేయి," అని ప్రార్థించేవారు. చివరికి అల్లాహ్ (త) "నీ అధీనంలో ఏమీలేదు" అనే ఆయతు అవతరింపజేశాడు. [323] (బు'ఖారీ, ముస్లిమ్)

---

323) వివరణ-1288: మక్కహ్ అవిశ్వాసులు కొందరు ముస్లిములను పట్టుకొని బంధించేవారు. వారిని అనేక విధాలుగా హింసించే వారు. వారిలో **'ఖాలిద్** బిన్ వలీద్ సోదరుడు, వలీద్ బిన్ వలీద్, సలమహ్ బిన్ హిషామ్, 'అయ్యాష్ బిన్ అబీ రబీ'అ మొదలైన వారున్నారు. **వలీద్** బిన్ వలీద్ బద్ర్ యుద్ధంలో ముస్లిములకు వ్యతిరేకంగా అవిశ్వాసులతో కలసి యుద్ధం చేయటానికి బయలుదేరారు. ఓడిపోయి **అబ్దుల్లాహ్ బిన్ జహష్‌కు** పట్టుబడ్డారు. సోదరులిద్దరూ **'ఖాలిద్** బిన్ వలీద్, **హిషామ్** బిన్ వలీద్ విడిపించడానికి వచ్చారు. 'అబ్దుల్లాహ్ బిన్ జహష్ 4 వేలు పరిహారం కోరారు. 'ఖాలిద్ ఇంతపెద్ద మొత్తాన్ని ఇవ్వటానికి అభ్యంతరం తెలిపారు. దానికి హిషామ్, "నీకేం అవసరం, నీవు అతని సోదరుడివి కావు కదా. ఒకవేళ 'అబ్దుల్లాహ్ అంతకంటే ఎక్కువ అడిగినా ఇచ్చి విడిపించవలసిందే," అని అన్నారు. మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది, "ప్రవక్త (స) అతన్ని విడిపించటానికి ధనానికి బదులు అతని తండ్రిగారి కవచం, కరవాలం కోరారు. చేసేది లేక ఇవ్వవలసి వచ్చింది. ఆ తర్వాత సోదరుల వెంట ఇంటికి బయలుదేరారు. **జు'ల్‌హులైఫహ్** చేరిన తర్వాత పారిపోయి ప్రవక్త (స) వద్దకువెళ్ళి ఇస్లామ్ స్వీకరించారు. ఆ తరువాత సోదరులతో కలిస్తే, వారు, 'నీకు ఇస్లామ్ స్వీకరించాలనే ఉంటే పరిహారం ఇవ్వక ముందు ఎందుకు స్వీకరించలేదు. అనవసరంగా తండ్రిగారి ఆయుధాలు ఇవ్వటం జరిగింది,' అని చీవాట్లు పెట్టారు. దానికి అతను "నేను కూడా మా తెగ వారిలా పరిహారం చెల్లించి విడుదల అవ్వాలని కోరుకున్నాను. ఎందుకంటే మక్కహ్ ఖురైషులు, 'వలీద్ భయంతో ఇస్లామ్ స్వీకరించాడు' అని అనకూడదని," అని అన్నారు. ఇస్లామ్ స్వీకరించిన తర్వాత మక్కహ్ తిరిగి వచ్చారు. దారిలో సోదరులు ఏమీ అనలేదు. కాని మక్కహ్ చేరిన తర్వాత ఇతరుల్లా అతన్ని కూడా బంధించారు. ఈ విధంగా చెరసాలలో కొన్ని రోజులు గడిపారు. చాలా రోజుల వరకు హింసలు భరిస్తూ ఉన్నారు. ఒకరోజు అవకాశం చూసి పారిపోయారు. తిన్నగా మదీనహ్ చేరుకున్నారు. ప్రవక్త (స) 'అయ్యాష్ మరియు సలమహ్ పరిస్థితిని గురించి అడిగారు, 'వారిని హింసిస్తున్నారు, ఒక కళ్ళెంలో ఇద్దరి కాళ్ళు బంధించారు,' అని అన్నారు. దానికి ప్రవక్త (స) నీవు తిరిగి వెళ్ళు, అక్కడి ఇనుప పనివాడు ఇస్లామ్ స్వీకరించాడు. వాడి దగ్గర ఉండు, సమయం చూసి, రహస్యంగా **'అయ్యాష్** మరియు **సలమహ్** వద్దకు వెళ్ళి వారితో, నేను ప్రవక్త (స) పంపిన మనిషిని, నా వెంటరండి మరియు సలమహ్ ను కలసి వారికి ప్రవక్త (స) సందేశం ఇచ్చారు. వారిద్దరూ అతని వెంట బయలుదేరారు. ఖురైషులకు ఈ విషయం తెలిసిపోయింది. 'ఖాలిద్ బిన్ వలీద్ కొంత మందిని తీసుకొని వెంటపడ్డారు. కాని ఫలితం లభించలేదు. ఈ బృందం క్షేమంగా మదీనహ్ చేరుకుంది. (ఇబ్నె స'అద్ / 4, సీరతుస్స'హాబహ్ / 2)

1289 [2] (متفق عليه) (402/1)

وَعَنْ عَاصِمِ الْأَحْوَلِ قَالَ: سَأَلْتُ أَنَسَ بْنَ مَالِكٍ عَنِ الْقُنُوْتِ فِيْ الصَّلَاةِ كَانَ قَبْلَ الرُّكُوْعِ أَوْ بَعْدَهُ؟ قَالَ: قَبْلَهُ إِنَّمَا قَنَتَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم بَعْدَ الرُّكُوْعِ شَهْرًا إِنَّهُ كَانَ بَعَثَ أُنَاسًا يُّقَالُ لَهُمُ الْقُرَّاءُ سَبْعُوْنَ رَجُلًا فَأُصِيْبُوْا فَقَنَتَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم بَعْدَ الرُّكُوْعِ شَهْرًا يَدْعُوْ عَلَيْهِمْ .

1289. (2) [1/402-ఏకీభవితం]

సలమహ్ బిన్ హిషామ్ (ర)

ఇస్లామ్ ప్రారంభంలో ఇస్లామ్ స్వీకరించారు. హిజ్రత్ చేసి 'హబ్షా వెళ్ళారు. కాని కొన్నిరోజుల తర్వాత మక్కహ్ ప్రజలు ఇస్లామ్ స్వీకరించారనే తప్పుడు ప్రచారం విని ఇతర ముస్లిములతో సహా తిరిగి వచ్చారు. ఈ విషయం తెలిసిన తర్వాత మిగిలిన వారు తిరిగి వెళ్ళిపోయారు. కాని ఇతన్ని మాత్రం అబూ జహల్ వెళ్ళనివ్వలేదు. అనేక విధాలుగా హింసించసాగాడు. అన్న పానీయాలు ఇవ్వకుండా ఆకలికి గురిచేశాడు. హింసించడం ప్రారంభించాడు. ఎంత హింసించినా అతను మాత్రం తన విశ్వాసాన్ని వదలలేదు. అతనిది చాలా దృఢమైన విశ్వాసం. అందువల్ల వాడి ప్రయత్నాలన్నీ వృథా అయ్యాయి. అతనికి సహాయం చేయడానికి కూడా అప్పటికి ఇంకా ఇస్లామ్ అంత బలం పుంజుకోలేదు. అయితే ప్రవక్త (స) నమా'జు తర్వాత సలమహ్ మరియు అతని మిత్రుల కోసం ఓ అల్లాహ్ **వలీద్** బిన్ వలీద్, **సలమహ్** బిన్ హిషామ్ మరియు '**అయ్యాష్** బిన్ అబీ రబీ'అ లను అవిశ్వాసుల ఆగడాల నుండి కాపాడు అని దు'ఆ చేసేవారు. (అసదుల్ 'గాబహ్)

'అయ్యాష్ బిన్ అబీ రబీ'అ (ర)

అబూ జహల్ వంటి నీచుడి సోదరుడు, మిత్రుడు. కాని అతని హృదయం పరిశుద్ధతతో సత్యాన్ని స్వీకరించడానికి సిద్ధంగా ఉంది. అనంతరం ఇస్లామ్ ప్రారంభకాలంలోనే అంటే ప్రవక్త (స) **అర్ఖమ్** ఇంటిలోకి రాక ముందు ఇస్లామ్ స్వీకరించారు. రెండవసారి తన భార్యతో సహా హబ్షహ్ వైపు హిజ్రత్ చేశారు. అక్కడ ఒక కొడుకు 'అబ్దుల్లాహ్ జన్మించాడు. హబ్షహ్ నుండి మక్కహ్ వచ్చారు. మళ్ళీ మక్కహ్ నుండి 'ఉమర్ (ర) వెంట మదీనహ్ హిజ్రత్ చేశారు.

హింసలు, పరీక్షలు: ఇతరులను ఇస్లామ్‌కు వ్యతిరేకంగా ప్రేరేపించే అబూ జహల్ తనకన్నా బలహీనులను అనేక విధాలుగా హింసించేవాడు. అటువంటివాడు తన సోదరుడు ఇస్లామ్ స్వీకరిస్తే ఎలా సహించగలడు. అతన్ని వెదుకుతూ మక్కహ్ నుండి మదీనహ్ వచ్చాడు. తన సోదరుడు 'అయ్యాష్‌తో తల్లి నీ గురించి చాలా చింతిస్తుంది. నువ్వు రానంత వరకు తలకు నూనె రాసుకోనని, నీడలో కూర్చోనని ప్రమాణం చేసిందని చెప్పాడు. 'అయ్యాష్ అది విని తల్లి ప్రేమలో అబూ జ'హల్ వెంట మక్కహ్ తిరిగి వెళ్ళారు. అక్కడకు చేరిన తర్వాత అబూజ'హల్ అతన్ని బంధించాడు. చాలాకాలం వరకు చెరసాలలో ఉన్నారు. ప్రవక్త (స) ఇతరులతో పాటు ఇతని గురించి కూడా ప్రార్థించేవారు. 'అయ్యాష్‌తో పాటు మరో వ్యక్తి కూడా ఉండే వారు. అతని నేరం కూడా ఇదే. అతను తప్పించు కొని పారిపోయి వలీద్, 'అయ్యాష్ పడుతున్న కష్టాలు ప్రవక్త(స)కు తెలియపరిచారు. ప్రవక్త (స) అతన్ని 'అయ్యాష్ మరియు సలమహ్ లను విడిపించడానికి తిరిగి వెళ్ళమన్నారు. అనంతరం అతన్ని మక్కహ్ వెళ్ళి విడిపించి తీసుకువచ్చాడు. ప్రవక్త (స) వీరి గురించి చేసిన దు'ఆ ఫలించింది. ఈ ముగ్గురూ బయటపడ్డారు.

ఈ 'హదీసు'లో అవిశ్వాసులను శపించటం గురించి ఉంది. అవిశ్వాసుల హింసలవల్ల వారిని కరువు కాటకాలకు గురిచేయ వలసిందిగా శపించడం జరిగింది. ఈ శాపం కూడా స్వీకరించబడింది. 7 సంవత్సరాల వరకు కరువు కాటకాలకు గురిచేయ బడ్డారు. ఆకలి చావులు సంభవించాయి. ఆకలివల్ల మరణించిన జంతువులను, దుమ్ములను తినసాగారు. అబూ 'సుఫియాన్ వచ్చి, కరువు-కాటకాలు ఎత్తివేయమని దైవాన్ని ప్రార్థించమని ప్రాధేయపడ్డాడు. ప్రవక్త (స) జాలిపడి అల్లాహ్ ను ప్రార్థించారు. కరువు కాటకాలు దూరమయ్యాయి. కాని అవిశ్వాసులు మాత్రం తమ హింసలను మానలేదు.

ప్రవక్త (స) విశ్వకారుణ్యమూర్తి. ఒకరి గురించి ప్రార్థించడం గాని ఒకరినిశపించడంగాని అతనికితగదు. అల్లాహ్ కోరిందే జరుగుతుంది. ఎందుకంటే ఆయనే యజమాని, అధికారి, తాను కోరినవారిని క్షమించి ఇస్లామ్ భాగ్యం ప్రసాదిస్తాడు. తాను కోరిన వారికి అవిశ్వాసానికి గురిచేస్తాడు. సన్మార్గం చూపడం, వక్రమార్గానికి గురిచేయడం ఆయన చేతుల్లోనే ఉన్నాయి. ప్రవక్త (స) కేవలం హెచ్చరించే వారు, సందేశహరులు మాత్రమే.

ఈ 'హదీసు' ద్వారా అవసరం ఉన్నప్పుడు 5 నమా'జుల్లో దు'ఆయె ఖునూత్ చదవడం అభిలషణీయమని తెలిసింది.

'ఆసిమ్ బిన్ అ'హ్‌వల్ (ర) కథనం: 'ఆసిమ్ బిన్ అ'హ్మద్ (ర) కథనం: నేను అనస్ బిన్ మాలిక్‌ను దు'ఆయె ఖునూత్ గురించి అడిగాను. అంటే 'రుకూ'కు ముందు చదవాలా లేక రుకూ' తరువాతనా?' అని. దానికి అనస్ (ర) సమాధాన మిస్తూ రుకూ'కు ముందు అని, ప్రవక్త (స) నెల రోజుల వరకు రుకూ' తర్వాత దుఆ'యె ఖునూత్ చదవారని, దానికి కారణం ఏమిటంటే ప్రవక్త (స) కొంతమంది ఖారీలను, 'హాఫిజ్‌లను సందేశప్రచారానికి పంపారు. వారు సుమారు 70 మంది ఉంటారు. శత్రువులు వారిని హతమార్చారు. అప్పుడు ప్రవక్త (స) నెలరోజుల వరకు రుకూ' తర్వాత శత్రువులను శపిస్తూ ఉన్నారు. [324] (బు'ఖారీ, ముస్లిమ్)

324) వివరణ-1289: **దు'ఆయె ఖునూత్** రుకూ'కు ముందు, తరువాత రెండువిధాలుగా చదవవచ్చును. అయితే రుకూ' తర్వాత చదవడం ఉత్తమం. ఎందుకంటే ప్రవక్త (స) నెల రోజుల వరకు రుకూ' తర్వాత దు'ఆయె ఖునూత్ చదివారు. ఆ తరువాత నెలరోజుల వరకు దు'ఆయె ఖునూత్ చదవలేదు. అబూ హురైరహ్ దానికి కారణం అడిగితే ప్రవక్త (స) 'ఇప్పుడు దాని అవసరం లేదు' అని అన్నారు.

సంఘటన: ఇది **బీరె మా'ఊనా** సంఘటన. **4వ హిజ్రలో** 'సఫర్ నెలలో సంభవించింది. అబూ బరా' బిన్ 'ఆమిర్ బిన్ మాలిక్ ప్రవక్త (స) వద్దకు వచ్చాడు. ప్రవక్త (స) అతనికి ఇస్లామ్ వైపు ఆహ్వానించారు. కాని అతడు ఇస్లామ్ స్వీకరించలేదు. ఇస్లామ్ పట్ల విమర్శించనూ లేదు. అయితే, 'ఓ ప్రవక్తా! ఒకవేళ మీరు మీ సేవకులను పంపితే వారు వచ్చి ఇస్లామ్ గురించి ప్రచారం చేస్తే, అక్కడి ప్రజలు తప్పకుండా ఇస్లామ్ స్వీకరిస్తారు' అని అన్నాడు. ప్రవక్త(స) 'వీరివల్ల ముప్పు పొంచి ఉందని' అన్నారు. దానికి అబూ బరా', 'మేము మా రక్షణలో తీసుకుంటాము. మేము బాధ్యత తీసుకుంటాం' అని అన్నాడు. అప్పుడు ప్రవక్త (స) మున్‌జిర్ బిన్ అమ్రూ నాయకత్వంలో అతని వెంట 'హారిస్ ఇబ్నుస్సమద్, 'హారామ్ బిన్ మల్'హాన్, ఉర్వ బిన్ అస్మా, నా'ఫె బిన్ బదీల్, 'ఆమిర్ బిన్ ఫుహైరహ్ మొదలైన వారిని పంపారు. ఒక ఉత్తరం కూడా బనూ 'ఆమిర్ నాయకు డైన **'ఆమిర్ బిన్ తుఫైల్‌కు** పంపారు. అందులో ఇస్లామ్ సందేశాన్ని పేర్కొన్నారు. వీరందరూ మదీనహ్ నుండి బయలుదేరి బీరె మా'ఊన చేరారు. ఇద్దరు వ్యక్తులు 'ఉమర్ బిన్ 'ఉమయ్య, మున్‌జిర్ బిన్ 'ఉమర్ అందరి ఒంటెలను తీసుకొని మేపడానికి తీసుకువెళ్ళారు. 'హారామ్ (ర) తన వెంట ఇద్దరు వ్యక్తులను తీసుకొని 'ఆమిర్ బిన్ తుఫైల్ వద్దకు ప్రవక్త (స) ఉత్తరం తీసుకొని వెళ్ళారు.

అక్కడకు చేరిన తర్వాత 'హారామ్ తన ఇద్దరు మిత్రులతో, మీరు ఇక్కడే ఉండండి, నేను వెళతాను, నాతో ఏదైనా మోసం జరిగకపోతే మీరూ రండి, లేకపోతే ఇక్కడి నుండే తిరిగి వెళ్ళిపోండి. ముగ్గురుకి బదులు ఒక్కరు చంపబడటం మంచిది. 'ఆమిర్ బిన్ తుఫైల్, ఆమిర్ బిన్ మాలిక్ సోదరుని కొడుకు తన వెంట వీరిని తీసుకొని వచ్చాడు. వాడి హృదయంలో ఇస్లామ్ మరియు ముస్లిముల పట్ల శత్రుత్వం ఉండేది. 'హారామ్ (ర) ప్రవక్త (స) ఉత్తరం అతనికి ఇచ్చారు. వాడు ఆగ్రహంతో ఆ ఉత్తరం చదవనూ లేదు, పైగా 'హారామ్‌ను బల్లెంతో ఒక్కవేటు వేశాడు. 'హారామ్ (ర) "క'అబహ్ ప్రభువు సాక్షి! నేను సాఫల్యం పొందాను," అని వీరమరణం పొందారు. రాయబారిని చంపి చాలా పెద్ద పొరపాటు చేశాడు. ఇంకా తన చిన్నాన్న తీసుకువచ్చిన వారిని చంపాడు. అతన్ని చంపిన తర్వాత తన జాతి వారిని సమీకరించి ముస్లిముల్లో ఎవ్వరినీ వదలకూడదని ప్రేరేపించాడు. కాని వారు అబుల్ బరా' శరణు ఇచ్చినందువల్ల సంశయంలో పడ్డారు. కాని వాడు చుట్టు ప్రక్కల వారిని సమీకరించి చాలా పెద్ద సైన్యంతో ఆ 70 మంది అనుచరులపై దాడి చేశాడు. నలువైపుల నుండి చుట్టుముట్టి చంపివేశారు. కేవలం **క'అబ్ బిన్ మాలిక్ బిన్ 'జైద్** ప్రాణంతో బయట పడ్డారు. మున్'జిర్ మరియు 'ఉమర్ ఆకాశం వైపు చూస్తే డేగలు తిరుగుతున్నాయి. వీరిద్దరూ ఏదో సంఘటన జరిగింది అని తిరిగివచ్చారు. వచ్చి చూస్తే అందరూ నేలకొరిగి ఉన్నారు. రక్తంతో నిండిన కరవాలాలతో శత్రువులు శవాలపై నుండి తిరుగుతూ ఉన్నారు. ఈ పరిస్థితి చూచి ఇద్దరూ సంప్రదించి, 'ఉమర్ బిన్ 'ఉమయ్య, 'పదండి, తిరిగి వెళ్ళి ప్రవక్త (స)కు తెలియచేద్దాం,' అని అన్నారు. కాని మున్'జిర్, 'వార్త ఎలాగైనా చేరిపోతుంది. కాని నా హృదయం వీరమర ణాన్ని వదలడానికి ఒప్పుకోవటం లేదు. మన మిత్రులు పడుకున్నారు. ముందుకు పదండి, మిత్రుల్లో చేరిపోండి,' అని అన్నారు. అనంతరం ఇద్దరూ ముందడుగు వేసి

1291 [4] (صحيح) (403/1)

وَعَنْ أَنَسٍ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم قَنَتَ شَهْرًا ثُمَّ تَرَكَهُ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ.

1291. (4) [1/403-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) నెలరోజుల వరకు దు'ఆయె ఖునూత్ చదివారు. ఆ తరువాత ఆపి వేశారు. (అబూ దావూద్, నసాయి')

1292 [5] (صحيح) (403/1)

وَعَنْ أَبِيْ مَالِكٍ الْأَشْجَعِيِّ قَالَ: قُلْتُ لِأَبِيْ: يَا أَبَتِ إِنَّكَ قَدْ صَلَّيْتَ خَلْفَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم وَأَبِيْ بَكْرٍ وَعُمَرَ وَعُثْمَانَ وَعَلِيٍّ هَهُنَا بِالْكُوْفَةِ نَحْوًا مِّنْ خَمْسِ سِنِيْنَ أَكَانُوْا يَقْنُتُوْنَ؟ قَالَ: أَيْ بُنَيَّ مُحْدَثٌ". رَوَاهُ التِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهُ.

1292. (5) [1/403-దృఢం]

అబూ మాలిక్ అష్‌జ'యీ (ర) కథనం: నేను మా తండ్రి గారిని, 'తమరు ప్రవక్త (స) వెనుక, అబూ బకర్, 'ఉమర్, 'ఉస్మాన్, 'అలీల వెనుక నమా'జు చదివారా?' అని అడిగాను. దానికి 'అవును,' అన్నారు. నేను, 'కూఫాలో 50 సంవత్సరాలు ఇంచుమించు వీళ్ళు ఖునూత్ చదివేవారా?' అని అడిగాను. దానికి మా తండ్రి గారు, 'కుమారా! ఇది బిద్'అత్ (కల్పితం) అని అన్నారు. [326] (తిర్మిజి', నసాయి', ఇబ్నెమాజహ్)

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

1293 [6] (ضعيف) (404/1)

عَنِ الْحَسَنِ: أَنَّ عُمَرَ بْنَ الْخَطَّابِ جَمَعَ النَّاسَ عَلَى أُبَيِّ بْنِ كَعْبٍ فَكَانَ يُصَلِّيْ بِهِمْ عِشْرِيْنَ لَيْلَةً وَلَا يَقْنُتُ بِهِمْ إِلَّا فِيْ

326) వివరణ-1292: పై 'హదీసు'ల ద్వారా ఖునూత్ చదవవచ్చని నిరూపించబడింది. ఈ 'హదీసు' ద్వారా ఖునూత్ చదవటం బిద్'అత్ అని ఉంది. అంటే విత్ర్‌లో ఎల్లప్పుడూ చదవవచ్చును. ఐదు పూటల నమాజుల్లో అవసరం ఉంటే చదవాలి. అనవసరంగా చదవరాదు. అయితే కష్టాల్లో, ఆపదల్లో చదవవచ్చును. ఇంతకు ముందు దీన్ని గురించి పేర్కొనడం జరిగింది.

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1290 [3] (حسن) (403/1)

عَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: قَنَتَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم شَهْرًا مُتَتَابِعًا فِيْ الظُّهْرِ وَالْعَصْرِ وَالْمَغْرِبِ وَالْعِشَاءِ وَصَلَاةِ الصُّبْحِ. إِذَا قَالَ: "سَمِعَ اللهُ لِمَنْ حَمِدَهُ" مِنَ الرَّكْعَةِ الْآخِرَةِ يَدْعُوْ عَلَى أَحْيَاءٍ مِّنْ بَنِيْ سُلَيْمٍ: عَلَى رِعْلٍ وَّذَكْوَانَ وَعُصَيَّةَ وَيُؤَمِّنُ مَنْ خَلْفَهُ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1290. (3) [1/403-ప్రామాణికం]

ఇబ్ను 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) నెల రోజుల వరకు నిరంతరంగా ఐదు పూటల నమా'జుల్లో, 'సమి'అ అల్లాహ్ లిమన్ 'హమిదహ్' తరువాత **చివరి రకాతులో దు'ఆయె ఖునూత్ చదివేవారు.** బనీ' సులైమ్‌కు చెందిన కొన్ని తెగలు ర'అల్, 'జక్‌వాన్, ఉసయ్యలను శపించేవారు. దీనిపై వెనుక నున్న ముఖ్తదీలు ఆమీన్' అని అనేవారు. [325] (అబూ దావూద్)

శత్రువులతో పోరాడారు. మున్'జిర్ వీరమరణం పొందారు. ఇబ్నె 'ఉబయ్య పట్టుబడ్డారు. కాని 'ఆమిర్ తల్లి ఒక బానిసను విడుదలచేస్తానని మొక్కుకున్నందు వల్ల 'ఆమిర్ అతన్ని విడుదల చేసివేశాడు. వీరిలో అబూ బకర్ (ర) సేవకుడు 'ఆమిర్ బిన్ ఫుహైరహ్ కూడా ఉన్నారు. అతన్ని చంపిన జబ్బార్ బిన్ సలమహ్, "నేను అతన్ని బల్లెంతో పొడిచి చంపాను. అప్పుడతను అల్లాహ్ సాక్షి! నేను సాఫల్యం పొందాను" అని అనటం, ఆ తరువాత అతని శవం ఆకాశం వైపు ఎగురుతూ వెళ్ళడం నాకు చాలా ఆశ్చర్యం కలిగించింది. ఆ తరువాత నేను ప్రజలను "నేను పొడిస్తే, అతను చనిపోయారు కాని నేను సాఫల్యం పొందాను" అని అన్నారు. 'దాని అర్థం ఏమిటంటే, అది స్వర్గ శుభవార్త' అని అన్నారు. అది విన్న నేను ఇస్లామ్ స్వీకరించాను. ఇస్లామ్ గర్వించదగ్గ వారు వీరే. ఇస్లామ్ కోసం వీరు తమ ప్రాణాన్ని నీటిలా ధారపోసి తమ ప్రాణాలు త్యాగం చేసి వీరమరణం పొందారు.

325) వివరణ-1290: అంటే అవసరమైతే **ఐదు పూటల నమా'జుల్లో చివరి రకాతులో ఖునూతి నాజి'లహ్ చదవడం అభిలషణీయం.**

النِّصْفِ الْبَاقِيْ فَإِذَا كَانَتِ الْعَشْرُ الْأَوَاخِرُ تَخَلَّفَ فَصَلَّى فِيْ بَيْتِهِ فَكَانُوْا يَقُوْلُوْنَ: أَبَقَ أُبَيٌّ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1293. (6) [1/404-బలహీనం]

'హసన్ కథనం: 'ఉమర్ (ర) ప్రజలను ఉబయ్ బిన్ క'అబ్ వెనుక నమా'జు చదవడానికి ఒకచోట చేర్చారు. ఉబయ్ బిన్ క'అబ్ 20 రోజులవరకు రమ'దాన్‌లో నమా'జు చదివించారు. రాత్రి చివరి భాగంలో దు'ఆయె' ఖునూత్ చదివారు. రమ'దాన్ చివరి దశకం ప్రారంభం కాగానే సామూహికంగా తరావీ'హ్ చదవటం మానేసే వారు. తమ ఇళ్ళల్లో ఒంటరిగా నమా'జు చదువుకునే వారు. ప్రజలు ఉబయ్ పారిపోయాడు' అని అనేవారు. (అబూ దావూద్)

1294 [7] (صحيح) (404/1)

وَسُئِلَ أَنَسُ بْنُ مَالِكٍ عَنِ الْقُنُوْتِ. فَقَالَ: قَنَتَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم بَعْدَ الرُّكُوْعِ. وَفِيْ رِوَايَةٍ: قَبْلَ الرُّكُوْعِ وَبَعْدَهُ. رَوَاهُ ابْنُ مَاجَهُ.

1294. (7) [1/404-దృఢం]

మరో ఉల్లేఖనంలో అనస్‌ను ఖునూత్ గురించి అడగటం జరిగింది. దానికి అతను(ర), సమాధానం ఇస్తూ ప్రవక్త (స) రుకూ'కు ముందు, తరువాత కూడా దు'ఆయె' ఖునూత్ చదివారు' అని అన్నారు. [327] (ఇబ్నె మాజహ్)

=====

327) వివరణ-1294: ప్రజలు రమ'దాన్‌లో తరావీ'హ్ నమా'జు ఇద్దరు లేదా ఒక్కరు, లేదా నలుగురు కలసి చదివేవారు. ఉమర్ అది చూసి అందరినీ ఒకే ఇమాము వెనుక చేసివేశారు. ఉబయ్ బిన్ క'అబ్ 20 రోజుల వరకు చదివించారు. చివరి 10 రోజులు ఇంట్లో చదువు కున్నారు. దు'ఆయె' ఖునూత్ రమ'దాన్‌లో, చివరి రమ'దాన్‌లో చదివేవారు. ఇది అతని అభిప్రాయం. రమ'దాన్‌లో ఇతర దినాల్లో విత్ర్‌లో దు'ఆయె' ఖునూత్ చదవటం అభిలష ణీయం. ఈ 'హదీసు' ద్వారా దు'ఆయె' ఖునూత్ రుకూ'కు ముందు, తరువాత చదవవచ్చని తెలిసింది.

37-بَابُ قِيَامِ شَهْرِ رَمَضَانَ

37. రమదాన్ లో తరావీ'హ్ నమా'జు

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1295 [1] (متفق عليه) (405/1)

عَنْ زَيْدِ بْنِ ثَابِتٍ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم اتَّخَذَ حُجْرَةً فِيْ الْمَسْجِدِ مِنْ حَصِيْرٍ فَصَلَّى فِيْهَا لَيَالِيَ حَتَّى اجْتَمَعَ عَلَيْهِ نَاسٌ ثُمَّ فَقَدُوْا صَوْتَهُ لَيْلَةً وَّظَنُّوْا أَنَّهُ قَدْ نَامَ فَجَعَلَ بَعْضُهُمْ يَتَنَحْنَحُ لِيَخْرُجَ إِلَيْهِمْ. فَقَالَ: مَا زَالَ بِكُمُ الَّذِيْ رَأَيْتُ مِنْ صَنِيْعِكُمْ حَتَّى خَشِيْتُ أَنْ يُكْتَبَ عَلَيْكُمْ وَلَوْ كُتِبَ عَلَيْكُمْ مَا قُمْتُمْ بِهِ. فَصَلُّوْا أَيُّهَا النَّاسُ فِيْ بُيُوْتِكُمْ فَإِنَّ أَفْضَلَ صَلَاةِ الْمَرْءِ فِيْ بَيْتِهِ إِلَّا الصَّلَاةَ الْمَكْتُوْبَةَ.

1295. (1) [1/405-ఏకీభవితం]

'జైద్ బిన్ సా'బిత్ (ర) కథనం: ప్రవక్త (స) మస్జిద్‌లో చాపతో ఒక గదిలా చేసుకున్నారు. అందులో కొన్ని రాత్రులు నమా'జు చదివారు. అది చూచి చాలామంది చేరారు. ఈ కారణంగా ప్రవక్త (స) ఆ గదిలో నఫిల్ నమా'జు చదవడం మానివేశారు. ప్రజలు రాత్రి ప్రవక్త (స) శబ్దాన్ని వినలేదు, ప్రవక్త (స) పడుకున్నారని, ప్రవక్త (స)ను లేపటానికి దగ్గరవసాగారు. బయటకు వచ్చి నమా'జు చదివిస్తారని. ప్రవక్త (స), 'నఫిల్ నమా'జు పట్ల మీ ఆసక్తిని నేను చూస్తున్నాను. ఒకవేళ మీరు ఇంత ఆసక్తికరంగా ఆచరిస్తే, మీపై విధించబడ వచ్చు. మీపై విధిస్తే మీరు దాన్ని నిర్వర్తించలేరు. అందువల్ల ఓ ప్రజలారా! ఈ నఫిల్ నమా'జును ఇళ్ళల్లో చదువుకోండి. ఎందుకంటే నఫిల్ నమా'జులు ఇంట్లో చదవడమే ఉత్తమం. అధిక పుణ్యం లభిస్తుంది. విధి నమా'జులను మస్జిద్‌లో ఆచరించడం ఉత్తమం అని ప్రవచించారు.' (బు'ఖారీ, ముస్లిమ్)

1296 [2] (صحيح) (405/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُرَغِّبُ فِيْ قِيَامِ رَمَضَانَ مِنْ غَيْرِ أَنْ يَّأْمُرَهُمْ فِيْهِ بِعَزِيْمَةٍ فَيَقُوْلُ: "مَنْ قَامَ رَمَضَانَ إِيْمَانًا وَاحْتِسَابًا غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ. فَتُوُفِّيَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَالْأَمْرُ

عَلَى ذَلِكَ ثُمَّ كَانَ الْأَمْرُ عَلَى ذَلِكَ فِيْ خِلَافَةِ أَبِيْ بَكْرٍ وَصَدْرًا مِّنْ خِلَافَةِ عُمَرَ عَلَى ذَلِكَ". رَوَاهُ مُسْلِمٌ.

1296. (2) [1/405-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) రమ'దాన్‌లో ప్రజలను, ఆరాధించమని ప్రోత్సహించే వారు. ఇంకా రమ'దాన్‌లో విశ్వాసంతో చిత్తశుద్ధితో రాత్రిపూట నఫిల్ నమా'జు (తహజ్జుద్-తరావీ'హ్) ఆచరిస్తే అతని అంతకు ముందు పాపాలన్నీ క్షమించ బడతాయని చెప్పేవారు. ప్రవక్త (స) మరణించిన తరువాత సాంప్రదాయం ప్రకారం ప్రజలు ఒంటరిగా తరావీ'హ్ నమా'జు ఆచరించేవారు. అబూబకర్ (ర) కాలంలో, 'ఉమర్(ర) పరిపాలన ప్రారంభంలో కూడా ఇదే పద్ధతి ఉండేది. [328] (ముస్లిమ్)

1297 [3] (صحيح) (405/1)

وَعَنْ جَابِرٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا قَضَى أَحَدُكُمُ الصَّلَاةَ فِيْ مَسْجِدِهِ فَلْيَجْعَلْ لِبَيْتِهِ نَصِيْبًا مِّنْ صَلَاتِهِ فَإِنَّ اللهَ جَاعِلٌ فِيْ بَيْتِهِ مِنْ صَلَاتِهِ خَيْرًا". رَوَاهُ مُسْلِمٌ.

1297. (3) [1/405-దృఢం]

జాబిర్ (ర) కథనం: "ప్రవక్త (స) ప్రవచనం, మీలో ఎవరైనా మస్జిద్‌లో ఫ'ర్ద్ నమా'జు చదువుకుంటే, కొంత నఫిల్ నమా'జు ఇంట్లో చదవడానికి ఉంచు కోవాలి. ఎందుకంటే, ఇంట్లో నఫిల్ నమా'జు చదవడం వల్ల అల్లాహ్ (త) ఇంట్లో శుభం అవతరింపజేస్తాడు." (ముస్లిమ్)

అంటే ఫర్ద్ నమా'జు మస్జిద్‌లో, నఫిల్ నమా'జు ఇంట్లో చదివితే మంచిది.

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1298 [4] (صحيح) (406/1)

عَنْ أَبِيْ ذَرٍّ قَالَ: صُمْنَا مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم رَمَضَانَ فَلَمْ يَقُمْ بِنَا شَيْئًا مِّنَ الشَّهْرِ حَتَّى بَقِيَ سَبْعٌ فَقَامَ بِنَا حَتَّى ذَهَبَ ثُلُثُ اللَّيْلِ فَلَمَّا كَانَتِ السَّادِسَةُ لَمْ يَقُمْ بِنَا فَلَمَّا كَانَتِ الْخَامِسَةُ قَامَ بِنَا حَتَّى ذَهَبَ شَطْرُ اللَّيْلِ. فَقُلْتُ: يَارَسُوْلَ اللهِ لَوْ نَفَّلْتَنَا قِيَامَ هَذِهِ اللَّيْلَةِ. فَقَالَ: "إِنَّ الرَّجُلَ إِذَا صَلَّى مَعَ الْإِمَامِ حَتَّى يَنْصَرِفَ حُسِبَ لَهُ قِيَامُ اللَّيْلَةِ". قَالَ: فَلَمَّا كَانَتِ الرَّابِعَةُ لَمْ يَقُمْ فَلَمَّا كَانَتِ الثَّالِثَةُ جَمَعَ أَهْلَهُ وَنِسَاءَهُ وَالنَّاسَ. فَقَامَ بِنَا حَتَّى خَشِيْنَا أَنْ يَّفُوْتَنَا الْفَلَاحُ. قَالَ: قُلْتُ: وَمَا الْفَلَاحُ؟ قَالَ: اَلسَّحُوْرُ. ثُمَّ لَمْ يَقُمْ بِنَا بَقِيَّةَ الشَّهْرِ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ وَرَوَى ابْنُ مَاجَهُ نَحْوَهُ إِلَّا أَنَّ التِّرْمِذِيَّ لَمْ يَذْكُرْ: "ثُمَّ لَمْ يَقُمْ بِنَا بَقِيَّةَ الشَّهْرِ".

1298. (4) [1/406-దృఢం]

అబూ జ'ర్ (ర) కథనం: ప్రవక్త (స)తో కలసి నేను రమ'దాన్ ఉపవాసాలు ఉన్నాను. ప్రవక్త (స) నెలలో అధికశాతం మాకు ఖియాముల్ లైల్ చదివించలేదు. అంటే తరావీహ్ నమా'జు చదివించలేదు. నెల పూర్తవ డానికి 7 రోజులు ఉన్నాయనగా ప్రవక్త (స) మాతో కలసి రాత్రి చివరిజాము వరకు ఖియామ్ చేశారు. అంటే **23**వ రాత్రి చివరిజామువరకు తరావీ'హ్ నమా'జు చదివించారు. 24వ రాత్రి చదివించలేదు. **25**వ రాత్రి సగం రాత్రి వరకు నమా'జు చదివించారు. మేము, 'ఓ ప్రవక్తా! ఈ రాత్రి ఇంకా ఎక్కువ నమా'జు చదివితే బాగుండును,' అని విన్నవించుకున్నాము. దానికి ప్రవక్త (స), 'మనిషి ఇమాముతో కలసి ఫ'ర్ద్ నమా'జు చదివి ఇంటికి తిరిగి వెళితే, రాత్రంతా నమా'జు చదివినంత పుణ్యం వ్రాయబడుతుంది' అని అన్నారు. 26వ రాత్రి నమా'జు చదివించలేదు. చివరికి చివరి జాము మిగిలి ఉంది. **27**వ రాత్రి ప్రవక్త (స) తన ఇంటి వారిని, స్త్రీలను ఇతరులను ఒకచోట చేర్చి రాత్రంతా నమా'జు చదివించారు. అంటే రాత్రంతా నమా'జు చదివిస్తూనే ఉన్నారు. చివరికి మేము స'హ్రీ తప్పి పోతుందేమోనని భయపడ్డాము.

---

328) వివరణ-1296: అంటే రమ'దాన్‌లో రాత్రుల్లో ప్రవక్త (స) నఫిల్ నమా'జు చదవడానికి ప్రోత్సహించేవారు. ఎవరైతే చిత్తశుద్ధితో, విశ్వాసంతో రాత్రి నమా'జు చదువుతారో వారి చిన్న పాపాలు క్షమించబడతాయని ప్రోత్సహించేవారు. అందు వల్ల అనుచరులు రాత్రిళ్ళు మేల్కొని తరావీ'హ్, తహజ్జుద్ ఆచరించేవారు. కాని సామూహికంగా చదివేవారు కాదు. ఒంటరిగా తమ ఇండ్లలో ఆచరించేవారు. అబూ బకర్ (ర) మరియు 'ఉమర్ (ర) పరిపాలన ప్రారంభకాలంలో ఈ పద్ధతి మాత్రమే ఉండేది. 'ఉమర్ (ర) "నె'అమతుల్ బిద్'అహ్" అని సామూహికంగా ప్రారంభించారు. అప్పటి నుండి ప్రజలు తరావీ'హ్ నమా'జును సామూహికంగా ఆచరించసాగారు.

ఉల్లేఖన కర్త కథనం: 'ఫలా'హ్ అంటే ఏమిటి' అని అడిగాను . దానికి అబూ జ'ర్ స'హ్రీ అని అన్నారు. ఆ తరువాత రమ'దాన్ చివరి వరకు ప్రవక్త(స) నమా'జు చదివించలేదు. (అబూ దావూ'ద్, తిర్మిజి', నసాయి', ఇబ్నె మాజహ్)

కాని తిర్మిజి ఉల్లేఖనలో రమ'దాన్ చివరి వరకు ప్రవక్త (స) మాతో కలసి నమా'జు చదవలేదు. అని లేదు.

1299 [5] (ضعيف) (406/1)

وَعَنْ عَائِشَةَ قَالَتْ: فَقَدْتُّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم لَيْلَةً فَإِذَا هُوَ بِالْبَقِيْعِ فَقَالَ: "أَكُنْتِ تَخَافِيْنَ أَنْ يَّحِيْفَ اللهُ عَلَيْكِ وَرَسُوْلُهُ؟ قُلْتُ: يَا رَسُوْلَ اللهِ إِنِّيْ ظَنَنْتُ أَنَّكَ أَتَيْتَ بَعْضَ نِسَائِكَ. فَقَالَ: إِنَّ اللهَ تَعَالَى يَنْزِلُ لَيْلَةَ النِّصْفِ مِنْ شَعْبَانَ إِلَى السَّمَاءِ الدُّنْيَا فَيَغْفِرُ لِأَكْثَرَ مِنْ عَدَدِ شَعَرِ غَنَمِ كَلْبٍ". رَوَاهُ التِّرْمِذِيُّ وَابْنُ مَاجَهُ وَزَادَ رَزِيْنٌ: "مِمَّنِ اسْتَحَقَّ النَّارَ". وَقَالَ التِّرْمِذِيُّ: سَمِعْتُ مُحَمَّدًا يَعْنِيْ الْبُخَارِيَّ يُضَعِّفُ هَذَا الْحَدِيْثَ.

1299. (5) [1/406-బలహీనం]

'ఆయి'షహ్ (ర) కథనం: ఒకరోజు రాత్రి ప్రవక్త (స) పడకపై కనబడలేదు. ప్రవక్త (స) మదీనహ్ లోని ప్రఖ్యాత శ్మశానం బఖీ'లోకి వెళ్ళారు. ప్రవక్త (స) తిరిగి వచ్చిన తర్వాత, 'ఓ ప్రవక్తా! మరో భార్య దగ్గరకు వెళ్ళారా?' అని అడిగాను. దానికి ప్రవక్త (స), 'అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త నిన్ను అన్యాయం చేస్తారని నీ హక్కును కొల్లగొడతారని భయపడు తున్నావా?' అని అడిగారు. దానికి నేను 'ప్రవక్తా! తమరు పడకపై లేనందున మరో భార్య వద్దకు వెళ్ళారని అనుకున్నాను.' దానికి ప్రవక్త (స) ష'అబాన్ 15వ తేదీన అల్లాహ్ ఇహలోక ఆకాశంపై అవతరిస్తాడు. బనీ కల్బ్ తెగవారి మేకల కంటే అధికసంఖ్యలో ప్రజలను క్షమిస్తాడు అని ప్రవచించారు. (తిర్మిజి' / బలహీనం, బు'ఖారీ / బలహీనం, ఇబ్నె మాజహ్)

ర'జీన్‌లో "నరకానికి అర్హులైన వారిని క్షమించి వేయడం జరుగుతుందని ఉంది.

1300 [6] (صحيح) (407/1)

وَعَنْ زَيْدِ بْنِ ثَابِتٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "صَلَاةُ الْمَرْءِ فِيْ بَيْتِهِ أَفْضَلُ مِنْ صَلَاتِهِ فِيْ مَسْجِدِيْ هَذَا إِلَّا الْمَكْتُوْبَةَ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ.

1300. (6) [1/407-దృఢం]

'జైద్ బిన్ సా'బిత్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మనిషి తన నఫిల్ నమా'జు ఇంట్లో చదవడమే ఉత్తమం. ఫ'ర్ద్ నమా'జును మస్జిద్‌లో చదవడం తప్ప." [329] (అబూ దావూ'ద్, తిర్మిజి')

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

1301 [7] (صحيح) (407/1)

عَنْ عَبْدِ الرَّحْمَنِ بْنِ عَبْدِ الْقَارِيِّ قَالَ: خَرَجْتُ مَعَ عُمَرَ بْنِ الْخَطَّابِ لَيْلَةً إِلَى الْمَسْجِدِ فَإِذَا النَّاسُ أَوْزَاعٌ مُّتَفَرِّقُوْنَ يُصَلِّي الرَّجُلُ لِنَفْسِهِ. وَيُصَلِّي الرَّجُلُ فَيُصَلِّي بِصَلَاتِهِ الرَّهْطُ. فَقَالَ عُمَرُ: إِنِّيْ أَرَى لَوْ جَمَعْتُ هَؤُلَاءِ عَلَى قَارِئٍ وَّاحِدٍ لَكَانَ أَمْثَلَ ثُمَّ عَزَمَ فَجَمَعَهُمْ عَلَى أُبَيِّ بْنِ كَعْبٍ. ثُمَّ خَرَجْتُ مَعَهُ لَيْلَةً أُخْرَى وَالنَّاسُ يُصَلُّوْنَ بِصَلَاةِ قَارِئِهِمْ. قَالَ عُمَرُ رَضِيَ اللهُ عَنْهُ: نَعْمَتِ الْبِدْعَةُ هَذِهِ وَالَّتِيْ تَنَامُوْنَ عَنْهَا أَفْضَلُ مِنَ الَّتِيْ تَقُوْمُوْنَ. يُرِيْدُ آخِرَ اللَّيْلِ وَكَانَ النَّاسُ يَقُوْمُوْنَ أَوَّلَهُ. رَوَاهُ الْبُخَارِيُّ.

1301. (7) [1/407-దృఢం]

'అబ్దుర్ర'హ్మాన్ బిన్ 'అబ్దుల్ ఖారీ (ర) కథనం: నేను ఒక రోజు రాత్రి 'ఉమర్(ర)తో కలసి మస్జిద్‌లోకి వెళ్ళాను. అక్కడ ప్రజలు వేర్వేరుగా నఫిల్ నమా'జులు చదువుతున్నారు. అంటే రమ'దాన్‌లో తరావీహ్ నమా'జు ప్రతి వ్యక్తి వేర్వేరుగా చదువు తున్నాడు. కొందరు ఇద్దరు, ముగ్గురు కలసి చదువుతున్నారు. అది చూసి, 'ఉమర్ (ర) వీళ్ళందరిని ఒకే ఇమాము వెనుక చేస్తే బాగుంటుందని చెప్పి, నిశ్చయించుకొని **ఉబయ్ బిన్ క'అబ్‌ను** ఇమాముగా చేసి, అందరినీ అతని వెనుక నిలబెట్టారు. అనంతరం ఉబయ్ బిన్ క'అబ్ అందరికీ

---

329) వివరణ-1300: కొన్ని ఉల్లేఖనాల ద్వారా మస్జిదె నబవీలో ఒక నమాజు చదివితే 1000 నమా'జుల పుణ్యం లభిస్తుందని తెలుస్తుంది. ఒకవేళ ఎవరైనా తన ఇంట్లో నఫిల్ నమా'జు చదివితే 1000 నమా'జుల కంటే అధిక పుణ్యం లభిస్తుంది.

తరావీ'హ్ నమా'జు చదివించసాగారు. నేను రెండవ రోజు రాత్రి కూడా 'ఉమర్ వెంట మస్జిద్‌కు వెళ్ళాను. ప్రజలందరూ ఒకే ఇమాము వెనుక తరావీ'హ్ నమా'జు చదువుతున్నారు. అది చూసి 'ఉమర్ (ర) ఈ పద్ధతి బాగుంది, దీన్ని చదవకుండా మీరు నిద్రపోయే బదులు అంటే రాత్రి చివరి భాగంలో చదవ లేక పోవడానికి బదులు ఇది ఉత్తమంగా ఉంది. అంటే రాత్రి ప్రారంభంలో చదవటం. ప్రజలు ప్రారంభ రాత్రిలో తరావీ'హ్‌చదువుకునే వారు. [330] (బు'ఖారీ)

1302 [8] (صحيح) (407/1)

وَعَنِ السَّائِبِ بْنِ يَزِيْدٍ قَالَ: أَمَرَ عُمَرُ أُبَيَّ بْنَ كَعْبٍ وَتَمِيْمًا الدَّارِيَّ أَنْ يَّقُوْمَا لِلنَّاسِ فِيْ رَمَضَانَ بِإِحْدَى عَشَرَةَ رَكْعَةً فَكَانَ الْقَارِئُ يَقْرَأُ بِالْمِئِيْنِ حَتَّى كُنَّا نَعْتَمِدُ عَلَى الْعَصَا مِنْ طُوْلِ الْقِيَامِ فَمَا كُنَّا نَنْصَرِفُ إِلَّا فِيْ فُرُوْعِ الْفَجْرِ. رَوَاهُ مَالِكٌ.

1302. (8) [1/407-దృఢం]

సాయి'బ్ బిన్ య'జీద్ (ర) కథనం: 'ఉమర్ (ర) ఉబయ్ బిన్ క'అబ్, తమీమ్ దారీలను రమ'దాన్‌లో ప్రజలకు **11** రకాతులు చదివించమని ఆదేశించారు. ఇమాము 100 ఆయతులు గల సూరహ్ పఠించేవారు. ఇంకా ఖారీ ప్రజలకు 100 కంటే ఎక్కువ ఆయతులు గల సూరహ్ పఠించేవారు. ఖియామ్ దీర్ఘంగా ఉండటం వల్ల మాలో బలహీనులు కర్ర సహాయంతో నిలబడే వారు. మా రాత్రి నమాజు ఫజ్ర్‌కు ముందు పూర్తిఅయ్యేది. [331] (మాలిక్ - మువత్తా)

---

330) వివరణ-1301: ప్రారంభంలో తరావీహ్ నమా'జు సామూహికంగా జరిగేదికాదు.కొందరు ఒంటరిగా, కొందరు ఇద్దరు, కొందరు ముగ్గురు కలసి చదువుకునేవారు. 'ఉమర్ (ర) తన పరిపాలనా కాలంలో అందరిని ఒకే ఇమాము వెనుక నమా'జు చదవడానికి సమీకరించారు. అయితే 'రాత్రి ప్రారంభంలో ప్రజలు చదువుకునే దాని కంటే రాత్రి చివరి భాగంలోచదివే నమా'జు ఉత్తమమైనది' అని అన్నారు. అంటే ఈ క్రొత్త పద్ధతి ప్రవక్త సాంప్రదాయానికి అనుగుణంగా ఉందని అర్థం.

331) వివరణ-1302: 'ఉమర్ (ర) తన పరిపాలనా కాలంలో తరావీ'హ్ నమా'జు చదివించటానికి ఉబయ్ బిన్ క'అబ్, తమీమ్ దారీలను ఇమాములుగా నియమించారు. ఇంకా ప్రజలకు **11** రకాతులు చదివించమని ఆదేశించారు. వీటిలో **8** తరావీ'హ్, **3** విత్ర్ అయ్యేవి. ప్రవక్త(స) తన జీవితకాలంలో ఈ 11 రకాతులే చదివించారు.

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) రమజాన్‌లో **8** రకాతులు చదివించారు. ఆ తరువాత విత్ర్ నమా'జు చదివించారు. (ఇబ్నె 'హిబ్బాన్, ఇబ్నె 'ఖుజైమహ్)

హాఫిజ్ ఇబ్నె 'హజర్ ఫత్హుల్ బారీలో ఈ 'హదీసు' 'స'హీ'హ్ లేదా 'హసన్ అని పేర్కొన్నారు. నిస్ఫుర్రాయి ఫీ తఖ్రీజి అ'హాదీసి'ల్ హిదాయహ్ 1వ భాగం 293వ పేజీలో ఈ 'హదీసు' ఉంది. మరియు ఇమామ్ ము'హమ్మద్ బిన్ నస్ర్ మురూ'జీ తన పుస్తకం ఖియాముల్లైల్ 160వ పేజీలో జాబిర్ యొక్క ఈ 'హదీసు'ను తన పరంపర ద్వారా, ఈ విధంగా పేర్కొన్నారు. జాబిర్ (ర) కథనం: 'ప్రవక్త (స) రమజాన్‌లో **8** రకాతులు చదివించారు. ఆ తరువాత విత్ర్ నమా'జు చదివించారు.' జహ్బీ కూడా మీజానుల్ ఏతెదాల్ లో ఈ 'హదీసు'ను, ఇంకా దీని పరంపర ప్రామాణంకమైనదని పేర్కొన్నారు.

షౌకానీ, నైలుల్ అవతార్ ముంతఖా అల్ అఖ్బార్ 2వ భాగం పేజీ 299 లో ఇలా పేర్కొన్నారు: "రమ'దాన్‌లో ప్రవక్త (స) చదివే తరావీ'హ్ రకాతుల సంఖ్యను బు'ఖారీ, 'ఆయి'షహ్ (ర) ద్వారా ఉల్లేఖించారు. 'ప్రవక్త (స) రమ'దాన్‌లో, ఇతర దినాల్లో విత్ర్‌తో సహా, తరావీ'హ్, **11** రకాతుల కంటే అధికంగా చదివేవారు కాదు.' "

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రజలకు విత్ర్‌తో సహా 11 రకాతులు చదివించారు. (ఇబ్నుహిబ్బాన్)

జాబిర్ (ర) కథనం: ఉబయ్ బిన్ క'అబ్, రమ'దాన్‌లో ప్రవక్త (స) వద్దకు వచ్చి, 'ఓ రసూలుల్లాహ్! రాత్రి ఒక విషయం జరిగింది,' అని విన్నవించుకున్నారు. ప్రవక్త (స) 'ఏం జరిగింది ఓ ఉబయ్' అని అడిగారు. దానికి ఉబయ్, "మా ఇంటి స్త్రీలు, 'మేము ఖుర్ఆన్ చదవటం లేదు. అందువల్ల మేము మీ వెనుక నమా'జు చదువుతాము,' అని అన్నారు. అందువల్ల నేను వారికి 8 రకాతులు, మరియు విత్ర్ చదివించాను," అని అన్నారు. అది విన్న ప్రవక్త (స) మౌనంవహించారు, అంటే అనుమతించారు.

ఈ 'హదీసు'లన్నిటి ద్వారా తరావీ'హ్ నమా'జు **8** రకాత్‌లని తేలి పోతుంది. ప్రవక్త (స) ద్వారా కూడా

నిరూపణ అయి ఉంది. 'ఉమర్ (ర) కూడా తరావీ'హ్, విత్ర్ **11** రకాత్‌లు చదవాలని ఆదేశించారు.

బైహఖీ కితాబు మారిఫతుస్సునన్ వల్ ఆసార్ మొదటి భాగం 447వ పేజీలో ఇలా పేర్కొన్నారు. షాఫ'యీ కథనం, మాలిక్ కథనం, ము'హమ్మద్ బిన్ యూసుఫ్ కథనం, సాయి'బ్ బిన్ య'జీద్ కథనం, " 'ఉమర్ (ర) ఉబయ్ బిన్ క'అబ్ మరియు తమీమ్ దారీని ప్రజలకు **11**రకాతులు చదివించమని ఆదేశించారు. (బైహఖీ)

సునలె సయూద్ బిన్ మన్సూర్ లో ఇలా ఉంది: "జలాలుద్దీన్ సుయూతి రిసాలతుల్ మసాబీహ్ ఫీ సలాతి త్తరావీహ్ 19వ పేజీలో ఇలా పేర్కొన్నారు: 'అబ్దుల్ 'అ'జీ'జ్ బిన్ ము'హమ్మద్ కథనం: 'ము'హమ్మద్ బిన్ యూసుఫ్ కథనం: సాయి'బ్ బిన్ య'జీద్ కథనం: మేము 'ఉమర్ (ర) కాలంలో 11 రకాతులు చదివే వాళ్ళం.' " (సునన్ స'యీద్ బిన్ మన్'సూర్)

అల్లామా మమ్దూహ్ 20వ పేజీలో ఈ 'హదీసు' యొక్క పరంపర ప్రామాణికమైనదని పేర్కొన్నారు. సాయిబ్ బిన్ య'జీద్ ద్వారా దీనికి వ్యతిరేకంగా కూడా ఉల్లేఖనాలు ఉన్నాయి. కాని వాటిలో దీనికి సమానమైన ప్రామాణికత లేదు.

ఖియాముల్లైల్ 163వ పేజీలో ఇలా ఉంది, ఇబ్ను ఇస్హాఖ్ కథనం: ఈ విషయంలో దీనికంటే ప్రామాణికమైన 'హదీసు' నేను వినలేదు. ఎందుకంటే ప్రవక్త(స) రాత్రి నమా'జు కూడా **13** రకాతులే ఉండేది. 'స'హీ'హ్ బు'ఖారీ వివరణ ఉమ్దతుల్ ఖారీలో 5వ భాగం 357వ పేజీలో ఇలా ఉంది, అంటే ఇమామ్ మాలిక్ తనకోసం **11** రకాతులనే ఇష్టపడ్డారు. ఇంకా అబూ బకర్ అరబీ కూడా దీన్నే అనుసరించారు.

ఉమ్దతుల్ ఖారీ పైన పేర్కొన్న భాగం, పేజీలో ఖియాముల్లైల్ గురించి ఇలా ఉంది, "సాయి'బ్ బిన్ య'జీద్ కథనం: 'మేము 'ఉమర్ (ర) కాలంలో రమ'దాన్ లో**13** రకాతులు చదివే వాళ్ళం.

జలాలుద్దీన్ సుయూతి రిసాలతుల్ మసాబీహ్ ఫీ సలాతి త్తరావీహ్ 20వ పేజీలో ఇలా పేర్కొన్నారు, మా మిత్రుల్లో 'జౌజీ కథనం: ఇమామ్ మాలిక్ కథనం, ఎన్ని రకాతులపైనైతే ఉమర్ ప్రజలను ఒక త్రాటిపై చేర్చారో, అవి నాకు చాలా ప్రియమనవి. అవి 11 రకాతులే. ఇంకా ఇదే ప్రవక్త(స) నమా'జు. అతన్ని విత్ర్ తో కలిపి 11రకాతులా అని ప్రశ్నించడం జరిగింది. దానికి అతను అవును అని సమాధానం ఇచ్చారు. 13 రకాతులు కూడా దగ్గరగానే ఉన్నాయని" అనడం జరిగింది. దాని కతను "ఇవన్నీ ఎక్కడ నుండి వచ్చాయో నాకు తెలియదు," అని అన్నారు.

ముమత్తా ఇమామ్ మాలిక్ 40వ పేజీలో యజీద్ బిన్ రూమాన్ కథనం, "ప్రజలు ఉమర్(ర) కాలంలో విత్ర్ తో సహా 23 రకాతులు చదివేవారు. దీనికి సమాధానం ఏమిటంటే ,దీని పరంపర ప్రామాణికమైనది కాదు. ఈ 'హదీసు' ఉల్లేఖనకర్త యజీద్ బిన్ రూమాన్ 'ఉమర్(ర) మరణానంతరం జన్మించారు. అందువల్ల ఈ 'హదీసు' ప్రామాణికమైన, ఆచరణయోగ్యమైన 'హదీసు' కాదు."

అల్లామా జైలయీ నస్బుర్రివాయహ్ ఒకటవ భాగం 294లో య'జీద్ బిన్ రూమాన్ 'ఉమర్ (ర) కాలం పొంద లేదని పేర్కొన్నారు. ఇంకా అల్లామా ఐనీ 'స'హీ'హ్ బు'ఖారీ వివరణ ఉమ్దతుల్ ఖారీ రెండవ భాగం 804లో య'జీద్ బిన్ రూమాన్ 'ఉమర్(ర) కాలం పొందలేదని, ఇంకా పరంపర తెగి ఉందని, ఇంకా 356వ పేజీలో ఇమామ్ మాలిక్ ముమత్తాలో దాన్ని తెగిఉన్న పరంపరతో ఉల్లేఖించారని పేర్కొన్నారు.

ఇంకా దీనికి మరో సమాధానం ఏమిటంటే, ఈ ఉల్లేఖనలో 23 రకాతులు చదివేవారు, 'ఉమర్ (ర) ఆదేశంపై చదివే వారనే ప్రస్తావన లేదు. ఈ సమాధానమే మరో ఉల్లేఖనకు కూడా వర్తిస్తుంది, దాన్ని అల్లామా జైలయీ నస్బుర్రివాయహ్ మొదటి భాగం 294లో బైహఖీ ద్వారా పేర్కొన్నారు. ఇమామ్ నవవీ దీన్ని ప్రామాణిక 'హదీసు'గా పేర్కొన్నారు. సాయిబ్ బిన్ య'జీద్, "మేము 'ఉమర్(ర) కాలంలో 20 రకాతులు మరియు విత్ర్ చదివేవాళ్ళం," అని అన్నారు. ఎందుకంటే ఈ ఉల్లేఖనలో కూడా 20 రకాతులు చదివేవారు, 'ఉమర్(ర) ఆదేశంపై చదివేవారనే ప్రస్తావన లేదు. ఇదే సమాధానం మరో ఉల్లేఖనకు కూడా వర్తిస్తుంది, దాన్ని ఐనీ ఉమ్దతుల్ ఖారీ రెండవ భాగం 803 పేజీలో పేర్కొని, ఇది ప్రామాణికమైన 'హదీసు' అని అన్నారు. సాయిబ్ బిన్ య'జీద్ కథనం, "అంటే ప్రజలు 'ఉమర్ (ర) కాలంలో 20 రకాతులు చదివేవారు, ఇంకా 'ఉస్మాన్, 'అలీ కాలాల్లోనూ ఇలాగే చదివేవారు. ఎందుకంటే ఈ ఉల్లేఖనలో కూడా ఎవరి ఆదేశంతో దాని ప్రస్తావన లేదు."

ఇంకా ముసన్నిఫ్ ఇబ్ను అబీ షైబహ్ 406లో ఇలా ఉంది, మాకు వకీ ఇలా తెలిపారు, అతను ఇమామ్ మాలిక్ ద్వారా ఉల్లేఖించారు, అతను య'హ్యా బిన్ స'యీద్

1303 [9] (صحيح) (408/1)

وَعَنِ الْأَعْرَجِ قَالَ: مَا أَدْرَكْنَا النَّاسَ إِلَّا وَهُمْ يَلْعَنُونَ الْكَفَرَةَ فِيْ رَمَضَانَ قَالَ: وَكَانَ الْقَارِئُ يَقْرَأُ سُوْرَةَ الْبَقَرَةِ فِيْ ثَمَانٍ رَكَعَاتٍ وَإِذَا قَامَ بِهَا فِيْ ثِنْتَيْ عَشَرَةَ رَكْعَةً رَأَى النَّاسُ أَنَّهُ قَدْ خَفَّفَ. رَوَاهُ مَالِكٌ.

1303. (9) [1/408]

అ'అరజ్ (ర) కథనం: రమ'దాన్‌లో ముస్లిములు దు'ఆయె' ఖునూత్ చదివి అవిశ్వాసులను శపించే వారు. రమ'దాన్‌లో ఖారీ అంటే ఇమాము సూరహ్ బఖరహ్‌ను 8 రకాతుల్లో చదివేవారు. ఒకవేళ సూరహ్ బఖరహ్‌ను 12 రకాతుల్లో చదివితే, ప్రజలు తేలిగ్గా చదివించారని భావించే వారు. [332] (మాలిక్)

1304 [10] ? (408/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ أَبِيْ بَكْرٍ قَالَ: سَمِعْتُ أَبِيْ يَقُوْلُ: كُنَّا نَنْصَرِفُ فِيْ رَمَضَانَ مِنَ الْقِيَامِ فَنَسْتَعْجِلُ الْخَدَمَ بِالطَّعَامِ مَخَافَةَ فَوْتِ السَّحُوْرِ. وَفِيْ أُخْرَى مَخَافَةَ الْفَجْرِ. رَوَاهُ مَالِكٌ.

1304. (10) [1/408-?]

'అబ్దుల్లాహ్ బిన్ అబీ బక్ర్ (ర) కథనం: నేను ఉబయ్ బిన్‌క'అబ్ ను ఇలా అంటూ ఉండగా విన్నాను, మేము రమ'దాన్‌లో ఖియాముల్ లైల్ (తరావీ'హ్) పూర్తి చేసుకొని ఇంటికి వచ్చి, స'హ్రీ ఎక్కడ తప్పి పోతుందోనని సేవకులను 'త్వరగా అన్నం పెట్టమని' తొందరపెట్టే వాళ్ళం. మరో

ద్వారా ఇలా ఉల్లేఖించారు. 'ఉమర్ (ర) ప్రజలకు 20 రకాతులు చదివించ మని ఒక వ్యక్తిని ఆదేశించారు.

దీని సమాధానం ఏమిటంటే, ఇది కూడా ప్రామాణికమైన 'హదీసు' కాదు. దీని పరంపర కూడా తెగి ఉంది. ఎందు కంటే ఇమామ్ మాలిక్ గురువు య'హ్యా బిన్ స'యీద్ మదనీ కూడా 'ఉమర్ కాలం పొందలేదు, 'ఉమర్ (ర) **23**వ హిజ్రీలో వీరమరణం పొందారు. య'హ్యా బిన్ స'యీద్ **5**వ తరానికి చెందినవారు. ఇది తాబయీన్ల తరం. ఈ తరానికి చెందిన వారు ఒక్కరు లేదా ఇద్దరు ప్రవక్త(స) అనుచరులను చూసారు. ఇంకా వీరు 143 హిజ్రీ లేదా 144 హిజ్రీ లేదా దాని తరువాత మరణించారు. ఇటువంటి వారు 'ఉమర్ (ర) కాలాన్ని ఎంత మాత్రం పొందలేరు. అందువల్ల ఈ 'హదీసు' ప్రామాణికమైనది కాదు.

సారాంశం ఏమిటంటే, 'ఉమర్(ర) తరావీహ్ సామూహిక నమాజును స్థాపించి, ఇమాముకు 11 రకాతులు చదివించమని ఆదేశించారు. దీనికి వ్యతిరేకంగా ఉన్న ఉల్లేఖనాలన్నీ ప్రామాణికమైనవి కావు లేదా 'ఉమర్ (ర) ఆదేశించినట్టు ప్రస్తావన లేనివి.

కొందరు 11 మరియు 20రకాతుల ఉల్లేఖనాలను దృష్టిలో పెట్టుకొని, ముందు 'ఉమర్ ఆదేశంతో 11 రకాతులే చది వించబడేవి, తరువాత 'ఉమర్ 20 రకా'తులు చదివించ మని ఆదేశించగా, 20 రకాతులు చదివించబడసాగాయి. ఇక్కడ చర్చించే అవసరమేలేదు. ఎందుకంటే, రెండు 'హదీసు'లు ప్రామాణికమైనవైతే చర్చించ వచ్చును. 11 రకాతుల 'హదీసు' ప్రామాణికమైనది, స్పష్టంగా ఉంది. 20 రకాతుల ఉల్లేఖనలో ప్రామాణికత గాని, స్పష్టతగాని లేదు. 20 రకాతులపై ప్రవక్త (స) అనుచరులు, తాబ యీన్లు ఏకాభిప్రాయం వ్యక్తం చేసారనే కొందరి మాటలు సరైనవి కావు. ఎందుకంటే దీన్నిగురించి పండితుల మధ్య 10 అభిప్రాయాలు ఉన్నాయి: 1. కొందరి వద్ద 41 రక'అతులు, 2. కొందరి వద్ద 38 రక'అతులు, 3. కొందరి వద్ద 36 రక'అతులు, 4. కొందరి వద్ద 34 రక'అతులు, 5. కొందరి వద్ద 28 రక'అతులు, 6. కొందరి వద్ద 24 రక'అతులు, 7. కొందరి వద్ద 20 రక'అతులు, 8. కొందరి వద్ద 16 రక'అతులు, 9. కొందరి వద్ద 13 రక'అతులు, 10. కొందరి వద్ద 8 రక'అతులు. విత్ర్ తప్ప అన్ని వివరాలూ ఐనీ, తుహ్ఫతుల్ అహ్వాజ్, మిర్ ఆతుల్ మసాబీహ్ లలోచూడండి. ఇన్ని అభిప్రాయాలు ఉండగా 20 రకాతులపై ఏకాభిప్రాయం ఎలా కుదురుతుంది.

8 రకాతులకు చెందిన సాక్ష్యాధారాలతో కూడిన వివరాలు పండితులు 'అబ్దుల్లాహ్ ముహద్దిస్ 'గాజిపూరీ యొక్క పుస్తకం రకఆతు త్తరావీహ్ లో చూడండి. వాక్యాలు దీన్నుండే తీసుకోవటం జరిగింది. సాయిబ్ బిన్ యజీద్ 'హదీసు' ద్వారా బలహీనమైన వ్యక్తి దీర్ఘ ఖియామ్ లో కర్ర సహాయంతో నిలబడి నమా'జు చదవవచ్చని తెలిసింది.

332) వివరణ-1303: రమ'దాన్‌లో యుద్ధ సందర్భంగా దు'ఆయె' ఖునూత్ చదివి అవిశ్వాసులను శపించేవారు. ఇంకా 8 రకాతులు తరావీ'హ్ నమా'జు చదవబడేది. అందులో ఖారీ అంటే ఇమాము సూరహ్ బఖరహ్ పూర్తి చేసేవాడు. ఒక్కో సారి 12 రకాతులు చదివేవాడు. అంటే 12 రకాతులుకూడా చదవవచ్చును.

ఉల్లేఖనంలో 'ఎక్కడ ఉదయం అయిపోతుందోనని' అని ఉంది. (మాలిక్)

1305 [11] (ضعيف) (408/1)

وَعَنْ عَائِشَةَ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "هَلْ تَدْرِيْنَ مَا هَذِهِ اللَّيْلِ؟ "يَعْنِيْ لَيْلَةَ النِّصْفِ مِنْ شَعْبَانَ قَالَتْ: مَا فِيْهَا يَا رَسُوْلَ اللهِ. فَقَالَ: "فِيْهَا أَنْ يُكْتَبَ كُلُّ مَوْلُوْدٍ مِّنْ بَنِيْ آدَمَ فِيْ هَذِهِ السَّنَةِ وَفِيْهَا أَنْ يُكْتَبَ كُلُّ هَالِكٍ مِّنْ بَنِيْ آدَمَ فِيْ هَذِهِ السَّنَةَ وَفِيْهَا تُرْفَعُ أَعْمَالُهُمْ وَفِيْهَا تُنْزَلُ أَرْزَاقُهُمْ". فَقَالَتْ: يَا رَسُوْلَ اللهِ مَا مِنْ أَحَدٍ يَّدْخُلُ الْجَنَّةَ إِلَّا بِرَحْمَةِ اللهِ تعالى؟ فَقَالَ: "مَا مِنْ أَحَدٍ يَّدْخُلُ الْجَنَّةَ إِلَّا بِرَحْمَةِ اللهِ تَعَالى". ثَلَاثًا. قُلْتُ: وَلَا أَنْتَ يَا رَسُوْلَ اللهِ؟ فَوَضَعَ يَدَهُ عَلَى هَامَّتِهِ فَقَالَ: "وَلَا أَنَا إِلَّا أَنْ يَّتَغَمَّدَنِيَ اللهُ بِرَحْمَتِه". يَّقُوْلُهَا ثَلَاثَ مَرَّاتٍ. رَوَاهُ الْبَيْهَقِيُّ فِيْ الدَّعْوَاتِ الْكَبِيْرِ.

1305. (11) [1/408-బలహీనం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స), 'ఓ 'ఆయి'షహ్! ష'అబాన్ 15వ తేదీన ఏం జరుగుతుందో నీకు తెలుసా?' అని అన్నారు. దానికి 'ఆయి'షహ్, "మీరే చెప్పండి, ఏం జరుగుతుందో," అని అన్నారు. దానికి ప్రవక్త (స) సంవత్సరంలో పుట్టబోయే పిల్లలందరి గురించి వ్రాయడం జరుగుతుంది. ఇంకా ఈ రాత్రిలోనే మానవుల కర్మలు ఎత్తుకోవటం జరుగుతుంది. ఇంకా ఈ రాత్రిలోనే ప్రజల ఉపాధి అవతరింపజేయటం జరుగుతుంది' అని అన్నారు. దానికి 'ఆయి'షహ్ (ర), 'ఓప్రవక్తా! అల్లాహ్ కారుణ్యం ప్రమేయం లేకుండా స్వర్గంలో ప్రవేశించే వారెవరైనా ఉన్నారా' అని అడిగారు. దానికి ప్రవక్త (స) అల్లాహ్ కారుణ్యం లేకుండా ఎవ్వరూ స్వర్గంలో ప్రవేశించ లేరు. కేవలం కర్మల వల్ల స్వర్గంలో ప్రవేశించలేరు' అని అన్నారు. దానికి 'ఆయి'షహ్ (ర), 'ఓ ప్రవక్తా! మీరు కూడానా?' అని అడిగారు. దానికి ప్రవక్త (స), తన చేతిని తన తలపై పెట్టి, "అల్లాహ్ తన కారుణ్యం ద్వారా కప్పుకుంటేనే" అని మూడు సార్లు పలికారు. [333] (బైహఖీ-ద'అవాతుల్ కబీర్)

1306 [12] (ضعيف) (409/1)

وَعَنْ أَبِيْ مُوْسَى الْأَشْعَرِيِّ عَنْ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم قَالَ: "إِنَّ اللهَ تَعَالى لَيَطَّلِعُ فِيْ لَيْلَةِ النِّصْفِ مِنْ شَعْبَانَ فَيَغْفِرُ لِجَمِيْعِ خَلْقِهِ إِلَّا لِمُشْرِكٍ أَوْ مُشَاحِنٍ". رَوَاهُ ابْنُ مَاجَهُ.

1306. (12) [1/409-బలహీనం]

అబూ మూసా (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్ ష'అబాన్ 15వ తేదీన ప్రత్యేక కారుణ్య దృష్టి కలిగి ఉంటాడు. మానవులందరిని క్షమిస్తాడు. కాని, సాటి కల్పించే వారిని, ద్వేషం కలిగిఉన్న వారిని క్షమించడు. కొన్ని ఉల్లేఖనాల్లో హంతకులను క్షమించడు," అని ఉంది. (ఇబ్నె మాజహ్)

1307 [13] (ضعيف) (409/1)

وَرَوَاهُ أَحْمَدُ عَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرِو بْنِ الْعَاصِ وَفِيْ رِوَايَتِهِ: "إِلَّا اثْنَيْنِ مَشَاحِنٌ وَّقَاتِلُ نَفْسٍ".

1307. (13) [1/409-బలహీనం]

దీనినే, అ'హ్మద్, ఇబ్నె మాజహ్, 'అబ్దుల్లాహ్ బిన్ 'అమ్ర్ బిన్ అల్ 'ఆ'స్, ద్వారా కూడా ఉల్లేఖించారు.

1308 [14] (موضوع) (409/1)

وَعَنْ عَلِيٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا كَانَتْ لَيْلَةُ النِّصْفِ مِنْ شَعْبَانَ فَقُوْمُوْا لَيْلَهَا وَصُوْمُوْا يَوْمَهَا فَإِنَّ اللهَ تَعَالى يَنْزِلُ فِيْهَا لِغُرُوْبِ الشَّمْسِ إِلَى السَّمَاءِ الدُّنْيَا فَيَقُوْلُ: أَلَا مِنْ مُّسْتَغْفِرٍ فَأَغْفِرَ لَهُ؟ أَلَا مُسْتَرْزِقٍ فَأَرْزُقَهُ؟ أَلَا مُبْتَلى فَأُعَافِيَهِ؟ أَلَا كَذَا أَلَا كَذَا حَتَّى يَطْلُعَ الْفَجْرُ". رَوَاهُ ابْنُ مَاجَهُ.

1308. (14) [1/409-కల్పితం]

---

333) వివరణ-1305: ఈ 'హదీసు' ద్వారా **షబె బరాత్** ప్రాముఖ్యత తెలుస్తుంది. ఆ సంవత్సరంలో పుట్టబోయే బిడ్డలందరి గురించి వ్రాయడం జరుగుతుంది. అదే విధంగా మరణించే వారి గురించి కూడా వ్రాయడం జరుగుతుంది. అదే విధంగా అందరి ఉపాధి గురించి కూడా వ్రాయడం జరుగుతుంది. ఇంకా కర్మలు ఆకాశం వైపు ఎత్తుకోవటం జరుగుతుంది. 'ఆయి'షహ్ (ర) 'స్వర్గంలో అల్లాహ్ కారుణ్యం ద్వారా ప్రవేశిస్తారా లేక తమ కర్మల ద్వారా ప్రవేశిస్తారా?' అని ప్రశ్నించారు. దానికి ప్రవక్త (స) 'అల్లాహ్ కారుణ్యం ద్వారా స్వర్గంలో ప్రవేశించటం జరుగుతుంది, కర్మల ప్రతిఫలం దైవకారుణ్యం ద్వారా లభిస్తుంది' అని అన్నారు.

'అలీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ష'అబాన్ 15వ రాత్రి వస్తే, మీరు నఫిల్ నమా'జులు చదవండి. ఆ దినం నఫిల్ ఉపవాసం పాటించండి. ఎందుకంటే అల్లాహ్ ఆ రాత్రి సూర్యుడు అస్తమించిన తర్వాత, ప్రాపంచిక ఆకాశంపై అవతరిస్తాడు. ఇంకా, క్షమాపణ కోరేవారెవరైనా ఉన్నారా? నేను క్షమించటానికి, ఉపాధి అర్థించే వారెవరైనా ఉన్నారా? నేను ఉపాధి ప్రసాదించడానికి, నన్ను కష్టాల్లో మొరపెట్టుకునే వారెవరైనా ఉన్నారా? నేను వారిని కష్టాల నుండి గట్టెక్కించడానికి" అని ప్రకటిస్తాడు. [334] (ఇబ్నె మాజహ్)

=====

38- بَابُ صَلَاةِ الضُّحَى

38. 'దుహా (ఇ'ష్రాఖ్ మరియు చాష్త్) నమా'జులు

'సూర్యోదయం తరువాత మధ్యాహ్నానికి ముందు చదివే నఫిల్ నమా'జును **సలాతు'ద్దు'హా'** అని అంటారు. ఇది 2 రకాలు. ఒకటి పెద్దది, రెండవది చిన్నది. సూర్యోదయం తరువాత సూర్యుడు, కొంత ఎత్తుకు వచ్చిన తర్వాత చదివే నమా'జును, 1. సలాత్ అ'ద్దు'హా 'సుగ్రా' మరియు ఇ'ష్రాఖ్ నమా'జు' అని అంటారు. 2. 'సూర్యుడు ఉదయించి చాలా ఎత్తుకు వచ్చిన తర్వాత చదివే నమా'జును, సలాత్ అ'ద్దు'హా' ఉర్దూలో, **చాష్త్** నమా'జు' అని అంటారు. దీనికి చాలా ప్రాధాన్యత ఉంది.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1309 [1] (متفق عليه) (411/1)

عَنْ أُمِّ هَانِئٍ قَالَتْ: إِنَّ النَّبِيَّ صلى الله عليه وسلم دَخَلَ بَيْتَهَا يَوْمَ فَتْحِ مَكَّةَ فَاغْتَسَلَ وَصَلَّى ثَمَانِيَ رَكَعَاتٍ فَلَمْ أَرَ صَلَاةً قَطُّ أَخَفَّ مِنْهَا غَيْرَ أَنَّهُ يُتِمُّ الرُّكُوعَ وَالسُّجُودَ. وَقَالَتْ فِي رِوَايَةٍ أُخْرَى: وَذَلِكَ ضُحًى.

1309. (1) [1/411-ఏకీభవితం]

ఉమ్మె హానీ (ర) కథనం: ప్రవక్త (స) మక్కహ్ విజయం నాడు మా ఇంటికి వచ్చారు, స్నానం చేశారు, ఇంకా 8 రకాతులు నమా'జు చదివారు. ఇంత తేలికైన నమా'జు నేను చూడలేదు. కాని ప్రవక్త (స) రుకూ', సజ్దాలు పూర్తిగా చేశారు. అయితే చదివింది 'ద్దు'హా' నమా'జు. [335] (బు'ఖారీ, ముస్లిమ్)

1310 [2] (صحيح) (411/1)

وَعَنْ مُعَاذَةَ قَالَتْ: سَأَلْتُ عَائِشَةَ: كَمْ كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُصَلِّيْ صَلَاةَ الضُّحَى؟ قَالَتْ: أَرْبَعَ رَكَعَاتٍ وَّيَزِيْدُ مَا شَاءَ اللهُ. رَوَاهُ مُسْلِمٌ.

1310. (2) [1/411-దృఢం]

ము'ఆజ్ (ర) కథనం: నేను 'ఆయి'షహ్ (ర) ను 'ప్రవక్త (స) 'ద్దు'హా' నమా'జు ఎన్నిరకా'తులు చదివేవారు' అని అడిగాను. దానికి ఆమె నాలుగు లేదా అంతకంటే అల్లాహ్ కోరినంత అధికంగా చదివేవారు,' అని అన్నారు. [336] (ముస్లిమ్)

1311 [3] (صحيح) (411/1)

وَعَنْ أَبِيْ ذَرٍّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "يُصْبِحُ عَلَى كُلِّ سُلَامَيِ مِنْ أَحَدِكُمْ صَدَقَةٌ، فَكُلُّ تَسْبِيْحَةٍ صَدَقَةٌ، وَكُلُّ تَحْمِيْدَةٍ صَدَقَةٌ، وَكُلُّ تَهْلِيْلَةٍ صَدَقَةٌ، وَكُلُّ تَكْبِيْرَةٍ صَدَقَةٌ، وَأَمْرٌ بِالْمَعْرُوْفِ صَدَقَةٌ، وَنَهْيٌ عَنِ الْمُنْكَرِ صَدَقَةٌ، وَيُجْزِئُ مِنْ ذَلِكَ رَكْعَتَانِ يَرْكَعُهُمَا مِنَ الضُّحَى". رَوَاهُ مُسْلِمٌ.

1311. (3) [1/411-దృఢం]

అబూ జ'ర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ప్రతి రోజూ ఉదయం ప్రతి మానవునిపై అతని ప్రతికీలు తరఫున 'సదఖహ్ చేయటం తప్పనిసరి. సుబ్'హానల్లాహ్ పలకటం 'సదఖహ్, అల్'హమ్దు లిల్లాహ్ పలకటం సదఖహ్, లా ఇ'లాహ ఇల్లల్లాహ్

---

334) వివరణ1308: షబె బరాత్ ప్రాధాన్యత, ప్రత్యేకతల గురించి అనేక 'హదీసు'లు ఉన్నాయి. కాని వీటిలో చాలా బలహీన 'హదీసు'లు ఉన్నాయి.

335) వివరణ1309: ఈ 'హదీసు' ద్వారా 'ద్దు'హా' నమా'జు **8** రకాతులని తెలిసింది. రెండు-రెండు లేదా 4-4 చదవ వచ్చు. అయితే ఖిరా'అత్ తేలిగ్గా చేయడం అభిలషణీయం. ఉమ్మె హానీ(ర), **'అలీ (ర) సోదరి.**

336) వివరణ-1310: ఈ 'హదీసు' ద్వారా 'ద్దు'హా' నమా'జు 4 రకాతులు కూడా చదవవచ్చని తెలిసింది.

పలకటం సదఖహ్, అల్లాహు అక్బర్ పలకటం సదఖహ్, మంచిమాట మాట్లాడటం సదఖహ్, చెడు నుండి వారించటం సదఖహ్, ఈ విషయాలన్నిటికీ 'ద్దు'హా' రెండురకాతుల నమా'జ్ సరిపోతుంది." [337] (ముస్లిమ్)

1312 [4] (صحيح) (411/1)

وَعَنْ زَيْدِ بْنِ أَرْقَمَ أَنَّهُ رَأَى قَوْمًا يُّصَلُّوْنَ مِنَ الضُّحَى فَقَالَ: لَقَدْ عَلِمُوْا أَنَّ الصَّلَاةَ فِيْ غَيْرِ هَذِهِ السَّاعَةِ أَفْضَلُ. إِنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ: "صَلَاةُ الْأَوَّابِيْنَ حِيْنَ تَرْمُضُ الْفِصَالُ". رَوَاهُ مُسْلِمٌ.

1312. (4) [1/411-దృఢం]

'జైద్ బిన్ అర్ఖమ్ ప్రజలను 'ద్దు'హా' నమా'జు చదువుతుండగా చూచి, ఈ నమా'జు ఈ సమయం కాక మరో సమయంలో చదవటం ఉత్తమం అని వీరికి తెలుసు. ప్రవక్త (స), "అవ్వాబీన్ నమా'జు అంటే దైవ భక్తుల నమా'జు ఒంటె బిడ్డకాలు వేడెక్కిన తరువాత చదివే నమా'జు. అంటే సూర్యుడు ఎత్తుకు వచ్చి, ప్రతి వస్తువు వేడెక్కిన తరువాత చదివే నమా'జు అని ప్రవచించారని," అన్నారు. [338] (ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1313 [5] (صحيح) (412/1)

وَعَنْ أَبِيْ الدَّرْدَاءِ وَأَبِيْ ذَرٍّ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَا: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "عَنِ اللهِ تَبَارَكَ وَتَعَالَى أَنَّهُ قَالَ: يَا ابْنَ آدَمَ ارْكَعْ لِيْ أَرْبَعَ رَكَعَاتٍ مِّنْ أَوَّلِ النَّهَارِ أَكْفِكَ آخِرَهُ". رَوَاهُ التِّرْمِذِيُّ.

1313. (5) [1/412-దృఢం]

అబూ దర్దా' మరియు అబూ జ'ర్ (ర) కథనం: ప్రవక్త(స) ప్రవచనం, "అల్లాహ్ ఆదేశం: 'ఓ మానవుడా! నీవు ఉదయం 4 రకాతులు నా కోసం నమా'జ్ చదువుకో, దినం చివరి వరకు అంటే సాయంత్రంవరకు నేను నీకురక్షకునిగా ఉంటాను.' "[339] (తిర్మిజి')

1314 [6] (صحيح) (412/1)

وَرَوَاهُ أَبُوْ دَاوُدَ وَالدَّارِمِيُّ عَنْ نَعِيْمِ بْنِ هَمَّارٍ الْغَطْفَانِيِّ وَأَحْمَدُ عَنْهُمْ.

1314. (6) [1/412-దృఢం]

అబూ దావూద్, దార్మీ, దీనిని న'యీమ్ బిన్ హమ్మార్ 'గత్ఫాని ద్వారా కూడా ఉల్లేఖించారు.

1315 [7] (صحيح) (412/1)

وَعَنْ بُرَيْدَةَ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "فِيْ الْإِنْسَانِ ثَلَاثُمِائَةٍ وَّسِتُّوْنَ مُفْصِلًا فَعَلَيْهِ أَنْ يَّتَصَدَّقَ عَنْ كُلِّ مَفْصِلٍ مِّنْهُ بِصَدَقَةٍ". قَالُوْا: وَمَنْ يُّطِيْقُ ذَلِكَ يَا نَبِيَّ اللهِ؟ قَالَ: "النُّخَاعَةُ فِيْ الْمَسْجِدِ تَدْفِنُهَا وَالشَّيْءُ تُنَحِّيْهِ عَنِ الطَّرِيْقِ فَإِنْ لَمْ تَجِدْ فَرَكْعَتَا الضُّحَى تُجْزِئُكَ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1315. (7) [1/412-దృఢం]

బురైదహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను. 'మానవుని శరీరంలో 360 కీళ్ళు ఉన్నాయి. ప్రతికీలుకు బదులుగా దానం చేయడం ఉత్తమం.' దానికి ప్రజలు, 'ఓ ప్రవక్తా! అంత శక్తి ఎవరివద్ద ఉంది' అని విన్నవించుకున్నారు. దానికి ప్రవక్త (స) మస్జిద్‌లో పడి ఉన్న ఉమ్మిని కప్పివేయ

---

337) వివరణ-1311: అంటే రాత్రంతా నిద్రపోయిన తర్వాత, ఉదయం క్షేమంగా మేల్కొన్న తరువాత, అతని శరీరంలోని ఏ భాగం, ఏ కీలు నొప్పిగా లేక పోవటం వల్ల, ప్రతికీలు తరఫున కృతజ్ఞతగా దానం (సదఖహ్) చేయడం ఉత్తమం. మానవుని శరీరంలో 360 కీళ్ళు ఉన్నాయి. వాటి ప్రకారం డబ్బు దానం చేయటం కష్టం. అందువల్ల ఇస్లామ్ దానం చేసే సులభమైన పద్ధతి నిర్దేశించింది. రెండు రకాతుల 'ద్దు'హా' నమాజ్ చదువు కుంటే వీటన్నిటి తరఫున దానం చెల్లించినట్టు అవుతుంది.

338) వివరణ-1312: అంటే చాష్త్ నమా'జు, ఇష్‌రాఖ్ నమా'జు కంటే శ్రేష్ఠమైనది.

339) వివరణ-1313&1314: ఇది **'హదీసె' ఖుదుసి.** అంటే అల్లాహ్ ఇలా ఆదేశిస్తున్నాడు, "ఓ మానవుడా! నీవు ఉదయం 'ద్దు'హా' నమా'జు చదువుకో, సాయంత్రం వరకు నీ అవసరాలన్నీ తీర్చుతాను, కష్టాల నుండి దూరం చేస్తాను. ఆపదల నుండి కాపాడుతాను." ఈ 'హదీసు'ద్వారా 'ద్దు'హా'నమా'జు విశిష్ఠత అర్థమవుతుంది.

డం, దాన్ని శుభ్రపరచడం దానం అవుతుంది. దారిలో ఉన్న హానికరమైన వస్తువును తీసి పారవేయడం దానం అవుతుంది. ఒకవేళ వీటిలో ఏది దొరక్కపోతే రెండు రకా'తులు 'ద్దు'హా' నమా'జు చదువు కుంటే సరిపోతుంది అని ప్రవచించారు. (అబూ దావూద్)

1316 [8] (ضعيف) (413/1)

وَعَنْ أَنَسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ صَلَّى الضُّحَى ثِنْتَيْ عَشَرَةَ رَكْعَةً بَنَى اللهُ لَهُ قَصْرًا مِّنْ ذَهَبٍ فِيْ الْجَنَّةِ". رَوَاهُ التِّرْمِذِيُّ وَابْنُ مَاجَهُ وَقَالَ التِّرْمِذِيُّ: هَذَا حَدِيْثٌ غَرِيْبٌ لَا نَعْرِفُهُ إِلَّا مِنْ هَذَا الْوَجْهِ.

1316. (8) [1/413-బలహీనం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "12 రకాతులు 'ద్దు'హా' నమా'జు చదువుతూ ఉండే వ్యక్తి కోసం అల్లాహ్ (త) స్వర్గంలో భవనం నిర్మిస్తాడు." (తిర్మిజ' / ఏకోల్లేఖనం, ఇబ్నె మాజహ్).

1317 [9] (ضعيف) (413/1)

وَعَنْ مُعَاذِ بْنِ أَنَسٍ الْجُهَنِّيْ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ قَعَدَ فِيْ مُصَلَّاهُ حِيْنَ يَنْصَرِفُ مِنْ صَلَاةِ الصُّبْحِ حَتَّى يُسَبِّحَ رَكْعَتَيِ الضُّحَى لَا يَقُوْلُ إِلَّا خَيْرًا غُفِرَ لَهُ خَطَايَاهُ وَإِنْ كَانَتْ أَكْثَرَ مِنْ زَبَدِ الْبَحْرِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1317. (9) [1/413-బలహీనం]

ము'ఆజ్' బిన్ అనస్ జుహ్నీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఫజ్ర్ నమా'జు చదివి, తన ముసల్లాపై సూర్యోదయం వరకు కూర్చొని, సూర్యోదయం తరువాత 2 రకాతుల **ఇ'ష్రాఖ్** నమా'జు చదివితే, ఈ మధ్య కేవలం మంచి మాటలే మాట్లాడి ఉంటే, అతని పాపాలన్నీ క్షమించబడతాయి. సముద్రంపై ఉన్న నురుగు కంటే అధికంగా ఉన్నా సరే. (అబూ దావూద్)

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

1318 [10] (ضعيف) (413/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ حَافَظَ عَلَى شُفْعَةِ الضُّحَى غُفِرَتْ لَهُ ذُنُوْبُهُ وَإِنْ كَانَتْ مِثْلَ زَبَدِ الْبَحْرِ". رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَابْنُ مَاجَهُ.

1318. (10) [1/413-బలహీనం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం " 'దుహా నమా'జు యొక్క రెండు రకాతులను పరిరక్షిస్తూ ఉండే వ్యక్తి పాపాలు క్షమించబడతాయి, సముద్రంలోని నురుగుకు సమానంగా ఉన్నా సరే." (అ'హ్మద్, తిర్మిజ', ఇబ్నె మాజహ్)

1319 [11] (صحيح) (413/1)

وَعَنْ عَائِشَةَ أَنَّهَا كَانَتْ تُصَلِّيْ الضُّحَى ثَمَانِيَ رَكَعَاتٍ ثُمَّ تَقُوْلُ: "لَوْ نُشِرَ لِيْ أَبَوَايَ مَا تَرَكْتُهَا". رَوَاهُ مَالِكٌ.

1319. (11) [1/413-దృఢం]

'ఆయి'షహ్ (ర) 'దుహా యొక్క 8 రకాతులు చదివే వారు. ఇంకా 'ఒకవేళ నా తల్లిదండ్రులు తిరిగి సజీవులు చేయబడినా నేను వీటిని ఎంతమాత్రం వదలను' అని అనేవారు. [340] (మాలిక్)

1320 [12] (ضعيف) (413/1)

وَعَنْ أَبِيْ سَعِيْدٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُصَلِّي الضُّحَى حَتَّى نَقُوْلَ: لَا يَدَعُهَا وَيَدَعُهَا حَتَّى نَقُوْلُ: لَا يُصَلِّيْهَا. رَوَاهُ التِّرْمِذِيُّ.

1320. (12) [1/413-బలహీనం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: ప్రవక్త (స) 'దుహా నమా'జును చదివేవారు. చివరికి మేము 'ప్రవక్త (స) మరి విరమించరు' అని చెప్పుకునే వాళ్ళం. ప్రవక్త (స) వదలివేస్తే మేము 'ప్రవక్త (స) మరిచదవరు' అని అనుకునే వాళ్ళం. [341] (తిర్మిజ')

1321 [13] (صحيح) (414/1)

وَعَنْ مُوَرِّقٍ الْعِجْلِيِّ قَالَ: قُلْتُ لِابْنِ عُمَرَ: تُصَلِّي الضُّحَى؟ قَالَ: لَا. قُلْتُ: فَعُمَرُ؟ قَالَ: لَا. قُلْتُ: فَأَبُوْ بَكْرٍ؟ قَالَ: لَا. قُلْتُ: فَالنَّبِيُّ صلى الله عليه وسلم؟ قَالَ: لَا إِخَالُهُ. رَوَاهُ الْبُخَارِيُّ.

---

340) వివరణ-1319: చనిపోయిన వ్యక్తి మళ్ళీ సజీవం కావటం అసంభవం. ఒకవేళ తల్లిదండ్రులు తిరిగి సజీవులైనా ఆ సంతోషంలో నేను 'దుహా నమా'జును వదలను. 'దుహా నమా'జు చదివిన తరువాత నా తల్లి దండ్రులతో కలుస్తాను.

341) వివరణ-1320: అంటే ఎల్లప్పుడూ చదివేవారు కాదు. ఒక్కోసారి చదివితే విరామం లేకుండా చదివేవారు, వదలివేస్తే చాలా రోజులు వదలివేసేవారు.

1321. (13) [1/414-దృఢం]

ముహర్రిఖ్ అల్ 'అజలి (ర) కథనం: నేను 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్‌ను మీరు 'దుహా నమా'జు చదువుతారా' అని అడిగితే, 'లేదు' అన్నారు. దానికి నేను 'ఉమర్ (ర) చదివే వారా' అని అడిగాను. దానికి అతను 'లేదు' అన్నారు. మళ్ళీ నేను 'అబూ బకర్ (ర) చదివే వారా' అని అడిగాను. దానికి అతను 'లేదు' అన్నారు. మళ్ళీనేను 'ప్రవక్త (స) చదివే వారా' అని అడిగాను. దానికి అతను 'ప్రవక్త (స) కూడా చదివేవారుకారని నా అభిప్రాయం అన్నారు. [342] (బు'ఖారీ)

=====

39-بَابُ التَّطَوُّعِ

39. అదనపు (నఫిల్) నమా'జులు

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1322 [1] (متفق عليه) (415/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم لِبِلَالٍ عِنْدَ صَلَاةِ الْفَجْرِ: "يَا بِلَالُ حَدِّثْنِيْ بِأَرْجَى عَمَلٍ عَمِلْتَهُ فِيْ الْإِسْلَامِ فَإِنِّيْ سَمِعْتُ دَفَّ نَعْلَيْكَ بَيْنَ يَدَيَّ الْجَنَّةَ". قَالَ: مَا عَمِلْتُ عَمَلًا أَرْجَى عِنْدِيْ أَنِّيْ لَمْ أَتَطَهَّرْ طُهُوْرًا مِّنْ سَاعَةٍ مِّنْ لَيْلٍ وَّلَا نَهَارٍ إِلَّا صَلَّيْتُ بِذَلِكَ الطُّهُوْرِ مَا كُتِبَ لِيْ أَنْ أُصَلِّيَ .

1322. (1) [1/415-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఫజ్ర్ సమయంలో బిలాల్‌ను, 'ఓ బిలాల్! ఇస్లామ్ స్థితిలో నీవు చేసిన గొప్ప పని ఏదైనా ఉంటే చెప్పు, ఎందు కంటే స్వర్గంలో నేను నా ముందు నీ చెప్పుల శబ్దం విన్నాను' అని అన్నారు. దానికి బిలాల్(ర), 'చెప్పుకోదగ్గ పనేదీచేయలేదు గాని, రాత్రి పగళ్ళలో వు'దూ చేసినప్పుడల్లా అల్లాహ్ కోరినన్ని రకా'తుల నమా'జు చదివేవాడిని,' అని అన్నారు. [343] (బు'ఖారీ, ముస్లిమ్)

1323 [2] (صحيح) (415/1)

عَنْ جَابِرِ بْنِ عَبْدُ اللهِ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُعَلِّمُنَا الْاِسْتِخَارَةَ فِيْ الْأُمُوْرِ كَمَا يُعَلِّمُنَا السُّوْرَةَ مِنَ الْقُرْآنِ يَقُوْلُ: "إِذَا هَمَّ أَحَدُكُمْ بِالْأَمْرِ فَلْيَرْكَعْ رَكْعَتَيْنِ مِنْ غَيْرِ الْفَرِيْضَةِ ثُمَّ لِيَقُلْ: "اَللّٰهُمَّ إِنِّيْ أَسْتَخِيْرُكَ بِعِلْمِكَ وَأَسْتَقْدِرُكَ بِقُدْرَتِكَ وَأَسْأَلُكَ مِنْ فَضْلِكَ الْعَظِيْمِ فَإِنَّكَ تَقْدِرُ وَلَا أَقْدِرُ وَتَعْلَمُ وَلَا أَعْلَمُ وَأَنْتَ عَلَّامُ الْغُيُوْبِ. اَللّٰهُمَّ إِنْ كُنْتَ تَعْلَمُ أَنَّ هَذَا الْأَمْرَ خَيْرٌ لِّيْ فِيْ دِيْنِيْ وَمَعَاشِيْ وَعَاقِبَةِ أَمْرِيْ أَوْقَالَ فِيْ عَاجِلِ أَمْرِيْ وَآجِلِهِ فَاقْدِرْهُ لِيْ وَيَسِّرْهُ لِيْ ثُمَّ بَارِكْ لِيْ فِيْهِ. وَإِنْ كُنْتَ تَعْلَمُ أَنَّ هَذَا الْأَمْرَ شَرٌّ لِيْ فِيْ دِيْنِيْ وَمَعَاشِيْ وَعَاقِبَةِ أَمْرِيْ أَوْ قَالَ فِيْ عَاجِلِ أَمْرِيْ وَآجِلِهِ فَاصْرِفْهُ عَنِّيْ وَاصْرِفْنِيْ عَنْهُ وَاقْدُرْ لِيَ الْخَيْرَ حَيْثُ كَانَ ثُمَّ أَرْضِنِيْ بِهِ". قَالَ: "وَيُسَمِّيْ حَاجَتَهُ." رَوَاهُ الْبُخَارِيُّ.

1323. (2) [1/415-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) మాకు అన్ని పనుల్లోనూ ఇస్తిఖారహ్ గురించి, ఏవిధంగా ఖుర్ఆన్ లోని సూరహ్ నేర్పించేవారో ఆవిధంగా నేర్పించేవారు. ఇంకా మీలో ఎవరైనా ఏదైనా పనిచేయాలని సంకల్పిస్తే ఫ'ర్ద్ నమా'జును వదలి రెండు రకాతులు నమా'జు చదివి ఆ తరువాత ఈ దు'ఆను పఠించాలి. మరియు "హాజ'ల్ అమ్ర్"కి బదులు ఆ పని పేరు పలకాలి. దు'ఆయె' ఇస్తి'ఖారహ్: "అల్లాహుమ్మ ఇన్నీ అస్త'ఖీరుక బి 'ఇల్మిక, వ అస్తఖ్‌దిరుక బి ఖుద్‌రతిక, వ అస్అలుక మిన్ ఫ'ద్ లిక అల్ 'అ"జీమ్, ఫ ఇన్నక తఖ్‌దిరు వలా అఖ్‌దిరు, వ

342) వివరణ-1321: అంటే ఎల్లప్పుడూ చదివేవారు కాదు. లేదా మస్జిద్‌లో ప్రజల ముందు చదివేవారు కాదు. అప్పు డప్పుడూ చదివేవారనేది వాస్తవం.

343) వివరణ-1322: అంటే మే'రాజ్‌లో ప్రవక్త (స) స్వర్గంలోకి వెళ్ళారు. అక్కడ ప్రవక్త (స) బిలాల్‌ను చెప్పులు ధరించి తన ముందు నడుస్తూ ఉండటం విన్నారు. ప్రవక్త (స) బిలాల్‌ను "ఏదైనా గొప్పపని చేశావా స్వర్గంలో నాముందు నడుస్తూ ఉండటం నేను విన్నాను" అని అన్నారు. దానికి బిలాల్, నేను తహియ్యతుల్ వు'దూ చదువుతాను. ఇదే నా గొప్ప పని. బిలాల్ సేవకులు గనుక యజమాని రక్షణ కోసం ముందు నడవటంలో తప్పులేదు.

త'అలము వలా అ'అలము, వ అన్‌తల్ 'అల్లాముల్ 'గుయూబ్. అల్లాహుమ్మ ఇన్‌కున్‌త త'అలము, అన్న హాజల్ అమ్‌ర్ 'ఖైరున్ లి, ఫీ దీని, వ మ'ఆషి, వ 'ఆఖిబతి అమ్‌రీ, అవ్ ఖాల – ఫి ఆజిలి అమ్‌రీ వ ఆజిలిహీ – ఫఖ్‌దిర్‌హూ లి, వ య'స్సిరుహూ లి, సు'మ్మ బారిక్ లి ఫీహ్. వ ఇన్‌కున్‌త త'అలము అన్న హాజ'ల్ అమ్‌ర షర్రుల్ లి ఫీ దీని, వ మ'ఆషి, వ 'ఆఖిబతి అమ్‌రీ, అవ్ ఖాల – ఫి ఆజిలి అమ్‌రీ వ ఆజిలిహీ, ఫ'స్‌రిఫ్‌హూ 'అన్నీ, వ'స్‌రిఫ్ నీ అన్‌హూ, వ అఖ్‌దిర్‌లి అల్ ఖైరన్ 'హైసు కాన, సుమ్మ అర్'దినీ బిహీ." ఖాల సుమ్మ యుసమ్మీ 'హాజతుహూ. -- 'ఓ అల్లాహ్! నేను, నీ జ్ఞానం ద్వారా మంచిని అర్థిస్తున్నాను. నీ శక్తి ద్వారా శక్తిని కోరుతున్నాను. ఇంకా నేను నీ అత్యుత్తమ అనుగ్రహాన్ని కోరుతున్నాను. ఎందుకంటే నీవే సర్వశక్తి గల వాడవు. నాకు శక్తిలేదు. నీకే తెలుసు నాకు తెలియదు. అగోచరాలను గురించి తెలిసినవాడవు నీవే. ఓ అల్లాహ్! ఒక వేళ ఈ పని నాకు ధార్మికంగా, ఉపాధి మార్గంగా, పర్యవసానంగా, మంచిదైతే, దీన్ని నాకు సులభతరం చేయి. ఇంకా అందులో నాకు శుభం ప్రసాదించు. ఒకవేళ ఇది నా కొరకు ప్రాపంచిక పరంగా, ఉపాధిపరంగా మంచిది కాకపోతే నా నుండి దీన్ని దూరం చేయి. ఎక్కడున్నా నాకు మంచిని ప్రసాదించు, ఇంకా దాని ద్వారా నన్ను సంతోషపరచు.' [344] (బు'ఖారీ)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1324 [3] (حسن) (416/1)

وَعَنْ عَلِيٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: حَدَّثَنِيْ أَبُوْ بَكْرٍ وَصَدَقَ أَبُوْ بَكْرٍ. قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "مَا مِنْ رَجُلٍ يُذْنِبُ ذَنْبًا ثُمَّ يَقُوْمُ فَيَتَطَهَّرُ. ثُمَّ يُصَلِّيْ ثُمَّ يَسْتَغْفِرُ اللهُ إِلَّا غَفَرَ اللهُ لَهُ. ثُمَّ قَرَأَ هَذِهِ الاية: (وَالَّذِيْنَ إِذَا فَعَلُوْا فَاحِشَةً أَوْ ظَلَمُوْا أَنْفُسَهُمْ ذَكَرُوْا اللهَ فَاسْتَغْفَرُوا لِذُنُوْبِهِمْ؛ 3: 135) رَوَاهُ التِّرْمِذِيُّ وَابْنُ مَاجَهُ إِلَّا أَنَّ ابْنَ مَاجَهُ لَمْ يَذْكُرِ الْآيَةَ.

1324. (3) [1/416-ప్రామాణికం]

'అలీ (ర) కథనం: అబూ బకర్ (ర) నాకు 'హదీసు' వినిపించారు, "ప్రవక్త (స) ఇలా ప్రవచించారు, "ఎవరైనా పాపం చేస్తే, వు'జూ చేసి, నమా'జు చదివి, ఆ తరువాత అల్లాహ్‌ను క్షమాపణ కోరితే, అల్లాహ్ క్షమిస్తాడు' అని పలికి ఈ ఆయతు చదివారు: "వల్లజీన ఇ'జా ఫ'అలూ ఫాహిషతన్, అవ్ "జలమూ అన్‌ఫుసహుమ్ 'జకరుల్లాహ ఫస్త'గ్‌ఫిరూ లిజు'నూ బిహిమ్. వ మయ్య'గ్‌ఫిరు జ్జు'నూబ ఇల్లా అల్లాహు, వలమ్ యుసిర్రూ 'అలా మా ఫ'అలూ వహుమ్ య'అలమూన్." (సూ. ఆల ఇమ్రాన్, **3:135**) (తిర్మిజి', ఇబ్నె మాజహ్) ఇబ్నె మాజహ్ ఈ ఆయతును ప్రస్తావించలేదు.

1325 [4] (ضعيف) (416/1)

وَعَنْ حُذَيْفَةَ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم إِذَا حَزَبَهُ أَمْرٌ صَلَّى. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1325. [1/416-బలహీనం]

హుజై'ఫహ్ (ర) కథనం: ప్రవక్త (స)కు ఏదైనా కష్టం లేదా ఆపద ఎదురైతే, ప్రవక్త (స) నమా'జు చదువుతారు. [345] (అబూ దావూద్)

---

344) వివరణ-1323: ఇస్తి'ఖారహ్ ప్రత్యేకతలను గురించి అనేక 'హదీసు'ల్లో ప్రస్తావించడం జరిగింది. ప్రవక్త (స) ఇస్తి'ఖారహ్ చేసిన వారు ఎన్నడూ అవమానానికి గురి కారని, నష్టానికి గురికారని ప్రవచించారు. ఇస్తి'ఖారహ్ చేయటం ఉత్తమ సంకల్పానికి చిహ్నం. ఇస్తి'ఖారహ్ చేయకపోవటం దురదృష్టకరం. ప్రవక్త (స) తన అనుచరులకు ఖుర్‌ఆన్ సూరహ్ లు నేర్పించినట్టు నేర్పించే వారు. ఇస్తి'ఖారహ్ పద్ధతి ఏమిటంటే, 2 రక'అతులు నఫిల్ నమా'జు చదివి, దు'ఆయె' ఇస్తి'ఖారహ్ చదవాలి. హాజ'ల్ అమ్‌ర్ అనేచోట పనిని ప్రస్తావించాలి. ప్రవక్త (స) ఏదైనా పనికి సంకల్పం చేసుకుంటే "అల్లాహుమ్మఖిర్, వఖ్‌తర్ లీ" అని పలికేవారు. (తిర్మిజి')

ప్రవక్త (స) అనస్‌ను, 'ఓ అనస్! నీవు ఏ దైనా పనికి సంకల్పించు కుంటే 7 సార్లు ఇస్తి'ఖారహ్ చేసుకో, ఆ తరువాత నీ హృదయంలో వచ్చింది చేయి అందులో నీ కోసం మంచి ఉంది.' (ఇబ్ను సిన్నీ)

345) వివరణ-1325: ఎందు కంటే నమా'జు చదవటం వల్ల ఆపదలు తొలగిపోతాయి. అల్లాహ్ **ఆదేశం**: "ఓ విశ్వాసులారా! సహనం మరియు నమా'జుల ద్వారా సహాయం అర్థించండి.

1326 [5] (صحيح) (416/1)

وَعَنْ بُرَيْدَةَ قَالَ: أَصْبَحَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فَدَعَا بِلَالًا فَقَالَ: "بِمَ سَبَقْتَنِيْ إِلَى الْجَنَّةِ مَا دَخَلْتُ الْجَنَّةَ قَطُّ إِلَّا سَمِعْتُ خَشْخَشَتَكَ أَمَامِيْ". قَالَ: يَا رَسُوْلَ اللهِ مَا أَذَّنْتُ قَطُّ إِلَّا صَلَّيْتُ رَكْعَتَيْنِ وَمَا أَصَابَنِيْ حَدَثٌ قَطُّ إِلَّا تَوَضَّأْتُ عِنْدَهُ وَرَأَيْتُ أَنَّ لِلهِ عَلَيَّ رَكْعَتَيْنِ. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "بِهِمَا". رَوَاهُ التِّرْمِذِيُّ.

1326. (5) [1/416-దృఢం]

బురైదహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఉదయం నమా'జు తర్వాత బిలాల్‌ను పిలిచి, "నువ్వు ఏ గొప్ప పని చేయటంవల్ల స్వర్గంలో నాకంటే ముందు నడుస్తున్నావు. స్వర్గంలో నేను ఎక్కడ నడచినా నీ చెప్పులశబ్దం విన్నాను" అని అన్నారు. దానికి బిలాల్, ఓ ప్రవక్తా! నేను అజా'న్ ఇచ్చి నప్పుడు, అజా'న్ తరువాత 2 రక'అతులు సున్నత్ చదువుకుంటాను. ఇంకా వు'దూ చేసిన తర్వాత 2 రక'అతులు చదువుకుంటాను. నేను వు'దూ మరియు అ'జా'న్‌ల తర్వాత రెండు రక'అతులు తప్పకుండా చదువుకుంటాను' అని అన్నారు. అప్పుడు ప్రవక్త (స), 'ఈ రెంటివల్లే నీవు స్వర్గంలో నా ముందు ఉన్నావు,' అని అన్నారు. (తిర్మిజ')

1327 [6] (موضوع) (417/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ أَبِيْ أَوْفَى قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ كَانَتْ لَهُ حَاجَةٌ إِلَى اللهِ أَوْ إِلَى أَحَدٍ مِّنْ بَنِيْ آدَمَ فَلْيَتَوَضَّأْ فَلْيُحْسِنِ الْوُضُوْءَ ثُمَّ لِيُصَلِّ رَكْعَتَيْنِ. ثُمَّ لِيُثْنِ عَلَى اللهِ تَعَالَى وَلْيُصَلِّ عَلَى النَّبِيِّ صَلَى الله عليه وسلم. ثُمَّ لِيَقُلْ: لَا إِلَهَ إِلَّا اللهُ الْحَلِيْمُ الْكَرِيْمُ سُبْحَانَ اللهِ رَبِّ الْعَرْشِ الْعَظِيْمِ وَالْحَمْدُ لِلهِ رَبِّ الْعَالَمِيْنَ أَسْأَلُكَ مُوْجِبَاتِ رَحْمَتِكَ وَعَزَائِمَ مَغْفِرَتِكَ وَالْغَنِيْمَةَ مِنْ كُلِّ بِرٍّ وَالسَّلَامَةَ مِنْ كُلِّ إِثْمٍ لَا تَدَعْ لِيْ ذَنْبًا إِلَّا غَفَرْتَهُ وَلَا هُمًا إِلَّا فَرَّجْتَهُ وَلَا حَاجَةً هِيَ لَكَ رِضًى إِلَّا قَضَيْتَهَا يَا أَرْحَمَ الرَّاحِمِيْنَ". رَوَاهُ التِّرْمِذِيُّ وَابْنُ مَاجَهْ. وَقَالَ التِّرْمِذِيُّ: هَذَا حَدِيْثٌ غَرِيْبٌ.

1327. (6) [1/417-కల్పితం]

'అబ్దుల్లాహ్ బిన్ అబీ అవ్ఫా (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్ నుండి, లేదా ఎవరైనా వ్యక్తి నుండి అవసరం ఉన్నవ్యక్తి పరిపూర్ణంగా వు'దూ చేసి, 2 రకా'తులు నమా'జు చదవాలి. ఆ తరువాత అల్లాహ్‌ను స్తుతించి, ప్రవక్త (స) పై దరూద్ పంపి, ఆ తరువాత ఇలా ప్రార్థించాలి. "లా ఇ'లాహ ఇల్లల్లాహు అల్ 'హలీముల్ కరీము, సుబ్'హానల్లాహి రబ్బిల్ 'అర్షిల్ 'అ"జీమ్. వల్'హమ్‌దు లిల్లాహి రబ్బిల్ 'ఆలమీన్. అస్అలుక మూజిబాతి ర'హ్మతిక, వ అ'జాయి'మ మ'గ్ఫిరతిక, వల్'గనీమత మిన్ కుల్లి బిర్రిన్, వస్సలామత మిన్‌కుల్లి ఇస్మిన్, లా తద'అలీ 'జన్‌బన్ ఇల్లా 'గఫర్తహ్, వలా హమ్మన్ ఇల్లా ఫర్రజ్‌తహ్, వలా'హాజతన్ హియ లక రి'దియ్యన్ ఇల్లా ఖ'దైతహా, యా అర్'హమర్రా'హిమీన్." -- 'అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హులెవరూ లేరు. ఆయన శాంత స్వభావుడు, పరమదాత. ఆయన పరిశుద్ధతను కొనియాడుతున్నాము. ఆయన సర్వోత్తమ సింహాసనానికి అధిపతి. సమస్త స్తోత్రాలు, సర్వలోకాల ప్రభువైన అల్లాహ్ కొరకే. ఓ అల్లాహ్! నాకు నీ కారుణ్యం పొందే మార్గాలను చూపు. క్షమాపణ పొందే, మంచిని పొందే అవకాశాలను కోరుతున్నాను. ప్రతి పాప భారం నుండి నాకు విముక్తి ప్రసాదించు. నా ప్రతిపాపాన్ని క్షమించు. నా ప్రతి చింతను దూరం చేయి. నీకు నచ్చిన నా ప్రతి అవసరాన్ని పూర్తిచేయి. ఓ కారుణ్యమూర్తి! నా ఈ అవసరాన్ని పూర్తిచేయి.' (ఇబ్ను మాజహ్, తిర్మిజీ / ఏకోల్లేఖనం)

=====

40-بَابُ صَلَاةِ التَّسْبِيْحِ

40. 'సలాతుత్తస్‌బీ'హ్

తస్‌బీ'హ్ నమా'జులో, ఖియామ్, రుకూ', ఖామహ్, సజ్దాలలో అత్యధికంగా -- *సుబ్'హానల్లాహ్, అల్'హమ్‌దు లిల్లాహ్, వలా ఇ'లాహ ఇల్లల్లాహ్, అల్లాహు అక్బర్* -- పలకాలి. అందువల్ల దీన్ని 'సలాతుత్తస్‌బీ'హ్ అంటారు. దీని వల్ల చిన్న పెద్ద పాపాలన్నీ క్షమించబడతాయి.

1328 [1] (ضعيف) (418/1)

عَنِ ابْنِ عَبَّاسٍ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم قَالَ: لِلْعَبَّاسِ بْنِ عَبْدِ الْمُطَّلِبِ: "يَا عَبَّاسُ يَا عَمَّاهُ أَلَا أُعْطِيكَ؟ أَلَا أَمْنَحُكَ؟ أَلَا أُخْبِرُكَ؟ أَلَا أَفْعَلُ بِكَ عَشْرَ خِصَالٍ إِذَا أَنْتَ فَعَلْتَ ذَلِكَ غَفَرَ اللهُ لَكَ ذَنْبَكَ أَوَّلَهُ وَآخِرَهُ قَدِيمَهُ وَحَدِيثَهُ خَطَأَهُ وَعَمَدَهُ صَغِيرَهُ وَكَبِيرَهُ سِرَّهُ وَعَلَانِيَتَهُ. أَنْ تُصَلِّيَ أَرْبَعَ رَكَعَاتٍ تَقْرَأُ فِي كُلِّ رَكْعَةٍ فَاتِحَةَ الْكِتَابِ وَسُورَةً. فَإِذَا فَرَغْتَ مِنَ الْقِرَاءَةِ فِي أَوَّلِ رَكْعَةٍ وَأَنْتَ قَائِمٌ قُلْتَ سُبْحَانَ اللهِ وَالْحَمْدُ لِلّٰهِ وَلَا إِلَهَ إِلَّا اللهُ وَاللهُ أَكْبَرُ خَمْسَ عَشْرَةَ مَرَّةً ثُمَّ تَرْكَعُ فَتَقُولُهَا وَأَنْتَ رَاكِعٌ عَشْرًا ثُمَّ تَرْفَعُ رَأْسَكَ مِنَ الرُّكُوعِ فَتَقُولُهَا عَشْرًا ثُمَّ تَهْوِي سَاجِدًا فَتَقُولُهَا وَأَنْتَ سَاجِدٌ عَشْرًا ثُمَّ تَرْفَعُ رَأْسَكَ مِنَ السُّجُودِ فَتَقُولُهَا عَشْرًا ثُمَّ تَسْجُدُ فَتَقُولُهَا عَشْرًا ثُمَّ تَرْفَعُ رَأْسَكَ فَتَقُولُهَا عَشْرًا فَذَلِكَ خَمْسٌ وَسَبْعُونَ فِي كُلِّ رَكْعَةٍ. تَفْعَلُ ذَلِكَ فِي أَرْبَعِ رَكَعَاتٍ إِنِ اسْتَطَعْتَ أَنْ تُصَلِّيَهَا فِي كُلِّ يَوْمٍ فَافْعَلْ. فَإِنْ لَمْ تَفْعَلْ فَفِي كُلِّ جُمُعَةٍ مَرَّةً. فَإِنْ لَمْ تَفْعَلْ فَفِي كُلِّ شَهْرٍ مَرَّةً. فَإِنْ لَمْ تَفْعَلْ فَفِي كُلِّ سَنَةٍ مَرَّةً. فَإِنْ لَمْ تَفْعَلْ فَفِي عُمُرِكَ مَرَّةً". رَوَاهُ أَبُو دَاوُدَ وَابْنُ مَاجَهُ وَالْبَيْهَقِيُّ فِي الدَّعْوَاتِ الْكَبِيرِ.

1328. (1) [1/418-బలహీనం]

ఇబ్నె'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) 'అబ్బాస్ బిన్ 'అబ్దుల్ ము'త్తలిబ్‌ను, "ఓ 'అబ్బాస్! నేను మీకు కానుక ఇవ్వనా, నేను మీకు కానుక ఇవ్వనా, నేను మీకు చూపెట్టనా, నేను మీపట్ల ఉత్తమంగా ప్రవర్తించనా, అంటే ఒక మంచి కానుక ఇస్తాను. దాన్ని మీరు తీసుకోండి. పది విషయాలు ఉన్నాయి. ఒక వేళ మీరు వాటిని ఆచరిస్తే, అల్లాహ్ మీ ఇంతకు ముందు, ఇక ముందు పాపాలన్నిటినీ, చిన్న పెద్ద పాపాలన్నింటినీ, బహిరంగమైన, రహస్యమైన పాపాలన్నింటినీ క్షమించివేస్తాడు. అదేమిటంటే: 'మీరు 4 రకా'తుల నమా'జు చదవండి, ప్రతి రకా'తులో సూరహ్ ఫాతి'హాతో పాటు మరో సూరహ్ చదవండి. ఖిరా'అత్ అయిన తర్వాత 'సుబ్'హానల్లాహ్ వల్'హమ్‌దులిల్లాహ్ వలాయి'లాహ ఇల్లల్లాహ్, అల్లాహు అక్బర్' 15 సార్లు చదవండి; ఆ తరువాత రుకూ' చేసి, రుకూ'లోనే (దీనిని) 10 సార్లు చదవండి; ఆ తరువాత రుకూ' నుండి లేచి, ఖామలో నిలబడి (దీనిని) 10 సార్లు చదవండి; ఆ తరువాత సజ్దాలోకి వెళ్ళి సజ్దాలో (దీనిని) 10 సార్లు చదవండి; సజ్దా నుండి లేచి కూర్చొని (దీనిని) 10 సార్లు చదవండి; తరువాత రెండవ సజ్దా చేసి అందులో (దీనిని) 10 సార్లు చదవండి; మళ్ళీ రెండవ సజ్దా నుండి తలఎత్తి (దీనిని) 10 సార్లు చదవండి. ఇవన్నీ కలసి 75 సార్లు అవుతాయి. ఇలా 4 రకాతుల్లోనూ చేయండి. సాధ్యమైతే ప్రతిరోజు ఒకసారి చదువుకోండి. లేక వారానికి ఒకసారి చదుకోండి, లేదా నెలకు ఒకసారి చదువుకోండి. అది కాకున్నా సంవత్సరానికి ఒకసారైనా చదువుకోండి. ఒకవేళ అదీ సాధ్యం కాకుంటే జీవితంలో ఒక్కసారైనా చదువుకోండి అని హితబోధ చేసారు." (అబూ దావూద్, ఇబ్నె మాజహ్, బైహఖీ-ద'అవాతుల్ కబీర్).

1329 [2] (ضعيف) (419/1)

وَرَوَاهُ التِّرْمِذِيُّ عَنْ أَبِي رَافِعٍ نَحْوَهُ.

1329. (2) [1/419-బలహీనం]

తిర్మిజ' దీనిని అబూ రా'ఫె కథనం ఆధారంగా కూడా ఉల్లేఖించారు.

1330 [3] (صحيح) (419/1)

وَعَنْ أَبِي هُرَيْرَةَ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ صلى الله عليه وسلم يَقُولُ: "إِنَّ أَوَّلَ مَا يُحَاسَبُ بِهِ الْعَبْدُ يَوْمَ الْقِيَامَةِ مِنْ عَمَلِهِ صَلَاتُهُ فَإِنْ صَلُحَتْ فَقَدْ أَفْلَحَ وَأَنْجَحَ وَإِنْ فَسَدَتْ فَقَدْ خَابَ وَخَسِرَ فَإِنِ انْتَقَصَ مِنْ فَرِيضَتِهِ شَيْءٌ. قَالَ الرَّبُّ تَبَارَكَ وَتَعَالَى: انْظُرُوا هَلْ لِعَبْدِي مِنْ تَطَوُّعٍ؟ فَيُكَمَّلُ بِهَا مَا انْتَقَصَ مِنَ الْفَرِيضَةِ ثُمَّ يَكُونُ سَائِرُ عَمَلِهِ عَلَى ذَلِكَ". وَفِي رِوَايَةٍ: "ثُمَّ الزَّكَاةُ مِثْلَ ذَلِكَ ثُمَّ تُؤْخَذُ الْأَعْمَالُ حَسْبَ ذَلِكَ". رَوَاهُ أَبُو دَاوُدَ.

1330. (3) [1/419-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "పునరుత్థాన దినమున, కర్మలన్నింటి కంటే ముందు నమా'జును గురించి విచారించడం జరుగుతుంది. ఒకవేళ నమా'జు సరిగ్గా ఆచరించి ఉంటే సాఫల్యం పొందటం జరుగుతుంది. ఒకవేళ నమా'జు సరిగ్గా ఆచరించ కుండా ఉంటే నష్టానికి గురికావటం జరుగుతుంది. **ఒకవేళ విధి నమా'జులను అన్నింటినీ ఆచరించ టంలో లోపం ఉంటే అల్లాహ్, 'నాదాసుని నఫిల్**

నమా'జులను చూడండి, అతడు నఫిల్ నమాజులు చదివి ఉంటే వాటిద్వారా అతని విధి నమా'జులను పూర్తిచేయండి,' అని ఆదేశిస్తాడు. అదేవిధంగా ఇతర కర్మలను కూడా విచారించటం జరుగుతుంది." [346] (అబూ దావూద్)

మరో ఉల్లేఖనలో, 'ఆ తరువాత 'జకాత్ ను గురించి అదేవిధంగా ఇతర కర్మల గురించి విచారించటం జరుగుతుంది,' అని ఉంది.

1331 [4] (صحيح) (419/1)

وَرَوَاهُ أَحْمَدُ وَحَاكِمُ ، عَنْ رَجُلٍ.

1331. (4) [1/419-దృఢం]

అ'హ్మద్, 'హాకిమ్, ఒక 'సా'హబీ (ర) ద్వారా దీనిని ఉల్లేఖించారు. దీనిని 'స'హీ'హ్ అన్నారు.

1332 [5] (ضعيف) (420/1)

وَعَنْ أَبِي أُمَامَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا أَذِنَ اللهُ لِعَبْدٍ فِيْ شَيْءٍ أَفْضَلَ مِنَ الرَّكْعَتَيْنِ يُصَلِّيْهِمَا وَإِنَّ الْبِرَّ لَيُذَرُّ عَلَى رَأْسِ الْعَبْدِ مَا دَامَ فِيْ صَلَاتِهِ وَمَا تَقَرَّبَ الْعِبَادُ إِلَى اللهِ بِمِثْلِ مَا خَرَجَ مِنْهُ". يَعْنِيْ الْقُرْآنَ. رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ

1332. (5) [1/420-బలహీనం]

అబూ ఉమామహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం: "అల్లాహ్ (త) తన దాసుని ఆరాధనల్లో రెండు రకాతుల వైపు తప్ప మరి దేనివైపు ఆసక్తితో చూడడు. అంటే నమా'జు వైపు చాలా ఆసక్తితో చూస్తాడు. ఇంకా తన ప్రత్యేక కారుణ్యం అతనిపై అవతరింపజేస్తాడు. నమా'జులో ఉన్నంత వరకు ఇంకా దాసునిపై మేలు చిలకరించ బడుతుంది. దాసులు ఖుర్ఆన్ తప్పమరే వస్తువు ద్వారా అల్లాహ్ (త) సాన్నిహిత్యాన్ని పొందలేరు. అంటే ఖుర్ఆన్ పఠనం అవుతుంది. ఈ ఖుర్ఆన్ పఠనం ద్వారానే అల్లాహ్ (త) సాన్నిహిత్యం లభిస్తుంది. మరే వస్తువు ద్వారా లభించదు." (అ'హ్మద్, తిర్మిజి')

=====

41 - بَابُ صَلَاةُ السَّفَرِ

41. ప్రయాణపు నమా'జు

48 మైళ్ళు ప్రయాణం చేసినా, చేసే ఉద్దేశ్యంతో తన పట్టణం నుండి బయలుదేరినా ఒక ముస్లిమ్‌పై కొన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి: 1. ప్రయాణంలో నమా'జును ఖ'స్ర్ చేయవచ్చును. 2. ఉపవాసాలను వదలవచ్చును. 3. మూడురోజుల వరకు సాక్సులపై మసహ్ చేయవచ్చును. 4. జమ'అహ్ తప్పనిసరి కాదు. 4 రకాతుల నమా'జును 2 రకాతులు మాత్రమే చదవడాన్ని ఖ'స్ర్ అంటారు. "జుహ్ర్, 'అ'స్ర్, 'ఇషా' నమా'జుల్లో ఇలా చేయాలి. ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఆదేశం: "మరియు మీరు భూమిలో ప్రయాణం చేసేటపుడు నమాజులను సంక్షిప్తం (ఖ'స్ర్) చేస్తే, అది పాపం కాదు. (అంతే గాక) సత్య-తిరస్కారులు మిమ్మల్ని వేధిస్తారు అనే భయం మీకు కలిగి నపుడు కూడా! ఎందుకంటే, సత్య-తిరస్కారులు నిశ్చయంగా మీకు బహిరంగశత్రువులు." (సూ. అన్నిసా, **4 :101**)

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1333 [1] (متفق عليه) (421/1)

عَنْ أَنَسٍ: أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم صَلَّى الظُّهْرَ بِالْمَدِيْنَةِ أَرْبَعًا وَصَلَّى الْعَصْرَ بِذِيْ الْحُلَيْفَةِ رَكْعَتَيْنِ.

1333. (1) [1/421-ఏకీభవితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) మదీనహ్ లో "జుహ్ర్ నమా'జు 4 రకాతులు చదివారు. ఇంకా జు'ల్ 'హులైఫహ్ లో 'అ'స్ర్ నమా'జు 2 రకాతులు చదివారు. [347] (బు'ఖారీ, ముస్లిమ్)

---

346) వివరణ-1330&1331: అంటే అల్లాహ్ హక్కుల్లోని నమా'జ్ గురించి అన్నిటికంటే ముందు విచారించడం జరుగుతుంది. ఆ తరువాత దాసుల హక్కుల గురించి అన్నిటికంటే ముందు రక్తం గురించి విచారించబడు తుంది. విధి నమా'జుల లోపాన్ని నఫిల్ నమా'జుల ద్వారా పూర్తి చేయడం జరుగుతుంది. అందువల్ల నఫిల్ ఆరాధనలను సాధ్యమైనంత వరకు ఆచరిస్తూ ఉండాలి. దానివల్ల విధి నమా'జుల లోటు పూర్తి చేయటానికి.

347) వివరణ-1333: మదీనాలో స్థానికునిగా "జుహ్ర్ నమా'జు 4 రకాతులు చదివారు. జు'ల్'హులైఫహ్ ఒక ప్రదేశం పేరు. ఇది మదీనహ్ నుండి 3 పరువుల దూరంలో ఉంది. ప్రవక్త (స) మదీనహ్ నుండి బయలుదేరారు.

1334 [2] (متفق عليه) (421/1)

وَعَنْ حَارِثَةَ بْنِ وَهْبٍ الْخُزَاعِيِّ قَالَ: صَلَّى بِنَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَنَحْنُ أَكْثَرُ مَا كُنَّا قَطُّ وَآمَنَهُ بِمِنًا رَكْعَتَيْنِ.

1334. (2) [1/421-ఏకీభవితం]

హారిస'హ్ బిన్ వహబ్ 'ఖు'జాయీ (ర) కథనం: ప్రవక్త (స) మినాలోమాకు 2 రకా'తుల నమా'జు చదివించారు. అప్పుడు మేము చాలామంది ఉన్నాం. ఇంకా శాంతి భద్రతల స్థితిలో ఉన్నాం. [348] (బు'ఖారీ, ముస్లిమ్)

1335 [3] (صحيح) (421/1)

وَعَنْ يَعْلَى بْنِ أُمَيَّةَ قَالَ: قُلْتُ لِعُمَرَ بْنِ الْخَطَّابِ: إِنَّمَا قَالَ اللهُ تَعَالَى: (أَنْ تَقْصُرُوْا مِنَ الصَّلَاةِ إِنْ خِفْتُمْ أَنْ يَّفْتِنَكُمُ الَّذِيْنَ كَفَرُوْا) فَقَدْ أَمِنَ النَّاسُ. قَالَ عُمَرُ: عَجِبْتُ مِمَّا عَجِبْتَ مِنْهُ فَسَأَلْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم. فَقَالَ: "صَدَقَةٌ تَصَدَّقَ اللهُ بِهَا عَلَيْكُمْ فَاقْبَلُوْا صَدَقَتَهُ". رَوَاهُ مُسْلِمٌ.

1335. (3) [1/421-దృఢం]

య'అలా బిన్ ఉమయ్య (ర) కథనం: నేను 'ఉమర్ (ర)ను, "మరియు మీరు భూమిలో ప్రయాణం చేసి నపుడు నమా'జులను సంక్షిప్తం చేయటంలో తప్పు లేదు," అని అన్నాను. అదేవిధంగా సత్య-తిరస్కా రులు మిమ్మల్ని వేధిస్తారనే భయం మీకు కలిగి నపుడు కూడా," (సూ. అన్నిసా, **4:101**) ఆయతు యొక్క అర్థం అడిగి, "ఇప్పుడు అందరూ శాంతి భద్రతలతో ఉన్నారు, అవిశ్వాసుల వైపు నుండి భయం కూడా లేదు ఇప్పుడు ఖ'స్ర్ చేయకపోవడం మంచిది కదా?" అని అడిగాను. దానికి ఉమర్(ర) సమాధానమిస్తూ, "మీకు సందేహం కలిగినట్లే, నాకూ సందేహం కలిగింది. మీరు నన్ను అడిగినట్టే నేను ప్రవక్త (స)ను దీన్ని గురించి అడిగాను. దానికి ప్రవక్త (స), 'ఈ ఖ'స్ర్ అల్లాహ్ తరఫున దానం, మరియు ఆయన అనుగ్రహం, దీన్ని స్వీకరించండి,' అని అన్నారు," అని చెప్పారు. [349] (ముస్లిమ్)

1336 [4] (متفق عليه) (421/1)

وَعَنْ أَنَسٍ قَالَ: خَرَجْنَا مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم مِنَ الْمَدِيْنَةِ إِلَى مَكَّةَ. فَكَانَ يُصَلِّيْ رَكْعَتَيْنِ رَكْعَتَيْنِ حَتَّى رَجَعْنَا إِلَى الْمَدِيْنَةِ. قِيْلَ لَهُ: أَقَمْتُمْ بِمَكَّةَ شَيْئًا. قَالَ: "أَقَمْنَا بِهَا عَشْرًا".

1336. (4) [1/421-ఏకీభవితం]

అనస్ (ర) కథనం: "ప్రవక్త (స) వెంట మక్కహ్ వెళ్ళాము. ఈ ప్రయాణంలో ప్రవక్త (స) కేవలం రెండేసి రకా'తులు మాత్రమే చదివారు. చివరికి మేము 'హజ్జ్ చేసి తిరిగి మదీనహ్ చేరుకున్నాం." అతన్ని మీరు మక్కహ్ లో ఎన్ని రోజులు ఉన్నారని అడగటం జరి గింది. దానికి అతను, 'మేము మక్కహ్ లో 10 రోజులు ఉన్నాం" అని అన్నారు. [350] (బు'ఖారీ, ముస్లిమ్)

1337 [5] (صحيح) (421/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: سَافَرَ النَّبِيُّ صلى الله عليه وسلم سَفَرًا فَأَقَامَ تِسْعَةَ عَشَرَ يَوْمًا يُصَلِّيْ رَكْعَتَيْنِ رَكْعَتَيْنِ. قَالَ ابْنُ عَبَّاسٍ: فَنَحْنُ نُصَلِّيْ فِيْمَا بَيْنَنَا وَبَيْنَ مَكَّةَ تِسْعَةَ عَشَرَ، رَكْعَتَيْنِ رَكْعَتَيْنِ، فَإِذَا أَقَمْنَا أَكْثَرَ مِنْ ذَلِكَ صَلَّيْنَا أَرْبَعًا. رَوَاهُ الْبُخَارِيُّ.

1337. (5) [1/421-దృఢం]

ఇబ్నె'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రయాణంలో 19 రోజులు ఉన్నారు. రెండేసి రకాతులు చదువుతూ ఉన్నారు. మేము మక్కహ్, మదీనహ్ ల మధ్య 19

జ'ల్హు'లైఫహ్ చేరితే 'అ'స్ర్ సమయం అయి పోయింది. ప్రయాణంలో ఉన్నందు వల్ల 'అ'స్ర్ నమా'జు 2 రక'అతులు మాత్రమేచదివారు.

348) వివరణ-1334: ఖుర్ఆన్ ఆయతు ద్వారా ప్రయా ణంలో అవిశ్వాసుల వల్ల భయం ఉన్నా ఖ'స్ర్ చేయవచ్చని తెలుస్తుంది. అంటే పరిస్థితులు ఎలా ఉన్నా ప్రయాణంలో ఖ'స్ర్ చేయవచ్చని తెలుస్తుంది.

349) వివరణ-1335: కొందరు పండితులు, ఖ'స్ర్ తప్పని సరిగా, కొందరు ఉత్తమంగా పేర్కొన్నారు.

350) వివరణ-1336: ఇది 'హజ్జతుల్ విదా సంఘటన. ప్రవక్త (స) జ'ల్'హిజ్జ'హ్ 4న మక్కహ్ చేరుకున్నారు. జి'ల్ 'హిజ్జ'హ్ 14న మదీనహ్ కు బయలుదేరారు. అంటే మక్కహ్ లో 10 రోజులు ఉన్నారు. కనీసం 19 రోజుల వరకు ఖ'స్ర్ చేయవచ్చును. అంతకంటే ఎక్కువ దినాలు ఉంటే పూర్తిగా చదవాలి.

రోజుల వరకు రెండేసి రక'అతులు చదివే వాళ్ళం. అంత కంటే ఎక్కువ దినాలు ప్రయాణం చేస్తే నమా'జును పూర్తిగా చదివే వాళ్ళం. [351] (బు'ఖారి)

1338 [6] (متفق عليه) (422/1)

وَعَنْ حَفْصِ بْنِ عَاصِمٍ قَالَ: صَحِبْتُ ابْنَ عُمَرَ فِيْ طَرِيْقِ مَكَّةَ فَصَلَّى لَنَا الظُّهْرَ رَكْعَتَيْنِ ثُمَّ جَاءَ رَحْلَهُ وَجَلَسَ فَرَأَى نَاسًا قِيَامًا فَقَالَ : مَا يَصْنَعُ هؤُلَاءِ ؟ قُلْتُ : يُسَبِّحُوْنَ . قَالَ : لَوْ كُنْتُ مُسَبِّحًا أَتْمَمْتُ صَلَاتِيْ . صَحِبْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم فَكَانَ لَا يَزِيْدُ فِيْ السَّفَرِ عَلَى رَكْعَتَيْنِ وَأَبَا بَكْرٍ وَعُمَرَ وَعُثْمَانَ كَذٰلِكَ.

1338. (6) [1/422-ఏకీభవితం]

'హఫ్'స్ బిన్ 'ఆసిమ్ (ర) కథనం: నేను మక్కహ్ ప్రయాణంలో 'ఉమర్ (ర) వెంట ఉన్నాను. "జుహ్ర్ నమా'జు రెండు రకాతులు చదివించారు. ఆ తరువాత తన నివాసానికి వచ్చి కూర్చొని చూస్తే, చాలామంది నిలబడి ఉన్నారు. 'ఉమర్ (ర), 'వాళ్ళు ఏం చేస్తున్నారు' అని అడిగారు. నేను, "వాళ్ళు నఫిల్, సున్నతు నమా'జు చదువుతున్నారు," అని అన్నాను. దానికి ఉమర్ (ర), "ఒకవేళ నేను నఫిల్ చదవగోరితే నమా'జునే పూర్తిగా చదువుకునేవాడిని," అని అన్నారు. నేను ప్రవక్త (స) వెంట ఉన్నాను. అబూ బకర్, 'ఉమర్, 'ఉస్మాన్‌లు వెంట ఉన్నారు. కాని వీరందరూ ప్రయాణంలో రెండు రకాతుల కంటే ఎక్కువ చదవ లేదు. [352] (బు'ఖారీ, ముస్లిమ్)

1339 [7] (صحيح) (422/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ : كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَجْمَعُ بَيْنَ الظُّهْرِ وَالْعَصْرِ إِذَا كَانَ عَلَى ظَهْرِ سَيْرٍ وَّيَجْمَعُ بَيْنَ الْمَغْرِبِ وَالْعِشَاءِ . رَوَاهُ الْبُخَارِيُّ.

1339. (7) [1/422-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రయాణంలో "జుహ్ర్, 'అస్ర్'లను కలిపి చదివేవారు. అదే విధంగా మ'గ్రిబ్, 'ఇషా'లను కలిపి చదివేవారు. [353] (బు'ఖారీ)

---

351) వివరణ-1337: ఖ'స్ర్ గడువులో పండితుల మధ్య అభిప్రాయభేదాలు ఉన్నాయి. కొందరు 15 రోజులని, మరికొందరు 4 రోజులని, కాని ప్రామాణికమైన అభిప్రాయం 19 రోజులు. **19** రోజుల వరకు ప్రయాణంలో ఉంటే ఖ'స్ర్ చేయాలి. అంత కంటే ఎక్కువ ఉంటే పూర్తిగా చదవాలి.

352) వివరణ-1338: ఇంతకు ముందు ఖ'స్ర్ చేయడం ఉత్తమం అని వచ్చింది. ఒకవేళ ఎవరైనా 4 రక'అతులు చదవాలనుకుంటే చదువుకోవచ్చును. ప్రయాణంలో సున్నతె ముఅక్కద లేవు. అయితే కోరినవారు చదువు కోవచ్చును. వాటిని గురించి ఎటువంటి విచారణ ఉండదు.

353) వివరణ-1339: 2 నమా'జులను ఒకే సమయంలో చదవటాన్ని "జమ్'అ బైనస్సలాతైన్" అంటారు.ఫజ్ర్ నమా'జు తప్ప ప్రయాణంలో రెండు నమా'జులను ఒకే సమయంలో చదవవచ్చు. "జుహ్ర్-'అ'స్ర్‌లను మరియు మ'గ్రిబ్-'ఇషా'లను కలిపి చదవాలి. ఇందులో రెండు రకాలు ఉన్నాయి. 1. జమ్'అ '**సువరీ**, 2. జమ్'అ మానవీ. జమ్'అ సువరీ అంటే, "జుహ్ర్ నమా'జును ఆలస్యం చేసి చివరిసమయంలో చదవాలి. ఆతరువాత వెంటనే 'అస్ర్' ప్రారంభ సమయంలో చదవాలి. అంటే రెంటిని వాటివాటి సమయాల్లో చదవడంజరిగింది. ఒకటి చివరి సమయంలో మరొకటి ప్రారంభ సమయంలో.

అదే విధంగా మగ్రిబ్‌నమా'జును దాని చివరి సమయంలో 'ఇషా' నమా'జును దాని ప్రారంభ సమయంలో. ఈ రెండు కూడా తమ సమయాల్లో చదవడం జరిగింది. చూడటానికి రెంటిని కలిపి చదివినట్లుంది. జమ్'అ మానవీ, జమ్'అ హఖీఖీ అంటే రెంటిని ఒకే సమయంలో ఆచరించటం. అంటే "జుహ్ర్‌ను 'అస్ర్' సమయంలో; మగ్రిబ్‌ను 'ఇషా' సమయంలో. ఇందులో రెండు రకాలు ఉన్నాయి. 1. తఖ్‌దీమ్, 2. తా'ఖీర్.

1. తఖ్‌దీమ్: అంటే 'అస్ర్'ను "జుహ్ర్ సమయంలో ఆచరించటం, అంటే "జుహ్ర్ మరియు 'అస్ర్'లను "జుహ్ర్ సమయంలో ఆచరించటం. అంటే సూర్యుడు వాలిన తర్వాత ముందు "జుహ్ర్, తరువాత 'అస్ర్' ను చదువు కోవాలి. అదేవిధంగా మ'గ్రిబ్ సమయంలో. ముందు మ'గ్రిబ్, తరువాత 'ఇషా' నమా'జును చదువు కోవాలి. అందువల్ల వీటిని జమ్'అహ్ తఖ్‌దీమ్ అంటారు.

2. జమ్'అహ్ త'అ'ఖీర్: అంటే "జుహ్ర్ నమా'జును ఆలస్యం చేసి 'అస్ర్' సమయంలో రెంటిని కలిపి చదవటం. అదేవిధంగా మ'గ్రిబ్, ఇషాలను ఆలస్యం చేసి చదవటం. అవసరం ఉన్నప్పుడు ఈ అన్ని విధాలను ఉపయోగించు కోవచ్చును. ప్రామాణిక 'హదీసు'ల్లో ఇవన్నీ ఉన్నాయి.

1340 [8] (متفق عليه) (422/1)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُصَلِّيْ فِيْ السَّفَرِ عَلَى رَاحِلَتِهِ حَيْثُ تَوَجَّهَتْ بِهِ يُوْمِئُ إِيْمَاءُ صَلَاةَ اللَّيْلِ إِلَّا الْفَرَائِضَ وَيُوْتِرُ عَلَى رَاحِلَتِهِ.

1340. (8) [1/422-ఏకీభవితం]

ఇబ్నె'ఉమర్ (ర) కథనం: "ప్రవక్త (స) ప్రయాణంలో తన వాహనంపై తహజ్జుద్ నమా'జు చదువుకునేవారు. వాహనం ఎటు వెళుతున్నా సైగలతో నమా'జు చదివే వారు. కాని ఫర్ద్ నమా'జులు మాత్రం క్రిందికి దిగి చదివేవారు. విత్ర్‌ను వాహనంపైనే చదువుకునే వారు. [354] (బు'ఖారీ, ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1341 [9] (ضعيف) (423/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ ذَلِكَ قَدْ فَعَلَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم قَصَرَ الصَّلَاةَ وَأَتَمَّ. رَوَاهُ فِيْ شَرْحِ السُّنَّةِ.

1341. (9) [1/423-బలహీనం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రయాణంలో ఖ'స్ర్ చేశారు, పూర్తిగా కూడా చదివారు. అన్ని ధర్మ సమ్మతమే. [355] (షర్'హుస్సున్నహ్)

1342 [10] (ضعيف) (423/1)

وَعَنْ عِمْرَانِ بْنِ حُصَيْنٍ قَالَ: غَزَوْتُ مَعَ النَّبِيِّ صلى الله عليه وسلم وَشَهِدْتُّ مَعَهُ الْفَتْحَ. فَأَقَامَ بِمَكَّةَ ثَمَانِيَ عَشَرَةَ لَيْلَةً لَّا يُصَلِّيْ إِلَّا رَكْعَتَيْنِ يَقُوْلُ: "يَا أَهْلَ الْبَلَدِ صَلُّوْا أَرْبَعًا فَإِنَّا سَفَرٌ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1342. (10) [1/423-బలహీనం]

'ఇమ్రాన్ బిన్ 'హు'సైన్ (ర) కథనం: "ప్రవక్త (స) తో కలసి నేను జిహాద్ చేశాను. ఇంకా మక్కహ్ విజయంలో కూడా నేను ప్రవక్త (స) వెంట ఉన్నాను. ప్రవక్త (స) మక్కహ్ లో 18 రోజులు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కేవలం రెండు రకాతులు మాత్రమే చదివే వారు. అంటే ఖ'స్ర్ చేసేవారు. పట్టణ ప్రజలతో, 'మీరు 4 రకాతులు చదవండి, మేము ప్రయాణీకులం,' అని అనే వారు." [356] (అబూ దావూద్)

1343 [11] (ضعيف) (423/1)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: صَلَّيْتُ مَعَ النَّبِيِّ صلى الله عليه وسلم الظُّهْرَ فِيْ السفرِ رَكْعَتَيْنِ وَبَعْدَهَا رَكْعَتَيْنِ.

وَفِيْ رِوَايَةٍ قَالَ: صَلَّيْتُ مَعَ النَّبِيِّ صلى الله عليه وسلم فِيْ الْحَضَرِ وَالسَّفَرِ فَصَلَّيْتُ مَعَهُ فِيْ الْحَضَرِ الظُّهْرَ أَرْبَعًا وَبَعْدَهَا رَكْعَتَيْنِ وَصَلَّيْتُ مَعَهُ فِيْ السَّفَرِ الظُّهْرَ رَكْعَتَيْنِ وَبَعْدَهَا رَكْعَتَيْنِ وَالْعَصْرَ رَكْعَتَيْنِ وَلَمْ يَصِلْ بَعْدَهَا شَيْئًا وَالْمَغْرِبَ فِيْ الْحَضَرِ وَالسَّفَرِ سَوَاءً ثَلَاثَ رَكْعَاتٍ وَلَا يَنْقُصُ فِيْ حَضَرٍ وَلَا سَفَرٍ وَهِيَ وِتْرُ النَّهَارِ وَبَعْدَهَا رَكْعَتَيْنِ. رَوَاهُ التِّرْمِذِيُّ.

1343. (11) [1/423-బలహీనం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) వెంట నేను ప్రయాణంలో 2 రకాతులు చదివాను. ఆ తరువాత 2 రకాతులు సున్నతులు కూడా చదివాను. మరో ఉల్లేఖనంలో ప్రవక్త (స)తో కలసి

---

354) వివరణ-1340: ప్రయాణంలో తాను కోరినప్పుడు ఆపే, నడిపే వాహనంపై ఉంటే ఫర్ద్ నమా'జును వాహనం ఆపి దిగి చదువుకోవాలి. అయితే నఫిల్ నమా'జులు వాహనంపైనే సైగల ద్వారా చదువుకోవచ్చును. తక్‌బీరె త'హ్రీమ సమయంలో మాత్రం ఖిబ్లావైపు తిరిగి ఉండాలి. ఆ తరువాత ఎటు తిరిగినా ఫర్వాలేదు. విత్ర్ వాహనంపై చదవవచ్చును. అంటే విత్ర్ వాజిబ్ కాదని తెలుస్తుంది.

355) వివరణ-1341: అంటే ప్రయాణంలో ఖ'స్ర్ చేయ వచ్చు. పూర్తిగా కూడా చదవవచ్చు. ప్రవక్త (స) రెండు విధాలుగా చదివేవారు. అందువల్ల 'ఆయి'షహ్ (ర), 'ఉస్మాన్ (ర) ప్రయాణంలో పూర్తిగా చదివేవారు. కాని ఖ'స్ర్ ఉత్తమం.

356) వివరణ-1342: ఇంతకు ముందు 'హదీసు'లో ప్రవక్త (స) 19 రోజులు ఉన్నారని ఉంది.ఈ 'హదీసు'లో 18 రోజులు ఉన్నారని ఉంది. అంటే ఉల్లేఖన కర్త ఒకరోజు లెక్కపెట్టలేదు. ప్రయాణీకుడు ఇమాము అయితే నమా'జుకు ముందే ప్రజలకు మేము ప్రయాణీకులం, మేము రెండురకాతులు చదువుతాం, మీరు 4 రకాతులు చదువుకోండి అని చెప్పాలి.

ప్రయాణంలోనూ, నివాసంలోనూ నేను నమా'జు చదివాను.

నివాసంలో "జుహ్ర్ 4 రకాతులు, ఆ తరువాత 2 రకాతులు సున్నత్ చదివాను. ప్రయాణంలో ప్రవక్త (స)తో కలసి 2 రకాతులు చదివాను. ఆతరువాత 2 రకాతుల సున్నత్ చదివాను. అయితే అ'స్ర్ 2 రకాతులు మాత్రమే చదివాను. ఆ తరువాత ఏమీ చదవలేదు. మ'గ్రిబ్ నమా'జు స్థానికంగా, ప్రయాణంలో సమానమే. అంటే 3 రకాతులు ఈ మ'గ్రిబ్ నమా'జు పగటి విత్ర్ 2 రకాతులు దాని సున్నత్‌లు చదవాలి. (తిర్మిజి')

1344 [12] (صحيح) (424/1)

وَعَنْ مُعَاذِ بْنِ جَبَلٍ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم فِيْ غَزْوَةِ تَبُوْكَ. إِذَا زَاغَتِ الشَّمْسُ قَبْلَ أَنْ يَّرْتَحِلَ جَمَعَ بَيْنَ الظُّهْرِ وَالْعَصْرِ وَإِنْ ارْتَحَلَ قَبْلَ أَنْ تَزِيْغَ الشَّمْسُ أَخَّرَ الظُّهْرَ حَتَّى يَنْزِلَ لِلْعَصْرِ وَفِيْ الْمَغْرِبِ مِثْلَ ذَلِكَ إِذَا غَابَتِ الشَّمْسُ قَبْلَ أَنْ يَّرْتَحِلَ جَمَعَ بَيْنَ الْمَغْرِبِ وَالْعِشَاءِ وَإِنْ ارْتَحَلَ قَبْلَ أَنْ تَغِيْبَ الشَّمْسَ آخَّرَ الْمَغْرِبَ حَتَّى يَنْزِلَ لِلْعِشَاءِ ثُمَّ يَجْمَعُ بَيْنَهُمَا. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ.

1344. (12) [1/424-దృఢం]

ము'ఆజ్' బిన్ జబల్ (ర) కథనం: ప్రవక్త (స) తబూక్ యుద్ధంలో సూర్యుడు వాలిన తర్వాత ప్రయాణానికి ముందు "జుహ్ర్, 'అ'సర్‌లను కలిపి చదివారు. ఇంకా ఒక వేళ సూర్యుడు వాలడానికి ముందు బయలుదేరితే "జుహ్ర్‌ను ఆలస్యంగా చదివే వారు. మ'గ్రిబ్‌లోనూ ఇలాగే చేసేవారు. మ'గ్రిబ్ తరువాత బయలుదేరితే మ'గ్రిబ్ 'ఇషా'లను కలిపి చదివేవారు. ఒకవేళ మ'గ్రిబ్‌కు ముందు బయలు దేరితే మ'గ్రిబ్‌ను ఆలస్యం చేసి 'ఇషా' సమయంలో మ'గ్రిబ్ 'ఇషా'లను ఆచరించేవారు. (అబూ దావూద్, తిర్మిజి')

1345 [13] (حسن) (424/1)

وَعَنْ أَنَسٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا سَافَرَ وَأَرَادَ أَنْ يَّتَطَوَّعَ اسْتَقْبَلَ الْقِبْلَةَ بِنَاقَتِهِ فَكَبَّرَ ثُمَّ صَلَّى حَيْثُ وَجَّهَهُ رِكَابُهُ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1345. (13) [1/424-ప్రామాణికం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రయాణంలో, నఫిల్ నమా'జు చదివినప్పుడు వాహనాన్ని ఖిబ్లావైపు త్రిప్పి తక్‌బీరె త'హ్రీమ్ పలికేవారు.

ఆ తరువాత వాహనం ఎటువెళ్ళినా తన నమా'జును కొనసాగించే వారు. (అబూ దావూద్)

1346 [14] (صحيح) (424/1)

وَعَنْ جَابِرٍ قَالَ: بَعَثَنِيْ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فِيْ حَاجَةٍ فَجِئْتُ وَهُوَ يُصَلِّيْ عَلَى رَاحِلَتِهِ نَحْوَ الْمَشْرِقِ وَيَجْعَلُ السُّجُوْدَ أَخْفَضَ مِنَ الرُّكُوْعِ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1346. (14) [1/424-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) నన్ను ఏదో పని మీద పంపారు. పని పూర్తిచేసుకొని నేను తిరిగి వచ్చి నప్పటికి ప్రవక్త (స) తన వాహనంపై నమా'జు చదువు తున్నారు. వాహనం తూర్పువైపు తిరిగి ఉంది. రుకూ', సజ్దాలు వంగి సైగచేసేవారు. సజ్దాలో రుకూ' కంటే కొంత క్రిందకి వంగేవారు. (అబూ దావూ'ద్)

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

1347 [15] (متفق عليه) (425/1)

عَنِ ابْنِ عُمَرَ قَالَ: صَلَّى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم بِمِنًى رَكْعَتَيْنِ وَأَبُوْ بَكْرٍ بَعْدَهُ وَعُمَرُ بَعْدَ أَبِيْ بَكْرٍ وَعُثْمَانُ صَدْرًا مِّنْ خِلَافَتِهِ ثُمَّ إِنَّ عُثْمَانَ صَلَّى بَعْدُ أَرْبَعًا فَكَانَ ابْنُ عُمَرَ إِذَا صَلَّى مَعَ الْإِمَامِ صَلَّى أَرْبَعًا وَإِذَا صَلَّاهَا وَحْدَهُ صَلَّى رَكْعَتَيْنِ.

1347. (15) [1/425-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) మినాలో 2 రకాతులు ఫ'ర్ద్ చదివారు. తరువాత అబూ బకర్ (ర) కూడా 2 రకాతులు ఫ'ర్ద్ చదివారు. 'ఉమర్ కూడా 2 రకా'తులు చదివారు. 'ఉస్మాన్ (ర) కూడా 2 రకా'తులే చదివారు. ఆ తరువాత 'ఉస్మాన్ 4 రకా'తులు చదివారు. ఇబ్నె 'ఉమర్ (ర) ఇమాముతో కలసి చదివితే 4 రకా'తులు చదివేవారు. ఒంటరిగా చదివితే కేవలం 2 రకా'తులే చదివే వారు. [357] (బు'ఖారీ, ముస్లిమ్)

---

357) వివరణ-1347: ప్రయాణంలో ఖ'స్ర్, ఇత్‌మామ్ రెండూ ధర్మ సమ్మతమే. ఇమాముతో కలసి చదివితే 4

1348 [16] (متفق عليه) (425/1)

وَعَنْ عَائِشَةَ قَالَتْ: فُرِضَتِ الصَّلَاةُ رَكْعَتَيْنِ ثُمَّ هَاجَرَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فَفُرِضَتْ أَرْبَعًا وَتُرِكَتْ صَلَاةُ السَّفَرِ عَلَى الْفَرِيْضَةِ الْأُوْلَى. قَالَ الزُّهْرِيُّ: قُلْتُ لِعُرْوَةَ: مَا بَالُ عَائِشَةَ تُتِمُّ؟ قَالَ: تَأَوَّلَتْ كَمَا تَأَوَّلَ عُثْمَانُ.

1348. (16) [1/425-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రారంభంలో రెండేసి రక'అతులు విధించబడ్డాయి. ప్రవక్త (స) హిజ్రత్ చేసి మదీనహ్ వచ్చిన తర్వాత 4 రకా'తులు విధించబడ్డాయి. ప్రయాణ నమా'జు రెండు రక'అతులు యథాతథంగా ఉంచడం జరిగింది. 'జుహ్రీ 'ఉర్వ'హ్‌తో, ' 'ఆయి'షహ్ (ర) ప్రయాణంలో కూడా నమా'జు పూర్తిగా చదువుతున్నారు ఏంటి సంగతి?' అని అడిగాడు. దానికి 'ఉర్వ'హ్, ' 'ఉస్మాన్ ఆధారం పొందినట్లు 'ఆయి'షహ్ కూడా ఆధారం పొందారు,' అని అన్నాడు. (బు'ఖారీ, ముస్లిమ్)

1349 [17] (صحيح) (425/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: فَرَضَ اللهُ الصَّلَاةَ عَلَى لِسَانِ نَبِيِّكُمْ صَلى الله عليه وسلم فِي الْحَضَرِ أَرْبَعًا وَفِي السَّفَرِ رَكْعَتَيْنِ وَفِي الْخَوْفِ رَكْعَةً. رَوَاهُ مُسْلِمٌ

1349. (17) [1/425-దృఢం]

ఇబ్నె'అబ్బాస్ (ర) కథనం: అల్లాహ్ ప్రవక్త (స) నోట తన పట్టణంలో 4 రకా'తులు, ప్రయాణంలో 2 రకా'తులు విధించబడ్డాయి. భయాందోళనల్లో సామూహికంగా ఒక్క రక'అతు మాత్రమే విధించబడింది. [358] (ముస్లిమ్)

1350 [18] (ضعيف جدا) (425/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ وَعَنِ ابْنِ عُمَرَ قَالَا: سَنَّ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم صَلَاةَ السَّفَرِ رَكْعَتَيْنِ وَهُمَا تَمَامٌ غَيْرُ قَصْرٍ وَالْوِتْرُ فِي السَّفَرِ سُنَّةٌ. رَوَاهُ ابْنُ مَاجَهْ.

1350. (18) [1/425-అతి బలహీనం]

ఇబ్నె'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రయాణంలో కేవలం 2 రకా'తులు మాత్రమే నిర్ణయించారు. ఈ రెండు రకా'తులు పరిపూర్తమైనవి. అంటే వీటికి 4 రక'అతుల పుణ్యం లభిస్తుంది. ప్రయాణంలో వి'త్ర్ సున్నత్. సున్నతె ము'అక్కదహ్ లేవు. (ఇబ్నె మాజహ్)

1351 [19] (ضعيف) (425/1)

وَعَنْ مَالِكٍ بَلَغَهُ أَنَّ ابْنَ عَبَّاسٍ كَانَ يَقْصُرُ فِي الصَّلَاةِ فِي مِثْلِ مَا يَكُوْنُ بَيْنَ مَكَّةَ وَالطَّائِفِ وَفِي مِثْلِ مَا يَكُوْنُ بَيْنَ مَكَّةَ وَعُسْفَانَ وَفِي مِثْلِ مَا بَيْنَ مَكَّةَ وَجُدَّةَ. قَالَ مَالِكٌ: وَذَلِكَ أَرْبَعَةُ بُرُدٍ. رَوَاهُ فِي الْمُوَطَّأِ.

1351. (19) [1/425- బలహీనం]

మాలిక్ కథనం: ఇబ్నె'అబ్బాస్ (ర) మక్కహ్ మరియు 'తాయి'ఫ్‌ల మధ్య ఉన్నంత దూరం లేదా మక్కహ్ మరియు 'అస్ఫాన్‌ల మధ్య లేదా మక్కహ్ మరియు జిద్దహ్‌ల మధ్య ఉన్నంత దూరం ప్రయాణం చేస్తే ఖ'స్ర్ చేసే వారు. ఇవన్నీ **48** మైళ్ళదూరంలో ఉన్నాయి. [359] (మువ'త్తా మాలిక్)

1352 [20] (ضعيف) (426/1)

وَعَنِ الْبَرَاءِ قَالَ: صَحِبْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم ثَمَانِيَةَ عَشَرَ سَفَرًا فَمَا رَأَيْتُهُ تَرَكَ رَكْعَتَيْنِ إِذَا زَاغَتِ الشَّمْسُ قَبْلَ الظُّهْرِ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَقَالَ: هَذَا حَدِيْثٌ غَرِيْبٌ

1352. (20) [1/426- బలహీనం]

రకాతులు చదివిస్తే 4 చదవాలి. ఒంటరిగా చదివితే 2 రకాతులు చదవాలి.

358) వివరణ-1349: నివాస స్థలంలో "జుహ్ర్, 'అస్'ర్‌లు 4 రకాతుల చొప్పున చదవాలి. ప్రయాణంలో 2 రకా'తులే చదవాలి. భయాందోళనల్లో ఒక రకా'తు ఇమాముతో కలసి, ఒక రకా'తు ఒంటరిగా.

359) వివరణ-1351: ప్రయాణంలో ఖ'స్ర్ చేయడానికి కనీసం **48** మైళ్ళు ప్రయాణం చేయాలి. అంత కంటే తక్కువ ప్రయాణం చేస్తే ఖ'స్ర్ చేయరాదు. 48 మైళ్ళ దూరం లేదా అంతకంటే ఎక్కువ దూరం ప్రయాణం చేస్తే ఖ'స్ర్ చేయవచ్చును.

ఇబ్నె'అబ్బాస్(ర) ఇలా అన్నారు, "ఓ మక్కహ్ ప్రజలారా! 48 మైళ్ళకంటే తక్కువ దూరంలో ఖ'స్ర్ చేయకండి."

ఇబ్నె 'ఉమర్ మరియు ఇబ్నె 'అబ్బాస్‌లు 48 మైళ్ళ దూరంలో ఖస్ర్ చేసేవారు. రెండు రకా'తులు చదివే వారు. ఉపవాసం ఉండేవారు కాదు. (ఫత్'హుల్ బారీ, బు'ఖారీ)

బరా' (ర) కథనం: నేను ప్రవక్త (స) వెంట 18 రోజుల వరకు ప్రయాణంలో ఉన్నాను. సూర్యుడు వాలిన తర్వాత "జుహ్ర్‌కు ముందు 2 రకా'తులు సున్నతులు చదివేవారు. ఏ నాడూ వదలటం చూడ లేదు. (అబూ దావూ'ద్, తిర్మిజి' / ఏకోల్లేఖనం)

1353 [21] (ضعيف) (426/1)

وَعَنْ نَافِعٍ قَالَ: إِنَّ عَبْدَ اللهِ بْنِ عُمَرَ كَانَ يَرَى ابْنَهُ عُبَيْدَ اللهِ يَتَنَفَّلُ فِي السَّفَرِ فَلَا يُنْكِرُ عَلَيْهِ. رَوَاهُ مَالِكٌ.

1353. (21) [1/426- బలహీనం]

నాఫె' (ర) కథనం: 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) తన కుమారుడు 'ఉబైదల్లాహ్‌ను ప్రయాణంలో నఫిల్ నమా'జు చదువుతుండగా చూచి వారించే వారు కాదు, వ్యతిరేకించే వారు కాదు. [360] (మాలిక్)

=====

42 - بَابُ الْجُمُعَةِ

42. జుమ'అహ్ అధ్యాయం

ప్రతి ముస్లిమ్ -- యుక్త వయస్కుని, బుద్ధి జ్ఞానం గలవాడి, స్థానికుడి, ఆరోగ్యవంతుని -- పై జుమ'అహ్ నమా'జు ఫ'ర్ద్ గా విధించబడింది. దీన్ని గురించి ఖుర్ఆన్, 'హదీసు'ల్లో ఆదేశించడం జరిగింది. ప్రవక్త (స) ప్రవచనాలు:

1. జుమ'అహ నమా'జు ప్రతి ముస్లిమ్‌పై సామూహికంగా విధించబడింది. అయితే సేవకులపై, స్త్రీలపై, పిల్లలపై, వ్యాధిగ్రస్తులపై మినహాయించ బడింది. (అబూ దావూ'ద్)

2. అల్లాహ్‌ను, తీర్పుదినాన్ని విశ్వసించే వ్యక్తిపై జుము'అహ్ నమా'జు విధించబడింది. అయితే వ్యాధి గ్రస్తులకు, ప్రయాణీకులకు, స్త్రీలకు, పిల్లలకు, సేవకులకు మినహాయించడం జరిగింది. (దారు ఖుత్నీ)

అకారణంగా జుము'అహ్ నమాజును వదిలే వ్యక్తి మహా నేరస్తుడు. అదేవిధంగా జుము'అహ్ నమా'జు వదిలే వ్యక్తి కపటాచారి. ఫర్ద్ నమా'జులకు వర్తించే షరతులే జుమా'హ్ నమా'జుకు కూడా వర్తిస్తాయి. ఇంకా అదనంగా ఈ నాలుగు షరతులు వర్తిస్తాయి: 1. జుమ'అహ్ రోజు ఉండటం, 2. "జుహ్ర్ సమయం ఉండటం, 3. సామూహికంగా ఆచరించటం, 4. నమా'జుకు ముందు ప్రసంగం చేయటం. ఈ షరతులు ఎక్కడ వర్తించినా అక్కడ జుమ'అహ్ తప్పనిసరి అవుతుంది. పట్టణం అయినా గ్రామం అయినా సరే.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1354 [1] (متفق عليه) (427/1)

وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "نَحْنُ الآخِرُوْنَ السَّابِقُوْنَ يَوْمَ الْقِيَامَةِ بَيْدَ أَنَّهُمْ أُوْتُوا الْكِتَابَ مِنْ قَبْلِنَا وَأُوْتِيْنَاهُ مِنْ بَعْدِهِمْ. ثُمَّ هَذَا يَوْمُهُمُ الَّذِيْ فَرَضَ عَلَيْهِمْ يَعْنِيْ يَوْمُ الْجُمُعَةِ. فَاخْتَلَفُوْا فِيْهِ. فَهَدَانَا اللهُ لَهُ وَالنَّاسُ لَنَا فِيْهِ تَبَعٌ الْيَهُوْدُ غَدًا وَالنَّصَارَى بَعْدَ غَدٍ".

وَفِيْ رِوَايَةٍ لِمُسْلِمٍ قَالَ: "نَحْنُ الْآخِرُوْنَ الْأَوَّلُوْنَ يَوْمَ الْقِيَامَةِ وَنَحْنُ أَوَّلُ مَنْ يَدْخُلُ الْجَنَّةَ بَيْدَ أَنَّهُمْ". وَذَكَرَ نَحْوَهُ إِلَى آخِرِهِ.

1354. (1) [1/427-ఏకీభవితం]

అబూహురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మేము అందరికంటే చివరవచ్చాము. కాని తీర్పు దినంనాడు అందరికంటే ముందు లేపబడతాము. అయితే గ్రంథప్రజలకు మనకంటే ముందు గ్రంథం ఇవ్వబడింది. మనకు వారి తరువాత ఇవ్వబడింది. ఆ తరువాత ఈ శుక్రవారం వారిపై కూడా విధించబడింది. అంటే శుక్రవారం ఆరాధించటం ప్రతి గ్రంథవహుల వారిపై విధించబడింది. వారు అందులో భేదాభిప్రాయాలకు గురయ్యారు. అల్లాహ్ మనకు సన్మార్గంపై ఉంచాడు. అందరూ జుము'అహ్ విషయంలో మన అనుచరులు వెనుక ఉన్నారు. యూదులది శనివారం, క్రైస్తవులది ఆదివారం. (బు'ఖారీ, ముస్లిమ్)

ముస్లిమ్ ఉల్లేఖనంలో ఇలా ఉంది, "ప్రవక్త (స) ప్రవచనం, "మనం ప్రపంచంలోకి అందరికంటే వెనుక వచ్చాము. కాని తీర్పుదినం నాడు అందరికంటే ముందు ఉంటాం. అందరికంటే ముందు మనమే

360) అంటే ప్రయాణంలో నఫిల్, సున్నతులు చదవటం ధర్మసమ్మతమే. అందువల్ల వారించేవారు కాదు.

స్వర్గంలోకి ప్రవేశిస్తాం. కాని గ్రంథప్రజలకు మనకంటే ముందు గ్రంథం లభించింది.

1355 [2] (صحيح) (427/1)

وَفِيْ رِوَايَةٍ لِمُسْلِمٍ عَنْ أَبِيْ هُرَيْرَةَ وَعَنْ حُذَيْفَةَ قَالَا: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فِيْ آخِرِ الْحَدِيْثِ: "نَحْنُ الآخِرُوْنَ مِنْ أَهْلِ الدُّنْيَا وَالْأَوَّلُوْنَ يَوْمَ الْقِيَامَةِ الْمَقْضِيِّ لَهُمْ قَبْلَ الْخَلَائِقِ".

1355. (2) [1/427-దృఢం]

మరో ఉల్లేఖనంలో అబూ హురైరహ్ (ర) మరియు హుజై'ఫహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ప్రాపంచికపరంగా మనం ప్రపంచంలోకి అందరికంటే వెనుక వచ్చాము. కాని తీర్పు దినంనాడు మనం అందరికంటే ముందు ఉంటాం. సృష్టితాలన్నింటి కంటే ముందు మన గురించి తీర్పు ఇవ్వడం జరుగుతుంది.

1356 [3] (صحيح) (427/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "خَيْرُ يَوْمٍ طَلَعَتْ عَلَيْهِ الشَّمْسُ يَوْمُ الْجُمُعَةِ فِيْهِ خُلِقَ آدَمُ وَفِيْهِ أُدْخِلَ الْجَنَّةَ وَفِيْهِ أُخْرِجَ مِنْهَا. وَلَا تَقُوْمُ السَّاعَةُ لَا فِيْ يَوْمِ الْجُمُعَةِ". رَوَاهُ مُسْلِمٌ.

1356. (3) [1/427-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "సూర్యుడు ఉదయించే దినాలన్నింటికంటే ఉత్తమమైనది జుము'అహ్. ఈ రోజే ఆదమ్ (అ) సృష్టించబడ్డారు. ఈ రోజే ఆయన్ను స్వర్గంలో ప్రవేశింపజేయటం జరిగింది. ఈ రోజే స్వర్గం నుండి బహిష్కరించటం జరిగింది. ఈ రోజే పునరుత్థానం సంభవిస్తుంది." [361] (ముస్లిమ్)

1357 [4] (متفق عليه) (427/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ فِيْ الْجُمُعَةِ لَسَاعَةً لَا يُوَافِقُهَا عَبْدٌ مُسْلِمٌ يَسْأَلُ اللهَ فِيْهَا خَيْرًا إِلَّا أَعْطَاهُ إِيَّاهُ.

وَزَادَ مُسْلِمٌ: "وَهِيَ سَاعَةٌ خَفِيْفَةٌ".

وَفِيْ رِوَايَةٍ لَّهُمَا قَالَ: "إِنَّ فِيْ الْجُمُعَةِ لَسَاعَةً لَا يُوَافِقُهَا مُسْلِمٌ قَائِمٌ يُّصَلِّيْ يَسْأَلُ اللهَ خَيْرًا إِلَّا أَعْطَاهُ إِيَّاه".

1357. (4) [1/427-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జుము'అహ్ దినంలో ఒక సమయం ఉంది. అందులో ఎవరైనా ముస్లిమ్ దు'ఆ చేస్తే, అల్లాహ్ అతని దు'ఆను స్వీకరిస్తాడు. కోరినదాన్ని ప్రసాదిస్తాడు. ఆ సమయం చాలా స్వల్పంగా ఉంటుంది." (బు'ఖారీ, ముస్లిమ్)

మరో ఉల్లేఖనంలోఇలా ఉంది: "జుము'అహ్ రోజు ఒక శుభఘడియ ఉంది.

ముస్లిముల్లో, ఎవరికైనా నమా'జు స్థితిలో అది లభిస్తే, కోరిన మేలును అల్లాహ్ ప్రసాదిస్తాడు."

1358 [5] (صحيح) (428/1)

وَعَنْ أَبِيْ بُرْدَةَ بْنِ أَبِيْ مُوْسَى قَالَ: سَمِعْتُ أَبِيْ يَقُوْلُ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ فِيْ شَأْنِ سَاعَةِ الْجُمُعَةِ: "هِيَ مَا بَيْنَ أَنْ يَّجْلِسَ الْإِمَامُ إِلَى أَنْ تُقْضَى الصَّلَاةُ". رَوَاهُ مُسْلِمٌ.

1358. (5) [1/428-దృఢం]

అబూ బుర్దహ్ (ర) కథనం: మా తండ్రి అబూ మూసా (ర) ఇలా అంటూ ఉండగా నేను విన్నాను: ప్రవక్త (స) జుము'అహ్ గురించి ఇలా ప్రవచిస్తూ ఉండగా విన్నాను. "దు'ఆ స్వీకరించబడే ఆ శుభ ఘడియ **ఇమాము ఖుత్బా ఇవ్వడానికి మెంబరుపై ఎక్కినప్పటి నుండి నమా'జు పూర్తయ్యే వరకు** ఉంటుంది." [362] (ముస్లిమ్)

---

361) వివరణ-1356: జుము'అహ్ రోజు అన్నిటి కంటే ఉత్తమమైన రోజు. ఎందుకంటే ఈ రోజే ఆదమ్ (అ) సృష్టించబడ్డారు. ఈ రోజే స్వర్గంలో ప్రవేశింపజేయ బడ్డారు. ఈ రోజే పునరుత్థానం సంభవిస్తుంది.

362) వివరణ-1358: అంటే ఖుత్బా ప్రారంభం నుండి నమా'జు ముగిసే వరకు ఆ శుభ ఘడియ ఉంటుంది. ధార్మిక పండితులు ఈ శుభ ఘడియ గురించి 35 అభిప్రాయాలు పేర్కొన్నారు: 1. జుమా'హ్ రోజు ఉదయం ముఅ'జ్జ'న్ అజా'న్ ఇచ్చినపుడు, 2. ఉషోదయ కాలం ప్రారంభం నుండి సూర్యాస్తమయం వరకు, 3. 'అస్ర్' సమయం నుండి సూర్యాస్తమయం వరకు, 4. ఇమాము మెంబరుపై దిగి నమా'జు కోసం తక్బీరె త'హ్రీమ పలికే

صلى الله عليه وسلم. فَكَانَ فِيمَا حَدَّثَتْهُ أَنْ قُلْتُ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "خَيْرُ يَوْمٍ طَلَعَتْ عَلَيْهِ الشَّمْسُ يَوْمُ الْجُمُعَةِ. فِيْهِ خُلِقَ آدَمُ وَفِيْهِ أُهْبِطَ وَفِيْهِ تِيْبَ عَلَيْهِ وَفِيْهِ مَاتَ وَفِيْهِ تَقُوْمُ السَّاعَةُ. وَمَا مِّنْ دَابَّةٍ إِلَّا وَ هِيَ مُسِيْخَةٌ يَّوْمَ الْجُمُعَةِ. مِنْ حِيْنَ تُصْبِحُ حَتَّى تَطْلُعَ الشَّمْسُ شَفَقًا مِّنَ السَّاعَةِ إِلَّا الْجِنُّ وَالْإِنْسُ وَفِيْهَا سَاعَةٌ لَا يُصَادِفُهَا عَبْدٌ مُّسْلِمٌ وَهُوَ يُصَلِّيْ يَسْأَلُ اللهَ شَيْئًا إِلَّا أَعْطَاهُ إِيَّاهَا. قَالَ كَعْبٌ: ذَلِكَ فِيْ كُلِّ سَنَةٍ يَّوْمٌ. فَقُلْتُ: بَلْ فِيْ كُلِّ جُمُعَةٍ. قَالَ فَقَرَأَ كَعْبٌ التَّوْرَاةَ. فَقَالَ: صَدَقَ رَسُوْلُ الله صلى الله عليه وسلم. قَالَ أَبُوْ هُرَيْرَةَ: لَقِيْتُ عَبْدَاللهِ بْنِ سَلَامٍ فَحَدَّثْتُهُ بِمَجْلِسِيْ مَعَ كَعْبٍ وَمَا حَدَّثْتُهُ فِيْ يَوْمِ الْجُمُعَةِ. فَقُلْتُ لَهُ: قَالَ كَعْبٌ: ذَلِكَ كُلِّ سَنَةٍ يَوْمٌ؟ قَالَ عَبْدُ اللهِ بْنِ سَلَامٍ: كَذَبَ كَعْبٌ. فَقُلْتُ لَهُ: ثُمَّ قَرَأَ كَعْبٌ التَّوْرَاةَ. فَقَالَ: بَلْ هِيَ فِيْ كُلِّ جُمُعَةٍ. فَقَالَ عَبْدُ اللهِ بْنُ سَلَامٍ: صَدَقَ كَعْبٌ. ثُمَّ قَالَ عَبْدُاللهِ بْنِ سَلَامٍ: قَدْ عَلِمْتُ أَيَّةَ سَاعَةٍ هِيَ. قَالَ أَبُوْ هُرَيْرَةَ فَقُلْتُ لَهُ: فَأَخْبِرْنِيْ بِهَا. فَقَالَ عَبْدُاللهِ بْنُ سَلَامٍ: هِيَ آخِرُ سَاعَةٍ فِيْ يَوْمِ الْجُمُعَةِ. قَالَ أَبُوْ هُرَيْرَةَ: فَقُلْتُ: وَكَيْفَ تَكُوْنُ آخِرُ سَاعَةٍ فِيْ يَوْمِ الْجُمُعَةِ وَقَدْ قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا يُصَادِفُهَا عَبْدٌ مُّسْلِمٌ وَهُوَ يُصَلِّيْ وَتِلْكَ السّاعة لَا يُصَلِّيْ فِيْهَا؟" فَقَالَ عَبْدُاللهِ بْنِ سَلَامٍ: أَلَمْ يَقُلْ رَّسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ جَلَسَ مَجْلِسًا يَّنْتَظِرُ الصَّلَاةَ فَهُوَ فِيْ صَلَاةٍ حَتَّى يُصَلِّيَ؟" قَالَ أَبُوْ هُرَيْرَةَ: فَقُلْتُ: بَلَى. قَالَ: فَهُوَ ذَالِكَ. رَوَاهُ مَالِكٌ وَأَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ وَرَوَى أَحْمَدُ إِلَى قَوْلِهِ: صَدَقَ كَعْبٌ.

1359. (6) [1/428-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: నేను 'తూర్ కొండపైకి వెళ్ళినపుడు క'అబ్ అ'హ్బార్‌ను కలిశాను. నేను అతని వద్ద కూర్చున్నాను. అతను నాకు తౌరాతు విషయాలను వినిపించసాగారు, నేనతనికి ప్రవక్త (స) యొక్క 'హదీసు'లను వినిపించసాగాను. వాటిలో ఒక 'హదీసు' ఇలా ఉంది, ప్రవక్త (స) ప్రవచనం, "సూర్యుడు ఉదయించే దినాలలో అన్నిటి కంటే ఉత్తమమైనది జుమ'అహ్ రోజు. ఈ రోజే ఆదమ్ (అ) సృష్టించబడ్డారు. ఈ నాడే అతన్ని స్వర్గంనుండి భూమిపైకి దించటం జరిగింది, ఈ నాడే అతని పశ్చాత్తాపం అంగీకరించబడింది. ఈనాడే అతను మర ణించారు. ఈరోజే పునరుత్థానం సంభవిస్తుంది.

اَلْفَصْلُ الثَّانِيْ రెండవ విభాగం

1359 [6] (صحيح) (428/1)

عَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: خَرَجْتُ إِلَى الطُّوْرِ فَلَقِيْتُ كَعْبَ الْأَحْبَارِ فَجَلَسْتُ مَعَهُ فَحَدَّثَنِيْ عَنِ التَّوْرَاةِ. وَحَدَّثْتُهُ عَنِ رَسُوْلِ اللهِ

వరకు, 5. సూర్యోదయం తరువాత, 6. సూర్యుడు ఉదయించినపుడు, 7. జుము'అహ్ రోజు చివరి భాగం, 8. సూర్యుడి నీడ వచ్చే వరకు, 9. సూర్యుడు వాలిన తర్వాత నుండి ఒక గజం నీడ వచ్చే వరకు, 10. సూర్యుడు వాలిన తర్వాత జానెడు నీడ నుండి ఒక గజం వరకు, 11. సూర్యుడు నడినెత్తిన ఉన్నప్పుడు, 12. ముఅ'జ్జ'న్ అజా'న్ ఇచ్చినపుడు, 13. సూర్యుడు వాలిన తర్వాత నుండి జుమా'హ్ నమా'జులో ప్రవేశించేవరకు, 14. సూర్యుడు వాలిన తర్వాత నుండి ఇమాము నమా'జు ముగించేవరకు, 15. సూర్యుడు వాలిన తర్వాత నుండి సూర్యాస్తమయం వరకు, 16. ఇమాము ఖుత్బా కోసం మెంబరుపై ఎక్కినప్పటి నుండి నమా'జు ప్రారంభం అయ్యేవరకు, 17. నమా'జు చదివించి ఇమాము బయటకు వచ్చే వరకు, 18. ఇమాము మెంబరుపై ఎక్కి ప్రసంగం ముగించే వరకు, 19. అజా'న్ నుండి నమా'జు ఆచరించే వరకు, 20. ఇమాము మెంబరుపై కూర్చున్నప్పటి నుండి నమా'జు ముగిసే వరకు, 21. వ్యాపారం హరాం సమయం నుండి హలాల్ అయ్యే వరకు, 22. అజా'న్ సమయంలో, 23. ఖుత్బా ప్రారంభించి ముగించే వరకు, 24. ఇమాము మెంబరుపై ఎక్కి ఖుత్బా ప్రారంభించే వరకు, 25. రెండు ఖుత్బాల మధ్య కూర్చునేటప్పుడు, 26. ఇమాము మెంబరు నుండి దిగినప్పుడు, 27. తక్‌బీరె త'హ్రీము నుండి ఇమాము నిలబడే వరకు, 28. తక్‌బీరె తహ్రీమ్ నుండి నమా'జు ముగిసే వరకు, 29. నమా'జు ముగిసే వరకు, 30. 'అ'స్ర్ సమయం నుండి సూర్యాస్తయం వరకు, 31. 'అ'స్ర్ నమా'జు మధ్యలో, 32. 'అ'స్ర్ నమా'జు తర్వాత నుండి 'అస్ర్' చివరి సమయం వరకు, 33. 'అ'స్ర్ నమా'జు తర్వాత నుండి ముత్లఖన్, 34. 'అ'స్ర్ నమా'జు తర్వాత నుండి చివరి సమయం వరకు, 35. సూర్యుడు అస్తమించేటప్పుడు.

ఇందులో పండితుల మధ్య అభిప్రాయ బేదాలు ఉన్నాయి. షబె ఖదర్‌లా దీన్నికూడా దాచి ఉంచడం జరిగింది. అందువల్ల ఆసక్తి గలవారు దీన్ని పొందటానికి ఈ సమయాల్లో కృషిచేయాలి.

ప్రతిప్రాణి జుమ'అహ్ రోజు సూర్యోదయం అయ్యేవరకు చెవియొగ్గి ఎక్కడ పునరుత్థానం సంభవిస్తుందో అని భయంతో వేచి ఉంటారు. అయితే జిన్నులు మరియు మానవులు తప్ప. ఇంకా ఈ జుమ'అహ్ దినంలో ఒక శుభఘడియ ఉంది. ఏ ముస్లిమ్‌కైనా నమా'జు స్థితిలో లభించి, అల్లాహ్‌ను ప్రార్థిస్తే, అల్లాహ్ తప్పకుండా అతని కోరికను స్వీకరించి కోరింది ప్రసాదిస్తాడు,' అని అన్నాను. అదివిని క'అబ్ 'అ'హ్‌బార్ శుభఘడియ ప్రతిశుక్రవారం వస్తుందా?' అని అన్నాడు. అప్పుడు క'అబ్ అ'హ్‌బార్ తౌరాతు చదివి ప్రవక్త (స) సత్యం పలికారు, అంటే ప్రతి వారం జుమ'అహ్ రోజు వస్తుందని' అన్నారు.

ఆ తరువాత నేను 'అబ్దుల్లాహ్ బిన్ సలామ్‌ను కలిశాను. జుమ'అహ్ లోని శుభఘడియ గురించి నాకూ క'అబ్ అ'హ్‌బార్‌కూ మధ్య జరిగిన చర్చను గురించి ప్రస్తావించాను. ఇంకా, 'ఇది సంవత్సరంలో ఒకసారి ఉంటుందని క'అబ్ అ'హ్‌బార్ అన్నారు' అని అన్నాను. అది విని అబ్దుల్లాహ్ బిన్ సలామ్ కఅబ్ అ'హ్‌బార్ తప్పు పలికారు,' అని అన్నారు.

ఆ తరువాత నేను 'అబ్దుల్లాహ్ బిన్ సలామ్‌తో క'అబ్, తౌరాతు చదివి ఆ శుభఘడియ ప్రతివారం జుమ'అహ్ రోజు వస్తుందని తెలిపారు' అని చెప్పాను. అది విని 'అబ్దుల్లాహ్ బిన్ సలామ్, క'అబ్ సత్యం పలికాడు' అని అన్నారు. ఆ తరువాత 'అబ్దుల్లాహ్ బిన్ సలామ్, 'ఈ శుభఘడియ ఎప్పుడు వస్తుందో నాకు తెలుసు' అని అన్నారు. అప్పుడు నేను 'అబ్దుల్లాహ్ బిన్ సలామ్‌తో, 'ఆ శుభ ఘడియను గురించి నాకు తెలియజెయ్యండి, పిసినారితనం చూపకండి' అని అన్నాను. అప్పుడు 'అబ్దుల్లాహ్ బిన్ సలామ్, 'ఆ శుభ ఘడియ జుమ'అహ్ రోజు చివరి భాగంలో ఉంది,' అని అన్నారు. దానికి నేను అతనితో ఈ శుభఘడియ జుము'అహ్ రోజు చివరి భాగంలో ఎలా ఉంటుంది. ప్రవక్త (స) ఒక ముస్లిమ్ నమా'జు స్థితిలో ఉండాలి' అని అన్నారు. ఈ చివరి భాగంలో నమా'జు చదవడం నిషిద్ధం' అని అన్నాను. దానికి 'అబ్దుల్లాహ్ బిన్ సలామ్, 'ప్రవక్త (స) నమా'జుకు వేచి ఉన్నవ్యక్తి నమా'జులో ఉన్నట్టు అని అనలేదా? అంటే నమా'జు గురించి ఎదురు చూడటం నమా'జులో ఉన్నట్టే కదా?' అని అన్నారు. దానికి నేను 'అవును ప్రవక్త(స) ఇలా ప్రవచించారు' అని అన్నాను. దానికి 'అబ్దుల్లాహ్ బిన్ సలామ్ నమా'జులో ఉండటం అంటే నమా'జుకు వేచి ఉండటం అని అర్థం' అని అన్నారు. (మాలిక్, అబూ దావూ'ద్, తిర్మిజి', నసాయి', అ'హ్మద్)

1360 [7] (صحيح) (429/1)

وَعَنْ أَنَسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اِلْتَمِسُوْا السَّاعَةَ الَّتِيْ تُرْجَى فِيْ وَيَوْمِ الْجُمُعَةِ بَعْدَ الْعَصْرِإِلَى غَيْبُوْبَةِ الشَّمْسِ". رَوَاهُ التِّرْمِذِيُّ.

1360. (7) [1/429-దృఢం]

అనస్(ర) కథనం: ప్రవక్త(స) ప్రవచనం,"దు'ఆస్వీకార యోగ్యం పొందే శుభ ఘడియను అన్వేషించండి. ఆ శుభఘడియ జుము'అహ్రోజు 'అ'స్ర్ తరువాత నుండి సూర్యాస్తమయం వరకు ఉంటుంది." (తిర్మిజి')

1361 [8] (صحيح) (429/1)

وَعَنْ أَوْسِ بْنِ أَوْسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ مِنْ أَفْضَلِ أَيَّامِكُمْ يَوْمَ الْجُمُعَةِ فِيْهِ خُلِقَ آدَمُ وَفِيْهِ قُبِضَ وَفِيْهِ النَّفْخَةُ فَأَكْثِرُوْا عَلَيَّ مِنَ الصَّلَاةِ فِيْهِ فَإِنَّ صَلَاتِكُمْ مَعْرُوْضَةٌ عَلَيَّ". فَقَالُوْا: يَا رَسُوْلَ اللهِ وَكَيْفَ تُعْرَضُ صَلَاتُنَا عَلَيْكَ وَقَدْ أَرِمْتَ؟ قَالَ: يَقُوْلُوْنَ: بَلِيْتَ قَالَ: "إِنَّ اللهَ حَرَّمَ عَلَى الْأَرْضِ أَجْسَادَ الْأَنْبِيَاءِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهُ وَالدَّارِمِيُّ وَالْبَيْهَقِيُّ فِيْ الدَّعْوَاتِ الْكَبِيْرِ.

1361. (8) [1/429-దృఢం]

ఔస్ బిన్ ఔస్ (ర) కథనం: ప్రవక్త (స), "మీ దినాల్లో అన్నిటి కంటే ఉత్తమమైనది జుమ'అహ్ దినం. జుమ'అహ్ రోజే ఆదమ్ (అ) జన్మించారు. ఈ దినం నాడే, ఆదమ్ (అ) మరణించారు, ఈ దినం నాడే, పునరుత్థానం సంభవిస్తుంది. అందువల్ల ఈ దినం నాడు మీరు నాపై అత్యధికంగా దరూద్ పంపండి. మీ దరూద్ నాకు అందజేయబడుతుంది' అని అన్నారు.

దానికి ప్రజలు మేము పంపిన దరూద్ తమకు ఎలా అందుతాయి, అప్పటికి తమరు మరణించి ఉంటారు కదా, తమరి శరీరం క్రుళ్ళి క్రుశించి ఉంటుంది కదా?' అని విన్నవించుకున్నారు. దానికి ప్రవక్త (స), 'అల్లాహ్ ప్రవక్తల శరీరాలను భూమిపై నిషేధించాడు,' అని సమాధానం ఇచ్చారు.[363] (అబూ దావూ'ద్, నసాయి', ఇబ్నె మాజహ్, దార్మి, బైహఖీ-ద'అవాతిల్ కబీర్)

1362 [9] (لم تتم دراسته) (430/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلْيَوْمُ الْمَوْعُوْدُ يَوْمُ الْقِيَامَةِ. وَالْيَوْمُ الْمَشْهُوْدُ يَوْمُ عَرَفَةَ. وَالشَّاهِدُ يَوْمُ الْجُمُعَةِ. وَمَا طَلَعَتِ الشَّمْسُ وَلَا غَرَبَتْ عَلَى يَوْمٍ أَفْضَلَ مِنْهُ فِيْهِ سَاعَةٌ لَا يُوَافِقُهَا عَبْدٌ مُّؤْمِنٌ يَدْعُوْ اللهُ بِخَيْرٍ إِلَّا اسْتَجَابَ اللهُ لَهُ. وَلَا يَسْتَعِيْذُ مِنْ شَيْءٍ إِلَّا أَعَاذَهُ مِنْهُ". رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَقَالَ: هَذَا حَدِيْثٌ غَرِيْبٌ لَا يُعْرَفُ إِلَّا مِنْ حَدِيْثِ مُوْسَى بْنِ عُبَيْدَةَ وَهُوَ يُضَعَّفُ.

1362. (9) [1/430-అపరిశోధితం]

అబూహురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మౌ'ఊద్ దినం అంటే తీర్పుదినం అని అర్థం. మష్'హూద్ దినం అంటే 'అరఫహ్' రోజు అంటే 'జుల్'హిజ్జ'హ్ 9వ తేదీ. షాహిద్ అంటే జుమ'అహ్ రోజు. జుమ'అహ్ కన్నా ఉత్తమమైన దినం లేదు. ఈ జుమ'అహ్ రోజు ఒక శుభ ఘడియ ఉంది. ఇది లభించిన ముస్లిమ్ అల్లాహ్‌ను ఉత్తమ వస్తువు అర్థిస్తే, అల్లాహ్ తప్పకుండా ప్రసాదిస్తాడు. దేన్నుండైనా శరణు కోరితే దాన్నుండి శరణు ప్రసాదిస్తాడు." [364] (అ'హ్మద్, తిర్మిజి')

363) వివరణ-1361: ఈ 'హదీసు' ద్వారా జుమ'అహ్ రోజు విశేషం నిరూపించబడింది. జుమ'అహ్ రోజు అత్యధికంగా ప్రవక్త (స) పై దరూద్ పఠించాలి. ప్రవక్తలకు సమాధుల్లో బర్‌జఖ్ జీవితం ప్రసాదించబడింది.

364) వివరణ-1362: ఖుర్ఆన్‌లోని సూరహ్ బురూజ్ (85) లో ఉంది. ప్రవక్త (స) వల్ యౌమిల్ మౌ'ఊద్ అంటే తీర్పుదినమని, షాహిద్ అంటే జుమఅహ్ 'రోజని, మష్‌హూద్ అంటే 'అరఫహ్ రోజని వ్యాఖ్యానించారు.

అయితే ఇది మాకు కేవలం మూసా బిన్ 'ఉబైదీ ద్వారా లభించింది. అతడు బలహీనమైన ఉల్లేఖన కర్త. ('దయీఫ్)

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

1363 [10] (حسن) (430/1)

عَنْ أَبِيْ لُبَابَةَ بْنِ عَبْدِ الْمُنْذِرِ قَالَ: قَالَ النَّبِيُّ صلى الله عليه وسلم: "إِنَّ يَوْمَ الْجُمُعَةِ سَيِّدُ الْأَيَّامِ وَأَعْظَمُهَا عِنْدَ اللهِ وَهُوَ أَعْظَمُ عِنْدَ اللهِ مِنْ يَّوْمِ الْأَضْحَى وَيَوْمِ الْفِطْرِ فِيْهِ خَمْسُ خِلَالٍ: خَلَقَ اللهُ فِيْهِ آدَمَ وَأَهْبَطَ اللهُ فِيْهِ آدَمَ إِلَى الْأَرْضِ وَفِيْهِ تَوَفَّى اللهُ آدَمَ وَفِيْهِ سَاعَةٌ لَا يَسْأَلُ الْعَبْدُ فِيْهَا شَيْئًا إِلَّا أَعْطَاهُ مَا لَمْ يَسْأَلْ حَرَامًا وَفِيْهِ تَقُوْمُ السَّاعَةُ مَا مِنْ مَّلَكٍ مُّقَرَّبٍ وَّلَا سَمَاءٍ وَّلَا أَرْضٍ وَّلَا رِيَاحٍ وَّلَا جِبَالٍ وَّلَا بَحْرٍ إِلَّا هُوَ مُشْفِقٌ مِّنْ يَوْمِ الْجُمُعَةِ". رَوَاهُ ابْنُ مَاجَهُ.

1363. (10) [1/430-ప్రామాణికం]

అబూ లుబాబహ్ బిన్ 'అబ్దుల్ మున్‌జి'ర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "దినాలన్నింటికీ జుమ'అహ్ రోజు నాయకుని వంటిది. ఇంకా అల్లాహ్(త) వద్ద దినాలన్నిటి కంటే పెద్దది. ఇంకా 'ఈదుల్ ఫి'త్ర్ మరియు 'ఈదుల్ అ'ద్హా కంటే పెద్ద దినం. ఈ రోజే 5 సంఘటనలు జరిగాయి: 1. ఈ రోజే అల్లాహ్(త) ఆదమ్ (అ)ను సృష్టించాడు, 2. ఈ రోజే భూమిపై దించాడు, 3. ఈ రోజే ఆదమ్ (అ) మరణించారు, 4. ఈ రోజులో ఒక శుభఘడియ ఉంది. దాసుడు అందులో ధర్మసమ్మతమైన విషయం అర్థిస్తే, అల్లాహ్ తప్పకుండా ప్రసాదిస్తాడు. 5. ఈ రోజే పునరుత్థానం సంభవిస్తుంది. జుమ'అహ్ రోజు, అల్లాహ్ (త) కు సన్నిహితులైన దైవదూతలు, భూమ్యాకాశాలు, గాలి, పర్వతాలు, సముద్రాలు, అన్నీ భయంతో వణుకుతూ ఉంటాయి, ఎక్కడ పునరుత్థానం సంభవిస్తుందోనని. (ఇబ్నె మాజహ్)

1364 [11] (حسن) (431/1)

وَرَوَى أَحْمَدُ عَنْ سَعْدِ بْنِ عُبَادَةَ: أَنَّ رَجُلًا مِّنَ الْأَنْصَارِ أَتَى النَّبِيَّ صلى الله عليه وسلم فَقَالَ: أَخْبِرْنَا عَنْ يَّوْمِ الْجُمُعَةِ مَاذَا فِيْهِ مِنَ الْخَيْرِ؟ قَالَ: "فِيْهِ خَمْسُ خِلَالٍ". وَسَاقَ الْحَدِيْثَ.

1364. (11) [1/431-ప్రామాణికం]

అ'హ్మద్ కూడా స'అద్ బిన్ ఉబాదహ్ ద్వారా ఈ విధంగా ఉల్లేఖించారు. అందులో ఇలా ఉంది, "ఒక అన్సారీ ప్రవక్త (స) వద్దకు వచ్చి, ఓ ప్రవక్తా! జుమ'అహ్ ప్రత్యేకతలను వివరించండి' అని విన్నవించుకున్నాడు. దానికి ప్రవక్త (స) ఇతర దినాల్లో జరగని ఐదు విషయాలు జుమ 'అహ్ రోజు జరిగాయి, అని అన్నారు.

1365 [12] (ضعيف) (431/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قِيْلَ لِلنَّبِيِّ صلى الله عليه وسلم: لِأَيِّ شَيْءٍ سُمِّيَ يَوْمُ الْجُمُعَةِ؟ قَالَ: "لِأَنَّ فِيْهَا طُبِعَتْ طِيْنَةُ أَبِيْكَ آدَمَ. وَفِيْهَا الصَّعْقَةُ وَالْبَعْثَةُ. وَفِيْهَا الْبَطْشَةُ. وَفِيْ آخِرِ ثَلَاثِ سَاعَاتٍ مِّنْهَا سَاعَةٌ مَّنْ دَعَا اللهُ فِيْهَا اسْتُجِيْبَ لَهُ". رَوَاهُ أَحْمَدُ.

1365. (12) [1/431-బలహీనం]

అబూహురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స)ను జుమ'అహ్ రోజుకు జుమ'అహ్ అని ఎందుకు పేరు పెట్టబడిందని ప్రశ్నించడం జరిగింది. దానికి, 'జుమ'అహ్ రోజే మట్టి కలపడం జరిగింది. ఈ రోజే బాకా ఊదడం జరుగుతుంది. దానివల్ల సృష్టితాలన్నీ మరణిస్తాయి. ఈ రోజే అందరినీ సజీవపరచటం జరుగుతుంది. ఈ రోజే పునరుత్థానం సంభవిస్తుంది. ఇంకా ఈ రోజు చివరి మూడు ఘడియల్లోని ఒక ఘడియలో అల్లాహ్‌ను ఏది కోరినా తప్పకుండా ఇవ్వటం జరుగుతుంది. (అ'హ్మద్)

1366 [13] (صحيح) (431/1)

وَعَنْ أَبِيْ الدَّرْدَاءِ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَكْثِرُوْا الصَّلَاةَ عَلَيَّ يَوْمَ الْجُمُعَةِ. فَإِنَّهُ مَشْهُوْدٌ تَشْهَدُهُ الْمَلَائِكَةُ وَإِنَّ أَحَدًا لَنْ يُّصَلِّيْ عَلَيَّ إِلَّا عُرِضَتْ عَلَيَّ صَلَاتُهُ حَتَّى يَفْرُغَ مِنْهَا". قَالَ: قُلْتُ: وَبَعْدَ الْمَوْتِ؟ قَالَ: "إِنَّ اللهَ حَرَّمَ عَلَى الْأَرْضِ أَنْ تَأْكُلَ أَجْسَادَ الْأَنْبِيَاءِ فَنَبِيُّ اللهِ حَيٌّ يُرْزَقُ". رَوَاهُ ابْنُ مَاجَهُ.

1366. (13) [1/431-దృఢం]

అబూ దర్‌దా' (ర) కథనం: ప్రవక్త (స), "మీరు జుమ'అహ్ రోజు నాపై అత్యధికంగా దరూద్ పంపుతూ ఉండండి. ఎందుకంటే ఇది హాజరయ్యేదినం, దైవ దూతలు ఇందులో హాజరౌతారు. మీలో ఎవరు జుమ'అహ్ రోజు నాపై దరూద్ పంపినా నాకు అంద జేయడం జరుగుతుంది' అని అన్నారు. దానికి నేను తమరు మరణించిన తరువాత కూడా దరూద్ అంద జేయడం జరుగుతుందా' అని విన్నవించుకున్నాను. దానికి ప్రవక్త (స), "**అవును, అల్లాహ్(త) భూమిని ప్రవక్తల శరీరాలను తినటం నుండి నిషేధించాడు. కావున ప్రవక్తలు (స) సజీవంగా ఉంటారు. వారికి ఆహారం లభిస్తుంటుంది.**" (ఇబ్నె మాజహ్)

1367 [14] (حسن) (431/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرٍو قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا مِنْ مُّسْلِمٍ يَّمُوْتُ يَوْمَ الْجُمُعَةِ أَوْ لَيْلَةَ الْجُمُعَةِ إِلَّا وَقَاهُ اللهُ فِتْنَةَ الْقَبْرِ". رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ. وَقَالَ: هَذَا حَدِيْثٌ غَرِيْبٌ وَلَيْسَ إِسْنَادُهُ بِمُتَّصِلٍ.

1367. (14) [1/431-ప్రామాణికం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జుమ'అహ్ మరియు గురువారం (జుమేరాత్) రోజు చనిపోయిన వారిని అల్లాహ్ సమాధి పరీక్షల నుండి, శిక్షల నుండి రక్షిస్తాడు." (అ'హ్మద్, తిర్మిజి' / ఏకోల్లేఖనం దీని ఆధారాలు సరిగ్గా లేవు).

1368 [15] (صحيح) (432/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ أَنَّهُ قَرَأَ: (اَلْيَوْمَ أَكْمَلْتُ لَكُمْ دِيْنَكُمْ 5: 3) الآية وَعِنْدَهُ يَهُوْدِيٌّ. فَقَالَ: لَوْ نَزَلَتْ هَذِهِ الْآيَةُ عَلَيْنَا لَاتَّخَذْنَاهَا عِيْدًا. فَقَالَ ابْنُ عَبَّاسٍ: فَإِنَّهَا نَزَلَتْ فِيْ يَوْمِ عِيْدَيْنِ فِيْ وَيَوْمِ جُمُعَةٍ وَيَوْمِ عَرَفَةَ. رَوَاهُ التِّرْمِذِيُّ. وَقَالَ هَذَا حَدِيْثٌ حَسَنٌ غَرِيْبٌ.

1368. (15) [1/432-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) "...అల్ యౌమ అక్‌మల్‌తు లకుమ్ దీనకుమ్..." (సూ. అల్ మాయిదహ్, **5:3**) చివరి వరకు పఠించారు. అప్పుడు అతని వద్ద ఒక యూదుడు కూర్చొని ఉన్నాడు. అది విని, అతడు ఈ ఆయతు ఒకవేళ మా యూదులపై అవతరించ బడితే, అది అవతరించిన దినాన్ని పండుగ చేసుకుంటాం' అని అన్నాడు. దానికి ఇబ్నె 'అబ్బాస్ (ర) ఈ ఆయతు రెండు పండుగల నాడు అవతరించ బడింది. అంటే జుమ'అహ్ మరియు జు'ల్'హిజ్జహ్ 9వ

తేదీనాడు అని అన్నారు. [365] (తిర్మిజి' / ప్రామాణికం, ఏకోల్లేఖనం)

1369 [16] (ضعيف) (432/1)

وَعَنْ أَنَسٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا دَخَلَ رَجَبُ قَالَ: "اَللّٰهُمَّ بَارِكْ لَنَا فِيْ رَجَبَ وَشَعْبَانَ وَبَلِّغْنَا رَمَضَانَ" قَالَ: وَكَانَ يَقُوْلُ: "لَيْلَةُ الْجُمُعَةِ لَيْلَةٌ أَغَرُّ وَيَوْمُ الْجُمُعَةِ يَوْمٌ أَزْهَرُ". رَوَاهُ الْبَيْهَقِيُّ فِيْ الدَّعْوَاتِ الْكَبِيْرِ.

1369. (16) [1/432-బలహీనం]

అనస్ (ర) కథనం: రజబ్ నెల ప్రారంభం అయితే ప్రవక్త (స) ఈ దు'ఆ చదివేవారు. "అల్లాహుమ్మ బారిక్ లనా ఫీ రజబిన్ వ ష'అబాన్, వ బల్లి'గ్ లనా రమ'దాన్." -- 'ఓ అల్లాహ్! రజబ్ మరియు ష'అబాన్‌లలో మాకు శుభం ప్రసాదించు మరియు మమ్మల్ని రమ'దాన్‌లోకి చేర్చు.' ఇంకా, 'జుమ'అహ్ రాత్రి వెలుగు రాత్రి, జుమ'అహ్ దినం మెరిసే దినం' అని అనేవారు. (బైహఖీ -ద'అవాతుల్ కబీర్)

=====

43 - بَابُ وُجُوْبِهَا

43. జుము'అహ్ విధింపు

జుము'అహ్ నమా'జు తప్పనిసరి విధి. దీన్ని విధించబడటం గురించి ఖుర్ఆన్, 'హదీసు'ల్లో ఆధారాలు ఉన్నాయి. జుమ 'అహ్ ను తిరస్కరించిన వారు అవిశ్వాసానికి గురవుతారు. అల్లాహ్ **ఆదేశం:** "ఓ విశ్వాసులారా! శుక్రవారం (జుము'అహ్) రోజు నమా'జ్ కొరకు పిలుపు ఇవ్వబడినప్పుడు, మీరు మీ వ్యాపారాలను విడిచి అల్లాహ్ స్మరణ వైపునకు పరుగెత్తండి. మీరు తెలుసుకోగలిగితే, ఇది మీకు ఎంతో ఉత్తమమైనది!" (సూ. అల్ జుము'అహ్, **62:9**)

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1370 [1] (صحيح) (433/1)

عَنِ ابْنِ عُمَرَ وَأَبِيْ هُرَيْرَةَ أَنَّهُمَا قَالَا: سَمِعْنَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ عَلَى أَعْوَادِ مِنْبَرِهِ: "لَيَنْتَهِيَنَّ أَقْوَامٌ عَنْ وَّدْعِهِمُ الْجُمُعَاتِ أَوْ لَيَخْتِمَنَّ اللهُ عَلَى قُلُوْبِهِمْ ثُمَّ لَيَكُوْنَنَّ مِنَ الْغَافِلِيْنَ". رَوَاهُ مُسْلِمٌ.

1370. (1) [1/433-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ మరియు అబూ హురైరహ్ (ర)ల కథనం: ప్రవక్త (స) కట్టె మెంబరుపై ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "ప్రజలు జుమ 'అహ్ చదవకుండా ఉండరాదు. లేకపోతే అల్లాహ్ వారి హృదయాలపై సీలువేస్తాడు. మరియు వారు ఏమరుపాటుకు గురైన వారిలో చేరిపోతారు." [366] (ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1371 [2] (صحيح) (433/1)

عَنْ أَبِيْ الْجَعْدِ الضَّمْرِيِّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ تَرَكَ ثَلَاثَ جُمَعٍ تَهَاوُنًا بِهَا طَبَعَ اللهُ عَلَى قَلْبِهِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهُ وَالدَّارِمِيُّ.

1371. (2) [1/433-దృఢం]

అబీ జ'అద్ 'దమరీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం: "సోమరితనం వల్ల వరుసగా మూడు జుమ'అలు వదలి వేసిన వాడి హృదయంపై అల్లాహ్ సీలువేస్తాడు." (అబూ దావూద్, తిర్మిజి', నసాయి', ఇబ్నె మాజహ్, దార్మీ)

---

365) వివరణ-1368: ఖుర్ఆన్‌లో: "....ఈ నాడు నేను మీ ధర్మాన్ని మీ కొరకు పరిపూర్ణం చేసి, మీపై నా అనుగ్రహాన్ని పూర్తిచేశాను మరియు మీ కొరకు అల్లాహ్‌కు విధేయులుగా ఉండటాన్నే (ఇస్లాంనే) ధర్మంగా ఆమోదించాను"...(సూ. అల్ మాయిదహ్, **5:3**).
ఈ ఆయతును ఇబ్నె అబ్బాస్ (ర) ఒక యూదుని ముందు పఠించారు. దానికి ఆ యూదుడు ఈ ఆయత్ మా యూదులపై అవతరిస్తే, మేము ఈ దినాన్ని సంతోషకరమైన పండుగ దినంగా చేసుకుంటాము' అని అన్నాడు. అప్పుడు ఇబ్నె 'అబ్బాస్ (ర) ఈ శుభ ఆయతు రెండు పండుగ దినాల్లోనూ అవతరించింది, అంటే జుమ'అహ్ నాడు, జు'ల్ 'హిజ్జహ్ 9 వ తేదీనాడు అని అన్నారు. (తిర్మిజి')

366) వివరణ-1370: జుమ'అహ్ నమా'జు తప్పనిసరి విధి. అకారణంగా వదలకూడదు. అందువల్ల ప్రవక్త (స) జుమ'అహ్, జుమా'అత్‌ను వదలకూడదని అన్నారు. అకారణంగా వదలివేస్తే అల్లాహ్ వారి హృదయాలపై కాపట్య సీలువేస్తాడు. వారు ఏమరుపాటుకు గురైన వారిలో చేరిపోతారు.

1372 [3] (صحيح) (433/1)

وَرَوَاهُ مَالِكٌ عَنْ صَفْوَانَ بْنِ سُلَيْمٍ.

1372. (3) [1/433-దృఢం]

సఫ్వాన్ బిన్ సులైమ్ (ర) కథనం (మాలిక్)

1373 [4] (صحيح) (434/1)

وَرَوَاهُ أَحْمَدُ عَنْ أَبِيْ قَتَادَةَ.

1373. (4) [1/434-దృఢం]

అబూ ఖతాదహ్ (ర) కథనం. (అ'హ్మద్)

1374 [5] (ضعيف) (434/1)

وَعَنْ سَمُرَةَ بْنِ جُنْدُبٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ تَرَكَ الْجُمُعَةِ مِنْ غَيْرِ عُذْرٍ فَلْيَتَصَدَّقْ بِدِيْنَارٍ. فَإِنْ لَّمْ يَجِدْ فَبِنِصْفِ دِيْنَارٍ". رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهُ.

1374. (5) [1/434-బలహీనం]

సమురహ్ బిన్ జన్‌దుబ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం: "అకారణంగా జుమ'అహ్ వదలిన వ్యక్తి పరిహారంగా ఒక దీనార్ దానం చేయాలి. ఒకవేళ ఒక దీనార్ లేకపోతే సగం దీనార్ దానం చేయాలి." (అ'హ్మద్, అబూ దావూద్, ఇబ్నె మాజహ్)

1375 [6] (ضعيف) (434/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرٍو عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم: "اَلْجُمُعَةُ عَلَى مَنْ سَمِعَ النِّدَاءَ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1375. (6) [1/434- బలహీనం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జుమ'అహ్ అజా'న్ విన్న ప్రతి వ్యక్తిపై జుమ'అహ్ నమా'జ్ తప్పనిసరివిధి." (అబూ దావూ'ద్)

1376 [7] (ضعيف جدا) (434/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "اَلْجُمُعَةُ عَلَى مَنْ آوَاهُ اللَّيْلُ إِلَى أَهْلِهِ". رَوَاهُ التِّرْمِذِيُّ وَقَالَ: هَذَا حَدِيْثٌ إِسْنَادُهُ ضَعِيْفٌ.

1376. (7) [1/434-అతి బలహీనం]

అబూహురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "రాత్రి వరకు తన ఇంటికి రాగలిగే వ్యక్తిపై జుమ'అహ్ తప్పనిసరి విధి." [367] (తిర్మిజ' / ఆధారాలు బలహీనం)

1377 [8] (ضعيف) (434/1)

وَعَنْ طَارِقِ بْنِ شِهَابٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلْجُمُعَةُ حَقٌّ وَاجِبٌ عَلَى كُلِّ مُسْلِمٍ فِيْ جَمَاعَةٍ إِلَّا عَلَى أَرْبَعَةٍ: عَبْدٍ مَّمْلُوْكٍ أَوْ امْرَأَةٍ أَوْ صَبِيٍّ أَوْ مَرِيْضٍ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَفِيْ شَرْحِ السُّنَّةِ بِلَفْظِ الْمَصَابِيْحِ عَنْ رَجُلٍ مِّنْ بَنِيْ وَائِلٍ.

1377. (8) [1/434-బలహీనం]

'తారిఖ్ బిన్ షిహాబ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ప్రతి ముస్లిమ్‌పై జుమ'అహ్ సామూహికంగా తప్పనిసరి విధి. కాని ఈ నలుగురిపై తప్పనిసరి కాదు: 1. సేవకులు, 2. స్త్రీలు, 3. యుక్త వయస్సుకు చేరని యువకులు, 4. వ్యాధిగ్రస్థులు" (అబూ దావూద్, షర'హ్ సున్నహ్)

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

1378 [9] (صحيح) (435/1)

عَنِ ابْنِ مَسْعُوْدٍ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم قَالَ لِقَوْمٍ يَّتَخَلَّفُوْنَ عَنِ الْجُمُعَةِ: "لَقَدْ هَمَمْتُ أَنْ آمُرَ رَجُلًا يُصَلِّيْ بِالنَّاسِ ثُمَّ أُحْرِقَ عَلَى رِجَالٍ يَّتَخَلَّفُوْنَ عَنِ الْجُمُعَةِ بُيُوْتَهُمْ". رَوَاهُ مُسْلِمٌ

1378. (9) [1/435-దృఢం]

ఇబ్నె మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స) జుమ'అహ్ నమా'జుకు రాకుండా ఉండేవారి గురించి మాట్లాడుతూ, 'ఒక వ్యక్తిని ప్రజలకు నమా'జు చదివించడానికి నియమించి, నమా'జుకు రానివారి ఇళ్ళను తగలబెడదామని అనుకుంటున్నాను' అని అన్నారు. (ముస్లిమ్)

1379 [10] (ضعيف) (435/1)

---

367) వివరణ-1376: అంటే ఒకవేళ ఎవరైనా జుమ'అహ్ జరగని ప్రాంతంలో ఉండి, ఒకవేళ జుమ'అహ్ చదవడానికి జుమ'అహ్ జరిగే మరోప్రాంతానికి వెళ్ళి తిరిగి సాయంత్రం వరకు చేరుకోగలిగే వ్యక్తిపై జుమ'అహ్ తప్పని సరివిధి. అంతకంటే ఎక్కువ దూరం ఉంటే తప్పనిసరికాదు.

وَعَنِ ابْنِ عَبَّاسٍ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم قَالَ: "مَنْ تَرَكَ الْجُمُعَةَ مِنْ غَيْرِ ضَرُورَةٍ كُتِبَ مُنَافِقًا فِيْ كِتَابٍ لَّا يُمْحَى وَلَا يُبَدَّلُ". وَفِيْ بَعْضِ الرِّوَايَاتِ ثَلَاثًا. رَوَاهُ الشَّافِعِيُّ.

1379. (10) [1/435-బలహీనం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అకారణంగా మూడు జుమ'అహ్ లు వదలి వేసిన వ్యక్తి కపటాచారి (మునాఫిఖ్)గా వ్రాయబడతాడు. దాన్ని చెరపడంగాని, మార్చడంగాని జరుగదు." (షాఫయీ)

1380 [11] (ضعيف) (435/1)

وَعَنْ جَابِرٍ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ: "مَنْ كَانَ يُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الْآخِرِ فَعَلَيْهِ الْجُمُعَةِ يَوْمَ الْجُمُعَةِ إِلَّا مَرِيْضٌ أَوْ مُسَافِرٌ أَوْ صَبِيٌّ أَوْ مَمْلُوْكٌ فَمَنِ اسْتَغْنَى بِلَهْوٍ أَوْ تِجَارَةٍ اسْتَغْنَى اللهُ عَنْهُ وَاللهُ غَنِيٌّ حَمِيْدٌ". رَوَاهُ الدَّارَقُطْنِيُّ.

1380. (11) [1/435-బలహీనం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త(స) ప్రవచనం, "అల్లాహ్‌ను, తీర్పుదినాన్ని విశ్వసించే వ్యక్తిపై జుమ'అహ్ రోజు నమా'జు విధించబడింది. కాని రోగి లేదా ప్రయాణీకుడు, లేదా యుక్త వయస్సుకు చేరని పిల్లలు, సేవకులు మొదలైన వారిపై తప్పని సరి విధికాదు. ఆటపాటల వల్ల, వ్యాపారం వల్ల, అశ్రద్ధ వల్ల నమా'జు వదలే వారి పట్ల అల్లాహ్(త) కూడా అశ్రద్ధగా ప్రవర్తిస్తాడు. అల్లాహ్ నిరపేక్షా పరుడు, గొప్పవాడూను. (దారు ఖుతుని)

=====

44 - بَابُ التَّنْظِيْفِ وَالتَّبْكِيْرِ

44. పరిశుభ్రత (స్నానాలు) మరియు (నమా'జు కోసం) త్వరగా వెళ్ళడం

జుమ'అహ్ రోజు గొప్పశుభదినం. జుము'అహ్ నమా'జు కోసం వెంట్రుకలు కత్తిరించటం, గోళ్ళు కత్తిరించటం, స్నానం చేయడం, పరిశుభ్రమైన దుస్తులు ధరించటం, మిస్వాక్ చేయడం, సువాసన పులుము కోవటం మొదలైనవి అభిలషణీయం.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1381 [1] (صحيح) (436/1)

عَنْ سَلْمَانَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا يَغْتَسِلُ رَجُلٌ يَّوْمُ الْجُمُعَةِ وَيَتَطَهَّرُ مَا اسْتَطَاعَ مِنْ طُهْرٍ وَّيَدَّهِنُ مِنْ دُهْنِهِ أَوْ يَمَسُّ مِنْ طِيْبِ بَيْتِهِ. ثُمَّ يَخْرُجُ فَلَا يُفَرِّقُ بَيْنَ اثْنَيْنِ. ثُمَّ يُصَلِّي مَا كُتِبَ لَهُ. ثُمَّ يُنْصِتُ إِذَا تَكَلَّمَ الْإِمَامُ إِلَّا غُفِرَ لَهُ مَا بَيْنَهُ وَبَيْنَ الْجُمُعَةِ الْأُخْرَى". رَوَاهُ الْبُخَارِيُّ.

1381. (1) [1/436-దృఢం]

సల్మాన్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జుమ'అహ్ రోజు స్నానంచేసి, పరిశుభ్రంగా తయారై, సువాసన పులుముకొని జుమ'అహ్ నమా'జు కోసం బయలుదేరి, మస్జిద్‌లోకిచేరి, ఇద్దరు వ్యక్తులను వేరు చేయకుండా, సాధ్యమైనంత నమా'జు చదివి, ఇమాము ఖుత్బా ఇచ్చినపుడు నిశ్శబ్దంగా కూర్చొని ఉంటే ఆ జుమ'అహ్ నుండి మరో జుమ'అహ్ వరకు జరిగే పాపాలు క్షమించబడతాయి." [368] (బు'ఖారీ)

1382 [2] (صحيح) (436/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ. عَنْ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم قَالَ: "مَنِ اغْتَسَلَ ثُمَّ أَتَى الْجُمُعَةَ فَصَلَّى مَا قُدِّرَ لَهُ ثُمَّ أَنْصَتَ حَتَّى يَفْرُغَ مِنْ خُطْبَتِهِ ثُمَّ يُصَلِّيْ مَعَهُ غُفِرَ لَهُ مَا بَيْنَهُ وَبَيْنَ الْجُمُعَةِ الْأُخْرَى وَفَضْلُ ثَلَاثَةِ أَيَّامٍ". رَوَاهُ مُسْلِمٌ.

1382. (2) [1/436-దృఢం]

అబూహురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జుమ'అహ్ రోజు స్నానం చేసి, జుమ'అహ్ నమా'జు చదవడానికి వచ్చి, సాధ్యమైనన్ని రకాతులు చదివి, నిశ్శబ్దంగా కూర్చొని, ఖతీబ్ ఖుత్బా పూర్తిచేసిన తర్వాత, అతనితో కలసి జుమ'అహ్ నమా'జు

368) వివరణ-1381: ఇద్దరు వ్యక్తులను వేరుచేయడం అంటే, ఇద్దరు వ్యక్తుల మధ్య వెళ్ళి కూర్చోకూడదు. లేదా మెడలపై నుండి గెంతుతూ వెళ్ళరాదు. స్థలం ఎక్కడ దొరికితే అక్కడ కూర్చోవాలి. ఖుత్బా సమయంలో నిశ్శబ్దంగా ఉండాలి. మాట్లాడరాదు. ఒకవేళ ఖుత్బా ప్రారంభమయిన తర్వాత ఎవరైనా వస్తే స్వల్పంగా రెండు రకాతులు చదివి కూర్చోవాలి.

చదివితే, ఈ జుమ'అహ్ నుండి వచ్చే జుమ'అహ్ వరకు మరియు మరో మూడు రోజుల పాపాలన్నీ క్షమించబడతాయి. అంటే 10 రోజుల పాపాలు క్షమించబడతాయి. ఎందుకంటే ఒక సత్కార్యానికి 10 సత్కార్యాలంత పుణ్యం లభిస్తుంది." (ముస్లిమ్)

1383 [3] (صحيح) (436/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ تَوَضَّأَ فَأَحْسَنَ الْوُضُوْءَ ثُمَّ أَتَى الْجُمُعَةَ فَاسْتَمَعَ وَأَنْصَتَ غُفِرَ لَهُ مَا بَيْنَهُ وَبَيْنَ الْجُمُعَةِ وَزِيَادَةُ ثَلَاثَةِ أَيَّامٍ وَمَنْ مَّسَّ الْحَصَى فَقَدْ لَغَا". رَوَاهُ مُسْلِمٌ.

1383. (3) [1/436-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "చక్కగా వు'దూచేసి జుమ'అహ్ నమా'జు చదవడానికి వచ్చి, శ్రద్ధగా నిశ్శబ్దంగా ఖుత్బా వింటే ఈ జుమ'అహ్ నుండి మరో జుమ'అహ్ ల మధ్య పాపాలన్నీ క్షమించ బడతాయి. ఇంకా మరో మూడు రోజుల పాపాలు కూడా. ఎవరైనా కంకర రాయితో ఆడితే, అతడు వ్యర్థపని చేసినట్టే." [369] (ముస్లిమ్)

1384 [4] (متفق عليه) (436/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا كَانَ يَوْمُ الْجُمُعَةِ وَقَفَتِ الْمَلَائِكَةُ عَلَى بَابِ الْمَسْجِدِ يَكْتُبُوْنَ الْأَوَّلَ فَالْأَوَّلَ وَمَثَلُ الْمُهَجِّرِ كَمَثَلِ الَّذِيْ يُهْدِيْ بَدَنَةً ثُمَّ كَالَّذِيْ يُهْدِيْ بَقَرَةً ثُمَّ كَبْشًا ثُمَّ دَجَاجَةً ثُمَّ بَيْضَةً فَإِذَا خَرَجَ الْإِمَامُ طَوَوْا صُحُفَهُمْ وَيَسْتَمِعُوْنَ الذِّكْرَ".

1384. (4) [1/436-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జుమ'అహ్ రోజు దైవదూతలు మస్జిద్ ద్వారం వద్ద నిలబడతారు. నమా'జు చదవడానికి వచ్చే వారి పేర్లు వ్రాస్తారు. అందరికంటే ముందు వచ్చినవారి పేరు మొదటి స్థానంలో వ్రాస్తారు. ఆ తరువాత వచ్చిన వారి పేరు తరువాత వ్రాస్తారు. మొదట వచ్చిన వ్యక్తి ఖుర్బానీ కోసం ఒంటె పంపినట్లు, తరువాత వచ్చిన వాడు ఖుర్బానీ కోసం ఆవు పంపినట్లు, ఆ తరువాత వచ్చిన వ్యక్తి మేక ఖుర్బానీ ఇచ్చినట్టు, ఆ తరువాత వచ్చిన వ్యక్తి కోడి పంపినట్టు, ఆ తరువాత వచ్చిన వ్యక్తి గ్రుడ్డు పంపినట్టు. ఇమామ్ ఖుత్బా ఇవ్వడానికి రాగానే దైవదూతలు తమ ఖాతాలను మూసి వేసి ఖుత్బా వినడానికి సిద్ధమౌతారు. [370] (బు'ఖారీ, ముస్లిమ్)

1385 [5] (متفق عليه) (437/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا قُلْتَ لِصَاحِبِكَ يَوْمَ الْجُمُعَةِ أَنْصِتْ وَالْإِمَامُ يَخْطُبُ فَقَدْ لَغَوْتَ.

1385. (5) [1/437-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జుమ'అహ్ రోజు ఇమామ్ ఖుత్బా ఇస్తున్నప్పుడు ఎవరైనా తన స్నేహితునితో మాట్లాడి, అతన్ని 'నీవు నిశ్శబ్దంగా ఉండు' అని అన్నా, అతడు కూడా అపరాధం చేసినట్టే." [371] (బు'ఖారీ)

1386 [6] (صحيح) (437/1)

وَعَنْ جَابِرٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا يُقِيْمَنَّ أَحَدُكُمْ أَخَاهُ يَوْمَ الْجُمُعَةِ. ثُمَّ يُخَالِفُ إِلَى مَقْعَدِهِ فَيَقْعُدُ فِيْهِ وَلَكِنْ يَّقُوْلُ: افْسَحُوْا". رَوَاهُ مُسْلِمٌ.

1386. (6) [1/437-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జుమ'అహ్ రోజు ఒక ముస్లిమ్‌ను అతని స్థానం నుండి లేపి, అతని స్థానంలో కూర్చోకూడదు. అయితే అతన్ని 'కొద్దిగా జరగండి' అని చెప్పవచ్చు." [372] (ముస్లిమ్)

---

369) వివరణ-1383: ఖుత్బా అవుతున్నప్పుడు ఆడటం, మాట్లాడటం అశ్రద్ధను సూచిస్తుంది. దీనికి దూరంగా ఉండాలి.

370) వివరణ-1384: ఖుత్బా ప్రారంభం అయిన తర్వాత వచ్చే వారి పేర్లు దైవదూతల హాజరు పట్టికలో వ్రాయబడవు.

371) వివరణ-1385: మంచి గురించి ఆదేశించినా, చెడును నివారించినా పుణ్యం అధికమే. కాని ఇమామ్ ఖుత్బా ఇస్తున్నప్పుడు ఎవరైనా మాట్లాడితే వారిని నిశ్శబ్దంగా ఉండు అని వారిస్తే పుణ్యం లభించదు, మాట్లాడినవాడు వ్యర్థపని చేసినట్టు, వారించినవాడు కూడా వ్యర్థపనిలో పాల్గొన్నట్టే.

372) వివరణ-1386: అంటే ముందుగా వచ్చి కూర్చున్న వారిని, తరువాత వచ్చిన వారు వారిని లేపి తాము

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1387 [7] (صحيح) (437/1)

عَنْ أَبِيْ سَعِيْدٍ وَأَبِيْ هُرَيْرَةَ قَالَا: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه و سلم: "مَنِ اغْتَسَلَ يَوْمَ الْجُمُعَةِ وَلَبِسَ مِنْ أَحْسَنِ ثِيَابِهِ وَمَسَّ مِنْ طِيْبٍ إِنْ كَانَ عِنْدَهُ ثُمَّ أَتَى الْجُمُعَةَ. فَلَمْ يَتَخَطَّ أَعْنَاقَ النَّاسِ. ثُمَّ صَلَّى مَا كَتَبَ اللهُ لَهُ. ثُمَّ أَنْصَتَ إِذَا خَرَجَ إِمَامُهُ حَتَّى يَفْرُغَ مِنْ صَلَاتِهِ كَانَتْ كَفَّارَةً لِّمَا بَيْنَهَا وَبَيْنَ جُمُعَتِهِ الَّتِيْ قَبْلَهَا". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1387. (7) [1/437-దృఢం]

అబూ స'యీద్ (ర) మరియు అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జుమ'అహ్ రోజు స్నానం చేసి, పరిశుభ్రమైన బట్టలుధరించి, వీలైతే సువాసన పులుముకొని జుమ'హ్ నమా'జు కోసం వచ్చి, ప్రజల మెడలపై నుండి గెంతకుండా, సాధ్యమైనన్ని సున్నతులు చదివి, ఇమామ్ వచ్చి నప్పటి నుండి నమా'జు పూర్తయ్యే వరకు నిశ్శబ్దంగా ఉంటే, ఈ జుమ'అహ్ నుండి వచ్చే జుమ'అహ్ వరకు చేసిన పాపాలన్నీ క్షమించబడతాయి." (అబూ దావూద్)

1388 [8] (صحيح) (437/1)

وَعَنْ أَوْسِ بْنِ أَوْسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ غَسَّلَ يَوْمَ الْجُمُعَةِ وَاغْتَسَلَ وَبَكَّرَ وَابْتَكَرَ وَمَشَى وَلَمْ يَرْكَبْ وَدَنَا مِنَ الْإِمَامِ وَاسْتَمَعَ وَلَمْ يَلْغُ كَانَ لَهُ بِكُلِّ خُطْوَةٍ عَمَلُ سَنَةٍ: أَجْرُ صِيَامِهَا وَقِيَامِهَا". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهُ.

1388. (8) [1/437-దృఢం]

ఔస్ బిన్ ఔస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జుమ'అహ్ రోజు స్నానం చేయించి , తాను కూడా స్నానం చేసి, ఉదయాన్నే ప్రారంభ సమయంలో మస్జిద్‌కు వాహనంపై రాకుండా నడచి వచ్చి, ఇమామ్‌కు దగ్గరగా కూర్చొని శ్రద్ధగా ఖుత్బా విని ఎటువంటి చెడుపని చేయ కుండా ఉంటే, అతని ప్రతి అడుగుకు బదులు సంవత్సర మంతా ఉపవాసాలు మరియు రాత్రంతా ఆరాధనలు చేసినంత పుణ్యం లభిస్తుంది." (తిర్మిజి', అబూ దావూద్, నసాయి', ఇబ్నె మాజహ్)

1389 [9] (صحيح) (438/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ سَلَامٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا عَلَى أَحَدِكُمْ إِنْ وَّجَدَ أَنْ يَّتَّخِذَ ثَوْبَيْنِ لِيَوْمِ الْجُمُعَةِ سِوَى ثَوْبَيْ مِهْنَتِهِ". رَوَاهُ ابْنُ مَاجَهُ.

1389. (9) [1/438-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ సలామ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఒకవేళ ఎవరైనా జుమ'అహ్ నమా'జు కోసం సామాన్య దుస్తులు కాక, ప్రత్యేక దుస్తులు ఏర్పాటుచేసు కుంటే అభ్యంతరం ఏమీలేదు." [373] (ఇబ్నె మాజహ్).

1390 [10] (ضعيف) (438/1)

وَرَوَاهُ مَالِكٌ عَنْ يَحْيَى بْنِ سَعِيْدٍ.

1390. (10) [1/438-బలహీనం]

పైవిధంగా య'హ్యా బిన్ స'యీద్ ఉల్లేఖనం (మాలిక్)

1391 [11] (صحيح) (438/1)

وَعَنْ سَمُرَةَ بْنِ جُنْدُبٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "احْضُرُوا الذِّكْرَ وَادْنُوْا مِنَ الْإِمَامِ. فَإِنَّ الرَّجُلَ لَا يَزَالُ يَتَبَاعَدُ حَتَّى يُؤَخَّرَ فِي الْجَنَّةِ وَإِنْ دَخَلَهَا". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1391. (11) [1/438-దృఢం]

సమురహ్ బిన్ జున్‌దుబ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీరు జుమ'అహ్ రోజు అల్లాహ్ స్మరణకు ఖుత్బా వినడానికి వెళ్ళండి, ఇమామ్‌కు దగ్గరగా ఉండండి. ఎందుకంటే, ఎంత దూరం ఉంటే, అంత ఆలస్యంగా స్వర్గంలోకి ప్రవేశిస్తారు." (అబూ దావూద్)

కూర్చో కూడదు. మాట్లాడకుండా జరిగి, వచ్చిన వారికి చోటు కల్పిస్తే అది వారికి లాభదాయకం.

373) వివరణ-1389 &1390: ఉద్యోగానికి, వ్యాపారానికి ఇంకా ఇతర కార్యకలాపాలకు ఉపయోగించే దుస్తులు పరి శుభ్రంగా ఉండకపోవచ్చు. పరిశుభ్ర పరచుకునే తీరిక కూడా దొరకక పోవచ్చు. అందువల్ల జుమ'అహ్ నమా'జ్‌కు ప్రత్యేక దుస్తులు కుట్టించుకోవచ్చును. వాటినే ధరించి వెళ్ళ వచ్చును.

1392 [12] (ضعيف) (438/1)

وَعَنْ سَهْلِ بْنِ مَعَاذِ بْنِ أَنَسٍ الْجُهَنِيِّ عَنْ أَبِيْهِ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ تَخَطَّى رِقَابَ النَّاسِ يَوْمَ الْجُمُعَةِ اتَّخَذَ جَسْرًا إِلَى جَهَنَّمَ". رَوَاهُ التِّرْمِذِيُّ وَقَالَ:هَذَا حَدِيْثٌ غَرِيْبٌ

1392. (12) [1/438-బలహీనం]

సహల్ బిన్ ము'ఆజ్' బిన్ అనస్ జ'హని (ర) తన తండ్రి ద్వారా కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జుమ'అహ్ రోజు ప్రజల మెడలపై నుండి గెంతుతూ వచ్చే వ్యక్తి కోసం నరకంలో ఒక వంతెన తయారు చేయబడుతుంది." [374] (తిర్మిజ' / ఏకోల్లేఖనం)

1393 [13] (حسن) (439/1)

وعَنْ مُعَاذِ بْنِ أَنَسٍ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم نَهَى عَنِ الْحَبْوَةِ يَوْمَ الْجُمُعَةِ وَالْإِمَامُ يَخْطُبُ. رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ.

1393. (13) [1/439-ప్రామాణికం]

ము'ఆజ్' బిన్ అనస్ (ర) కథనం: 'ప్రవక్త (స) జుమ'అహ్ రోజు ఇమాము ఖు'త్బా ఇస్తున్నప్పుడు మోకాళ్ళను నిలబెట్టి చేతులతో చుట్టుకొని కూర్చోవటాన్ని వారించారు.' [375] (తిర్మిజ', అబూ దావూద్)

1394 [14] (صحيح) (439/1)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا نَعَسَ أَحَدُكُمْ يَوْمَ الْجُمُعَةِ فَلْيَتَحَوَّلْ مِنْ مَجْلِسِهِ ذَلِكَ". رَوَاهُ التِّرْمِذِيُّ.

1394. (14) [1/439-దృఢం]

ఇబ్నె'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జుము'అహ్ రోజు మస్జిద్‌లో నిద్రగాని, కునుకుగాని వస్తే, కూర్చున్నచోటు మార్చుకోవాలి. దానివల్ల నిద్ర రాకుండా ఉంటుంది."

374) వివరణ-1392: జుమ'అహ్ అయినా జుమ'అహ్ కాకపోయినా ప్రజలను మెడలపై నుండి దాటుతూ వెళ్ళడం పాపం. ఎక్కడ చోటుదొరికితే, అక్కడ కూర్చుండి పోవాలి. ఇటువంటి చేష్టలకు పాల్పడితే శిక్షకు గురికావచ్చు.

375) వివరణ-1393: ఈ విధంగా కూర్చోవటం వల్ల నిద్రముంచుకొస్తుంది. ఖుత్బా వినడంలో అంతరాయం కలుగు తుంది.

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

1395 [15] (متفق عليه) (439/1)

عَنْ نَافِعٍ قَالَ: سَمِعْتُ ابْنَ عُمَرَ يَقُوْلُ: نَهَى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم أَنْ يُّقِيْمَ الرَّجُلَ الرَّجُلَ مِنْ مَّقْعَدِهِ وَيَجْلِسُ فِيْهِ. قِيْلَ لِنَافِعٍ: فِي الْجُمُعَةِ. قَالَ: فِي الْجُمُعَةِ وَغَيْرِهَا.

1395. (15) [1/439-ఏకీభవితం]

నా'ఫె (ర) కథనం: 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "ప్రవక్త (స), ఒకరిని తను కూర్చున్నచోటునుండి లేపి, తాను కూర్చోరాదు. నన్ను 'ఈ వారింపు జుమ'రోజుకేనా' అని ప్రశ్నించడం జరిగింది. దానికి నేను 'జుమ'అహ్ కు, ఇతర సమయాలకు' అని సమాధానం ఇచ్చాను.[376] (బు'ఖారీ, ముస్లిమ్)

1396 [16] (حسن) (439/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرٍو قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "يَحْضُرُ الْجُمُعَةَ ثَلَاثَةُ نَفَرٍ. فَرَجُلٌ حَضَرَهَا بِلَغْوٍ فَذَلِكَ حَظُّهُ مِنْهَا. وَرَجُلٌ حَضَرَهَا بِدُعَاءٍ فَهُوَ رَجُلٌ دَعَا اللهَ إِنْ شَاءَ أَعْطَاهُ وَإِنْ شَاءَ مَنَعَهُ. وَرَجُلٌ حَضَرَهُ بِإِنْصَاتٍ وَّسَكُوْتٍ وَلَمْ يَتَخَطَّ رَقَبَةَ مُسْلِمٍ وَلَمْ يُؤْذِ أَحَدًا فَهِيَ كَفَّارَةٌ إِلَى الْجُمُعَةِ الَّتِيْ تَلِيْهَا وَزِيَادَةُ ثَلَاثَةِ أَيَّامٍ وَذَلِكَ بِأَنَّ اللهَ يَقُوْلُ:(مَنْ جَاءَ بِالْحَسَنَةِ فَلَهُ عَشْرُ أَمْثَالِهَا..6: 160). رَوَاهُ أَبُوْ دَاوُدَ

1396. (16) [1/439-ప్రామాణికం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జుమ'అహ్ రోజు మూడు రకాల మనుషులు వస్తారు. ఒక రకం వారు వ్యర్థంగా ఆట్లాటకోసం వస్తారు. వారికి ఇదే దక్కుతుంది. వారికి జుమ'అహ్ పుణ్యం లభించదు. వారు చేసిన చెడుచేష్టల పాపం వారిపైనే పడుతుంది. 2 వ రకంవారు దు'ఆ కోసం వస్తారు. వారు దు'ఆ చేస్తారు. అల్లాహ్‌ను అర్థిస్తారు. అయితే ఇవ్వడం, ఇవ్వక పోవటం అల్లాహ్ ఇష్టం. 3వ

376) వివరణ-1395: ఈ విధంగా చేయడం వల్ల ఒక ముస్లిమ్ సోదరుణ్ణి అవమానించినట్టు అవుతుంది. ఇంకా అతనికి బాధ కూడా కలుగుతుంది.

రకానికి చెందిన వారు శ్రద్ధగా ఖుత్బా వినడానికి, నమా 'జు చదవడానికి వస్తారు. వీరు మెడలపై నుండి గెంత కుండా, ఎవరికీ హాని కలిగించకుండా ఉంటే, ఈ జుమ'అహ్ నుండి వచ్చే జుమ'అహ్ వరకు జరిగే పాపాలకు పరిహారం అయిపోతుంది. అంటే ఈ జుమ'అహ్ నుండి వచ్చే జుమ'అహ్ వరకు జరిగే పాపాలు క్షమించబడతాయి. ఇంకా మూడు రోజుల పాపాలు అధికంగా క్షమించబడతాయి. ఇలా ఎందుకు జరుగుతుందంటే అల్లాహ్ " ఎవడు ఒక సత్కార్యం చేస్తాడో, అతనికి దానికి పదిరెట్లు ప్రతిఫలం ఉంటుంది.." (సూ. అల్-అన్-ఆమ్, **6:160**) (అబూ దావూద్)

1397 [17] (ضعيف) (440/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ تَكَلَّمَ يَوْمَ الْجُمُعَةِ وَالْإِمَامُ يَخْطُبُ فَهُوَ كَمَثَلِ الْحِمَارِ يَحْمِلُ أَسْفَارًا. وَالَّذِيْ يَقُوْلُ لَهُ أَنْصِتْ لَيْسَ لَهُ جُمُعَةٌ". رَوَاهُ أَحْمَدُ.

1397. (17) [1/440-బలహీనం]

ఇబ్నె'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "జుమ'అహ్ ఖుత్బా సమయంలో ఇతరులతో మాట్లాడిన వ్యక్తి, చాలా పుస్తకాలు మోస్తున్న గాడిద వంటి వాడు. ఇంకా తన ప్రక్కవాణ్ణి నిశ్శబ్దంగా ఉండు అని చెప్పినవాని జుమ'హ్ స్వీకరించబడదు." [377] (అ'హ్మద్)

1398 [18] (صحيح) (440/1)

وَعَنْ عُبَيْدِ بْنِ السَّبَّاقِ مُرْسَلًا قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فِيْ جُمُعَةٍ مِّنَ الْجُمَعِ: "يَا مَعْشَرَ الْمُسْلِمِيْنَ إِنَّ هَذَا يَوْمٌ جَعَلَهُ اللهُ عِيْدًا فَاغْتَسِلُوْا وَمَنْ كَانَ عِنْدَهُ طِيْبٌ فَلَا يَضُرُّهُ أَنْ يَّمَسَّ مِنْهُ وَعَلَيْكُمْ بِالسِّوَاكِ". رَوَاهُ مَالِكٌ وَرَوَاهُ ابْنُ مَاجَهُ عَنْهُ.

1398. (18) [1/440-దృఢం]

'ఉబైద్ బిన్ సబ్బాఖ్ (ర) కథనం: ప్రవక్త (స) జుము 'అహ్ లో ఇలా ఆదేశించారు: "ఓ ముస్లిములారా! అల్లాహ్ జుమ'అహ్ రోజును పండుగ దినంగా నిర్ణయించాడు. కనుక జుమ'అహ్ రోజు స్నానం చేయండి, సాధ్యం అయితే సువాసన పులుముకోండి. తప్పకుండా మిస్వాక్ చేసుకోండి." (మాలిక్, ఇబ్నె మాజహ్).

1399 [19] (لم تتم دراسته) (440/1)

وَهُوَ عَنِ ابْنِ عَبَّاسٍ مُّتَّصِلًا.

1399. (19) [1/440-అపరిశోధితం]

పై 'హదీసు' ఇబ్నె'అబ్బాస్ ద్వారా కూడా ఉల్లేఖించ బడింది.

1400 [20] (حسن) (440/1)

وَعَنِ الْبَرَاءِ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "حَقًّا عَلَى الْمُسْلِمِيْنَ أَنْ يَّغْتَسِلُوْا يَوْمَ الْجُمُعَةِ وَلْيَمَسَّ أَحَدُهُمْ مِنْ طِيْبِ أَهْلِهِ فَإِنْ لَمْ يَجِدْ فَالْمَاءُ لَهُ طِيْبٌ". رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَقَالَ: هَذَا حَدِيْثٌ حَسَنٌ.

1400. (20) [1/440-ప్రామాణికం]

బరా' (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ముస్లిములు జుమ'అహ్ రోజు స్నానం చేయడం తప్పని సరి, ఇంట్లో పరిమళం ఉంటే పులుముకోవాలి. ఒకవేళ సువాసన ద్రవ్యాలు లేకపోతే, నీళ్ళే పరిమళంగా ఉంటుంది. అంటే స్నానం చేసి పరిశుభ్రంగా ఉండటం సువాసనకు బదులుగా పనికి వస్తుంది." (తిర్మిజి' / ప్రామాణికం)

=====

45 - بَابُ الْخُطْبَةِ وَالصَّلَاةِ الْجُمُعَةِ

45. జుమా'అహ్ ఉపన్యాసం ('ఖు'త్బ), జుమా'అహ్ నమా'జు

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1401 - [1] (صحيح) (441/1)

عَنْ أَنَسٍ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم كَانَ يُصَلِّيْ الْجُمُعَةَ حِيْنَ تَمِيْلُ الشَّمْسُ. رَوَاهُ الْبُخَارِيُّ.

1401. (1) [1/441-దృఢం]

377) వివరణ-1397: అంటే 'ఖు'త్బా సమయంలో మాట్లాడటం మంచిది కాదు. దానివల్ల వారికి పుణ్యం లభించదు.

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) సూర్యుడు వాలిన తర్వాత జుమ'అహ్ నమా'జు చదివేవారు.[378] (బు'ఖారీ)

1402 [2] (متفق عليه) (441/1)

وَعَنْ سَهْلِ بْنِ سَعْدٍ قَالَ: مَا كُنَّا نُقِيْلُ وَلَا نَتَغَدَّى إِلَّا بَعْدَ الْجُمُعَةِ

1402. (2) [1/441-దృఢం]

సహల్ బిన్ స'అద్ (ర) కథనం: మేము జుము'అహ్ నమా'జు చదివిన తర్వాత భోజనం చేసే వాళ్ళం. (బు'ఖారీ)

1403 [3] (صحيح) (441/1)

وَعَنْ أَنَسٍ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم إِذَا اشْتَدَّ الْبَرْدُ بَكَّرَ بِالصَّلَاةِ وَإِذَا اشْتَدَّ الْحَرُّ أَبْرَدَ بِالصَّلَاةِ. يَعْنِيْ الْجُمُعَةِ. رَوَاهُ الْبُخَارِيُّ.

1403. (3) [1/441-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) తీవ్ర చలికాలంలో జుమ'అహ్ నమా'జును త్వరగా, తీవ్ర ఎండా కాలంలో ఆలస్యం చేసి చదివేవారు. (బు'ఖారీ)

1404 [4] (صحيح) (441/1)

وَعَنِ السَّائِبِ بْنِ يَزِيْدَ قَالَ: كَانَ النِّدَاءُ يَوْمَ الْجُمُعَةِ أَوَّلُهُ إِذَا جَلَسَ الْإِمَامُ عَلَى الْمِنْبَرِ عَلَى عَهْدِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم وَأَبِيْ بَكْرٍ وَعُمَرَ فَلَمَّا كَانَ عُثْمَانُ وَكَثُرَ النَّاسُ زَادَ النِّدَاءَ الثَّانِيْ عَلَى الزَّوْرَاءِ. رَوَاهُ الْبُخَارِيُّ.

1404. (4) [1/441-దృఢం]

సాయిబ్ బిన్ య'జీద్ (ర) కథనం: "జుమ'అహ్ రోజు మొదటి అజా'న్ ఇమాము 'ఖు'త్బా ఇవ్వడానికి మెంబరుపై కూర్చున్న తర్వాత అయ్యేది. ప్రవక్త (స), అబూ బకర్ (ర), 'ఉమర్ (ర) కాలాల్లో ఇలాగే కొనసాగింది. అయితే 'ఉస్మాన్ (ర) 'ఖలీఫహ్ అయిన తర్వాత ప్రజల సంఖ్య కూడా పెరిగింది. **'ఉస్మాన్ (ర)** 'జరాఅ' ప్రాంతంలో **మూడవ అజా'న్‌ను** అధికం చేశారు.[379] (బు'ఖారీ)

1405 [5] (صحيح) (441/1)

وعَنْ جابر بن سمرة قَالَ: كانت للنبي صلى الله عليه وسلم خطبتان يجلس بينهما يقرأ القرآن ويذكر الناس فكانت صلاته قصدا وخطبته قصدا. رواه مسلم.

1405. (5) [1/441-దృఢం]

జాబిర్ బిన్ సమురహ్ (ర) కథనం: ప్రవక్త (స), జుమ'అహ్ రోజు రెండు **'ఖు'త్బాలు** ఇచ్చేవారు. ప్రవక్త (స) రెండు 'ఖు'త్బాల మధ్య కూర్చునేవారు. ఈ 'ఖు'త్బాల్లో ఖుర్ఆన్ పఠనం, హితబోధ చేసేవారు. ప్రవక్త (స) 'ఖు'త్బా, నమా'జు మధ్యస్థంగా ఉండేవి.[380] (ముస్లిమ్)

---

378) వివరణ-1401: జుము'అహ్ సమయం సూర్యుడు వాలిన తర్వాత ప్రారంభం అవుతుంది. వస్తువుకు సమానమైన నీడ వరకు ఉంటుంది. "జుహ్ర్‌ను శీతాకాలంలో త్వరగా చదవాలి. వేసవిలో ఆలస్యం చేసి చదవాలి. ఒక వేళ జుమ'అహ్ దొరక్కపోతే దానికి బదులు "జుహ్ర్ నమా'జు చదువుకోవాలి. జుమ'అహ్ నమా 'జుకు ముందు 'ఖు'త్బా ఇవ్వడం తప్పనిసరి. 'ఖు'త్బా లేకుండా జుమ'అహ్ సరికాదు. ప్రవక్త (స) జుమ'అహ్ నమా'జుకు ముందు రెండు 'ఖు'త్బాలు ఇచ్చేవారు.

379) వివరణ-1404: ఈ 'హదీసు' ద్వారా ప్రవక్త (స), అబూ బకర్ (ర), 'ఉమర్ (ర) కాలాల్లో ఒకే అజా'న్ ఉండేదని తెలిసింది. ఈ అజా'న్ ఇమామ్ మెంబర్‌పై కూర్చున్న తరువాత ఇవ్వబడేది. ఈ అజా'న్ గురించే ఖుర్ఆన్‌లో ఇలా **ఆదేశించడం** జరిగింది: "ఓ విశ్వాసులారా! శుక్రవారం (జుము'అహ్) రోజు నమా'జ్ కొరకు పిలుపు ఇవ్వబడినప్పుడు, మీరు మీ వ్యాపారాలను విడిచి అల్లాహ్ స్మరణవైపునకు పరుగెత్తండి. మీరు తెలుసుకో గలిగితే, ఇది మీకు ఎంతో ఉత్తమ మైనది!" (సూ. అల్ జుము'అహ్, **62:9**)

ఇమామ్ మెంబరుపై కూర్చున్న తరువాత ఇవ్వబడేది **మొదటి అజా'న్**. తక్‌బీర్ **రెండవ అజా'న్**. 'ఉస్మాన్ (ర) అధికం చేసింది (మూడవ) అజా'న్. ఇది తప్పనిసరి కాదు. మొదటి అజా'న్ తప్పనిసరి. ఈ మూడవది -- అంటే 'ఖు'త్బహ్ కంటే ముందు ఇచ్చేది-- అవగానే ప్రాపంచిక వ్యవహారాలను వదలి జుమ'అహ్ నమా'జుకు త్వరగా వెళ్ళాలి.

'జరాఅ' అనేది ఒక ప్రదేశం పేరు. మస్జిద్‌కు కొంత దూరంలో ఉండేది. దీని ద్వారా మొదటి అజా'న్ మస్జిద్ వెలుపల ఇవ్వాలి. ప్రజలందరూ వినడానికి వీలుగా ఉంటుంది.

380) వివరణ-1405: ఉపన్యాసం ('ఖు'త్బహ్) అంటే ఏమిటి?

'ఖు'త్బహ్ - 'ఖి'తాబ్ నుండి వచ్చింది, దాని అర్థం ఎదుటి వానితో మాట్లాడటం, వివరించటం. ముప్రదాతుల్ ఖుర్ఆన్ లో ఇలా ఉంది:

"అల్ 'ఖ'త్బుహ్, వల్ ము'ఖా'తబతు, వ'త్త'ఖాతుబు, వల్ ముర్రాజ'అతు అంటే పరస్పరం మాట్లాడుకోవడం, చర్చించుకోవడం, ప్రశ్నోత్తరాలు ఇచ్చుకోవడం అని అర్థం. ఇంకా దీనికి హితబోధ చేయడం, బోధించడం అని కూడా అర్థాలు ఉన్నాయి. అదేవిధంగా అమ్మాయి ఇంటికి పెళ్ళి సందేశం పంపటం అనికూడా అర్థం వస్తుంది.

మజమఉల్ బిహార్ 353వ పేజీలో 'ఖు'త్బతు బి'ద్దమ్మి ఫహువ 'ఖా'తిబున్ వ 'ఖ'తీబున్. 'ఖు'త్బహ్ అంటే ఉపన్యాసం, ప్రసంగం, వినిపించడం, మాట్లాడటం, వివరించటం, సాధారణంగా అమినల్ మఆషిరి వల్ ము'ఖా'తబి, అంటే నువ్వు ఉపన్యాసకుడివా, ప్రజల్లో ప్రసంగం చేసేవాడివా అని అంటారు.

'హదీసు'లో ఇలా ఉంది, ఫమాకాన మిన్ 'ఖు'త్బతిహిమా మిన్ 'ఖు'త్బతిన్ ఇల్లా నఫ'అ. అంటే అబూ బకర్ (ర) మరియు 'ఉమర్ (ర) ప్రవక్త(స) మరణానంతరం ఇచ్చిన 'ఖు'త్బాహ్ ల వల్ల లాభమే లాభం కలిగింది. ఒక 'హదీసు'లో ప్రవక్త (స) ప్రవచనం, ప్రజలందరి తరపున నేను ఉపన్యాసకునిగా ఉంటాను, అప్పుడు ప్రజలందరూ నిశ్శబ్దంగా ఉంటారు. మరో 'హదీసు'లో ప్రవక్త(స) మెంబరుపై నిలబడి ప్రసంగించారు. అదేవిధంగా ప్రవక్త (స) ష'అబాన్ చివరి రోజు ప్రసంగించారు. అదేవిధంగా ఆయన ప్రవక్తలందరి ఉపన్యాసకులు. అదేవిధంగా అన్సారుల తరపున వారి నాయకుడు, బోధకుడు నిలబడ్డాడు మొదలైనవి.

ముంజిద్ లో ఇలా ఉంది, " 'ఖు'త్బాహ్ అంటే హితబోధ చేయడం, హితోపదేశం చేయటం, మెంబరుపై నిలబడి ప్రజలను ఉద్దేశించి 'ఖు'త్బాహ్ ఇవ్వటం. ఏదైతేనేం, 'ఖు'త్బాహ్ అంటే బోధించటం, అంటే పితబోధ చేయటం, వాటి ద్వారా వినేవారి హృదయాలను సున్నితం చేయటం, ఇమామ్ **రా'గిబ్ బిన్ 'హుసైన్** ముప్రదాతుల్ ఖుర్ఆన్ లో ఇలా పేర్కొన్నారు, 'మంచి మాటలు తెలియపరచటం, మంచిని ఆదేశించటం, చెడును నిర్మూలించటం, ప్రజలకు అల్లాహ్ (త) ఆదేశాలను, ప్రవక్త (స) ఉపదేశాలను వినిపించటం.' అల్లాహ్ **ఆదేశం**: "ఆయన ఈ విధంగా మీకు హితబోధ చేస్తున్నాడు, బహుషా మీరు హితబోధ గ్రహిస్తారని." (సూ. అన్ నహ్ల్, **16:90**) అంటే దైవభీతికి సంబంధించిన విషయాలు బోధించటం. అల్లాహ్ **ఆదేశం**: "మీ ప్రభువు తరపు నుండి, మీ వద్దకు హితబోధ వచ్చింది." (సూ. యూనుస్, **10:57**) హితబోధ వినేవారి భాషలో చేస్తేనే ఫలితం ఉంటుంది. పరాయి భాషలో ఇస్తే వినేవారికి ఎటువంటి లాభమూ కలుగదు. 'ఖు'త్బాహ్ అసలు ఉద్దేశ్యం ఫలించదు. ఇంగ్లీషు తెలియని వారి ముందు ఇంగ్లీషులో మాట్లాడితే, అరబీ రానివారి ముందు అరబీలో మాట్లాడటం, అంధుడిని నుయ్యి నుండి కాపాడటానికి, 'ఇయ్యాక వల్ బీర్,' అనటంవల్ల ఏం లాభం? అతనికి అర్థంకాక నూతిలోపడి చనిపోతాడు. 'ఇయ్యాక వల్ బీర్,' అనేవాడికి పుణ్యానికి బదులు పాపం చుట్టుకుంటుంది. అతని భాషలో అతనికి చెప్పిఉంటే అతనికి పుణ్యం లభించేది.

అదేవిధంగా ఇమామ్ మెంబరుపై నిలబడి అరబ్బీలో 'ఖు'త్బాహ్ ఇస్తే అరబ్బీ తెలియని వారికి ఎటువంటి లాభమూ చేకూరదు. ఖాళీ చేతులతో వచ్చినట్టు వెళతారు. 'ఖు'త్బాహ్ అంటే హితోపదేశం, ఉపదేశం, ప్రస్తుత పరిస్థితులపై మాట్లాడాలి. ప్రజల సమస్యలను అర్థం చేసుకొని అప్రమత్తం అవుతారు. అందువల్లే ప్రవక్త (స) ప్రతి జుమ'అహ్ 'ఖు'త్బాహ్ లో అత్యావసర విషయాలు బోధించేవారు.

'స'హీ'హ్ ముస్లిమ్ లో ఇలా ఉంది, "ప్రవక్త (స) 'ఖు'త్బాహ్ లో అల్లాహ్(త) అనుగ్రహాలను వివరించేవారు. ప్రజలకు ఖుర్ఆన్‌ను వివరంగా బోధించేవారు. అందువల్లే అల్లాహ్(త) ప్రతి జాతిలో, వారి భాషలోనే ప్రవక్తలను పంపాడు. వారు స్పష్టంగా అర్థం చేసుకోవాలని.

అల్లాహ్ **ఆదేశం**: "మేము ప్రతి ప్రవక్తను అతని జాతివారి భాషతోనే పంపాము. అతను వారికి (మా ఆదేశాలను) స్పష్టంగా బోధించటానికి." (సూ. ఇబ్రాహీం, **14:04**)

ఖాజీ బై'దావీ ఈ వాక్యపు వ్యాఖ్యానంలో ఇలా పేర్కొన్నారు: 'అంటే ప్రజలు ప్రవక్తల ఉపదేశాలను అర్థం చేసుకొని, ఇతరులకు వాటిని గురించి తెలియ జేయడానికి 'ఖు'త్బహ్ చాలా అవసరం. ఒకవేళ వారి భాషలో చెప్పక పోతే ఏం లాభం?

ఫిఖహ్ హనఫీ పుస్తకం మబ్సూత్ లో ఇలా ఉంది, "వల్ ఖుత్బతు కుల్లుహా వ అజన్ వ అమ్రున్ బి మఅరూఫిన్, -- 'ఖు'త్బాహ్ అంటే బోధించటం, హితబోధ చేయటం, మంచిని ఆదేశించటం, చెడును వారించటం."

దుర్రెముఖ్తార్ లో ఇలా ఉంది,'ఖు'త్బాహ్ ప్రజలకు శిక్షణ ఇవ్వటానికి నిర్దేశించబడింది. చెప్పేవారు వినేవారి

1406 [6] (صحيح) (442/1)

وَعَنْ عَمَّارٍ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "إِنَّ طُوْلَ صَلَاةِ الرَّجُلِ وَقِصَرَ خُطْبَتِهِ مَئِنَّةٌ مِنْ فِقْهِهِ فَأَطِيْلُوْا الصَّلَاةَ وَاقْصُرُوْا الْخُطْبَةَ وَإِنَّ مِنَ الْبَيَانِ سِحْرًا". رَوَاهُ مُسْلِمٌ.

1406. (6) [1/442-దృఢం]

'అమ్మార్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "మనిషి నమా'జు దీర్ఘంగా చదవటం, 'ఖు'త్బాహ్ సంక్షిప్తంగా ఇవ్వడం అతడు వివేకవంతుడని సూచిస్తుంది. కనుక నమా'జు దీర్ఘంగా చదవండి. 'ఖు'త్బాహ్‌ను సంక్షిప్తంగా ఇవ్వండి. కొన్ని

భాషలో చెబితేనే వారికి అర్థమవుతుంది. సమయం సందర్భం చూసి ఉపదేశించాలి. హితబోధ చేయాలి. దుర్రెముఖ్తార్ లో ఇలా ఉంది, ఇమామ్ మరియు ఖతీబ్ రమ'దాన్ చివరి జుమ'అహ్ 'ఖు'త్బాహ్ లో 'సదఖహ్ ఫి'త్ర్ గురించి వివరించాలి. ఇది చాలా అవసరం. ఖుత్బా అసలు ఉద్దేశం బోధించటం, విద్య నేర్పించటం. దీన్ని బట్టి, 'ఖు'త్బాయె జుమ'అహ్, 'ఈదైన్ సందర్భాల్లో ప్రతి భాషలో చేయవచ్చు. ప్రజలు ఏ భాషలో మాట్లాడితే, ఆభాషలో 'ఖు'త్బాహ్ ఇవ్వాలి.

ప్రఖ్యాత 'హదీసు' వేత్తలు **షమ్‌సుల్ 'హఖ్** అబూ దావూద్ హ.నం. 428, వివరణలో ఇలా పేర్కొన్నారు: 'హదీసు'లో ప్రవక్త (స) జుమ'అహ్ 'ఖు'త్బాలో ప్రజలకు హితబోధ చేసేవారని ఉంది. దీన్నిబట్టి ఉపదేశించటం, హితబోధ చేయటం 'ఖు'త్బాహ్ ప్రధాన ఉద్దేశ్యం అని తెలిసింది. ప్రవక్త (స) 'ఖు'త్బాహ్‌లో అనుచరులకు ఇస్లామ్ విధులను, ఆదేశాలను గురించి హితబోధ చేసే వారు. దేన్ని గురించి ఆదేశించాలన్నా, వారించాలన్నా 'ఖు'త్బాహ్‌లో తెలిపే వారు. ఉదాహరణకు, ప్రవక్త (స) 'ఖు'త్బాహ్ ఇస్తున్నప్పుడు ఒకవ్యక్తి మస్జిద్‌లోకి వచ్చాడు. ప్రవక్త (స) అతన్ని రెండు రక'అతులు నమా'జు చదివి కూర్చోమని చెప్పారు. అదేవిధంగా మెడలపై నుండి గెంతరాదని వారించారు. 'ఖ'తీబ్ తన 'ఖు'త్బాహ్ లో ఖుర్ఆన్ పఠించి వివరించాలి. మంచిని ఆదేశించాలి. చెడునుండి వారించాలి. అత్యవసర విషయాలను ప్రజలకు తెలియజేయాలి.

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్ ప్రవక్తలను జాతుల వద్దకు వారిభాషలోనే పంపాడు. వారు ఆదేశాలను వివరించి చెప్పాలని." తఫ్సీర్ జామిఉల్ బయాన్ లో ఈ వాక్యాన్ని గురించి వివరిస్తూ ద'అవా ఉద్దేశాలను స్పష్టంగా వివరించాలని, దానివల్ల ప్రజలు సరిగ్గా అర్థం చేసుకుంటారని, ప్రవక్త(స) మానవు లందరివైపు ప్రవక్తగా చేసి పంపబడినా, పంపబడిన జాతి భాషలోనే వివరించడం ఉత్తమం. దానివల్ల వారు దాన్ని అర్థం చేసుకొని ఇతరులకు దాని అనువాదాన్ని తెలియజేస్తారు.

'ఖ'తీబ్ తన 'ఖు'త్బాహ్‌లో ఖుర్ఆన్ పఠించి, దాని అర్థాన్ని, అనువాదాన్ని, వివరణను ప్రజలకు వారి భాషలోనే తెలియజేయాలి. లేకపోతే 'ఖు'త్బా అసలు ఉద్దేశం కోల్పోతుంది.

పై వాక్యాల ద్వారా జుమ'అహ్ మొదలైన ఖుత్బాల్లో వినేవారి భాషలోనే మాట్లాడాలి. నిహాయహ్ లో ఇలా ఉంది, "ప్రవక్త (స), 'ఖు'త్బాహ్‌లో హితబోధ చేసేవారు. ఉపదేశించేవారు. ఆదేశించేవారు, వారించేవారు. ఒకవేళ సైన్యం పంపవలసి ఉంటే పేర్లు వ్రాసుకునేవారు. ఏదైనా చెప్పాలను కుంటే చెప్పి పంపేవారు. 'హజ్జతుల్ విదా సందర్భంగా "ఇక్కడ ఉన్నవారు ఇక్కడ లేని వారికి నా సందేశాన్ని అందజేయాలి," అని ఆదేశించారు.

ఏది ఏమైనా ఖుర్ఆన్, 'హదీసు'లు, ధార్మిక పండితుల అభిప్రాయాల ప్రకారం జుమ'అహ్ 'ఖు'త్బాహ్ ఏ భాషలో నైనా ఇవ్వవచ్చని స్పష్టంగా తెలిసింది.

సోదరులారా! ప్రస్తుత కాలంలో షిర్క్, నాస్తికత్వం, అన్ని వైపులా వ్యాపించి ఉన్నాయి. ప్రజలు అజ్ఞానం వల్ల ఇస్లామ్‌కు దూరమవుతున్నారు. నమా'జ్, రో'జహ్, 'జకాత్, 'హజ్‌లకు వారిలో ఉత్సాహం సన్నగిల్లుతుంది. అతి కష్టంగా వీలయితే జుమ'అహ్, 'ఈదైన్‌లో పాల్గొంటున్నారు. కాని అరబ్బీలో 'ఖు'త్బాహ్ ఇస్తే ఎలా వెళ్ళారో అలా తిరిగివస్తారు. 'ఖ'తీబ్ ధర్మాధర్మాలను గురించి, విధులను గురించి, ప్రతిఫలం, శిక్షల గురించి ఏం ఆదేశించారు అనేది వారికి ఏమాత్రం తెలియదు. ఇటువంటి సభల్లో వారి భాషల్లో ఏదైనా హిత బోధచేస్తే తప్పకుండా వారి హృదయాల్లో దైవభీతి జనిస్తుంది. ఖుర్ఆన్, 'హదీసు'ల విషయాలు వారి చెవిలో పడతాయి. వారిపై ప్రభావం చూపుతాయి. జుమ'అహ్‌లో గాని, 'ఈదైన్‌లలో గాని ప్రస్తుత సమస్యలను గురించి చర్చిస్తే, వివరిస్తే, వాటి పరిష్కారం తెలిపితే ప్రజలకు లాభం కలుగు తుంది. ఇదంతా వారి భాషలోనే జరగాలి.

ప్రసంగాలు మాంత్రిక ప్రభావం చూపుతాయి." [381] (ముస్లిమ్)

1407 [7] (صحيح) (442/1)

وَعَنْ جَابِرٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا خَطَبَ احْمَرَّتْ عَيْنَاهُ وَعَلَا صَوْتُهُ وَاشْتَدَّ غَضَبُهُ حَتَّى كَأَنَّهُ مُنْذِرُ جَيْشٍ يَقُوْلُ: "صَبَّحَكُمْ وَمَسَّاكُمْ". وَيَقُوْلُ: "بُعِثْتُ أَنَا وَالسَّاعَةُ كَهَاتَيْنِ". وَيَقْرِنُ بَيْنَ أُصْبَعَيْهِ السَّبَّابَةِ وَالْوُسْطَى. رَوَاهُ مُسْلِمٌ.

1407. (7) [1/442-దృఢం]

జాబిర్ (ర) కథనం: "ప్రవక్త (స) 'ఖు'త్బాహ్ ఇచ్చినపుడు, ఆయన కళ్ళు ఎర్రబడేవి. గొంతు కూడా బిగ్గరగా అయ్యేది. ఆగ్రహం కూడా అధికం అయ్యేది. శత్రు సైన్యాల నుండి హెచ్చరించినట్టుగా ఉండేది. అంటే ప్రవక్త (స), 'ఉదయం మరియు సాయంత్రం మీపై దాడిచేసి మిమ్మల్ని దోచుకునే శత్రుసైన్యాల నుండి రక్షించుకోండి' అని హెచ్చరించే వారు. ఇంకా నేనూ మరియు పునరుత్థానం ఒకేసారి పంపబడ్డాము అని చెప్పి మధ్యవేలు మరియు చూపుడు వేలు చూపించే వారు. " [382] (ముస్లిమ్)

1408 [8] (متفق عليه) (442/1)

وَعَنْ يَعْلَى بْنَ أُمَيَّةَ قَالَ: سَمِعْتُ النَّبِيَّ صلى الله عليه وسلم يَقْرَأُ عَلَى الْمِنْبَرِ: (وَنَادَوْا يَا مَالِكُ لِيَقْضِ عَلَيْنَا رَبُّكَ؛ 43: 77)

1408. (8) [1/442-ఏకీభవితం]

య'అలా బిన్ 'ఉమయ్య (ర) కథనం: ప్రవక్త (స) మెంబరుపై ఇలా పలుకుతూ ఉండటం విన్నాను, "వ నాదవ్ యా మాలికు లియఖ్'ది అలైనా రబ్బుక," -- అంటే నరకవాసులు నరకంలో మాలిక్ అనే దైవదూతను పిలుస్తూ, 'ఓ నరక పాలకుడా (మాలిక్)! నీ ప్రభువును మమ్మల్ని అంతం చేయమను,' అని మొరపెట్టు కుంటారు." [383] (బు'ఖారీ, ముస్లిమ్)

1409 [9] (صحيح) (442/1)

وَعَنْ أُمِّ هِشَامٍ بِنْتِ حَارِثَةَ بْنِ النُّعْمَانَ قَالَتْ: مَاأَخَذْتُ (ق. وَالْقُرْآنِ الْمَجِيْدِ50) إِلَّا عَنْ لِسَانِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم يَقْرَؤُهَا كُلَّ جُمُعَةٍ عَلَى الْمِنْبَرِ إِذَا خَطَبَ النَّاسَ. رَوَاهُ مُسْلِمٌ.

1409. (9) [1/442-దృఢం]

ఉమ్ము హిషామ్ బిన్తె 'హారిసహ్ (ర) కథనం: "ప్రవక్త (స) నోటి ద్వారా నేను సూరహ్ ఖాఫ్(50)ను కంఠస్తం చేసుకున్నాను. ప్రవక్త (స) ప్రతి జుమ'అహ్ లో ఈ సూరహ్‌ను పఠించేవారు. ప్రతివారం విని ఈ సూరహ్‌ను జ్ఞాపకం చేసుకున్నాను." (ముస్లిమ్)

1410 [10] (صحيح) (442/1)

وَعَنْ عَمْرِو بْنِ حُرَيْثٍ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم خَطَبَ وَعَلَيْهِ عِمَامَةٌ سَوْدَاءُ قَدْ أَرْخَى طَرَفَيْهَا بَيْنَ كَتِفَيْهِ يَوْمَ الْجُمُعَةِ. رَوَاهُ مُسْلِمٌ.

1410. (10) [1/442-దృఢం]

'అమ్ర్ బిన్ 'హురైస్ (ర) కథనం: ప్రవక్త (స) జుమ'అహ్ రోజు 'ఖు'త్బా ఇచ్చినపుడు ఆయన తలపై నల్లని అమామ ఉండేది. దాని రెండు చివరలు రెండు భుజాల మధ్య వ్రేలాడుతూ ఉండేవి. [384] (ముస్లిమ్)

---

381) వివరణ-1406: ఎందుకంటే నమా'జులో అల్లాహ్ సంభాషిస్తాడు. అందువల్ల నమా'జును దీర్ఘంగా చదవాలి. అయితే ఇది ఒంటరిగా చదివినపుడు ఒకవేళ ఇమామ్ అయితే సంక్షిప్తంగా చదివించడం మంచిది. ఇతర 'ఖు'త్బాహ్ ల కన్నా జుమ'అహ్ 'ఖు'త్బాహ్ సంక్షిప్తంగా ఉండాలి. ఒకవేళ 'ఖు'త్బాహ్ సరిగ్గా ఇస్తే, అది ప్రజల హృదయాల్లో మాంత్రిక ప్రభావం చూపుతుంది.

382) వివరణ-1407: అంటే 'ఖు'త్బాహ్ లో గాంభీర్యంతో బిగ్గరగా, ప్రభావపూరితమైన పద్ధతిలో హితబోధ చేసే వారు. ప్రజలు ఏమరుపాటు నుండి మేల్కొనాలని. ప్రవక్త (స) తరువాత పునరుత్థానం రాబోతుంది అంటే చూపుడువ్రేలు మధ్యవేలు ఉన్నట్టు. అందువల్ల మనం అప్రమత్తంగా ఉండాలి.

383) వివరణ-1408: 'ఖు'త్బాహ్‌లో శుభవార్తలు, హెచ్చరికలు, ఉపదేశాలు ఉండాలి. ప్రవక్త (స) ఇందులో ఖుర్ఆన్ ఆయతులు చదివి ప్రజలకు వివరించేవారు. నరక సన్నివేశాలను పేర్కొని ప్రజలను హెచ్చరించే వారు. నరక వాసులు నరకబాధ భరించ లేక మమ్మల్ని చంపి వేయండని నరకదూతల ముందు విలవిల లాడుతాడు. దానికి నరక అధికారి, "ఇన్నకుమ్ మాకిసూన్" -- 'మీరు శాశ్వతంగా ఇక్కడే ఉంటారు,' అని అంటాడు.

384) వివరణ-1410: నమా'జు మరియు 'ఖు'త్బా సమయంలో మంచి దుస్తులు ధరించటం అభిలషణీయం.

1411 [11] (صحيح) (442/1)

وَعَنْ جَابِرٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَهُوَ يَخْطُبُ: "إِذَا جَاءَ أَحَدُكُمْ يَوْمَ الْجُمُعَةِ وَالْإِمَامُ يَخْطُبُ فَلْيَرْكَعْ رَكْعَتَيْنِ وَلْيَتَجَوَّزْ فِيْهِمَا". رَوَاهُ مُسْلِمٌ.

1411. (11) [1/442-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) జుమ'అహ్ 'ఖు'త్బాలో, "మీలో ఎవరైనా జుమ'అహ్ రోజు ఇమాము 'ఖు'త్బాహ్ ఇస్తున్నప్పుడు వస్తే, తేలిగ్గా రెండు రకా'తులు చదివి కూర్చోవాలి." [385] (ముస్లిమ్)

1412 [12] (متفق عليه) (443/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: مَنْ أَدْرَكَ رَكْعَةً مِّنَ الصَّلَاةِ مَعَ الْإِمَامِ فَقَدْ أَدْرَكَ الصَّلَاةَ".

1412. (12) [1/443-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఇమాముతో కలసి ఒక్క రకా'తు లభిస్తే మొత్తం నమా'జు లభించి నట్లే." [386] (బు'ఖారీ, ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1413 [13] (ضعيف) (443/1)

عَنِ ابْنِ عُمَرَ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يَخْطُبُ خُطْبَتَيْنِ كَانَ يَجْلِسُ إِذَا صَعِدَ الْمِنْبَرَ حَتَّى يَفْرُغَ أُرَاهُ الْمُؤَذِّنُ ثُمَّ يَقُوْمُ فَيَخْطُبُ ثُمَّ يَجْلِسُ وَلَا يَتَكَلَّمُ ثُمَّ يَقُوْمُ فَيَخْطُبُ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1413. (13) [1/443-బలహీనం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) జుమ'అహ్ రోజు రెండు 'ఖు'త్బాలు ఇచ్చేవారు. మొదటిది ప్రవక్త (స) మెంబరుపై ఎక్కి కూర్చున్న తర్వాత ముఅ'జ్జి'న్ అజా'న్ ఇచ్చిన తర్వాత ప్రవక్త (స)

అల్లాహ్ **ఆదేశం**: "ఖుదూ 'జీనతకుమ్ ఇన్‌ద కుల్లి మస్‌జిదిన్" (సూ. అల్ అ'అరాఫ్, **7:31**) – అంటే నమా'జు మరియు ప్రార్థనా సమయాల్లో మంచిదుస్తులు ధరించి, అలంకారవస్తువులను ఉపయోగించటం, చక్కగా తయారవడం అభిలషణీయం. అలంకరణలో పగిడి అమామహ్ కూడా ఉన్నాయి. అమామహ్ ధరించటం ప్రవక్త (స) సాంప్రదాయం. కొన్ని బలహీనమైన 'హదీసు'ల్లో అమామహ్ ధరించి చదివిన నమా'జు, అమామహ్ ధరించ కుండా చదవబడే 70 నమా'జుల కంటే ఉత్తమమైనదని ఉంది. ప్రవక్త (స) అమామహ్ 7 మూరలది ఉండెదని కొన్ని రివాయతులలో ఉంది.

385) వివరణ-1411: అంటే జుమ'అహ్ 'ఖు'త్బాహ్ సమయంలో ఎవరైనా మస్జిద్‌లోకి వచ్చి, అతను సున్నతులు చదవకుండా ఉంటే, 'ఖు'త్బాహ్ సమయంలో రెండురకా'తులు చదివుకోవచ్చని అనుమతించబడింది. ఇంకా చదవమని ఆదేశించబడింది కూడా. ఇబ్నె మాజహ్, తిర్మిజి', అబూ దావూద్ లలో, జాబిర్ (ర) కథనం, ఒకసారి సలీక్ 'గత్ఫాని మస్జిద్‌లోకి వచ్చారు. అప్పుడు ప్రవక్త (స) 'ఖు'త్బాహ్ ఇస్తున్నారు. ప్రవక్త (స) అతన్ని 'నువ్వు, నమా'జు చదివావా' అని అడిగారు. దానికి అతను, 'చదవలేదు' అని అన్నాడు. అప్పుడు ప్రవక్త (స), 'నిలబడి రెండు రకాతులు చదువుకో,' అని అన్నారు. అల్లామా సింధీ, 'హనఫీ, ఇబ్నె మాజహ్ ఫుట్ నోట్ లో ఇలా పేర్కొన్నారు, అంటే 'ఖు'త్బాహ్ ఇస్తున్నప్పుడు ఎవరైనా మస్జిద్ లోనికి వస్తే, రెండు రకాతులు చదువుకోవాలని ఈ 'హదీసు' ద్వారా తెలిసింది.

ఫత్హుల్ బారీ, మొదటి భాగంలో ఇలా ఉంది, ఇమామ్ అబూ ము'హమ్మద్ కథనం, ముస్లిమ్ ఉల్లేఖించిన జాబిర్ 'హదీసు' ద్వారా 'ఖు'త్బా ఇస్తున్నప్పుడు ఎవరైనా వస్తే, రెండు రకాతులు చదువుకోవాలని తెలిసింది. ఇందులో విషయం స్పష్టంగా ఉంది. ఎటువంటి అనుమానాలకు, అపార్థాలకు తావులేదు. నవవీ కూడా ఇలాగే అన్నారు, ఇంకా ఈ 'హదీసు' ఏ పండితుడికైనా లభించి, దాన్ని ప్రామాణికమైనదిగా భావిస్తే, అతడు దానికి వ్యతిరేకంగా ఆచరించ లేడు. ఇంకా దీనికి వ్యతిరేకంగా ఉన్న 'హదీసు' ప్రామాణిక మైనదికాదు. 'హదీసు' స్పష్టంగా ఉంటే ఖియాస్ చేయడం ధర్మం కాదు. జాబిర్ 'హదీసు' ప్రత్యేకత గలది. అధిక వివరాలకోసం ముతవ్వలాత్ చూడండి.

386) వివరణ-1412: అంటే ఇమామ్ వెంట ఒక్క రక'అత్ లభిస్తే, అతనికి సామూహిక నమా'జు పుణ్యం లభిస్తుంది. అయితే ఇమాము సలామ్ పలికిన తర్వాత మిగిలిన నమా'జును పూర్తిచేసుకోవాలి. ఇది నమా'జులన్నిటికీ వర్తిస్తుంది.

నిలబడి 'ఖు'త్బాహ్ ఇచ్చి కూర్చొని ఏమీ మాట్లాడ కుండా మళ్ళీ నిలబడి రెండవ'ఖు'త్బాహ్ ఇచ్చే వారు. [387] (అబూ దావూద్)

1414 [14] (ضعيف) (443/1)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُوْدٍ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم إِذَا اسْتَوَى عَلَى الْمِنْبَرِ اسْتَقْبَلْنَاهُ بِوُجُوْهِنَا. رَوَاهُ التِّرْمِذِيُّ وَقَالَ: هَذَا حَدِيْثٌ لَا نَعْرِفُهُ إِلَّا مِنْ حَدِيْثِ مُحَمَّدِ بْنِ الْفَضْلِ وَهُوَ ضَعِيْفٌ ذَاهِبُ الْحَدِيْثِ.

1414. (14) [1/443-బలహీనం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం : ప్రవక్త (స) మెంబరుపై కూర్చున్న తరువాత మేము ఆయనకు అభిముఖంగా ఆయన ముందు కూర్చునే వాళ్ళం. (తిర్మిజి' / "ఈ 'హదీసు' మాకు ము'హమ్మద్ బిన్ ఫ'ద్ల్ ద్వారా చేరింది, అతను బలహీన ఉల్లేఖన కర్త," అని పేర్కొన్నారు.

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

1415 [15] (صحيح) (444/1)

عَنْ جَابِرِ بْنِ سَمُرَةَ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يَخْطُبُ قَائِمًا ثُمَّ يَجْلِسُ ثُمَّ يَقُوْمُ فَيَخْطُبُ قَائِمًا فَمَنْ نَبَّأَكَ أَنَّهُ كَانَ يَخْطُبُ جَالِسًا فَقَدْ كَذَبَ فَقَدْ وَاللهِ صَلَّيْتُ مَعَهُ أَكْثَرَ مِنْ أَلْفَيْ صَلَاةٍ. رَوَاهُ مُسْلِمٌ.

1415. (15) [1/444-దృఢం]

జాబిర్ బిన్ సమురహ్ (ర) కథనం: ప్రవక్త (స) నిలబడి జుమ'అ 'ఖు'త్బా ఇచ్చేవారు. ఆ తరువాత కొంతసేపు తర్వాత కూర్చొని, మళ్ళీ లేచి నిలబడి రెండవ 'ఖు'త్బా ఇచ్చే వారు. మీలోఎవరైనా ప్రవక్త (స) కూర్చొని 'ఖు'త్బా ఇచ్చే వారని అంటే అతడు అసత్యం పలికాడు. రెండువేల నమా'జుల కంటే అధికంగా నేను ప్రవక్త (స) తో కలసి చదివాను. [388] (ముస్లిమ్)

1416 [16] (صحيح) (444/1)

وَعَنْ كَعْبِ بْنِ عُجْرَةَ: أَنَّهُ دَخَلَ الْمَسْجِدَ وَعَبْدُ الرَّحْمَنِ بْنُ أُمِّ الْحَكَمِ يَخْطُبُ قَاعِدًا فَقَالَ: انْظُرُوْا إِلَى هَذَا الْخَبِيْثِ يَخْطُبُ قَاعِدًا وَقَدْ قَالَ اللهُ تَعَالَى: (وَإِذَا رَأَوْا تِجَارَةً أَوْ لَهْوًا انْفَضُّوْا إِلَيْهَا وَتَرَكُوْكَ قَائِمًا62: 11). رَوَاهُ مُسْلِمٌ.

1416. (16) [1/444-దృఢం]

క'అబ్ బిన్ 'ఉజ్‌రహ్ (ర) కథనం: అతను మస్జిద్‌లో ప్రవేశించారు. అప్పుడు 'అబ్దుర్ర'హ్మాన్ బిన్ ఉమ్ముల్ 'హకమ్ 'ఖు'త్బాహ్ కూర్చొని ఇస్తున్నారు. అది చూసి అతను ఈ నీచుడ్ని చూడండి, కూర్చొని 'ఖు'త్బా ఇస్తున్నాడు. కాని అల్లాహ్ **ఆదేశం** ఇలా ఉంది: "మరియు (ఓ ము'హమ్మద్!) వారు వ్యాపారాన్నిగానీ లేదా వినోదక్రీడను గానీ చూసినప్పుడు, నిన్ను నిలబడివున్న స్థితిలోనే వదలి పెట్టి, దాని చుట్టు గుమిగూడుతారు." [389] (సూ. అల్ జుమ'అహ్, **62:11**) (ముస్లిమ్)

---

387) వివరణ-1413: జుమ'అహ్ రోజు ఇమాము జుమ'అహ్ 'ఖు'త్బా ఇవ్వడానికి మెంబరుపైకి వచ్చి కూర్చోవాలి. ఆ తరువాత ముఅ'జ్జి'న్ అజా'న్ ఇవ్వాలి. అజా'న్ పూర్తయిన తర్వాత ఇమాము నిలబడి 'ఖు'త్బాహ్ ఇవ్వాలి. కొంతసేపు తర్వాత కూర్చొని, మళ్ళీ లేచి నిలబడి రెండవ 'ఖు'త్బాహ్ ఇవ్వాలి. ప్రవక్త (స) రెండు 'ఖు'త్బాల మధ్య కూర్చున్నప్పుడు మాట్లాడే వారు కాదు. ఏ దు'ఆనూ చదివేవారు కాదు. అయితే ఇది దు'ఆ స్వీకరించబడే శుభసమయం కావచ్చు. ఆ సమయంలో దు'ఆ చేయవచ్చు. ఇందులో ఎటువంటి అభ్యంతరం లేదు.

388) వివరణ-1415: జాబిర్ బిన్ సమురహ్ ప్రవక్త (స) అనుచరుల్లో ఒకరు. చాలాకాలం వరకు ప్రవక్త (స) వద్ద ఉన్నారు. జుమ'అహ్ మరియు ఇతర నమాజులు 2000 కంటే అధికంగా ప్రవక్త (స)తో కలసి చదివారు. అందువల్ల అతను ప్రవక్త (స) నిలబడి 'ఖు'త్బా ఇచ్చేవారని పేర్కొన్నారు. ఇది వాస్తవం.

389) వివరణ-1416: మదీనహ్ నగరం కరవుకాటకాలకు గురయింది. ఆహార ధాన్యాల కొరత ఏర్పడింది. జుమ'అహ్ రోజు 'ఖు'త్బా ఇస్తున్నప్పుడు సిరియా నుండి ఆహారధాన్యాల వ్యాపారుల బిడారాలు వచ్చాయి. మదీనహ్ నగర వీధుల్లో ఆహార ధాన్యాలు వచ్చాయని కోలాహలం మొదలయ్యింది. ఆకలితో అల్లాడుతున్న ప్రజలు 'ఖు'త్బా వదలి ఆహార ధాన్యాలు తీసుకోవడానికి

1417 [17] (صحيح) (444/1)

وَعَنْ عَمَارَةَ بْنِ رُوَيْبَةَ: أَنَّهُ رَأَى بِشْرَ بْنَ مَرْوَانَ عَلَى الْمِنْبَرِ رَافِعًا يَدَيْهِ فَقَالَ: قَبَّحَ اللهُ هَاتَيْنِ الْيَدَيْنِ لَقَدْ رَأَيْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم مَا يَزِيْدُ عَلَى أَنْ يَّقُوْلَ بِيَدِهِ هَكَذَا وَأَشَارَ بِأُصْبَعِهِ الْمُسَبِّحَةِ. رَوَاهُ مُسْلِمٌ.

1417. (17) [1/444-దృఢం]

'అమారహ్ బిన్ రువైబహ్ (ర) కథనం: అతను బిష్ర్ బిన్ మర్వాన్‌ను మెంబరుపై రెండుచేతులు ఎత్తటం చూసి, అల్లాహ్(త) రెండుచేతులను నాశనం చేయుగాక, ప్రవక్త (స) మెంబరుపై ఒక చేయి ఎత్తటం, ఒకవేలుతో సైగ చేయడం నేను చూశాను. [390] (ముస్లిమ్)

1418 [18] (ضعيف) (444/1)

وَعَنْ جَابِرٍ قَالَ: لَمَّا اسْتَوَى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَوْمَ الْجُمُعَةِ عَلَى الْمِنْبَرِ قَالَ: "اجْلِسُوْا" فَسَمِعَ ذَلِكَ ابْنُ مَسْعُوْدٍ فَجَلَسَ عَلَى بَابِ الْمَسْجِدِ فَرَآهُ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فقال: "تَعَالَ يَا عَبْدَ اللهِ بْنَ مَسْعُوْدٍ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1418. (18) [1/444-బలహీనం]

జాబిర్ (ర) కథనం: ఒకసారి ప్రవక్త (స) జుమ'అహ్ రోజు నిశ్చింతగా మెంబరుపై కూర్చున్నారు. ప్రజలు నిల్చొని ఉండటం చూసి, ప్రవక్త (స), 'కూర్చోండి' అని అన్నారు. 'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ ఆ పదాన్ని వినగానే మస్జిద్ తలుపు వద్ద కూర్చుండి పోయారు. ప్రవక్త (స) అతను మస్జిద్ తలుపు వద్ద కూర్చొని ఉండటం చూసి 'అబ్దుల్లాహ్! లోపలికిరా! అని అన్నారు. [391] (అబూ దావూద్)

1419 [19] (ضعيف) (445/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ أَدْرَكَ مِنَ الْجُمُعَةِ رَكْعَةً فَلْيَصِلْ إِلَيْهَا أُخْرَى وَمَنْ فَاتَتْهُ الرَّكْعَتَانِ فَلْيُصَلِّ أَرْبَعًا". أَوْقَالَ: "الظُّهْرَ". رَوَاهُ الدَّارَقُطْنِيُّ.

1419. (19) [1/445-బలహీనం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) జుమ'అహ్ ఒక రకా'తు లభించిన వారు మరో రకాతు చదువుకోవాలి, జుమ'అహ్ 2 రకాతులు తప్పిన వారు 4 రకా'తులు చదువుకోవాలి అంటే "జుహ్ర్ నమా'జు చదువుకోవాలి అని ప్రవచించారు. [392] (దారు ఖుతునీ)

వెళ్ళిపోయారు. కొంతమంది మాత్రమే కూర్చొని ఉన్నారు. అప్పుడు అల్లాహ్(త) వారిని ఖండిస్తూ ఈ ఆయతును అవతరింపజేశాడు. ఈ ఆయతులో అలా వదలి వెళ్ళకుండా ఉండవలసిందని బడింది. ఈ ఆయతులో ప్రవక్త (స) నిలబడి ఖుత్బా ఇస్తున్నట్టు సూచించబడింది. అంటే 'ఖు'త్బా నిలబడి ఇవ్వాలి. ఇమాము నిలబడి ఇవ్వనంతగా అనారోగ్యంగా ఉండి, 'ఖు'త్బాఇచ్చే మరో వ్యక్తి లేనప్పుడు అత్యవసర పరిస్థితుల్లో కూర్చొని 'ఖు'త్బా ఇవ్వవచ్చును – కూర్చొని నమా'జు చదివించినట్టు.

390) వివరణ-1417: అంటే బిష్ర్ బిన్ మర్వాన్ జుమ'అహ్ 'ఖు'త్బాహ్ ఇస్తున్నాడు. రెండు చేతులను ఎత్తేవాడు. సామాన్యంగా కొందరు ఉపన్యాసకులు, ప్రసంగించేవారు చేతులు ఎత్తినట్టు అది చూసిన 'ఉమారహ్ బిష్ర్ బిన్ మర్వాన్‌ను శపించారు. ఎందు కంటే ప్రవక్త (స) 'ఖు'త్బాహ్ ఇస్తున్నప్పుడు ఒక చేయి ఎత్తి చూపుడు వ్రేలుతో సైగచేసే వారు. అందువల్ల 'ఖు'త్బాహ్ ఇచ్చే వారు. రెండు చేతులను ఎత్తరాదు.

391) వివరణ-1418: అంటే ప్రవక్త (స) జుమ'అహ్ 'ఖు'త్బా ఇవ్వటానికి మెంబరుపై కూర్చున్నారు. కొందరు అనవసరంగా నిలబడి ఉంటం గమనించి, 'కూర్చోండి' అని అన్నారు. ఇంతలో 'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ మస్జిద్ లోపలికి వస్తున్నారు. మస్జిద్ ద్వారం వద్దకు చేరుకోగానే ప్రవక్త (స) కూర్చోండి అన్న పదం విని అక్కడే కూర్చుండి పోయారు. అదిచూసి ప్రవక్త(స) 'నీవు లోపలికివచ్చి కూర్చో' అని అన్నారు. ఈ 'హదీసు' ద్వారా అనుచరులు ఎంతగా ప్రవక్త (స)కు విధేయత చూపేవారో తెలుస్తుంది. అదేవిధంగా 'ఖు'త్బాహ్ ఇస్తున్నప్పుడు మధ్యలో ఇలా అనవచ్చు.

392) వివరణ-1419: జుమ'అహ్ నమా'జు తప్పిన వారు "జుహ్ర్ నమా'జు చదువుకోవాలి. అయితే ప్రామాణిక అభిప్రాయం ఏమిటంటే, ఖఅదహ్ లేదా తషహ్హుద్ దొరికితే రెండు రకాతులు చదువుకోవాలి. సలామ్

=====

46 - بَابُ صَلَاةِ الْخَوْفِ

46. భయాందోళనలలో నమా'జు

భయం అంటే అపాయం, ఆందోళన, శత్రువుల నుండి అపాయం ఉన్నప్పుడు, నమా'జు స్థితిలో వారు దాడి చేస్తారని భయం ఉన్నప్పుడు నమా'జు చదివే పద్ధతి ఏమిటంటే. "ఇమాము ప్రజలను రెండు వర్గాలుగా చేయాలి. ఒక వర్గం ఇమాము వెనుక నిలబడాలి. మరో వర్గం శత్రువులవైపు తిరిగి దాడి చేయకుండా చూస్తూ ఉండాలి. ఇమాము వెనుక ఉన్న బృందం ఒక (మొదటి) రక'అతు చదివి, శత్రువులకు ఎదురొడ్డి నిలబడాలి. శత్రువులకు ఎదురుగా ఉన్న బృందం వచ్చి ఇమాముతో కలసి ఒక (రెండవ) రక'అతు చదివి తిరిగి వెళ్ళిపోవాలి. ముందు వెళ్ళిన బృందం తిరిగి వచ్చి, తమ మిగిలిన (రెండవ) రకాతు ఒంటరిగా చదువుకొని ఇమాముతో కలసి సలామ్ పలకాలి. రెండవ బృందం తిరిగి వచ్చి తమ (మొదటి) రకాతును ఒంటరిగా పూర్తిచేసుకోవాలి.

'హదీసు'ల్లో సలాతుల్ 'ఖౌఫ్ అనేక విధాలుగా ఉంది. అవసరాన్ని బట్టి వివిధ పద్ధతులు ఉపయోగించ వచ్చును. (తిర్మిజి', అబూ దావూద్)

'హాకిమ్, అ'హ్మద్, నసాయి', ఇబ్నె మాజహ్ లో ఇలా ఉంది, " 'గత్ఫాన్ యుద్ధంలో ప్రవక్త (స) "జుహ్ర్ నమా'జు చదివించారు. నమా'జు చదివిన తర్వాత అప్పటికి ఇంకా ఇస్లామ్ స్వీకరించని 'ఖాలిద్ బిన్ వలీద్ తన అవిశ్వాస మిత్రులతో 'ముస్లిములు నమా'జులో ఉన్నప్పుడు మంచి అవకాశం చేజిక్కి జారి పోయింది,' అని అన్నారు. దానికి మిత్రులు 'విచారించవలసిన అవసరం లేదు. మరికొంత సేపటిలో నమా'జు సమయం అవుతుంది. అప్పుడు వెనుకనుండి దాడి చేద్దాం' అని పథకం వేసుకున్నారు. అప్పుడు అల్లాహ్ 'అస్ర్' నమా'జుకు ముందు ఈ నమా'జు గురించి **ఆదేశించాడు**: "**మరియు** మీరు భూమిలో ప్రయాణం చేసేటపుడు నమాజులను సంక్షిప్తం (ఖ'స్ర్) చేస్తే, అది పాపం కాదు. (అంతేగాక) సత్య-తిరస్కారులు మిమ్మల్ని వేధిస్తారు అనే భయం మీకు కలిగినపుడు కూడా! ఎందుకంటే, సత్య-తిరస్కారులు నిశ్చయంగా, మీకు బహిరంగ శత్రువులు. **మరియు** నీవు (ఓ ప్రవక్తా!) వారి (ముస్లింల) మధ్య ఉండి (పోరాటం జరుగుతూ ఉండగా) నమా'జ్ చేయించడానికి వారితో నిలబడితే, వారిలోని ఒక వర్గం నీతోపాటు నిలబడాలి. మరియు వారు అస్త్రధారులై ఉండాలి. వారు తమ సజ్దాను పూర్తి చేసుకొని వెనక్కి వెళ్ళిపోవాలి. అప్పుడు ఇంకా నమా'జ్ చేయని రెండోవర్గం వచ్చి నీతోపాటు నమా'జ్ చేయాలి. వారు కూడా జాగరూకులై ఉండి, తమ ఆయుధాలను ధరించి ఉండాలి. ఎందుకంటే, మీరు మీ ఆయుధాల పట్ల, మరియు మీ సామగ్రి పట్ల, ఏ కొద్ది అజాగ్రత్త వహించినా మీపై ఒక్క సారిగా విరుచుకుపడాలని సత్య-తిరస్కారులు కాచుకొని ఉంటారు. అయితే, వర్షం వల్ల మీకు ఇబ్బందిగా ఉంటే! లేదా మీరు అస్వస్థులైతే, మీరు మీ ఆయుధాలను దించి పెట్టడం పాపం కాదు. అయినా మీ జాగ్రత్తలో మీరు ఉండాలి. నిశ్చయంగా, అల్లాహ్ సత్య-తిరస్కారుల కొరకు అవమాన-కరమైన శిక్షను సిద్ధపరచి ఉంచాడు. **ఇక** నమా'జ్‌ను పూర్తిచేసిన తరువాత నిలుచున్నా, కూర్చున్నా, పరుండినా, అల్లాహ్ ను స్మరిస్తూ ఉండండి. కాని శాంతి భద్రతలు నెలకొన్న తరువాత నమా'జ్‌ను స్థాపించండి. నిశ్చయంగా, నమా'జ్ విశ్వాసులకు నియమిత సమయాలలో పాటించటానికి విధిగా నియమించ బడింది. " (సూ. అన్నిసా, **4:101-103**)

ఈ ఆయతులు అవతరించబడిన తరువాత ప్రవక్త (స) ఈ నమా'జు చదివి ఇలా చదవాలని చూపించారు. ఖుర్ ఆన్‌లో సలాతుల్ 'ఖౌఫ్‌కు చెందిన ఒక్క పద్ధతి ఖుర్ఆన్ లో పేర్కొనడం జరిగింది. కాని అవసరాన్నిబట్టి వివిధ పద్ధతులను ఉపయోగించవచ్చును. దీన్ని గురించి పూర్తి వివరాలు అబూ దావూద్‌లో ఉన్నాయి. అబూ దావూద్ ప్రతి ఒక్క విధానానికి ఒక అధ్యాయం పేర్కొన్నారు. మిష్కాత్ రచయిత ఒకటి, రెండు

పలికిన తరువాత వస్తే "జుహ్ర్ నమా'జు చదువుకోవాలి. ఈ 'హదీసు' బలహీనమైనది.

విధానాలను పేర్కొన్నారు. వాటి అనువాదం ముందు పేజీల్లో వస్తుంది.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1420 [1] (صحيح) (446/1)

عَنْ سَالِمِ بْنِ عَبْدِ اللهِ بْنِ عُمَرَ عَنْ أَبِيْهِ قَالَ: غَزَوْتُ مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم قِبَلَ نَجْدٍ فَوَازَيْنَا الْعَدُوَّ فَصَافَفْنَا لَهُمْ فَقَامَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُصَلِّيْ لَنَا فَقَامَتْ طَّائِفَةٌ مَّعَهُ وَأَقْبَلَتْ طَائِفَةٌ عَلَى الْعَدُوِّ وَرَكَعَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم بِمَنْ مَّعَهُ وَسَجَدَ سَجْدَتَيْنِ ثُمَّ انْصَرَفُوْا مَكَانَ الطَّائِفَةِ الَّتِيْ لَمْ تُصَلِّ فَجَاؤُوْا فَرَكَعَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم بِهِمْ رَكْعَةً وَّسَجَدَ سَجْدَتَيْنِ وَرَوَى نَافِعٌ نَحْوَهُ وَزَادَ: فَإِنْ كَانَ خَوْفٌ هُوَ أَشَدُّ مِنْ ذَلِكَ صَلَّوْا رِجَالًا قِيَامًا عَلَى أَقْدَامِهِمْ أَوْ رُكْبَانًا مُّسْتَقْبِلِيْ الْقِبْلَةِ أَوْ غَيْرَ مُسْتَقْبِلِيْهَا. قَالَ نَافِعٌ: لَا أَرَى ابْنُ عُمَرَ ذَكَرَ ذَلِكَ إِلَّا عَنْ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. رَوَاهُ الْبُخَارِيُّ.

1420. (1) [1/446-దృఢం]

సాలిమ్ బిన్ 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) తన తండ్రి ద్వారా కథనం: 'నేనుప్రవక్త (స)తో కలసి జిహాద్ కోసం నజ్‌ద్ వెళ్ళాను. మేము శత్రువుల ఎదురుగా పంక్తులు కట్టాము. ప్రవక్త (స) మాకు నమా'జ్ చదివించటానికి నిలబడ్డారు. మాలో ఒక వర్గం ప్రవక్త (స) తో కలసి నమా'జ్ చదవడానికి నిలబడింది. ఒక వర్గం శత్రువుల వైపు తిరిగి నిలబడింది. అనంతరం ప్రవక్త (స) మొదటి వర్గం వారితో, రుకూ' 2 సజ్దాలుచేశారు. ఒక రకాతు చదివిన తరువాత వారు, రెండవ వర్గంవారు ఉన్నచోటికి వచ్చిశత్రువులకు అభిముఖంగా నిలబడ్డారు. రెండవ వర్గం వారు ప్రవక్త (స) వెనుకకు వచ్చారు. ప్రవక్త (స) వారికి రెండవ రకా'తు చదివించి, సలామ్ పలికారు. దీనితో ప్రవక్త (స) రెండు రకాతులు పూర్తయ్యాయి. తరువాత వారిలో ప్రతి ఒక్కరు ఒంటరిగా ఒక రకాతు చదివి సలామ్ పలికారు.

నాఫె ఈ విధంగా ఉల్లేఖించారు. అయితే ఇది అధికంగా ఉంది, "ఒకవేళ ఇంకా పరిస్థితి ఉద్రిక్తంగా ఉంటే ప్రజలు తాము ఉన్నచోటే నిలబడి నమా'జు చదువుకోవాలి. వాహనంపై ఉన్నవారు వాహనంపైనే నమా'జు చదువుకోవాలి. ఖిబ్లావైపు ఉన్నా లేక పోయినా ఫర్వాలేదు. 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) ఈ 'హదీసు'ను ప్రవక్త (స) ద్వారా ఉల్లేఖించారని నా అభిప్రాయం అని నాఫె పేర్కొన్నారు. (బు'ఖారీ)

1421 [2] (متفق عليه) (446/1)

وَعَنْ يَزِيْدِ بْنِ رُوْمَانَ عَنْ صَالِحِ بْنِ خَوَّاتٍ عَمَّنْ صَلّى مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم يَوْمَ ذَاتِ الرِّقَاعِ صَلَاةَ الْخَوْفِ: أَنَّ طَائِفَةً صَفَّتْ مَعَهُ وَطَائِفَةً وِّجَاهَ الْعَدُوِّ فَصَلَّى بِالَّتِيْ مَعَهُ رَكْعَةً ثُمَّ ثَبَتَ قَائِمًا وَأَتَمُّوْا لِأَنْفُسِهِمْ ثُمَّ انْصَرَفُوْا فَصَفُّوْا وِجَاهَ الْعَدُوِّوَجَاءَتِ الطَّائِفَةُ الْأُخْرَى فَصَلَّى بِهِمُ الرَّكْعَةَ الَّتِيْ بَقِيَتْ مِنْ صَلَاتِهِ ثُمَّ ثَبَتَ جَالِسًا وَأَتَمُّوْا لِأَنْفُسِهِمْ ثُمَّ سَلَّمَ بِهِمْ وَأَخْرَجَ الْبُخَارِيُّ بِطَرِيْقٍ آخَرَعَنِ الْقَاسِمِ عَنْ صَالِحِ بْنِ خَوَّاتٍ عَنْ سَهْلِ بْنِ أَبِيْ حَثْمَةَ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم.

1421. (2) [1/446-ఏకీభవితం]

య'జీద్ బిన్ రూమాన్ 'సాలిహ్ బిన్ 'ఖవ్వాత్ ద్వారా కథనం: ఇంకా అతను ప్రవక్త (స)తో కలసి జాతు-ర్రిఖ' పోరాటంలో సలాతుల్-'ఖౌఫ్ చదివిన వ్యక్తి ద్వారా ఉల్లేఖిస్తున్నారు, అంటే సహ్ల్ బిన్ అబీ ఖస్మ్ కథనం: "ఒక వర్గం ప్రవక్త (స)తో కలసి నమా'జు చదవడానికి పంక్తులు కట్టారు. మరో వర్గం శత్రువులకు వ్యతిరేకంగా నిలబడిఉంది. ప్రవక్త (స) ఈ వర్గాన్ని ఒకరకాతు నమా'జు చదివించారు. ఒక రకాతు చదివిన తర్వాత ప్రవక్త (స) నిలబడ్డారు. ప్రవక్త (స) వెనుక ఉన్న వారు మిగిలిన ఒక రకా'తు ఒంటరిగా చదువుకొని శత్రువులవైపు వెళ్ళి నిలబడ్డారు. రెండవ వర్గం ప్రవక్త వెనుక వచ్చి నిలబడింది. ప్రవక్త (స) వారికి మిగిలిన ఒక రకా'తు చదివించి కూర్చున్నారు. వాళ్ళు ఒంటరిగా ఒక రకా'తు పూర్తిచేసుకొని కూర్చున్నారు. అత్తహియ్యాతు, దరూద్ చదివి అందరూ సలామ్ పలికారు. (బు'ఖారీ, ముస్లిమ్)

1422 [3] (متفق عليه) (447/1)

وَعَنْ جَابِرٍ قَالَ: أَقْبَلْنَا مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم حَتَّى إِذَا كُنَّا بِذَاتِ الرِّقَاعِ قَالَ: كُنَّا إِذَا أَتَيْنَا عَلَى شَجَرَةٍ ظَلِيْلَةٍ تَرَكْنَاهَا لِرَسُوْلِ اللهِ صلى الله عليه وسلم قَالَ: فَجَاءَ رَجُلٌ مِّنَ

الْمُشْرِكِيْنَ وَسَيْفُ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم مُعَلَّقٌ بِشَجَرَةٍ فَأَخَذَ سَيْفَ نَبِيِّ اللهِ صلى الله عليه وسلم فَاخْتَرَطَهُ. فَقَالَ لِرَسُوْلِ اللهِ صلى الله عليه وسلم: أَتَخَافُنِيْ؟ قَالَ: " لَا". قَالَ: فَمَنْ يَّمْنَعُكَ مِنِّيْ؟ قَالَ: "اللهُ يَمْنَعُنِيْ مِنْكَ". قَالَ: فَتَهَدَّدَهُ أَصْحَابُ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فَغَمَّدَ السَّيْفَ وَعَلَّقَهُ قَالَ: فَنُوْدِيَ بِالصَّلَاةِ فَصَلَّى بِطَائِفَةٍ رَكْعَتَيْنِ ثُمَّ تَأَخَّرُوْا وَصَلَّى بِالطَّائِفَةِ الْأُخْرَى رَكْعَتَيْنِ قَالَ: فَكَانَتْ لِرَسُوْلِ اللهِ صلى الله عليه وسلم أَرْبَعُ رَكْعَاتٍ وَلِلْقَوْمِ رَكْعَتَانِ.

1422. (3) [1/447-ఏకీభవితం]

జాబిర్ (ర) కథనం: మేము ప్రవక్త (స) వెంట జిహాద్ కోసం బయలుదేరాము. జా'తు-ర్రిఖా'అ చేరిన తర్వాత ఒక నీడ ఉన్న చెట్టు వద్దకు వచ్చాము. ఆ నీడగల చెట్టును ప్రవక్త (స) కోసం వదలివేశాము. ప్రవక్త (స) దాని క్రింద విశ్రాంతి తీసుకుంటారని. ప్రవక్త (స) ఆ చెట్టుక్రింద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇంతలో ఒక అవిశ్వాసి వచ్చి, చెట్టుపై వ్రేలాడుతున్న కరవాలాన్ని తీసుకొని, ఒరలో నుండి కరవాలాన్ని తీసి, 'నాకు భయపడతావా లేదా?' అని ప్రవక్త(స)ను హెచ్చరించాడు. ప్రవక్త (స), 'నేను నీకు భయపడను.' అన్నారు. ఆ అవిశ్వాసి మళ్ళీ, 'ఇప్పుడు నిన్ను నా నుండి ఎవరు రక్షిస్తారు?' అని అన్నాడు. ప్రవక్త (స) 'నన్ను నీ నుండి అల్లాహ్ రక్షిస్తాడు' అని అన్నారు. ఆ తరువాత అనుచరులు ఆ అవిశ్వాసిని హెచ్చరించారు. ఆ వ్యక్తి కరవాలాన్ని ఒరలో పెట్టి చెట్టుకు ఇంతకు ముందు ఉన్నట్లు వ్రేలాడగట్టాడు. ఇంతలో నమా'జుకు అజా'న్ ఇవ్వబడింది. ప్రవక్త (స) ఒక బృందానికి రెండు రకా'తులు నమా'జు చదివించారు. ఆ బృందం వెళ్ళిపోయింది. మరో బృందం వచ్చింది. ప్రవక్త (స) దానికి కూడా రెండు రకాతులు చదివించారు. ప్రవక్త(స) 4 రక'అతులు చదివారు. అనుచరులు 2 రక'అతులు చదివారు. [393] (బు'ఖారీ, ముస్లిమ్)

393) వివరణ-1422: ఒక ప్రదేశం పేరు **జా'తు-ర్రిఖా'అ.** అక్కడ యుద్ధం జరిగింది. కొందరు ఈ యుద్ధంలో ముస్లిం సైనికులు కాలినడకన వెళ్ళారని, వారి కాళ్ళకు గాయాలు అయ్యాయని గోళ్ళు పగిలిపోయాయని బట్ట పేలికలు చించి కట్టారని అందువల్ల దీనికి "జా'తు-ర్రిఖా'అ" అనే పేరు వచ్చిందని అభిప్రాయపడ్డారు. ఒక అవిశ్వాసి కరవాలం తీసి ప్రవక్త (స)ను భయపెట్టాడు కాని, ప్రవక్త (స) భయపడలేదు. ఎందుకంటే ప్రవక్త (స)కు అల్లాహ్(త)పై దృఢమైన నమ్మకం ఉండేది. కొన్ని ఉల్లేఖనాల్లో చివరికి ఆ వ్యక్తి ఇస్లామ్ స్వీకరించాడని ఉంది. ప్రయాణంలో ప్రవక్త (స) 4 రకాతులు, అనుచరులు 2 రకాతులు చదివారు. అంటే 2కు బదులు 4 చదవ వచ్చును.

1423 [4] (صحيح) (448/1)

وَعَنْ جَابِرٍ قَالَ: صَلَّى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم صَلَاةَ الْخَوْفِ فَصَفَفْنَا خَلْفَهُ صَفَّيْنِ وَالْعَدُوُّ بَيْنَنَا وَبَيْنَ الْقِبْلَةِ فَكَبَّرَ النَّبِيُّ صلى الله عليه وسلم. وَكَبَّرْنَا جَمِيْعًا ثُمَّ رَكَعَ وَرَكَعْنَا جَمِيْعًا ثُمَّ رَفَعَ رَأْسَهُ مِنَ الرُّكُوْعِ وَرَفَعْنَا جَمِيْعًا. ثُمَّ انْحَدَرَ بِالسُّجُوْدِ وَالصَّفُّ الَّذِيْ يَلِيْهِ وَقَامَ الصَّفُ الْمُؤَخَّرُ فِيْ نَحْرِ الْعُدُوِّ فَلَمَّا قَضَى النَّبِيُّ صلى الله عليه وسلم السُّجُوْدَ وَقَامَ الصَّفُّ الَّذِيْ يَلِيْهِ انْحَدَرَ الصَّفُّ الْمُؤَخَّرُ بِالسُّجُوْدِ ثُمَّ قَامُوْا ثُمَّ تَقَدَّمَ الصَّفُّ الْمُؤَخَّرُ وَتَأَخَّرَ الْمُقَدَّمُ ثُمَّ رَكَعَ النَّبِيُّ صلى الله عليه وسلم وَرَكَعْنَا جَمِيْعًا ثُمَّ رَفَعَ رَأْسَهُ مِنَ الرُّكُوْعِ وَرَفَعْنَا جَمِيْعًا ثُمَّ انْحَدَرَ بِالسُّجُوْدِ وَالصَّفُّ الَّذِيْ يَلِيْهِ الَّذِيْ كَانَ مُؤَخَّرًا فِيْ الرَّكْعَةِ الْأُوْلَى وَقَامَ الصَّفُّ الْمُؤَخَّرُ فِيْ نَحْرِ الْعُدُوِّ فَلَمَّا قَضَى النَّبِيُّ صلى الله عليه وسلم اَلسُّجُوْدَ وَالصَّفُّ الَّذِيْ يَلِيْهِ انْحَدَرَ الصَّفُّ الْمُؤَخَّرُ بِالسُّجُوْدِ فَسَجَدُوْا ثُمَّ سَلَّمَ النَّبِيُّ صلى الله عليه وسلم وَسَلَّمْنَا جَمِيْعًا. رَوَاهُ مُسْلِمٌ.

1423. (4) [1/448-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) మాకు సలాతుల్ 'ఖౌఫ్ చదివించాలని సంకల్పించుకున్నారు. మేము, ప్రవక్త (స) వెనుక రెండు పంక్తులుగా నిలబడ్డాము. శత్రువులు మాకూ ఖిబ్లాకు మధ్య ఉన్నారు. ప్రవక్త (స) తక్‌బీరె త'హ్రీమ పలికారు. మేమందరం తక్‌బీరె త'హ్రీమ పలికాము. ప్రవక్త (స) ఖిరా'అత్ చేసిన తర్వాత రుకూ' చేశారు. మేమందరం రుకూ' చేశాము. ప్రవక్త (స) రుకూ' నుండి తల ఎత్తారు. మేము కూడా రుకూ' నుండి తల ఎత్తాము. ఆ తరువాత ప్రవక్త (స) సజ్దా చేశారు. ప్రవక్త (స) వెనుక ఉన్న పంక్తి కూడా సజ్దా చేసింది. దాని వెనుక ఉన్నపంక్తి శత్రువులకు ఎదురుగా నిలబడింది. అంటే

వాళ్ళు సజ్దా చేయలేదు. ప్రవక్త (స) మొదటి రకా'తు సజ్దా చేసిన తరువాత, ప్రవక్త (స) వెనుక ఉన్నపంక్తి నిలబడింది. అప్పుడు వెనుక ఉన్నపంక్తి సజ్దా కోసం వంగి సజ్దా చేసింది. ఆ తరువాత నిలబడింది. వెనుక ఉన్న పంక్తి ముందుకు వచ్చింది, ముందు ఉన్న పంక్తి వెనుకకు తగ్గింది. మళ్ళీ ప్రవక్త (స) రెండవ రకా'తు కోసం రుకూ' చేశారు. మేమందరం రుకూ' చేశాము. ఆ తరువాత ప్రవక్త (స) రుకూ' నుండి తల ఎత్తారు. మేమందరం తల ఎత్తాము. ప్రవక్త (స) సజ్దా చేశారు. మొదటి రకాతులో వెనుక ఉన్న పంక్తి కూడా సజ్దా చేసింది. వెనుక ఉన్న పంక్తి శత్రువులను గమనిస్తూ నిలబడింది. ప్రవక్త (స) సజ్దాలు చేశారు. ప్రవక్త (స) వెనుక ఉన్నపంక్తి కూడా సజ్దా చేసింది. తరువాత వెనుక ఉన్న పంక్తి కూడా సజ్దా చేసింది. రెండు సజ్దాలు చేసింది. ఆ తరువాత ప్రవక్త (స) సలామ్ పలికారు, మేము కూడా సలామ్ పలికాము. [394] (ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1424 [5] (ضعيف) (448/1)

عَنْ جَابِرٍ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم كَانَ يُصَلِّيْ بِالنَّاسِ صَلَاةَ الظُّهْرِ فِيْ الْخَوْفِ بِبَطْنِ نَخْلٍ فَصَلَّى رَكْعَتَيْنِ ثُمَّ سَلَّمَ ثُمَّ جَاءَ طَائِفَةٌ أُخْرَى فَصَلَّى بِهِمْ رَكْعَتَيْنِ ثُمَّ سَلَّمَ. رَوَاهُ فِيْ "شَرْحِ السُّنَّةِ".

1424. (5) [1/448-బలహీనం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) బ'త్న్ అన్ న'ఖ్ల్‌లో ప్రజలకు "జహ్ర్ నమా'జు చదివించారు. ఇది భయాందోళనల పరిస్థితిలో చదవబడింది. ప్రవక్త (స) ఒక బృందానికి 2 రక'అతులు నమా'జు చదివించి సలామ్ పలికారు. మళ్ళీ రెండవ బృందానికి 2 రక'అతులు నమా'జు చదివించారు. సలామ్ పలికారు. [395] (షర్'హుస్సున్నహ్)

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

1425 [6] (صحيح) (449/1)

عَنْ أَبِيْ هُرَيْرَةَ: أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم نَزَلَ بَيْنَ ضَجْنَانَ وَعُسْفَانَ. فَقَالَ الْمُشْرِكُوْنَ: لِهَؤُلَاءِ صَلَاةٌ هِيَ أَحَبُّ إِلَيْهِمْ مِّنْ آبَائِهِمْ وَأَبْنَائِهِمْ وَهِيَ الْعَصْرُ فَأَجْمِعُوْا أَمْرَكُمْ فَتَمِيْلُوْا عَلَيْهِمْ مَّيْلَةً وَّاحِدَةً. وَإِنَّ جِبْرِيْلَ أَتَى النَّبِيَّ صلى الله عليه وسلم فَأَمَرَهُ أَنْ يَّقْسِمَ أَصْحَابَهُ شَطْرَيْنِ فَيُصَلِّيْ بِهِمْ وَتَقُوْمَ طَائِفَةٌ أُخْرَى وَرَاءَهُمْ وَلْيَأْخُذُوْا حِذْرَهُمْ وَأَسْلِحَتَهُمْ فَتَكُوْنُ لَهُمْ رَكْعَةٌ وَلِرَسُوْلِ اللهِ صلى الله عليه وسلم رَكْعَتَانِ. رَوَاهُ التِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ.

1425. (6) [1/449-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) 'దజ్నాన్, మరియు 'ఉస్ఫాస్‌ల మధ్య దిగారు. విశ్రాంతి తీసుకున్నారు. అక్కడి అవిశ్వాసులు ఈ ముస్లింల వద్ద ఒక నమా'జు ఉంది. అది వారికి తల్లిదండ్రులు, సంతానం కంటే ప్రియమైనది. అది 'అస్ర్' నమా'జు. మీరు సిద్ధంగా ఉండండి. నమా'జు స్థితిలో ఒక్కసారిగా వారిపై దాడిచేద్దాం' అని కుట్ర పన్నారు. జిబ్రీల్ (అ) ప్రవక్త (స) వద్దకు వచ్చి, ప్రవక్త (స)ను తన అనుచరులను 2 బృందాలుగా విభజించారు, అంటే ఒక బృందానికి నమా'జు చదివించారు, రెండో బృందాన్ని శత్రువులకు ఎదురుగా నిలబెట్టారు. వారు సాయుధులై ఉన్నారు. ప్రవక్త (స) ఆ రెండు బృందాలకు ఒక్కొక్క రకా'తు చదివించారు. వారు రెండవ రకా'తు పూర్తిచేసుకున్నారు. (తిర్మిజ', నసాయి')

=====

---

394) వివరణ1423: అబూ దావూద్ ఉల్లేఖనాల వల్ల సలాతుల్ 'ఖౌఫ్ 16 లేదా 17 రకాలు ఉందని తెలిసింది. వాటిలో కొన్నిటిని ఇక్కడ పేర్కొనడం జరిగింది. ఎలా అవసరం అయితే ఆవిధంగా చదువుకోవాలి.

395) వివరణ-1424: ఈ 'హదీసు'ద్వారా ప్రయాణంలో 4 రకాతులు కూడా చదవవచ్చును, అని తెలిసింది. ప్రవక్త (స) మొదటి బృందానికి 2 రకాతులు ఫర్ద్ చదివించారు. రెండవ బృందానికి, 2 రకాతులు ఫర్ద్ చదివించినపుడు తాను నఫిల్ సంకల్పం చేసుకున్నారు. అంటే నఫిల్ చదివే వారి వెనుక ఫర్ద్ చదవవచ్చును, అని తెలిసింది.

47 - بَابُ صَلَاةِ الْعِيْدَيْنِ

47. రెండు పండుగల ('ఈద్దైన్) నమా'జు

'ఈద్ అంటే ఎల్లప్పుడూ తిరిగి వచ్చేది. ప్రతి సంవత్సరం తిరిగి వస్తుంది కనుక దాన్ని'ఈద్ అంటారు. సంవత్సరానికి రెండు పండుగలు ఉన్నాయి. 1. 'ఈదుల్ ఫి'త్ర్. రమ'దాన్ నెలంతా ఉపవాసాలు పాటించిన తరువాత షవ్వాల్ **1**వ తేదీన జరుపుకుంటారు. 2. 'ఈదుల్ అ'ద్హా. ఇది జి'ల్ 'హిజ్జహ్ **10**వ తేదీన జరుపుకుంటారు.

ఇది సంతోషకరమైన దినం. అనస్ (ర) కథనం: ప్రవక్త (స) హిజ్రత్ చేసి మదీనహ్ వచ్చిన తరువాత మదీనహ్ ముస్లింలు పండుగరోజు జరుపుకోవటాన్ని చూసి, 'ఇదేమిటి' అని అన్నారు. దానికి వారు "చాలా కాలం నుండి ఈ దినాలలో మేము పండుగ జరుపుకుంటున్నాము," అని అన్నారు. దానికి ప్రవక్త (స) అల్లాహ్ మీకు ఈ దినాల కంటే ఉత్తమమైన రెండు దినాలను నిర్ణయించాడు. మీరు ఈ దినాల్లో సంతోషాలు పంచుకోండి. 1. 'ఈదుల్ ఫి'త్ర్ 2. 'ఈదుల్ అ'ద్హా. (అబూ దావూద్)

ప్రవక్త (స) ప్రవచనం: "ప్రతి జాతికి ఒక పండుగ ఉంటుంది. ఇది మన పండుగ. (బు'ఖారీ).

పండుగ రోజు పండుగ నమా'జు కంటే ముందు క్రింది పనులు చేయటం ప్రవక్త సాంప్రదాయం. మిస్వాక్ చేయటం, స్నానం చేయటం, సువాసన పులుము కోవటం, మంచి దుస్తులు ధరించటం. పండుగ నమా'జుకు వెళ్ళే ముందు ఖర్జూరాలు తినటం, ఒకవేళ ఖర్జూరాలు లేకపోతే తీపి వస్తువు తిని వెళ్ళటం. దారి మార్చి వెళ్ళడం, రావటం. వెళ్ళే మార్గంలో, 'ఈద్గాహ్‌లో అత్యధికంగా తక్‌బీర్లు చదవటం, ఊరి వెలుపల మైదానంలో పండుగ నమా'జు చదవటం. 'ఈద్గాహ్‌కు కాలి నడకన వెళ్ళడం. 'ఈదుల్ అ'ద్హాలో నమా'జు తర్వాత అన్నిటికంటే ముందు తన ఖుర్‌బానీ మాంసం తినటం. వివరాలు క్రింద పేర్కొనటం జరిగింది.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1426 [1] (متفق عليه) (450/1)

عَنْ أَبِيْ سَعِيْدِ الْخُدْرِيِّ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يَخْرُجُ يَوْمَ الْفِطْرِ وَالْأَضْحَى إِلَى الْمُصَلّٰى فَأَوَّلُ شَيْءٍ يَّبْدَأُ بِهِ الصَّلَاةُ ثُمَّ يَنْصَرِفُ فَيَقُوْمُ مُقَابِلَ النَّاسِ وَالنَّاسُ جُلُوْسٌ عَلٰى صُفُوْفِهِمْ فَيَعِظُهُمْ وَيُوْصِيْهِمْ وَيَأْمُرُهُمْ وَإِنْ كَانَ يُرِيْدُ أَنْ يَّقْطَعَ بَعْثًا قَطَعَهُ أَوْ يَأْمُرُ بِشَيْءٍ أَمَرَ بِهِ ثُمَّ يَنْصَرِفُ.

1426. (1) [1/450-ఏకీభవితం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: ప్రవక్త (స) 'ఈదుల్ ఫి'త్ర్ మరియు 'ఈదుల్ అ'ద్హాలో 'ఈద్గాహ్‌కు వెళ్ళి అన్నిటికంటే ముందు నమా'జు ఆచరించిన తరువాత రెండు వైపులు చూస్తూ 'ఖు'త్బాహ్ ఇస్తారు. ప్రజలు తమతమ పంక్తుల్లో కూర్చొని ఉంటారు. ప్రవక్త (స) వారికి హితబోధ, ఉపదేశంచేస్తారు, ఇంకా అవసరమైన విషయాలను గురించి ఆదేశిస్తారు. ఒకవేళ ఎక్కడికైనా సైన్యం పంపాలని ఉంటే, దాన్ని గురించి ఆదేశించే వారు. ఆ తరువాత తిరిగి వెళ్ళే వారు. (బు'ఖారీ, ముస్లిమ్)

1427 [2] (صحيح) (450/1)

وَعَنْ جَابِرِ بْنِ سَمُرَةَ قَالَ: صَلَّيْتُ مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم اَلْعِيْدَيْنِ غَيْرَ مَرَّةٍ وَّلَا مَرَّتَيْنِ بِغَيْرِ أَذَانٍ وَلَا إِقَامَةٍ. رَوَاهُ مُسْلِمٌ.

1427. (2) [1/450-దృఢం]

జాబిర్ బిన్ సమురహ్ (ర) కథనం: ప్రవక్త (స)తో కలసి నేను అనేకసార్లు పండుగ నమా'జులను చదివాను. అయితే అందులో అజా'న్ గాని ఇఖామత్‌గాని ఉండేవి కావు. [396] (ముస్లిమ్)

1428 [3] (متفق عليه) (450/1)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَأَبُوْ بَكْرٍ وَّعُمَرَ يُّصَلُّوْنَ الْعِيْدَيْنِ قَبْلَ الْخُطْبَةِ.

1428. (3) [1/450-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స), అబూ బకర్ 'ఉమర్ రెండు పండుగల్లోనూ నమా'జును ఖుత్బాకు ముందు చదివేవారు. (బు'ఖారీ, ముస్లిమ్)

---

396) వివరణ-1427: పండుగ నమా'జు సామూహికంగా 2 రకా'తులు. కాని అందులో అజా'న్, ఇఖామత్ ఉండవు.

1429 [4] (متفق عليه) (450/1)

وَسُئِلَ ابْنُ عَبَّاسٍ: أَشَهِدْتَّ مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم الْعِيْدَ؟ قَالَ: نَعَمْ خَرَجَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فَصَلَّى ثُمَّ خَطَبَ وَلَمْ يَذْكُرْ أَذَانًا وَلَا إِقَامَةً ثُمَّ أَتَى النِّسَاءَ فَوَعَظَهُنَّ وَذَكَّرَهُنَّ وَأَمَرَهُنَّ بِالصَّدَقَةِ فَرَأَيْتُهُنَّ يُهْوِيْنَ إِلَى آذَانِهِنَّ وَحُلُوْقِهِنَّ يَدْفَعْنَ إِلَى بِلَالٍ ثُمَّ ارْتَفَعَ هُوَ وَبِلَالٌ إِلَى بَيْتِهِ.

1429. (4) [1/450-ఏకీభవితం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: మీరు ప్రవక్త (స)తో కలసి 'ఈద్ నమా'జు చదివారా?' అని ప్రశ్నించటం జరిగింది. దానికి అతను అవును, ప్రవక్త (స) ఇంటి నుండి బయలుదేరి 'ఈద్గాహ్ వచ్చారు. రెండు రకాతులు చదివించారు. ఆ తరువాత 'ఖు'త్బా ఇచ్చారు. అజా'న్, ఇఖామత్‌లను గురించి ప్రస్తావించ లేదు. ఆ తరువాత స్త్రీల వద్దకు వచ్చారు. వారికి హితబోధ చేశారు. దానధర్మాలు చేయమని ఆదేశించారు. అప్పుడు స్త్రీలు తమ చేతులను తమ చెవులు, మెడలవైపు తీసుకు వెళ్ళటం నేను చూశాను. కొన్ని ఆభరణాలు తీసి బిలాల్‌కు ఇవ్వ సాగారు. ఆ తరువాత ప్రవక్త (స) బిలాల్ (ర) ఇంటికి తిరిగి వచ్చారు. (బు'ఖారీ, ముస్లిమ్)

1430 [5] (متفق عليه) (450/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم صَلَّى يَوْمَ الْفِطْرِ رَكْعَتَيْنِ لَمْ يُصَلِّ قَبْلَهُمَا وَلَا بَعْدَهُمَا.

1430. (5) [1/450-ఏకీభవితం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) 'ఈదుల్ ఫి'త్ర్ నాడు రెండు రకాతులు నమా'జు చదివించారు. దానికి ముందు గాని, తరువాత గాని ఏ నమా'జు చదవలేదు. [397] (బు'ఖారీ, ముస్లిమ్)

1431 [6] (متفق عليه) (451/1)

وَعَنْ أُمِّ عَطِيَّةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: أُمِرْنَا أَنْ نَّخْرُجَ الْحُيَّضَ يَوْمَ الْعِيْدَيْنِ وَذَوَاتِ الْخُدُوْرِ فَيَشْهَدْنَ جَمَاعَةَ الْمُسْلِمِيْنَ وَدَعْوَتَهُمْ وَتَعْتَزِلُ الْحُيَّضُ عَنْ مُّصَلَّاهُنَّ. قَالَتِ امْرَأَةٌ: يَا رَسُوْلَ اللهِ إِحْدَانَا لَيْسَ لَهَا جِلْبَابٌ؟ قَالَ: "لِتُلْبِسْهَا صَاحِبَتُهَا مِنْ جِلْبَابِهَا"

1431. (6) [1/451-ఏకీభవితం]

ఉమ్మె 'అతియ్య (ర) కథనం: మా లోని బహిష్టు స్థితిలో ఉన్న స్త్రీలు, యువతులు 'ఈద్గాహ్‌లో హాజరవ్వాలని ఇంకా ముస్లిముల సమావేశంలో, వారి ప్రార్థనల్లో పాల్గొనాలని, బహిష్టురాళ్ళు, నమా'జుకు దూరంగా ఉండాలని ఆదేశించడం జరిగింది. అది విని ఒకస్త్రీ, ఓ ప్రవక్తా! మాలోని కొందరి వద్ద కప్పుకోవ టానికి దుప్పట్లు లేకుంటే ఏమి చేయాలి? అని విన్నవించుకుంది. దానికి ప్రవక్త (స) ఆమె తన మిత్రురాలి వద్ద నుండి అవసరానికి అడిగి తీసుకొని రావాలి' అని అన్నారు. [398] (బు'ఖారీ, ముస్లిమ్)

1432 [7] (متفق عليه) (451/1)

وَعَنْ عَائِشَةَ قَالَتْ: إِنَّ أَبَا بَكْرٍ دَخَلَ عَلَيْهَا وَعِنْدَهَا جَارِيَتَانِ فِيْ أَيَّامٍ مِّنًى تُدَفِّفَانِ وَتَضْرِبَانِ.

وَفِيْ رِوَايَةٍ: تُغَنِّيَانِ بِمَا تَقَاوَلَتْ الْأَنْصَارُ يَوْمَ بُعَاثَ وَالنَّبِيُّ صلى الله عليه وسلم مُتَغَشٍّ بِثَوْبِهِ فَانْتَهَرَهُمَا أَبُوْ بَكْرٍ فَكَشَفَ النَّبِيُّ صلى الله عليه وسلم عَنْ وَّجْهِهِ فَقَالَ: "دَعْهُمَا يَا أَبَا بَكْرٍ فَإِنَّهَا أَيَّامُ عِيْدٍ

وَّفِيْ رِوَايَةٍ: يَا أَبَا بَكْرٍ إِنَّ لِكُلِّ قَوْمٍ عِيْدًا وَّهَذَا عِيْدُنَا".

1432. (7) [1/451-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ఆమె తండ్రి అబూ బకర్ (ర) ఆమె ఇంటికివచ్చారు. అది 'ఈదుల్ అ'ద్హా దినం. అప్పుడు అక్కడ ఇద్దరు అమ్మాయిలు పండుగ సంతోషంలో డప్పు వాయించుతూ అన్సారులు బు'ఆస్' యుద్ధంలో పలికిన పద్యాన్ని పాడుతున్నారు. ప్రవక్త (స) దుప్పటి కప్పుకొని పడు

397) వివరణ-1430: పండుగలనాడు కేవలం 2 రకా'తులు నమా'జు చదవాలి. దానికి ముందుగాని, వెనుకగాని నఫిల్ చదవరాదు.

398) వివరణ-1431: ఈ 'హదీసు' ద్వారా స్త్రీలు 'ఈద్గాహ్‌కు వెళ్ళవచ్చని స్పష్టమవుతుంది. ఒకవేళ బహిష్టు స్థితిలో ఉన్న స్త్రీ అయినా ఆ శుభ సమావేశంలో పాల్గొనాలి. ఈ ఆదేశం ఎల్లప్పుడూ అనుసరించదగినది.

కున్నారు. అబూ బకర్ (ర) ఆ ఇద్దరు అమ్మాయిలను వారించారు. ప్రవక్త (స) తన ముఖంపై నుండి వస్త్రాన్ని తొలగించి "అబూ బకర్! వారిని వదలివేయి. ఎందుకంటే ఈనాడు పండుగ రోజు' అని అన్నారు. మరో ఉల్లేఖనంలో "ప్రతి జాతికి ఒక సంతోష కరమైనదినం ఉంది. మన సంతోషం ఈ నాడు" అని అన్నారు. [399] (బు'ఖారీ, ముస్లిమ్)

---

399) వివరణ-1432: 'ఈదుల్ అ'ద్హా సందర్భంగా ఇంకా యుక్తవయస్సుకు చేరని అమ్మాయిలు డప్పువాయిస్తూ వీరత్వానికి సంబంధించిన పాటలు పాడుతున్నారు. అప్పుడే అబూ బకర్ (ర) వచ్చి, వారిని వారించారు. దానికి ప్రవక్త (స) 'ఈ రోజు పండుగ వారు వీరత్వానికి, శూరత్వానికి చెందిన కవిత్వం పాడుకునేదేదో వారిని పాడుకోని' అని అన్నారు. అసలు ఇది సంగీతం వాయిద్యం ఎంతమాత్రం కాదు. ఎందు కంటే సంగీతం, వాయిద్యం, నృత్యం మొదలైన వన్నీ నిషిద్ధం. వీటిని గురించి కొన్ని'హదీసు'లను చదవండి.

1. ఇబ్నె మస్'ఊద్ (ర) కథనం: "అల్-గినా'ఉ యుంబితు అన్నిఫా'ఖ ఫిల్ ఖల్బ్, కమా యుంబితుల్ మా'ఉ 'జ్జర్'అ," -- 'పాటలు హృదయంలో కాపట్యాన్ని జనింప జేస్తాయి, వర్షం పంటలను జనింపజేసినట్లు. (అబుద్దీనార్ / కితాబు జ'మ్మిల్ మలాహి).

'దహాక్ ఇలా పేర్కొన్నారు: పాటలు వినటం హృదయాన్ని చెడగొడుతుంది. ఇంకా దైవాగ్రహానికి గురిచేస్తుంది.

'అమ్ర్ బిన్ 'అబ్దుల్ 'అజీజ్ తన పిల్లల గురువుకు ఇలా ఉత్తరం వ్రాశారు, "అన్నిటి కంటే ముందు నాపిల్లలకు పాటలు, డప్పులు, నృత్యం పట్ల అసహ్యం జనింప జేయాలి. ఇవి షై'తాన్ వల్ల ప్రారంభం అవుతాయి. ఇంకా ఇవి దైవాగ్రహంతో అంతం అవుతాయి. ఎలా వర్షం వల్ల గడ్డి మొలుస్తుందో దీనివల్ల హృదయాల్లో కాపట్యం జనిస్తుందని గొప్పపండితుల ద్వారా తెలిసింది.

ఒక మౌఖూఫ్ 'హదీసు'లో ఇలా ఉంది: "ఇబ్లీసు దైవ సన్నిధి నుండి గెంటివేయబడి భూమిపై విసిరివేయ బడ్డాడు. అప్పుడు షై'తాన్, నాపని మంత్రించటం, నా పఠనం కవిత్వం, ఆట పాటలు, గీతాలు. శరీరాలను వత్తిడికి గురిచేయటం నా పుస్తకం, నేను శవాలను మరియు దైవనామం పలకబడని జంతువులను తింటాను. నా నీరు మత్తు పానీయాలు. నా నివాసం బజారులు, నా శబ్దం డప్పులు వాయిద్యాలు. స్త్రీలు నా మాంత్రిక త్రాళ్ళు. తబ్రానీలో కూడా ఇలా ఉల్లేఖించబడింది.

2. ప్రవక్త (స) ప్రవచనం, "నా అనుచర సమాజంలోని చాలా మంది పట్టును, మత్తు పానీయాలను, సంగీత వాయి ద్యాలను ధర్మసమ్మతం చేసుకుంటారు. (బు'ఖారీ) ఈ హదీసులో వీటి నిషిద్ధత స్పష్టంగా ఉంది. ఇంకా ఇది బు'ఖారీ ఉల్లేఖించిన 'హదీసు'. ఇది ప్రామాణికమైన 'హదీసు'. ఆ పాటలకు చెందిన ప్రతి పరికరం మఆజిఫ్ అనబడుతుంది.

3. ఇబ్నెమాజలో ఇలా ఉంది. ప్రవక్త (స) ప్రవచనం, "నా అనుచర సమాజంలో కొందరు మద్యాన్ని పేరు మార్చి త్రాగుతారు. వారి సభల్లో నృత్యాలు, పాటలు సర్వ సాధారణంగా ఉంటాయి. అల్లాహ్ ఇటువంటి వారిని భూమిలో కృశింపజేస్తాడు. కొందరిని కోతులుగా, పందులుగా మార్చివేస్తాడు.

4. ఇబ్నె అబిద్దునియాలో ఇలా ఉంది, ప్రవక్త (స): 'నా అనుచర సమాజంలో భూమిలో క్రుశింపజేయటం, ఆకాశం నుండి రాళ్ళు రువ్వటం, ముఖాలను మార్చి వేయడం జరుగుతుంది' అని అన్నారు. అనుచరులు 'ఇది ఎప్పుడు జరుగుతుంది ప్రవక్తా!' అని విన్నవించు కున్నారు. దానికి ప్రవక్త (స), పాటలు, నృత్యాలు సర్వసాధారణం అయినపుడు. మత్తు పానీయాలు సర్వ సాధారణం అయినపుడు,' అని అన్నారు.

5. ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్ మత్తుపానీయాలను, జూదాన్ని, డప్పులను, పిల్లనగ్రోవి, వీణా వాయి ద్యాలను, పాటలను, నృత్యాన్ని నిషేధించాడు. (ముస్నద్ అ'హ్మద్)

6. 15 విషయాలు అనుచర సమాజంలో బహిర్గతం అయి నపుడు, (వాటిలో పాటలు, డప్పులు వాయిద్యాలు కూడా ఉన్నాయి) ఎర్రని తుఫానులు వస్తాయి. భూకంపాలు వస్తాయి. భూమిలోపలికి చొప్పించడం జరుగుతుంది. ముఖాలను మార్చి వేయటం జరుగు తుంది. ఆకాశం నుండి రాళ్ళు రువ్వటం జరుగుతుంది. తస్బీహ్ దారం తెగి ముత్యాలు చెల్లా చెదురు అయినట్టు, కష్టాలు ఆపదలు ఒకదాని తర్వాత ఒకటి రావటం జరుగుతుంది. (తిర్మిజి')

7. ప్రవక్త (స) ప్రవచనం: "చివరి కాలంలో నా అనుచర సమాజంలోని ఒక వర్గంవారి ముఖాలను మార్చి వేయటం జరుగుతుంది. కోతులు, పందులుగా మార్చివేయబడతారు' అని ప్రవచించారు. దానికి

అనుచరులు కలిమహ్ చదివేవారై ఉంటారా వారు? అని విన్నవించుకున్నారు. దానికి ప్రవక్త (స), 'వారు కలిమయే కాదు, ఉపవాసాలు, 'హజ్ కూడా చేసే వారు అయి ఉంటారు,' అని అన్నారు. అనుచరులు, 'మరి ఏ నేరం వల్ల ఇలా జరుగుతుంది,' అని విన్నవించు కున్నారు. దానికి ప్రవక్త (స) నృత్య-సంగీతాలను, వాయిద్యాలను సర్వసాధారణం చేసుకొని ఉంటారు,' అని సమాధానం ఇచ్చారు. (ఇబ్నె అబి ద్దునియా)

8. నా అనుచర సమాజంలోని ఒక వర్గం విలాసవంతమైన జీవితం గడుపుతూ, ఆటపాటల్లో నిమగ్నమయి ఉంటుంది. అకస్మాత్తుగా పందులుగా, కోతులుగా మారి పోతారు. ఇంకా తుఫాను నా అనుచర సమాజంలో కొందరిని ఎగురవేసుకొని పోయి సముద్రం పాలుచేస్తుంది. ఎందుకంటే వారు మత్తు పదార్థాలను ధర్మసమ్మతం చేసుకుంటారు. సంగీతం వాయించే వారిని, నృత్యంచేసే స్త్రీలను నియమించు కుంటారు.' (ముస్నద్ అ'హ్మద్, తిర్మిజి')

9. ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్(త) నన్ను సర్వలోకాలకూ కారుణ్యమూర్తిగా, మార్గదర్శకునిగా పంపాడు, ఇంకా నాకు డప్పులను వాయిద్యాలను, ఆటపాటల పరికరాలను, అజ్ఞానకాలపు విగ్రహాలను నాశనం చేయమని ఆదేశించాడు." (ముస్నద్ అ'హ్మద్)

10. ప్రవక్త (స) ప్రవచనం: "పాటలు పాడే వాటిని కొనటం, అమ్మడం నిషిద్ధం. పాటలు నేర్పటం నిషిద్ధం, ఈ వ్యాపారంలో ఎటువంటి మేలు లేదు. దీని ధర నిషిద్ధం. ఇవే నీచ సంభాషణలు. వీటిని గురించే అల్లాహ్ "లహ్‌వల్ 'హదీస్' " అని ఆదేశించాడు." (తిర్మిజి', ముస్నద్ అ'హ్మద్)

11. ప్రవక్త (స), తన అనుచర సమాజంలో భూమిలో దిగబడి పోవటాన్ని, ముఖాలను మార్చివేయటాన్ని, ఆకాశాన్నుండి రాళ్ళ వర్షం పడటాన్ని గురించి ప్రస్తావించినప్పుడు, 'ఆయి'షహ్ (ర) "ఈ శిక్ష 'లా ఇలాహ ఇల్లల్లాహ్' చదివేవారిపై వస్తుందా?" అని విన్నవించు కున్నారు. దానికి ప్రవక్త (స), "అవును, పాడే స్త్రీలు, వడ్డీ ఉద్భవించినపుడు, మత్తు పానీయాలు త్రాగబడినపుడు, పట్టువస్త్రాలుధరించినపుడు ఇదంతా జరుగుతుంది అని ప్రవచించారు." (ఇబ్ను అబిద్దునియా)

12. అనస్ (ర), మరో వ్యక్తి ఇద్దరూ కలసి 'ఆయి'షహ్ (ర) వద్దకు వెళ్ళారు. ఆ వ్యక్తి 'ఆయి'షహ్ (ర) ను భూకంపాల గురించి 'హదీసు'లు చెప్పమని విన్నవించుకున్నారు. అప్పుడామె, "ప్రజలు వ్యభిచారాన్ని ధర్మసమ్మతం చేసుకున్నప్పుడు, మద్యం సేవించినపుడు, పాటలు, నృత్యాలు సర్వసాధారణం అయినపుడు అల్లాహ్(త)కు ఆకాశాల్లో పౌరుషం వస్తుంది. అప్పుడు అల్లాహ్, 'ఓ ఆకాశమా! కంపించు. వీరు పశ్చాత్తాపం చెంది మానుకుంటే సరే, లేకుంటే వారిపై పడవేస్తాను' అని ఆదేశిస్తాడు." (ఇబ్ను అబిద్దునియా)

13. అలీ (ర) కథనం: దైవ శిక్షలు వీరిపై విరుచుకు పడతాయి: వారు, మద్యం సేవించేవారు, పట్టువస్త్రాలు ధరించేవారు, నృత్య సంగీతాలను సర్వసాధారణం చేసేవారు, డప్పులు వాయిద్యాలను సర్వసాధారణం చేసుకునేవారు." (ఇబ్ను అబి ద్దునియా)

14. అనస్ 'హదీసు'లో " 'దరబూ బిల్ మఆజి'స్" అని ఉంది.

15. అబూయాఖూబ్ ఫర్ఖద్ సన్‌జీఅభిప్రాయం: తౌరాతులో అల్లాహ్ ఇలా ఆదేశించాడు, "ముహమ్మద్ అనుచర సమాజంలో ముఖాలు మార్చివేయటం, ఆకాశం నుండి రాళ్ళు కురవటం, భూమిలో క్రుశింపజేయటం కూడా ఉంది. ఎందుకంటే వారు పాటలు పాడేవారిని సర్వ సాధారణం చేస్తారు, సంగీత వాయిద్యాలను సర్వసాధారణం చేస్తారు. వారి పురుషులు బంగారం, పట్టులను ధరించటం సర్వ సాధారణం అయిపోతుంది.

పాటల నిషిద్ధం గురించి ప్రత్యేకంగా ఈ ఆయతు అవతరించింది. అల్లాహ్ **ఆదేశం**: "కొందరు ఆటపాటలను, నృత్యసంగీ తాలను, వ్యాపింపజేసి, తమ అజ్ఞానం వల్ల సన్మార్గం నుండి ప్రజలను ఆపుతారు. దైవాదేశాలను ఎగతాళి చేస్తారు. వారి కోసం వ్యధాభరితమైన శిక్ష ఉంది." లహ్‌వల్ 'హదీస్' అంటే పాటలు, అంటే పాటల్లో నిమగ్నమయి ఉండటం. ప్రవక్త (స) ప్రవచనం, "పాటలు పాడే స్త్రీలను అమ్మటం, కొనటం, పాటలు నేర్పించటం అన్నీ నిషిద్ధం." దీన్ని గురించే ఈ ఆయతు అవతరించింది. (ముస్నద్ అ'హ్మద్, తిర్మిజి')

ఫుజైల్ బిన్ అయాజ్ కథనం: పాటలు నృత్యం వ్యభిచారానికి మంత్రాల వంటివి. ఇమామ్ య'జీద్ బిన్ వలీద్ కథనం, పాటలు వింటే వ్యభిచారం కోరిక పుడుతుంది.

పండితులు, ఇమాములు మరియు **సూఫీలు** కూడా పాటలను, నృత్యాలను ఖండించారు. ఇమమ్ మాలిక్ శిష్యులు ఇలా పేర్కొన్నారు, 'పాటలు వినటాన్ని, పాటలు పాడటాన్ని ఇమామ్ గారు ఖండించరు. ఇంకా ఇది పాపాత్ముల పని,' అని అన్నారు. ఇమామ్ అబూ

'హనిఫహ్ పాటలను అసహ్యించుకునేవారు. మహా పాపాలుగా పరిగణించేవారు. ఇమామ్ సుఫియాన్, జమాద్, ఇబ్రాహీమ్, షూబిల అభిప్రాయం కూడా ఇదే. పైగా 'హనఫీ పదాల్లో ఇది చాలా నిషిద్ధం. చివరికి పాటలు వినటంవల్ల మనిషి పాపాత్ముడయిపోతాడు అని, దాన్ని విని సంతోషించే వ్యక్తి అవిశ్వాసానికి గురవుతాడని అభిప్రాయపడ్డారు. ఇమామ్ గారి శిష్యులు ఖాజీ అబూ యూసుఫ్, 'ఇటు వంటి నృత్య, సంగీతసభల్లో అనుమతి తీసుకోకుండా ప్రవేశించి, దాన్ని ధ్వంసం చేయటం తప్పనిసరి విధి, ఎందుకంటే ఇది ఇస్లామీయ సాంప్రదాయానికి వ్యతిరేకం, దాన్ని వారించటం విధి,' అని పేర్కొన్నారు.

షాఫయీ అభిప్రాయం: పాటలు, డ్యాన్సులు, సంగీతం మొదలైనవన్నీ వ్యర్థకార్యాలు. వీటిని వినేవారు, చేయించేవారు అవివేకులు. వారి సాక్ష్యం పనికిరాదు. ఇవి నిషిద్ధం.

అమ్ర్ బిన్ సల్లామ్ అభిప్రాయం: డప్పులతో కలసిన రాగాలు వినడం నలుగురు ఇమాముల వద్ద కూడా నిషిద్ధమే, ఎవ్వరూ దీనికి వ్యతిరేకం కాదు. షాఫయీ దీన్ని నాస్తికులు ప్రారంభించారని పేర్కొన్నారు.

ఇమామ్ అహ్మద్: 'నృత్యం, సంగీతం, పాటలు హృదయాల్లో కాపట్యాన్ని జనింపజేస్తాయి. వాటిని నేను ఖండిస్తున్నాను, వీటిని ధ్వంసం చేయమని ఆదేశించే వారు. ఈ పండితుల తీర్పులన్నీ ఇగాసతుల్లహ్ఫాన్ లో ఉన్నాయి. అల్లహ్ మనందరికి సద్భాగ్యం ప్రసాదించు గాక.

1. కొందరు బు'ఖారీలో ఉన్న ఉల్లేఖనం ద్వారా సంగీత వాయిద్యాలను ధర్మసమ్మతంగా నిరూపిస్తారు. 'ఆ అమ్మాయిలు డఫ్ వాయించి పాడారు అని ప్రవక్త (స) వారిని వారించలేదని', పైగా అబూ బకర్ ను ఆ అమ్మాయిలను వారించవద్దని, పాడుకోనివ్వమని ఇది మన పండుగ దినమని అన్నారు. కాని ఈ 'హదీసు' ద్వారా ఆటపాటల గురించి చర్చించటం సరికాదు. ఈ 'హదీసు'లో 18 లేదా 20 కోణాలు ఉన్నాయి. అవి ఈ 'హదీసు' ద్వారానే పరిష్కరించబడతాయి. 1. ఈ 'హదీసు'లో అబూ బకర్ (ర) వచ్చారు, ఇంకా ప్రవక్త(స) ముందు ఈ షైతాని డప్పులు ఏమిటి అని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రవక్త (స) అబూ బకర్ (ర) మాటను ఖండించ లేదు. దీని ద్వారా ఇది షైతాని డప్పులు అని తెలిసింది.

2. ఆ వాయించింది చిన్న వయస్సులో ఉన్న అమ్మాయిలు. యుక్త వయస్సుకు ముందు ఆదేశాలు వర్తించవు. వీరు బుఆస్' యుద్ధంలో పాడిన వీర పాటలను పాడారు.

3. ఆ అమ్మాయిలు పాడిన పాటలు ప్రేమికుల ప్రేమ ఆలాపాలు కావు. బుఆస్ యుద్ధంలోని వీరత్వానికి సంబంధించిన పాటలు. ఈ బుఆస్ యుద్ధం హిజ్రత్ కు మూడు సంవత్సరాల ముందు **ఔస్** మరియు **ఖజ్రజ్** ల మధ్య జరిగింది.

4. అది పండుగ రోజు, అది ముస్లిముల సంతోషకరమైన దినం. పిల్లలు ఇంట్లో డప్పు వాయిస్తూ పాడటం వేరు. సంగీతం, పాటలు, నృత్యం వేరు.

5. అబూ బకర్ (ర) వారించగానే 'ఆయి'షహ్ (ర) వారిని వెళ్ళిపోమని సైగచేశారు.ఈ 'హదీసు'లో నేను వారిని వెళ్ళి పోమని సైగచేసాను, వారిద్దరూ వెంటనే వెళ్ళి పోయారు.

6. పిల్లలు, అమ్మాయిలు వాయించుకొనే దాన్ని సంగీత వాయిద్యాలుగా భావించడం సరికాదు. దఫ్ అంటే సంగీత పరికరాలు కావు.

7. ప్రవక్త (స) పిల్లల పాటలను వినలేదు, ప్రోత్సహించలేదు, ప్రాధాన్యత ఇవ్వనూ లేదు. ముఖం త్రిప్పుకొని, వస్త్రం కప్పుకొని పరుండిపోయారు. అది పండుగ రోజు, చిన్న పిల్లలు, కవిత్వం కూడా చెడ్డదికాదు.

8.ఈ 'హదీసు'లోనే ఇలా ఉంది, జహ్రీ ఉల్లేఖనలో కూడా ఉంది, అబూ బకర్ (ర) రాగానే 'ఆయి'షహ్ (ర)ను వేరుగా కోప్పడ్డారు, అమ్మాయిలను కూడా వేరుగా వారించారు. ఒక వేళ ఇది ఆరాధన అయితే, ఆరాధన నుండి వారించడం జరుగు తుందా?

9. డప్పులు వాయించడం నిషిద్ధం అయినా, చిన్నపిల్లలు ఏదో ఆడుకుంటున్నారని వారిని ప్రవక్త (స) వదలి వేశారు. అబూ బకర్ ను కేవలం వారిని వదలివేయి అని మాత్రమే అన్నారు. పండుగ రోజు కారణంగా వారిని కోప్పడవద్దని ఆపివేసారు. అయితే పవక్త (స) పాటలు వినాలని కోరలేదు, పాడమని చెప్పలేదు, అప్పటికప్పుడే ఆ అమ్మాయిలు అక్కడి నుండి వెళ్ళిపోయారు.

10. ప్రవక్త(స) ముందు జరిగింది. ఇప్పుడు జరిగితే, అంటే పాటలు రాని పెద్ద చిన్న అమ్మాయిలు, స్నేహితురాళ్ళు పండుగ సందర్భంగా కలుసుకున్నప్పుడు ఆడు కుంటారు, పాడుకుంటారు, కవిత్వం వినిపిస్తారు. దీన్ని నృత్యం, వాయిద్యాలతో పోల్చడం సరికాదు.

11. ప్రవక్త (స) సంగీతవాయిద్యాలను వారించిన తర్వాత అనుచరులు ఎటువంటి వాయిద్యం అయినా దాన్ని తప్పుగా భావించే వారు. అందువల్లే పాటలు పాడటానికి కారణం పండుగ దినమని, అబూ బకర్ ను వారించవద్దని చెప్పారు.
12. అబూబకర్ (ర)కు సంగీతవాయిద్యాలు నిషిద్ధం అని తెలుసు కాబట్టి, విన్న వెంటనే ఆగ్రహం చెంది 'ఆయి'షహ్ (ర)ను, అమ్మాయిలను వారించారు.
13. ప్రవక్త (స) అబూ బకర్ (ర) ను 'తప్పు పలికావు' అని అన లేదు. అంటే సమయం సందర్భాన్ని బట్టి ప్రవక్త (స) మౌనం వహించారు. అమ్మాయిలను వారించలేదు. ఎందుకంటే పండుగ సందర్భంగా ఇంట్లో పిల్లలు పాటలు పాడి వాయించుకోవటం వేరు.
14. ఈ అమ్మాయిలు వృత్తి రీత్యా పాడే స్త్రీలు కారు. చిన్న పిల్లలు పండుగ సంతోషంలో పాడుకున్నారు. పిల్లలు కవిత్వం చదవడం, గాయకులు పాడటం ఒకటవుతుందా? ఎంత మాత్రం కాదు.
15. 'ఆయి'షహ్ (ర) కూడా నృత్యగానాలకు వ్యతిరేకమే. అయితే చిన్నపిల్లలు సంతోషంగా పండుగ సమయంలో పాడు కుంటే అది ఏమాత్రం అభ్యంతరం కాదు.
16. డప్పుకు సంగీత పరికరాలకు ఎటువంటి సంబంధం లేదు.
17. 'ఆయి'షహ్ (ర) సైగచేసి వారిని పంపివేశారు. ప్రవక్త (స) ఎందుకు పంపించావు అని అడగలేదు. అది మంచిపని అయితే, అడిగేవారు.
18. సంగీతం, పాటలు పాడేవారు, సంగీతం వాయించేవారు అన్నీ నిషిద్ధం. ప్రవక్త (స) ప్రవచనం, "పాటలు, గీతాలు, పాటలు పాడేవారిని, సంగీతం వాయించేవారిని విక్రయించటం నిషిద్ధం.
19. పాటలు, సంగీతపరికరాలను కొనటం నిషిద్ధం.
20. ఇస్లామ్‌లో ఆటపాటలు, సంగీతాలకు ఎంత మాత్రం అనుమతి లేదు. 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ పిల్లనగ్రోవి శబ్దంవిని చెవుల్లోవ్రేళ్ళు పెట్టుకున్నారు. దాని శబ్దం రానంత దూరం వెళ్ళి పోయారు. ఇంకా ప్రవక్త (స) కూడా ఒకసారి పిల్లనగ్రోవి శబ్దం విని, ఈ విధంగా చేసారని అన్నారు. (తల్‌బీసు ఇబ్లీసు)

ఒకవేళ డప్పులు వినడం ధర్మసమ్మతం అయితే ప్రవక్త(స) చెవులెందుకు మూసుకుంటారు. దీనివల్ల సంగీతం, వాయిద్యం, తబలా అన్నీ నిషిద్ధం అని తెలిసింది. ఇంకా వివరాలు ఇగాసతుల్లిహియన్, మరియు తల్బీస్ ఇబ్లీస్ లో చూడండి. వాస్తవం అల్లాహ్ కే తెలుసు.

1433 [8] (صحيح) (451/1)

وَعَنْ أَنَسٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم لَا يَغْدُوْ يَوْمَ الْفِطْرِ حَتَّى يَأْكُلَ تَمَرَاتٍ وَيَأْكُلُهُنَّ وِتْرًا. رَوَاهُ الْبُخَارِيُّ.

1433. (8) [1/451-దృఢం]

అనస్ (ర) కథనం: "ప్రవక్త (స) ఈదుల్ ఫిత్ర్ నాడు పండుగ నమాజుకు ముందు బేసి ఖర్జూరాలు తిని వెళ్ళే వారు." [400] (బు'ఖారీ)

1434 [9] (صحيح) (451/1)

وَعَنْ جَابِرٍ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم إِذَا كَانَ يَوْمُ عِيْدٍ خَالَفَ الطَّرِيْقَ. رَوَاهُ الْبُخَارِيُّ.

1434. (9) [1/451-దృఢం]

అనస్ (ర) కథనం :ప్రవక్త (స) పండుగల్లో ఒక దారి గుండా వెళ్ళి, మరో దారి గుండా వచ్చే వారు. [401] (బు'ఖారీ)

1435 [10] (متفق عليه) (451/1)

وَعَنِ الْبَرَاءِ قَالَ: خَطَبَنَا النَّبِيُّ صلى الله عليه وسلم يَوْمَ النَّحْرِ فَقَالَ: "إِنَّ أَوَّلَ مَا نَبْدَأُ بِهِ فِيْ يَوْمِنَا هَذَا أَنْ نُصَلِّيَ ثُمَّ نَرْجِعَ فَنَنْحَرَ. فَمَنْ فَعَلَ ذَلِكَ فَقَدْ أَصَابَ سُنَّتَنَا وَمَنْ ذَبَحَ قَبْلَ أَنْ نُصَلِّيَ فَإِنَّمَا هُوَ شَاةُ لَحْمٍ عَجَّلَهُ لِأَهْلِهِ لَيْسَ مِنَ النُّسُكِ فِيْ شَيْءٍ".

1435. (10) [1/451-ఏకీభవితం]

బరా' (ర) కథనం: **యౌమున్న'హ్ర్** అంటే 10వ తేదీ 'ఈదుల్ అ'ద్హా నాడు ప్రవక్త (స) మాకు 'ఖు'త్బా ఇచ్చారు. అందులో, "ఈ రోజు అన్నిటికంటే ముందు మన పని ఈదుల్ అ'ద్హా నమా'జు చదవటం, ఆ

400) వివరణ-1433: ఈదుల్-ఫి'త్ర్‌లో నమా'జుకు ముందు ఒకటి లేక మూడు లేదా ఐదు ఖర్జూరాలు తిని 'ఈద్‌గాహ్ వెళ్ళేవారు. 'ఈదుల్ అ'ద్హాలో నమా'జు తర్వాతనే తినేవారు. ఇది ప్రవక్త (స) సాంప్రదాయం. ఖర్జూరాలు లేకుంటే ఏదైనాతీపి తిని వెళ్ళాలి.

401) వివరణ-1434: అంటే వెళ్ళినప్పుడు ఒక మార్గం ద్వారా, వచ్చినప్పుడు మరో మార్గం ద్వారా వచ్చే వారు. తీర్పుదినం నాడు ఈ రెండు మార్గాలూ సాక్ష్యం ఇవ్వాలని, దీని ద్వారా ఇస్లామ్ చిహ్నాలను బహిర్గతం చేయడం కూడా అవసరమే.

తరువాత తిరిగి వెళ్ళి ఖుర్‌బానీ ఇవ్వటం. ఇలా చేసిన వారు మా సాంప్రదాయాన్ని అనుసరించినట్లే, నమా'జుకు ముందు ఖుర్‌బానీ ఇచ్చిన వారు ఖుర్‌బానీ ఇవ్వనట్లే. అది భార్యా బిడ్డలకు తినిపించటానికి జ'బహ్ చేసినట్లవుతుంది. దీనికి ఖుర్‌బానీకి ఎటువంటి సంబంధం లేదు." [402] (బు'ఖారీ, ముస్లిమ్)

1436 [11] (متفق عليه) (451/1)

وَعَنْ جُنْدُبِ بْنِ عَبْدِ اللهِ الْبَجَلِّيِ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ ذَبَحَ قَبْلَ الصَّلَاةِ فَلْيَذْبَحْ مَكَانَهَا أُخْرَى وَمَنْ لَمْ يَذْبَحْ حَتَّى صَلَّيْنَا فَلْيَذْبَحْ عَلَى اسْمِ اللهِ".

1436. (11) [1/451-ఏకీభవితం]

జున్‌దుబ్ బిన్ 'అబ్దుల్లాహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నమా'జుకు ముందు జ'బ'హ్ చేసిన వారు దాని స్థానంలో మరో జంతువును జ'బ'హ్ చేయాలి. మేము నమా'జు చదివే వరకు జ'బ'హ్ చేయని వారు నమా'జు తరువాత అల్లాహ్(త) పేరుపై జబ'హ్ చేయాలి." (బు'ఖారీ, ముస్లిమ్)

1437 [12] (متفق عليه) (452/1)

وَعَنِ الْبَرَاءِ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ ذَبَحَ قَبْلَ الصَّلَاةِ فَإِنَّمَا يَذْبَحُ لِنَفْسِهِ وَمَنْ ذَبَحَ بَعْدَ الصَّلَاةِ فَقَدْ تَمَّ نُسُكُهُ وَأَصَابَ سُنَّةَ الْمُسْلِمِيْنَ".

1437. (12) [1/452-ఏకీభవితం]

బరా' (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నమా'జుకు ముందు జ'బ'హ్ చేసిన వారు తమకోసం జ'బ'హ్ చేసినట్టే, నమా'జు తర్వాత జ'బ'హ్ చేసిన వారు తన ఖుర్బానీ ఇచ్చినట్టు, ముస్లిముల పద్ధతి ప్రకారం ఆచరించినట్టు." (బు'ఖారీ, ముస్లిమ్)

1438 [13] (صحيح) (452/1)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَذْبَحُ وَيَنْحَرُ بِالْمُصَلَّى. رَوَاهُ الْبُخَارِيُّ.

1438. (13) [1/452-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) 'ఈద్గాహ్‌లో జ'బ'హ్ చేసే వారు, ఒంటెలను న'హర్ చేసే వారు. [403] (బు'ఖారీ)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1439 [14] (صحيح) (452/1)

عَنْ أَنَسٍ قَالَ: قَدِمَ النَّبِيُّ صلى الله عليه وسلم الْمَدِيْنَةَ وَلَهُمْ يَوْمَانِ يَلْعَبُوْنَ فِيْهِمَا. فَقَالَ: "مَا هَذَانِ الْيَوْمَانِ؟" قَالُوْا: كُنَّا نَلْعَبُ فِيْهِمَا فِيْ الْجَاهِلِيَّةِ". فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "قَدْ أَبْدَلَكُمُ اللهُ بِهِمَا خَيْرًا مِّنْهُمَا: يَوْمَ الْأَضْحَى وَيَوْمَ الْفِطْرِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1439. (14) [1/452-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) మదీనహ్ వచ్చినప్పుడు మదీనహ్ వారు రెండు పండుగలు జరుపుకునే వారు. వాటిలో వారు సంతోషం, ఉత్సాహం తెలుపుకునే వారు. ప్రవక్త (స) ఈ 2 రోజులు ఏమిటని అడిగారు. దానికి వారు అజ్ఞాన కాలం నుండి మేము ఈ రెండు దినాల్లో పండుగ జరుపుకుంటున్నాం. 'ఒకటి **నౌరో'జ్,** రెండవది **మహర్ జాన్'** అని అన్నారు. అప్పుడు ప్రవక్త (స) 'ఈ రెండు దినాలకు బదులుగా అల్లాహ్ మీకు రెండు ఉత్తమ దినాలను ప్రసాదించాడు. ఒకటి ఈదుల్ అ'ద్హా, రెండవది 'ఈదుల్ ఫి'త్ర్' అని అన్నారు. [404] (అబూ దావూద్)

---

402) వివరణ-1435: అంటే ఈదుల్ అ'ద్హా రోజు ముందు నమా'జు చదవాలి. ఆ తరువాత ఖుర్‌బానీ చేయాలి. ఇదే ప్రవక్త సాంప్రదాయం. ఎవరైనా నమా'జుకు ముందు ఖుర్‌బానీ చేస్తే, అతనికి ఖుర్‌బానీ పుణ్యం లభించదు. దానికి బదులు మరో జంతువును ఖుర్‌బానీ చేయాలి. ప్రవక్త (స) అనుచ రుల్లోని ఒకరు ఇలాగే చేశారు. ఎవరైనా ఇలా చేస్తే వారి ఖుర్‌బానీ అవదు.

403) వివరణ-1438: అంటే ఇస్లామీయ ప్రాంతంలో ఎవరికీ అభ్యంతరం లేకపోతే 'ఈద్గాహ్‌లో ఖుర్‌బానీ చేయడం అభిలషణీయం. ఆవు, గేదె, మేక, గొర్రె, పొట్టేలు జ'బ'హ్ చేయాలి మరియు ఒంటెలను నహర్ చేయాలి. అంటే ఒంటెను నిలబెట్టి దాని గుండెలో బల్లెం పొడవాలి. దీన్ని **న'హర్** అంటారు. ఒకవేళ ఇది కష్టం అనుకుంటే జ'బ'హ్ చేయాలి.

404) వివరణ-1439: ముస్లిములకు రెండేపండుదినాలు. 1. 'ఈదుల్ ఫి'త్ర్, 2. 'ఈదుల్ అ'ద్హా. ఇంతకన్నా ఎక్కువ పండుగలు జరుపుకోవటం ఇస్లామ్‌కు వ్యతిరేకం.

1440 [15] (صحيح) (452/1)

وَعَنْ بُرَيْدَةَ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم لَا يَخْرُجُ يَوْمَ الْفِطْرِ حَتَّى يَطْعَمَ وَلَا يَطْعَمُ يَوْمَ الْأَضْحَى حَتَّى يُصَلِّيَ. رَوَاهُ التِّرْمِذِيُّ وَابْنُ مَاجَهُ وَالدَّارِمِيُّ.

1440. (15) [1/452-దృఢం]

బురైదహ్ (ర) కథనం: ప్రవక్త (స) 'ఈదుల్ ఫి'త్ర్‌లో అల్పాహారం చేసి వెళ్ళేవారు, మరియు 'ఈదుల్ అ'ద్హాలో నమా'జు తర్వాత తినేవారు. (తిర్మిజి', ఇబ్నె మాజహ్, దార్మీ)

1441 [16] (حسن) (452/1)

وَعَنْ كَثِيرِ بْنِ عَبْدِ اللهِ عَنْ أَبِيهِ عَنْ جَدِّهِ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم كَبَّرَ فِي الْعِيدَيْنِ فِي الْأُولَى سَبْعًا قَبْلَ الْقِرَاءَةِ وَفِي الْآخِرَةِ خَمْسًا قَبْلَ الْقِرَاءَةِ. رَوَاهُ التِّرْمِذِيُّ وَابْنُ مَاجَهُ وَالدَّارِمِيُّ.

1441. (16) [1/452-దృఢం]

కసీ'ర్ బిన్ 'అబ్దుల్లాహ్ (ర) తన తండ్రి ద్వారా, అతను తన తాత ద్వారా కథనం: "ప్రవక్త (స) పండుగల నమా'జులో మొదటి రకాతులో **ఖిరా'అత్‌కు ముందు** తక్‌బిరె త'హ్రీమ తరువాత 7 తక్‌బీర్లు పలికేవారు. రెండవ రకాతులో ఖిరాఅత్‌కు ముందు 5 తక్‌బీర్లు పలికేవారు. (తిర్మిజి', ఇబ్నె మాజహ్, దార్మీ)

1442 [17] (ضعيف جدا) (453/1)

وَعَنْ جَعْفَرِ بْنِ مُحَمَّدٍ مُرْسَلًا أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم وَأَبَابَكْرٍ وَعُمَرَ كَبَّرُوا فِي الْعِيدَيْنِ وَالِاسْتِسْقَاءِ سَبْعًا وَخَمْسًا وَصَلَّوْا قَبْلَ الْخُطْبَةِ وَجَهَرُوا بِالْقِرَاءَةِ. رَوَاهُ الشَّافِعِيُّ.

1442. (17) [1/453-అతి బలహీనం]

జాఫర్ బిన్ ము'హమ్మద్ (ర) కథనం: ప్రవక్త (స), అబూ బకర్ (ర), 'ఉమర్ (ర) 'ఈదైన్ మరియు ఇస్తిస్ఖా' నమా'జులో మొదటి రకాతులో 7 తక్‌బీర్లు, రెండవ రకాతు లో 5 తక్‌బీర్లు పలికేవారు. **ఖుత్బాకు ముందు నమా'జు చదివే వారు.** బిగ్గరగా ఖిరా'అత్ చేసేవారు. (షాఫయీ)

1443 [18] (ضعيف) (453/1)

وَعَنْ سَعِيدِ بْنِ الْعَاصِ قَالَ: سَأَلْتُ أَبَا مُوسَى وَحُذَيْفَةَ: كَيْفَ كَانَ رَسُولُ اللهِ صلى الله عليه وسلم يُكَبِّرُ فِي الْأَضْحَى وَالْفِطْرِ؟ فَقَالَ أَبُو مُوسَى: كَانَ يُكَبِّرُ أَرْبَعًا تَكْبِيرَهُ عَلَى الْجَنَائِزِ. فَقَالَ حُذَيْفَةُ: صَدَقَ. رَوَاهُ أَبُو دَاوُدَ.

1443. (18) [1/453-బలహీనం]

స'యీద్ బిన్ 'ఆస్ (ర) కథనం: నేను అబూ మూసాను, 'హుజై'ఫను, ప్రవక్త (స) 'ఈదుల్ అ'ద్హా మరియు 'ఈదుల్ ఫి'త్ర్‌లో ఎన్ని తక్‌బీర్లు పలికే వారని అడిగాను. దానికి అబూ మూసా (ర) ప్రవక్త (స) 4 తక్‌బీర్లు అంటే జనా'జహ్ నమా'జులో పలికినట్లు పలికేవారని అన్నారు. హుజై'ఫా (ర) 'అబూ మూసా నిజం చెప్పారు' అని అన్నారు.[405] (అబూ దావూద్)

1444 [19] (ضعيف) (453/1)

وَعَنِ الْبَرَاءِ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم نُوِّلَ يَوْمَ الْعِيدِ قَوْسًا فَخَطَبَ عَلَيْهِ. رَوَاهُ أَبُو دَاوُدَ.

1444. (19) [1/453-బలహీనం]

బరా' (ర) కథనం: పండుగ రోజు ప్రవక్త (స)కు ఒక విల్లు ఇవ్వబడేది. దాని సహాయంతో ప్రవక్త (స) ఖుత్బా ఇచ్చేవారు. (అబూ దావూద్)

1445 [20] (ضعيف) (453/1)

وَعَنْ عَطَاءٍ مُرْسَلًا أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم كَانَ إِذَا خَطَبَ يَعْتَمِدُ عَلَى عَنَزَتِهِ اعْتِمَادًا. رَوَاهُ الشَّافِعِيُّ.

1445. (20) [1/453-బలహీనం]

'అ'తా కథనం: ప్రవక్త (స) 'ఖు'త్బా ఇచ్చినపుడు తన బల్లెం సహాయంతో నిలబడేవారు.[406] (షాఫ'యీ)

1446 [21] (صحيح) (454/1)

---

405) వివరణ-1443: పండితులు ఈ 'హదీసు' మౌఖూఫ్ అని, బలహీనమైనదని, ఇంతకు ముందు 'హదీసు' ప్రామాణిక మైనదని పేర్కొన్నారు.

406) వివరణ-1445: అంటే రెండు ఉల్లేఖనాల్లో ఒకే విషయం ఉంది. ప్రవక్త (స) 'ఖు'త్బా ఇచ్చినపుడు చేతి కర్ర సహాయంతో నిలబడేవారు. ఒకవేళ కర్ర దొరకని సమయంలో బల్లెం లేదా విల్లు సహాయంతో 'ఖు'త్బా ఇచ్చేవారు.

وَعَنْ جَابِرٍ قَالَ: شَهِدْتُّ الصَّلَاةَ مَعَ النَّبِيِّ صلى الله عليه وسلم فِيْ يَوْمِ عِيْدٍ فَبَدَأَ بِالصَّلَاةِ قَبْلَ الْخُطْبَةِ بِغَيْرِ أَذَانٍ وَلَا إِقَامَةٍ فَلَمَّا قَضَى الصَّلَاةَ قَامَ مُتَّكِئًا عَلَى بِلَالٍ فَحَمِدَ اللهَ وَأَثْنَى عَلَيْهِ وَوَعَظَ النَّاسَ وَذَكَّرَهُمْ وَحَثَّهُمْ عَلَى طَاعَتِهِ. ثُمَّ قَالَ: وَمَضَى إِلَى النِّسَاءِ وَمَعَهُ بِلَالٌ فَأَمَرَهُنَّ بِتَقْوَى اللهِ وَوَعَظَهُنَّ وَذَكَّرَهُنَّ. رَوَاهُ النَّسَائِيُّ.

1446. (21) [1/454-దృఢం]

జాబిర్ (ర) కథనం: పండుగ రోజు నేను ప్రవక్త (స)తో కలసి నమా'జు చదివాను. ప్రవక్త (స) అజా'న్, ఇఖామత్ లు లేకుండా 'ఖు'త్బా కంటే ముందు నమా'జు ప్రారంభించారు. నమా'జు పూర్తయిన తర్వాత బిలాల్ (ర) సహాయంతో నిలబడ్డారు. అనంతరం అల్లాహ్(త)ను స్తుతించి, స్తోత్రాలను పఠించి, ప్రజలకు హితబోధ చేశారు. పాప కార్యాల గురించి, పుణ్యకార్యాల గురించి పేర్కొన్నారు. దైవ విధేయత పట్ల ప్రోత్సహించారు. ఆ తరువాత స్త్రీలు ఉన్న చోటికి వెళ్ళారు. ప్రవక్త (స) వెంట బిలాల్ కూడా ఉన్నారు. స్త్రీలకు దైవభీతి, దైవభక్తి గురించి ఆదేశించారు. హితబోధ చేశారు. సత్కార్యాలు చేయాలని ప్రోత్సహించారు. (నసాయి')

1447 [22] (صحيح) (454/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم إِذَا خَرَجَ يَوْمَ الْعِيْدِ فِيْ طَرِيْقٍ رَّجَعَ فِيْ غَيْرِهِ. رَوَاهُ التِّرْمِذِيُّ وَّالدَّارِمِيُّ.

1447. (22) [1/454-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) 'ఈద్గాహ్ వెళ్ళు నపుడు ఒక మార్గం ద్వారా, తిరిగి వచ్చు నపుడు మరో మార్గం ద్వారా వచ్చేవారు. (తిర్మిజ', దార్మీ)

1448 [23] (ضعيف) (454/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ أَنَّهُ أَصَابَهُمْ مَّطَرٌ فِيْ يَوْمِ عِيْدٍ فَصَلَّى بِهِمُ النَّبِيُّ صلى الله عليه وسلم صَلَاةَ الْعِيْدِ فِيْ الْمَسْجِدِ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهُ.

1448. (23) [1/454-బలహీనం]

అబూ హురైరహ్ (ర) కథనం: పండుగనాడు వర్షం పడింది. ప్రవక్త (స) పండుగ నమా'జు మస్జిద్‌లో చదివించారు. [407] (అబూ దావూద్, ఇబ్నె మాజహ్)

1449 [24] (ضعيف) (454/1)

وَعَنْ أَبِي الْحُوَيْرِثِ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم كَتَبَ إِلَى عَمْرِو بْنِ حَزْمٍ وَّهُوَ بِنَجْرَانَ عَجِّلِ الْأَضْحَى وَأَخِّرِ الْفِطْرَ وَذَكِّرِ النَّاسَ. رَوَاهُ الشَّافِعِيُّ.

1449. (24) [1/454-బలహీనం]

అబుల్ 'హువైరిస్' (ర) కథనం: ప్రవక్త (స) 'ఉమర్ బిన్ 'హ'జ్మ్ వద్దకు ఇలా ఉత్తరం వ్రాశారు. అప్పుడతను నజ్‌రాన్ పట్టణంలో ఉన్నారు. " 'ఈదుల్ అ'ద్హా నమా'జు త్వరగా చదువుకోండి, 'ఈదుల్ ఫి'త్ర్ నమా'జు ఆలస్యంగా చదువుకోండి. ఇంకా ప్రజలకు హితబోధ చేయండి." [408] (షాఫ'యీ)

1450 [25] (صحيح) (455/1)

وَعَنْ أَبِيْ عُمَيْرِ بْنِ أَنَسٍ عَنْ عُمُوْمَةٍ لَهُ مِنْ أَصْحَابِ النَّبِيِّ صلى الله عليه وسلم: أَنَّ رَكْبًا جَاءُوْا إِلَى النَّبِيِّ صلى الله عليه وسلم يَشْهَدُوْنَ أَنَّهُمْ رَأَوُا الْهِلَالَ بِالْأَمْسِ فَأَمَرَهُمْ أَنْ يُّفْطِرُوْا وَإِذَا أَصْبَحُوْا أَنْ يَّغْدُوْا إِلَى مُصَلَّاهُمْ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ.

1450. (25) [1/455-దృఢం]

అబూ 'ఉమైర్ బిన్ అనస్ (ర) తన పినతండ్రి ద్వారా కథనం: వాళ్ళు ప్రవక్త (స) అనుచరుల్లో ఒకరు. "ఒక బృందం ప్రవక్త (స) వద్దకు వచ్చి, నిన్న

---

407) వివరణ-1448: 'ఈదైన్ నమా'జులు మైదానాల్లో, చదవడం అభిలషణీయం. కాని వర్షం మొదలైన కారణాల వల్లమస్జిద్‌లో చదవవచ్చును.

408) వివరణ-1449: **నజ్‌రాన్** స'వూదీ 'అరేబియాలో ఒక పట్టణం పేరు. ప్రవక్త (స) 'ఉమర్ బిన్ 'హ'జ్మ్‌కు అక్కడి గవర్నర్‌గా నియమించారు. అతనికి కొన్ని ఆదేశాలు వ్రాసి పంపారు. ఆ ఆదేశాల్లో, ' 'ఈదుల్ అ'ద్హా నమా'జు త్వరగా చదివించు, దాని వల్ల ప్రజలు ఖుర్‌బానీ సులువుగా చేయగలుగుతారు. 'ఈదుల్ ఫి'త్ర్ నమా'జు ఆలస్యంచేసి చదవు, దానివల్ల ప్రజలు నమా'జుకు ముందు సదఖహ్ ఫి'త్ర్, దానధర్మాలు చేయగలుగు తారు,' అని కూడా ఉన్నాయి.

మేము చంద్రుణ్ణి చూసామని సాక్ష్యం ఇచ్చారు. అప్పుడు ప్రవక్త (స) ప్రజలకు ఉపవాసం విరమించమని, రేపు పండుగ నమా'జు చదవడానికి వెళదామని చెప్పారు." [409] (అబూ దావూద్, నసాయి')

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

1451 [26] (صحيح) (455/1)

عَنِ ابْنِ جُرَيْجٍ قَالَ: أَخْبَرَنِيْ عَطَاءٌ عَنِ ابْنِ عَبَّاسٍ وَجَابِرِ بْنِ عَبْدِ اللهِ قَالَا: لَمْ يَكُنْ يُؤَذَّنُ يَوْمَ الْفِطْرِ وَلَا يَوْمَ الْأَضْحَى ثُمَّ سَأَلْتُهُ يَعْنِيْ عَطَاءً بَعْدَ حِيْنٍ عَنْ ذَلِكَ فَأَخْبَرَنِيْ قَالَ: أَخْبَرَنِيْ جَابِرُ بْنُ عَبْدِ اللهِ أَنْ لَّا أَذَانَ لِلصَّلَاةِ يَوْمَ الْفِطْرِ حِيْنَ يَخْرُجُ الْإِمَامُ وَلَا بَعْدَ مَا يَخْرُجُ وَلَا إِقَامَةَ وَلَا نِدَاءً وَلَا شَيْءَ لَا نِدَاءَ يَوْمَئِذٍ وَّلَا إِقَامَةَ. رَوَاهُ مُسْلِمٌ.

1451. (26) [1/455-దృఢం]

ఇబ్నె జురైజ్ (ర) కథనం: 'అ'తా ఇబ్నె 'అబ్బాస్ మరియు జాబిర్ బిన్ 'అబ్దుల్లాహ్ ద్వారా కథనం: "పండుగ నమా'జుల్లో అజా'న్ ఇవ్వబడేది కాదు," అని వారిద్దరూ అన్నారు. కొన్ని రోజుల తర్వాత వారిద్దరిని దీన్ని గురించే అడగటం జరిగింది. దానికి వారు జాబిర్ బిన్ 'అబ్దుల్లాహ్ మాకు, " 'ఈదుల్ ఫి'త్ర్‌లో ఇమాము వచ్చినపుడు అజా'న్ ఇవ్వరాదని, ఇఖామత్ ఇవ్వరాదని, ఇంకా ఇమాము వచ్చిన తర్వాత తక్‌బీర్లు గాని ఇఖామత్ గాని ఏదీ లేదని చెప్పారని," అన్నారు. (ముస్లిమ్)

1452 [27] (صحيح) (455/1)

وَعَنْ أَبِيْ سَعِيْدٍ الْخُدْرِيِّ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم كَانَ يَخْرُجُ يَوْمَ الْأَضْحَى وَيَوْمَ الْفِطْرِ فَيَبْدَأُ بِالصَّلَاةِ فَإِذَا صَلَّى صَلَاتِهُ قَامَ فَأَقْبَلَ عَلَى النَّاسِ وَهُمْ جُلُوْسٌ فِيْ مُصَلَّاهُمْ فَإِنْ كَانَتْ لَهُ حَاجَةٌ بِبَعْثٍ ذَكَرَهُ لِلنَّاسِ أَوْ كَانَتْ لَهُ حَاجَةٌ بِغَيْرِ ذَلِكَ أَمَرَهُمْ بِهَا وَكَانَ يَقُوْلُ: "تَصَدَّقُوْا تَصَدَّقُوْا تَصَدَّقُوْا". وَكَانَ أَكْثَرُ مَنْ يَّتَصَدَّقُ النِّسَاءَ ثُمَّ يَنْصَرِفُ فَلَمْ يَزَلْ كَذَلِكَ حَتَّى كَانَ مَرْوَانُ ابْنُ الْحَكَمِ فَخَرَجْتُ مُخَاصِرًا مَّرْوَانَ حَتَّى أَتَيْنَا الْمُصَلَّى فَإِذَا كَثِيْرُ بْنُ الصَّلْتِ قَدْ بَنَى مِنْبَرًا مِّنْ طِيْنٍ وَّلَبِنٍ فَإِذَا مَرْوَانُ يُنَازِعُنِيْ يَدَهُ كَأَنَّهُ يَجُرُّنِيْ نَحْوَ الْمِنْبَرِ وَأَنَا أَجُرُّهُ نَحْوَ الصَّلَاةِ فَلَمَّا رَأَيْتُ ذَلِكَ مِنْهُ قُلْتُ: أَيْنَ الْاِبْتِدَاءُ بِالصَّلَاةِ؟ فَقَالَ: لَا يَا أَبَا سَعِيْدٍ قَدْ تَرَكَ مَا تَعْلَمُ قُلْتُ: كَلَّا وَالَّذِيْ نَفْسِيْ بِيَدِهِ لَا تَأْتُوْنَ بِخَيْرٍ مِّمَّا أَعْلَمُ ثَلَاثَ مِرَارٍ ثُمَّ انْصَرَفَ. رَوَاهُ مُسْلِمٌ.

1452. (27) [1/455-దృఢం]

అబూ 'సయీద్ 'ఖుద్రీ (ర) కథనం: "ప్రవక్త (స) 'ఈదుల్ అ'ద్హా, 'ఈదుల్ ఫి'త్ర్‌లో 'ఈద్గాహ్ వచ్చిన తరువాత అన్నిటి కంటే ముందు నమా'జు చదివించారు. నమా'జు ముగించిన తరువాత ప్రజల వైపు తిరిగి ఖు'త్బాహ్ ఇచ్చారు. ప్రజలు తమ స్థానంలో కూర్చొని ఉంటారు. 'ఖు'త్బాహ్ తరువాత సైన్యాన్ని ఎక్కడికైనా పంపవలసి ఉంటే, ప్రజలకు తెలియ పరుస్తారు. ఏదైనా విషయం ఉంటే ఆదేశిస్తారు. తన ఉపదేశంలో దానధర్మాలు చేయమని ప్రత్యేకంగా సూచిస్తారు. దానధర్మాలు చేయటంలో స్త్రీలు చురుగ్గా పాల్గొంటారు. ఆ తరువాత ప్రవక్త (స) ఇంటికి తిరిగి వస్తారు. ప్రతి సంవత్సరం ఈ విధంగానే జరుగుతూ ఉండేది.

మర్వాన్ బిన్ హకమ్ చక్రవర్తి అయిన తరువాత మర్వాన్ చేతిలో చేయివేసి స్నేహపూర్వకంగా పండుగ నమా'జు కోసం బయలుదేరాను. మేము 'ఈద్గాహ్ చేరుకున్నాము. అక్కడ కసీర్ బిన్ సల్త్ పచ్చి ఇటుకలు మరియు మట్టితో మెంబరు తయారు చేసి ఉంచారు. మర్వాన్ నా చేతిని పట్టుకొని తనవైపు లాగాడు. మెంబరువైపు లాగినట్టు అనిపించింది. అంటే అతడు ముందు 'ఖు'త్బా ఇవ్వాలని అనుకుంటున్నాడు. నేనతన్ని నమా'జు వైపుకు లాగుతున్నాను. అంటే ముందు నమా'జు

---

409) వివరణ-1450: అంటే 30 రోజు సాయంత్రం మదీనహ్ వాళ్ళకు నెలవంక కనబడలేదు.అందువల్ల 30వ రోజు ఉదయం ప్రజలు ఉపవాసం పాటించారు. సూర్యుడు వాలిన తర్వాత బయటనుండి ఒక బృందం వచ్చి నిన్న సాయంత్రం మేము నెలవంకను చూశామని సాక్ష్యం ఇచ్చారు. అప్పుడు ప్రవక్త (స) 'ఉపవాసం విరమించండి, రేపు పండుగ నమా'జు చదువుదాము,' అని అన్నారు.

చదువు, ఆ తరువాత 'ఖు'త్బాహ్ ఇవ్వు. అతడు 'నమా'జు చదివే ఆ సాంప్రదాయం ఎక్కడికు పోయింది,' అని అన్నాడు. దానికి మర్వాన్, 'ఆ అలవాటు వదలివేసాము. అంటే ముందు నమా'జ్ చదివే అలవాటు ఉండేది. ఇప్పుడు ఆపద్ధతి లేదు. ఇప్పుడు ముందు 'ఖు'త్బాహ్ ఇవ్వబడుతుంది, ఆ తరువాత నమా'జు చదువబడుతుంది,' అని అన్నాడు. దానికి నేను అల్లాహ్ సాక్షి! ప్రవక్త సాంప్రదాయానికి వ్యతిరేకంగా చేస్తే నీకు ఏమాత్రం మేలు జరుగదు.

ఎందుకంటే ముందు నమా'జు ఆ తరువాత 'ఖు'త్బాహ్ ప్రవక్త (స) సాంప్రదాయం అని పలికి అబూ'సయీద్ తిరిగి వెళ్ళిపోయారు. (ముస్లిమ్)

=====

48 - بَابُ فِي الْأُضْحِيَّةِ

48. ఖుర్బానీ (అ'ద్ హియహ్)

జిల్'హిజ్జహ్ **10** వ తేదీ నుండి **13** వతేదీ వరకు అల్లాహ్‌ను ప్రత్యేకించి జంతువును జిబహ్ చేయటాన్ని ఖుర్బానీ అంటారు. ఈ ఖుర్బానీ స్తోమత ఉన్నవారిపై తప్పనిసరి విధి. కొందరు సున్నతె ము'అక్కదగా భావిస్తారు. హిజ్రత్ తర్వాత 10 సంవత్సరాల వరకు ప్రవక్త (స) మదీనహ్ లో ఉన్నారు. ప్రతి సంవత్సరం ఖుర్బానీ చేస్తూ ఉన్నారు. (తిర్మిజి')

ఇంచుమించు ప్రతి ప్రవక్త ఖుర్బానీ ఇచ్చారు. ఆదమ్ (అ) కుమారులిద్దరూ సత్యాసత్యాల గురించి ఖుర్బానీ ఇచ్చారు. ఇబ్రాహీమ్ (అ) కూడా ఖుర్బానీ ఇచ్చారు. ప్రవక్త (స)కు కూడా, "మీ ప్రభువు కోసం నమా'జు చదవండి, ఖుర్బానీ ఇవ్వండి," అని **ఆదేశం** ఇవ్వబడింది.

ఈ ఖుర్బానీకి చాలా ప్రాధాన్యత ఉంది. ఖుర్బానీ చేయవలసిన జంతువు ఆరోగ్యంగా, బలిసి, లోపాలు లేకుండా ఉండాలి. మేక, గొర్రె, ఆవు, గేదె మొదలైన వాటి ఖుర్బానీ ఇవ్వాలి. ఖుర్బానీ జంతువు కుంటిది, గ్రుడ్డిది, అవిటిది, చెవులు కోయబడి, కన్నాలు చేయబడి ఉండకూడదు. మేక అయితే **ఒక** సంవత్సరం నిండినది, ఆవు, ఎద్దు అయితే **2** సంవత్సరాలు నిండినది ఉండాలి. వివరాలు క్రింద ఉన్నాయి.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1453 [1] (متفق عليه) (457/1)

عَنْ أَنَسٍ قَالَ: ضَحَّى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم بِكَبْشَيْنِ أَمْلَحَيْنِ أَقْرَنَيْنِ ذَبَحَهُمَا بِيَدِهِ وَسَمَّى وَكَبَّرَ قَالَ: رَأَيْتُهُ وَضِعًا قَدَمَهُ عَلَى صِفَاحِهِمَا وَيَقُوْلُ: "بِسْمِ اللهِ وَاللهُ أَكْبَرُ".

1453. (1) [1/457-ఏకీభవితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) 2 కొమ్ములు గల గొర్రెల ఖుర్బానీ చేశారు. ఈ రెంటిని తన చేతులతో జిబహ్ చేశారు. "బిస్మిల్లాహి, అల్లాహు అక్బర్" అని పలికారు. ప్రవక్త (స) తన పాదాన్ని జంతువు బుగ్గలపై ఉంచి, బిస్మిల్లాహి అల్లాహు అక్బర్ అని జ'బ'హ్ చేశారు. [410] (బు'ఖారీ, ముస్లిమ్)

1454 [2] (صحيح) (457/1)

وَعَنْ عَائِشَةَ: أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم أَمَرَ بِكَبْشٍ أَقْرَنَ يَطَأُ فِيْ سَوَادٍ وَّيَبْرُكُ فِيْ سَوَادٍ وَّيَنْظُرُ فِيْ سَوَادٍ فَأُتِيَ بِهِ لِيُضَحِّيَ بِهِ قَالَ: "يَا عَائِشَةُ هَلُمِّي الْمُدْيَةَ". ثُمَّ قَالَ: "اشْحَذِيْهَا بِحَجَرٍ". فَفَعَلَتْ ثُمَّ أَخَذَهَا وَأَخَذَ الْكَبْشَ فَأَضْجَعَهُ ثُمَّ ذَبَحَهُ ثُمَّ قَالَ: "بِسْمِ اللهِ اللّٰهُمَّ تَقَبَّلْ مِنْ مُّحَمَّدٍ وَآلِ مُحَمَّدٍ وَّمِنْ أُمَّةِ مُحَمَّدٍ". ثُمَّ ضَحَّى بِهِ. رَوَاهُ مُسْلِمٌ.

1454. (2) [1/457-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: "ప్రవక్త (స) నల్లని కాళ్ళు, పొట్ట, కళ్ళు, కొమ్ములు గల గొర్రెలు తీసుకురమ్మని ఆదేశించారు. వాటిని తీసుకురావటం జరిగింది. ప్రవక్త

---

410) వివరణ-1453: అంటే బాగా ఆరోగ్యంగా, బలిసి ఉన్న గొర్రెలను ఖుర్బానీ ఇవ్వటం అభిలషణీయం, జ'బ'హ్ చేసేటప్పుడు 'బిస్మిల్లాహ్ అల్లాహుఅక్బర్' అని పలకాలి. వీలైతే ఖుర్బానీ ఇచ్చేవారు జ'బ'హ్ చేయాలి. లేదా అతని తరఫున మరో వ్యక్తి జ'బ'హ్ చేయవచ్చు. ఖుర్బానీ దు'ఆ జ'బ'హ్ చేసే పద్ధతి ముందు పేజీల్లో వస్తుంది.

(స) 'ఆయి'షహ్ (ర)ను, 'నువ్వు కత్తితీసుకొని, దాన్ని బండపై పదును పట్టించు' అని అన్నారు. నేను అలాగే చేశాను. ఆ తరువాత ప్రవక్త (స) కత్తిని తనచేతిలోకి తీసుకున్నారు. గొర్రెను పట్టుకొని పరుండబెట్టారు. ఆ తరువాత, "బిస్మిల్లాహి అల్లాహుమ్మ తఖబ్బల్ మిన్ ము'హమ్మదిన్ వ ఆలి ము'హమ్మదిన్ వమిన్ ఉమ్మతి ము'హమ్మదిన్," పఠించి జిబహ్ చేశారు. అంటే ఖుర్బానీ ఇచ్చారు.[411] (ముస్లిమ్)

1455 [3] (صحيح) (457/1)

وَعَنْ جَابِرٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا تَذْبَحُوْا إِلَّا مُسِنَّةً إِلَّا أَنْ يَّعْسُرَ عَلَيْكُمْ فَتَذْبَحُوْا جَذَعَةً مِّنَ الضَّأْنِ". رَوَاهُ مُسْلِمٌ.

1455. (3) [1/457-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "**ముసన్నహ్** జంతువు ఖుర్బానీ ఇవ్వండి. ఒకవేళ ముసన్న లభించకపోతే గొర్రెలోని **జ'జ్'అహ్** ఖుర్బానీ చేయండి." [412] (ముస్లిమ్)

1456 [4] (متفق عليه) (458/1)

وَعَنْ عُقْبَةَ بْنِ عَامِرٍ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم أَعْطَاهُ غَنَمًا يَّقْسِمُهَا عَلَى صَحَابَتِهِ ضَحَايَا فَبَقِيَ عَتُوْدٌ فَذَكَرَهُ لِرَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فَقَالَ: "ضَحِّ بِهِ أَنْتَ".

وَفِيْ رِوَايَةٍ قُلْتُ: يَا رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم أَصَابَنِيْ جَذَعٌ قَالَ: "ضَحِّ بِهِ".

1456. (4) [1/458-ఏకీభవితం]

ఉఖ్బహ్ బిన్ 'ఆమిర్ (ర) కథనం: ప్రవక్త (స) మేకల మందను నాకు అప్పగించి, వీటిని అనుచరుల్లో పంచివేయి అని ఆదేశించారు. అతను చెప్పినట్టు అందరికీ పంచిపెట్టాను. వాటిలో నుండి ఒక మేకపిల్ల మిగిలింది. దాన్ని గురించి ప్రవక్త (స) కు తెలియపరిచాను. దానికి ప్రవక్త (స), 'నువ్వు దీని ఖుర్బానీ చేసివేయి,' అని అన్నారు.

మరో ఉల్లేఖనలో, "ఓ ప్రవక్తా! ఒక్క మేకపిల్ల మిగిలింది," అని అన్నాను. దానికి ప్రవక్త (స) "నువ్వు దాని ఖుర్బానీ చేయి,' అని అన్నారు," అని ఉంది.[413] (బు'ఖారీ, ముస్లిమ్)

1457 [5] (صحيح) (458/1)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يَذْبَحُ وَيَنْحَرُ بِالْمُصَلَّى. رَوَاهُ الْبُخَارِيُّ.

1457. (5) [1/458-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త(స) 'ఈద్గాహ్ లో జ'బ'హ్ చేసేవారు, ఒంటెలను న'హర్ చేసే వారు. (బు'ఖారీ)

1458 [6] (صحيح) (458/1)

وَعَنْ جَابِرٍ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم قَالَ: "اَلْبَقَرَةُ عَنْ سَبْعَةٍ وَالْجَزُوْرُ عَنْ سَبْعَةٍ". رَوَاهُ مُسْلِمٌ وَأَبُوْ دَاوُدَ وَاللَّفْظُ لَهُ.

1458. (6) [1/458-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఆవు ఏడుగురి తరఫున, ఒంటె ఏడుగురి తరఫున ఖుర్బానీ ఇవ్వవచ్చు. అంటే ఆవు మరియు ఒంటెలో 7గురు పాల్గొనవచ్చు." (ముస్లిమ్, అబూ దావూద్)

1459 [7] (صحيح) (458/1)

وَعَنْ أُمِّ سَلَمَةَ قَالَتْ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا دَخَلَ الْعَشْرُ وَأَرَادَ بَعْضُكُمْ أَنْ يُّضَحِّيَ فَلَا يَمَسُّ مِنْ شَعْرِهِ وَبَشَرِهِ شَيْئًا".

---

411) వివరణ-1454: ఈ 'హదీసు' ద్వారా కూడా బలిసిన గొర్రెల ఖుర్బానీ అభిలషణీయం అని తెలుస్తుంది. జి'బ'హ్ చేసే ముందు కత్తిని పదును పట్టించుకోవాలి. దానివల్ల త్వరగా, మంచిగా జంతువు మెడ తెగుతుంది. జి'బ'హ్ చేసేటప్పుడు, 'బిస్మిల్లాహి అల్లాహు అక్బర్' అని పలికిన తరువాత "అల్లాహుమ్మ తఖబ్బల్ మిన్నీ" లేదా "మిన్ ఫులానిన్" అని పలకాలి. అంటే -- 'ఓ అల్లాహ్, నా తరఫు నుండి, లేదా ఫలానా వ్యక్తి తరఫు నుండి స్వీకరించు. '

412) వివరణ-1455: **జ'జ్'అహ్** అంటే **6** నెలల కంటే ఎక్కువ **1** సంవత్సరం కంటే తక్కువ వయస్సుగల గొర్రె. మేక అయితే సంవత్సరం దాటినదై ఉండాలి. **రెండు పళ్ళు** ఉన్నదై ఉండాలి. ఆవు, ఎద్దు **3**వ సంవత్సరంలో ఉండాలి. ఒంటె ముసన్న **6**వ సంవత్సరంలో ఉండాలి.

413) వివరణ-1456: **'అతూదహ్** అంటే సంవత్సరం నిండని **6** నెలల కంటే అధికంగా ఉన్న జంతువు. ఇంచుమించు **జ'జ్'అహ్, 'అతూదహ్ ఒకటే.**

وَفِيْ رِوَايَةٍ "فَلَا يَأْخُذْنَ شَعْرًا وَلَا يَقْلِمَنَّ ظُفْرًا"

وَفِيْ رِوَايَةٍ "مَّنْ رَأَى هِلَالَ ذِيْ الْحِجَّةِ وَأَرَادَ أَنْ يُّضَحِّيَ فَلَا يَأْخُذْ مِنْ شَعْرِهِ وَلَا مِنْ أَظْفَارِهِ". رَوَاهُ مُسْلِمٌ.

1459. (7) [1/458-దృఢం]

ఉమ్మె సలమహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, జి'ల్ 'హిజ్జహ్ మొదటి పది రోజులు ప్రారంభం అయిన తరువాత, మీలో ఎవరైనా ఖుర్‌బానీ చేయాలను కుంటే అతను తన **వెంట్రుకలను, గోళ్ళను** కత్తిరించరాదు.

మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది, "జిల్'హిజ్జహ్ నెలవంక చూసిన తర్వాత, ఖుర్‌బానీ ఇచ్చే ఉద్దేశం ఉంటే అతడు తన వెంట్రుకలను, గోళ్ళను కత్తిరించరాదు." [414] (ముస్లిమ్)

1460 [8] (صحيح) (458/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا مِنْ أَيَّامٍ الْعَمَلُ الصَّالِحُ فِيْهِنَّ أَحَبُّ إِلَى اللهِ مِنْ هَذِهِ الْأَيَّامِ الْعَشْرَةِ". قَالُوْا: يَا رَسُوْلَ اللهِ وَلَا الْجِهَادُ فِيْ سَبِيْلِ اللهِ؟ قَالَ: "وَلَا الْجِهَادُ فِيْ سَبِيْلِ اللهِ إِلَّا رَجُلٌ خَرَجَ بِنَفْسِهِ وَمَالِهِ فَلَمْ يَرْجِعْ مِنْ ذَلِكَ بِشَيْءٍ". رَوَاهُ الْبُخَارِيُّ.

1460. (8) [1/458-దృఢం]

ఇబ్నె'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) "ఈ పది రోజుల్లో చేసే పుణ్యకార్యాలు అల్లాహ్(త)కు అన్నిటి కంటే ప్రీతికరమైనవి" అని అన్నారు. దానికి ప్రజలు 'అల్లాహ్ (త) మార్గంలో జిహాద్ కంటేనా' అని అన్నారు. దానికి ప్రవక్త (స) అవును, జిహాద్ కూడా కాదు. కాని తన ధన, మాన, ప్రాణాలతో దైవ మార్గం లోకివెళ్ళి తిరిగిరాని వాడు, అంటే వీరమరణం పొందిన వాడు దీనికంటే అధిక పుణ్యం సంపాదిస్తాడు. [415] (బు'ఖారీ)

الْفَصْلُ الثَّانِيْ రెండవ విభాగం

1461 [9] (ضعيف) (459/1)

عَنْ جَابِرٍ قَالَ: ذَبَحَ النَّبِيُّ صلى الله عليه وسلم يَوْمَ الذَّبْحِ كَبْشَيْنِ أَقْرَنَيْنِ أَمْلَحَيْنِ مَوْجُئَيْنِ فَلَمَّا وَجَّهَهُمَا قَالَ: "إِنِّيْ وَجَّهْتُ وَجْهِيَ لِلَّذِيْ فَطَرَ السَّمٰوَاتِ وَالْأَرْضَ عَلَى مِلَّةِ إِبْرَاهِيْمَ حَنِيْفًا وَمَا أَنَا مِنَ الْمُشْرِكِيْنَ. إِنَّ صَلَاتِيْ وَنُسُكِيْ وَمَحْيَايَ وَمَمَاتِيْ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ. لَاشَرِيْكَ لَهُ وَبِذٰلِكَ أُمِرْتُ. وَأَنَا مِنَ الْمُسْلِمِيْنَ. اَللّٰهُمَّ مِنْكَ وَلَكَ عَنْ مُّحَمَّدٍ وَّأُمَّتِهِ بِسْمِ اللهِ وَاللهُ أَكْبَرُ ثُمَّ ذَبَحَ". رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهُ وَالدَّارِمِيُّ.

وَفِيْ رِوَايَةٍ لِّأَحْمَدَ وَأَبِيْ دَاوُدَ وَالتِّرْمِذِيِّ: ذَبَحَ بِيَدِهِ وَقَالَ: "بِسْمِ اللهِ وَاللهُ أَكْبَرُ اَللّٰهُمَّ هٰذَا عَنِّيْ وَعَمَّنْ لَمْ يُضَحِّ مِنْ أُمَّتِيْ".

1461. (9) [1/459-బలహీనం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ఖుర్‌బానీ నాడు రెండు కొమ్ములు తిరిగిన గొర్రెల ఖుర్‌బానీ చేశారు. వాటిని ఖిబ్లావైపు త్రిప్పి జ'బ'హ్ చేసినపుడు ఈ దు'ఆ పఠించారు. "ఇన్నీ వజ్జహ్‌తు వజ్‌హియ లిల్లజీ ఫ'తర స్సమావాతి వల్ అర్'ది, అలా మిల్లతి ఇబ్‌రాహీమ 'హనీఫన్ వమా అనా మినల్ ముష్‌రికీన్. ఇన్న 'సలాతీ వనుసుకీ, వమ'హ్‌యాయ, వ మమాతీ లిల్లాహి రబ్బిల్ 'ఆలమీన్. లాషరీక లహు వ బిజా'లిక ఉమిర్‌తు వ అనా మినల్ ముస్లిమీన్. అల్లాహుమ్మ మిన్‌క వలక అన్ ము'హమ్మదిన్ వ ఉమ్మతిహి, బిస్మిల్లాహి వల్లాహుఅక్బర్." ఆ తరువాత జ'బ'హ్ చేశారు.

"నేను నా ముఖాన్ని అవిశ్వాసి కాని, ఏకత్వంపై ఉండే ఇబ్రాహీమ్ ధర్మంపై ఉంటూ భూమ్యాకాశాల సృష్టికర్తవైపు త్రిప్పుకున్నాను. నిస్సందేహంగా నా నమా'జు, నా ఖుర్‌బానీ, నా జీవితం, నా మరణం అన్నీ సర్వలోకాలకు ప్రభువైన అల్లాహ్ కొరకే. ఆయనకు సాటి ఎవ్వరూ లేరు. నాకు దీన్ని గురించే ఆదేశించడం జరిగింది. ఇంకా నేను ముస్లిమును.

"ఓ అల్లాహ్! ఇది నీవు ప్రసాదించిన వస్తువే. ఇది నీ ప్రీతికొరకే. నీవు దీన్ని ము'హమ్మద్ తరఫున, ము'హమ్మద్ అనుచర సమాజం తరఫున స్వీకరించు.

---

414) వివరణ-1459: అంటే ఖుర్‌బానీ ఇవ్వాలనే ఉద్దేశం ఉన్నవారు నెలవంక చూసిన తరువాత ఖుర్‌బానీ ఇవ్వనంత వరకు వెంట్రుకలు, గోళ్ళు కత్తిరించరాదు. అదేవిధంగా ఖుర్‌బానీ ఇవ్వలేని వారు కూడా ఇలా చేస్తే, వారికి ఖుర్‌బానీ పుణ్యం లభిస్తుంది.

415) వివరణ-1460: సత్కార్యాలు అంటే జి'ల్'హిజ్జహ్ పది రోజుల్లో పలికే తక్‌బీర్లు, తస్‌బీ'హ్‌లు, **9వ తేదీ ఉపవాసం.**

అల్లాహ్ పేరుతో జిబహ్ చేస్తున్నాను. ఇంకా అల్లాహ్‌యే గొప్పవాడు."

తిర్మిజీలో ఇలా ఉంది, "ప్రవక్త(స) బిస్మిల్లాహి, వల్లాహు అక్బర్, అల్లాహుమ్మ హాజ'హ్ 'అన్నీవ అమ్మన్ లమ్ యు'ద ప్హిమిన్ ఉమ్మతీ," అంటే -- "ఈ ఖుర్‌బానీ నా తరఫు నుండి, ఇంకా నా అనుచర సమాజంలోని ఖుర్‌బానీ చేయలేని వారి తరఫు నుండి" (అ'హ్మద్, అబూ దావూద్, ఇబ్నె మాజహ్, దార్మీ, తిర్మిజీ')

1662 [10] (ضعيف) (459/1)

وَعَنْ حَنَشٍ قَالَ: رَأَيْتُ عَلِيًّا رَضِيَ اللهُ عَنْهُ يُضَحِّي بِكَبْشَيْنِ فَقُلْتُ لَهُ: مَا هَذَا؟ فَقَالَ: إِنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم أَوْصَانِيْ أَنْ أُضَحِّيَ عَنْهُ فَأَنَا أُضَحِّيْ عَنْهُ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَرَوَى التِّرْمِذِيُّ نَحْوَهُ.

1462. (10) [1/459-బలహీనం]

'హనష్ (ర) కథనం: నేను 'అలీ (ర)ను రెండు గొర్రెలను జ'బ'హ్ చేస్తూ ఉండగా చూశాను. నేను అతనితో ఇదేమిటి, ఒక్కటి చాలుగా? అని అడిగాను. దానికి అతను సమాధానం ఇస్తూ ప్రవక్త (స) తన తరఫున ఖుర్‌బానీ చేయమని ఆదేశించారు, అందువల్ల ప్రవక్త (స) తరఫున ఒక గొర్రెను ఖుర్‌బానీ చేసాను,' అని అన్నారు. [416] (అబూ దావూద్, తిర్మిజీ')

1463 [11] (ضعيف) (460/1)

وَعَنْ عَلِيٍّ قَالَ: أَمَرَنَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم أَنْ نَسْتَشْرِفَ الْعَيْنَ وَالْأُذُنَ وَأَلَّا نُضَحِّيَ بِمُقَابَلَةٍ وَلَا مُدَابَرَةٍ وَّلَا شَرْقَاءَ وَلَا خَرْقَاءَ. رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَالدَّارِمِيُّ وَانْتَهَتْ رِوَايَتُهُ إِلَى قَوْلِهِ: وَالْأُذُنُ

1463. (11) [1/460-బలహీనం]

'అలీ (ర) కథనం: మేము ఖుర్‌బానీ చేయదలచుకున్న జంతువు యొక్క కళ్ళు, చెవులు సరిగ్గా చూసుకోవాలి, అందులో ఏ లోపం లేదని తెలుసుకోవాలి, ఒకవేళ కళ్ళల్లో, చెవుల్లో ఏదైనా లోపం ఉంటే దాని ఖుర్‌బానీ ఇవ్వరాదని ప్రవక్త (స) మాకు ఆదేశించారని, ఇంకా చెవులు ముందు నుండి గాని, వెనుక నుండి గాని తెగి ఉన్న జంతువును ఖుర్‌బానీ చేయరాదని, ఇంకా చెవులు పొడవుగా గాని, గుండ్రంగా గాని చించబడి ఉన్న జంతువును ఖుర్‌బానీ చేయరాదని, అంటే లోపం ఉన్న జంతువును ఖుర్‌బానీ చేయరాదని ఆదేశించారు. (తిర్మిజీ', అబూ దావూద్, నసాయి', దార్మీ, ఇబ్నె మాజహ్)

1464 [12] (ضعيف) (460/1)

وَعَنْ عَلِيٍّ قَالَ: نَهَى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم أَنْ نُضَحِّيَ بِأَعْضَبِ الْقَرْنِ وَالْأُذُنِ. رَوَاهُ ابْنُ مَاجَهُ.

1464. (12) [1/460-బలహీనం]

'అలీ (ర) కథనం: ప్రవక్త (స) కొమ్ములు తెగివున్న, చెవులు తెగివున్న జంతువు ఖుర్‌బానీ ఇవ్వరాదని వారించారు. (ఇబ్నె మాజహ్)

1465 [13] (صحيح) (461/1)

وَعَنِ الْبَرَاءِ بْنِ عَازِبٍ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم سُئِلَ: مَاذَا يُتَّقَى مِنَ الضَّحَايَا؟ فَأَشَارَ بِيَدِهِ فَقَالَ: "أَرْبَعًا الْعَرْجَاءُ وَالْبَيِّنُ ظَلْعُهَا وَالْعَرْوَاءُ الْبَيِّنُ عَوَرُهَا وَالْمَرِيْضَةُ الْبَيِّنُ مَرَضُهَا وَالْعَجْفَاءُ الَّتِيْ لَا تُنْقِيْ". رَوَاهُ مَالِكٌ وَأَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهُ وَالدَّارِمِيُّ.

1465. (13) [1/461-దృఢం]

బరా 'బిన్ 'ఆ'జిబ్ (ర) కథనం: "ప్రవక్త (స)ను ఎటువంటి జంతువును ఖుర్‌బానీ ఇవ్వరాదని విన్నవించుకోవటం జరిగింది. దానికి ప్రవక్త (స) చేతితో సైగచేస్తూ 4 లోపాలు ఉన్న జంతువును ఖుర్‌బానీ చేయరాదు. **1.** సరిగ్గా నడవలేని (కుంటి) జంతువు **2.** అంధత్వం స్పష్టంగా కనబడుతున్న జంతువు, **3.** వ్యాధి స్పష్టంగా కనబడుతున్న

416) వివరణ-1462: ఒకటి తన తరఫున, మరొకటి ప్రవక్త (స) తరఫున చేసేవారు. తిర్మిజీ'లోని ఒక ఉల్లేఖన ద్వారా 'అలీ (ర) తనతో పాటు ప్రవక్త(స) తరఫున 2 గొర్రెలను జ'బ'హ్ చేసేవారని తెలుస్తుంది. ఒకవేళ ఎవరైన మరణానికి ముందు తన తరఫున ఖుర్బానీ ఇస్తూ ఉండమని చెబితే, అలా చేయడం కూడా ధర్మ సమ్మతమే. ఒకవేళ చెప్పక పోయినా **అతని తరఫున ఖుర్‌బానీ చేసినా ధర్మసమ్మతమే. అతనికి పుణ్యం చేరుతుంది.**

జంతువు, **4.** దుమ్ములో శక్తి లేదని స్పష్టంగా తెలుస్తున్న బలహీనమైన జంతువు అని ప్రవచించారు. (మాలిక్, అ'హ్మద్, తిర్మిజి', అబూ దావూద్, నసాయి', ఇబ్ను మాజహ్, దార్మీ)

1466 [14] (صحيح) (461/1)

وَعَنْ أَبِيْ سَعِيْدٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يُضَحِّيْ بِكَبْشٍ أَقْرَنَ فَحِيْلٍ يَنْظُرُ فِيْ سَوَادٍ وَيَأْكُلُ فِيْ سَوَادٍ وَيَمْشِيْ فِيْ سَوَادٍ. رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهُ.

1466. (14) [1/461-దృఢం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: ప్రవక్త (స) బాగా బలిసిన ఆరోగ్యంగా ఉన్న, కొమ్ములు గల గొర్రెను ఖుర్బానీ చేసేవారు. అది నల్లగా ఉండేది. అంటే దాని కళ్ళు నల్లగా ఉండేవి. నోరు నల్లగా ఉండేది. దాని కాళ్ళు నల్లగా ఉండేవి. (తిర్మిజి', అబూ దావూద్, నసాయి', ఇబ్నె మాజహ్)

1467 [15] (صحيح) (461/1)

وَعَنْ مُّجَاشِعٍ مِنْ بَنِيْ سُلَيْمٍ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم كَانَ يَقُوْلُ: "إِنَّ الْجَذَعَ يُوَفِّيْ مِمَّا يُوَفِّيْ مِنْهُ الثَّنِيُّ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهُ.

1467. (15) [1/461-దృఢం]

ముజాషి'అ (ర) కథనం: "ప్రవక్త (స) ప్రవచనం, '**ముసన్నహ్**కు బదులు **జ'జ్'అహ్** సరిపోతుంది.' (అబూ దావూద్, ఇబ్నె మాజహ్)

1468 [16] (ضعيف) (461/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "نِعْمَتِ الْأُضْحِيَةُ الْجَذَعُ مِنَ الضَّأْنِ". رَوَاهُ التِّرْمِذِيُّ.

1468. (16) [1/461-బలహీనం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "గొర్రెల్లోని జ'జ్'అహ్ ఖుర్బానీకి ఉత్తమం." (తిర్మిజి')

1469 [17] (صحيح) (462/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: كُنَّا مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فِيْ سَفَرٍ فَحَضَرَ الْأَضْحَى فَاشْتَرَكْنَا فِي الْبَقَرَةِ سَبْعَةً وَفِي الْبَعِيْرِ عَشَرَةً. رَوَاهُ التِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهُ وَقَالَ التِّرْمِذِيُّ: هَذَا حَدِيْثٌ حَسَنٌ غَرِيْبٌ.

1469. (17) [1/462-దృఢం]

ఇబ్ను'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) వెంట మేము ప్రయాణంలో ఉన్నాం. ఖుర్బానీ చేయవలసి వచ్చింది. అప్పుడు మేము ఆవులో 7 గురు పాల్గొన్నాము, ఒంటెలో 10 మంది పాల్గొన్నాము. [417] (తిర్మిజి' / ప్రామాణికం, ఏకోల్లేఖనం, నసాయి', ఇబ్నె మాజహ్)

1470 [18] (صحيح) (462/1)

وَعَنْ عَائِشَةَ قَالَتْ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا عَمِلَ ابْنُ آدَمَ مِنْ عَمَلٍ يَّوْمَ النَّحْرِ أَحَبَّ إِلَى اللهِ مِنْ إِهْرَاقِ الدَّمِ وَإِنَّهُ لَيُؤْتَى يَوْمَ الْقِيَامَةِ بِقُرُوْنِهَا وَأَشْعَارِهَا وَأَظْلَافِهَا وَإِنَّ الدَّمَ لَيَقَعُ مِنَ اللهِ بِمَكَانٍ قَبْلَ أَنْ يَّقَعَ بِالْأَرْضِ فَطِيْبُوْا بِهَا نَفْسًا". رَوَاهُ التِّرْمِذِيُّ وَابْنُ مَاجَهُ.

1470. (18) [1/462-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: "ప్రవక్త (స) ప్రవచనం, 'జ'ల్'హిజ్జహ్ 10వ తేదీన ఖుర్బానీ కంటే ఉత్తమమైన కార్యం అల్లాహ్ వద్ద మరొకటి లేదు. తీర్పుదినం నాడు ఆ జంతువు కొమ్ములు, వెంట్రుకలు, కాళ్ళతో వస్తుంది. నేలపై దాని రక్తం పడక ముందే స్వీకారయోగ్యస్థానం పొందుతుంది. మీరూ ఆనందించండి. (తిర్మిజి', ఇబ్నె మాజహ్)

అంటే అంత అధిక పుణ్యం లభిస్తుందన్నందుకు సంతోషంగా ఖుర్బానీ చేయండి.

1471 [19] (ضعيف) (462/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا مِنْ أَيَّامٍ أَحَبَّ إِلَى اللهِ أَنْ يَتَعَبَّدَ لَهُ فِيْهَا مِنْ عَشْرِ ذِيْ الْحِجَّةِ يَعْدِلُ صِيَامُ كُلِّ يَوْمٍ مِّنْهَا بِصِيَامِ سَنَةٍ وَقِيَامُ كُلِّ لَيْلَةٍ مِّنْهَا بِقِيَامِ لَيْلَةِ الْقَدْرِ". رَوَاهُ التِّرْمِذِيُّ وَابْنُ مَاجَهُ وَقَالَ التِّرْمِذِيُّ إِسْنَادُهُ ضَعِيْفٌ.

1471. (19) [1/462-బలహీనం]

---

417) వివరణ-1469: ఇంతకు ముందు 'హదీసు'ల్లో ఆవు మరియు ఒంటెల్లో 7 గురు పాల్గొనాలని తెలిసింది.ఈ 'హదీసు' ద్వారా ఒంటెలో 10 మంది పాల్గొనాలని తెలుస్తుంది. కాని ఒంటెలో 7గురు వ్యక్తులు పాల్గొనాలన్నదే ప్రామాణిక అభిప్రాయం.

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అన్నిటి కంటే జిల్'హిజ్జ మొదటి 10 దినాలలో చేసే సత్కార్యాలు అల్లాహ్‌కు అత్యంత ప్రీతికరమైనవి. అంటే దైవారాధన కోసం అన్నిదినాల కంటే జి'ల్'హిజ్జహ్ మొదటి 10 దినాలు. చాలా ముఖ్యమైనవి. ఈ రోజుల్లో ఒక ఉపవాసానికి ఒక సంవత్సర ఉపవాసాల పుణ్యం లభిస్తుంది. ఈ దినాలలో ఒక రాత్రి ఆరాధన షబెఖద్‌ర్ పుణ్యానికి సమానంగా లభిస్తుంది. (తిర్మిజ' / ఆధారాలు బలహీనం, ఇబ్నె మాజహ్)

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

1472 [20] (متفق عليه) (463/1)

عَنْ جُنْدُبِ بْنِ عَبْدِ اللهِ قَالَ: شَهِدْتُّ الْأَضْحَى يَوْمَ النَّحْرِ مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فَلَمْ يَعُدْ أَنْ صَلَّى وَفَرَغَ مِنْ صَلَاتِهِ وَسَلَّمَ فَإِذَا هُوَ يَرَى لَحْمَ أَضَاحِيْ قَدْ ذُبِحَتْ قَبْلَ أَنْ يَّفْرُغَ مِنْ صَلَاتِهِ. فَقَالَ: "مَنْ كَانَ ذَبَحَ قَبْلَ أَنْ يُّصَلِّيَ أَوْ نُصَلِّيَ فَلْيَذْبَحْ مَكَانَهَا أُخْرَى".

وَفِيْ رِوَايَةٍ: قَالَ صَلَّى النَّبِيُّ صلى الله عليه وسلم يَوْمَ النَّحْرِ ثُمَّ خَطَبَ ثُمَّ ذَبَحَ وَقَالَ: "مَنْ كَانَ ذَبَحَ قَبْلَ أَنْ يُّصَلِّيَ فَلْيَذْبَحْ أُخْرَى مَكَانَهَا وَمَنْ لَّمْ يَذْبَحْ فَلْيَذْبَحْ بِاسْمِ اللهِ".

1472. (20) [1/463-ఏకీభవితం]

జున్‌దుబ్ బిన్ 'అబ్దుల్లాహ్ (ర) కథనం: "ఖుర్‌బానీ రోజు నేను ప్రవక్త (స) వెంట ఉన్నాను. ప్రవక్త (స) నమా'జు మరియు 'ఖు'త్బా అయిన వెంటనే ఖుర్‌బానీ మాంసం చూసారు. అంటే నమా'జు చదవడానికి ముందే జంతువును జి'బ'హ్ చేయడం జరిగింది. అది చూచిన ప్రవక్త (స) 'నమా'జుకు ముందు ఖుర్‌బానీ చేసిన వారు దాని స్థానంలో మరో జంతువును ఖుర్‌బానీ చేయాలి' అని అన్నారు."

కొన్ని ఉల్లేఖనాల్లో ఇలా ఉంది, "ప్రవక్త (స) ఖుర్‌బానీ నమా'జు చదివించారు. మరియు 'ఖు'త్బాహ్ ఇచ్చారు. ఆ తరువాత ఖుర్‌బానీ జంతువును జి'బ'హ్ చేశారు. అనంతరం నమా'జుకు ముందు జి'బ'హ్ చేసినవారు దాని స్థానంలో మరో జంతువును జి'బ'హ్ చేయాలి. మరియు నమా'జుకు ముందు జ'బ'హ్ చేయనివారు నమా'జు తర్వాత బిస్మిల్లాహ్ అని జి'బ'హ్ చేయాలి అని ప్రవచించారు. (బు'ఖారీ, ముస్లిమ్)

1473 [21] (صحيح) (463/1)

وَعَنْ نَافِعٍ أَنَّ ابْنَ عُمَرَ قَالَ: الْأَضْحَى يَوْمَانِ بَعْدَ يَوْمِ الْأَضْحَى. رَوَاهُ مَالِكٌ.

1473. (21) [1/463-దృఢం]

నా'ఫె (ర) కథనం: 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) ఇలా అన్నారు, "10వ తేదీ తరువాత మరో రెండు రోజులు ఖుర్‌బానీ చేయవచ్చును. అంటే 12వ తేదీ వరకు ఖుర్‌బానీ చేయవచ్చును." (మాలిక్)

1474 [22] (ضعيف) (463/1)

وَقَالَ: وَبَلَغَنِيْ عَنْ عَلِيِّ بْنِ أَبِيْ طَالِبٍ مِثْلَهُ.

1474. (22) [1/463-బలహీనం]

'అలీ (ర) కూడా ఈవిధంగానే ఉల్లేఖించారు.[418] (మాలిక్)

1475 [23] (حسن) (463/1)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: أَقَامَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم بِالْمَدِيْنَةِ عَشَرَ سِنِيْنَ يُضَحِّيْ. رَوَاهُ التِّرْمِذِيُّ.

1475. (23) [1/463-ప్రామాణికం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) మదీనహ్ లో 10 సంవత్సరాలు ఉన్నారు, ప్రతి సంవత్సరం ఖుర్‌బానీ చేసారు. (తిర్మిజ')

1476 [24] (ضعيف) (463/1)

وَعَنْ زَيْدِ بْنِ أَرْقَمَ قَالَ: قَالَ أَصْحَابُ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم: يَا رَسُوْلَ اللهِ مَا هَذِهِ الْأَضَاحِيُّ؟ قَالَ: "سُنَّةُ أَبِيْكُمْ إِبْرَاهِيْمَ عَلَيْهِ السَّلَام". قَالُوْا: فَمَا لَنَا فِيْهَا يَا رَسُوْلَ اللهِ؟ قَالَ:

---

418) వివరణ-1473 &1474: ఈ విషయంలో 5 అభిప్రాయాలు ఉన్నాయి.అయితే **13వ తేదీ వరకు ఖుర్‌బానీ చేయవచ్చు** అన్నదే ప్రామాణిక అభిప్రాయం. దీనికి సంబంధించిన ఆధారాలు **రెండవ భాగం 364వ** పేజీలో ఉన్నాయి.

"بِكُلِّ شَعْرَةٍ حَسَنَةٌ". قَالُوْا: فَالصُّوْفُ يَا رَسُوْلَ اللهِ؟ قَالَ: "بِكُلِّ شَعْرَةٍ مِّنَ الصُّوْفِ حَسَنَةٌ". رَوَاهُ أَحْمَدُ وَابْنُ مَاجَهْ.

1476. (24) [1/463-బలహీనం]

'జైద్ బిన్ అర్ఖమ్ (ర) కథనం: "ప్రవక్త (స)ను అనుచరులు 'ఈ ఖుర్‌బానీలు ఏమిటి?' అని అడిగారు. దానికి ప్రవక్త (స), 'ఇది మీతండ్రి ఇబ్రాహీమ్(అ) సాంప్రదాయం,' అని అన్నారు. మళ్ళీ అనుచరులు, 'ఓప్రవక్తా! ఈఖుర్‌బానీ వల్ల మాకు ఏం పుణ్యం లభిస్తుంది?' అని విన్నవించుకున్నారు. దానికి ప్రవక్త (స), 'దాని ప్రతి వెంట్రుకకు బదులు పుణ్యం లభిస్తుంది,' అని అన్నారు. అనుచరులు మళ్ళీ, 'ఉన్నిలో కూడానా?' అని అడిగారు. దానికి ప్రవక్త (స), 'ప్రతి ఉన్నికి బదులు పుణ్యం లభిస్తుంది,' అని అన్నారు. (అ'హ్మద్, ఇబ్నె మాజహ్)

=====

49-بَابٌ فِي الْعَتِيْرَةِ

49. 'అతీరహ్

ఫర'అ అంటే మొట్ట మొదట జన్మించే **బిడ్డ.** అవిశ్వాసులు దీన్ని తమ విగ్రహాల పేర జ'బ'హ్ చేసేవారు. ***'అతీరహ్*** అంటే రజబ్ నెలలోజ'బ'హ్ చేయబడే మేక. *నిహాయహ్‌లో* ఇలా ఉంది, 'అరబ్బుల్లో ఒక వ్యక్తి నా మేకలు ఇన్ని అధికం అయితే నేను 10 మేకల్లో ఇన్ని రజబ్ నెలలో జ'బ'హ్ చేస్తానని మొక్కుకుంటాడు. దీన్ని *'అతాయర్* అనే వారు. ఇస్లామ్ ప్రారంభంలో కూడా ప్రవక్త (స) రజబ్ నెలలో ఖుర్‌బానీ చేసేవారు. ఆ తర్వాత నిషేధించారు. 'ఖ'త్తాబీ, అన్నారు, ఈ 'హదీసు' లో *'అతీరహ్* అంటే రజబ్ నెలలో జ'బ'హ్ చేయబడే మేక. అయితే అజ్ఞాన కాలంలో విగ్రహాల పేర జ'బ'హ్ చేసి, దాని రక్తాన్ని విగ్రహాలపై వేసే 'అతీరహ్‌కు ఇస్లామ్‌లో ఎంత మాత్రం అనుమతి లేదు.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1477 [1] (متفق عليه) (465/1)

عَنْ أَبِيْ هُرَيْرَةَ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "لَا فَرَعَ وَلَا عَتِيْرَةَ". قَالَ: وَالْفَرَعُ: أَوَّلُ نِتَاجٍ كَانَ يُنْتَجُ لَهُمْ كَانُوْا يَذْبَحُوْنَهُ لِطَوَاغِيْتِهِمْ. وَالْعَتِيْرَةُ: فِيْ رَجَبٍ.

1477. (1) [1/465-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఫర'అ మరియు 'అతీరహ్ ఎంతమాత్రం ధర్మ సమ్మతం కావు. ఫర'అ అంటే మొట్ట మొదట జన్మించే బిడ్డ. అవిశ్వాసులు దాన్ని విగ్రహాల పేర జ'బ'హ్ చేసేవారు. 'అతీరహ్ అంటే రజబ్ నెలలో జ'బ'హ్ చేయబడే జంతువు. (బు'ఖారీ, ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1478 [2] (ضعيف) (465/1)

عَنْ مِخْنَفِ بْنِ سُلَيْمٍ قَالَ: كُنَّا وُقُوْفًا مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم بِعَرَفَةَ فَسَمِعْتُهُ يَقُوْلُ: "يَا أَيُّهَا النَّاسُ إِنَّ عَلَى كُلِّ أَهْلِ بَيْتٍ فِيْ كُلِّ عَامٍ أُضْحِيَةٌ وَّعَتِيْرَةٌ هَلْ تَدْرُوْنَ مَا الْعَتِيْرَةُ؟ هِيَ الَّتِيْ تُسَمُّوْنَهَا الرَّجَبِيَّةُ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهْ. وَقَالَ التِّرْمِذِيُّ: هَذَا حَدِيْثٌ غَرِيْبٌ ضَعِيْفُ الْإِسْنَادِ وَقَالَ أَبُوْ دَاوُدَ: وَالْعَتِيْرَةُ مَنْسُوْخَةٌ.

1478. (2) [1/465-బలహీనం]

మి'ఖ్‌నఫ్ బిన్ సులైమ్ (ర) కథనం: 'అరఫాత్ మైదానంలో ప్రవక్త (స) వెంట మేము ఉన్నాము. అప్పుడు ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "ప్రజలారా! ప్రతి ఇంటి యజమానిపై ప్రతి సంవత్సరం ఖుర్‌బానీ ఉంది మరియు 'అతీరహ్ ఉంది, అతీరహ్ అంటే ఏమిటో మీకు తెలుసా? మీరు రజబ్‌లో చేసేదే అతీరహ్." (తిర్మిజి' / ఆధారాలు బలహీనం, అబూ దావూద్ / 'అతీరహ్ రద్దయిందని అన్నారు, నసాయి', ఇబ్నె మాజహ్)

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

1479 [3] (ضعيف) (466/1)

عَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرٍو قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أُمِرْتُ بِيَوْمِ الْأَضْحَى عِيْدًا جَعَلَهُ اللهُ لِهَذِهِ الْأُمَّةِ". قَالَ لَهُ رَجُلٌ: يَا رَسُوْلَ اللهِ أَرَأَيْتَ إِنْ لَّمْ أَجِدْ إِلَّا مَنِيْحَةً أُنْثَى أَفَأُضَحِّيْ بِهَا؟ قَالَ: "لَا وَلَكِنْ خُذْ مِنْ شَعْرِكَ وَأَظْفَارِكَ وَتَقُصُّ مِنْ شَارِبِكَ وَتَحْلِقُ عَانَتَكَ فَذَلِكَ تَمَامُ أُضْحِيَّتِكَ عِنْدَ اللهِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ.

1479. (3) [1/466-బలహీనం]

'అబ్దుల్లాహ్ బిన్ 'అమ్ర్ (ర) కథనం: 'ప్రవక్త (స) 'ఖుర్బానీ రోజును పండుగ రోజుగా నిర్ణయించమని' నన్ను ఆదేశించబడింది. ఇంకా 'అల్లాహ్(త) ఈ దినాన్ని ము'హమ్మద్ అనుచర సమాజంకోసం పండుగ దినంగా నిర్ధారించాడు,' అని అన్నారు. ఒక వ్యక్తి లేచి, 'ఓప్రవక్తా! నాకు ఆడ మనీ'హా తప్ప మరేదీ లభించక పోతే, నేను దాన్ని జబహ్ చేయ వచ్చునా?' అని విన్నవించుకున్నాడు. దానికి ప్రవక్త (స) 'కాదు, కాని నువ్వు వెంట్రుకలను, గోళ్ళను, మీసాలను, నాభి క్రింద వెంట్రుకలను కత్తిరించుకో. అల్లాహ్ వద్ద నీ ఖుర్బానీ అయిపోతుంది' అని అన్నారు. [419] (అబూ దావూద్, నసాయి')

=====

50- بَابُ صَلَاةِ الْخُسُوْفِ

50. చంద్ర గ్రహణ ('ఖుసూఫ్) నమా'జు

'ఖుసూఫ్ అంటే చంద్రగ్రహణం. కుసూఫ్ అంటే సూర్యగ్రహణం. ఈ రెండు పదాలను గ్రహణం గురించి ఉపయోగించటం జరుగుతుంది. ఒక్కోసారి భూమికి సూర్యునికి మధ్య చంద్రుడు అడ్డురాగా సూర్యగ్రహణం ఏర్పడుతుంది. ఒక్కోసారి భూమి మధ్య వచ్చి చంద్రునిపై సూర్యుని కాంతి పడకపోవటం వల్ల చంద్ర గ్రహణం ఏర్పడుతుంది.

ఇటువంటి సమయాల్లో పశ్చాత్తాపం చెందాలి. క్షమాపణ వేడుకోవాలి. దైవాన్ని వేడుకోవాలి. మొరపెట్టుకోవాలి. దాన ధర్మాలు చేయాలి. రెండు రకాతులు నమా'జు చదవాలి. దీన్ని కుసూఫ్ నమా'జు అంటారు. ఇందులో ఒక్కోసారి త్వరగా ముగుస్తుంది. ఒక్కోసారి ఆలస్యం అవుతుంది. అందు వల్లే రెండు రకాతుల్లోనూ రెండేసి, మూడేసి రుకూ'లు చేయడం జరుగుతుంది. త్వరగా ముగుస్తుందను కుంటే రెండేసి, ఆలస్యంగా ముగుస్తుందను కుంటే మూడేసి రుకూ'లు చేయాలి. ప్రవక్త (స) కాలంలో గ్రహణం పడితే ప్రవక్త (స) ఈ విధంగానే చదివించే వారు. (బు'ఖారీ)

పద్ధతి: రెండు రక'అతులు చదవాలి. తక్బీరె త'హ్రీమ తరువాత మస్నూన్ దు'ఆలు చదివి, సూరహ్ ఫాతి'హా, ఏదైనా పెద్ద సూరహ్ అంటే సూరహ్ బఖరహ్ లేదా సూరహ్ ఆలి 'ఇమ్రాన్ చదవాలి. ఆ తరువాత రుకూ'చేయాలి. దీర్ఘంగా రుకూ'చేయాలి. అందులో మస్నూన్ దు'ఆలు చేయాలి. రుకూ' నుండి లేచి ఖామహ్ చేసి, అందులో సూరహ్ **ఫాతి'హా** ఏదైనా పెద్ద సూరహ్ చదివి మళ్ళీ రుకూ చేయాలి. రుకూ' నుండి లేచి నిలబడాలి. ఇప్పుడు రెండు రుకూ'లు అయ్యాయి. ఒకవేళ గ్రహణం ఆలస్యంగా ఉంటే మళ్ళీ సూరహ్ ఫాతి'హా, మరో సూరహ్ చదవాలి. అంతకు ముందు సూరాల కంటే చిన్నదిగా ఉండాలి. అనంతరం రుకూ' చేయాలి. ఇప్పుడు **మూడు రుకూ'లు** అయ్యాయి. ఆ తరువాత అలవాటు ప్రకారం 2 సజ్దాలు చేయాలి.

అనంతరం నిలబడి రెండవ రకా'తులో కూడా అంతకు ముందులా చేయాలి. అయితే రెండవ రకా'తు మొదటి రకా'తు కంటే చిన్నదిగా ఉండాలి. ఆ తరువాత సలామ్ పలకాలి. ఎక్కువ మంది ఉంటే సామూహికంగా చదవాలి. ఇమాము **బిగ్గరగా** నమా'జు చదివించాలి. నమా'జు తర్వాత **ఖుత్బాహ్** ఇవ్వాలి. (నైల్, మున్తఖా)

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1480 - [1] (متفق عليه) (467/1)

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: إِنَّ الشَّمْسَ خَسَفَتْ عَلَى عَهْدِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فَبَعَثَ مُنَادِيًا: اَلصَّلَاةُ جَامِعَةٌ فَتَقَدَّمَ فَصَلَّى أَرْبَعَ رَكَعَاتٍ وَفِيْ رَكْعَتَيْنِ وَأَرْبَعَ سَجَدَاتٍ. قَالَتْ عَائِشَةُ: مَا رَكَعْتُ رُكُوْعًا قَطُّ وَلَا سَجَدْتُّ سُجُوْدًا قَطُّ كَانَ أَطْوَلَ مِنْهُ.

---

419) వివరణ-1479: **మనీ'హా** అంటే బహుమతి, కానుక. అరబ్బులు పేదలకు, అగత్యపరులకు తమ ఒంటెలను, మేకలను పాలు త్రాగటానికి ఇంకా ఉన్నివెంట్రుకల ద్వారా లాభం పొందాలని ఇచ్చేవారు. దానిని కొన్ని రోజుల తర్వాత తిరిగి ఇచ్చివేయవలసి ఉంటుంది. ఇవ్వబడిన వ్యక్తి యజమాని కాలేడు. ఇటువంటి జంతువు ఖుర్బానీ ఇవ్వరాదు.

1480. (1) [1/467-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: 'ప్రవక్త (స) కాలంలో సూర్య గ్రహణం సంభవించింది. ప్రవక్త (స) ప్రకటించేవాడిని వీధుల్లోకి పంపారు. అతడు, "అస్సలాతు జామి'అహ్" అని ప్రకటించాడు. అందరూ వచ్చిన తర్వాత ప్రవక్త (స) ముందుకు వెళ్ళి, రెండు రకా'తులు నమా'జు చదివించారు. అందులో 4 రుకూలు, 4 సజ్దాలు చేశారు. అంటే ప్రతి రకాతులో రెండు రుకూ'లు, రెండు సజ్దాలు చేశారు. అంత దీర్ఘంగా రుకూ', సజ్దాలు మరే నమా'జులో చేయలేదు. (బు'ఖారీ, ముస్లిమ్)

1481 [2] (متفق عليه) (467/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ : جَهَرَ النَّبِيُّ صلى الله عليه وسلم فِيْ صَلَاةِ الْخُسُوْفِ بِقِرَاءَتِهِ.

1481. (2) [1/467-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) చంద్రగ్రహణం నమా'జులో బిగ్గరగా ఖిరాఅత్ చేశారు. (బు'ఖారీ, ముస్లిమ్)

1482 [3] (متفق عليه) (467/1)

عَنْ عَبْدِ اللهِ بْنِ عَبَّاسٍ قَالَ: انْخَسَفَتِ الشَّمْسُ عَلَى عَهْدِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فَصَلَّى رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. فَقَامَ قِيَامًا طَوِيْلًا نَحْوًا مِّنْ قَرَاءَةِ سُوْرَةُ الْبَقَرَةِ ثُمَّ رَكَعَ رُكُوْعًا طَوِيْلًا ثُمَّ رَفَعَ فَقَامَ قِيَامًا طَوِيْلًا وَهُوَ دُوْنَ الْقِيَامِ الْأَوَّلِ ثُمَّ رَكَعَ رُكُوْعًا طَوِيْلًا وَهُوَ دُوْنَ الرُّكُوْعِ الْأَوَّلِ ثُمَّ رَفَعَ ثُمَّ سَجَدَ ثُمَّ قَامَ قِيَامًا طَوِيْلًا وَهُوَ دُوْنَ الْقِيَامِ الْأَوَّلِ ثُمَّ رَكَعَ رُكُوْعًا طَوِيْلًا وَهُوَ دُوْنَ الرُّكُوْعِ الْأَوَّلِ ثُمَّ رَفَعَ فَقَامَ قِيَامًا طَوِيْلًا وَهُوَ دُوْنَ الْقِيَامِ الْأَوَّلِ ثُمَّ رَكَعَ رُكُوْعًا طَوِيْلًا وَهُوَ دُوْنَ الرُّكُوْعِ الْأَوَّلِ ثُمَّ رَفَعَ ثُمَّ سَجَدَ ثُمَّ انْصَرَفَ وَقَدْ تَجَلَّتِ الشَّمْس. فَقَالَ صلى الله عليه وسلم: "إِنَّ الشَّمْسَ وَالْقَمَرَ آيَتَانِ مِنْ آيَاتِ اللهِ لَا يَخْسِفَانِ لِمَوْتِ أَحَدٍ وَّلَا لِحَيَاتِهِ فَإِذَا رَأَيْتُمْ ذَلِكَ فَاذْكُرُوْا اللهَ". قَالُوْا: يَا رَسُوْلَ اللهِ رَأَيْنَاكَ تَنَاوَلْتَ شَيْئًا فِيْ مَقَامِكَ ثُمَّ رَأَيْنَاكَ تَكَعْكَعْتَ؟ قَالَ صلى الله عليه وسلم: "إِنِّيْ رَأَيْتُ الْجَنَّةَ فَتَنَاوَلْتُ عُنْقُوْدًا وَّلَوْ أَخَذْتُهُ لَأَكَلْتُمْ مِنْهُ مَا بَقِيَتِ الدُّنْيَا وَرَايْتُ النَّارَ فَلَمْ أَرَ مَنْظِرًا كَالْيَوْمِ قَطُّ أَفْظَعَ وَرَأَيْتُ أَكْثَرَ أَهْلِهَا النِّسَاءَ". قَالُوْا: بِمَ يَا رَسُوْلَ اللهِ؟ قَالَ: "بِكُفْرِهِنَّ". قِيْلَ: يَكْفُرْنَ بِاللهِ؟ قَالَ: "يَكْفُرْنَ الْعَشِيْرَ وَيَكْفُرْنَ الْإِحْسَانَ لَوْ أَحْسَنْتَ إِلَى أَحَدَاهُنَّ الدَّهْرَ ثُمَّ رَأَتْ مِنْكَ شَيْئًا قَالَتْ: مَا رَأَيْتُ مِنْكَ خَيْرًا قَطُّ".

1482. (3) [1/467-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) కాలంలో సూర్యగ్రహణం సంభవించింది. ప్రవక్త (స) నమా'జు చదివారు. ప్రజలు కూడా ప్రవక్త (స) వెనుక నమా'జు చదివారు. ఆ నమా'జులో సూరహ్ బఖరహ్ చదివినంతసేపు ఖియామ్ చేశారు. ఆ తరువాత దీర్ఘంగా రుకూ' చేశారు. రుకూ' నుండి తలఎత్తి చాలాసేపు వరకు నిలబడ్డారు. చాలా దీర్ఘంగా ఖిరాఅత్ చేశారు. అయితే అది అంతకు ముందు కంటే చిన్నదిగా ఉంది. ఆ తరువాత రుకూ' దీర్ఘంగా చేశారు. అయితే అది అంతకు ముందు కంటే చిన్నదిగా ఉంది. ఆ తరువాత "సమిఅల్లా హులిమన్ హమిదహ్" అని పలికి తలఎత్తారు. చాలా దీర్ఘంగా ఖామహ్ చేశారు. అయితే అంతకు ముందు కంటే చిన్నదిగా ఉంది. ఆ తరువాత సజ్దా చేశారు. సజ్దాలు చేసిన తర్వాత నిలబడ్డారు. చాలా సేపు వరకు నిలబడ్డారు. కాని అంతకు ముందు కంటే తక్కువగా నిలబడ్డారు. ఖిరా'అత్ చేశారు. ఆ తరువాత దీర్ఘంగా రుకూ' చేశారు. అయితే ఇది చిన్నదిగా ఉండేది. రుకూ' నుండి తల ఎత్తారు. చాలా సేపు వరకు ఖిరాఅత్ చేశారు. ఇది అంతకు ముందు కంటే తక్కువగా ఉండేది. మళ్ళీ దీర్ఘంగా రుకూ' చేశారు. ఇది తక్కువగా ఉండేది. అనంతరం సజ్దా చేశారు. ఆ తరువాత నమా'జును ముగించారు. ఈ మధ్య సూర్యుడు బాగా కాంతిని పుంజు కున్నాడు. నమా'జు తర్వాత ప్రవక్త (స) 'ఖు'త్బాహ్ ఇచ్చారు. అందులో, 'సూర్యుడు, చంద్రుడు అల్లాహ్ నిదర్శనాలు, ఒకరి జీవన్మరణాల వల్ల ఇవి సంభవించవు, ఈ గ్రహణం తగిలితే అల్లాహ్(త)ను స్మరించండి,' అని హితబోధ చేశారు.

దానికి ప్రజలు, 'ఓ ప్రవక్తా! తమరు నిలబడి ఏదో వస్తువును పట్టుకోబోయారు. ఇంకా తమరు వెనక్కి తగ్గారు. ఏం జరిగింది,' అని విన్నవించుకున్నారు. దానికి ప్రవక్త (స), 'నేను స్వర్గాన్ని చూశాను. దాని

చెట్టు నుండి ద్రాక్ష గుత్తి తెంపుదామని ప్రయత్నించాను. ఒకవేళ నేను దాన్ని తెంపుకుంటే, ఈ ప్రపంచం ఉన్నంత వరకు మీరు తింటూ ఉంటారు. ఇంకా నేను నరకాన్ని చూశాను. ఈ రోజు చూసినంత భయంకర దృశ్యం ఎన్నడూ చూడలేదు. నేను నరకంలో స్త్రీలను అధిక సంఖ్యలో చూశాను' అని అన్నారు. దానికి ప్రజలు 'ఎందువల్ల ఓ ప్రవక్తా!' అని అడిగారు. దానికి ప్రవక్త (స) 'వారి అవిశ్వాసం వల్ల,' అని అన్నారు. 'వారు అల్లాహ్(త)కు సాటి కల్పించి నందుకా,' అని ప్రశ్నించటం జరిగింది. దానికి ప్రవక్త (స), 'లేదు దైవానుగ్రహాల పట్ల కృతఘ్నతగా ప్రవర్తించినందువల్ల, అంటే తమభర్తలకు అవిధేయత, కృతఘ్నత చూపినందు వల్ల. మీరు జీవితాంతం వారికి మేలు చేసినప్పటికీ, తన ఇష్టానికి వ్యతిరేకంగా ఒక్క విషయం జరిగినా నేను నీవల్ల ఏ మేలూ పొంద లేదు,' అని అంటారు" అని అన్నారు. [420] (బు'ఖారీ, ముస్లిమ్)

1483 [4] (متفق عليه) (468/1)

وَعَنْ عَائِشَةَ نَحْوَ حَدِيْثِ ابْنِ عَبَّاسٍ وَقَالَتْ: ثُمَّ سَجَدَ فَأَطَالَ السُّجُوْدَ ثُمَّ انْصَرَفَ وَقَدْ انْجَلَتِ الشَّمْسُ فَخَطَبَ النَّاسَ فَحَمِدَ اللهَ وَأَثْنَى عَلَيْهِ ثُمَّ قَالَ: "إِنَّ الشَّمْسَ وَالْقَمَرَ آيَتَانِ مِنْ آيَاتِ اللهِ لَا يَخْسِفَانِ لِمَوْتِ أَحَدٍ وَلَا لِحَيَاتِهِ. فَإِذَا رَأَيْتُمْ ذَلِكَ فَادْعُوْا اللهَ وَكَبِّرُوْا وَصَلُّوْا وَتَصَدَّقُوْا". ثُمَّ قَالَ: "يَا أُمَّةَ مُحَمَّدٍ وَاللهِ مَا مِنْ أَحَدٍ أَغْيَرُ مِنَ اللهِ أَنْ يَزْنِيَ عَبْدُهُ أَوْ تَزْنِيَ أَمَتُهُ يَا أُمَّةَ مُحَمَّدٍ وَاللهِ لَوْ تَعْلَمُوْنَ مَا أَعْلَمُ لَضَحِكْتُمْ قَلِيْلًا وَلَبَكَيْتُمْ كَثِيْرًا".

1483. (4) [1/468-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ఇబ్నె'అబ్బాస్ (ర) 'హదీసు'ను ఉల్లేఖించారు. ఆ తరువాత ఇలా ఉల్లేఖించారు, ఆ తరువాత ప్రవక్త (స) దీర్ఘంగా సజ్దా చేశారు. నమా'జు ముగించారు. అప్పటికి సూర్యుడు కాంతివంతంగా ఉన్నాడు. అనంతరం ప్రవక్త (స) 'ఖు'త్బాహ్ ఇచ్చారు. అల్లాహ్(త)ను స్తుతించారు. ఆ తరువాత సూర్య-చంద్రులు అల్లాహ్(త) నిదర్శనాలని ఒకరి జీవన్మరణాలవల్ల వాటికి గ్రహణం పట్టదు, వాటికి గ్రహణం పట్టినప్పుడు అల్లాహ్‌ను ప్రార్థించండి. ఇంకా అల్లాహ్(త) గొప్పతనాన్ని కొనియాడండి. నమా'జు చదవండి, దానధర్మాలు చేయండి. ఓ ము'హమ్మద్ అనుచర సమాజ ప్రజలారా! అల్లాహ్ సాక్షి! అల్లాహ్ దాసుడు, అల్లాహ్ దాసురాలు వ్యభిచారం చేస్తే అల్లాహ్‌కు వచ్చినంత పౌరుషం మరెవరికీ రాదు. ఓ ము'హమ్మద్ అనుచర సమాజ ప్రజలారా! అల్లాహ్ సాక్షి! నాకు తెలిసింది మీకు తెలిస్తే తక్కువగా నవ్వుతారు, ఎక్కువగా ఏడుస్తారు" అని అన్నారు. (బు'ఖారీ, ముస్లిమ్)

1484 [5] (متفق عليه) (468/1)

وَعَنْ أَبِيْ مُوْسَى قَالَ: خَسَفَتِ الشَّمْسُ فَقَامَ النَّبِيُّ صلى الله عليه و سلم فَزِعًا يَخْشَى أَنْ تَكُوْنَ السَّاعَةُ فَأَتَى الْمَسْجِدَ فَصَلَّى بِأَطْوَلِ قِيَامٍ وَرُكُوْعٍ وَسُجُوْدٍ مَا رَأَيْتُهُ قَطُّ يَفْعَلُهُ وَقَالَ: "هَذِهِ الْآيَاتُ الَّتِيْ يُرْسِلُ اللهُ لَا تَكُوْنُ لِمَوْتِ أَحَدٍ وَلَا لِحَيَاتِهِ وَلَكِنْ يُخَوِّفُ اللهُ بِهَا عِبَادَهُ. فَإِذَا رَأَيْتُمْ شَيْئًا مِّنْ ذَلِكَ فَافْزَعُوْا إِلَى ذِكْرِهِ وَدُعَائِهِ وَاسْتِغْفَارِهِ".

1484. (5) [1/468-ఏకీభవితం]

అబూ మూసా (ర) కథనం: సూర్య-గ్రహణం సంభవించింది. ప్రవక్త (స) భయపడి నిలబడ్డారు. పునరుత్థాన భయం ప్రవక్త (స)కు పట్టుకుంది. ప్రవక్త (స) మస్జిద్‌లోకి వచ్చారు. నమా'జు చదివించారు. దీర్ఘమైన రుకూ', సజ్దాలు చేశారు. ఇలా నేనెప్పుడూ చూడలేదు. ఆ తరువాత ఈ నిదర్శనాలను అల్లాహ్(త) పంపి చూపిస్తాడు. ఇవి ఒకరి జీవన్మరణాల వల్ల సంభవించవు. వాటి కాంతిని హరింపజేసి అల్లాహ్(త) తన దాసులను భయపెడతాడు. ఇలా జరగటం మీరు చూస్తే దైవ స్మరణవైపు, ప్రార్థనవైపు, క్షమాపణవైపు పరుగెత్తండి' అని అన్నారు. (బు'ఖారీ, ముస్లిమ్)

1485 [6] (صحيح) (468/1)

---

420) వివరణ-1482: ఈ 'హదీసు' ద్వారా కుసూఫ్ నమా 'జులో ప్రతి రకా'తులో రెండు రుకూ'లు, రెండు సజ్దాలు చేయాలని తెలిసింది. కొన్ని ఉల్లేఖనాల్లో 3 లేదా 4 రుకూ'లు కూడా ఉంటాయని తెలిసింది. సమయాన్ని బట్టి ఆచరించాలి. దీన్ని గురించి ఇంకా వివరాలు ఫత్'హుల్ బారీ, నైలుల్ అవ్‌తార్, తు'హ్ఫతుల్ అహ్‌వజీ' మరియు మిర్'ఆత్‌లో ఉన్నాయి.

وَعَنْ جَابِرٍ قَالَ: اِنْكَسَفَتِ الشَّمْسُ فِيْ عَهْدِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم يَوْمَ مَاتَ إِبْرَاهِيْمُ ابْنُ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فَصَلَّى بِالنَّاسِ سِتَّ رَكَعَاتٍ بِأَرْبَعِ سَجَدَاتٍ. رَوَاهُ مُسْلِمٌ.

1485. (6) [1/468-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) కాలంలో అనుకోకుండా ప్రవక్త (స) కుమారుడు ఇబ్రాహీమ్ మరణించినపుడు సూర్యగ్రహణం పట్టింది. ప్రవక్త (స) ప్రజలకు 2 రక'అతులు నమాజులను 6 రుకూలు, 4 సజ్దాలతో చదివించారు. (ముస్లిమ్)

1486 [7] (ضعيف) (469/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: صَلَّى الله عليه وسلم حِيْنَ كَسَفَتِ الشَّمْسُ ثَمَانَ رَكَعَاتٍ فِيْ أَرْبَعِ سَجَدَاتٍ.

1486. (7) [1/469-బలహీనం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) కాలంలో సూర్యగ్రహణం తగిలింది. ప్రవక్త (స) 8 రుకూలు, 4 సజ్దాలతో నమా'జు చదివించారు.

1487 [8] (صحيح) (469/1)

وَعَنْ عَلِيٍّ مِثْلُ ذَلِكَ. رَوَاهُ مُسْلِمٌ.

1487. (8) [1/469-దృఢం]

'అలీ (ర) కూడా ఇలాగే ఉల్లేఖించారు. (ముస్లిమ్)

1488 [9] (صحيح) (469/1)

وَعَنْ عَبْدِ الرَّحْمَنِ بْنِ سَمُرَةَ قَالَ: كُنْتُ أَرْتَمِيْ بِأَسْهُمٍ لِيْ بِالْمَدِيْنَةِ فِيْ حَيَاةِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم إِذْ كُسِفَتِ الشَّمْسُ فَنَبَذْتُهَا. فَقُلْتُ: وَاللهِ لَأَنْظُرَنَّ إِلَى مَا حَدَثَ لِرَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فِيْ كُسُوْفِ الشَّمْسِ. قَالَ: فَأَتَيْتُهُ وَهُوَ قَائِمٌ فِي الصَّلَاةِ رَافِعٌ يَدَيْهِ فَجَعَلَ يُسَبِّحُ وَيُهَلِّلُ وَيُكَبِّرُ وَيَحْمَدُ وَيَدْعُوْ حَتَّى حَسَرَ عَنْهَا. فَلَمَّا حَسَرَ عَنْهَا قَرَأَ سُوْرَتَيْنِ وَصَلَّى رَكْعَتَيْنِ. رَوَاهُ مُسْلِمٌ فِيْ صَحِيْحِهِ عَنْ عَبْدِ الرَّحْمَنِ بْنِ سَمُرَةَ وَكَذَا فِيْ شَرْحِ السُّنَّةِ عَنْهُ وَفِيْ نُسَخِ الْمَصَابِيْحِ عَنْ جَابِرِ بْنِ سَمُرَةَ.

1488. (9) [1/469-దృఢం]

'అబ్దుర్రహ్మాన్ బిన్ సమురహ్ (ర) కథనం: ప్రవక్త (స) కాలంలో మదీనహ్ లో నేను బాణ విద్య నేర్చుకుంటున్నాను. ఇంతలో సూర్యగ్రహణం పట్టింది. నేను ఆ విల్లమ్ములను పారవేసి, మనసులో నేను తప్పకుండా ఈ విచిత్ర సంఘటన గురించి తెలుసుకుంటాను అనుకొని ప్రవక్త (స) వద్దకు వచ్చాను. అప్పుడు ప్రవక్త (స) నమా'జులో నిలబడి చేతులు ఎత్తి, "సుబ్‌హానల్లాహ్, అల్'హమ్‌దు లిల్లాహ్, లాయిలాహ ఇల్లల్లాహ్, వల్లాహు అక్బర్," అని పలుకుతున్నారు. ఇవేకాక వేరే దు'ఆలు కూడా పలుకుతున్నారు. చివరికి చికటి తొలగిపోయింది. చికటి తొలగిపోగానే రెండు రక'అతులు నమా'జు చదివించారు. అందులో రెండు సూరాలు కూడా చదివారు. [421] (ముస్లిమ్)

1489 [10] (صحيح) (470/1)

وَعَنْ أَسْمَاءَ بِنْتِ أَبِيْ بَكْرٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَتْ: لَقَدْ أَمَرَ النَّبِيُّ صلى الله عليه وسلم بِالْعِتَاقَةِ فِيْ كُسُوْفِ الشَّمْسِ. رَوَاهُ الْبُخَارِيُّ.

1489. (10) [1/470-దృఢం]

అస్మా బిన్‌తె అబీ బక్‌ర్ (ర) కథనం: 'ప్రవక్త (స) సూర్య గ్రహణంలో బానిసలను విడుదల చేయాలని' ఆదేశించారు. (బు'ఖారీ)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1490 [11] (ضعيف) (470/1)

عَنْ سَمُرَةَ بْنِ جُنْدُبٍ قَالَ: صَلَّى بِنَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فِيْ كُسُوْفٍ لَا نَسْمَعُ لَهُ صَوْتًا. رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهُ.

1490. (11) [1/470-బలహీనం]

సమురహ్ బిన్ జున్‌దుబ్ (ర) కథనం: 'ప్రవక్త (స) మాకు గ్రహణం నమా'జు చదివించారు. అయితే ప్రవక్త (స) శబ్దం మేము వినలేదు.' [422] (తిర్మిజి', అబూ దావూద్, ఇబ్నె మాజహ్, నసాయి')

1491 [12] (حسن) (470/1)

---

421) వివరణ-1488: ఇంతకు ముందు 'హదీసు'ల్లో నమా'జు చదువుతుండగా చికటి తొలగిపోయిందని ఉంది.ఈ 'హదీసు' యొక్క అర్థం కూడా అదే.

422) వివరణ-1490: గ్రహణం నమా'జు బిగ్గరగా చదవాలి. 'ఆయి'షహ్ (ర) 'హదీసు' ద్వారా మనకు ఈ విషయం తెలిసింది. సమురహ్ బిన్ జున్‌దుబ్ దూరంగా ఉండవచ్చు. అందువల్ల శబ్దం వినపడక ఉండవచ్చు.

وَعَنْ عِكْرَمَةَ قَالَ: قِيْلَ لِابْنِ عَبَّاسٍ:مَاتَتْ فُلَانَةُ بَعْضُ أَزْوَاجِ النَّبِيِّ صلى الله عليه وسلم فَخَرَّ سَاجِدًا فَقِيْلَ لَهُ تَسْجُدُ فِيْ هَذِهِ السَّاعَةِ؟ فَقَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا رَأَيْتُمْ آيَةً فَاسْجُدُوْا" .وَأَيُّ آيَةٍ أَعْظَمُ مِنْ ذِهَابِ أَزْوَاجِ النَّبِيِّ صلى الله عليه وسلم؟ رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ.

1491. (12) [1/470-ప్రామాణికం]

'ఇక్రమ (ర) కథనం: "ఇబ్నె 'అబ్బాస్ (ర)ను ప్రవక్త (స) ఫలానా భార్య మరణించారా అని చెప్పటం జరిగింది. అది విని ఇబ్నె 'అబ్బాస్ సజ్దాలోకి వెళ్ళి పోయారు. అతన్ని తమరు సమయం సందర్భం లేకుండా సజ్దా చేసారని," చెప్పటం జరిగింది. దానికి ఇబ్నె 'అబ్బాస్ సమాధానమిస్తూ, 'మీకేదైనా అల్లాహ్ నిదర్శనం కనబడితే సజ్దా చేసుకోండి' అని అన్నారు. ఇంతకంటే గొప్ప నిదర్శనం ఇంకేం కావాలి? ప్రవక్త (స) భార్యల్లో ఒక భార్య మరణించారు. ఆమె అందరి పట్ల కారుణ్యమూర్తిగా వ్యవహరించే వారు,' అని అన్నారు.[423] (అబూ దావూద్, తిర్మిజి')

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

1492 [13] (ضعيف) (471/1)

عَنْ أُبَيِّ بْنِ كَعْبٍ قَالَ: انْكَسَفَتِ الشَّمْسُ عَلَى عَهْدِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فَصَلَّى بِهِمْ فَقَرَأَ بِسُوْرَةٍ مِّنَ الطِّوَلِ وَرَكَعَ خَمْسَ رَكَعَاتٍ وَسَجَدَ سَجْدَتَيْنِ ثُمَّ قَامَ الثَّانِيَةَ فَقَرَأَ بِسُوْرَةٍ مِّنَ الطِّوَلِ ثُمَّ رَكَعَ خَمْسَ رَكَعَاتٍ وَسَجَدَ سَجْدَتَيْنِ ثُمَّ جَلَسَ كَمَا هُوَ مُسْتَقْبِلَ الْقِبْلَةِ يَدْعُوْ حَتَّى انْجَلَى كُسُوْفُهَا. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1492. (13) [1/471-బలహీనం]

'ఉబయ్ బిన్ క'అబ్ (ర) కథనం: 'ప్రవక్త (స) కాలంలో సూర్యగ్రహణం పట్టింది. ప్రవక్త (స) అనుచరులకు నమా'జు చదివించారు. అందులో పెద్ద సూరాలను పఠించారు. ఒక రకా'తులో 5 రుకూలు 2 సజ్దాలు చేశారు. ఆ తరువాత రెండవ రకా'తు కోసం నిలబడ్డారు. అందులో ఒక పెద్ద సూరహ్ చదివారు. ఇంకా 5 రుకూలు, 2 సజ్దాలు చేశారు. నమా'జు చదివిన తరువాత ఖిబ్లావైపు తిరిగి కూర్చున్నారు. దు'ఆ చేస్తూ ఉన్నారు. చివరికి చీకటి తొలగి పోయింది. సూర్యుడు తిరిగి కాంతి వంతంగా కనబడ్డాడు. (అబూ దావూద్)

1493 [14] (ضعيف) (471/1)

وَعَنِ النُّعْمَانِ بْنِ بَشِيْرٍ قَالَ: كَسَفَتِ الشَّمْسُ عَلَى عَهْدِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فَجَعَلَ يُصَلِّيْ رَكْعَتَيْنِ رَكْعَتَيْنِ وَيَسْأَلُ عَنْهَا حَتَّى انْجَلَتِ الشَّمْسُ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

وَفِيْ رِوَايَةِ النَّسَائِيِّ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم صَلَّى حِيْنَ انْكَسَفَتِ الشَّمْسُ مِثْلَ صَلَاتِنَا يَرْكَعُ وَيَسْجُدُ وَلَهُ فِيْ أُخْرَى: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم خَرَجَ يَوْمًا مُّسْتَعْجِلًا إِلَى الْمَسْجِدِ وَقَدِ انْكَسَفَتِ الشَّمْسُ فَصَلَّى حَتَّى انْجَلَتْ ثُمَّ قَالَ: "إِنَّ أَهْلَ الْجَاهِلِيَّةِ كَانُوْا يَقُوْلُوْنَ: إِنَّ الشَّمْسَ وَالْقَمَرَ لَا يَنْخَسِفَانِ إِلَّا لِمَوْتِ عَظِيْمٍ مِّنْ عُظَمَاءِ أَهْلِ الْأَرْضِ. وَإِنَّ الشَّمْسَ وَالْقَمَرَ لَا يَنْخَسِفَانِ لِمَوْتِ أَحَدٍ وَلَا لِحَيَاتِهِ وَلَكِنَّهُمَا خَلِيْقَتَانِ مِنْ خَلْقِهِ يُحْدِثُ اللهُ فِيْ خَلْقِهِ مَا شَاءَ فَأَيُّهُمَا انْخَسَفَ فَصَلُّوْا حَتَّى يَنْجَلِيَ أَوْ يُحْدِثَ اللهُ أَمْرًا".

1493. (14) [1/471-బలహీనం]

ను'మాన్ బిన్ బషీర్ (ర) కథనం: ప్రవక్త (స) కాలంలో సూర్యగ్రహణం పట్టింది. ప్రవక్త (స) రెండు రకా'తులు చదివి 'చీకటి తొలగిపోయిందా లేదా?' అని అడిగేవారు. ఒకవేళ చీకటి మిగిలివుంటే మళ్ళీ రెండు రకా'తులు చదివేవారు.

చివరికి సూర్యుడు గ్రహణం నుండి పూర్తిగా బయట పడ్డాడు. (అబూ దావూద్).

నసాయి' ఉల్లేఖనంలో ఇలా ఉంది, "సూర్యగ్రహణం పట్టినపుడు సాధారణ నమా'జులా ప్రవక్త(స) నమా'జు చదివించారు. రుకూ, సజ్దాలు చేశారు.

మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది, "సూర్యగ్రహణం ప్రారంభమయింది. ప్రవక్త (స) బయటకు వచ్చారు. మళ్ళీ మస్జిద్‌లోకి వెళ్ళి నమా'జు ప్రారంభించారు. నమా'జు చదువుతుండగా గ్రహణం తొలగిపోయింది. ఆ తరువాత ప్రవక్త (స) "అజ్ఞానకాలంలో ప్రజలు ఎవరైనా గొప్ప వ్యక్తులు మరణిస్తే సూర్య-చంద్ర గ్రహణాలు పడతాయని భావించేవారు. ఒకరి

---

423) వివరణ-1491: సూర్య-చంద్ర గ్రహణాలు కూడా అల్లాహ్ నిదర్శనాలే. అందువల్ల అవి జరిగినపుడు నమా'జు చదవాలి.

జీవన్మరణాల వల్ల గ్రహణాలు పట్టవు. ఈ రెండు అల్లాహ్ (త) సృష్టితాలు. అల్లాహ్ (త) తన సృష్టితాల్లో తాను కోరిన మార్పులు చేస్తాడు. సూర్య-చంద్ర గ్రహణాలు తగిలితే, మీరు గ్రహణం తొలగి పోయే వరకు లేదా అల్లాహ్ (త) మరే విషయం ప్రభవింపజేసేవరకు నమాజు'చదవండి.

=====

51 - بَابُ فِيْ سُجُوْدِ الشُّكْرِ

51. కృతజ్ఞతా పూర్వక సజ్దా

సంతోషకరమైన పని ఏదైనా జరిగితే, అల్లాహ్ (త)కు కృతజ్ఞతలు తెలుపుకోవటానికి సజ్దా చేయడం జరుగుతుంది. దీన్ని సజ్దా షుక్ర్ అంటారు. ప్రవక్త (స) అనేక సందర్భాల్లో సజ్దా షుక్ర్ ఆచరించారు.

وَهَذَا الْبَابُ خَالٍ عَنِ الْفَصْلُ الْأَوَّلِ وَالثَّالِثِ

ఇందులో **మొదటి, మూడవ** విభాగాలు లేవు

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1494 [1] (حسن) (472/1)

عَنْ أَبِيْ بَكْرَةَ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا جَاءَهُ أَمْرٌ سُرُوْرًا أَوْ يُسَرُّ بِهِ خَرَّ سَاجِدًا شَاكِرًا لِلّٰهِ تَعَالَى. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالتِّرْمِذِيُّ. وَقَالَ: هَذَا حَدِيْثٌ حَسَنٌ غَرِيْبٌ.

1494. (1) [1/472-ప్రామాణికం]

అబూ బక్ర్ (ర) కథనం: ప్రవక్త (స)కు సంతోషం కలిగినా, సంతోషకరమైన సంఘటన జరిగినా, ఏదైనా పనివల్ల సంతోషించినా, ప్రవక్త (స) అల్లాహ్(త)కు కృతజ్ఞతలు తెలుపుకోవడానికి సజ్దా చేసేవారు. (అబూ దావూద్, తిర్మిజి')

1495 [2] (ضعيف) (472/1)

وَعَنْ أَبِيْ جَعْفَرٍ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم رَأَى رَجُلًا مِنَ النُّغَاشِيْنَ فَخَرَّ سَاجِدًا رَوَاهُ الدَّارَقُطْنِيُّ مُرْسَلًا وَفِيْ شَرْحِ السُّنَّةِ لَفْظُ الْمَصَابِيْحِ.

1495. (2) [1/472-బలహీనం]

అబూ జ'అఫర్ (ర) కథనం: ప్రవక్త (స) ఒక పొట్టి వ్యక్తిని చూచి వెంటనే అల్లాహ్(త) మనల్ని పొట్టి వారిగా కాకుండా మధ్యస్థ పొడవు గలవారిగా పుట్టించాడు అని సజ్దా చేశారు. (దారు ఖుతునీ / తాబయీ ప్రోక్తం, ష'ర్హ్ సున్నహ్)

1496 [3] (ضعيف) (473/1)

وَعَنْ سَعْدِ بْنِ أَبِيْ وَقَّاصٍ قَالَ: خَرَجْنَا مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم مِنْ مَّكَّةَ نُرِيْدُ الْمَدِيْنَةَ فَلَمَّا كُنَّا قَرِيْبًا مِّنْ عَزْوَرَاءَ نَزَلَ ثُمَّ رَفَعَ يَدَيْهِ فَدَعَا اللهُ سَاعَةً ثُمَّ خَرَّ سَاجِدًا فَمَكَثَ طَوِيْلًا ثُمَّ قَامَ فَرَفَعَ يَدَيْهِ سَاعَةً ثُمَّ خَرَّ سَاجِدًا فَمَكَثَ طَوِيْلًا ثُمَّ قَامَ فَرَفَعَ يَدَيْهِ سَاعَةً ثُمَّ خَرَّ سَاجِدًا قَالَ: "إِنِّيْ سَأَلْتُ رَبِّيْ وَشَفَعْتُ لِأُمَّتِيْ فَأَعْطَانِيْ ثُلُثَ أُمَّتِيْ فَخَرَرْتُ سَاجِدًا لِرَبِّيْ شُكْرًا ثُمَّ رَفَعْتُ رَأْسِيْ فَسَأَلْتُ رَبِّيْ لِأُمَّتِيْ فَأَعْطَانِيْ ثُلُثَ أُمَّتِيْ فَخَرَرْتُ سَاجِدًا لِرَبِّيْ شُكْرًا ثُمَّ رَفَعْتُ رَأْسِيْ فَسَأَلْتُ رَبِّيْ لِأُمَّتِيْ فَأَعْطَانِيْ الثُّلُثَ الْآخِرَ فَخَرَرْتُ سَاجِدًا لِرَبِّيْ شُكْرًا". رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ.

1496. (3) [1/473-బలహీనం]

స'అద్ బిన్ అబీ వఖ్ఖా'స్' (ర) కథనం: 'ప్రవక్త (స) వెంట మేము మక్కహ్ నుండి మదీనహ్వైపు బయలు దేరాము. మేము **'అ'జ్వ'జాఅ'** ప్రాంతానికి చేరుకో గానే ప్రవక్త (స) తన వాహనం నుండి క్రిందికి దిగి, రెండు చేతులు ఎత్తి చాలాసేపు వరకు దు'ఆ చేశారు. ఆ తరువాత సజ్దా చేశారు. సజ్దాలో చాలాసేపు వరకు ఉన్నారు. లేచి నిలబడి మళ్ళీ రెండు చేతులు ఎత్తి దు'ఆచేశారు. మళ్ళీ సజ్దాచేశారు. చాలా సేపు వరకు సజ్దాలో ఉన్నారు. మళ్ళీ నిలబడ్డారు. మళ్ళీ దు'ఆ చేశారు. మళ్ళీ సజ్దాచేశారు. మళ్ళీ లేచినిలబడ్డారు.

ఆ తరువాత ఇలా ప్రవచించారు, "నేను నా ప్రభువును నా అనుచర సమాజం సిఫారసు కోసం దు'ఆ చేసాను. అల్లాహ్(త) నాకు మూడవ వంతుకు క్షమాపణ ప్రసాదించాడు. నేను నా ప్రభువుకు కృతజ్ఞతగా సజ్దాచేశాను. మళ్ళీలేచి మిగిలిన వారి గురించి దు'ఆ చేయగా 2 వంతుల మందికి క్షమాపణ లభించింది. అప్పుడు నేను నా ప్రభువుకు కృతజ్ఞతగా సజ్దా చేశాను. మళ్ళీ తలఎత్తి మిగిలిన 3వ వంతు వారి గురించి దు'ఆ చేశాను. అల్లాహ్(త) మిగిలిన వారి గురించి కూడా క్షమాపణ ప్రసాదించాడు. దానికి కృతజ్ఞతగా సజ్దాచేశాను. (అబూ దావూద్)

=====

52 - بَابُ الْاِسْتِسْقَاءِ

52. వర్షంకోసం (ఇస్తిస్ఖా') నమా'జు

ప్రజలు అవిధేయులు అయినపుడు, కొలతల్లో తూనికల్లో మోసం చేసినపుడు, 'జకాత్ చెల్లించ నపుడు అల్లాహ్(త) కరువు కాటకాలకు గురిచేస్తాడు. ప్రవక్త (స) ప్రవచనం, "తూనికల్లో కొలతల్లో మోసం చేసే వారిని కరువు కాటకాలకు కష్టాలకు, చక్రవర్తులకు, దుర్మార్గాలకు గురిచేయడం జరుగుతుంది. ఇంకా తమ ధనంనుండి 'జకాత్ చెల్లించనివారి నుండి వర్షాన్ని ఆపివేయడం జరుగుతుంది. ఒకవేళ జంతువులు లేకపోతే వర్షం ఎంతమాత్రం కురవదు.

వర్షాలు కురవాలని, కరువు కాటకాలు దూర మవ్వాలని అల్లాహ్(త)ను ప్రార్థించటం, నమా'జు చదవటం జరుగుతుంది. దీన్ని నమా'జె **ఇస్తిస్ఖా'** అంటారు. ప్రవక్త (స) కాలంలో కరువు-కాటకాలు సంభవించినపుడు ప్రవక్త (స) ఒకదినం నిర్ణయించి, అందరికీ తెలియపరిచి ఫలానా మైదానంలో అందరినీ రమ్మని సందేశంపంపారు. నిర్ణీత సమయానికి అందరూ వచ్చారు.

సూర్యుడు ఉదయించగానే వినయ విధేయతలతో, దీనత్వాన్ని ప్రదర్శిస్తూ సాధారణ దుస్తులు ధరించి, 'ఈద్‌గాహ్ వచ్చారు. పండుగ నమా'జులా **రెండు** రకాతులు చదివించారు. అంటే మొదటి రకా'తులో ఖిరా'అత్‌కు ముందు 7 తక్‌బీర్లు, మరియు రెండవ రకా'తులో ఖిరాఅత్‌కు ముందు 5 తక్‌బీర్లు పలికి నమా'జు చదివించారు. ఆ తరువాత **'ఖు'త్బాహ్** ఇచ్చారు. ఒక్కోసారి నమా'జుకు ముందు 'ఖు'త్బాహ్ ఇచ్చారు, దు'ఆ చేసినపుడు చేతులను చాలా పైకి ఎత్తారు. **అరచేతులను నేలవైపు**, అరచేతుల వెనుక భాగాలను ఆకాశంవైపు ఉంచారు. ఇంకా దుప్పటిని ఎలా తిరగవేసారంటే, మూలలు క్రిందిది పైకి, కుడివైపుది ఎడమవైపుకు వచ్చింది.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1497 [1] (متفق عليه) (474/1)

عَنْ عَبْدِ اللهِ بْنِ زَيْدٍ قَالَ: خَرَجَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم بِالنَّاسِ إِلَى الْمُصَلَّى يَسْتَسْقِيْ فَصَلَّى بِهِمْ رَكْعَتَيْنِ جَهَرَ فِيْهِمَا بِالْقِرَاءَةِ وَاسْتَقْبَلَ الْقِبْلَةَ يَدْعُوْ وَرَفَعَ يَدَيْهِ وَحَوَّلَ رِدَاءَهُ حِيْنَ اسْتَقْبَلَ الْقِبْلَةَ.

1497. (1) [1/474-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'జైద్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రజలను తీసుకొని ఇస్తిస్ఖా' నమా'జు చదవడానికి 'ఈద్గాహ్ వెళ్ళారు. రెండు రకాతులు బిగ్గరగా పఠించి చదివించారు. ఇంకా ఖిబ్లా వైపు తిరిగి దు'ఆ చేశారు. దు'ఆలో రెండు చేతులను పైకి ఎత్తారు. ఆ తరువాత ఖిబ్లావైపు తిరిగి దుప్పటిని తిరగ వేశారు. (బు'ఖారీ, ముస్లిమ్)

1498 [2] (متفق عليه) (474/1)

وَعَنْ أَنَسٍ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم لَا يَرْفَعُ يَدَيْهِ فِيْ شَيْءٍ مِّنْ دُعَائِهِ إِلَّا فِيْ الْاِسْتِسْقَاءِ فَإِنَّهُ يَرْفَعُ حَتَّى يُرَى بَيَاضُ إِبْطَيْهِ.

1498. (2) [1/474-ఏకీభవితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ఇస్తిస్ఖా'లో చేతులు ఎత్తినంత ఎత్తుగా మరే దు'ఆలో ఎత్తేవారు కాదు. అంటే ఎంత ఎత్తుగా ఎత్తేవారంటే చంకల్లోని తెలుపు కనబడేది. (బు'ఖారీ, ముస్లిమ్)

1499 [3] (صحيح) (474/1)

وَعَنْ أَنَسٍ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم اسْتَسْقَى فَأَشَارَ بِظَهْرِ كَفَّيْهِ إِلَى السَّمَاءِ. رَوَاهُ مُسْلِمٌ.

1499. (3) [1/474-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త(స) వర్షంకోసం దు'ఆ చేశారు. దు'ఆలో చేతి మండలను ఆకాశం వైపు ఉంచారు. [424] (ముస్లిమ్)

---

424) వివరణ-1499: దు'ఆలో చేతులను ఎత్తి అరచేతులు ఆకాశం వైపు ఉంచటం ప్రవక్త సాంప్రదాయం. కాని ఇస్తిస్ఖా'లోని దు'ఆలో చేతి మండలను ఆకాశంవైపు ఉంచాలి. **అరచేతులను నేలవైపు ఉంచాలి.** ఇది కరువు

1500 [4] (صحيح) (474/1)

وَعَنْ عَائِشَةَ قَالَتْ: إِنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم كَانَ إِذَا رَأَى الْمَطَرَ قَالَ: "اللَّهُمَّ صَيِّبًا نَافِعًا". رَوَاهُ الْبُخَارِيُّ

1500. (4) [1/474-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) వర్షం పడుతూ ఉండగా చూచి, "అల్లాహుమ్మ "సయ్యిబన్ నాఫి 'అన్" -- 'ఓ అల్లాహ్! లాభదాయకమైన వర్షాన్ని కురిపించు.' అని ప్రార్థించేవారు. (బు'ఖారీ)

1501 [5] (صحيح) (474/1)

وَعَنْ أَنَسٍ قَالَ: أَصَابَنَا وَنَحْنُ مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم مَطَرٌ قَالَ: فَحَسَرَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم ثَوْبَهُ حَتَّى أَصَابَهُ مِنَ الْمَطَرِ فَقُلْنَا: يَا رَسُوْلَ اللهِ لِمَ صَنَعْتَ هَذَا؟ قَالَ: "لِأَنَّهُ حَدِيْثُ عَهْدٍ بِرَبِّهِ". رَوَاهُ مُسْلِمٌ.

1501. (5) [1/474-దృఢం]

అనస్ (ర) కథనం: మేము ప్రవక్త (స) వెంట ఉన్నాం. ఇంతలో వర్షం పడసాగింది. ప్రవక్త (స) తన చొక్కాను విప్పి వర్షంలో నిలబడ్డారు. వర్షం ప్రవక్త (స) శరీరంపై పడసాగింది. అప్పుడు మేము 'ఓప్రవక్తా! ఇలా ఎందుకుచేశారు' అని విన్న వించుకున్నాము. దానికి ప్రవక్త (స), 'ఇది మన ప్రభువు తరఫునుండి క్రొత్తక్రొత్త వర్షం పడుతుంది,' అని అన్నారు. (ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1502 [6] (ضعيف) (475/1)

عَنْ عَبْدِ اللهِ بْنِ زَيْدٍ قَالَ: خَرَجَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِلَى الْمُصَلَّى فَاسْتَسْقَى وَحَوَّلَ رِدَاءَهُ حِيْنَ اسْتَقْبَلَ الْقِبْلَةَ فَجَعَلَ عِطَافَهُ الْأَيْمَنَ عَلَى عَاتِقِهِ الْأَيْسَرِ وَجَعَلَ عِطَافَهُ الْأَيْسَرَ عَلَى عَاتِقِهِ الْأَيْمَنِ ثُمَّ دَعَا اللهَ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1502. (6) [1/475-బలహీనం]

'అబ్దుల్లాహ్ బిన్ 'జైద్ (ర) కథనం: ప్రవక్త (స) 'ఈద్గాహ్ వెళ్ళారు. అక్కడ ఇస్తిస్ఖా నమా'జు చదివారు. ఖిబ్లావైపు తిరిగి దుప్పటిని తిరగవేశారు. అంటే కుడి ప్రక్కకు ఉన్న మూలను ఎడమ ప్రక్కకు చేశారు. ఆ తరువాత అల్లాహ్(త)ను ప్రార్థించారు. (అబూ దావూద్)

1503 [7] (صحيح) (475/1)

عَنْ عَبْدِ اللهِ بْنِ زَيْدٍ قَالَ: اسْتَسْقَى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وعليه خَمِيْصَةٌ لَهُ سَوْدَاءُ فَأَرَادَ أَنْ يَأْخُذَ أَسْفَلَهَا فَيَجْعَلَهُ أَعْلَاهَا فَلَمَّا ثَقُلَتْ قَلَبَهَا عَلَى عَاتِقِهِ. رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ.

1503. (7) [1/475-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'జైద్ (ర) కథనం: ప్రవక్త (స) ఇస్తిస్ఖా నమా'జు చదివినపుడు ప్రవక్త (స) శరీరంపై నల్లని కంబళి ఉండేది. ప్రవక్త (స) దాన్ని తిరగ వేయాలనుకున్నారు. కాని అది బరువుగా ఉన్నందు వల్ల దాన్ని భుజాలపై వేసుకున్నారు. [425] (అ'హ్మద్, అబూ దావూద్)

1504 [8] (صحيح) (475/1)

وَعَنْ عُمَيْرٍ مَوْلَى آبِي اللَّحْمِ أَنَّهُ رَأَى النَّبِيَّ صلى الله عليه وسلم يَسْتَسْقِيْ عِنْدَ أَحْجَارِ الزَّيْتِ قَرِيْبًا مِّنَ الزَّوْرَاءِ قَائِمًا يَّدْعُوْ يَسْتَسْقِيْ رَافِعًا يَّدَيْهِ قِبَلَ وَجْهِهِ لَا يُجَاوِزُ بِهِمَا رَأْسَهُ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَرَوَى التِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ نَحْوَهُ.

1504. (8) [1/475-దృఢం]

'ఉమైర్ (ర) కథనం: నేను ప్రవక్త (స)ను **'జౌరా'** ప్రాంతంలో అ'హ్జారి 'జైత్ వద్ద ఇస్తిస్ఖా నమా'జు చదువుతుండగా చూశాను. ప్రవక్త (స) నిలబడి దు'ఆ చేస్తున్నారు. రెండు చేతులను తిరగవేసి ఎత్తడం, చేతులు తలవరకు ఎత్తిఉంచడం చూశాను. (అబూ దావూద్, తిర్మిజి', నసాయి')

1505 [9] (حسن) (476/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: خَرَجَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَعْنِيْ فِي الْاِسْتِسْقَاءِ مُتَبَذِّلًا مُّتَوَاضِعًا مُّتَخَشِّعًا مُّتَضَرِّعًا. رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهْ.

కాటకాలు దూరం కావాలని, సంతోషకరమైన స్థితి తిరిగి రావాలని సూచిస్తుంది.

425) వివరణ-1503: దుప్పటి తేలిగ్గా ఉంటే మూలలు మార్చివేయాలి. బరువుగా ఉంటే మార్చవలసిన అవసరం లేదు. అంటే ఈ దుప్పటి తిరగవేయడం అనేది కరువు-కాటకాలు దూరం కావాలని, మంచి రోజులు రావాలని కోరడానికి చిహ్నం.

1505. (9) [1/476-ప్రామాణికం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ఇస్తిస్ఖా నమా'జు కోసం మంచి దుస్తులు తొలగించి సాధారణ దుస్తులు ధరించి వినయ-విధేయతలతో, భక్తి-శ్రద్ధలతో, భయ-భీతులతో బయలు దేరారు. (తిర్మిజి', అబూ దావూద్, నసాయి', ఇబ్నె మాజహ్)

1506 [10] (حسن) (476/1)

وَعَنْ عَمْرِو بْنِ شُعَيْبٍ عَنْ أَبِيْهِ عَنْ جَدِّهِ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم إِذَا اسْتَسْقَى قَالَ: "اللّٰهُمَّ اسْقِ عِبَادَكَ وَبَهِيْمَتَكَ وَانْشُرْ رَحْمَتَكَ وَأَحْيِ بَلَدَكَ الْمَيِّتَ". رَوَاهُ مَالِكٌ وَأَبُوْ دَاوُدَ.

1506. (10) [1/476-ప్రామాణికం]

'అమ్రూ బిన్ షు'ఐబ్ తన తండ్రి ద్వారా, అతను తన తాత ద్వారా కథనం: 'ప్రవక్త (స) వర్షం దు'ఆ చదివినపుడు ఇలా పలికేవారు,

"అల్లాహుమ్మస్ఖి 'ఇబాదక వబహీమతక వన్షుర్ రహ్మతక వఅ'హ్యీ బలద కల్ మయ్యిత్." -- 'ఓ అల్లాహ్! నీవు నీ దాసులకు, నీ జంతువులకు నీళ్ళు త్రాపించు, నీ కారుణ్యాన్ని వ్యాపింపజేయి, మరణించిన నీ భూమిని బ్రతికించు.' (మాలిక్, అబూ దావూద్)

1507 [11] (صحيح) (476/1)

وَعَنْ جَابِرٍ قَالَ: رَأَيْتُ رَسُوْلَ اللّٰهِ صلى الله عليه وسلم يُوَاكِئُ فَقَالَ: "اللّٰهُمَّ اسْقِنَا غَيْثًا مُّغِيْثًا مَّرِيْئًا مَّرِيْعًا نَافِعًا غَيْرَ ضَارٍّ عَاجِلًا غَيْرَ آجِلٍ". قَالَ: فَأَطْبَقَتْ عَلَيْهِمُ السَّمَاءُ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1507. (11) [1/476-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) చేతులెత్తి ఇలా దు'ఆ చేస్తూ ఉండగా నేను చూశాను,

*"అల్లాహు మ్మస్ఖినా 'గైస'న్ ము'గీస'న్, మరీఅ'న్, ముర్రీ'అన్, నాఫి'అన్, గైర 'దార్రిన్, 'ఆజిలన్, 'గైర **ఆజిలిన్**"* -- 'ఓమా ప్రభూ! మాపై మామొరలను పూర్తిచేసే, లాభం చేకూర్చే, నష్టంచేకూర్చని, ఆలస్యంగా కాకుండా త్వరగా పడే వర్షాన్ని కురిపించు.' (అబూ దావూద్)

ఈ దు'ఆ పలికిన తరువాత మేఘాలు కంపించి, వర్షం పడసాగింది' అని ఉల్లేఖనకర్త పేర్కొన్నారు.

اَلْفَصْلُ الثَّالِثُ మూడవ విభాగం

1508 [12] (حسن) (477/1)

عَنْ عَائِشَةَ قَالَتْ: شَكَا النَّاسُ إِلَى رَسُوْلِ اللّٰهِ صلى الله عليه وسلم قُحُوْطَ الْمَطَرِ فَأَمَرَ بِمِنْبَرٍ فَوُضِعَ لَهُ فِي الْمُصَلَّى وَوَعَدَ النَّاسَ يَوْمًا يَّخْرُجُوْنَ فِيْهِ. قَالَتْ عَائِشَةُ: فَخَرَجَ رَسُوْلُ اللّٰهِ صلى الله عليه وسلم حِيْنَ بَدَا حَاجِبُ الشَّمْسِ فَقَعَدَ عَلَى الْمِنْبَرِ فَكَبَّرَ وَحَمِدَ اللّٰهَ عزوجل. ثُمَّ قَالَ: "إِنَّكُمْ شَكَوْتُمْ جَدْبَ دِيَارِكُمْ وَاسْتِئْخَارَ الْمَطَرِ عَنْ إِبَّانِ زَمَانِهِ عَنْكُمْ وَقَدْ أَمَرَكُمُ اللّٰهُ عز وجل أَنْ تَدْعُوْهُ وَوَعَدَكُمْ أَنْ يَّسْتَجِيْبَ لَكُمْ". ثُمَّ قَالَ: "اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ الرَّحْمٰنِ الرَّحِيْمِ مَلِكِ يَوْمِ الدِّيْنِ. لَا إِلٰهَ إِلَّا اللّٰهُ يَفْعَلُ مَا يُرِيْدُ. اللّٰهُمَّ أَنْتَ اللّٰهُ لَا إِلٰهَ إِلَّا أَنْتَ. الْغَنِيُّ وَنَحْنُ الْفُقَرَاءُ. أَنْزِلْ عَلَيْنَا الْغَيْثَ وَاجْعَلْ مَا أَنْزَلْتَ لَنَا قُوَّةً وَّبَلَاغًا إِلَى حِيْنٍ". ثُمَّ رَفَعَ يَدَيْهِ فَلَمْ يَتْرُكِ الرَّفْعَ حَتَّى بَدَا بَيَاضُ إِبْطَيْهِ ثُمَّ حَوَّلَ إِلَى النَّاسِ ظَهْرَهُ وَقَلَّبَ أَوْ حَوَّلَ رِدَاءَهُ وَهُوَ رَافِعٌ يَدَيْهِ ثُمَّ أَقْبَلَ عَلَى النَّاسِ وَنَزَلَ فَصَلَّى رَكْعَتَيْنِ فَأَنْشَأَ اللّٰهُ سَحَابَةً فَرَعَدَتْ وَبَرَقَتْ ثُمَّ أَمْطَرَتْ بِإِذْنِ اللّٰهِ فَلَمْ يَأْتِ مَسْجِدَهُ حَتَّى سَالَتِ السُّيُوْلُ فَلَمَّا رَأَى سُرْعَتَهُمْ إِلَى الْكِنِّ ضَحِكَ صلى الله عليه وسلم حَتَّى بَدَتْ نَوَاجِذُهُ فَقَالَ: "أَشْهَدُ أَنَّ اللّٰهَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيْرٌ وَأَنِّيْ عَبْدُ اللّٰهِ وَرَسُوْلُهُ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

1508. (12) [1/477-ప్రామాణికం]

'ఆయి'షహ్ (ర) కథనం: 'అనుచరులు ప్రవక్త (స)ను కరువు కాటకాల గురించి ఫిర్యాదు చేశారు. అప్పుడు ప్రవక్త (స) 'ఈద్గాహ్‌లో మెంబరు ఉంచమని ఆదేశించారు. 'ఈద్గాహ్‌లో మెంబరు ఉంచబడింది. ప్రవక్త (స) ప్రజలకు ఫలానా రోజు ఇస్తిస్ఖా నమా'జు చదవడానికి ఈద్గాహ్ రమ్మని ఆదేశించారు. అనంతరం ఆదేశించినట్లు ప్రవక్త (స) 'ఈద్గాహ్ వెళ్ళారు. అప్పటికి సూర్యుడు ఉదయించి ఉన్నాడు. ప్రవక్త (స) మెంబరుపై కూర్చొని దైవ స్తోత్రం, దైవస్మరణ చేసిన తరువాత, "మీరు కరువు-కాటకాల గురించి ఫిర్యాదు చేశారు. వర్షాకాలం పూర్తయిపోతుంది. ఇంకా వర్షం పడలేదు. ఇటువంటి పరిస్థితుల్లో అల్లాహ్ (త) మిమ్మల్ని తనను ప్రార్థించమని ఆదేశించాడు.

స్వీకరిస్తానని వాగ్దానం చేశాడు," అని చెప్పిన తర్వాత ఇలా ప్రార్థించారు.

"అల్‌హమ్‌దు లిల్లాహి రబ్బిల్ 'ఆలమీన్, అర్రహ్మా నిర్రహీమ్, మాలికి యౌమిద్దీన్, లా యిలాహ ఇల్లా అన్‌తల్ 'గనియ్యు వనహ్‌నుల్ ఫుఖరాఉ', అన్'జిల్ అలైనల్ 'గైస, వజ్‌అల్ మా అన్'జల్‌త 'అలైనా ఖువ్వతన్ వబలా'గన్ ఇలాహీన్." -- 'స్తోత్రాలన్నీ అల్లాహ్ కొరకే, ఆయనే సర్వలోకాలకు ప్రభువు. అనంత కరుణామయుడు, అపార కరుణాప్రదాత, తీర్పుదినానికి యజమాని. అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హులు ఎవ్వరూ లేరు, ఆయన తాను కోరింది చేస్తాడు.' 'ఓ అల్లాహ్! నీవే సత్య ఆరాధ్యుడవు, నీవు అక్కర లేనివాడవు, మేమందరం నీ అక్కర గలవాళ్ళం, మరి నీవుమాపై వర్షం కురిపించు, నీవు కురిపించే వర్షం ద్వారా మాకు శక్తిని ప్రసాదించు, నిర్ణీత సమయం వరకు లాభం చేకూర్చు.'

ఆ తరువాత ప్రవక్త (స) తన రెండుచేతులను దు'ఆ కోసం ఎత్తారు. చాలా సేపు వరకు ఎత్తి ఉంచారు. చివరికి ప్రవక్త (స) చంకల్లోని తెలుపు కనబడసాగింది. ఆ తరువాత ప్రజల వైపు తనవీపును త్రిప్పి, దుప్పటిని మూలలు మార్చారు. అప్పుడు ప్రవక్త (స) తన చేతులను ఎత్తి ఉంచారు. ఆ తరువాత ప్రజల వైపు తిరిగి, మెంబరు నుండి క్రిందికి దిగివచ్చారు. రెండు రకాతులు నమా'జు చదివించారు. అనంతరం అల్లాహ్ మేఘాలను, ప్రత్యక్షం చేశాడు. ఉరుములు, మెరుపులు ప్రారంభమై, అల్లాహ్(త) ఆదేశంతో వర్షం పడసాగింది. ప్రవక్త (స) మళ్ళీ మస్జిద్‌కు తిరిగి రాలేక పోయారు. ఎందుకంటే కాలువలు వర్షం నీటితో నిండి పోయాయి. ప్రజలు వర్షం తమపై పడకుండా తమ ఇళ్ళకు చేరుకోవాలని ప్రయత్నిస్తూ ఉండటం చూసి, ప్రవక్త (స) నవ్వసాగారు. చివరికి ప్రవక్త (స) పళ్ళు కనబడ్డాయి. ఆ తరువాత ప్రవక్త (స) "అల్లాహ్ ప్రతి విషయంపై శక్తిగల వాడు, ఇంకా 'నేను ఆయన దాసుడను మరియు ప్రవక్తను' అని నేను సాక్ష్యం ఇస్తున్నాను," అని అన్నారు. [426] (అబూ దావూద్)

1509 [13] (صحيح) (478/1)

وَعَنْ أَنَسٍ أَنَّ عُمَرَ بْنَ الْخَطَّابِ كَانَ إِذْ قُحِطُوْا اسْتَسْقَى بِالْعَبَّاسِ بْنِ عَبْدِ الْمُطَّلِبِ فَقَالَ: اللّٰهُمَّ إِنَّا كُنَّا نَتَوَسَّلُ إِلَيْكَ بِنَبِيِّنَا فَتَسْقِيْنَا وَإِنَّا نَتَوَسَّلُ إِلَيْكَ بِعَمِّ نَبِيِّنَا فَاسْقِنَا. قَالَ: فَيُسْقَوْنَ. رَوَاهُ الْبُخَارِيُّ.

1509. (13) [1/478-దృఢం]

అనస్ (ర) కథనం: 'ఉమర్ (ర) కాలంలో కరువు కాటకాలు సంభవించాయి. అప్పుడు 'ఉమర్ (ర), 'అబ్బాస్ (ర)ను నమా'జు చదివించమని, దు'ఆ చేయమని, మేము మీవెంట ఉంటాము, 'అని కోరారు. 'అబ్బాస్ (ర) నమా'జు చదివించారు. ఇమాముగా దు'ఆ ప్రారంభించారు. అప్పుడు 'ఉమర్ (ర), ఓ అల్లాహ్! ప్రవక్త (స) కాలంలో మేము నీ ప్రవక్తను నీ ముందు పెట్టేవాళ్ళం. ప్రవక్త (స) దు'ఆల శుభం వల్ల నీవు మాపై వర్షం కురిపించేవాడివి. త్రాపించేవాడివి. ఇప్పుడు మేము ప్రవక్త (స) లేకపోవటం వల్ల ప్రవక్త (స) చిన్నాన్నను నీ ముందు దు'ఆ కోసం పెడుతున్నాము. కనుక నీవు అతని దు'ఆను స్వీకరించి, మాపై వర్షాన్ని కురిపించు, త్రాపించు,' అని ప్రార్థించారు." అనంతరం దు'ఆ యొక్క శుభం వల్ల వర్షం కురిసింది. [427] (బు'ఖారీ)

---

426) వివరణ-1508: ఈ 'హదీసు' ద్వారా ప్రవక్త (స) **ముందు ఖుత్బా** ఇచ్చారు, తరువాత నమా'జు చదివారని తెలిసింది, ఇంతకు ముందు 'హదీసు'ల ద్వారా ముందు నమా'జు చదివారు, తరువాత 'ఖు'త్బా ఇచ్చారని తెలిసింది. అంటే రెండు విధాలుగా చేయవచ్చును.

427) వివరణ-1509: ఈ 'హదీసు' ద్వారా సజీవంగా ఉన్నవారి మధ్యవర్తిత్వాన్ని ఉపయోగించటం ధర్మసమ్మతమని తెలిసింది. అంటే అతని ద్వారా దు'ఆ చేయించాలి. చని పోయిన వారిని మధ్యవర్తులుగా భావించరాదు. ఒకవేళ ఇది ధర్మసమ్మతమే అయితే ప్రవక్త (స)ను మధ్యవర్తిగా భావించే వారు. కాని 'ఉమర్ (ర) ప్రవక్త (స) నువదలి, సజీవంగా ఉన్న చిన్నాన్నను మధ్యవర్తిగా నిలబెట్టారు. ఆయన నమా'జు చదివించారు. దు'ఆ చేశారు.

1510 [14] (صحيح) (478/1)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "خَرَجَ نَبِيٌّ مِّنَ الْأَنْبِيَاءِ بِالنَّاسِ يَسْتَسْقِيْ فَإِذَا هُوَ بِنَمْلَةٍ رَافِعَةٍ بَعْضَ قَوَائِمِهَا إِلَى السَّمَاءِ فَقَالَ: ارْجِعُوْا فَقَدِ اسْتُجِيْبَ لَكُمْ مِّنْ أَجْلِ هَذِهِ النَّمْلَةِ". رَوَاهُ الدَّارَقُطْنِيُّ.

1510. (14) [1/478-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "ప్రాచీన కాలంలో ఒక ప్రవక్త ప్రజలను వెంటబెట్టుకొని ఇస్తిస్ఖా నమా'జు చదవడానికి, దు'ఆ చేయడానికి ఒక మైదానంలోకి బయలుదేరారు. ఆ ప్రవక్త ఒక చీమను చూశారు. అది తన కాళ్ళను ఆకాశంవైపు ఎత్తి దు'ఆ చేస్తూ ఉంది. అది చూసిన ఆ ప్రవక్త తన వారితో ఇప్పుడు మీరు తిరిగి వెనక్కి పదండి. ఈ చీమ దు'ఆ స్వీకరించ బడింది" అని అన్నారు. (దారు ఖుతునీ)

=====

53 - بَابٌ فِي الرِّيَاحِ

53. గాలులు, పవనాలు

అల్లాహ్ అనుగ్రహాల్లో గాలి కూడా ఒక గొప్ప అనుగ్రహం. ఇది లేకుండా జీవించలేము. ఒక్కోసారి తీవ్రంగా గాలులు వీయటం వల్ల నష్టాలు కూడా సంభవిస్తాయి. అందువల్లే ప్రవక్త (స) తుఫాను, తీవ్ర గాలుల నుండి, వాటి చెడు, నష్టాల నుండి అల్లాహ్ (త) శరణు కోరారు.

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

1511 [1] (متفق عليه) (479/1)

عَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "نُصِرْتُ بِالصَّبَا وَأُهْلِكَتْ عَادٌ بِالدَّبُوْرِ".

1511. (1) [1/479-ఏకీభవితం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త(స) "ఉదయం గాలి ద్వారా నాకు సహాయం చేయబడింది, 'ఆద్ జాతిని సాయంత్రం గాలి ద్వారా నాశనం చేయడం జరిగింది అని ప్రవచించారు." [428] (బు'ఖారీ, ముస్లిమ్)

1512 [2] (متفق عليه) (479/1)

وَعَنْ عَائِشَةَ قَالَتْ: مَا رَأَيْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم ضَاحِكًا حَتَّى أَرَى مِنْهُ لَهَوَاتِهِ إِنَّمَا كَانَ يَتَبَسَّمُ فَكَانَ إِذَا رَأَى غَيْمًا أَوْ رِيْحًا عُرِفَ فِيْ وَجْهِهِ.

1512. (2) [1/479-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: "ప్రవక్త (స)ను పగలబడి నవ్వటం ఏనాడూ చూడలేదు. ఆయన నోటిలోని పై భాగం చూడటానికి ఎప్పుడైనా నవ్వితే చిరునవ్వు నవ్వేవారు. మేఘాలను లేదా తుఫానును చూచి చాలా భయపడేవారు. అంటే ముఖవర్చస్సు మారి పోయేది. (బు'ఖారీ, ముస్లిమ్)

1513 [3] (متفق عليه) (479/1)

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم إِذَا عَصَفَتِ الرِّيْحُ قَالَ: "اللّٰهُمَّ إِنِّيْ أَسْأَلُكَ خَيْرَهَا وَخَيْرَ مَا

---

428) వివరణ-1511: **కందక యుద్ధం** సందర్భంగా ఉదయం గాలి వీచింది. దాని వల్ల అవిశ్వాసుల టెంట్లు నాశనం అయ్యాయి. వారు పారిపోసాగారు. అప్పుడు ప్రవక్త (స) 'ఉదయం గాలి ద్వారా నాకు సహాయం చేయబడింది,' అని అన్నారు. ఎందుకంటే ఈగాలిలో సంతోష-సహాయాల శుభవార్త ఉంటుంది. సాయంత్రం గాలిలో వేడి ఉంటుంది. 'ఆద్ అనే నీచజాతి ఉండేది. వారి ప్రవక్త వారిని అనేక విధాలుగా హితబోధ చేశారు. కాని వారు ఎంతమాత్రం వినలేదు. అప్పుడు వారిని భయంకరమైన శిక్ష చుట్టుముట్టింది. 8 రోజులు, 7 రాత్రులు తుఫాను ఆవరించింది. దానివల్ల వారందరూ నాశనం అయ్యారు. అల్లాహ్(త) ఖుర్ఆన్‌లో వీరి వినాశనం గురించి అనేక ఆయాతుల్లో పేర్కొన్నాడు. వాటిలో సూరహ్ అల్-'హాఖ్ఖహ్ (69) ఆయతులు ప్రధానమైనవి: "**మరియు** ఆద్ జాతివారేమో అతి తీవ్రమైన తుఫానుగాలి ద్వారా నాశనం చేయబడ్డారు. **ఆయన** (అల్లాహ్), దానిని వారి మీద ఏడు రాత్రులు మరియు ఎనిమిది పగళ్ళ వరకు ఎడతెగ కుండా ఆవరింపజేశాడు. దాని వలన వారు వేళ్ళతో పెళ్ళగించబడిన ఖర్జూరపు బోదెలవలే పాడైపోవటం, నీవు చూస్తావు!" (సూ. అల్ హాఖ్ఖహ్, **69:6-7**)

فِيهَا وَخَيْرَ مَا أُرْسِلَتْ بِهِ وَأَعُوذُ بِكَ مِنْ شَرِّهَا وَشَرِّ مَا فِيهَا وَشَرِّ مَا أُرْسِلَتْ بِهِ".

وَإِذَا تَخَيَّلَتِ السَّمَاءُ تَغَيَّرَ لَوْنُهُ وَخَرَجَ وَدَخَلَ وَأَقْبَلَ وَأَدْبَرَ. فَإِذَا مَطَرَتْ سُرِّيَ عَنْهُ فَعَرَفَتْ ذَلِكَ عَائِشَةُ فَسَأَلَتْهُ. فَقَالَ: "لَعَلَّهُ يَا عَائِشَةَ. كَمَا قَالَ قَوْمُ عَادٍ: فَلَمَّا رَأَوْهُ عَارِضًا مُّسْتَقْبِلَ أَوْدِيَتِهِمْ قَالُوا: هَذَا عَارِضٌ مُّمْطِرُنَا(46: 24)

وَفِي رِوَايَةٍ: وَيَقُولُ إِذَا رَأَى الْمَطَرَ: "رَحْمَةً". متفق عليه

1513. (3) [1/479-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: "ప్రవక్త (స) తీవ్ర తుఫాను గాలులు వీచినపుడు ఈ దు'ఆ చదివేవారు: 'అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక, 'ఖైరహా, వ'ఖైర మాఫీహా, వ'ఖైర మా ఉర్సిలత్ బిహీ, వ అ'ఊజు'బిక మిన్ షర్రిహా, వషర్రి మాఫీహా, వషర్రి మా ఉర్సిలత్ బిహీ.' -- 'ఓ అల్లాహ్! నేను నిన్ను దాని మేలును, దానిలో ఉన్న మేలును, దాని ద్వారా పంపబడిన మేలును కోరుతున్నాను. ఇంకా నేను నిన్ను, దాని చెడునుండి, దానిలో ఉన్న చెడునుండి, దాని ద్వారా పంపబడిన చెడునుండి నీ శరణు కోరుతున్నాను.' (బు'ఖారీ, తిర్మిజి')

ఆకాశంపై నల్లని మేఘాలు వ్యాపిస్తే, ప్రవక్త (స) ముఖం విచారకరంగా తయారయ్యేది. ఆందోళన చెందుతూ ఇంటి లోపలికీ, బయటకు వస్తూ పోతూ ఉంటారు. అటూ ఇటూ తిరుగుతూ ఉంటారు. అయితే వర్షం కురవగానే ప్రవక్త (స) ఆందోళన దూరమయి పోతుంది. అది గమనించిన 'ఆయి'షహ్ (ర): 'ఓ ప్రవక్తా! మేఘాలు క్రమ్ముకోగానే తమరెందుకు ఆందోళనకు గురవుతారు. ప్రజలు నల్లని మేఘాలు చూసి సంతోషిస్తారు,' అని విన్నవించుకున్నారు. దానికి ప్రవక్త (స), "ఈ నల్లని మేఘాలు కరువు కాటకాల తర్వాత 'ఆద్ జాతిపై వచ్చిన నల్లని మేఘాల్లా కాకూడదు: "వారు, మేఘాలను చూసి, 'ఈ మేఘాలు మాకు వర్షం ఇస్తాయి,' అని అనుకున్నారు.' " (సూ. అల్ అహ్ఖాఫ్, **46:24**)

మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది, "ప్రవక్త (స) వర్షాన్ని చూసి, 'ఓ అల్లాహ్! ఈ వర్షాన్ని మా కోసం కారుణ్య వర్షంగా చేయి' " అని ప్రార్థించేవారు. (బు'ఖారీ, ముస్లిమ్)

1514 [4] (صحيح) (480/1)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: قَالَ رَسُولُ اللهِ صلى الله عليه وسلم "مَفَاتِيحُ الْغَيْبِ خَمْسٌ ثُمَّ قَرَأَ: إِنَّ اللهَ عِنْدَهُ عِلْمُ السَّاعَةِ وَيُنَزِّلُ الْغَيْثَ 31: 34) الآيَةَ. رَوَاهُ الْبُخَارِيُّ.

1514. (4) [1/480-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) "అగోచర జ్ఞానానికి చెందిన ఐదు తాళాలు ఉన్నాయి" అని పలికి ఈ **ఆయతును** పఠించారు: "నిశ్చయంగా, ఆ (అంతిమ) ఘడియ జ్ఞానం, కేవలం అల్లాహ్‌కు మాత్రమే ఉంది. మరియు ఆయనే వర్షం కురిపించే వాడు మరియు గర్భాలలో ఉన్నదాని విషయం తెలిసినవాడు..." (సూ. లుఖ్మాన్, **31:34**) (బు'ఖారీ)

1515 [5] (صحيح) (480/1)

وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ صلى الله عليه وسلم: "لَيْسَتِ السَّنَةُ بِأَنْ لَا تُمْطَرُوا وَلَكِنِ السَّنَةُ أَنْ تُمْطَرُوا وَتُمْطَرُوا وَلَا تُنْبِتُ الْأَرْضُ شَيْئًا". رَوَاهُ مُسْلِمٌ.

1515. (5) [1/480-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "వర్షాలు కురవక పోవడం కరువు, కాటకాలుకావు. కరువు కాటకాలంటే అత్యధికంగా వర్షం కురిసికూడా భూమి ఏమీ పండించక పోవటం." [429] (ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

1516 [6] (صحيح) (480/1)

429) వివరణ-1515 : సాధారణంగా ప్రజలు వర్షాలు కురవక పోవటాన్ని కరువుకాటకాలుగా భావిస్తారు. ఎందు కంటే కరువు కాటకాల వల్ల పంటలు పండవు. దానికి ప్రవక్త (స) వివరణ ఇస్తూ వర్షం పడి కూడా పంటలు పండకపోవటాన్ని కూడా కరువు కాటకాలు అంటారని అన్నారు. అంటే అత్యధిక వర్షాలు కూడా ఒక్కోసారి కరువుగా పరిగణిస్తాయి.

عَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "اَلرِّيْحُ مِنْ رُّوْحِ اللهِ تَأْتِيْ بِالرَّحْمَةِ وَبِالْعَذَابِ فَلَا تَسُبُّوْهَا وَسَلُوْا اللهَ مِنْ خَيْرِهَا. وَعُوْذُوْا بِهِ مِنْ شَرِّهَا". رَوَاهُ الشَّافِعِيُّ وَأَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهُ وَالْبَيْهَقِيُّ فِيْ الدَّعْوَاتِ الْكَبِيْرِ.

1516. (6) [1/480-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను, "గాలి అల్లాహ్(త) అనుగ్రహం, ఇది కారుణ్యం మరియు శిక్ష కూడా తీసుకువస్తుంది. అందువల్ల మీరు గాలిని తిట్టకండి లేదా దాన్ని గురించి చెడుగా మాట్లాడకండి. అల్లాహ్(త)ను దాని మేలు అర్థించండి, దాని చెడు నుండి అల్లాహ్(త) శరణుకోరండి." (షాఫయీ', అబూ దావూద్, ఇబ్నె మాజా, బైహఖీ-ద'అవాతుల్ కబీర్)

1517 [7] (صحيح) (480/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ أَنَّ رَجُلًا لَعَنَ الرِّيْحَ عِنْدَ النَّبِيِّ صلى الله عليه وسلم فَقَالَ: "لَا تَلْعَنُوْا الرِّيْحَ فَإِنَّهَا مَأْمُوْرَةٌ وَإِنَّهُ مَنْ لَعَنَ شَيْئًا لَيْسَ لَهُ بِأَهْلٍ رَّجَعَتِ اللَّعْنَةُ عَلَيْهِ". رَوَاهُ التِّرْمِذِيُّ وَقَالَ: هَذَا حَدِيْثٌ غَرِيْبٌ.

1517. (7) [1/480-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: "ప్రవక్త (స) ముందు ఒక వ్యక్తి గాలిని శపించాడు. అది విన్న ప్రవక్త (స), 'గాలిని తిట్టకండి, శపించటం చేయకండి. అల్లాహ్(త) దాన్ని ఆదేశించడం జరిగింది. ఆదేశించబడినట్లు అది చేస్తుంది. దాని తప్పు ఏమీ లేదు. ఒకవేళ ఎవరైనా, ఎవరినైనా శపించి, అతడు దానికి అర్హుడు కాకపోతే ఆ శాపం శపించిన వానిపైనే పడుతుంది,' అని అన్నారు." (తిర్మిజ' / ఏకోల్లేఖనం)

1518 [8] (صحيح) (480/1)

وَعَنْ أُبَيِّ بْنِ كَعْبٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا تَسُبُّوا الرِّيْحَ فَإِذَا رَأَيْتُمْ مَّا تَكْرَهُوْنَ فَقُوْلُوْا: "اَللّٰهُمَّ إِنَّا نَسْأَلُكَ مِنْ خَيْرِ هَذِهِ الرِّيْحِ وَخَيْرِ مَا فِيْهَا وَخَيْرِ مَا أُمِرَتْ بِهِ وَنَعُوْذُ بِكَ مِنْ شَرِّ هَذِهِ الرِّيْحِ وَشَرِّ مَا فِيْهَا وَشَرِّ مَا أُمِرَتْ بِهِ". رَوَاهُ التِّرْمِذِيُّ.

1518. (8) [1/480-దృఢం]

ఉబయ్ బిన్ క'అబ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "గాలిని తిట్టటం గానీ, శపించటం గానీ చేయకండి. ఒకవేళ మీరు అయిష్టకరమైన విషయం ఏదైనా చూస్తే ఈ దు'ఆ పఠించండి. "అల్లాహుమ్మ ఇన్నా నస్అలుక మిన్ 'ఖైరి హాజి'హిర్రీ'హి, వ 'ఖైరి మా ఫీహా, వ 'ఖైరి మా ఉమిరత్ బిహీ, వ నఊజు' బిక మిన్ షర్రి హాజి'హిర్రీ'హి వషర్రి మా ఫీహా, వ షర్రి మా ఉమిరత్ బిహీ." -- 'ఓ అల్లాహ్! మేము నిన్ను ఈ గాలి యొక్క మేలును, దానిలో ఉన్న మేలును, ఇంకా అది ఆదేశించబడిన మేలును కోరుతున్నాము. ఇంకా మేము ఈ గాలియొక్క కీడునుండి, దానిలో ఉన్న కీడు నుండి, ఇంకా అది ఆదేశించబడిన కీడునుండి నీ శరణు కోరుతున్నాము." (తిర్మిజీ')

1519 [9] (ضعيف جدا) (481/1)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: مَا هَبَّتْ رِيْحٌ قَطُّ إِلَّا جَثَا النَّبِيُّ صلى الله عليه وسلم عَلَى رُكْبَتَيْهِ وَقَالَ: "اَللّٰهُمَّ اجْعَلْهَا رَحْمَةً وَّلَا تَجْعَلْهَا عَذَابًا. اَللّٰهُمَّ اجْعَلْهَا رِيَاحًا وَّلَا تَجْعَلْهَا رِيْحًا". قَالَ ابْنُ عَبَّاسٍ فِيْ كِتَابِ اللهِ تَعَالَ :(إِنَّا أَرْسَلْنَا عَلَيْهِمْ رِيْحًا صَرْصَرًا؛ 41: 16) وَ(أَرْسَلْنَا عَلَيْهِمُ الرِّيْحَ الْعَقِيْمَ؛ 51: 41). (وَأَرْسَلْنَا الرِّيَاحَ لَوَاقِحَ؛ 15: 22) وَ(أَنْ يُّرْسِلَ الرِّيَاحَ مُبَشِّرَاتٍ؛30: 46) رَوَاهُ الشَّافِعِيُّ وَالْبَيْهَقِيُّ فِيْ الدَّعْوَاتِ الْكَبِيْرِ.

1519. (9) [1/481-అతి బలహీనం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: తీవ్రమైన తుఫాను గాలులు వీచినప్పుడల్లా ప్రవక్త (స) మోకాళ్ళపై కూర్చొని ఈ దు'ఆ పఠించేవారు: "అల్లాహుమ్మజ్ అల్'హా ర'హ్మతన్, వలా తజ్'అల్'హా 'అజా'బన్. అల్లాహుమ్మజ్అల్'హా రియా'హన్ వలా తజ్ అల్'హా రీ'హన్" -- 'ఓ అల్లాహ్! నీవు ఈ గాలిని మా కోసం కారుణ్యంగా చేయుము, శిక్షగా చేయకుము. ఓ అల్లాహ్! నీవు ఈ గాలిని కారుణ్యకారకంగా చేయుము, శిక్షకు కారణంగా చేయకుము.'

ఖుర్ఆన్‌లో రీ'హ్ మరియు రియా'హ్ అనే పదాలు ఉపయోగించబడ్డాయి. రీ'హ్ అనేది శిక్ష కోసం, రియా'హ్ కారుణ్యం కోసం. అల్లాహ్ **ఆదేశం**: "చివరకు మేము వారికి, ఇహలోక జీవితంలోనే అవమానకరమైన

శిక్ష రుచి చూపించాలని అశుభమైన దినాలలో వారిపై తీవ్రమైన తుఫాను గాలిని పంపాము..." (సూ. ఫుస్సిలత్, **41:16**); "**ఇక**...మేము (ఆద్ జాతి) వారిపై వినాశకరమైన గాలిని పంపాము." (సూ. అజ్'-జా'రియాత్, **51: 41**)

ఈ రెండు ఆయాతుల్లో శిక్షగా పంపడం జరిగింది.

అల్లాహ్ **ఆదేశం**: "**మేము** (వృక్షకోటిని) ఫలవంతం చేయటానికి గాలులను పంపుతాము..." (సూ. అల్ హిజ్ర్, **15:22**); **ఇక** ఆయన సూచనలలో గాలులను శుభవార్తలు ఇచ్చేవిగా పంపటం..." (సూ. అర్ రూమ్, **30: 46**)

ఈ రెండు ఆయాతుల్లో కారుణ్యం, శుభవార్తలుగా పేర్కొనడం జరిగింది. (షాఫయీ', బైహఖీ-దఅవాతుల్ కబీర్)

1520 [10] (صحيح) (481/1)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم إِذَا أَبْصَرَنَا شَيْئًا مِّنَ السَّمَاءِ تَعْنِي السَّحَابِ تَرَكَ عَمَلَهُ وَاسْتَقْبَلَهُ وَ قَالَ: "اَللّٰهُمَّ إِنِّيْ أَعُوْذُ بِكَ مِنْ شَرِّ مَا فِيْهِ". فَإِنْ كَشَفَهُ حَمِدَ اللهَ وَإِنْ مَّطَرَتْ قَالَ: "اَللّٰهُمَّ سَقْيًا نَّافِعًا". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَابْنُ مَاجَهُ وَالشَّافِعِيُّ وَاللَّفْظُ لَهُ.

1520. (10) [1/481-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: "ప్రవక్త (స) ఆకాశంపై మేఘాలు వ్యాపించి ఉండటం చూసి పనులన్నీ వదలి మేఘాలవైపు తిరిగి ఈ దు'ఆ చదివేవారు: 'అల్లాహుమ్మ ఇన్నీ అ'ఊజు'బిక మిన్ షర్రి మా ఫీహి.' -- 'ఓ అల్లాహ్! ఈ మేఘంలో ఉన్న చెడునుండి నీ శరణు కోరుతున్నాను.'

ఒకవేళ అల్లాహ్ మేఘాలను తొలగిస్తే, ప్రవక్త (స) అల్లాహ్(త)కు కృతజ్ఞతలు తెలుపుకుంటారు. ఒక వేళ వర్షం ప్రారంభమైతే ఈ దు'ఆ పఠిస్తారు. "అల్లాహుమ్మ సఖ్యమ్ నాఫి'అన్" -- 'ఓ అల్లాహ్! లాభం చేకూర్చే వర్షం కురిపించు.' (అబూ దావూద్, నసాయి', ఇబ్నె మాజహ్, షాఫయీ')

1521 [11] (ضعيف) (482/1)

وَعَنِ ابْنِ عُمَرَ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم: كَانَ إِذَا سَمِعَ صَوْتَ الرَّعْدِ وَالصَّوَاعِقِ قَالَ: "اَللّٰهُمَّ لَا تَقْتُلْنَا بِغَضَبِكَ وَلَا تُهْلِكْنَا بِعَذَابِكَ وَعَافِنَا قَبْلَ ذٰلِكَ". رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَقَالَ: هٰذَا حَدِيْثٌ غَرِيْبٌ.

1521. (11) [1/482-బలహీనం]

ఇబ్నె'ఉమర్ (ర) కథనం: "ప్రవక్త (స) మెరుపులు, పిడుగుల శబ్దం విని ఈ దు'ఆ పఠించే వారు: 'అల్లాహుమ్మ లా తఖ్తుల్నా బి 'గ'దబిక, వలా తుహ్లిక్నా బి'అజా'బిక వ'ఆఫినా ఖబ్ల జా'లిక.' -- 'ఓ అల్లాహ్, నీవు నీ ఆగ్రహం ద్వారా మమ్మల్ని చంపకు. ఇంకా నీ శిక్ష ద్వారా మమ్మల్ని నాశనం చేయకు.' ఇంకా శిక్ష రాకముందు మాకు క్షేమాన్ని ప్రసాదించు." (అ'హ్మద్, తిర్మిజి' / ఏకోల్లేఖనం)

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

1522 [12] (لم تتم دراسته) (482/1)

عَنْ عَامِرِ بْنِ عَبْدِ اللهِ بْنِ الزُّبَيْرِ أَنَّهُ كَانَ إِذَا سَمِعَ الرَّعْدَ تَرَكَ الْحَدِيْثَ وَقَالَ: "سُبْحَانَ الَّذِيْ يُسَبِّحُ الرَّعْدُ بِحَمْدِهِ وَالْمَلَائِكَةُ مِنْ خِيْفَتِهِ". رَوَاهُ مَالِكٌ.

1522. (12) [1/482-అపరిశోధితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'జుబైర్ (ర), ఉరుములు, మెరుపుల శబ్దం వినగానే మాట్లాడటం మానివేసి, ఈ ఆయతును పఠిస్తారు: "వ యుసబ్బి'హుర్ర'అదు బి'హమ్దిహీ, వల్ మలాయి'కతు మిన్ ఖీఫతిహీ..." -- 'మరియు ఉరుము ఆయన పవిత్రతను కొనియాడుతుంది, ఆయన స్తోత్రం చేస్తుంది. మరియు దేవదూతలు కూడా ఆయన భయంతో, (ఆయన) స్తోత్రంచేస్తూ ఉంటారు...' (సూ. అర్-ర'అద్, **13:13**), (మాలిక్)

*****